కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణము

వేదార్థదీపికా సహితము

ప్రథమ కాండము

నవమ పంపుటం

అనువాదకర్త, వ్యాఖ్యానకర్త, సంపాదకుడు

శిరోమణి, భాషాప్రవీణ, పూర్వోత్తర మీమాంసా విశారద

శ్రీ రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి



ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

2015

Krsna Yajurvediya Taittiriya Brahmanamu

With Telugu Commentary, Vedarthadipika

First Kanda - Ninth Volume

Translated, Commented and Edited by :

Sri Ramavarapu Krishnamoorthy Sastry

T.T.D. Religious Publications Series No : 918

© All Rights Reserved

First Edition : 2015

Copies : 2000

Price: Rs. 165

Published by :

Dr. D. Sambasiva Rao, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati - 517 501.

Printed at :
Chennai Micro Print Pvt. Ltd.
Chennai - 600 029.
Phone: 044-23740099

ముందుమాట

ఎమ్.జి. గోపాల్, ఐ.ఏ.ఎస్.,
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు.

వేద వాఙ్మయం మానవ మనుగడకు మూలాధారమైనది. ఇది ప్రపంచానికే తొలి వాఙ్మయం. వేదాలు అతి పురాతనాలు, సనాతనాలు. అవి ఇహపరశ్రేయోదాయకాలు. భారతీయ సంస్కృతికి, వైభవానికి మూలస్తంభాలు.

యజుర్వేదానికి బ్రహ్మ సంప్రదాయం, ఆదిత్య సంప్రదాయమని రెండు సంప్రదాయా లున్నాయి. బ్రహ్మ సంప్రదాయం కృష్ణ యజుర్వేదం, ఆదిత్య సంప్రదాయం శుక్ల యజుర్వేదం. కృష్ణ యజుస్సంహితలో మంత్ర – అర్థవాద – బ్రాహ్మణ భాగాలు కలిసి ఉన్నాయి. ఇది యజ్ఞయాగాది క్రియాకలాపాన్ని వివరించే వేదం కాబట్టి దీన్ని యజుర్వేదమన్నారు.

అనంత విజ్ఞాన భాండాగారమైన వేద వాఙ్మయాన్ని తెలుగువారికి అందించే ప్రణాళికలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం కృష్ణయజుర్వేద అనువాద కార్యక్రమాన్ని చేపట్టింది. సుప్రసిద్ధ పండితులు, తర్క-వ్యాకరణ-పూర్వోత్తర మీమాంసాశాస్త్ర విశారదులు, రాజాలక్ష్మీ ఫౌండేషన్ అవార్డు గ్రహీత కీ.శే. బ్రహ్మశ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రిగారు దీనికి తెలుగులో ప్రతిపదార్థ, తాత్పర్య, మంత్ర వినియోగ, విశేషాంశాలతో విపులమైన వేదార్థదీపికా వ్యాఖ్యానాన్ని సమకూర్చారు. వారికి శతాధిక వందనములు సమర్పిస్తున్నాను.

తిరుమల తిరుపతి దేవస్థానం కృష్ణ యజుర్వేదాన్ని స్వరసహితంగా, సవ్యాఖ్యానంగా ప్రచురిస్తున్నది. ఇప్పటికి ఎనిమిది సంపుటాలు వెలువడినాయి. ఇది తొమ్మిదవ సంపుటం, తైత్తిరీయ బ్రాహ్మణం ప్రథమ కాండం. దీనిలో అధానము, వాజపేయము, రాజసూయము, కొన్ని ఇతరములైన కర్మశేషములు చెప్పబడినవి.

దీనిలో ఎనిమిది ప్రపాఠకాలున్నాయి. మొదటి ప్రపాఠకంలో అగ్న్యాధానవిధి, రెండవ ప్రపాఠకంలో గవామయన క్రతుశేషభాగం, మూడవ ప్రపాఠకంలో వాజపేయక్రతు బ్రాహ్మణం, నాలుగవ ప్రపాఠకంలో సోమాది బ్రాహ్మణం, ఐదవ ప్రపాఠకంలో నక్షత్రేష్టకా మంత్రములు, ఆరవ ప్రపాఠకంలో సార్ధవాద బ్రాహ్మణము, ఏడవ ప్రపాఠకంలో శునాశీర్య – ఇంద్రతూర్య – ఇధ్మీయ – అపామార్గ హోమమంత్ర బ్రాహ్మణము, ఎనిమిదవ ప్రపాఠకంలో సంస్పృప హవిర్మంత్ర దశపేయాది మంత్ర బ్రాహ్మణము వివరించబడినవి.

ఈ సంపుటం వెలువడడానికి ఇతోధికంగా సహకరించిన తి.తి. దేవస్థానం ఎడిటర్-ఇన్-చీఫ్ ఆచార్య రవ్వా శ్రీహరిగారికి అభినందనలు. ఈ సంపుటానికి సంబంధించిన ప్రూఫులను సరిదిద్ది, విషయసూచిక మొదలైనవాటిని రూపొందించిన తి.తి. దేవస్థానం కో-ఆర్డినేటర్ పబ్లికేషన్స్ కార్యాలయంలోని పరిశోధక సహాయకులు డా॥ దిట్టకవి భారతి, డా॥ తులసి సావిత్రి, డా॥ విష్ణుభట్ల గోపాలకృష్ణమూర్తులకు శుభాకాంక్షలు. దీనిని సుందరంగా ముద్రింపజేసిన తి.తి.దేవస్థానం ముద్రణాలయ ఇన్‌చార్జి శ్రీ టి. రవిగారిని, వారి సిబ్బందిని అభినందిస్తున్నాను. త్వరలోనే మిగిలిన సంపుటాలు కూడా వెలువరించగలము. పాఠకులు ముందు సంపుటాలవలె దీనిని కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

తిరుపతి

చైత్ర పూర్ణిమ

శ్రీనివాసుని సేవలో.....

(ఎమ్.జి. గోపాల్)

అంకితం

శ్రీవేంకటాద్రి వాసో య శ్శరణాగతవత్సలః
వేదార్థదీపికామేతాం మద్వ్యాఖ్యాం స్వీకరోతు సః.

ఏమి తపంబు సల్పితినొ! ఎట్టి వ్రతంబు లొనర్చినాఁడనో!
స్వామి! భవత్పదాబ్జములు ప్రత్యహమున్ మది నిల్పి తావక
శ్రీమహితోక్తి భూస్థలికి శ్రేయమొసంగు 'యజుస్సు' తెన్గులో
నేమమునన్ రచింపుపని నేటికి నాకు లభించె నీ కృపన్.

సకల స్థావర జంగమాత్మక జగత్సర్గ స్థితి ధ్వంస కా
రకుఁ డార్తావనుఁ డిందిరావరుఁడు ధర్మస్థాపకుండాగమ
ప్రకరస్తుత్యుఁడు శ్రీనివాసునకు శశ్వద్భక్తి వేదార్థ దీ
పిక నర్పించెద మమ్ముఁ బ్రోచుటకునై వేవేల దండమ్ములన్.

--రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి

విషయసూచిక

			పుట
ప్రథమ ప్రపాఠకము	–	అగ్న్యాధానవిధి	1
ప్రథమానువాకము	–	శుక్రామంథిగ్రహ ప్రచార మంత్రములు	1
ద్వితీయానువాకము	–	ఆధాన ప్రకరణం – కాలవిశేషము	7
తృతీయానువాకము	–	దేవయజన సంభారములు	14
చతుర్థానువాకము	–	అగ్న్యాధానము	24
పంచమానువాకము	–	పవమాన హవిస్సులు	31
షష్ఠానువాకము	–	హవిర్విశేషములు, దక్షిణలు	39
సప్తమానువాకము	–	ఆధానమంత్రములు	46
అష్టమానువాకము	–	ఆధానమంత్ర బ్రాహ్మణము	49
నవమానువాకము	–	బ్రహ్మౌదనము	55
దశమానువాకము	–	పంచాగ్న్యాధానము	63
ద్వితీయ ప్రపాఠకము	–	గవామయన క్రతు శేషభాగము	69
ప్రథమానువాకము	–	ఆధాన మంత్రములు	69
ద్వితీయానువాకము	–	నవాహస్సులు	95
తృతీయానువాకము	–	విషువదహస్సు విశేషములు	101
చతుర్థానువాకము	–	దివాకీర్త్యనామక సామములు	106
పంచమానువాకము	–	విషువత్తునందు పశువులు విధించుట	109
షష్ఠానువాకము	–	మహావ్రతము	112
తృతీయ ప్రపాఠకము	–	వాజపేయక్రతు బ్రాహ్మణము	119
ప్రథమానువాకము	–	పునరాధానము	119
ద్వితీయానువాకము	–	వాజపేయవిధి	126
తృతీయానువాకము	–	గ్రహవిశేషవిధి	132
చతుర్థానువాకము	–	వాజపేయక్రతువునందు పశువులను విధించుట	139
పంచమానువాకము	–	వాజపేయ రథమంత్ర బ్రాహ్మణము	144
షష్ఠానువాకము	–	వాజపేయ రథ ధావనము	150
సప్తమానువాకము	–	యూపారోహణము	160
అష్టమానువాకము	–	అన్నహోమములు	168
నవమానువాకము	–	అతిగ్రాహ్య మంత్ర బ్రాహ్మణము	174
దశమానువాకము	–	పిండ పితృ యజ్ఞము	177
చతుర్థ ప్రపాఠకము	–	సోమాది బ్రాహ్మణము	186
ప్రథమానువాకము	–	సోమవిశేష గ్రహవిధి	186
ద్వితీయానువాకము	–	సౌత్రామణి విశేష మంత్రములు	191
తృతీయానువాకము	–	అగ్నిహోత్రవిషయ ప్రాయశ్చిత్తము	195
చతుర్థానువాకము	–	వహ్నివిషయ ప్రాయశ్చిత్తము	201
పంచమానువాకము	–	సోమవిషయ ప్రాయశ్చిత్తము	210
షష్ఠానువాకము	–	ఏకగ్రామవర్తి బహు సోమయాగ విషయ విశేషము	215
సప్తమానువాకము	–	యూపవిరోహణాది ప్రాయశ్చిత్తములు	222
అష్టమానువాకము	–	శుద్ధి హేతు మంత్రములు	228
నవమానువాకము	–	రాజసూయ గత చాతుర్మాస్య శేషము	233
దశమానువాకము	–	చాతుర్మాస్య విశేషము	237
పంచమ ప్రపాఠకము	–	నక్షత్రేష్టకామంత్రములు	245
ప్రథమానువాకము	–	వైకృతి నక్షత్రేష్టకామంత్రములు	245
ద్వితీయానువాకము	–	నక్షత్రాధార శుభకాల నిరూపణ	251
తృతీయానువాకము	–	దివస భాగాధార శుభకాల నిరూపణ	258
చతుర్థానువాకము	–	సోమ విషయ విశేషము	263
పంచమానువాకము	–	చాతుర్మాస్య యాజ వపన మంత్రములు	265
షష్ఠానువాకము	–	వపనవిధి	269
సప్తమానువాకము	–	అగ్నిచయన శేష ఇష్టకోపధాన మంత్రములు	274
అష్టమానువాకము	–	అథర్వ శిరోనామకేష్టక మంత్రములు	275
నవమానువాకము	–	సోమశేషేష్టులు	278
దశమానువాకము	–	త్రివృదాది స్తోమరూప సోమాంగములు	286
ఏకాదశానువాకము	–	సవనీయపశు పురోడాశములు	291
ద్వాదశానువాకము	–	సప్త ఛందస్సులు	295
షష్ఠ ప్రపాఠకము	–	సార్థవాద బ్రాహ్మణము (అనుబ్రాహ్మణము)	300
ప్రథమానువాకము	–	అనుమతాది యాగములు	300
ద్వితీయానువాకము	–	ఆగ్నేయాది హవిరష్టకము	311
తృతీయానువాకము	–	వైశ్వదేవపర్వ విశేషాంగములు	316
చతుర్థానువాకము	–	వరుణప్రఘాస యాగవిధి	324
పంచమానువాకము	–	హవిరాసాదనాది ప్రయోగములు	330

షష్ఠానువాకము	–	సాకమేధపర్వేష్టులు	336
సప్తమానువాకము	–	సాకమేధ ప్రధాన హవిస్సులు	341
అష్టమానువాకము	–	మహా పిత్రయజ్ఞము	346
నవమానువాకము	–	సామిధేన్యాది ఉత్తరభాగము	354
దశమానువాకము	–	సాకమేధశేష త్ర్యంబక పురోడాశములు	363
సప్తమ ప్రపాఠకము	–	శునాశీర్య, ఇంద్రతూర్య, ఇధ్మీయ, అపామార్గ హోమమంత్ర బ్రాహ్మణము	368
ప్రథమానువాకము	–	శునాశీర్యాది కర్మచతుష్టయము	368
ద్వితీయానువాకము	–	దేవికాది కర్మషట్కము	375
తృతీయానువాకము	–	రత్ని హవిస్సులు	379
చతుర్థానువాకము	–	దేవసూ హవిర్మంత్ర బ్రాహ్మణము	386
పంచమానువాకము	–	రాజసూయ విషయాభిషేకార్థ జలవిషయ మంత్ర బ్రాహ్మణము	389
షష్ఠానువాకము	–	అభిషేక జలమంత్ర అనుబ్రాహ్మణము	396
సప్తమానువాకము	–	రాజసూయవిషయ దిగ్వ్యాస్థాపనమంత్ర అనుబ్రాహ్మణము	404
అష్టమానువాకము	–	రాజ్యాభిషేక మంత్రబ్రాహ్మణము	409
నవమానువాకము	–	రథవిజయమంత్ర అనుబ్రాహ్మణము	415
దశమానువాకము	–	సర్వసేవ్యత్వ విషయమంత్ర అనుబ్రాహ్మణము	421
అష్టమ ప్రపాఠకము	–	సంసృప హవిర్మంత్ర దశపేయాది మంత్రబ్రాహ్మణము	428
ప్రథమానువాకము	–	సంసృప హవిర్మంత్ర అనుబ్రాహ్మణము	428
ద్వితీయానువాకము	–	దశపేయమంత్ర అనుబ్రాహ్మణము	431
తృతీయానువాకము	–	అవేష్ట్యాది హవిస్సులు	436
చతుర్థానువాకము	–	ప్రయుక్కుల హవిస్సులు	441
పంచమానువాకము	–	పశు హవిరాదుల ప్రశంస, విధులు	445
షష్ఠానువాకము	–	పశు హవిరాదుల ప్రశంస, విధులు	450
సప్తమానువాకము	–	రాజసూయ ప్రయోగము, ప్రశంస, విధులు	456
అష్టమానువాకము	–	రాజసూయ ప్రయోగము, ప్రశంస, విధులు	459
నవమానువాకము	–	రాజసూయ ప్రయోగ విశేష ప్రశంస	463
దశమానువాకము	–	రాజసూయ ప్రయోగ ప్రశంసలు, విధులు	465

* * *

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే

ప్రథమకాణ్డే ప్రథమః ప్రపాఠకః

ప్రథమోఽనువాకః

హరిః ఓమ్

1. మంత్రము : బ్రహ్మ సంధత్తం తన్మే జిన్వతమ్। క్షత్రగ్ం సంధత్తం। తన్మే జిన్వతమ్। ఇషగ్ం సంధత్తం తాం మే జిన్వతమ్। ఊర్జగ్ం సంధత్తం తాం మే జిన్వతమ్। రయిగ్ం సంధత్తం తాం మే జిన్వతమ్। పుష్టిగ్ం సంధత్తం తాం మే జిన్వతమ్। ప్రజాగ్ం సంధత్తం తాం మే జిన్వతమ్। పశూగ్ంస్సంధత్తం తాన్మే జిన్వతమ్।

అవతారిక: తైత్తిరీయ సంహితయందు ప్రథమమున ''ఇషే త్వోర్జే త్వా'' ఇత్యాదులైన దర్శపూర్ణమాస మంత్రములు సమామ్నాతము లగుటవలన ఆ సంహితకు వ్యాఖ్యాన మనఁబడుచున్న బ్రాహ్మణమునందు పౌరోడాశిక కాండము ప్రథమమున పఠింపవలసియున్నది. అయినను దర్శపూర్ణమాసములు ఆహవనీయాదులైన అగ్నుల సాపేక్ష కలవగుటవలనను, ఆ ఆహవనీయాద్యగ్నులు ఆధాన సాధ్యము లగుటవలనను, ఈ ప్రథమ కాండముయొక్క ప్రథమప్రపాఠకమునందు అగ్న్యాధాన విధి చెప్పఁబడుచున్నది. ''కృత్తికాస్వగ్నీ మాదధీత'' అనునదియే ఆధాన బ్రాహ్మణమునకు ఉపక్రమము. అయినను, సంహితయందలి గ్రహకాండమునందు 'శుక్రా మంథీ గ్రహా' ప్రచారార్థములైన మంత్రములు చెప్పఁబడకపోవుట వలన ఇచ్చట చెప్పవలసియుండుట వలనను, ఆ మంత్రములు కోరఁదగిన ఫలములను ప్రతిపాదించుటచే మంగళ రూపము లగుట వలనను, ప్రథమానువాకము నందు పరిశిష్టములైన మంత్రములను చెప్పుచున్నదై వేదము తత్పలితముగ ''బ్రహ్మ సంధత్తమ్'' ఇత్యాదికమునే, మంగళాచరణమును సంపాదించుచున్నది.

బ్రహ్మశబ్దము జగత్కారణమైన పరమాత్మయందు ముఖ్యముగ వేదమున ప్రయోగించఁబడుచున్నది. ఆ విధముగ ''ప్రజ్ఞా ప్రతిష్ఠా ప్రజ్ఞానం బ్రహ్మ'' అని ఐతరేయోపనిషత్తునందు, ''సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ'' అని తైత్తిరీయోపనిషత్తునందు, ''విజ్ఞాన మానన్దం బ్రహ్మ'' అని వాజసనేయమునందును బ్రహ్మ శబ్దము అమ్నాతమైనది. ఈ విధముగ బ్రహ్మ శబ్దము తత్పతిపాదక వర్ణ మాత్ర పరమైనను పరబ్రహ్మము శీఘ్రముగ బుద్ధి గోచర మగుటవలన అర్థాత్తు మంగళాచరణము సంపన్న మగుచున్నది. ఆ పరబ్రహ్మను ప్రతిపాదించుటచే వేదము కూడ బ్రహ్మ శబ్దార్థ మగుచున్నది. దానివలన గ్రంథాదియందు వేదపురుషుఁడు కూడ అనుస్మృతుఁ డగుచున్నాడు. అటువంటి వేదాధ్యయనాధ్యాపనములకు ముఖ్యాధికార సంపాదకమైన బ్రాహ్మణ జాతి కూడ బ్రహ్మ శబ్దార్థ మగును. ఉత్తర వాక్య గత క్షత్ర శబ్ద సాహచర్యమువలన అట్టి యీ అర్థమే ఈ మంత్రమునందు వివక్షితమైనది. బ్రాహ్మణభోజనము నిమిత్తము తీసికొనిరాఁబడుచున్న దధితుంభమును చూచుటచే గ్రామాంతరమునకు పోఁబోవుచున్నవారికి మంగళము కలుగువిధముగ ఇచట పరమాత్మ ప్రతిపాద్యుఁడుగా వివక్షితుఁడు కాకపోయినను, శీఘ్రముగ బుద్ధిగోచరుఁడై మంగళమును కలుగఁజేయుచున్నాఁడు. కనుక అద్యానువాకమునందు ''బ్రహ్మ సంధత్తమ్'' ఇత్యాది మంత్రముల అమ్నానము యుక్తతరము.

అర్థము : (హే గ్రహా! = ఓ శుక్ర మంథి గ్రహములారా!, యువామ్ = మీరు.) బ్రహ్మ=యజమాన సంబంధినియైన బ్రాహ్మణ జాతిని, సంధత్తమ్=స్వోచిత ధర్మ రాహిత్యము కలుగని విధముగ సంపాదించుఁడు. (కించ=మఱియు)

మే=మదీయమైన, తత్=ఆ బ్రాహ్మణ జాతిని, జిన్వతమ్=సంతోషపఱచుఁగాక. క్షత్రమ్=క్షత్రియ జాతిని, సంధత్తమ్=స్వోచిత ధర్మరాహిత్యము కలుగని విధముగ సంపాదించుఁడు. మే=మదీయమైన, తత్=క్షత్రియ జాతిని, జిన్వతమ్=సంతోషపఱచుఁగాక. దమ్=అన్నమును, సంధత్తమ్=సంపాదించుఁడు. మే=మదీయమైన, తామ్=ఆ అన్నమును, జిన్వతమ్=వృద్ధిపరమఁగాక. డిశ్చమ్=క్షీరాదిరసమును, సంధత్తమ్. మే, తామ్, జిన్వతమ్=వృద్ధిపఱచుఁగాక. రయిమ్=ధనమును, సంధత్తమ్. మే, తామ్, జిన్వతమ్. పుష్టిమ్=శరీర పుష్టిని, సంధత్తమ్. మే, తామ్, జిన్వతమ్. ప్రజామ్=పుత్రపౌత్రాది ప్రజను,సంధత్తమ్. మే, తామ్, జిన్వతమ్. పశూన్=గవాదిపశువులను, సంధత్తమ్. మే, తాన్, జిన్వతమ్.

తాత్పర్యము : ఓ శుక్ర గ్రహ, మంథి గ్రహములారా! మీరు యజమాన సంబంధినియైన బ్రాహ్మణ జాతిని, క్షత్రియ జాతిని, అన్నాదులను సంపాదించుఁగాక. మదీయమైన అట్టి యీ బ్రాహ్మణ జాతిని, క్షత్రియ జాతిని, స్వోచిత ధర్మరాహిత్యము లేనివిధముగ కృష్టిపఱచుగాక. అధ్వర్యుఁడు శుక్ర గ్రహమును, ప్రతిప్రస్థాత మంథి గ్రహమును తీసికొని, ఉత్తరవేదికి పశ్చిమ భాగమునందు ఉండి, తమ హస్తములందలి పాత్రములను పరస్పరము తాఁకించుకొనవలెను, లేదా తమ అరత్నులను పరస్పరము తాఁకించుకొనవలెను. శుక్ర గ్రహము=సోమరసమును నింపియుండునట్టి శుక్ర నామక పాత్రము. అరత్ని=చిటికెన వ్రేలు చాఁచిన పిడికిలి.

2. మంత్రము : స్తుతే॑కసి జనధాः। దేవాస్త్వా శుక్రపాः ప్రణయన్తు (౧)

అర్థము : (హే శుక్ర గ్రహ!=ఓ శుక్ర గ్రహమా! త్వమ్=నీవు.) స్తుతः అసి=మాచే స్తుతింపఁబడినదాన వగుచున్నావు. హే జనధాः=జనులను ధారణము చేయునట్టి ఓ శుక్ర గ్రహమా! శుక్రపాः=శుక్ర పాత్రమునందలి సోమరసమును త్రాగునట్టి దేవాः=దేవతలు, త్వా=నిన్ను, ప్రణయన్తు=ఆహవనీయ సమీపమునందు కొనిపోవుదురు గాక!

తాత్పర్యము : ఓ శుక్ర గ్రహమా! నీవు మాచే స్తుతింపఁబడుచున్నావు. జనులను ధారణము చేయునట్టి ఓ శుక్ర గ్రహమా! శుక్ర గ్రహమునందలి సోమరసమును త్రాగునట్టి దేవతలు నిన్ను ఆహవనీయ ప్రదేశమునకు తీసికొనిపోవుదురు గాక! అధ్వర్యుఁడు ఈ మంత్ర భాగమును చదువుచు శుక్రపాత్రమును హస్తములోనికి తీసికొనవలెను.

3. మంత్రము : సువీరాः ప్రజాः ప్రజనయన్పరీహి। శుక్రः శుక్రశోచిషా।

అర్థము : (హే శుక్ర గ్రహ!=ఓ శుక్ర గ్రహమా! త్వమ్=నీవు) శుక్రः=శుక్ర నామక మగుచు, శుక్రశోచిషా=ప్రకాశమానమైన కాంతితో కూడినదానవై, సువీరాः=శోభన వీర భృత్య యుక్తులైన, ప్రజాः=పుత్ర పౌత్రాది ప్రజలను, ప్రజనయన్=ప్రకర్షముగ ఉత్పాదింపఁజేయుచు, పరీహి=ఉత్తరవేదినుండి అంతటను వెళ్లుము.

తాత్పర్యము : ఓ శుక్ర గ్రహమా! నీవు శుక్ర నామక గ్రహమగుచు ప్రకాశించునట్టి కాంతితో కూడినదానవై శోభన వీర భృత్యయుక్తులైన పుత్రపౌత్రాది ప్రజలను ఉత్పాదింపఁజేయుచు ఉత్తరవేదినుండి అంతటను వెళ్లుము. అధ్వర్యుఁడీ మంత్రమును చదువుచు శుక్రపాత్రమును హస్తమునందు తీసికొని హవిర్ధానము యొక్క పూర్వద్వారమునందు బయలువెడలి ఉత్తరవేదికి దక్షిణ మార్గమునే తూర్పుదిక్కునందు వెళ్లవలయును.

4. మంత్రము : స్తుతే॑కసి జనధాः। దేవాస్త్వా మన్థిపాः ప్రణయన్తు।

అర్థము : (హే మన్థి గ్రహ!=ఓ మంథి గ్రహమా! త్వమ్=నీవు, స్తుతः=మాచే స్తుతింపఁబడినదానవు. అసి=అగుచున్నావు. హే జనధాः!=జనులను ధారణము చేయునట్టి ఓ మంథి గ్రహమా!, మన్థిపాः=(ఇవటనున్న) మంథి గ్రహమునందలి సోమ రసమును త్రాగునట్టి, దేవాः=దేవతలు, త్వా=నిన్ను, ప్రణయన్తు=ప్రకర్షముగ ఆహవనీయ సమీపమునందు పొందింతురు గాక!

తాత్పర్యము : ఓ మంథి గ్రహమా! నీవు మాచే స్తుతింపఁబడినదాన వగుచున్నావు. జనులను ధారణము చేయునట్టి ఓ మంథి గ్రహమా! ఇవటనున్న మంథి గ్రహమునందలి సోమ రసమును త్రాగునట్టి దేవతలు నిన్ను ప్రకర్షముగ ఆహవనీయ సమీపమునకు తీసికొనిపోవుదురు గాక! ప్రతిప్రస్థాత ఈ మంత్రమును పఠించుచు మంథి గ్రహమును హస్తములోనికి తీసికొనవలెను.

5. మంత్రము : సుప్రజాः ప్రజాः ప్రజనయన్పరీహి। మన్థీ మన్థిశోచిషా।

అర్థము: హే గ్రహ!=ఓ పాత్రమా!, త్వమ్=నీవు, మన్థీ=మంథి నామక గ్రహము అయి, మన్థిశోచిషా=మంథి యనెడి నీయొక్క తేజస్సుతో కూడినదానవై, సుప్రజాः=శోభనమైన అపత్యములతో కూడిన, ప్రజాः=భ్రాతృ బంధ్వాది ప్రజలను, ప్రజనయన్=ప్రకర్షముగ ఉత్పాదింపఁజేయుచు, పరీహి=ఉత్తరవేదికి ఉత్తర భాగమునందు అంతటను తిరిగి తూర్పు దిక్కునందు వెళ్లుము.

తాత్పర్యము : ఓ మంథి గ్రహమా! నీవు మంథినామకమై మంథియనెడి నీయొక్కతేజస్సుతో కూడినదానవగుచు శోభన సంతాన యుక్తులైన భ్రాతృ బంధ్వాది ప్రజలను ప్రకర్షముగ నుత్పాదింపఁజేయుచు ఉత్తరవేదికి ఉత్తర భాగమునందు అంతటను తిరిగి తూర్పు దిక్కునందు వెళ్లుము. ప్రతిప్రస్థాత ఈ మంత్రము చదువుచు మంథి గ్రహమును తీసికొని హవిర్ధానముయొక్క పూర్వద్వారమునందు బయలువెడలి ఉత్తరమార్గముచే తూర్పుదిక్కునందు వెళ్లవలెను.

6. మంత్రము : సంజగ్మానౌ దివ ఆ పృథివ్యాక యుः। సంధత్తం తన్మే జిన్వతమ్। ప్రాణగ్ం సంధత్తం తం మే జిన్వతమ్। అపానగ్ం సంధత్తం తం మే జిన్వతమ్ (౨) వ్యానగ్ం సంధత్తం తం మే జిన్వతమ్। చక్షుः సంధత్తం తన్మే జిన్వతమ్। శ్రోత్రగ్ం సంధత్తం తన్మే జిన్వతమ్। మనः సంధత్తం తన్మే జిన్వతమ్। వాచగ్ం సంధత్తం తాం మే జిన్వతమ్।

అర్థము : హే శుక్రామన్థినౌ!=ఓ శుక్ర గ్రహ, మంథి గ్రహములారా!, యువామ్=మీరు, సంజగ్మానౌ!=బాగుగ ఐకమత్యమును పొందినవారై, ఆ దివఃద్యులోకముతో కూడిన, పృథివ్యాः=పృథివితోకూడ, సంగతౌ=కలసినవారునై, అయుఃమా ఆయువును, సంధత్తమ్=బాగుగ ధరింపఁజేయుఁడు. మే=మదీయమైన, తత్=ఆ ఆయువును జిన్వతమ్=వృద్ధిపఱచుఁడు, ప్రాణమ్=ఊర్ధ్వగామియైన ప్రాణవాయువును, సంధత్తమ్=ధరింపఁజేయుఁడు, మే=మదీయమైన, తమ్=ఆ ప్రాణమును, జిన్వతమ్=అభివృద్ధిపఱచుఁడు, అపానమ్=అధోగామియైన, వాయువిశేషమును, సంధత్తమ్. మే తమ్ జిన్వతమ్. వ్యానమ్=మధ్యవాయువును, సంధత్తమ్. మే, తమ్, జిన్వతమ్. చక్షుः=చక్షురింద్రియమును, సంధత్తమ్. మే, తత్, జిన్వతమ్, శ్రోత్రమ్=శ్రోత్రేంద్రియమును, సంధత్తమ్. మే, తత్, జిన్వతమ్. మనः=మనస్సు అనెడి అంతరింద్రియమును, సంధత్తమ్. మే, తత్, జిన్వతమ్. వాచమ్=వాగింద్రియమును, సంధత్తమ్. మే, తామ్=ఆ వాక్కును,జిన్వతమ్=అభివృద్ధిపఱచుఁడు.

తాత్పర్యము : ఓ శుక్ర మంథి గ్రహములారా ! మీరు పరస్పరము ఐకమత్యమును పొందినవారై, ద్యులోకముతోకూడిన పృథివితో కూడ కలసినవారగుచు మా ఆయురాదులను ధరింపఁజేసి అభివృద్ధిపఱుఁడు. ఉత్తరవేదికి పురోభాగమున గ్రహములను (పాత్రములను)గాని, అరత్నులనుగాని సంధానము చేయవలెను. 'బ్రహ్మ సంధత్తమ్' అను చోట ఉత్తరవేదికి పశ్చాత్సంధానము. ఇచట ఉత్తరవేదికి పురస్తాత్సంధానమని గ్రహించవలెను.

7. మంత్రము : ఆయుఃస్థ ఆయుర్మే ధత్తమ్। ఆయు ర్యజ్ఞాయ ధత్తమ్। ఆయు ర్యజ్ఞపతయే ధత్తమ్। ప్రాణఃస్థ ప్రాణం మే ధత్తమ్। ప్రాణం యజ్ఞాయ ధత్తమ్ (౩) ప్రాణం యజ్ఞపతయే ధత్తమ్। చక్షుఃస్థ శ్చక్షుర్మే ధత్తమ్। చక్షు ర్యజ్ఞాయ ధత్తమ్। చక్షుః ర్యజ్ఞ పతయే ధత్తమ్। శ్రోత్రగ్ం స్థఃశ్రోత్రం మే ధత్తమ్। శ్రోత్రం యజ్ఞాయ ధత్తమ్। శ్రోత్రం యజ్ఞపతయే ధత్తమ్। తా దేవౌ శుక్రామన్థినౌ। కల్పయతం దైవీర్విశఃకల్పయతం మానుషీః (౪) ఇష మూర్జ మన్నాద్యం ధత్తమ్। ప్రాణా న్పశూపు। ప్రజాం మయి చ యజమానే చ।

అర్థము : (హే శుక్రామన్థినౌ!=ఓ శుక్రామంథి గ్రహములారా! యువామ్=మీరు,) అయుఃస్థ=అయువునకు స్వాము లగుచున్నారు. (అతఃఇందువలన) మే=అధ్వర్యుఁడనైన నాయొక్క, అయుఃఅయువును, ధత్తమ్=అభివృద్ధిపఱచుఁడు. (తథా=ఆ విధముగ) యజ్ఞాయ=యజ్ఞము యొక్క, అయుఃఅయువును, ధత్తమ్=అభివృద్ధిపఱచుఁడు. (సమాప్తియే యజ్ఞము యొక్క ఆయువు), తథా=ఆ విధముగ, యజ్ఞపతయే=యజమానునియొక్క, అయుఃఅయువును, ధత్తమ్. ప్రాణాదుల విషయమునఁగూడ ఈ విధముగ అర్థము గ్రహించవలెను.

ప్రాణఃస్థ=ప్రాణ స్వాము లగుచున్నారు. మే, ప్రాణమ్, ధత్తమ్. యజ్ఞాయ (స్య), ప్రాణమ్, ధత్తమ్. యజ్ఞపతయే (యజ్ఞపతేః), ప్రాణమ్, ధత్తమ్. చక్షుఃస్థ=చక్షురింద్రియ స్వాములగుచున్నారు. మే, చక్షుఃధత్తమ్. యజ్ఞాయ, చక్షుఃధత్తమ్. యజ్ఞపతయే, చక్షుఃధత్తమ్. శ్రోత్రం స్థఃశ్రోత్రేంద్రియ స్వాము లగుచున్నారు. మే, శ్రోత్రమ్, ధత్తమ్. యజ్ఞాయ, శ్రోత్రమ్ ధత్తమ్. యజ్ఞపతయే శ్రోత్రమ్, ధత్తమ్.

తౌ (యువామ్)=అటువంటి ప్రాణాది స్వాములైన మీరు, శుక్రామన్థినౌ చేవౌ=శుక్రా మంథిగ్రహ ద్వయాధిపతులైన దేవతలై, దైవీఃవిశఃచేవ సంబంధులైన ప్రజలను, కల్పయతమ్=మాకు అనుకూలురుగాఁ జేయుఁడు. మానుషీఃమనుష్య జాతియుక్తులైన ప్రజలను, కల్పయతమ్=మాకు అనుకూలురుగా జేయుఁడు. ఇషమ్=ప్రిహ్యాదికమైన అన్నమును, ఊర్జమ్=క్షీరాది రసమును, అన్నాద్యమ్=మాయందు, ధత్తమ్=స్థాపించుఁడు. పశుషు=గవాది పశువులందు, ప్రాణాన్=చిరజీవన హేతువులైన ప్రాణములను, ధత్తమ్=స్థాపించుఁడు. మయి=అధ్వర్యుఁడనైన నాయందు, యజమానే చ=యజమానునియందును, ప్రజామ్=పుత్ర పౌత్రాది రూప ప్రజను, ధత్తమ్=స్థాపించుఁడు.

తాత్పర్యము : ఓ శుక్రా మంథి గ్రహములారా! మీరు అయుఃప్రాణములకు, చక్షుఃశ్రోత్రేంద్రియములకును స్వాము లగుచున్నారు. కనుక, అధ్వర్యుఁడనైన నాకు, యజ్ఞమునకును, యజ్ఞపతికిని అయుఃప్రాణములను, చక్షుఃశ్రోత్రేంద్రియములను స్థాపించుఁడు. మఱియు అయురాదికములను వృద్ధిపఱచుఁడు. అయురాదికములకు స్వాములైన అటువంటి మీరు శుక్రా మంథి గ్రహ ద్వయాధిపతులైన దేవత లగుచు దేవసంబంధులైన ప్రజలను, మనుష్యజాతి యుక్తులైన ప్రజలను మాకు అనుకూలురినిగాఁజేయుఁడు. ప్రిహ్యాదికమైన అన్నమును, క్షీరాది రసమును మాకు కలుగఁజేయుఁడు. గవాది పశువులందు చిరజీవన హేతువులైన ప్రాణములను స్థాపించుఁడు. అధ్వర్యుఁడనైన నన్ను, యజమానుని కూడ పుత్రపౌత్రాది సంతాన వంతులనుగాఁ జేయుఁడు. అధ్వర్యుఁడు ఈ మంత్రమును చదువుచు శుక్రా మంథి గ్రహముల నభిమంత్రించవలెను.

8. మంత్రము : నిరస్తఃశణ్ఢఃనిరస్తో మర్కఃమర్కః।

అర్థము : శణ్ఢఃశండ నామకుఁడైన అసుర గురువు, నిరస్తఃఉత్తరవేదినుండి వెలుపలకు తొలఁగించఁబడినవాఁడు. (అసీత్=అయెను), మర్కఃమర్క నామకుఁడైన అసుర గురువు, నిరస్తఃఉత్తరవేదినుండి వెలుపలకు తొలఁగించఁబడినవాఁడు, (అసీత్=అయెను).

తాత్పర్యము : అసుర గురువులైన శండ మర్క నామధేయులు ఉత్తరవేదినుండి వెలుపలకు తొలఁగించఁబడినవారైరి. అధ్వర్యుఁడు ''నిరస్తఃశణ్ఢఃనిరస్తో మర్కఃమర్కః'' అను మంత్ర భాగమును, ప్రతిప్రస్థాత ''నిరస్తో మర్కఃమర్కః'' అను మంత్ర భాగమును పఠించుచు రెండు కాష్ఠ శకలములను ప్రోక్షించకుండ ఉత్తరవేదికి బహిర్భాగమున ద్వేష్యుఁడైన శత్రువును మనస్సునే ధ్యానించుచు పడవేయవలెను.

9. మంత్రము : అపనుత్తై శణ్ఢామర్కై సహామునా।

అర్థము : శణ్ఢామర్కౌ=శండామర్కులనెడి అసుర గురువులు, అమునా సహ=అస్మద్ద్వేష్యునితో కూడ, అపనుత్తై=నిరాకరించఁబడిరి. ఈ మంత్రమును చదువుచు ప్రోక్షించఁబడిన రెండు కాష్ఠశకలములచే శుక్ర మంథి గ్రహముల కధోభాగమునఁ గల ధూళిని తొలఁగించవలెను. అర్థక్రమానుసారముగ ఈ మంత్రమును కాష్ఠశకల నిరసన మంత్రమునకు పూర్వము చూడవలెను.

10. మంత్రము : శుక్రస్య సమిదసి। మన్థినఃసమిదసి।

అర్థము : (హే శకల!=ఓ కాష్ఠ శకలమా! త్వమ్=నీవు) శుక్రస్య=శుక్ర గ్రహమునకు (పాత్రమునకు), సమిత్ అసి=సమింధన హేతువగుచున్నావు. హే శకల!, త్వమ్, మన్థినఃమంథి గ్రహమునకు (పాత్రమునకు), సమిత్ అసి=సమింధన హేతువగుచున్నావు.

తాత్పర్యము : తాత్పర్యము స్పష్టము. అధ్వర్యుఁడు ''శుక్రస్య సమిదసి'' అను మంత్ర భాగమును, ప్రతిప్రస్థాత ''మన్థినఃసమిదసి'' అను మంత్ర భాగమును పఠించుచు ప్రోక్షించబడని రెండు కాష్ఠశకలములను ఉత్తరవేదికి వెలుపలపడవైచి, ప్రోక్షితములైన రెండు శకలములను అగ్నియందు ఉంచవలెను.

11. మంత్రము : స ప్రథమఃసంకృతిర్విశ్వకర్మా। స ప్రథమో మిత్రో వరుణో అగ్నిఃస ప్రథమో బృహస్పతి శ్చికిత్వాన్। తస్మా ఇన్ద్రాయ సుత మాజుహోమి (౫) నయన్త్వాపనగ్ం సంధత్తం తం మే జిన్వతం ప్రాణం యజ్ఞాయ ధత్తం మానుషీ రగ్నిర్వ్యే చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే ప్రథమోఽనువాకఃII ౦II

అర్థము : సఃఆ ఇంద్రుఁడు, ప్రథమఃదేవతలలో ముఖ్యుఁడు. సంకృతిఃజగద్రక్షణ రూపమైన సమీచీన వ్యాపారము కలవాఁడు. విశ్వకర్మా=జగద్రక్షణ హేతువులైన సమస్తములైన అసుర యుద్ధాది కర్మలు కలవాఁడు. సఃప్రథమఃఆ ముఖ్యుఁడైన యింద్రుఁడే, మిత్రఃమిత్ర దేవ రూపుఁడు. వరుణఃవరుణ దేవ రూపుఁడు. అగ్నిఃఅగ్ని దేవ రూపుఁడు. సఃప్రథమఃఆ ముఖ్యుఁడైన యింద్రుఁడే, చికిత్వాన్=సర్వజ్ఞాన కుశలుఁడైన, బృహస్పతిఃబృహస్పతి రూపుఁడు. తస్మై ఇన్ద్రాయఆటువంటి యింద్రునికొఱకు, సుతమ్=అభిషుతమైన ఈ సోమమును, ఆ జుహోమి=అంతటను హోమము చేయుచున్నాను.

తాత్పర్యము : ఆ ప్రసిద్ధుఁడైన యింద్రుఁడు దేవతలలో ముఖ్యుఁడు.అతఁడు జగద్రక్షణ రూప సమీచీన వ్యాపారములు కలవాఁడు. జగద్రక్షణ హేతుభూతములైన అసుర యుద్ధాదులు కలవాఁడును కూడ అతఁడే. ఆ ముఖ్యుఁడైన యింద్రుఁడే మూర్తి విశేషములను ధరించి మిత్ర వరుణాగ్ని రూపమున సంపన్నుఁడాయెను. మఱియు ఆ ముఖ్యుఁడైన యింద్రుఁడు సర్వజ్ఞాన కుశలుఁడైన బృహస్పతిగా కూడ సంపన్నుఁడాయెను. అట్టి యింద్రునకై అభిషుతమైన యీ సోమమును అంతటను హోమము చేయుచున్నాను. ఈ మంత్రమును పఠించుచు శుక్రా మంథి గ్రహములను విషయమున ప్రత్యేకముగ చెప్పుచు సోమరసమును హోమము చేయవలెను. అనఁగా ఇతర గ్రహముల విషయమున ఐనచో హోతృ ప్రయుక్త వషట్కారముచేతనే హోమము. అచట అధ్వర్యునియొక్క మంత్రపాఠము ఉండదు. ఇచట మాత్రము అధ్వర్యుఁడుప్రతి మంత్రమును ప్రత్యేకముగ పఠించుచు హోమమును చేయవలెను.

తైత్తిరీయ బ్రాహ్మణమున ప్రథమ కాండమున ప్రథమప్రపాఠకమునందు
ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

1. మంత్రము: కృత్తికాస్వగ్ని మాదధీత। ఏతద్వా అగ్నేర్నక్షత్రమ్। యత్కృత్తికాঃ। స్వాయా మేవైనం దేవతాయా మాధాయ। బ్రహ్మవర్చసీ భవతి, ఇతి।

అవతారిక : ప్రథమానువాకమునందు సోమయాగశేషములైన శుక్రా మంథి గ్రహ ప్రచార మంత్రములు చెప్పఁబడినవి. ఇక ఆధాన ప్రకరణ మారంభించఁబడుచున్నది. అందు ఈ ద్వితీయానువాకమున కాల విశేషము విధించఁబడుచున్నది.

అర్థము : కృత్తికాసు=కృత్తికా నక్షత్రములందు (నందు), అగ్నిమ్=అగ్నిని, అదధీత=ఆధానము చేయవలెను. కృత్తికాঃ యత్=కృత్తికా సంపాత రూపమేదికలదో, ఏతత్ వై=ఇదియే, అగ్నేঃ నక్షత్రమ్=అగ్ని సంబంధి నక్షత్రము. (అతఃఁ=ఇందువలన,) స్వాయాం దేవతాయామేవ=స్వరూప భూత దేవతయందే, ఏనమ్=ఈ అగ్నిని, ఆధాయ=ఆధానము చేసి, బ్రహ్మవర్చసీ=శ్రుతాధ్యయన రూప బ్రహ్మవర్చస సంపన్నుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : అగ్నివయన కాండమునందు అంబ, దుల, నితత్ని ఇత్యాదులైన కృత్తికల నామములు చెప్పఁబడినవి. ఆ కృత్తికల సముదాయ రూపము అగ్ని సంబంధియైన నక్షత్రము. కనుక ''కృత్తికా నక్షత్ర మగ్ని ర్దేవతా'' శ్రుతి మఱియొక చోట చెప్పినది. పైని చెప్పఁబడిన కృత్తికలు చంద్రయోగమును పొందిన దినమునందు అగ్న్యాధానమును చేయవలెను. అధేయమైన అగ్నికి కృత్తికలందు ఆధానము జరుగఁగా స్వరూప భూత దేవతయందే ఆధానము చేయఁబడిన దగును. అగ్ని బ్రాహ్మణాభిమాని కనుక ఆ యనుగ్రహముచేత ఈ అగ్న్యాధాన కర్త శ్రుతాధ్యయన రూప బ్రహ్మవర్చస సంపన్నుఁడగును. ఇచట అగ్న్యాధానమునకు కాలవిశేషము విధించఁబడినది.

2. మంత్రము : ముఖం వా ఏతన్నక్షత్రాణామ్। యత్కృత్తికాঃ। యঃ కృత్తికాస్వగ్ని మాధత్తే। ముఖ్య ఏవ భవతి, ఇతి।

అర్థము : కృత్తికాঃ యత్=కృత్తికా సంపాత రూపము ఏదికలదో, ఏతత్=ఈ కృత్తికల సముదాయము, నక్షత్రాణామ్=నక్షత్రములలో, ముఖం వై=ప్రథమ మైనదే. యঃ=ఏ పురుషుఁడు, కృత్తికాసు= కృత్తికలందు, అగ్నిమ్=అగ్నిని, ఆధత్తే=ఆధానము చేయుచున్నాఁడో, సঃ=ఆ పురుషుఁడు, ముఖ్యঃ ఏవ=అందఱిలో ముఖ్యుఁడే భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : కృత్తికల సంపాత రూపమైన నక్షత్రము నక్షత్రములలో ప్రథమ నక్షత్రము. కనుకనే నక్షత్ర ప్రతిపాదకమైన అనువాకమునందు కూడ ''కృత్తికా నక్షత్ర మగ్ని ర్దేవతా'', అని యొక చోట, ''అగ్నేঃ కృత్తికాঃ శుక్రం పరస్తాత్'' అని మఱియొక స్థలమునను, ''అగ్నిర్నঃ పాతు కృత్తికాঃ। నక్షత్రం దేవ మిన్ద్రియమ్'' అని వేఱొక చోటును అదియందే కృత్తికా నక్షత్రము పఠించఁబడినది. ఇష్టివిధాయకములైన మంత్రానువాకములందలి అనువాకమునందు కూడ ''అగ్నిర్వా అకామయత। అన్నాదో దేవానాగ్ం స్యామితి। స ఏత మగ్నయే కృత్తికాభ్యঃ పురోడాశ మష్టాకపాలం నిరవపత్'' అని ఏతదీయేష్టియే అదియందు ఆమ్నాత మైనది. కనుక ముఖభూతములైన కృత్తికలందు ఆధానము చేసిన పురుషుఁడు అందఱిలో తాను ముఖ్యుఁడగును. ఇచట ప్రకారాంతరముగ ప్రశంస చేయఁబడినది.

3. మంత్రము : అథో ఖలు (ం) అగ్నినక్షత్ర మిత్యపచాయన్తి। గృహాన్త దాహుకో భవతి, ఇతి।

అర్థము : అథో=ఇఁకనేమనఁగా, ఖలు=అభిజ్ఞులైనచో, అగ్ని నక్షత్రమితి=ఈ కృత్తికా నక్షత్రము అగ్ని నక్షత్రమని, అపచాయన్తి=నిందించుచున్నారు. సঃ=కృత్తికయందు ఆధానము చేయఁబడిన ఆ అగ్ని, గృహాన్=ఆధానము చేసిన యజమానునియొక్క గృహములను గూర్చి, దాహుకঃ=దహన శీలుఁడు, భవతి హ=అగుచున్నాఁడు కదా!

తాత్పర్యము : పూర్వోక్త గుణ వైలక్షణ్యమును తెలియఁజేయుటకై ఈ మంత్రమున అదియందు అథో శబ్దము ఆమ్నాతమైనది. ఈ కృత్తికా నక్షత్రమును అగ్ని నక్షత్రమనియు, ఆ నక్షత్ర సమయమున అగ్న్యాధానము చేసిన యజమానుని గృహములను అగ్ని దహించుననియు అభిజ్ఞులు నిందించుచున్నారు. కృత్తికా నక్షత్రముయొక్క గుణములను పూర్వము చెప్పి శ్రుతి యిచట ఒకానొక దోషమును చూపించినది.

4. మంత్రము : **ప్రజాపతి రోహిణ్యా మగ్ని మసృజత। తం దేవా రోహిణ్యా మాదధత। తతో వై తే సర్వాన్రోహా నరోహన్। తద్రోహిణ్యై రోహిణిత్వమ్। యో రోహిణ్యా మగ్ని మాధత్తే। ఋధ్నోత్యేవ। సర్వాన్రోహా న్రోహతి, ఇతి।**

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, రోహిణ్యామ్=రోహిణీ నక్షత్ర సమయమున, అగ్నిమ్=అగ్నిని, అసృజత=సృజించెను. దేవాః=దేవతలు, తమ్=ఆ అగ్నిని, అదధత=అధానము చేసిరి. తతః వై=ఆ అధానమువలననే, తే=ఆ దేవతలు, సర్వాన్ రోహాన్=సమస్తములైన రోహిణులను, అరోహన్=పొందిరి. తత్=ఆ కారణమువలన, రోహిణ్యై (ణ్యాః)=రోహిణీ నక్షత్రమునకు, రోహిణిత్వమ్=రోహిణి అను పేరు సిద్ధించినది. యః=ఏ పురుషుఁడు, రోహిణ్యామ్=రోహిణీ నక్షత్ర కాలమున, అగ్నిమ్=అగ్నిని, ఆధత్తే=అధానము చేయుచున్నాఁడో, సః=అతఁడు, ఋధ్నోత్యేవ=నిశ్చయముగ సమృద్ధుఁడగుచున్నాఁడు. (ఆ సమృద్ధిసర్వానిత్యాదికముచే విశదీకరించఁబడుచున్నది.) సర్వాన్ రోహాన్=సమస్తములైన రోహిణులను, రోహతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ప్రజాపతి రోహిణీ నక్షత్ర కాలమున అగ్నిని సృజించెను. ఆ రోహిణీ నక్షత్ర సమయమున దేవతలు ఆ అగ్నిని అధానముచేసి ఆ అధానమువలన సర్వకామములను పొందిరి. రుహ్యన్తే=ప్రాప్యన్తే, ఇతి రోహాః=కామాః. తే యస్యాం రుహ్యన్తే సా రోహిణీ. రోహము అనఁగా కామములు. అవి ఏ నక్షత్రమునందు ప్రాదుర్భవించునో, ఆ రోహిణీ యని ఆ నక్షత్రమునకు 'రోహిణి' యను పేరు సిద్ధించినది. రోహిణీ నక్షత్ర సమయమున అగ్న్యాధానము చేసిన పురుషుఁడు తప్పక సమృద్ధుఁడగును. అనఁగా సర్వ కామములను పొందును. ఇచట అగ్న్యాధానమునకు దోష రహిత నక్షత్రము విధించఁబడినది.

5. మంత్రము : **దేవా వై భద్రాః సన్తోఽగ్ని మాధిత్సన్త (౨)। తేషా మనాహితోఽగ్ని రాసీత్। అథైభ్యో వామం వస్వపాక్రామత్। తే పునర్వస్వో రాదధత। తతో వై తాన్వామం వసూపావర్తత। యః పురా భద్రః సన్పాపీయాన్భ్యాత్। స పునర్వస్వో రగ్ని మాదధీత। పునరేవైనం వామం వసూపావర్తతే। భద్రో భవతి, ఇతి।**

అర్థము : దేవాః వై=దేవతలే, భద్రాః సన్తః=ధన సంపన్ను లగుచు, అగ్నిమ్=అగ్నిని, ఆధిత్సన్త=అధానము చేయ నిచ్ఛయించిరి. తేషామ్=వారికి, అగ్నిః=అగ్ని, అనాహితః=అహితుఁడు కానివాఁడు, ఆసీత్=అయెను. అథ=అనంతరము, ఏభ్యః=ఈ దేవతలనుండి, వామం వసు=కోరఁదగిన మణి ముక్తాది రూప ధనము, అపాక్రామత్=తొలఁగిపోయెను. తే=ఆ దేవతలు, పునర్వస్వోః=నక్షత్రావయవములైన తారకా విశేషములు చంద్రునితో యుక్తములైన కాలమందు, అదధత=అధానము చేసిరి. తతః వై=పునర్వసూ నక్షత్ర సమయమున చేసిన ఆ అగ్న్యాధానమువలననే, తాన్=ఆ దేవతలను, వామం వసు=కోరఁదగిన మణి ముక్తాది రూప ధనము, ఉపావర్తత=చేరెను. యః=ఏ పురుషుఁడు, పురా=పూర్వము, భద్రః సన్=ధన, సంపన్నుఁ డగుచు, (పశ్చాత్=అనంతరము,) పాపీయాన్=అత్యంత నిర్ధనుఁడు, స్యాత్=అగునో, సః=అతఁడు, పునర్వస్వోః=పునర్వసు నక్షత్ర సమయమున, అగ్నిమ్=అగ్నిని, ఆదధీత=ఆధానము చేయవలెను. పునః=మఱల, ఏనమేవ=ఈ అధానము చేసిన పురుషునే, వామం వసు=కోరఁదగిన మణి ముక్తాది రూప ధనము, ఉపావర్తతే=చేరుచున్నది. తతః=దానివలన, భద్రః=ధన సంపన్నుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : దేవతలు ధన సంపన్నులై అగ్న్యాధానము చేయ నిశ్చయించిరి. కాని వారికి ధనగర్వముచేత శ్రద్ధ లేకుండుటవలన అగ్ని బాగుగ ఆహితుఁడు కాలేదు. అనంతరము వారి యనుష్ఠానము వికల మగుటచే వారికిఁ గల మణి ముక్తాది రూప ధన మంతయు వారినుండి తొలఁగి పోయెను. అందువలన ఆ దేవతలు శ్రద్ధాళువులై పునర్వసూ అను నక్షత్రావయవములైన తారకా విశేషములు చంద్రునితో యుక్తములై యున్న దినమునందు అగ్నిని బాగుగ అధానము చేసి ఆ ధనమును మఱల పొందిరి. అందువలన ఇతరుఁడు కూడ పూర్వము ధనవంతుఁడై యుండియు కారణాంతరముచే అత్యంత నిర్ధనుఁ డైనచో అతఁడు పునర్వసు నక్షత్ర యుక్త కాలమునందు అగ్ని నాధానము చేసి పూర్వమువలె ధనమును పొంది అందఱిలో పూజ్యు డగును. పునరపి వసు లభ్యతే యస్మాత్తా పునర్వసూ =పునర్వసూ నక్షత్రములవలన మఱల ధనము పొందఁబడుచున్నది కనుక పునర్వసూ నక్షత్రమని పేరు వీర్పడినది. ఇచట నక్షత్రాంతరము విధించఁబడినది.

6. మంత్రము : **యః కామయేత దానకామా మే ప్రజాః స్యురితి। స పూర్వయోః ఫల్గున్యో రగ్ని మాదధీత (౩)। అర్యమ్ణో వా ఏ తన్నక్షత్రమ్। యత్పూర్వే ఫల్గునీ। అర్యమేతి తమాహు ర్యో దదాతి। దానకామా అస్యై ప్రజా భవన్తి, ఇతి।**

అర్థము : మే=నాకు, దానకామాః=ధన దానము చేయవలెననెడి కోరికలు గల, ప్రజాః=ప్రజలు, స్యుః=ఉందురు గాక, ఇతి=అని, యః=ఏ పురుషుఁడు, కామయేత=కోరునో, సః=అతఁడు, పూర్వయోః ఫల్గున్యోః=పూర్వఫల్గునీ నక్షత్ర సమయమునందు, అగ్నిమ్=అగ్నిని, ఆదధీత=అధానము చేయవలెను. పూర్వే ఫల్గునీ యత్=పూర్వఫల్గుని ఏదికలదో, ఏతత్ నక్షత్రమ్=ఈ పూర్వ ఫల్గునీ నక్షత్రము, అర్యమ్ణః వై=అర్యమ దేవతాకమే. యః=ఏ దేవుఁడు, దదాతి=దానము చేయుచున్నాఁడో, తమ్=ఆ దేవుని, అర్యమేతి=అర్యముఁడని, ఆహుః=చెప్పుచున్నారు. అస్యై=పూర్వఫల్గునీ నక్షత్ర కాలమందు అగ్ని నాధానము చేసిన ఈ యజమానుని కొఱకు, దానకామాః=దానకాములైన, ప్రజాః=ప్రజలు, భవన్తి=ఉంటున్నారు.

తాత్పర్యము : సర్వప్రజలు నాకు ధనమును దానము చేయుట కిచ్ఛయింతురు గాక అని కోరునట్టి పురుషుఁడు పూర్వఫల్గునీ నక్షత్ర యుక్త దినమునందు అగ్ని నాధానము చేయవలెను. ఈ పూర్వఫల్గుని అర్యమ దేవతాక నక్షత్రము ''ఫల్గునీ నక్షత్ర మర్యమా దేవతా'' అను శ్రుతి పూర్వఫల్గునీ నక్షత్రము అర్యమ దేవతాకమని చెప్పుచున్నది. అరీన్ యమయతి=ధనదానేన వశీకరోతీతి అర్యమా=ధనస్య దాతా. శత్రువులను ధనదానముచే వశీకరించునని వ్యుత్పత్త్యర్థము. ధనమును దానముచేయు నా దేవుని అర్యముఁడని అభిజ్ఞులు చెప్పుచున్నారు. పూర్వఫల్గునీ నక్షత్ర యుక్త కాలమునందు అగ్ని నాధానము చేసిన యీ యజమానునకు దానకాములైన ప్రజలు ఉందురు. ఇచట నక్షత్రాంతరము విధించఁబడినది.

7. మంత్రము : **యః కామయేత భగీ స్యామితి। స ఉత్తరయోః ఫల్గున్యో రగ్ని మాదధీత। భగస్య వా ఏతన్నక్షత్రమ్। యదుత్తరే ఫల్గునీ। భగ్యేవ భవతి, ఇతి।**

అర్థము : భగీ=ఐశ్వర్యాదులు కలవాఁడను, స్యామ్ ఇతి=అగుదును గాక యని, యః=ఏ పురుషుఁడు, కామయేత=కోరునో, సః=అతఁడు, ఉత్తరయోః ఫల్గున్యోః=ఉత్తర ఫల్గునీ నక్షత్ర యుక్త దినమునందు, అగ్నిమ్=అగ్నిని, ఆదధీత=ఆధానము చేయవలెను. ఉత్తరే ఫల్గునీ యత్=ఉత్తరఫల్గునీ నక్షత్ర మేది కలదో, ఏతత్=ఇది, భగస్య నక్షత్రం వై=భగ దేవతాక నక్షత్రమే, భగ్యేవ భవతి=ఉత్తర ఫల్గునీ నక్షత్రమునందు అగ్న్యాధానము చేసిన యజమానుఁడు ఐశ్వర్యాదులు కలవాఁడే యగును.

తాత్పర్యము : భగి యనఁగా ఐశ్వర్యాది గుణ షట్కమును కోరువాఁడు. ''ఐశ్వర్యస్య సమగ్రస్య ధర్మస్య యశసః శ్రియః। జ్ఞాన వైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీరణా॥''='సమగ్రమైన ఐశ్వర్యము, ధర్మము, యశస్సు, శ్రీ, జ్ఞానము, వైరాగ్యము' అను ఆఱును భగ శబ్దార్థములని స్మృతి చెప్పుచున్నది. తాను ఐశ్వర్యాది గుణ షట్కము కలవాఁడను కావలెనని కోరుకొను

నకఁడు ఉత్తర ఫల్గునీ నక్షత్ర యుక్త కాలమందు అగ్ని నాధానము చేయవలెను. ఈ `ఉత్తర ఫల్గునీ నక్షత్రము భగ దేవతాకమే. కనుక ఈ యజమానుఁడు ఐశ్వర్యాదులు కలవాఁడగును. భగుఁడు=ద్వాదశాదిత్యులలో నొకఁడు. ఇచట నక్షత్రాంతరము విధించఁబడినది.

8. మంత్రము : కాలకఞ్జా వై నామాసురా అసన్ (౪) తే సువర్గాయ లోకాయాగ్ని మచిన్వత । పురుష ఇష్టకా ముపాదధా త్పురుష ఇష్టకామ్ । స ఇన్ద్రో బ్రాహ్మణో బ్రువాణ ఇష్టకా ముపాధత్త । ఏషా మే చిత్రా నామేతి । తే సువర్గం లోక మాప్రోహన్ । స ఇన్ద్ర ఇష్టకా మావృహత్ । తే ఽవాకీర్యన్త । తే ఉర్ణావభయో ఽ భవన్ । ద్వావుదపతతామ్ (౫) । తౌ దివ్యౌ శ్వానావభవతామ్ । యో భ్రాతృవ్యవా న్స్యాత్ । స చిత్రాయా మగ్ని మాదధీత । అవకీర్యైవ భ్రాతృవ్యాన్ । ఓజో బల మిన్ద్రియం వీర్య మాత్మన్ధత్తే. ఇతి ।

అర్థము : కాలకఞ్జాః వై నామ=కాలకంజు అనెడి పేరు కలవారే అయిన, అసురాః=రాక్షసులు, ఆసన్=ఉండిరి. తే=ఆ కాలకంజులు, సువర్గాయ లోకాయ=స్వర్గలోక ప్రాప్తికై, అగ్నిమ్=అగ్నిని, అచిన్వత=చయనించిరి. పురుషః=పురుషుఁడు (అసురుఁడు), ఇష్టకామ్=ఒక ఇష్టకను, ఉపాదధాత్=ఉపధానము చేసెను. పురుషః, ఇష్టకామ్, ఉపాదధాత్. (అర్థము పూర్వోక్తమే) సః ఇన్ద్రః=ఆ యింద్రుఁడు, బ్రాహ్మణః బ్రువాణః=తనను బ్రాహ్మణుఁడుగా చెప్పుకొనినవాఁడై, ఇష్టకామ్=ఇష్టకను, ఉపాధత్త=ఉపధానము చేసెను. మే=నాయొక్క, ఏషా=ఈ యిష్టక, చిత్రా నామేతి=చిత్ర అను నామధేయముతో కూడినదని, (తదానీమ్=అప్పుడు, మనసీ=మనస్సునందు, అమన్యత=తలఁచెను.)

తే=ఆ అసురులు, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ఆప్రోహన్=ఆరోహించుటకై ప్రారంభించిరి. సః ఇన్ద్రః=ఆ యింద్రుఁడు, ఇష్టకామ్=ఇష్టకను, ఆవృహత్=చితినుండి ఎత్తివైచెను. తే=ఆ అసురులు, అవాకీర్యన్త=(మూర్ధమధ్యమునందే) పడిపోయిరి. యే అవాకీర్యన్త=ఎవరు పడిపోయిరో, తే=వారు, ఉర్ణావభయాః=ఉర్ణనాభి నామకములైన పురుగులు (సాలెపురుగులు) అభవన్=అయిరి. ద్వౌ=ఇద్దరు రాక్షసులు, ఉదపతతామ్=పైకి (స్వర్గమునకు) వెళ్లిరి. తౌ=వారిద్దఱు, దివ్యౌ శ్వానౌ=దేవ సంబంధులైన శ్వానములు (కుక్కలు), అభవతామ్=అయిరి.

యః=ఏ పురుషుఁడు, భ్రాతృవ్యవాన్=శత్రువులు కలవాఁడు, స్యాత్=అగునో, సః=అతఁడు, చిత్రాయామ్=చిత్రా నక్షత్రమునందు, అగ్నిమ్=అగ్నిని, అదధీత=ఆధానము చేయవలెను. భ్రాతృవ్యాన్=శత్రువులను, అవకీర్యైవ=నశింపఁజేసియే, ఆత్మన్=తనయందు, ఓజః=బలహేతువైన అష్టమ ధాతువును, బలమ్=బలమును, ఇన్ద్రియమ్=చక్షురాదికమైన ఇంద్రియమును, వీర్యమ్=ఇంద్రియ పాటవమును, ధత్తే=స్థాపించుకొనుచున్నాఁడు.

తాత్పర్యము : కాలకంజ శబ్దము అసుర విశేష వాచకము. కాలకంజ నామకులైన రాక్షసులు ఉండిరి. వారు స్వర్గమును పొందుటకై అగ్ని నాధానము చేయ నారంభించిరి. అప్పుడు ఒక్కొక్క అసురుఁడు ఒక్కొక్క ఇష్టకను ఉపధానము చేసెను. ఆ అసురులను జయింప నిచ్ఛ కలవాఁడై యింద్రుఁడు వేషాంతరమును ధరించి తాను బ్రాహ్మణుఁడనని చెప్పుచు ఆ అసురుల మధ్యమున ప్రవేశించి ఒకానొక యిష్టకను ఉపధానము చేసెను. ఆ యిష్టక అపేక్షితమైన విచిత్ర ఫలము నొసఁగున దగుటవలన ఆ తన యిష్టక చిత్ర అను నామధేయముతో కూడినదని అతఁడు మనస్సున తలఁచెను.

ఆ అగ్నిచయనముచే రాక్షసులు స్వర్గము నారోహింప నారంభించిరి. ఆ సమయమున ఇంద్రుఁడు తన యిష్టకను చితినుండి ఎత్తివైచెను. చితి భ్రంశముచేత అసురులు మార్గమధ్యమందే భ్రష్టులై సాలెపురుగు లైరి. ఊర్ణా అభయః అను రెండు పదములు కలసి ఊర్ణావభయః అని ఒక నామధేయ మైనది. సాలెపురుగులు అధారములైన రాష్ట్రముల మధ్యమునఁ గల ఆకాశమునందు తంతుజాలమును సృష్టించుకొని అచట నిర్భయముగ నుండునను విషయము లోక ప్రసిద్ధము. అపాం నపాత్ అను పదద్వయము ఒక అగ్నికి నామధేయమైన విధముగ ఊర్ణావభయః అను పద ద్వయము సాలెపురుగునకు పేరు. ఆ అసురులలో ఇద్దఱు శ్రద్ధాతిశయమువలన స్వర్గమును పొందిరి కాని, చితి భ్రంశమువలన దేవలోకమునందు శ్వానములుగా అయిరి.

ఇచట ఇంద్రుఁడు చిత్రేష్టకాపాతముచే ఆ అసురులను నశియఁజేసెను కనుక శత్రుమంతుఁడైన యజమానుఁడు చిత్రా నక్షత్రమునందు అగ్ని నాధానముచేసి శత్రువులను నశియఁజేసి తనయందు ఓజస్సును, బలమును, ఇంద్రియమును, ఇంద్రియ పాటవమును స్థాపించుకొనవలెను. ఇచట నక్షత్రాంతరము విధించఁబడినది.

9. మంత్రము : వసన్తా బ్రాహ్మణో ఽగ్ని మాదధీత । వసన్తో వై బ్రాహ్మణస్యర్తుః । స్య ఏవైన మృతా వాధాయ । బ్రహ్మవర్చసీ భవతి । ముఖం వా ఏతదృతూనామ్ (౬) । యద్వసన్తః । యో వసన్తా ఽగ్ని మాధత్తే । ముఖ్య ఏవ భవతి । అథో యోని మన్త మేవైనం ప్రజాత మాధత్తే । గ్రీష్మో రాజన్య ఆదధీత । గ్రీష్మో వై రాజన్యస్యర్తుః । స్య ఏవైనమృతా వాధాయ । ఇన్ద్రియావీ భవతి । శరది వైశ్య ఆదధీత శరద్వై వైశ్యస్యర్తుః (౭) । స్య ఏవైనమృతా వాధాయ । పశుమా న్భవతి, ఇతి ।

అర్థము : వసన్తా=వసంత ఋతువునందు, బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, అగ్నిమ్=అగ్నిని, ఆదధీత=ఆధానము చేయవలెను. వసన్తః వై=వసంతర్తువే, బ్రాహ్మణస్య=బ్రాహ్మణునియొక్క, ఋతుః=ఋతువు. స్వే ఋతా ఏవ=తన ఋతువునందే, ఏనమ్=ఈ అగ్నిని, ఆధాయ=ఆధానముచేసి, బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చసము కలవాఁడు, భవతి=అగుచున్నాఁడు. వసన్తః యత్=వసంతర్తు వేది కలదో, ఏతత్=ఇది, ఋతూనామ్=ఋతువులలో, ముఖం వై=ప్రథమమే. యః=ఏ బ్రాహ్మణుఁడు, వసన్తా= వసంతర్తువునందు, అగ్నిమ్=అగ్నిని, ఆధత్తే=ఆధానము చేయుచున్నాఁడో, ముఖ్యః ఏవ=ముఖ్యుఁడే, భవతి=అగుచున్నాఁడు. అథో=మఱియు, యోనిమన్తమ్=ప్రజనన సామర్థ్యము కలవాఁడుగా, ప్రజాతమ్=పుట్టిన, ఏనమేవ=ఈ అగ్నినే, ఆధత్తే=ఆధానము చేసినవాఁ డగుచున్నాఁడు.

గ్రీష్మో=గ్రీష్మర్తువునందు, రాజన్యః=క్షత్రియుఁడు, ఆదధీత=అగ్ని నాధానము చేయవలెను. గ్రీష్మః వై=గ్రీష్మమే, రాజన్యస్య=క్షత్రియునియొక్క, ఋతుః=ఋతువు. స్వే ఋతౌ ఏవ=తన ఋతువునందే, ఆధాయ=అగ్న్యాధానము చేసి, ఇన్ద్రియావీ=ఇంద్రియ పాటవము కలవాఁడు, భవతి=అగుచున్నాఁడు. శరది=శరదృతువునందు, వైశ్యః=వైశ్యుఁడు, ఆదధీత=అగ్ని నాధానము చేయవలెను. శరత్ వై=శరత్తే, వైశ్యస్య=వైశ్యుని యొక్క, ఋతుః=ఋతువు. స్వే ఋతౌ ఏవ=తన ఋతువునందే, ఆధాయ=అగ్న్యాధానము చేసి, పశుమాన్=పశుమంతుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : వసంత ఋతువునకు, బ్రాహ్మణునకును ప్రాథమ్య సామ్యమువలన, స్వ స్వామిభావ సంబంధమువలనను, స్వకీయ ఋతువునందు అగ్న్యాధానము చేసిన బ్రాహ్మణునకు శ్రోవిహితమైన బ్రహ్మవర్చసమే ఫలము కలుగును. మఱియు ''మధుశ్చ మాధవశ్చ వాసన్తికావృతూ'' ='చైత్ర వైశాఖ మాసములు వసంత ఋత్వవయవము'అని శ్రుతియందు అమ్నాత మగుటవలన ముఖత్వము, ప్రాథమ్యము వసంత ఋతువునకు కూడ కలదని గ్రహించవలెను. మఱియు

త్రీలకు ఋతు దోషమునందు ప్రవృత్తుఁడైన పురుషుఁడు ప్రజననన సమర్థుఁడగు విధముగ ఋతు దోషమునందు ప్రజనన సామర్థ్యవంతుఁడుగా ప్రాదుర్భవించిన అగ్ని నాధానము చేయవలెను. గ్రీష్మ శరదృతువుల విషయమునఁ గూడ అర్థమును గ్రహించవలెను. అనఁగా బ్రాహ్మణుఁడు వసంత ఋతువునందు, క్షత్రియుఁడు గ్రీష్మ ఋతువునందు, వైశ్యుఁడు శరదృతువునందును అగ్న్యాధానము చేయవలెనను విధి యిచట స్పష్ట మగుచున్నది. శేషము అర్థమునందే వివరించఁబడినది. ఈ విధముగ నక్షత్ర విధానానంతరము అధికారి దోషములైన ఋతువులు ఇచట విధించఁబడినవి.

10. మంత్రము : న పూర్వయోః ఫల్గున్యో రగ్ని మాదధీత। ఏషా వై జఘన్యా రాత్రిః సంవత్సరస్య। యత్పూర్వే ఫల్గునీ।పృష్ఠిత ఏవ సంవత్సరస్యాగ్ని మాధాయ। పాపీయా నృవతి। ఉత్తరయో రాదధీత। ఏషా వై ప్రథమా రాత్రిః సంవత్సరస్య। యదుత్తరే ఫల్గునీ।ముఖత ఏవ సంవత్సరస్యాగ్ని మాధాయ।వసీయానృవతి।

అర్థము : పూర్వయోఃఫల్గున్యోఃపూర్వఫల్గునీ నక్షత్ర కాలమందు, అగ్నిమ్=అగ్నిని, నాదధీత=అధానము చేయరాదు. పూర్వే ఫల్గునీ యత్=పూర్వఫల్గునీ నక్షత్ర మేది కలదో, ఏషా వై=ఇదియే, సంవత్సరస్య=పూర్వ సంవత్సరమునకు, జఘన్యా రాత్రిఃచివరి రాత్రి. సంవత్సరస్య=సంవత్సరముయొక్క, పృష్ఠితఃవీవ=పృష్ఠభాగమునందే, అగ్నిమ్ అధాయ=అగ్ని నాధానము చేసి, పాపీయాన్=దరిద్రుఁడు, భవతి=అగుచున్నాఁడు, ఉత్తరయోఃఉత్తర ఫల్గునీ నక్షత్రమందు, అదధీత=అగ్ని నాధానము చేయవలెను. ఉత్తరే ఫల్గునీ యత్=ఉత్తర ఫల్గునీ నక్షత్ర మేది కలదో, ఏషా వై=ఇదియే, సంవత్సరస్య=భావి సంవత్సరమునకు, ప్రథమా రాత్రిఃప్రథమ రాత్రి, సంవత్సరస్య=భావి సంవత్సరముయొక్క, ముఖతఃవీవ=ఆదియందే, అగ్నిమ్ ఆధాయ=అగ్ని నాధానము చేసి, వసీయాన్=ధనికుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : ఫాల్గున మాస పూర్ణిమయందలి పూర్వఫల్గునీ నక్షత్రముతో కూడియున్న రాత్రి పూర్వ సంవత్సరమునకు సమాప్తి స్థానీయము. కనుక అట్టి పూర్వఫల్గునీ నక్షత్రమందు అగ్న్యాధానము చేసిన యజమానుఁడు సంవత్సరముయొక్క పృష్ఠభాగమునందు అనుష్ఠానము చేసినవాఁ డగుటవలన అతఁడు దరిద్రుఁ డగును. ఉత్తర ఫల్గునీ నక్షత్రము భావి సంవత్సరమునకు ఆది కనుక ఆ ఉత్తర ఫల్గునీ నక్షత్రమునందు అధానము చేసిన యతఁడు సంవత్సరారంభమునందే అనుష్ఠానము చేసినవాఁ డగుటవలన అట్టి యజమానుఁడు అత్యంత ధనికుఁ డగును. పూర్వము కామ్యమైన అధానమునందు పూర్వోత్తర ఫల్గునీ నక్షత్ర ద్వయము విహితమైనది. ఇప్పుడు మాత్రము నిత్యమైన అధానమందు పూర్వఫల్గునీ నక్షత్రము నిషేధించఁబడినది. ఉత్తర ఫల్గునీ నక్షత్రము విహిత మైనది. శేషము స్పష్టము.

11. మంత్రము : అథో ఖలు। యదేవైనం యజ్ఞ ఉపనమేత్। అథాऽऽదధీత। సైవాస్యర్ధిః (ఴ), ఇతి।

ఖల్వధిత్యన్త ఫల్గున్యో రగ్ని మాదధీతాసన్నపతతా మృతూనాం వైశ్యస్యర్తు రుత్తరే ఫల్గునీ షట్ చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

అర్థము : అథో ఖలు=ఇతరులు అభిజ్ఞులు ఈ విధముగ చెప్పుచున్నారు కదా!. యదేవ=ఏ కాలమునందైతే, ఏనమ్=ఈ పురుషుని, యజ్ఞఃసోమ యజ్ఞము, ఉపనమేత్=పొందునో, అథ=అప్పుడు, అదధీత=అగ్న్యాధానము చేయవలెను. సైవ=ఆ సోమయాగ బుద్ధియే, అస్య=ఈ పురుషునకు, ఋద్ధిఃనక్షత్రాది కృత్స్న విహిత కాల సమృద్ధి.

తాత్పర్యము : అభిజ్ఞులు కొందఱు ఈ విధముగ చెప్పుచున్నా రఁట కదా! - ఏ కాలమునందు ఇతనికి సోమయాగము చేయవలెననెడి బుద్ధి కలుగునో, అప్పుడు నక్షత్రాదికమును పరీక్షించ నవసరము లేదు. అప్పుడే అగ్న్యాధానము చేయవలెను. ఆ సోమయాగ బుద్ధియే ఇతనికి నక్షత్రాది కృత్స్న విహిత కాలసమృద్ధి "సోమేన యక్ష్యమాణో నర్తుం సూర్క్ష్మన్న నక్షత్రమ్" అని సూత్రకారులు కూడ ఈ విధముగనే చెప్పియున్నారు.

తైత్తిరీయ బ్రాహ్మణ ప్రథమకాండమునందలి ప్రథమ ప్రపాఠకము నందు ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే

తృతీయో ఽనువాకః

1. మంత్రము : ఉద్ధన్తి। యదేవాస్యా మేధ్యమ్। తదపహన్తి, ఇతి।

అవతారిక : ద్వితీయానువాకమునందు అధానమునకై నక్షత్రాది కాలము అభిహిత మైనది. ఈ తృతీయానువాకమునందు దేవయజనమునకై అపసరములైన సంభారములు చెప్పఁబడుచున్నవి.

అర్థము : ఉద్ధన్తి=భూమియొక్క పైభాగమును ఖనిత్రాదికముచే త్రవ్వవలెను. అస్యాఃరః భూమియొక్క. యదేవ అమేధ్యమ్=అపవిత్రమే అయిన వస్తువు కలదో, తత్=ఆ అపవిత్ర వస్తువును, అపహన్తి=పోఁగొట్టినవాఁడగును.

తాత్పర్యము : అగ్న్యాధానార్థము దేవయజన ప్రదేశమును ఖనిత్రాదికముచే పైభాగమున త్రవ్వవలెను. ఆ త్రవ్వకము వలన భూమిపైఁగల నిష్ఠీవనాది నిమిత్తమైన అపవిత్ర పదార్థము తొలఁగిపోవును. త్రవ్వునప్పుడు పఠించవలసిన ''ఉద్ధన్యమానామ్'' ఇత్యాది మంత్రములు చతుర్థానువాకమున అమ్నాతము లైనవి. ఖనిత్రము=గడ్డపాఱ. ఇది ఉద్ధనన విధి.

2. మంత్రము : అపో వేకతి శాన్త్యై, ఇతి।

అర్థము : శాన్త్యై=శాంతికొఱకు, అపఃఉదకములను, వోకతి=చల్లవలెను.

తాత్పర్యము : త్రవ్విన ప్రదేశమున త్రవ్వుటవలన కలిగిన వేదన శాంతించుటకై ఉదకములను చల్లవలెను. ''అపో వై శాన్తాః'' అన శ్రుతి ఉదకములు ఉపశమ హేతువులుగా చెప్పఁబడినవి. ఉద్ధనన కృతమైన భూమియొక్క వేదన జలముచే శాంతించునన్ భావము. ఇచట ఉదకావోక్షణము విహిత మైనది.

3. మంత్రము : సికతా నివపతి। ఏతద్వా అగ్నే ర్వైశ్వానరస్య రూపమ్। రూపేణైవ వైశ్వానర మవరున్ధే, ఇతి।

అర్థము : సికతాఃఱాపురను (సికతలను), నివపతి=ఆ త్రవ్విన ప్రదేశమున చక్కఁగా విసరివేయవలెను. ఏతత్=ఇది, వైశ్వానరస్య అగ్నేః=వైశ్వానరాగ్నియొక్క. రూపం వై=రూపమే. రూపేణైవ=అగ్ని రూపము చేతనే, వైశ్వానరమ్=వైశ్వానరాగ్నిని, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : త్రవ్విన భూమిపైని ఱాపురను ప్రక్షేపించవలెను (విసరివేయవలెను). రం యసుక వైశ్వానరాగ్నియొక్క రూపమే. కనుక రం విధముగ చేసిన యజమానుఁడు వైశ్వానరాగ్ని రూపముతోనే వైశ్వానరాగ్నిని పొందును. అగ్ని నాధానము చేయుటకై దేవయజనార్థము అపసరములైన వీడు పార్థివ సంభారములలో ఱాపుక ఒక సంభారముగా ఇచట విధించఁబడినది. అనఁగా ఇది ప్రథమ సంభారము.

4. మంత్రము : ఉషన్నివపతి। పుష్ట్యై ఏషా ప్రజననమ్। యదూషాఃఁ(o)। పుష్ట్యా మేవ ప్రజనవే ఽగ్ని మాధత్తే। అథో సంజ్ఞాన ఏవ। సంజ్ఞానగ్ం హ్యేతత్ప్రజానామ్। యదూషాఃఁ, ఇతి।

అర్థము : ఉషాన్=చవుడును, నివపతి=ప్రక్షేపించవలెను. ఉషాఃయత్=చవుడు ఏది కలదో, ఏషాఃరం చవుడు, పుష్ట్యైవై=పుష్టమే యగుచుఁ, ప్రజననమ్ = సంతానోత్పాదక మగును. పుష్ట్యామ్=పుష్టికరమును, ప్రజననే ఏవ=సంతానోత్పాదకమునైన ప్రదేశమునందే, అగ్నిమ్=అగ్నిని, ఆధత్తే=ఆధానము చేయవలెను. అథో=మఱియు,

సంజ్ఞానే ఏవ=సంజ్ఞాన ప్రదేశమునందే. (అగ్నిఃఆహితఃభవతి=అగ్ని ఆధానము చేయఁబడినవాఁడగుచున్నాఁడు. ఉషాఃయత్=చవుడు ఏది కలదో, ఏతత్=ఇది, పశూనామ్=పశువులకు, సంజ్ఞానం హి=సంజ్ఞానము కదా! సంజ్ఞానము=గుర్తు.

తాత్పర్యము : త్రవ్విన ప్రదేశము పైని చవుడును విసరివేయవలెను (ప్రక్షేపించవలెను). చవిటినేల యందలి తృణాదికము రసాంతర యుక్త మగుటవలన పశువులు ఆ చవిటినేలయందలి తృణాదికమును భక్షించి పుష్టికలవై సంతానమును పుట్టించుచున్నవి. కనుక చవుడు పుష్టికరము, సంతానోత్పాదకము నగుచున్నది. అందువలన చవుడు ఉప్పునీటితో మిశ్రితమైన భూమియొక్క అవయవమని నిశ్చితార్థము. ఆ చవుడు పుష్టియు, ప్రజననము కనుక ఉషఃనివాసముచేత పుష్టియు, సంతానమును ప్రాప్తించును. మఱియు ఉషఃమును ప్రక్షేపించిన (దేవయజన) ప్రదేశమునందు అగ్ని నాధానము చేయుటవలన సంజ్ఞాన ప్రదేశమునందే అగ్ని అహితఃఁ దగుచున్నాఁడు. రం చవిటినేల పశువులకు సంజ్ఞానము. పశువులు వానన (ఆఘ్రాణము) చేత ఆ సంజ్ఞానమును (గుర్తును) తెలిసికొనుచున్నవి. కావున ఆధాన స్థానమునందు ఉషఃమును ప్రక్షేపణీయము. ఇచట ద్వితీయ సంభారము విధించఁబడినది.

5. మంత్రము : ద్యావాపృథివీ సహ ऽకస్తామ్। తే వియతీ అబ్రూతామ్। అస్త్వేవ నౌ సహ యజ్ఞియమితి। యదముష్యా యజ్ఞియ మాసీత్। తదస్యా మదధాత్। త ఉషా అభవన్(ఎ)। యదస్యా యజ్ఞియ మాసీత్। తదముష్యా మదధాత్। తదద శ్నవమసి కృష్ణమ్। ఉషాన్నివపన్నదో ధ్యాయేత్। ద్యావాపృథివ్యోరేవ యజ్ఞియే ऽగ్ని మాధత్తే, ఇతి।

అర్థము : ద్యావాపృథివీ=ద్యావాభూములు, సహ అస్తామ్=సృష్టికాలమున కలసి ఉండెను. తే=ఆ ద్యావాభూములు, వియతీ=వియుక్తము లగుచు (విడిపోవుచు), ''నౌ=మనకు, యజ్ఞియమ్=యజ్ఞయోగ్యమైన సారము, నౌ=మనకు, సహైవ=కలసియే, అస్తు=ఉండుఁగాక, ఇతి=అని, అబ్రూతామ్=చెప్పుకొనినవి. (తతఃఅందువలన,) అముష్యాఃద్యులోక సంబంధియైన, యజ్ఞియం యత్=యజ్ఞ యోగ్యమైన సారమేది కలదో, తత్=దానిని, అస్యామ్=ఈ భూమియందు, సా=ఆ దివి, అదధాత్=స్థాపించెను. తే=ఆ ద్యులోక సారాంశములు, ఉషాఃరం కనఁబడుచున్న భూమ్యవయవములైన ఉషఃరూపములుగా అభవన్=అయినవి.

అస్యాఃఈ భూమికి సంబంధించిన, యజ్ఞియం యత్=యజ్ఞ యోగ్యమైన సారమేది కలదో తత్=దానిని, అముష్యామ్=దివియందు, (భూమిఃభూమి,) అదధాత్=స్థాపించెను. తత్=ఆ స్థాపించఁబడిన భూసారము, చన్ద్రమసి=చంద్రునియందు, అదఃఈ కనఁబడుచున్న కణంక రూపమైన కృష్ణమ్=కృష్ణముగా (నలుపుగా) అభవత్=అయెను. తత్=ఆ కారణమువలన, ఉషాన్=ఉషఃమును (చవుడును), నివపన్=ప్రక్షేపించుచు, అదఃఆ కృష్ణరూపమును, ధ్యాయేత్=ధ్యానించవలెను. తథా సతి=అట్లు కాఁగా, ద్యావా పృథివ్యోఃద్యావాభూముల సంబంధియైన, యజ్ఞియే=యజ్ఞయోగ్యమైన సారమందు, అగ్నిమ్=అగ్నిని, ఆధత్తే ఆధానము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : సృష్టికాలమున ద్యావాభూములు మధ్యమునఁ గల అంతరిక్షముతో వ్యవధానము లేనివై యుండెను. అప్పుడు ప్రాణులకు అవకాశమును కల్పించుటకై పరస్పరము వియుక్తము లగుచు, వియోగకాలమున స్నేహాతిశయమువలన పరస్పరము ఈ విధముగ మాటలాడుకొన్నవి - 'మనయందుఁ గల యజ్ఞయోగ్యమైన సారము మనతో కూడ ఉండవలెను. భూసారమునకు దివికి వియోగము కాని, ద్యులోక సారమునకు భూమికి వియోగము కాని కలుగఁగూడదని ఆ ద్యావాభూముల నిర్ణయము. అనంతరము ద్యు లోక సంబంధియైన యజ్ఞయోగ్య సారమును పృథివియందు ఆ దివి స్థాపించెను. ఆ ద్యులోక సారాంశములు ఈ కనఁబడుచున్న భూమ్యవయవములైన ఉషఃరూపములు (చవుడు) అయినవి. భూమియందుఁ గల యజ్ఞయోగ్య సారమును ఆ దివియందు పృథివి స్థాపించెను. ఆ స్థాపించఁబడిన భూసారము ఈ

కనఁబడుచున్న చంద్రుని యందలి కళంక రూపమైన నలుపు. కనుక చవుడు భూసార మగుటవలన ప్రజోపన కాలమందు ఆ కృష్ణరూపము ఇచట ఉంటున్నదని ధ్యానించవలెను. అట్లు కాఁగా ద్యులోక సంబంధియైన ఉషమందు (చవుడునందు), భూలోక సంబంధియైన నలుపు (కృష్ణము) నందును అగ్ని ఆహుతుఁడగుచున్నాఁడు. ఇచట ఉషనిమిషన (ప్రజోపణ) కాలమందు చేయఁదగిన ధ్యాన విశేషము విధించఁబడినది.

6. మంత్రము : అగ్నిర్దేవేభ్యో నిలాయత। ఆఖూరూపం కృత్వా। స పృథివీం ప్రావిశత్। స ఉతీః కుర్వాణా। పృథివీ మనుసమచరత్। తదాఖుకరీష మభవత్ (౩)। యదాఖుకరిషగ్ం సంభారో భవతి। యదేవాస్య తత్ర న్యక్రమ్। తదేవావరున్ధే, ఇతి।

అర్థము : అగ్నిః=అగ్ని, దేవేభ్యః=దేవతలనుండి, నిలాయత=దొంగిదొంగిపోయెను. సః=ఆ అగ్ని, ఆఖూరూపమ్=మూషక (ఎలుక) రూపమును, కృత్వా=చేసికొని (ధరించి), పృథివీమ్=భూమిని, ప్రావిశత్=ప్రవేశించెను. సః=మూషక రూపమైన ఆ యగ్ని, ఉతీః=రక్షణ హేతువులైన బిలములను, కుర్వాణాః=చేయుచున్నవాఁడై, పృథివీమ్ అనుసమచరత్=అనుక్రమముగ భూమిలోపలనే సంచరించెను. తత్=బిల నిర్మాణ సమయమున వెలువలకు నిస్సారితమైన పాంసు రూపము (దుమ్ము), ఆఖుకరీషమ్=ఆఖుకరీషము, అభవత్=అయినది. ఆఖుకరీషమ్=ఆఖుకరీషము, సంభారః=సంభారము, భవతి యత్=అయినచో, తత్ర=ఆ పాంసువునందు, అస్య=ఈ అగ్నియొక్క, యదేవ=ఏ తేజస్సు, న్యక్రమ్=నిగూఢమై ఉన్నదో, తదేవ=ఆ తేజస్సునే, అవరున్ధే=(యజమానుఁడు) పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఒకానొకప్పుడు అగ్ని దేవతలవలన అపరుద్ధుఁడై మూషక రూపమును ధరించి దేవతలకు కనఁబడకుండ దాఁగి భూమియందు ప్రవేశించి బిలములను చేయుచు భూమిలోపలనే ఉండెను. బిలమును చేయునపుడు వెలువలకు త్రోయఁబడిన దుమ్ము ఆఖుకరీష మైనది. ఆ ఆఖుకరీషమును (ఎలుక త్రవ్వి తీసిన దుమ్మును) త్రవ్విన దేవయజన ప్రదేశముపైని ప్రజోపము చేయవలెను. అట్లు చేసిన యజమానుఁడు ఆ ఆఖుకరీషమునందు నిగూఢమైయున్న అగ్ని తేజస్సును పొందును. ఇచట దేవయజనమునై ఆఖుకరీషము తృతీయ సంభారముగా విధించఁబడినది.

7. మంత్రము : ఊర్ద్వం వా ఏతగ్ం రసం పృథివ్యా ఉపదీకా ఉద్దిహన్తి। యద్వల్మీకమ్। యద్వల్మీకవపా సంభారో భవతి। ఊర్ద్వమేవ రసం పృథివ్యా అవరున్ధే। అథో శ్రోత్రమేవ। శ్రోత్రగ్ం హ్యేత త్పృథివ్యాః। య ద్వల్మీకః (౪), ఇతి।

అర్థము : వల్మీకం యత్=పుట్ట యేది కలదో, ఉపదీకాః=చీమలవంటి జంతు విశేషములు, పృథివ్యాః=భూమియొక్క, ఊర్ధం వై=ఊర్ధ్వ శబ్దాభిధేయమేయైన, ఏతం రసమ్=ఈ రసమును, ఉద్దిహన్తి=వైనివృద్ధి పఱచుచున్నవి. వల్మీకవపా=పుట్టమట్టి, సంభారః భవతి యత్=దేవయజన ప్రదేశమునకు సంభార మైనచో, (యజమానః=యజమానుఁడు,) పృథివ్యాః=భూమియొక్క, ఊర్ధం రసమేవ=ఊర్ధ్వ శబ్దాభిధేయమైన రసమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు. అథో=మఱియు, వల్మీకః యత్=పుట్ట ఏది కలదో, ఏతత్=ఈ పుట్ట, పృథివ్యాః=భూమికి, శ్రోత్రం హి=శ్రోత్రము కనుక, శ్రోత్రమేవ=శ్రోత్రేంద్రియ సామర్థ్యమును కూడ, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఉపదీకము లనఁగా - తడిసిన మట్టిని వృద్ధిచేయుటయందు సమర్థములైన చీమలవంటి జంతువిశేషములు. ఆ ఉపదీకములు భూమిరసమును భూమినుండి పైకి తీసికొనిదోయి వృద్ధి పఱచుచుండును. ఆ భూమిరసమే పుట్ట. ఆ అగ్న్యాధానకర్త ఆ పుట్టమట్టిని త్రవ్విన దేవయజన ప్రదేశముపైని ప్రజోపించవలెను. అప్పు డా యజమానుఁడు పృథివియొక్కరసమునే పొందును. మఱియు పుట్ట భూమికి శ్రోత్రమగుటవలన ఆ పుట్టమట్టిని దేవయజన సంభారముగా నుపయోగించిన యజమానుఁడు శ్రోత్రేంద్రియ సామర్థ్యమును కూడ పొందును. ఇచట పుట్టమట్టి చతుర్థ సంభారముగా విహితమైనది.

8. మంత్రము : అబధిరో భవతి। య ఏవం వేద, ఇతి।

అర్థము : యః=ఏపురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త ప్రకారముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, అబధిరః=చెవుడు (బాధిర్యము) లేనివాఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వోక్త విధముగ తెలిసికొనిన వాఁడు బాధిర్యము లేనివాఁడగును.

9. మంత్రము : ప్రజాపతిః ప్రజా అసృజత। తాసామన్న ముపాక్షీయత। తాభ్యః సూద ముపప్రావిశత్। తతో వై తాసామన్నం నాక్షీయత। యస్య సూదః సంభారో భవతి। నాస్య గృహేకన్నం క్షీయతే, ఇతి।

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. తాసామ్=ఆ ప్రజలకు, అన్నమ్=అన్నము, ఉపాక్షీయత=క్షీణించెను. తాభ్యః=ఆ ప్రజలకొఱకు, సూదమ్=ఎండని నీటి ప్రవేశమునందలి బురదను, ఉపప్రావిశత్=ఆ యా భూ ప్రదేశములందు చేఱు వేఱుగా ప్రసరింపఁజేసెను. తతః వై=దానివలననే, తాసామ్=ఆ ప్రజలకు, అన్నమ్=అన్నము, నాక్షీయత=క్షీణించలేదు. యస్య=ఏ అగ్న్యాధాన కర్తయొక్క దేవయజనమునకు, సూదః=బురద, సంభారః=సంభారముగ, భవతి=అగుచున్నదో, అస్య=ఆ అగ్న్యాధానకర్తయొక్క గృహే=గృహమునందు, అన్నమ్=అన్నము, న క్షీయతే=క్షీణించుట లేదు.

తాత్పర్యము : ప్రజాపతి ప్రజలను సృజించెను. సృజియఁబడిన ఆ ప్రజలకు తినుమన్న అన్నము క్షీణించెను. అప్పుడు ప్రజాపతి నీరు ఎండని ప్రదేశమునందలి బురదను ఆ యా పృథివీ ప్రదేశములందు వ్యాపింపజేసెను. కనుక బురద ఉత్పన్న మగుచోట ప్రజలకు అన్నము క్షీణించదు. కనుక అగ్న్యాధానకర్త త్రవ్విన దేవయజన ప్రదేశముపైని బురదను ప్రజోపించవలెను. బురదను దేవయజన సంభారముగఁ జేసిన యజమానుని గృహమునందు అన్నము క్షీణించదు. ఇచట సూదము (బురద) దేవయజన ప్రదేశమునకు పంచమ సంభారముగ విధించఁబడెను.

10. మంత్రము : ఆపో వా ఇదమగ్రే సలిల మాసీత్। తేన ప్రజాపతి రక్రామ్యత్ (౫)। కథమిదగ్ం స్యాదితి। సో కపశ్య త్పుష్కర పర్ణం తిష్ఠత్। సో కమన్యత। అస్తి వై తత్। యస్మిన్నిద మధితిష్ఠతీతి। స వరాహోరూపం కృత్వోపన్యమజ్జత్। పృథివీమధ ఆహర్త్। తస్యా ఉపహత్యా దమజ్జత్। తత్పుష్కరపర్ణే కప్రథయత్। యదప్రథయత్ (౬)। తత్పృథివ్యై పృథివిత్వమ్। అభద్యా ఇదమితి। తద్భూమ్యై భూమిత్వమ్। తాం దిశో కము వాతః సమవహత। తాగ్ం శర్కరాభి రదృగ్ంహత్। శం వై సో కభూదితి। తచ్ఛర్కరాణాగ్ం శర్కరత్వమ్। యద్వరాహ విహతగ్ం సంభారో భవతి। అస్యామేవైచ్ఛ్మశ్రూణి మగ్ని మాధత్తే। శర్కరా భవన్తి ధృత్యై (౭)। అథో శంత్వాయ, ఇతి।

అర్థము : ఇదమ్=ఈ కనఁబడుచున్న స్థావర జంగమాత్మకమైన జగత్తు, అగ్రే=సృష్టికి పూర్వము, సలిలమ్=ఉదకముగ, ఆసీత్=ఉండెను. తత్ర=అచట, ఆపః వై=ఉదకములే, రూపమ్=రూపము. తేన=తాను సృజించఁదలచిన జగత్తు నిమిత్తముగా, ప్రజాపతిః=ప్రజాపతి, అక్రామ్యత్=పర్యాలోచన రూపమైన తపస్సు చేసెను. ఇదమ్=ఈ సర్వ జగత్తు,

కథమ్=ఏవిధముగ, స్యాత్ ఇతి=అగునో యని, (విచార్య=విచారించి,) సః=ఆ ప్రజాపతి, అప్సు=సలిల మధ్యమున దీర్ఘనాళాగ్రమునందు ఉండున్న, పుష్కర పర్ణమ్=తామరాకును, అపశ్యత్=చూచెను. (దృష్ట్వా=చూచి,) సః=ఆ ప్రజాపతి, అమన్యత=ఈ విధముగ ఆలోచించెను. ''తత్=ఆ పుష్కర పర్ణము, అస్తి వై=ఉన్నది కదా!, ఇదమ్=ఈ పుష్కర పర్ణము, యస్మిన్=దేనియందు, అధితిష్ఠతి ఇతి=ఆశ్రయించి ఉంటున్నదని,'' సః=ఆ ప్రజాపతి, వరాహః=వరాహమై, రూపం కృత్వా=వరాహ రూపమును చేసికొని (ధరించి), ఉపన్యమజ్జత్=పద్మపత్ర నాళమునకు సమీపమునందు మునిగెను. సః=మునిగిన ఆ వరాహము, పృథివీమ్ అధ=క్రింది భూ భాగమును, అర్ఛత్=పొందెను.

తస్యాః=ఆ భూమినుండి, ఉపహత్య=ఆర్ద్ర మృత్తును చేఱుచేసి, ఉదమజ్జత్=సలిలముపైకి లేచెను. తత్=ఆ ఆర్ద్ర మృత్తును, పుష్కరపర్ణే=తామరాకునందు, అప్రథయత్=ప్రసరింపఁజేసెను. అప్రథయత్ యత తత్=మృత్తికను ప్రసరింపఁజేయుటవలన, పృథివ్యై=భూమికి, పృథివిత్వమ్=పృథివి యను పేరు, నిష్పన్నమ్=ఏర్పడినది. ఇదమ్ అభూత్ వై= ఈ స్థావర జంగమ రూప జగత్తే అయినది, ఇతి=అని, ఉవాచ=ప్రజాపతి పలికెను. తత్=అయినదనుటవలన, భూమ్యై=భూమికి, భూమిత్వమ్=భూమి యను పేరు, నిష్పన్నమ్=ఏర్పడినది. తామ్=ఆ ఆర్ద్రభూమి ననులక్షించి, దిశః అను=దిక్కుల ననుసరించి, వాతః=వాయువు, సమవహత=బాగుగ ప్రవర్తించెను. తామ్=ఆ వాయువుచే శోషించుచున్న భూమిని, సః=ఆ ప్రజాపతి, శర్కరాభిః=సన్నని ఱాలచే, అద్యంహత=దృఢపఱచెను. నః=మాకు, శం వై=సుఖమే, అభూత్ ఇతి=అయినదని, ఉవాచ=పలికెను. తత్=ఆ కారణమువలన, శర్కరాణామ్=శర్కరలకు, శర్కరత్వమ్='శర్కర' అను పేరు, సంపన్నమ్=ఏర్పడినది. వరాహావిహతమ్=వరాహముచే త్రవ్వఁబడిన భూమియందలి మృత్స్వరూపము, సంభారాః భవతి యత్=దేవయజన ప్రదేశమునకు సంభారమైనచో, అస్యామేవ=ఈ భూమియందే, అచ్ఛమ్బట్కారమ్=వైయర్థ్యము లేకుండ, అగ్నిమ్ ఆధత్తే=అగ్ని నాధానము చేసినవాఁడగుమన్నాఁడు. శర్కరాః=సన్నని ఱాలు, ధృత్యై=ధార్ఢ్యముకొఱకు, భవన్తి=ప్రక్షేపణీయములు కావలెను. అథో=మఱియు, శంత్వాయ=సుఖ సిద్ధికొఱకు, శర్కరాః కార్యాః=సన్నని ఱాలు ప్రక్షేపణీయములు.

తాత్పర్యము : ఈ కనఁబడుచున్న గిరి నదీ సముద్రాదిమైన స్థావరమును, మనుష్య గవాదికమును అయిన జగత్తు సృష్టికి పూర్వము ఇటువంటిదిగా లేదు. సలిలరూపముగనుండెను. ''సల=గతౌ'' అను ధాతువునకు బాహాదిమైన 'ఇలచ్' ప్రత్యయము చేయఁగా 'సలిల' శబ్దము ఏర్పడినది. ఈ దృశ్యమాన జగత్తు 'సలిలమ్=కారణేన సంగతమ్' కారణముతో సంగత మైనదని వ్యుత్పత్త్యర్థము. లేదా - ''ఇమే వై లోకాః సరిరమ్'' అను శ్రుతివలన సరిర శబ్దముచే లోకములు చెప్పఁబడుచున్నవి. ర లకు అభేదము వలన సలిల రూప మేర్పడినది. అచట ఉదకములే కాని, భూమి స్వరూపము లేదు. అప్పుడు ప్రజాపతి తాను సృజింపఁదలఁచిన జగన్నిమిత్తముచే పర్యాలోచన రూప తపస్సు చేసెను. ఈ జగత్తు ఏవిధముగ అగునో కదా! అని ఆలోచించి ఆ ఉదకము యొక్క మధ్యమందు దీర్ఘనాళాగమునఁ గల ఒక పద్మపత్రమును చూచెను. ఆ తామరాకును చూచి ఈ విధముగ మనస్సునందు తర్కించెను -

'ఏ అధారమందు కాడతో కూడియున్న ఈ తామరాకు ఆశ్రయమును పొంది ఉంటున్నదో, ఆ వస్తువు ఒకటి భూమి కధోభాగమునందు తప్పక ఉండునని' మనస్సున తర్కించెను. తర్కించియు ఆ ప్రజాపతి వరాహమై ఆ వరాహ రూపమును బాగుగ ధరించి ఆ పద్మపత్ర నాళ సమీపమున జలమధ్యమందు మునిగి భూమి క్రింది భాగమును చేరెను. చేరి భూమినుండి కొంత తడి మట్టిని తన దంష్ట్రచే వేఱుచేసి పైకి తెచ్చి ఆ తామరాకు మీఁద వ్యాపింపఁజేసెను. (ప్రథితము చేసెను). మృత్తిక ప్రథిత మగుటవలన పృథివి యను పేరు ఏర్పడినది. అందువలన సంతుష్టుఁడై ఈ స్థావర జంగమాధార భూతవస్తువు అయినదని పలికెను. అందువలన ''భవతీతి భూమిః'' అను వ్యుత్పత్తిచే భూమి శబ్దము సంపన్నమైనది.

ఆ ఆర్ద్రభూమి ఎందుటనై ప్రజాపతి సంకల్పమువలన వాయువు నాలుగు దిక్కులందు భూమిపైని ప్రవర్తించెను (సంచరించెను). తడియారిన ఆ భూమిని సన్నని ఱాలచే ప్రజాపతి దృఢముగాఁజేసెను. దృఢముగాఁ జేసి మనకు (శం=సుఖమ్, అభూత్) సుఖము అయినదని పలికెను. కనుక శమ్=సుఖమ్, కృతమ్, అభిః శర్కరాభిః ఇతి శర్కరాః. ఈ ఱాలచే సుఖము చేయఁబడినదను వ్యుత్పత్తిచే శర్కరా శబ్దము నొప్పుచున్నదైనది. వరాహము తెచ్చిన మృత్తునకు ఇంతటి మహిమ ఉన్నది కావున వరాహముచే భూమియందు త్రవ్వఁబడిన మృత్స్వరూపమును దేవయజన సంభారముగాఁ జేయవలెను. అట్లు చేయఁగా ఈ భూమియందే వైయర్థ్యము లేనివిధముగ అగ్ని నాధానము చేసినవాఁ డగును. శర్కరంచే భూమి దృఢముగాఁ జేయఁబడినది కనుక దార్ఢ్యమునకై దేవయజన ప్రదేశమునందు శర్కరలు (సన్నని ఱాలు) ప్రక్షేపణీయములు. మఱియు సుఖ సిద్ధికై కూడ శర్కరలు ప్రక్షేపణీయములు. ఇచట శర్కరలు షష్ఠ సంభారముగా విధించఁబడినవి.

11. మంత్రము : **సరేతా అగ్నిరాధేయ ఇత్యాహుః । ఆపో వరుణస్య పత్న్యో అసన్ । తా అగ్నిరధ్యాయత్ । తాః సమభవన్ । తస్య రేతః పరాపతత్ । తద్ధిరణ్య మభవత్ । యద్ధిరణ్య ముపాస్యతి । సరేతస మేవాగ్ని మాధత్తే ఇతి ।**

అర్థము : సరేతాః=రేతస్సుతో కూడిన అగ్ని, ఆధేయః=ఆధేయుఁడని, ఆహుః=అభిజ్ఞులు చెప్పిరి. ఆపః=అబ్దేవతలు, వరుణస్య=వరుణ దేవునకు, పత్న్యః=భార్యలుగా, ఆసన్=ఉండిరి. తాః=ఆ అబ్దేవతలను, అగ్నిః=అగ్ని, అధ్యధ్యాయత్=అభిముఖముగ ధ్యానించెను. తాః=ఆ అబ్దేవతలు, సమభవన్=అగ్నిని కలసికొనిరి. తస్య=ఆ అగ్నియొక్క, రేతః=రేతస్సు, పరాపతత్=వేగిరపాటువలన పడెను. తత్=ఆ పడిన రేతస్సు, హిరణ్యమ్=బంగారము, అభవత్=అయెను. హిరణ్యమ్=బంగారమును, ఉపాస్యతి యత్=ప్రక్షేపము చేసినచో, సరేతసమేవ, అగ్నిమ్=రేతస్సహితుఁడై అయిన అగ్నిని, ఆధత్తే=ఆధాన కర్త ఆధానము చేసినవాఁ డగును.

తాత్పర్యము : వరుణుని భార్యలైన అబ్దేవతలను కాముకుఁడైన అగ్ని ధ్యానించి ఆ అబ్దేవతలను సంభోగించెను. అప్పుడు వేగిరపడిన ఆ అగ్నియొక్క రేతస్సు భూమియందు పడి హిరణ్య మైనది. కనుక ఈ దేవయజన ప్రదేశమునందు హిరణ్యమును సంభారముగా ప్రక్షేపించవలెను. హిరణ్య ప్రక్షేపముచే ఆధానకర్త రేతస్సహితుఁడైన అగ్నినే ఆధానము చేసినవాఁ డగును. ఇచట హిరణ్యము సప్తమ సంభారముగా విధించఁబడినది.

12. మంత్రము : **పురుష ఇన్వ్యై స్యాద్రేతసో బీభత్సత ఇత్యాహుః (ఴ) । ఉత్తరత ఉపాస్యత్యబీభత్సాయై, ఇతి ।**

అర్థము : పురుషః=పురుషుఁడు, స్యాత్ రేతసః=తన రేతస్సువలన, బీభత్సతే ఇన్వ్యై=వీవగించుకొనును కదా!, ఇతి=అని, అహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. (తత్=ఆ కారణమువలన,) ఉత్తరతః=అగ్నిస్థాపన ప్రదేశమునకు ఉత్తర పార్శ్వమునందు, ఉపాస్యతి=హిరణ్యమును ప్రక్షేపించవలెను. ఏతత్=ఇది, అబీభత్సాయై=బీభత్స లేకుండుటకై, సంపద్యతే=సంపన్న మగుచున్నది.

తాత్పర్యము : 'ఇన్, ను, వై' అను మూఁడు నిపాతములు కలసి ప్రసిద్ధిని తెలియఁజేయుచున్నవి. లోకమునందు సర్వపురుషుఁడు తన రేతస్సునుండి వీవగించుకొనుచుండును కదా! కనుక అగ్ని రేతస్సు అయిన హిరణ్యమును అగ్నిస్థాపన ప్రదేశమును విడిచి తదుత్తర పార్శ్వమున ప్రక్షేపము చేయవలెను. ఇట్లు చేయుటవలన అగ్నికి వీవగింపు కలుగదు. పూర్వ విహితమైన హిరణ్యమునకు ప్రక్షేప సానము ఇచట విధించఁబడినది.

13. మంత్రము : అతి ప్రయచ్ఛతి । అర్తిమేవాతిప్రయచ్ఛతి, ఇతి ।

అర్థము : అతి=దేవయజన ప్రదేశమునందు ప్రకిప్తమైన హిరణ్యము నతిక్రమించి, ప్రయచ్ఛతి=ద్వేష్యునకై, ఇతరమైన రజతము నొసఁగవలెను. తథా సతి=అట్లు కాఁగా, అతి=తనను అతిక్రమించి, అర్తిమేవ ప్రయచ్ఛతి=ఇతరుఁడైన ద్వేష్యునకై తన యార్తినే (బాధనే) ఇచ్చినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : 'ద్వేష్యాయ రజతం ప్రయచ్ఛతి'=ద్వేష్యునకై వెండిని ఈయవలెనని కల్పసూత్రము చెప్పినది ఇచట విధించఁబడుచున్నది. దేవయజన ప్రదేశమునందు ప్రకిప్తమైన సువర్ణము నతిక్రమించి ఇతరమైన రజతమును ద్వేష్యునకై ఈయవలెను. అట్లు చేయఁగా తనను అతిక్రమించి ఇతరుఁడైన ద్వేష్యునకు తన యార్తినే ఇచ్చినవాఁ డగును.

14. మంత్రము : అగ్నిర్దేవేభ్యో నిలాయత । అశ్వో రూపం కృత్వా । సోఽశ్వత్థే సంవత్సర మతిష్ఠత్ । తదశ్వత్థస్యాశ్వత్థత్వమ్ । యదాశ్వత్థः సంభారో భవతి । యదేవాస్య తత్ర న్యక్తమ్ । తదేవావరున్ధే (౯), ఇతి ।

అర్థము : అగ్నిః=అగ్ని దేవుఁడు, దేవేభ్యః=దేవతలనుండి, నిలాయత=దొలఁగిపోయెను. అశ్వః=అశ్వమై, రూపం కృత్వా=తనకు అశ్వ రూపమును చేసికొని, సః=ఆ అగ్ని, అశ్వత్థే=రావిచెట్టునందు, సంవత్సరమ్=సంవత్సర కాలము, అతిష్ఠత్=ఉండెను. తత్=ఆ కారణమువలన, అశ్వత్థస్య=రావిచెట్టునకు, అశ్వత్థత్వమ్=(అశ్వः తిష్ఠతి అస్మిన్ ఇతి=దీనియందు అశ్వము ఉన్నదనెడి వ్యుత్పత్తిచే,) అశ్వత్థ నామము, సంపద్యతే=సంపన్న మగుచున్నది. అశ్వత్థः సంభారः=అశ్వత్థ వృక్ష సంబంధియైన సంభారము, భవతి యత్=దేవయజన ప్రదేశమునకు అయినచో, అస్య=ఈ యగ్నియొక్క, యదేవ=ఏ తేజస్సు, తత్ర=ఆ రావిచెట్టునందు, న్యక్తమ్=నిరూఢమైనదో, అధానకర్తా=అధాన కర్త, తదేవ=ఆ తేజస్సునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఒకానొకప్పుడు అగ్ని దేవతలనుండి తొలఁగిపోయి, (అశ్వమై) అశ్వరూపమును ధరించి రావిచెట్టునందు సంవత్సర కాలము ఉండెను. అశ్వము ఉన్నది కనుక అశ్వత్థము అను నామము రావిచెట్టునకు కలిగినది. కనుక అధానకర్త అశ్వత్థ సంబంధి సంభారమును దేవయజన ప్రదేశమునందు ప్రవేశించవలెను. అట్లు చేసినచో ఆ అధానకర్త ఆ రావిచెట్టునందు నిరూఢమైయున్న అగ్నితేజస్సునే పొందును. పూర్వము దేవయజన ప్రదేశమునందు ప్రవేపణీయములైన సప్త సంభారములు విహితములైనవి. ఇవ ప్రవేపణీయములైన సప్త వానస్పత్య సంభారములలో ప్రథమ సంభార మివట విధించఁబడినది.

15. మంత్రము : దేవా వా ఊర్జం వ్యభజన్త । తత ఉదుమ్బర ఉదతిష్ఠత్ । ఊర్వా ఉదుమ్బరः । యదౌదుమ్బరः సంభారో భవతి । ఊర్జమేవావరున్ధే, ఇతి ।

అర్థము : దేవాः వై=దేవత లందఱు, ఊర్జమ్=అన్నరసమును, వ్యభజన్త=విభజించుకొనిరి. తతः=ఆ అన్నరసమునుండి, ఉదుమ్బరः=మేడిచెట్టు, ఉదతిష్ఠత్=ఉద్భవించెను. ఉదుమ్బరः=మేడిచెట్టు, ఊర్క్ వై=అన్నరస స్వరూపమే. ఔదుమ్బరः=ఉదుంబర సంబంధి, సంభారः భవతి యత్=సంభార మైనచో, అధానకర్తా=అధానకర్త, ఊర్జమేవ=అన్నరసమునే, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : దేవత లందఱు ఒకచోట కూర్చుండి అన్నరసమును విభజించుకొనిరి. అప్పుడు ఆ స్థానమునందు పడిన అన్నరసమునుండి మేడిచెట్టు పుట్టెను. కనుక మేడి చెట్టు అన్నరస స్వరూపమే. అందువలన ఉదుంబర సంబంధియైన పదార్థమును (మేడిపుల్లను) దేవయజన ప్రదేశమునందు సంభారముగా ప్రవేపించవలెను. అట్లు చేసిన అధానకర్త అన్నరసమునే పొందును. ఇవట ద్వితీయ వానస్పత్య సంభారము విధించఁబడినది.

16. మంత్రము : తృతీయస్యామితో దివి సోమ ఆసీత్ । తం గాయత్ర్యాహరత్ । తస్య పర్ణ మచ్ఛిద్యత । తత్పర్ణోఽభవత్ । తత్పర్ణస్య పర్ణత్వమ్ (౧౦) । యస్య పర్ణమయः సంభారో భవతి । సోమమీథ మేవావరున్ధే, ఇతి ।

అర్థము : ఇతः తృతీయస్యామ్=ఈ భూ లోకమునుండి వరుసలో మూఁడవదియైన, దివి=ద్యులోకమునందు, సోమः=సోమవల్లి, ఆసీత్=ఉండెను. తమ్=ఆ సోమమును, గాయత్రి=గాయత్రి దేవత, అహరత్=తెచ్చెను. తస్య=ఆ సోమమునొక్క, పర్ణమ్=ఒక ఆకు, అచ్ఛిద్యత=తెగెను (తెగిపడెను). తత్=ఆ పర్ణము, పర్ణः=పలాశ (మోదుగు) వృక్షము, అభవత్=అయెను. తత్=పర్ణ జన్య మగుటవలన, పర్ణస్య=మోదుకు చెట్టునకు, పర్ణత్వమ్=పర్ణ మనెడి పేరు, సంపన్నమ్=సంపన్నమైనది. యస్య=ఏ యజమానునకు, సంభారः=సంభారము, పర్ణమయः=పలాశ వృక్ష సంబంధి, భవతి=అగుచున్నదో, సः=అతఁడు, సోమమీథమేవ=సోమపానమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ భూ లోకమునుండి వరుసలో మూఁడవదైన ద్యులోకమునందు సోమవల్లి ఉండెను. ఆ సోమవల్లిని గాయత్రీ దేవత ఆ సోమ రక్షకులతో యుద్ధము చేసి తెచ్చెను. (ఈ వృత్తాంతము ''క్రమ్యాశ్చ వై సువర్యాశ్చ'' అను అనువాకమునందు వివులముగ చెప్పఁబడినది.) శీఘ్రముగ తీసికొనిరాఁబడుచున్న ఆ సోమవల్లియొక్క ఒక పర్ణము తెగి భూమియందు పడి, పలాశ వృక్షమైనది. పర్ణజన్య మగుటవలన మోదుగు చెట్టునకు పలాశ వృక్షమనెడి పేరు ఏర్పడినది. సోమజన్యమైన పలాశమును దేవయజనమునందు సంభారముగ ప్రవేపించవలెను. అట్లు చేసిన ఆధానకర్త సోమపానమును పొందును. ఇవట సోమజన్య పాలాశము తృతీయ సంభారముగ విధించఁబడినది.

17. మంత్రము : దేవాः వై బ్రహ్మన్నవదన్త । తత్పర్ణ ఉపశృణోత్ । సుశ్రవా వై నామ । యత్పర్ణమయः సంభారో భవతి । బ్రహ్మవర్చస మేవావరున్ధే, ఇతి ।

అర్థము : దేవాः వై=దేవత లందఱు, (కదాచిత్=ఒకానొకప్పుడు, ఏకాంతే=ఏకాంతమునందు, పలాశ వృక్ష చ్ఛాయాయామ్=మోదుగు చెట్టు నీడయందు, ఉపవిశ్య=కూర్చుండి,) బ్రహ్మన్=పర బ్రహ్మ విషయమై, అవదన్త=సంవాదమును చేసిరి. తత్=ఆ సంవాదము నంతయు, ఉప=సమీపమునందలి, పర్ణः=పలాశ వృక్షము, అశ్రోత్=వినెను. సుశ్రవాः వై నామ='శోభన వస్తువును వినెను' అను వ్యుత్పత్తిచే, 'సుశ్రవ'నామము సంపన్నమైనది. పర్ణమయः సంభారः భవతి యత్=సంభారము పర్ణమయు మైనచో, ఆధానకర్తా=ఆధానకర్త, బ్రహ్మవర్చసమేవ=బ్రహ్మవర్చసమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఒకానొకప్పుడు దేవతలందఱు ఏకాంతమున పలాశ వృక్షముయొక్క నీడయందు కూర్చుండి పరబ్రహ్మ విషయమై సంవాదము చేసిరి. సమీపమున ఉన్న పలాశ వృక్షము అది యంతయు వినుటచే దానికి 'సుశ్రవ' నామము ఏర్పడినది. 'శోభనమైన వస్తువును వినినది' అను వ్యుత్పత్తిచే ఆ పేరు సిద్ధించెను. కనుక ఆధానకర్త దేవయజన ప్రదేశమునందు పర్ణమయ సంభారమును ప్రవేపించినచో తప్పక బ్రహ్మవర్చసమును పొందును. ఇవటఁ గూడ పూర్వోక్తమైన పర్ణమయ సంభారమే ప్రశంసించఁబడినది.

18. మంత్రము : ప్రజాపతి రగ్నిమసృజత । సోఽబిభేత్పా ధక్ష్యతీతి । తగ్ం శమ్యాఽశమయత్ (౧౧)। తచ్ఛమ్యై శమిత్వమ్ । తచ్ఛమీమయः సంభారో భవతి । శాన్త్యా అప్రదాహాయ, ఇతి ।

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, అగ్నిమ్=అగ్నిని, అసృజత=సృజించెను. సః=ఆ ప్రజాపతి, (అగ్నిః=అగ్ని) మా=నన్ను (ప్రజాపతిని), ప్రధక్ష్యతీతి=ప్రకర్షముగ దహింపఁగలదని, అబిభేత్=భయపడెను. తమ్=ఆ అగ్నిని, శమ్యా=జమ్మిచెట్టుచే, అశమయత్=శాంతింపఁజేసెను. తత్=శమీ శాఖచే శమింపఁజేయుటవలన, శమ్యై=జమ్మిచెట్టునకు, శమిత్వమ్='శమి' అను పేరు, సంపన్నమ్=సంపన్న మైనది. తత్=ఆ కారణమువలన, శమీమయః=జమ్మిచెట్టుకు సంబంధించిన, సంభారః=సంభారము, ప్రక్షిప్తవ్యః=ప్రక్షేపింపవలసినది. అయమ్=ఈ శమీమయ సంభార ప్రక్షేపము, శాన్త్యై=విద్యమాన దాహ శాంతికొఱకు, అప్రదాహాయ=ఇతఃపరము దాహము లేకుండుటకొఱకును, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ప్రజాపతి అగ్నిని సృజించి తనను దహించునేమో యని భయపడి ఆ యగ్నిజ్వాలను శమీ శాఖచే శాంతింపఁజేసెను. 'శమయతి అనేనేతి శమీ'=ఈ జమ్మిచే శాంతింపఁజేయుచున్నాఁడు, అను వ్యుత్పత్తిచే జమ్మికి శమి యను నామము సిద్ధించెను. కనుక శమీమయ సంభారమును దేవయజన ప్రదేశమునందు ప్రక్షేపించవలెను. ఈ శమీమయ సంభార ప్రక్షేపము ఇప్పుడు ఉన్నట్టి దాహము శాంతించుటకు, ఇతఃపరము దాహము కలుగకుండుటకు సంపన్న మగును. ఇవఁట చతుర్థమైన శమీమయ సంభారము విధించఁబడినది.

19. మంత్రము : అగ్నేః సృష్టస్య యతః। వికఙ్కతం భా అరుత్। యద్వైకఙ్కతః సంభారో భవతి। భా ఏవావరున్ధే, ఇతి।

అర్థము : యతః=వెళ్లుచున్న, సృష్టస్య అగ్నేః=ప్రజాపతి సృష్టఁడైన అగ్నియొక్క, భాః=తేజస్సు, వికఙ్కతమ్=వికంకత వృక్షమును (పుల్లవెంగచెట్టును), అరుత్=పొందెను. వైకఙ్కతః సంభారః భవతి యత్=వికంకత వృక్ష సంబంధియైన సంభారము ప్రక్షిప్త మైనచో, (ప్రక్షిప్తము కావలెనని విధి.) భాః ఏవ=యజమానుఁడు తేజస్సునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ప్రజాపతిచే సృష్టించఁబడిన అగ్ని శీఘ్రముగ వెళ్లుచు వికంకత వృక్షమును చూచెను. అప్పు డా యగ్ని తేజస్సు వికంకత వృక్షమును పొందెను. కనుక ఆధానకర్త వికంకత వృక్ష సంబంధియైన సంభారమును దేవయజన ప్రదేశమునందు ప్రక్షేపించవలెను. అట్లు చేసిన యజమానుఁడు తప్పక తేజస్సును పొందును. ఇవఁట పంచమమైన వైకంకత సంభారము విధించఁబడినది.

20. మంత్రము : సహృదయో ఽగ్నిరాధేయ ఇత్యాహుః। మరుతో ఽద్భిరగ్నిమతమయన్। తస్య తాన్తస్య హృదయమచ్ఛిన్దన్। సా ఽశనిరభవత్। యదశనిహతస్య వృక్షస్య సంభారో భవతి, సహృదయమేవాగ్నిమాధత్తే (౦౩), ఇతి।

ఉపాఽభవన్నభవద్వల్మీకో ఽక్రామ్యదప్రథయద్ధ్రుత్యై బిభర్త్యత ఇత్యాహా రున్ధే పర్జన్యమయమచ్ఛిద్రగ్ం స్త్రీణి చ ॥ ౩॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాణ్డే ప్రథమ ప్రపాఠకే తృతీయో ఽనువాకః ॥ ౩॥

అర్థము : సహృదయః అగ్నిః=హృదయ సహితుఁడైన అగ్ని, ఆధేయః ఇతి=ఆధేయుఁడని, ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. మరుతః=వాయుదేవతలు, అద్భిః=ఉదకమునఁచే, అగ్నిమ్=అగ్నిని, అతమయన్=దుర్బలునిగాఁ జేసిరి. తాన్స్యా=బడలిన (నిశ్చేష్టముగ తడిసిన), తస్య=ఆ అగ్నియొక్క, హృదయమ్=హృదయమును, అచ్ఛిన్దన్=ఛేదించిరి. సా=ఆ హృదయము, అశనిః=పిడుగుగా, అభవత్=అయినది. అశని హతస్య=పిడుగుచే హతమైన, వృక్షస్య=వృక్ష

సంబంధియగు, సంభారః యత్=సంభారము ప్రక్షిప్త మైనచో, (ప్రక్షిప్తము కావలెనని విధి.), సహృదయమేవ=హృదయ సహితుఁడే అయిన, అగ్నిమ్=అగ్నిని, ఆధత్తే=ఆధానము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వము వాయు దేవతలు అగ్నితో విరోధము నొంది అగ్నిని ఉదకములచే తడిపి అతని హృదయమును ఛేదించిరి. అప్పు డా యగ్నియొక్క హృదయము అశని (పిడుగు) రూపమున అయినది. హృదయ సహితుఁడైన అగ్నిని ఆధానము చేయవలెనని అభిజ్ఞులు చెప్పిరి కనుక అధానకర్త అశని హతమైన వృక్షముయొక్క సంభారమును దేవయజన ప్రదేశమునందు ప్రక్షేపము చేయవలెను. ఆ విధముగ అశనిహత వృక్ష సంభారమును ప్రక్షేపము చేసిన యజమానుఁడు సహృదయాగ్నినే ఆధానము చేసినవాఁడగును. ఇవఁట షష్ఠమైన అశని హత వృక్ష సంభారము విధించఁబడినది.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే

చతుర్థో ఽనువాకః

1. మంత్రము : **ద్వాదశసు విక్రామేష్వగ్ని మాదధీత । ద్వాదశ మాసాः సంవత్సరः । సంవత్సరా దేవైన మవరుధ్యా ऽऽధత్తే, ఇతి ।**

అవతారిక : అగ్న్యాధానమునై చేయజన ప్రదేశమునందు ప్రతిపత్తవ్యములైన సంభారములు కృతీయానువాకమునం దభిహితము లైనవి. ఆ సంభారములతో కూడిన అయతనములందు అగ్న్యాధాన మీ చతుర్థానువాకమునందు చెప్పఁబడుచున్నది.

అర్థము : ద్వాదశసు విక్రామేషు=పండ్రెండు ప్రక్రమములందు, అగ్నిమ్=అగ్నిని, ఆధత్తే=ఆధానము చేయవలెను. ద్వాదశ మాసాः=పండ్రెండు మాసములు, సంవత్సరः=సంవత్సరము. సంవత్సరా దేవ=సంవత్సర బలమునుండియే, ఏనమ్=ఈ అగ్నిని, అవరుధ్య=పొంది, ఆధత్తే=ఆధానము చేసినవాఁడగును. ప్రక్రమము=రెండు లేక మూఁడు అడుగుల ప్రదేశము.

తాత్పర్యము : ''ప్రక్రమో ద్విపద త్రిపదో వా'' ద్విపదము కాని, త్రిపదము కాని ప్రక్రమ మనఁబడును. గార్హపత్య స్థానమునుండి పండ్రెండు ప్రక్రమములు (విక్రామములు) కాఁగా, అచట ఆహవనీయ స్థానమును చేసి అచట అగ్ని నాధానము చేయవలెను. పండ్రెండు మాసములు ఒక సంవత్సర మగును. ఈ విధముగ ఆధానము చేసిన యజమానుఁడు ద్వాదశ సంఖ్యా సామ్యమునే మాసముల ద్వారా సంవత్సర బలమువలననే ఈ అగ్ని నాధానము చేసినవాఁ డగును. ఇది యొక పక్షము.

2. మంత్రము : **యద్ద్వాదశసు విక్రామేష్వదధీత పరిమిత మవరున్ధీత । చక్షుర్మిత ఆదధీత । ఇయ ద్ద్వాదశ విక్రామా ३ ఇతి ।**

పరిమితం చైవాపరిమితం చావరున్ధే, ఇతి ।

అర్థము : ద్వాదశసు విక్రామేషు= పండ్రెండు పాదముల దూరమునందు, ఆదధీత యత్=ఆధానము చేసినచో, పరిమితమ్=పరిమితముగ ఫలములను పొందును. చక్షుర్మితే=చక్షువుచే పండ్రెండు విక్రామముల దూరమని నిశ్చయించఁబడిన ప్రదేశమునందు, ఆదధీత=అగ్ని నాధానము చేయవలెను. ఇయత్=ఈ పరిమిత ప్రదేశము, ద్వాదశ విక్రామా ३ ఇతి=సాధారణముగ పండ్రెండు విక్రామములు ఉండునని చక్షువుచే చూచి, నిశ్చినుతాత్=నిశ్చయించవలెను. పరిమితంచ=పరిమితముగను, అపరిమితంచ=అపరిమితముగను, అవరున్ధే ఏవ=నిశ్చయముగ ఫలములను పొందును.

తాత్పర్యము : పండ్రెండు విక్రామములందు ఆధానము చేసినచో, ప్రదేశము పాదముచే పరిమిత మగుటవలన ఫలము కూడ పరిమితముగనే కలుగును. కనుక ప్రదేశమును పాదముచే కొలవరాదు. కంటితో చూచి తరచుగా ఈ ప్రదేశము పండ్రెండు అడుగులు ఉండునని నిశ్చయించి అచట అగ్ని నాధానము చేయవలెను. ఇట్లు చేయుటవలన పాదముచే ప్రదేశము పరిమితము కాలేదు కనుక పరిమిత దోషము ఉండదు. చక్షువుచే పరిమిత మగుటవలన తదీయ గుణము కలుగును. చాక్షుష నిశ్చయ ద్యోతనార్థము ప్లుతి ఆమ్నాతమైనది. ఇచట పక్షాంతరము విహిత మైనది.

3. మంత్రము : **అనృతం వై వాచా వదతి । అనృతం మనసా ధ్యాయతి (౧) । చక్షుర్వై సత్యమ్ । అద్రాగిత్యాహ । అదర్శమితి । తత్సత్యమ్ ।**

యచ్చక్షుర్మితే ऽగ్ని మాధత్తే । సత్య ఏవైన మాధత్తే, ఇతి ।

అర్థము : అనృతమ్=అసత్యమును, వాచా వై=వాక్కుచేతనే, వదతి=చెప్పుచున్నాఁడు. అనృతమ్=అసత్యమును, మనసా=మనస్సుచే, ధ్యాయతి=ఆలోచించుచున్నాఁడు. చక్షుః=చక్షువు, సత్యంవై=సత్యమునే, అద్రాగితి=చూచెనని,

ఆహ=చెప్పెను. అదర్శమ్ ఇతి తత్=చూచితి ననుట, సత్యమ్=సత్యము. తత్=ఆ కారణమువలన, యః=ఏ యజమానుఁడు, చక్షుర్మితే=చక్షుపరిమితమైన ప్రదేశమునందు, అగ్నిమ్=అగ్నిని, ఆధత్తే=ఆధానము చేయవలెను. సత్యే ఏవ=సత్యమునందే, ఏనమ్=ఈ యగ్నిని, ఆధత్తే=ఆధానము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : వాక్కు అనృతమును పలుకునని, మనస్సు అనృతము నాలోచించుననియు ప్రసిద్ధి కలదు. చక్షువు ఎదుటఁ గల వస్తువు యొక్క యథార్థ స్థితిని చూచును కనుక, అది సత్య స్వరూపము. కనుకనే లోకమునందు దూరదేశ వృత్తాంతమును ఒకని ముఖమువలన విని నీవే చూచితివా? లేక విన్నావా? అని యీ విధముగ సత్యత్వ నిశ్చయమునకై అడుగుచుందురు. అతఁడు తానే చూచితినని చెప్పినప్పుడు అది సత్యమని నిశ్చయించుచున్నారు. కావున చక్షుఃపరిమితమైన ప్రదేశమునందు అగ్ని ఆధేయుఁడు కావలెను. చక్షువు శుక్తిని చూచి రజతమని భ్రమ చెందుట లేదా? అనినచో అది కాచకామలాది కృతదోషమే కాని చక్షువు ఎప్పుడును సత్యమును వ్యభిచరించదు. పూర్వోక్తమైన పక్షాంతరము ఇచట మఱల ప్రసంసించఁబడినది.

4. మంత్రము : **తస్మా దాహితాగ్ని ర్నావృతం వదేత్ । నాస్య బ్రాహ్మణో ऽనాశ్వాన్గృహే వసేత్ । సత్యే హ్యస్యాగ్ని రాహితः, ఇతి ।**

అర్థము : సత్యే=చక్షుర్మిత మగుటచే సత్యమైన ప్రదేశమునందు, అస్య=ఈ ఆహితాగ్నియొక్క, అగ్నిः=అగ్ని, ఆహితः హి=ఆధానము చేయఁబడినవాఁడు కదా! తస్మాత్=ఆ కారణమువలన, ఆహితాగ్నిः=అగ్న్యాధానము చేసిన యజమానుఁడు, అనృతమ్=అసత్యమును, న వదేత్=పలుకఁగూడదు. అస్య=ఈ ఆహితాగ్నియొక్క, గృహే=గృహమునందు, బ్రాహ్మణः=అతిథియైన బ్రాహ్మణుఁడు, అనాశ్వాన్=భుజించనివాఁడై, న వసేత్=నివసించరాదు.

తాత్పర్యము : చక్షుర్మిత ప్రదేశము సత్యస్వరూపము కనుకను, అట్టి సత్యమైన ప్రదేశమందు ఆధానకర్త అగ్ని నాధానము చేయుటవలన, ఆ ఆహితాగ్ని అనృతమును పలుకరాదు. గృహస్థుని గృహమందు బ్రాహ్మణుఁడు భుజించకుండ నివసించినచో ఆ నివాసము అనృత సమానము కనుక ఆహితాగ్ని గృహమందు అతిథియైన బ్రాహ్మణుఁడు భుజించకుండ నివసించరాదు. కనుక ఆ బ్రాహ్మణుని భుజియఁజేయవలెను. ఇచట ప్రసంగ వశమున ఆహితాగ్నికి ఒకానొక ధర్మము విధించఁబడినది.

5. మంత్రము : **ఆగ్నేయో వై రాత్రిः (౨) । ఆగ్నేయాः పశవः । ఐన్ద్రమహ్నः । నక్తం గార్హపత్య మాదధాతి । పశూనేవావరున్ధే ।**

దివా ऽऽహవనీయమ్ । ఇన్ద్రియ మేవావరున్ధే, ఇతి ।

అర్థము : రాత్రిः=రాత్రి, ఆగ్నేయీ వై=అగ్ని సంబంధినియే. పశవः=పశువులు, ఆగ్నేయాः=అగ్ని సంబంధులు. అహः=అహస్సు (పగలు), ఐన్ద్రమ్= ఇంద్ర సంబంధి. నక్తమ్=రాత్రియందు, గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, ఆదధాతి=ఆధానము చేయవలెను. (సः=ఆ యజమానుఁడు,) పశూన్=పశువులను, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందును. దివా=అహస్సునందు, ఆహవనీయమ్=ఆహవనీయాగ్నిని, ఆదధాతి=ఆధానము చేయవలెను. సः=ఆ యజమానుఁడు, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందును.

తాత్పర్యము : రాత్రియందు అగ్ని ప్రకాశ మధికము కనుక రాత్రి ఆగ్నేయి (అగ్ని సంబంధిని) అగును. ''అగ్నిం వావా ऽऽదిత్యः సాయం ప్రవిశతి । తస్మాదగ్ని ర్భూరాన్నక్తం దద్యాత్'' ఆదిత్యుఁడు సాయంసమయమున అగ్నినే ప్రవేశించుచున్నాఁడు. అందువలన అగ్ని రాత్రియందు దూరమునుండియే కనఁబడుచున్నాఁడని అగ్నిహోత్ర బ్రాహ్మణమునందు చెప్పఁబడినది. అగ్ని పశుప్రదుఁడు కనుక పశువులు ఆగ్నేయము లగును. ఈ విషయము అగ్న్యుపస్థాన బ్రాహ్మణమునందు దేవతలచే ''ఇమమేవాగ్నిగ్ంస్తవామ స నः స్తుతः పశూన్ప్రజాస్యతీతి'' = 'ఈ యగ్నినే స్తుతించుదము. స్తుతించఁబడిన ఆ యగ్ని మనకు మఱల పశువుల నొసఁగగలడని' చెప్పఁబడినది. అహస్సు ఇంద్ర సంబంధి. (ఈ విషయము బ్రాహ్మణాంతరమందు చూడఁదగినది.) కావున రాత్రియందు గార్హపత్యాగ్ని నాధానము చేయవలెను. ఈ అధానకర్త

నిశ్చయముగ పశువులను పొందును. అహస్సునందు ఆహవనీయాగ్ని నాధానము చేయవలెను. ఈ అధానమువలన ఇంద్రియ సామర్థ్యమును పొందును. పూర్వము అధానమునకు దేశవిశేషము చెప్పఁబడినది. ఇచట కాలవిశేషము చెప్పఁబడినది.

6. మంత్రము : అర్ధోదితే సూర్య ఆహవనీయ మాదధాతి । ఏతస్మిన్వై లోకే ప్రజాపతిః ప్రజా అసృజత । ప్రజా ఏవ తద్యజమానః సృజతే । అథో భూతం చైవ భవిష్యద్భావరున్ధే (౩), ఇతి ।

అర్థము : సూర్యే అర్ధోదితే సతి=సూర్యుఁడు అర్ధభాగము ఉదయించిన వాఁడగుచుండఁగా, ఆహవనీయమ్=ఆహవనీయాగ్ని, అదధాతి=అధానము చేయవలెను. ఏతస్మిన్ లోకే వై=ఈ అర్ధోదయ కాలమందే, ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. తత్=ఆ కారణమువలన, యజమానః=యజమానుఁడు, ప్రజాః=ప్రజలను (సంతానమును), సృజతే ఏవ=తప్పక సృజించును. అథో=మఱియు, భూతం చ=అతీతమైన రాత్రి రూపమును, భవిష్యత్ చ=అగామియైన అహస్సును, అవరున్ధే ఏవ=తప్పక పొందుచున్నాఁడు.

తాత్పర్యము : సూర్యుఁడు అర్ధ భాగము ఉదయించఁగా ఆహవనీయాగ్ని ని అధానము చేయవలెను. ఈ అర్ధోదయ కాలమునందే ప్రజాపతి ప్రజలను సృజించెను. కనుక అర్ధోదయ కాలమందు ఆహవనీయాగ్ని ని అధానము చేసిన యజమానుఁడు పుత్ర పౌత్రాది రూప ప్రజలను సృష్టించును. మఱియు అర్ధోదయ సమయమునకు రాత్రి సంపూర్ణము కాదు కనుక అతీతమైన రాత్రిరూపమును, అగామియైన అహస్సును కూడ పొందును. పూర్వమంత్రమున అహస్సునందు ఆహవనీయాగ్ని నాధానము చేయవలెనని చెప్పఁబడినది. ఆ అహస్సునందలి దోషము ఇచట విధించఁబడినది.

7. మంత్రము : ఇడా వై మానవీ యజ్ఞానుకాశిన్యాసీత్ । సా కృణోత్ । అసురా అగ్ని మాదధత ఇతి । తదగచ్ఛత్ । త ఆహవనీయ మగ్ర ఆదధత । అథ గార్హపత్యమ్ । అథాన్వాహార్యపచనమ్ । సా కల్పీత్ । ప్రతీచ్యేషాగ్ం శ్రీ రగాత్ । భద్రా భూత్వా పరాభవిష్యన్తీతి (౪) । యస్యైవ మగ్నిరాధీయతే । ప్రతీచ్యస్య శ్రీరేతి । భద్రో భూత్వా పరాభవతి, ఇతి ।

అర్థము : మానవీ=మనుసంబంధినియైన, ఇడా వై=గో రూపయైన ఇడా దేవతయే, యజ్ఞానుకాశినీ=యజ్ఞతత్త్వ ప్రకాశన సమర్థురాలు, ఆసీత్=అయెను. అసురాః=అసురులు, అగ్నిమ్=అగ్నిని, అదధత ఇతి=అధానము చేయుచున్నారని, సా=ఆ ఇడా దేవత, అశ్రుణోత్=వినెను. తత్=అప్పుడు, అగచ్ఛత్=వెళ్లెను. తే=ఆ అసురులు, ఆహవనీయమ్=ఆహవనీయాగ్నిని, అగ్రే=ప్రథమమున, అదధత=అధానము చేసిరి. అథ=అనంతరము, గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, అదధత=అధానము చేసిరి. అథ=పిమ్మట, అన్వాహార్యపచనమ్=అన్వాహార్యపచనమును (దక్షిణాగ్నిని), అదధత ఏషామ్=ఈ అసురులయొక్క, శ్రీః=సంపద, అగాత్=పోయెను. భద్రాః=ధనికులు, భూత్వా=అయి, పరాభవిష్యన్తీతి=పరాభూతులు కాగలరని, సా=ఆ ఇడా దేవత, అబ్రవీత్=పలికెను. యస్య=ఏ యజమానుని నిమిత్తము, వీవమ్=ఈ అసురులు చేసిన విధముగ, అగ్నిమ్=అగ్నిని, ఆధీయతే=ఆధానము చేయుచున్నారో, అస్య=ఇతనియొక్క, శ్రీః=ఐశ్వర్యము, ప్రతీచీ ఏతి=ప్రతికూలమై లొంగిపోవుచున్నది. భద్రః=ధనికుడు భూత్వా=అయి, పరాభవతి=పరాభూతుఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇడ యను పేరు కల ఒకానొక మనుసంబంధినియగు గోరూప దేవత ఉండెను. ''మానవీత్యాహ మనుర్వై వ్యాహృత్యై మనుష్యత్=మనువు ఈ గోరూపయైన ఇడా దేవతను ప్రథమమున చూచెనని ఇడోపాహ్వాన బ్రాహ్మణమునందు చెప్పఁబడియుండుటచే ఇడ మనుసంబంధిని యైనది. ఆ ఇడా దేవత యజ్ఞతత్త్వ ప్రకాశన సమర్థురాలు. ఆ ఇడా దేవత

ఒకానొకప్పుడు అసురులు అగ్న్యాధానమును చేయుచున్నారను వార్తను విని చూచుటకై వెళ్లెను. మాచి మనువు దగ్గఱకు వచ్చి యీ విధముగ చెప్పెను- 'అసురులు ప్రథమమున తూర్పు దిక్కున ఉన్న ఆహవనీయాగ్నిని అధానము చేసి, అనంతరము పశ్చిమ దిక్కునఁ గల గార్హపత్యాగ్నిని అధానము చేసి, పిమ్మట దక్షిణ దిక్కునఁ గల అన్వాహార్యపచనమును (దక్షిణాగ్నిని) అధానము చేసినారు. ఆ అధాన సుకృతముచే వారు కొంత కాలము ధనికులుగానుండి, అనంతరము వినాశమును పొందఁగలరు. ఈ రాజులు పశ్చిమ దిగభిముఖులుగా ప్రవృత్తు లగుటవలన వారి సిరి కూడ ప్రతికూల గమనయై వారినుండి తొలఁగి పోఁగలదు', అని ఇడా దేవత మనువునకు చెప్పినది. కావున అసురులు చేసిన విధముగ అగ్న్యాధానము చేయు నాహితాగ్నికి కూడ అంతమున పరాభవము కలుగును.

8. మంత్రము : సా కృణోత్ । దేవా అగ్ని మాదధత ఇతి । తదగచ్ఛత్ । తే కన్వాహార్యపచన మగ్ర ఆదధత । అథ గార్హపత్యమ్ । అథాకహవనీయమ్ । సా కల్పీత్ (౫) । ప్రాచ్యేషాగ్ం శ్రీ రగాత్ । భద్రా భూత్వా సువర్గం లోక మేష్యన్తి । ప్రజాం తు న వేత్స్యన్త ఇతి । యస్యైవమగ్నిరాధీయతే । ప్రాచ్యస్య శ్రీ రేతి । భద్రో భూత్వా సువర్గం లోక మేతి । ప్రజాం తు న విన్దతే, ఇతి ।

అర్థము : దేవాః, అగ్నిమ్, అదధత ఇతి, సా, అశ్రుణోత్, తత్, అగచ్ఛత్. తే=ఆ దేవతలు, అన్వాహార్యపచనమ్, అగ్రే, అదధత అథ, గార్హపత్యమ్, అథ, అన్వాహార్యమ్. ఏషామ్=ఈ దేవతలయొక్క, శ్రీః=సిరి, ప్రాచీ=(ప్రశస్తమైన స్వర్గమును గూర్చి చెప్పుమన్నదై) ప్రాచినయై, అగాత్=వెళ్లెను. భద్రాః, భూత్వా, సువర్గం లోకమ్, ఏష్యన్తి, తు=కాని, ప్రజామ్=పుత్ర పౌత్రాది రూప ప్రజను, న వేత్స్యన్తే=పొందరు, ఇతి=అని, సా=ఆ ఇడా దేవత, అబ్రవీత్. యస్య, అగ్నిః, ఏవమ్, ఆధీయతే, అస్య, శ్రీః, ప్రాచీ, ఏతి. భద్రః, భూత్వా, సువర్గం లోకమ్, ఏతి. తు=కాని, ప్రజామ్, న విన్దతే=పొందుట లేదు. (పూర్వమంత్రములలోనే ప్రతిపదార్థమును గ్రహించవలెను.)

తాత్పర్యము : దేవతలు అగ్న్యాధానము చేసినారని ఏని ఆ ఇడా దేవత అచటకు వెళ్లి చూచి వచ్చి మనువుతో ఈ విధముగ పలికెను- 'దేవతలు ప్రథమమున అన్వాహార్యపచనము నాధానము చేసిరి. అనంతరము గార్హపత్యమును, పిమ్మట అన్వాహార్యమును అధానము చేసినారు. ఆధాన సుకృతముచే ఆ దేవతల సిరి పూర్వదిక్కునఁగల స్వర్గమును గూర్చి వెళ్లినది. వారు ధనికులై, పిమ్మట స్వర్గలోకమును పొందఁగలరు. కాని ప్రజాహేతువైన గార్హపత్యమును ప్రథమమున అధానము చేయనందున సంతానమును పొందరు. ఈ దేవతలవలె అగ్న్యాధానము చేసిన యజమానుని యొక్క సిరి ప్రాచియై పోవును. ధనికుఁడై యుండి, స్వర్గలోకమును పొందును. సంతానమును మాత్రము పొందరు. ఇచట అన్వాహార్యపచనమునకు ప్రాథమ్యము నిరాకరించఁబడినది.'

9. మంత్రము : సా కబ్రవీదిడా మనుమ్ । తథా వా అహం తవాగ్ని మాధాస్యామి । యథా ప్ర ప్రజయా పశుభి ర్మిథునై ర్జనిష్యసే (౬) । ప్రత్యస్మిల్లోకే స్థాస్యసి । అభి సువర్గం లోకం జేష్యసీతి । గార్హపత్య మగ్ర ఆదధాత్ । గార్హపత్యం వా అను ప్రజాః పశవః ప్రజాయన్తే । గార్హపత్యేనైవాస్మై ప్రజాం పశూన్ప్రాజనయత్ । అథాన్వాహార్యపచనమ్ । తిర్యఞ్చివ వా అయం లోకః ।

అస్మిన్నేవ తేన లోకే ప్రత్యతిష్ఠత్ । అథ ऽऽహవనీయమ్ । తేనైవ సువర్గం లోక మభ్యజయత్ (౬) । యస్యైవ మగ్ని రాధీయతే । ప్ర ప్రజయా పశుభి ర్మిథునై ర్జాయతే । ప్రత్యస్మిల్లోకే తిష్ఠతి । అభి సువర్గం లోకం జయతి, ఇతి ।

అర్థము : సా ఇడా=అ ఇడా దేవత, మనుమ్=మనువును గూర్చి, అబ్రవీత్=పలికెను. 'యథా=ఏ విధముగ, (త్వమ్=నీవు,) ప్రజయా=పుత్ర పౌత్రాది ప్రజలోను, పశుభిః=పశువులతోను, మిథునైః=మిథునములతోను, ప్రజనిష్యసే=ప్రకృష్టముగ జనింపగలవో, అస్మిన్ లోకే=ఈ భూలోకమునందు, ప్ర స్థాస్యసి=ప్రకృష్టముగ ఉండగలవో, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, అభిజేష్యసి=అభిముఖముగ పొందగలవో, తథా వై=ఆ విధముగనే, అహమ్=నేను, తవ=నీ నిమిత్తము, అగ్నిమ్=అగ్నిని, ఆధాస్యామి=ఆధానము చేయగలను'.

అగ్రే=ప్రథమమున, గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, అదధాత్=ఆధానము చేసెను. గార్హపత్యమ్ అను వై=గార్హపత్యాగ్ని ననుసరించియే, ప్రజాః=ప్రజలు, పశవః=పశువులు, ప్రజాయన్తే=ప్రకర్షముగపుట్టుచున్నారు. గార్హపత్యేనైవ=గార్హపత్యాగ్ని చేతనే, అస్మై=ఈ మనువుకొఱకు, ప్రజామ్=పుత్ర పౌత్రాది ప్రజను, పశూన్=పశువులను, ప్రజనయత్=ప్రకర్షముగ పుట్టించెను. అథ=అనంతరము, అన్వాహార్యపచనమ్=అన్వాహార్యపచనమును (దక్షిణాగ్నిని), అదధాత్=ఆధానము చేసెను. అయం లోకః=ఈ భూలోకము, వెర్యఙ్ ఇవ వై=అడ్డముగానే, అస్తి=కలదు. తేన=ఆ అన్వాహార్యపచనముచేత, అస్మిన్ లోకే ఏవ=ఈ భూలోకమునందే, ప్రత్యతిష్ఠత్=ప్రతిష్ఠించెను. అథ=అనంతరము, ఆహవనీయమ్=ఆహవనీయాగ్నిని, అదధాత్=ఆధానము చేసెను. తేనైవ=ఆ ఆహవనీయము చేతనే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అభ్యజయత్=అభిముఖముగ పొందెను.

యస్య=ఎవని నిమిత్తము, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, ఆధీయతే అగ్ని ఆధానము చేయఁబడుచున్నాఁడో, సః=అతఁడు, ప్రజయా=పుత్ర పౌత్రాది ప్రజతోను, పశుభిః=పశువులతోను, మిథునైః=మిథునములతోను, ప్రజాయతే=ప్రకర్షముగపుట్టుచున్నాఁడు. అస్మిన్ లోకే=ఈ భూ లోకమునందు, ప్రతి తిష్ఠతి=ప్రతిష్ఠితుఁడగుచున్నాఁడు. సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, అభిజయతి=అభిముఖముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము : గార్హపత్యాగ్ని ప్రజలకు, పశువులకు స్వామి యగుటవలన ఆ గార్హపత్యాగ్నిని ప్రథమమున ఆధానము చేయుటవలన ప్రజా పశు ప్రాప్తి కలుగును. గార్హపత్యమునకు దక్షిణ భాగమున ఉన్న అన్వాహార్యపచనము (దాక్షిణాగ్ని) అడ్డముగా నుండుటచే ఆ అగ్నికి ఊర్ధ్వ గమనము లేనందువలన మనుష్య లోక సదృశ మగుటచే ఆ అన్వాహార్యపచనాధానముచే మనుష్య లోకమునందు ప్రతిష్ఠ యేర్పడును. తదనంతరము ఆహవనీయాధానముకొఱకు ఆధానకర్త ప్రాఙ్ముఖముగ ప్రవర్తుఁడగుటవలనను, స్వర్గ లోకము కూడ ప్రాగ్వర్తి యగుటవలనను స్వర్గప్రాప్తి కలుగును. ఇచట గార్హపత్యమునకు ప్రాథమ్యము విధించఁబడినది.

10. మంత్రము : యస్యా అయథాదేవత మగ్ని రాధీయతే । అ దేవతాభ్యో వృశ్చ్యతే । పాపీయా నృవతి । యస్య యథాదేవతమ్ । న దేవతాభ్య అ వృశ్చ్యతే । వసీయా నృవతి । భృగూణాం త్వా ऽఙ్గిరసాం వ్రతపతే వ్రతేనా ऽऽదధామీతి । భృగ్వఙ్గిరసా మాదధ్యాత్ । ఆదిత్యానాం త్వా దేవానాం వ్రతపతే వ్రతేనా ऽऽదధామీత్యన్యాసాం బ్రాహ్మణీనాం ప్రజానామ్ । వరుణస్య త్వా రాజ్ఞో వ్రతపతే వ్రతేనా ऽऽదధామీతి రాజ్ఞః । ఇన్ద్రస్య త్వేన్ద్రియేణ వ్రతపతే వ్రతేనా ऽऽదధామీతి రాజన్యస్య ।

మనోస్త్వా గ్రామణ్యో వ్రతపతే వ్రతేనా ऽऽదధామీతి వైశ్యస్య । ఋభూణాం త్వా దేవానాం వ్రతపతే వ్రతేనా ऽऽదధామీతి రథకారస్య । యథాదేవత మగ్ని రాధీయతే । న దేవతాభ్య అవృశ్చ్యతే । వసీయా నృవతి (౮) ఇతి ।

ధ్యాయతి రాత్రిశ్చావరున్ధే భవిష్యన్తీ త్యబ్రవీ జ్జనిష్యసే ऽజయ ద్వసీయా నృవతి నవ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమప్రపాఠే చతుర్థో ऽనువాకః ॥ ౪ ॥

అర్థము : యస్య వై=ఏ పురుషున కైనచో, అయథాదేవతమ్=స్వీయ దేవత నతిక్రమించి, అగ్నిః=అగ్ని, ఆధీయతే=ఆధానము చేయఁబడుచున్నాఁడో, సః=ఆ పురుషుఁడు (స్వీయ దేవత నతిక్రమించి అగ్న్యాధానము చేసిన పురుషుఁడు), దేవతాభ్యః=దేవతలనుండి, అవృశ్చ్యతే=అంతటను తొలఁగించఁబడుచున్నాఁడు (దేవతలకు ద్రోహము చేసినవాఁడగుచున్నాఁడు), పాపీయాన్=దరిద్రుఁడు, భవతి=అగుచున్నాఁడు. యస్య=ఏ పురుషునకు, యథాదేవతమ్=స్వీయ దేవత ననుసరించి, అగ్నిః ఆధీయతే=అగ్ని ఆధానము చేయఁబడుచున్నాఁడో, సః=అతఁడు, దేవతాభ్యః=దేవతలనుండి, న అ వృశ్చ్యతే=తొలఁగిపోవుట లేదు. వసీయాన్=ధనవంతుఁడు, భవతి=అగుచున్నాఁడు. భృగ్వఙ్గిరసామ్=భృగు గోత్రోత్పన్నులకు, అంగిరో గోత్రోత్పన్నులకును, ''భృగూణాం త్వాఽఙ్గిరసాం వ్రతపతే వ్రతేనా ऽऽదధామి'' ఇతి='వ్రతపతివైన (కర్మస్వామివైన) ఓ అగ్నీ! భృగువులకు, అంగిరసులకును సంబంధించిన వ్రతము (కర్మవిశేషము) నిమిత్తముగ, నిన్ను ఈ స్థానమునందు స్థాపించుచున్నాను' అను మంత్రముచే, ఆదధ్యాత్=ఆధానము చేయవలెను.

అన్యాసాం బ్రాహ్మణీనాం ప్రజానామ్=ఇతర గోత్రోత్పన్నులైన బ్రాహ్మణులకు, ''ఆదిత్యానాం త్వా దేవానాం వ్రతపతే వ్రతేనా ऽऽదధామి'' ఇతి='ఓ వ్రతపతివైన అగ్నీ! ఆదిత్య దేవతలకు సంబంధించిన కర్మవిశేషము నిమిత్తముగ నిన్ను ఈ స్థానమునందు స్థాపించుచున్నాను' అను మంత్రముచే, ఆదధ్యాత్=ఆధానము చేయవలెను. రాజ్ఞః=పట్టాభిషిక్తుఁడైన రాజునకు, ''వరుణస్య త్వా రాజ్ఞో వ్రతపతే వ్రతేనాదధామి'' ఇతి='వ్రతపతివైన ఓ అగ్నీ! వరుణ రాజునకు సంబంధించిన కర్మవిశేషము నిమిత్తముగ నిన్ను ఈ స్థానమునందు స్థాపించుచున్నాను' అను మంత్రముచే, ఆదధ్యాత్=ఆధానము చేయవలెను. రాజన్యస్య=పట్టాభిషిక్తుఁడు కాని క్షత్రియునకు, ''ఇన్ద్రస్య త్వేన్ద్రియేణ వ్రతపతే వ్రతేనా ऽऽదధామి'' ఇతి='వ్రతపతివైన ఓ అగ్నీ! ఇంద్రునకు సంబంధించిన ఇంద్రియాభివృద్ధి హేతువగు కర్మవిశేషము నిమిత్తముగ నిన్ను ఈ స్థానమునందు స్థాపించుచున్నాను' అను మంత్రముచే, ఆదధ్యాత్=ఆధానము చేయవలెను.

వైశ్యస్య=వైశ్యునకు, ''మనోస్త్వా గ్రామణ్యో వ్రతపతే వ్రతేనా ऽऽదధామి'' ఇతి='వ్రతపతివైన ఓ అగ్నీ! గ్రామ నిర్వాహకుఁడైన మనువునకు సంబంధించిన కర్మవిశేషము నిమిత్తముగ నిన్ను ఈ స్థానమునందు స్థాపించుచున్నాను' అను మంత్రముచే, ఆదధ్యాత్=ఆధానము చేయవలెను. రథకారస్య=(సంకీర్ణ జాతీయుఁడైన అనులోమజుఁడైన) రథకారునకు, ''ఋభూణాం త్వా దేవానాం వ్రతపతే వ్రతేనా ऽऽదధామి'' ఇతి='వ్రతపతివైన ఓ అగ్నీ! ఋభు దేవతలకు సంబంధించిన కర్మవిశేషము నిమిత్తముగ నిన్ను ఈ స్థానమునందు స్థాపించుచున్నాను' అను మంత్రముచే, ఆదధ్యాత్=ఆధానము చేయవలెను. యథాదేవతమ్=వారి వారి దేవతల కనుగుణముగ, అగ్నిః=అగ్ని, ఆధీయతే=ఆధానము చేయఁబడవలెను. సః=స్వీయ దేవతానుసారముగ అగ్న్యాధానము చేసిన యతఁడు, దేవతాభ్యః=దేవతలనుండి, న అవృశ్చ్యతే=తొలఁగఁబడుట లేదు. వసీయాన్=ధనవంతుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : ఏ పురుషునకు ఏ దేవత అభిమానినియో, ఆ దేవత నతిక్రమించక చేయు నాధానము యథా దేవతమని చెప్పఁబడుచున్నది. ఆ దేవత నతిక్రమించినచో దేవతా ద్రోహము, దారిద్ర్యము సంభవించును. అతిక్రమించనిచో దేవతానుగ్రహము, ధనసంపత్తియు కలుగును. ఏ మనుష్యులు భృగు గోత్రమునందు పుట్టిరో, ఏ మనుష్యులు అంగిరో గోత్రమునందు

జనించిరో, ఆ ఉభయులకు ''భృగూణాం త్వాఽఙ్గిరసాం ప్రజాపతే ప్రత్తేనాఽఽదధామి'' అను తత్ప్రతిపాదక మంత్రముచే ఆధానము చేయవలెను. ఈ విధముగ ఇతర గోత్రోత్పన్నులైన బ్రాహ్మణులకు, రాజనకు, రాజన్యునకు, వైశ్యునకు, రథకారునకు వేఱు వేఱు మంత్రములు చెప్పఁబడినవి. ఆ మంత్రముల కర్థము అర్థమునందు చెప్పఁబడినది. గోత్రాంతరమునకు చెందిన బ్రాహ్మణులకు అదిత్యులే దేవతలు. పట్టాభిషిక్తుఁడైన రాజునకు వరుణుఁడు దేవత. ఇతర క్షత్రియునకు ఇంద్రుఁడు దేవత. వైశ్యునకు గ్రామనిర్వాహకుఁడైన మనువు దేవత. రథకారునకు ఋభువులు దేవతలు. ఈ మంత్రములచే యథాదేవతము ఆధానము సంపన్నమగును. ఇచట అధికారి భేదముచే ఆధాన మంత్ర విశేషములు విధించఁబడినవి.

ప్రథమ ప్రపాఠకమునందు చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే

పంచమోఽనువాకః

1. మంత్రము : ప్రజాపతిర్వాచః సత్యమపశ్యత్। తేనాగ్నిమాధత్త। తేన వై స అర్ధ్నోత్। భూర్భువఃసువరిత్యాహ। ఏతద్వై వాచః సత్యమ్। య ఏతేనాగ్నిమాధత్తే। ఋధ్నోత్యేవ। అథో సత్యప్రాశూరేవ భవతి। అథో య ఏవం విద్వానభిచరతి। స్తృణుత ఏవైనమ్ (౩), ఇతి।

అవతారిక : మూఁడు ఆహవనీయాద్యగ్నులకు ఆధానము చతుర్థానువాకమునందు చెప్పఁబడినది. ఆ ఆధానమునందే ఒకానొక విశేషము, పవమాన హవిస్సులను ఈ పంచమానువాకమున చెప్పఁబడుచున్నవి. ప్రథమమున వ్యాహృతి మంత్రములు విధించఁబడుచున్నవి.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, వాచః=వాక్కునకు సంబంధించిన, సత్యమ్=అవశ్యంభావి ఫలసాధనమైన మంత్రరూపమును, అపశ్యత్=చూచెను. తేన=ఆ మంత్రముచే, అగ్నిమ్=అగ్నిని, అధత్త=ఆధానము చేసెను. తేన వై=ఆ మంత్రముచేతనే, సః=ఆ ప్రజాపతి, అర్ధ్నోత్=సమృద్ధుఁ డాయెను. 'భూర్భువః సువః' ఇతి ఆహ='భూర్భువః సువః' అనునది ఆ మంత్రరూపమని చెప్పెను. ఏతత్ వై=ఈ మంత్ర రూపమే, వాచః=వాక్కునకు సంబంధించిన, సత్యమ్=సత్యము. యః=ఏ పురుషుఁడు, ఏతేన=ఈ మంత్రముచే, అగ్నిమ్=అగ్నిని, ఆధత్తే=ఆధానము చేయుచున్నాఁడో, ఋధ్నోతి ఏవ=అతఁడు తప్పక సమృద్ధుఁడగుచున్నాఁడు. అథో=మఱియు, సత్యప్రాశూః ఏవ=సత్యపరాక్రముఁడే, భవతి=అగుచున్నాఁడు. అథో=మఱియు, యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ వ్యాహృతి మహిమను, విద్వాన్=తెలిసికొనినవాఁడై, అభిచరతి=అభిచరించుచున్నాఁడో, సః=అతఁడు, ఏనమ్=ఈ శత్రువును, స్తృణుతే ఏవ=తప్పక సంహరించును.

తాత్పర్యము : ప్రజాపతి వాక్కునకు సంబంధించిన అవశ్యంభావి ఫలసాధనమైన మంత్రరూపమును చూచెను. ఆ మంత్రముచే అగ్ని నాధానము చేసెను. ఆ ఆధానముచేతనే సమృద్ధుఁడాయెను. ''భూర్భువః సువః'' అనునది ఆ మంత్రము. ఇదియే వాక్కునకు సంబంధించిన అవశ్యంభావి ఫలసాధన మంత్రము. ఈ మంత్రముచే అగ్న్యాధానము చేసిన యతఁడు తప్పక సమృద్ధుఁ డగును. సత్యపరాక్రముఁడును తప్పక అగును. ఈ వ్యాహృతి మంత్రముయొక్క మహిమను ఈ విధముగ తెలిసికొని అభిచార హోమము చేయు నతఁడు నిశ్చయముగ శత్రువును నశింపఁజేయును. ''భూః, భువః సువః'' అను మూఁడు వ్యాహృతులు మూఁడు మంత్రములుగా ఇచట విహితములైనవి.

2. మంత్రము : భూరిత్యాహ। ప్రజా ఏవ తద్యజమానః సృజతే। భువ ఇత్యాహ। అస్మిన్నేవ లోకే ప్రతిష్ఠతి। సువరిత్యాహ। సువర్గ ఏవ లోకే ప్రతిష్ఠతి, ఇతి।

అర్థము : యః=ఏ యజమానుఁడు, భూః ఇతి ఆహ='భూ' అని ఉచ్చరించుచున్నాఁడో, అసౌ యజమానః=ఈ యజమానుఁడు, తత్=ఆ మంత్ర సామర్థ్యమునే, ప్రజాః ఏవ=పుత్ర పౌత్రాది ప్రజలనే, సృజతే=పుట్టించుచున్నాఁడు. యః భువః ఇతి, ఆహ=ఎవఁడు 'భువః' అని ఉచ్చరించుచున్నాఁడో, అసౌ=ఈ యజమానుఁడు, అస్మిన్ లోకే ఏవ=ఈ లోకమునందే, ప్రతిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు, యః సువః ఇతి ఆహ=ఎవఁడు 'సువః' అని ఉచ్చరించుచున్నాఁడో, అసౌ=ఈ యజమానుఁడు, సువర్గే లోకే ఏవ=స్వర్గ లోకమునందే, ప్రతిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : యజమానుఁడు భూఃఁ, అని ఉచ్చరించుటచే పుత్ర పౌత్రాది రూప ప్రజలనే పుట్టించును. భువఃఁ అని ఉచ్చరించుటచే ఈ లోకమునందే ప్రతిష్ఠితుఁడగును. సువఃఁ అని ఉచ్చరించుటచే స్వర్గలోకమునందే ప్రతిష్ఠితుఁడగును. ఇవట సామర్థ్య ప్రదర్శనముచే వ్యాహృతి త్రయము ప్రశంసించఁబడినది.

3. మంత్రము : త్రిభిరక్షరై ర్గార్హపత్య మాదధాతి । త్రయ ఇమే లోకాఃఁ । ఏష్వేవైనం లోకేషు ప్రతిష్ఠిత మాధత్తే । సర్వేభ్యో వా ఏష పాప్మభ్యో రాహవనీయమ్ (౨) । సువర్యాయ వా ఏష లోకాయా ऽऽధీయతే । యదాహవనీయఃఁ । సువర్గ ఏవాస్మై లోకే వాచఃఁ సత్యగ్ం సర్వ మాప్నోతి, ఇతి ।

అర్థము : త్రిభిఃఁ అక్షరైఃఁ = 'భూర్భువఃఁ' అను మూఁడు అక్షరములచే, గార్హపత్యమ్ = గార్హపత్యాగ్నిని, ఆదధాతి = ఆధానము చేయవలెను. ఇమే లోకాఃఁ = ఈ భూరాది లోకములు, త్రయఃఁ = త్రిసంఖ్యాకములు. ఏషు లోకేష్వేవ = ఈ మూఁడు లోకములందే, ప్రతిష్ఠితమ్ ఏనమ్ = ప్రతిష్ఠితుఁడైన ఈ యగ్నిని, ఆధత్తే = ఆధానము చేసినవాఁడగుచున్నాఁడు. ఆహవనీయఃఁ యత్ = ఏ ఆహవనీయాగ్ని కలఁడో, ఏషఃఁ = ఈ యగ్ని, సువర్గాయ లోకాయ వై = స్వర్గ లోకముకొఱకే, ఆధీయతే = ఆధానము చేయఁబడుచున్నాఁడు. అస్మై = ఈ యజమానునికొఱకు, సువర్గే లోకే = స్వర్గలోకమునందు, వాచఃఁ సత్యం సర్వమేవ = వాక్సంబంధి సత్యము సర్వమే, ఆప్నోతి = లభించుచున్నది.

తాత్పర్యము : ''భూర్భువఃఁ'' అను మూఁడు అక్షరములచే గార్హపత్యాగ్ని నాధానము చేయవలెను. ఈ భూరాది లోకములు త్రిసంఖ్యాకములు. త్రిత్వ సంఖ్యా సాదృశ్యమువలన 'భూర్భువఃఁ' అను మూఁడు అక్షరములచే గార్హపత్యాగ్న్యాధానము చేసిన యజమానుఁడు ముల్లోకములందు ప్రతిష్ఠితుఁడగును. ఆహవనీయాగ్ని స్వర్గప్రాప్తికై ఆధానము చేయఁబడుచుండుటవలన, ఆహవనీయము స్వర్గాశ్రయ మగుటవలనను స్వర్గమునందు వాక్సంబంధియైన సర్వము ఈ యజమానుని పొందును. పూర్వము సామాన్యముగ విహితమైన వ్యాహృతి త్రయము మఱల ఇవట విశేషాకారమున విధించఁబడినది.

4. మంత్రము : త్రిభిర్గార్హపత్య మాదధాతి । పఞ్చభి రాహవనీయమ్ । అష్టా సంపద్యన్తే । అష్టాక్షరా గాయత్రీ । గాయత్రో ऽగ్నిఃఁ । యావానేవాగ్నిఃఁ తమాధత్తే (౩), ఇతి ।

అర్థము : త్రిభిఃఁ = ''భూర్భువఃఁ'' అను మూఁడక్షరములచే, గార్హపత్యమ్ = గార్హపత్యాగ్నిని, ఆదధాతి = ఆధానము చేయవలెను. పఞ్చభిఃఁ = ''భూర్భువఃసువఃఁ'' అను అయిదక్షరములచే, ఆహవనీయమ్ = ఆహవనీయాగ్నిని, ఆదధాతి. అష్టౌ = మొత్తము ఎనిమి దక్షరములు, సంపద్యన్తే = సంపన్నము లగుచున్నవి. గాయత్రీ = గాయత్రి, అష్టాక్షరా = ఎనిమి దక్షరములు కలది. అగ్నిఃఁ = అగ్ని, గాయత్రఃఁ = గాయత్రి సంబంధి. అగ్నిఃఁ = అగ్ని, యావానేవ = ఆహవనీయ, గార్హపత్య రూపమున ఎంత పరిమితియే కలవాఁడో, తమ్ = ఆ సర్వాగ్నిని, ఆధత్తే = ఆధానము చేసిన వాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : అధానకర్త ''భూర్భువఃఁ'' అను మూఁడక్షరములచే గార్హపత్యాగ్నిని, ''భూర్భువఃసువఃఁ'' అను అయిదక్షరములచే ఆహవనీయమును అధానము చేయవలెను. ''భూర్భువఃసువఃఁ'' అని మొత్తము ఎనిమి దక్షరము లగును. గాయత్రి ఎనిమి దక్షరములు కలది. గాయత్రి అగ్నియు ప్రజాపతినుండి పుట్టుటచే అగ్ని గాయత్రి సంబంధి యగుచున్నాఁడు. కనుక ''భూర్భువఃసువఃఁ'' అను ఎనిమిదక్షరములచే అగ్న్యాధానము చేసిన యజమానుఁడు మొత్తము గార్హపత్యాహవనీయ రూపములనున్న అగ్నిని ఆధానము చేసినవాఁ డగును. ఇవట వ్యాహృతి త్రయము, వ్యాహృతి పంచకమును కలసి మొత్తము ప్రశంసించఁబడినది.

5. మంత్రము : ప్రజాపతిఃఁ ప్రజా అసృజత । తా అస్మాత్సృష్టాఃఁ పరాచీ రాయన్ । తాభ్యో జ్యోతి రుదగృహ్ణాత్ । తం జ్యోతిఃఁ పశ్యన్తీఃఁ ప్రజా అభిసమావర్తన్త । ఉపరీవాగ్నిఁ ముద్ధృహ్యేయా దుద్ధరన్ । జ్యోతిరేవ పశ్యన్తీఃఁ ప్రజా యజమాన మభిసమావర్తన్తే, ఇతి ।

అర్థము : ప్రజాపతిఃఁ = ప్రజాపతి, ప్రజాఃఁ = ప్రజలను, అసృజత = సృజించెను. అస్మాత్ = ఈ ప్రజాపతినుండి, సృష్టాఃఁ = సృజింపఁబడిన, తాఃఁ = ఆ ప్రజలు, పరాచీ రాయన్ = తిరిగి రానివారై వెళ్లిరి. తాభ్యఃఁ = ఆ ప్రజలకొఱకు, జ్యోతిఃఁ = ఒకానొక దీపమును, ఉదగృహ్ణాత్ = ఎత్తి పట్టుకొనెను. తం జ్యోతిఃఁ = ఆ దీపమును, పశ్యన్తీఃఁ = చూచుచున్నవారై, ప్రజాఃఁ = ప్రజలు, అభిసమావర్తన్త = అభిలక్షించి వచ్చిరి. (అతఃఁ = ఈ కారణమువలన, గార్హపత్యాత్ = గార్హపత్యమునుండి,) అగ్నిమ్ = అగ్నిని, ఉద్ధరన్ = పైకి తీయుచు, ఉపరీవ = పైభాగమునునే, ఉద్ధృహ్యేయాత్ = ఆహవనీయమును గూర్చి తీసికొనిరావలెను. ప్రజాఃఁ = ప్రజలు, జ్యోతిరేవ = జ్యోతిస్సునే, పశ్యన్తీఃఁ = చూచుచున్నవారై, యజమానమ్ అభిసమావర్తన్తే = యజమానుని గూర్చి వచ్చుచుందురు.

తాత్పర్యము : ప్రజాపతి ప్రజలను సృష్టించెను. సృష్టించఁబడిన ఆ ప్రజలు తిరిగిరానివారై వెళ్లిరి. అప్పుడు ప్రజాపతి ఆ ప్రజల దర్శనమునకై ఒక దీపమును ఎత్తిపట్టుకొనఁగా అంధకారమునందు పొరిపోవుచున్న ప్రజలు ఆ దీపమును చూచి ఆ ప్రజాపతి నభిలషించి తిరిగివచ్చిరి. కావున గార్హపత్యమునుండి అగ్నిని పైకి తీసి ఆ అగ్నిని పైభాగముననే ఆహవనీయమునకు తేవలెను. దానిచే సర్వ ప్రజలు జ్యోతిని చూచుచు యజమానుని యొద్దకు వచ్చుచుందురు. ఈ మంత్రమును పఠించుచు గార్హపత్యమునందు ఉంచిన రావి సమిధను పైకి తీసి ఆహవనీయమునకు తీసికొనిరావలెను.

6. మంత్రము : ప్రజాపతే రక్ష్యాయత్ । తత్పరాపతత్ । తదశ్వో ऽభవత్ । తదశ్వస్యాశ్వత్వమ్ (౪) । ఏష వై ప్రజాపతిఃఁ యదగ్నిఃఁ । ప్రాజాపత్యో ऽశ్వఃఁ । యదశ్వం పురస్తా న్నయతి । స్వమేవ చక్షుఃఁ పశ్యన్ప్రజాపతి రనూదేతి, ఇతి ।

అర్థము : ప్రజాపతేఃఁ = ప్రజాపతినుండి, అక్షి = అక్షిగోళము, అశ్వయత్ = కదలెను. తత్ = ఆ అక్షిగోళము, పరాపతత్ = పడిపోయెను. తత్ = అది, అశ్వఃఁ = అశ్వము (గుఱ్ఱము), అభవత్ = అయెను, తత్ = కదలిక చెంది పడుటవలన, అశ్వస్య = గుఱ్ఱమునకు, అశ్వత్వమ్ = 'అశ్వము' అను పేరు కలిగినది. అగ్నిఃఁ యత్ = ఏ యగ్ని కలఁడో, ఏషఃఁ = ఈ యగ్ని, ప్రజాపతిఃఁ వై = ప్రజాపతియే. అశ్వఃఁ = గుఱ్ఱము, ప్రాజాపత్యఃఁ = ప్రజాపతి సంబంధి. అశ్వమ్ = అశ్వమును, పురస్తాత్ = పురోభాగమున, నయతి యత్ = కొనిపోవుచో, ప్రజాపతిఃఁ = అగ్ని రూప ప్రజాపతి, స్వమేవ చక్షుఃఁ = స్వీయ చక్షూరూపమే అయిన అశ్వమును, పశ్యన్ = చూచుచు, అనూదేతి = అనుసరించి పోవును.

తాత్పర్యము : ప్రజాపతియొక్క అక్షిగోళము ఒకానొక వ్యాధిచే కదలినదై భూమియందు పడిన దగుము అశ్వ మాయెను. అశ్వయత్ అయమ్ ఇతి అశ్వఃఁ = ఇది కదలిక చెందినది కనుక అశ్వము అని వ్యుత్పత్త్యర్థము. ప్రజాపతిచే సృష్టించఁబడుటవలన అగ్ని ప్రజాపతి రూపుఁడే అగుచున్నాఁడు. ప్రజాపతియొక్క అక్షిగోళమే అశ్వమైనది కనుక అశ్వము ప్రజాపతి సంబంధి యగుచున్నది. గార్హమునుండి అగ్నిని ఆహవనీయమునకు తీసికొనిపోవునపుడు అశ్వమును పురోభాగమున పోనీయవలెను. అట్లు చేసినచో ప్రజాపతి రూపుఁడైన అగ్ని తన చక్షువునే చూచుచు అనుసరించి పోవు నట్లగును. ''ప్రాణ్వో ऽశ్వప్రథమా అభిప్రవన్తి'' అని కల్పసూత్రము చెప్పినవిధముగ అశ్వమును అగ్నికి పురోభాగమున నడిపించుట ఇవట విధించఁబడినది.

7. మంత్రము : వజ్రీ వా ఏషఃయదశ్వఃయదశ్వం పురస్తా న్నయతి।జాతానేవ భ్రాతృవ్యా న్బ్రుణుదతే, ఇతి।

అర్థము : అశ్వఃయత్=అశ్వ మనునది ఏది కలదో, ఏషఃఇది, వజ్రీ వై=వజ్రాయుధము కలదియే; అశ్వమ్=అశ్వమును, పురస్తాత్=అగ్నికి పురోభాగమున, నయతి యత్=కొనిపోవుచో, జాతాన్ ఏవ=ఇదివఱకే పుట్టియున్న భ్రాతృవ్యాన్=శత్రువులను, ప్రబుదతే=ప్రకర్షముగ నశింపఁజేయును.

తాత్పర్యము : యుద్ధమునందు వజ్రివలె శత్రు వినాశహేతువగుటవలన అశ్వము వజ్రియే యగును. లేదా, - వజ్రములవంటి దంతములు కలదగుటచే వజ్రి యగును. ఈ యర్థమే అగ్నిబ్రాహ్మణమునందు ''వజ్రీ వా ఏష యదశ్వో దద్భి రన్యతో దద్భ్యో భూయాన్''='ఈ యశ్వము వజ్రియే. ఇది దంతములచే అన్యతో దంతములు కల జంతువులకంటె గొప్పది' అని చెప్పఁబడినది. అశ్వమును అగ్నికిపురోభాగమున తీసికొనిపోవుచో పూర్వమే యున్నట్టియజమానుని యొక్క శత్రువులను ప్రకర్షముగ నశింపఁజేయును. ఇచట అశ్వమునకు పురోగమనము ప్రశంసించఁబడినది.

8. మంత్రము : పునరావర్తయతి (ఋ)।జనిష్యమాణానేవ ప్రతినుదతే, ఇతి।

అర్థము : పునఃఆవర్తయతి=ఆహవనీయమునుండి అశ్వమును తిరిగి గార్హపత్యము వఱకు తీసికొనిరావలెను. (సఃపునరావృత్తమైన ఆ యశ్వము,) జనిష్యమాణానేవ=యజమానునకు కలుగఁబోవు శత్రువులనే, ప్రతినుదతే=నశింపఁజేయును.

తాత్పర్యము : గార్హపత్యసమీపమునుండి ఆహవనీయమువఱకు అగ్నికిపురోభాగమున తీసికొనిపోఁబడిన అశ్వమును ఆ మార్గమునందే తిరిగి తిరిగి తీసికొనిరావలెను. అట్లు తీసికొనిరాఁబడిన అశ్వము యజమానునకు కలుగఁబోవు శత్రువులను నశింపఁజేయును. ఇచట అశ్వమునకు పునరాగమనము విధించఁబడినది.

9. మంత్రము : వ్యాహవనీయో గార్హపత్య మకామయత।సి గార్హపత్య ఆహవనీయమ్। తౌ విభాజం నాశక్నోత్।సోఽశ్వం పూర్వవాడ్భూత్వా। ప్రాఞ్చం పూర్వ ముదవహత్।తత్పూర్వవాహ పూర్వవాట్త్వమ్।యదశ్వం పురస్తా న్నయతి। విభక్తి రేవైనయోఃసా। అథో నానావీర్యా వేవైనౌ కురుతే (౬), ఇతి।

అర్థము : ఆహవనీయఃఆహవనీయాగ్ని, గార్హపత్యమ్=గార్హపత్య ధర్మమును, న్యకామయత=గట్టిగా కాంక్షించెను. తథా=ఆవిధముగ, గార్హపత్యఃగార్హపత్యాగ్ని, ఆహవనీయమ్=ఆహవనీయ ధర్మమును, న్యకామయత=గట్టిగా కాంక్షించెను. తౌ=పరస్పరము సంకీర్ణ ధర్మములు కల ఆ ఉభయాగ్నులను, విభాజమ్=విభజించుటకై, ప్రజాపతిఃప్రజాపతి, న అశక్నోత్=సమర్థుఁడు కాఁజాలకపోయెను. సఃఆ ప్రజాపతి, పూర్వవాట్=పూర్వవాట్ అను అశ్వముగా, భూత్వా=అయి, ప్రాఞ్చమ్=ప్రాగ్దేశ నివాస యోగ్యఁడైన ఆహవనీయాగ్నిని, పూర్వమ్ ఉదవహత్=పూర్వదేశమును గూర్చి ఉద్ధరించి కొనిపోయెను. తత్=ఆ కారణమువలన, పూర్వవాహఃఅశ్వమునకు, పూర్వవాట్త్వమ్=పూర్వవాట్అనుపేరు వీర్పడినది. అశ్వమ్=అశ్వమును, పురస్తాత్ నయతి యత్=అగ్నికిపురోభాగమున కొనిపోయినచో, (కొనిపోవలెనని విధి.) వీనయోఃఈ ఉభయాగ్నులకు, సైవ విభక్తిఃఆ విభాగమే, సంపద్యతే=సంపన్న మగును. అథో=మఱియు, వీనౌ=ఈ అగ్నులను, నానావీర్యావేవ=విభిన్న వీర్యములు కలవారినిగానే, కరోతి=చేయుచున్నవాఁ డగును.

తాత్పర్యము : పూర్వ మొకప్పుడు ఆహవనీయాగ్ని గార్హపత్య ధర్మమును గట్టిగా కాంక్షించెను. ఆవిధముగనే గార్హపత్యాగ్ని ఆహవనీయ ధర్మమును కాంక్షించెను. కనుక ఆ ఉభయాగ్నులు సంకీర్ణ ధర్మములు కలవారగుటచే ఆ ఉభయాగ్నులను ప్రజాపతి విభజింప నశక్తుఁడాయెను. అప్పుడు ప్రజాపతి స్వయముగ 'పూర్వవాట్' అను అశ్వముగా అయి ధర్మసాంకర్యమును

పరిహరించి ప్రాగ్దేశ నివాస యోగ్యుడైన ఆహవనీయాగ్నిని ఉద్ధరించి పూర్వదేశమునకుఁ గొనిపోయెను. అందువలన ఆ యశ్వమునకు 'పూర్వవాట్' అను పేరు వీర్పడినది. పూర్వవాట్ అనునది అశ్వవిశేషము. సేనా మధ్యమున గల ఇతరాశ్వములకంటె పూర్వము వహించుటను వ్యుత్పత్తివలనఁగాని, పూర్వవయస్కునందే (బాల్యమునందే) వహించుటను వ్యుత్పత్తివలనఁ గాని పూర్వవాట్ అను సార్థక నామము ఆ అశ్వమునకు సిద్ధించినది. ఇందువలన అటువంటి పూర్వవాట్ అను అశ్వమును అగ్నికి పురోభాగమునందు కొనిపోవలెను. ఆ అశ్వము విభాగ క్షమ మగుటవలన ఈ అగ్నులకు ఆ విభాగము సంపన్న మగును. పూర్వదేశమునందు అవస్థితుఁడు ఆహవనీయాగ్ని, పశ్చిమ దేశమునందు అవస్థితుఁడు గార్హపత్యాగ్ని అనియు విభాగము.

మఱియు ధర్మ సాంకర్య పరిహారమువలన ఈ ఉభయాగ్నులు విభిన్న వీర్యవంతులగుచున్నారు. అనఁగా పత్నీసంయాజ హోమాధారత్వ లక్షణమైన వీర్యము గార్హపత్యాగ్నికే యని, ఆగ్నేయాది హవిరాధారత్వ లక్షణమైన వీర్యము గార్హపత్యాగ్నికే యనియు అర్థము. ''పూర్వవాడభ్వో భవతి''=పూర్వవాట్ అను అశ్వమును అగ్నికి పురోభాగమునఁ గొనిపోవలసిన అశ్వమై యుండవలెనని కల్పసూత్రము చెప్పినవిధముగ ఇచట పురోవాడశ్వము విధించఁబడినది.

10. మంత్రము : యదుపర్యుపరి శిరో హరేత్।ప్రాణా న్విచ్ఛిన్ద్యా త్।అధోఽధఃశిరో హరతి।ప్రాణానాం గోపీథాయ, ఇతి।

అర్థము : శిరఃఉపరి ఉపరి హరేత్ యత్=శిరస్సునకు సమీపవర్తియైన ఊర్ధ్వ భాగమున అగ్నిని పట్టుకొని ఆహవనీయమునకుఁ గొనిపోవుచో, ప్రాణాన్=ప్రాణములను, విచ్ఛిన్ద్యాత్=విచ్ఛిన్నములుగా చేసినవాఁ డగును. ప్రాణానామ్=ప్రాణముల యొక్క, గోపీథాయ=రక్షణమునకై, శిరఃఅధఃఅధఃశిరస్సమీపవర్తియైన అధఃప్రదేశమునందు, ధృత్వా=పట్టుకొని, హరేత్=అగ్నిని తీసికొనిపోవలెను.

తాత్పర్యము : గార్హపత్యమునుండి అగ్నిని ఆహవనీయమునకు తీసికొనిపోవునపుడు ఆ అగ్నిని శిరస్సమీపవర్తియైన ఊర్ధ్వ ప్రదేశమునందు పట్టుకొని తీసికొనిపోవుచో యజమానుఁడు ప్రాణములను విచ్ఛిన్నములు చేసినవాఁ డగును. అందువలన ప్రాణముల రక్షణమునకై శిరస్సమీప వర్తియైన అధఃప్రదేశమునందు అగ్నిని పట్టుకొని తీసికొనివెళ్లవలెను. ''న కర్కదఘ్నమత్యుద్యహేతి''=కర్కములవఱకుఁ గల ప్రదేశము నతిక్రమించి ఊర్ధ్వ ప్రదేశమునందు పట్టుకొని అగ్నిని తీసికొనిపోరాదు - అను కల్పసూత్రోక్తము ఇచట విధించఁబడినది.

11. మంత్రము : ఇయత్యగ్రే హరతి।అథేయత్యథేయతి।త్రయ ఇమే లోకాఃఏష్వేవైనం లోకేషు ప్రతిష్ఠిత మాధత్తే, ఇతి।

అర్థము : ఇయతిఇంత పరిమాణము గల ఎత్తున (మోఁకాటి ఎత్తున), హరతి=అగ్నిని కొనిపోవలెను. అథ=అనంతరము, ఇయతిఈ మాత్రము ఎత్తున (నాభి ఎత్తున), హరతి. అథ=అనంతరము, ఇయతిఈ మాత్రము ఎత్తున (ముఖ పరిమాణము ఎత్తున,) హరతి. ఇమే లోకాఃఈ భూరాది లోకములు, త్రయఃమూఁడు. ఏషు లోకేషు ఏవఈ మూఁడు లోకములందే, ప్రతిష్ఠితమ్=ప్రతిష్ఠితుఁడైన అగ్నిని, ఆధత్తే=ఆధానము చేసినవాఁ డగుచున్నాడు.

తాత్పర్యము : యజమానుఁడు గార్హపత్యమునుండి అగ్నిని ఆహవనీయమునకు తీసికొనిపోవునపుడు ప్రథమమున కొంతదూరము వఱకు తనకు మోఁకాటి ఎత్తున అగ్నిని పట్టుకొనిపోవలెను. అనంతరము మఱికొంతదూరమువఱకు తనకు నాభివఱకుఁ తనకు గల ఎత్తున పట్టుకొని తీసికొనిపోవలెను. పిమ్మట గమ్యమువఱకు తనకు ముఖపరిమాణము గల ఎత్తున అగ్నిని తీసికొనిపోవలెను. ఈ విధముగ మూఁడు అంచెలుగా అగ్నిని తీసికొనిపోవుట సిద్ధించినది. ఈ భూరాది లోకములు మూఁడు. త్రిత్వ సంఖ్యా సామ్యమునే ఈ మూఁడు లోకములందే ప్రతిష్ఠితుఁడైన అగ్నిని యజమానుఁడు ఆధానము చేసినవాఁడగుచున్నాఁడు. జానుదఘ్నాది పరిమాణముల ఎత్తున అగ్నిని తీసికొనిపోవలెనని 'ఇయతి' అను పదముచే అభినయపూర్వకముగ ఇచట విధించఁబడినది. ఈ విషయము ''జానుదఘ్నో ధారయమాణఃఇత్యాది కల్పసూత్రమున వివరించఁబడినది.

12. మంత్రము : ప్రజాపతి రగ్నిమసృజత । సో ఽబిభేత్స మా ధక్ష్యతీతి (౬) । తస్య త్రేధా మహిమానం వ్యైహత్ । శాన్త్యా అప్రదాహాయ। యత్రేధా ఽగ్ని రాధీయతే । మహిమాన మేవాస్య తద్వ్యూహతి । శాన్త్యా అప్రతిదాహాయ, ఇతి ।

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, అగ్నిమ్=అగ్నిని, అసృజత=సృజించెను. సః=ఆ అగ్ని, మా=నన్ను (ప్రజాపతిని), ధక్ష్యతీతి=దహించఁగలఁడని, సః=ఆ ప్రజాపతి, అబిభేత్=భయపడెను. తస్య=ఆ అగ్నియొక్క, మహిమానమ్=సామర్థ్యమును, త్రేధా=మూఁడు విధములుగా, వ్యైహత్=విభజించెను. సః=ఆ విభాగము, శాన్త్యై=జ్వాలయొక్క శాంతికొఱకు, అప్రతిదాహాయ=స్వవిషయమున దాహము లేకుండుటకొఱకును, సంపన్నః=సంపన్న మైనది. అగ్నిః=అగ్ని, త్రేధా=మూఁడు విధములుగా, ఆధీయతే యత్=ఆధానము చేయబడినవాఁ డైనచో, (ఆధానము చేయఁబడవలెనని విధి.) తత్=అప్పుడు, అస్య=ఈ అగ్నియొక్క, మహిమానమేవ=సామర్థ్యమునే, శాన్త్యై=శాంతికొఱకు, అప్రతిదాహాయ=దాహము లేకుండుటకొఱకును, వ్యూహతి=విభజించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ప్రజాపతి అగ్నిని సృజించి ఆ అగ్నిదాహమువలన భయపడి అగ్ని సామర్థ్యమును మూఁడు విధములుగ విభజించెను. ఆ విభాగము శాంతికి, ప్రజాపతికి అగ్నిదాహము లేకుండుటకు కారణమైనది. ఈ విధముగ ఇచట ఆధానకర్త రూఢగార్హపత్యమునుండి ఒక భాగమును, ఆహవనీయముకొఱకు, మఱియొక భాగమును దక్షిణాగ్నికొఱకును విభజించి శాంతికొఱకు, అగ్నిదాహము కలుగకుండుటకొఱకును మూఁడుగాఁ జేయవలెను. ఇచట గార్హపత్యమునుండి అగ్నిని ఆహవనీయమునకు తీసికొనిపోవుటకు పూర్వము అగ్నివిభాగము విధించఁబడినది.

13. మంత్రము : పునరావర్తయతి । మహిమాన మేవాస్య సందధాతి, ఇతి ।

అర్థము : పునఃఆవర్తయతి=విభక్తమైన అగ్నిని, మఱల ఆహవనీయమునకు తీసికొనిరావలెను. తథా సతి=అట్లు కాఁగా, అస్య=ఈ అగ్నియొక్క, మహిమానమేవ=సామర్థ్యమునే, సందధాతి=ఆహవనీయమునందు సంధానము చేసినవాఁ డగును.

తాత్పర్యము : విభాగముచే శాంతమైన అగ్నియొక్క సామర్థ్యమును మఱల సంధానము చేయుటకై విభక్తాగ్నిని ఆహవనీయ స్థానమునందు స్థాపించవలెను. ఆహవనీయార్థమైన అగ్నిని ఆహవనీయ స్థానమునకు తీసికొనివచ్చుట యిచట విధించఁబడినది.

14. మంత్రము : పశుర్వా ఏషః । యదశ్వః (౯) । ఏష రుద్రః । యదగ్నిః । యదశ్వస్య పదే ఽగ్ని మాదధ్యాత్ । రుద్రాయ పశూనపిదధ్యాత్ । అపశు ర్యజమానః స్యాత్ । యన్నా ఽక్రమయేత్ । అనవరుద్ధా అస్య పశవః స్యుః । పార్శ్వత అక్రమయేత్ । యథా ఽఽహితస్యాగ్నే రజ్జూరా అభ్యవవర్తేరన్ । అవరుద్ధా అస్య పశవో భవన్తి । వ రుద్రాయాపిదధాతి (౯), ఇతి ।

అర్థము : అశ్వః యత్=అశ్వము ఏది కలదో, ఏషః=ఈ యశ్వము, పశుః వై=పశువే. అగ్నిః యత్=ఏ యగ్ని కఁడో, ఏషః=ఈ యగ్ని, రుద్రః=రుద్రుఁడు (క్రూరదేవుఁడు). అశ్వస్య=అశ్వమునొక్క, పదే=పద లాంఛిత ప్రదేశమునందు, అగ్నిమ్=అగ్నిని, అదధ్యాత్ యత్=ఆధానము (స్థాపనము) చేయుచో, రుద్రాయ=క్రూరదేవునికొఱకు, పశూన్=పశువులను, అపిదధ్యాత్=సమర్పించినవాఁ డగును. (తదా=అప్పుడు,) యజమానః=యజమానుఁడు, అపశుః=పశు రహితుఁడు, స్యాత్=అగును. న ఆక్రమయేత్ యత్=ఆహవనీయ స్థానమును అశ్వపదముచే ఆక్రమింపఁజేయనిచో, అస్య=ఈ యజమానునకు, పశవః=పశువులు, అనవరుద్ధాః స్యుః=సంభవింపని వగును. పార్శ్వతః=ఆహవనీయ స్థానము

యొక్క పార్శ్వమున, ఆక్రమయేత్=అశ్వపాదములచే ఆక్రమింపఁజేయవలెను. ఆహితస్య అగ్నేః=ఆహవనీయ స్థానము నందు స్థాపించఁబడిన అగ్నియొక్క, అఙ్గారాః=అంగారములు (మండుచున్న బొగ్గులు,) యథా=ఏ విధముగ, అభ్యవవర్తేరన్=అంతటను ప్రవృత్తము లగునో, (అవిధముగ సమీపవర్తి ప్రదేశమును అశ్వముచే ఆక్రమింపఁజేయవలెను.) అస్య=ఈ యజమానునకు, పశవః=పశువులు, అవరుద్ధాః భవన్తి=లభ్యము లగుచున్నవి. రుద్రాయ=ఉగ్రదేవునికొఱకు, నాపిదధాతి=పశువులను సమర్పించిన వాఁడగుట లేదు.

తాత్పర్యము : ఆహవనీయ స్థానమునందు విభక్తాగ్నిని స్థాపించు విషయమున ఒక విశేషము ఇచట విధించఁబడుచున్నది. ఇచట ఈ విషయము విచారించఁబడుచున్నది. అగ్నికి పురోభాగమున తీసికొని రాఁబడిన అశ్వముచే ఆహవనీయ స్థానము నాక్రమింపఁ జేయవలయునా? లేదా? రెండు పద్ధతులును అనుపపన్నములే యగును. అశ్వము పశువు. అగ్ని క్రూరదేవుఁడు. కనుక అశ్వపద లాంఛిత ప్రదేశమందు అగ్నిని స్థాపించుచో, ఆ యజమానుఁడు క్రూరదేవునకు పశువులను సమర్పించినవాఁ డగును. అశ్వమును ఆహవనీయ స్థానమును ఆక్రమింపఁజేయనిచో యజమానునకు పశువులు సంభవించవు. కావున ఉభయ విధ దోష పరిహారమునకై ఆహవనీయ స్థానమునకు ఒక పార్శ్వమునందు ఆ యశ్వము నాక్రమింపఁజేయవలెను. తన ఆయతనమునందు స్థాపించఁబడి ప్రజ్వలించుచున్న అగ్నియొక్క అంగారము తదశ్వపదము నఖిలఁకించి స్వయముగనే ప్రవృత్తము అగువిధముగ సమీప వర్తి ప్రదేశము నాక్రమింపఁజేయవలెను. ఇట్లు చేయుటవలన అంగారములు అశ్వపద లాంఛిత ప్రదేశమునందు ప్రవేశించుటవలన యజమానునకు పశువులును లభ్యము లగును. స్వయముగ ఋద్ధి పూర్వకముగ అశ్వపద లాంఛిత ప్రదేశమునందు అగ్నిని ప్రతిష్ఠించలేదు కనుక ఉగ్రదేవునకు పశువులు సమర్పితములును కావు.

15. మంత్రము : త్రీణి హవీగ్ంషి నిర్వపతి . విరాజ ఏవ విక్రాన్తం యజమానో ఽను విక్రమతే, ఇతి .

అర్థము : త్రీణి హవీంషి=మూఁడు హవిస్సులను, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. విరాజే=విశేషముగ రాజిల్లుచున్న అగ్నియందలి, విక్రాన్తమ్ వీవ అను=సామర్థ్యమునే అనుసరించి, యజమానః=యజమానుఁడు, విక్రమతే=సమర్థుఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : అగ్నియందు మూఁడు హవిస్సులను ఉంచవలెను. ఇట్టి యజమానుఁడు అగ్నియందలి సామర్థ్యమునే అనుసరించి సమర్థుఁ డగును. పూర్వము అధాన గత విశేషము నిరూపించఁబడినది. ఇఁక పవమాన హవిస్సులు విధించఁబడుచున్నవి. ఇచట మూఁడు హవిస్సులు విధించఁబడినవి.

16. మంత్రము : అగ్నయే పవమానాయ । అగ్నయే పావకాయ । అగ్నయే శుచయే । యదగ్నయే పవమానాయ నిర్వపతి । పునాత్యే వైనమ్ । యదగ్నయే పావకాయ । పూత ఏవాస్మి న్నన్నాద్యం దధాతి యదగ్నయే శుచయే । బ్రహ్మవర్చసమేవాస్మి న్నుపరిష్టా ద్ధధాతి (౧౦), ఇతి।

ఏన మాహవనీయం ధత్తే ఽశ్వత్థం వర్తయతి కురుత ఇతి రుద్రో దధాతి యదగ్నయే శుచయ ఏకం చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే పఞ్చమో ఽనువాకః ॥ ౫ ॥

అర్థము : పవమానాయ=స్వయంశుద్ధుడైన, అగ్నయే=అగ్నికొఱకు, (ఏకం హవిః=ఒక హవిస్సును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను.) పావకాయ=అన్య శోధకుఁడైన, అగ్నయే=అగ్నికొఱకు, ద్వితీయం హవిః=రెండవ హవిస్సును, నిర్వపతి=

నిర్వపము చేయవలెను. శుచయే=దీప్యమానుఁడైన, అగ్నయే=అగ్నికొఱకు, తృతీయం హవిఃమూఁడవ హవిస్సును, నిర్వపతి=నిర్వపము చేయవలెను. పవమానాయ అగ్నయే నిర్వపతి యత్=స్వయంశుద్ధుఁడైన అగ్నికొఱకు హవిస్సును నిర్వపము చేయుచున్నచో, ఏనమ్=ఈ యజమానుని, పునాత్యేవ=స్వయంశుద్ధాగ్ని తప్పక పవిత్రునిగాఁ జేయును. పావకాయ అగ్నయే యత్=శోధకుఁడైన అగ్నికొఱకు నిర్వపము చేయుచున్నచో, పూతఃఏవ=శోధకుఁడే అయిన అగ్ని, అస్మిన్=ఈ యజమానునియందు, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, దధాతి=స్థాపించును. శుచయే అగ్నయే యత్=దీప్యమానాగ్నికొఱకు హవిర్నిర్వాపము చేయుచున్నచో, ఉపరిష్టాత్=ఫలద్వయమున కనంతరము, అస్మిన్=ఈ యజమానునియందు, బ్రహ్మవర్చసమేవ=బ్రహ్మవర్చసమునే, దధాతి=స్థాపించును.

తాత్పర్యము : స్పష్టము. పవమానఃస్వయంశుద్ధుఁడు. పావకఃఇతరుని శుద్ధునిగాఁ జేయువాఁడు. శుచిఃదీపించుచున్నవాఁడు. పూర్వమంత్రమున విధించఁబడిన హవిస్సులకు ఆ యా దేవతలు ఇచట విధించఁబడిరి.

ప్రథమ ప్రపాఠకమునందు పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే

షష్ఠోఽనువాకః

౧. మంత్రము : దేవాసురాఃసంయత్తాఆసన్।తే దేవావిజయ ముపయన్తఃఅగ్నౌ వామం వసు సంన్యదధత।ఇదము నో భవిష్యతి. యది నో జేష్యన్తీతి।తదగ్నర్నోత్సహ మశక్నోత్।తత్త్రేధా వ్యన్యదధాత్।పశుషు తృతీయమ్।అప్సు తృతీయమ్. ఆదిత్యే తృతీయమ్ (౧)।తద్దేవా విజిత్య।పున రవారుంత్స్వత।తే కగ్నయే పవమానాయ పురోడాశ మష్టాకపాలం నిరవపన్।పశవో వా అగ్నిఃపవమానఃయదేవ పశుష్యాసీత్।తత్తేనావారుంధత।తే కగ్నయే పావకాయ।అసౌ వా అగ్నిఃపావకఃయదేవాప్స్వాసీత్।తత్తేనావారుంధత (౨)। తే కగ్నయే శుచయే।అసౌ వా ఆదిత్యే కగ్నిఃశుచిఃయదేవాదిత్య ఆసీత్।తత్తేనావారుంధత, ఇతి।

అవతారిక : పంచమానువాకమునందు పవమాన హవిస్సులు సంక్షేపముగ చెప్పఁబడినవి. ఇఁక షష్ఠానువాకమునందు ఆ పవమాన హవిస్సుల విస్తారము ఇతర హవిస్సులు, దక్షిణలు కూడ చెప్పఁబడుచున్నవి. అందు ప్రథమమున పవమాన హవిస్సులకు ఆ యా దేవతలు పూర్వము చెప్పఁబడుటవలన ఆ దేవతల ననువదించి హవిర్విశేషము విధించఁబడుచున్నది.

అర్థము : దేవాసురాఃదేవతలు అసురులు, సంయత్తాఃయుద్ధ సన్నద్ధులు, ఆసన్అయిరి. తే దేవాఃఆ దేవతలు, విజయమ్విజయమును, ఉపయన్తఃఅపేక్షించినవారై, అగ్నౌఅగ్నియందు, వామమ్వమనీయమైన, వసుధనమును, సంన్యదధతబాగుగ స్థాపించిరి. నఃమమ్ము, జేష్యన్తి యది అసురులు జయించఁగలుగుచో, ఇదమ్ఉఃఈ ధనమే, నఃమాకు, భవిష్యతీతిజీవనమునకై కాఁగలదని, (తదభిప్రాయఃఆ దేవతల అభిప్రాయము.) తత్ఆ ధనమును, ఉత్సహమ్ఎత్తి భరించుటకు, అగ్నిఃఅగ్ని, నాశక్నోత్సమర్థుఁడు కాలేదు. తత్ఆ ధనమును, త్రేధామూఁడు భాగములుగా, విన్యదధాత్విభజించి పశ్వాదులందు స్థాపించెను. పశుషుపశువులందు, తృతీయమ్మొత్తము ధనములో మూఁడవ భాగమును, అప్సుఉదకములందు, తృతీయమ్మూఁడవ భాగమును, ఆదిత్యేఆదిత్యునియందు, తృతీయమ్మూఁడవ భాగమును, అదధాత్స్థాపించెను.

తత్అప్పుడు, దేవాఃదేవతలు, విజిత్యఅసురులను జయించి, పునఃమఱల, అవారుంత్స్వతహొందుట కిచ్ఛయించిరి. తేఆ దేవతలు, పవమానాయ అగ్నయేస్వయంశుద్ధుఁడైన అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశమ్ఎనిమిది కపాలములందు (పాత్రములందు) సంస్కృతమైన పురోడాశ హవిస్సును, నిరవపన్నిర్వాపము చేసిరి (ఉంచిరి). పశవఃపశువులు, పవమానఃఅగ్నిఃవై పవమానాగ్ని స్వరూపములే. పశుషుపశువులందు, యదేవఏ స్వీయ ధనమే, ఆసీత్ఉండెనో, తేనఆ పురోడాశ హవిస్సుచే, తత్ఆ స్వీయ ధనమును, అవారుంధతపొందిరి. తేఆ దేవతలు, పావకాయ అగ్నయేశోధకుఁడైన అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశమ్, నిరవపన్. అపాఃఉదకములు, పావకఃఅగ్నిఃవైపావకాగ్ని స్వరూపములే. అప్సుఉదకములందు, యదేవ, ఆసీత్, తేన తత్, అవారుంధత. తేఆ దేవతలు, శుచయే అగ్నయేదీప్యమానాగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశమ్ నిరవపన్. అసౌ ఆదిత్యఃఈ ఆదిత్యుఁడు, శుచిఃఅగ్నిఃవైదీప్యమానాగ్ని స్వరూపుడే, ఆదిత్యే యదేవ ఆసీత్ తత్, తేన, అవారుంధత.

తాత్పర్యము : దేవాసురులు పరస్పరము యుద్ధోద్యుక్తులైన సమయమున విజయము నపేక్షించుచున్నవారై దేవతలు తమ ధనమును అగ్నియందు భాగగ నుంచిరి. ఒకవేళ అసురులు విజయు లగుచో అపత్కాలమున తమకు ఈ ధనమే జీవనమునకై ఉపయోగపడగలదని వారి యభిప్రాయము. అగ్ని ఆ ధనభార మధిక మగుటచే ఆ ధనము నెత్తి సహించుట కష్టమయ్యెను. ఆ ధనమును మూడు భాగములు చేసి, ఒక మూడవ భాగమును పశువులందును, ఇంకొక మూడవ భాగమును ఉదకములందును, మఱియొక మూడవ భాగమును ఆదిత్యుని యందును ఉంచెను. అనంతరము దేవతలు అసురులను జయించి మఱల తమ ధనమును తీసికొనఁదలంచి పశ్చాద్వ్యభిమాని దేవతలందు స్థాపితమైన ధనమును బలవంతముగ తీసికొనుట కష్టసాధ్యమగుచు ఉత్కృష్టమగు (లంచముగ) పవమానాగ్నికి అష్టాదశ కపాల సంస్కృత పురోడాశము నొసఁగిరి.

పశువులు పవమానాగ్ని కధీనము లగుటవలన అవి పవమానాగ్ని స్వరూపములు కనుక, ఆ పురోడాశ హవిస్సుచే పవమానాగ్నిని తృప్తిపఱిచి పశువులందు ఉన్నటువంటి ధనమును తీసికొనిరి. ఈ విధముగ ఆ దేవతలు పావకాగ్నికి అష్టాదశ కపాల సంస్కృత పురోడాశము నొసగిరి. ఉదకములు పావకాగ్ని కధీనము లగుటవలన అవి పావకాగ్ని స్వరూపములు, కనుక, ఆ పురోడాశ హవిస్సుచే పావకాగ్నిని తృప్తిపఱిచి పావకాగ్ని ముఖముగ ఉదకములందుగల ధనమును తీసికొనిరి. ఈ విధముగనే ఆ దేవతలు శుచిగుణకాగ్నికి అష్టాదశ కపాల సంస్కృత పురోడాశము నొసంగి ఆ యగ్ని అదిత్య రూపుడే కనుక, ఆ పురోడాశ హవిస్సుచే శుచి గుణకాగ్నిని తృప్తిపఱిచి ఆదిత్యుని యందు స్థాపితమైన ధనమును తీసికొనిరి. కనుక ఈ దేవతలకు ప్రత్యేకముగ అష్టాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలె ననెడి ద్రవ్యవిధి ఇచట డెఁహించఁదగినది. అవతారికయందు నిర్దేశించఁబడిన హవిర్విశేషము ఈ అష్టాదశకపాలపురోడాశమే.

2. మంత్రము : బ్రహ్మవాదినో వదన్తి। తనువో వావైతా అగ్న్యాధేయస్య। ఆగ్నేయో వా అష్టాకపాలోఽగ్న్యాధేయమితి। యత్తం నిర్వపేత్। నైతాని। యథా ऽకామ్యా స్యాత్ (౩)। నాఙ్గాని। తాదృగేవ తత్। యదేతాని నిర్వపేత్। నతమ్। యథా ऽఙ్గాని స్యుః। నా ऽకామ్యా। తాదృగేవ తత్। ఉభయాని సహ నిరుప్యాణి। యజ్ఞస్య పాత్మత్వాయ, ఇతి।

అర్థము : ఏతాః=పూర్వము చెప్పఁబడిన పవమానాగ్న్యాది దేవతలు, అగ్న్యాధేయస్య=అగ్న్యాధేయ మనెడి దేవతా విశేషముయొక్క, తనువః వావ=శరీరములే. ఆగ్నేయః=అగ్ని దేవతాకమైన, అష్టాకపాలః వై=అష్టాకపాల పురోడాశమే, అగ్న్యాధేయమ్ ఇతి= అగ్న్యాధేయ దేవ విశేషము యొక్క స్వయంభూత శరీరావయవ స్వామి. తం నిర్వపేత్ యత్=ఆ అగ్నేయమైన అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయుచో, ఏతాని న నిర్వపేత్=ఈ పవమాన హవిస్సులను నిర్వాపము చేయనిచో, యథా అత్మా స్యాత్=ఏవిధముగ ఆత్మ యుండునో, అఙ్గాని న స్యుః=అవయవములు ఉండవో, తత్=అది, తాదృగేవ=అటువంటిదే.

ఏతాని=ఈ పవమాన హవిస్సులు, నిర్వపేత్ యత్=నిర్వాపము చేయుచో, తమ్=ఆ అగ్నేయమైన అష్టాకపాల పురోడాశమును, న నిర్వపేత్=నిర్వాపము చేయనిచో, యథా=ఏ విధముగ, అఙ్గాని స్యుః=అవయవము లుండునో, అత్మా=ఆత్మ, న స్యాత్=ఉండదో, తత్=అది, తాదృగేవ=అటువంటిదే. సహ=కూడ, ఉభయాని=పవమాన హవిస్సులు, అగ్నేయమైన అష్టాకపాల పురోడాశము అను ఉభయములు, నిరుప్యాణి=నిర్వాపము చేయఁదగినవి. అయమ్=ఈ నిర్వాపము, యజ్ఞస్య=యజ్ఞమునకు, సాత్మత్వాయ=ఆత్మ సహితత్వము కొఱకు, భవతి=అగుచున్నది. ఇతి=అని, బ్రహ్మవాదిన=మంత్రజ్ఞులు, వదన్తి=చెప్పుచున్నారు.

తాత్పర్యము: బ్రహ్మజ్ఞులు ఈ విధముగఁ జెప్పుచున్నారు - పవమానాగ్న్యాది దేవతలు అగ్న్యాధేయ మనెడి దేవ విశేషమునకు శరీరములు. ఆగ్నేయమైన అష్టాకపాల పురోడాశము అగ్న్యాధేయ దేవ విశేషము యొక్క స్వామి. అనఁగా పూర్వోక్తములైన

అవయవములకు స్వామి. ఇది యిట్లుండఁగా అగ్నేయమైన అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేసి పవమాన హవిస్సులను నిర్వాపము చేయనిచో అవయవ రహితుడైన ఆత్మ మాత్రమే యుండును. లేక, ఆ పవమాన హవిస్సులను నిర్వాపము చేసి అగ్నేయ పురోడాశమును నిర్వాపము చేయనిచో ఆత్మరహితములైన అవయవములు మాత్రము ఉండును. అందువలన అగ్నేయ హవిస్సులోఁ గూడ పూర్వోక్తములైన మూడు పవమాన హవిస్సులను నిర్వాపము చేయవలెను. ఇట్లు చేయుటవలన యజ్ఞమునకు సావయవత్వము, సాత్మత్వమును, సంపన్నము లగును. ఇచట అగ్నేయమైన హవిరంతరముోఁ గూడ పవమాన హవిస్సుల నిర్వాపము విధించఁబడినది.

3. మంత్రము : ధేన్వై వా ఏతద్రేతః (౫)। యదాజ్యమ్। అవడుహ ప్తణ్డులాః। మిథున మేవావరున్ధే। ఘృతే భవతి। యజ్ఞస్యాలూక్త్వాయ, ఇతి।

అర్థము : అజ్యం యత్=నేయి యేది కలదో, ఏతత్=ఇది, ధేన్వై=ధేనువుయొక్క, రేతః వై=రేతస్సే. తణ్డులాః=తండులములు (బియ్యము), అనడుహః=ఎద్దుయొక్క, రేతః=రేతస్స్వరూపములు. (ఉభయ మేళనే=రెండింటియొక్క మేళనము కలుగఁగా,) మిథునమేవ=మిథునమే, అవరున్ధే=సంపన్న మగుచున్నది. ఘృతే=అజ్యమునందు, భవతి=తండుల ప్రక్షేపము కావలెను. (అయమ్=ఈ , తండుల ప్రక్షేపము,) యజ్ఞస్య=యజ్ఞమునకు, అలూక్షాన్త్వాయ=అలూక్షాంతత్వముకొఱకు, సంపద్యతే=సంపన్న మగుచున్నది. (లూక్షః=రూక్షః, స్నేహరహితః పరుషః. తద్వైపరీత్యాచ్చ అలూక్షః. తాదృశో ऽన్నః సమీపవర్తి ద్రవ్యవిశేషః యజ్ఞస్య సో ऽయమ్ అలూక్షాన్నః. తస్య భావః అలూక్షాన్నత్వమ్. తస్య సిద్ధయే ఘృతస్వీకారః ఇతి విద్యారణ్యమ్. పారుష్యము లేని ద్రవ్యవిశేషము సమీపమున కల యజ్ఞమునొయొక్క ధర్మమని భావము.)

తాత్పర్యము : అజ్యము ధేను నిష్పాద్య మగుటవలన ధేనువు యొక్క రేతస్సుగాను, తండులములు ఎద్దు దున్నిన భూమియందు నిష్పాద్యము లగుటవలన అనడుహము యొక్క రేతస్సుగాను వర్ణించఁబడినవి. అరెండింటియొక్క మేళనము కలుగుటచే మిథునము సంపన్న మగుచున్నది. అందువలన చరువు (హవిర్విశేషము) నిప్పన్న మగుటకై ఘృతమునందు తండులములను ఉంచవలెను. ఇట్లు చేయుటవలన ఘృతమునే యజ్ఞమునకు అలూక్షాంతత్వము సంపన్న మగుచున్నది. ఇచట చరువునకు సహకారి ద్రవ్యమైన ఘృతము విహిత మైనది.

4. మంత్రము : చత్వార ఋత్వియాః ప్రాశ్నన్తి। దిశామేవ జ్యోతిషి జుహోతి, ఇతి।

అర్థము : ఋత్వియాః=ఋతాధ్యయన సంపన్నులు, చత్వారః=నలుగురు, ప్రాశ్నన్తి=చరు హవిస్సును ప్రాశనము చేయవలెను. దిశామ్=దిక్కులసంబంధియగు, జ్యోతిషి ఏవ=జ్యోతిస్సునందే, జుహోతి=(యజమానుఁడు) హోమము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : అదిత్యదేవతాకమైన ఈ చరుహవిస్సును నాలుగు భాగములుగా చేయుట లేదు. మజేమనఁగా - ఋత్విజులలో నొకడైన బ్రహ్మయొక్క హస్తమునందు సర్వమును నుంచి నలుగురు ఋత్విజులు భుజింతురు. ఆ నలుగురు ఋత్విజులు ఋతాధ్యయన సంపన్ను లగుటవలన వారు ఋత్వియు లగుచున్నారు. ''ఋత్వియో యః ఋక్షవాన్'' అని యీ విషయమే ఋతియందు మఱియొకచోట అమ్నాతమైనది. ఇట్లు చేయుటవలన దిక్కులు నాలుగు కావున చతుస్సంఖ్యా సామ్యముచే నాలుగు దిక్కులకు సంబంధించిన జ్యోతిస్సునందు హుత మగును. ''చతుర్ధాకరణకాల అదిత్యం బ్రహ్మాజే పరిహరతి। తం చత్వార ఋత్వియాః ప్రాశ్నన్తి''అను కల్పసూత్రమునందు చెప్పఁబడినది యిచట విధించఁబడినది.

5. మంత్రము : పశవో వా ఏతాని హవీగ్ంషి । ఏష రుద్రః యదగ్నిః (౬) । యత్పద్య ఏతాని హవీగ్ంషి నిర్వపేత్ । రుద్రాయ పశూనపి దధ్యాత్ । అపశు ర్యజమానః స్యాత్ । యన్నానునిర్వపేత్ । అనవరుద్ధా అస్య పశవః స్యుః । ద్వాదశసు రాత్రీష్వనునిర్వపేత్ । సంవత్సరప్రతిమా వై ద్వాదశ రాత్రయః । సంవత్సరేణైవాస్మై రుద్రగ్ం శమయిత్వా । పశూ నవరున్ధే, ఇతి ।

అర్థము : ఏతాని హవీంషి=ఈ పూర్వోక్త హవిస్సులు, పశవః వై=పశు సాధనము లగుటచే పశురూపములే, అగ్నిః యత్=ఏ అగ్ని కలఁడో, ఏషః రుద్రః=ఈ యగ్ని క్రూర దేవుడు. సద్యఃఅధానము చేయఁబడిన వెంటనే, ఏతాని హవీంషి=ఈ హవిస్సులను, నిర్వపేత్ యత్=నిర్వాపము చేయుచో, రుద్రాయ=క్రూర దేవునికొఱకు, పశూన్=పశువులను, అపిదధ్యాత్=సమర్పించినవాఁ డగును. తదా=అప్పుడు, యజమానఃయజమానుఁడు, అపశుఃస్యాత్=పశు రహితుఁ డగును. నానునిర్వపేత్ యత్=అధానానంతరమే హవిస్సులను నిర్వాపము చేయనిచో, అస్యఈ యజమానునకు, పశవఃపశువులు, అనవరుద్ధాఃస్యుఃసంపాదితములు కానివి యగును. ద్వాదశసు రాత్రీషుపండ్రెండు రాత్రులు, గతాసుగడచిన వగుచుండగా, అనునిర్వపేత్అనునిర్వాపము చేయవలెను. ద్వాదశ రాత్రయఃపండ్రెండు రాత్రులు, సంవత్సర ప్రతిమాఃవై=మాసము ద్వారా సంవత్సర సదృశములే. సంవత్సరేణైవ=సంవత్సర కాలముచేతనే, రుద్రం శమయిత్వాక్రూరదేవుని శాంతింపఁజేసి, అస్మైఈ యజమానునికొఱకు, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, పశూన్=పశువులను, అవరున్ధేపొందుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నుల నాధానము చేసిన నాడే ఆ అగ్నులకు హవిస్సులను నిర్వాపము చేయవలెనా? లేదా? అను ప్రశ్న ఉదయించు చున్నది. ఈ హవిస్సులుపశు సాధనము లగుటచే పశురూపము లగుటవలనను, ఆధానము చేయఁబడిన అగ్ని క్రూరదేవుఁ డగుటవలనను, ఆ క్రూరదేవునకు హవిర్నిర్వాపము చేయుచో యజమానుఁడు పశువులనే సమర్పించినట్లగును కనుక యజమానుఁడు పశు హీనుఁ డగును. కనుక హవిర్నిర్వాపము యుక్తము కాదు. నిర్వాపము చేయనిచో యజమానునకు పశువులు సంపాదితములు (సంప్రాప్తములు) కావు. ఈ విధముగ ఉభయ పక్షములందును దోషము కలుగుచున్నది. కనుక దోషద్వయ పరిహారముకై అగ్న్యాధానానంతరము పండ్రెండు రాత్రులు గడచిన పిమ్మట హవిస్సులను నిర్వాపము చేయవలెను. ద్వాదశ సంఖ్యవలన మాసముల ద్వారా ఆ ద్వాదశ రాత్రులు సంవత్సర సదృశ మగుటవలన అధ్వర్యుఁడు ఈ యజమానునికొఱకు సంవత్సరకాలముచే అగ్నిని శాంతునిఁ జేసి పశువులను పొందును. ఇచట పూర్వోక్త హవిస్సులకు కాలశేషము విధించఁబడినది.

6. మంత్రము : యదేకమేక మేతాని హవీగ్ంషి నిర్వపేత్ (౭) । యథా త్రీణ్యవపానాని పూరయేత్ । తాదృక్తత్ । న ప్రజనన ముచ్ఛిగ్ంషేత్ । ఏకం నిరుప్య ఉత్తరే సమస్యేత్ । తృతీయ మేవాస్మై లోక ముచ్ఛిగ్ంషతి ప్రజననాయ తం ప్రజయా పశుభి రమ్ప్రజాయతే । అథో యజ్ఞస్యైవైషా కృతిక్రాన్తిః ।

అర్థము : ఏకమ్ ఏకమ్=ఒక్కొక్కటిగా, ఏతాని హవీంషి=ఈ హవిస్సులను, నిర్వపేత్ యత్=నిర్వాపము చేయుచో, యథా=ఏ విధముగ, త్రీణి అవపానాని=మూఁడు బీజావాప స్థానములైన క్షేత్రములను, పూరయేత్=బీజములచే పూరించునో, తత్=ఒక్కొక్క హవిస్సును వేరు వేరుగా నిర్వాపము చేయుట, తాదృగేవ=ఆ బీజావాపస్థాన పూరణము వంటిదే, భవతి=అగుచున్నది. ప్రజననమ్=యజమానునకు స్వతంత్రముగ ప్రజోత్పత్తి స్థానము, నోచ్ఛింషేత్=మిగులదు(శేషించదు). ఏకమ్=ఒక హవిస్సును, నిరుప్య=నిర్వాపము చేసి, ఉత్తరే=మిగిలిన రెండు హవిస్సులను, సమస్యేత్=సమష్టిగ (కలిపి) నిర్వాపము చేయవలెను. అస్మైఈ యజమానునికొఱకు,

ప్రజననాయ=ప్రజోత్పాదనమునకై, తృతీయం లోకమేవ=మూఁడవ లోకము, ఉచ్ఛింషతి=శేషించినదగును. తమ్ అను=ఆ లోకము ననుసరించి, (యజమానఃయజమానుఁడు,) ప్రజయా=పుత్రాది ప్రజలోడను, పశుభిఃగవాది పశువులతోడను, ప్రజాయతే=ప్రకర్షముగ పుట్టుచున్నాఁడు (సమృద్ధుఁ డగుచున్నాఁడు). అథో=మఱియు, ఏషాఃఈ తృతీయ లోకావశేషణము, యజ్ఞస్యైవ=యజ్ఞమునకే, అభిక్రాన్తిఃఅంతటను వ్యాప్తి.

భాత్పర్యము : పూర్వోక్తములైన మూఁడు పవమాన హవిస్సులను వేఱు వేఱుగానే నిర్వాపము చేయవలెనని కొందఱి పక్షము. వారి పక్షము ననుసరించి మూఁడు హవిస్సులను వేఱు వేఱుగా నిర్వాపము చేయవలసి యుండును. ఆ పక్షమున లోకమునందు బీజావాపస్థానములైన మూఁడు క్షేత్రములు బీజములచే పూరింపబడిన విధముగ లోకత్రయము కూడ మూడు హవిస్సులచే పూరితము లగుటవలన, యజమానునకు స్వతంత్రముగ ప్రజోత్పత్తి స్థానమొక్కటియు మిగులకపోవును. అందువలన ప్రథమమున ఒక హవిస్సును నిర్వాపము చేసి ద్వితీయ తృతీయ హవిస్సులను కలిపి ఒక్కటిగా నిర్వాపము చేయవలెను. ఆ విధముగ నిర్వాపము చేయుటవలన నిర్వాప ద్వయముచే లోక ద్వయమే పూరిత మగుటవలన తృతీయ లోకము యజమానునకై మిగిలిన దగును. అందువలన ఆ లోకము ననుసరించి యజమానుఁడు ప్రజా పశు సమృద్ధుఁ డగును. మఱియు ప్రజా పశు రూపమైన తత్ఫలము నొప్పున్న మగుటవలన తృతీయ లోకావశేషణము యజ్ఞమునకే అంతటను వ్యాప్తి. హవిర్నిర్వాపమునందు ఒకానొక విశేషము ఇచట విధించఁబడినది.

7. మంత్రము : రథచక్రం ప్రవర్తయతి । మనుష్య రథేనైవ దేవరథం ప్రత్యవరోహతి (౮), ఇతి ।

అర్థము : రథచక్రమ్=రథచక్రమును, ప్రవర్తయతి=ప్రవర్తింపఁజేయవలెను. మనుష్య రథేనైవ=మనుష్య రథము చేతనే, దేవరథమ్=దేవరథమును, ప్రత్యవరోహతి=ప్రవర్తిత మగుచున్నది.

భాత్పర్యము : గార్హపత్యమునుండి ఆహవనీయమునకు అగ్నిని తీసికొనిపోవునపుడు అగ్నికి ముందుభాగమున రథచక్రమును ప్రవర్తింపఁజేయవలెను. ఈ మనుష్య రథ ప్రవర్తనముచేత తీసికొనిపోఁబడుచున్న అగ్నికొఱకు దేవచక్రమే ప్రవర్తిత మగును. నీయమానాగ్నికి పురోభాగమున రథచక్రమును తిసికొనిపోవుట యిచట విధించఁబడినది. ''ప్రాఞ్చోఽన్వ ప్రథమాఃఁ''అను కల్పసూత్రమునందు ఇది విపులీకరించఁబడినది.

8. మంత్రము : బ్రహ్మవాదినో వదన్తి । హోతవ్య మగ్నిహోత్రాం౩ న హోతవ్యా౩ మితి । యద్యజుషా జుహుయాత్ । అయథాపూర్వ మాహుతీ ర్జుహుయాత్ । యన్న జుహుయాత్ । అగ్నిఃపరాభవేత్ । తూష్ణీమేవ హోతవ్యమ్ । యథాపూర్వ మాహుతీ ర్జుహోతి । నాగ్నిఃపరాభవతి, ఇతి ।

అర్థము : అగ్నిహోత్రమ్=అగ్నిహోత్రమును గూర్చి, హోతవ్యమ్?=హోమము చేయవలెనా? న హోతవ్యమ్?=హోమము చేయరాదా?, ఇతి=అని, బ్రహ్మవాదినఃమంత్రజ్ఞులు, వదన్తి=పరస్పరము మాటలాడుకొనుచున్నారు. యజుషా=''సూర్యో జ్యోతిఃఁ'' ఇత్యాది మంత్రముచే, జుహుయాత్ యత్=హోమము చేయుచో, అయథాపూర్వమ్=అయథాపూర్వముగ, ఆహుతీఃఆహుతులను, జుహుయాత్=హోమము చేయవలెను. న జుహుయాత్ యత్=హోమము చేయనిచో, అగ్నిఃఅగ్ని, పరాభవేత్=పరాభూతుఁ డగును.(అతఃఇందువలన,) తూష్ణీమేవ=మంత్ర రహితముగానే, హోతవ్యమ్=హోమము చేయఁదగినది. తదా=అప్పుడు, యథాపూర్వమ్=యథాపూర్వముగ, ఆహుతీఃఆహుతులను, జుహోతిహోమము చేసినవాఁ డగుచున్నాఁడు. అగ్నిఃఅగ్ని, న పరాభవతిపరాభూతుఁ డగుట లేదు.

తాత్పర్యము : నిత్యాగ్నిహోత్రముపవమానేష్టులకంటె అనంతరము ప్రవర్తింపఁబడును కనుక ఇది నిత్యాగ్నిహోత్ర విషయమైన మీమాంస కాదు. పూర్ణాహుతికి పూర్వము ప్రవర్తింపఁబడుటవలన ఇది అధానాంగమైన ఒక కర్మ విశేషము. ''పూర్ణాహుత్యంత మగ్న్యాధేయమ్'' పూర్ణాహుత్యంతము వఱకు అగ్న్యాధేయ కర్మమే యని ఆశ్వలాయన సూత్రము చెప్పినది. ఈ అధానాంగమైన అగ్నిహోత్రమునకు హోమము జరిగినచో అయథాపూర్వత్వము ప్రసక్త మగును. ఎట్లనఁగా - ''సూర్యో జ్యోతి ర్జ్యోతిః సూర్యః స్వాహా'' అను అహస్సునందు పఠిత మైన హోమమంత్రము ఇచట ప్రసక్తమైనది. ఈ మంత్రముచే అహస్సునందే హోమము చేయఁబడును. ప్రకృతియైన అగ్నిహోత్ర కర్మమందు రాత్రియందే ఉపక్రమించఁబడును కనుక, ''అగ్ని ర్జ్యోతి ర్జ్యోతి రగ్నిః స్వాహా'' అను మంత్రము రాత్రిహోమాంగ మగుటవలన ఆ మంత్రముచే ప్రథమమున అనుష్ఠించి అనంతరము ప్రాతఃకాలమున ''సూర్యో జ్యోతిః'' అను మంత్రముచే అనుష్ఠాన మనునది క్రమము. ఇచట ఆదియందే ''సూర్యో జ్యోతిః'' అను మంత్రముచే అనుష్ఠానము జరుగఁగా ప్రకృతి వైలక్షణ్యమువలన అయథాపూర్వత్వము సంభవించుచున్నది. హోమమే చేయనిచో అధానముచే ఉత్పన్నుఁడైన అగ్ని ఆహారాభావముచే పరాభూతుఁ డగును. అందువలన దోష ద్వయమును పరిహరించుటకై మంత్రమును పరిత్యజించి మంత్ర రహితముగనే హోమము చేయవలెను. అట్లు చేయుటవలన మంత్రవైపరీత్యము లేకుండుటచే అయథాపూర్వత్వ దోషము ఏర్పడుట లేదు. హోమము అనుష్ఠించఁబడుటవలన అగ్నికి పరాభవము ఁడుదు. ఇచట మీమాంసా ముఖమున హోమ నిర్ణయము చేయఁబడినది.

9. మంత్రము : అగ్నే॑ధే దదాతి (౯) । అగ్నిము॑ఖానేవర్తూ॒న్ప్రీ॑ణాతి । ఉప॑బర్హణం దదాతి । రూపా॑ణా మవరుద్ధ్యై । అశ్వం॑ బ్రహ్మణే॑ ఇన్ద్రి॒య మే॒వావ॑రున్ధే ధేనుగ్ం హో॒త్రే । ఆశి॑ష ఏ॒వావ॑రున్ధే । అన॑డ్వాహ మధ్వ॒ర్యవే । వహ్నీ॒ర్వా అన॑డ్వాన్ । వహ్నీ రే॑ధ్వ॒ర్యుః (౧౦) । వహ్నా॒నైవ వహ్నీ॒యజ్ఞ॑స్యా॒వ॑రున్ధే । మిథు॑నౌ గా॒వౌ ద॑దాతి । మిథు॑నస్యా॒వ॑రుద్ధ్యై । వా॒సో ద॑దాతి । స॒ర్వ॒దే॒వ॒త్యం॑ వై వా॒సః । స॒ర్వా ఏ॒వ దే॒వతాः॑ ప్రీ॑ణాతి । ఆ ద్వా॒ద॒శభ్యో॑ దదాతి । ద్వా॒ద॒శ మా॒సాः॑ సంవ॒త్స॒రః । సం॒వ॒త్స॒ర ఏ॒వ ప్ర॑తి॒తి॒ష్ఠ॒తి । కా॒మ మూ॒ర్ధ్వం దే॑యమ్ । అప॑రిమితస్యా॒వ॑రుద్ధ్యై (౧౧), ఇతి ।

ఆ॒దిత్యే తృ॑తీయ మప్సూసీ॒ త్తత్తే॑నా॒వ॑రున్ధత స్యా॒దాప్య॑తే రే॒తోఽగ్ని రే॑క మే॒క మే॒తాని॑ హ॒విగ్ం॑షి నిర్వ॑పే ద్ప్రత్య॑వరోహతి దదాత్యధ్వ॒ర్యు ర్దే॑య మే॒కం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమప్రపాఠకే షష్ఠోఽనువాకः ॥ ౬ ॥

అర్థము : అగ్నేధే=అగ్నీధ్రునికొఱకు, దదాతి=దక్షిణ నీయవలెను. (తేన=ఆ దానముచేత, యజమానः=యజమానుఁడు,) అగ్నిముఖాన్ ఋతూన్ ఏవ=అగ్ని సహితములైన ఋతువులనే, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాఁడు. రూపాణామ్ అవరుద్ధ్యై=శుక్ల నీల పీతాది వర్ణముల ప్రాప్తికొఱకు, ఉపబర్హణమ్=తలగడను, దదాతి=దానము చేయవలెను. బ్రహ్మణే=బ్రహ్మకొఱకు, అశ్వమ్=అశ్వమును, దదాతి=దానము చేయవలెను. ఇన్ద్రియమ్ ఏవ=ఇంద్రియ సామర్థ్యమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు. హోత్రే=హోతకొఱకు, ధేనుమ్=ధేనువును, దదాతి ఆశిషः ఏవ=ఆశీస్సులనే, అవరున్ధే. అధ్వర్యవే=అధ్వర్యునికొఱకు, అనడ్వాహమ్=ఎద్దును, దదాతి. అనడ్వాన్=ఎద్దు, వహ్నీः

వై=అగ్నిరూపమే. అధ్వర్యుः=అధ్వర్యుఁడు, వహ్నీः=అగ్ని స్వరూపుఁడు. వహ్నీనైవ=బలీవర్ద రూపుఁడును, అధ్వర్యు రూపుఁడునైన అగ్నిచేతనే, వహ్నీయజ్ఞస్య=యజ్ఞ సంబంధియైన హవిస్సును వహించునట్టి అగ్నిని, అవరున్ధే=పొందుచున్నాఁడు. మిథునౌ గావౌ=గో మిథునములను, దదాతి. ఏతత్=ఈ దానము, మిథునస్య అవరుద్ధ్యై=మనుష్య మిథున ప్రాప్తై, భవతి=అగుచున్నది.

వాసः=వస్త్రమును, దదాతి. వాసः=వస్త్రము, సర్వదేవత్యం వై=సర్వదేవ దేవతాకమే. అతः=ఇందువలన, సర్వాः ఏవ దేవతాः=సర్వ దేవతలనే, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాఁడు. ఆ ద్వాదశభ్యः=ద్వాదశ గోవులవఱకు, దదాతి=ఈయవలెను. ద్వాదశ మాసాः=పండ్రెండు మాసములు, సంవత్సరः=సంవత్సరము, భవతి=అగుచున్నది. సంవత్సరే ఏవ=సంవత్సరమునందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. ఊర్ధ్వమ్=ఊర్ధ్వ దక్షిణల కనంతరము, కామమ్=స్వాభిమతానుసారముగ, దేయమ్=దక్షిణ ఈయఁదగినది. ఏతత్=ఇది, అపరిమితస్య=అపరిమిత ఫలముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : అగ్నీధ్రుడు అయా ఋతువులందు అగ్నిధానము చేయుటవలన అగ్నీధ్రున కొసఁగిన ద్రవ్యముచే అగ్నిసహితములైన ఋతువులను ప్రీతి కలుగును. ఉపబర్హణ మనఁగా తలగడ. అది శిరస్సునకుఁగాని, పృష్ఠమునకుఁగాని ఆధార మైనది. అది కార్పాస శాణోర్ణాది మయములైన శుక్ల నీల పీతాది సర్వవర్ణములచే నిష్పన్న మగుటవలన దాని నొసఁగుటచే సర్వవర్ణముల ప్రాప్తి కలుగును. అశ్వము ప్రజాపతి చమువునుండి పుట్టుటవలన దాని నొసఁగుటచే ఇంద్రియ ప్రాప్తి కలుగును. దాతవ్యమైన ధేనువు కామధేను రూప మగుటవలన తద్దానముచే ఆశిష ప్రాప్తి కలుగును. ఎద్దు బండిని వహించుచున్నది. అగ్ని హవిర్వహ్యమును వహించుచున్నాఁడు. అధ్వర్యుఁడు అనుష్ఠానమును వహించుచున్నాఁడు. వహన సమానత్వమువలన బలీవర్ద రూపుఁడు, అధ్వర్యు రూపుఁడునైన వహ్నిచేతనే యజ్ఞ సంబంధి హవిర్వాహనమైన అగ్నిని యజమానుఁడు పొందును. గో మిథున దానము వలన మనుష్య మిథున ప్రాప్తి కలుగును. వస్త్రమునకుఁ గల సర్వదేవత్యత్వము దీక్షాప్రకరణమునందు ''అగ్నేస్తూషా ధానమ్'' ఇత్యాదికముచే ప్రతిపాదించఁబడినది. పండ్రెండు గోవుల వఱకు దానము చేయవలెను. ఉక్తదక్షిణల కంటె అనంతరము ''షడ్ దేయా ద్వాదశ దేయాः'' ఇత్యాది శాఖాంతరమునందు చెప్పఁబడిన విధముగ బహూపకారానుసారముగ తన అభిమతము ననుసరించి దానము చేయవలెను. దానిచే అపరిమిత ఫల ప్రాప్తి కలుగును. మిగిలిన తాత్పర్యము స్పష్టము. కార్పాసము-పత్తి, ఊర్ణము-గొఱ్ఱెబొచ్చు.

ప్రథమ ప్రపాఠకమునందు షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే

సప్తమోఽనువాకః

1. మంత్రము : ధూర్మ శిరస్తదయ మగ్నిః ।సంప్రియః పశుభి ర్ధువత్ ।ధర్షిస్తోకాయ తనయాయ యచ్ఛ, ఇతి ।

అవతారిక : షష్ఠానువాకమునందు హవిర్విశేషములు, దక్షిణలును విధించఁబడినవి. ఈ సప్తమానువాకమునందు అధాన మంత్రములు చెప్పఁబడుచున్నవి. వానిలో గార్హపత్య విషయ మంత్రము ప్రథమమున చెప్పఁబడినది.

అర్థము : ధూర్మ=దీప్తి (జ్వాల), శిరః=అగ్ని శరీరమునకు శిరస్థానీయమైనది. తత్=ఆ శిరస్సు, అయమ్ అగ్నిః=ఈ పురోవర్తియైన అగ్ని. తాదృశోఽహే గార్హపత్యాగ్నే!=అటువంటి ఓ గార్హపత్యాగ్నీ!, పశుభిఃసహ=పశువులతోఁ గూడ, సంప్రియఃభువత్=బాగుగ ప్రీతియుక్తుఁడవు, ధువత్=అగుము. తతఃఅనంతరము, తోకాయ=మా సంతానముకొఱకు, తనయాయ=తదీయ సంతానము కొఱకును, ధర్షిఃతేజస్సును, యచ్ఛ=ఒసఁగుము.

తాత్పర్యము: దీప్తి లేదా, జ్వాల అగ్నియొక్క శరీరమునకు శిరస్థానీయము. ఆ శిరస్సు ఈ పురోభాగమున ఉన్న గార్హపత్యాగ్ని. అటువంటి ఓ గార్హపత్యాగ్నీ! నీవు పశువులతోఁగూడ బాగుగ ప్రీతి యుక్తుఁడవు కమ్ము. అనంతరము మా సంతానముయొక్క సంతానమునకును తేజస్సు నొసఁగుము. ఇది గార్హపత్య విషయ మంత్రము.

2. మంత్రము : వాతఃప్రాణ స్తదయమగ్నిః ।సంప్రియః పశుభి ర్ధువత్ ।స్వదితం తోకాయ తనయాయ పితుం పచ, ఇతి ।

అర్థము : వాతఃఅగ్నిసఖుఁడైన వాయువు, ప్రాణఃఅగ్నికి ప్రాణము. తత్=ఆ ప్రాణరూపము, అయమ్ అగ్నిఃఆధానము చేయఁబడుచున్న యీ అన్వాహార్యపచనాగ్ని. హే అన్వాహార్యపచన!=ఓ అన్వాహార్యపచనాగ్నీ!, త్వమ్=నీవు, పశుభిఃపశువులతోఁ గూడ, సంప్రియఃభువత్=బాగుగ ప్రీతియుక్తుఁడవు కమ్ము. తోకాయ=మా పుత్రునికొఱకు, తనయాయ=ఆపుత్రునియొక్క పుత్రునికొఱకును, స్వదితమ్=స్వాదువైన, పితుమ్=అన్నమును, పచ=పర్వము చేయుము.

తాత్పర్యము: అగ్నిసఖుఁడైన వాయువు, అగ్నికి ప్రాణము. ఆ ప్రాణరూపము ఈ అన్వాహార్యపచనాగ్ని (దాక్షిణాగ్ని) ఓ అన్వాహార్యపచనాగ్నీ! నీవు పశువులతోఁగూడ బాగుగ ప్రీతియుక్తుఁడవు కమ్ము. మా పుత్రునకు, తత్పుత్రునకును స్వాదువైన అన్నమును పర్వము చేయుము.ఇది అన్వాహార్యపచన విషయమైన మంత్రము.

3. మంత్రము : ప్రాచీ మనుప్రదిశం ప్రేహి విద్వాన్ ।అగ్నేరగ్నే పురో అగ్ని ర్భవేహ ।విశ్వా ఆశా దీద్యానో విభాహి ।ఊర్జం నో ధేహి ద్విపదే చతుష్పదే, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, విద్వాన్=మార్గమును తెలిసికొను చున్నవాఁడవై, ప్రాచీం దిశమ్ అను=ప్రత్యక్షమైన ప్రాగ్దిక్కు ననులక్షించి, ప్రేహి=ప్రకర్షముగవెళ్లుము. (గత్వా చ=వెళ్లియు,) ఇహ=ఈ స్థానమునందు, అగ్నేః=ప్రథమమున ఆధానించఁబడిన గార్హపత్యాగ్నికి, పురఃఅగ్నిఃపురోవర్తియైన అగ్నివిగా, భవ=అగుము. తతఃఅనంతరము, దీద్యానఃప్రకాశించుచున్నవాఁడవై, విశ్వాఃఆశాఃసర్వదిక్కు లను, విభాహి=ప్రకాశింపఁజేయుము. నఃమాయొక్క, ద్విపదే=మనుష్యునికొఱకు, చతుష్పదే=పశువులకొఱకును, ఊర్జమ్=అన్నరసమును, ధేహి=సంపాదించుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు మార్గమును తెలిసికొనుచు ప్రత్యక్షమైన ప్రాగ్దిక్కు ననులక్షించి ప్రకర్షముగ వెళ్లుము. వెళ్లియు ఈ స్థానము నందు ప్రథమమున ఆహితుఁడైన గార్హపత్యాగ్నికి పురోవర్తియైన వహ్ని వగుము. అనంతరము ప్రకాశించుచున్నవాఁడవై

సర్వదిక్కు లను ప్రకాశింపఁజేయుము. మా మనుష్యునకు, పశువునకును అన్నరసమును సంపాదించుము.ఇచట ఆహవనీయ దేశమును గూర్చి గమన మంత్రము చెప్పఁబడినది.

4. మంత్రము : అర్కశ్చక్షు స్తదసౌ సూర్యస్తదయ మగ్నిః ।సంప్రియః పశుభి ర్ధువత్ ।యత్తే శుక్ర శుక్రం వర్చః శుక్రా తనూః ।శుక్రం జ్యోతి రజస్రమ్ ।తేన మే దీదిహి తేన త్వాఽఽదధే ।అగ్నినాఽగ్నే బ్రహ్మణా, ఇతి ।

అర్థము : అర్కఃఅర్చమానుఁడైన మండలాత్మ, చక్షుఃచక్షస్థానీయుఁడు; తత్=ఆ చక్షుస్స్వరూపము, అసౌ=ఈ దివియందు కనఁబడుచున్న, సూర్యఃసూర్యుఁడు, తత్=ఆ సూర్యరూపము, అయమ్ అగ్నిఃఈ అధానము చేయఁబడుచున్న ఆహవనీయాగ్ని. హే ఆహవనీయ!=ఓ ఆహవనీయాగ్నీ!, పశుభిఃమా పశువులతోఁ గూడ, సంప్రియఃబాగుగ ప్రీతియుక్తుఁడవు, ధువత్=అగుము. హే శుక్ర!=ఓ దీపించుచున్న ఆహవనీయాగ్నీ!, తే=నీయొక్క, శుక్రం వర్చఃచెలుపల ప్రసరించిన దీప్తిరూప తేజస్సు, శుక్రా తనూఃజ్వాలారూప శరీరము, అజస్రమ్=ఎల్లప్పుడు ఉంటున్న, శుక్రం జ్యోతిఃభా రూప శరీర గత ప్రకాశము, యత్=ఏది కలదో, తేన=ఆ సర్వము చేత, మే దీదిహి=నన్ను ప్రకాశింపఁజేయుము. హే అగ్నే!=ఓ అగ్నీ!, బ్రహ్మణా=పరివృద్ధమైన "అర్కశ్చక్షుఃస్తదసౌ" అను మంత్రముచేత, తేనఅగ్నినా=పూర్వోక్త గుణ యుక్తమైన ఆహవనీయాగ్ని రూపముతో, త్వా=నిన్ను, ఇహ=ఇచట, అదధే=అధానము చేయుచున్నాను.

తాత్పర్యము: అర్చమానుఁడైన మండలాత్మ వహ్ని శరీరమునకు చక్షుస్థానీయుఁడు. ఆ చక్షుస్స్వరూపము ఈ దివియందు ప్రకాశించు చున్న సూర్యరూపము. ఆ సూర్యుఁడు అధానము చేయఁబడుచున్న ఆహవనీయాగ్ని. ఓ ఆహవనీయాగ్నీ! మా పశువులతోఁగూడ బాగుగ ప్రీతియుక్తుఁడవు కమ్ము. ఓ దీపించుచున్న ఆహవనీయాగ్నీ! నీకుఁగల వెలుపల ప్రసరించుచున్న దీప్తి రూప తేజస్సుచేతను, జ్వాలారూప శరీరముచేతను, సర్వదా ఉంటున్న భా రూప శరీర గత ప్రకాశముచేతను నన్ను ప్రకాశింపఁజేయుము. ఓ అగ్నీ! "అర్కశ్చక్షుఃస్తదసౌ" అను ఈ మంత్రముచేత పూర్వోక్త గుణయుక్తమైన ఆహవనీయాగ్ని రూపముతో నిన్ను ఇచట అధానము చేయుచున్నాను. ఇది ఆహవనీయ విషయ మంత్రము.

5. మంత్రము : అనసే వ్యానసే సర్వ మాయు ర్వ్యానసే, ఇతి ।

అర్థము : అయమ్=ఈ యగ్ని, అనసే=జాఠరాగ్ని రూపమున భోక్త శరీరమును వ్యాపించెను. వ్యానసే=వివిధ భోగ్య జాతమును వ్యాపించెను. సర్వమ్ ఆయుఃవ్యానసే=అపమృత్యు పరిహారముచే సంపూర్ణమైన ఆయువును సంపాదించెను.

తాత్పర్యము : స్పష్టము. ఇది అధానము చేయఁబడిన అగ్నికి అభిమంత్రణ మంత్రము.

6. మంత్రము : యే తే అగ్నే శివే తనువౌ ।విరాట్చ స్వరాట్చ ।తే మా విశతాం తే మా జిన్వతామ్ (౨) ।యే తే అగ్నే శివే తనువౌ ।సమ్రాట్చాభిభూశ్చ ।తే మా విశతాం తే మా జిన్వతామ్ ।యే తే అగ్నే శివే తనువౌ విభూశ్చ పరిభూశ్చ ।తే మా విశతాం తే మా జిన్వతామ్ ।యే తే అగ్నే శివే తనువౌ ।ప్రభ్వీ చ ప్రభూతిశ్చ ।తే మా విశతాం తే మా జిన్వతామ్ ।యాస్తే అగ్నే శివాస్తనువః ।తాభిస్త్వాఽఽదధే, (ఇతి) ।

అర్థము : హే అగ్నే!=ఓ అగ్నీ!తే=నీకు, విరాట్ చ=వివిధముగ ప్రకాశించునట్టి విరాట్ నామకమును, స్వరాట్ చ=స్వయముగనే ప్రకాశించునట్టిస్వరాట్ నామకమునగు, శివౌ=శాంతములైన, యే తనువౌ =ఏ శరీరములు, స్తః=కలవో, తే=ఆ శరీరములు, మా =నన్ను, విశతామ్=ప్రవేశించుఁగాక, తే=ఆ శరీరములు, మా =నన్ను, జిన్వతామ్=సంతోషపఱచుఁగాక. హే అగ్నే! సమ్రాట్ చ = బాగుగ ప్రకాశించునట్టి సమ్రాట్ నామకమును అభిభూశ్చ=శత్రువులను పరిభవించునట్టి పరిభూ నామకమునగు, శివే=శాంతములైన, తనువౌ=శరీరములు, యే=వీవి, తే=నీకు, స్తః=కలవో, తే=ఆ శరీరములు, మా, విశతామ్. తే, మా, జిన్వతామ్. హే అగ్నే!, తే, విభూః చ=విశిష్ట రూపముతో ఉండునట్టి విభూ నామకమును, పరిభూః చ=అంతటను ఉండునట్టి పరిభూ నామకమునగు, శివే, తనువౌ, స్తః, తే, మా, విశతామ్. తే, మా, జిన్వతామ్.

హే అగ్నే, తే ప్రభ్వీ చ=ఆజ్ఞా లక్షణమైన ప్రభుత్వముతోఁ గూడిన ప్రభ్వీ నామకమును, ప్రభూతిః చ=ప్రకృష్టమైన ఐశ్వర్యముతోఁ గూడిన ప్రభూతి నామకమునగు, శివే, తనువౌ, యే, స్తః తే, మా, విశతామ్. తే, మా జిన్వతామ్. హే అగ్నే!, యాఃఁ=ఏఁ, తే=నీయొక్క, శివాఃతనువఃశాంతములైన శరీరములు, సన్తి==కలవో, తాభిఃయుక్తమ్=ఆ శరీరములతో కూడిన, త్వా=నిన్ను, అవధే=అధానము చేయుచున్నాను.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీకుఁగల శాంతములైన విరాడాది శరీరములు నాయందు ప్రవేశించి నన్ను సంతోషపఱచుఁగాక, ఓ అగ్నీ! ఈ శాంతములైన శరీరములతో కూడియున్న నిన్ను అధానము చేయుచున్నాను. యజమానుఁడు ఈ మంత్రమును జపించవలెను.

7. మంత్రము : యాస్తే అగ్నే ఘోరాస్తనువఃతాభిరముం గచ్ఛ (౩), ఇతి। చతుష్పదే జిన్వతాం తనువ స్త్రీణి చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమప్రపాఠకే సప్తమోఽనువాకః ॥౭॥

అర్థము : హే అగ్నే !=ఓ అగ్నీ!, తే=నీకు, యాఃఘోరాఃతనువఃఘోరములైన కుత్, తృష్ణ ఇత్యాది శరీరములు ఏవి కలవో, తాభిఃఆ శరీరములతో, అముమ్=ఈఁ శత్రువును గూర్చి, గచ్ఛ=వెళ్లుము.

తాత్పర్యము: ''యాస్తే అగ్నే ఘోరా స్తనువఃకుచ్ఛ తృష్ణా చ'' అను అరణ్య కాండమందు అగ్నికి కుత్, తృష్ణ ఇత్యాదులైన ఘోర తనువు లున్నవని చెప్పఁబడినది. ఓ అగ్నీ! నీవు నీ ఘోర తనువులతో శత్రువును పొందుము. ఈ మంత్రము చదువుచు యజమానుఁడు ఘోర తనూ విశిష్టమైన అగ్నిని శత్రువు నొద్దకు పంపవలెను. అనఁగా పంపుచున్నట్లుగా భావనచేయవలెను.

ప్రథమ ప్రపాఠకమునందు సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే

అష్టమోఽనువాకః

1. మంత్రము : ఇమే వా ఏతే లోకా అగ్నయఃతే యదవ్యావృత్తా ఆధీయేరన్।శోచయేయుర్యజమానమ్।ఘుర్యఃశిర ఇతి గార్హపత్య మాదధాతి।వాతఃప్రాణ ఇత్యన్వాహార్యపచనమ్। అర్యశ్చక్షు రిత్యాహవనీయమ్। తేనైవైనాన్వ్యావర్తయతి। తథా న శోచయన్తి యజమానమ్, ఇతి।

అవతారిక : సప్తమానువాకమునందు అధాన మంత్రము లభిహితము లైనవి. ఈ అష్టమానువాకమునందు ఆ మంత్రములకు బ్రాహ్మణము చెప్పఁబడుచున్నది. అందు ప్రథమమున మూఁడు అధాన మంత్రముల వినియోగము చెప్పఁబడుచున్నది.

అర్థము : ఏతే అగ్నయఃఈ గార్హపత్యాదులైన అగ్నులు, ఇమే లోకాఃవై=ఈ మూఁడు లోకములే, భవన్తి=అగుచున్నవి. తే=ఆ గార్హపత్యాద్యగ్నులు, అవ్యావృత్తాఃవ్యావృత్తములు కానివై (సముదితములై), ఆధీయేరన్ యత్=అధానము చేయఁబడుచో, యజమానమ్=యజమానుని, శోచయేయుఃసంతాపము కలవానినిగాఁ జేయును. అతఃఈ కారణమువలన, 'ఘుర్యఃశిరఃఇతి=ఘుర్యఃశిరఃఇత్యాది మంత్రముచే, గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, ఆదధాతి=అధానము చేయవలెను. 'వాతఃప్రాణఃఇతి=వాతఃప్రాణఃఅను మంత్రముచే, అన్వాహార్యపచనమ్=అన్వాహార్యపచనాగ్నిని (దక్షిణాగ్నిని), ఆదధాతి=ఆధానము చేయవలెను. 'అర్యశ్చక్షుఃఇతి=అర్యశ్చక్షుఃఅను మంత్రముచే, ఆహవనీయమ్=ఆహవనీయాగ్నిని, ఆదధీత=అధానము చేయవలెను. తేనైవ=ఆ అధానముచేతనే, (యజమానఃయజమానుఁడు,) ఏనాన్=ఈ గార్హపత్యాద్యగ్నులను, వ్యావర్తయతి=వ్యావర్తింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.తథా=అ విధముగ, యజమానమ్=యజమానుని, న శోచయన్తి=సంతప్తుని చేయవు.

తాత్పర్యము: ఈ గార్హపత్యాద్యగ్నులు మూఁడును త్రిత్వ సామ్యముచే ఈ మూఁడు లోకములే యగుచున్నవి.ఆ మూఁడు అగ్నులు వేఱు చేయఁబడనివై సముదాయముగ అధానము చేయఁబడినచో దాహాధిక్యముచే యజమానునకు సంతాపమును కలుగఁజేయును. అందువలన మూఁడు అగ్నులను మూఁడు మంత్రములచే వేఱువేఱుగ అధానము చేయవలెను. అనఁగా, 'ఘుర్యఃశిరఃఇత్యాది మంత్రముచే గార్హపత్యాగ్నిని, 'వాతఃప్రాణఃఇత్యాది మంత్రముచే అన్వాహార్యపచనాగ్నిని, 'అర్యశ్చక్షుఃఇత్యాది మంత్రముచే ఆహవనీయాగ్నిని అధానము చేయవలెను. ఆ అధానముచేతనే యజమానుఁడు ఈ యగ్నులను వేఱు చేసినవాఁడగుచున్నాఁడు. అప్పుడు ఈ అగ్నులు దాహాధిక్యము ఉండదు కనుక యజమానుని సంతపింపఁజేయవు. ఇచట ''ఘుర్యఃశిరఃఇత్యాదులైన అధాన మంత్రముల వినియోగము చెప్పబడినది. ఆ మంత్రములు సప్తమానువాకమునందు వ్యాఖ్యానించఁబడినవి.

2. మంత్రము : రథంతర మభిగాయతే గార్హపత్య ఆధీయమానే। రాథంతరో వా అయం లోకఃఅస్మిన్నేవైనం లోకే ప్రతిష్ఠిత మాధత్తే।వామదేవ్య మభిగాయత ఉద్ధియమానే। అన్తరిక్షం వై వామదేవ్యమ్। అన్తరిక్ష ఏవైనం ప్రతిష్ఠిత మాధత్తే। అథో శాన్త్యై వామదేవ్యమ్।శాన్త మేవైనం పశవ్య ముద్ధరతే।బృహ దభిగాయత ఆహవనీయ ఆధీయమానే।బార్హతో వా అసౌ లోకఃఅముష్మిన్నేవైనం లోకే ప్రతిష్ఠిత మాధత్తే, ఇతి।

అర్థము : గార్హపత్యే అధీయమానే సతి=గార్హపత్యాగ్ని ఆధానము చేయఁబడుచుండఁగా రథంతరమ్=రథంతర సామము, అభిగాయతే=అభిముఖముగ గానము చేయఁబడవలెను. అయం లోకఃఁ ఈ భూ లోకము, రథంతరం వై=రథంతర స్వరూపమే. (ఏవం కృతే సతి=ఇట్లు చేయఁబడఁగా,) అస్మిన్ లోకే ఏవ=ఈ లోకమునందే, ప్రతిష్ఠితమ్=ప్రతిష్ఠితుఁడైన, ఏనమ్=ఈ అగ్నిని, ఆధత్తే =ఆధానము చేసినవాఁ డగును.ఉద్ధియమాణే సతి=అగ్ని పైని ధరించఁబడినవాఁ డగుచుండఁగా, వామదేవ్యమ్=వామదేవ్య సామము, అభిగాయతే=అభిముఖముగ గానము చేయఁబడవలెను. వామదేవ్యమ్=వామదేవ్య సామము, అన్తరిక్షం వై=అంతరిక్ష స్వరూపమే. తథా సతి=అట్లు కాఁగా, అన్తరిక్షే ఏవ=అంతరిక్షమునందే, ప్రతిష్ఠితమ్=ప్రతిష్ఠితుఁడైన, ఏనమ్=ఈ యగ్నిని, ఆధత్తే=ఆధానము చేసినవాఁ డగును. అథో=మఱియు, వామదేవ్యమ్=వామదేవ్య సామము, శాన్తైః వై=ఉపద్రవమును శాంతింపఁజేయునదియే. అతఃఁ=ఇందువలన, శాన్తమ్=శాంతికరుఁడును, పశవ్యమ్=పశుప్రాప్తిహేతువునైన, ఏనమ్ ఏవ=ఈ యగ్నినే, ఉద్ధరతే=పైకి ఎత్తినవాఁ డగును.

ఆహవనీయే ఆధీయమానే సతి=ఆహవనీయాగ్ని ఆధానము చేయఁబడుచుండఁగా, బృహత్=బృహత్ సామము, అభిగాయతే=అభిముఖముగ గానము చేయవలెను. అసౌ లోకఃఁ=ద్యులోకము, బార్హతః వై=బృహత్సామ స్వరూపమే. అతఃఁ=ఇందువలన, అముష్మిన్ లోకే ఏవ=ద్యులోకమునందే, ప్రతిష్ఠితమ్=ప్రతిష్ఠితుఁడైన, ఏనమ్=ఈ యగ్నిని, ఆధత్తే=ఆధానము చేసినవాఁ డగును.

తాత్పర్యము: రథంతర సామము ''అభి త్వా శూర నోనుమఃఁ'' అను ఋక్కునందు పుట్టినది. ''కయా నశ్చిత్ర ఆభువత్'' అను ఋక్కునందు వామదేవ్య సామము ఉత్పన్నమైనది. ''త్వామిద్ధి హవామహే'' అను ఋక్కునందు బృహత్సామము ఉద్భవించినది. ఈఁ రథంతరాది సామములు భూరాది లోక భోగహేతువు లగుటవలన తత్తల్లోక రూపము లగుచున్నవి. కావున ఈఁ సామముల గానము జరుగఁగా ఆయా లోకమునందు అగ్ని ప్రతిష్ఠితుఁడగుచున్నాఁడు. మఱియు వామదేవ్యము ఉపద్రవ శాంతికరము, పశుప్రాప్తి హేతువు నగుటవలన ఉద్ధ్రియమాణుఁడైన అగ్నిని శాంతునిగాను, పశుసాధనముగాను చేసి ఉద్ధరించినట్లగును. ఇచట అధానకాలమందు సామగానము విధించఁబడినది.

3. మంత్రము : ప్రజాపతి రగ్నిమసృజత (౨)। సోఽస్యో వారో భూత్వా పరాజైత్।తం వారవన్తీయేనావారయత।తద్వారవన్తీయస్య వారవన్తీయత్వమ్।శ్యైతేన శ్యైతీ మకురుత।తచ్ఛ్యైతస్య శ్యైతత్వమ్ యద్వారవన్తీయ మభిగాయతే।వారయిత్వైవైనం ప్రతిష్ఠిత మాధత్తే।శ్యైతేన శ్యైతీ కురుతే, ఇతి।

అర్థము : ప్రజాపతిఃఁ=ప్రజాపతి, అగ్నిమ్=అగ్నిని, అసృజత=సృజించెను. సఃఁ=ప్రజాపతిచే సృజించఁబడిన ఆ అగ్ని, వారఃఁ అశ్వఃఁ=వారణీయమైన అశ్వముగా, భూత్వా=అయి, పరాజైత్=పాఱిపోయెను. తమ్=పాఱిపోవుచున్న ఆ అశ్వమును, వారవన్తీయేన=వారవంతీయ నామకమైన సామముచే, అవారయత=ప్రజాపతి నివారించెను. తత్=అ కారణమువలన (నివారణ హేతు వగుటవలన), వారవన్తీయస్య=వారవనివాన్తీయ సామమునకు, వారవన్తీయత్వమ్=వారవంతీయ మనెడి నామము ఏర్పడినది.శ్యైతేన=శ్యైత నామక సామముచే,శ్యైతీ=అశ్వమును స్వాధీనముగా, అకురుత=ప్రజాపతి చేసికొనెను. తత్=అ కారణమువలన (స్వాధీన కరణ హేతు వగుటవలన),శ్యైతస్య=శ్యైత సామమునకు,శ్యైతత్వమ్=శ్యైత నామము సిద్ధించినది. వారవన్తీయమ్=వారవంతీయ సామమును, అభిగాయతే యత్=అభిముఖముగ గానము చేయుచో, వారయిత్వా=పలాయనమును నివారించి, ప్రతిష్ఠితమ్ ఏనమ్=ప్రతిష్ఠితుఁడైన ఈఁ యగ్నిని, ఆధత్తే=ఆధానము చేసినవాఁ డగుచున్నాఁడు. శ్యైతేన=శ్యైత సామముచే, శ్యైతీ=స్వాధీనుఁడుగా, కురుతే=చేసికొనుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రజాపతి సృష్టించిన అగ్ని వారణీయమైన (నివారింపఁదగిన)అశ్వముగా అయి పాఱిపోయెను. అప్పుడు ప్రజాపతి వారవంతీయ సామముచే పరుగిడుచున్న అశ్వమును నివారించెను. ''అశ్వం నత్వా వారవన్తమ్'' అను ఋక్కునందు

ఈఁ వారవంతీయ సామము పుట్టినది. నివారణ హేతు వగుటవలన ఈఁ సామమునకు వారవంతీయ నామమేర్పడినది. నివారించఁబడిన ఆ యశ్వమును ప్రజాపతి శ్యైతనామకమైన సామముచే స్వాధీనము చేసికొనెను. స్వాధీన కరణ హేతు వగుటవలన ఈఁ సామమునకు శ్యైత నామమేర్పడినది. కనుక వారవంతీయ సామమును గానము చేయుచో వారవంతీయ సామముచే పలాయనమును నివారించి యజమానుఁడు ప్రతిష్ఠితుఁడైన అగ్నిని ఆధానము చేసి శ్యైత సామ గానముచే స్వాధీనునిగాఁ జేసికొనినవాఁడగును. ఇచట మఱల రెండు సామములు విధించఁబడినవి. హస్తద్వయముచే కర్రమును పట్టుకొని బలవంతముగ నివారణీయమైన అశ్వము వారము అనఁబడును.

4. మంత్రము : ధూర్షఃఁ శిర ఇతి గార్హపత్య మాదధాతి। సశీర్షాణ మేవైన మాధత్తే (౩)।ఉపైన ముత్తరో యజ్ఞో నమతి, ఇతి।

అర్థము : ధూర్షఃఁ శిరఃఁ ఇతి='ధూర్షఃఁ శిరఃఁ' ఇత్యాది మంత్రముచే, గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, అదధాతి=ఆధానము చేయవలెను. (సఃఁ=అవిధముగ అధానము చేసిన యజమానుఁడు,) ఏనమ్=ఈఁ గార్హపత్యాగ్నిని, సశీర్షాణమేవ =శిరస్సహితునిగానే, ఆధత్తే=ఆధానము చేసినవాఁ డగుచున్నాఁడు. ఏనమ్=ఈఁ యజమానుని, ఉత్తరఃఁ యజ్ఞఃఁ=ఆధానమునకు ఉత్తరమైన దర్శపూర్ణమాస సోమాది యజ్ఞము, ఉపనమతి=పొందును.

తాత్పర్యము: 'ధూర్షఃఁ శిరఃఁ' అను మంత్రముచే గార్హపత్యాగ్ని నాధానము చేయవలెను. ఆ మంత్రముచే నాధానము చేసిన యజమానుఁడీ యగ్నిని శిరస్సహితునిగానే ఆధానము చేసినవాఁడగును. ఈఁ యజమానుఁడు ఉత్తరభూతమైన దర్శపూర్ణమాస, సోమాది యజ్ఞమును పొందును. ఇచట ఆధానమంత్రమునందలి శిరశ్శబ్ద తాత్పర్యము చూపఁబడినది.

5. మంత్రము : రుద్రో వా ఏషఃఁ। యదగ్నిఃఁ। స ఆధీయమాన ఈశ్వరో యజమానస్య పశూన్హిగ్ంసితోఃఁ। సంప్రియఃఁ పశుభి ర్భువ దిత్యాహ। పశుభి రేవైనగ్ం సంప్రియం కరోతి। పశూనా మహిగ్ంసాయై, ఇతి।

అర్థము : అగ్నిఃఁ యత్=ఏ యగ్ని కఁడో, ఏషఃఁ=ఈఁ అగ్ని, రుద్రఃఁ వై=రుద్రుఁడే (క్రూర దేవుఁడే). సఃఁ=ఆ యగ్ని, ఆధీయమానఃఁ=ఆధానము చేయఁబడినవాఁడై, యజమానస్య=యజమానునియొక్క, పశూన్=పశువులను హింసితోఃఁ=హింసించుటకు, ఈశ్వరఃఁ=సమర్థుఁడు. (అతఃఁ=ఇందువలన,) 'సంప్రియఃఁ పశుభి ర్భువత్' ఇతి ఆహ=ఓ యగ్ని! పశువులతోఁ గూడ బాగుగ ప్రీతియుక్తుఁడ వగుమని మంత్రము చెప్పెను. (అనేన=ఈఁ చెప్పుటచే, ఏషఃఁ=ఈఁ యజమానుఁడు,) పశుభిఃఁ ఏవ=పశువులతో కూడనే, ఏనమ్=ఈఁ యగ్నిని, సంప్రియమ్=బాగుగ ప్రీతియుక్తునిగా, కరోతి=చేయుచున్నాఁడు. (ఏతత్=ఈఁ చేయుట,) పశూనామ్=పశువులకు అహింసాయై=హింస లేకుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: అధానము చేయఁబడిన అగ్ని క్రూరుఁడు కనుక యజమానుని యొక్క పశువులను హింసించుటకు సమర్థుఁడగును. అట్టి యగ్నిని పశువులతోఁగూడ సంప్రీతుని జేయుటకై ఆధాన మంత్రమునందు ''సంప్రియఃఁ పశుభి ర్భువత్'' అని చెప్పఁబడినది. యజమానుఁడు ఈఁ మంత్రముచే పశువులతోఁగూడ ప్రీతియుక్తునిఁజేసినవాఁడగును. దాని వలన పశుహింస జరుగదు. ఆధాన మంత్రమునందలి సంప్రియ శబ్దముయొక్క తాత్పర్యము ఇచట చూపఁబడినది.

6. మంత్రము : ధర్ష్టిస్తోకాయ తనయాయ యచ్ఛేత్యాహ।ఆశిష మేవైతా మాశాస్తే ఇతి।

అర్థము : 'ధర్ష్టిస్తోకాయ తనయాయ యచ్ఛ' ఇతి ఆహ=ఓ గార్హపత్యాగ్ని! మా అపత్యముకొఱకు, తదీయాపత్యముకొఱకును జేజస్సు నొసఁగుమని 'ధర్ష్టి' ఋక్యాది మంత్రము చెప్పినది. ఏతామ్=దీనిని, ఆశిషమేవ =ఆశీస్సును గానే, ఆశాస్తే=యజమానుఁడు కోరుచున్నాఁడు.

తాత్పర్యము: అధాన మంత్రమునందలి భర్తి శబ్దముయొక్క తాత్పర్యము ఇచట చూపఁబడినది. తాత్పర్యము స్పష్టము.

7. మంత్రము : **వాతః ప్రాణ ఇత్యన్వాహార్యపచనమ్ (౪) ।స ప్రాణమేవైన మాధత్తే ఇతి ।**

అర్థము : 'వాతః ప్రాణః' ఇతి అన్వాహార్యపచనమ్='వాతః ప్రాణః' అను మంత్రముచే అన్వాహార్యపచనాగ్నిని, అదధాతి=ఆధానము చేయవలెను. ఏనమ్=ఈ యగ్నిని, సప్రాణమేవ=ప్రాణ సహితునిగానే, ఆధత్తే=అధానము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధానకర్త ''వాతః ప్రాణః'' ఇత్యాది మంత్రముచే (దాక్షిణాగ్ని) అన్వాహార్యపచనాగ్ని నాధానము చేయుటచే ఈ యగ్నిని ప్రాణ సహితునిగానే అధానము చేసినవాఁడగును. ఆధాన మంత్రమునందలి ప్రాణ శబ్దముయొక్క తాత్పర్యము ఇచట చూపఁబడినది.

8. మంత్రము : **స్వదితం తోకాయ తనయాయ పితుం పచేత్యాహ। అన్నమేవాస్మై స్వదయతి, ఇతి ।**

అర్థము : 'స్వదితం తోకాయ తనయాయ పితుం పచ' ఇతి ఆహ=ఓ అన్వాహార్యపచనాగ్నీ! నీవు మా పుత్రునకు, తదీయ పుత్రునకును స్వాదుయుక్తమైన అన్నమును పక్వము చేయుమని 'స్వదిత' మిత్యాది మంత్రము చెప్పినది. అస్మై= ఈ యజమానునికొఱకు, అన్నమ్ ఏవ=అన్నమునే, స్వదయతి=అన్వాహార్యపచనాగ్ని స్వాదు యుక్తముగాఁ జేయును.

తాత్పర్యము: ఓ అన్వాహార్యపచనాగ్నీ! మా పుత్రునకు, తదీయ పుత్రునకును అన్నమును స్వాదు యుక్తముగాఁ జేయుమని మంత్రము చెప్పుటచే అన్వాహార్యపచనాగ్ని ఈ యజమానునికై అన్నమునే స్వాదుయుక్తముగాఁ జేయును.అధాన మంత్రమునందలి స్వదిత పితు శబ్దముల యొక్క తాత్పర్యము ఇచట చూపఁబడినది.

9. మంత్రము : **ప్రాచీమను ప్రదిశం ప్రేహి విద్వానిత్యాహ। విభక్తిరేవైనయోఃసా ।అథో నానావీర్యా వేవైనం కురుతే, ఇతి ।**

అర్థము : 'ప్రాచీమను ప్రదిశం ప్రేహి విద్వాన్' ఇతి ఆహ=ఓ అగ్నీ! నీవు మార్గమును తెలిసికొనినవాఁ డవగుచు ప్రవృద్ధమైన ప్రాగ్దిక్కు ననులక్షించి ప్రకర్షముగ వెళ్లుమని ప్రాచీమన్విత్యాది మంత్రము చెప్పినది. సా=ప్రాగ్దిక్కునందు ఆ గమనము, ఏనయోఃఏవ=ఈ ఆహవనీయ గార్హపత్యములకే, విభక్తిఃవిభాగము. అథో=మఱియు, (విభాగే సతి=విభాగము అగుచుండఁగా అయమ్=ఈ యజమానుఁడు.) ఏనౌ=ఈ ఆహవనీయ గార్హపత్యాగ్నులను, నానావీర్యౌ ఏవ= పృథక్సామర్థ్యము కలవారినిగానే, కరోతి=చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఓ అగ్నీ! మార్గమును తెలిసికొనినవాఁడ వగుచు ప్రవృద్ధమైన ప్రాగ్దిక్కు ననులక్షించి ప్రకర్షముగ వెళ్లుమని చెప్పుటచే ఆ గమనము ఈ ఆహవనీయ గార్హపత్యములకే విభాగ మగుచున్నది. మఱియు యజమానుఁడు ఈ విభాగము అగుచుండఁగా ఈ ఆహవనీయ గార్హపత్యాగ్నులను పృథక్సామర్థ్యము కలవారినిగానే చేసినవాఁ డగుచున్నాఁడు. మంత్రమునందలి 'ప్రాచీమ్, ప్రేహి' అను పదములయొక్క తాత్పర్య మిచట చూపఁబడినది.

10. మంత్రము : **ఊర్జం నో ధేహి ద్విపదే చతుష్పద ఇత్యాహ। ఆశిషమేవైతా మాశాస్తే, ఇతి ।**

అర్థము : 'ఊర్జం నో ధేహి ద్విపదే చతుష్పదే' ఇతి ఆహ=ఓ అగ్నీ! మా మనుష్యునకు, పశువునకును అన్నరసమును సంపాదించుమని యజమానుని ప్రార్థనగా మంత్రము చెప్పినది. ఏతామ్=దీనిని, ఆశిషమేవ=ఆశీస్సునుగానే, ఆశాస్తే=యజమానుఁడు ఆశించుచున్నాఁడు.

తాత్పర్యము : స్పష్టము. మంత్రమునందలి 'ధేహి' అను పదము ఆశీర్లింగమని ఇచట చెప్పఁబడినది.

11. మంత్రము : **అర్కశ్శక్రుఃఇతి రిత్యాహవనీయమ్ । అర్కో వై దేవానామన్నమ్ (౫) ।అన్నమేవావరున్ధే, ఇతి ।**

అర్థము : 'అర్కశ్శక్రుఃఇతి ఆహవనీయమ్='అర్కశ్శక్రుఃఇత్యాది మంత్రముచే ఆహవనీయాగ్నిని, అదధాతి=ఆధానము చేయవలెను. అర్కఃవై=సూర్యుఁడే, దేవానామ్=దేవతలకు, అన్నమ్=(అన్నకారి యగుటచే) అన్నము. అన్నమేవ=అన్నమునే, అవరున్ధే=(యజమానుఁడు) పొందుచున్నాఁడు.

తాత్పర్యము: 'అర్కశ్శక్రుఃఇత్యాది మంత్రముచే ఆహవనీయాగ్నిని అధానము చేయవలెను. అర్కుఁడు అర్చనీయుఁడను వ్యుత్పత్తిచే దేవతలకు అన్నకారి యగుటవలన అన్నప్రాప్తి కలుగుచున్నది. దీనివలన అధానకర్త నిశ్చయముగ అన్నమును పొందును. మంత్రమునందలి అర్క శబ్దమునకు తాత్పర్య మిచట చూపఁబడినది.

12. మంత్రము : **తేనమే దీదిహీత్యాహ।సమిన్ధ ఏవైనమ్, ఇతి ।**

అర్థము : తేనమే దీదిహీ ఇతి ఆహ=దివ్యమానుఁడవైన ఓ యగ్నీ! బహిఃప్రస్తుతమైన దీప్తి రూప తేజస్సు, జ్వాలా రూప శరీరము, సదా ఉంటిన్న భా రూప శరీర గత ప్రకాశము మున్నగునట్టి ఆ సమస్తముచే నన్ను ప్రకాశింపఁజేయుమని యజమాన ప్రార్థనగా మంత్రము చెప్పుటచే, ఏనమ్=ఈ యజమానుని, సమిన్ధే ఏవ=ఆహవనీయాగ్ని తప్పక ప్రకాశింపఁజేయును.

తాత్పర్యము: స్పష్టము. మంత్రము నందలి దీదిహీ పదము సమింధనార్థకమని ఇచట చెప్పఁబడినది.

13. మంత్రము : **అనోవ్యానశ ఇతి త్రిరుదిఙ్గయతి ।త్రయ ఇమే లోకాఃఏష్వేవైనం లోకేషు ప్రతిష్ఠిత మాధత్తే, ఇతి ।**

అర్థము : ''అనో వ్యానో'' ఇతి త్రిఃఉదిఙ్గయతి=''అనో వ్యానో'' అను అగ్న్యభిమంత్రణముచే మూఁడు మారులు అగ్నిని పైకి కదలింపఁజేయవలెను. ఇమే లోకాఃఈ భూరాది లోకములు, త్రయఃమూఁడు. ఏష్వేవ=ఈ ముల్లోకములందే, ప్రతిష్ఠితమ్=ప్రతిష్ఠితుఁడైన, ఏనమ్=ఈ యగ్నిని, ఆధత్తే=యజమానుఁడు అధానము చేసినవాఁ డగును.

తాత్పర్యము: ''అనో వ్యానో సర్వమాయు ర్వ్యానో'' ఇది అగ్నిని అభిమంత్రించు మంత్రము. ఈ మంత్రముచే అగ్నిని మూఁడు మారులు పైకి కదలింపఁజేయవలెను. ఈ భూరాది లోకములు మూఁడు. త్రిత్వ సంఖ్యా సామ్యముచే యజమానుఁడు మూఁడు లోకములందే ప్రతిష్ఠితుఁడైన అగ్నిని అధానము చేసిన వాఁడగును. ఈ మంత్రమునకు పూర్వప్రక హేతువుగా ఒకానొక వినియోగము ఇచట చెప్పఁబడినది.

14. మంత్రము : **తత్తథా న కార్యమ్ ।వీజ్ఞిత మప్రతిష్ఠిత మాదధీత ।ఉద్ధన్యైవాఽధాయాభిమన్త్రయ ।అవీజ్ఞిత మేవైనం ప్రతిష్ఠిత మాధత్తే, ఇతి ।**

అర్థము : తథా=ఆ విధముగ, న కార్యమ్=చేయఁదగినది కాదు. తథా కృతం చేత్ =అట్లు చేయఁబడినచో, వీజ్ఞితమ్=వివిధముగ చలింపఁజేయఁబడినవాఁడును, అప్రతిష్ఠితమ్=కనుక ప్రతిష్ఠితుఁడు కానివాఁడునునగు అగ్నిని, ఆదధీత=అధానము చేసినవాఁ డగును. ఉద్ధన్యై=హస్తమునందు పైకి ఒకమారు ఎత్తియే, ఆధాయ=అయతనమునం దా యగ్నిని ధానము చేసి, అభిమన్త్రయ=అభిమంత్రించఁదగినవాఁడు. తథా సతి=అట్లు కాఁగా, అవీజ్ఞితమేవ ఏనమ్=వివిధ చలన రహితుఁడే అయినవాఁడును, ప్రతిష్ఠితమ్=స్థిరముగ ప్రతిష్ఠితుఁడు నైన, ఏనమ్=ఈ యగ్నిని, ఆధత్తే=అధానము చేసినవాఁ డగును.

తాత్పర్యము: అగ్నిని మూఁడు మారులుపైకి కదలింపఁజేయరాదు. అట్లు చేసినచో వివిధముగ చలితుఁడగుటవలన స్థిరముగ ప్రతిష్ఠితుఁడు కాని అగ్నిని అధానము చేసినట్లగును. కనుక హస్తమునందు ఒకమారు పైకి ఎత్తి అయతనమునందు అధానము చేసి

పిమ్మట '' ఆనో వ్యానో'' అను మంత్రముచే ఠః యగ్నిని అభిమంత్రించవలెను. అట్లు చేయుటవలన చలన రహితుఁడగుచే స్థిరముగ ప్రతిష్ఠితుఁడైన అగ్నినే యజమానుఁడు ఆధానము చేసినవాఁడగును. ఇచట పూర్వపక్షమును దూషించి వినియోగాంతరము చెప్పఁబడినది.

15. మంత్రము : విరాట్ చ స్వరాట్ చ యాస్తే అగ్నే శివాస్తనువ స్తాభిస్త్వా కదధ ఇత్యాహ। ఏతా వా అగ్నేః శివాస్తనువః। తాభిరేవైనగ్ం సమర్ధయతి।

అర్థము : ''విరాట్ చ స్వరాట్ చ యాస్తే అగ్నే శివాస్తనువ స్తాభిస్త్వా కదధే'' ఇతి ఆహ =ఓ అగ్నీ! నీకు శాంతములైన విరాడాది శరీరములు ఏవి కలవో అ తనువులతో కూడియున్న నిన్ను ఆధానము చేయుచున్నానని యజమాన ప్రార్థనగా మంత్రము చెప్పినది. ఏతాఃవై=ఠః విరాడాదులే, అగ్నేః=అగ్నియొక్క, శివాఃతనువఃశాంతములైన శరీరములు. తాభిరేవ=ఆ శరీరములచేతనే, ఏనమ్=ఠః యగ్నిని, సమర్ధయతి=యజమానుఁడు సమృద్ధునిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: విరాడిత్యాది మంత్రము సప్తమానువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. తాత్పర్యము స్పష్టము.

17. మంత్రము : యాస్తే అగ్నే ఘోరాస్తనువ స్తాభిరముం గచ్ఛేతి బ్రూయాద్యం ద్విష్యాత్. తాభిరేవైనం పరాభావయతి (ఓ), ఇతి।

లోకోకృజైన మాధత్తే కన్యాహార్యపచనం దేవా మన్మమేనం ప్రతిష్ఠిత మాధత్తే పఞ్చ చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాణ్డే ప్రథమప్రపాతకేష్టమోనువాకః ॥ ౮ ॥

అర్థము : (యజమానఃయజమానుఁడు) యమ్=ఏ శత్రువును, ద్విష్యాత్=ద్వేషించునో, తం ప్రతి=ఆ శత్రువును గూర్చి, ''యాస్తే అగ్నే ఘోరాస్తనువ స్తాభిరముం గచ్ఛ'' ఇతి=యాస్తే ఇత్యాది మంత్రమును, (ఇది సప్తమానువాకమున వ్యాఖ్యాతము.) బ్రూయాత్=పలుకవలెను. (తథా సతి=అట్లు కాఁగా, అయమ్=ఠః యజమానుఁడు,) తాభిరేవ=ఆ ఘోర శరీరములచేతనే, ఏనమ్=ఠః శత్రువును, పరాభావయతి=నశింపఁజేయును.

తాత్పర్యము: స్పష్టము. ఇచట ''యాస్తే అగ్నే ఘోరాఃా'' అను మంత్రమునకు వినియోగము చెప్పఁబడినది.

ప్రథమ ప్రపాఠకమునందు అష్టమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే

నవమోఽనువాకః

1. మంత్రము : శమీగర్భాదగ్నిం మన్థతి। ఏషా వా అగ్నేర్యజ్ఞియా తనూఃతామేవాస్మై జనయతి, ఇతి।

అవతారిక : అష్టమానువాకమునందు ఆధాన మంత్ర వ్యాఖ్యానమైన బ్రాహ్మణము చెప్పఁబడినది. ఠః నవమానువాకమునందు బ్రహ్మౌదనము చెప్పఁబడుచున్నది. అందు ప్రథమమున బ్రహ్మౌదనము కంటె పరాచీనమును, ఆధానముకంటె ప్రాచీనమునైన అగ్నిమథనము చెప్పఁబడుచున్నది.

అర్థము : శమీగర్భాత్=జమ్మిచెట్టుయొక్క మధ్యమమునుండి పీర్పడిన అరణినుండి, అగ్నిమ్=అగ్నిని, మన్థతి=మథించవలెను. ఏషా వై=ఇదియే, అగ్నేః=అగ్ని యొక్కయజ్ఞియా=యజ్ఞార్హమైన, తనూఃశరీరము. తామేవ=ఆ శరీరమునే, అస్మై = ఠః యగ్నికొఱకు, జనయతి= పుట్టించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఆధాన దినమునకు పూర్వదినమునందు బ్రహ్మౌదనమును పక్వము చేసి(వండి), మఱునాటి ఉదయమునకు పూర్వము బ్రహ్మౌదనికమైన అగ్నినుండి భస్మమును తొలఁగించి, ఆ స్థానమునందు శమీ వృక్షము యొక్క లోపలనుండెడి జమ్మికొమ్మచే నిప్పన్నము చేయఁబడిన అరణినుండి అగ్నిని మథించవలెను. ఆ శమీ గర్భమునుండి పుట్టిన అగ్నియొక్కశరీరము యజ్ఞార్హ మైనది. ఇట్లు చేసిన యజమానుఁడు ఆ శరీరమునే పుట్టించినవాఁడగుచున్నాఁడు. ఇచట అగ్ని మథనము విధించఁబడినది.

2. మంత్రము : అదితిఃపుత్రకామా। సాధ్యేభ్యో దేవేభ్యో బ్రహ్మౌదన మపచత్। తస్యా ఉచ్ఛేషణ మదదుఃా తత్రాకాశ్నాత్। సా రేతోకధత్త। తస్యై ధాతా చార్యమా చాజాయేతామ్। సా ద్వితీయ మపచత్ (ం)। తస్యా ఉచ్ఛేషణ మదదుఃా తత్రాకాశ్నాత్। సా రేతోకధత్త। తస్యై మిత్రశ్చ వరుణశ్చాజాయేతామ్। సా తృతీయ మపచత్। తస్యా ఉచ్ఛేషణ మదదుఃా తత్రాకాశ్నాత్। సా రేతోకధత్త। తస్యా అగ్ంశశ్చ భగశ్చాజాయేతామ్। సా చతుర్థ మపచత్ (ం)। తస్యా ఉచ్ఛేషణ మదదుఃా తత్రాకాశ్నాత్। సా రేతోకధత్త। తస్యా ఇన్ద్రశ్చ వివస్వాగ్ంశ్చాజాయేతామ్। బ్రహ్మౌదనం పచతి। రేత ఏవ తద్ధధాతి, ఇతి।

అర్థము : అదితిఃఅదితి దేవి, పుత్రకామా=పుత్రులు కావలెనను కోరిక కలదగుచు, సాధ్యేభ్యఃఉత్పాదనీయులైన, దేవేభ్యఃధాతాది దేవతలకొఱకు, బ్రహ్మౌదనమ్=బ్రహ్మౌదనమును, అపచత్=వండెను. తస్యై=ఆ అదితికొఱకు, ఉచ్ఛేషణమ్=హోమమును ప్రాశనమును చేయఁగా మిగిలిన ఆ బ్రహ్మౌదనమును, అదదుఃా=ఋత్విజులు ఇచ్చిరి. తత్=ఆ ఉచ్ఛేషణమును, ప్రాకాశ్నాత్=అదితి భుజించెను. సా=ఆ అదితి, రేతఃరేతస్సును, అధత్త=ధరించెను. తస్యై=ఆ అదితినుండి, ధాతా చ, అర్యమా చ=ద్వాదశాదిత్యులలో మొదటివారైన ధాతయు, అర్యముఁడును, అజాయేతామ్=పుట్టిరి.

సా=ఆ అదితి, ద్వితీయమ్=రెండవ పర్యాయము, అపచత్=బ్రహ్మౌదనమును వండెను. తస్యై=ఆ అదితికై, ఉచ్ఛేషణమ్, అదదుః. తత్, ప్రాSSశ్నాత్. సా, రేతః అధత్త. (అర్థము పైని చెప్పఁబడినది.) తస్యై=ఆ అదితినుండి, మిత్రఃచ=మిత్ర దేవుఁడును, వరుణఃచ=వరుణ దేవుఁడును, అజాయేతామ్=పుట్టిరి. సా, తృతీయమ్=మూఁడవ పర్యాయము, అపచత్=బ్రహ్మౌదనమును వండెను. తస్యై, ఉచ్ఛేషణమ్, అదదుః. తత్, ప్రాSSశ్నాత్. సా, రేతః అధత్త. తస్యై, అంశఃచ=అంశ దేవుఁడు, భగఃచ=భగ దేవుఁడును, అజాయేతామ్.

సా, చతుర్థమ్=నాల్గవ పర్యాయము, అపచత్. తస్యై, ఉచ్ఛేషణమ్, అదదుః. తత్, ప్రాSSశ్నాత్. సా, రేతః అధత్త. తస్యై, ఇన్ద్రఃచ=ఇంద్రుఁడు, విశ్వాన్ చ=విశ్వేంకుఁడును, అజాయేతామ్. (తస్మాత్=ఆ కారణమువలన, ఆధిత్సుఃఅధానము చేయ నిచ్ఛయించు నతఁడు,) బ్రహ్మౌదనమ్=బ్రహ్మౌదనమును, పచతి=వండవలెను. (తేన=ఆ బ్రహ్మౌదన పచనముచేత,) రేతఃఏవ=రేతస్సునే, తత్=ఆ బ్రహ్మౌదనము, దధాతి=సంపాదించును (ధరించును).

తాత్పర్యము: బ్రహ్మదేవు నుద్దేశించి హోమము కొఱకు, బ్రాహ్మణులైన ఋత్విజులు భుజించుట కొఱకును పచనము చేయఁబడు ఓదనము అన్నము బ్రహ్మౌదన మనఁబడుచున్నది. ఒకానొకప్పుడు అదితి దేవి పుత్రకామయై ఉత్పాదనీయులైన దేవతలకొఱకు బ్రహ్మౌదనము వండెను. అప్పుడు ఋత్విజులు ఆ బ్రహ్మౌదనమున కొంతభాగమును హోమము చేసి, మఱికొంత భాగమును ప్రాశనము చేసి (భుజించి) మిగిలిన భాగమును అదితి కొసఁగిరి. ఆమె దానిని ప్రాశనము చేసి గర్భము ధరించెను. అప్పుడు ఆమెకు ద్వాదశాదిత్యులలో ప్రథములైన ధాత, అర్యముఁడును పుట్టిరి. ఱ విధముగ ఆమె రెండవ పర్యాయము, నాల్గవ పర్యాయమును బ్రహ్మౌదనము వండఁగా, ఋత్విజులు పూర్వమువలె హోమము, ప్రాశనమును చేసి శేష భాగము నామెకిచ్చిరి. ఆమె రెండవ మాఱు, మూడవ మాఱు, నాల్గవ మాఱును ఆ శేషమును ప్రాశనము చేసి గర్భము ధరించెను. అప్పుడామెకు వరుసగా, మిత్ర వరుణ దేవతలు, అంశ భగ దేవతలు, ఇంద్ర విశ్వేద్దేవతలును పుట్టిరి. కావున అధానము చేయఁగోరు నతఁడు బ్రహ్మౌదనమును పచనము చేయవలెను. అ పచనము చేయుటచే, ఆ బ్రహ్మౌదనము రేతస్సునే పోషించును. ఇచట బ్రహ్మౌదనము విధించఁబడినది.

3. మంత్రము : ప్రాశ్నన్తి బ్రాహ్మణా ఓదనమ్, ఇతి।

అర్థము : బ్రాహ్మణాఃఋత్విజులు, ఓదనమ్=బ్రహ్మౌదనమును, ప్రాశ్నన్తి=ప్రాశనము చేయవలెను.

తాత్పర్యము: ఋత్విజులు బ్రహ్మౌదనమును ప్రాశనము (భోజనము) చేయవలెను. ఇచట ఋత్విజులకు బ్రహ్మౌదన ప్రాశనము విధించఁబడినది.

4. మంత్రము : యదాజ్యమ్ముచ్ఛిష్యతే। తేన సమిధోఽభ్యజ్యాSSదధాతి। ఉచ్ఛేషణాద్యా అదితీ రేతోఽధత్త (౩)। ఉచ్ఛేషణాదేవ తద్రేతో ధత్తే, ఇతి।

అర్థము : అజ్యమ్=ఆజ్యము, ఉచ్ఛిష్యతే యత్=శేషించునెడల, తేన=ఆ ఆజ్యముచే, సమిధఃసమిధలను, అభ్యజ్య=అంతటును తడిపి, అదధాతి=ఆధానము చేయవలెను. ఉచ్ఛేషణాత్ వై=బ్రహ్మౌదనముయొక్క శేషమువలననే, అదితిఃఅదితి దేవి, రేతఃరేతస్సును, అధత్త=ధరించెను. ఉచ్ఛేషణాదేవ=శేషించిన భాగమువలననే, తత్ రేతఃఆ రేతస్సును, ధత్తే=ధరించుచున్నది.

తాత్పర్యము: హోమము చేయఁగా అజ్యము మిగిలినచో ఆ ఆజ్యముతో సమిధలను తడిపి ఆధానము చేయవలెను. అదితి దేవి బ్రహ్మౌదనము యొక్క శేషభాగమువలననే గర్భమును ధరించినది. కావున లోకమునందు స్త్రీ రేతస్సుయొక్క శేషభాగమువలననే గర్భమును ధరించుచున్నది. ఇచట సమిదాధానము విధించఁబడినది.

3. మంత్రము : అస్థి వా ఏతత్। యత్సమిధఃఏతద్రేతఃయదాజ్యమ్। యదాజ్యేన సమిధోఽభ్యజ్యాSSదధాతి। అస్థ్యేవ తద్రేతసి దధాతి, ఇతి।

అర్థము : సమిధఃయత్=సమిధలు చేవి కలవో, ఏతత్=ఇది, అస్థి వై=ఎముకయే. ఆజ్యం యత్=ఆజ్య మేది కలదో, ఏతత్, రేతఃరేతస్సు,ఆజ్యేన=ఆజ్యముతో, సమిధఃసమిధలను, అభ్యజ్య=అంతటును తడిపి, అదధాతి యత్=ఆధానము చేయుచో, అస్థ్యేవ=అస్థినే, తద్రేతసి=ఆ రేతస్సునందు, దధాతి=ఉంచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: సమిధలు అస్థి స్వరూపమే. ఆజ్యము రేతస్సు సమిధలను శేషించిన అజ్యముతో అంతటును తడిపి ఆధానము చేయుచో అస్థినే ఆ రేతస్సునందు ఉంచినట్లగును. హోమోచ్ఛిష్టమును, సమిదంజన సాధనమునైన అజ్యమును ప్రశంసించి ఆ అజ్యముతో తడిపిన సమిధలను ఇచట శ్రుతి ప్రశంసించినది. కాఠిన్య సామ్యమువలన సమిధలకు అస్థిత్వము చెప్పఁబడినది.

4. మంత్రము : తిస్ర ఆదధాతి మిథునత్వాయ, ఇతి।

అర్థము : మిథునత్వాయ=మిథునత్వ సిద్ధికై, తిస్రఃమూఁడు సమిధలను, అదధాతి=ఆధానము చేయవలెను.

తాత్పర్యము: మిథునత్వము సిద్ధించుటకై మూఁడు సమిధలను శిష్టమైన ఆజ్యముతో తడిపి ఆధానము చేయవలెను. పురూరునితోఁ గూడిన తల్లిదండ్రులు మిథున రూపము కలవారు. అట్టి వారికి త్రిత్వ సామ్యము లభించుచున్నది. ఇచట సమిధల సంఖ్య విధించఁబడినది.

5. మంత్రము : ఇయతీర్భవన్తి. ప్రజాపతినా యజ్ఞముఖేన సంమితాఃసంమితాః (౪)। ఇయతీర్భవన్తి। యజ్ఞపురుషే సంమితాఃసంమితాః। ఇయతీర్భవన్తి। ఏతావద్వై పురుషే వీర్యమ్। వీర్య సంమితాఃసంమితాః, ఇతి।

అర్థము : ఇయతీఃఈ సమిధలు మాత్రము (ప్రాదేశ మాత్రము) ప్రమాణము కలవిగా, భవన్తి=ఉండవలెను. ప్రజాపతినా=ప్రజాపత్యవతారమైన, యజ్ఞముఖేన=యజ్ఞపురుషుని ముఖముతో, సంమితాఃసమానములు, ఇయతీఃభవన్తి=ప్రాదేశ పరిమాణము కలవి అగుచున్నవి. యజ్ఞపురుషా సంమితాఃసంమితాఃయజ్ఞపర్వముతో సమానములు, ఇయతీఃభవన్తి=ప్రాదేశ పరిమాణము కలవి అగుచున్నవి. పురుషే=పురుషునియందు, వీర్యమ్=చక్షుర్శ్రోత్రాది జ్ఞానేంద్రియ సామర్థ్యము, ఏతావత్ వై=ఈ మాత్రమే (ప్రాదేశ పరిమాణము కలదియే). అతఃఇందువలన, వీర్యసంమితాఃసంమితాఃఆ సామర్థ్యముతో సమానములు, భవన్తి=అగుచున్నవి.

తాత్పర్యము: ఆధేయములైన మూఁడు సమిధలు ప్రాదేశ పరిమాణము కలవియై ఉండవలెను. ప్రజాపత్యవతారమైన యజ్ఞపురుషుని ముఖము శిరస్సునుండి చుబుకము వఱకు ప్రాదేశ పరిమితము. కావున ప్రాదేశ పరిమిత సమిధలు యజ్ఞపురుషుని ముఖముతో సమానము లగును. యజ్ఞము యొక్క పర్వావయవ విశేషము పవిత్ర మైనది. అది ప్రాదేశ పరిమితము. దానికి ప్రాదేశప్రమాణము ''త్రివృత్పలాశే దర్భ ఇయాన్ప్రాదేశ సంమితఃసంమితః'' అను ఆ మంత్రమందే ఆమ్నాత మైనది. కనుక పవిత్రమైన యజ్ఞపర్వముతో ఈ సమిధలకు తుల్యత్వము సిద్ధించినది. ఒకానొక పురుషునియందు ఆ చక్షుర్శ్రోత్రాది జ్ఞానేంద్రియ సామర్థ్యము ప్రాదేశ పరిమిత ముఖమునందు ఉంటున్నది. ఇందువలన ఆ సమిధలకుఆ సామర్థ్యముతో తుల్యత్వము లభించినది. ఇచట 'ఇయతీఃఃఅని ప్రాదేశాధినయముచే సమిధలకు పరిమాణము విధించఁబడినది. యజ్ఞపర్వము=దర్భ మొదలగునది.

8. మంత్రము : ఆర్ద్రాః భవన్తి। ఆర్ద్రమివ హి రేతః సిచ్యతే , ఇతి।

అర్థము : ఆర్ద్రాః భవన్తి=పూర్వోక్తములైన సమిధలు ఆర్ద్రములై యుండవలెను. ఆర్ద్రం రేతః ఇవ=ఆర్ద్రమైన రేతస్సు, సిచ్యతే హి=చల్లఁబడుచున్నది కదా!

తాత్పర్యము: పూర్వ విహితములైన సమిధలు ఆర్ద్రములై యుండవలెను. ఆర్ద్రమైన రేతస్సు చల్లఁబడుచున్నది కదా! ఇవ శబ్దము ఇచట ఏవార్థకము. ఆ సమిధలకు శుష్కత్వమును వారించుటకై ఇచట ఆర్ద్రత్వము విధించఁబడినది.

9. మంత్రము : చిత్రియస్యాశ్వస్యా ऽऽదధాతి। చిత్రమేవ భవతి, ఇతి।

అర్థము : చిత్రియస్య=ఒక గ్రామమునకు చిహ్నము అయినటువంటి, అశ్వస్య=రావిచెట్టుయొక్క, సమిధః=సమిధలను, ఆదధాతి=ఆధానము చేయవలెను. తేన=దానిచే, చిత్రమేవ=విచిత్రమే అయిన ఐశ్వర్యము, భవతి=అగును.

తాత్పర్యము: ఒక గ్రామమునకు చిహ్నముగా ఉన్న రావిచెట్టుయొక్క సమిధల నాధానము చేయవలెను. దానిచే విచిత్రమే అయిన ఐశ్వర్యము కలుగును. ఇచట సమిధలకు వృక్షవిశేషము విధించఁబడినది.

10. మంత్రము : ఘృతవతీభిరాదధాతి (౫)। ఏతద్వా అగ్నేః ప్రియం ధామ। యద్ఘృతమ్। ప్రియేణైవైనం ధామ్నా సమర్ధయతి। అథో తేజసా, ఇతి।

అర్థము : ఘృతవతీభిః=ఘృత శబ్ద యుక్తములైన ఋక్కులచే, ఆదధాతి=సమిధల నాధానము చేయవలెను. ఘృతం యత్=ఘృతము ఏదికలదో, ఏతత్ వై=ఇదియే, అగ్నేః=అగ్నికి, ప్రియం ధామ=ప్రియమైన స్థానము. ఏవం సతి=ఇట్లు కాఁగా, ఏనమ్=ఈ యగ్నిని, ప్రియేణ ధామ్నైవ=ప్రియమైన స్థానముచేతనే, సమర్ధయతి=అధానకర్త సమృద్ధునిగాఁ జేసినవాఁడగుచున్నాఁడు. అథో=మఱియు, తేజసా=తేజస్సుచే, సమర్ధయతి.

తాత్పర్యము: ''ఘృతైర్బోధయతాతిథిమ్'' ఇత్యాదులైన ఋక్కులు, ఘృత శబ్దముతో కూడియున్నవి. అధానకర్త అట్టి ఋక్కులను పఠించుచు పైని చెప్పఁబడిన సమిధలను అధానము చేయవలెను. ఘృతముచే జ్వాలలు అభివృద్ధము లగును కావున ఘృతము అగ్నికి ప్రియమైన స్థానము. ఘృత శబ్ద ఘటిత ఋక్కులచే సమిధల నాధానము చేయుట వలన అగ్నిని ప్రియమైన స్థానముచేతనే సమృద్ధునిగాఁ జేసినవాఁడగును. మఱియు తేజస్సుచే సమృద్ధుని జేసినవాఁడగును. ఇచట సమిదాధానార్థములైన ఋగ్విశేషములు విధించఁబడినవి.

11. మంత్రము : గాయత్రీభిర్బ్రాహ్మణస్యా ऽऽదధ్యాత్। గాయత్రచ్ఛన్దా వై బ్రాహ్మణః। స్వస్య ఛన్దసః ప్రత్యయనస్త్ర్యయ। త్రిష్టుబ్భీ రాజన్యస్య। త్రిష్టుప్ఛన్దా వై రాజన్యః। స్వస్య ఛన్దసః ప్రత్యయనస్త్ర్యయ (౬)। జగతీభిర్వైశ్యస్య। జగతీఛన్దా వై వైశ్యః। స్వస్య ఛన్దసః ప్రత్యయనస్త్ర్యయ, ఇతి।

అర్థము : గాయత్రీభిః=గాయత్రిచ్ఛందో యుక్తములైన ఋక్కులచే, బ్రాహ్మణస్య=బ్రాహ్మణుని నిమిత్తము, ఆదధ్యాత్=సమిధల నాధానము చేయవలెను. బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, గాయత్రచ్ఛన్దాః వై=గాయత్రి ఛందస్సంబంధియే. స్వస్య ఛన్దసః=స్వీయ ఛందస్సుయొక్క, ప్రత్యయనస్త్ర్యయ=పునఃప్రాప్తికై, గాయత్రీభిః బ్రాహ్మణస్య ఆదధ్యాత్. రాజన్యః=క్షత్రియుఁడు, త్రిష్టుచ్ఛన్దాః వై=త్రిష్టుచ్ఛంద స్సంబంధియే. స్వస్య ఛన్దసః=స్వీయ ఛందస్సుయొక్క,

ప్రత్యయనస్త్ర్యయ=పునఃప్రాప్తికొఱకు, త్రిష్టుబ్భిః=త్రిష్టుప్పుందో యుక్తములైన ఋక్కులచే, ఆదధ్యాత్. వైశ్యః=వైశ్యుఁడు, జగతీఛన్దాః వై= జగతీ ఛందస్సంబంధియే. స్వస్య ఛన్దసః=స్వీయ ఛందస్సు యొక్క ప్రత్యయనస్త్ర్యయ=పునఃప్రాప్తికై, వైశ్యస్య=వైశ్యుని నిమిత్తము, జగతీభిః= జగతీ ఛందో యుక్తములైన ఋక్కులచే, ఆదధ్యాత్.

తాత్పర్యము: ''సమిధాఽగ్నిం దువస్యత'' ఇత్యాదులు గాయత్రీ ఋక్కులు. ''సమిధ్యమానః ప్రథమోఽనుధర్మం'' ఇత్యాదులు త్రిష్టుప్ ఋక్కులు. ''త్వామగ్నే సమిధానమ్'' ఇత్యాదులు జగతీ ఋక్కులు. గాయత్రీ ఛందస్సు, బ్రాహ్మణుఁడు విరాట్పురుషుని ముఖము నుండి పుట్టుటచే ఉభయులకు ఏక ముఖత్వము సంబంధము. త్రిష్టుప్ ఛందస్సు, క్షత్రియుఁడు విరాట్పురుషుని బాహువులనుండి పుట్టుటచే ఉభయులకు ఏక బాహుత్వము సంబంధము. జగతీచ్ఛందస్సు, వైశ్యుఁడు విరాట్పురుషుని ఊరువులనుండి పుట్టుటచే ఉభయులకు ఏకోరుత్వము సంబంధము. గాయత్ర్యాది ఋక్కులు ఉపరితన ప్రపాఠకమునందు అమ్నాతము లగును. తాత్పర్యము స్పష్టము. ఇచట అధికారి భేదము ననుసరించి ఋగ్వ్యవస్థ విధించఁబడినది.

12. మంత్రము : తగ్ం సంవత్సరం గోపాయేత్। సంవత్సరగ్ం హి రేతో హితం వర్ధతే, ఇతి।

అర్థము : తమ్=ఆ అగ్ని రూపమైన గర్భమును, సంవత్సరమ్=సంవత్సర కాలము, గోపాయేత్=రక్షించవలెను. హితం రేతః=గర్భాశయమునందు స్థాపించఁబడిన రేతస్సు, సంవత్సరమ్=సంవత్సర కాలము, వర్ధతే హి=వృద్ధి నొందుచున్నది కదా!

తాత్పర్యము: లోకమునందు గర్భాశయమునందు ఉంచఁబడిన రేతస్సు సంవత్సర కాలము వృద్ధి నొందుచున్నది కనుక, అగ్నిరూప గర్భము యొక్క వృద్ధి కొఱకు సంవత్సరము అంతటను రక్షించవలెను. ఇచట సమిద్ధమైన బ్రహ్మౌదనికాగ్నికి దిరావస్థానము విధించఁబడినది.

13. మంత్రము : యద్యేనగ్ం సంవత్సరే నోపనమేత్। సమిధః పునరాదధ్యాత్। రేత ఏవ తద్ధితం వర్ధమాన మేతి, ఇతి।

అర్థము : ఏనమ్=ఈ అగ్న్యాధేయమును, సంవత్సరే=సంవత్సర కాలమందు, నోపనమేత్ యత్=యజమానుఁడు పొందనిచో, సమిధః=సమిధలను, పునః ఆదధ్యాత్=మఱల ఆధానము చేయవలెను. తత్=ఆ పునరాధానముచేత, హితమ్=గర్భాశయమందు స్థాపితమై, వర్ధమానమ్=సంవత్సరము వృద్ధి నొందుచున్న, రేతః ఏవ=రేతస్సునే, ఏతి=యజమానుఁడు పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఏదియేని ద్రవ్య రాహిత్యాది కారణముచే ఈ యజమానునకు అగ్న్యాధేయ ప్రాప్తి కలుగనిచో, అప్పుడు సంవత్సర కాలము రక్షితమైన బ్రహ్మౌదనికాగ్నియందు సమిధల నాధానముచేసి తత్సిద్ధి పర్యంతము రక్షించవలెను.అ రక్షణముచే గర్భాశయమందు స్థాపితమైన రేతస్సు సంవత్సరము వృద్ధి నొందును.ఆ కారణమువలన అగ్నిరూపమైన గర్భముయొక్క వృద్ధికై సంవత్సర మంతటను రక్షించవలెను. ఆ రక్షణముచే గర్భాశయమునందు స్థాపితమై, వృద్ధి నొందుచున్న రేతస్సును యజమానుఁడు పొందును. ఇచట కల్పసూత్రోక్త ప్రకారముగ సంవత్సర కాలము బ్రహ్మౌదనికాగ్ని రక్షణము, పునరాధానము విధించఁబడినవి.

14. మంత్రము : న మాగ్ంస మశ్నీయాత్। న స్త్రియ ముపేయాత్ (౭), ఇతి।

అర్థము : మాంసమ్=మాంసమును, నాశ్నీయాత్=బ్రహ్మౌదనికాగ్ని రక్షణకర్త భుజించరాదు. స్త్రియమ్=స్త్రీని, నోపేయాత్=పొందరాదు.

తాత్పర్యము: బ్రహ్మోదనికాగ్ని రక్షణకర్త మాంసమును భుజించరాదు. స్త్రీని పొందరాదు. ఇచట బ్రహ్మోదనికాగ్ని రక్షణకర్తకు నియమ విశేషము విధించఁబడినది.

15. మంత్రము : యన్మాగ్ంస మ్మీయాత్ । యత్స్త్రీయ ముపేయాత్ । నిర్వీర్యꣳ స్యాత్ । నైనమగ్ని రుపనమేత్, ఇతి ।

అర్థము : మాంసమ్=మాంసమును, అశ్నీయాత్ యత్=భుజించినచో, స్త్రీయమ్=స్త్రీని, ఉపేయాత్ యత్=పొందుచో, నిర్వీర్యꣳ స్యాత్=అతడు నిర్వీర్యుఁడగును. ఏనమ్=ఈ యజమానుని, అగ్నిꣳ=అగ్న్యాధేయము, నోపనమేత్=పొందదు.

తాత్పర్యము: మాంసమును భుజించినను, స్త్రీని పొందినను ఈ నియమము నతిక్రమించిన యతఁడు నిర్వీర్యుఁడగును. ఇతనిని అగ్న్యాధేయము పొందదు. ఇచట వ్యతిరేకముఖముగ నియమము ప్రశంసించఁబడినది.

16. మంత్రము : శ్వ ఆధాస్యమానో బ్రహ్మౌదనం పచతి । అదిత్యా వై ఇత ఉత్తమాꣳ సువర్గం లోకమాయన్ । తే వా ఇతో యన్తం ప్రతినుదన్తే । ఏతే ఖలు వావా కదిత్యాꣳ । యద్బ్రాహ్మణాꣳ । తైరేవ సన్త్వꣳ గచ్ఛతి (ఴ) । నైనం ప్రతినుదన్తే, ఇతి ।

అర్థము : శ్వꣳ=మఱునాఁడు, ఆధాస్యమానꣳ=ఆధానము చేయఁబోవు యజమానుఁడు, బ్రహ్మౌదనమ్=బ్రహ్మౌదనమును, పచతి=వండవలెను. అదిత్యాꣳ వై=అదిత్యులే, ఇతꣳ=ఈ భూ లోకమునుండి, ఉత్తమాꣳ=ఉద్గతతములై, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, అయన్=పొందిరి. తే వై=ఆ అదిత్యులే, ఇతꣳ=ఈ భూ లోకమునుండి, యన్తమ్=స్వర్గమునందు పోవుచున్న పురుషుని, ప్రతినుదన్తే=ప్రతిబంధించుచున్నారు. బ్రాహ్మణాꣳ యత్=బ్రాహ్మణులు ఎవరు కలరో, ఏతే వావ=ఈ బ్రాహ్మణులే, అదిత్యాꣳ ఖలు=అదితి సంబంధముచే అదిత్యులు కదా! తైꣳ ఏవ=బ్రహ్మౌదనముచే తుష్టులైన ఆ బ్రాహ్మణులైన అదిత్యులతోఁగూడనే, సన్త్వమ్=సమత్వము, గచ్ఛతి=పొందుచున్నది. ఏనమ్=స్వర్గమునందు పోవుచున్న పురుషుని, న ప్రతినుదన్తే=ప్రతిబంధించరు.

తాత్పర్యము: మఱునాఁడు ఆధానము చేయఁబోవు యజమానుఁడు పూర్వ దినమున బ్రహ్మౌదనమును పక్వము చేయవలెను. పూర్వము ఒకానొకప్పుడు అదిత్యులు ఈ భూ లోకమునుండి బయలుదేరినవారై స్వర్గమును పొందిరి. వారు స్వర్గమునందు వెళ్లుచున్న మఱియొక పురుషుఁడు భూలోకవర్తి యగుటవలన అతనిని ప్రతిబంధించిరి. బ్రాహ్మణులే అదితి సంబంధమువలన అదిత్యులైరి. ఈ బ్రహ్మౌదనముచే సంతుష్టులైన బ్రాహ్మణులైన అదిత్యులతో కూడ స్వర్గప్రాప్తియందు సమతత్వము పొందుచున్నది. కనుక ఈ భూలోకవర్తిని ప్రతిబంధించరు. ఇచట అధాన దినమునకు పూర్వదినమునందు బ్రహ్మౌదనము విధించఁబడినది.

17. మంత్రము : బ్రహ్మవాదినో వదన్తి । క్వా సꣳ । అగ్నిꣳ కార్యꣳ । యో కస్మై ప్రజాం పశూన్ప్రజనయతీతి । శలై స్ప్రోగ్ం రాత్రి మగ్ని మ్నీత । తస్మిన్నుపవ్యుషమరణీ నిష్టపేత్ । యధర్షభాయ వాశితాన్యావిచ్ఛాయతి । తాదృగేవ తత్, ఇతి ।

అర్థము : యꣳ అగ్నిꣳ=ఏ యగ్ని, అస్మై=ఈ అహితాగ్నికొఱకు, ప్రజామ్=పుత్ర పౌత్రాది ప్రజను, పశూన్=గవాది పశువులను, ప్రజనయతి=సంపాదింపఁజేయుచున్నాఁడో, సꣳ=ఆ అగ్ని, క్వా (కు)=ఎచ్చట, కార్యꣳ=సంపాదనీయుఁడు?, ఇతి=అని, బ్రహ్మవాదినꣳ=మంత్రజ్ఞులు, వదన్తి=చెప్పుచున్నారు (ప్రశ్నించుచున్నారు). తాం రాత్రిమ్=ఆ రాత్రిని (రాత్రియందు), శలైకꣳ=కాష్ఠలేశములచేత, అగ్నిమ్=అగ్నిని, ఇన్ధీత=ప్రజ్వలింపఁజేయవలెను. తస్మిన్=ఆ జ్వలించుచున్న అగ్నియందు, ఉపవ్యుషమ్=ఉషఃకాల సమీపమునందు, అరణీ=మంథన సాధనములైన రెండు అరణులను, నిష్టపేత్=నిశ్శేషముగ తపింపఁజేయవలెను. ఋషభాయ=వృషభముకొఱకు, వాశితాని=ప్రియములైన కిట్వాది

శబ్ద సముదాయములను, అవిచ్ఛాయతి=తదాగమనమునకై విశేషముగ సంపాదింపఁజేయునో, తత్=ఆ అరణీ తాపనము, తాదృగేవ=అటువంటిదే.

తాత్పర్యము : అహితాగ్నికై పుత్ర పౌత్రాది ప్రజను, గవాది పశువులను సంపాదింపఁజేయు నగ్ని నెచట సంపాదించవలెను? బ్రహ్మవాదుల ప్రశ్న. ఆ ప్రశ్నకిది సమాధానము : అధాన దినమునకు పూర్వ దినమునందు బ్రహ్మౌదనమును వండవలెనని పూర్వము చెప్పఁబడినది. ఆ రాత్రియందు బ్రహ్మౌదనికాగ్నిని కాష్ఠలేశములచే నిరంతరము ప్రజ్వలింపఁజేసి ఆ అగ్ని ప్రజ్వలించుచుండఁగా ఉషఃకాల సమీపమునందు అరణులను రెండింటిని సంపూర్ణముగ చెక్కఁజేయవలెను. అప్పుడు ఆ బ్రహ్మౌదనికాగ్ని ఆ అరణులందు ప్రవేశించును. అట్టి అరణులను మథించఁగా అగ్ని పుట్టును. అనఁగా ఆ అరణులనుండి ఆధానాగ్నిని సంపాదించవలెనని యర్థము. ఒకానొక వృషభము వచ్చుటకై ప్రియములైన కిట్వాది శబ్ద సముదాయములను విశేషముగ ఉపయోగించుటవంటిదియే ఆ అరణీ తాపనము కూడ. ఇచట బ్రహ్మౌదనికాగ్నియొక్క సమింధనము, ఆ అగ్నియందు అరణీ తాపనము విధించఁబడినవి. బ్రహ్మౌదనికాగ్ని=బ్రహ్మౌదనమును వండుటయందు సాధనమైన అగ్ని.

18. మంత్రము : అపోద్యూహ్య భస్మాగ్నిం మన్థతి (ఴ) । నైవ సా కస్మైꣳ సన్తతిꣳ, ఇతి ।

అర్థము : భస్మ=బ్రహ్మౌదనికాగ్ని సంబంధియైన భస్మమును, అపోహ్య=తొలఁగించి, (తస్మిన్ స్థానే=ఆ స్థానమునందు, తప్తాభ్యామ్ అరణీభ్యామ్=తప్తములైన రెండు అరణులనుండి,) అగ్నిమ్=అగ్నిని, మన్థతి=మథించవలెను. నైవ=ఆ మంథన క్రియయే, అస్మైꣳ=బ్రహ్మౌదనికాగ్నికి, సా సన్తతిꣳ=జనింపఁబోవు అగ్నితోఁగూడ సంతతి (విచ్ఛేదాభావము).

తాత్పర్యము : బ్రహ్మౌదనికాగ్నికి పైని ఏర్పడిన బూడిదను తొలఁగించి ఆ స్థానమునందు తప్తములైన అరణులనుండి అగ్నిని మథించవలెను. ఆ స్థానమునందు చేయఁబడిన మంథన క్రియయే బ్రహ్మౌదనికాగ్నికి జనింపఁబోవు అగ్నితోఁగూడ ఆ సంతతి. సంతతి=విచ్ఛేదాభావము. ఇచట ప్రదేశ విశేషమందు మంథనము విధించఁబడినది.

19. మంత్రము : తం మన్థిత్వా ప్రాఞ్చ ముద్ధరతి । సంవత్సరమేవ తద్రేతో హితం ప్రజనయతి, ఇతి ।

అర్థము : తమ్=ఆ అగ్నిని, మన్థిత్వా=మథించి, ప్రాఞ్చమ్=ప్రాఙ్ముఖముగ, ఉద్ధరతి=వైకి తీసికొనవలెను. సంవత్సరమ్=సంవత్సర కాలము, హితమ్=గర్భమునందు, ధరించఁబడిన, రేతꣳ=రేతస్సు, యథా=ఏ విధముగ, ప్రజనయతి=సంతానమును పుట్టింపఁజేయునో, తత్=అది, (తద్వత్=ఆ విధముగ, భవతి=అగుచున్నది.)

తాత్పర్యము : అరణీయందు మథితమైన అగ్నిని ఒకానొక పాత్రమునందు తూర్పుముఖముగ తీసికొనవలెను. సంవత్సర కాలము గర్భమునందు ధరించఁబడిన రేతస్సు సంతానమునుత్పాదింపఁజేయువిధముగ అదితి యగును. ఇచట గార్హపత్యాధానము నిమిత్తము మథితాగ్నియొక్క ఉద్ధరణము విధించఁబడినది.

20. మంత్రము : అనాహితస్త్వాగ్నిరిత్యాహుꣳ । యꣳ సమిధో కమాధాయాగ్నిమాధత్త ఇతి । తాꣳ సంవత్సరే పురస్తా దాదధ్యాత్ । సంవత్సరా ద్ధైన మవరుధ్యా కమాధత్తే, ఇతి ।

అర్థము : యꣳ=ఏ యజమానుఁడు, సమిధꣳ=సమిధలను, అనాధాయ=ఉంచక, అగ్నిమ్=అగ్నిని, ఆధత్తే=ఆధానము చేయుచున్నాఁడో, తస్య=ఆ యజమానునియొక్క, అగ్నిꣳ=అగ్ని, అనాహితꣳ ఇతి=అధానము చేయఁబడినదని, ఆహుꣳ=అభిజ్ఞులు చెప్పుచున్నారు. తాꣳ=ఆ సమిధలను, సంవత్సరే పురస్తాత్=సంవత్సర కాలమునందు ముందుగా, ఆదధ్యాత్=ఆధానము చేయవలెను. (తదా=అప్పుడు, సꣳ=ఆ యజమానుఁడు,)

సంవత్సరాదేవ =సంవత్సరమునుండియే, ఏనమ్ =ఈ అగ్నిని, అవరుధ్య =పొంది, ఆధత్తే =ఆధానము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : పాత్రమునందు తీసికొనఁబడిన అగ్నియందు సమిదాధానము చేయక గార్హపత్యమందు చేసిన ఆధానము చేయఁబడనిదియగునని (అది ఆధానమే కాదని)అభిజ్ఞులు చెప్పుచున్నారు. కనుక ఆధానమునకు పూర్వము సంవత్సర పరిమిత కాలమునందు సమిదాధానము చేయవలెను. ఇది ముఖ్యపక్షము. ఆ విధముగ చేసిన యజమానుఁడు సంవత్సర కాలము అగ్నిని పొంది ఆధానము చేసినవాఁడగును. బ్రాహ్మోదనికాగ్నియందు గాయత్ర్యాదులచే సమిదాధాన విధియందు చెప్పఁబడిన విధియే యిచట పక్షాంతర విధిచే పరామర్శించఁబడినది.

21. మంత్రము : యది సంవత్సరే నా ऽऽదధ్యాత్ । ద్వాదశ్యాం పురస్తా దాదధ్యాత్ । సంవత్సరప్రతిమా వై ద్వాదశ రాత్రయః । సంవత్సరమేవ ऽऽప్నోతి తా భవన్తి, ఇతి ।

అర్థము : సంవత్సరే =సంవత్సర కాలమందు, నా ऽऽదధ్యాత్ యది =సమిదాధానము చేయనిచో, పురస్తాత్ =అగ్న్యాధాన దినమునకు ముందు, ద్వాదశ్యామ్ =ద్వాదశ సంఖ్యా పూరణీయైన తిథియందు, ఆదధ్యాత్ =సమిదాధానము చేయవలెను. ద్వాదశ రాత్రయః =ద్వాదశ రాత్రులు, సంవత్సర ప్రతిమాః వై =మాస స్థానీయములుగ కలసి సంవత్సర సదృశములే, భవన్తి =అగుచున్నవి. తదా =అప్పుడు, అస్య =ఈ అహితాగ్నికి, సంవత్సరమేవ =సంవత్సర కాలమే, ఆహితాః భవన్తి =సమిధ లాధానము చేయఁబడిన వగుచున్నవి.

తాత్పర్యము : సంవత్సర కాలము సమిదాధానము చేయనిచో ఆధాన దినమునకు పూర్వ తిథులను లెక్కించఁగా ద్వాదశ సంఖ్యను పూరించునట్టి తిథియందు ఆ సమిధల నాధానము చేయవలెను. ద్వాదశ రాత్రులను ద్వాదశ మాసములనుగా కలుపుకొని, సంవత్సర సదృశము లగుచున్నవి. అప్పుడు ఈ అహితాగ్నికి సమిధలు సంవత్సర కాలమే అహితము లగును. ఇచట ముఖ్యపక్షమును అనువదించి తదసంభవమునందు తత్సదృశమైన పక్షము విధించఁబడినది.

22. మంత్రము : యది ద్వాదశ్యాం నా ऽऽదధ్యాత్ త్రయోదశ్యాం పురస్తా దాదధ్యాత్ । అహితా ఏవాస్య భవన్తి (౧౦), ఇతి ।

ద్వితీయ మపచ్చతుర్థ మపచదదితీ రేతో ऽధత్త సంమితా ఘృతవతీభి రాదధాతి రాజన్యః సస్య ఘ్నసః ప్రత్యయ స్త్రైధేయా ధ్వచ్ఛతి మష్ఠతి రాత్రయ శ్చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే నవమో ऽనువాకః ॥ ౯ ॥

అర్థము : ద్వాదశ్యామ్ =అగ్న్యాధాన దినమునుండి పూర్వతిథులను లెక్కించుటయందు ద్వాదశ సంఖ్యా పూరణీయైన తిథియందు, నా ऽऽదధ్యాత్ యది =సమిదాధానము చేయనిచో, పురస్తాత్ =అగ్న్యాధాన దినమునకు పూర్వము, త్రయోదశ్యామ్ =మూఁడవ దినమునందు, ఆదధ్యాత్ =సమిదాధానము చేయవలెను. తదా =అప్పుడు, అస్య =ఈ అహితాగ్నికి అహితాః ఏవ భవన్తి =సమిధలు ఆధానము చేయఁబడినవే యగుచున్నవి.

తాత్పర్యము : పూర్వోక్త విధముగ ద్వాదశ సంఖ్యా పూరణీయైన తిథియందు సమిదాధానము చేయనిచో అగ్న్యాధాన దినమునకు పూర్వము మూఁడవ దినమందు సమిదాధానము చేయవలెను. ఈ విధముగఁ జేసిన యజమానునకు సమిధలు ఆధానము చేయఁబడినవే యగును. ఇచట ఇంకను సమిదాధానము అసంభవమైనచో మఱియొక పక్షము విధించఁబడినది.

ప్రథమ ప్రపాఠకమందు నవమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమ ప్రపాఠకే

దశమో ऽనువాకః

1. మంత్రము : ప్రజాపతిః ప్రజా అసృజత । స రిరిచానో ऽమన్యత । స తపో ऽతప్యత । స ఆత్మన్వీర్య మపశ్యత్ । తదవర్ధత । తదస్మా త్పహ్సోర్ధ్వ మసృజ్యత । సా విరాడభవత్ । తాం దేవాసురా వ్యగృహ్ణత (న్ర) । సో ऽబ్రవీ త్ప్రజాపతిః మమ వా ఏషా (ఁ) । దోహా ఏవ యుష్మాక మితి, ఇతి ।

అవతారిక : నవమానువాకమునందు బ్రహ్మోదన మభిహితమైనది. ఇక దశమానువాకమునందు పంచాగ్న్యాధానము చెప్పఁబడుచున్నది. పూర్వము పంచమానువాకమునందు ''యత్త్రేధా ऽగ్ని రాధీయతే'' అని అగ్నిత్రయాధాన సజమే అభిహిత మైనది. ఇచట పంచాగ్న్యాధానమును విధింపుటచే ప్రథమమున ఒక అఖ్యాయిక చెప్పఁబడుచున్నది.

పదములు : ప్రజాపతిః =ప్రజాపతి, ప్రజాః =ప్రజలను, అసృజత =సృజించెను. సః =అతఁడు, రిరిచానః =వీర్య క్షయ మగుటచే తాను శూన్యుఁడుగా, అమన్యత =తలఁచెను. సః =అతఁడు, తపః అతప్యత =తపస్సు చేసెను. సః =ఆ ప్రజాపతి, ఆత్మన్ =తనయందు, వీర్యమ్ =కొంచెము వీర్యమును చూచెను. తత్ =ఆ వీర్యము, అవర్ధత =కాలక్రమమున వృద్ధి నొందెను. తత్ =ఆ వీర్యము, అస్మాత్ =ఈ ప్రజాపతినుండి, సహసా =శీఘ్రముగ, ఊర్ధ్వమ్ =ఊర్ధ్వభాగమున, అసృజ్యత =సృజింపఁబడెను. సా =అది, విరాట్ =వివిధముగ ప్రకాశించుచున్నదై ఒకానొక గోవు, అభవత్ =ఆయెను. తామ్ =ఆ గోవును, దేవాసురాః =దేవతలు, అసురులును, వ్యగృహ్ణత (న్ర) =కలహించుకొనుచు పట్టుకొనిరి. సః ప్రజాపతిః =ఆ ప్రజాపతి, అబ్రవీత్ =పలికెను. - ఏషా, =ఈ గోవు, మమ వై =నాకే. యుష్మాకమ్ =మీకు, దోహాః ఏవ =క్షీరములే, ఇతి =అని, అబ్రవీత్ = పలికెను.

తాత్పర్యము : పూర్వము ప్రజాపతి ప్రజలను సృష్టించి తన వీర్యము క్షీణించుటచే తాను రిక్తుఁడ(శూన్యుఁడ)నని తలఁచి వీర్య లాభముకొఱకు తపస్సు నాచరించి తనయందు కొంచెము వీర్యమును కనుఁగొనెను. ఆ వీర్యము కాలక్రమమున వృద్ధి నొందెను. ఆ ప్రవృద్ధమైన వీర్యము నివారింప సాధ్యము కానిదై శీఘ్రముగానే ఈ ప్రజాపతినుండి ఊర్ధ్వమునకు వెడలి ప్రకాశించుచున్న గోవు అయెను. ఆ గోవు నుద్దేశించి 'మేమే దీనిని తీసికొందు'మని పరస్పరము కలహించుకొనిరి. అప్పుడు ప్రజాపతి 'ఈ గోవు నాకే యుండును. దీని పాలు మాత్రము మీకు' అని పలికెను. ఈ ఆఖ్యాయిక పంచాగ్న్యాధానమును విధింపుటకై చెప్పఁబడినది.

2. మంత్రము : సా తతః ప్రాచ్యమక్రామత్ । తత్ప్రజాపతిః పర్యగృహ్ణత్ । అథర్వ పితుం మే గోపాయేతి । సా ద్వితీయ ముదక్రామత్ । తత్ప్రజాపతిః పర్యగృహ్ణత్ । నర్య ప్రజాం మే గోపాయేతి । సా తృతీయ ముదక్రామత్ । తత్ప్రజాపతిః పర్యగృహ్ణత్ । శగ్ంస్య పహామ్నే గోపాయేతి (ఎ) । సా చతుర్థ ముదక్రామత్ । తత్ప్రజాపతిః పర్యగృహ్ణత్ । సప్రథ సభాం మే గోపాయేతి । సా పఞ్చమ ముదక్రామత్ । తత్ప్రజాపతిః పర్యగృహ్ణత్ । అహే బుధ్నియ మన్త్రం మే గోపాయేతి । అగ్నీష్వా సా తాన్వ్యక్రమత । తాన్ప్రజాపతిః పర్యగృహ్ణత్ । అథో పఞ్చక్రమేవ, ఇతి ।

అర్థము : సా=ప్రజాపతిచే స్వార్థమునై స్వీకరించఁబడిన ఆ గోవు (విరాట్), తతః=ఆ ప్రజాపతి సమీపమునుండి, ప్రాచీ=ప్రాఙ్ముఖియై, వ్యుదక్రామత్=వేఱుపడిపోయెను. తత్=అప్పుడు, ప్రజాపతిః=ప్రజాపతి, ''అథర్వా పితుం మే గోపాయ'' ఇతి=అథర్వ (చతుర్థ) వేద ప్రవర్తకుఁడవు, ''అచార్య రూపుఁడవునైన ఓ దక్షిణాగ్ని! నా అన్నమును రక్షింపుము'' అను నర్థము అథర్వేత్యాది మంత్రముచే పర్యగృహ్ణత్=ఆ గోవును అంతటను నిరోధించెను. సా=ఆ గోవు, ద్వితీయమ్=రెండవ పర్యాయము, ఉదక్రామత్=ఉల్లంఘించి వెళ్లెను. తత్=అప్పుడు, ప్రజాపతిః=ప్రజాపతి, ''నర్య ప్రజాం మే గోపాయ'' ఇతి=మనుష్యులకు హితుఁడవైన ఓ గార్హపత్యాగ్ని!, నా ప్రజను రక్షింపుము'' అను నర్థము కల 'నర్య ప్రజామ్' ఇత్యాది మంత్రముచే, పర్యగృహ్ణత్=ఆ గోవు నంతటను నిరోధించెను.

సా, తృతీయమ్ ఉదక్రామత్ తత్, ప్రజాపతిః, ''శంస్య పశూన్మే గోపాయ'' ఇతి=ఋత్విజులచే ప్రశంసనీయమైన రూపము గల ఓ ఆహవనీయాగ్ని! నా పశువులను రక్షింపుము - అను నర్థము గల శంస్యేత్యాది మంత్రముచే, పర్యగృహ్ణత్. (ఈ పదములు శ్లథము నైని వ్రాయఁబడినది.) సా, చతుర్థమ్, ఉదక్రామత్. తత్, ప్రజాపతిః, ''సప్రథ సభాం మే గోపాయ'' ఇతి='కీర్తితో కూడియుండిన ఓ సభ్యాగ్ని! నా సభను రక్షింపుము' అను నర్థము కల ''సప్రథేత్యాది మంత్రముచే, ఉదక్రామత్. సా, పఞ్చమమ్, ఉదక్రామత్. తత్, ప్రజాపతిః, ''అహీ బుధ్నియ మన్త్రం మే గోపాయ''ఇతి='జగదాదియందు పుట్టిన ఓ ఆవసథ్యాగ్ని! నాయొక్క ఋగాది మంత్రమును రక్షింపుము' అను నర్థము గల ''అహీ బుధ్నియే''త్యాది మంత్రముచే, పర్యగృహ్ణత్.

సా వావ=ఆ విరాజైన గోవే, తాన్ అగ్నీన్=ఆ అగ్నులను, వ్యక్రమత=ఐదు మారులు విడికించుటకై ఐదు మారులు విడిపడిపోయెను. తాన్=ఆ పంచాగ్నులను, ప్రజాపతిః=ప్రజాపతి, పర్యగృహ్ణత్=స్వీకరించెను. అథ=మఱియు, పఞ్చమేవ =పంచ సంఖ్యా విషయముగానే, పర్యగృహ్ణత్=గ్రహించెను. అథర్వాః=చతుర్థమైన అథర్వ వేదమునకు ప్రవర్తకుఁడు, అచార్య రూపుఁడునైన దక్షిణాగ్ని. పితుమ్=అన్నమును. గోపాయ=రక్షింపుము. నర్యః=నరులకు హితుఁడైన గార్హపత్యాగ్ని. శంస్యాః=ఋత్విజులచే ప్రశంసనీయమైన రూపము కల ఆహవనీయాగ్ని. సప్రథాః=ప్రథయా=కీర్త్యా సహ వర్తమానత్వాత్ సప్రథాః సభ్యాః= కీర్తితో కూడ ఉండుటవలన సప్రథుఁడని విగ్రహ వాక్యార్థము. సభ్యాగ్నియని యర్థము. అహీ బుధ్నియాః=అహింసకత్వాత్, బుధ్నే=మూలే జగదాదౌ ఉత్పన్నత్వాచ్చ అహిర్బుధ్నియాః=ఆవసథ్యాః, జగదాదియందు చెట్టు వేరునందు పుట్టుటవలనను అహీబుధ్నియుఁడనఁగా ఆవసథ్యాగ్ని యని అర్థము.

తాత్పర్యము : ప్రజాపతిచే స్వార్థమునై స్వీకరించఁబడిన విరాడ్రూప గోవు ప్రజాపతి సమీపమునుండి విడివడి వెళ్లఁగా ప్రజాపతి ''అథర్వా పితుం మే గోపాయ''అను మంత్రముచే వారించెను. అది రెండవ పర్యాయము వెడలఁగా ''నర్య ప్రజాం మే గోపాయ'' అను మంత్రముచే దానిని వారించెను. మూఁడవ పర్యాయము వెడలిన ఆ గోవును ''శంస్య పశూన్మే గోపాయ'' అను మంత్రముచే వారించెను. నాల్గవ పర్యాయము వెడలిన ఆ గోరూప ధారిణిని ''సప్రథ సభాం మే గోపాయ'' అను మంత్రముచే వారించెను. ఐదవ పర్యాయము వెడలిన ఆ గోవును (విరాట్టును) ''అహీ బుధ్నియ మన్త్రం మే గోపాయ'' అను మంత్రముచే వారించెను. ఈ విధముగ ఆ గోవే ఆ అగ్నులను అయిదు విధములుగ విచేచన చేయుటకై ఐదు మారులు వెడలిపోయెను. ప్రజాపతి అయిదు మారులు గోవును వారించి అథర్వేత్యాది మంత్రములందు చెప్పఁబడిన అయిదు అగ్నులను (పంచాగ్నులను) స్వీకరించెను. మఱియు పంచత్వ సంఖ్యను అగ్నుల విషయముగానే ప్రజాపతి గ్రహించెను. ఇవట పంచాగ్నుల ఉత్పత్తి ప్రకారము చూపఁబడినది.

3. మంత్రము : పఞ్చర్క్యా ఏషా బ్రాహ్మణే ప్రవిష్టా (౩)। తాత్మనే కధి నిర్మిమీతే। యదగ్నిరాధీయతే। తస్మాదేతావన్తే కగ్నయ ఆధీయన్తే। పాఞ్చాం వా ఇదగ్ం సర్వమ్। పాఞ్చేనైవ పాఞ్చాగ్ం స్నుణోతి, ఇతి।

అర్థము : ఏషా పఞ్చర్క్యా వై=ఈ పంక్తియే, బ్రాహ్మణే=బ్రాహ్మణునియందు, ప్రవిష్టా=ప్రవిష్ట మైనది. అగ్నిః=అగ్ని, ఆధీయతే యత్=ఆధానము చేయఁబడినచో, తాన్=ఆ అగ్నులను, ఆత్మనః=తననుండి, అధినిర్మిమీతే = ఉత్పాదింపఁజేయుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, ఏతావన్తః అగ్నయః=ఈ పంచాగ్నులు, ఆధీయన్తే=ఆధానము చేయఁబడువలెను. ఇదం సర్వమ్=మనుష్య పశ్వాది రూపమైన ఈ జగత్తు అంతయు, పాఞ్చాం వై=పంచసంఖ్యోపేత మగుటచే పాంక్తమే, భవతి=అగుచున్నది. తథా సతి=అట్లు కాఁగా, పాఞ్చేనైవ=పంచ సంఖ్యా యుక్తమైన అగ్నిచేతనే, పాఞ్చాగ్మ్=పంచ సంఖ్యా యుక్తమైన జగత్తును, స్నుణోతి=సంతోషపెట్టుచున్నాఁడు.

భాష్యము : పూర్వోక్తములైన అథర్వేత్యాది మంత్రములు బ్రాహ్మణునిచే అధ్యయనము చేయఁబడుటవలనఁగాని, ప్రజాపతి ప్రతిపాద్యము లగుటవలనగాని పంక్తి విప్రునియందు ప్రవిష్టమైనది. అట్లు కాఁగా అగ్న్యాధానముచే పంక్తిని ఆ బ్రాహ్మణునినుండి పుట్టించుచున్నాఁడు. అందువలన పంచాగ్నులను ఆధానము చేయవలెను. మనుష్యులకు శిరస్సు, రెండు హస్తములు, రెండు పాదములు కలసి పంచావయవము లున్నవి. పశువులకు శిరస్సుతోఁ గాని, తోఁకతోఁ గాని నాలుగు పాదములు కలసి పంచావయవము లున్నవి. ఈ విధముగ సర్వ జగత్తు పంచ సంఖ్యోపేత మగుటవలన పాంక్త మగుచున్నది. కనుక పంచాగ్నుల నాధానము చేసిన ఆహితాగ్ని పంచ సంఖ్యా యుక్తమైన అగ్నిచే పంచ సంఖ్యా యుక్తమైన జగత్తును సంతోషఱుచుచున్నాఁడు. ఇవట పంచాగ్న్యాధానము విధించఁబడినది.

4. మంత్రము : అథర్వా పితుం మే గోపాయేత్యాహ। అన్నమేవైతేన స్నుణోతి। నర్య ప్రజాం మే గోపాయేత్యాహ। ప్రజామేవైతేన స్నుణోతి। శగ్ంస్య పశూన్మే గోపాయేత్యాహ(౪)। పశూనేవైతేన స్నుణోతి। సప్రథ సభాం మే గోపాయేత్యాహ। సభామేవైతేన్ద్రియగ్ం స్నుణోతి। అహీ బుధ్నియ మన్త్రం మే గోపాయేత్యాహ। మన్త్రమేవైతేన శ్రియగ్ం స్నుణోతి, ఇతి।

అర్థము : ''అథర్వా పితుం మే గోపాయ''ఇతి ఆహ=అథర్వా వేద ప్రవర్తకుఁడవైన ఓ దక్షిణాగ్ని! నా యన్నమును రక్షింపుమని మంత్రము చెప్పినది. ఏతేన=ఈ చెప్పుటచే, యజమానః=యజమానుఁడు, అన్నమేవ=అన్నమునే, స్నుణోతి=సంతోషపఱుచుచున్నాఁడు. ''నర్య ప్రజాం మే గోపాయ'' ఇతి ఆహ=మనుష్యులకు హితుఁడవైన ఓ గార్హపత్యాగ్ని! నా ప్రజను రక్షింపుమని మంత్రము చెప్పినది. ఏతేన=ఈ చెప్పుటచే, ప్రజామేవ=ప్రజనే, స్నుణోతి=యజమానుఁడు సంతోషపఱుచుచున్నాఁడు. ''శగ్ంస్య పశూన్మే గోపాయ'' ఇతి ఆహ=ఋత్విజులచే ప్రశంసించఁబడుచున్న ఓ ఆహవనీయాగ్ని! నా పశువులను రక్షింపుమని మంత్రము చెప్పినది. ఏతేన=ఈ చెప్పుటచే, పశూనేవ=పశువులనే, స్నుణోతి=యజమానుఁడు సంతోషపఱుచుచున్నాఁడు. ''సప్రథ సభాం మే గోపాయ'' ఇతి ఆహ=కీర్తితో కూడియున్న ఓ సభ్యాగ్ని! నా సభను రక్షింపుమని మంత్రము చెప్పినది. ఏతేన=ఈ చెప్పుటచే, సభామ్=సభను, ఇన్ద్రియమ్=ఇంద్రియమును, స్నుణోతి=సంతోషపఱుచుచున్నాఁడు. ''అహీ బుధ్నియ మన్త్రం మే గోపాయ'' ఇతి ఆహ=జగదాది వ్యక్తమూలమందు పుట్టిన ఓ ఆవసథ్యాగ్ని! నా ఋగాది మంత్రమును రక్షింపుమని మంత్రము చెప్పినది. ఏతేన=ఈ చెప్పుటచే, మన్త్రమ్=ఋగాది మంత్రమును, శ్రియమ్=శ్రీని, స్నుణోతి=సంతోషపఱుచుచున్నాఁడు.

తాత్పర్యము : స్పష్టము. మంత్రమునందు ''తానిన్ద్రియావతః''అని అభిహితమగుటవలన ఇంద్రియప్రీతి కలుగుచున్నది. ''సా హి శ్రీః'' అని అభిహిత మగుటవలన శ్రీతి ప్రీతి కలుగుచున్నది. ఇవట ''అథర్వా పితు'' మిత్యాది మంత్రముల తాత్పర్యము క్రమముగ చూపఁబడినది.

5. మంత్రము : యదన్వాహార్యపచనే కన్వాహార్యం పచన్తి ।తేన సో కస్యాభీష్టః ప్రీతః ।యద్గార్హపత్య ఆజ్య మధిశ్రయన్తి సంపత్నీ ర్యాజయన్తి।తేన సో కస్యాభీష్టః ప్రీతః ।యదాహవనీయే జుహ్వతి (౫) ।తేన సో కస్యాభీష్టః ప్రీతః ।యత్సభాయాం విజయన్తే ।తేన సో కస్యాభీష్టః ప్రీతః। యదావసథే కన్వగ్ం హరన్తి ।తేన సో కస్యాభీష్టః ప్రీతః ।తథా కస్య సర్వే ప్రీతా అభీష్టా ఆధీయన్తే, ఇతి ।

అర్థము : అన్వాహార్యపచనే=దక్షిణాగ్నియందు, అన్వాహార్యమ్=అను దక్షిణై ఆహరించఁబడునట్టి ఓదనమును (అన్నము), పచన్తి యత్=పచనము చేయుచున్నచో, తేన=ఆ ఓదన పాకముచే, సః=ఆ దక్షిణాగ్ని, అస్య=ఈ యజమానునకు, అభీష్టః=అభీష్టుఁడు, ప్రీతః=సంతుష్టుఁడును, భవతి=అగుచున్నాఁడు. గార్హపత్యే=గార్హపత్యాగ్నియందు, ఆజ్యమ్=ఘృతమును, అధిశ్రయన్తి యత్=వెచ్చఁబెట్టినను, పత్నీః=దేవపత్నులను, సంయాజయన్తి యత్=బాగుగ యజింపఁజేసినను, తేన=ఆ ఆజ్య విలాపముచేతను, దేవపత్నులను, బాగుగ యజింపఁజేయుటచేతను, సః=ఆ గార్హపత్యాగ్ని, అస్య=ఈ యజమానునకు, అభీష్టః, ప్రీతః, భవతి.

ఆహవనీయే=ఆహవనీయాగ్నియందు, జుహ్వతి యత్=ఆజ్యమును హోమము చేయుచున్నచో, తేన=ఆ హోమముచే, సః=ఆ ఆహవనీయాగ్ని, అస్య=ఈ యజమానునకు అభీష్టః, ప్రీతః, భవతి. సభాయామ్=ద్యూత సభయందు, విజయన్తే యత్=విజయమును పొందుచున్నచో, తేన=ఆ విజయముచే, సః=ఆ సభ్యాగ్ని, అస్య=ఈ యజమానునకు, అభీష్టః, ప్రీతః, భవతి. ఆవసథే=ఆవసథాగ్నియందు,అన్నమ్=అన్నమును, హరన్తి యత్=తీసికొనుచున్నచో, తేన=ఆ అన్నహరణముచే, సః=ఆ ఆవసథాగ్ని, అస్య, అభీష్టః, ప్రీతః, భవతి. తథా=ఆ విధముగ, అస్య=ఈ యజమానునకు, సర్వే=సర్వాగ్నులు, ప్రీతాః=సంతుష్టులు, అభీష్టాః=అభీష్టులు నై, ఆధీయన్తే=అధానము చేయఁబడినవారగుచున్నారు.

తాత్పర్యము : దర్శపూర్ణమాస కర్మయందు ఋత్విజులకు అనుదక్షిణై తీసికొని రాఁబడు (ఆహరించఁబడు) ఓదనము (అన్నము) అన్వాహార్య మనఁబడుచున్నది. ఆ అన్వాహార్యము ఏ యగ్నియందు పచనము చేయఁబడునో, ఆ అగ్ని అన్వాహార్యపచనమనఁబడును. ఆ అన్వాహార్య పచనాగ్నియే దక్షిణాగ్ని. ఆ ఓదన పాకముచే ఉపయుక్తుఁడగుటవలన ఆ దక్షిణాగ్ని ఈ యజమానునకు అభీష్టుఁడు నగును. ఈ యజమానుని పరిచర్యచే సంతుష్టుఁడు కూడ నగును. గార్హపత్యాగ్నియందు అజ్యము వెచ్చఁబెట్టఁబడును. దేవపత్నులు యజింపఁబడుదురు. పత్నీ సంబంధమువలన, గృహపతితోఁ గూడియుండుటచే ఈ యగ్ని గార్హపత్యాగ్ని యనఁబడుచున్నాఁడు. ఆహవనీయాగ్నియందు ప్రధానాహుతి హోమము చేయఁబడును కనుక ఆ యగ్ని ఆహవనీయాగ్ని యనఁబడుచున్నాఁడు. సభయందు ద్యూత విజయమువలన అభీష్టుఁడు,ప్రీతుఁడునగు అగ్ని సభ్యాగ్ని యనఁబడుచున్నాఁడు. ఆవసథాగ్నియందు అన్నమును సంస్కరించి సభాసదులకై తీసికొనివత్తురు కనుక ఆ యగ్ని ఆవసథ్యాగ్ని యనఁబడుచున్నాఁడు. పూర్వోక్త ప్రకారముగ సర్వాగ్నులు ఈ యజమానునకు ప్రీతిపూర్వకముగ అభీష్టమును సంపాదించుచు అధానము చేయఁబడుచున్నారు. ఇచట పంచాగ్నులకు పృథగుపయోగమును చూపుచు, తత్ప్రశంస చేయఁబడినది.

6. మంత్రము : ప్రవసథ మేష్యన్వేవ ముపతిష్ఠేతైకమేకమ్ ।యథా బ్రాహ్మణాయ గృహవాసినే పరిదాయ గృహానేతి ।తాదృగేవ తత్, ఇతి ।

అర్థము : (అహితాగ్నిః=అహితాగ్ని,) ప్రవసథమ్=ప్రవాసమును, ఏష్యన్=పోఁబోవుచు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, ఏకమ్ ఏకమ్=ఒక్కొక్క అగ్నిని, ఉపతిష్ఠేత=''అథర్వా పితుం మే గోపాయ'' ఇత్యాది మంత్రములచే ఉపస్థానము (ప్రార్థన) చేయవలెను. యథా=ఏ విధముగ, గృహవాసినే=గృహమునందు ఉండునట్టి, బ్రాహ్మణాయ=బ్రాహ్మణునికొఱకు, గృహాన్=గృహములను, పరిదాయ=అప్పగించి (అధీనము చేసి), ఏతి=గ్రామాంతరమునకు వెళ్లుచున్నాఁడో, తత్=ఆ ఉపస్థానము, తాదృగేవ=అటువంటిదియే.

తాత్పర్యము : అహితాగ్ని గ్రామాంతరమునకు పోవునపుడు పూర్వమువలె ''అథర్వా పితుమ్'' ఇత్యాది మంత్రములచే ఒక్కొక్క అగ్నిని ఉపస్థానము చేయవలెను. పూర్వమువలె ననఁగా అధాన కాలమునందు ఉపస్థానము చేసిన విధముగనని యర్థము. లోకమునందు కూడ గృహస్వామి యొకఁడు మఱియొక బ్రాహ్మణుని గృహ రక్షణమునకై తన గృహమునందు నివసింపఁజేసి, ఆ బ్రాహ్మణునకు గృహము నధీనము చేసి, నీవే దీనిని రక్షింపుమని వేడుకొని గ్రామాంతరమునకు పోవుట యెటువంటిదో, ఆ ఉపస్థానము అటువంటిదే యని గ్రహించవలెను. పూర్వము 'ప్రజాపతి ర్విరాజः క్రమేణాథర్వా పితు మిత్యాది మన్త్రై ర్విరాజం పరిగృహీతవాన్' అను అర్థవాదము రెండవ మంత్రమున చెప్పఁబడినది. ఆ అర్థవాదముచే అధానకాలీనమైన ఉపస్థానముయొక్క విధిని ఊహించుకొనవలెను. ఇచట పూర్వోక్తములైన ''అథర్వా పితుమ్'' ఇత్యాది మంత్రములచే ఉపస్థానము చేయవలె ననెడి విధి చెప్పఁబడినది.

7. మంత్రము : పునరాగత్యోపతిష్ఠతే ।సా కభాగేయ మేవైషాం తత్ ।సా తత ఊర్ధ్వా కక్రోహత్ ।సా రోహిణ్యభవత్ ।తద్రోహిణ్యై రోహిణిత్వమ్। రోహిణ్యా మగ్ని మాదధీత ।స్వ ఏవైనం యోనౌ ప్రతిష్ఠిత మాధత్తే ।ఋధ్నోత్యేవ (౬), ఇతి ।

ఏషా పశూన్నే గోపాయేతి ప్రవిశ్య పశూన్నే గోపాయేత్యాహ జుహ్వతి తిష్ఠతే సప్త చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమప్రపాఠకే దర్శోకనువాకः ॥ ౧౦ ॥

8. మంత్రము : బ్రహ్మ సంధత్తం కృత్తికాసూద్ధన్తి ద్వాదశగు ప్రజాపతి ర్వావై దేవాసురా ఘుర్యం శిర ఇమే వై శమీగర్భా త్రజాపతిः స రిరిచానः స తపः స ఆత్మన్వీర్యం దశ ॥

బ్రహ్మ సంధత్తం తౌ దివ్యావథో శన్త్యాయ ప్రాచ్యేషాం యదుపర్యుపరి యత్పద్యः సో కస్యో వారో భూత్వా జగతీఖి రశీతిः॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ప్రథమప్రపాఠకः ॥ ౧ ॥

అర్థము : పునః=మఱల, ఆగత్య=వచ్చి, ఉపతిష్ఠతే='అథర్వా పితుమ్' ఇత్యాది మంత్రములచే అగ్న్యుపస్థానము చేయవలెను. సా ఇయమ్=ఆ యీ విరాడ్రూపయైన గోవు, ఏషామ్=ఈ పంచాగ్నులకు, అభాగా=భాగరహిత (ఉపయోగరహిత), అభూత్=అయెను. తత్=ఆ కారణమువలన, సా=ఆ విరాట్టు, తతः=ఆ ప్రదేశమునుండి, ఊర్ధ్వా=ఊర్ధ్వ అయి, అరోహత్=దివిని అరోహించెను. సా=దివి నారోహించిన ఆ విరాట్టు, రోహిణీ=రోహిణీ నక్షత్రము, అభవత్=అయెను. తత్=దివి నారోహించుటవలన, రోహిణ్యై=రోహిణీ నక్షత్రమునకు, రోహిణిత్వమ్=రోహిణీ అను పేరు, సంపన్నమ్= సంపన్నమైనది. రోహిణ్యామ్=రోహిణీ నక్షత్ర యుక్త కాలమందు, అగ్నిమ్=అగ్నిని, ఆదధీత=అధానము చేయవలెను.స్వే యోనౌ ఏవ =స్వీయ కారణమునందే, ఏనమ్=ఈ అగ్నిని,

ప్రతిష్ఠితమ్=ప్రతిష్ఠితునిగా. ఆధత్తే=అహితాగ్ని ఆధానము చేసినవాఁడగుచున్నాఁడు. ఏనేన=ఈ ఆధానముచే. ఋధ్నోతి=సమృద్ధుఁ డగుచున్నాఁడు. (విరాట్టు సమృద్ధిని పొందుచున్నది.)

తాత్పర్యము : గ్రామాంతరమునుండి వచ్చి ఆహితాగ్ని ఆధానము చేయఁబడిన అగ్నులను మఱల కూడ ''అథర్వ పితుమ్'' ఇత్యాది మంత్రములచే సేవించవలెను (ఉపస్థానము చేయవలెను). ''అథర్వ పితుమ్'' ఇత్యాదులు ప్రత్యేకముగ ఉపస్థాన మంత్రములు. సంధ్యోపస్థాన మంత్రము మాత్రము ద్వితీయ ప్రపాఠకమునందు ''పఞ్చధాऽగ్నీ న్వ్యక్రామత్ విరాట్ సృష్ట్వా ప్రజాపతేః। ఊర్ధ్వాऽऽరోహ ద్రోహిణీ। యోని రగ్నేః ప్రతిష్ఠితిః'' అని అమ్నాతమైనది. ఆ సంధ్యోపస్థాన మంత్ర తాత్పర్యము ఈ మంత్రమునందు 'సాऽభాగేయమ్' ఇత్యాదికముచే చెప్పఁబడినది.

ప్రజాపతి సృష్ట యైన గోరూపధారిణియగు విరాట్టు అప్పుడు అగ్నులకు భాగరహిత యైనది. అనఁగా-అన్వాహార్యం పచన్త్యాజ్య మధిశ్రయ స్థీత్యాద్యుపయోగము (అన్వాహార్యపచనముదక్షిణాగ్నికి, ఆజ్యవిలాపము గార్హపత్యాగ్నికి అని) అగ్నులకు చెప్పఁబడిన విధముగ విరాజమానయైన గోరూప ధారిణికి ఏ ఒక ఉపయోగము కూడ చెప్పఁబడలేదు. అందువలన ఆ విరాట్టు భాగరహితయై ఊర్ధ్వాభిముఖియగుచు దివి నారోహించి రోహిణీ నక్షత్రమైనది. 'రోహితితి' రోహిణి అను వ్యుత్పత్తిచే రోహిణి అను పేరు నిష్పన్న మైనది. ఇట్లు కాఁగా రోహిణీ నక్షత్రమందు అగ్న్యాధానము చేయుటచే రోహిణి విరాడ్రూపమున అగ్నికారణ మగుటవలన స్వకారణ మందే అగ్ని ప్రతిష్ఠితుఁడై అహితుఁ డగుచున్నాఁడు. ఈ విధముగ ఉపయుక్త మగుటచే విరాట్టు సభాగ యగుచున్నది. ఆధానము చేసినయతఁడును సమృద్ధిని పొందుచున్నాఁడు. కనుకనే ''యో రోహిణ్యా మగ్నీ మాధత్తే। ఋధ్నోత్యేవ।'' అని ద్వితీయానువాకము నందు విహితమైనది. ఇవట తద్విధ్యనువాదమునే విరాణ్మంత్రము ప్రశంసించఁబడినది.

దశమానువాకము సమాప్తము.

ప్రథమ ప్రపాఠకము పరిసమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ద్వితీయఃప్రపాఠకఃప్రథమోఽనువాకఃప్రథమోఽనువాకఃప్రథమోఽనువా

తాత్పర్యము: విశ్వానరులకు హితకారియైన అగ్నివైశ్వానరాగ్ని. అట్టి వైశ్వానరాగ్ని యొక్క స్వరూపమును భూమియందంతటను, ప్రసరింపఁజేయునట్టి యీసుక సుఖకరముగ మా దేవయజన ప్రవేశమును ప్రవేశించుఁగాక. దేవయజన ప్రవేశమును వైఖానసుని త్రవ్వి అచట ఉదకములను ప్రోక్షించవలెనని ప్రథమ ద్వితీయ మంత్రములందు చెప్పఁబడినది. ఖనన విధి, ఉదకావోక్షణ విధులు తృతీయానువాకమునందు అభిహితము లైనవి. వీమ్మట ఆ దేవయజనము నిమిత్తము వీడు పార్థివ సంభారములు, అయిదు వానస్పత్య సంభారములు సంపాదించవలెనని '' సప్త పార్థివాస్సంభారా'' నిత్యాది శల్బసూత్రము చెప్పినది. ఆ విధముగనే తృతీయానువాకమునందు ఆ సంభారముల విధులు చెప్పఁబడినవి. ఆ సంభారముల నుపయోగించునపుడు పఠించవలసిన మంత్రములు ఈ యనువాకమునందు చెప్పఁబడినది. ఈ మంత్రము చదువుచు దేవయజన ప్రవేశమునైని ఇసుకను చల్లవలెను. పార్థివ సంభారములలో ఇది మొదటిది. పార్థివములనఁగా-పృథివికి సంబంధించినవి.

4. మంత్రము : యదిదం దివో యదదః పృథివ్యాः । సంజజ్ఞానే రోదసీ సంబభూవతుः । ఊషాన్పృష్ఠ మవతు కృష్ణమూషాः । ఇహోభయో ర్యజ్ఞియ మాగమిష్యాः ।

అర్థము : దివఃద్యులోక సంబంధియగు, యత్ ఇదమ్=ఏ యీ ఊషర రూపము, (పృథివ్యామ్=పృథివియందు, స్థాపితమ్=స్థాపించఁబడినదో,) పృథివ్యాఃపృథివి సంబంధియగు, యత్ అదఃఏ యీ కృష్ణ రూపము, (చన్ద్రమసి=చంద్రునియందు, స్థాపితమ్=స్థాపించఁబడినదో, తత్=ఆ రూపద్వయమును,) సంజజ్ఞానే=బాగుగ తెలిసికొనుచున్నవై, రోదసీ=ద్యావాభూములు, సంబభూవతుఃపర్యాయము సంగతము లైనవి. కృష్ణమ్=ద్యావాభూముల కృష్ణరూపము, ఊషాన్=ద్యులోక స్వరూప భూతములైన, ఊషములను, అవతు=రక్షించుఁగాక, ఉభయోఃద్యావాభూముల సంబంధియగు, కృష్ణవ్=కృష్ణరూపమును, అవస్థ=రక్షించుఁగాక, ఉభయోఃద్యావాభూముల సంబంధియగు, యజ్ఞియమ్=యజ్ఞయోగ్యమైన అంశద్వయము, ఇహ=ఈ దేవయజనమునందు, ఆగమిష్యాఃవచ్చుఁగాక. ఊషాఃచవుడు. ఊషరమ్=చవుటినేల.

తాత్పర్యము: ద్యులోక సంబంధియగు చవుడు పృథివియందు స్థాపించఁబడి ఆ ప్రదేశము చవుటినేల అయినది. పృథివి సంబంధియగు కృష్ణ (నలుపు) రూపము చంద్రునియందు స్థాపించఁబడినది. ఆ అంశద్వయమును బాగుగ తెలిసికొనినవగుచు ద్యావాభూములు పర్యాయము సంగతము లైనవి. ద్యావాభూముల కృష్ణరూపము ద్యులోక స్వరూపభూతములైన ఊషములను రక్షించుఁగాక. ఊషములు కృష్ణరూపమును రక్షించుఁగాక. ఉభయముల సంబంధియైన అంశద్వయము యజ్ఞయోగ్య మైనది. ఆ యజ్ఞయోగ్యమైన అంశద్వయము ఇచట దేవయజనమునందు వచ్చుఁగాక. ఈ మంత్రము చదువుచు దేవయజన ప్రవేశమునందు చవుడును పోయవలెను.

5. మంత్రము : ఊతీः కుర్వాణో యత్పృథివీ మచరత్ । గుహాకార మాఖురూపం ప్రతీత్య । తత్తే వ్యక్తమిహ సంభరన్తः । శతం జీవేమ శరదः సవీరాः ।

అర్థము : హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, ఆఖురూపమ్=మూషక రూపమును, ప్రతీత్య=పొంది (స్వీకరించి), గుహాకారమ్=పర్వత గుహాకారముగా, ఊతీః= బిలములను, కుర్వాణాఃచేయుచున్నవాఁడవై, పృథివీమ్=భూమిని (భూమియందు), అచరత్=సంచరించితివి వానిచే యేదికలదో, తత్=అచట, న్యక్తమ్=నిగూఢమైన, తే=నీయొక్క, (సారమ్=సారమును), ఇహ=ఈ దేవయజనమునందు, సంభరన్తఃసంపాదించుచున్నవారమై, (వయమ్=మేము,) శతం శరదఃశత సంఖ్యాక సంవత్సరము(లను)లు, జీవేమ=జీవింతుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు మూషక రూపమును ధరించి పర్వత గుహాయొక్క ఆకార మేర్పడునట్లుగా బిలములను చేయుచు భూమియందు సంచరించితివి కనుక ఆ బిలమునందు నిగూఢమైయున్న నీ సారమును సంపాదించుచున్నవారమై మేము శత సంవత్సరములు జీవింతుము గాక. ఈ మంత్రము చదువుచు ఎలుక కన్నములోని మట్టిని దేవయజన ప్రదేశమునందు పోయవలెను.

6. మంత్రము : ఊర్జం పృథివ్యా రస మాభరన్తः । శతం జీవేమ శరదः పురూచీः (౨) । వ్రీహి రనువిత్తం గుహాసు । శ్రోత్రం త ఉర్వ్యబధిరా భవామः ।

అర్థము : గుహాసు=భూచ్ఛిద్రములందు, వ్రీహిః=చీమలవంటి జంతువులచే, అనువిత్తమ్=అనుక్రమమున పొందఁబడినదియు, ఊర్జమ్=ఊర్జాది సమానమైన, పృథివ్యాఃభూమియొక్క, రసమ్=సారమైన వపా రూపమును, సంభరన్తఃసంపాదించుచున్నవారమై, వయమ్=మేము, పురూచీఃబహు భోగములను సంపాదించునట్టి, శతం శరదఃశత సంఖ్యాక సంవత్సరములు, జీవేమ=జీవింతుము గాక. హే ఉర్వి!=ఓ భూమీ!, తే=నీకు, శ్రోత్రమ్=శ్రోత్ర స్థానీయమైన వల్మీక వపను, ఆహార్త్య=తెచ్చి, వయమ్=మేము, అబధిరాఃఅనుపహత శ్రోత్రేంద్రియము కలవారము, భవామఃఅగుచున్నాము. వల్మీకవప=పుట్టమట్టి.

తాత్పర్యము : భూ సారమైన వల్మీకమును సంపాదించుచున్నవారమై మేము శతసంవత్సరములు జీవింతుము గాక. భూ సారమైన వల్మీక వప క్షీరాది సమానము. చీమలవంటి అల్పజంతువులచే క్రమముగ కూడఁబెట్టఁబడినది. శత సంవత్సరములు అనేక భోగ్యములను సంపాదించునట్టిది. ఓ భూమీ! నీకు శ్రోత్ర స్థానీయమైన వల్మీక వపను తెచ్చి మేము నిరుపహత శ్రోత్రేంద్రియము కలవారమగుచున్నాము. ఈ మంత్రము చదువుచు వల్మీక వపను దేవయజన ప్రదేశమునందు పోయవలెను.

7. మంత్రము : ప్రజాపతి సృష్టానాం ప్రజానామ్ । క్షుధోపహత్యై సువితం వో అస్తు । ఉపప్రభిన్న మిష మూర్జం ప్రజాభ్యः । సూదం గృహేభ్యో రస మాభరామి ।

అర్థము : ప్రజాపతిసృష్టానామ్=ప్రజాపతిచే సృజించఁబడిన, ప్రజానామ్=ప్రజలకు, క్షుధోపహత్యై=ఆకలి తీరుటకై, నఃమాకు సంబంధించిన, ఇషమ్=ఈ బురద, సువితమ్ అస్తు=సుస్థిగ ప్రాప్త మగుఁగాక. ఇషమ్=అన్నము, ఊర్జమ్=రసమును, ప్రజాభ్యఃప్రజలకొఱకు, ఉపప్రభిన్నమ్=అత్యంత సామీప్యముగా అయిన, సూదం రసమ్=పంకరూప సూదరసమును (బురదను), గృహేభ్యఃగృహములకొఱకు, అభరామి=ఇచటకు తీసికొనివచ్చుచున్నాను.

తాత్పర్యము: ప్రజాపతి సృజించిన ప్రజల ఆకలి తీరుటకై మాకు సంబంధించిన ఈ బురద (బురద) సుస్థిగ ప్రాప్త మగుఁగాక. అన్నము, రసమునను ఈ ఉభయము ప్రజలకొఱకు అత్యంతము ఏకీభూత పంకరూపమైనది. అట్టి బురదను అగ్నులకు అయతనములైన గృహములకొఱకు తెచ్చుచున్నాను. ఈ మంత్రము చదువుచు బురదను దేవయజన ప్రదేశమునందు పోయవలెను.

8. మంత్రము : యస్య రూపం బిభ్రదిమా మవిన్దత్ । గుహా ప్రవిష్టాగ్ం సరిరస్య మధ్యే । తస్యేదం విహత మాభరన్తः । అశ్మన్మయ్యా ర మస్యాం విధేమ (౩) ।

అర్థము : (పురా=పూర్వము, ప్రజాపతిః=ప్రజాపతి,) యస్య=ఏ వరాహమయొక్క, రూపమ్=రూపమును, బిభ్రత్=ధరించినవాఁడై, సరిరస్య=ప్రలయ కాలీన జలమునొక్క, మధ్యే=అంతర్భాగమునందు, గుహా=గోప్యమైన

పాతాళరూప స్థానమును, ప్రవిష్టామ్=ప్రవేశించిన, ఇమామ్=ఈ భూమిని, అవిన్దత=పొందెను. తస్య=ఆ వరాహముయొక్క, విహతమ్=మూతిచే త్రవ్వఁబడిన, ఇదమ్=ఈ మట్టిని అభరన్తఃహెచ్చుమన్నవారమై, వయమ్=మేము, అస్యామ్=ఈ పృథివియందు, అచ్ఛమ్బట్కారమ్=వైయర్థ్యము లేనివిధముగ, విధేమ=కర్మల నాచరింతుము.

తాత్పర్యము: పూర్వము ప్రజాపతి వరాహరూపమును ధరించి ప్రళయ కాలీన జలముయొక్క అంతర్భాగమున ఉన్నట్టి ఈ భూమిని పొందెను. ఈ యర్థము త్రిరాత్ర బ్రాహ్మణమునందు ఆ విధముగ స్పష్టముగ ప్రతిపాదించఁబడినది:- '' ఆపో వా ఇదమగ్రే సలిల మాసీ త్తస్మిన్ప్రజాపతి ర్వాయుర్భూత్వాఽచరత్స ఇమా మపశ్యత్తాం వరాహో భూత్వాఽహరత్'' పూర్వ మిది యంతయు సలిలమయముగా నుండెను. ప్రజాపతి ఆ సలిలమునందు వాయురూపమున సంచరించి ఈ భూమిని తెలిసికొని వరాహ రూపమును ధరించి ఆ భూమిని తెచ్చెను' అట్టి వరాహము తన మూతిచే మైకి వెల్లగించిన ఈ మృద్ద్రవ్యమును (మట్టిని) తెచ్చుచున్నవారమైమేము ఈ భూమియందువైయర్థ్యము లేనివిధముగ కర్మలనాచరింతుము.

9. మంత్రము : యత్పర్యపశ్య త్పరిరస్య మధ్యే ।ఉర్వీ మపశ్య జ్జగతః ప్రతిష్టామ్ ।తత్పుష్కరస్యా కయతనాద్ధి జాతమ్ ।పర్ణం పృథివ్యాః ప్రథనగ్ం హరామి ।

అర్థము : జగతఃస్థావర జంగమాత్మక జగత్తునకు, ప్రతిష్టామ్=ఆధారమైన, ఉర్వీమ్=భూమిని, (లబ్ధుకామఃపొంద నిచ్ఛ కలవాఁడై, ప్రజాపతిఃప్రజాపతి,) పరిరస్య మధ్యే=ప్రళయ కాలీన జలముయొక్క అంతర్భాగమున, యత్=ఏ పుష్కర పర్ణమును (తామరాకును), అపశ్యత్=చూచెనో, అయతనాత్ హి=జలమధ్యమున మునిగియున్న ఆధారమునుండి, జాతమ్=పుట్టినదియు, పృథివ్యాఃప్రథమ భూమికి, ప్రథనమ్=విస్తార స్థానమైనదియునగు, తత్ పుష్కరస్య పర్ణమ్=ఆ తామరాకును, హరామి=దేవయజన ప్రదేశమునందు పొందించుచున్నాను. హి శబ్దము ప్రసిద్ధిని సూచించునది.

తాత్పర్యము: ప్రజాపతి స్థావర జంగమాత్మక జగత్తునకు ఆధారమైన భూమిని పొంద నిచ్ఛ కలవాఁడై ప్రళయకాలీన జలాంతర్భాగమున పుష్కర పర్ణమును (తామరాకును) చూచెను. ఆ తామరాకు జలమధ్యమున నిమగ్నమైయున్న ఆధారమునుండినది కదా! మఱియు ప్రథమ భూమికి విస్తార స్థానమైనది. అట్టి తామరాకును దేవయజన ప్రదేశమునకు తెచ్చుచున్నాను. ఈ మంత్రము చదువుచు తామరాకును దేవయజన ప్రదేశమునకు తీసికొనిరావలెను.

10. మంత్రము : యాభి రదృగ్ంహ జ్జగతః ప్రతిష్టామ్ ।ఉర్వీ మిమాం విశ్వజనస్య భర్త్రీమ్ ।తా నఃశివాఃశర్కరాఃసన్తు సర్వాఃఇదమగ్రే సలిల మాసీ త్తస్మిన్ప్రజాపతి ర్వాయుర్భూత్వాఽచరత్స ఇమా మపశ్యత్తాం వరాహో భూత్వాఽహరత్'' పూర్వ మిది యంతయు సలిలమయముగా నుండెను. ప్రజాపతి ఆ సలిలమునందు వాయురూపమున సంచరించి ఈ భూమిని తెలిసికొని వరాహ రూపమును ధరించి ఆ భూమిని తెచ్చెను' అట్టి వరాహము తన మూతిచే మైకి వెల్లగించిన ఈ మృద్ద్రవ్యమును (మట్టిని) తెచ్చుచున్నవారమైమేము ఈ భూమియందువైయర్థ్యము లేనివిధముగ కర్మలనాచరింతుము.

అర్థము : జగతఃస్థావరాది జగత్తునకు, ప్రతిష్టామ్=ఆశ్రయమైనదియు, విశ్వజనస్యసర్వజనమునకు, భర్త్రీమ్=పోషకమునైన, ఇమామ్ ఉర్వీమ్=ఈ భూమిని, యాభిఃఏ సన్నని జాలచే, (ప్రజాపతిఃప్రజాపతి,) అదృంహత్=దృఢముంచెనో, తాఃఅటువంటి, శర్కరాఃక్షుద్ర పాషాణములు (సన్నని జాలు), సర్వాఃఅన్నియు, నఃమాకొఱకు, శివాఃసుఖప్రదములు, సన్తుఅగుఁగాక.

తాత్పర్యము: ప్రజాపతి స్థావర జంగమాత్మక జగత్తున కాశ్రయమైన ఈ భూమిని సన్నని జాలచే దృఢముగాఁ జేసెను. ఈ భూమి సస్యాది ద్వారా సర్వజనులను పోషించునట్టిది. అట్టిక్షుద్ర పాషాణములు (సన్నని జాలు) మాకు సుఖ ప్రదములగుఁగాక. ఈ మంత్రమును చదువుచు సన్నని జాలను దేవయజన ప్రదేశమునందు పోయవలెను.

11. మంత్రము : అగ్నేరేత శ్చత్వ్రగ్ం హిరణ్యమ్ ।అద్భ్యఃసంభూత మమృతం ప్రజాసు ।తత్సంభర న్నుత్తరతో నిధాయ (ళ) ।అతిప్రయచ్ఛన్దురితిం తరేయమ్ ।

అర్థము : అగ్నేఃఅగ్నియొక్క, రేతఃరేతస్సు, చత్వ్రమ్=వెండిగాను, హిరణ్యమ్=బంగారుగాను, అభూత్=అయినది. అద్భ్యఃఉదకములనుండి, సంభూతమ్=పుట్టినది. ప్రజాసు=ప్రజలయందు, అమృతమ్=అమృతమైనది. తత్=ఆ హిరణ్యమును,

సంభరన్=సంపాదించుచు, ఉత్తరతఃఅగ్నికి, ఉత్తరతఃఉత్తర పార్శ్వమునందు, నిధాయఉంచి, అతిప్రయచ్ఛన్=హిరణ్యము నతిక్రమించి, వెండిని ద్వేష్యుని కొసఁగుచు, అహమ్=నేను, దురితిమ్=దుర్గతిని, తరేయమ్=తరింతును.

తాత్పర్యము : హిరణ్యము అగ్నియొక్క రేతస్సు. అది అగ్నివలన అబ్దేవతలనుండి పుట్టినది. ప్రజలయందు అమృతమైనది (నాశనము లేనిది). నేను ఆ హిరణ్యమును సంపాదించుచు అగ్నికి ఉత్తర పార్శ్వమునందు ఉంచి ఆ హిరణ్య ప్రక్షేప స్థానము నతిక్రమించి ద్వేష్యునై ఒసఁగుచు దుర్గతిని తరింతును. అగ్నిరేతస్సు హిరణ్యమైన విషయము తృతీయానువాకమునందలి 2 వ మంత్ర వ్యాఖ్యానమున వివరించఁబడినది. ఈ మంత్రము చదువుచు అగ్నికి ఉత్తర పార్శ్వమున హిరణ్యము నుంచవలెను. దీనితో ఏడు పార్థివ సంభారముల ప్రక్షేపము పూర్తి అయినది. ప్రథమ ప్రపాఠకమందలి తృతీయానువాకమునందలి ఏతత్సంభార విధాయకములు.

12. మంత్రము : అశ్వే రూపం కృత్వా యదశ్వత్థే కేతిష్ఠఃసంవత్సరం దేవేభ్యో నిలాయ ।తత్తే న్యక్తమిహ సంభరన్తఃశతం జీవేమ శరదఃసవీరాఃహే అగ్నే!=ఓ అగ్నీ! త్వమ్=నీవు, యత్=ఎప్పుడు, అశ్వఃసన్=అశ్వమగుచు, రూపం కృత్వా=అశ్వ రూపమును చేసికొని, దేవేభ్యఃదేవతలనుండి, నిలాయ=గూఢముగ బయలువెడలి, సంవత్సరం=సంవత్సర కాలము, అశ్వత్థే=రావిచెట్టునందు, అతిష్ఠఃఉంటివో, తత్=అప్పుడు, తే=నీకు సంబంధించినదైన, న్యక్తమ్=రావిచెట్టునందు నిగూఢమై యున్న తేజస్సును, ఇహ=ఈ యజ్ఞభూమియందు, సంభరన్తఃసంపాదించుచున్నవారమై, సవీరాఃపుత్ర పౌత్రాదివీరులతో కూడినవార మగుచు, శతం శరదఃశత సంవత్సరములు, జీవేంతుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు నిగూఢముగ అశ్వరూపమును ధరించి దేవతలనుండి తొలఁగిపోయి రావిచెట్టునందు సంవత్సర కాలము నిరంతరముగ ఉన్నప్పుడు ఆ రావిచెట్టునందు నిగూఢమైయున్న నీ తేజస్సును సంపాదించినవారమై పుత్ర పౌత్రాదులతో కూడి శత సంవత్సరములు జీవింతుము. ఈ మంత్రమును చదువుచు వానస్పత్యములలో ఒకటియైన అశ్వత్థసమిధనుదేవయజన ప్రదేశమునందుంచవలెను. ప్రథమ ప్రపాఠకమునందలి తృతీయానువాకములోనిమంత్రములు వానస్పత్య సంభార విధాయకములు. ఈ యనువాకమందలి మంత్రములు ఆ సంభారములను ప్రక్షేపించునపుడు పఠించవలసినవి.

13. మంత్రము : ఊర్జఃపృథివ్యా అధ్యత్థితే కసి ।వనస్పతే శతవల్శో విరోహ ।త్వయా వయ మిష మూర్జం మదన్తఃరాయస్పోషేణ సమిషా మదేమ ।

అర్థము : హే వనస్పతే!=ఓ ఉదుంబర వృక్షమా? ఊర్జఃరస నిమిత్తమువలన, పృథివ్యాఃఅధి=భూమికి పైని, ఉత్థితఃఅసి=మొలచినదాన వగుచున్నావు. శతవల్శఃశత శాఖా యుక్తమై, విరోహమణుల విశేషముగ ప్రాదుర్భవించుము. త్వయా=నీచే, (ఉపకృతాఃఉపకృతులమైన,) వయమ్=మేము, ఇషమ్=అన్నమును, ఊర్జమ్=రసమును, మదన్తఃహర్ష పుదస్సరముగపొందినవారమై, రాయస్పోషేణ=ధనపుష్టిచేతను, సమిషా=సమీచినమైన అన్నముచేతను, మదేమమణుల సంతుష్టుల మగుదుము. ఉదుంబరము=మేడిచెట్టు.

తాత్పర్యము : ఓ ఉదుంబర వృక్షమా! నీవు రసము నిమిత్తమువలన రస సిద్ధై భూమిపైని మొలచితివి. కనుక మాచే ఛేదించఁబడినదాన వైనను మఱల శత శాఖా యుక్తమై బహుఫలముగ ప్రాదుర్భవించుము. నీచే ఉపకారము పొందిన మేము అన్నమును, రసమును హర్షపురస్సరముగ పొందినవారమై ధనపుష్టితోడను, సమిచినమైన అన్నముతోడను కూడినవారమై మఱల హృష్టుల మగుదుము. ఈ మంత్రము చదువుచు ఉదుంబర సమిధను దేవయజన ప్రదేశమునం దుంచవలెను.

14. మంత్రము : గాయత్రియా ప్రియమాణస్య యత్తే (గ్ం)। పర్ణ మపత త్తృతీయస్యై దివో కధిఁ। సో కయం పర్ణఃసోమపర్ణాద్ధి జాతఃఁ।
తతో హరామి సోమపీథస్యావరుద్ధ్యై। దేవానాం బ్రహ్మవాదం వదతాం యత్। ఉపాశృణోఃసుశ్రవా వై త్రకోసి। తతో
మామావిశతు బ్రహ్మవర్చసమ్। తత్సంభరగ్ం స్తదవరున్ధీయ సాక్షాత్।

అర్థము : హే సోమ!=ఓ సోమమా!, తృతీయస్యై దివఃఅధి=మూఁడవదైన దివియొక్క ఉపరిభాగమున, గాయత్రియా=గాయత్రీ దేవతచే, ప్రియమాణస్య=బలవంతముగ తీసికొనిరాఁబడిన, తే=నీయొక్క, యత్ పర్ణమ్=ఏ పర్ణము (ఆకు), అపతత్=భూమియందు పడెనో, సఃఅయం పర్ణఃఁ=ఆ యీ పలాశ వృక్షము, సోమపర్ణాత్ జాతఃహి=సోమపర్ణమునుండి పుట్టినదని 'పర్ణ' అను నామధేయము చేతనే ప్రసిద్ధమైనది. తతఃఁ=ఆ కారణమువలన, సోమపీథస్య=సోమపానమయొక్క అవరుద్ధ్యై=సిద్ధికై, హరామి=నిన్ను ఇచ్చటకు తెచ్చుచున్నాను. కించ=మఱియు, బ్రహ్మవాదమ్=ఆత్మవిషయ సంవాదమును, వదతామ్=చేయుచున్న, దేవానామ్=దేవతల సంబంధమైన బ్రహ్మవాదమును, ఉపాశృణోఃయత్=సమీపమున వినియుంటివి కావున, శ్రుశ్రువాఃవై=శ్రుశ్రువ అను నామముచేతనే, శ్రుతఃఅసి=ప్రసిద్ధ మగుచున్నావు. తతఃఁ=ఆ కారణమువలన, మామ్=నన్ను, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసము, ఆవిశతు=ప్రవేశించుఁగాక. తత్=అటువంటి పర్ణ నామకమైన సంభారమును, సంభరన్=సంపాదించుచున్న నేను, సాక్షాత్=విలంబము లేకుండ, అవరున్ధీయ=పొందుదును.

తాత్పర్యము : ఓ సోమమా! భూలోకమునుండి వరుసలో మూఁడవదైన దివిపైని గాయత్రి దేవతచే బలాత్కారముగ తీసికొని రాఁబడుచున్న నీయొక్క ఆకు (పర్ణము) భూమియందు పడి పలాశ వృక్షమైనది. ఆ యీ పలాశ వృక్షము సోమపర్ణమునుండి పుట్టినదను విషయము పలాశ వృక్షమునకుఁ గల 'పర్ణ' అను నామధేయముచేతనే ప్రసిద్ధ మైనది. మఱియు మోదుగు చెట్టు నీడయందు కూర్చుండి అత్యవిషయ సంవాదము చేయుచున్న దేవతలయొక్క బ్రహ్మవాదమును నీవు వినుటవలన నీకుఁ గల 'సుశ్రవ' నామధేయముచేతనే నీవు ప్రసిద్ధమైతివి. అందువలన అటువంటి నిన్ను తెచ్చుటయందు ప్రవృత్తుఁడనైన నాయందు బ్రహ్మవర్చసము ప్రవేశించుఁగాక. అటువంటి పర్ణమనెడి సంభారమును తెచ్చుచున్న నేను ఆలస్యము లేకుండనే బ్రహ్మవర్చసమును పొందుదును. ఈ మంత్రము చదువుచు పలాశ సమిధను దేవయజన ప్రదేశమునం దుంచవలెను.

15. మంత్రము : యయా తే సృష్టస్యాగ్నేః। హేతి మశమయ త్ప్రజాపతిఃఁ। తా మిమా మప్రదాహాయ (ఓ)। శమీగ్ం శాన్త్యై
హరామ్యహమ్।

అర్థము : హే శమీవృక్ష!=ఓ శమీవృక్షమా!, తే=నీయొక్క యయా=ఏ శాఖచే (కొమ్మచే), ప్రజాపతిఃఁ=ప్రజాపతి, సృష్టస్య=తనచే సృజించఁబడిన, అగ్నేః=అగ్నియొక్క, హేతిమ్=ప్రదాహ రూపమైన అయుధమును, అశమయత్=శాంతింపఁజేసెనో, తామ్ ఇమాం శమీమ్=ఆ యీ శమీ శాఖను, అప్రదాహాయ=పూర్వ దాహముయొక్క శాంతికొఱకు, శాన్త్యై=ఇక

పిమ్మట దాహము లేకుండుటకొఱకును, అహమ్=నేను, హరామి=యజ్ఞభూమియందు తెచ్చుచున్నాను. శమీ వృక్షము=జమ్మిచెట్టు.

తాత్పర్యము : ఓ శమీవృక్షమా! నీ కొమ్మచే ప్రజాపతి తాను సృష్టించిన అగ్నియొక్క ప్రదాహ మనెడి అయుధమును శాంతింపఁజేసెను. ఆ యీ జమ్మికొమ్మను పూర్వపు అగ్ని దాహము శాంతింపఁబడుటకు, పిదపనంతరము అగ్నిదాహము శాంతింపఁబడుటకును యజ్ఞభూమియందు తీసికొనివచ్చుచున్నాను. ఈ మంత్రము చదువుచు యజ్ఞభూమియందు జమ్మికొమ్మను ఉంచవలెను.

16. మంత్రము : యత్తే సృష్టస్య యతఃఁ। వికఙ్కతం భా ఆర్ఛజ్జాతవేదఃఁ। తయా భాసా సంమితఃఁ। ఉరుం నో లోక మనుప్రభాహి।

అర్థము : హే జాతవేదఃఁ!=ఓ అగ్నీ!, సృష్టస్య=ప్రజాపతిచే సృష్టించఁబడినవాఁడవును, యతఃఁ=శీఘ్రముగ పోవుచున్నవాఁడవునగు, తే=నీయొక్క, భాఃఁ=దీప్తి, వికఙ్కతమ్=వికంకత వృక్షమును (పుల్లవెలఁగ చెట్టును), అర్ఛత్=పొందెనో, తయా భాసా=ఆ దీప్తిచే, సంమితఃఁ=కూడినవాఁడవగుచు, నఃఁ=మాకొఱకు, ఉరుమ్=విస్తీర్ణమైన, లోకమ్=స్థానమును, అనుప్రభాహి=అనుక్రమమున ప్రకాశింపఁజేయుము.

తాత్పర్యము : ఓ అగ్నీ! ప్రజాపతిచే సృష్టించఁబడి శీఘ్రముగ పోవుచున్న నీ దీప్తి పుల్లవెలఁగ చెట్టునందు ప్రవేశించినది. ఆ దీప్తితో కూడినవాఁడ వగుచు మాకొఱకు విస్తీర్ణమైన స్థానమును ప్రకాశింపఁజేయుము. ఈ మంత్రము చదువుచు పుల్లవెలఁగ చెట్టు కొమ్మను యజ్ఞభూమియందు ఉంచవలెను.

17. మంత్రము : యత్తే తాన్తస్య హృదయ మాచ్ఛిన్న ర్ఛాతవేదఃఁ। మరుతో కద్భిస్తమయిత్వా। ఏతత్తే తదశనేఃసంభరామి। సాత్మా అగ్నే
సహృదయో భవేహ।

అర్థము : హే జాతవేదఃఁ!=ఓ అగ్నీ!, (పురా కదాచిత్=పూర్వ మొకప్పుడు,) మరుతఃఁ=దేవతలు, అద్భిఃఁ=ఉదకములచే, తే=నీయొక్క, తామ్=ఈ జ్వాలను, తమయిత్వా=శమింపఁజేసి, తాన్తస్య=గ్లానిని పొందిన, తే=నీయొక్క, యత్ హృదయమ్=ఏ హృదయమును, ఆచ్ఛిన్నత్=అంతటను ఛేదించిరో, తత్ ఏతత్ తే=ఆ యీ నీ హృదయమును, అశనేఃపీడగునుండి, అహమ్=నేను, సంభరామి=సంపాదించుచున్నాను. హే అగ్నే!=ఓ అగ్నీ!, ఇహ=ఈ దేవయజనమునందు, త్వమ్=నీవు, సాత్మా=సత్స్వరూపుఁడవు, సహృదయఃఁ=హృదయ సహితుఁడవును, భవ=అగుము.

తాత్పర్యము : ఓ అగ్నీ! పూర్వ మొకప్పుడు దేవతలు విద్వేషమువలన ఉదకములచే నీ జ్వాలను శమింపఁజేసి గ్లానిని పొందిన నీ హృదయమును ఛేదించిరి. అప్పుడు ఆ హృదయము పీడగును ప్రవేశించినది. ''సాకానిరభవత్''='ఆ జ్వాల పీడగు ఆయెను' అని పూర్వము (కాం. 1. ప్ర. 1 అను. 3.) బ్రాహ్మణమునఁ జెప్పఁబడినది. నేను ఆ నీ హృదయమును పీడగునుండి తెచ్చుచున్నాను. కనుక ఓ అగ్నీ! నీవు ఈ యజనమునందు సత్స్వరూపుఁడవు, హృదయ సహితుఁడవును కమ్ము. ఈ మంత్రము చదువుచు పీడగుపాటు పొందిన చెట్టుయొక్క కొమ్మను దేవయజన ప్రదేశమునందుంచవలెను. పీడగుపాటు పొందిన చెట్టుయొక్క కొమ్మను తెచ్చుటవలన అగ్నియొక్క హృదయమును తెచ్చినట్లు అగును. కనుక ఆ అగ్నిని ఈ దేవయజనమునందు హృదయ సహితుని కమ్మని ప్రార్థించుట యుక్తము. ఈ చెప్పఁబడిన మంత్రములం దన్నిటియందును ప్రథమ ప్రపాఠకమునందలి తృతీయానువాకమునందు చెప్పఁబడిన బ్రాహ్మణమును అనుసంధానము చేసికొనవలెను.

18. మంత్రము : చిత్రియా దశ్తా త్సంభృతా బృహత్యఃఁ (ఏ)। శరీర మభిసగ్ంస్కృతాఃస్థ। ప్రజాపతినా యజ్ఞముఖేన సంమితాఃఁ।
తిస్రస్త్రివృద్భి ర్మిథునాఃప్రజాత్యై।

అర్థము : (హే సమిధః! =ఓ సమిధలారా!, యూయమ్=మీరు,) చిత్రియాత్=చిత్రియమైన, అశ్వత్థాత్=రావిచెట్టునుండి, సంభృతాః=నాచే సంపాదించఁబడినవారు, (అతః ఏవ=కనుకనే,) బృహత్యాఃపూజింపఁదగినవారును, శరీరమ్=శరీరమును, అభిసంస్కృతాః=చరుగతమైన ఆజ్యమునందు త్రిప్పుటచే అంతటను సంస్కార యుక్తులును, స్థ=అగుచున్నారు. కించ=మఱియు, ప్రజాపతినా=ప్రజాపతి రూపమైన, యజ్ఞముఖేన=ప్రాదేశమాత్ర యజ్ఞపురుష ముఖముతో, సంమితాః=సమానములైన, త్రిసృః=మూఁడు సమిధలు, త్రైధ్యాఃభవిష్య దాహవనీయాది రూపమునే, త్రిగుణులైన అగ్నులతో కూడ, ప్రజాత్వై=ప్రజోత్పత్తికై, మిథునాఃమిథునము లైనవి. చిత్రియాశ్వత్థము=గ్రామ తటాకాదులకు చిహ్నముగా ప్రసిద్ధమైన రావిచెట్టు చిత్రియ నామకమైన అశ్వత్థము.

తాత్పర్యము : ఓ సమిధలారా! మీరు చిత్రియాశ్వత్థమునుండి నాచే సంపాదించఁబడినవారు, కనుకనే పూజ్యులు, మీ శరీరమును చరుహవిస్సునందలి ఆజ్యమునందు త్రిప్పుటచే అంతటను సంస్కార యుక్తులు నగుచున్నారు. మఱియు ప్రజాపతి రూపమైన (ప్రాదేశమాత్రమైన) యజ్ఞపురుష ముఖముతో సమానములైన మూఁడు సమిధలు రాఁబోవునట్టి ఆహవనీయాద్యగ్నుల రూపమునే త్రిగుణులైన అగ్నులతో కూడ ప్రజోత్పత్తికై మిథునము లైనవి. అనంతరము బ్రహ్మోదన శేషమును సంస్కరించి దానియందు ఆజ్యశేషమును పోసి ఆ ఆజ్యమునందు పలాశ సహితములైన మూఁడు అశ్వత్థ సమిధములను ముంచి అర్థము లగునట్లుగా త్రిప్పవలెను.

19. మంత్రము : అశ్వత్థా ధ్వవ్యవాహాద్ధి జాతామ్। అగ్నేస్తమాం యజ్ఞియాగ్ం సంభరామి। శాన్తయోనిగ్ం శమీగర్భమ్। అగ్నయే ప్రజనయితవే।

అర్థము : హవ్యవాహాత్=అగ్నిరూపమైన, అశ్వత్థాత్=రావిచెట్టునుండి, జాతామ్=పుట్టినదియు, శాన్తయోనిమ్=శాంతమును, అగ్నికి కారణమును, శమీగర్భమ్=శమీవృక్షమునే చుట్టుకొనఁబడిన అశ్వత్థమునుండి పుట్టుటచే శమీగర్భమును, యజ్ఞియామ్=యజ్ఞార్హమును, అగ్నేః తనూమ్=అగ్నికి శరీరమునైన అరణిని, ప్రజనయితవే అగ్నయే=ప్రజోత్పాదనముకొఱకు, సంభరామి=సంపాదించుచున్నాను.

తాత్పర్యము : అగ్నిరూపమైన అశ్వత్థమునుండి పుట్టిన అరణిని అగ్న్యుత్పాదనమునకై సంపాదించుచున్నాను. అగ్ని అశ్వరూపమును ధరించి సంవత్సర కాలము అశ్వత్థమునం దుండుటవలన అశ్వత్థము అగ్నిరూపముగా వర్ణించఁబడినది. యజ్ఞార్హమైన అగ్ని శరీరము లౌకిక దాహ పాకాదులకు హేతు వగును. అరణీ రూప యజ్ఞార్హ తనువు మాత్రము దాహ పాకాదు లభివ్యక్తములు కాకపోవుటచే శాంత మైనది. అగ్న్యుత్పాదక మగుటచే యోని యైనది. శమీ వృక్షముతో పెనవేసికొనిన అశ్వత్థమునుండి పుట్టుటచే శమీగర్భ మైనది. ఇటువంటి అరణిని అగ్న్యుత్పాదనమునకై సంపాదించుచున్నాను. ''ఆయుర్మయి ధేహ్యాయు ర్యజమానే'' అను కల్పసూత్రోక్త మంత్రమును పఠించుచు అరణులను అభిమంత్రించవలెను.

20. మంత్రము : యో అశ్వత్థః శమీగర్భః। ఆరురోహ త్వే స చా। తం తే హరామి బ్రహ్మణా (ఏ)। యజ్ఞియైః కేతుభిః సహ।

అర్థము : హే అరణీ!=ఓ అరణీ!, త్వే=నీవు నిమిత్త మగుచుండఁగా, శమీగర్భఃశమి లోపలఁగలిగిన, యఃఅశ్వత్థఃవీ అశ్వత్థ వృక్షము, అస్తి=కలదో, సఃచా (చ)=అదియు, అరురోహ=ప్రవృద్ధ మైనదో, తమ్=అటువంటి అశ్వత్థమును, తే=నీ కొఱకు, బ్రహ్మణా=మంత్రముచే, యజ్ఞియైఃకేతుభిఃసహ=యజ్ఞార్హములైన లాంఛనములతోడను, అభిమంత్రణాది వక్ష్యమాణ సంస్కారములతోడను కూడ, హరామి=యజ్ఞభూమియందు తెచ్చుచున్నాను.

తాత్పర్యము : ఓ అరణీ! నీకారణమున ప్రవృద్ధమైన శమీగర్భమగు అశ్వత్థమును నీకొఱకు మంత్రముచే యజ్ఞార్హములైన లాంఛనములతో కూడను, అభిమంత్రణాది వక్ష్యమాణ సంస్కారములతో కూడను యజ్ఞభూమియందు తెచ్చుచున్నాను. అరణిని తీసికొని రాకుండ అభిమంత్రించుట సాధ్యము కాదు కనుక, అర్థక్రమము ననుసరించి యీ మంత్రము ''అశ్వత్థా

ధ్వవ్యవాహాద్ధి'' అను మంత్రముకంటె పూర్వభావి యని గ్రహించవలెను. ఈ మంత్రము పఠించుచు అరణిని యజ్ఞభూమియందు తేవలెను.

21. మంత్రము : యం త్వా సమభరన్ జాతవేదః। యథాశరీరం భూతేషు న్యక్తమ్। స సంభృతఃసీద శివఃప్రజాభ్యఃఉరుం నో లోక మనునేషి విద్వాన్।

అర్థము : హే జాతవేదఃఓ అగ్నే!, భూతేషుప్రాణులయందు, యథాశరీరమ్=ఆ యా శరీరముల నతిక్రమించక, న్యక్తమ్=బొదర్యాగ్ని రూపముచే నిగూఢుఁడవైన, యం త్వా=ఏ నిన్ను, ఋత్విజఃఋత్విక్కులు, సమభరన్=సంభార యుక్తునిగాఁ జేసిరో, సఃఅటువంటి నీవు, సంభృతఃసంభారములతో కూడినవాఁడవు, ప్రజాభ్యఃప్రజలకొఱకు, శివఃసుఖప్రదుఁడవునై, ఇహఈ దేవయజన స్థానమునందు, సీదకూర్చుండుము, విద్వాన్=సర్వ లోకాభిజ్ఞుఁడవైన, త్వమ్=నీవు నఃమాకొఱకు, ఉరుమ్=విస్తీర్ణమైన, లోకమ్=స్థానమును, అనునేషిఅనుక్రమముగ సంపాదించుము.

అర్థము : ఓ అగ్నే! నీవు ప్రాణులందు ఆ యా శరీరముల ననుసరించి జాఠరాగ్ని రూపమున నిగూఢముగ ఉన్నవాఁడవు. అటువంటి నిన్ను ఋత్విజులు సంభార యుక్తునిగాఁ జేసిరి. అటువంటి నీవు సంభారములతోఁ గూడిన వాఁడవును, ప్రజలకు సుఖప్రదుఁడవు నగుచు ఈ దేవయజన స్థానమునందు కూర్చుండుము. సర్వలోకజ్ఞుఁడవైన నీవు మాకొఱకు విస్తీర్ణమైన స్థానమును (లోకమును) చేయుము. ఈ మంత్రము చదువుచు అరణినుండి అగ్నిని సంపాదించి దేవయజనమునం దుంచవలెను.

22. మంత్రము : ప్ర వేధసే కవయే మేధ్యాయ। వచో వన్దారు వృషభాయ వృష్ణే। యతో భయ మభయం తన్నో అస్తు। అవ దేవాన్యజే హేడ్యాన్।

అర్థము : వేధసేకర్మద్వారా జగత్తును ధరించువాఁడును, కవయేవిద్వాంసుఁడును (సర్వజ్ఞుఁడును), మేధ్యాయయజ్ఞయోగ్యుఁడును, వృషభాయదేవశ్రేష్ఠుఁడును, వృష్ణేకోరికలను వర్షించువాఁడునగు, (మహ్యమేఅగ్నికొఱకు,) వన్దారునమస్కార శీలమైన, వచఃవాక్కు, ప్రారభ్యమ్=ప్రారంభించఁబడినది. ప్రాణినామ్=ప్రాణులకు, యతఃవీ నరకమువలన, భయమ్=భయము, అస్తి=కలదో, తస్మాత్=ఆ నరకమువలన, నఃమాకు, అభయమ్=అభయము, అస్తుఅగుఁగాక. హేడ్యాన్=క్రోధయోగ్యులైన, దేవాన్=మాకు విరోధులైన దేవతలను, అవయజే=నశింపజేయుచున్నాను.

అర్థము : అగ్నికి నమస్కారమును ప్రారంభించినాము. ఆ అగ్ని కర్మద్వారా జగత్తును ధరించువాఁడు. విద్వాంసుఁడు (సర్వజ్ఞుఁడు), యజ్ఞయోగ్యుఁడు. దేవతలలో శ్రేష్ఠుఁడు. కోరికల నొసఁగువాఁడు. ప్రాణులకు భయమును కలుగఁజేయునట్టి నరకమువలన మాకు భయము లేకుండుఁగాక. క్రోధయోగ్యులైన అస్మద్విరోధి దేవతలను నశింపఁజేయుదును. ఈ మంత్రమును చదువుచు బ్రహ్మోదనమునుండి దర్విలోనికి కొంత భాగమును తీసికొని అగ్నియందు హోమము చేయవలెను. దర్వి= హోమ సాధన విశేషము.

23. మంత్రము : సమిధా కగ్నిం దువస్యత (ఏ)। ఘృతైర్బోధయతాతిథిమ్। ఆస్మిన్హవ్యా జుహోతన ఇతి।

అర్థము : హే ఋత్విజఃఓ ఋత్విజులారా!, సమిధాఃఈ ఉంచఁబడుచున్న సమిధచే, అగ్నిమ్=అగ్నిని, దువస్యత=తృప్తిపఱచుఁడు. అతిథిమ్=వైశ్వదేవాంతమునందు వచ్చిన బ్రాహ్మణునివలె పూజనీయుఁడైన ఈ అగ్నిని,

ఘృతైః=ఆజ్యములచే. బోధయత=దీపింపఁజేయుఁడు. అస్మిన్=ఈ అగ్నియందు హవ్యా (ని)=హవిస్సులను, ఆజుహోతన=అంతటను హోమము చేయుఁడు.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! ఈ ప్రకృష్యమాణ సమిధచే అగ్నిని సంతోషముఁజుఁడు. వైశ్వదేవాంతమందు వచ్చిన బ్రాహ్మణునివలె పూజనీయుఁడైన ఈ యగ్నిని ఆజ్యములచే దీపింపఁజేయుఁడు. ఈ యగ్నియందు హవిస్సులను అంతటను హోమము చేయుఁడు. ''గాయత్రివి బ్రాహ్మణస్యాదధ్యాత్'' =బ్రాహ్మణుని నిమిత్తము గాయత్రి ఋక్కుచే సమిధల నగ్నియం దాధానము చేయవలెనని పూర్వము బ్రాహ్మణమునందు చెప్పఁబడినది. అందు ఇది ప్రథమ ఋక్కు.

24. మంత్రము : ఉప త్వాఽగ్నే హవిష్మతీః । ఘృతాచీర్యన్తు హర్యత । జుషస్వ సమిధో మమ, ఇతి ।

అర్థము : హే హర్యత అగ్నే!=ఓ సేవింపఁదగిన అగ్నీ!, హవిష్మతీః=బ్రహ్మోదన మనెడి హవిస్సు కలవియు, ఘృతాచీః=ఘృతముతో కూడినవియునగు ఈ సమిధలు, త్వా=నిన్ను, ఉపయన్తు=పొందుఁగాక. మమ=నా యొక్క, సమిధః=సమిధలను, జుషస్వ=ప్రీతితో సేవింపుము.

తాత్పర్యము : సేవింపఁదగిన ఓ అగ్నీ! ఈ సమిధలు నిన్ను పొందుఁగాక. ఈ సమిధలు బ్రహ్మోదన మనెడి హవిస్సు కలవి. ఘృతముచే తడిసినవి. నా సమిధలను ప్రీతితో సేవింపుము. ఇది ద్వితీయ గాయత్రి ఋక్కు.

25. మంత్రము : తం త్వా సమిద్భి రఙ్గిరః । ఘృతేన వర్ధయామసి । బృహచ్ఛోచా యవిష్ఠ్య, ఇతి ।

అర్థము : హే అఙ్గిరః!=అంగ సౌష్ఠవము కలిగిన ఓ అగ్నీ! తమ్=సర్వకర్మలందు ప్రసిద్ధుఁడవైన అటువంటి, త్వా=నిన్ను, సమిద్భిః=సమిధలచేతను, ఘృతేన=ఘృతముచేతను, వర్ధయామసి=వృద్ధి నొందించుచున్నాము. హే యవిష్ఠ్య!=యువతముఁడవైన ఓ అగ్నీ!, బృహత్=గొప్పగా, శోచా (చ)=దీపింపుము.

తాత్పర్యము : అంగ సౌష్ఠవ యుక్తుఁడవైన ఓ అగ్నీ! నీవు సర్వకర్మలందు ప్రసిద్ధుఁడవు. అటువంటి నిన్ను సమిధలచేతను, ఆజ్యము (ధార)లచేతను మేము వృద్ధిపొందించుచున్నాము. యువతముఁడవైన ఓ యగ్నీ! గొప్పగా దీపింపుము. ఇది తృతీయ గాయత్రి ఋక్కు.

26. మంత్రము : సమిధ్యమానః ప్రథమో ను ధర్మ్యః । సమక్తుభి రజ్యతే విశ్వవారః (౧౦) । శోచిష్కేశో ఘృతనిర్ణిక్పావకః । సుయజ్ఞో అగ్నిర్యజథాయ దేవాన్, ఇతి ।

అర్థము : సమిధ్యమానః=సర్వ యజమానులచే అంతటను బాగుగ దీపింపఁజేయఁబడుచున్నవాఁడును, ప్రథమః=సర్వదేవతలలో అవశ్యముగ ప్రథమమున ఉండువాఁడును, ధర్మ్యః=విశ్వమును ధరింపఁజేయువాఁడును, విశ్వవారః=అనిష్టమును సర్వమును నివారింప సమర్థుఁడును, శోచిష్కేశః=జ్వాలలుకేశస్థానీయములుగాఁ గలవాఁడును, ఘృతనిర్ణిక్=ఘృతముచే నిర్మోషముగ తెలియఁబడువాఁడును, పావకః=శోధకుఁడును, సుయజ్ఞః=శోభనములైన జ్యోతిష్టోమాది యజ్ఞములకు హేతువునను, అగ్నిః=ఈ అగ్ని, దేవాన్=దేవతలను, యజథాయ=యజించుటకై (పూజించుటకై), అక్తుభిః=ఘృతముచే తడిసిన సమిధలచే, సమజ్యతే=బాగుగ అభివ్యక్తుఁడగుచున్నాఁడు, దీపింపఁబడుచున్నాఁడు.

తాత్పర్యము : సమిధ్యమానేత్యాది విశేషణ విశిష్టుఁడైన ఈ యగ్ని దేవతలను యజించుటకై ఘృతముచే తడిసిన సమిధలచే దీపింపఁజేయఁబడుచున్నాఁడు. లేదా అభివ్యక్తుఁ డగుచున్నాఁడు. ''త్రిష్టుగ్వై రాజన్యస్య'' =త్రిష్టుగ్యక్కులచే

రాజునిమిత్తము సమిధల నగ్నియం దాధానము చేయవలెనని బ్రాహ్మణమునందు చెప్పఁబడినది. అందు ఇది ప్రథమ త్రిష్టుప్ ఋక్కు.

27. మంత్రము : ఘృతప్రతీకో ఘృతయోని రగ్నిః । ఘృతైః సమిద్ధో ఘృత మస్యన్నమ్ । ఘృతప్రుషస్త్వా సరితో వహన్తి । ఘృతం పిబ న్సుయజా యక్షి దేవాన్, ఇతి ।

అర్థము : అగ్నిః=ఈ యగ్ని, ఘృతప్రతీకః=ఘృతము ముఖముగాఁ గలవాఁడు. ఆ యా ఆహుతులందు ఘృతమును త్రాగునని యర్థము. ఘృతయోనిః=ఘృతమే జ్వాలోత్పత్తి కారణముగాఁ గలవాఁడు. ఘృతైః=ఆజ్యములచే, సమిద్ధః=బాగుగ జ్వలింపఁజేయఁబడినవాఁడు. అస్య=ఈ యగ్నికి, అన్నమ్ (అపి)=అన్నము కూడ, ఘృతమ్ (ఏవ)=ఆజ్యమే. హే అగ్నే!=ఓ అగ్నీ!, ఘృతప్రుషః=ఆజ్యబిందు యుక్తములైన, సరితః=నదులు, త్వా=నిన్ను, వహన్తి=వహింపుచున్నవి. ఘృతమును స్రవించునట్టి నదులయందు వాయువుచే ఘృత బిందువులు తీరమునందు స్రవరింపుచుండును. అటువంటి నదులందు మునిగినవాఁడవై నీవు విహరించుమని యర్థము. (తథావిధస్త్వమ్=అటువంటి నీవు,) ఘృతమ్=మేమొసఁగిన ఘృతమును, పిబన్=త్రాగుచు, సుయజా=శోభన యజ్ఞముచే, దేవాన్=దేవతలను, యక్షి=పూజించుము.

తాత్పర్యము : తాత్పర్యము అర్థమునందు వివరించఁబడినది. ఇది ద్వితీయ త్రిష్టుగ్యక్కు.

28. మంత్రము : ఆయుర్దా అగ్నే హవిషో జుషాణః । ఘృతప్రతీకో ఘృతయోని రేధి । ఘృతం పీత్వా మధు చారుగవ్యమ్ । పితేవ పుత్ర మభిరక్షతా దిమమ్ (౧౦), ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ అగ్నీ!, హవిషః జుషాణః=హవిస్సులను సేవించుచున్నవాఁడవును, ఘృతప్రతీకః=ఘృతము ముఖముగాఁ గలవాఁడవును, ఘృతయోనిః= ఘృతము జ్వాలోత్తి కారణముగాఁ గలవాఁడవు నగుము, ఆయుర్దాః=ఆయుష్ప్రదుఁడవు, ఏధి=అగుము. (తథా=ఆ విధముగ,) మధు=మధురమును, చారుగవ్యమ్=రమణీయ గో సంబంధి రసమునైన, ఘృతమ్=ఘృతమును, పీత్వా=త్రాగి, పుత్రమ్=పుత్రుని, పితేవ=తండ్రివలె, ఇమమ్=ఈ యజమానుని, అభిరక్షతాత్=అంతటను రక్షించుము. ఏధి. ''అస=భువి''అను ధాతువునకు లోట్టునందు మధ్యమ పురుషైకవచనము.

తాత్పర్యము : స్పష్టము. ఇది తృతీయ త్రిష్టుగ్యక్కు.

29. మంత్రము : త్వామగ్నే సమిధానం యవిష్ఠ । దేవా దూతం చక్రిరే హవ్యవాహమ్ । ఉరుఞ్జయసం ఘృతయోని మాహుతమ్ । శ్వేషం చక్షు ర్ధధిరే చోదయన్వతి, ఇతి ।

అర్థము : హే యవిష్ఠ! అగ్నే!=యువతముఁడవైన ఓ యగ్నీ!, సమిధానమ్=ప్రకాశించుచున్న, త్వామ్=నిన్ను, దేవాః=దేవతలు, హవ్యవాహమ్=హవిస్సును వహించునట్టి, దూతమ్=దూతనుగా, చక్రిరే=చేసిరి. ఉరుఞ్జయసమ్=గొప్పవైన శత్రువులను పరిభవించుటలు కలవాఁడవును, ఘృతయోనిమ్=ఘృతమునే ఉత్పన్నమైన జ్వాలలు కలవాఁడవును, ఆహుతమ్=అహుతులచే ఆరాధించఁబడినవాఁడవును, శ్వేషమ్=దీపించుచున్నవాఁడవునగు, త్వామ్=నిన్ను, చోదయన్వతి=విధాయక వాక్య యుక్తమైన కర్మయందు, చక్షుః=చక్షుస్థానీయునిగా, దధిరే=స్థాపించిరి (చేసిరి).

తాత్పర్యము : యువతముఁడవైన ఓ యగ్నీ! దేవత లందఱు ప్రకాశించుచున్న నిన్ను హవిస్సును వహించునట్టి దూతనుగాఁ జేసిరి. నీవు శత్రువులను గొప్పగా పరిభవించువాఁడవు. నీ జ్వాలలు ఘృతముచే ఉత్పన్నము లగును. ఆహుతులచే

అరాధించఁబడువాఁడవు. దీప్యమానుఁడవు. అట్టి నిన్ను విధాయక వాక్య యుక్తమైన కర్మయందు చకుస్పానీయునిగాఁ జేసిరి. లోకమునందు చకువుచే రూపము ప్రకాశింపఁబడువిధముగ నీచే విధిహోర్త్రములైన కర్మలు సంపాదించఁబడుచున్నవని యర్థము. ''జగతీఛి వైశ్యస్య'' అను బ్రాహ్మణమునందు వైశ్యుని నిమిత్తము జగతీ ఋక్కుంచే సమిధల నగ్నియం దాధానము చేయవలెనని చెప్పఁబడినది. అందు ఇది ప్రథమ జగతీ ఋక్కు.

30. మంత్రము : త్వామగ్నే ప్రదివ ఆహుతం ఘృతేన సుమ్నాయవఃసుసమిధా సమీధిరే।స వావృధాన ఓషధీభి రుక్షితఃఁ।ఉరు జ్రయాగ్ంసి పార్థివా వితిష్ఠమే, ఇతి।

అర్థము : సుమ్నాయవఃసుఖమును కోరునట్టి ఋత్విజులు, ప్రదివే=ప్రకృష్టమైన స్వర్గముకొఱకు (ప్రకృష్ట స్వర్గ నిమిత్తముగ), హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వామ్=నిన్ను, ఘృతేన=ఘృతముచే, ఆహుతమ్=అంతటను ఆరాధితునిగా, సుసమిధా=శోభనమైన సమిధచే, సమీధిరే=బాగుగ దీపింపఁజేసిరి. సఃఁ=అటువంటి నీవు, ఓషధీభిఃఁ=ఓషధ్యుపలక్షితములైన ఘృతాదులచే, వావృధానఃఁ=అత్యంతము వృద్ధినొందుచున్నవాఁడవు, ఉక్షితఃఁ = ఘృతముచే తడుపఁబడినవాఁడవునై, పార్థివా (ని)=పార్థివములైన, జ్రయాంసి=బాధకములను, ఉరు=అత్యంత విస్తీర్ణములనుగా, వితిష్ఠమే=స్థాపించుము.

తాత్పర్యము : ఓ అగ్నీ!, ఋత్విజులు తమకు సుఖమును కోరుకొనుచున్నవారై ప్రకృష్టమైన స్వర్గముకొఱకు (స్వర్గము నిమిత్తముగాని) నిన్ను ఘృతముచే ఆరాధునిగా శోభనమైన సమిధచే బాగుగ దీపింపఁజేసిరి. అటువంటి నీవు ఓషధ్యాదులచే అత్యంతము వృద్ధినొందుచున్నవాఁడవును, ఘృతముచే తడుపఁబడినవాఁడవై పార్థివములైన బాధకములను అత్యంత విస్తీర్ణములనుగా స్థాపించుము. ఇది ద్వితీయ జగతీ ఋక్కు.

31. మంత్రము : ఘృతప్రతీకం చ ఋతస్య ధూర్షదమ్।అగ్నిం మిత్రం న సమిధాన ఋఞ్జతే (౧౨)।ఇన్ధానో అక్రో విదథేషు దీద్యత్।శుక్రవర్ణాముదు నో యగ్ంసతే ధియమ్, ఇతి।

అర్థము : హే ఋత్విగ్యజమానాఃఁ!=ఓ ఋత్విగ్యజమానులారా! ఋతస్య=(మీకు సంబంధించిన) యజ్ఞముయొక్క, ధూర్షదమ్=భారమునందు ఉంటున్న (యజ్ఞ నిర్వాహకుఁడైన), ఘృతప్రతీకమ్ అగ్నిమ్=ఘృతము ముఖముగాఁ గల, అగ్నిమ్=అగ్నిని, సమిధానఃఁ=దీపింపఁజేయుచు, (అయమ్ అధ్వర్యుఃఁ=ఈ అధ్వర్యుఁడు,) మిత్రం న=మిత్రునివలె, ఋఞ్జతే =అలంకరించుచున్నాఁడు. ఇన్ధానఃఁ=స్వయముగ దీపించుచున్నవాఁడు, అక్రఃఁ=ఎవనిచేతను ఆక్రమించఁబడనివాఁడునగు, అయమ్=ఈ యగ్ని, విదథేషు=కర్మలయందు, దీద్యత్=మమ్ము ప్రకాశింపఁజేయుచు, నఃఁ=మాయొక్క, శుక్రవర్ణామ్=నిర్మల రూపమైన, ధియమ్=ప్రజ్ఞను, ఉదుయంసతే=అత్యంతము అభివృద్ధిచేయుచున్నాఁడు.

తాత్పర్యము : ఓ ఋత్విగ్యజమానులారా! మీ యజ్ఞముయొక్క భారమును వహించుచున్నవాఁడును, ఘృతము ముఖముగాఁగల వాఁడునగు అగ్నిని దీపింపఁజేయుచు ఈ అధ్వర్యుఁడు మిత్రునివలె అలంకరించుచున్నాఁడు. ఈ యగ్ని స్వయముగ దీపించుచున్నవాఁడు. ఒకనిచేతను ఆక్రమించఁబడనివాఁడు. అటువంటి యీ అగ్ని కర్మలయందు మమ్ము ప్రకాశింపఁజేయుచు నిర్మల రూపమైన మా ప్రజ్ఞను అత్యంతము వృద్ధిచేయుచున్నాఁడు. ఇది తృతీయ జగతీ ఋక్కు.

32. మంత్రము : ప్రజా అగ్నే సంవాసయ।ఆశాశ్చ పశుభిఃసహ।రాష్ట్రాయస్మా ఆధేహి।యాన్యాస న్నవితుఃసవే।

అర్థము : హే అగ్నే!=ఓ అజమా! (మేఁకా!), ప్రజాఃఁ=మా ప్రజలను, పశుభిఃసహ=మా పశువులతోఁ గూడ, ఆశాశ్చ=దిక్కులందు ఉంటున్న ప్రాణులను కూడ, సంవాసయ=సంవాసనముచే పాలించుము. యానిరాష్ట్రాణి=ఏరాష్ట్రములు, సవితుఃసవే=పరమేశ్వరునియొక్క ఆజ్ఞయందు, ఆసన్=ఉన్నవో, తాని=ఆ రాష్ట్రములను, అస్మై=ఈ యజమానుని కొఱకు, అధేహి=అంతటను సంపాదించుము.

భావార్థము : ఓ మేఁకా! మా ప్రజలను, దిక్కులందు ఉంటున్న ప్రాణులను మా పశువులతోఁ గూడ బాగుగ నివసింపఁజేయుటచే పాలించుము. పూర్వము పరమేశ్వరుని ఆజ్ఞయందు ఉన్న రాష్ట్రములను ఈ యజమానునికొఱకు అంతటను సంపాదించుము. ''అగ్నేయీ వా ఏషా యదజా'' 'ఈ మేఁక అగ్ని సంబంధిని'యని శ్రుత్యంతరమునందు చెప్పఁబడుటవలన, మేఁక అగ్నితో కూడ ప్రజాపతి ముఖమునుండి పుట్టుటవలనను ఇచట అగ్ని శబ్దముచే అజము సంబోధించఁబడుచున్నది. ఈ మంత్రము చదువుచు నల్ల మేఁకను బంధించవలెను.

33. మంత్రము : మహీ విశ్నీ సదనే ఋతస్యార్వాచీ ఏతం ధరుణే రయీణామ్।అన్తర్వత్నీ జన్యం జాతవేదసమ్।అధ్వరాణాం జనయథఃపురోగామ్ (౧౩)।

భావార్థము : రయీణాం ధరుణే=ధనములను సంపాదించునట్టి, హే అరణీ!=ఓ అరుణులారా!, మహీ=పూజనీయులు, విశ్నీ=ప్రజలను పాలించువారును, అర్వాచీ=అభిముఖులు నగుచు, ఋతస్య=యజ్ఞముయొక్క, సదనే=స్థానమునందు, ఏతమ్=రండు. అన్తర్వత్నీ=గర్భిణులైన మీరు, జన్యమ్=జనయితయగు నగ్నిని, జాతవేదసమ్=పుట్టినవారిని తెలిసికొనువానినిగాను, అధ్వరాణామ్=యజ్ఞములకు, పురోగామ్=పురోగామినిగాను, జనయథఃఁ=పుట్టించుఁడు. (లోడర్థమున లట్ ప్రయుక్త మైనది. ఏతమ్ ఆఙ్ పూర్వక 'ఇణ్=గతౌ' ఇతి ధాతోఃఁ లోటి మధ్యమ పురుష ద్వివచనమ్.)

భావార్థము : ధనములను సంపాదించునట్టి ఓ అరణులారా! మీరు పూజనీయులు, ప్రజలను పాలించువారు, అభిముఖులు నగుచు యజ్ఞముయొక్క స్థానమునందు రండు. గర్భిణులైన మీరు పుట్టునటువంటి అగ్నిని పుట్టినవారినితెలిసికొనువానినిగాను, యజ్ఞములకు అగ్రగామినిగా పుట్టించుఁడు. ఈ మంత్రమును చదువుచు యజమానుఁడు యజ్ఞస్థానమునందు తీసికొనిరాఁబడుచున్న అరణులను ప్రతీక్షించవలెను.

34. మంత్రము : అరోహతం దశతగ్ం శక్వరీ ర్యమ।ఋతేనాగ్న ఆయుషా వర్చసా సహ।జోగ్జీవన్త ఉత్తరా ముత్తరాగ్ం సమామ్।దర్శమహం పూర్ణమాసం యజ్ఞం యథా యజై।

భావార్థము : హే అరణీ!=ఓ అరణులారా!, మమ=నాయొక్క, శక్వరీఃఁ దశతమ్=శక్తియుక్తములైన అంగుళుల యొక్క దశసంఖ్యాయుతమైన వర్ణమును, అరోహతమ్=అరోహించుఁడు. హే అగ్నే!=అరణి గర్భమునందలి అగ్నీ!, త్వమపి=నీవు కూడ, ఋతేన=యజ్ఞముతోను, ఆయుషా=నాయొక్క అయువుతోను, వర్చసా సహ=బలముతోను కూడ, అరోహ=అరోహించుము, వయమ్ =మేము, జోక్=దీర్ఘకాలము, జీవన్తఃఁ=జీవించుచున్నవారమై, ఉత్తరామ్ ఉత్తరాం సమామ్=ఉత్తరోత్తర సంవత్సర కాలమును సంపూర్ణముగా, అహమ్=నేను, యథా=ఏ విధముగ, దర్శం పూర్ణమాసం యజ్ఞమ్=దర్శ యాగమును, పూర్ణమాస యజ్ఞమును, యథా=ఏ విధముగ, యజై=యాగము చేయుదునో, తథా అరోహ=అ విధముగ అరోహించుము.

భావార్థము : ఓ అరణులారా! శక్తిమంతములైన నా పది వ్రేళ్ల సమూహము నెక్కుఁడు. అరణి గర్భస్థుఁడైన ఓ అగ్నీ! మేము దీర్ఘకాలము జీవించుచున్నవారమై ఉత్తరోత్తర సంవత్సరమునందు విచ్ఛేదము లేనివిధముగ దర్శ పూర్ణమాస యాగముల నేవిధముగ

ననుష్ఠింతునో, ఆ విధముగ నీవు కూడ యజ్ఞములోను, నా దీర్ఘాయువులోను, బలములోను కూడ అంగుళీ దశకము నారోహించుము. ఈ మంత్రమును పఠించుచు అరణులను హస్తములతో పట్టుకొనవలెను.

35. మంత్రము : ఋత్వియవతీ స్థో అగ్నిరేతసా ।గర్భం దధాథాం తే వామహం దదే ।తత్పత్నీం యద్వీరం బిభృథుః । వీరం జనయిష్యథుః ।

తే మత్రాతః ప్రజనిష్యేథే ।తే మా ప్రజాతే ప్రజనయిష్యథుః (౧౪) ।ప్రజయా పశుభి ర్బ్రహ్మవర్చసేన సువర్గే లోకే ।

అర్థము : హే అరణీ!=ఓ అరణులారా!, యువామ్=మీరు, ఋత్వియవతీ=ప్రజననాభిముఖ గర్భము కలవారును, అగ్నిరేతసా=అగ్నియే రేతో రూపమున గర్భముగాఁ గలవారును, స్థః=అగుచున్నారు. తాదృశ్యౌ యువామ్=అటువంటి మీరు, గర్భమ్=గర్భమును, దధాథామ్=పోషించుఁడు. తే వామ్=అటువంటి మిమ్ము, అహమ్=నేను, (ఆ) దదే=తీసికొనుచున్నవాఁడ నగుచున్నాను. వీరమ్=కర్మలందు శూరుఁడైన పుత్రుని, బిభృథుః=ధరించుచున్నారు. (అతః=ఈ కారణమువలన,) వీరం జనయిష్యథుః యత్=శూరుని పుట్టించుఁగల రనుట యేది కలదో, తత్=ఆ మాట, సత్యమ్=యథార్థము. తే=అటువంటి మీరు, వామ్=నిమిత్త మాత్రుఁడనై నావలన, ప్రాతః=మఱునాటి ప్రాతఃకాలమునందు, ప్రజనిష్యేథే=వహ్నిని ఉత్పాదింపఁజేయుఁగలరు. ప్రజాతే=వహ్నిని ఉత్పాదింపఁజేసిన వారైన, తే=ఆ మీరు కూడ, ప్రజనిష్యథుః=ప్రకృష్టముగ జనింపఁజేయువానిని చేయుఁగలరు. అతః=ఈ కారణమువలన, అహమ్=నేను, స్వర్గే లోకే=స్వర్గలోకమునందు, ప్రజయా=పుత్ర పౌత్రాది సంతానముతోను, పశుభిః=పశువులతోను, బ్రహ్మవర్చసేన=బ్రహ్మవర్చసముతోను, (యుక్తుఁ=కూడినవాఁడను, భవిష్యామి=కాఁగలను).

తాత్పర్యము : ఓ అరణులారా! మీరు ప్రకృష్ట జననమునకు అభిముఖమైన గర్భము కలవారును, అగ్నియే రేతో రూపమున గర్భముగాఁ గలవారును అగుచున్నారు. అటువంటి మీరు గర్భమును పోషించుఁడు. అటువంటి మిమ్ము నేను తీసికొనినవాఁడ నగుచున్నాను. మీరు కర్మలందు శూరుఁడైన పుత్రుని ధరించుచున్నారు కనుక వీరుని ఉత్పాదింపఁజేయుఁగల రనుట సత్యము. మిథ్య కాదు. నేను నిమిత్త మాత్రముగ ఉండఁగా మఱునాటి ప్రాతఃకాలమునందు అగ్నివిధములచేత వహ్నిని పుట్టించఁగలరు. వహ్నిని కలుగఁజేసిన మీరు కూడ ప్రకృష్ట జనయితను చేయఁగలరు. కావున నేను స్వర్గలోకమునందు ప్రజా పశు బ్రహ్మవర్చసములతో కూడినవాఁడను కాఁగలను. ఈ మంత్రమును చదువుచు యజమానుఁడు తాను స్వీకరించిన అరణులను అభిమంత్రించవలెను.

36. మంత్రము : అన్వతా త్సత్య ముపైమి ।మానుష ద్దైవ్య ముపైమి ।దైవీం వాచం యచ్ఛామి ।

అర్థము : అన్వతాత్=అగ్నిరాహిత్య లక్షణమైన అన్వతమునుండి, సత్యమ్=అగ్నిమత్వ లక్షణమైన సత్యమును, ఉపైమి=పొందుచున్నాను. మానుషాత్=మనుష్యాచరణమునుండి, దైవ్యమ్=దేవయోగ్యమైన ఆచరణమును, ఉపైమి=పొందుచున్నాను. దైవీమ్=దేవసంబంధినియైన, వాచమ్=వాక్కును, యచ్ఛామి=నియతముగ చేయుచున్నాను.

తాత్పర్యము : ఇప్పుడు నేను 'అగ్ని లేనివాఁడను'అను అన్వతమునుండి 'అగ్ని కలవాఁడను' అను సత్యమును పొందుచున్నాను. మనుష్యాచరణమువలన దేవయోగ్యమైన అచరణమును పొందుచున్నాను. దేవసంబంధినియైన వాక్కును నియతముగఁ జేయుచున్నాను. సంస్కృత భాషచేతనే వ్యవహరించుచున్నానని అర్థము. ఈ మంత్రము చదివి వాజ్ఞియము మనెడి వ్రతమును స్వీకరించవలెను. సంస్కృత భాషనే మాట్లాడవలెనని యర్థము.

37. మంత్రము : శల్కైరగ్నిమిన్ధానః ।ఉభౌ లోకౌ సనేమహమ్ ।ఉభయో ర్లోకయో ర్ఋద్ధ్యై ।అతి మృత్యుం తరామ్యహమ్ ।

అహమ్=నేను, శల్కైఃకాష్ఠలేశములచే, అగ్నిమ్=అగ్నిని, ఇన్ధానఃప్రజ్వలింపఁజేయుచు, ఉభౌ లోకౌ=ఇహలోక పరలోకములను, సనేమ్=బాగుగ జయింతును. ఉభయోఃలోకయోఃఆ రెండు లోకములందు, ఋద్ధ్యై=సమృద్ధిని పొంది, అహమ్=నేను, మృత్యుమ్=మృత్యువును, అతితరామి=అతిశయముగ తరించుచున్నాను.

నేను కాష్ఠలేశములచే అగ్నిని ప్రజ్వలింపఁజేయుచు ఇహలోక పరలోకములను రెండింటిని బాగుగ జయింతును. ఆ ఉభయ లోకములందు సమృద్ధుఁడనై మృత్యువు నతిశయముగ తరింతును. ఈ మంత్రము చదువుచు యజమానుఁడు రాత్రి యంతయు అగ్నిని సమిధలచే (చిదుగులచే) జ్వలింపఁజేయుచు నుండవలెను.

38. మంత్రము : జాతవేదో భువనస్య రేతఃఇహ సిఞ్చ తపసో యజ్ఞనిష్కృతే (౧౫) ।అగ్నిమశ్వాదధి హవ్యవాహమ్ ।శమీగర్భా జ్జన

యన్యో మయోభూః ।

యఃఏ అధానము చేయఁదగిన అగ్నిమయోభూఃసుఖమును కలుగఁజేయువాఁడై, హవ్యవాహమ్=హవిస్సును వహించునట్టి, అగ్నిమ్=అగ్నిని, శమీగర్భాత్=అరణీ రూపమైన శమీగర్భమునుండి, జనయన్=పుట్టింప నిచ్ఛ కలవాఁడో, హే జాతవేదఃబ్రహ్మోదనమునకు సంబంధించిన అటువంటి ఓ యగ్ని! యత్=ఏ రేతస్సు, తపసఃఈ సంతాపనమువలన, జనిష్యతే=పుట్టఁగలదో, భువనస్య=సర్వలోకమునకు, రేతఃకారణమైన ఆ అధాతవ్యాగ్ని రూప రేతస్సును, ఇహ=ఈ అరణులందు, సిఞ్చ=సేచనము చేయుము.

ఓ బ్రాహ్మోదనికాగ్నీ! సర్వలోకమునకు కారణ భూతమును, ఆధానము చేయఁదగిన అగ్నియొక్క రూపమునైన రేతస్సును ఈ అరణులందు సేచనము చేయుము (చల్లుము). ఆరేతస్సు అరణులను తాపనము చేయుటవలన పుట్టఁగలదు. అధానము చేయఁదగిన అగ్ని సుఖమును కలుగఁజేయువాఁడు. బ్రహ్మోదనమునకు సంబంధించిన అగ్ని హవిస్సును వహించునట్టి అగ్నిని పుట్టించు నిచ్ఛ కలవాఁడు. ఈ మంత్రమును ఏతదనంతర మంత్రమును పఠించుచు ఉషఃకాల సమీప సమయమునందు అరణులను బ్రాహ్మోదనికాగ్నియందు వెచ్చఁబెట్టవలెను. తాపనము=వెచ్చఁబెట్టుట. అరణులు ఱమ్మి చెట్టునకు సంబంధించినవి కనుక, అరణీ రూప శమీగర్భమని అర్థము.

39. మంత్రము : అయం తే యోనిర్ఋత్వియఃయతో జాతో అరోచథాః ।తం జానన్నగ్న ఆరోహఅథా నో వర్ధయా రయిమ్, ఇతి ।

(హే అగ్నే!=పుట్టింపవలసియున్న ఓ అగ్నీ!, త్వమ్=నీవు,) యతఃఏ ఉత్పత్తి స్థానమునుండి, జాతఃపుట్టినవాఁడవై, అరోచథాఃప్రకాశించితివో, అయమ్=ఈ అరణీ ద్వయ సంఘము, నీకు (ఉత్పత్తికొఱకు), ఋత్వియఃయోనిఃఋతు యుక్తమైన ఉత్పత్తి స్థానము. తమ్=ఆ అరణీ రూప యోనిని, జానన్=తెలిసికొనుచు, ఆరోహఆరోహించుము. అథాఅనంతరము, నఃమాకు, రయిమ్=ధనమును, వర్ధయావృద్ధిచేయుము.

పుట్టింపవలసియున్న ఓ అగ్నీ! నీవు ఏ స్థానమునుండి పుట్టి ప్రకాశించితివో, ఆ అరణీ ద్వయ సంఘము నీయొక్క ఉత్పత్తికొఱకు ఋతు యుక్తమైన స్థానము. ఆ అరణీ ద్వయ సంఘమును తెలిసికొనుచు అధిష్ఠించుము. అనంతరము మాకు ధనమును వృద్ధిచేయుము. ఈ మంత్రమునకు కూడ పూర్వము చెప్పఁబడిన వినియోగము.

40. మంత్రము : అపేత వీత వి చ సర్పతాతఃయే కత్ర స్థ పురాణా యే చ నూతనాఃఅదాదిదం యమో వసానం పృథివ్యాఃఅక్రన్నిమం

పితరో లోక మస్మై (౧౬), ఇతి ।

అర్థము : (హే యమపురుషాః!=ఓ యమపురుషులారా!,) అత్ర=ఈ ప్రదేశమునందు, యే=ఏ, పురాణాః=ప్రాచీనులైన, (యూయమ్=మీరు,) స్థ=ఉంటున్నారో, చ=మఱియు, నూతనాః=నవీనులైన మీరు, స్థ=ఉంటున్నారో, (తే సర్వేఽపి యూయమ్=ఆ మీరందఱు, అతః=ఈ ప్రదేశమునుండి,) అపేత=తొలఁగిపొండు. వీత=పరస్పరము విడివడి వెళ్లుఁడు. చ=మఱియు, విసర్పత=దూరముగ వెళ్లుఁడు. యమః=యమ రాజు, పృథివ్యాః=భూమియొక్క, ఇదం వసానమ్=ఈ అవస్థానమును, అదాత్=యజమానునికొఱఁకిచ్చెను. పితరః=పితృదేవతలు, ఇమం లోకమ్=ఈ స్థానమును, అస్మై=ఈ యజమానునికొఱకు, అక్రన్=చేసిరి.

తాత్పర్యము : ఓ యమ పురుషులారా! ఇచట ఉంటున్న ప్రాచీనులు, నవీనులునైన మీరందఱు ఈ ప్రదేశమునుండి తొలఁగి పరస్పరము వేఱుపడి వెళ్లుఁడు. యమరాజు ఈ భూ ప్రదేశమును యజమానున కొసఁగెను. పితృదేవతలు కూడ ఈ స్థానమును ఈ యజమానుని కొఱకు చేసిరి. ఈ మంత్రమును పఠించుచు గార్హపత్య స్థానమును పెల్లగించవలెను.

41. మంత్రము : అగ్నేరుష్మాస్యగ్నేః పురీషమసి, ఇతి।

అర్థము : (హే సికతే!=ఓ ఱసుకా!, త్వమ్=నీవు,) అగ్నేః=అగ్నికి, ఊష్మా=ఊసమాన హేతువవు, అసి=అగుచున్నావు. అగ్నేః=అగ్నికి, పురీషమ్=పూరకము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము : ఓ ఱసుకా! నీవు అగ్ని ప్రకాశించుటకు హేతు వగుచున్నావు. మఱియు అగ్నిని పూరించుదాన వగుచున్నావు. ఈ మంత్రమును చదువుచు ఱసుకలోని అర్ధభాగమును రెండుగా విభజించి, ఒక అర్ధభాగమును గార్హపత్య స్థానమునందు ఉంచి, దక్షిణాగ్నియొక్క అర్ధభాగమును మూఁడుగా విభజించి అన్నిటిని అన్ని అగ్నిస్థానములందు ఉంచవలెను.

42. మంత్రము : సంజ్ఞానమసి కామధరణమ్। మయి తే కామధరణం భూయాత్, ఇతి।

అర్థము : (హే డిక్ష!=ఓ డిక్షమా! త్వమ్=నీవు,) సంజ్ఞానమ్=సమ్యగ్జ్ఞానహేతువవు, కామధరణమ్=కామధారణ హేతువవును, అసి=అగుచున్నావు. తే=నీయొక్క, కామధరణమ్=కామధారణ సామర్థ్యము, మయి=నాయందు, భూయాత్=ఉండుఁగాక. డిక్షము=చవుడు.

తాత్పర్యము : ఓ డిక్షమా! నీవు సమ్యక్ జ్ఞానహేతువవు, కామధారణ హేతువవు నగుచున్నావు. నీకు సంబంధించిన కామధారణ సామర్థ్యము నాయందు కూడ ఉండుఁగాక. ఈ మంత్రమును పఠించుచు చవుడును గార్హపత్యాది స్థానములందు చల్లుచు, ''యదదశ్చ్రవసి కృష్ణం తదిహాస్తు'' అని మనస్సుచే ధ్యానము చేయవలెను. (ఈ మంత్రార్థమును ఈ యనువాకమందలి 4 వ మంత్ర వ్యాఖ్యానమునందు చూడవలెను.)

43. మంత్రము : సం వ ఊర్జామి హృదయాని। సగ్ంసృష్టం మనో అస్తు వ। పగ్ంసృష్టః ప్రాణో అస్తు వ।

అర్థము : (హే వానస్పత్య సంభారాః!=వనస్పతులకు సంబంధించిన ఓ సంభారములారా!) వ=మీయొక్క, హృదయాని=హృదయములను, సంస్యామి=పరస్పరము అనురక్తములనుగాఁ జేయుచున్నాను. వ=మీయొక్క, మనః=మనస్సు, సంసృష్టమ్=పరస్పరము అనురక్తము, అస్తు=అగుఁగాక. వ, ప్రాణాః=ప్రాణము, సంసృష్టః, అస్తు.

తాత్పర్యము : ఓ వానస్పత్య సంభారములారా! మీ హృదయములను పరస్పరము అనురక్తములనుగాఁ జేయుచున్నాను. ఆ విధముగ మీ మనో ప్రాణములు పరస్పరము అనురక్తము లగుఁగాక. ఈ 44, 45 మంత్రములను పఠించుచు వానస్పత్య సంభారములను కలపి పూర్వము చెప్పఁబడిన ఱసుకవలె విభజించి గార్హపత్యాది స్థానములందు ఉంచవలెను. ఈ వానస్పత్య సంభారములు పూర్వము వివరించఁబడినవి.

44. మంత్రము : సం యా వ ఊర్జస్తనువ। సం ప్రియా హృదయాని వ। అత్మా వో అస్తు సం ప్రియ సం ప్రియాస్తనువో మమ (గ్ం)హ, ఇతి।

అర్థము : (హే వానస్పత్య సంభారాః!=ఓ వానస్పత్య సంభారములారా!,) వ=మీకు, యాః ప్రియాః తనువ=ఏ ప్రియములైన శరీరములు, (సన్తి=కలవో, తాః=అవి) సంసృజ్యన్తామ్=ఒకే కార్యమునందు ప్రవర్తించుఁగాక. వ=మీయొక్క, ప్రియా (ణి)=ప్రియములైన, హృదయాని=హృదయములు కూడ, సంసృజ్యన్తామ్ వ=మీయొక్క, ప్రియ అత్మా=ప్రీతిపాత్రుఁడైన జీవుఁడును, సంసృజ్యతామ్.తథా=ఆ విధముగ, మమ=నాయొక్క, ప్రియాః=ప్రియములైన, తనువ=అనఁ=శరీరములు కూడ, సంసృజ్యన్తామ్=ఒక కార్యమందు ప్రవర్తించుఁగాక, ఇచట యజమానునకు ఋత్విక్కులతోఁ గూడ శరీర బహుత్వము చెప్పఁబడినది.

తాత్పర్యము : ఓ వానస్పత్య సంభారములారా! మీకుఁగల ప్రియములైన తనువులు ఒకే కార్యమునందు ప్రవర్తించుఁగాక. ఆ విధముగ మీ ప్రియ హృదయములు, జీవుఁడును ఒకే కార్యమందు ప్రవర్తించుఁగాక. ప్రియములైన నా శరీరములు కూడ ఒక కార్యమునందు ప్రవర్తించుఁగాక. వినియోగము పూర్వ మంత్రమునకు వలెనే గ్రాహ్యము.

45. మంత్రము : కల్పేతాం ద్యావాపృథివీ। కల్పన్తామాప ఓషధీ। కల్పన్తై మగ్నయ పృథక్। మమ జ్యైష్ఠ్యాయ సవ్రతాః, ఇతి।

అర్థము : ద్యావాపృథివీ=ద్యావాభూములు, సవ్రతే=కర్మతో కూడినవై, మమ=నాకు, జ్యైష్ఠ్యాయ=ఉత్తమ ఫలసిద్ధికై, కల్పేతామ్=స్వ స్వ వ్యాపార సమర్థము లగుఁగాక. ఆపః=ఉదకములు, ఓషధీః=ఓషధులు, సవ్రతాః, మమ, జ్యైష్ఠ్యాయ, కల్పన్తామ్. అగ్నయః=అగ్నులు, మమ, జ్యైష్ఠ్యాయ, సవ్రతాః, పృథక్=వేఱుగా, కల్పన్తామ్.

తాత్పర్యము : ద్యావాపృథివ్యాదు అన్నియు నాకు ఉత్తమ ఫలము సిద్ధించుటకై కర్మ సహితములై స్వ స్వ వ్యాపార సమర్థము లగుఁగాక. యజమానుఁడు సామర్థ్యాభిధాయకమైన ఈ ఋక్కును పఠించుచు గార్హపత్యాదులైన అగ్నులను ఉపస్థానము (ప్రార్థన) చేయవలెను.

46. మంత్రము : యే ఽగ్నయ సమనస। అన్తరా ద్యావాపృథివీ। వాసన్తికావృతూ అభికల్పమానా। ఇన్ద్రమివ దేవా అభిసంవిశన్తు, ఇతి।

అర్థము : హే అగ్నే!=ఓ అగ్నీ!, ద్యావాపృథివీ అన్తరా=ద్యావాభూముల మధ్యమున, త్వయా సహ=నీతోఁ గూడ, సమనసః=సమాన మనస్సు కల, యే అగ్నయ సన్తి=ఏ అగ్నులు కలరో, తే సర్వేఽపి=ఆ అగ్నులందఱు, వాసన్తికా ఋతూ=ఋత్వవయవములైన వాసంతిక మాసములను (చైత్ర వైశాఖములను), అభికల్పమానాః=అంతటను సంపాదించుచున్నవారై, దేవాః ఇన్ద్రమివ=దేవతలు ఇంద్రునివలె, అభిసంవిశన్తు=ఆ ద్యావాభూముల అంతరము నంతటను ప్రవేశించుఁగాక.

తాత్పర్యము : ఓ అగ్నీ! ద్యావాభూముల మధ్యమున నీతోఁ గూడ సమాన మనస్సు కలిగియున్న అగ్ను లందఱు వసంత ఋత్వవయవములైన చైత్ర వైశాఖ మాసములను అంతటను సంపాదించుచున్నవారై దేవతలు ఇంద్రుని చేరిన విధముగ ఆ ద్యావాభూముల అంతరమును చేరుదురు గాక. యజమానుఁడు పూర్వమువలెనే సామనసియైన యీ ఋక్కును పఠించుచు గార్హపత్యాద్యగ్నులను ప్రార్థించవలెను. సామనసీ=సమాన మనస్కత్వమును తెలియఁజేయునది.

47. మంత్రము : దివస్త్వా వీర్యేణ । పృథివ్యై మహిమ్నా (౧౮) । అన్తరిక్షస్య పోషేణ । సర్వపశు మాదధే, ఇతి ।

అర్థము : (హే గార్హపత్య!=ఓ గార్హపత్యాగ్నీ!,) దివః=ద్యులోకముయొక్క, వీర్యేణ,=సామర్థ్యముచేతను, పృథివ్యై (వ్యాః)=పృథివియొక్క, మహిమ్నా=మహిమచేతను, అన్తరిక్షస్య=అంతరిక్షముయొక్క, పోషేణ=సామర్థ్యముచేతను, సర్వపశుమ్=సర్వ పశు ప్రదాన సమర్థుడవైన, త్వా=నిన్ను, అదధే=ఈ ఆయతనమందు (స్థానమునందు), అదధే=ఆధానము చేయుచున్నాను (స్థాపించుచున్నాను).

తాత్పర్యము : ఓ గార్హపత్యాగ్నీ! ద్యులోకాదుల సామర్థ్యదులచే పశు ప్రదాన సమర్థుడవైన నిన్ను ఈ ఆయతనమునం దాధానము చేయుచున్నాను. ఈ మంత్రమును చదువుచు గార్హపత్యాగ్నిని గార్హపత్య స్థానమునందు ఆధానము చేయవలెను.

48. మంత్రము : అజీజనన్నమృతం మర్త్యాసః । అస్రేమాణం తరణిం వీడుజమ్భమ్ । దశస్యసారో అగ్రువః సమీచీః । పుమాగ్ంసం జాత మభిసగ్ంరభన్తామ్ ।

అర్థము : మర్త్యాసః=మనుష్య ఋత్విజులు, అస్రేమాణమ్=అగమ్యుడును, తరణిమ్=దుఃఖములనుండి తరింపజేయువాడును, వీడుజమ్భమ్=దృఢములైన దంత మూలములు కలవాడును, అమృతమ్=మరణ రహితుడునగు అగ్ని దేవుని, అజీజనన్=ఉత్పాదింపజేసిరి. స్వసారః=భగినీ సమానములైన, దశ అగ్రువః=దశ సంఖ్యాకములైన అంగుళులు, సమీచీః=అనుకూలములై, జాతమ్=అభిరూపుడైన, పుమాంసమ్=పురుషుని, అభిసంరభన్తామ్=అంతటను బాగుగ గ్రహించుగాక.

తాత్పర్యము : మనుష్య ఋత్విక్కులు అగ్ని దేవుని పుట్టించిరి. ఆ అగ్ని దేవుడు మరణ రహితుడు, అగమ్యుడు, దుఃఖములనుండి తరింపజేయువాడు, దృఢములైన దంత మూలములు కలవాడు కూడ. శరీరముతో కూడ పుట్టుటవలన అంగుళులు భగినీ సమానములు. అట్టి ప్రేరులు పదియు అనుకూలములై అభిరూపుడైన పురుషుని అంతటను బాగుగపట్టుకొనుచుగాక. ఈ మంత్రము చదువుచు అగ్నిదేవుని దోసిలితో పట్టుకొనవలెను.

49. మంత్రము : ప్రజాపతేస్త్వా ప్రాణేనాభిప్రాణిమి । పూష్ణః పోషేణ మహ్యమ్ । దీర్ఘాయుత్వాయ శతశారదాయ । శతగ్ం శరద్భ్య ఆయుషే వర్చసే (౧౯) । జీవాత్వై పుణ్యాయ ।

అర్థము : హే అగ్నే!=ఓ అగ్నీ!, మహ్యమ్=నాకొఱకు (నాకు), శతశారదాయ దీర్ఘాయుత్వాయ=శత సంవత్సర పరిమితమైన దీర్ఘాయువు కొఱకు, శతం శరద్భ్యః (ఙిభ్యస్)=శత సంవత్సరముల అనంతరము, అయుషే=అయువుకొఱకు, వర్చసే=బలముకొఱకు, జీవాత్వై=జీవనౌషధమైన, పుణ్యాయ=పుణ్యముకొఱకును, ప్రజాపతేః=ప్రజాపతియొక్క, ప్రాణేన=ప్రాణ వాయువుచేతను, పూష్ణః=పూష దేవునియొక్క, పోషేణ=సామర్థ్యముచేతను,త్వా=నిన్ను, అభి ప్రాణిమి=అఖిలకించి శ్వాసను చేయుచున్నాను.

తాత్పర్యము : ఓ అగ్నీ! నాకు శత సంవత్సర పరిమితమైన ఆయువు సిద్ధించుటకొఱకు, శత సంవత్సరములకు పైని కూడ ఆయువు, బలము, జీవనౌషధమైన పుణ్యము సిద్ధించుటకొఱకును ప్రజాపతియొక్క ప్రాణవాయువుచేత, పూషదేవునియొక్క సామర్థ్యముతో నిన్ను అఖిలకించి శ్వాసను చేయుచున్నాను. యజమానుడు ఈ మంత్రము చదువుచు పుట్టిన అగ్నిదేవు నఖిలకించి శ్వాసను చేయవలెను.

50. మంత్రము : అహం త్వదస్మి మదసి త్వమేతత్ । మమాసి యోనిస్తవ యోనిరస్మి । మమైవ సన్వహ హవ్యాన్యగ్నే । పుత్రః పిత్రే లోకకృజ్జాతవేదః ।

అర్థము : హే ఆహవనీయాగ్నే!=ఓ ఆహవనీయాగ్నీ!, అహమ్=నేను, త్వత్=నీవలన, అస్మి=ఉంటున్నాను. త్వమ్=నీవు, మత్=నావలన, అసి=ఉంటున్నావు. ఏతత్=ఇది, ప్రత్యక్షమ్=ప్రత్యక్షమైనది. మమ=నాకు, త్వమ్=నీవు యోనిః=కారణము, అసి=అగుచున్నావు. తవ=నీకు, అహమ్=నేను, యోనిః=కారణము, అస్మి=అగుచున్నాను. తత్=అ కారణమువలన, మమైవ=నాకే, సన్=బంధువగుచు, హవ్యాని=నా హవిస్సులను, వహ=వహించుము. హే జాతవేదః=ఓ అగ్నీ!, పిత్రే=తండ్రికొఱకు, లోకకృత్=పుణ్యలోక సంపాదకుడైన, పుత్రః ఇవ=పుత్రునివలె, (మమ=నాకు, లోకకృత్= పుణ్యలోక సంపాదకుడవు, భవ=అగుము).

భావము : ఓ ఆహవనీయాగ్నీ! నీవు డిన్నపుడు నేను ఉంటున్నాను. నీవు లేనపుడు నేను లేను కనుక, నీ వలన నేను ఉంటున్నాను. నావలన నీవు డింటున్నావు. ఇది ప్రత్యక్షమైన విషయము. ఈ విధముగ నాకు నీవు కారణ మగుచున్నావు. నీకు నేను కారణ మగుచున్నాను. అందువలన నీవు నాకే బంధువగుచు నా హవిస్సులను వహించుము. లోకమునందు పుత్రుడు తండ్రికొఱకు పుణ్యలోకసంపాదకుడగుచున్న విధముగ అతిస్నేహముచేత నీవు నాకు పుణ్యలోకసంపాదకుడవగుము. ఈ మంత్రము చదువుచు ఆధానము చేయబడుచున్న అగ్నిని అనుమంత్రించవలెను.

51. మంత్రము : ప్రాణే త్వాకమృత మాదధామి । అన్నాద మన్నాద్యాయ । గోప్తారం గుప్త్యై, ఇతి ।

అర్థము : హే గార్హపత్యాగ్నే!=ఓ గార్హపత్యాగ్నీ!, ప్రాణే=నా ప్రాణము, నిమిత్తభూతే సతి=నిమిత్త మగుచుండగా, (తద్రక్షార్థమ్=ఆ ప్రాణమును రక్షించుకొనుటకై,) అమృతమ్=మరణ రహితుడవైన, త్వా=నిన్ను, ఆదధామి=ఆధానము చేయుచున్నాను. అన్నాద్యాయ=శ్రేష్ఠమైన అన్నము సిద్ధించుటకై, అన్నాదమ్=అన్నాదుడవైన, త్వా, ఆదధామి. గుప్త్యై=రక్షణ సిద్ధికై, గోప్తారమ్=రక్షకుడవైన, త్వా, ఆదధామి.

భావము : ఓ గార్హపత్యాగ్నీ! నా ప్రాణము నిమిత్తము తద్రక్షణమునకై మరణ రహితుడవైన నిన్ను ఆధానము చేయుచున్నాను. శ్రేష్ఠమైన అన్నము సిద్ధించుటకై అన్నాదుడవైన నిన్ను ఆధానము చేయుచున్నాను. రక్షణ సిద్ధికై రక్షకుడవైన నిన్ను ఆధానము చేయుచున్నాను. ఈ మంత్రము చదువుచు గార్హపత్యాగ్నిని ఆధానము చేయవలెను.

52. మంత్రము : సుగార్హపత్యో విదహన్నరాతీః । ఉపసః శ్రేయసీః శ్రేయసీ ర్ధధత్ (౨౦) । అగ్నే సపత్నాగ్ం అపబాధమానః । రాయస్పోష మిష మూర్జ మస్మాసు ధేహి ।

అర్థము : సుగార్హపత్యః=శోభనుడైన ఈ గార్హపత్యాగ్ని, అరాతీః=శత్రువులను, విదహన్=విశేషముగ దహించుచు, ఉషసః=దివసములను, శ్రేయసీః శ్రేయసీః=ఉత్తరోత్తర శ్రేష్ఠములనుగా, దధత్=చేయుచు, వర్తతే=డింటున్నాడు. హే అగ్నే!=ఓ గార్హపత్యాగ్నీ!, సపత్నాన్=శత్రువులను, అపబాధమానః=పీడించుచు, రాయస్పోషమ్=ధనపుష్టిని, ఇషమ్ డింర్జమ్=అన్నరసమును, అస్మాసు=మాయందు, ధేహి=సంపాదించుము (స్థాపించుము).

భావము : శోభనుడైన ఈ గార్హపత్యాగ్ని శత్రువులను విశేషముగ దహించుచు దినములను ఉత్తరోత్తర శ్రేష్ఠములనుగా చేయుచు నుంటున్నాడు. ఓ గార్హపత్యాగ్నీ! శత్రువులను పీడించుచు ధనపుష్టిని, అన్నరసమును మాయందు (స్థాపించుము) సంపాదించుము. యజమానుడు ఈ మంత్రమును పఠించుచు ఆధానము చేయబడుచున్న గార్హపత్యాగ్ని నభిమంత్రించవలెను.

53. మంత్రము : **ఇమా ఉ మాముపతిష్ఠన్తు రాయ॥ అభిఃప్రజాభిరిహ సంవసేయ ।ఇహో ఇడా తిష్ఠతు విశ్వరూపీ ।మధ్యే వసోర్నిధిహి జాతవేదః ।**

అర్థము : ఇమాఃరాయఃఉ=ఈ దృశ్యమాన ధనము అన్నియు, మామ్=నన్ను, ఉపతిష్ఠన్తు=పొందుఁగాక. అభిఃప్రజాభిఃసహ=ఈ పుత్ర పౌత్రాది ప్రజలతో కూడ, ఇహ=ఈ జన్మమందు, సంవసేయ=బాగుగ నుంచును. కించ=మఱియు, ఇహ ఉ (ఇహహో)=ఈ జన్మమందే, విశ్వరూపీ=మహిష్యజాద్యనేక పశురూప యుక్తమైన, ఇడా=గోవు, తిష్ఠతు=ఉండుఁగాక. హే జాతవేదఃఇ=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, వసోఃమా ధనముయొక్క, మధ్యే=మధ్యమందు, (స్థిత్వా=ఉండి,) దీదిహి=దీపింపుము.

తాత్పర్యము : ఈ కనఁబడుచున్న ధనము అన్నియు నన్ను పొందుఁగాక. ఈ పుత్ర పౌత్రాది ప్రజలతోఁ గూడ ఈ జన్మమందు బాగుగ నుందును. మఱియు ఈ జన్మమందే మహిష్యజాద్యనేక రూపములతో కూడియున్న గోవు ఉండుఁగాక. ఓ అగ్నీ! నీవు మా ధనముయొక్క మధ్యమందు ఉండి ప్రకాశించుము. ఋత్విజులు అగ్నిని పురోభాగమున ఉంచుకొని గార్హపత్యాగ్ని కభిముఖముగ వెళ్లవలెను.

54. మంత్రము : **ఓజఃపే బలాయ త్వోద్యచ్ఛే ।వృషణే శుష్మాయా ऽऽయుషే వర్చసే ।సపత్నతూరసి వ్రతభృతూ ।యస్తే దేవేమ మవిదూ సువర్ణఃఇ ।యస్త ఆత్మా పశుషు ప్రవిష్టఃపుష్టిర్యా తే మనుష్యేషు పప్రథే తయా ।నో అగ్నే జుషమాణ ఏహి।**

అర్థము : హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వా=నిన్ను, ఓజసే=బలహేతువైన అష్టమ ధాతువుకొఱకు, బలాయ=శరీర సామర్థ్యముకొఱకు, వృషణే=సేచన సామర్థ్యము కొఱకు శుష్మాయ=శక్తికొఱకు ఆయుషే=ఆయువుకొఱకు, వర్చసే=కాంతికొఱకును, ఉద్యచ్ఛే=ఎత్తుచున్నాను. హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, సపత్నతూఃవైరిహింసకుఁడవు, వ్రతభృతూఃపాప హంతకుఁడవును, అసి=అగుచున్నావు. (ఇంతవఱకు ఒక మంత్రము.)

హే అగ్నే!=ఓ అగ్నీ!, దేవేషు=దేవతలయందు, తే=నీకు, యఃసువర్ణఃమహిమాఃకర్మఫల భూత స్వర్గరూపమైన యే మహిమ, పప్రథే=ప్రసిద్ధమై ఉంటున్నదో, తే=నీకు, పశుషు=పశువులందు, ప్రవిష్టఃక్షీరాది హవిస్స్వరూపమునఁ ప్రవేశించిన, యఃఅత్మా=అత్యంత ప్రియమైన యే పదార్థము, పప్రథే=ప్రసిద్ధమై ఉంటున్నదో, మనుష్యేషు=మనుష్యులందు, తే=నీయొక్క, యా పుష్టిఃఉదరాగ్ని జనితమైన యే పుష్టి, పప్రథే=ప్రసిద్ధమై ఉంటున్నదో, తయా=ఆ పుష్టిచేతను, తదుపలక్షిత స్వర్గ క్షీరముల చేతను, నఃమమ్ము, జుషమాణఃతృప్తిపఱచుచున్నవాఁడవై ఏహి=రమ్ము.

తాత్పర్యము : ఓ అగ్నీ!, నిన్ను ఓజఃప్రభృతులు సిద్ధించుటకై ఎత్తుచున్నాను. ఓ అగ్నీ! నీవు వైరి హింసకుఁడవు. ధర్మబుద్ధికి ఆవరకములైన పాపములకు కూడ హింసకుఁడవు. ఓ అగ్నీ! దేవతలలో కర్మఫలభూత స్వర్గ రూప మహిమ నీది. పశువులందు క్షీరాది హవిస్స్వరూపముచే ప్రవేశించిన అత్యంత ప్రియమైన పదార్థము నీది. మనుష్యులందు ఉదరాగ్ని జనితమైన పుష్టి ప్రసిద్ధమై ఉంటున్నది. అది నీది. ఆ పుష్టిచేతను, ఆ స్వర్గ క్షీరములచేతను మమ్ము తృప్తిపఱచుము రమ్ము. యజమానుఁడు ఈ మంత్రమును చదువుచు అశ్వత్థ సమిధను (రావిపుల్లను) గార్హపత్యాగ్నియందు ఉంచి అంతటను దీపింపఁజేసి ఎత్తవలెను.

55. మంత్రము : **దివఃపృథివ్యాఃపర్యన్తరిక్షాత్ ।వాతాత్పశుభ్యో అధ్యోషధీభ్యఃయత్ర యత్ర జాతవేదఃసంబభూథ ।తతో నో అగ్నే జుషమాణ ఏహి ।**

పదార్థము : దివఃదివికంటెను, పృథివ్యాఃభూమికంటెను, అన్తరిక్షాత్=అంతరిక్షము కంటెను, పరి=ఉపరిభాగమున, వాతాత్=వాయువు కంటెను, పశుభ్యఃపశువులకంటెను, ఓషధీభ్యఃఓషధులకంటెను, పరి=ఉపరిభాగమున, యత్ర యత్ర=ఏ యే దేశవిశేషమునందు, హే జాతవేదఃఇ=ఓ యగ్నీ!, సంబభూథ (బభూవిథ)=ఉత్పన్నుఁడ వైతివో, హే అగ్నే!=ఓ అగ్నీ, తతఃఅ=ఆ సర్వ స్థానమునుండి, నఃమమ్ము, జుషమాణఃసంతోషపఱచుచున్నవాఁడవై, ఏహి=రమ్ము.

భావము : ఓ అగ్నీ! దివ్యాదులకంటె ఉపరిభాగమున ఏ యే దేశవిశేషమునందు పుట్టితివో, ఆ యా స్థానమునుండి మమ్ము సంతోషపఱచుము రమ్ము. వినియోగము పూర్వోక్తమే.

56. మంత్రము : **ప్రాచీమను ప్రదిశం ప్రేహి విద్వాన్ ।అగ్నేరగ్నే పురో అగ్నిర్భవేహ।విశ్వా ఆశా దైద్యానో విభాహి(౨౨) ।ఊర్జం నో ధేహి ద్విపదే చతుష్పదే, ఇతి ।**

పదార్థము : హే అగ్నే!=ఓ అగ్నీ!, ప్రాచీం ప్రదిశమ్ అను=ప్రకృష్టమైన పూర్వదిక్కు ననులక్షించి, విద్వాన్=మార్గమును తెలిసికొనినవాఁడవై, ప్రేహి=ప్రకర్షముగ వెళ్లుము. అగ్నేః=గార్హపత్యాగ్నికి, ఇహ=ఈ దేవయజనమునందు, పురఃఅగ్నిఃభవ=పూర్వ దిగ్వర్తియైన అగ్ని వగుము. దీద్యానఃస్వయముగ ప్రకాశించుచున్నవాఁడవై, విశ్వాఃఆశాఃసర్వ దిక్కులను, విభాహి=ప్రకాశింపఁజేయుము. నఃమాయొక్క, ద్విపదే=మనుష్యునికొఱకు, చతుష్పదే=పశువుకొఱకును, ఊర్జమ్=రసమును, ధేహి=సంపాదించుము.

భావము : ఓ అగ్నీ! ప్రకృష్టమైన పూర్వ దిక్కు ననులక్షించి మార్గమును తెలిసికొనినవాఁడవై ప్రకర్షముగ వెళ్లుము. ఈ దేవయజనమునందు గార్హపత్యాగ్నికి పూర్వ దిగ్వర్తియైన అగ్నివి కమ్ము. నీవు స్వయముగ ప్రకాశించుమ సర్వదిక్కులను ప్రకాశింపఁజేయుము. మా మనుష్యునకు, పశువునకును రసమును సంపాదించుము. ఈ మంత్రముతో కూడ మూఁడు మంత్రములు ప్రణయన కాలమందు గమనార్థములు. ఇది ప్రథమ మంత్రము.

57. మంత్రము : **అన్వగ్ని రుషసా మగ్ర మఖ్యత్ ।అన్వహాని ప్రథమో జాతవేదాఃఅను సూర్యస్య పురుత్రా చరశ్మీన్ ।అను ద్యావాపృథివీ ఆతతాన, ఇతి ।**

పదార్థము : అయమ్ అగ్నిఃఈ యగ్ని, ఉషసామ్=ఉషస్సులయొక్క, అగ్రమ్=అగ్రమును, (ప్రాప్తఃపొందినవాఁడై,) అన్వఖ్యత్=అనుక్రమమున ప్రకాశింపఁజేసెను. (దేవేషు=దేవతలందు,) ప్రథమఃముఖ్యుఁడైన, జాతవేదాఃఈ యగ్ని, అహాని=దినములను, అన్వఖ్యత్ చ=మఱియు, సూర్యస్య పురుత్రాఃసూర్యునియొక్క సర్వ రశ్ములను, అన్వఖ్యత్ (తథాఃఆ విధముగ,) ద్యావాపృథివీ=ద్యావాభూములను, అను ఆతతాన=అంతటను వ్యాపించెను.

భావము : ఈ యగ్ని ఉషస్సుల అగ్రమును పొందినవాఁడై అనుక్రమమున ప్రకాశింపఁజేసెను. దేవతలలో ముఖ్యుఁడైన ఈ యగ్ని దినములను అనుక్రమమున ప్రకాశింపఁజేసెను. మఱియు సూర్యునియొక్కసర్వరశ్ములను అనుక్రమమున ప్రకాశింపఁజేసెను. ఆ విధముగ ద్యావాభూములం దంతటను వ్యాపించెను. ఇది ద్వితీయ మంత్రము.

58. మంత్రము : **విక్రమస్వ మహాగ్ం అసి ।వేదిషన్మానుషేభ్యఃత్రిషు లోకేషు జాగృహి, ఇతి ।**

పదార్థము : హే అగ్నే!=ఓ అగ్నీ!, విక్రమస్వ=పరాక్రమించుము. (త్వమ్=నీవు,) మహాన్=అధిక శక్తి యుక్తుఁడవు, అసి=అగుచున్నావు. మానుషేభ్యఃమనుష్యులకొఱకు, వేదిషత్=వేదియందు ఉపవిష్టుఁడ వగుము, త్రిషు లోకేషు=మూఁడు లోకములందు, జాగృహిఃయజమానుని పొందించుటకై సావధానుఁడ వగుము.

తాత్పర్యము : ఓ అగ్నీ! పరాక్రమించుము. నీవు అధిక శక్తిమంతుఁడవు. మనుష్యులకొఱకు వేదియందు ఉపవిష్టుఁడ వగుచు ముల్లోకములందు యజమానుని పొందించుటై సావధానుఁడ వగుము. ఇది తృతీయ మంత్రము.

59. మంత్రము : యదిదం దివో యదదః పృథివ్యాः । సంవిదానే రోదసీ సంబభూవతుः (౨౩) । తయోः పృష్ఠే సదితు జాతవేదాः । శంభూः ప్రజాభ్య స్తనువే స్యోనः ।

అర్థము : దివः=దివికి సంబంధించిన, యత్ ఇదమ్=ఏ యీ డిఱుపరూపమైన యజ్ఞసంభారము, (పృథివ్యామ్=పృథివియందు, వర్తతే=ఉంటున్నదో.) యత్ అదః పృథివ్యాः=పృథివి సంబంధియైన ఏ కృష్ణరూపము (దివి వన్వనమసి=దివియందలి చంద్రునియందు, వర్తతే=ఉంటున్నదో. తేన ఉభయేన=ఆ ఉభయములచే, వయమ్=మేము, ఏనమ్=ఈ అగ్నినిగా, మన్యామహే=తలఁచుచున్నాము.) రోదసీ=ద్యావాభూములు, సంవిదానే=ఐకమత్యమును పొందినవై, సంబభూవతుः=బాగుగ ఉన్నవి. తయోः=పూర్వము ఒకటిగా ఉన్నటువంటి ఆ ద్యావాభూములయొక్క, పృష్ఠే=ఉపరిభాగమునందు, ప్రజాభ్యः=ప్రజలకొఱకు, శంభూः=సుఖమును కలుగఁజేయువాఁడును, తనువే=స్వ శరీరముకొఱకు, స్యోనः=సుఖకరుఁడునగు, జాతవేదాः=ఈ అగ్ని, సదితు=కూర్చుండుఁగాక.

తాత్పర్యము : దివికి సంబంధించిన డిఱుపర రూపమైన యజ్ఞసంభారము పృథివియందు ఉంటున్నది. పృథివికి సంబంధించిన కృష్ణ రూపము దివియందలి చంద్రునియందు ఉంటున్నది. ఆ ఉభయములచే ఈ యగ్ని నిగా మేము భావించుచున్నాము. ఈ అగ్ని ప్రజలకు సుఖమును కలుగఁజేయువాఁడు మఱియు తన శరీరమునకు సుఖమును చేసికొనువాఁడు. అట్టి ఈ అగ్ని పూర్వము ఒకటిగా ఉన్నటువంటి ఆ ద్యావాభూముల ఉపరిభాగమునందు కూర్చుండుఁగాక. ఈ మంత్రమును చదువుచు అగ్నిని అభిమంత్రించవలెను.

60. మంత్రము : ప్రాణం త్వా కమృత అదధామి । అన్నాద మన్నాద్యాయ । గోప్తారం గుప్త్యై । యత్తే శుక్ర శుక్రం వర్చः శుక్రా తనూः । శుక్రం జ్యోతి రజస్రమ్ । తేన మే దీదిహి తేన త్వా కదధే । అగ్నినా కగ్నే బ్రహ్మణా । అనాశే వ్యానాశే పర్యమాయు ర్వ్యానశే (౨౪), ఇతి ।

అర్థము : (హే అహవనీయ!=ఓ ఆహవనీయాగ్నీ!,) ప్రాణమ్=ప్రాణ రూపుఁడైన, త్వా=నిన్ను, అమృతే=వినాశ రహితమైన స్థానమునందు, అదధామి=అధానము చేయుచున్నాను. అన్నాద్యాయ=మాకు అన్నము సిద్ధించుటై, అన్నాదమ్=అన్నము నొసఁగు నట్టి నిన్ను, అదధామి=అధానము చేయుచున్నాను (ఉంచుచున్నాను). గుప్త్యై=రక్షణముకొఱకు, గోప్తారమ్=రక్షకుఁడైన నిన్ను, అదధామి. (ఇది ఒకమంత్రము.) 2 హే శుక్ర!=దీపింపుమన్న ఓ అగ్నీ!, తే=నీకు, యత్ శుక్రం వర్చः=ఏ నిర్మలమైన కాంతి, శుక్రా తనూः=నిర్మలమైన దేహము, అజస్రమ్=నిరంతరము, శుక్రం జ్యోతిः=నిర్మలమైన ఇతర భాసకత్వము, (సన్తి=కలవో.) తేన=ఆ సమస్తముచేత, (యుక్తः=కూడినవాఁడవై,) మే=నాకొఱకు, దీదిహి=ప్రకాశించుము. తేన=ఆ కారణమునే, హే అగ్నే!=ఓ అగ్నీ!, అగ్నినా=అగ్నిప్రకాశక మంత్రముచే, త్వా=నిన్ను, అదధే=ఆధానము చేయుచున్నాను.(ఇది ద్వితీయ మంత్రము.)3 అయమ్=ఈ అగ్ని, అనాశే=భోక్తృదేహమును వ్యాపించినవాఁడు. వ్యానాశే=వివిధమైన భోగ్య జాతమును వ్యాపించినవాఁడు. సర్వమ్ అయుः=సమస్తమైన అయువును, వ్యానాశే=అపమృత్యు పరిహారముచే వ్యాపించినవాఁడు. (ఇది తృతీయ మంత్రము).

తాత్పర్యము : ఈ అనంతర మంత్రములు ఆహవనీయాధానమునందు సూత్రకారునిచే ఉదాహరించఁబడినవి. ఓ ఆహవనీయాగ్నీ! ప్రాణ రూపుఁడవైన నిన్ను వినాశరహితమైన స్థానమునందు అధానము చేయుచున్నాను (ఉంచుచున్నాను). మాకు అన్నము సిద్ధించుటై అన్నము నొసఁగునట్టి నిన్ను అధానము చేయుచున్నాను. రక్షణముకొఱకై రక్షకుఁడవైన నిన్ను అధానము చేయుచున్నాను. ఇది ఒక మంత్రము. దీపించుచున్న ఓ అగ్నీ! నీకుఁగల నిర్మల కాంతియు, నిర్మల దేహము, నిర్మలమైన ఇతర భాసకత్వములతో రూఢినవాఁడవై నా కొఱకు ప్రకాశించుము. ఓ అగ్నీ! అ కారణముచే అగ్నిప్రకాశక మంత్రముచే నిన్ను అధానముచేయుచున్నాను. ఇది ద్వితీయ మంత్రము, ఈ అగ్ని భోక్తృ దేహమును వ్యాపించినవాఁడు. ఆ విధముగనే వివిధ భోగ్యజాతమును వ్యాపించినవాఁడు. అపమృత్యువును పోఁగొట్టుటచే సమస్తమైన అయువును వ్యాపించినవాఁడు.

61. మంత్రము : నర్య ప్రజాం మే గోపాయ । అమృతత్వాయ జీవసే । జాతాం జనిష్యమాణాం చ । అమృతే సత్యే ప్రతిష్ఠితామ్, ఇతి ।

అర్థము : హే నర్య!=మనుష్యులకు హితుఁడైన ఓ గార్హపత్యాగ్నీ!, జాతామ్=పూర్వము పుట్టినదియు, జనిష్యమాణాం చ=ఇక పుట్టఁబోవునదియు, అమృతే=అమృతత్వ హేతువైన, సత్యే=సత్యమునందు, ప్రతిష్ఠితామ్=ప్రతిష్ఠించఁబడినదియు నగు, మే ప్రజామ్=నాయొక్క ప్రజను, అమృతత్వాయ జీవసే=అపమృత్యు రహిత జీవనము కొఱకు, గోపాయ=రక్షించుము.

తాత్పర్యము : మనుష్యులకు హితుఁడైన ఓ గార్హపత్యాగ్నీ! పుట్టినదియు, పుట్టఁబోవునదియునగు నా ప్రజను అపమృత్యు రహితమైన జీవనము కొఱకు రక్షించుము, నా ప్రజ సర్వదా సత్యమును పలుకునట్టిది. యజమానుఁడు విరాట్టువలె వరుసగా ఐదు అడుగులు వేయుచు గార్హపత్యాగ్నిని సేవించవలెను (ప్రార్థించవలెను). ఇది ప్రథమ విరాట్ క్రమ మంత్రము.

62. మంత్రము : అథర్వ పితుం మే గోపాయ । రసమన్న మిహా SSయుషే । అదబ్ధాయో కశీతతవే । అవిషం నः పితుం కృణు, ఇతి ।

అర్థము : హే అథర్వ! అథర్వ మహర్షిచే మథించఁబడిన ఓ దక్షిణాగ్నీ!, మే=నాయొక్క, పితుమ్=అన్నమును, గోపాయ=రక్షించుము. రసమ్=క్షీరాది రసమును, అన్నమ్=వ్రీహి యవాదికమును, ఇహ=ఈ శరీరమునందు, ఆయుషే=ఆయువుకొఱకు, (స్థాపయ=స్థాపించుము). హే అదబ్ధాయో!=హింసించఁబడని, అగమనము కల ఓ యగ్నీ!, అశీతతనో!= ఉష్ణశరీరుఁడైన ఓ అగ్నీ!, నः=మాయొక్క, పితుమ్=అన్నమును, అవిషమ్=విష రహితమునుగా, కృణు=చేయుము.

తాత్పర్యము : పూర్వము అథర్వ మహర్షిచే అగ్ని మథించఁబడుటవలన అగ్నికి అథర్వ రూపత్వము ఇచట చెప్పఁబడినది. అటువంటి ఓ దక్షిణాగ్నీ! నా అన్నమును రక్షించుము. క్షీరాది రసమును, వ్రీహి యవాది రూపమైన అన్నమును ఆయువుకొఱకు ఈ శరీరమునందు స్థాపించుము, నీ అగమనము ఎవ్వనిచేతను నివారింప శక్యము కానిది. నీవు ఉష్ణశరీరుఁడవు, అట్టి ఓ యగ్నీ! నా యన్నమును విష రహితమునుగఁ జేయుము. ఇది ద్వితీయ విరాట్క్రమ మంత్రము.

63. మంత్రము : శగ్ంస్య పహన్మే గోపాయ । ద్విపాదో యే చతుష్పదः (౨౫) । అష్టాశఫాశ్చ యే ఇహాగ్నే । యే చైకశఫా ఆజగాం, ఇతి ।

అర్థము : హే శస్య!=ఋత్విజులచే ప్రశంసించఁబడుచున్న ఓ ఆహవనీయాగ్నీ!, యే=ఏ పశువులు (ప్రాణులు), ద్విపాదः=రెండు పాదములు గల మనుష్య రూపులో, చతుష్పదः=నాలుగు పాదములు గల గవాది రూపములో, అష్టాశఫాः=ఎనిమిది గొరిజలు కల గో మహిష్యాదులో, చ=మఱియు, యే=ఏవి, ఏకశఫాः=ఒక గొరిజ కల, ఆజగాः=శీఘ్రగాములైన అశ్వాదులో, (తాన్ సర్వాన్=ఆ సర్వ ప్రాణులను,) హే అగ్నే!=ఓ యగ్నీ!, ఇహ=ఈ లోకమునందు, గోపాయ=రక్షించుము.

తాత్పర్యము : ఋత్విజులచే ప్రశంసించఁబడుచున్న ఓ ఆహవనీయాగ్నీ! ద్విపాదాది సర్వప్రాణులను ఈ లోకమునందు రక్షించుము. ఇది తృతీయ విరాట్క్రమ మంత్రము.

64. మంత్రము : సప్రథ సభాం మే గోపాయ । యే చ సభ్యాఃసభాసదః। తానింద్రియావతఃకురు ।సర్వమాయురుపాసతామ్, ఇతి ।

అర్థము : హే సప్రథ! = ఖ్యాతి యుక్తఁడవైన, ఓ సభ్యాగ్నీ!, మే = నాయొక్క, సభామ్ = అధిదేవన స్థానమును, గోపాయ=రక్షించుము. చ=మఱియు, యే=ఏ, సభ్యాఃసభాయోగ్యులు, సభాసదఃసభాసదులై, (సభయందు ఉపవిష్టులై, సన్తి=కలరో,) తాన్=వారిని, ఇన్ద్రియావతఃఇంద్రియ పాటవ యుక్తులనుగా, కురు=చేయుము. వే చ=వారును, సర్వమ్ అయుఃసంపూర్ణమైన ఆయువును, ఉపాసతామ్ (ఉపాసన్తామ్)=సేవింతురు గాక.

తాత్పర్యము: ఖ్యాతి యుక్తఁడవును, సభ్యుఁడవునగు ఓ అగ్నీ! నాయొక్క అధిదేవన స్థానమును రక్షించుము, సభయందు ఉపవిష్టులైయున్న సభాయోగ్యులనందఱిని చక్షురాదీంద్రియ పాటవ యుక్తులనుగాఁ జేయుము. వారును శతసంవత్సరముల సంపూర్ణాయువును సేవింతురు గాక. ఇది చతుర్థ విరాట్క్రమ మంత్రము.

65. మంత్రము : అహే బుధ్నియ మన్త్రం మే గోపాయ।యమృషయస్త్రయివిదా విదుఃబుధ్నాఃసామాని యజూగ్ంషి ।స హి శ్రీర్మమ తా సతామ్, (౨౬) ఇతి ।

అర్థము : హే అహే!=హింసితవ్యుఁడవు కానట్టి, హే బుధ్నియ!=జగదాదియందు ఉత్పన్నుఁడవైన ఓ ఆవసథ్యాగ్నీ!, బుధ్నాఃసామాని=బుధ్నములు, సామములు అను, యమ్=ఏ మంత్రమును, త్రయివిదాఃవేదత్రయాభిజ్ఞులైన, ఋషయఃఅతీంద్రియ ద్రష్టలు, విదుఃతెలిసికొనిరో, మే=నాదియైన, తం మన్త్రమ్=ఆ బుగాది రూపమైన మంత్రమును, గోపాయ=రక్షించుము. సతామ్=సన్మార్గవర్తులకు, సా హి=ఆ బుగాది రూపమే కదా!, అమృతా=వినాశ రహితమైన, శ్రీఃసంపద.

తాత్పర్యము: ఓ ఆవసథ్యాగ్నీ! నీవు హింసితవ్యుఁడవు కానివాఁడవు. జగదాదియందు ఉత్పన్నుఁడవు. అటువంటి నీవు మదీయ బుగాది రూప మంత్రమును పాలించుము. ఋక్కులు, యజుస్సులు, సామములు వేదత్రయోక్తములైన మంత్రములు. ఆ మంత్రములను వేదత్రయాభిజ్ఞులైన అతీంద్రియ ద్రష్టలు తెలిసికొనిరి.సన్మార్గవర్తులకు ఆ బుగాది రూపసంపద కదా! వినాశ రహితమైనది. ధనాది రూప సంపదకు అనేక విధములుగ వినాశము కలుగును. బుగాది రూప సంపదకు అభ్యాసావృత్తిచేత అభివృద్ధియే కలుగును కాని ఉపక్షయము కలుగదు. కనుకనే ఇచట గృహ క్షేత్రాది పాలనమును ప్రార్థించక, మంత్రపాలనము ప్రార్థించఁబడినది. ఇది పంచమ విరాట్క్రమ మంత్రము.

66. మంత్రము : చతుఃశిఖణ్డా యువతిఃసుపేశాఃఘృతప్రతీకా భువనస్య మధ్యే ।మర్జ్యమానా మహతే సౌభగాయ ।మహ్యం ధుక్ష్వ యజమానాయ కామాన్ ।

అర్థము : చతుఃశిఖణ్డా=బాలుర పిల్లజుట్టువలె నాలుగు ఉన్నత ప్రదేశములు కలదియు, యువతిఃహవిస్సులను మిశ్రీభవింపఁజేయునదియు, సుపేశాఃపాలపిట్ట (సపర్ణము) వలె శోభనమైన రూపము కలదియు, ఘృతప్రతీకాఘృతమే ముఖమునందు కలదియు నగు వేది, భువనస్యభువనముయొక్క, మధ్యేమధ్యమందు, మహతే సౌభగాయమాయొక్క గొప్ప సౌఖ్యము (క్షేమము) కొఱకు, మర్జ్యమానాఅతిశయముగ శోధించఁబడినదగుము, (వర్తతే=ఉంటున్నది. హే వేదే!=ఓ వేదీ!, త్వమ్=నీవు,) యజమానాయయజమానుఁడనైన, మహ్యమ్=నాకొఱకు, కామాన్=కోరికలను, ధుక్ష్వ=సంపాదించుము.

అర్థము : వేది భువన మధ్యమమున మా క్షేమముకొఱకు శోధించఁబడుచున్నదై ఉంటున్నది. ఆ వేదియొక్క త్రోణి ద్వయ ప్రదేశము, అంస ద్వయ ప్రదేశము ఉన్నతముగా నుండును. సర్వ హవిస్సులు వేదియందు ఉంచుటవలన అవట మిశ్రీభవించును. అది పాలపిట్టవలె శోభనమైన రూపము కలది. ప్రారంభమున ఆజ్యమే వేదియందు ఉంచఁబడును. ఓ వేదీ! నీవు యజమానుఁడనైన నాకు కోరిన ఫలముల నొసగుము. ఈ మంత్రమును పఠించుచు శోధించఁబడుచున్న వేదిని అనుమంత్రించవలెను.

67. మంత్రము : ఇహైవ సన్త్రసతో వో అగ్నయఃప్రజేన వాచా మనసా బిభర్మి ।తిరో మా సన్తమాయుర్మా ప్రహాసీత్ ।జ్యోతిషా వో వైశ్వానరేణోపతిష్ఠే ।

అర్థము : హే అగ్నయఃI=ఓ అగ్నులారా!, ఇహైవ=ఈ ప్రదేశమునందే, సన్=ఉంటున్నవాఁడనై, అహమ్=నేను, తత్ర=అచటచట గృహబోషమునందు, సతఃఉంటున్న, వఃమిమ్ము, ప్రజేన=ప్రాణముచేతను, వాచా=వాక్కుచేతను, మనసా=మనస్సుచేతను, బిభర్మి=ధరించుచున్నాను. తిరఃసన్తమ్=మఱుగుపడియుంటున్న, మా=నన్ను, అయుఃఆయువు, మా ప్రహాసీత్=విడువకుండుఁగాక. వైశ్వానరేణ=సర్వమనుష్య హితమైన, జ్యోతిషా=తేజస్సుతో, (యుక్తాన్=కూడియున్న,) వఃమిమ్ము, ఉపతిష్ఠే=సేవించుచున్నాను.

అర్థము : ఓ అగ్నులారా! నేను ఈ ప్రదేశమునందు ఉంటున్నవాఁడనై అచటచట గృహబోషమునందు ఉంటున్న మిమ్ము ప్రాణముచేతను, వాఙ్మనస్సులచేతను ధరించుచున్నాను. గ్రామాంతరమునకు వెళ్లినను నా ప్రాణ వాఙ్మనస్సులు నీ విషయమున ఉండుటచేత మఱుగుపడియున్న నన్ను ఆయువు విడువకుండుఁగాక. సర్వమనుష్య హితమైన జ్యోతిస్సుతో కూడియున్న మిమ్ము సేవించుచున్నాను. అగ్నిహోత్రి గ్రామాంతరమునకు వెళ్లవలసివచ్చినపుడు అగ్న్యుపస్థానము చేసి వెళ్లవలెను. ఒకానొకప్పుడు సంపూర్ణముగ అగ్న్యుపస్థానమునకు అవసరము లేనిచో ఈ ఒక్క ఋక్కుచేతనే అగ్న్యుపస్థానము చేసి అగ్నిహోత్రి గ్రామాంతరమునకు వెళ్లవలెను.

68. మంత్రము : పఞ్చధా కగ్నీన్వ్యక్రామత్ ।విరాట్పఙ్క్తిఃప్రజాపతేఃఊర్ధ్వ ऽకరోహద్రోహిణీ ।యోనిరగ్నేఃప్రతిష్ఠితిఃI (౨౭) ।

విశ్వస్తు మా పురుచీర్ధేమ నిధాయ యత్తే కృపదాహాయ బృహత్యో బ్రహ్మణా దువస్యత విశ్వారమమృక్షతే పురోగా

ప్రజనయిష్యథో జనిష్యతే కస్మై మమ మహిమ్నో వర్షసే దధత్పర్ణో యాహి సంబభూవతు రాయుర్వ్యశోచతుష్పదః

పశూంప్రజాపతేర్వ్యచ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే ద్వితీయ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥౧॥

అర్థము : ప్రజాపతేఃప్రజాపతిసంబంధినియు, సృష్టాసృజియఁబడినదియు, విరాట్=బోషముగరాజిల్లుచున్నదియునగు గోరూప ధారిణి, అగ్నీన్=సర్వాగ్నులను, పఞ్చధా=అయిదు విధములుగా, వ్యక్రామత్=విభజించి ఆక్రమించినది. సా=ఆ గోరూపధారిణి, ఊర్ధ్వాఊర్ధ్వముఖియై, ఆరోహత్=द्युలోకమును ఆరోహించెను. (ఆరుహ్య చ=ఆరోహించియు,) రోహిణీరోహిణి నక్షత్రముగా, అభూత్=అయెను. (సా=ఆ రోహిణి,) అగ్నేః=అగ్నికి, యోనిఃకారణభూత, ప్రతిష్ఠితిఃప్రతిష్ఠా హేతువును.

తాత్పర్యము: ప్రజాపతిచే సృజింపఁబడిన గోరూప ధారిణి విశేషముగ రాజిల్లుచున్నదియై ' ఈ ప్రదేశమునందు ఆహవనీయము, ఈ ప్రదేశమందు గార్హపత్యము' అని ఈ విధముగ తన పాదముచే అక్రమించి చూపించినదియై అనంతరము ఉర్వ్వాభిముఖముగ ద్యులోకము నారోహించి రోహిణీ నక్షత్ర మాయెను. రోహిణీ నక్షత్రమునందు అగ్నులాధానము చేయఁబడును కనుక ఆ రోహిణి అగ్నికి కారణభూతము, ప్రతిష్ఠా హేతువునైనది. యజమానుఁడు ఈ మంత్రము చదువుచు సర్వాగ్నులను సేవించవలెను (ప్రార్థించవలెను).

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

నవైతాన్యహాని భవన్తి । నవ వై సువర్గా లోకాః । యదేతాన్యహాన్యుపయన్తి । నవాస్యేవ తత్సువర్గేషు లోకేషు ప్రతిష్ఠన్తే యన్తి, ఇతి ।

ప్రథమానువాకమునందు అధానమంత్రము లామ్నాతము లైనవి. అంతటితో ఆధానము సమాప్తము. ఇఁక అయిదు అనువాకములందు గవామయన మందలి విశేషములు కొన్ని చెప్పఁబడుచున్నవి. ప్రథమమున ఈ యనువాకమునందు విషువన్మానకమైన ముఖ్యాహస్సు, దానికి ఉభయ పార్శ్వములందు ఉండునట్టి నాలుగు అహస్సులను చెప్పఁబడుచున్నవి.

ఏతాని నవ అహాని=ఈ తొమ్మిది అహస్సులు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. సువర్గాః లోకాః=స్వర్గ లోకములు, నవ వై=తొమ్మిదియే. ఏతాని అహాని=ఈ అహస్సులు, ఉపయన్తి యత్=అనుష్ఠించఁబడిన వైనచో, తత్=అప్పుడు, సత్రిణః=గవామయన యాగ కర్తలు, నవసు సువర్గేషు లోకేషు ఏవ=నవ సంఖ్యాకములైన స్వర్గ లోకములందే, ప్రతిష్ఠన్తః=ప్రతిష్ఠితులై, యన్తి=పోవుచుందురు.

గవామయన మనునది సంవత్సరకాలము అనుష్ఠేయమైన యాగము, ఆ యాగము ఆరంభించిన తరువాత ఆఱవ మాసమునందు ఇరువది యాఱు అహస్సులు కడచిన యనంతరము మిగిలిన నాలుగు అహస్సులు, అటుపైని ' విషువత్ అను ఒక ముఖ్యమైన అహస్సు, తదనంతరము ఉత్తర మాస షట్కముయొక్క ఆదియందలి నాలుగు అహస్సులను కలిసి తొమ్మిది అహస్సులు అగును. ఈ తొమ్మిది అహస్సులు అనుష్ఠేయములు. అష్ట దిక్పాలకులచే పరిపాలితములైన ఎనిమిది స్వర్గము లనెడి లోకములు. వానిలో ఉర్ధ్వ దిగ్వర్తియైన స్వర్గ మొకటియుఁ గలిసి మొత్తము తొమ్మిది స్వర్గము లగుచున్నవి. పూర్వోక్తములైన తొమ్మిది అహస్సుల ననుష్ఠించిన గవామయన యాగకర్తలు ఆ తొమ్మిది స్వర్గలోకములందును ప్రతిష్ఠను పొందుచున్నవారై పోవుచుందురు. ఇచట విషువదహస్సును, తదుభయ పార్శ్వవర్తులైన నాలుగు నాలుగు అహస్సులను అనుష్ఠించవలెనని విధించఁబడినది.

అగ్నిష్టోమాః పరఃసామానః కార్యా ఇత్యాహుః । అగ్నిష్టోమసంమితః సువర్గో లోక ఇతి । ద్వాదశాగ్నిష్టోమస్య స్తోత్రాణి । ద్వాదశ మాసాః సంవత్సరః, ఇతి ।

సువర్గః లోకః=స్వర్గలోకము, అగ్నిష్టోమ సంమితః ఇతి=అగ్నిష్టోమముతో సమాన మను కారణములవలన, పరఃసామానః=అత్యుత్కృష్టతరములైన సామములు కల, అగ్నిష్టోమములు, కార్యాః ఇతి=విషువదహస్సునకు పూర్వ పరాహ్ణములందు అనుష్ఠేయములని, ఆహుఃశాఖాంతరాధ్యాయులు చెప్పిరి. అగ్నిష్టోమస్య=అగ్నిష్టోమమునకు, స్తోత్రాణి=స్తోత్రములు, ద్వాదశ=ద్వాదశ సంఖ్యాకములు. ద్వాదశ మాసాఃపండ్రెండు మాసములు, సంవత్సరఃఒక సంవత్సరము, భవతి=అగుచున్నది.

అగ్నిష్టోమమునకు పండ్రెండు స్తోత్రములు కలవు. ఎట్లనఁగా ప్రాతఃసవనమునందు బహిష్పవమాన స్తోత్రము-ఒకటియు, ఆజ్యస్తోత్రములు నాలుగును కలవు. మాధ్యందిన సవనమునందు మాధ్యందిన పవమాన స్తోత్రమొకటియు పృష్ఠస్తోత్రములు నాలుగును కలవు. తృతీయ సవనమందు అర్భవ పవమాన స్తోత్రము ఒకటి, యజ్ఞాయజ్ఞీయ స్తోత్రము

ఒకటియు కలవు. ఇవి మొత్తం పండ్రెండు స్తోత్రములైనవి. సంఖ్యాసామ్యమువలన ద్వాదశమాస ద్వారా సంవత్సర సంపత్తి ఏర్పడుచుండఁగా స్వర్గవాసియైన సంవత్సర దేవునితో అగ్నిష్టోమము సమాన మగుచున్నది. కనుక ఉక్థ్యషోడశి తరములైన సామములు కల అహర్విశేషములలో ముఖ్యమైన విషువదహస్సునకు పూర్వము నందు పరమునందును మూఁడు మూఁడు చొప్పున ఱొమ్మును అగ్నిష్టోమాత్యరములైన అహస్సులు అనుష్ఠేయములని శాఖాంతరము నధ్యయనము చేయువారు చెప్పుచున్నారు. ఇచట ఒక శాఖాంతరీయ పక్షము ఉపన్యసించఁబడినది.

3. మంత్రము : తత్తన్న సూర్య్యమ్ । ఉక్థ్యా ఏవ సప్తదశాः పరఃసామానः కార్య్యాः (ం) । పశవో వా ఉక్థాని । పశూనా మవరుద్ధ్యై, ఇతి ।

అర్థము : తత్=పరఃసామములైన అహర్విశేషములు అగ్నిష్టోమ రూపములని శాఖాంతరీయులు చెప్పినది, తత్ (తథా)=ఆ విధముగ, న సూర్య్యమ్=చూడఁదగినది కాదు. ఉక్థ్యాः ఏవ=ఉక్థ్య రూపములే అయిన, సప్తదశాः పరఃసామానः=సప్తదశ స్తోమ యుక్తములైన పరఃసామాఖ్యములగు అహర్విశేషములు, కార్య్యాः=కర్తవ్యములు. ఉక్థాని=మూఁడు ఉక్థ్యస్తోత్రములు (పశుప్రాప్తి హేతువు లగుటవలన), పశవः వై=పశువులే. (ఏతత్=ఈ ఉక్థ్యానుష్ఠానము,) పశూనామ్=పశువులయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: పరఃసామాఖ్యములైన అహర్విశేషములు అగ్నిష్టోమ రూపములని శాఖాంతరీయులచే చెప్పఁబడిన పక్షము ఆ విధముగ చూడరాదు. ఎందువలన ననఁగా ద్వాదశ స్తోత్రముల కంటె ఉపరితనములైన మూఁడు స్తోత్రములు కల క్రతువు ఉక్థ్య మనఁబడును. అటువంటివే అయిన సప్తదశ స్తోమ యుక్తములైన పరఃసామాఖ్యములగు అహర్విశేషములు కర్తవ్యములు. ఇందలి మూఁడు ఉక్థ్య స్తోత్రములు పశుప్రాప్తి హేతువు లగుటవలన అవి పశువులే అనఁబడుచున్నవి. కావున ఉక్థ్యానుష్ఠానము పశుప్రాప్తి కగుచున్నది. ఇచట శాఖాంతర పక్షమును దూషించి స్వ పక్షము విధించఁబడినది. ''సూర్య్య - దర్శనే'' అను ధాతువునుండి 'సూర్య్య' శబ్ద ముత్పన్న మైనది.

4. మంత్రము : విశ్వజిదభిజితా వగ్నిష్టోమౌ, ఇతి ।

అర్థము : విశ్వజిదభిజితౌ='విశ్వజిత్' అను ఏకాహము, 'అభిజిత్' అను ఏకాహమును, అగ్నిష్టోమౌ=ద్వాదశస్తోత్ర యుక్తములైన అగ్నిష్టోమములుగానే, కార్య్యౌ=చేయఁదగినవి.

తాత్పర్యము: 'విశ్వజిత్' అను ఏకాహమును ఉక్థ్యములకంటె పూర్వము అనుష్ఠించవలెను. అది షష్ఠమాసమందలి సప్తవింశ దినమునందు ప్రాప్త మగుచున్నది 'అభిజిత్' అను ఏకాహమును పరఃసామములకంటె ఉపరిభాగమున అనుష్ఠించవలెను. అట్లు చేయఁగా విషువత్తునకు ఉపరితన మాసమునందు చతుర్థ దినమందు ప్రాప్త మగుచున్నది. ఆ యీ అగ్నిష్టోమములు ద్వాదశ స్తోత్ర యుక్తములుగానే కర్తవ్యములు. ఇచట ఉభయ పార్శ్వములందు ఉన్నట్టి పరఃసామము లనెడి అహర్విశేషము పూర్వమునందు, ఉపరిభాగమునందును రెండు అహస్సులు విధించఁబడినవి.

5. మంత్రము : ఉక్థ్యాः సప్తదశాः పరఃసామానः । తే సగ్ంస్తుతా విరాజ మభిసంపద్యన్తే । ద్వే చర్చావతిరిచ్యేతే । ఏకయా గౌరతిరిక్తः । ఏకయా ऽऽయురూనः । సువర్గో వై లోకో జ్యోతిः । ఊర్ధ్వరాట్ (ం) । సువర్గమేవ తేన లోక మభిజయన్తి, ఇతి ।

అర్థము : ఉక్థ్యాः=ఉక్థ్యరూపములును, సప్తదశాः=సప్తదశస్తోమయుక్తములునగు, పరఃసామానः=పరఃసామాఖ్యములైన అహర్విశేషములు, యే పూర్వం విహితాः=ఏవి పూర్వము విహితము లైనవో, తే=వానియందుఁ గల స్తోత్రవిశేషములు, సంస్తుతాः=బాగుగ స్తుతింపఁబడినవై, విరాజమ్=దశసంఖ్యను, అభిసంపద్యన్తే=పొందుచున్నవి. చ=మఱియు, ద్వే ఋచౌ=రెండు ఋక్కులు, అతిరిచ్యేతే=అతిరిక్తము లగుచున్నవి. ఏకయా=ఒక ఋక్కుచే, గౌः=గోష్టోమము, అతిరిక్తः=అధికమైనది. ఏకయా=ఒక ఋక్కుచే, అయుः=అయుష్టోమము, ఊనः=అల్ప మైనది. జ్యోతిः=జ్యోతిష్టోమము,

సువర్గः లోకः వై=స్వర్గప్రకాశక మగుటచే స్వర్గమే. విరాట్=విరాడ్రూపమైన లక్షణ భూత దశసంఖ్య, ఊర్క్=రసస్వరూపము. తేన=ఆ పరఃసామానుష్ఠానముచే, సువర్గం లోకమేవ=స్వర్గ లోకమునే, అభిజయన్తి=అంతటను పొందుచున్నారు.

విషువదహస్సునకు పూర్వభాగమునందు, ఉపరిభాగమునందును సప్తదశ స్తోమ యుక్తములైన పరఃసామము లనెడి ఉక్థ్య రూపములైన అహర్విశేషములు పూర్వము విహితములైనవి. వానియందుఁ గల స్తోత్రవిశేషములు బాగుగ స్తుతించఁబడినవై దశసంఖ్యను పొందుచున్నవి. ఆ ప్రకారము సామవేదోక్త ప్రకారముగ లెక్కించి చూడదగినది. ఆ పరఃసామాహస్సులు జ్యోతిష్టోమము, గోష్టోమము, అయుష్టోమము అనుక్రమమున చేయఁదగినవి. ఉత్తర పక్షమునందు అయుష్టోమము, గోష్టోమము, జ్యోతిష్టోమము అను క్రమమున వ్యుత్క్రమముగచేయఁదగినవి. అచ్చటచ్చట సామవేదోక్త ప్రకారముగ గోనామకమైన క్రతువు ఒకఱుక్కుచే దశసంఖ్యకంటె అతిరిక్త మగుచున్నది. అయుర్నామక క్రతువు ఒక స్తోత్రియ ఱుక్కుచే దశసంఖ్యకంటె ఊనము (తక్కువ) అగుచున్నది. ఆ రెండింటి మేళనముచే మఱల షట్సంఖ్య సంపన్న మగుచున్నది.

మఱియు వినిలో జ్యోతిర్నామకమైన అహర్విశేషము స్వర్గప్రకాశక మగుటవలన స్వర్గమే యగుచున్నది. విరాడ్రూపమైన లక్షణభూత దశసంఖ్య రసస్వరూపము. అటువంటి పరఃసామానుష్ఠానముచే స్వర్గలోకమును పొందుచున్నారు. ఇచట పూర్వోక్తములైన అహస్సులు ప్రశంసించఁబడినవి.

6. మంత్రము : యత్పరగ్ం రాథంతరమ్ । తత్ప్రథమే కహన్యార్య్యమ్ । బృహద్ద్వితీయే । వైరూపం తృతీయే । వైరాజం చతుర్థే । శాక్వరం పఞ్చమే । రైవతగ్ం షష్ఠే । తదు పృష్ఠేభ్యో నయన్తి, ఇతి ।

అర్థము : పరం రాథంతరం యత్ = జ్యోతిర్నామకమైన పరఃసామాహస్సునందు రథంతర సామముచే నిష్పాద్యమైన పృష్ఠస్తోత్రము ఏది కలదో, తత్=ఆ పృష్ఠస్తోత్రము, ప్రథమే అహన్=విషువదహస్సునకు పూర్వపక్ష వర్తియైన జ్యోతిర్నామకాహస్సు నందు, కార్య్యమ్=చేయఁదగినది. ద్వితీయే=ద్వితీయమైన గోనామకాహస్సునందు, బృహత్=బృహత్సామమందు నిష్పాద్యమైన పృష్ఠస్తోత్రము, కార్య్యమ్. తృతీయే=ఆయుర్నామకమైన తృతీయాహస్సునందు, వైరూపమ్=వైరూప సామ యుక్తమైన పృష్ఠస్తోత్రము, కార్య్యమ్. విషువతः ఊర్ధ్వభావిని=విషువదహస్సునకు ఊర్ధ్వభావియైన, చతుర్థే=అయుర్నామకమైన నాల్గవదియగు పరఃసామాహస్సునందు, వైరాజమ్=వైరాజ సామయుక్తమైన పృష్ఠస్తోత్రము, కార్య్యమ్. పఞ్చమే=పంచమమైన గో నామకాహస్సునందు, శాక్వరమ్=శాక్వర సామయుక్తమైన పృష్ఠస్తోత్రము, కార్య్యమ్. షష్ఠే=ఆఱవదియైన జ్యోతిర్నామకాహస్సునందు, రైవతమ్=రైవత సామయుక్తమైన పృష్ఠస్తోత్రము, కార్య్యమ్. తదు=ఆ ప్రకారముగ, అనుతిష్ఠన్తः=అనుష్ఠించుచున్నవారు, (ఏతాని=ఈ అహస్సులను,) పృష్ఠేభ్యः=పృష్ఠ్య షడహ గతములైన అహస్సులకంటె, ఉపరి=ఉపరిభాగమునందు, నయన్తి=పొందించుచున్నారు.

అనుక్రమముగ జ్యోతిరాద్యహస్సుల ననుష్ఠించునపుడు విషువదహస్సునకు పూర్వము వరుసగా పరఃసామమైన జ్యోతిరహస్సునందు రథంతర సామ యుక్తమైన పృష్ఠస్తోత్రమును రెండవ అహస్సునందలి గోష్టోమమందు బృహత్సామ యుక్తమైన పృష్ఠస్తోత్రమును, తృతీయాహస్సునందలి అయుష్టోమమందు వైరూప సామ యుక్త పృష్ఠస్తోత్రమును చేయవలెను. ఇక విషువదహస్సునకు ఉత్తరభాగమున వ్యుత్క్రమముగ నాల్గవదియైన అయుష్టోమాహస్సునందు వైరాజ సామ యుక్తమైన పృష్ఠస్తోత్రమును, పంచమమైన గో ష్టోమమందు శాక్వర సామ యుక్తమైన పృష్ఠస్తోత్రమును, షష్ఠమైన జ్యోతిష్టోమాహస్సునందు రైవత సామ యుక్తమైన పృష్ఠస్తోత్రమును చేయవలెను. ఆ ప్రకారముగ అనుష్ఠించుచున్నవారు

రః అహస్సులను పృష్ఠ్య షడహ గతములైన అహస్సులకంటె ఉపరిభాగమునందు పొందించినవా రగుచున్నారు. సహజముగ రః జ్యోతిరాదులైన అహస్సులు అభిప్లవ షడహ గతములైన అహస్సులు. అయినను రథంతరాది పృష్ఠస్తోత్ర యోగమువలన పృష్ఠ్య షడహ గతములుగానే సంపన్నము లగుచున్నవని యర్థము. ఇచట పరః సామములైన అఱు అహస్సులందు పృష్ఠస్తోత్రగతములైన అహస్సులు విధించఁబడినవి.

7. మంత్రము : సంతనయ ఏతే గ్రహా గృహ్యన్తే (౩) । అతిగ్రాహ్యాఃపరఃసామసు । ఇమానేవైతై ర్లోకా న్సంతన్వన్తి, ఇతి ।

అర్థము : పరఃసామసు=పరః సామాహస్సులందు, ఏతే అతిగ్రాహ్యాఃగ్రహాఃరః అతిగ్రాహ్య నామకములైన గ్రహములు, సంతనయఃసంతతములుగా, గృహ్యన్తే=గ్రహించవలెను. ఏతైఃసంతత గృహీతములైన రః గ్రహములచేత, ఇమాన్ లోకానేవ=రః భూరాది లోకములనే, సంతన్వన్తి=సంతతములుగా చేయువా రగుచున్నారు.

తాత్పర్యము: సంహితయందు తృతీయకాండము నందలి తృతీయ ప్రపాఠకమున ''దేవా వై యద్యజ్ఞేన నావారున్ధత'' అను అనువాకము నందు పరః శబ్దాభిధేయములైన మూఁడు అతిగ్రాహ్య గ్రహములు విహితములైనవి. వానిలో '' అద్భ్యస్త్వౌషధీభ్యో గృహ్ణామి'' అనునది ప్రథమ గ్రహ గ్రహణమునకు మంత్రము. '' ఓషధీభ్యస్త్వా ప్రజాభ్యో గృహ్ణామి'' అనునది ద్వితీయ గ్రహ గ్రహణమునకు మంత్రము. '' ప్రజాభ్యస్త్వా ప్రజాపతయే గృహ్ణామి'' అనునది తృతీయ గ్రహ గ్రహణమునకు మంత్రము. రఁమంత్రములచే పరః సామములైన జ్యోతిర్గౌరాయువులనెడి అహస్సులందు అతిగ్రాహ్య నామకములైన గ్రహములను సంతతములుగా గ్రహించవలెను. అనఁగా - ప్రథమాహస్సునందు ప్రథమ గ్రహమును, ద్వితీయాహస్సునందు ద్వితీయగ్రహమును తృతీయాహస్సునందు తృతీయ గ్రహమును గ్రహించవలెను. ఇదియే సాంతత్యము సంతతము గ్రహించఁబడిన రః గ్రహములచే రః భూరాది లోకములను మూఁడిండిని సంతతములుగా చేసినవా రగుచున్నారు. ఇచట రః జ్యోతిరాద్యహస్సులందు అతిగ్రాహ్య విశేషములు విధించఁబడినవి.

8. మంత్రము : మిథునా ఏతే గ్రహా గృహ్యన్తే । అతిగ్రాహ్యాఃపరఃసామసు । మిథునమేవతైర్యజమానా అవరున్ధతే, ఇతి ।

అర్థము : పరఃసామసు=పరఃసామములైన జ్యోతిరాద్యహస్సులందు, ఏతే అతిగ్రాహ్యాఃగ్రహాఃరః అతిగ్రాహ్య గ్రహములు, మిథునాఃమిథునములుగా (జంటలుగా), గృహ్యన్తే=గ్రహించఁబడుచున్నవి. (గ్రహించఁబడవలెను). తైఃఆ మిథునములచే, యజమానాఃయజమానులు, మిథునమేవ=మిథునమునే, అవరున్ధతే=పొందుచున్నారు.

తాత్పర్యము: రః అతిగ్రాహ్య గ్రహములు విషువదహస్సునకు పూర్వాహస్సులందు అనుక్రమ గతములు, ఉత్తరాహస్సులందు వ్యుత్క్రమ గతములని సంహితయందే రఁవిధముగ స్పష్టముగ అమ్నాత మైనది! '' పూర్వేష్వహస్సిత్తఃపరాఞ్చో గృహ్యన్త - ఉత్తరేష్వహస్సుమతోఽర్వాఞ్చో గృహ్యన్తే'' ఉత్తర గతములైన అహస్సులకూడ ' అయుర్వైర్జ్యోతిః' అని రః విధములుగ వ్యుత్క్రమ గతములు, అనఁగా ప్రథమ షష్ఠములైన జ్యోతిర్నామకాహస్సులందు ' అద్భ్యః' ఇత్యాది మంత్రగతమైన అతిగ్రాహ్య గ్రహము ద్విరావృత్తమైనది. గో నామకములైన ద్వితీయ పంచమాహస్సులందు ' ఓషధీభ్యః' ఇత్యాది మంత్రగతమైన అతిగ్రాహ్య గ్రహము ద్విరావృత్త మైనది. ఆయుర్నామకములైన తృతీయ చతుర్థాహస్సులందు ' ప్రజాభ్యః' ఇత్యాది మంత్రగతమైన అతిగ్రాహ్య గ్రహము ద్విరావృత్తమైనది. ఈవిధముగ అగుటవలన రః గ్రహములు మిథునరూపములుగ సంపన్నము లగుచున్నవి. ఆ మిథునములచే యజమానులు మిథునమును పొందుచున్నారు.

ఉదాహరణము: అనుక్రమమున 1. విషువత్తుకు పూర్వము జ్యోతిష్టోమాహస్సు 2.గోష్టోమాహస్సు, 3. అయుష్టోమాహస్సు, వ్యుత్క్రమమున విషువత్తుకు పరమున 4. అయుష్టోమాహస్సు, 5. గోష్టోమాహస్సు, 6.జ్యోతిష్టోమాహస్సు. వైని చెప్పినవిధముగ ప్రథమ షష్ఠములు జ్యోతిష్టోమాహస్సులుగాను, ద్వితీయ, పంచమములు గోష్టోమాహస్సులుగాను, తృతీయ చతుర్థములు అయుష్టోమములుగాను అయినవని గ్రహించవలెను.

9. మంత్రము : బృహత్పృష్ఠం భవతి । బృహద్ధ్యై సువర్గో లోకః । బృహతైవ సువర్గం లోకం యన్తి, ఇతి ।

అర్థము : బృహత్ పృష్ఠం భవతి=విషువద్దినమునందు పృష్ఠస్తోత్రగతమైన బృహత్సామము, అనుష్ఠేయము కావలెను. బృహత్=బృహత్సామము, సువర్గఃలోకఃవై=స్వర్గ ప్రాప్తి హేతు వగుటచే స్వర్గలోక రూపమే. బృహతైవ=బృహత్సామముచేతనే, (యజమానాఃయజమానులు,) సువర్గం లోకమ్=స్వర్గ లోకమును పొందుచున్నారు.

సృష్టము. ఇచట విషువద్దినమునందు పృష్ఠస్తోత్ర గత బృహత్సామము విధించఁబడినది. బృహత్సామము స్వర్గ ప్రాప్తి హేతువగుటచే స్వర్గ రూపముగా వర్ణించఁబడినది.

10. మంత్రము : త్రయస్త్రిగ్ంశి నామ సామ । మాధ్యందినే పవమానే భవతి(౪) । త్రయస్త్రిగ్ంశద్ధ్యై దేవతాఃదేవతా ఏవావరున్ధతే, ఇతి ।

త్రయస్త్రింశి నామ=త్రయస్త్రింశి అను పేరు గల, సామ=సామము, మాధ్యందినే=మాధ్యందిన సవనమునందు, పవమానే=పవమాన నామక స్తోత్రమందు, భవతి=గానము చేయఁదగినది కావలెను. దేవతాఃదేవతలు, త్రయస్త్రింశత్ వై=ముప్పదిముగ్గురే. దేవతాఃదేవ=దేవతలనే, అవరున్ధతే=పొందుచున్నారు.

మాధ్యందిన సవనమునందు పవమానాఖ్య స్తోత్రమందు త్రయస్త్రింశి నామకమైన సామమును గానము చేయవలెను. దేవతలు ముప్పదిముగ్గురే కనుక త్రయస్త్రింశి సామమును గానము చేసిన యజమానులు దేవతలనే పొందుదురు. పూర్వ మంత్రముచే పృష్ఠస్తోత్రమందు బృహత్సామమును విధించి శ్రుతి యిచట పవమాన స్తోత్రమునందు త్రయస్త్రింశి సామ మును విధించినది.

11. మంత్రము : యే వా ఇతఃపరాఞ్చం సంవత్సర ముపయన్తి । న హైనం తే స్వస్తి సమశ్నువతే । అథ యే ఽముతో ఽర్వాఞ్చ ముపయన్తి । తే హైనగ్ం స్వస్తి సమశ్నువతే । ఏతద్వా అముతో ఽర్వాఞ్చ ముపయన్తి । యదేవమ్ । యో హ ఖలు వావ ప్రజాపతిః । స ఉ దేవేన్ద్రః । తదు దేవేభ్యో నయన్తి (౫), ఇతి ।

కార్యా విరాట్ గృహ్యన్తే పవమానే భవతీన్ద్ర ఏకం చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ బ్రాహ్మణే ప్రథమ కాండే ద్వితీయ ప్రపాఠే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

అర్థము : యే=ఏ యజమానులు, ఇతఃభూలోకరూపమైన ''అద్భ్యః'' ఇత్యాది మంత్రయుక్తమైన అతిగ్రాహ్య గ్రహమునుండి, (ఆరభ్య=ఆరంభించి), పరాఞ్చమ్=అనుక్రమ గతమైన, సంవత్సరమ్=సంవత్సర క్రతువును, ఉపయన్తి=అనుష్ఠించుచున్నారో, తే=ఆ యజమానులు, ఏనమ్=ఈ క్రతువును, స్వస్తి=క్షేమముగ, నసమశ్నువతే=బాగుగ పొందుటలేదు. అథ=ఇక, యే=ఏ యజమానులు, అముతఃవిషువత్తునకు ఱిర్వాము ద్యులోక రూపమును, ''ప్రజాభ్యస్త్వా'' ఇత్యాది మంత్రయుక్తమునైన తృతీయాతిగ్రాహ్యమునుండి, (ఆరభ్య=ఆరంభించి,) అర్వాఞ్చమ్=వ్యుత్క్రమ గతమైన సంవత్సర క్రతువును, ఉపయన్తి=అనుష్ఠించుచున్నారో, తే=ఆ యజమానులు, ఏనమ్=ఈ క్రతువును, స్వస్తి=క్షేమముగ, సమశ్నువతే హ=సమాప్తి చేయుచున్నారు.

ఏవమ్=ఈ విధముగ అతిగ్రాహ్యములకు వ్యుత్క్రమానుష్ఠానము, యత్=ఏది, అస్తి=కలదో, ఏతత్ వై=ఈ ప్రకారముగనే, అముతఃఅంతమునుండి, ఆరభ్య=ఆరంభించి, అర్వాఞ్చమ్=వ్యుత్క్రమ గతమైన సంవత్సర క్రతువును, ఉపయన్తి=అనుష్ఠించుచున్నారు. (తస్మాత్=ఆ కారణముచేత, ఏవమ్=ఈ విధముగ, అనుతిష్ఠేత్=అనుష్ఠించవలెను.)

యః=ప్రజాపతిః హ వావ ఖలు=ఏ సంవత్సర స్త్రాత్మక ప్రజాపతి ప్రసిద్ధుఁడో, సః ఉ=అతఁడే, దేవేభ్యః=దేవతల కధిపతి. తదు=ఆ కారణమువలననే, దేవేభ్యః=దేవతలకొఱకు, నయన్తి=ఈ క్రతువును పొందించుచున్నారు.

తాత్పర్యము : భూలోక రూపమును, 'అద్భ్యః' ఇత్యాది మంత్రయుక్తమునైన అతిగ్రాహ్యమునుండి అరంభించి అనుక్రమ గతమైన సంవత్సర క్రతువు ననుష్ఠించువారు ఆ క్రతువును జేమముగ సమాప్తము చేయలేరు. విషువత్తునకు ఱిర్ధ్వమున ద్యులోక రూపమును, 'ప్రజాభ్యస్త్వా' ఇత్యాది మంత్రయుక్తమునగు తృతీయమైన అతిగ్రాహ్యమునుండి ప్రారంభించి వ్యుత్క్రమ గతమైన సంవత్సర క్రతువు ననుష్ఠించు యజమానులు ఆ క్రతువును జేమముగ సమాప్తము చేయుచున్నారు. ఈ విధముగ అతిగ్రాహ్యములయొక్క వ్యుత్క్రమానుష్ఠాన ప్రకారముగనే అంతమునుండి అరంభించి వ్యుత్క్రమ గతమైన సంవత్సర క్రతువు ననుష్ఠించినవా రగుచున్నారు. కనుక ఈ విధముగ అనుష్ఠించవలెనని యర్థము. సంవత్సర స్త్రాత్మకుఁడైన ప్రజాపతియే దేవతల కధిపతి. ఆ కారణమువలన దేవతలకొఱకే ఈ క్రతువు ననుష్ఠించినవా రగుచున్నారు.

తైత్తిరీయ బ్రాహ్మణమునందు ద్వితీయ ప్రపాఠకమునందు ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ద్వితీయప్రపాఠకే

తృతీయోఽనువాకః

పదవిభాగము : సంతతిర్వా ఏతే గ్రహాः। యత్పరఃసామానः। విషువాన్వివాకీర్త్యమ్। యథా శాలాయై పక్షసీ। ఏవగ్ం సంవత్సరస్య పక్షసీ। యదేతే న గృహ్యేరన్। విషూచీ సంవత్సరస్య పక్షసీ వ్యవస్రగ్ంసేయాతామ్। ఆర్తిమార్ఛేయుः యదేతే గృహ్యన్తే। యథా శాలాయై పక్షసీ మధ్యమం వగ్ంశ మభిసమాయచ్ఛతి (౧)। ఏవగ్ం సంవత్సరస్య పక్షసీ దివాకీర్త్య మభిసంతన్వన్తి। నార్తిమార్ఛన్తి, ఇతి।

పదార్థము : ద్వితీయానువాకమునందు నవాహస్సులు విధించఁబడినవి. ఇక తృతీయానువాకమందు ఆ నవాహస్సులలో మధ్యమమైన విషువదహస్సునందు కొన్ని విశేషములు చెప్పఁబడుచున్నవి. పూర్వపు షడ్దినములందు విహితములైన పరాంచములు,అర్వాంచములునైన ఉభయవిధములగు అతిగ్రాహ్యములు ఈ విషువదహస్సునందు విధించఁబడుచున్నవి.

అన్వయము : పరఃసామానः యత్=పరఃసామాహస్సులందలి పరాంచములు, అర్వాంచములునైన అతిగ్రాహ్య గ్రహములు ఏవియో, ఏతే గ్రహాः=ఈ అతిగ్రాహ్య గ్రహములు, సంతతిः వై=సంతతి రూపములే. శాలాయై=శాలయొక్క, పక్షసీ=పక్షములు (రెండు భాగములు), యథా =ఏవిధముగనో, ఏవమ్=ఈ విధముగ, సంవత్సరస్య=సంవత్సరమునొక్క, పక్షసీ=మాస షట్క ద్వయ రూపములైన పక్షములు, స్తः=ఉండుచున్నవి. ఏతే=ఈ అతిగ్రాహ్య గ్రహములు, న గృహ్యేరన్ యత్=పరఃసామాహస్సులందు, విషువదహస్సునందును గ్రహించఁబడనిచో, సంవత్సరస్య=సంవత్సరమునొక్క, పక్షసీ=పార్శ్వవర్తులైన మాస షట్క ద్వయరూప పక్షములు, విషూచీ=విష్వగ్గతు లగుచు, వ్యవస్రంసేయాతామ్=వినష్టము లగును. (తదా=అప్పుడు, యజమానాः=యజమానులు,) ఆర్తిమ్=నాశమును, ఆర్ఛేయుः=పొందుదురు.

ఏతే=ఈ అతిగ్రాహ్య గ్రహములు, గృహ్యన్తే యత్=పరఃసామాహస్సులందు, విషువదహస్సునందును గ్రహించఁబడుచున్నచో, శాలాయై=శాలయొక్క, పక్షసీ=పక్షములు (భాగములు) రెండును, యథా=ఏ విధముగ, మధ్యమం వంశమ్ అభి=మధ్యమమైన వెదురు నాశ్రయించి, సమాయచ్ఛతి=కలయుచున్నవో, ఏవమ్=ఈ విధముగ, సంవత్సరస్య=సంవత్సరమునొక్క, పక్షసీ=మాస షట్కములను రెండింటిని, దివాకీర్త్యమ్=దివాకీర్త్యాహస్సును, అభిసంతన్వన్తి=అంతటను అవిచ్ఛిన్నముగఁ జేయుచున్నవి. (తదా=అప్పుడు, యజమానాः=యజమానులు,) ఆర్తిమ్=నాశమును, నార్ఛన్తి=పొందుటలేదు.

భాష్యము : ఇచట పరఃసామ శబ్దముచే పరఃసామాహస్సులందుఁగల పూర్వోక్తములైన పరాంచములు, అర్వాంచములునైన, అతిగ్రాహ్యములు లక్షణచే చెప్పఁబడుచున్నవి. అవి సంతతి రూపములు. అనఁగా అవిచ్ఛేదక రజ్జుస్థానీయములు. దివాకీర్త్య మనునది ఒక అహస్సు, దివైవ కీర్త్యమ్ -సర్వమ్ అనుష్ఠేయం నతు రాత్రావితి దివాకీర్త్యమ్. సర్వము పగటియందే అనుష్ఠేయము, రాత్రియందు అనుష్ఠేయము కానిదని దివాకీర్త్య పదమునకు అర్థము. అది విషూవత్తు. విష్వక్- పరస్పర విపరీతత్వేన వర్తమానౌ ఉభౌ పక్షౌ యస్య అహర్విశేషస్య,సోఽయం విషూవాన్. ఆ విషువదహస్సునందు రెండు పక్షములు పరస్పర విపరీతములుగా నుండునని వ్యుత్పత్త్యర్థము. ఆ విషువదహస్సు ఇచట లౌకిక దృష్టాంతముచే స్పష్టీకరించఁబడుచున్నది. ఈ విషువదహస్సు సంవత్సర క్రతువుయొక్క మధ్యమునఁ గలదు. అది దివాకీర్త్యము.

లోకమునందు ఒక శాలను నిర్మించువారు మధ్యమున ఉన్నతములైన స్తంభములను స్థాపించి వానియొక్క అగ్రభాగము
పొడవైన వెదురును అడ్డముగా ప్రతిష్ఠించి దాని యాధారముతో శాలయొక్క ఉభయ పక్షములను నిర్మించుచున్నారు
ఆ విధముగనే యిచట సంవత్సర క్రతు రూప శాల కూడ. ఈ సంవత్సర సత్రాత్మక శాలకు విషువదహస్సు స్తంభ
గత వంశ స్థానీయ మైనది. పూర్వోక్త మాసషట్కు ద్వయము పక్షద్వయ స్థానీయము. ఆ విషువదహస్సునకు
పూర్వోత్తరములైన అఱు పరఃసామాహస్సులందు, మధ్యమమైన విషువదహస్సునందును గ్రహింపఁబడు
అతిగ్రాహ్యములు పృష్ఠవంశ పక్షద్వయ బంధన రజ్జు స్థానీయములు. అనఁగా బంధన సాధనములైన రజ్జువుల వంటి
ఇట్లు కాఁగా, ఈ అతిగ్రాహ్యములు పరఃసామాహస్సులందు, విషువదహస్సునందును గ్రహింపఁబడనిచో, సంవత్స
క్రతువునకు ఉభయ పార్శ్వ వర్తులైన పక్షములు విపరీత గతులై వినష్టము లగును. దాని వలన యజమానులు ఆర్తి
పొందుదురు. అతిగ్రాహ్యములు గ్రహింపఁబడినచో, అప్పుడు లోకమునందు ఏ విధముగ శాలయొక్క పక్షద్వయము
మధ్యమమైన వెదురుతో కూడ పురుషుఁడు రజ్జువుతో దృఢముగ బంధించుచున్నాఁడో, ఆ విధముగ ఈ సంవత్స
క్రతువుయొక్క పక్షద్వయ స్థానీయమైన మాసషట్కు ద్వయమును వంశ (వెదురు) స్థానీయమైన దివాకీర్త్యము యొక్క
(విషువదహస్సు యొక్క) ఉభయ పార్శ్వములందు అ దివాకీర్త్యముతో కూడ దృఢముగ రజ్జుస్థానీయములై
అతిగ్రాహ్యములు కలుపుచున్నవి (బంధించుచున్నవి). ఆ సాంతత్యము ఉండఁగా యజమానులు ఆర్తిని పొందరు.
కనుక పరఃసామాహస్సులందువలె విషువదహస్సునందుఁ గూడ సాంతత్యమునై అతిగ్రాహ్యములు కర్తవ్యములని
తాత్పర్యార్థము. రజ్జువు = త్రాడు.

2. మంత్రము : ఏకవిగ్ంశ మహర్భవతి । శుక్రాగ్రా గ్రహా గృహ్యన్తే । ప్రత్యుత్తర్యై సయత్యాయ, ఇతి ।

అర్థము : అహఃవిషువదహస్సు, ఏకవింశమ్=ఏకవింశ స్తోమము కలదిగా, భవతి=ఉండవలెను. గ్రహాఃఅతిగ్రాహ్య
గ్రహములు, శుక్రాగ్రాఃశుక్ర గ్రహాగ్రములుగా, గృహ్యన్తే=గ్రహింపఁబడవలెను. (ఏతత్=ఈ ఉభయము,)
ప్రత్యుత్తర్యై=ప్రాతిస్విక మైన, సయత్వాయ=ఉత్తమ బంధనముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: త్రివృత్, పంచదశ, సప్తదశ స్తోమములకంటె ఏకవింశ ఉన్నతమైనది కనుక విషువదహస్సునందు ఏకవింశ స్తోమము
ననుష్ఠించవలెను. ఈ ఏకవింశస్తోమానుష్ఠానము వంశస్థానీయమైన విషువదహస్సునకు ప్రాతిస్విక మైన ఉన్నత బంధనము
కొఱకు అగును. విషువదహస్సునందు అతిగ్రాహ్య గ్రహములకు బంధ్ర వాయవ్యాగ్నేయత్వమును పరిత్యజించి శుక్రాగ్ర
గ్రహానుష్ఠానము చేయవలెను. ఈ యనుష్ఠానముచే సయత్వము కలుగును. ''షిఞ్ -బన్ధనే'' అను ధాతువునుండి
సయ శబ్దము ఉత్పన్నమైనది. శుక్రాగ్ర గ్రహ సామర్థ్యముచే దృఢ బంధనము కలుగునని భావము. ఇట్లు
విషువదహస్సునందు స్తోమ విశేషము, గ్రహ క్రమ విశేషమును విధించఁబడినవి.

3. మంత్రము : సౌర్య ఏతదహఃపశురాలభ్యతే । సౌర్యో౽తిగ్రాహ్యో గృహ్యతే । అహరేవ రూపేణ సమర్ధయన్తి । అథో అహ్న ఏవైష
బలిర్హ్రియతే, ఇతి ।

అర్థము : ఏతదహఃఈ విషువదహస్సునందు, (సప్తమ్యర్థే షష్ఠీ.) సౌర్యఃసూర్యదేవతాకమైన, పశుఃపశువు, ఆలభ్యతే
ఆలంభనము చేయఁబడవలెను. సౌర్యఃఅతిగ్రాహ్యఃసూర్యదేవతాకమైన అతిగ్రాహ్య గ్రహము, గృహ్యతే
గ్రహించఁబడవలెను. (తథా సతి=అట్లు కాఁగా,) అహరేవ=దివాకీర్త్యాహస్సునే, రూపేణ=రూపముచే,
సమర్ధయన్తి=సమృద్ధముగా చేసినవా రగుచున్నారు. అథోమఱియు, అహ్నఃఏవ=దివాకీర్త్యాహస్సునకే, ఏషఃబలిఃఈ
పూజ, హ్రియతే=చేయఁబడిన దగుచున్నది.

తాత్పర్యము: ఈ విషువదహస్సునందు సూర్య దేవతాకమైన పశువు నాలంభనము చేయవలెను. ఆ విధముగనే అతిగ్రాహ్యము కూడ
సూర్యదేవతాకమే గ్రహింపఁబడవలెను. అవిధముగ చేయుటవలన దివాకీర్త్యాహస్సునకు సూర్యసంబంధముచే రూపము
సమృద్ధి మగును. మఱియు ఈ విషువదహస్సునకు సూర్యసంబంధ రూపమైన పూజ చేయఁబడిన దగును. ఇంక ఆ
విషువదహస్సునందు పశుపోషము, అతిగ్రాహ్య పోషమును ఇచట విధించఁబడినవి.

4. మంత్రము : సప్తైతదహర్గతిగ్రాహ్యా గృహ్యన్తే (౨) । సప్త వై శీర్షణ్యాఃప్రాణాఃఅసావాదిత్యఃశిరఃప్రజానామ్ । శీర్ష్నేవ ప్రజానాం
ప్రజాన్దధాతి । తస్మాత్సప్త శీర్షన్ప్రాణాఃఇతి ।

పదార్థము : ఏతదహఃఈ విషువదహస్సునందు, సప్త అతిగ్రాహ్యాఃఏడు అతిగ్రాహ్య గ్రహములు, గృహ్యన్తే
గ్రహించఁబడుచున్నవి. శీర్షణ్యాఃప్రాణాఃశిరోగత చ్ఛిద్రములందు ఉంటున్న ప్రాణములు, సప్తవైసప్తసంఖ్యాకములే.
అసౌ ఆదిత్యఃఈ సూర్యుఁడు, ప్రజానామ్=ప్రజలకు, శిరఃశిరస్స్థానీయుఁడు. (తథా సతిఅట్లు కాఁగా,)
ప్రజానామ్=ప్రజలయొక్క, శీర్ష్నేవశిరస్సునందే, ప్రాణాన్=ప్రాణములను, దధాతి=(యజమానుఁడు) స్థాపించినవాఁ
దగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, (లోకే=లోకమునందు, సర్వత్ర=అంతటను,) శీర్షన్=శిరస్సునందు,
సప్త ప్రాణాఃఏడు ప్రాణములు, దృశ్యన్తే=చూడఁబడుచున్నవి.

తాత్పర్యము: పరఃసామ సంబంధులును 'అద్భ్యస్త్వౌషధీభ్యఃస్' ఇత్యాది మంత్ర సాధ్యములును పరాంచములు అపరాంచములునైన
అతిగ్రాహ్య గ్రహములు ఱఅు విషువదహస్సునందు విహితము లైనవి. వానిలో సూర్యదేవతాకమైన ఒక అతిగ్రాహ్యము
పూర్వమంత్రమున విధించఁబడినది. మొత్తము అతిగ్రాహ్యములు సప్తసంఖ్యాకము లైనవి. శిరోగత చ్ఛిద్రవర్తులైన
ప్రాణములు సప్తసంఖ్యాకములు. మధ్యాతిగ్రాహ్యమునకు దేవఁడైన అదిత్యుడు ఉర్ధ్వమున నుండును కనుక, ప్రజలకు
శిరస్స్థానీయుఁడు. అట్లగుటవలన ప్రజల శిరస్సులందే ప్రాణములు స్థాపితము లగుచున్నవి. ఆ కారణమువలన లోకమునం
దంతటను శిరస్సునందు సప్తసంఖ్యాక ప్రాణములు కనఁబడుచున్నవి. ఇచట విషువద్దిన గతములైన అతిగ్రాహ్యముల
సంఖ్య ప్రశంసించఁబడినది.

5. మంత్రము : ఇన్ద్రో వృత్రగ్ం హత్వా । అసురా న్రాభ్యం స ఇమాంల్లోకా నభ్యజయత్ । తస్యాసౌ లోకో౽నభిజిత ఆసీత్ । తం
విశ్వకర్మా భూత్వా౽భ్యజయత్ । యద్వై విశ్వకర్మణో గృహ్యతే (౩) । సువర్గస్య లోకస్యాభిజిత్యై, ఇతి ।

పదార్థము : ఇన్ద్రఃఇంద్రుఁడు, వృత్రమ్=వృత్రాసురుని, హత్వా=సంహరించి, అసురాన్=అసురులను, పరాభావ్య=తిరస్కరించి,
సఃఆ యింద్రుడు, ఇమాన్=ఈ భూరాది లోకములను, అభ్యజయత్=అంతటను జయించెను. తస్యఆ
యింద్రునకు, అసౌ లోకఃస్వర్గ లోకము, అనభిజితఃజయింపఁబడనిది, ఆసీత్=అయెను. విశ్వకర్మా
భూత్వావిశ్వకర్మ అయి, తమ్=ఆ స్వర్గ లోకమును, అభ్యజయత్=అంతటను జయించెను. వైశ్వకర్మణఃవైశ్వకర్మ
నామకమైన అతిగ్రాహ్య గ్రహము, గృహ్యతే యత్=గ్రహింపఁబడినచో, ఏతత్=ఈ వైశ్వకర్మాతిగ్రాహ్య గ్రహణము,
సువర్గస్య లోకస్యస్వర్గ లోకమునొక్క, అభిజిత్యైవిజయమునకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: పూర్వము ఒకప్పుడు ఇంద్రుఁడు వృత్రాసురుని సంహరించి, అతని అనుచరులైన అసురులను తిరస్కరించి ఈ భూరాది
లోకములను వశపఱుచుకొనెను. కాని అతనికి స్వర్గలోకము స్వాధీనము కాలేదు. అప్పుడా యింద్రుఁడు విశ్వకర్మ అయి
ఆ స్వర్గమును స్వాధీనము చేసికొనెను. కనుక వైశ్వకర్మాఖ్యమైన అతిగ్రాహ్య గ్రహమును గ్రహించవలెను. ఆ
అతిగ్రాహ్యమును గ్రహించినచో ఆ అతిగ్రాహ్యముచే స్వర్గాభిజయము కలుగును. ఇచట అష్టమమైన అతిగ్రాహ్యము
విధించఁబడినది.

6. మంత్రము : ప్ర వా ఏతే ఽస్మాల్లోకా చ్చ్యవన్తే । యే వైశ్వకర్మణం గృహ్ణతే । అదిత్యై శ్వో గృహ్యతే । ఇయం వా అదితిః । అస్యామేవ ప్రతితిష్ఠన్తి, ఇతి ।

అర్థము : యే=ఏ యజ్ఞకర్తలు, వైశ్వకర్మణమ్=వైశ్వకర్మ నామకమైన అతి గ్రాహ్యమును, గృహ్ణతే=గ్రహించుచున్నారో, ఏతే=ఈ యజ్ఞకర్తలు, అస్మాత్ లోకాత్=ఈ లోకమునుండి, ప్ర చ్యవన్తే వై=బాగుగ చ్యుతు లగుచున్నారు. అదిత్యై=అదితి దేవతాకమైన అతిగ్రాహ్యము, శ్వః=మఱునాఁడు, గృహ్యతే=గ్రహించఁబడవలెను. ఇయం వై=ఈ భూమియే, అదితిః=అదితి. అస్యామేవ=ఈ భూమియందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము: వైశ్వకర్మాతిగ్రాహ్యము స్వర్గహేతు వగుటవలన ఆ వైశ్వదేవాతిగ్రాహ్యమును గ్రహించిన యజ్ఞకర్తలు ఈ భూ లోకమునుండి జారిపోవుదురు. ఆ దోషము పోవుటకై వారు అదితి దేవతాకమైన అతిగ్రాహ్యమును మఱుసటి దినమున గ్రహించవలెను. ఈ భూమియే అదితి కావున అదితి దేవతాకమైన అతిగ్రాహ్యమును గ్రహించిన యజ్ఞకర్తలు ఈ భూలోకమునందు ప్రతిష్ఠితు లగుదురు. ఇచట వైశ్వదేవకర్మణాతిగ్రాహ్య గ్రహణ దినమునకు మఱుసటిదినమున అదితి దేవతాకమైన అతిగ్రాహ్యము విధించఁబడినది.

7. మంత్రము : అన్యే ఽన్యే గృహ్యన్తే । విశ్వాన్యేవాన్యేన కర్మాణి కుర్వాణా యన్తి । అస్యామన్యేన ప్రతితిష్ఠన్తి, ఇతి ।

అర్థము : అన్యః అన్యః=ఇతరము, ఇతరములైన అతిగ్రాహ్యములు, గృహ్యన్తే=వేఱు వేఱు దినములందు గ్రహించఁబడుచున్నవి. అన్యేన =విష్ణువ దహస్సునందు గ్రహించఁబడిన వైశ్వకర్మణ నామకమైన అతిగ్రాహ్యముచేత, విశ్వాని కర్మాణి=సర్వ కర్మలను, కుర్వాణాః=చేయుచున్న యజమానులు, యన్తి=సమాప్తిని పొందుచున్నారు. అన్యేన=మఱుసటి దినమున అనుష్ఠితమైన అతిగ్రాహ్యముచేత, అస్యామ్=ఈ భూమియందు, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము: విష్ణువదహస్సునందు వైశ్వకర్మణాఖ్యమైన అతిగ్రాహ్యము అనుష్ఠించఁబడుచున్నది. విష్ణువదహస్సునకు మఱుసటి దినమునందు అదితి దేవతాకమైన అతిగ్రాహ్యము అనుష్ఠించఁబడుచున్నది. ఒక్కొక్కటి వేఱు వేఱుగా గ్రహించవలెను. విష్ణువదహస్సునందు అనుష్ఠితమైన వైశ్వకర్మణాతిగ్రాహ్యముచేత యజమానులు సర్వకర్మలను చేయుచున్నవారై సమాప్తిని పొందుచున్నారు. విష్ణువత్తునకు మఱుసటి దినమునందు అనుష్ఠితమైన అదితి దేవతాకమైన ఆదిత్యాతిగ్రాహ్యముచే ఈ భూమియందు ప్రతిష్ఠితు లగుచున్నారు. విష్ణువత్తునందలి వైశ్వకర్మణాతి గ్రాహ్యము, తత్పర దినమునందలి ఆదిత్యాతిగ్రాహ్యమును ఇచట ప్రశంసించఁబడినవి.

8. మంత్రము : తావపరార్ధ త్సంవత్సరస్యాన్యే కన్యే గృహ్యేతే, ఇతి ।

అర్థము : సంవత్సరస్య=సంవత్సర క్రతువుయొక్క, అపరార్ధాత్=ఉత్తర షణ్మాసాత్మక పరార్ధ సమాప్తి పర్యంతము, అన్యః అన్యః=ఒక దినమునందు ఇతరమైన వైశ్వకర్మణాతిగ్రాహ్యము, తత్పర దినమునందు ఆదిత్యాతిగ్రాహ్యము అని యీ విధముగ, తౌ=ఆ అతిగ్రాహ్యములు, గృహ్యేతే=అనుష్ఠించఁబడఁదగినవి.

తాత్పర్యము: సంవత్సరసత్రమునకు రెండు అర్ధ భాగములు కలవు. అందు ఉత్తర షణ్మాసాత్మకమైన పరార్ధ సమాప్తి పర్యంతము విష్ణువత్తునందు ఒక వైశ్వకర్మణాతిగ్రాహ్యము, తత్పర దినమునందు ఒక ఆదిత్యాతిగ్రాహ్యము అని యీ విధముగ ఆ అతిగ్రాహ్యముల ననుష్ఠించవలెను. సంవత్సరక్రతువుయొక్క ఉత్తర దినములందుఁ గూడ పర్యాయముగ ఈ పూర్వోక్త గ్రహద్వయము ఇచట విధించఁబడినది.

9. మంత్రము : తావుభౌ సహ మహావ్రతే గృహ్యేతే । యజ్ఞస్యైవాన్తం గత్వా । ఉభయోర్లోకయోః ప్రతితిష్ఠన్తి, ఇతి ।

అర్థము : తౌ ఉభౌ=ఆ వైశ్వకర్మణాదితి నామకములైన రెండు అతిగ్రాహ్యములు, మహావ్రతే=యజ్ఞముయొక్క అంతమునందు, గృహ్యేతే=గ్రహింపఁబడవలెను. (తథా సతి=అట్లు కాఁగా,) యజ్ఞస్య అన్తం గత్వైవ=యజ్ఞ సమాప్తిని పొందియే, ఉభయోః లోకయోః=ఉభయ లోకములందు, ప్రతితిష్ఠన్తి=యజమానులు ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము : మహావ్రత దివస మనఁగా యజ్ఞముయొక్క అంతము. యజ్ఞసమాప్తి దినమునందు ఆ రెండు అతిగ్రాహ్యములను గ్రహించవలెను. అప్పుడు యజమానులు యజ్ఞసమాప్తిని పొందియే లోక ద్వయమునందు ప్రతిష్ఠితు లగుదురు. అనఁగా -యజ్ఞసమాప్తివఱకు వేఱు వేఱు దినములందు వైశ్వకర్మణాతిగ్రాహ్యమును ఆదిత్యాతిగ్రాహ్యమును గ్రహించవలెను. సమాప్తి దినమునందు ఆ రెండు అతిగ్రాహ్యములను గ్రహించవలెనని గ్రహ గ్రహణ ప్రకారము ''తానూర్ధ్వా నావృత్తాంశ్చ'' అను కల్ప సూత్రమునందు స్పష్టముగ అభిహిత మైనది. ఉత్తరమాస షష్ఠ్యుయొక్క ఉపాంత్య దినమునందు ఆ రెండు అతిగ్రాహ్యముల ప్రయోగము ఇచట విధించఁబడినది.

10. మంత్రము : అర్క్యముక్థం భవతి । అన్నాద్యస్యావరుద్ధ్యై, (ఴ) ఇతి । సమాయచ్ఛత్యతిగ్రాహ్యో గృహ్యన్తే గృహ్యతే సంవత్సరస్యాన్యే కన్యే గృహ్యేతే పఞ్చ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే ద్వితీయ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥3॥

అర్థము : అర్క్యమ్=అర్క సంబంధమైన, ఉక్థమ్=శస్త్రము, భవతి=విష్ణువదహస్సునందు అనుష్ఠేయము కావలెను. (ఏతత్=ఈ శస్త్రానుష్ఠానము,) అన్నాద్యస్య=శ్రేష్ఠమైన అన్నముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, (భవతి=అగుచున్నది).

తాత్పర్యము: అర్కనీయుఁడైన దేవుఁడు అర్కుఁడు (సూర్యుఁడు) అర్కసంబంధమైన శస్త్రమును విష్ణువదహస్సునందు అనుష్ఠించవలెను. ఈ శస్త్రము ననుష్ఠించుటచేత అన్నప్రాప్తి కలుగును. ''అర్కో వై దేవానా మన్నమ్'' అను శ్రుత్యంతరము ననుసరించి అర్కసంబంధమైన శస్త్రము ననుష్ఠించుట యుక్తము. విష్ణువత్తునందు శస్త్ర విశేషము ఇచట విధించఁబడినది.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ద్వితీయప్రపాఠకే

చతుర్థోఽనువాకః

1. మంత్రము : ఏకవిగ్ంశ ఏష భవతి । ఏతేన వై దేవా ఏకవిగ్ంశేన । ఆదిత్యమిత ఉత్తమగ్ం సువర్గం లోక మారోహయన్ । స వా ఏష ఇత ఏకవిగ్ంశః । తస్య దశావస్తా దహాని । దశ పరస్తాత్ । స వా ఏష విరాజ్యుభయతః ప్రతిష్ఠితః । విరాజి హి వా ఏష ఉభయతః ప్రతిష్ఠితః । తస్మాదన్తరేమా లోకా యన్ । సర్వేషు సువర్గేషు లోకేష్వభితపన్నేతి (౧), ఇతి ।

అవతారిక: తృతీయానువాకమునందు విషువద్దినమునందు అతిగ్రాహ్య గ్రహవిశేషములు చెప్పఁబడినవి. ఇఁక ఈ చతుర్థానువాకమునందు ఆ విషువద్దినమునందే దివాకీర్త్య నామకములైన సామములు చెప్పఁబడుచున్నవి. తృతీయానువాకమునందు ''ఏకవిగ్ంశమహర్భవతి'' = 'విషువదహస్సు ఏకవింశ స్తోమము కలదియై ఉండవలె' అని చెప్పఁబడినది. ప్రథమమున ఇచట ఆ విషయము ప్రశంసించఁబడుచున్నది.

అర్థము : ఏషః = ఈ విషువదహస్సు, ఏకవింశః = ఏకవింశ స్తోమము కలది, భవతి = అగుచున్నది. దేవాః = దేవతలు, ఏతేన ఏకవింశేన వై = ఈ ఏకవింశ స్తోమముచేతనే, ఆదిత్యమ్ = సూర్యుని, ఇతః = ఈ భూలోకముకంటె, ఉత్తమమ్ = ఉత్కృష్టతమమైన, సువర్గం లోకమ్ = స్వర్గ లోకమును, ఆరోహయన్ = ఆరోహింపఁజేసిరి. సః ఏషః = ఆ యీ విషువదహ ర్విశేషము, ఇతః = ఈ కారణమువలన, ఏకవింశః వై = ఏకవింశము, భవతి = అగుచున్నది. కథమితి చేత్? = ఎట్లనఁగా? - తస్య = ఆ విషువత్తునకు, అవస్తాత్ = అధోభాగమున, దశ అహాని = అభిప్లవ షడహ వ్యతిరిక్తములైన పది అహస్సులు, (విద్యన్తే = ఉంటున్నవి.) పరస్తాత్ ఊర్ధ్వమునను, దశ = పది అహస్సులు విద్యన్తే. సః ఏషః = ఆ యీ విషువదహర్విశేషము, విరాజి = విరాడ్రూపమైన అహస్సంఘమునందు, ప్రతిష్ఠితః వై = ప్రతిష్ఠితమే, భవతి = అగుచున్నది.
ఏషః వై = ఈ ఆదిత్యుఁడు కూడ, ఉభయతః = అధోభాగోర్ధ్వభాగముల రెండింటియందును, విరాజి = సంఘరూపమైన విరాట్టునందు, ప్రతిష్ఠితః హి = ప్రతిష్ఠితుఁడు కదా!. తస్మాత్ = ఆ కారణమువలన, ఇమా లోకా అన్తః = ఈ ఉభయ లోకముల మధ్యమందు, అయన్ = సంచరించెను. సర్వేషు సువర్గేషు లోకేషు = సమస్తములైన స్వర్గలోకమునందు, అభితపన్ = తన రశ్ములచే అంతటను తపింపఁజేయుచు, ఏతి = సంచరించుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ విషువదహస్సు ఏకవింశ స్తోమము కలది. పూర్వము దేవతలు ఈ ఏకవింశ స్తోమముచేతనే ఆదిత్యుని ఈ భూలోకమునంటి ఉత్కృష్టతమమైన స్వర్గ లోకము నారోహింపఁజేసిరి. కేవలము ఏకవింశ స్తోమ యోగముచేతనే విషువదహస్సునకు ఏకవింశత్వము సంభవించలేదు. ఈ కారణమువలనఁ గూడ ఆ యీ విషువదహస్సు ఏకవింశ మగుచున్నది. ఆ కారణమేమనఁగా: - ఆ విషువత్తున కధోభాగమునందు అభిప్లవ షడహ వ్యతిరిక్తములైన దశాహస్సులు ఉన్నవి. పృష్ఠస్తోత్రములుగల అహస్సులు ఆఱు. అభిజిదహము. పరః సామాహస్సులు మూఁడు. ఈ విధముగ ఇవి దశాహస్సులైనవి. ఆ విధముగ విషువత్తున ఊర్ధ్వమునఁ గూడ ఆవృత్తిచే మూఁడు పరః సామాహస్సులు, అభిజిదహము, పృష్ఠస్తోత్రములు గల అహస్సులు ఆఱు అని యీ విధముగ దశాహస్సులు ఉన్నవి.

ఈ విధముగ ఆ యీ విషువదహస్సు ఉభయ భాగములందును దశ సంఖ్యతో కూడియుండుటచే విరాడ్రూపమైన అహస్సంఘమునందు ప్రతిష్ఠితమై యుండుటవలన తత్సంబంధియైన ఏకవింశ స్తోమముచే స్వర్గము నారోహించిన ఆదిత్యుఁడు కూడ ఉభయ భాగములందును ఈ అహస్సంఘరూప విరాట్టునందు ప్రతిష్ఠితుఁ డాయెను. ఆదిత్యుని కధోభాగమునను ఊర్ధ్వభాగమునను పదేసి ప్రధాన రశ్ములు కలవు. ఆ కారణముచే విరాట్టునందు ప్రతిష్ఠితుఁడగుట

వలన ఈ ఉభయ లోకముల మధ్యమున సంచరించుచు ఆదిత్యుఁడు ఊర్ధ్వ స్థితములైన ద్యులోకాది స్వర్గములందును, అధస్స్థితములైన భూములు, పాతాల వర్తులనైన స్వర్గములందును తన రశ్ములచే అంతట తపింపఁజేయుచు సంచరించుచున్నాఁడు. ఈ విధముగ ఆదిత్య సద్యశ మగుటవలన ఈ విషువత్తు ప్రశస్తమైనది.

2. మంత్రము : దేవా వై ఆదిత్యస్య సువర్గస్య లోకస్య । పరాచో కతిపాదాదభిభయుః । తం ఛన్దోభి రదుగ్ంహన్యన్తైః । దేవా వా ఆదిత్యస్య సువర్గస్య లోకస్య । అవాచో కవపాదా దభిభయుః । తం పఞ్చభీ రశ్మిభి రుదవయన్ । తస్మాదేకవిగ్ంశే కహన్ఋ్ఋ దివాకీర్త్యాని క్రియన్తే । రశ్మయో వై దివాకీర్త్యాని, ఇతి ।

పదార్థము : దేవాః = దేవతలు, సువర్గస్య లోకస్య = స్వర్గలోక గతుఁడైన, ఆదిత్యస్య = ఆదిత్యునియొక్క, పరాచః = పునరావృత్తి రహితమైన, అతి పాదాత్ వై = అతిగమనమువలననే, అభిభయుః = భయపడిరి. తమ్ = ఆ ఆదిత్యుని, ఛన్దోభిః = సవనమునందలి గాయత్ర్యాది ఛందస్సులచే, అదుహన్ = స్తంభింపఁజేసిరి. (తస్మాత్ = ఆ కారణమువలననే, ఛన్దాంసి = గాయత్ర్యాది ఛందస్సులు,) ధృత్యై = ధార్ష్ట్యముకొఱకు, (భవన్తి = అగుచున్నవి.) దేవాః = దేవతలు, సువర్గస్య లోకస్య = స్వర్గలోక గతుఁడైన, ఆదిత్యస్య = ఆదిత్యునియొక్క, అవాచః, అవపాదాత్ వై = అధఃపతనమువలననే, అభిభయుః = భయపడిరి. తమ్ = ఆ ఆదిత్యుని, పఞ్చభిః రశ్మిభిః = అయిదు రశ్ములచే, ఉదవయన్ = పైని స్తంభింపఁజేసిరి. తస్మాత్ = ఆ కారణమువలన, ఏకవింశే అహన్ = ఏకవింశ స్తోమ యుక్తమైన విషువదహస్సునందు, పఞ్చ దివాకీర్త్యాని = దివాకీర్త్య నామక సామములైన అయిదు సామములు, క్రియన్తే = అనుష్ఠేయములు కావలెను. దివాకీర్త్యాని = దివాకీర్త్య నామక సామములు, రశ్మయః వై = రశ్మిస్థానములే, భవన్తి = అగుచున్నవి.

3. మంత్రము : దేవా వై ఆదిత్యస్య సువర్గస్య లోకస్య । పరాచో కతిపాదాదభిభయుః । తం ఛన్దోభి రదుగ్ంహన్యన్తైః । దేవా వా ఆదిత్యస్య సువర్గస్య లోకస్య । అవాచో కవపాదా దభిభయుః । తం పఞ్చభీ రశ్మిభి రుదవయన్ । తస్మాదేకవిగ్ంశే కహన్ఋ్ఋ దివాకీర్త్యాని క్రియన్తే । యా గాయత్రే । తే గాయత్రీమాత్తరయోః పవమానయోః (౨) । మహాదివాకీర్త్యగ్ం హోతుః పృష్ఠమ్ । విశ్వజిద్బ్రహ్మసామ । భాసో కగ్నిష్టోమః, ఇతి ।

పదార్థము : యే = ఏ దివాకీర్త్యనామక సామములు, గాయత్రే = గాయత్రీ ఛందో యుక్తమైన ప్రాతఃసవనమునందు, (గీయేతే = గానము చేయఁబడుచున్నవో,) తే = దివాకీర్త్య నామకములైన ఆ సామములే, ఉత్తరయోః = ఊర్ధ్వములైన, పవమానయోః = మాధ్యందినార్భవ పవమానములందు, గాయత్రీషు = గాయత్రీ ఛందస్కములైన ఋక్కులందు, (గాతవ్యే = గానము చేయఁదగినవి.) మహాదివాకీర్త్యమ్ = మహాదివాకీర్త్య నామక సామము, హోతుః = హోతృ సంబంధియగు, పృష్ఠమ్ = పృష్ఠస్తోత్రముగా, (కార్యమ్ = చేయఁదగినది.) విశ్వజిత్ = విశ్వజిత్ నామక సామము, బ్రహ్మసామ = బ్రహ్మసామముగా, కార్యమ్ = చేయఁదగినది. భాసః = భాసాఖ్యమైన సామము, అగ్నిష్టోమః = అగ్నిష్టోమ సామముగా, కార్యః = చేయఁదగినది.

తాత్పర్యము : గాయత్రీ చ్ఛందో యుక్తమైన ప్రాతఃసవనమునందు దివాభాగమునందే కీర్తనీయములైన బృహద్రథంతరాఖ్యములైన రెం
సామములనే ఉత్తరములైన మాధ్యందినార్భవ పవమానములందు గాయత్రీ చ్ఛందస్కములైన ఋక్కులందు గానం
చేయవలెను. మహాదివాకీర్త్య నామక సామమును హోత్ర సంబంధి పృష్ఠస్తోత్రముగా జేయవలెను. విశ్వజిత్ నామక
సామమును బ్రహ్మసామముగాఁ జేయవలెను. భాసాఖ్య సామమును అగ్నిష్టోమముగాఁ జేయవలెను. ఈ భాస సామమునే
అగ్నిష్టోమము పరిసమాప్తి చేయఁబడును. పూర్వ మంత్రమునందు సామాన్యాకారముగ విధించఁబడిన పంచ సామముల
ఇచట విశేషాకారముగ విధించఁబడినవి.

4. మంత్రము : అథైతాని పరాణి। పరైర్వై దేవా ఆదిత్యగ్ం సువర్గం లోక మపారయన్। యదపారయన్। తత్పరాణాం పరత్వమ్।
పారయన్త్యేనం పరాణి। య ఏవం వేద। అథైతాని స్పరాణి। స్పరైర్వై దేవా ఆదిత్యగ్ం సువర్గం లోక మస్పారయన్।
యదస్పారయన్। తత్స్పరాణాగ్ం స్పరత్వమ్। స్పారయన్త్యేనగ్ం స్పరాణి। య ఏవం వేద (౩), ఇతి। ఏతే
పవమానయోః స్పరాణి పఞ్చ చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే ద్వితీయ ప్రపాఠకే చతుర్థోనువాకః ॥ ౪ ॥

అర్థము : అథ=ఇక, ఏతాని=విషువ దహఃస్సునకు పూర్వమందు, పరమందును చేయఁదగిన పరఃసామములనెడి ఈ అహఃస్సులు,
పరాణి=పర శబ్దాభిధేయములు. (తత్ కథమ్ ఇతి చేత్=అది యెట్లనఁగా : పురా=పూర్వము,) దేవాః=దేవతలు, వై=పరాఖ్యములైన అహఃస్సులచేతనే, ఆదిత్యమ్=సూర్యుని, సువర్గం లోకమ్=స్వర్గ లోకమునకు, అపారయన్=పొందించిరి. అపారయన్ యత్ తత్=స్వర్గమును పొందించిరి కనుక, పరాణామ్=పరశబ్దాభిధేయములైన అహఃస్సులకు, పరత్వమ్=పరనామము, (సిద్ధ్యతి=సిద్ధించుచున్నది.) యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=పరత్వమును తెలిసికొనుచున్నాఁడో, ఏనమ్=ఈ పురుషుని, పరాణి=పరాహస్సులు, పారయన్తి=అభీష్ట ఫల ప్రాప్తి పొందించుచున్నవి.

అథ=ఇక, ఏతాని=ఈ పూర్వోక్తములైన పరఃసామాహస్సులు, స్పరాణి=స్పర శబ్దాభిధేయములు. దేవాః=దేవతలు, స్పరైర్వై=స్పర నామకాహస్సులచేతనే, ఆదిత్యమ్=సూర్యుని, సువర్గం లోకమ్=స్వర్గలోకమును గూర్చి, అస్పారయన్=ప్రీతునిఁ జేసిరి. అస్పారయన్ యత్ తత్=ప్రీతునిగాఁ జేసిరి కనుక, స్పరాణామ్=స్పర నామకాహస్సులకు, స్పరత్వమ్=స్పర నామము, సిద్ధ్యతి=సిద్ధించుచున్నది. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=స్పరత్వమును తెలిసికొనుచున్నాఁడో, ఏనమ్=ఈ పురుషుని, స్పారయన్తి=దేవతలు ఈ అహఃస్సులచే ప్రీతునిగాఁ జేయుచున్నారు.

తాత్పర్యము : మంత్రమునందలి అథ శబ్దము పూర్వోక్త విధి వ్యవచ్ఛేదార్థకము. విషువదహఃస్సునకు పూర్వమందు, పరమందును చేయఁదగిన పరఃసామాహస్సులు పరశబ్దాభిధేయములు. పూర్వము దేవతలు పర నామకములైన అహఃస్సులచేత ఆదిత్యుని స్వర్గలోకమునకు పంపిరి. దేవతలు ఈ అహఃస్సులచే ఆదిత్యుని స్వర్గలోకమునకు పంపిరి. (పారయన్తి ఏభిః అను వ్యుత్పత్తిచే) పరాహస్సులకు పర నామము సిద్ధించినది. ఈ విధముగ పరత్వమును తెలిసికొనిన పురుషుని [illegible] నామకాహస్సులు అభీష్ట ఫల ప్రాప్తి కలవానినిగాఁ జేయును. ఇక ఈ పరఃసామాహస్సులు స్పర శబ్దాభిధేయములు కూడ నగుచున్నవి. పూర్వము దేవతలు ఈ పరఃసామాహస్సులచే ఆదిత్యుని స్వర్గలోకమును గూర్చి సంప్రీతునిగాఁ జేసిరి కనుక స్పారయతి=ప్రీణయతి ఏభిః అను వ్యుత్పత్తిచే ఈ అహఃస్సులకు స్పర నామము వీర్పడినది. ఈ విధముగ స్పరత్వమును తెలిసికొనిన పురుషుని ఈ అహఃస్సులు స్వర్గమును గూర్చి సంప్రీతునిఁ జేయును. ఈ విధముగ [illegible] ప్రథమమున విషువదహఃస్సునందు సామములను విధించి ఆ విషువత్తునకు ఉభయ పార్శ్వవర్తులైన పరఃసామాహస్సు
యొక్క స్తుతి చేసినది.

చతుర్థానువాకము సమాప్తము

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ద్వితీయప్రపాఠకే

పఞ్చమోఽనువాకః

[illegible] : అప్రతిష్ఠాం వా ఏతే గచ్ఛన్తి। యేషాగ్ం సంవత్సరే కనాప్తే కథ। ఏకాదశిన్యాప్యతే, ఇతి।

[illegible] : చతుర్థానువాకమునందు దివాకీర్త్య నామకములైన సామములు విధించఁబడినవి. ఈ పంచమానువాకమునందు విషువత్తునందు పశువులు విధించఁబడుచున్నవి. ''అథ పశుష్టప్తి రాగ్నేయం ప్రాయణీయ ఆలభన్తో శ్వోభూతే సారస్వతీం మేషీమ్'' ఇత్యాది సూత్రోక్తములైన విష్ణుదేవతాక పశువులను విధించుటకై ప్రథమమున ఇచట ప్రస్తావము చేయఁబడుచున్నది.

[illegible] : యేషామ్=ఏ యజమానులయొక్క, సంవత్సరే=సంవత్సరక్రతువు, అనాప్తే=సమాప్తము కానిదగుచుండఁగా, అథ=అనంతరము (తత్సమాప్తికి పూర్వమే), ఏకాదశినీ=ఏకాదశ పశువుల సమష్టి, ఆప్యతే=సమాప్తి చేయఁబడుచున్నదో, ఏతే=ఈ యజమానులు, అప్రతిష్ఠాం వై=అప్రతిష్ఠనే గచ్ఛన్తి =పొందుచున్నారు.

[illegible] : సంవత్సర సత్రము సమాప్తము కాకపూర్వమే ఏకాదశ పశువుల సమష్టిని సమాప్తము చేసిన యజమానులు అప్రతిష్ఠను పొందుదురు. సంవత్సర సంపూర్తి పర్యంతము పశువులు లేవు కావున వారు ప్రతిష్ఠితులు కారని యర్థము. పంచమ కాండ గత పంచమ ప్రపాఠకమునందలి ''అగ్నేయః కృష్ణగ్రీవః సారస్వతీ మేషీ బభ్రుః సౌమ్యః'' అను ద్వావింశాను వాకమునందు హ్యేకాదశిని (పదునొకండు పశువుల సమష్టి) ఆమ్నాత మైనది. ఆ హ్యేకాదశిని సంవత్సర గతములైన దినములందు ప్రతిదినము ఒక్కొక్క పశువు చొప్పున మఱల మఱల అవృత్తి చేయఁబడవలెను అట్లు అవృత్తి చేయఁబడఁగా మూఁడు వందల యేఁబదిరెండు దినములందు ముప్పదిరెండు ఏకాదశినులు సమాప్తి చేయఁబడును. ఇక పైని మఱల ఏకాదశిని చేయుటకు సాధ్యము కాదు. తొమ్మిది అహస్సులే మిగులుటవలన సంవత్సర పూరణమునకై అవశిష్టములైన యినిమిది అహస్సులు, వాని మధ్యమున ఒక విషువదహస్సును కలసి నవాహస్సులు శేషించును.

[illegible] : వైష్ణవం వామన మాలభన్తే। యజ్ఞో వై విష్ణుః। యజ్ఞమేవా ఽఽలభన్తే ప్రతిష్ఠిత్యై। ఐన్ద్రాగ్న మాలభన్తే। ఇన్ద్రాగ్నీ వై దేవానా మయాతయామానౌ। యే ఏవ దేవతే అయాతయామ్నీ। తే ఏవా ఽఽలభన్తే (౧)। వైశ్వదేవ మాలభన్తే। దేవతా ఏవావరున్ధే। ద్యావాపృథివ్యాం ధేను మాలభన్తే। ద్యావాపృథివ్యోరేవ ప్రతితిష్ఠన్తి। వాయవ్యం వత్స మాలభన్తే। వాయు రేవైభ్యో యథా ఽఽయతనా ద్దేవతా అవరున్ధే। ఆదిత్యామవిం వశామాలభన్తే। ఇయం వా అదితిః। అస్యామేవ ప్రతితిష్ఠన్తి। మైత్రావరుణీ మాలభన్తే (౨)। మిత్రేణైవ యజ్ఞస్య స్విష్టగ్ం శమయన్తి। వరుణేన దురిష్టమ్। ప్రాజాపత్యం తూపరం మహావ్రత ఆలభన్తే। ప్రాజాపత్యో ఽతిగ్రాహ్యో గృహ్యతే। అహరేవ రూపేణ సమర్ధయన్తి। అథో అహ ఏవైష బలిర్హ్రియతే। ఆగ్నేయ మాలభన్తే ప్రతిప్రజ్ఞాత్యై, ఇతి।

అర్థము : వైష్ణవమ్=విష్ణు దేవతాకమైన, వామనమ్=పొట్టిదియైన పశువును, ఆలభన్తే=పూర్వోక్తములైన నవాహస్సులలో ఆలంభనము చేయవలెను. విష్ణుః=విష్ణువు, యజ్ఞః వై=యజ్ఞ స్వరూపుఁడే. ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, యజ్ఞమేవ=యజ్ఞమునే, ఆలభన్తే=ఆలంభన కర్తలు అంతటను పొందుమన్నారు. ఐన్ద్రాగ్నమ్=ఇంద్రాగ్నులు దేవతలుఁగా గల వామన పశువును, ఆలభన్తే=ఆలంభనము చేయవలెను. ఇన్ద్రాగ్నీ వై=ఇంద్రాగ్నులే, దేవానామ్=దేవతలలో, అయాతయామానౌ=సామర్థ్యము నశించనివారు. యే దేవతే ఏవ=ఏ దేవతలే, అయాతయామానౌ=సామర్థ్యము నశించనివారో, తే ఏవ=ఆ దేవతలనే, ఆలభన్తే=అంతటను పొందుచున్నారు. వైశ్వదేవమ్=సర్వదేవ దేవతాకమైన వామన పశువును, ఆలభన్తే=ఆలంభనము చేయవలెను. దేవతాః ఏవ=దేవతలనే, ఆలభన్తే=అంతటను పొందుమన్నారు. ద్యావాపృథివ్యామ్=ద్యావాభూములు దేవతలుగాఁ గల, ధేనుమ్=లేగతోయావును, ఆలభన్తే=ఆలంభనము చేయవలెను. ద్యావాపృథివ్యోః ఏవ=ద్యావాభూములందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు.

వాయవ్యమ్=వాయు దేవతాకమైన, వత్సమ్=దూడను, ఆలభన్తే=ఆలంభనము చేయవలెను. వాయుః ఏవ=వాయువే, ఏభ్యః=ఈ ఆలంభన కర్తలకొఱకు, యథాకశయతనాత్=యథాస్థానమునుండి, దేవతా=దేవతలను, అవరున్ధే=పొందుమన్నాఁడు. ఆదిత్యామ్=అదితి దేవతాకమైన, వశామ్ అవిమ్=వంధ్యయైన గొఱ్ఱెను, ఆలభన్తే=ఆలంభనము చేయవలెను. ఇయం వై=ఈ భూమియే, అదితిః=అదితి. అస్యామేవ=ఈ భూమియందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు. మైత్రావరుణీమ్=మిత్ర వరుణులు దేవతలుగాఁ గల వశయైన అవిని, ఆలభన్తే=ఆలంభనము చేయవలెను. మిత్రేణైవ=మిత్రదేవుని చేతనే, యజ్ఞస్య=యజ్ఞసంబంధియైన, స్విష్టమ్=అగ్నిహోషమును, శమయన్తి=శాంతియఁ జేయుచున్నారు. వరుణేన=వరుణ దేవునిచేత, దురిష్టమ్=దుష్ట ఫలమును, శమయన్తి=పోఁగొట్టుచున్నారు. మహావ్రతే=మహావ్రత నామకమైన అహస్సునందు, ప్రాజాపత్యమ్=ప్రజాపతి దేవతాకమైన, తూపరమ్=కొమ్ములు లేని మృగమును, ఆలభన్తే=ఆలంభనము చేయవలెను. ప్రాజాపత్యః=ప్రజాపతి దేవతాకమైన, అతిగ్రాహ్యాః=అతిగ్రాహ్యగ్రహము, గృహ్యన్తే=గ్రహించఁబడవలెను, అహః ఏవ=మహావ్రతాహస్సునే, రూపేణ=స్వానురూపమైన రూపమునే, సమర్ధయన్తి=సమృద్ధమునుగాఁ జేసినవా రగుచున్నారు. అథో=మఱియు, అహ్నః ఏవ=మహావ్రతాహస్సునకే, ఏకబలిః=ఈ పూజ, హ్రియతే=సంపన్న మగుచున్నది. ప్రతిప్రజ్ఞాత్యై=బుద్ధివికాస రూప ప్రజ్ఞానముకొఱకు, అగ్నేయమ్=అగ్ని దేవతాకమైన తూపరమును, ఆలభన్తే=ఆలంభనము చేయవలెను.

తాత్పర్యము : పూర్వోక్తములైన నవాహస్సులందు హ్వశ్వాభమచే ప్రాప్తమైన అప్రతిష్ఠను నివారించుటకై ఇవట క్రమముగ తొమ్మిది పశువులు విధించఁబడినవి. అప్రతిష్ఠను పోఁగొట్టుకొనుటకై సంవత్సర సత్ర కర్తలు ఆ నవాహస్సులందు క్రమముగా విష్ణ్వాది దేవతాకములైన వామనాది పశువులను ఆలంభనము చేయవలెను. (ఆలంభనము-విశసనము). ఆ ఆలంభనము వలన ఆ సత్రకర్తలు ప్రతిష్ఠాదులను పొందుదురు. ప్రజాపతి దేవతాకములైన పశ్వతిగ్రాహ్యములచేత మహావ్రత మనెడి అహస్సు ప్రజాపతి సంబంధమువలన స్వానురూప రూపమునే సమృద్ధమగును, మఱియు ఈ మహావ్రతాహస్సునకు ప్రజాపతి సంబంధము కలదనెడి పూజ(గౌరవము) సంపన్నమగును. అగ్నేయ పశువుచే అగ్నిప్రకాశమువలె బుద్ధి ప్రకాశరూపమైన ప్రజ్ఞానము సంపన్నమగును. శేషము స్పష్టము.

3. మంత్రము : అజపేత్వాన్వా ఏతే పూర్వైర్మాసై రవరున్ధతే। యదేతే గవ్యాః పశవ ఆలభ్యన్తే। ఉభయేషాం పశూనా మవరుద్ధ్యై, ఇతి।

అర్థము : అజపేత్వాన్ వై=అజ జాతీయములైన పశువులనే, ఏతే=ఈ యజమానులు, పూర్వైః మాసైఃఈ నవాహస్సులకు పూర్వములైన మాసములచేత, అవరున్ధతే=పొందుచున్నారు. (ఇదానీమ్=ఇప్పుడు,) ఏతే గవ్యాః పశవఃఈ గోజాతీయములైన పశువులు, ఆలభ్యన్తే యత్=ఆలంభించఁబడుచున్నచో, (ఏతత్=ఈ గోజాతీయ పశ్వాలంభనము,) ఉభయేషాం పశూనామ్=ఉభయవిధ పశువులయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ''అగ్నేయః కృష్ణగ్రీవః'' ఇత్యాది మంత్రముచే విధించఁబడిన పశువులు అజ జాతీయములు. ఈ నవాహస్సులకు పూర్వ మాసములందు సంవత్సర సత్ర కర్తలు ఆ అజ జాతీయములైన పశువుల నాలంభనము చేయుటవలన ఆ

పూర్వమాసములచే ఆ అజ జాతీయములైన పశువులనే పొందుదురు. ఈ నవాహస్సులందు విధించఁబడిన పశువులలో గో జాతీయములైన ధేన్వాదు లున్నవి. వాని నాలంభించుటవలన పూర్వము ఆలంభించఁబడిన అజ జాతీయ పశువులయొక్కయు, ఇప్పుడు ఆలంభించఁబడుచున్న గో జాతీయ పశువులయొక్క ప్రాప్తియు యజమానులకు కలుగును. పూర్వము విధించఁబడిన పశువులను ''వైష్ణవమ్ ఐన్ద్రాగ్నీ'' ఇత్యాది విధముగ దేవతాద్వారా ప్రత్యేకముగ ప్రశంసించి ప్రతి యిచట జాతిద్వారా మఱల ప్రశంసించినది.

యదతిరిక్తా మేకాదశినీ మాలభేరన్। అప్రియం భ్రాతృవ్య మభ్యతిరిచ్యేత। యద్ద్వౌ ద్వౌ పశూ సమస్యేయుః। కనీయ

అయుః కుర్వీరన్। యదేతే బ్రాహ్మణవన్తః పశవ ఆలభ్యన్తే। ఇతి। నాప్రియం భ్రాతృవ్య మభ్యతిరిచ్యతే। న కనీయ

అయుః కుర్వతే (3), ఇతి।

తే ఏవాకలభన్తే మైత్రావరుణీ మాలభన్తే కవరుద్ధ్యై సప్త చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ 5 ॥

అతిరిక్తామ్=సంవత్సరముకంటె ఉర్ధ్వ దినద్వయముచే అతిరిక్తమైన, ఏకాదశినీమ్=పదునొకండు పశువుల సమష్టిని, ఆలభేరన్ యది=సంవత్సరసత్ర కర్తలు ఆలంభనము చేయునెడల, అప్రియమ్=ప్రియముకాని, భ్రాతృవ్యమ్=శత్రువును, అతిరిచ్యేత=అభివృద్ధి పఱచినట్లగును. ద్వౌ ద్వౌ పశూ=రెండు రెండు పశువులను, సమస్యేయుఃయత్=సమష్టిగ ఆలంభనము చేయుచో, అయుఃఅయువును, కనీయఃఅల్పమైనదిగా, కుర్వీరన్=చేసినవా రగుదురు. ఏతే బ్రాహ్మణవన్తఃపశవఃబ్రాహ్మణముచే (ద్వితీయ మంత్రముచే) చెప్పఁబడిన ఈ పశువులు, ఆలభ్యన్తే యత్=ఆలంభించఁబడుచున్నచో, అప్రియం భ్రాతృవ్యమ్=ప్రియము కాని శత్రువును, న అభ్యతిరిచ్యతే=అంతటను వృద్ధి చేయఁబడుట లేదు. అయుఃఅయువును, కనీయఃఅల్పముగా, న కుర్వతే=చేయుట లేదు.

సంవత్సరముకంటె ఉర్ధ్వమైన దినద్వయముచే అతిరిక్తమైన ద్వాదశిని ఆలంభించిన సంవత్సర సత్ర కర్తలు శత్రువు నభివృద్ధిని చేయువా రగుదురు. చరమ దిన ద్వయమందు రెండు రెండు పశువుల నాలంభనము చేసినచో ఏకాదశిని దినసంపూర్తి కలుగదు. కనుక అయుఃక్షయ మగును. కావున దోష ద్వయ పరిహారమునకై ఈ పూర్వ బ్రాహ్మణముచే (ద్వితీయ మంత్రముచే) చెప్పఁబడిన పశువు లాలంభనీయములు. ఇట్లు చేయుటవలన భ్రాతృవ్యాభివృద్ధియు, అయుఃక్షయమును కలుగవు. ఇవట మఱల వ్యతిరేకముఖమున ఆ పశువులే ప్రశంసించఁబడినవి.

ద్వితీయ ప్రపాఠకమునందు పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాణ్డే ద్వితీయ ప్రపాఠకే

షష్ఠోఽనువాకః

1. మంత్రము : ప్రజాపతిః ప్రజాః సృష్ట్వా వృత్తోఽశయత్। తం దేవా భూతానాగ్ం రసం తేజః సంభృత్య తేనైనమభిషజ్యన్। మహ
నవవర్తీతి। తన్మహావ్రతస్య మహావ్రతత్వమ్। మహద్వ్రతమితి। తన్మహావ్రతస్య మహావ్రతత్వమ్। మహతో వ్రతమితి।
తన్మహావ్రతస్య మహావ్రతత్వమ్, ఇతి।

అవతారిక: పంచమానువాకమునందు తొమ్మిది హవిస్సు లభిహితము లైనవి. ఈ షష్ఠానువాకమునందు మహావ్రతమ
చెప్పఁబడుచున్నది. ప్రథమమున మహావ్రత శబ్ద వ్యుత్పత్తి ద్వారా మహావ్రత ప్రశంస చేయఁబడుచున్నది.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, సృష్ట్వా=సృష్టించి, వృత్తః=శ్రాంతుఁడై, అశయత్=శయనించెను. దేవాః=
దేవతలు, భూతానామ్=ప్రాణులలో, రసమ్=సారమైన, తేజః=తేజస్సును, సంభృత్య=సంపాదించి, తేన=ఆతేజస్సుచే,
తమ్ ఏనమ్=ఆ యీ ప్రజాపతిని, అభిషజ్యన్=చికిత్స చేసిరి. మహానవవర్తి తత్=మహానవర్తి యగుటవలన, మహా
వ్రతస్య=మహావ్రతమునకు, మహావ్రతత్వమ్=మహావ్రత నామము, సిద్ధ్యతి=సిద్ధించుచున్నది. మహత్ వ్రతమ్ ఇతి=
గొప్ప వ్రతము కనుక, మహావ్రతస్య=మహావ్రతమునకు, తత్ మహావ్రతత్వమ్=ఆ మహావ్రతము అను నామము, సిద్ధ్యతి.
మహతః వ్రతమ్ ఇతి=ప్రజాపతి ఔషధ రూపుఁడగుట వలన మహనీయుఁడైన ప్రజాపతియొక్క వ్రతము కనుక, మహా
వ్రతస్య తత్ మహావ్రతత్వమ్=మహావ్రతమునకు ఆ మహావ్రత నామము సిద్ధ్యతి.

తాత్పర్యము: ప్రజాపతి ప్రజలను సృష్టించి అలసటచెంది శయనించెను. అప్పుడు దేవతలు ప్రాణులలో సారమైన తేజస్సు
సంపాదించి ఆ తేజస్సుచే ఆ ప్రజాపతికి చికిత్స చేసిరి. అందువలన ఈ ప్రజాపతి గొప్పవాఁడు అయెనని దీనిని
చెప్పిరి. ఈ రసరూప తేజస్సు మహావ్రత నామక కర్మయందు హవిస్సు. అట్లు కాఁగా మహానవవర్తిష్టోమ కర్మచేత అను
వ్యుత్పత్తిచే మహావ్రత నామ మేర్పడినది. లేదా ఈ మహావ్రత కర్మ మహాఫల హేతువగుటచే దీనికి మహావ్రత నామ
మేర్పడినది. లేదా, గొప్పవాఁడైన ప్రజాపతి ఔషధ రూపుఁడగుటవలన మహతః వ్రతమ్ అను వ్యుత్పత్తిచే మహావ్రత
నామము సిద్ధించినది.

2. మంత్రము : పఞ్చవిగ్ంశ స్తోమో భవతి (౧)। చతుర్వింశత్యర్ధ మాసాః సంవత్సరః। యద్వా ఏతస్మి న్సంవత్సరే కధిప్రాజాయత।
తదన్నం పఞ్చవిగ్ంశ మభవత్, ఇతి।

అర్థము : పఞ్చవింశ స్తోమః=పంచవింశ స్తోమము, భవతి=అనుష్ఠేయము కావలెను. సంవత్సరః=సంవత్సరము, చతుర్వింశత్య
ర్ధమాసాః=ఇరువది నాలుగు అర్ధమాసములతో కూడియున్నది. యద్వా=లేదా, ఏతస్మిన్ సంవత్సరే=ఈ సంవత్సరమ
నందు, అధి ప్రాజాయత=ఏ అన్నము అధికముగ ఉత్పన్నమైనదో, తత్ అన్నమ్=ఆ అన్నము, పఞ్చవింశమ్=పంచ
వింశతి సంఖ్యా పూరకము, అభవత్=అయెను.

తాత్పర్యము: ఒక సూక్తమునందుఁగల మూఁడు ఋక్కులను అవృత్తి భేషముచే సంపాద్యమైన పంచవింశతి సంఖ్యా యుక్తమైన
స్తోమమును మహావ్రతహవిస్సునందు అనుష్ఠించవలెను. అందలి చతుర్వింశతి (ఇరువదినాలుగు) సంఖ్యచే అర్ధమాసము
ద్వారా సంవత్సర సంపత్తి యగుచున్నది. లేదా, ఈ సంవత్సరమునందు అధికముగ ఉత్పన్నమైన అన్న మేది కలదో, ఆ

అన్నము పంచవింశతి సంఖ్యాపూరకమైనది. ఇచట ఆ మహావ్రతాఖ్యమైన అహస్సునందు ప్రధానమైన స్తోమము విధించఁబడినది.

3. మంత్రము : మధ్యతః క్రియతే। మధ్యతో హ్యన్నమశితం ధినోతి। అథో మధ్యత ఏవ ప్రజానా మూర్జీయతే, ఇతి।

పదక్రమము : మధ్యతః=సంవత్సర మధ్యమమున, క్రియతే=మహావ్రతాహస్సు చేయఁబడవలెను. మధ్యతః=మధ్యమ ప్రమాణమున, అశితమ్ అన్నమ్=భుజించఁబడిన అన్నము, ధినోతి హి=భోక్తను తృప్తిపఱచుచున్నది కదా! అథో=మఱియు, ఊర్క్=అతిగ భుక్తమైన రసము, ప్రజానామ్=ప్రజలయొక్క, మధ్యతః ఏవ=శరీర మధ్యమందే, ధీయతే=స్థాపించఁబడుచున్నది.

భాష్యము : సంవత్సర క్రతు సమాప్తి హేతువైన అతిరాత్ర రూపమగు అంతిమాహస్సునకు పూర్వభావిగా సంవత్సర మధ్యమున మహావ్రతానుష్ఠానమును చేయవలెను. లోకమునందుఁ గూడ అనధికముగను, అనల్పముగను (మధ్యమ ప్రమాణమున) భుజించఁబడిన అన్నము ఆ భోక్తను తృప్తిపఱచుచున్నది కదా! మఱియు అధికముగ భుక్తమైన రసము ప్రజల శరీర మధ్యమందే స్థాపితమై యుండుచున్నది. ఈ పూర్వోక్త విధముగ ప్రశస్తమైన పంచవింశతి స్తోమములో కూడిన మహావ్రతాహస్సునకు స్థానవిశేషము ఈ మంత్రమందు విధించఁబడినది.

4. మంత్రము : అథ యద్యా ఇదమన్తతః క్రియతే। తస్మాదుదన్తే ప్రజాః సమేధన్తే। అన్తతః క్రియతే ప్రజననాయైవ, ఇతి।

పదక్రమము : అథ=మఱియు, యత్=ఏకారణమువలన, ఇదమ్=ఈ మహావ్రతాహస్సు, అన్తతః వై=అతిరాత్రమునకు పూర్వాహస్సుల యొక్క అంతమునందే, క్రియతే=చేయఁబడుచున్నదో, తస్మాత్ ఉ=ఆ కారణమువలన నే, అన్తే=కృష్యాది వ్యాపారము యొక్క అంతమందు (ఫలదశయందు), ప్రజాః=ప్రజలు, సమేధన్తే=బాగుగ వృద్ధి నొందుచున్నారు. ప్రజననాయ=ప్రజోత్పత్తికొఱకు, అన్తతః ఏవ=అతిరాత్రమునకు పూర్వాహస్సుల అంతమందే, క్రియతే=ఈ మహావ్రతాహస్సు చేయఁబడవలెను.

భాష్యము : మఱియు అంతిమమైన అతిరాత్రముకంటె పూర్వములైన అహస్సులలో అంతమైన సంవత్సరముయొక్క ఉపాంత రూప దేశమునందు ఈ మహావ్రతమనెడి అహస్సు ననుష్ఠించవలెను. అందువలననే ప్రజలు కృష్యాది వ్యాపారము యొక్క అంతిమమైన ఫలదశయందు బాగుగ వృద్ధినొందుచున్నారు. కనుక ప్రజావృద్ధికై మహావ్రతాహస్సును అతిరాత్రమునకు పూర్వములైన అహస్సులలో అంతమునందు చేయవలెను. పూర్వోక్తమైన మధ్యమందుకూడ మఱల విశేషముగ మహావ్రతమునకు స్థానము ఇచట చెప్పఁబడినది.

5. మంత్రము : త్రివృచ్ఛిరో భవతి (౨)। త్రేధా విహితగ్ం హి శిరః। లోమ చవీరన్ధి, ఇతి।

పదక్రమము : త్రివృత్=మూఁడు అవయవములు గల త్రివృత్ స్తోమము, శిరః భవతి=పక్ష్యాకారమైన మహావ్రతాహస్సునకు శిరస్థానీయము కావలెను. శిరః=శిరస్సు, లోమ చవీః అస్థి=కేశములు, చర్మము, ఎముక అను భాగములు కలిగి, త్రేధా=మూఁడు భాగములు కలదిగా, విహితం హి=నిర్మించఁబడినది కదా!

భాష్యము : మూఁడేసి ఋక్కులు గల మూఁడు సూక్తములు త్రివృత్ స్తోమమునం దుండును. అట్టి త్రివృత్ స్తోమము పక్షిరూపమున పరికల్పితమైన మహావ్రతాహస్సునకు శిరస్థానీయముగ ఉండవలెను. లోకమునందు శిరస్సు కేశములు, చర్మము, ఎముక అను మూఁడు అవయవములతో నిర్మించఁబడి యుండును కదా! కనుక పక్ష్యాకారముగ కల్పించఁబడిన మహావ్రతమునకు మూఁడు అవయవములు గల త్రివృత్ స్తోమము శిరస్థానీయముగ నుండవలెనని తర్కము. ఇచట మహావ్రతాహస్సునకు పక్షిరూపత్వమును కల్పించి తదవయవ రూపమున స్తోమము విధించఁబడినది.

6. మంత్రము : పరాచా స్తువన్తి । తస్మాత్తత్పదుగేవ । న మేద్యతో కనుమేద్యతి । న కృశ్యతో కనుకృశ్యతి, ఇతి ।

అర్థము : పరాచా=అవ్యక్తి రహితమైన త్రివృత్ స్తోమముచే, స్తువన్తి=స్తోత్రము చేయవలెను. తస్మాత్=అ కారణమువలన, తత్=త్రివృత్స్థానీయమైన ఆ శిరస్సు, పదుగేవ=ఏకరూపముగానే, మేద్యతః అను=స్థూల్యమును పొందుచున్న శరీరమునకు సంబంధి అయి, న మేద్యతి=స్వయముగ స్థూల మగుట లేదు. కృశ్యతః అను=కృశించుచున్న శరీరమునకు సంబంధి అయి, న కృశ్యతి=కృశించుట లేదు.

తాత్పర్యము: మహావ్రతాహస్సునందు త్రివృత్స్తోమము నావృత్తి చేయకుండ (గానము) చేయవలెను. ఆ కారణమువలన త్రివృత్స్థానీయమైన ఆ శిరస్సు ఒకవిధమైన రూపము కలదిగానే ఉండి, స్థూలమగుచున్న శరీరమునకు సంబంధి అయి కూడ తాను స్థూలమగుట లేదు. కృశించుచున్న శరీరమునకు సంబంధి అయి తాను కృశించుట లేదు. పూర్వమంత్రమున విహితమైన త్రివృత్ స్తోమమునకు పంచదశాది స్తోమములకువలె ఆవృత్త గాన శంకను వారించుటకై ఊర్ధ్వగానము ఇచట విధించఁబడినది.

7. మంత్రము : పఞ్చదశో కన్యఃపక్షో భవతి । సప్తదశో కన్యః । తస్మాద్యగ్ం స్యన్యతర మర్ధ మభిపర్యావర్తే । అన్యతరతో హి తద్ధరీయఃక్రీయతే (౩), ఇతి ।

అర్థము : పఞ్చదశః=పంచదశ స్తోమము, అన్యః పక్షః భవతి=పక్ష్యాకారముగ కల్పించఁబడిన మహావ్రతాహస్సునకు, పేరొక పక్ష స్థానీయము కావలెను. సప్తదశః=సప్తదశ స్తోమము, అన్యః=మఱియొక పక్ష స్థానీయము, భవతి=కావలెను. తస్మాత్=ఆ కారణమువలన, యయాంసి=పక్షులు, అన్యతరమ్=అన్యతరమైన, అర్ధమ్=అర్ధభాగమును, అభిపర్యావర్తన్తే=అంతటను చుట్టి తిరుగుచున్నవి. అన్యతరతః=ఒక భాగముకంటె, తత్=ఆ రెండవది, గరీయః=ప్రవృద్ధముగా, క్రియతే హి=చేయఁబడుచున్నది కదా!

తాత్పర్యము: లోకమునందు పక్షులు ఆకాశమున చుట్టు తిరుగుచున్నవియై దక్షిణార్ధ భాగమునుగాని, వామార్ధ భాగమునుగాని అభిలక్షించి వృద్ధినొందిన దానినివలె చేసి తిరుగుచుండును. పక్ష్యాకారముగ కల్పించఁబడిన మహావ్రతాహస్సునకు పంచ దశ సప్తదశ స్తోమములు పక్ష (ఱెక్క) స్థానీయములుగా నుండవలెను (అనుష్ఠించవలెను). ఆ స్తోమములలో సప్తదశ స్తోమమునందలి స్తోత్రము అధికావృత్తి రూపమైనది. పక్షిచుట్టు తిరుగునప్పుడు దాని రెండు ఱెక్కలలో ఒకటి పెద్దదిగా అగువిధముగ రెండు స్తోమములలోని సప్తదశ స్తోమములోని స్తోత్రము అవృత్తిచే అధికమైనదిగా నుండునని యర్థము. ఇచట పక్షద్వయ స్థానీయమైన స్తోమద్వయము విధించఁబడినది.

8. మంత్రము : పఞ్చవిగ్ంశ ఆత్మా భవతి । తస్మాన్మధ్యతః పశవో పరిష్టాఃఇతి ।

అర్థము : పఞ్చవింశః=పంచవింశ స్తోమము, ఆత్మా భవతి=పక్ష్యాకారముగ కల్పితమైన మహావ్రతమునకు మధ్యశరీర స్థానీయము కావలెను. తస్మాత్=అ కారణమువలన, పశవః=పశువులు, మధ్యతః=మధ్య శరీర భాగమునందు, పరిష్టాః=స్థూల యుక్తములు.

తాత్పర్యము : పంచవింశ స్తోమము పక్ష్యాకార మహావ్రతమునకు మధ్య శరీర స్థానీయముగా నుండవలెను. పూర్వము మహావ్రతాహస్సునందు విహితమైన పంచవింశ స్తోమము త్రివృదాది స్తోమములకంటె అధికమైనది.అందువలననే పశుల మధ్యశరీర భాగమందు స్థూలములుగా కనఁబడుచున్నవి. పూర్వ విహితమైన పంచవింశ స్తోమము ఇచట మధ్యశరీరత్వ కల్పనచే ప్రశంసించఁ బడినది.

9. మంత్రము : ఏకవిగ్ంశం పుచ్ఛమ్ । ద్విపదాసు స్తువన్తి ప్రతిష్ఠిత్యై, ఇతి ।

అర్థము : ఏకవింశమ్=ఏకవింశ స్తోమము, పుచ్ఛమ్=ఆ పక్షిరూపమైన మహావ్రతమునకు, పుచ్ఛమ్=పుచ్ఛ స్థానీయ మైనదిగా, భవతి=కావలెను. (తమ్=ఆ ఏకవింశస్తోమమును,) ద్విపదాసు=రెండు పాదములుగల ఋక్కులందు, స్తువన్తి=స్తోత్రము చేయుచున్నారు. ఏతత్=ఇది, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : మూఁడు అవృత్తులు కలిగియుండు ఏకవింశ స్తోమము ఆ పక్షిరూపమైన మహావ్రతమునకు పుచ్ఛస్థానీయముగా నుండవలెను. త్ర్యావృత్తి రూపమైన ఏకవింశ స్తోమమును ఋత్విజులు రెండు పాదములు గల ఋక్కులందు స్తోత్రము చేయుచున్నారు. మనుష్యులు రెండు పాదములచే ప్రతిష్ఠితులంగుచున్నారు కదా! కనుక ఇది ప్రతిష్ఠకొఱకగుచున్నది. పుచ్ఛము=తోఁక. ఇచట పుచ్ఛస్థానీయమైన స్తోమాంతరము విహితమైనది.

10. మంత్రము : సర్వేణ సహ స్తువన్తి । సర్వేణ హ్యాత్మనా కృత్స్నీ । సహోత్తన్తి, ఇతి ।

అర్థము : సర్వేణ=సర్వ స్తోమముల సంఘముచేత, సహ=కూడ (ఋత్విజు లందఱు కలసి), స్తువన్తి=స్తుతిని చేయవలెను. సర్వేణ=పక్ష పుచ్ఛాది సర్వావయవ సంఘముచేత, ఆత్మనీ హి=పక్షి అవయవి కదా! సహ ఉత్తన్తి=పక్షులు అన్నియు కలసి మైకి ఎగురుచున్నవి.

తాత్పర్యము : ఋత్విజు లందఱు త్రివృదాదిరము, పంచవింశాత్మకమునైన సర్వ స్తోమసంఘముచేతఁగూడ కలసి స్తుతిని చేయవలెను. పక్షులు పక్ష పుచ్ఛాది సర్వావయవ సంఘము చేత అవయవి యగుచున్నది కదా! ఆ విధముగనే పక్షులన్నియు కలసి మైకి ఎగురుచుండును. ఇచట త్రివృదాది స్తోమముల యొక్కయు, ఋత్విజులయొక్కయు సముచ్చయము విధించబడినది.

11. మంత్రము : ఏకైకా ముచ్ఛిగ్ంషన్తి । అత్మన్యఙ్గాని బద్ధాని, ఇతి ।

అర్థము : ఏకైకామ్=ఒక్కొక్క స్తోత్రియమైన ఋక్కును, ఉచ్ఛింషన్తి=శేషింపఁజేయ (మిగల్చ) వలెను. అత్మని=మధ్య శరీరమునందు, అఙ్గాని=సర్వావయవములు, బద్ధాని హి=బద్ధము లైనవి కదా!

తాత్పర్యము : అధ్వర్యు ప్రభృతులైన ఋత్విజులు తమ తమ స్తోత్రములచే గానము చేయుచున్నవారై స్వకీయమైన అంతిమ స్తోత్రీయ ఋక్కును గానము చేయకుండ మిగల్చవలెను. లోకమునందు ఒకానొక మధ్యశరీరమునందు అవయవాంతరము లన్నియు బద్ధములై యుండువిధముగ మధ్యశరీర స్థానీయమైన ఒక్కొక్క స్తోత్రీయ ఋక్కును అవశేషింపఁజేయఁగా అంగాంతరముల నచట ఆపాదింపఁజేయుటవు శక్యము లగును. లేనిచో ఆ అంగాంతరములు నిరాధారము లగును. అవశ్యమైన ఆ స్తోత్రీయ ఋక్కును ఉద్గాత గానము చేయవలెను. పూర్వమంత్రమునందు విహితమైన విషయమున ఒక విశేషము ఇచట విధించబడినది.

12. మంత్రము : న వా ఏతేన పురుషో (౪)ఽయదిత ఇతో లోమాని దతో నఖాన్ । పరిమాదఃక్రియతే । తాన్యేవ తేన ప్రత్యుప్యన్తే, ఇతి ।

అర్థము : (అయంపురుషః=ఈపురుషుఁడు,) లోమాని=లోమములను, దతః=దంతములను నఖాన్=నఖములను, ఇతఃఇతః=ఈయీ అంగములనుండి, ప్రాప్తవానితి యత్=పొందినవాఁడనుట యేది కలదో, ఏతేన=ఈ లోమ దంతాది ప్రాప్తి మాత్రముచేత, పురుషః=పురుషుఁడు, సర్వః=భోగ సంపూర్ణుఁడు, న వై=అగుటయే లేదు. పరిమాదః=అంతటను

హర్షహేతువులైన వినోద వ్యాపారములు, క్రియన్తే=చేయఁబడవలెను, తేనైవ=ఆ భోగవ్యాపారముచేతనే, తాని=ఆ అంగములు, ప్రత్యుప్యన్తే=భోగ పరిపూర్ణములుగా స్థాపించఁబడుచున్నవి.

తాత్పర్యము : ధీక్షిత స్త్రోత్రియోచ్ఛేషణముచేత సర్వాంగములు మధ్యశరీరమునందు బద్ధములగునని పూర్వము చెప్పఁబడినది. అందు ఈ పురుషుఁడు ఈ యీ అంగములనుండి లోమములను,దంతములను,నఖములనుపొందెననుట మాత్రముచేపురుషుఁడు భోగపరిపూర్ణుఁడు కాఁడు. కనుక అంతటను హర్షహేతువులైన వినోద వ్యాపారములు చేయఁబడవలెను. దానిచేతనే సర్వాంగములు భోగపరిపూర్ణములుగా స్థాపించఁబడుచున్నవి. ఇచట హర్షహేతు వ్యాపార విశేషములు విధించఁబడినవి.

13. మంత్రము : ఔదుమ్బరస్తల్పో భవతి ఊర్జా అన్నముదుమ్బరః। ఊర్జ ఏవాన్నాద్యస్యావరుద్ధ్యై, ఇతి।

అర్థము : ఔదుమ్బరః=ఉదుంబర (మేడి) సంబంధియైన, తల్పః=తల్పము, భవతి=చేయఁదగినదై ఉండవలెను. ఉదుమ్బరః=ఉదుంబరము, అన్నమ్ ఊర్క్ వై=అన్నరస రూపమే, అయమ్=ఈ ఔదుంబర తల్పవిధి, అన్నాద్యస్య ఊర్జః=అన్నరసముయొక్క, అవరుద్ధ్యై ఏవ=ప్రాప్తికొఱకే, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ''ఆసన్ది ముద్గాతాఽఽరోహతి సామ్రాజ్యమేవ గచ్ఛన్తి''-'సామగానము చేయ నుద్గాత ఆసందిని (చిన్నకుర్చీని) అధిష్ఠించవలెనని' సంహితయందు చెప్పబడిన విధముగ పూర్వము విహితములైన సామములను గానము చేయు ఉద్గాత అధిష్ఠించుటకై ఉదుంబరసంబంధియైన ఆసందినిసమకూర్చవలెను. ఉదుంబరము అన్నరస రూపము కనుక ఔదుంబర తల్పము అన్నరస ప్రాప్తి కగును. పూర్వ మంత్రమున వినోద వ్యాపార విశేషములు సామాన్యాకారముగ చెప్పఁబడినవి. ఇచట విశేషాకారముగ ఒక వినోద సాధనము చెప్పఁబడినది.

14. మంత్రము : యస్య తల్పసద్య మనభిజితగ్ం స్యాత్। స దేవానాగ్ం సామ్యజ్ఞే। తల్పసద్య మభిజయానీతి తల్ప మారుహ్యోద్గాయేత్। తల్పసద్యమేవాభిజయతి (౫) యస్య తల్పసద్య మభిజితగ్ం స్యాత్। స దేవానాగ్ం సామ్యజ్ఞే। తల్పసద్యం మా పరాజేషీతి తల్ప మారుహ్యోద్గాయేత్ న తల్పసద్యం పరాజయతే, ఇతి।

అర్థము : యస్య=ఏ ఉద్గాతకు, తల్పసద్యమ్=తల్పావస్థానము, అనభిజితం స్యాత్=ప్రాప్తము కాదో, సః=ఆ ఉద్గాత, దేవానామ్=దేవతలయొక్క, సామ్యజ్ఞే=(యజ్ఞభూమియందు) సమక్షమునందు ''తల్పసద్య మభిజయాని'' ఇతి='ధనికుఁడనై తల్పావస్థానమును పొందుదును గాక' అను నర్థము కల యీ మంత్రమును తల్పమ్=తల్పమును, ఆరుహ్య=అధిష్ఠించి, ఉద్గాయేత్=ఉచ్చైస్స్వరముతో గానము చేయవలెను. (తదా=అప్పుడు, సః=ఆ ఉద్గాత), తల్పసద్యమ్=తల్పావస్థానమును, అభిజయత్యేవ=నిశ్చయముగ పొందును.

యస్య=ఏ ఉద్గాతకు, తల్పసద్యమ్=తల్పావస్థానము, అభిజితం స్యాత్=ప్రాప్తమై యుండునో, సః=అతఁడు, దేవానాం సామ్యజ్ఞే=యజ్ఞభూమియందు దేవతల సమక్షమునందు, ''తల్పసద్యం మా పరాజేషీతి'' 'తల్పావస్థానమును గూర్చి పరాజితుఁడను కాకుండును గాక' అను నర్థము కల యీ మంత్రమును, తల్పమ్ ఆరుహ్య=తల్పము నెక్కి, ఉద్గాయేత్ = ఉద్గానము చేయవలెను. (తదా= అప్పుడు సః=ఆ ఉద్గాత,) తల్పసద్యమ్=తల్పావస్థానమును గూర్చి, న పరాజయతే=పరాజయమును పొందదు. తల్పసద్యము=తల్పమునందు హూర్ఛందుట.

తాత్పర్యము : ఉద్గాత పూర్వము దరిద్రుఁడై యుండినపుడు రాజాదియోగ్యమైన తల్పమునందు అవస్థానము అతనికి ప్రాప్తము కాదు. అటువంటి ఉద్గాత అట్టి తల్పము నెక్కి ''తల్పసద్య మభిజయాని'' ' ధనికుఁడనై తల్పమునందు అవస్థానమును సర్వదా పొందుదును గాక' అను మంత్రమును ఉచ్చైస్స్వరముతో గానము చేయవలెను. అప్పు డతఁడు ఆ విధమునే పొందును. ఉద్గాత పూర్వము ధనికుఁడై తల్పావస్థానమును పొందినవాఁడైనచో అట్టి ఉద్గాత తల్పము నెక్కి ''తల్పసద్యం

మా పరాజేషీ'' తల్పావస్థానము విషయమున ఒప్పుడును నాకు పరాజయము కలుగకుండుఁగాక, 'ఒప్పుడును నా ధనికత్వము నశింపకుండుఁగాక' అను మంత్రమును ఉద్గానము చేయవలెను. అప్పుడతఁడు తల్పావస్థానమున పరాజయమును పొందడు. ఇచట తల్పమునందు కర్తవ్యము విధించఁబడినది.

15. మంత్రము : ప్లక్షే శగ్ం సతి। మహో వై ప్లక్షః మహస ఏవాన్నాద్య స్యావరుద్ధ్యై, ఇతి।

అర్థము : ప్లక్షే=అందలమందు, శంసతి=హోత సామములచే స్తుతించవలెను. ప్లక్షః=అందలము, మహః వై=తేజో రూపమైనది. (అతః=ఈ కారణమువలన, ఏతత్=ఇది) మహసః=తేజస్సు యొక్కయు, అన్నాద్యస్య=అన్నము యొక్కయు, అవరుద్ధ్యై=ప్రాప్తి కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : హోత (డోలవంటి) ఉయ్యాలవంటి అందలము నెక్కి సామములచే స్తుతించవలెను. డోల తేజో హేతు వగుటవలన తేజోరూపమే యగుచున్నది. ఈ విధముగ డోలారోహణముచేసి స్తుతించుటవలన తేజః ప్రాప్తి, అన్నప్రాప్తియు యజమానునకు కలుగును. ఇచట హోతకు డోల(డోల) విధించఁబడినది.

16. మంత్రము : దేవాసురాః సంయత్తా ఆసన్। త ఆదిత్యే వ్యాయచ్ఛన్త। తం దేవాః సమజయన్ (౬) బ్రాహ్మణశ్చ శూద్రశ్చ చర్మకర్తే వ్యాయచ్ఛేతే। దైవ్యో వై వర్ణో బ్రాహ్మణః। అసుర్యః శూద్రః। ఇమే ఽరాత్సురిమే సుభూత మక్రన్నిత్యన్యతరో బ్రూయాత్। ఇమ ఉద్వాసీకారిణ ఇమే దుర్భూత మక్రన్నిత్యన్యతరో యదేవైషాగ్ం సుకృతం యా రాద్ధిః। తదన్యతరో ఽభిశ్రీణాతి యదేవైషాం దుష్కృతం యా రాద్ధిః తదన్యతరో ఽపహన్తి। బ్రాహ్మణః సంజయతి। అముమేవా ఽదిత్యం భ్రాతృవ్యస్య సంవిదన్తే (౮), ఇతి।

భవతి భవతి క్రియతే పురుషో జయత్యజయజ్ఞాయత్యేకం చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

అర్థము : దేవాసురాః=దేవతలు, రాక్షసులు, సంయత్తాః=యుద్ధసన్నద్ధులు, ఆసన్=అయిరి. తే=ఆ దేవతలు, ఆదిత్యే=ఆదిత్యుని విషయమై, వ్యాయచ్ఛన్త=పోరాటము సలిపిరి. తమ్=ఆ ఆదిత్యుని, దేవాః=దేవతలు, సమజయన్=గెలుచుకొనిరి (పొందిరి). బ్రాహ్మణశ్చ=బ్రాహ్మణుఁడును, శూద్రశ్చ=శూద్రుఁడును, చర్మకర్తే=పరిమండలాకారమైన చర్మము విషయమున, వ్యాయచ్ఛేతే=కలహమును చేయవలెను. బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, దైవ్యః వర్ణః వై=దేవ స్వరూపుఁడే. శూద్రః=శూద్రుఁడు, అసుర్యః=అసుర స్వరూపుఁడు. ''ఇమేఽరాత్సు'' రిమే సుభూత మక్రన్=''ఈ యజమానులు సత్రము (క్రతువు) నందు సమ్యగ్ధిని పొందినవారై మంచి కర్మను చేసిరి'' అను నర్థము గల యీ మంత్రమును అన్యతరః=బ్రాహ్మణ శూద్రులలో అన్యతరుఁడైన బ్రాహ్మణుఁడు, బ్రూయాత్=పలుకవలెను. ''ఇమ ఉద్వాసీకారిణ ఇమే దుర్భూత మక్రన్'' ఇతి='ఈ యజమానులు కర్మవ్యాజమునే ధనహానిని చేసి ఈ దేశమును నివాస శూన్యమునుగాఁ జేయుదున్నారు. కనుక వీరు దుర్వ్యాపారమును చేసిరి' అను నర్థము గల యీ మంత్రమును, అన్యతరః=ఆ ఉభయులలో అన్యతరుఁడైన శూద్రుఁడు, బ్రూయాత్=పలుకవలెను.

ఏవం సతి=ఇట్లు కాఁగా, ఏషామ్=ఈ యజమానులకు, యదేవ సుకృతమ్=పరలోక హితమైన ఏ సుకృతము, యా రాద్ధిః=ఈ లోకమునందు ఏ సమృద్ధియు, స్తః=కలవో, తత్=ఆ ఉభయమును, అన్యతరః=ఆ బ్రాహ్మణ శూద్రులలో అన్యతరుఁడైన బ్రాహ్మణుఁడు, అభిక్రీణాతి=సంపాదించుచున్నాఁడు. ఏషామ్=ఈ యజమానులకు, యదేవ దుష్కృతమ్= ఏదియేని ప్రమాదకృతమైన ఏ కొంచెమో దుష్కృతము, యా రాద్ధిః=దారిద్ర్య రూపమైన యే అసమృద్ధియు, స్తః=కలవో, తత్=ఆ ఉభయమును, అన్యతరః=ఆ ఉభయములలో అన్యతరుఁడైన శూద్రుఁడు, అపహన్తి=నశింపఁజేయుచున్నాఁడు, బ్రాహ్మణాః=బ్రాహ్మణుఁడు, సంజయతి=బాగుగ జయించును. భ్రాతృవ్యస్య=శత్రువునకు సంబంధించిన, అముమ్ ఆదిత్యమ్=ఈ ఆదిత్యుని, సంవిద్రే=ఈ యజమానులు పొందుదురు.

తాత్పర్యము : దేవతలు అసురులును ' ఈ ఆదిత్యుఁడు మాకే ఉండుఁగాక' యని పరస్పరము కలహించుకొనిరి. అందు దేవతలు జయము కలిగెను. కనుక ఇచటఁ గూడ వేదిమధ్యమందు బ్రాహ్మణుఁడు, వేదికి వెలుపల శూద్రుఁడును ఉండి కొంచెము తడిసిన చర్మమును మందలాకారముగఁజేసి దానివిషయమును కలహమును చేయవలెను. వారిలో బ్రాహ్మణుఁడు దేవస్వరూపుఁడు. శూద్రుఁడు అసురస్వరూపుఁడు. ఆ కలహ సమయమున బ్రాహ్మణుఁడు ''ఇమేఽరాత్సురేమే సుధాత మక్రన్'' అను మంత్రమును ఉచ్చరించవలెను. 'ఈ యజమానులు సత్రము (క్రతువు) నందు సమృద్ధిని పొందినట్లు మంచి కర్మను చేసిరి' అని ఆ మంత్రముయొక్క అర్థము. శూద్రుఁడు ''ఇమ ఉద్వాసీకారిణ ఇమే దుర్భూత మక్రన్'' అను మంత్రమును ఉచ్చరించవలెను. 'ఈ యజమానులు కర్మవ్యాజముతో (నెపముతో) ధనహానిని చేసి యీ దేశమున నివాస శూన్యమునుగాఁ జేసిరి' అని యీ మంత్రముయొక్క అర్థము.

ఇట్లు కాఁగా, ఈ యజమానులకుఁగల పరలోక హితమైన సుకృతము, ఇహలోకమునందలి సమృద్ధియు అనుఁ ఉభయమును వారిలో అన్యతరుఁడైన బ్రాహ్మణుఁడు సంపాదించుచున్నాఁడు. ఆ విధముగనే ఈ యజమానులకుఁగల ప్రమాదకృతమైన యే కొంచెమో దుష్కృతము, దారిద్ర్య రూపమైన అసమృద్ధియు అను ఉభయమును వారిలో అన్యతరుఁడైన శూద్రుఁడు నశింపఁజేయుచున్నాఁడు. నిందాజనితమైన క్లేశముచే పాపఫలము సర్వము అనుభవించఁబడినదని యర్థము. ఆ కలహము నందు బ్రాహ్మణుఁడు బాగుగ జయించుచున్నాఁడు. ఆ జయముచే శత్రువునకు సంబంధించిన ఆ ఆదిత్యుని ఈ యజమానులు బాగుగ పొందుచున్నారు. ఇచట వ్యాపారాంతరము విధించఁబడినది.

షష్ఠానువాకము సమాప్తము.

ద్వితీయ ప్రపాఠకము పరిసమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే తృతీయః ప్రపాఠకః

ప్రథమోఽనువాకః

దేవాసురాఃసంయత్తా ఆసన్ ।తే దేవా విజయ ముపయన్తఃI అగ్నీషోమయో స్తేజస్వినీస్తనూఃసంన్యదధత ।ఇదము నో భవిష్యతి।యది నో జేష్యన్తితి ।తేనాగ్నీషోమా వపాక్రామతామ్ ।తే దేవా విజిత్య ।అగ్నీషోమా వన్వైచ్ఛన్ ।తే ఽగ్నీ మన్వవిన్ద న్ఋతుషూత్సన్నమ్ ।తస్య విభక్తీభి స్తేజస్వినీస్తనూ రవారున్ధత (ం) తే సోమ మన్వవిన్దన్ తమఘ్నన్ । తస్య యథాభిజ్ఞాయం తనూ ర్వ్యగృహ్ణత ।తే గ్రహా అభవన్ । తద్గ్రహాణాం గ్రహత్వమ్ ।యస్యై వంవిదుషో గ్రహా గృహ్యన్తే ।తస్య త్వేవ గృహీతాఃI ఇతి ।

ద్వితీయ ప్రపాఠకమునందు గవామయన మనెడి సంవత్సర సత్రము (క్రతువు) చెప్పఁబడినది. ఆ గవామయనమునకు సంబంధించిన పోషములు సంహితయందు చెప్పఁబడని వస్నియు ద్వితీయప్రపాఠకమందు చెప్పఁబడినవి. ఇఁక ఈ తృతీయ ప్రపాఠకమందు వాజపేయ క్రతువునకు బ్రాహ్మణము చెప్పఁబడుచున్నది. ఇందు పది అనువాకములు కలవు. అందు ప్రథమమున పునరాధానము అంతమున పిండపితృయజ్ఞము, మధ్యమమున వాజపేయమును చెప్పఁబడుచున్నవి. సంహితయందు చెప్పఁబడిన పునరాధానము ననువదించుచు ఆ పునరాధానమునకు సంబంధించిన ఒకానొక పోషము ఇచట వర్ణించఁబడుచున్నది. వాజపేయ మంత్రములు సంహితయందు అమ్నాతములైనవి. ఆ వాజపేయ మంత్రములకు బ్రాహ్మణము ఈ ప్రపాఠకమందలి మధ్యానువాకములందు చెప్పఁబడుచున్నది. ద్వితీయానువాకమునందు వాజపేయ విధి, తృతీయానువాకమందు ఇతర గ్రహములు, చతుర్థమందు హవులు చెప్పఁబడినవి. పంచమమందు రథయోజనము, షష్ఠమందు మర్యాదా ధావనము, సప్తమమందు యూపారోహణము, అష్టమమందు అభిషేకము, నవమమందు అతిగ్రాహ్యములు చెప్పఁబడినవి. ద్వితీయాది నవమాంతములైన అనువాకములు వాజపేయావబోధకములు. దశమమందు పిండపితృ యజ్ఞము స్పష్టముగ అభిహిత మైనది.

దేవాసురాఃదేవతలు అసురులు, సంయత్తాఃయుద్ధ సన్నద్ధులు, ఆసన్=అయిరి, తే దేవాఃఆ దేవతలు, విజయమ్=విజయమును, ఉపయన్తఃపొంద నిచ్ఛ కలవారై, అగ్నీషోమయోఃఅగ్నియందు, సోమునియందును, తేజస్వినీఃతేజస్వంతములైన, తనూఃశరీరమువలె ప్రియములైన ధనములను, 'నఃమమ్ము, జేష్యన్తి యది=అసురులు జయింపఁగలుగుచో, ఇదమ్ ఉ=ఈ ధనమ్, నఃమాకు, భవిష్యతితి=ఉండఁగలదని' సంన్యదధత=బాగుగ నుంచిరి. తేన=ఆ ధనముతో, అగ్నీషోమౌ=అగ్ని సోములు, అపాక్రామతామ్=పారిపోయిరి. తే దేవాఃఆ దేవతలు, విజిత్య=జయించి, అగ్నీషోమౌ=అగ్నిని, సోముని, అన్వైచ్ఛన్=అంతటను వెదకిరి. ఋతుషు=ఋతువులందు, ఉత్సన్నమ్=దాఁగియున్న, అగ్నిమ్=అగ్నిని, తే=ఆ దేవతలు, అన్వవిన్దన్=పొందిరి. తస్య=ఆ అగ్నికి, విభక్తీభిః=(ఉత్కృచ రూపమున) విభక్తులచే, (విభక్తుల నిచ్చి) తేజస్వినీఃతేజస్వంతములైన, తనూఃతనువులవలె ప్రియములైన ధనములను, అవారున్ధత=స్వీకరించిరి.

తే=ఆ దేవతలు, సోమమ్=సోముని, అన్వవిన్దన్=పొందిరి, తమ్=ఆ సోముని, అఘ్నన్=కొట్టిరి. తస్య=ఆ సోమునియొక్క (సకాశాత్=సమీపమునుండి,) తనూఃధనములను, యథాభిజ్ఞాయమ్=యథాయథముగ గుర్తించి, వ్యగృహ్ణత=పోషముగ గ్రహించిరి. తే=తను సమానములైన ఆ ద్రవ్య పోషములు, గ్రహాఃఐంద్ర వాయవాది

గ్రహములుగా, అభవన్=అయినవి. తత్=దేవతలచే గ్రహించఁబడుటవలన, గ్రహాణామ్= గ్రహములకు, గ్రహత్వమ్=గ్రహ నామము, అభవత్=అయెను. ఏవం విదుషః=ఈ విధముగ తెలిసికొనిన, యస్య=ఏ యజమానుని నిమిత్తము, గ్రహాః=గ్రహములు, గృహ్యన్తే=గ్రహించఁబడుచున్నవో, తస్య త్వేవ=ఆ యజమానునకే, గృహీతాః=యథాశాస్త్రము గ్రహించఁబడినవి. భవీయుఃగాక. ఇచట తను శబ్దము శరీరమువలె ప్రియమైన ధనమును చెప్పుచున్నది.

తాత్పర్యము : దేవతలు అసురులు యుద్ధసన్నద్ధులై యుండఁగా దేవతలు తేజస్వంతమైన తమ ధనమును అగ్నిషోములందు ఉంచి యుద్ధమునకై వెళ్లిరి. యుద్ధమున అసురులు జయించుచో ఆ ధనము తమ జీవనమున కుపయోగఁబడఁగలదని వారి అభిప్రాయము. అదృష్టవశమున దేవతలు యుద్ధమున విజయులైరి. దేవతలు తమయొద్ద నుంచిన ధనమును అగ్నిషోములు తీసికొని పారిపోయిరి. విజయులైన దేవతలు అగ్నిషోములను వెదుకుచుండఁగా ఋతువులందు మారువేషముతో దాఁగి యున్న అగ్నిని చూచిరికాని, ఆ యగ్ని ఋతువుల బలము నాధారము చేసికొని ఉండుటవలన దేవతలకు స్వాధీనుఁడు కాలేదు. అప్పుడు దేవతలు ఉత్కోచ రూపమున (ధనములకు బదులుగ) అగ్నికి నాలుగు విభక్తుల నొసఁగి అతని నుండి ధనరూపములైన తమ తనువులను తీసికొనిరి.

ఆ విభక్తులు కల్పసూత్రమునందు ఈ విధముగ స్పష్టముగ ఉదాహరించఁబడినవి. -''అగ్నేఽగ్నేఽగ్నావగ్నేఽగ్నినాఽగ్నేఽగ్నిమగ్నే'' అని నాలుగు ప్రయాజలందు నాలుగు విభక్తుల నుంచవలెను. ''సమిధోఽగ్న ఆజ్యస్య వియన్తు తనూనపాదగ్న ఆజ్యస్య వేతు'' ఇత్యాదులైన ప్రయాజ యాజ్యలందు సంబుద్ధ్యంతములైన అగ్ని శబ్దములు ఆమ్నాతము లైనవి. ఆ శ్రుతియందు కర్మ వాచక పదమునకు పురోభాగమున సంబుద్ధి సప్తమీ తృతీయా ద్వితీయా విభక్త్యంతములైన అగ్ని శబ్దములు ప్రయుక్తము లైనవి. దానిచే అగ్ని తృప్తుఁడై ఆ దేవతల ధనరూప తనువులను దేవతల కొసఁగెను.

అనంతరము ఆ దేవతలు సోముని వెదికి పట్టుకొని కొట్టి అతనియొద్ద ఉన్న ధనములను తమవిగా తెలిసికొని ఆ సోమునినుండి యథాయథముగ గ్రహించిరి. తను సమానములైన ఆ ద్రవ్యవిశేషములు ఐంద్ర వాయవాది గ్రహములుగ అయినవి. గృహ్యన్తే ఇతి గ్రహాః అను వ్యుత్పత్తిచే (దేవతలచే గ్రహించఁబడినవి కనుక) వానికి గ్రహ నామము సంయుక్తమైనది. అటువంటి మహిమను తెలిసికొని గ్రహములను గ్రహించిన యజమానునకే గ్రహములు యథాశాస్త్రము గ్రహించఁబడినవగును.

2. మంత్రము : **నానాగ్నేయం పునరాధేయే కుర్యాత్। యదనాగ్నేయం పునరాధేయే కుర్యాత్। వ్యృద్ధమేవ తత్ (౨)। అనాగ్నేయం వా ఏతత్క్రియతే। యత్సమిధ స్తనూనపాతమిడో బర్హిర్యజతి, ఇతి।**

అర్థము : పునరాధేయ=పునరాధేయ కర్మయందు, అనాగ్నేయమ్=ఆగ్నేయ రహితముగ, న కుర్యాత్=చేయరాదు, పునరాధేయే=పునరాధేయమునందు, అనాగ్నేయమ్=ఆగ్నేయ రహితముగ, కుర్యాత్ యత్=చేయునెడల, తత్=ఆ పునరాధేయ కర్మ, వ్యృద్ధమేవ స్యాత్=సమృద్ధి హేతువే కాదు. సమిధ స్తనూనపాత మిడో బర్హి ర్యజతి యత్='సమిధో యజతి', 'తనూనపాతం యజతి' 'ఇడో యజతి' 'బర్హిర్యజతి' అను మంత్రములందు సమిదాది దేవతాంతరములు శ్రూయమాణము లగుటవలన, ఏతత్=ఈ పునరాధేయము, అనాగ్నేయం వై=ఆగ్నేయ రహితముగనే, క్రియతే=చేయఁబడుచున్నది. అనాగ్నేయమ్=అగ్నిదేవతా సంబంధము లేనిది.

తాత్పర్యము : ప్రథమ మంత్రమందు విభక్తి విధిని మనస్సునందు ఉంచుకొని ఆ విభక్తి విధిని వ్యక్తము చేయుటకై ఇచట ఉపోద్ఘాతము చెప్పఁబడినది. పునరాధేయ కర్మను అగ్నిదేవతా సంబంధము లేనిదిగా చేయరాదు. అగ్నిదేవతా సంబంధ రహితముగ చేయఁబడిన పునరాధేయము సమృద్ధి హేతువుకాదు. కానిపునరాధేయ కర్మయందలి 'సమిధో యజతి', 'తనూనపాతం

యజతి', 'ఇడో యజతి', 'బర్హిర్యజతి' అను మంత్రములందు సమిదాది దేవతాంతరముల నామధేయములు వినఁబడుచుండుటవలన ఈ పునరాధేయ కర్మ అగ్నిదేవతా సంబంధరహితముగనే చేయఁబడుచున్నదని ఆక్షేపము యొక్క ఉపోద్ఘాతము. కావున నాలుగు ప్రయాజలకు ఆగ్నేయత్వమును (అగ్నిదేవతా సంబంధమును) సంపాదించుటకై పూర్వమంత్రమున విభక్తులను నాల్గింటిని చేయవలెననెడి విధి ఇచట ఉన్నేయ మగుచున్నది. అనఁగా 'సమిధోఽగ్న ఆజ్యస్య వియన్తు తనూనపాదగ్న ఆజ్యస్య వేతు' ఇత్యాది ప్రయాజ యాజ్యలందు సంబుద్ధ్యంతములైన అగ్నిశబ్దములు ఆమ్నాతములైనవి.

ఉభా వాగ్నేయా వాజ్యభాగౌ స్యాతామ్, ఇతి।

ఉభౌ ఆగ్నేయౌ ఆజ్యభాగౌ=రెండు ఆగ్నేయములైన ఆజ్యభాగములు, స్యాతామ్=పునరాధేయము నందు ఉండవలెను.

ప్రకృతియందు ఆద్యమైన ఆజ్యభాగము ఆగ్నేయముగాను, ద్వితీయమైన ఆజ్యభాగము సౌమ్యము (సోమదేవతాకము) గాను చేయఁబడుచున్నవి. ఈ పునరాధేయమందు మాత్రము రెండు ఆజ్యభాగములును ఆగ్నేయములు (అగ్నిదేవతాకములు) గానే చేయవలెను. ఇప్పుడిచట ఆజ్యభాగములందు విశేషము విధించఁబడినది.

అనాజ్యభాగౌ భవత ఇత్యాహుః। యదుభా వాగ్నేయా వన్వజ్యావితి। అగ్నయే పవమానాయోత్తరః స్యాత్।

యత్పవమానాయ। తేనా SSజ్యభాగః। తేన సౌమ్యః, ఇతి।

ఉభౌ ఆజ్యభాగౌ=ఆజ్యభాగములను రెండింటిని, అన్వఞ్చౌ ఇతి యత్=అవ్యవహితములై ఆగ్నేయములుగా చేయుచో, అనాజ్యభాగౌ న భవతః ఇతి ఆహుఃఇవి ఆజ్యభాగములే కావని కొందఱనుచున్నారు. అగ్నయే పవమానాయ=ఆయువును శోధించునట్టి అగ్నిదేవతకొఱకు, ఉత్తరఃఉత్తరమైన ఆజ్యభాగము, స్యాత్=చేయఁబడినది కావలెను. పవమానాయ యత్=పవమాన విశేషణముచే ఏది కలదో, తేన=దానిచే, ఆజ్యభాగఃఆజ్యభాగము, సిధ్యతి=సిద్ధించుచున్నది. తేన=దానిచే, సౌమ్యఃసోమదేవతాకమైన ఆజ్యభాగము, ఉపచరణీయఃఉపచరణీయము, భవతిఅగుచున్నది.

కృతీయ మంత్రమునందు చెప్పఁబడిన విధముగ ఆజ్యభాగములను రెండింటిని అగ్నిదేవతాకములుగను అవ్యవహితములుగను చేయుచో అందు సౌమ్యము అనుషంగికముగ అవి ఆజ్యభాగములే కావని కొందఱు ఆక్షేపించుచున్నారు. ప్రకృతియందు సోమదేవతాకమైన ఆజ్యభాగము సోపపత్తికముగ ఈ విధముగ విధించఁబడినది:- ''దేవలోకం వా ఽగ్నినా యజమానోఽనుపశ్యతి పిత్యలోకగ్ం, సోమేనోత్తరార్ధేఽగ్నయే జుహోతి దక్షిణార్ధే సోమాయేతి తస్మాదుత్తరః సౌమ్యః కర్తవ్యః'' ఇతి- 'యజమానుఁడు అగ్నిచే దేవలోకమును, సోమునిచే పిత్యలోకమును మానుచున్నాఁడు కనుక, ఉత్తరార్ధమునందు అగ్నికొఱకు, దక్షిణార్ధమునందు సోముని కొఱకును హోమము చేయవలెనని ప్రకృతియందు విహితమైనది. ఈ పక్షమునందు అభిజ్ఞుఁడు ఈ విధముగ సమాధానము చెప్పుచున్నాఁడు.

అనాగ్నేయత్వము, అసౌమ్యత్వము అను దోషములను రెండింటిని వారించుటకై ''అగ్నయే పవమానాయోత్తరః ఆజ్యభాగః కర్తవ్యః'' అనఁగాఃఃపవమాన విశేషణ విశిష్టుఁడైన అగ్నిదేవునికొఱకు ఉత్తరాజ్యభాగము కర్తవ్యము. ఇచట అగ్ని శబ్దము ప్రత్యక్షముగనే వినఁబడుచున్నది. పవమానము విశేషణముచే కేవలాగ్నేయత్వ దోషము వారించఁబడుటవలన ఆజ్యభాగత్వము సిద్ధించుచున్నది. తావన్మాత్రముచే సౌమ్యత్వము ఉపచరణీయము. ''అగ్న ఆయూగ్ంషి పవసే'' అను పురోనువాక్య చేయఁబడుచుండఁగా, 'అగ్నయే పవమానాయాయ ముత్తర ఆజ్యభాగఃస్యాత్' అని తాత్పర్యార్థము.

5. మంత్రము : బుధన్యత్యాగ్నేయస్యా ऽऽజ్యభాగస్య పురోనువాక్యా భవతి (౩) ।యథా సుప్తం బోధయతి ।తాదృగేవ తత్, ఇతి ।

అర్థము : అగ్నేయస్య ఆజ్యభాగస్య=అగ్నిదేవతాకమైన ఆజ్యభాగమునకు, బుధన్యతీ='బుధి'ధాతుయుక్తమైన ఋక్కు, పురోనువాక్యా భవతి=పురోనువాక్య కావలెను. సుప్తమ్=నిద్రించుచున్నవానిని, యథా బోధయతి=ఏ విధముగ బోధించుచుండునో, తత్=అది, తాదృగేవ=అటువంటిదియే, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ప్రథమాజ్యభాగమునకు ప్రకృతి యాగ సంబంధినియైన పురోనువాక్యను బాధించుటకై యిచట ఇతర పురోనువాక్య విధించఁబడుచున్నది. 'బుధి' ధాతు యుక్తమైన ఋక్కు అగ్నేయాజ్యభాగమునకు పురోనువాక్య కావలెను. ఈ పురోనువాక్య నిద్రించుచున్నవానిని బోధించునట్టి దగును. ఈ విషయమునే కల్పసూత్రము ఈ విధముగ తెలియఁజేయుచున్నది. ''అగ్నిగ్ం స్తోమేన బోధయత్యాగ్నేయస్యాఽఽజ్యభాగస్య పురోనువాక్యా భవత్యగ్నిర్వై అయూగ్ంషి పవస ఇతి సౌమ్యస్య'' ఇతి!

6. మంత్రము : అగ్నిన్యక్తాः పత్నీసంయాజానా మృచः స్యుः ।తేనాగ్నేయగ్ం సర్వం భవతి, ఇతి ।

అర్థము : పత్నీసంయాజానామ్=పత్నీసంయాజములయొక్క, ఋచः=ఋక్కులు, అగ్నిన్యక్తాः=అగ్ని పద యుక్తములు, స్యుः=కావలెను. తేన=ఆ అగ్నిపద యోగముచే, సర్వమ్=సమస్తము, ఆగ్నేయమ్=అగ్నిదేవతాకము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట పత్నీసంయాజ మంత్రములకు విశేషము విధించఁబడినది. అగ్నిపదముతో కూడినవి అగ్నిపదన్యక్తములు. ''అప్యాయస్వ సమేతు తే విశ్వతः సోమవృష్టియమ్'' అను ఋక్కు ప్రథమ పత్నీ సంయాజమునకు పురోనువాక్య. ఇచట ''సోమాగ్నే వృష్టియమ్'' అని అగ్నిపద ప్రవేశము అగ్నియుక్తత్వము. సమిదాది ప్రయాజములందు అగ్ని శబ్దగత విభక్తి ప్రయోగముచే ఆగ్నేయత్వము సంభవించిన విధముగ పత్నీసంయాజములకు కూడ ఆగ్నేయత్వము సంభవించుచున్నది.

7. మంత్రము : ఏకధా తేజస్వినీం దేవతా ముపైతీత్యాహ ।సైన మీశ్వరా ప్రదహ ఇతి, ఇతి ।

అర్థము : తేజస్వినీమ్=తేజోధికయైన, దేవతామ్=దేవతను, (యः=ఏ పురుషుఁడు,) ఏకధా=నిరంతరము, ఉపైతి=సేవించుచున్నాఁడో, ఏనమ్=ఈ పురుషుని, సా=ఆ దేవత, ప్రదహే=ప్రకర్షముగ దహించుటకై, ఈశ్వరా=సమర్థము, ఇతి=అని, ఆహుः=కొందఱు చెప్పుచున్నారు.

తాత్పర్యము : చోద్యవాదుల ఆక్షేప మిచట మాపఁబడుచున్నది. తేజోధికయైన దేవతను నిరంతరము సేవించుచున్న పురుషుని ఆ దేవత ప్రకర్షముగ దహించుటకు సమర్థ మగునని కొందఱు చెప్పుచున్నారు. కనుక పూర్వోక్తమైన అగ్నిన్యక్తత్వము చేయఁదగినది కాదని ఆక్షేపము.

8. మంత్రము : నేతి బ్రూయాత్ ।ప్రజననం వా అగ్నిः ।ప్రజనన మేవోపైతీతి, ఇతి ।

అర్థము : నేతి బ్రూయాత్=ప్రదాహము లేదని సమాధానము చెప్పవలెను. అగ్నిः=అగ్ని, ప్రజననం వై=ప్రజోత్పత్తియే అనుగ్రహకుఁడే. ఇతి=కనుక, ప్రజననమేవ=ప్రజోత్పత్తినే,ఉపైతి=నిరంతరము అగ్నిని సేవించు నతఁడు పొందుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వపు ఆక్షేపమునకు ఇచట సమాధానము చెప్పఁబడుచున్నది. అగ్ని విరోధి దాహకుఁడైనను తనను అరాధించువానిని గుఱించి ప్రజోత్పత్తియే అనుగ్రాహకుఁడగుటవలన నిరంతరము అగ్నిని సేవించువాఁడు ప్రజోత్పత్తినే పొందును కాని ప్రదాహము లేదని సమాధానము చెప్పవలెను.

కృతయజుः సంభృతసంభార ఇత్యాహుः (౪), న సంభృత్యాः సంభారాः ।న యజుः కార్యమితి, ఇతి ।

పునరాధేయः=పునరాధేయము, కృతయజుः=''ఘర్మ్యः శిరः'' ఇత్యాదులైన ఆధాన మంత్రములు కలదియు, సంభృత సంభారः=సంపాదించఁబడిన సికతాది సప్త మృద్విశేషములు, అశ్వత్థోదుంబరాది సప్త వానస్పత్య విశేషములును కలదియు, ఇతి=అగుటచే, సంభారాः=సికతాది సంభారములు, న సంభృత్యాः=సంపాదించఁదగినవి కావు. యజుः=''ఘర్మ్యः శిరः'' ఇత్యాద్యాధాన మంత్ర సముదాయము, న కార్యమ్=చేయఁదగినది కాదు, ఇతి=అని, ఆహుः=కొందఱు చెప్పుచున్నారు.

ఇచట చోదక ప్రాప్తములైన సంభారములను, ఆధాన మంత్రములను శ్రుతి పూర్వపక్ష రూపమున నిరాకరించుచున్నది. ఇచట యజుశ్శబ్దముచే ''ఘర్మ్యः శిరः'' ఇత్యాద్యాధాన మంత్రములు వివక్షితములు. సంభార శబ్దముచే సికతాది సప్తమృద్విశేషములు, అశ్వత్థోదుంబరాది సప్త వానస్పత్య విశేషములును వివక్షితములు. ప్రథమాధానమందు యజుస్సులు ఉచ్చరించఁబడుటవలనను, సంభారములు కూడ సంపాదించఁబడిన వగుటవలనను, పునరాధేయమునకు ఆధానము కంటె అత్యంత భేదము లేనందునను యజుస్సంభారములు సిద్ధము లగుటవలన ఆ ఉభయము మఱల చేయనవసరము లేదని పూర్వ పక్షము.

అథో ఖలు ।సంభృత్యా ఏవ సంభారాः ।కార్యం యజుः ।పునరాధేయస్య సమృద్ధ్యై, ఇతి ।

సంభారాः=అశ్వత్థోదుంబరాది వానస్పత్య విశేషములు, సికతాది సప్తమృద్విశేషములును, పునరాధేయస్య=పునరాధేయము యొక్క, సమృద్ధ్యై=సమృద్ధికై, సంభృత్యాः ఏవ=సంపాదించఁదగినవియే. యజుः=''ఘర్మ్యः శిరः'' ఇత్యాద్యాధాన మంత్ర సమూహము, కార్యమ్=చేయఁదగినది. అథో ఖలు=పూర్వపక్షము నిరాకరించఁబడినది కదా!

ఇచట సిద్ధాంతము చెప్పఁబడుచున్నది. 'అథో' శబ్దముచే పూర్వపక్షము నిరాకరించఁబడుచున్నది. పునరాధేయముయొక్క సమృద్ధికై సంభారములు సంపాదియఁదగినవియే. యజుస్సు చేయఁదగినది.

తేనోపాగ్ంశు ప్రచరతి ।ఏష్య ఇవ వా ఏషः ।యత్పునరాధేయः ।యథోపాగ్ంశు నష్టమిచ్ఛతి (౫) ।తాదృగేవ తత్, ఇతి ।

ఉపాంశు=అవ్యక్త శబ్దముగ (నిశ్శబ్దముగ), తేన ప్రచరతి=ఆ పునరాధేయమును అనుష్ఠించవలెను. పునరాధేయः యత్=పునరాధేయము ఏది కలదో, ఏషः=ఇది, ఏష్యः ఇవ వై=అన్వేషింపఁదగినదానివంటిదియే. యథా=ఏ విధముగ, నష్టమ్=నష్టమైన (అదృష్టమైన) దానిని, ఉపాంశు=నిశ్శబ్దముగ, ఇచ్ఛతి=పొందవలెనని కోరుచున్నాఁడో, తత్=అ పునరాధేయాచరణము, తాదృగేవ=అటువంటిదియే.

ఇచట మఱియొక విశేషము విధించఁబడుచున్నది. పునరాధేయమును నిశ్శబ్దముగ అనుష్ఠించవలెను. కారణమేమనఁగా:- ఆధానముచే సంపాదించఁబడిన అగ్నికి ఉద్వాసనమువే వినాశము కలుగుచుండఁగా మఱల ఆయగ్నిని సంపాదించుటకై ప్రవర్తించుట వలన పునరాధేయమనునది మఱల అన్వేషింపఁదగినదివలె అగుచున్నది. కనుకనే పునరాధేయవిధి ''ఉద్వాస్యైనం పునరాదధీత'' అని అమ్నాతమైనది. ఇచట అన్వేషణమందు దృష్టాంతము ఈవిధముగఁ జెప్పఁబడినది:- ఏవిధముగలోకమునందు చోరులచే అపహరించఁబడి కనఁబడని వస్తువును చోరుల గృహమందు వెదకుచున్న పురుషుఁడు భస్తపాదాది శబ్దము కలుగకుండ వెదకుచుండునో, ఈ పునరాధేయానుష్ఠానము కూడ అటువంటిదియే.

ఉచ్చైः స్యిష్టకృత ముత్సృజతి ।యథా నష్టం విత్త్వా ప్రాహయమితి ।తాదృగేవ తత్, ఇతి ।

అర్థము : స్విష్టకృతమ్=స్విష్టకృదగ్ని విషయ మంత్రమును, ఉచ్చైఃస్వరమున, ఉత్సృజతి=ఉచ్చరించవలెను. యథా=ఏ విధముగ, నష్టమ్=కనఁబడని వస్తువును, విత్త్వా=పొంది, అయం (మదీయః) ఇతి=ఈ పదార్థము నాదియని, ప్రకాశపరచుటకో, తత్=ఆ ఉచ్చైర్ముంత్రోచ్చారణము, తాదృగేవ=అటువంటిదియే.

తాత్పర్యము : ఇచట విశేషాంతరము విధించఁబడుచున్నది.స్విష్టకృదగ్ని విషయ మంత్రము నుచ్చైస్స్వరముతో నుచ్చరించవలెను. ఏ విధముగ లోకమునందు కనఁబడని (నష్టమైన) వస్తువును ప్రచ్ఛన్నవేషముతో అన్వేషించి అతికష్టముగ పొంది అంటే యెదుట ఈ పదార్థము నాదియని ప్రకాశింపఁజేయునో, ఆ ఉచ్చైర్ముంత్రోచ్చారణము అటువంటిదియే. ఈ విషయమును సూత్రకారుఁడిట్లు చెప్పెను. ''సామిధేనీప్రభృత్యుపాగ్ంశు యజత్యోపాత్తమాదనూయాజాదుచ్చైఃస్విష్టకృతమ్'' ఇతి.

13. మంత్రము : ఏకధా తేజస్వినీం దేవతా ముపైతీత్యాహుః । పైన మీశ్వరా ప్రదహ ఇతి । తత్రథా నోపైతి । ప్రయాజానూయాజేష్వేవ విభక్తీ కుర్యాత్ । యథాపూర్వ మాజ్యభాగౌ స్యాతామ్ । ఏవం పత్నీసంయాజాః । తద్వైశ్వానరవ త్ప్రజననవత్తర ముపైతీతి, ఇతి ।

అర్థము : తేజస్వినీం దేవతామ్=తేజోధికయైన దేవతను, ఏకధా=నిరంతరము, యఃఁ=ఏ పురుషుఁడు, ఉపైతి=సేవించుచున్నాఁడో, ఏనమ్=ఈ పురుషుని, సా=ఆ తేజోధిక దేవత, ప్రదహే=ప్రకర్షముగ దహించుటయందు, ఈశ్వరా=సమర్థము, ఇతి=అని, ఆహుఃఁ=చెప్పుచున్నారు. తత్=ఆ కారణమువలన, తథా=ఆ విధముగ, నోపైతి=సేవించరాదు. ప్రయాజానూయాజేష్వేవ=ప్రయాజానూయాజ మంత్రములందే, విభక్తీఃఁ=అగ్నివిషయ విభక్తులను, కుర్యాత్=చేయవలెను. ఆజ్యభాగౌ=ఆజ్యభాగ మంత్రములు, యథాపూర్వమ్=ప్రకృతివలె, స్యాతామ్=అనుష్ఠేయములు కావలెను. ఏవమ్=ఈ విధముగ, పత్నీసంయాజాఃఁ=పత్నీసంయాజ మంత్రములు, స్యుఃఁ=అనుష్ఠేయములు కావలెను. తత్=ఆ పునరాధేయకర్మ, వైశ్వానరవత్=వైశ్వానరాగ్నివలె, ప్రజననవత్తరమ్=అతిశయముగ ప్రజోత్పత్తిని, ఉపైతి ఇతి=పొందుచున్నది, ఇతి, ఆహుఃఁ=పూర్వపక్ష వాదులు చెప్పుచున్నారు.

తాత్పర్యము : సర్వాగ్నేయత్వ సిద్ధాంత పక్షమును దూషించుచున్న పూర్వపక్షవాదులు తమ మతమును పూర్వపక్షముగ ఉపన్యసించి పరులచే నిరాకరించఁబడినవారై మఱల తమ మతమును దృఢముగఁ జేసికొని సర్వాగ్నేయత్వ పక్షమును దూషించుచున్నారు. వారి మత మిచట చెప్పఁబడుచున్నది.

అగ్ని దాహకుఁడగుటవలన సమస్తమైన ఆగ్నేయ కర్మ ప్రకృష్ట దాహముకొఱకే యగును. అందువలన ఆ పునరాధేయ కర్మను సర్వాగ్నేయముగఁ జేయరాదు. ఇఁక ప్రయాజానూయాజ మంత్రములందే అగ్నివిషయ విభక్తులను చేయవలెను. అందు ప్రయాజ విభక్తులు అవస్తంబోక్తములు పూర్వము ''సమిధోకగ్న ఆజ్యస్య వియన్తు''. ''తనూనపాదగ్న ఆజ్యస్య వేతు'' అని ద్వితీయ మంత్ర వ్యాఖ్యానమునందు చూపఁబడినవి. అనూయాజ విభక్తి ద్వయము అశ్వలాయనులీ ఈ విధముగ చెప్పఁబడినది - ''దేవం బర్హిరగ్నే వసువనే వసుధేయస్య వేతు దేవో నరాశంసోకగ్నౌ వసువనే వసుధేయస్య వేతు'' ఈ విధముగ ఉభయములందు అగ్నివిభక్తులను చేసి ఆజ్యభాగ మంత్రములను, పత్నీసంయాజ మంత్రములను ప్రకృతియందువలె అనుష్ఠించవలెను. కాని అచట ఆగ్నేయత్వముకొఱకు ప్రయత్నించరాదు. ఇట్లు చేయఁగా ఆ పునరాధేయకర్మ అగ్నివిషయ విభక్తులు కలదగుటవలన వైశ్వానరాగ్నివలె అగ్నియుక్తగతమే అయి అతిశయముగ ప్రజోత్పత్తి కలదిగ చేయఁబడిన దగుచున్నదని యీ విధముగ వారు స్వ మత దార్ఢ్యమును సంపాదించిరి.

14. మంత్రము : తదాహుః । వ్యృద్ధం వా ఏతత్ । అనాగ్నేయం వా ఏతత్క్రియత ఇతి, ఇతి ।

అర్థము : ఏతత్=ఈ పునరాధేయకర్మ, అనాగ్నేయం వై=అనాగ్నేయముగానే, క్రియతే ఇతి=చేయఁబడుచున్నఁదగుటవలన, ఏతత్=ఈ పునరాధేయకర్మ, వ్యృద్ధం వై=సమృద్ధి హేతు రహితమే, స్యాత్=అగును. తత్=ఆ కారణమువలన, ఆహుఃఁ=సర్వాగ్నేయత్వమును చెప్పుచున్నారు.

తాత్పర్యము : ద్వితీయాజ్యభాగమునకు అగ్నేయత్వము, పత్నీసంయాజములకు అగ్నిన్యూనత్వమును చేయఁబడినచో ఈ పునరాధేయము అనాగ్నేయ మగును. అందువలన సర్వాగ్నేయత్వమును చెప్పుచున్నారు. ఇచట సర్వాగ్నేయత్వ వాదులయొక్క చోద్యమును శ్రుతి ధ్వనింపఁజేయుచున్నది.

15. మంత్రము : నేతి బ్రూయాత్ । అగ్నిం ప్రథమం విభక్తీనాం యజతి । అగ్నిముత్తమం పత్నీసంయాజానామ్ । తేనా ऽగ్నేయమ్ । తేన సమృద్ధం క్రియత ఇతి (ఓ), ఇతి ।

అరుస్థానైవ తదృవతి సంభృతసంభార ఇత్యాహు రిచ్ఛతి పత్నీసంయాజా నవ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే తృతీయ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ౦ ॥

అర్థము : నేతి బ్రూయాత్=పూర్వోక్త ప్రకారముగ ఆజ్యభాగములు, పత్నీసంయాజములును యథాపూర్వముగ అనుష్ఠించఁబడినను ఈ పునరాధేయము సమృద్ధి హీనము కాదని చెప్పవలెను. ఎట్లనఁగా:- ప్రథమమ్=యాగాదియందు, విభక్తీనామ్=ప్రయాజగత విభక్తులయొక్క, (సంబంధిత్వాత్=సంబంధము ఉండుటవలన,) అగ్నిం యజతి=అగ్నిని యజించవలెను. పత్నీసంయాజానామ్=పత్నీసంయాజములలో, ఉత్తమమ్=అంత్యమున, అగ్నిమ్=అగ్నిని, యజతి=యజించ (పూజించ) వలెను. తేన=ఆద్యంతములు ఆగ్నేయము లగుటచేత, ఆగ్నేయమ్=మధ్యపతితమైన సర్వము ఆగ్నేయము, భవతి=అగుచున్నది. తేన=దానిచే, సమృద్ధం క్రియతే=పునరాధేయము సమృద్ధముగాఁ జేయఁబడుచున్నది.

తాత్పర్యము : పునరాధేయము సమృద్ధిహీన మగునని చెప్పువారి చోద్యమునకు ఇచట సమాధానము చెప్పఁబడుచున్నది. మేము చెప్పినవిధముగ ఆజ్యభాగములు, పత్నీసంయాజములును యథాపూర్వము అనుష్ఠించఁబడినను ఈ పునరాధేయము సమృద్ధిహీనము కాదని సమాధానము చెప్పవలెను. ఎట్లనఁగా:- యాగాదియందు ప్రయాజగత విభక్తుల సంబంధముండుట వలన యజమానుడు అగ్నిని పూజించవలెను. అవసానమున పత్నీసంయాజములందు చివర అగ్నిని పూజించవలెను. అచట ''అగ్నిర్హోతా గృహపతిః'' అని ఆగ్నేయ మంత్రము ఆమ్నాతమైనది. ఇచట అద్యంతములు ఆగ్నేయములగుటచే తన్మధ్య పతితమైన సర్వము ఆగ్నేయ మగును. దానిచే పునరాధేయము సమృద్ధముగఁ జేయఁబడుచున్నది.

తృతీయ ప్రపాఠకమునందు ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే తృతీయప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

1. మంత్రము : దేవా వై యథాదర్శం యజ్ఞానాహరన్త। యో ఽగ్నిష్టోమమ్। య ఉక్థ్యమ్। యో ఽతిరాత్రమ్। తే సహైవ సర్వే వాజపేయమపశ్యన్। తే అన్యోన్యస్మై నాతిష్ఠన్త। అహమనేన యజా ఇతి। తే ఽబ్రువన్। ఆజిమస్య ధావామేతి (౧)। తస్మిన్నాజిమధావన్। తం బృహస్పతిరుదజయత్। తేనాయజత। స స్వారాజ్యమగచ్ఛత్। తమిన్ద్రో ఽబ్రవీత్। మామనేన యాజయేతి। తేనేన్ద్ర మయాజయత్। సో ఽగ్రం దేవతానాం పర్యైత్। అగచ్ఛత్స్వారాజ్యమ్। అతిష్ఠన్తస్మై జ్యైష్ఠ్యాయ (౨)। ఇతి।

అవతారిక: ప్రథమానువాకమునందు పునరాధేయేష్ట మభిహితమైనది. ఇచట వాజపేయమును విధించుటకై తత్ప్రశంస చేయఁబడుచున్నది.

అర్థము : దేవాఃదేవతలు, యథాదర్శమ్=తమ తమ దర్శనము నతిక్రమింపక, యజ్ఞాన్=యజ్ఞములను, ఆహరన్=సంపాదించిరి. యఃఏదేవత, అగ్నిష్టోమమ్=అగ్నిష్టోమమును, దదర్శ=చూచెనో, యఃఏదేవత, ఉక్థ్యమ్=ఉక్థ్య యాగమును, దదర్శ=చూచెనో, యఃఏదేవత, అతిరాత్రమ్=అతిరాత్ర యాగమును, దదర్శ=చూచెనో, తే సర్వేఅందఱు, సహైవ=ఒక్కసారిగానే, వాజపేయమ్=వాజపేయ యాగమును, అపశ్యన్=చూచిరి. తేవారు, అహమ్=నేను, అనేన యఃఏ ఇతి=ఈ వాజపేయము ననుష్ఠింతునని, అన్యోన్యస్మై=ఒండొరుల జ్యేష్ఠత్వమునొఁ నాతిష్ఠన్త=వేచియుండలేదు. అస్య=ఈ వాజపేయమునకు సంబంధించిన ధావన ప్రదేశముయొక్క, అజిమ్=అవధి రూపమైన భూ విశేషమును గూర్చి, ధావాయ ఇతి=పరుగెత్తుదమని, తే=ఆ దేవతలు, అబ్రువన్=పలికిరి.

తస్మిన్= వాజపేయమునందు, అజిమ్=అవధి ప్రదేశమును గూర్చి, నా ధావన్=పరుగెత్తలేకపోయిరి. తమ్=ఆ అవధి ప్రదేశమును, బృహస్పతిఃబృహస్పతి, ఉదయజత్=ధావనముచే ఉత్కర్షముగ జయించెను. తేన అయజత=ఆ వాజపేయమును అనుష్ఠించెను. సఃఆ బృహస్పతి, స్వారాజ్యమ్=స్వర్గ రాజ్యమును, అగచ్ఛత్=పొందెను. మామ్=నన్ను, అనేన యాజయేతిఈ వాజపేయముచే యజింపఁజేయుమని, ఇన్ద్రఃఇంద్రుఁడు, తమ్=ఆ బృహస్పతిని గూర్చి, అబ్రవీత్=పలికెను. తమ్=ఆ యింద్రుని, తేన అయాజయత్=ఆ వాజపేయము ననుష్ఠింపఁజేసెను. సఃఆ యింద్రుఁడు, దేవానామ్=దేవతలలో, అగ్రమ్=ముందుగా (ప్రథమముగా), పర్యైత్=పరుగెత్తెను. స్వారాజ్యమ్=స్వర్గరాజ్యమును, అగచ్ఛత్=పొందెను. అస్మై జ్యైష్ఠ్యాయ=ఈ యింద్రుని జ్యేష్ఠత్వము కొఱకు, అతిష్ఠన్త= ఉండిరి (అంగీకరించిరి).

తాత్పర్యము : దేవతలు తమ తమ దృష్టుల నతిక్రమింపక యజ్ఞములను సంపాదించిరి. వారిలో ఒకఁడు అగ్నిష్టోమమును, ఇంకొకఁడు ఉక్థ్యమును, మఱియొకఁడు అతిరాత్రమును కనుఁగొనిరి. వారందఱు ఒక్కసారిగా వాజపేయమును కనుఁగొనిరి. వీరి ప్రథమమున వాజపేయము ననుష్ఠింతునని వారిలో వారు వాదించుకొనువారై పరస్పరము ప్రథమానుష్ఠాతృత్వ లక్షణ జ్యేష్ఠత్వము కొఱకు ఉండిరి. అనఁగా ఇతరుని జ్యేష్ఠత్వము నంగీకరించిరి. తమలో ఎవఁడు ధావన ప్రదేశ యొక్క అవధియైన భూవిశేషమును ధావనముచే జయించునో, అతఁడు జ్యేష్ఠుఁడగునఁగాకయని సమయమును చేసికొని, ఈ విధముగ ఒప్పందమును చేసికొని ఆ వాజపేయ విషయమున విజయముకొఱకు అజిని గూర్చి పరుగిడిరి. కాని ఎవరును విజయమును పొందలేక పోయిరి.

అప్పుడు బృహస్పతి వాజపేయమును గూర్చి పరుగిడుచు ఉత్కర్షముగ విజయమును పొందెను. అనఁగా ఇతరులకంటె ముందుగా అవధిని తాఁకెను. అందువలన ప్రథమమున ఆ బృహస్పతియే వాజపేయము ననుష్ఠించి తత్ఫలితముగ స్వర్గ రాజ్యమును పొందెను. అనఁగా -అపారతంత్ర్య రూప మహారాజ్యమును పొందెను. అనంతరము ఇంద్రుఁడు ఆ బృహస్పతిని ప్రార్థించి అతని సాహాయ్యమున వాజపేయము నాచరించి దేవతలలో జ్యేష్ఠత్వమును, పారతంత్ర్యము లేనివిధముగ స్వర్గాధిపత్య లక్షణ స్వారాజ్యమును పొందెను. ఈ యింద్రుని జ్యేష్ఠత్వమును ఇతర దేవత లందఱు మాత్సర్యమును పరిత్యజించి అంగీకరించిరి.

యఏవం విద్వాన్వాజపేయేన యజతే। గచ్ఛతి స్వారాజ్యమ్। అగ్రగం సమానానాం పర్యేతి। తిష్ఠన్తే ఽస్మై జ్యైష్ఠ్యాయ, ఇతి।

యఃఏపురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, వాజపేయేన యజతే=వాజపేయమును ననుష్ఠించునో, (అనుష్ఠించువలెనని విధి.) సఃఅతఁడు, స్వారాజ్యమ్=స్వర్గాధిపత్య లక్షణ స్వారాజ్యమును, గచ్ఛతి=పొందుచున్నాఁడు. సమానానామ్=సమానులలో, అగ్రగమ్=ముందుగా, పర్యేతి=పోవుచున్నాఁడు. అస్మై జ్యైష్ఠ్యాయ=ఇతని జ్యేష్ఠత్వముకొఱకు, తిష్ఠన్తే=ఉందురు (అంగీకరింతురు).

ఇచట స్వారాజ్యాదికామికి వాజపేయము విధించఁబడుచున్నది. ఈపూర్వోక్త విధముగ తెలిసికొనినవాఁడై వాజపేయము ననుష్ఠించిన (అనుష్ఠించవలెను) పురుషుఁడు స్వర్గాధిపత్య లక్షణ స్వారాజ్యమును పొందును. సమానులలో అగ్రగామి యగును. ఇతని జ్యేష్ఠత్వము నితరు లంగీకరింతురు. ఇది వాజపేయవిధి.

స వా ఏష బ్రాహ్మణస్య చైవ రాజన్యస్య చ యజ్ఞఃఇతి।

సఃఆ బృహస్పతిచే అనుష్ఠితమును, ఏషఃఈ ఇంద్రునిచే అనుష్ఠితమునగు, యజ్ఞఃయజ్ఞమే, బ్రాహ్మణస్యబ్రాహ్మణునకును, రాజన్యస్య చైవక్షత్రియునకును మాత్రమే సంబంధించినది.

ఇచట అధికార విశేషవిధి ఉన్నయమైనది. దేవతలలో బృహస్పతి బ్రాహ్మణ జాత్యభిమాని. ఇంద్రుఁడు క్షత్రియ జాత్యభిమాని. ఆ యుభయులచేతనే అనుష్ఠించఁబడుటచే ఈ వాజపేయము ననుష్ఠించుటకై మనుష్యులందు కూడ బ్రాహ్మణ రాజన్యులకు మాత్రమే అధికారము కలదు. వైశ్యున కధికారము లేదు. కనుకనే ''శరది వాజపేయేన యజేత బ్రాహ్మణో రాజన్యో వర్ధికామఃఁ'' అని ఆపస్తంబమహర్షి చెప్పియుండెను.

తం వా ఏతం వాజపేయ ఇత్యాహుఃవాజాప్యో వా ఏషఃవాజగ్ం హ్యేతేన దేవా ఐప్సన్, ఇతి।

తం ఏతం వై=ఆ యీ యజ్ఞమునే, వాజపేయఃఇతి=వాజపేయమని, ఆహుఃచెప్పుచున్నారు. ఏషఃవాజపేయ మను యజ్ఞము, వాజాప్యఃవై=దేవాన్న రూప సోమముచే పొందఁదగినదియే. ఏతేన=ఈ యజ్ఞముచే, దేవాఃదేవతలు, వాజమ్=అన్నరూపమైన సోమమును, ఐప్సన్ హి=పొందిరి కదా!

వాజఃదేవాన్నరూపుఁ సోమఃపేయో యస్మిన్ యాగే, సఃవాజపేయఃదేవాన్నరూప సోమమునెడి వాజపదార్థము ఈ యాగమునందు త్రాగఁదగినదని ఇది యొక వాజపేయ పద నిర్వచనము. యస్మాత్, ఏతేన యాగేన వాజం=ఫలరూపమ్ అన్నమ్ ఆప్తుమ్ ఐచ్ఛన్దేవాఃతస్మాత్ అన్నరూపో వాజఃపేయఃప్రాప్యఃయేన సఃవాజపేయఃఏ కారణమువలన ఈ యజ్ఞముచే వాజమును (ఫలరూపమైన అన్నమును) దేవతలు ఇచ్ఛయించిరో, ఆ కారణమువలన ఏ యాగముచే

అన్న రూప వాజము (సోమము) పొందఁదగినదో, ఆ యాగము వాజపేయమని మఱియొక నిర్వచనము. ఇచట నాఁ నిర్వచనము చూపఁబడినది.

5. మంత్రము : **సోమో వై వాజపేయః । యో వై సోమం వాజపేయం వేద (౩) । వాజ్యేవైనం పీత్వా భవతి । ఆ కస్య వాజీ జాయతే, ఇతి ।**

అర్థము : సోమః వై =సోమమే, వాజపేయః=వాజపేయము. యః వై =ఏ పురుషుఁడైతే, సోమమ్=సోమమును, వాజపేయమ్=వాజపేయమునుగా, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, వీనమ్=ఈ సోమమును, పీత్వా=త్రాగి, వాజీ=వాజి (అన్నము కలవాఁడు), భవతి=అగుచున్నాఁడు. అస్య=ఇతనికి, వాజీ=అన్నము కలవాఁడు, ఆ జాయతే=అంతటను పుట్టుచున్నాఁడు.

తాత్పర్యము : సోమము వాజపేయ యాగ సాధన మగుటవలన వాజపేయ మిచట సోమా భేదముగా స్తుతించఁబడుచున్నది. ఆ విధముగ తద్వేనము కూడ స్తుతించఁబడుచున్నది. సోమము వాజపేయ సాధన మగుటవలన సోమమే వాజపేయము. సోమముతో వాజపేయమునుగా తెలిసికొనిన పురుషుఁడు ఈ సోమమును (వాజపేయ యాగమునందు) త్రాగి అన్నవంతుఁడగును. ఇతనికి అన్నవంతుఁడు పుట్టును.

6. మంత్రము : **అన్నం వై వాజపేయః । య ఏవం వేద । అత్త్యన్నమ్ । ఆ కస్యాన్నాదో జాయతే, ఇతి ।**

అర్థము : అన్నం వై=అన్నమే, వాజపేయః=వాజపేయము. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, అన్నమ్=అన్నమును, అత్తి=తినుచున్నాఁడు. అస్య=ఇతనికి, అన్నాదః=అన్నమును తినునట్టివాఁడు, ఆజాయతే=అంతటను పుట్టుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట వాజపేయ గతమైన సోమమును ఘంభూతమైన అన్నముతో అభేదోపచారముచే శ్రుతి స్తుతించుచున్నది. అన్నమే వాజపేయము. ఈవిధముగ తెలిసికొనినవాఁడు అన్నమును భక్షించును. అన్నసమృద్ధి కలవాఁడగునని యర్థము. ఇతనికి అన్నాదుఁడు పుట్టును.

7. మంత్రము : **బ్రహ్మ వై వాజపేయః । య ఏవం వేద । అత్తి బ్రహ్మణా కస్పమ్ । ఆ కస్య బ్రహ్మ జాయతే (౪), ఇతి ।**

అర్థము : బ్రహ్మ వై=వేదమే, వాజపేయః=వాజపేయము. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, బ్రహ్మణా=వేదాధ్యయన సంపాదిత గురుదక్షిణచే, అన్నమ్=అన్నమును, అత్తి=తినుచున్నాఁడు. అస్య=ఇతనికి, బ్రహ్మ=వేదాధ్యాపకుఁడు, ఆజాయతే=అంతటను పుట్టుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట యాగప్రతిపాదక వేదాభేదోపచారముచే వాజపేయము స్తుతించఁబడుచున్నది. యాగప్రతిపాదక మగుటచే వేదమే వాజపేయము. ఈ విధముగ తెలిసికొనిన పురుషుఁడు వేదాధ్యయన సంపాదితమైన గురుదక్షిణచే అన్నమును తినును. అన్నసమృద్ధి కలవాఁడగునని యర్థము. ఇతనికి వేదాధ్యాపకుఁడు జనించును.

8. మంత్రము : **వాగ్వై వాజస్య ప్రసవః । య ఏవం వేద । కరోతి వాచా వీర్యమ్ । ఐవం వాచా గచ్ఛతి । అపీవతీం వాచం వదతి, ఇతి ।**

అర్థము : వాక్ వై=''దేవ సవితః ప్రసువ'' ఇత్యాది మంత్ర రూప వాక్కే, వాజస్య=వాజపేయమునకు, ప్రసవః=ఉత్పత్తి హేతువు, యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, వాచా=పాండిత్య రూప వాక్కుచే, వీర్యమ్=అతిశయమును, కరోతి=చేయుచున్నాఁడు. ఏనమ్=ఇతనిని, వాచా=స్తుతిరూప వాక్కుచేత, అగచ్ఛతి=విద్వత్సంఘము బహుధా ప్రశంసించుచున్నది. అపీవతీమ్=పునరపి అను అపిశబ్దోపేతమైన, వాచమ్=వాక్కును, వదతి=సర్వదా చెప్పుచున్నాఁడు.

భాష్యము : ఇచట మంత్రోచ్చారణ సాధనభూత వాగభేదముచే వాజపేయము స్తుతించఁబడుచున్నది. ''దేవ సవితః ప్రసువ'' ఇత్యాది మంత్ర రూప వాక్యే వాజపేయమునకు ఉత్పత్తి హేతువు. ఈ విధముగ తెలిసికొనిన పురుషుఁడు సభయందు పాండిత్య రూప వాక్కుచే అతిశయమును చేయును. సభయందలి విద్వత్సంఘము స్తుతిరూప వాక్కుతో కూడిన యితనిని గూర్చి వచ్చును. బహుధా ప్రశంసించునని యర్థము. 'మఱల (పునరపి) వాజపేయ వాక్యమును వినఁగలను, దానియర్థమును తెలిసికొనఁగలను, దానిని అనుష్ఠింతును', ఇటువంటి 'పునరపి' అను శబ్దముతోఁ గూడిన వాక్కును సర్వదా పలుకును. శ్రద్ధాలు వగునని యర్థము.

9. మంత్రము : **ప్రజాపతిర్దేవేభ్యో యజ్ఞాన్వ్యాదేశత్ । స ఆత్మన్వాజపేయ మధత్త । తం దేవా అబ్రువన్ । ఏష వావ యజ్ఞః । యద్వాజపేయః (౫) । అస్యేవ నోఽత్రాస్త్వితి । తేభ్య ఏతానుజ్జితీః ప్రాయచ్ఛత్, ఇతి ।**

భాష్యము : ప్రజాపతిః=ప్రజాపతి, దేవేభ్యః=దేవతలకొఱకు, యజ్ఞాన్=అగ్నిష్టోమాది యజ్ఞములను, వ్యాదేశత్=విభజించి యిచ్చెను. సః=ఆ ప్రజాపతి, ఆత్మన్=తనయందు, వాజపేయమ్=వాజపేయ యజ్ఞమును, అధత్త=స్థాపించుకొనెను. వాజపేయః యత్=వాజపేయము ఏది కలదో, ఏషః వావ=ఇదియే, యజ్ఞః=ముఖ్య యజ్ఞము. నః అపి=మాకు కూడ, అత్రైవ=ఈ వాజపేయమునందే, అస్తు ఇతి=భాగము ఉండుఁగాక యని, దేవాః=దేవతలు, తమ్=ఆ ప్రజాపతిని గూర్చి, అబ్రువన్=పలికిరి. తేభ్యః=ఆ దేవతలకొఱకు, ఏతాన్ ఉజ్జితీః=ఈ వాజపేయమునకు సంబంధించిన ఉజ్జితి మంత్రములను, ప్రాయచ్ఛత్=ఒసఁగెను.

భాష్యము : ఇచట, ఏకాదశానువాక గతములైన మంత్రముల పాఠమును విధించుటకై శ్రుతి స్తుతించుచున్నది. ప్రజాపతి ఇతరులైన దేవతలకు అగ్నిష్టోమాది యజ్ఞములను విభజించి యిచ్చి వాజపేయమును తనయందే స్థాపించుకొనెను. వాజపేయమే ముఖ్య యజ్ఞమనియు, ఆ వాజపేయమందు తమకు కూడ భాగము ఉండవలెననియు దేవతలు ఆ ప్రజాపతితో పలికిరి. ప్రజాపతి ఆ దేవతలకు వాజపేయమునకు సంబంధించిన ఉజ్జితి మంత్రముల నొసఁగెను. ఈ ఉజ్జితి మంత్రములు సంహితయందలి సప్తమ ప్రపాఠకమునఁ గల ఏకాదశానువాకమునందు ఆమ్నాతము లైనవి. ఆ ఉజ్జితి మంత్రములు రథధావన కాలమందు పఠించఁదగినవి.

10. మంత్రము : **తా వా ఏతా ఉజ్జితయో వ్యాఖ్యాయన్తే । యజ్ఞస్య సర్వత్వాయ । దేవతానా మనిర్భాగాయ, ఇతి ।**

భాష్యము : తాః ఏతాః ఉజ్జితయః వై=ఆ వాజపేయమునకు సంబంధించిన యీ ఉజ్జితి మంత్రములే, వ్యాఖ్యాయన్తే=వ్యాఖ్యానించఁబడును (పఠనీయములు). (ఏతత్=ఈ ఉజ్జితి మంత్ర పఠనము,) యజ్ఞస్య=వాజపేయ యజ్ఞమునొక్క, సర్వత్వాయ=సర్వత్వము (ఐకమత్యము) కొఱకు, దేవతానామ్=దేవతలయొక్క, అనిర్భాగాయ=భాగముకొఱకును, భవతి=అగుచున్నది.

భాష్యము : ఇచట ఉజ్జితి మంత్రముల పఠనము విధించఁబడుచున్నది. ఆ వాజపేయమునకు సంబంధించిన ఉజ్జితి మంత్రములను పఠించవలెను. (అవి ''అగ్నిరేకాక్షరేణ'' ఇత్యాది మంత్రములు. ఆ మంత్రములు సంహితలోని ప్రథమ కాండ గత సప్తమ ప్రపాఠకమునందలి యేకాదశానువాకమునందు వ్యాఖ్యానించఁబడినవి. అవి రథధావన కాలమున పఠనీయములు కనుక ఈ విధిని అచట ఉక్తార్థపఱిచేసికొనవలెను.) ఆ మంత్రముల పాఠముచేత యజ్ఞమునకు సర్వత్వము (ఐకము) కలుగును. దేవతలు భాగయుక్త లగుదురు. ఆ మంత్రములందు అగ్ని, ఆశ్వినులు, విష్ణువు, సోముఁడు అని యీ విధముగ తద్యాగభాక్కులైన దేవతలు ఆమ్నాతులైరి. ''అగ్నిరేకాక్షరేణేతి ధావత్యుజ్జితీ ర్యజమానం బాధయతి''=''అగ్నిరేకాక్షరేణ'' ఇత్యాదులైన ఉజ్జితి మంత్రములను రథధావన కాలమందు యజమానునిచే పఠింపఁజేయవలెనని ఆపస్తంబ మహర్షిచే ఈ విధి స్పష్టముగఁ జూపఁబడినది.

11. మంత్రము : **దేవా వై బ్రహ్మణ శ్చాన్నస్య చ శమల మపాఘ్నన్ । యద్బ్రహ్మణ: శమల మాసీత్ । సా గాథా నారాశగ్ంస్యభవత్ । యదన్నస్య । సా సురా (౬), ఇతి ।**

అర్థము : బ్రహ్మణ:=వేదమునకు, శమలం యత్=మలినము ఏది, ఆసీత్=ఉండెనో, దేవా:=దేవతలు, బ్రహ్మణ: చ=వేదమునొక్కయు, అన్నస్య చ=అన్నమునొక్కయు, తత్ శమలం వై=ఆ మలినమునే, అపాఘ్నన్=పోఁగొట్టి సా గాథా=అ గాథ, నారాశగ్ంసీ=రాజామాత్యాది నరుల కంతటను ప్రశంసా విషయ వాక్కు. ఆసీత్=అయెను, అన్నస్య= అన్నమునకు, యత్=ఏ మలినము (అస్తి=కలదో), సా=అది, సురా=సుర.

తాత్పర్యము : పైని చెప్పఁబడిన విధియొక్క ఉత్కర్ష ప్రసంగముచే క్రతుప్రకరణమునుండి తొలఁగించఁదగిన బుద్ధిస్థమైన ఒకా ప్రతిగ్రహ నిషేధమును విధించఁబోవుచు శ్రుతి దానిని ఇచట ప్రశంసించుచున్నది. అది పురుషార్థము. దేవతల వేదముయొక్కయు, అన్నముయొక్కయు మలినమును పోఁగొట్టిరి. వేదముయొక్క మలినము రాజామాత్యాదుల కంతటను ప్రశంసా విషయమైన వాక్కు అయినది. అన్నముయొక్క సుర.

12. మంత్రము : **తస్మాద్గాయతశ్చ మత్తస్య చ న ప్రతిగృహ్యమ్ । యత్ప్రతిగృహ్ణీయాత్ । శమలం ప్రతిగృహ్ణీయాత్, ఇతి ।**

అర్థము : తస్మాత్=లౌకిక మనుష్య విషయ గాన సురలు మలరూపము లగుటవలన, గాయతశ్చ=గానము చేయువానినుండియు, మత్తస్య చ=సురాపాన మత్తునినుండియు, న ప్రతిగృహ్యమ్=ప్రతిగ్రహింపరాదు. ప్రతిగృహ్ణీయాత్ యత్=ప్రతిగ్రహించుచో, శమలమ్=మలమును, ప్రతిగృహ్ణీయాత్=ప్రతిగ్రహించినవాఁడగును.

తాత్పర్యము : ఇచట ప్రతిగ్రహ నిషేధము విధించఁబడుచున్నది. లౌకిక మనుష్య విషయ గానము, సురయు మలరూపములు అటువంటి గానపరునియొక్కయు, సురాపాన మత్తునియొక్కయు ధనమును ప్రతిగ్రహించరాదు (స్వీకరించరాదు). ప్రతిగ్రహించినచో మలమును ప్రతిగ్రహించిన ట్లగును. ఇచట గానపరుఁ డనఁగాన -లౌకికులైన రాజామాత్యాదులను ప్రశంసించుచు గానము చేయువాఁడని గ్రహించవలెను.

13. మంత్రము : **సర్వా వా ఏతస్య వాచో కవరుద్ధా: । యో వాజపేయయాజీ । యా పృథివ్యాం యా కగ్నౌ యా రథంతరే । యా కన్తరిక్షే । యా వాయౌ యా వామదేవ్యే । యా దివి యా కదిత్యే యా బృహతి । యా కప్సు యౌషధీషు యా వనస్పతిషు, ఇతి ।**

అర్థము : యఃఁ=ఏ పురుషుఁడు, వాజపేయయాజీ=వాజపేయ యాగమును చేసినవాఁడో, ఏతస్య=ఈ వాజపేయయాజికి, సర్వా వాచఃపృథివ్యాది లోకాభిమాని దేవతాదుల సంబంధులగు వాక్కులన్నియు, అవరుద్ధా: వై=సంపన్నములే. యా=ఏ మంత్ర రూప వాక్కు, పృథివ్యామ్=పృథివీ లోకాభిమాని దేవతయందు, అస్తి=కలదో, యా=ఏ వాక్కు, అగ్నౌ=అగ్ని దేవునియందు, అస్తి. యా రథంతరే=రథంతర సామమునందు, అస్తి; యా అన్తరిక్షే=అంతరిక్షాభిమాని దేవతయందు, అస్తి. యా, వాయౌ=వాయు దేవునియందు, అస్తి. యా, వామదేవ్యే=వామదేవ్య సామమునందు, అస్తి. యా, దివి=ద్యులోకాభిమాని దేవతయందు, అస్తి. యా, ఆదిత్యే=ఆదిత్యునియందు, అస్తి. యా, బృహతి=బృహత్సామమునందు, అస్తి. యా, అప్సు=అబ్దేవతలందు, అస్తి. యా, ఓషధీషు=ఓషధి దేవతలందు, అస్తి. యా, వనస్పతిషు =వనస్పతి దేవతలందు, అస్తి=కలదో, తాఃసర్వాఃవాచఃఆ వాక్కులన్నియు, ఏతస్య అవరుద్ధా: వై=వాజపేయయాజికి సంపన్నములే అని అన్వయము.

తాత్పర్యము : ఇచట ప్రకారాంతరమున వాజపేయము స్తుతించఁబడుచున్నది. పృథివ్యంతరిక్ష ద్యురూప లోకత్రయాభిమాని దేవతాత్రయమునకు రథంతర వామదేవ్య బృహత్సామ త్రయము ప్రియమైనది. ఆ దేవతా త్రయమునపను, తత్

సామత్రయమునపను, అగ్న్యాదిత్య వాయు దేవతలకును, అప్ ఓషధి వనస్పతి దేవతలకును సంబంధించిన వాక్కులన్నియు వాజపేయయాజికి సంపన్నములే. సామములకు సంబంధించిన వాక్కులు ఆ సామముల కాశ్రయములైన ఋక్కులే. "పృథివ్యై త్వాన్తరిక్షాయ త్వా దివే త్వా"అను మంత్రము యూప ప్రోక్షణ మంత్రము. ఆ మంత్ర రూప వాక్కులు పృథివ్యాది విషయములు. "అగ్న అయూగ్ంషి" ఇత్యాదికము అగ్నేయాతిగ్రాహ్య మంత్రము. అది అగ్నివిషయ వాక్కు. "ఆ వాయో భూషా" అనుగ్రహాంతర మంత్రము వాయు విషయమైన వాక్కు. "తురీయాదిత్య సవనం త ఇన్ద్రియమ్" ఇత్యాది గ్రహాంతర మంత్రము ఆదిత్య విషయమైన వాక్కు. "అప ఉన్దన్తు" ఇత్యాదికము అబ్విషయమైన వాక్కు. "ఓషధే త్రాయస్వైనమ్" అను మంత్రము ఓషధి విషయమైన వాక్కు. 'సూషస్కో దేవో వనస్పతిఃఇత్యాదికము వనస్పతి విషయమైన వాక్కు. 'ఠం విధముగ "పృథివీ దీక్షా" ఇత్యాదు లనేకములు ఉదాహరింపఁదగినవి కలవు. ఠం విధముగ సర్వవాగవరోధమువలన వాజపేయము ప్రశస్త మైనది.

14. మంత్రము : **తస్మా ద్వాజపేయయాజ్యార్త్విజీన: । సర్వాస్యస్య వాచో కవరుద్ధా: (౭), ఇతి ।**

ధావతేతి జ్యైష్ఠ్యాయ వేద బ్రహ్మ జాయతే వాజపేయ: సురా కకర్త్విజీన ఏకం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాండే తృతీయ ప్రపాఠకే ద్వితీయోఽనువాక: ॥ ౨ ॥

అర్థము : తస్మాత్=ఆ కారణమువలన, వాజపేయయాజీ=వాజపేయయాజి, ఆర్త్విజీన:=వాజపేయ యాగమును చేయుటకై ప్రశస్తులైన ఋత్విజులను గూర్చి అర్థఁడగుచున్నాఁడు. వాజపేయము ననుష్ఠించి ఇతరులకై ఆర్త్విజ్యమును పొందుట కర్హుఁడు నగుచున్నాఁడు. అస్య=ఈ వాజపేయయాజికి, సర్వాఃవాచఃపూర్వోక్తములైన సర్వ వాక్కులు, అవరుద్ధా: హి=సంపన్నములు కదా!

తాత్పర్యము : పూర్వోక్త వాజపేయ ప్రశంస ఇచట ఉపసంహరింపఁబడుచున్నది. పూర్వము చెప్పఁబడిన కారణమువలన వాజపేయయాజి ఆర్త్విజీనుఁ డగుచున్నాఁడు. సర్వవాక్కులు అతనికి సంపన్నములు కదా!

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే తృతీయ ప్రపాఠకే

తృతీయోఽనువాకః

1. మంత్రము : దేవా వై యదన్యైర్గ్రహైర్యజ్ఞస్య నావారున్ధత। తదతిగ్రాహ్యైరతిగ్రాహ్యావారున్ధత। తదతిగ్రాహ్యాణామతిగ్రాహ్యత్వమ్, ఇతి।

అవతారిక : ఈ పూర్వోక్త విధముగ ఒక అనువాకముచేత (ద్వితీయానువాకము చేత) వాజపేయము విహితమైనది. ఈ తృతీయానువాకము చేత గ్రహ విశేషములు విధించఁబడుచున్నవి. అందు ప్రథమమున అతిగ్రాహ్య గ్రహములను విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది.

అర్థము : దేవాఃదేవతలు, అన్యైఃగ్రహైఃఇతరములైన ఐంద్రవాయవాది గ్రహములచే యజ్ఞస్యయజ్ఞమునకు, యత్ఏ ఫలమును, నావారున్ధత వైహొందనేలేదో, తత్అ ఫలమును, అతిగ్రాహ్యైఃఅతిగ్రాహ్య నామక గ్రహములచే, అతిగ్రాహ్యఅతిశయముగ గ్రహించి, అవారున్ధతస్వాధీనముగఁ జేసికొనిరి. తత్ఇతర గ్రహముల నతిక్రమించి దుష్ప్రాపమైన ఫలము వీనిచే గ్రహించఁబడుచుండుటవలన, అతిగ్రాహ్యాణామ్అతిగ్రాహ్య గ్రహములకు, అతిగ్రాహ్యత్వమ్అతిగ్రాహ్య నామము, సిధ్యతిసిద్ధించుచున్నది. 'అతిక్రమ్య దుష్ప్రాపం ఫలం గృహ్యన్తే ఏభిరితి అతిగ్రాహ్యాఃఅని వ్యుత్పత్త్యర్థము.

తాత్పర్యము : దేవతలు ఇతరములైన ఐంద్రవాయవాది గ్రహములచే పొందలేని ఫలమును అతిగ్రాహ్య నామక గ్రహములచే పొందిరి అందువలన ఆ గ్రహములకు అతిగ్రాహ్య నామము వీర్పడినది. ఇతి అతిగ్రాహ్య గ్రహ ప్రస్తుతి.

2. మంత్రము : యదతిగ్రాహ్యా గృహ్యన్తే। యదేవాన్యైర్గ్రహైర్యజ్ఞస్య నావరున్ధే। తదేవతైరతిగృహ్యావరున్ధే, ఇతి।

అర్థము : అతిగ్రాహ్యాఃఅతిగ్రాహ్య గ్రహములు, గృహ్యన్తేయత్గ్రహించఁబడుచున్నచో, (గ్రహించఁబడవలెనని విధి.) యజ్ఞస్యయజ్ఞమునకు, యదేవఏ ఫలమైతే, అన్యైఃగ్రహైఃఇతరములైన ఐంద్రవాయవాది గ్రహములచే, (యజమానఃయజమానుఁడు) నావరున్ధేపొందుటలేదో, తదేవఆ ఫలమునే, తైఃఆ అతిగ్రాహ్య గ్రహములచే, అతిగృహ్యఅతిశయముగ గ్రహించి, అవరున్ధేస్వాధీనము చేసికొనుచున్నాఁడు.

తాత్పర్యము : ఇవట అతిగ్రాహ్య గ్రహములు విధించఁబడుచున్నవి. అతిగ్రాహ్య గ్రహములు గ్రహించఁబడుచో, ఇతర గ్రహములచే యజ్ఞమునకు పొందఁబడని ఫలమునే యజమానుఁడు అతిగ్రాహ్య గ్రహములచే పొందును.

3. మంత్రము : పఞ్చ గృహ్యన్తే। పాఙ్క్తో యజ్ఞఃయావానేవ యజ్ఞఃతమాప్త్వా కవరున్ధే (౧), ఇతి।

అర్థము : పఞ్చఅయిదు అతిగ్రాహ్య గ్రహములు, గృహ్యన్తేగ్రహించఁబడవలెను. యజ్ఞఃయజ్ఞము, పాఙ్క్తఃపంచక్ సంఖ్యోపేత మైనది. యజ్ఞఃయజ్ఞము, యావానేవఎంత పరిమితి కలదో, తమ్ఆ మాత్రపు ఫలమును, ఆప్త్వాపొంది, అవరున్ధేస్వాధీనము చేసికొనుచున్నాఁడు.

తాత్పర్యము : ప్రకృతి గతములైన అగ్నేయైంద్ర సౌర్యములైన అతిగ్రాహ్యములు చోదక ప్రాప్తములగుటవలన తద్విధిత్వ భ్రాంతి తొలఁగించుటకై ఇవట అతిగ్రాహ్యముల సంఖ్య విధించఁబడుచున్నది. అయిదు అతిగ్రాహ్యగ్రహములను గ్రహించవలెను. యజ్ఞము కూడ ధాన కరంభాదులైన అయిదు ద్రవ్యములు కలదగుటచే పాంక్త (పంచత్వ సంఖ్యోపేత)

మగును. యజ్ఞము ఎంత పరిమితి కలదో, అయిదు అతిగ్రాహ్యములను గ్రహించిన యజ్ఞకర్త తావన్మాత్ర ఫలమును పొంది దానిని స్వాధీనము చేసికొనును.

4. సంహిత : సర్వా ఐన్ద్రా భవన్తి। ఏకధైవ యజమాన ఇన్ద్రియం దధాతి, ఇతి।

పద : సర్వాఃఅతిగ్రాహ్యము లన్నియు, ఐన్ద్రాఃఇంద్ర దేవతాకములు, భవన్తిఅగుచున్నవి (కావలెను). యజమానేయజమానునియందు, ఏకధైవఒకవిధముగనే, ఇన్ద్రియమ్ఇంద్రియ సామర్థ్యమును, దధాతిస్థాపించుచున్నవి.

భాష్యము : ''ఇన్ద్రాయ జుష్టం గృహ్ణామి'' ఇత్యాదులైన ఇంద్ర లింగక వక్ష్యమాణ మంత్రములచేతనే ఆగ్రహములను గ్రహించవలెనని తద్గ్రహణము ఇవట విధించఁబడుచున్నది. గ్రాహ్యములైన అతిగ్రాహ్య గ్రహములన్నియు ఇంద్రదేవతాకములే అయి యుండవలెను. అన్నియు ఏకదేవతాకము లగుటచే అవి యజమానునియందు ఏకవిధమైన ఇంద్రియమును స్థాపించును.

5. సంహిత : సప్తదశ ప్రాజాపత్యా గ్రహా గృహ్యన్తే। సప్తదశఃప్రజాపతిఃప్రజాపతేరాప్త్యై, ఇతి।

పద : ప్రాజాపత్యాఃప్రజాపతి దేవతాకములైన, సప్తదశ గ్రహాఃపదునేడు గ్రహములు, గృహ్యన్తేగ్రహించఁబడవలెను. ప్రజాపతిఃప్రజాపతి, సప్తదశఃసప్తదశ నామకుఁడు. ఏతత్ఈ సప్తదశ ప్రాజాపత్య గ్రహ గ్రహణము, ప్రజాపతేఃప్రజాపతియొక్క, ఆప్త్యైప్రాప్తికొఱకు, భవతిఅగుచున్నది.

భాష్యము : ప్రజాపతి దేవతాకములైన పదునేడు గ్రహాంతరములను గ్రహించవలెను. ప్రజాపతి సప్తదశ నామకుఁడు. ఈ సప్తదశ ప్రాజాపత్య గ్రహ గ్రహణమువలన యజ్ఞకర్త ప్రజాపతిని పొందును. ప్రజాపతికి సప్తదశత్వము వీర్పడినవిధము ''యో వై సప్తదశం ప్రజాపతిమ్''(కాం. 1, ప్ర.6, అను.11,) అను మంత్రముయొక్క వ్యాఖ్యానమున వివరించఁబడినది. ఇవట గ్రహాంతరములు విధించఁబడినవి.

6. సంహిత : ఏకయర్చా గృహ్ణాతి। ఏకధైవ యజమానే వీర్యం దధాతి, ఇతి।

పద : ఏకయాఒక ఋక్కుచేత, గృహ్ణాతిసప్తదశ ప్రాజాపత్య గ్రహములను గ్రహించవలెను. ఏకధైవఒకవిధముగనే, యజమానేయజమానునియందు, వీర్యమ్సామర్థ్యమును, దధాతి = ఋక్కు స్థాపించుచున్నది.

భాష్యము : వక్ష్యమాణమైన ''అయావిష్ఠా జనయ న్కర్వరాణి'' అను ఋక్కును, 'కవిదగ్నే' త్యాదికమైన ఋక్కును విషయ విశేషముచే వ్యవస్థితముచేసి శ్రుతి ఋక్కును విధించుచున్నది. ''అయావిష్ఠా జనయన్'' ఇత్యాదికమైన ఒక ఋక్కు చేసి సప్తదశ ప్రాజాపత్య గ్రహములను గ్రహించవలెను. ఒక ఋక్కుచేతనే గ్రహించఁబడుటవలన ఆ ఋక్కు యజమానునియందు ఒకవిధమైన సామర్థ్యమునే స్థాపించును. అతిగ్రాహ్య గ్రహ గ్రహణమంత్రములు సంహితయందు ప్రథమకాండ గత సప్తమ ప్రపాఠకమునందలి ద్వాదశానువాకమునం దామ్నాతము లైనవి.

7. సంహిత : సోమగ్రహాగ్ంశ్చ సురాగ్రహాగ్ంశ్చ గృహ్ణాతి। ఏతద్వై దేవానాం పరమమన్నమ్। యత్సోమఃచ। ఏతన్మనుష్యాణామ్। యత్సురా। పరమేణైవాస్మా అన్నాద్యేనావరున్ధే। అథో అన్నాద్యమవరున్ధే, ఇతి।

పద : సోమగ్రహాన్ చసోమగ్రహములను, సురాగ్రహాన్ చసురాగ్రహములను, గృహ్ణాతిగ్రహించవలెను. సోమఃయత్సోమము ఏది కలదో, ఏతత్ఈ సోమమే, దేవానామ్దేవతలకు, పరమమ్ అన్నమ్పరమమైన (ఉత్కృష్టమైన) అన్నము. సురా యత్సుర యేది కలదో, ఏతత్ఇది, మనుష్యాణామ్(అధమ జాతీయులైన) మనుష్యులకు

పరమమ్ అన్నమ్=ఉత్కృష్టాన్నము. అథైక=ఈ యజమానునికొఱకు, పరమేణ=ఉత్కృష్టమైన, అన్నాద్యేనైవ=శాలిముద్గాద్యన్నముచేత, అవరమ్=అవరమైన, అన్నాద్యమ్=యవాద్యన్నమును, అవరున్ధే=పొందుమన్నాను (సంపాదించుమన్నాను).

తాత్పర్యము : మైని చెప్పఁబడిన గ్రహములందు ద్రవ్యద్వయము ఇవఁట విధించఁబడుచున్నది. వాజపేయ యాగ కర్త సోమ గ్రహములను, సురా గ్రహములను గ్రహించవలెను. అనఁగా సోమరసపూరిత గ్రహములను, సురాపూరిత గ్రహములను గ్రహించువలెను. చెప్పఁబడే సోమము, సుర అనురెండు ద్రవ్యములు విధించఁబడినవని యర్థము. దేవతలకు సోమము పరమమైన అన్నము. శాలి ముద్గాది రూపమైన పరమాన్నము వంటిదని భావము. అధమ జాతీయులైన మనుష్యులకు సుర పరమమైన అన్నము. పరమమైన శాలి ముద్గాద్యన్నముచేత (అన్నాద్యము చేత) యవాగ్వాది రూపమైన అవరాన్నమును ఈ యజమానుని కొఱకు సంపాదించుమని అధ్వర్యుఁడనుమన్నాఁడు.

8. మంత్రము : సోమగ్రహా న్గృహ్ణాతి। బ్రహ్మణో వా ఏతత్తేజః। యత్సోమః। బ్రహ్మణ ఏవ తేజసా తేజో యజమానే దధాతి। సురాగ్రహా న్గృహ్ణాతి। అన్నస్య వా ఏతచ్ఛమలమ్। యత్సురా (౩)। అన్నస్యైవ శమలేన శమలం యజమానా దపహన్తి, ఇతి।

అర్థము : సోమగ్రహాన్=సోమగ్రహములను, గృహ్ణాతి=గ్రహించవలెను. సోమః యత్=సోమము ఏది కలదో, ఏతత్=ఇది, బ్రహ్మణః తేజః వై=బ్రాహ్మణునకు ఉచితమైన తేజస్సు. బ్రహ్మణః=బ్రాహ్మణునియొక్క, తేజసా ఏవ=తేజస్సుచేతనే, తేజః=తేజస్సును, యజమానే=యజమానునియందు, దధాతి=అధ్వర్యుఁడు స్థాపించుచున్నాఁడు. సురాగ్రహాన్=సురా గ్రహములను, గృహ్ణాతి=గ్రహించవలెను. సురా యత్=సుర యేది కలదో, ఏతత్=ఇది, అన్నస్య=అన్నమునొయొక్క, శమలం వై=మలినమే. అన్నస్య=అన్నమునొయొక్క, శమలేనైవ=మలినముచేతనే, యజమానాత్=యజమానునినుండి, శమలమ్=మలినమును, అపహన్తి=అధ్వర్యుఁడు తొలఁగించినవాఁడగుచున్నాడు.

తాత్పర్యము : ఇవఁట శ్రుతి పూర్వోక్త ద్వివిధ గ్రహవిధి ననువదించి ప్రశంసించుచున్నది. అధ్వర్యుఁడు యజమానునకై వాజపేయమునందు సోమపూరిత గ్రహములను (పాత్రములను) గ్రహించవలెను. సోమము బ్రాహ్మణుని యొక్క తేజస్సు. కనుక తత్సోమగ్రహ గ్రహణముచే అధ్వర్యుఁడు బ్రాహ్మణుని తేజస్సునే యజమానుని యందు స్థాపించినవాఁడగుచున్నాఁడు. అధ్వర్యుఁడు యజమానుని సురాపూరిత గ్రహములను గ్రహించవలెను. సుర అన్నమునొయొక్క మలినము. అధ్వర్యుఁడు సురా గ్రహములను గ్రహించుటచే అన్నమునొయొక్క మలినముచేతనే యజమానుని నుండి మలినమును తొలఁగించినవాఁడగుచున్నాఁడు

9. మంత్రము : సోమగ్రహాగ్ంశ్చ సురాగ్రహాగ్ంశ్చ గృహ్ణాతి। పుమాన్వై సోమః। స్త్రీ సురా। తన్మిథునమ్। మిథునమేవాస్య తద్యజ్ఞే కరోతి। ప్రజననాయ। ఆత్మానమేవ సోమగ్రహైః స్పృణోతి। జాయాగ్ం సురాగ్రహైః। తస్మా ద్వాజపేయయాజ్యముష్మిన్లోకే స్త్రియగ్ం సంభవతి। వాజపేయాభిజితగ్ం హ్యస్య (౪) ఇతి।

అర్థము : సోమగ్రహాన్ చ=సోమ గ్రహములను, సురాగ్రహాన్ చ=సురా గ్రహములను, గృహ్ణాతి=గ్రహించవలెను. సోమః=సోమము, పుమాన్ వై=పురుషుఁడే. సురా=సుర, స్త్రీ=స్త్రీ. తత్=ఆ స్త్రీపురుషుల ద్వయము, మిథునమ్=మిథునము, భవతి=అగుచున్నది. అస్య=ఈ యజమానునకు, ప్రజననాయ=సంతానోత్పత్తికొఱకు, తద్యజ్ఞే=ఆ వాజపేయ యజ్ఞమునందు, మిథునమేవ=స్త్రీ పురుషుల మిథునమునే, కరోతి=(అధ్వర్యుఁడు) చేయుచున్నాఁడు. సోమగ్రహైః=సోమ గ్రహములచేత, ఆత్మానమేవ=తననే, స్పృణోతి=తృప్తిపఱచుచున్నాఁడు.

సురాగ్రహైః=సురా గ్రహములచేత, జాయామ్=జాయాభిమాని దేవతను, స్పృణోతి=తృప్తిపఱచుచున్నాఁడు. తస్మాత్=సురా గ్రహములచే జాయాభిమాని దేవతను తృప్తిపఱచుటవలన, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, స్త్రియమ్=స్వాపేక్షితయైన (రంభాది) స్త్రీని, సంభవతి=అనుభవించుచున్నాఁడు. వాజపేయ జితం హి=వాజపేయముచే సంపాదించఁబడుటవలన, అస్య=ఈ యజమానునకు, ఏతత్=ఈ సామర్థ్యము, (యుక్తమ్=యుక్తమైనది).

తాత్పర్యము : ఇవఁట మఱియొక విధముగ పూర్వోక్త విధిద్వయము ప్రశంసించఁబడుచున్నది. అధ్వర్యుఁడు యజమానునకై వాజపేయమునందు సోమగ్రహములను, సురా గ్రహములను గ్రహించవలెను. సోమము పురుషుఁడు, సుర స్త్రీ. కనుక ఆ స్త్రీ పురుషుల ద్వయము మిథున మగును. గ్రహద్వయమును గ్రహించిన అధ్వర్యుఁడు ఈ యజమానునకు సంతానోత్పత్తికొఱకు వాజపేయమునందు ఆ మిథునమును చేసినవాఁడగుచున్నాఁడు. సోమ గ్రహములచే తనను, సురా గ్రహములచేత జాయాభిమానిదేవతను తృప్తిపఱచినవాఁడగును. వాజపేయయాగ కర్త జాయాభిమాని దేవతను తృప్తిపఱచుటవలన స్వర్గలోకమునందు తా నపేక్షించిన రంభాది స్త్రీల ననుభవించును. ఇతనికి ఈ సామర్థ్యము వాజపేయముచే సంపాదించఁబడుట వలన యుక్తమే.

10. మంత్రము : పూర్వే సోమగ్రహా గృహ్యన్తే। అపరే సురాగ్రహాః। పురోక్షగ్ం సోమగ్రహా న్వాదయతి। పశ్చాదక్షగ్ం సురాగ్రహాన్। పాపవస్యసస్య విధృత్యై, ఇతి।

పదార్థము : సోమగ్రహాః=సోమ గ్రహములు, పూర్వే=పూర్వములుగా (ప్రథమములుగా) గృహ్యన్తే=గ్రహించఁబడవలెను. సురాగ్రహాః=సురా గ్రహములు, అపరే=అపరములుగా (ద్వితీయములుగా), గృహ్యన్తే=గ్రహించఁబడవలెను. సోమగ్రహాన్=సోమ గ్రహములను, పురోక్షమ్=శకటమున కధోభాగమున అక్షమునకు రెదుర, సాదయతి=ఉంచవలెను. సురాగ్రహాన్=సురా గ్రహములను, పశ్చాత్ అక్షమ్=అక్షమునకు పశ్చాద్భాగమున (వెనుక వైపున), సాదయతి=ఉంచవలెను. ఏతత్=ఇది, పాపవస్యసస్య=పాప పుణ్య కర్మలయొక్క, విధృత్యై=విభాగ ధారణముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇవఁట వర్గద్వయమునకు పూర్వోత్తర కాలపోషమును, స్నానపోషమును శ్రుతి విధించుచున్నది. ప్రథమమున సోమ గ్రహములను, పిమ్మట సురా గ్రహములను గ్రహించవలెను. సోమగ్రహములను హవిస్సును వహించునట్టి శకటమున కధోభాగమున అక్షమున కెదుర ఉంచవలెను. సురాగ్రహములను అక్షమునకు పశ్చాద్భాగమున ఉంచవలెను. పాప మనఁగా సురాగ్రహ రూప నిందితకర్మ. పాప్మస మనఁగా పసుమత్తరమైన సోమగ్రహ రూప పుణ్యకర్మ. ఇది ఆ రెండింటి యొక్క విభాగ ధారణము కొఱకు అగును.

11. మంత్రము : ఏష వై యజమానః। యత్సోమః। అన్నగ్ం సురా। సోమగ్రహాగ్ంశ్చ సురాగ్రహాగ్ంశ్చ వ్యతిషజతి। అన్నాద్యేనైవైనం వ్యతిషజతి (౫), ఇతి।

పదార్థము : సోమః యత్=సోమమేది కలదో, ఏషః వై=ఈ సోమమే, యజమానః=యజమానుఁడు. సురా=సుర, అన్నమ్=అన్నము. సోమగ్రహాన్ చ=సోమ గ్రహములను, సురాగ్రహాన్ చ=సురా గ్రహములను, వ్యతిషజతి=అధ్వర్యు ప్రతిప్రస్థాతలు వ్యతిషంగముగ గ్రహించవలెను. అన్నాద్యేన ఏవ=శ్రేష్ఠమైన అన్నము చేతనే, ఏనమ్=ఈ యజమానుని, వ్యతిషజతి=వ్యతిషంగము చేసినవాఁడగును.

తాత్పర్యము : ఇవఁట వ్యతిషంగము విధించఁబడుచున్నది. ''వ్యతిషజ్య సోమగ్రహాన్ సురాగ్రహా న్గృహ్ణాతి పూర్వోఽధ్వర్యుర్గృహ్ణాతి అథాన్యః ప్రతిప్రస్థాతా'' అని ఆపస్తంబులు వ్యతిషంగ ప్రకారమును చూపినారు. 'వ్యతిషజ్య=వ్యతిషజ్య' అని

విద్యారణ్యము. అనఁగా :- అధ్వర్యుఁడు ప్రథమమున సోమగ్రహమును గ్రహించిన పిమ్మట ప్రతిప్రస్థాత ప్రథమముగ సురాగ్రహమును గ్రహించవలెను. అనంతరము ద్వితీయ సోమ గ్రహమును అధ్వర్యుఁడు గ్రహించఁగా, అనంతరము సురా గ్రహమును ప్రతిప్రస్థాత గ్రహించవలెను. ఇది వ్యతిషంగము. ఇట్లు చేయుటవలన అధ్వర్యుఁడు శ్రేష్ఠమైన అన్నముతో యజమానుని వ్యతిషంగము చేయుచున్నాఁడు. శేషము స్పష్టము.

12. మంత్రము : పంపృఁవఃస్థ సం మా భద్రేణ పృఙ్క్త్యాహాన్నం వై భద్రమ్ । అన్నాద్యేనైవైనగ్ం సంసృజతి, ఇతి ।

అర్థము : హే సోమగ్రహాః=ఓ సోమగ్రహములారా!, యూయమ్=మీరు, సంపృవఃస్థ =సంపర్క యోగ్యములు కండు. అన్నం వై=అన్నమే, భద్రమ్=శ్రేయస్సు, (అతః=ఇందువలన,) మా=నన్ను, భద్రేణ=శ్రేయస్సుతో (శ్రేష్ఠమైన అన్నముతో), సంపృఙ్క్త్ర=చేర్చుఁడు. ఇతి=అని, ఆహ=శ్రుతి చెప్పినది. (అధ్వర్యుఃశ్చ=అధ్వర్యుఁడు,) అన్నాద్యేనైవ=అన్నాద్యముతోనే, ఏనమ్=ఈ యజమానుని, సంసృజతి=బాగుగ చేర్చుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట అధ్వర్యునకు విధించఁబడఁబోవు ఉద్రవణమునకు మంత్రము నుత్పాదించి దానిని శ్రుతి వ్యాఖ్యానించుచున్నది. 'ఓ సోమ గ్రహములారా! మీరు సంపర్క యోగ్యములు కండు' అని శ్రుతి చెప్పినది. అన్నమే శ్రేయస్సు. కావున అధ్వర్యుఁడు శ్రేయోరూపమైన అన్నముతో ఈ యజమానుని చేర్చుచున్నాఁడు. అన్నాద్యవంతునిగాఁ జేయుచున్నాఁడని యర్థము.

13. మంత్రము : అన్యస్యా ఏతచ్ఛమలమ్ । యత్సురా । పాప్మైవ ఖలు వై శమలమ్ । పాప్మనా వా ఏనమేతచ్ఛమలేన వ్యతిషజతి ।
యత్సోమగ్రహాగ్ంశ్చ సురాగ్రహాగ్ంశ్చ వ్యతిషజతి, ఇతి ।

అర్థము : సురాయత్=సురయేది కలదో, ఏతత్=ఇది, అన్నస్య=అన్నముయొక్క, శమలంవై=మలినము. శమలంవై=మలినమైనది, పాప్మైవ ఖలు=పాపరూపమే కదా! సోమగ్రహాన్ చ=సోమ గ్రహములను, సురాగ్రహాన్ చ=సురా గ్రహములను, వ్యతిషజతి యత్=వ్యతిషంగము చేయుచో, పాప్మనా=పాపరూపమైన, ఏతచ్ఛమలేన వై=ఈ మలినముతోనే, ఏనమ్=ఈ యజమానుని, వ్యతిషజతి=వ్యతిషంగము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట ప్రతిప్రస్థాతకు విధించఁబడబోవు ఉద్రవణమునకు సాధనమైన మంత్రము నుత్పాదించి శ్రుతి వ్యాఖ్యానించుచున్నది. సుర అన్నముయొక్క మలినమే. మలినము పాపరూపమే కదా! ప్రతిప్రస్థాత సోమ గ్రహములను, సురాగ్రహములను వ్యతిషంగము చేయుచో ఈ యజమానుని పాపరూపమైన మలినముతోనే వ్యతిషంగము చేసినవాఁడగును.

14. మంత్రము : విపృఁచఃస్థ వి మా పాప్మనా పృఙ్క్త్యాహ। పాప్మనైవైనగ్ం శమలేన వ్యావర్తయతి (౬) । తస్మాద్వాజపేయయాజీ పూత
మేధ్యో దక్షిణ్యః, ఇతి ।

అర్థము : (హే సురాగ్రహాః!=ఓ సురాగ్రహములారా!, యూయమ్=మీరు,) విపృచఃస్థ=విభాగ యోగ్యములు కండు. (అతఃఇందువలన,) మా=నన్ను, పాప్మనా=పాపముచే (పాపమునుండి), విపృఙ్క్త్ర=వియోగింపఁజేయుఁడు. ఇతి=అని, ఆహ=శ్రుతి చెప్పినది. పాప్మనా=పాపరూపమైన, శమలేనైవ=మలినముచేతనే, ఏనమ్=ఈ యజమానుని, వ్యావర్తయతి=ప్రతిప్రస్థాత నివర్తింపఁజేయుచున్నాఁడు. తస్మాత్=పాపవ్యావృత్తుఁడగుటవలన, వాజపేయయాజీ=వాజపేయ యాగ కర్త, పూతఃశుద్ధుఁడు, మేధ్యఃయాగము చేయుట కర్హుఁడు, దక్షిణ్యఃదక్షిణ నొసఁగుట కర్హుఁడును, భవతి=అగుచున్నాఁడు.

ఇచట శ్రుతిమంత్రము నుత్పాదించి వ్యాఖ్యానించుచున్నది. ఓ సురాగ్రహములారా! మీరు విభాగ యోగ్యములు కండు. కావున నన్ను పాపముచే (పాపమునుండి) నివర్తింపఁజేయుఁడు, అని శ్రుతి చెప్పినది. ఇట్లు చెప్పుటచే శ్రుతి ఈ యజమానుని పాపరూపమే అయిన మలినముచే (మలినమునుండి) నివర్తింపఁజేయుచున్నది. పాపమునుండి నివృత్తుఁడగుటవలన వాజపేయ యాగకర్త శుద్ధుఁడు, యాగముచేయుటకును, దక్షిణ నొసఁగుటకును యోగ్యుఁడు నగును.

ప్రాఙ్ద్రవతి సోమగ్రహైః । అముమేవ తైర్లోక మభిజయతి । ప్రత్యఙ్ సురాగ్రహైః । ఇమమేవ తైర్లోక మభిజయతి, ఇతి ।

(అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) సోమగ్రహైఃసోమగ్రహములతో, ప్రాఙ్ద్రవతితూర్పు దిక్కున నడవవలెను. తైఃఆ సోమగ్రహములచే, అముం లోకమేవస్వర్గలోకమునే, అభిజయతిఅంతటను జయించుచున్నాఁడు. (ప్రతిప్రస్థాతాప్రతిప్రస్థాత,) సురాగ్రహైఃసురాగ్రహములతో, ప్రత్యఙ్పశ్చిమముగ, ద్రవతినడవవలెను. తైఃఆ సురా గ్రహములచే, ఇమం లోకమేవఈ భూలోకమునే, అభిజయతిఅంతటను జయించుచున్నాఁడు.

ఇచట అధ్వర్యు ప్రతిప్రస్థాతలకు ఉద్రవణము విధించఁబడుచున్నది. అధ్వర్యుఁడు సోమగ్రహములతో తూర్పు దిక్కునందు నడవవలెను. అప్పుడతఁడు ఆ సోమగ్రహములచే స్వర్గలోకమునే అంతటను జయించును. ప్రతిప్రస్థాత సురాగ్రహములతో పశ్చిమ దిక్కునందు నడవవలెను. అప్పు డతఁడు ఆ సురాగ్రహములచే ఈ భూలోకమునే అంతటను జయించును.

ప్రతిష్ఠన్తి సోమగ్రహైః । యావదేవ సత్యమ్ । తేన సూయతే, ఇతి ।

సోమగ్రహైఃసోమగ్రహములచేత, ప్రతిష్ఠన్తిప్రచరించవలెను (హోమము చేయవలెను). సత్యమ్=అవశ్యంభావియైన ఫలము, యావదేవ అస్తిఎంతమాత్రమే కలదో, తేన=ఆ సర్వము చేత, సూయతే=ఈ యజమానుఁడు ప్రేరించఁబడుచున్నాఁడు.

సోమగ్రహములచే ప్రచరించవలెను(హోమము చేయవలెను). అవశ్యంభావియైన ఫలము ఎంతమాత్ర ముండునో, ఆ సర్వముచేత ఈ యజమానుఁడు ప్రేరించఁబడుచుండును. సమస్త ఫలము నుద్దేశించి సోమగ్రహములచే హోమము చేసినవాఁడగునని యర్థము. ఇచట ప్రచారము విధించఁబడినది.

వాజస్యద్వ్యగ్ం । సురాగ్రహాన్హరన్తి । అన్యతైవ విశగ్ం సగ్ంసృజతి, ఇతి ।

వాజస్యద్వ్యగ్ంఅన్నము నార్జించునట్టి వైశ్యులకొఱకు, సురాగ్రహాన్=సురాగ్రహములను, హరన్తిఈయవలెను. విశమ్=అధమ జాతిని, అన్యతైవఅన్యతముతోనే, సంసృజతిసంయోజన చేసినవాఁ డగును.

ఇచట సురాగ్రహ దానము విధించఁబడుచున్నది. అన్నము నార్జించునట్టి వైశ్యులకు సోమరహితములైన సురా గ్రహములనీయవలెను. సురకలదు (మలిన) మగుటచే అన్యతసదృశ మగుటవలన అధమజాతిని అన్యతముతోనే కలిపినవాఁడగును.

హిరణ్యపాత్రం మధోఃపూర్ణం దదాతి । మధవ్యేవాసానీతి, ఇతి ।

మధోఃపూర్ణమ్=మధువువలన (మధువుతో) పూర్ణమైన, హిరణ్యపాత్రమ్=సువర్ణ పాత్రమును, మధవ్యఃఅసాని ఇతి=మధ్వాది భోగ్య ద్రవ్య యుక్తుఁడ నగుదుననెడి అభిప్రాయముతో, దదాతి=దక్షిణగా నొసఁగవలెను.

తాత్పర్యము : ఇచట దక్షిణా హోషము విధించఁబడుచున్నది. వాజపేయయాగకర్త తాను మధ్వాది భోగ్య ద్రవ్య యుక్తుఁడ నగుదునొకే అభిప్రాయముతో మధువుతో (తేనెతో) నిండిన స్వర్ణపాత్రమును దక్షిణగా నొసఁగవలెను. ఇచట మధువనఁగా తైలమ్మును కలఁ తేనెయని యర్థము.

19. మంత్రము : ఏకధా బ్రహ్మణ ఉపహరతి । ఏకధైవ యజమాన ఆయుస్తేజో దధాతి (౭), ఇతి ।

అస్త్రైకవరున్ధే సోమఃశమలం యత్పురా హ్యస్మైనం వ్యథిషజతి వ్యావర్తయతి సృజతి చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే తృతీయ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥3॥

అర్థము : ఏకధా=గురివెంద గింజతోఁ గూడ ఒక్కసారిగా, బ్రహ్మణే=బ్రహ్మకొఱకు, ఉపహరతి=స్వర్ణపాత్రమును దక్షిణగా నొసఁగవలెను. ఏకధైవ=ఒక్కమారే, యజమానే=యజ్ఞకర్తయందు, ఆయుఃఆయువును, తేజఃతేజస్సును, దధాతి=స్థాపించినవాఁడగును.

తాత్పర్యము : ఇచట పూర్వోక్త స్వర్ణపాత్ర దానమునకు కృష్ణల దాన సాహిత్యము విధించఁబడుచున్నది. కృష్ణలము=గురివెంద గింజ, స్వర్ణపాత్రముతోఁగూడ కృష్ణలమును బ్రహ్మయను ఋత్విజునికొఱకు దక్షిణగా నొసఁగవలెను. ఆ దానముచే ఒక్కసారిగా యజ్ఞకర్తయందు ఆయువును, తేజస్సును స్థాపించినవాఁడగును. ఈ విషయమును ఆపస్తంబులు వివరించినారు.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే తృతీయప్రపాఠకే

చతుర్థోఽనువాకః

పదపాఠము : బ్రహ్మవాదినో వదన్తి । నాగ్నిష్టోమో నోక్థ్యః । న షోడశీ నాతిరాత్రః । అథ కస్మాద్వాజపేయే సర్వే యజ్ఞక్రతవో కవరుధ్యన్త ఇతి । పశుభిరితి బ్రూయాత్, ఇతి ।

తృతీయానువాకముచే గ్రహవిధిని సమాప్తి చేసి చతుర్థానువాకముచే వాజపేయ క్రతువునందు పశువులను విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది.

పదార్థము : వాజపేయఃవాజపేయము, అగ్నిష్టోమఃన=అగ్నిష్టోమము కాదు. ఉక్థ్యఃన=ఉక్థ్యము కాదు. షోడశీన=షోడశి క్రతువు కాదు. అతిరాత్రఃన=అతిరాత్ర క్రతువు కాదు. అథ=ఇఁక, కస్మాత్=ఏ కారణమువలన (దేనివలన), వాజపేయే=వాజపేయమునందు, సర్వే యజ్ఞక్రతవఃసమస్తములైన యజ్ఞరూప క్రతువులు, అవరుధ్యన్తే? ఇతి=అంతర్భూతము లగుచున్నవి?, ఇతి=అని, బ్రహ్మవాదినఃవేదవాదులు, వదన్తి=సంభాషించుచున్నారు. పశుభిఃఇతి=పశువులచేత అని, బ్రూయాత్=సమాధానము పలుకవలెను.

భాష్యము : యజ్ఞశబ్దముచే ఉద్దేశత్యాగరూపములైన ప్రయాజాదులు ప్రత్యేకముగ అభిహితము లగుచున్నవి. తత్సమూహ రూపమే అయిన ఫలసాధన రూప కర్మవిశేషము క్రతు వనఁబడును. వేదవాదు లొకచోట కూడియుండి పరస్పరము ఈ విధముగ ఆలోచించుచున్నారు. యజ్ఞములు క్రతువులును అన్నియు వాజపేయమునందు అంతర్భూతములని ప్రసిద్ధి కలదు. అది ఎట్లు సంభవించును? ప్రయాజాదులు దీక్షణీయాది ద్వారా అందు అంతర్భూతము లైనను, అగ్నిష్టోమము, ఉక్థ్యము, షోడశి, అతిరాత్రము అనునవి వాజపేయమునందు అంతర్భూతములు కావు కదా! అని ఆ వేదవాదుల సమాలోచన. అగ్నిష్టోమాదిగతములైన ఆగ్నేయాది సవనీయ పశువులచే క్రతువులు వాజపేయమునందంతర్భూతములని వారిలో ఒక బుద్ధిమంతుఁడు సమాధానము చెప్పవలెను.

పదపాఠము : ఆగ్నేయం పశుమాలభతే । అగ్నిష్టోమమేవతేనావరున్ధే । ఐన్ద్రాగ్నోక్థ్యమ్ । ఐన్ద్రేణ షోడశినఃస్తోత్రమ్ । సారస్వత్యాకతిరాత్రమ్ (౮) । మారుత్యా బృహతఃస్తోత్రమ్ । ఏతావన్తో వై యజ్ఞక్రతవఃతాన్పశుభిరేవావరున్ధే, ఇతి ।

పదార్థము : ఆగ్నేయం పశుమ్=అగ్నిదేవతాక పశువును, ఆలభతే=ఆలంభనము చేయవలెను. తేన=ఆ ఆగ్నేయ పశ్వాలంభనముచే, అగ్నిష్టోమమేవ=అగ్నిష్టోమమునే, అవరున్ధే=వాజపేయయాజి పొందుచున్నాఁడు. ఐన్ద్రాగ్నినా=ఐంద్రాగ్నులు దేవతలుగాఁ గల పశువుచేత (పశ్వాలంభనముచేత), ఉక్థ్యమ్=ఉక్థ్య క్రతువును, అవరున్ధే=పొందుచున్నాఁడు. ఐన్ద్రేణ=ఇంద్ర దేవతాక పశువుచేత (పశ్వాలంభనముచేత), షోడశినఃస్తోత్రమ్=షోడశి క్రతువును, అవరున్ధే=పొందుచున్నాఁడు. సారస్వత్యా=సరస్వతీ దేవతాకమైన అఁడు మేకచేత (అఁడు మేఁక నాలంభించుట చేత), అతిరాత్రమ్=అతిరాత్ర క్రతువును, అవరున్ధే=పొందుచున్నాఁడు. మారుత్యా=మరుద్దేవతాకమైన వశయను పశువు నాలంభనము చేయుటచే, బృహతఃస్తోత్రమ్=బృహత్సామ సంబంధి స్తోత్రమును (వాజపేయమును), అవరున్ధే=పొందుచున్నాఁడు. ఏతావన్తఃపై=ఇవియే, యజ్ఞక్రతవఃయజ్ఞక్రతువులు. తాన్=ఆ యజ్ఞక్రతువులను, పశుభిరేవ=పైని విధించఁబడిన ఆగ్నేయాది పశువుల చేతనే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇవట వాజపేయ క్రతువునందు ఆలంభనము చేయవలసిన పశువులు విధించఁబడుచున్నవి. వాజపేయమునందు అగ్నేయాది పశువుల నాలంభనము చేయవలెను. తత్పశ్వాలంభనముచే వాజపేయయాజి అగ్నిష్టోమాదులను పొందును. మంత్రమునందలి ''షోడశినఃస్తోత్రమ్'' అను దానిచే షోడశి నామక క్రతువు ఉపలక్షింపబడుచున్నది. 'బృహతఃస్తోత్రమ్' అను దానిచే బృహత్సామ సంబంధి స్తోత్రమని వాచ్యార్థము. అది అసాధారణము కనుక ఆ స్తోత్రముచే వాజపేయము ఉపలక్షించఁబడుచున్నది. ఈ పశువిధులను బౌధాయనుఁడు ఒకవిధముగను, ఆపస్తంబుఁడు మఱియొక విధముగను ఉదాహరించిరి. ఆ విధము నవటనే చూడవలెను.

3. మంత్రము : **ఆత్మానమేవ స్ప్నుతోత్యగ్నిష్టోమేన । ప్రాణాపానా వుక్థ్యేన । వీర్యం షోడశినఃస్తోత్రేణ । వాచ మతిరాత్రేణ । ప్రజాం బృహతఃస్తోత్రేణ । ఇమమేవ లోక మభిజయత్యగ్నిష్టోమేన । అన్తరిక్ష ముక్థ్యేన (౨) । సువర్గం లోకగ్ం షోడశినఃస్తోత్రేణ । దేవయానేవ పథ ఆరోహత్యతిరాత్రేణ । నాకగ్ం రోహతి బృహతఃస్తోత్రేణ । తేజ ఏవాకర్వన్తత్త ఆగ్నేయేన పశునా । ఓజో బల మైన్ద్రాగ్నేయేన । ఇన్ద్రియ మైన్ద్రేణ । వాచగ్ం పారస్వత్యా । ఉభావేవ దేవలోకం చ మనుష్యలోకం చాభిజయతి మారుత్యా వశయా, ఇతి ।**

అర్థము : పశువిధి ప్రస్తుతించఁబడుటవలనను, అంతిమ పర్యాయమున 'ఆగ్నేయేన పశునా' అని విధింపఁబడుటచేతను, ఇతర అగ్నిష్టోమేనేత్యాది శబ్దములచే తన్నిష్పాదకములైన ఆగ్నేయాది పశువులు వివక్షితములు.

అగ్నిష్టోమేన=అగ్నిష్టోమ నిష్పాదకమైన అగ్నిదేవతాక పశువుచేత, (యజమానఃయజమానుఁడు,) ఆత్మానమేవ=ఆత్మనే, స్ప్నుతోతి=సంతోషపఱుచుచున్నాఁడు. ఉక్థ్యేన=ఉక్థ్య క్రతు నిష్పాదకమైన ఐంద్రాగ్న పశువుచే, ప్రాణాపానౌ=ప్రాణాపానములను, స్ప్నుతోతి=సంతోషపఱుచుచున్నాఁడు. షోడశినఃస్తోత్రేణ=షోడశి క్రతు నిష్పాదకమైన ఐంద్ర పశువుచే, వీర్యమ్=వీర్యమును, స్ప్నుతోతి. అతిరాత్రేణ=అతిరాత్ర క్రతు నిష్పాదకమైన సరస్వతీ దేవతాక పశువుచేత (ఆఁడు మేఁకచే), వాచమ్=వాక్కును, స్ప్నుతోతి. బృహతఃస్తోత్రేణ=వాజపేయక్రతు నిష్పాదకమైన మరుద్దేవతాక వశా పశువుచేత, ప్రజామ్=సంతానమును, స్ప్నుతోతి.

అగ్నిష్టోమేన=అగ్నిష్టోమ క్రతు నిష్పాదకమైన ఆగ్నేయ పశువు చేత, (యజమానఃయజమానుఁడు), ఇమమేవ లోకమేవ=ఈ భూ లోకమునే, అభిజయతి=అంతటను జయించుచున్నాఁడు.ఉక్థ్యేన=ఉక్థ్య క్రతు నిష్పాదకమైన ఐంద్రాగ్న పశువుచేత, అన్తరిక్షమ్=అంతరిక్ష లోకమును, అభిజయతి=అంతటను జయించుచున్నాఁడు. షోడశినఃస్తోత్రేణ=షోడశి క్రతు నిష్పాదకమైన ఇంద్ర దేవతాక పశువుచేత, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అభిజయతి=అంతటను జయించుచున్నాఁడు. అతిరాత్రేణ=అతిరాత్ర క్రతు నిష్పాదకమైన సరస్వతీ దేవతాక మేషచేత (ఆఁడు మేఁకచే), దేవయానేనేవ పథఃదేవతలు సంచరించునట్టి మార్గములనే, ఆరోహతి=ఆరోహించుచున్నాఁడు (ఎక్కుచున్నాఁడు). బృహతఃస్తోత్రేణ=వాజపేయ క్రతు నిష్పాదకమైన మరుద్దేవతాక వశా పశువుచేత, నాకమ్=స్వర్గ లోకమును, రోహతి=ఎక్కుచున్నాఁడు.

ఆగ్నేయేనపశునా=అగ్నిదేవతాకపశువుచే, (యజమానఃయజమానుఁడు,) ఆత్మన్=తనయందు, తేజఏవ=తేజస్సును, ధత్తే=ధరించుచున్నాఁడు. ఐన్ద్రాగ్నేయేన=ఇంద్రాగ్నులుదేవతలుగాఁగలపశువుచే, ఓజఃతేజమును, బలమ్=బలమును, ఆత్మన్=తనయందు, ధత్తే=ధరించుచున్నాఁడు. ఐన్ద్రేణ=ఇంద్ర దేవతాక పశువుచేత, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, ఆత్మన్, ధత్తే. సారస్వత్యా=సరస్వతీ దేవతాకమైన పశువుచే, వాచమ్=వాక్కును, ఆత్మన్, ధత్తే

మారుత్యా వశయా=మరుద్దేవతాకమైన వశా పశువుచే, దేవలోకం చ మనుష్యలోకం చ=దేవలోక మనుష్యలోకములను, ఉభౌ ఏవ=రెండింటినే, ఆత్మన్ ధత్తే=తనయందు ధరించుచున్నాఁడు (పొందుచున్నాఁడు).

తాత్పర్యము : ఆత్మాది ప్రీతిహేతువులుగాను, భూమ్యాది లోక జయ హేతువులు గాను, తేజఃప్రభృతి ధారణ హేతువులుగాను ఇవట క్రతుపశువులు ప్రశంసించఁబడినవి. తాత్పర్యము స్పష్టము. 'షోడశినఃస్తోత్రేణ' 'బృహతఃస్తోత్రేణ' అనుచోట క్రమముగ పూర్వము వలె షోడశి, వాజపేయ క్రతువులు ఉపలక్షించఁబడినవి.

4. మంత్రము : **సప్తదశ ప్రాజాపత్యా న్పశూ నాలభతే । సప్తదశఃప్రజాపతిః (౩) । ప్రజాపతే రాప్త్యై, ఇతి ।**

పదార్థము : సప్తదశ=పదునేడు, ప్రాజాపత్యాన్=ప్రజాపతి దేవతాకములైన, పశూన్=పశువులను, ఆలభతే=ఆలంభనము చేయవలెను. ప్రజాపతిః=ప్రజాపతి, సప్తదశఃసప్తదశ నామకుఁడు. ఏతత్=ఈ ప్రాజాపత్య పశ్వాలంభనము, ప్రజాపతేఃప్రజాపతియొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇవట ప్రాజపాత్య పశు విధి చెప్పఁబడుచున్నది. సప్తదశ సంఖ్యాకములైన ప్రజాపతి దేవతాక పశువుల నాలంభనము చేయవలెను. ప్రజాపతి సప్తదశనామకుఁడు. ఈ సప్తదశ ప్రాజాపశ్వాలంభనము ప్రజాపతిని పొందుటకగును. ప్రజాపతికి సప్తదశత్వము ఏర్పడిన విధము ''యో వై సప్తదశం ప్రజాపతిమ్'' (కాం. 1, ప్ర.6.అను.11) అను మంత్రము యొక్క వ్యాఖ్యానమున వివరించఁబడినది.

5. మంత్రము : **శ్యామా ఏకరూపా భవన్తి । ఏవమివ హి ప్రజాపతిఃసమృద్ధ్యై, ఇతి ।**

పదార్థము : (పశవఃపశువులు,) శ్యామాఃనలుపురంగు కలవియు, ఏకరూపాఃఏకరూపము కలవియు, భవన్తి=కావలెను. ప్రజాపతిఃప్రజాపతి, ఏకమివ హి=సృష్టికి పూర్వము ఏకరూపుఁడే కదా!. (పశూనాం జగదీశ్వరేణ సామ్యమ్=పశువులకు జగదీశ్వరునితో సామ్యము,) సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : పూర్వోక్తములైన ప్రాజాపత్య పశువులందు గుణద్వయము వాక్యభేదము నంగీకరించి ఇవట విధించఁబడుచున్నది. ప్రాజాపత్య పశువులు శ్యామములుగాను, ఏకరూపములుగాను ఉండవలెను. ఈశ్వరునకు హిరణ్యగర్భ శరీరాద్యభివ్యక్తికి ప్రాగవస్థ (పూర్వపు అవస్థ) శ్యామమైనది. ''తమ ఆసీ త్తమసా గూఢమ్'' అను శ్రుతి ఈ యర్థమునే చెప్పుచున్నది. జగద్రూపమైన నానాత్వముయొక్క ఉత్పత్తికిపూర్వము ''ఏకమేవాద్వితీయమ్'' అను శ్రుతి ననుసరించి ప్రజాపతి ఏకరూపుఁడే కదా! పశువులకు జగదీశ్వరునితో సామ్యము ఉండుటవలన సమృద్ధియగును.

6. మంత్రము : **తాన్పర్యగ్నికృతా నుత్సృజతి, ఇతి ।**

పదార్థము : పర్యగ్నికృతాన్=పర్యగ్నికృతములైన, తాన్=ఆ అలంభనీయ పశువులను, ఉత్సృజతి=అలంభమునుండి విడువవలెను.

తాత్పర్యము : ప్రకృతియందలి అగ్నిష్టోమీయ పశువునందు పర్యగ్నికరణానంతరము అవిలంబముగ అలంభము విహిత మగుటవలన, ఇవట గూడ చోదక పరంపరచే ఆ అలంభము ప్రాప్తమగుచుండఁగా శీఘ్రముగ ఆ పశువులను అలంభము చేయరాదని ఇవట నిషేధము విధించఁబడినది. అప్పుడు అలంభము చేయరాదని అర్థము.

7. మంత్రము : **మరుతో యజ్ఞ మజిఘాగ్ంస న్ప్రజాపతేఃతేభ్య ఏతాం మారుతీం వశా మాలభత తయైవైనా నశమయత్, ఇతి ।**

పదార్థము : మరుతఃమరుత్తులు, ప్రజాపతేఃసప్తదశ నామక ప్రజాపతియొక్క, యజ్ఞమ్=యజ్ఞమును, అజిఘాంసన్=నశింపఁజేయ నిశ్చయించిరి. ప్రజాపతిఃసప్తదశ ప్రజాపతి, తేభ్యఃఆ మరుత్తులకొఱకు, ఏతాం వశామ్=ఈ పూర్వోక్తమైన

వశాపశువును, అలభత =ఆలంభనము చేసెను. తయైవ =ఆ వశాపశువుచేతనే, ఏనాన్ =ఈ మరుత్తులను, శమయత్ =శమింపఁజేసెను.

తాత్పర్యము : ఇచట ఆలంభముయొక్క వ్యవధానమునందు కారణము చెప్పఁబడుచున్నది. సప్తదశ ప్రజాపతియొక్క యజ్ఞమున మరుత్తులు పర్యగ్నికరణానంతరము నశింపఁజేయ నుద్యమించిరి. అప్పుడు ప్రజాపతి మరుత్తులై ఉత్కోచ రూపము (లంచము రూపమున) వశాపశువు నాలంభము చేసెను. క్రుద్ధులైన మరుత్తుల నా విధముగ శాంతింపజేసెను. వశ-గొడ్డుటావు.

8. మంత్రము : మారుత్యా ప్రచర్య ।ఏతాన్సంజ్ఞపయేత్ ।మరుత ఏవ శమయిత్యా (వ్) ।ఏతైః ప్రచరతి ।యజ్ఞస్యాఘాతాయ, ఇతి ।

అర్థము : మారుత్యాఃమరుద్దేవతాకమైన వశయొక్క, ప్రచర్య =వపను హోమము చేసి, ఏతాన్=ఈ ప్రాజాపత్య పశువులను సంజ్ఞపయేత్=ఆలంభము చేయవలెను. (తదా =అప్పుడు, యజమానఃయజమానుఁడు,) మరుతఃఏవ=మరుద్దేవతలే, శమయిత్వా=శాంతింపజేసి, ఏతైఃప్రచరతి=ఈ ప్రాజాపత్య పశువులతో ఆలంభ ప్రక్రియను చేసినవాఁ డగుచున్నాఁడు. ఏతత్=ఇది, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, అఘాతాయ=అవినాశముకొఁఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట ప్రాజాపత్యపశుసంజ్ఞపన కాలము విధించఁబడుచున్నది. యజమానుఁడు ప్రథమమున మరుద్దేవతాకమైన వశయొక్క వపను హోమముచేసి అనంతరము ఈప్రాజాపత్య పశువులను ఆలంభము చేయవలెను. అప్పుడు మరుద్దేవతలే శాంతింపఁజేసి ఈ ప్రాజాపత్యపశువులతో యజ్ఞప్రక్రియ నాచరించినవాఁడగును. ఈ విధముగ చేయుటవలన యజ్ఞమునకు వినాశము జరుగదు.

9. మంత్రము : ఏకధా వపాం జుహోతి ।ఏకదేవత్యా హ్యేతే ।అథో ఏకధైవ యజమానే వీర్యం దధాతి, ఇతి ।

అర్థము : ఏకధా=ఒక్కమాఱు, వపామ్=సప్తదశ ప్రాజాపత్య పశువుల వపను, జుహోతి=హోమము చేయవలెను. ఏతే=ఈ ప్రాజాపత్య పశువులు, ఏకదేవత్యాఃహి=ఒక్క దేవతయే కలవి కదా! అథో=అందువలన, ఏకధైవ=ఒక్కమాఱే, యజమానే=యజమానునియందు, వీర్యమ్=తేజమును, దధాతి=స్థాపించుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట సప్తదశ వపలను ఒకమాఱు ప్రచారము (హోమము) విధించఁబడుచున్నది. ఈ సప్తదశ ప్రాజాపత్య పశువులు ఒక్కదేవత కలవి (ఏకదేవత్యములు) కనుక అధ్వర్యుఁడు సప్తదశ వపలను ఒక్కమాఱు హోమము చేయవలెను. అట్లు చేసిన అధ్వర్యుఁడు ఒక్కమాఱు యజమానునియందు వీర్యమును స్థాపించినవాఁ డగును.

10. మంత్రము : నైవారేణ సప్తదశ శరావేణైతర్హి ప్రచరతి ।ఏతత్పురోడాశా హ్యేతే ।అథో పశూనామేవ ఛిద్రమపిదధాతి, ఇతి ।

అర్థము : నైవారేణ=నీవార ధాన్య సంబంధమైన, సప్తదశ శరావేణ=సప్తదశ శరావములందు నిరుప్తమైన (ఉంచఁబడిన) చరుపురోడాశేన, ఏతర్హి=ఈ ప్రాజాపత్య వపా హోమానంతరమే, ప్రచరతి=ప్రచరించవలెను. (హోమము చేయవలెను.). ఏతే=ఈ ప్రాజాపత్య పశువులు, ఏతత్పురోడాశాఃహి=ఈ చరుపే పురోడాశ స్థానీయముగాఁ గలవి కదా! అథో=మఱియు, పశూనామేవ=ప్రాజాపత్య పశువులయొక్కయే, ఛిద్రమ్=ఛిద్రమును (వపోత్ఖేదమువలననైన కర్మవైఫల్యమును), అపిదధాతి=కప్పుచున్నది.

తాత్పర్యము : ఇచట చరుపురోడాశము విధించఁబడుచున్నది. ఈ ప్రాజాపత్య వపా హోమానంతరమే సప్తదశ శరావములందు నిర్వాపము చేయఁబడి నీవారధాన్య పురోడాశముచే ప్రచరించవలెను. (హోమము చేయవలెను). ఈ ప్రాజాపత్య పశువులు ఈ చరుపే పురోడాశ స్థానీయముగాఁ గలవి కదా! మఱియు ఈ చరువు పశువపోత్ఖేదమువలన కలిగిన కర్మవైఫల్య రూప ఛిద్రమును కప్పుచున్నది. నీవారము=వితకయే పండెడి దూసరు మొదలగు తృణధాన్యము. శరావము-మూఁతఁ

పశ్యత్యోత్తమయా ప్రచరతి ।వాగ్వై సరస్వతీ ।తస్మాత్ప్రాణానాం వాగుత్తమా ।అథో ప్రజాపతావేవ యజ్ఞం ప్రతిష్ఠాపయతి।

ప్రజాపతిర్వి వాక్, ఇతి ।

ఉత్తమయా =చివరిదైన (ఉత్తమమైన), సారస్వత్యా =సరస్వతీ దేవతాకమైన మేషి (ఆఁడుమేఁక) చేత, ప్రచరతి =ప్రచరించవలెను. సరస్వతీ =సరస్వతి, వాక్ వై =వాగ్రూపమే. తస్మాత్ =ఆ కారణమువలన, ప్రాణానామ్ =ప్రాణాపాన చక్షుఃశ్రోత్రాదులలో, వాక్=వాక్కు, ఉత్తమా =ఉత్తమమైనది. అథో =మఱియు, ప్రజాపతౌ ఏవ =ప్రజాపతియందే, యజ్ఞమ్ =యజ్ఞమును, ప్రతిష్ఠాపయతి =ప్రతిష్ఠింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. వాక్=వాక్కు, ప్రజాపతిఃహి=ప్రజాపతి రూపము కదా!.

సరస్వతీ దేవతాకమైన మేషియొక్క అంగప్రచారమునకు (వపా హోమమునకు) కాలవిశేష మిచట విధించఁబడుచున్నది. సరస్వతీ దేవతాకమైన మేషియొక్క వపా హోమము అంత్యమున జరుగువిధముగ ప్రచరించవలెను. సప్తదశ పశ్వంగ ప్రచారానంతరము మేష్యంగ ప్రచారము (మేషియొక్క వపా హోమము) చేయవలెనని తాత్పర్యము. ఉత్తమమనఁగా చరమము. సారస్వతికి ఉత్తమత్వము ఉండుటవలనే లోకమునందు సరస్వతీ రూపమైన వాక్కు ప్రాణాపాన చక్షుఃశ్రోత్రాదులలో ఉత్తమమైనది. సభామధ్యమందు విద్వదమాత్యాది వాగ్మియొక్క ప్రాగల్భ్యము సభలో ప్రదర్శించఁబడుచుండును. మఱియు ప్రజాపతికి సరస్వతీపతి యగుటవలన తదభేదోపచారముచే ప్రజాపతికి వాగ్రూపత్వము కలుగఁగా సారస్వతియైన మేషితో సమాప్తిచేయుటచే ప్రజాపతియందే యజ్ఞము సమాహిత మగును.

అపన్నదతీ భవతి ।తస్మాన్మనుష్యాఃసర్వాం వాచం వదన్తి (గ), ఇతి ।

అతిరాత్ర మన్తరిక్ష ముక్థ్యేన ప్రజాపతిఃశమయిత్వోత్తమయా ప్రచరతి షట్ త్రిం(వ్) ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాండే తృతీయప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

అపన్నదతీ భవతి =సారస్వతియైన మేషి దంతములు ఱాలనిదిగా ఉండవలెను. తస్మాత్ =ఆ కారణమువలన, మనుష్యాఃదంతములు ఱాలని మనుష్యులు, సర్వాం వాచమ్ =సర్వ వాక్కును (సర్వాక్షరములను), వదన్తి =పలుకుచున్నారు.

సరస్వతి దేవతాకమైన మేషి దంతములు ఱాలనిదై యుండవలెను. లోకమునందుఁ గూడ దంతములు ఱాలని మనుష్యులు సర్వాక్షరములను యథోక్త స్థాన ప్రయత్నోపేతములనుగా ఉచ్చరించుచున్నారు. ఇచట సారస్వతియైన మేషికి ఒకానొక గుణదోషము విధించఁబడినది.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే తృతీయప్రపాఠకే

పఞ్చమోఽనువాకః

1. మంత్రము : సావిత్రం జుహోతి కర్మణాఃకర్మణాఃపురస్తాత్, ఇతి।

అవతారిక : ఈ పూర్వోక్త విధముగ బ్రాహ్మణమునందలి అనువాక త్రయము చేత(2,3,4అనువాకలచేత) వాజపేయ క్రతువునందలి విధులు నిరూపించఁబడినవి. అనంతరము మంత్రవ్యాఖ్యాన రూపములైన బ్రాహ్మణానువాకములు వ్యాఖ్యానించఁబడుచున్నవి. ఆ బ్రాహ్మణమునకు సంబంధించిన ''దేవ సవితఃప్రసువ'', ''ఇన్ద్రస్య వజ్రో'' వార్తఘ్నున్'' ఇత్యాది మంత్రములు (వీనిలో కొన్ని వాజపేయ రథ మంత్రములు, కొన్ని రథ విజయ మంత్రములు కలవు) తైత్తిరీయ సంహితయొక్క ప్రథమకాండమునందలి సప్తమ ప్రపాఠకమునఁ గల సప్తమానువాకమునందును, అష్టమ ప్రపాఠకమునఁ గల పంచదశానువాకమునందును వ్యాఖ్యానించఁబడినవి.

అర్థము : కర్మణాఃకర్మణాఃప్రతికర్మకు, పురస్తాత్=పూర్వము, సావిత్రమ్=సవిత్రదేవతాక హవిస్సును, జుహోతి=హోమము చేయవలెను.

తాత్పర్యము : ''దేవ సవితఃప్రసువ'' ఇత్యాది మంత్రము సవిత్ర దేవతాకము. ప్రతికర్మను చేయుటకు ముందుగా ఈ సవిత్ర దేవతా మంత్రమును పఠించుచు హవిస్సును హోమము చేయవలెను. ''ఓ ప్రేరకుఁడైన దేవా! యజ్ఞమును, అనుష్ఠాన రూపమైన ఐశ్వర్యముకొఱకు యజ్ఞపతిని ప్రవర్తింపఁజేయుము. సవిత్రదేవుని అనుగ్రహమువలన ప్రాణుల విజ్ఞానములు శోధన చేయునట్టి ద్యులోకవాసియగు గంధర్వుఁడు మా విజ్ఞానములను శోధన చేయుఁగాక. వాచస్పతియు దేవునిచే అనుజ్ఞాతుఁడై మాచే వాజపేయ మంత్రములను ఈ కర్మయందు యథావిధిగ పఠింపఁజేయుఁగాక. అధ్వర్యుఁడు ఈ మంత్రమును పఠించుచు సావిత్ర హోమమును చేయవలెను. బౌధాయన మహర్షి 'దేవ సవితఃప్రసువ' అను మంత్రముయొక్క వినియోగమును ''దీక్షణీయా నిర్వప్స్యన్సావిత్రం జుహోతి - స్వాహేతి, దీక్షాహుతీర్హోష్యన్సావిత్రం జుహోతి, ప్రాయణీయా నిర్వప్స్యన్సావిత్రం జుహోతి'' అని యీ విధముగనే చెప్పియుండెను. ప్రతికర్మ యనఁగా - దీక్షాహుతులు ప్రాయణీయాహుతులు మొదలగునవి యని యర్థము.

2. మంత్రము : కస్త్వోదేత్యాహఃయద్యాజపేయస్య పూర్వం యదపరమితిసవిత్రప్రసూత ఏవ యథాపూర్వం కర్మాణి కరోతి, ఇతి।

అర్థము : వాజపేయస్య=వాజపేయ క్రతువునకు, పూర్వం యత్=పూర్వకర్మ యేదియో, అపరం యత్=అపర కర్మ యేదియో, తత్=ఆ కర్మను, కఃవేద?=ఏ పురుషుఁడు తెలిసికొనెను? ఇతి=అని, ఆహుఃఃబుద్ధిమంతులు చెప్పుచున్నారు. సవిత్రప్రసూతఃఏవ=సవిత్ర దేవునిచే ప్రేరితుఁడైన పురుషుఁడే, యథాపూర్వమ్=క్రమము నతిక్రమింపక, కర్మాణి=కర్మలను కరోతి=చేయుచున్నాఁడు.

తాత్పర్యము : ఇవట ఆ యా కర్మను అదియందు హోమము ఉపపాదింపఁబడుచున్నది. వాజపేయమునకు పూర్వ కర్మయు, ఆ కర్మయు ఏవియో, ఆ కర్మలను ఏ పురుషుఁడు తెలిసికొనెను? అని బుద్ధిమంతులు అనుచున్నారు. సావిత్ర హోమము చేయఁబడఁగానే సవిత్ర ప్రేరితుఁడే యగుచు పురుషుఁడు క్రమము నుల్లంఘింపక ప్రతికర్మను చేసినవాఁ డగుచున్నాఁడు.

3. మంత్రము : సవనే సవనే జుహోతి।ఆక్రమణమేవ తత్కృతుం యజమానఃకురుతే।సువర్గస్య లోకస్య సమష్ట్యై, ఇతి।

సవనే సవనే=ప్రతిసవనమునందు, జుహోతి=సావిత్ర హోమమును చేయవలెను. సువర్గస్య లోకస్య=స్వర్గలోకమునొక్క, సమష్ట్యై=ప్రాప్తికొఱకు, యజమానఃయజమానుఁడు, తత్=దానిని, సేతుమ్=సేతు స్థానీయమైన, ఆక్రమణమేవ=ఆక్రమణముగానే, కరోతి=చేసినవాఁ డగుచున్నాఁడు.

పూర్వోక్తమైన హోమమును చేయుట కర్తృఁడైన పురుషునిఁ గూర్చి యిచట పఞ్చాంతరము విధించఁబడుచున్నది. ప్రాతఃసవన, మాధ్యందినసవన, సాయంసవనములందు సావిత్రహోమము చేయవలెను. స్వర్గప్రాప్తైయజమానుఁడు ఆ హోమముచే సేతు స్థానీయమైన ఆక్రమణమునుగానే చేసినవాఁ డగుచున్నాఁడు.

వాచస్పతిర్వాచమద్య స్వదాతి నఇత్యాహవాగ్వై దేవానాం పురాకస్నమాసీత్।వాచమేవాస్మా అన్నగ్ం స్వదయతి(౧), ఇతి।

వాచస్పతిఃవాచస్పతి, అద్య=ఈ కర్మయందు, నఃమమ్ము, వాచమ్=వాజపేయ మంత్ర రూప వాక్కును, స్వదాతు=పఠింపఁజేయుఁగాక, ఇతి=అని, ఆహ=ఋతి చెప్పెను. వాక్ వై=వాక్కే, దేవానామ్=దేవతలకు, పురాకస్న=పూర్వము, అన్నమ్=అన్నముగా, ఆసీత్=ఉండెను. (అధ్వర్యుఃఃఅధ్వర్యుఁడు,) అస్మై=ఈ యజమానునికొఱకు, వాచమేవ అన్నమ్=వాగ్రూపమైన అన్నమునే, స్వదయతి=కల్పింపఁజేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

''దేవ సవితఃప్రసువ'' అను మంత్రముయొక్క చతుర్థపాదమందు అన్నవిషయమైన స్వదనమునకు వాగ్విషయత్వ ముపయుక్తమైనదను శంకను వారించుటకై శ్రుతి ఆ చతుర్థపాదము నిచట వ్యాఖ్యానించుచున్నది. వాచస్పతి ఈ కర్మయందు మమ్ము వాజపేయ మంత్ర రూప వాక్కును పఠింపఁజేయుఁగాక అని ఆ మంత్ర చతుర్థపాదము చెప్పినది. ఇది అధ్వర్యుని ప్రార్థన. స్తుతిచే దేవతలు తృప్తి లగుటవలన పూర్వము దేవతలకు వాక్కే అన్నమై యుండెను. అధ్వర్యుఁడు ఈ విధముగ ప్రార్థించుటవలన ఈ యజమానునకై వాక్కునే అన్నముగా కల్పించినవాఁ డగుచున్నాఁడు.

ఇన్ద్రస్య వజ్రో కసి వార్త్రఘ్న ఇతి రథ ముపావహరతి విజిత్యై, ఇతి।

''(హే రథ!=ఓ రథమా! త్వమ్=నీవు,) వార్త్రఘ్నఃశత్రుఘాతియగు, వజ్రఃవజ్రాయుధము, అసి=అగుచున్నావు,'' ఇతి=అను మంత్రముచే, రథమ్=రథమును, ఉపావరోహతి=దిగవలెను. (ఏతత్=ఇది,) విజిత్యై=విజయమునకై, భవతి=అగుచున్నది.

'ఓ రథమా! నీవు శత్రుఘాతియగు వజ్రాయుధ మగుచున్నావు. సహకారియైన నీతోఁ గూడిన యీ యజమానుఁడు శత్రువును వధించుఁగాక,' (ఇది మంత్రశేష తాత్పర్యము) అను మంత్రమును చదువుచు గమనమునకై సిద్ధపఱుచుట నిమిత్తము రథమునందలి కాష్ఠవిశేషమునుండి యజమానుఁడు దిగవలెను. 'ఇన్ద్రస్య' ఇత్యాది మంత్రము వాజపేయ రథ మంత్రములలోనిది.

వాజస్య నుప్రసవే మాతరం మహీ మిత్యాహయదై వేయమ్।యద్ధాస్యామధి।తదేవాఽరున్ధే।అథో తస్మిన్నేవాభయే ऽధిష్ఠీయతే, ఇతి।

వాజస్య నుఃఃఅన్నము(నకే) యొక్కయే, ప్రసవే=ఉత్పత్తి నిమిత్తము, మాతరమ్=అన్నమునకు నిర్మాత్రియగు, మహీమ్=పృథివీరూప భూమిని, (అదితిం నామ=అఖండమైనదిగానే, వవసాఃస్తుతిచే, కరామహే=చేయుచున్నాము. యస్యామ్=

ఏ వేదిరూప భూమియందు, ఇదమ్=ఈ, విశ్వం భువనమ్=సమస్తమైన భూతజాతము, ఆవివేశ=ప్రవేశించియున్నాడో, తస్యామ్=ఆ వేదిరూప పృథివియందు, సవితా దేవః=ప్రేరకుఁడైన అంతర్యామి, నః=మాయొక్క, ధర్మ=ధారణమును (ఉనికిని), సావిషత్=ఆమోదించుఁగాక.) ఇతి=అని, ఆహ="వాజస్య ను ప్రసవే" అను మంత్రము చెప్పినది. యత్ర ఏవ ఇయమ్=ఈ భూమి యేది కలదో, అస్యామ్=ఈ భూమియందు, యచ్చ అధి=ఏది ఆశ్రయించి యున్నదో, (యజమానః=యజమానుఁడు,) తదేవ=దానినే, అవరున్ధే=పొందుచున్నాఁడు. అథో=మఱియు, తస్మిన్ ఏవ=ఆ భూమియందు, తదాశ్రితుఁడైన జనునియందును, అభిషిచ్యతే=రాజుగా అభిషిక్తుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : "వాజస్య ను ప్రసవే" ఇత్యాదిగల వాజపేయ రథమంత్రములలోని మంత్రమును ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించుచున్నది. అన్నమయొక్క ఉత్పత్తి నిమిత్తము అన్న నిర్మాణార్థమగు వేదిరూప భూమిని అఖండ మైత్రితో స్తుతిచేయుచున్నాము. సమస్త భూతజాతము ఉండుటకు నిలయమైన యీ వేదిరూప భూమియందు మేము ఉండుటకు సవితృ దేవుఁ డనుజ్ఞ యిచ్చుఁగాక. ఈ మంత్రప్రకాశమునే భూమిని, తదాశ్రిత జగత్తును యజమానుఁడు స్వాధీనము సంపాదించుకొనుచున్నాఁ డనియు, మఱియు ఆ ఉభయమునందును రాజుగా అభిషిక్తుఁ డగుననియు "వాజస్య ను" అను మంత్రమును ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

7. మంత్రము : అప్వ్యైర్వ్రమృత మప్సు భేషజ మిత్యాహాప్స్వల్పాలయతి । అప్సు వా అశ్వస్య తృతీయం ప్రవిష్టమ్ । తదనువేనసవ్యథతే యదప్సు పల్పూలయతి (౨) । యదేవాస్యాప్సు ప్రవిష్టమ్ । తదేవావరున్ధే, ఇతి ।

అర్థము : వాజినః=అన్నము కలిగిన, హే అశ్వాః=ఓ అశ్వములారా! అప్సు=ఉదకములందు, అన్తః=లోపల, అమృతమ్=అమృతము, (అస్తి=కలదు). అప్సు=ఉదకములందు, భేషజమ్=ఔషధము, అస్తి=కలదు. (అనెడి,) అపామ్=ఉదక సంబంధమైనవియు, ఉత ప్రశస్తేషు=తత్సదృశము లైనవియునగు ప్రశంసలందు, (యూయమ్=మీరు సంబన్ధాః=సంబంధము కలవారు,) భవథ=అగుఁడు. ఇతి=అను నర్థము కల 'అప్స్వన్తరిత్' ఇత్యాది మంత్రమందలి అశ్వాన్=అశ్వములను, పల్పూలయతి=స్నానము చేయించవలెను (శరీరమును ప్రక్షాలనము చేయవలెను). అప్సు వై ఉదకములందే, అశ్వస్య=అశ్వముయొక్క, తృతీయమ్=మూఁడవ అంశజాతము, ప్రవిష్టం వై=ప్రవిష్టమై యున్నది, తత్=ఆ తృతీయాంశ జాతమును, అనువేనమ్=కోరుచున్నదియై, అను అవప్లవతే=తఱుచుగ మునుగుట లేమిచేత, అప్సు=ఉదకములందు, పల్పూలయతి యత్=అధ్వర్యుఁడు అశ్వమును స్నానముచేయించినచో (స్నానము చేయించవలెను.) అప్సు=ఉదకములందు, అస్య=ఈ యశ్వముయొక్క, యదేవ=ఏ మూఁడవ అంశజాతమో, ప్రవిష్టమ్=ప్రవేశించినదియో, (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) తదేవ=దానినే, అవరున్ధే=సంపాదించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇఁక వాజపేయాశ్వ ప్రక్షాలనము విధించఁబడుచున్నది. "అపామత ప్రశస్తే ష్వశ్వా భవథ వాజినః" అనునది మంత్రము యొక్క శేషభాగము. (నీటి మధ్యమునందు అపమృత్యు నివారకము, రోగ నివారకమైన సారము కలదని ప్రసిద్ధి.) అన్నవంతములైన ఓ అశ్వములారా! ఉదకములలో అపమృత్యు నివారకమైన అమృతము, రోగ నివారకమైన ఔషధము కలదనెడి ప్రశంసలందుఁ గాని, తత్సదృశములైన గుణవత్త్వ ప్రశంసలందుఁ గాని మీరు సంబంధము కలవారైయుండుఁ డనెడి ఈ మంత్రమును పఠించు అధ్వర్యుఁడు వాజపేయాశ్వముల శరీరమును నీటిలో ప్రక్షాలనము చేయవలెను. (ఈ మంత్రము వాజపేయ రథ మంత్రములలోనిది.) స్నానము చేయించుటకై ప్రవేశపెట్టఁబడినదైనను అశ్వము స్వేచ్ఛగా విహరించుచు జలమునైని ఈఁదుచుండును. ఆ విషయ మీక్రిందఁ ఉల్లేఖించఁబడుచున్నది-

"అప్సుయోనిర్వా అశ్వః" అను శ్రుతి ననుసరించి అశ్వముయొక్క జన్మకాలమందు గర్భసంబంధియైన ఏ అంశజాతము జలమునందు అవశ్యితమై యున్నది. మనుష్యగర్భము నందుఁగూడ ఆ విధముగనే ఉండును. మనుష్యులు నవప్రసూతయైన స్త్రీయొక్క గర్భస్థానమును చక్కఁబఱచుటకై అనేకములైన ఔషధములతో

చేయుచుందురు. ఈ విధముగ ఉండఁగా ఈ అశ్వము కూడ ఆ అంశజాతమును కోరుచున్నదై వినష్టమైన ద్రవ్యమును పెడకుదు పురుషుఁడు జలమునందు మాటిమాటికి మునుగుచు లేచుచున్నవిధముగ తఱుచుగా నీటియందు మునుగుచు లేచుచున్నది. ఇట్లు కాఁగా అధ్వర్యుఁడు అశ్వమును జలమునందు నిమజ్జనము చేయించుచున్నాఁడనుటచే జలమునందు పతియుండిన అశ్వావయవ జాతమును సర్వమును సంపాదించుచున్నవాఁ డగుచున్నాఁడు.

బహు వా అశ్వోఽమేధ్యముపగచ్ఛతి । యదప్సు పల్పూలయతి । మేధ్యనేవైనా న్కరోతి, ఇతి ।

అశ్వః=అశ్వము, బహు అమేధ్యమ్=బహువిధమును, యజ్ఞానర్హమునైన ఉచ్ఛిష్టమును, ఉపగచ్ఛతి వై=పొందుచున్నది కదా! (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) అప్సు=ఉదకములందు, పల్పూలయతి యత్=స్నానము చేయించుచున్నచో, ఏనాన్=ఈ అశ్వములను, మేధ్యానేవ=యజ్ఞయోగ్యములనుగానే, కరోతి=చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

ఇవట ప్రకారాంతరమున ప్లావనవిధి స్తుతించఁబడుచున్నది. అశ్వము భూమియందు ఏదియో ఒక ప్రదేశమునందు పొందు బహువిధమును యజ్ఞానర్హమునైన ఉచ్ఛిష్టమును పొందుచుండును కదా! కనుక అధ్వర్యుఁడు ప్రక్షాలనముచేత అశ్వములను యజ్ఞయోగ్యములనుగానే చేసినవాఁ డగును.

వాయుర్వా త్వా మనుర్వాత్వేత్యాహ। ఏతా వా ఏతం దేవతా అగ్రే అశ్వ మయుఞ్జన్ । తాభిరేవైనా న్యునక్తి । సవస్యోజ్జిత్యై ఇతి ।

(వాయుర్వా త్వా మనుర్వా త్వా గన్ధర్వాః సప్తవిగ్ంశతిః । తే అగ్రే అశ్వ మాయుఞ్జన్తే అస్మిన్నేవ మాదధుః ॥ అని మంత్రముయొక్క సంపూర్ణపాఠము) హే అశ్వ!=ఓ అశ్వమా!, వాయుర్వా=వాయువును, మనుర్వా=మనువును, గన్ధర్వాః=పంచవింశతి గంధర్వులు, (ఆహత్య=కలసి=మొత్తము,) సప్తవింశతి=ఆ యిరువదియేడుగురు, అగ్రే=(నాకంటె) ముందుగానే, త్వా=నిన్ను, అయుఞ్జన్=రథమునకు కట్టిరి. తే=వారు, అస్మిన్=ఈ అశ్వమునందు, జవమ్=(పృష్ఠ సమ్మార్జనాద్యుపచారములచేత) వేగమును, అదధుః=సంపాదించిరి. ఏతాః దేవతాః= వాయ్వాది దేవతలు, ఏతమ్ అశ్వమ్=ఈ యశ్వమును, అగ్రే=ప్రథమమున, అయుఞ్జన్ వై=రథమునకుఁ గట్టిరి కదా!. తాభిరేవ=ఆ దేవతలచేతనే, ఏనాన్=ఈ అశ్వములను, యునక్తి=కట్టినవాఁ డగుచున్నాఁడు. ఏతత్=ఇది, సవస్య=యజ్ఞముయొక్క, ఉజ్జిత్యై=ఉత్కర్ష యుతమైన జయముకొఱకు, భవతి=అగుచున్నది.

ఓ అశ్వమా! వాయువు, మనువు, పంచవింశతి గంధర్వులు మొత్తము ఆ యిరువదియేడుగురును నాకంటె ముందుగనే నిన్ను రథమునకు కట్టిరి. వారు ఈ యశ్వమునందు పృష్ఠ సమ్మార్జనాద్యుపచారములచేత వేగమును కలుగఁజేసిరి. ఈ వాయ్వాది దేవతలు నాకంటె ముందుగ అశ్వమును కట్టిరని చెప్పుటచే అధ్వర్యుఁడు ఆ దేవతలచేతనే ఈ యశ్వములను కట్టినవాఁ డగుచున్నాఁడు. 'అహం యునజ్మి'=నేను కట్టుచేయుచున్నాను అని చెప్పవలసిన పాఠమును పరిత్యజించి 'వాయుర్వా త్వా మనుర్వా త్వా గన్ధర్వాఃసప్తవింశతిఃఆయుఞ్జన్' అని చెప్పుటచే యోజయితలైన దేవతల అనుగ్రహము వలన యజ్ఞమునకు ఉత్కర్షముగ జయము కలుగునని భావము. ఈ "వాయుర్వా త్వా" ఇత్యాది మంత్రమును పఠించుచు అధ్వర్యుఁడు వాజపేయ రథమునకు దక్షిణపు టశ్వమును కట్టవలెను.

యజుషా యునక్తి వ్యావృత్త్యై (౩), ఇతి ।

వ్యావృత్త్యై =లౌకికమైన అశ్వయోని జనముయొక్క వ్యావృత్తికై, యజుషా='వాయుర్వా' ఇత్యాది యజుస్సు (మంత్రము) చేత, యునక్తి=వాజపేయ సంబంధియగు రథమునకు అశ్వమును కట్టవలెను.

తాత్పర్యము : లోకమునందు రథమునకు అశ్వమును మంత్రపఠన రూపముగ కట్టుచుందురు. ఇచట వాజపేయమునకు సంబంధించిన రథమునకు దక్షిణపు టశ్వమును 'వాయుర్వా' అను మంత్రమును పఠించుచు కట్టవలెను. ఈ విధివలన లౌకిక వ్యవహార వ్యావృత్తి అగుచున్నది.

11. మంత్రము : **అపాంనపాదాశుహేమన్నిత సంమార్ష్టి। మధ్యనైవైనా న్కరోతి। అథో స్తోత్యేవైనాజిగ్ం సరిష్యతః, ఇతి।**

అర్థము : ''అపాంనపాదాశుహేమన్య ఊర్మ్యా కరుద్మా న్బభూర్తి ర్వాజ. సాతమస్తీనాయం వాజగ్ం సేత్'' అని సంపూర్ణమంత్రము. అపాంనపాత్=నీటిని నశింపఁజేయనిదానవును, ఆశుహేమన్=శీఘ్రముగ పోవుదానవు (దుముకుదానవు) నగు. (హే అశ్వ!=ఓ అశ్వమా!, జలే=నీటియందు,) యః ఊర్మ్యా=ఏ అల (తరంగము), మూపురమువలె ఎత్తైన నదియు, ప్రభూర్తి=మునుగుటచే ఏర్పడిన ఉపద్రవమును పోఁగొట్టునదియు, వాజసాతమః=(సస్యోపకారి యగుటచే) అధికమగు అన్నము నిచ్చునదియు, (భవతి=అగుచున్నదో), తేన=ఆ ఊర్మ్యచేత, అయం (త్వమ్)=ఈ నీవు, (అస్మాకమ్=మాకు,) వాజమ్=అన్నమును, సేత్=సాధించుము. ఇతి=ఈ మంత్రముచే, సంమార్ష్టి=అధ్వర్యుఁడు అశ్వపృష్ఠమును బాగుగ ప్రక్షాళనము చేయవలెను. (అసేన=ఈ పృష్ఠప్రక్షాళనముచే, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) ఏనాన్=ఈ యశ్వములను, మేధ్యానేవ=యాగ యోగ్యములుగానే, కరోతి=చేయుచున్నవాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, ఆజిమ్=పృథ్వీ శరపాత పరిమిత భూమియొక్క అవధి రూపమైన ఆజినిఁ గూర్చి, సరిష్యతః=పోవునట్టి, ఏనాన్=ఈ యశ్వములను, స్తోత్యేవ=పృష్ఠమార్జన రూపమైన ఉపలాలనముచే ప్రోత్సహించుచున్నవాఁడే యగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట పృష్ఠ సంమార్జనము విధించఁబడుచున్నది. ఓ యశ్వమా! నీవు జలముచే శుభ్రము చేయఁబడునపుడు నీకిని నశింపఁజేయనిదానవు (కలుషితము చేయనిదానవు), శీఘ్రముగ దుముకుదానవు. అట్టి నీవు మూఁపురమువలె ఎత్తైన నదియు, మునుగుటచే ఏర్పడిన ఉపద్రవమును బాగుగ పోఁగొట్టునదియు, సస్యోపకారి యగుటచే అన్నప్రదమునగు శక్తిగల ఊర్మ్యచే (మాటిమాటికి) ప్రక్షాళనము చేయవలెను. పృష్ఠ సంమార్జనముచేత శోధితమగుటవలన అశ్వము యాగ యోగ్యమగును. మఱియు అజినిఁ గూర్చి పోవునట్టి అశ్వములను పృష్ఠసంమార్జన రూపమైన ఉపలాలనముచేత ప్రోత్సహించినవాఁడగును.

12. మంత్రము : **విష్ణుక్రమా న్క్రమతే। విష్ణురేవ భూత్వేమాంల్లోకా న్భిజయతి, ఇతి।**

అర్థము : (యజమానఃయజమానుఁడు,) విష్ణుక్రమాన్ క్రమతి=విష్ణువుయొక్క అడుగులవలె అడుగులు వేయుచు నడవవలెను. విష్ణురేవ భూత్వా=విష్ణువే అయి, ఇమాన్ లోకాన్=ఈ భూరాది లోకములను, అభిజయతి=అంతటను జయించును.

తాత్పర్యము : యజమానుఁడు 'విష్ణోఃక్రమోఽసి' అను మంత్రమును పఠించుచు త్రివిక్రమావతారమునందలి విష్ణువుయొక్క అడుగులను అడుగులను వేయుచు రథము దగ్గఱకు నడవవలెను. ఇచట రథముదగ్గఱకు యజమానుఁడు నడవవలెనను విధి చెప్పఁబడలేదు. ''విష్ణోఃక్రమోఽసి'' అను మంత్రము సంహితయందు వాజపేయ రథ మంత్రముల ప్రకరణమున వ్యాఖ్యానించఁబడినది.

13. మంత్రము : **వైశ్వదేవో వై రథఃఅఙ్కా న్యఙ్కావభితో రథం యావిత్యాహఃయా ఏవ దేవతా రథే ప్రవిష్టాఃతాభ్య ఏవ నమస్కరోతి। ఆత్మనో ఽవార్యై, ఇతి।**

అర్థము : రథఃరథము, వైశ్వదేవఃవై=పూషేతి నామకులైన అగ్నులనెడి విశ్వేదేవ దేవతలు దేవతలుగాఁ గలదియే. ''అఙ్కా న్యఙ్కావభితో రథం యా ధ్వాన్తం వాతాగ్రమను సంచరన్తౌ దూషేతి రిన్నియావా న్నతత్రితే తే నోఽగ్నయఃపాతు

పాలయన్తు''='ధ్వనిలోఁ గూడిన వాయ్వగ్రభాగము నతిక్రమించి సంచరించుచున్నట్టియు, రథమున కంతటను అక్షణములైన పార్శ్వ దోషములచేత, అత్యంత లక్షణములైన చక్రదోషములచే తను అగ్నులు మమ్ము ధావనావధిని (నడవలసిన హద్దును) అంతము నొందించుఁగాక. దూరేహేతి, ఇంద్రియావంతము, పత్రత్రియను పేర్లు కల అగ్నులు అపేక్షితార్థము నొసఁగునవి. ఇతి=అని, ఆహ=శ్రుతి చెప్పినది. యాఃదేవతాఃఏవ=ఏ దేవతలే, రథే=రథమునందు, ప్రవిష్టాఃప్రవేశించిరో, తాభ్యఃఏవ=వారికొఱకే, నమస్కరోతి=ప్రార్థనా రూప నమస్కారము చేయుచున్నాఁడు. (అయమ్=ఈ నమస్కారము,) ఆత్మనఃరథము నారోహించిన యజమానునకు, అనార్యై=అర్తి లేకుండుటకై, భవతి=అగుచున్నది.

''అఙ్కా న్యఙ్కావభితఃరథం'' అను మంత్రమునందలి అగ్ని పదమును రథావస్థిత దేవతా పరముగా యీ బ్రాహ్మణము వ్యాఖ్యానించుచున్నది. యజమానుఁడు ఎక్కునట్టి రథము విశ్వేదేవుల వాహనము. ఆ విశ్వేదేవులు 'దూరేహేతి' ఇత్యాదులైన పేర్లు గల అగ్నులు. ఆ రథమునందు ఉంటున్నవారు అగ్నిదేవతలని యర్థము. ''అఙ్కా న్యఙ్కావభితఃరథం'' అను మంత్రమునకు అర్థమునందే తాత్పర్యము వ్రాయఁబడినది. ఆ రథమునందుఁ గల దేవతలకు యజమానుఁడు పై మంత్రముచే ప్రార్థన చేయవలెను. ఆ ప్రార్థనయే ఆ దేవతలకు చేయు నమస్కారము. ఆ నమస్కారముచేత రథము నారోహించునట్టి యజమానునకు అర్తి కలుగదు.

అశ్వమరథం భావుకో ఽస్య రథో భవతి। య ఏవం వేద (౪), ఇతి। స్రవయతి పల్యూలయతి వ్యావృత్త్యా అవార్యై ద్వే

ప।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే తృతీయ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

పదార్థము : యఃఏపురుషుఁడు, ఏవమ్=ఈపూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, అస్య=ఇతనియొక్క, రథఃరథము, అశ్వమరథంభావుకఃశీఘ్రగతి కల శీలము కలది, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఈ పూర్వోక్త విధముగ తెలిసికొనినవానియొక్క రథము శీఘ్రగతి కల భావము కలది యగును. శమయుక్తఃరథఃశమరథఃమన్దగతిఃఅశమరథఃశీఘ్రగతి రథఃతచ్ఛీలఃఅస్య వేదితుఃరథో భవతి.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే తృతీయప్రపాఠకే

షష్ఠోఽనువాకః

1. మంత్రము : దేవస్యాహగ్ం సవితుఃప్రసవే బృహస్పతినా వాజజితా వాజం జేష మిత్యాహ। సవిత్రప్రసూత ఏవ బ్రహ్మణా రోహ
ముజ్జయతి, ఇతి।

అవతారిక : తైత్తిరీయ సంహితలోని ప్రథమకాండ గత సప్తమ ప్రపాఠకమునందలి సప్తమానువాకమందలి వాజపేయ రథన
మంత్రములకు గత పంచమానువాకమునందు బ్రాహ్మణము చెప్పఁబడినది. తదనంతరమైన అష్టమానువాకమునగ
వాజపేయ రథ ధావన మంత్రములకు ఈ షష్ఠానువాకమునందు బ్రాహ్మణము చెప్పఁబడుచున్నది. ఈ బ్రాహ్మణ
వాక్యములందలి 'ఇత్యాహ' అను భాగమువఱకుగల మంత్రైకదేశ భాగములు మైని చెప్పఁబడిన వాజపేయ రథ ధావన
మంత్రములోనివి. ఆ మంత్రము లన్నియు అచటనే (కాం.1, ప్ర.7; అను.8;) సంపూర్ణముగ వ్యాఖ్యానించఁబడినవి
కనుక ఆ మంత్రములను, వాని అర్థ తాత్పర్యములను అచటనే చూడవలెను.

అర్థము : ''దేవస్యాహగ్ం సవితుఃప్రసవే బృహస్పతినా వాజజితా వాజం జేషమ్'' ఇతి ఆహ = 'సవితయగు పరమేశ్వరుని అనుగ్ర
కలుగుచుండఁగా నేను అన్నజయకారియగు బృహస్పతిచే అన్నమును పొందఁగలను' అని శ్రుతి చెప్పినది. సవిత్ర
ప్రసూతఃఏవ = సవిత్ర దేవునిచే ప్రేరితుఁడై అయినవాఁడై యజమానుఁడు, బ్రహ్మణా = బ్రాహ్మణ జాత్యభిమాని దేవత
(బృహస్పతిచే), వాజమ్ = అన్నమును, ఉజ్జయతి = ఉత్కర్షముగ జయించు (పొందు)చున్నాఁడు.

తాత్పర్యము : 'దేవస్యాహమ్' అను మంత్రమునందలి బృహస్పతి పదమును ఱ బ్రాహ్మణము బ్రాహ్మణ జాత్యభిమాని దేవత
పరముగ వ్యాఖ్యానించినది. తాత్పర్యము స్పష్టము.

2. మంత్రము : దేవస్యాహగ్ం సవితుఃప్రసవే బృహస్పతినా వాజజితా వర్ష్ఠం నాకగ్ం రుహేయ మిత్యాహ। సవిత్రప్రసూత ఏవ
బ్రహ్మణా వర్ష్ఠం నాకగ్ం రోహతి, ఇతి।

అర్థము : ''దేవస్యాహగ్ం సవితుఃరుహేయమ్'' ఇతి ఆహ = 'అతిశయముగ వృద్ధినొందిన స్వర్గము నధిరోహింతును
(శేషము పూర్వోక్తము.) అని శ్రుతి చెప్పినది. సవిత్రప్రసూతఃఏవ = సవిత్ర దేవునిచే ప్రేరితుఁడై అయినవాఁడై
బ్రహ్మణా = బ్రాహ్మణ జాత్యభిమాని దేవతచే (బృహస్పతిచే), వర్ష్ఠమ్ = అతిశయముగ వృద్ధి నొందిన
నాకమ్ = స్వర్గమును, రోహతి = అధిరోహించుచున్నాఁడు.

తాత్పర్యము : 'దేవస్యాహమ్' అను మంత్రముయొక్క తాత్పర్యము అర్థమునందే వ్రాయఁబడినది. ఆ మంత్రము అట్లు చెప్పుటకే
బ్రహ్మ యను ఋత్విజుడు సవిత్ర దేవునిచే ప్రేరితుఁడై అయి బ్రాహ్మణ జాత్యభిమానియైన దేవతచే అతిశయముగ వృద్ధి
నొందినస్వర్గమునధిరోహించును. ఈ మంత్రమునుపఠించుచు బ్రహ్మయను ఋత్విజుఁడు చాత్వాలమందు నిలిపిన
రథచక్రమునధిరోహించవలెను. నిమిత్తము = భూమియందు స్థాపితమైన కాష్ఠముయొక్క అగ్రభాగమున
స్థాపించఁబడినది. ఆ రథచక్రమును ననుమంత్రించవలెను.

3. మంత్రము : చాత్వాలే రథచక్రం నిమితగ్ం రోహతి। అతో వా అఙ్గిరస ఉత్తమాఃసువర్గం లోకమాయన్। స్వాదేవ యజమాన
సువర్గం లోకమేతి, ఇతి।

చాత్వాలే = చాత్వాలమందు, నిమితమ్ = నిమితమైన, రథచక్రమ్ = రథచక్రమును, రోహతి = బ్రహ్మ ఎక్కవలెను. అతఃవై = ఈ ఉపరితలమైన రథచక్రమునుండియే, అఙ్గిరసఃఅంగిరో మహర్షులు, ఉత్తమాఃమిక్కిలి పైకి లేచినవారై, సువర్గం లోకమ్ = స్వర్గ లోకమును, ఆయన్ = పొందిరి. యజమానఃయజమానుఁడు, స్వాదేవ = వ్యవధానము లేకుండనే, సువర్గం లోకమ్ = స్వర్గ లోకమును, ఏతి = పొందుచున్నాఁడు.

ఇచట రథచక్రారోహణము విధించఁబడుచున్నది. చాత్వాలమందు నిమితమైన రథచక్రమును బ్రహ్మ అధిరోహించవలెను. పూర్వము అంగిరసులు (మహర్షులు) ఈ ఉపరితలమైన రథచక్రమునుండియే మిక్కిలి పైకి లేచినవారై స్వర్గ లోకమును పొందిరి. దీనివలన యజమానుఁడు వ్యవధానము లేకుండనే స్వర్గమును పొందును.

అవేష్టయతి। వజ్రో వై రథఃవజ్రేణైవ దిశోఽభిజయతి (౧), ఇతి।

అవేష్టయతి = ఊర్ధ్వకాష్ఠాగ్రమందు స్థాపితమైనదియు, బ్రహ్మ యెక్కినదియునగు రథచక్రమును మూఁడు మాఱులు ప్రదక్షిణముగ త్రిప్పవలెను. రథఃరథము, వజ్రఃవై = వజ్రమే. వజ్రేణైవ = వజ్రముచేతనే, దిశఃదిక్కులను, అభిజయతి = అంతటను జయించినవాఁడగుచున్నాఁడు.

చాత్వాలమందు భూమియందు స్థాపితమైన కాష్ఠముయొక్క అగ్రభాగమున ఉంచఁబడిన రథచక్రమును బ్రహ్మ ఎక్కవలెనని పూర్వము చెప్పఁబడినది. బ్రహ్మ ఆరోహించిన ఆ రథచక్రమును మూఁడు మాఱులు ప్రదక్షిణముగ త్రిప్పవలెను. రథము వజ్రాంశ మగుటవలన వజ్రాయుధ రూపమే. ఇందువలన తిరుగుచున్న వజ్రరూప రథచక్రముచే సర్వదిక్కుల భయము కలుగును. ఇచట రథచక్రముయొక్క అవేష్టనము విధించఁబడినది.

వాజినాగ్ం సామ గాయతే। అన్నం వై వాజఃఅన్నమేవావరున్ధే, ఇతి।

వాజినామ్ = అన్నార్థుల సంబంధియైన, సామ = సామమును, గాయతే = గానము చేయవలెను. అన్నం వై = అన్నమే, వాజఃవాజ శబ్దార్థము. అన్నమేవ = అన్నమునే, అవరున్ధే = పొందుచున్నాఁడు.

అన్నార్థులకు సంబంధించిన సామవిశేషమును బ్రహ్మ గానముచేయవలెను. అన్నమే వాజ శబ్దార్థము. కనుక దీనిచే యజమానుఁడు అన్నమును తప్పక పొందును. ఇచట సామగానము విధించఁబడినది.

వాచో వర్ష్మ దేవేభ్యోఽపాక్రామత్। తద్వనస్పతీన్ప్రావిశత్। సైషా వాగ్వనస్పతిషు వదతి। యా దున్దుభౌ। తస్మాద్దున్దుభిఃసర్వా వాచోఽతివదతి, ఇతి।

వాచఃవాగ్దేవతయొక్క, వర్ష్మ = నాదాత్మకమైన ప్రధాన శరీరము, దేవేభ్యఃదేవతలనుండి, అపాక్రామత్ = తొలఁగిపోయెను. తత్ = అది, వనస్పతీన్ = వనస్పతులను, ప్రావిశత్ = ప్రవేశించెను. యా = ఏ వాక్కు, దున్దుభౌ = దుందుభియందు, వదతి = ధ్వనించుచున్నదో, సా ఏషా వాక్ = ఆ యా వాక్కు, వనస్పతిషు = వనస్పతులందు, వదతి = ధ్వనించుచున్నది. తస్మాత్ = ఆ ప్రదేశమునుండి, దున్దుభిఃదుందుభి, సర్వాఃవాచఃసర్వ మనుష్య వాక్కులను, అతివదతి = అతిక్రమించి ధ్వనిని చేయుచున్నది. దుందుభి = భేరి యను వాద్య విశేషము.

దుందుభిభూతమును విధించుటకై ముందుగా ఇచట ఆ దుందుభి ధ్వని ప్రస్తుతించఁబడుచున్నది. వాగ్దేవతయొక్క నాదాత్మకమైన ప్రధాన శరీరము దేవతలనుండి తొలఁగి పోయి వనస్పతుల (చెట్ల)యందు ప్రవేశించెను. చెట్లయందు ధ్వనించుచున్న ఆ వాక్కే దుందుభి. ఆ ప్రదేశమునుండి దుందుభి సర్వమనుష్యుల వాక్కుల నతిక్రమించి ధ్వనిని చేయుచున్నది.

7. మంత్రము : దున్దుభీ న్సమాహ్వన్తి ।పరమా వా ఏషా వాక్ (౨) ।యా దున్దుభౌ ।పరమయైవ వాచా కురాం వాచ మవరున్ధే । అథో వాచ ఏవ వర్ష్మ యజమానో కవరున్ధే, ఇతి ।

అర్థము : దున్దుభీన్=దుందుభులను, సమాహ్వన్తి=బాగుగ అంతటను మ్రోయించవలెను. దున్దుభౌ=దుందుభియందు, యా=ఏ వాక్కు (ధ్వని), అస్తి=కలదో, ఏషా=ఇది, పరమా వాక్ వై=ఉత్తమమైన వాక్కు కదా!. పరమయైవ వాచా=ఉత్తమ వాక్కుచేతనే, అవరాం వాచమ్=అవర వాక్కును, అవరున్ధే=పొందుచున్నాఁడు. అథో=మఱియు, యజమానుఁడు, వాచః=వాగ్దేవతయొక్క, వర్ష్మ=నాదాత్మకమైన ప్రధాన శరీరమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట దుందుభియొక్క ఆహూతము (మ్రోయింపఁట) విధించఁబడుచున్నది. దుందుభులను (భేరులను) బాగుగ అంతటను మ్రోయించవలెను. ''ఇన్ద్రాయ వాచం వదతేన్ద్రం వాజం జాపయతేన్ద్రో వాజ మజయిత్'' = 'ఓ బ్రాహ్మణులారా! యజమానునకై ఆశీర్వాద రూపమైన వాక్కు నుచ్చరింపుఁడు. అన్నము విషయమున యజమానునకు జయమును కలుగఁజేయుఁడు.' అను వాజపేయ రథధావన మంత్రములోని యీ మంత్రమునకు అవసరంబులు ఇచట వినియోగమును చెప్పియుండిరి. అనఁగా ఈ మంత్రమునే దుందుభి ననుమంత్రించుచుండఁగా సభ్యులైన బ్రాహ్మణులు దుందుభిని మ్రోయించవలెనని యర్థము. దుందుభి వాక్కు ఉత్కృష్ట మైనది. పరమ వాక్కుచేతనే అవర వాక్కును పొందును. మఱియు యజమానుఁడు వాగ్దేవియొక్క నాదాత్మకమైన ప్రధాన శరీరమును పొందును.

8. మంత్రము : ఇన్ద్రాయ వాచం వదతేన్ద్రం వాజం జాపయతేన్ద్రో వాజ మజయి దిత్యాహ।ఏష వా ఏతర్హీన్ద్రః ।యో యజతే।యజమాన ఏవ వాజ ముజ్జయతి, ఇతి ।

అర్థము : ''ఇన్ద్రాయ వాచం.....వాజ మజయిత్'' ఇతి అహ = 'సభ్యులైన ఓ బ్రాహ్మణులారా! యజమానునకై అశీర్వాద వాక్కునుచ్చరింపుఁడు. అన్నము విషయమున యజమానునకు జయమును కలుగఁజేయుఁడు' అని శ్రుతి చెప్పినది. యః=ఏ పురుషుఁడు, యజతే=యాగము చేయుచున్నాఁడో, ఏతర్హి=ఈ యాగ లక్షణ పరమైశ్వర్య యోగమువలన, ఏషః వై=ఈ యాగకర్తయే, ఇన్ద్రః=ఇంద్ర శబ్ద వాచ్యుఁడు. యజమానః ఏవ=యజమానుఁడే, వాజమ్=అన్నమును, ఉజ్జయతి=ఉత్కర్షముగ జయించుచున్నాఁడు.

తాత్పర్యము : 'ఇన్ద్రాయ వాచమ్' అను మంత్రమునందలి 'ఇంద్ర' పదమును, 'వాజ మజయిత్' అను పదములను ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించుచున్నది. (మంత్ర తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది.) ''ఇది=పరమైశ్వర్యే'' అను ధాతువు నుండి ఇంద్ర శబ్దము పుట్టినది. పరమైశ్వర్యవంతుఁడు ఇంద్ర శబ్దార్థము యాగము చేయుచున్న యజమానునకు యాగ లక్షణమైన పరమైశ్వర్యము కలదు కనుక మంత్రమునందలి ఇంద్ర శబ్దమునకు యాగకర్తయైన యజమానుఁడని ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది. మఱియు 'వాజమ్ అజయిత్' అను పదములకు యజమానుఁడే అన్నమును ఉత్కర్షముగ జయించునని వ్యాఖ్యానించినది.

9. మంత్రము : సప్తదశ ప్రవ్యాధావాజిం ధావన్తి ।సప్తదశగ్ం స్తోత్రం భవతి ।సప్తదశ సప్తదశ దీయన్తే (౩) ।సప్తదశ ప్రజాపతిః ।ప్రజాపతేరాప్త్యై, ఇతి ।

అర్థము : సప్తదశ=పదునేడు, ప్రవ్యాధాన్=ప్రవ్యాధములను ఆజిమ్=అవధి ప్రదేశమును గూర్చి, ధావన్తి=రథారూఢులు పరుగెత్తవలెను. సప్తదశం స్తోత్రమ్=సప్తదశ నామమైన స్తోత్రము, భవతి=అనుష్ఠేయము కావలెను. సప్తదశ సప్తదశ దీయన్తే=రథాదులు పదునేడు పదునేడు చొప్పున దక్షిణగా ఈయఁదగినవి. ప్రజాపతిః=ప్రజాపతి, సప్తదశః=సప్తదశ నామకుఁడు,

ఇచట రథారూఢుల ధావనము, సప్తదశస్తోత్రము, దక్షిణ అను మూఁడు విధేయములు విధించఁబడుచున్నవి. 1) సప్తదశ ప్రవ్యాధముల ప్రదేశములయొక్క అంతమున స్థాపించఁబడిన ఔదుంబరి శాఖలోఁ గూడిన అవధి రూపమైన ఆజి వంజరు రథారూఢులు పరుగెత్తవలెను. 2) ఈ వాజపేయమునందు సామవేద ప్రసిద్ధమైన స్తోత్రము సప్తదశ సంఖ్యా కావృత్తి యుక్తము కావలెను. 3) పదునేడేసి రథాదుల దక్షిణల నీయవలెను. ప్రజాపతి సప్తదశ నామకుఁడు కనుక ఇతి ప్రజాపతియొక్క ప్రాప్తి కగును. 'రథములు, అనస్సులు (బండ్లు) అశ్వములు, ఏనుఁగులు, నిష్కములు, మాడలు (బంగారము లేక వెండి నాణెములు), దాసీజనులు, మేఁకలు, గొఱ్ఱెలు, వస్త్రములు, గో శతములు' అనునవి రథాది ద్రవ్యములు. వీనిలో ఒక్కొక్క ద్రవ్యమును పదునేడేసి చొప్పున దక్షిణగా నీయవలెను. ప్రజాపత్యేణ=బలాధ్యేన విధ్యర్థేన=ముచ్యన్తే బాణాః యావత్పరిమాణేషు దేశభేషు తావత్పరిమాణా దేశాः ప్రవ్యాధాः । తే చ సప్తదశ సంఖ్యాకాः । తేషు మన్త్రేకవధిత్వ ద్యోతనాయ కాని దౌంబరీ శాఖా నిఖన్యన్తే, తత్కాష్ఠయుక్తోకవధిः ఆజిः । తత్పర్యన్తం రథారూఢా ధావేయురితి విద్యారణ్య భాష్యమ్.

11. మంత్రము : అర్వాఁసి సప్తిరసి వాజ్యసీత్యాహ।అగ్నిర్వా అర్వా ।వాయుः సప్తిः ।ఆదిత్యో వాజీ ।ఏతాభిరేవాస్యై దేవతాభి ర్దేవరథం యునక్తి, ఇతి ।

అర్థము : ''అర్వాఁసి సప్తిరసి వాజ్యసి'' ఇతి ఆహ = 'ఓ దక్షిణపు వైపున ఉన్న అశ్వమా! నీవు అర్వన్ జాతికి చెందినదాన వగుచున్నావు. మధ్యమమున ఉన్న ఓ అశ్వమా! నీవు సప్తి జాతికి చెందిన దాన వగుచున్నావు. ఓ ఉత్తరపు వైపున ఉన్న అశ్వమా! నీవు వాజి జాతికి చెందినదాన వగుచున్నావు' అని రథ ధావన మంత్రములోని మంత్రము చెప్పినది. అర్వా=అర్వన్ జాతీయమైన అశ్వము, అగ్నిః వై=అగ్నిదేవతా స్వరూపమే, సప్తిః=సప్తి జాతీయమైన అశ్వము, వాయుः=వాయు దేవతా స్వరూపము. వాజీ =వాజి జాతీయమైన అశ్వము, అదిత్యः=అదిత్య దేవతా స్వరూపము. (అధ్వర్యుः=అధ్వర్యుఁడు,) అస్మై=ఈ యజమానునికొఱకు, ఏతాభిः దేవతాభిः ఏవ=ఈ అగ్న్యాది దేవతలతోనే, యునక్తి = రథమును పూన్చినవాఁ డగుచున్నాఁడు.

అర్వన్ సప్తి వాజి జాతీయములైన మూఁడు అశ్వములు ఇచట అగ్న్యాది దేవతా త్రయ రూపమున స్తుతింపఁబడినవి. ఇటువంటి అశ్వములతో పూన్చిన రథమును అధ్వర్యుఁడు ఈ యజమానునికొఱకు అగ్ని వాయ్వాదిత్య దేవతలతోనే రథమును పూన్చినవాఁ డగుచున్నాఁడు. పంచమానువాకమునందు 'యజుషా యునక్తి' అనుచోట ''వాయుర్వా ఏత్వా'' అను యజుస్సు (మంత్రము) విహితమైనది.

11. మంత్రము : ప్రష్టివాహినం యునక్తి ।ప్రష్టివాహీ వై దేవరథः ।దేవరథ మేవాస్మై యునక్తి (౪), ఇతి ।

అర్థము : ప్రష్టివాహినమ్=మూఁడు పాదములతోఁ గూడిన భోజన పాత్రము వంటి అశ్వత్రయముతో వహించునట్టి రథమును, యునక్తి=మూఁడు అశ్వములతో పూన్చవలెను. దేవరథः=దేవరథము, ప్రష్టివాహీ వై=ప్రష్టివాహియే, దేవరథమేవ=దేవరథమునే, అస్మై=ఈ యజమానుని కొఱకు, యునక్తి=పూన్చినవాఁ డగుచున్నాఁడు.

ఇచట రథయోగము విధించఁబడుచున్నది. మూఁడు కాళ్లతో కూడిన భోజన పాత్రముయొక్క ఆధారము ప్రష్టి యనఁబడును. అట్టి ప్రష్టివలె మూఁడు అశ్వములచే వహించియుండు రథమును పూర్వము స్తుతించఁబడిన అర్వ సప్తి వాజులనెడి మూఁడు అశ్వములతో అధ్వర్యుఁడు పూన్చవలెను. వామ దక్షిణాశ్వముల మధ్యమున రెండు కాఁడులను చాఁచి ఆ రెండింటియొక్క మధ్యమున సప్తిజాతీయమైన అశ్వమును పూన్చవలెనని విద్యారణ్యమున వివరించఁబడినది. దేవరథము ప్రష్టవాహియే. కావున ప్రష్టవాహియైన రథమును పూన్చిన అధ్వర్యుఁడు ఈ యజమానునికొఱకు దేవరథమునే పూన్చినవాఁ డగును.

12. మంత్రము : వాజినో వాజం ధావత కాష్ఠాం గచ్ఛతేత్యాహ।సువర్గో వై లోకః కాష్ఠా।సువర్గమేవ లోకం యన్తి, ఇతి।

అర్థము : ''వాజినో వాజం ధావత కాష్ఠాం గచ్ఛత'' ఇతి ఆహ. ''వాజినో వాజం ధావత మరుతాం ప్రసవే జయత వియో[illegible] మిమీధ్వ మధ్వనః స్కభ్నీత కాష్ఠాం గచ్ఛత'' అను రథ ధావన మంత్రములలోని మంత్రమునకు ఈ బ్రాహ్మణము దామ్నాతమైన 'వాజినో వాజం.....గచ్ఛత' అను భాగము ప్రతీకము. 'ఓ అశ్వములారా! అన్నమును సంపాదించి త్వరితగతి శీఘ్రముగ పరుగిడుఁడు. దేవతల యనుజ్ఞచే అన్నమును సంపాదించుఁడు. బహుయోజనముల దూరమును శీఘ్రముగ పరుగిడుటచే అల్పయోజన దూరమునుగఁ జేయుఁడు. మార్గాంతమును పొందుఁడు' అని ఆ మంత్రము చెప్పినది. కాష్ఠా=మార్గ సమాప్తి, సువర్గః లోకః వై=స్వర్గ లోకమే. సువర్గమేవ లోకమ్=స్వర్గ లోకమునే, యన్తి=పొందుచున్నారు.

తాత్పర్యము : ఈ బ్రాహ్మణము 'వాజినో వాజమ్' అను మంత్రమునొక్క ప్రథమ భాగమును ప్రతీకముగా గ్రహించి చతుర్థ భాగ మందలి కాష్ఠా శబ్దమును వ్యాఖ్యానించుచున్నది. అర్థమునందు మంత్ర తాత్పర్యము వివరించఁబడినది. కాష్ఠ యనఁగా దేవలోకమునకుఁబోవు మార్గముయొక్క సమాప్తి. మార్గ సమాప్తి స్వర్గలోకమే. 'మార్గసమాప్తిని పొందుఁడు' అని రథముపైని ఉన్న అధ్వర్యుఁడు అశ్వములను హెచ్చరించుటవలన ఆ యశ్వములు స్వర్గలోకమునే పొందుచున్నవని యర్థము.

13. మంత్రము : సువర్గం వా ఏతే లోకం యన్తి।య ఆజిం ధావన్తి, ఇతి।

అర్థము : యే=ఏ అశ్వములు, ఆజిమ్=ఆజిని, యన్తి=పొందుచున్నవో, ఏతే=ఈ యశ్వములు, సువర్గం లోకంవై=స్వర్గ లోకమునే, యన్తి=పొందుచున్నవి.

తాత్పర్యము : ఏ యశ్వములు (ఎవరు) ఆజిని పొందుచున్నవో (ఆజిని గూర్చి పోవుచున్నారో,) ఈ యశ్వములు (వీరు) స్వర్గ లోకమునే పొందుచున్నవి. స్వర్గ లోకమును గూర్చియే పోవుచున్నారు. ఇచట దిగ్విశేషమును విధించుటచే ఇది ప్రస్తుతించుచున్నది.

14. మంత్రము : ప్రాఞ్చో ధావన్తి।ప్రాజీవ హి సువర్గో లోకః, ఇతి।

అర్థము : ప్రాఞ్చః=పూర్వాభిముఖములై, ధావన్తి=పరుగిడవలెను. సువర్గః లోకః=స్వర్గలోకము, ప్రాజీవ హి=పూర్వదిగ్వర్తియే కదా!

తాత్పర్యము : రథాశ్వములు తూర్పు దిక్కున కభిముఖముగ పరుగిడవలెను. స్వర్గము ఐంద్రము (ఇంద్రపాలితము) కనుక ను, ఇంద్రుఁడు తూర్పు దిక్కున రథపతి కనుకను స్వర్గ లోకము తూర్పు దిక్కునందే యున్నది. ఇచట దిగ్విశేషము విశేషమైనది.

15. మంత్రము : చతసృభి రనుమన్త్రయతే।చత్వారి ఛన్దాగ్ంసి।ఛన్దోభి రేవైనా సువర్గం లోకం గమయతి (గ), ఇతి।

అర్థము : చతసృభిః=నాలుగు ఋక్కులచే, అనుమన్త్రయతే=పరుగిడునట్టి రథమును అనుమంత్రించవలెను. ఛన్దాగ్ంసి=గాయత్ర్యాది ఛందస్సులు, చత్వారి=నాలుగు. ఛందోభిరేవ=ఛందస్సులచేతనే, ఏనా (న)=ఈ రథములను, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, గమయతి=పొందించుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట పరుగిడునట్టి రథములకు అనుమంత్రణము విధించఁబడుచున్నది. 1)''వాజే వాజేఽవత'', 2)''శ ఏ అర్వన్త్సు హవనశ్రుతా'', 3)''మిత్రద్రవః సహస్రసా'', 4)''దేవతాతా మిత్రద్రవః'' అను నాలుగు ఋక్కులచే అధ్వర్యుఁడు

పరుగిడునట్టి రథములను అనుమంత్రించవలెను. బౌధాయన మహర్షి వీనిలో రెండవ ఋక్కును, మూఁడవ ఋక్కును ఒక్కటిగాఁ జేసి ''ఏష స్య వాజీ శిపణిమ్'' అను ఋక్కును నాల్గవ ఋక్కునుగా సమన్వయించియుండెను. ఈ ఋక్కులు వాజపేయ రథ ధావన మంత్రములలోనివి. ఈ నాలుగును సంహితయందు ఆ ప్రకరణమునందే వ్యాఖ్యానించఁబడినవి. గాయత్ర్యాది ఛందస్సులు నాలుగు. అనుమంత్రించిన అధ్వర్యుఁడు చతుష్ట్వ సంఖ్యా సామ్యముచే ఛందస్సులచేతనే ఈ రథములను స్వర్గమును పొందించినవాఁ డగును. గాయత్రి, త్రిష్టుప్పు, జగతి, అనుష్టుప్పు అనునవి ఆ నాలుగు ఛందస్సులు.

16. మంత్రము : ప్ర వా ఏతే కస్మాల్లోకాచ్చ్యవన్తే (న్తే)।య ఆజిం ధావన్తి।ఉదఞ్చ్ అవర్తన్తే। అస్మాదేవ తేన లోకాస్తయన్తి, ఇతి।

అర్థము : యే=ఏ రథములు, ఆజిమ్=ఆజిని గూర్చి, ధావన్తి=పరుగిడుచున్నవో, ఏతే=ఇవి, అస్మాత్ లోకాత్=ఈ లోకమునుండి, ప్రచ్యవన్తే వై=ప్రకర్షముగ జారిపోవుచున్నవి కదా! ఉదఞ్చ్=ఉత్తరాభిముఖముగ, అవర్తన్తే=తిరుగవలెను. తేన=ఆ అవర్తనముచే, అస్మాత్ లోకాదేవ=ఈ భూలోకమునుండియే, నయన్తి=పొందించుచున్నవా రగుచున్నారు.

తాత్పర్యము : ఆజిని గూర్చి పరుగిడుచున్న యీ రథములు ఈ భూ లోకమునుండి జారిపోవుచున్నవే యగుచున్నవి. ఈ రథములు ఉత్తరాభిముఖముగ తిరుగవలెను. ఆ ఆవర్తనముచే రథారూఢులు రథములను ఈ భూ లోకమునుండియే తీసికొని పోవువారగుదురు. ఇచట ఉత్తరాభిముఖముగ అవృత్తి విధించబడినది.

17. మంత్రము : రథవిమోచనీయం జుహోతి ప్రతిష్ఠిత్యై, ఇతి।

అర్థము : ప్రతిష్ఠిత్యై=అశ్వముల ప్రతిష్ఠకై, రథవిమోచనీయమ్=రథమును విడుచుటకు సంబంధించిన హవిస్సును, జుహోతి=హోమము చేయవలెను.

తాత్పర్యము : ఇచట రథవిమోచనీయ హవిర్హోమము విధించఁబడుచున్నది. ఆ హోమము చేయునపుడు ''ఆ మా వాజస్య ప్రసవో జగమ్యాదా ద్యావాపృథివీ విశ్వశంభూ। ఆ మా SSగన్తా పితరా మాతరా చా SSమా సోమో అమృతత్వాయ గమ్యాత్''= 'అన్నోత్పత్తి నా దగ్గఱకు వచ్చుగాక. ద్యావాపృథువులు జగత్తునకు సుఖము కలుగవలెనని భావించుచున్నవై నాయొద్దకు వచ్చుగాక. నా తండ్రియు, తల్లియు చిరకాలముండుటవై నాయొద్దకు వత్తురుగాక. మఱియు సోమదేవత నాకు చేవతాజన్యనిమిత్తమై నా దగ్గఱకు వచ్చుగాక.' అను మంత్రమును పఠించవలెను. రథవిమోకముచే అశ్వములకు అయాసమును పోఁగొట్టి స్వయముగ యజమానుఁడు ప్రతిష్ఠితుఁ డగును.

18. మంత్రము : ఆ మా వాజస్య ప్రసవో జగమ్యాదిత్యాహ।అన్నం వై వాజః।అన్నమేవావరున్ధే, ఇతి।

అర్థము : 'ఆ మా వాజస్య ప్రసవో జగమ్యాత్' ఇతి ఆహ='అన్నోత్పత్తి నా దగ్గఱకు వచ్చుగాక' అని రథవిమోచనీయ హోమ మంత్ర ప్రథమ పాదము చెప్పినది. అన్నం వై=అన్నమే, వాజః=వాజ శబ్దార్థము. తేన=ఆ కారణముచే, యజమానః=యజమానుఁడు, అన్నమ్=అన్నమును, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట రథవిమోచనీయ హోమ మంత్రమునందలి వాజప్రసవోక్తికి అభిప్రాయమును శ్రుతి వివరించుచున్నది. 'వాజస్య ప్రసవః మా ఆ జగమ్యాత్'='అన్నముయొక్క ఉత్పత్తి నన్నుఁ గూర్చి వచ్చుగాక' అని మంత్ర భాగము చెప్పినది. అన్నమే వాజ శబ్దార్థము కనుక యజమానుడు నిశ్చయముగ అన్నమును పొందును.

19. మంత్రము : యథాలోకం వా ఏత ఉజ్జయన్తి।య ఆజిం ధావన్తి (ఒ), ఇతి।

అర్థము : యే=ఏ రథారూఢులు, ఆజిమ్=ఆజిని గూర్చి, ధావన్తి=పరుగిడుచున్నారో, ఏతే=వీరు, యథాలోకం వై=యథాస్థానమునే, ఉజ్జయన్తి=ఉత్కర్షముగ జయించుచున్నారు.

తాత్పర్యము : ఇతరములైన పదునాఱు రథములతో పరుగిడుచున్నవారికి కృష్ణల దానమును విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది. అజిని గూర్చి పరుగిడుచున్న ఇతర రథములలో ఉన్నవారు తాము ఏ యే స్థానమునందు పరుగిడుచున్నారో, ఆ యా స్థానములను ఉత్కర్షముగ జయింతురు.

20. మంత్రము : కృష్ణలం కృష్ణలం వాజస్యధ్యఁ్ష ప్రయచ్ఛతి । యమేవతే వాజం లోక ముజ్జయన్తి । తం పరికీయావరున్ధే, ఇతి ।

అర్థము : వాజస్యధ్యఁ్షః=అన్నము నుద్దేశించి పరుగిడునట్టి రథాంతర వర్తులైనవారికొఱకు, కృష్ణలం=కృష్ణలమ్=ఒక్కొక్క కృష్ణలమును (యవత్రయ పరిమిత సువర్ణమును), ప్రయచ్ఛతి=యజమానుఁడు ఒసఁగవలెను. తే=ఆ రథాంతరములందు ఉన్నవారు, యం వాజం లోకమేవ=ఏ అన్నమును, స్థానమునే, ఉజ్జయన్తి=ఉత్కర్షముగ జయించుచున్నారో, తమ్=ఆ సంపాదితమైన అన్నమును, స్థానమును, పరికీయ అవరున్ధే =స్వాధీనము చేసికొనుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట కృష్ణల దానము విధించఁబడుచున్నది. కృష్ణల మనఁగా మూఁడు యవగింజల పరిమాణము గల బంగారము. యజమానుఁడు మంత్రయుక్తమైన రథము నారోహించవలెనని, వాజస్యతులు పదునాఱుగురు పదునాఱు రథములనారోహించవలెనెనియు ''యజుర్యుక్తం యజమాన ఆరోహతి'' అను సూత్రము తెలియఁజేయుచున్నది. వాజస్యతులనఁగా అన్నము నుద్దేశించి పరుగిడువారు. యజమానుఁడు అట్టి వాజస్యతులకు ఒక్కొక్కనికి ఒక్కొక్క కృష్ణలము చొప్పున బంగారము నీయవలెను. కృష్ణల దానముచేత యజమానుఁడు ఆ వాజస్యతులు (రథాంతర వర్తులు) సంపాదించుకొనిన అన్నమును, నివాస స్థానమును స్వాధీనము చేసికొనును.

21. మంత్రము : ఏకధా బ్రహ్మణ ఉపహరతి । ఏకధైవ యజమానే వీర్యం దధాతి, ఇతి ।

అర్థము : ఏకధా=ఆ కృష్ణలముల నన్నిటిని ఒక్కటిగా, బ్రహ్మణే=బ్రహ్మ యను ఋత్విజునికొఱకు, ఉపహరతి=దానము చేయవలెను. (బ్రహ్మే=బ్రహ్మ,) యజమానే =యజమానునియందు, ఏకధైవ=ఒక్కటిగానే, వీర్యమ్=తేజమును, దధాతి=స్థాపించుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వోక్తములైన పదునాఱు కృష్ణలములను మఱల తీసుకొని ఒక్కటిగాఁ జేసి యజమానుఁడు ఆ బంగారమును బ్రహ్మ యను ఋత్విజునకు దానము చేయవలెను. ఆ దానమును గ్రహించిన బ్రహ్మ యజమానునియందు ఒక్కమాఱే తేజమును స్థాపించినవాఁ డగును.

22. మంత్రము : దేవా వా ఓషధీష్వాజిమయుఃతా బృహస్పతి రుదజయత్ । స నీవారా న్నిరవృణీత । తన్నీవారాణాం నీవారత్వమ్, ఇతి ।

అర్థము : దేవాఃదేవతలు, ఓషధీషుఃఓషధుల విషయమై, అజిమ్=అజినిఁ గూర్చి, అయుఃవై=వెళ్లిరి కదా! తాఃఆ ఓషధులను, బృహస్పతిఃబృహస్పతి, ఉదజయత్=ఉత్కర్షముగ జయించెను. సఃఆ బృహస్పతి, నీవారాన్=నీవార ధాన్యములను, నిరవృణీత =ఇతరములైన ఓషధులనుండి నిష్కర్షించి వరించెను, తత్=నిష్కర్షించి వరించుటవలన, నీవారాణామ్=తనంతనే పండెడి వరిధాన్యమునకు, నీవారత్వమ్=నీవార మనెడి పేరు, అభవత్=అయినది. నీవారము=విత్తక పండెడు దూసర్లు మొదలగు తృణధాన్యము (తనంతనే పండెడి వరిధాన్యము).

తాత్పర్యము : పూర్వము ప్రథమమున వాజపేయ యాగమునకై అజినిఁ గూర్చి పరుగిడిన బృహస్పతికి జయము కలిగిన విధమునే ఇప్పుడు కూడ ఓషధులందు సారమును స్వీకరించుటకై దేవతలు అజినిఁ గూర్చి పరుగిడిన దేవతలలో బృహస్పతి జయమును పొంది ఓషధులలో నీవార ధాన్యమును ఇతరములైన ఓషధులకంటె సారమైనదిగా నిశ్చయించి (నిష్కర్షించి) వరించెను. బృహస్పతి నిష్కర్షించి వరించుటవలన ఆ ధాన్యమునకు నీవార మనెడి నామ మేర్పడినది. దానిని విధించుటకై యిచట శ్రుతి ప్రస్తుతించినది.

[illegible] : నైవార శ్చరు ర్భవతి (ఇ) । ఏతద్వై దేవానాం పరమ మన్నమ్ । యన్నీవారాఃపరమేణైవాస్మా అన్నాద్యేనావర మన్నాద్య మవరున్ధే, ఇతి ।

[illegible] : నైవారఃనీవార ధాన్య సంబంధియైన, చరుఃచరువు, భవతి=వాజపేయమునందు కావలెను. నీవారాఃయత్=నీవార ధాన్యము ఏదికలదో, తత్=ఇదియే, దేవానామ్=దేవతలకు, పరమమ్=ఉత్కృష్టమైన, అన్నమ్=అన్నము. పరమేణ అన్నాద్యేనైవ=పరమమైన అన్నాద్యముచేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, అవరమ్=వెనుకటిదైన, అన్నాద్యమ్=అన్నమును, అవరున్ధే=(అధ్వర్యుఁడు) సంపాదించుచున్నాఁడు.

[illegible] : ఇచట చరువు విధించఁబడుచున్నది. వాజపేయమునందు నీవార ధాన్య సంబంధియైన చరువు హవ్యముగా నుండవలెను. నీవార ధాన్యము దేవతలకు పరమమైన అన్నము. శాల్యాదులకంటె నీవారములు అత్యంత పవిత్రములు కనుక ఆ నీవారములకు దేవాన్నత్వము సంభవించినదని అర్థము. వాజపేయమునందు నైవార చరువును హవ్యముగా హోమము చేసిన అధ్వర్యుఁడు ఈ వాజపేయ కర్తకొఱకు పరమమైన దేవాన్నముచేతనే అంతకంటె తక్కువదియు, ఇతరములకంటె ఉత్కృష్టమును, రాజామాత్యాదులు భుజించుననదియునగు శ్రేష్ఠాన్నమును సంపాదించినవాఁ డగుచున్నాఁడు.

[illegible] : సప్తదశరావే భవతి । సప్తదశఃప్రజాపతిఃప్రజాపతేరాప్త్యై, ఇతి ।

[illegible] : సప్తదశరావఃచరువు పదునేడు శరావముల పరిమాణము కలదియై, భవతి=ఉండవలెను. ప్రజాపతిఃప్రజాపతి, సప్తదశఃసప్తదశ నామకుఁడు, ఏతత్=ఇది, ప్రజాపతేఃప్రజాపతియొక్క, ఆప్త్యై =ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది. శరావము=మూఁతుడు.

[illegible] : ఇచట చరువునకు పరిమాణము విధించఁబడుచున్నది. వాజపేయమునందలి చరువు పదునేడు శరావముల పరిమాణము కలదిగా ఉండవలెను. ప్రజాపతి సప్తదశ నామకుఁడు. (ఈ విషయము పూర్వము వివరించఁబడినది.) సప్తదశ శరావ పరిమితమైన చరువు ప్రజాపతి ప్రాప్తికి కారణమగును.

[illegible] : క్షీరే భవతి । రుచమేవాస్మిన్ దధాతి, ఇతి ।

[illegible] : (అయం చరుఃఈ పూర్వోక్తమైన చరువు,) క్షీరే=క్షీరమునందు, భవతి=నిష్పన్నమై యుండవలెను. అస్మిన్=ఈ చరువునందు, రుచమేవ=స్వాదుత్వమునే, దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

[illegible] : ఇచట చరు నిష్పాదనోపయుక్తమైన ద్రవ్య విశేషము విధించఁబడుచున్నది. పైనిచెప్పఁబడిన చరువు క్షీరమునందు నిష్పన్నమై యుండవలెను. అనఁగా అధ్వర్యుఁడు చరువును క్షీరములో వండవలెనని యర్థము. ఆ విధముగ చరువును క్షీరమునందు పక్వము చేసిన అధ్వర్యుఁడు ఈ చరువునందు స్వాదుత్వమును స్థాపించినవాఁ డగును.

[illegible] : సర్పిష్వా న్భవతి మేధ్యత్వాయ, ఇతి ।

[illegible] : మేధ్యత్వాయ=యజ్ఞార్హతకొఱకు (పవిత్రతకొఱకు), సర్పిష్వాన్ భవతి=చరువు ఘృతవంతము కావలెను.

[illegible] : పూర్వోక్తమైన చరువు ఘృతవంతము కావలెను. నేతిని దానిపైని పోసినచో అది పవిత్రమై యజ్ఞార్హ మగును. నిష్పన్నమైన చరువునందు ఇచట ఘృతప్లావనము (నేతిలో ముంచుట) విధించఁబడినది. ఈ అభిప్రాయముతోనే అశ్వదేవతల నుద్దేశించి ''అస్య మధ్వఃపిబత మాదయధ్వమ్'' అను మంత్రముయొక్క అర్థము వ్యాఖ్యానించఁబడినది.

27. మంత్రము : బార్హస్పత్యో వా ఏష దేవతయా (ఎ) । యో వాజపేయేన యజతే । బార్హస్పత్య ఏష చరుః, ఇతి ।

అర్థము : యః=ఏ పురుషుఁడు, వాజపేయేన యజతే=వాజపేయ క్రతువు ననుష్ఠించుచున్నాఁడో, ఏషః=ఈ వాజపేయ యా
దేవతయా=దేవతచే, బార్హస్పత్యః వై=బృహస్పతి సంబంధియే. (అతః=ఇందువలన), ఏషః చరుః=ఈ చరు
బార్హస్పత్యః=బృహస్పతి దేవతాకముగా, (కర్తవ్యః=చేయఁదగినది).

తాత్పర్యము : ఇచట చరువునకు దేవత విధించఁబడుచున్నది. వాజపేయయాజికి బృహస్పతి దేవత కనుక వాజపేయమునందు హవిష్కృ
చరువును బృహస్పతి దేవతాకముగాఁ జేయవలెను. ఈ వాజపేయమునందలి బృహస్పతి దేవతాకమైన చరువు
యజుర్వ్యక్కులైన అశ్వములు ఆఘ్రాణించవలెననియు, ఆ చరువు బృహస్పతి భాగ మనియు, అజిధావనము
పూర్వము, అనంతరము రూఢ అఘ్రాణింపఁజేసి ఆ అశ్వముల ఓష్ఠాగ్రములందు అంటిన చర్వంశమును తుడువవలెనని
''వాజినో వాజజితః'' ఇత్యాదికములైన రెండు మంత్రములు (వాజపేయ రథమంత్రములలోనివి) చెప్పినవి.
మంత్రముల వ్యాఖ్యానము నచటనే చూడవలెను.

28. మంత్రము : అశ్వాన్పరిష్యతః సపృషశ్చావఘ్రాపయతి । యమేవ తే వాజం లోక ముజ్జయన్తి । తమేవారున్ధే, ఇతి ।

అర్థము : పరిష్యతః=అజినిఁ గూర్చి పోఁబోవునవియు, సస్రుషః చ=అజినిఁ గూర్చి వెళ్లినవియునగు, అశ్వాన్=అశ్వము
అవఘ్రాపయతి=చరువు నాఘ్రాణింపఁజేయవలెను. తే=ఆ అశ్వములు, యం వాజమేవ=ఏ అన్నమునే, యం లో
ఏ స్థానమునే, ఉజ్జయన్తి=ఉత్కర్షముగ జయించుచున్నవో, తమేవ=ఆ అన్నమును, స్థానమునే, అవరున్ధే=యజమా
పొందుచున్నాఁడు.

తాత్పర్యము : అజినిఁ గూర్చి పోఁబోవునవియు, పోయినవియునైన అశ్వములచే వాజపేయ చరువును ఆఘ్రాణింపఁజేయవలెను.
అశ్వములు ఉత్కర్షముగ జయించిన అన్నమును, స్థానమును యజమానుఁడు పొందును. అజిధావనమునకు పూర్వ
పరములందు అవఘ్రాపణము ఇచట విధించఁబడినది. ఏతదనంతరము అశ్వములనుండి విడఁదీసిన రథము
ననుమంత్రించుటకై ''ఇయం వః సా సత్యా'' అను మంత్రము రథధావన మంత్రములలో ఆమ్నాత మైనది.
రథములారా! మీరు ఇంద్రుని అనుగ్రహముచే బాగుగ అనుష్ఠించిన ఈ అజి ధావన ప్రతిజ్ఞ సత్యమైనది' అని
మంత్రముయొక్క అర్థము.

29. మంత్రము : అజీజిపత వనస్పతయ ఇన్ద్రం వాజం విముచ్యధ్వమితి దున్దుభీ న్విముఞ్చతి । యమేవ తే వాజం లోక మ్మిన్వియం
దున్దుభయ ఉజ్జయన్తి । తమేవారున్ధే (ఎ), ఇతి ।

అభిజయతి వా ఏష వాగ్వీయన్తే కన్యై యునక్తి గమయతి య ఆజిం ధావన్తి భవతి దేవతయా కష్యై ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే తృతీయ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

అర్థము : ''అజీజిపత వనస్పతయ ఇన్ద్రం వాజం విముచ్యధ్వమ్'' ఇతి='ఓ వనస్పతులనుండి పుట్టిన దుందుభులారా! మీ
యాగస్వామిచే అన్నమును సంపాదింపఁజేసిరి. కనుక మీరు మీ బంధనములనుండి విముక్తులు కండు' అను మం
దున్దుభీన్=దక్షిణ వేది శ్రోణియందు (అంచునందు) బంధించి యుంచిన సప్తదశ దుందుభులన
విముఞ్చతి=విడఁదీయవలెను. తే దున్దుభయః=ఆ దుందుభులు, యం వాజమేవ=ఏ అన్నమునే, యం లో

స్థానమును, యమ్ ఇన్ద్రియమ్=ఏ తేజమును, ఉజ్జయన్తి=ఉత్కర్షముగ జయించుచున్నవో (జయించెనో), తమేవ=ఆ
అన్నాదికమునే, అవరున్ధే=యజమానుఁడు పొందుచున్నాఁడు.

తాత్పర్యము : అధ్వర్యుఁడు ''అజీజిపత వనస్పతయః'' అను మంత్రమును పఠించుచు దక్షిణవేది శ్రోణియందు బంధించి యుంచిన
సప్తదశ దుందుభులను బంధనములనుండి విడఁదీయవలెను. దుందుభులు ఉత్కర్షముగ జయించిన అన్నాదికమునే
అధ్వర్యుఁడు యజమానునకై సంపాదించినవాఁ డగును. ''దక్షిణస్యాం వేదిశ్రోణ్యాం సప్తదశ దున్దుభీ న్ప్రయచ్ఛతి''
అని ఆపస్తంబ మహర్షి బంధన ప్రదేశమును తెలియఁజేసెను.

షష్ఠానువాతము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాణ్డే తృతీయ ప్రపాఠకే

సప్తమోఽనువాకః

1. మంత్రము : తార్ప్యం యజమానం పరిధాపయతి । యజ్ఞో వై తార్ప్యమ్ । యజ్ఞేనైవైనగ్ం సమర్ధయతి । దర్భమయం పరిధాపయతి పవిత్రం వై దర్భాః । పూనాత్యేవైనమ్ । వాజం వా ఏషోఽవరురుత్సతే । యో వాజపేయేన యజతే । ఓషధయః ఖలు వై వాజః । యద్దర్భమయం పరిధాపయతి (౧) । వాజస్యావరుద్ధ్యై, ఇతి ।

అవతారిక : షష్ఠానువాకమునందు రథధావన మంత్రములను వ్యాఖ్యానించుచు రథధావనమును విధించినది. ఈ సప్తమానువాకమునందు యూపారోహణ మంత్రములకు బ్రాహ్మణము చెప్పఁబడుచున్నది. ఇందు యూపారోహణము కూడ విధించఁబడుచున్నది.

అర్థము : యజమానమ్=వాజపేయ యాగ కర్తను, తార్ప్యమ్=నేతితో తడిసిన వస్త్రమును, పరిధాపయతి=ధరింపఁజేయుచున్నాఁడు. తార్ప్యమ్=ఘృతార్ద్ర వస్త్రము, యజ్ఞః వై=యజ్ఞ సాధనమగుటచే యజ్ఞమే. (అధ్వర్యుఃఘృతార్ద్ర వస్త్రమును ధరింపఁజేసిన అధ్వర్యుఁడు,) ఏనమ్=ఈ యజమానుని, యజ్ఞేనైవ=యజ్ఞముచేతనే, సమర్ధయతి=సమృద్ధునిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు. దర్భమయమ్=దర్భమయమైన వస్త్రమును, పరిధాపయతి=యజమాన పత్నీదేహమును ధరింపఁజేయుచున్నాఁడు. దర్భాఃదర్భలు, పవిత్రం వై=పవిత్రము లైనవి కదా!, ఏనమ్=ఈ యజమాన పత్నీ దేహమును, పునాత్యేవ=దర్భమయ వస్త్రము పవిత్రముగానే చేయుచున్నది. యఃఏ పురుషుఁడు, వాజపేయేన యజతే=వాజపేయ క్రతువు నిర్వహించుచున్నాఁడో, ఏషఃఈ వాజపేయయాజి, వాజం వై=అన్నమునే, అవరురుత్సతే=పొంద నిశ్చయించుచున్నాఁడు. వాజఃఅన్నము, ఓషధయఃఖలు వై=ఓషధి జన్యమగుటచే ఓషధుల రూపమే కదా! దర్భమయమ్=దర్భమయ వస్త్రమును, పరిధాపయతి యత్=ధరింపఁజేయుచున్నచో, ఏతత్=ఈ దర్భమయ వస్త్ర ధారణము, వాజస్య=అన్నముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట యజమానునకు, యజమాన పత్నికి పరిధాన ద్వయము విధించఁబడుచున్నది. ''అథ యజమానం తార్ప్యం పరిధాపయతి - క్షత్రస్యోల్బమసీ ఇతి । క్షత్రస్య యోనిరసి ఇతి దర్భమయం పత్నీమ్'' అని కల్పసూత్రము. అనగా రాజస్థానీయుఁడైన యజమానునిచే ''క్షత్రస్యోల్బమసి''='ఓ నేతితో తడుపఁబడిన వస్త్రమా! నీవు రాజస్థానీయుఁడైన యజమానునకు ఆవరణ మగుచున్నావు' అను మంత్రమును పఠింపఁజేయుచు అధ్వర్యుఁడు యజమానునకు తార్ప్యవస్త్రమును ధరింపఁజేయవలెను. ఆ విధముగనే ''క్షత్రస్య యోనిరసి''='ఓ దర్భమయ వస్త్రమా! నీవు రాజస్థానీయ పత్నీ శరీరమునకు ఈత నివారణ మగుచున్నావు' అను మంత్రమును పఠింపఁజేయుచు యజమాని పత్నికి దర్భమయ వస్త్రమును ధరింపఁజేయవలెను.

యజ్ఞ సాధన మగుటచే యజ్ఞరూపమే యగును. కనుక అధ్వర్యుఁడు ఈ యజమానుని యజ్ఞముచేతనే సమృద్ధునిగాఁ జేసినవాఁ డగును. దర్భలు పవిత్రములు కనుక దర్భమయ వస్త్రము యజమాన పత్నీ శరీరమును పవిత్రముగాఁ జేయును. అన్నము ఓషధులనుండి యేర్పడుటచే ఓషధులే యగును. దర్భలు ఓషధులలో అంతర్భూతములు. కనుక అన్నప్రాప్తి కోరునట్టి వాజపేయ యాజికి పత్ని ధరించిన దర్భమయ వస్త్రమువలన అన్నప్రాప్తి కలుగును.

జాయ ఏహి సువో రోహేత్యాహ । పత్న్యా ఏవైష యజ్ఞస్యాన్వారమ్భో ఽనవచ్ఛిత్త్యై, ఇతి ।

''జాయ ఏహి సువో రోహ'' ఇతి ఆహ='ఓ పత్నీ! స్వర్గము నధిరోహించుదము. రమ్ము' అని యజమానుఁడు పత్నిని ఆహ్వానించినట్లుగా మంత్రము చెప్పినది. పత్న్యాఃఏవ ఏషఃయజ్ఞస్య అన్వారమ్భఃయజమానునియొక్క యజ్ఞారంభము ననుసరించి పత్నియొక్క యజ్ఞారంభము, అనవచ్ఛిత్త్యై భవతి=యజ్ఞము విచ్ఛిన్నము కాకుండుటకై అగుచున్నది.

''జాయ ఏహి'' ఇత్యాది మంత్రము లన్నియు సంహితయందలి యూపారోహణ ప్రకరణములోనివి. ఆ మంత్రమునందలి 'ఏహి' అను ఆహ్వానమునకు తాత్పర్యమును బ్రాహ్మణము వివరించినది. తాత్పర్యము స్పష్టము.

సప్తదశారత్నిర్యూపో భవతి । సప్తదశఃప్రజాపతిఃప్రజాపతేరాప్త్యై, ఇతి ।

యూపఃయూపస్తంభము, సప్తదశారత్నిఃపదునేడు అరత్నుల పరిమాణము కలదియై, భవతి=ఉండవలెను. ప్రజాపతిఃప్రజాపతి, సప్తదశఃసప్తదశ నామకుఁడు. (ఏతత్=ఈ యూపము సప్తదశారత్ని ప్రమాణము కలిగియుండుట,) ప్రజాపతేఃప్రజాపతియొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

పూర్వమంత్రములచే స్వర్గముగా నిరూపితమైన అరోహణీయ యూపమునకు చోదక ప్రాప్తమైన పరిమాణము నివదించుటకై ఇచట పరిమాణాంతరము విధించఁబడుచున్నది. వాజపేయమునందు ఆరోహణయఁదగిన యూపస్తంభము పదునేడు అరత్నుల పరిమాణము కలిగియుండవలెను. ప్రజాపతి సప్తదశ నామకుఁడు. సప్తదశ సంఖ్యాసామ్యముచే యూపమునకు సప్తదశారత్ని పరిమాణత్వము ప్రజాపతి ప్రాప్తికి సాధన మగును. అరత్ని యనఁగా ఇరువదినాలుగు అంగుళుల పరిమాణము.

తూపరశ్చతురశ్రిర్భవతి, ఇతి ।

(యూపఃయూప స్తంభము,) తూపరఃతూపరము కలదిగాను, చతురశ్రిఃనాలుగు అంచులు కలదిగాను, భవతి=ఉండవలెను.

ఇచట యూపమునకు ఇతర గుణద్వయము విధించఁబడుచున్నది. ఇతర యూపముల కగ్రభాగమున శృంగ స్థానీయమైన కాష్ఠవిశేషము చషాలమును దూర్చుటకై లేశముగా అవశిష్టమై యుండును. అది దీనికి లేదు కనుక ఈ యూపమునకు తూపరత్వము చతురశ్రిత్వమును ఉండవలెను. అష్టాశ్రిత్వము నివదించుటకై యిచట చతురశ్రిత్వము విధించఁబడినది.

గౌధూమం చషాలమ్ । న వా ఏతే వ్రీహయో న యవాఃయద్గోధూమాఃస్యుఃఏవమివ హి ప్రజాపతిఃసమృద్ధ్యై । అథో అముమేవాస్మై లోకమన్నవన్తం కరోతి, ఇతి ।

చషాలమ్=యూపకటకము, గౌధూమమ్=గోధూమ సంబంధిగా, కుర్యాత్=చేయవలెను. గోధూమాఃయత్=గోధూమములు ఏవికలవో, ఏతే=ఇవి, వ్రీహయఃవ్రీహులు, న=కావు. వా=లేదా, యవాఃయవ ధాన్యములు, న=కావు. ఏవమివ=ఈ విధముగ, ప్రజాపతిఃప్రజాపతి, సమృద్ధ్యై హి=సమృద్ధికొఱకు అగుచున్నాఁడు కదా!, అథో=మఱియు, అస్మై=ఈ యజమానునికొఱకు, అముం లోకమేవ=స్వర్గ లోకమునే, అన్నవన్తమ్=అన్నసమృద్ధి కలదిగా, కరోతి=అధ్వర్యుఁడు చేసినవాఁ డగుచున్నాఁడు.

ఇచట చషాల నామకమైన యూప కటకమునకు దారుమయత్వము నివదించుటకై గౌధూమత్వము విధించఁబడుచున్నది.

అరోహణీయమైన యూపమునకు సంబంధించిన చషాలము (యూపకటకము) గోధూమ సంబంధియై యుండవలెను. గోధూమములు వ్రీహులు కాని, యవలు కాని కావు. గోధూమములు వ్రీహులకంటెను, యవలకంటెను ప్రశస్తములైనవి. ఈ విధముగానే ప్రజాపతి ఇతరదేవతలకంటె ప్రశస్తుఁడు కదా! మఱియు చషాలమును గోధూమముగఁ జేయుటకు అధ్వర్యుఁడు గోధూమ సంపత్తిచే ఈ యజమానునికొఱకు అన్నసమృద్ధి కలదిగాఁ జేసినవాఁ డగును. గోధూమములు=గోధుమలు, వ్రీహులు=వడ్లు, యవలు=ధాన్యభేషము, చషాలము=యూపస్తంభమందలి కొన్ని కడియము.

6. మంత్రము : **వాసోభి ర్వేష్టయతి। ఏష వై యజమానః। యద్యూపః। సర్వదేవత్యం వాసః। సర్వాభిరేవైనం దేవతాభిः సమర్ధయతి। అథో ఆక్రమణమేవ తత్కేతుం యజమానः కురుతే। సువర్గస్య లోకస్య సమష్ట్యై, ఇతి।**

అర్థము : వాసోభిः=వస్త్రములచేత, వేష్టయతి=యూపమును చుట్టవలెను. యూపः యత్=యూపము ఏది కంటే, యజమానः=యజమానుఁడు ఏషः వై=ఈ యూపమే. వాసः=వస్త్రము, సర్వదేవత్యమ్=సర్వదేవ దేవతాకము, (అధ్వర్యుः=వస్త్రవేష్టనము చేసిన అధ్వర్యుఁడు,) వీనమ్=ఈ యూపమును (లేదా -యజమానుని), సర్వాభిः దేవతాభిः ఏవ=సర్వదేవతలచేతనే, సమర్ధయతి=సమృద్ధమునుగా (సమృద్ధునిగా) చేసినవాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, యజమానः=యజమానుఁడు, తత్కేతుమ్=ఆ వస్త్రవేష్టనము అను సేతువును, ఆక్రమణమేవ=స్వర్గారోహణముగా (సోపాన సదృశముగా), కురుతే=చేసికొనుచున్నవాఁ డగుచున్నాఁడు. (ఏతత్=ఈ వస్త్రవేష్టనము,) సువర్గస్య లోకస్య=స్వర్గ లోకముయొక్క, సమష్ట్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట యూపమునకు వేష్టనము విధించఁబడుచున్నది. అరోహణీయమైన యూపమును (పదునేడు) వస్త్రములచే చుట్టవలెను. యూపము ఈ యజమానుఁడే. వస్త్రము సర్వదేవ దేవతాకము. కనుక వస్త్రవేష్టనము చేసిన అధ్వర్యుఁడు ఈ యూపమును సర్వదేవతలచేతనే సమృద్ధమునుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు. యూపము యజమానుఁడుగా వర్ణించఁబడుటవలన ఈ యజమానుని సర్వదేవతలచేతనే సమృద్ధునిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు. మఱియు యజమానుఁడు వస్త్రవేష్టనమనెడి ఆ సేతువును స్వర్గారోహణముగా (సోపాన సదృశముగా) చేసికొనుచున్నవాఁ డగుచున్నాఁడు. ఈ వేష్టనము స్వర్గప్రాప్తికి సాధనమగును.

7. మంత్రము : **ద్వాదశ వాజప్రసవీయాని జుహోతి (౩)। ద్వాదశ మాసాः సంవత్సరः। సంవత్సరమేవ ప్రీణాతి। అథో సంవత్సరమేవాత్మన్ ఉపదధాతి। సువర్గస్య లోకస్య సమష్ట్యై, ఇతి।**

అర్థము : ద్వాదశ=పండ్రెండు, వాజప్రసవీయాని=వాజప్రసవీయాహుతులను, జుహోతి=హోమము చేయవలెను. ద్వాదశ మాసాः=పండ్రెండు మాసములు, సంవత్సరः=ఒక సంవత్సరము. (అనేన=ఈ ద్వాదశాహుతుల హోమమునే,) సంవత్సరమేవ=సంవత్సర దేవతను, ప్రీణాతి=అధ్వర్యుఁడు సంతోషపఱచుచున్నాఁడు. అథో=మఱియు, యజమానునికొఱకు, సంవత్సరమేవ=సంవత్సర దేవతనే, ఉపదధాతి=ఉపధానము చేసినవాఁ డగుచున్నాఁడు. (అనేన=ఈ హోమము,) సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, సమష్ట్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ''ఆహవనీయే జుహోత్యన్వారబ్ధే యజమానే వాజిన్ప్రసవశ్చేతి ద్వాదశ స్రువాహుతీः'' =యజమాన ఆరంభమును అన్వారంభము చేయుచుండఁగా ఆహవనీయాగ్నియందు 'వాజిన్ప్రసవశ్చ' అను మంత్రమును పఠించుచు యజమానుఁడు ఆ పండ్రెండు ఆహుతులను హోమము చేయవలెనని కల్పసూత్రము చెప్పినది. ఆ హోమమునే ఈ బ్రాహ్మణము విధించుచున్నది. 'వాజిన్ప్రసవశ్చ' అను మంత్రము యూపారోహణ ప్రకరణమున వ్యాఖ్యానించఁబడినది.

పండ్రెండు వాజప్రసవీయాహుతులను హోమము చేయవలెను. ఆహుతులు పండ్రెండు. పండ్రెండు మాసములు ఒక సంవత్సరమగును. కనుక ద్వాదశ సంఖ్యా సామ్యమునే అధ్వర్యుఁడు సంవత్సర దేవతనే సంతోషపఱచినవాఁ డగును. కేవలము ఈ హోమముచేతనే సంవత్సర దేవతకు ప్రీతి కలుగదు. మఱియు సంవత్సర దేవతనే ఈ యజమానునకు స్వర్గప్రాప్తై ఉపధానము చేసినవాఁ డగుచున్నాఁడు.

8. మంత్రము : **దశభిः కల్పైరోహతి। నవ వై పురుషప్రాణాः। నాభిర్దశమీ। ప్రాణానేవ యథాస్థానం కల్పయిత్వా। సువర్గం లోకమేతి। ఏతావద్వై పురుషస్య స్వమ్ (౪)। యావత్ప్రాణాः। యావదేవాస్యాప్తి। తేన సహ సువర్గం లోకమేతి, ఇతి।**

పదార్థము : దశభిः కల్పైः=దశ సంఖ్యాక కల్ప శబ్దములతోఁ గూడియున్న మంత్రములచే, రోహతి=యజమానుఁడు ఆ యూపము నారోహించవలెను. పురుషప్రాణాः=పురుషునియొక్క ప్రాణములు, నవ వై=తొమ్మిదే. నాభిः=నాభి, దశమీ=పదవది. (అనేన=ఈ దశ సంఖ్యాక కల్పశబ్ద ఘటిత మంత్రపఠన పూర్వకముగ యూపము నారోహించుటచే, యజమానः=యజమానుఁడు,) ప్రాణాన్=ప్రాణములను, యథాస్థానమ్=ఆ యా ప్రాణముల స్థానములందు, కల్పయిత్వైవ=కల్పించియే (ఉంచియే), సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ఏతి=పొందుచున్నాఁడు. ప్రాణాः యావత్=ప్రాణము లెన్నియో, ఏతావత్ వై=ఈ మాత్రమే, పురుషస్య=పురుషునియొక్క, స్వమ్=స్వము (ధనము). అస్య=ఈ యజమానునకు, యావదేవ=ఎంతమాత్రమే, అస్తి=కలదో, తేన సహ=ఆ స్వముతో కూడ, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ఏతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ''దం దశభిः కల్పైः రోహత్యాయుర్యజ్ఞేన కల్పతామ్'' ='ఆ యూపమును దశ సంఖ్యాక కల్ప శబ్దములతోఁ గూడిన ''అయుర్యజ్ఞేన కల్పతామ్'' అను మంత్రమును పఠించుచు యజమానుఁడు ఆ యూపము నధిరోహించవలెనని కల్పసూత్రము చెప్పినది. తన్మంత్ర పఠన పూర్వక యూపారోహణమును ఈ బ్రాహ్మణము విధించుచున్నది. 'ఆయుర్యజ్ఞేన' అను మంత్రము యూపారోహణ ప్రకరణమందు వ్యాఖ్యానించఁబడినది. ఆ మంత్రమునందు 'కల్పతామ్' అను శబ్దములు పది కలవు. మానవునియందు ప్రాణములు తొమ్మిది కలవు. నాభి పదవది. యజమానుఁడు పైని చెప్పినవిధముగ దశసంఖ్యాక కల్పశబ్దోపేత మంత్రమును పఠించుచు యూపారోహణము చేయుటచేత ప్రాణములను వాని వాని స్థానములందు స్థాపించియే స్వర్గ లోకమును పొందును. మానవునకు ఆ ప్రాణములే ధనము (స్వము). ఆ ధనముతోఁ గూడ యజమానుఁడు స్వర్గమును పొందును.

9. మంత్రము : **సువర్దేవాగ్ం అగన్మేత్యాహ। సువర్గమేవ లోకమేతి। అమృతా అభూమేత్యాహ। అమృతమివ హి సువర్గో లోకः। ప్రజాపతేः ప్రజా అభూమేత్యాహ। ప్రాజాపత్యో వా అయం లోకः। అస్మాదేవ తేన లోకాన్నైతి (౫), ఇతి।**

పదార్థము : ''సువర్దేవాగ్ం అగన్మామృతా అభూమ ప్రజాపతేः ప్రజా అభూమ''=(1) మేము స్వర్గస్థులైన దేవతలను పొందితిమి. (2) పొంది దేవతలమైతిమి. (3) కనుటనే ప్రజాపతికి ప్రీతివిషయ ప్రజలమైన మేము ఈ భూ లోకమందు యజ్ఞానుష్ఠాన పరుల మైతిమి' అను ఈ మంత్రమునందు మూఁడు భాగములు కలవు. (యజమానుఁడు రెండు బాహువులను వైతెత్తి స్వర్గప్రాప్తి నభినయించుచు ఈ మంత్రమును పఠించవలెను.) 'సువర్దేవాగ్ం అగన్మ' ఇతి ఆహ=మేము స్వర్గస్థులైన దేవతలను పొందితిమని చెప్పుటచే, (యజమానः=యజమానుఁడు,) సువర్గం లోకమేవ=స్వర్గ లోకమునే, ఏతి=పొందుచున్నాఁడు. ''అమృతా అభూమ''=దేవతలమైతిమని మంత్రములోని రెండవ భాగము చెప్పినది. సువర్గో లోకः=స్వర్గ లోకము, అమృతమివ హి=అమృతము వంటిది కదా!, మరణ రహిత మని యర్థము కావున మరణము లేని దేవతల మైతిమను అర్థము స్పష్ట మగుచున్నది.

''ప్రజాపతేః ప్రజా అభూమ'' ఇతి ఆహ='ప్రజాపతికి ప్రీతివిషయులైన ప్రజలమైన మేము ఈ భూలోకమందు యజ్ఞానుష్ఠాన పరులమైతిమని మంత్ర తృతీయ భాగము చెప్పినది. అయం లోకః=ఈ భూలోకము, ప్రాజాపత్యః వై=ప్రజాపతి సంబంధియే. తేన=ఆ తృతీయ భాగ పాఠముచే, (యజమానః=యజమానుఁడు,) అస్మాత్ లోకాత్=ఈ భూలోకమునుండియే, న ఏతి=సంపూర్ణముగ నిర్గతుఁ డగుట లేదు.

తాత్పర్యము : పై మంత్రమయొక్క మూఁడు భాగములను ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది. తాత్పర్యము అర్థముఁ బ్రవిరించఁబడినది. ఆ మంత్రము యూపారోహణ ప్రకరణములోనిది.

10. మంత్రము : సమహం ప్రజయా సం మయా ప్రజేత్యాహ। ఆశిష మేవైతా మాశాస్తే, ఇతి।

అర్థము : ''సమహం ప్రజయా సం మయా ప్రజా'' ఇతి ఆహ='నేను సంతానముతో కలసికొంటిని. నాతో సంతానము కలయుఁగాక' అని శ్రుతి చెప్పినది. ఏతామ్=దీనిని, ఆశిషమేవ=ఆశీస్సుగానే, ఆశాస్తే=యజమానుఁడు కోరుచున్నాఁడు.

తాత్పర్యము : ''సమహం ప్రజయా'' అను మంత్రమును ఈ బ్రాహ్మణము ఆశీఃపరముగా వ్యాఖ్యానించినది. ఆ మంత్రము యూపారోహణ ప్రకరణములోనిది. తాత్పర్యము స్పష్టము.

11. మంత్రము : ఆసపుటైర్హన్తి। అన్నం వా ఇయమ్। అన్నాద్యేనైవైనగ్ం సమర్ధయన్తి। ఉశిష్టైర్హన్తి। ఏతే హి సాక్షాదన్నమ్। యదూశిషః। సాక్షాదేవైన మన్నాద్యేన సమర్ధయన్తి, ఇతి।

అర్థము : ఆసపుటైః=చవిటి దుమ్ముతో నిండియున్న రావి ఆకుల దొప్పలతో, హన్తి=యూపమునుండి దిగుచున్న యజమానుని కొఱవలెను. ఇయమ్=ఈ చవిటి దుమ్ము, అన్నం వై=అన్నమే. అన్నాద్యేనైవ=అన్నాద్యముచేతనే, ఏనమ్=ఈ యజమానుని, సమర్ధయన్తి=సమృద్ధునిగాఁ జేసినవా రగుచున్నారు. ఉశిష్టైః=చవుడుతో, హన్తి=యజమానుని కొట్టవలెను. ఉశిషాః యత్=ఉశిషము లనునవి (చవుడు) ఏవి కలవో, ఏతే=ఇవి, సాక్షాత్=సాక్షాత్తుగా, అన్నం హి=అన్నము కాగా, సాక్షాదేవ=సాక్షాత్తుగానే, ఏనమ్=ఈ యజమానుని, అన్నాద్యేన=శ్రేష్ఠమైన అన్నముచే, సమర్ధయన్తి=సమృద్ధునిగాఁ జేసినవా రగుచున్నారు.

తాత్పర్యము : ''తమేవ మాసపుటైర్హన్తి - అన్నాయ త్వా, ఇతి పురస్తా దధ్వర్యుఃః, అన్నాద్యాయ త్వా, ఇతి దక్షిణతో బ్రహ్మణే, వాజాయ త్వా, ఇతి పశ్చాద్ధోతా, వాజజిత్యాయై త్వా ఇత్యుత్తరత ఉద్గాతా''='ఓ యజమానుఁడా! అన్నముకొఱకు నిన్ను కొట్టుచున్నానని చెప్పి అధ్వర్యుఁడు తూర్పు దిక్కునుండియు, అన్నాద్యముకొఱకు నిన్ను కొట్టుచున్నానని చెప్పి బ్రహ్మ దక్షిణ దిక్కునుండియు, వాజముకొఱకు నిన్ను కొట్టుచున్నానని చెప్పి హోత పశ్చిమ దిక్కునుండియు, వాజజిత్యకొఱకు నిన్ను కొట్టుచున్నానని చెప్పి ఉద్గాత ఉత్తర దిక్కునుండియు యజమానుని ఆసపుటములతో కొట్టవలెనని కల్ప సూత్రము చెప్పినది.' ''అన్నాయ త్వా'' ఇత్యాదికము యూపారోహణ ప్రకరణములోని మంత్రము. ఆ అధ్వర్యాద్యులైన నలుగురును ప్రాచ్యాది చతుర్దిక్కులనుండి కొట్టవలెనని యర్థము. చవిటి నేలను శ్రవ్యంగా పట్టిన ధూళిని రావియాకులందు సంపుటీకరించవలెను. వానికే ఆసపుటములని పేరు. సామాన్యముగ ప్రాణులు భుజించునది అన్నము. రాజామాత్యాదులు భుజించునది అన్నాద్యము. అందునను అపూపాది విశేషము వాజము. ఆ సమస్తమైన అన్నమును సంపాదించుట వాజజిత్య. ఈ ద్వివిధ హననము క్రమముగ ఈ బ్రాహ్మణము విధించుచున్నది.

చవుడు అధానాది కర్మలకు సాధనమగుటచేతను, పారలౌకికాన్నమును గూర్చి సాక్షాత్సాధనమగుటచేతను అన్నముగాను, అన్నాద్యముగాను చెప్పఁబడినది. కనుక పైని చెప్పినవిధముగ యూపమునుండి దిగుచున్న యజమానుని ఆసపుటములచేతను, డిఉషుల (చవుడు) చేతను కొట్టిన అధ్వర్యాద్యులు ఈ యజమానుని సాక్షాత్తుగనే అన్నాద్యసంపన్నుని సమృద్ధుని చేసినవారగుదురు. ద్వివిధ హననము=1) ఆసపుటములచేత కొట్టుట, 2) డిఉషులచేత కొట్టుట.

ఆసములు=చవిటినేలను శ్రవ్యంగా వచ్చిన ధూళి. డిఉషములు=చవుడు. ''తమాశాస్త్యై రాసపుటై రూషపుటై రుభయైర్వా'' అని ఆపస్తంబులు చెప్పియుండిరి.

ప్ర. ప్ర. : పురస్తా త్ప్రత్యఞ్చం హన్తి (౬)। పురస్తాద్ధి ప్రతీచీన మన్నమద్యతే, ఇతి।

పదార్థం : పురస్తాత్=కొట్టఁబడుచున్న యజమానునకు తూర్పున ఉన్నటువంటి హంత (అధ్వర్యుఁడు), ప్రత్యఞ్చమ్=తన కభిముఖముగ, హన్తి=కొట్టవలెను. (లోకే=లోకమునందు,) పురస్తాత్=పురోభాగమునఁ గల పాత్రమునుండి అన్నమును తీసికొని, ప్రతీచీనమ్=ఆ అన్నము స్వాభిముఖముగ, అద్యతే హి=తినఁబడుచున్నది కదా!

తా. వా. : ఇచట హననమునందు ప్రకార విశేషము విధించఁబడుచున్నది. యజమానునకు పురోభాగమునఁ గల హంత స్వాభిముఖముగ కొట్టవలెను. లోకమునందు భోక్త తనకుఁ బురోభాగమునఁ గల పాత్రమునుండి అన్నమును తీసికొని స్వాభిముఖముగ తినుచున్నాఁడు కదా! ఇచట దృష్టాంతము కూడ చూపఁబడినది.

ప్ర. ప్ర. : శీర్షతో హన్తి। శీర్షతో హ్యన్న మద్యతే, ఇతి।

పదార్థం : శీర్షతః=తలపైని, హన్తి=కొట్టవలెను. అన్నమ్=అన్నము, శీర్షతః=శీర్షమునుండి, అద్యతే హి=తినఁబడుచున్నది కదా!

తా. వా. : తాద్యమాన ప్రదేశ మిచట విధించఁబడుచున్నది. శీర్షము పైని కొట్టవలెను. అన్నము శీర్షమునుండి తినఁబడుచున్నది. కదా! (హననమునకు అన్నప్రాప్తి ఫలముగా పూర్వము చెప్పఁబడినది.)

ప్ర. ప్ర. : దిగ్భ్యో హన్తి। దిగ్భ్య ఏవాస్మా అన్నాద్య మవరున్ధతే, ఇతి।

పదార్థం : దిగ్భ్యః=నాలుగు దిక్కులనుండి, హన్తి=కొట్టవలెను. దిగ్భ్యః ఏవ=దిక్కులనుండియే, అస్మై=ఈ యజమానుని కొఱకు, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, అవరున్ధతే=అధ్వర్యాద్యులు సంపాదించుచున్నారు.

తా. వా. : ఈ బ్రాహ్మణము నాలుగు దిక్కులందు హననమును విధించుచున్నది. నాలుగు దిక్కులనుండి కొట్టవలెను. కొట్టినట్టి అధ్వర్యాద్యులు దిక్కులనుండియే ఈ యజమానునికొఱకు శ్రేష్ఠమైన అన్నమును సంపాదించుచున్నారు.

ప్ర. ప్ర. : ఈశ్వరో వా ఏష పరాఙ్ప్రదహ్యః। యో యూపగ్ం రోహతి; ఇతి।

పదార్థం : యః=ఏ యజమానుఁడు, యూపమ్=యూపమును, రోహతి=ఎక్కుచున్నాఁడో, ఏషః=ఇతఁడు, పరాఙ్=పరలోకమునుండి విముఖుఁడై, ప్రదహ్యః=స్వాత్మను నశింపఁజేయుటకై, ఈశ్వరః వై=సమర్థుఁడే. లేదా - ప్రదహ్యః=ప్రకర్షముగ పోవుటకై, ఈశ్వరః=సమర్థుఁడు. స్వర్గలోకమునుండి తిరిగి రాఁడని యర్థము.

తా. వా. : యజమానుఁడు యూపమునుండి దిగుము క్రింద ఉంచఁబడిన అసందియందు పఱచఁబడిన బస్తాజినమునందుఁ గల శతమాన ప్రమాణమైన హిరణ్యమునందు దక్షిణ పాదము నుంచుచు దిగవలెనని ''అత్రాస్మై ప్రత్యవరోహత ఆసన్దీమ్'' అను కల్ప సూత్రము చెప్పినది. ఆ హిరణ్యమును విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది. యూపము నెక్కుచున్న యజమానుఁడు పరలోకమునుండి విముఖుఁడై స్వాత్మను నశింపఁజేయుటకు సమర్థుఁ డగును. లేదా - ప్రకర్షముగ పోవుటకు సమర్థుఁడు. తిరిగి అవృత్తుఁ డగుట లేదని యర్థము. యజమానుఁడు దిగుచు బస్తాజినమునందు పాదము నుంచునపుడు ''అమృతమసి పుష్టిరసి ప్రజననమసి''='ఓ హిరణ్యమా! నీవు నాశము లేనిదానవు. ఓ బస్తాజినమా! నీవు పుష్టి కలదానవు. కనుకనే బహుసంతానమును కలిగించుచున్నావు.' అను మంత్రమును పఠించవలెను. ఈ మంత్రము యూపారోహణ ప్రకరణము నందలిది. బస్తాజినము=మేఁకతోలు చర్మము.

ప్ర. ప్ర. : హిరణ్య మధ్యవరోహతి। అమృతం వై హిరణ్యమ్। అమృతగ్ం సువర్గో లోకః। అమృత ఏవ సువర్గే లోకే ప్రతితిష్ఠతి, ఇతి।

అర్థము : హిరణ్యమ్ అధి=హిరణ్యమునందు దిగవలెను. హిరణ్యమ్=బంగారము, అమృతం వై=నాశము లేనిది కదా!, [illegible] లోకః=స్వర్గ లోకము, అమృతమ్=నాశము లేనిది. (అతః=ఈ కారణమువలన, అయమ్=బంగారమునిం[illegible] అవరోహించిన యీ యజమానుఁడు,) అమృతే వీవ=నాశము లేనిదియేయైన, సువర్గే లోకే=స్వర్గ లోకమం[illegible] ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ బ్రాహ్మణము హిరణ్యాధ్వరోహమును విధించుచున్నది. హిరణ్యమందు దిగవలెను. హిరణ్యము నాశరహితం కదా! స్వర్గ లోకము నాశము లేనిది. కావున యూపమునుండి హిరణ్యమునందు అవరోహించిన (దిగిన) యజమాని నాశ రహితమే అయిన స్వర్గ లోకమునందు ప్రతిష్ఠితుఁ డగును.

17. మంత్రము : శతమానం భవతి । శతాయుఃపురుషఃశతేన్ద్రియఃఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి ; ఇతి ।

అర్థము : (హిరణ్యమ్=పైని చెప్పఁబడిన హిరణ్యము,) శతమానమ్=శతమాన పరిమితము, భవతి=అయియుండవలెను. పురుషఃపురుషుఁడు, శతాయుఃశత సంవత్సరముల ఆయువు కలవాఁడు. శతేన్ద్రియఃశతసంఖ్యాకమైన ఇంద్రియములు కలవాఁడు. (అయమ్=ఈ శతమాన పరిమిత హిరణ్యమునందు అవరోహించిన యజమానుఁడు) ఆయుషి=శతసంవత్సరముల ఆయువునందు, ఇన్ద్రియే=శతేంద్రియులందు, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వము చెప్పఁబడిన హిరణ్యమునకు పరిమాణమును ఈ బ్రాహ్మణము విధించుచున్నది. ఆ హిరణ్యము శతమాన మయి యుండవలెను. పురుషుఁడు శత సంవత్సరముల ఆయువు కలవాఁడు. శతేంద్రియుఁడు. కనుక శతమాన మనఁగా హిరణ్యమునందు దిగిన యజమానుఁడు నిశ్చయముగ శతాయువునందు, శతేంద్రియములందు ప్రతిష్ఠితుఁ డగుచు యుండవలెను. జ్ఞానేంద్రియములు అయిదు. కర్మేంద్రియములు అయిదు. ఈ పది యింద్రియములును (ఒక్కొక్కటి పది నాడులందు సంచరించుటచే (దశ నాడులందలి వృత్తి భేదముచే) శతేంద్రియములని చెప్పఁబడినది. పరిపూర్ణాయుష్కుఁడు కలవాఁ డగునని యర్థము.

18. మంత్రము : పుష్ట్యై వా ఏతద్రూపమ్ । యదజా । త్రిఃసంవత్సరస్యాన్యా నృహ న్పరిప్రజాయతే, ఇతి ।

అర్థము : అజా యత్=మేక యేది కలదో, ఏతద్రూపమ్=ఈ మేకయొక్క రూపము, పుష్ట్యై వై=పుష్టికొఱకే, భవతి=అగుచున్నది. సంవత్సరస్య=సంవత్సరమునకు, త్రిఃమూఁడు మాఱులు, అన్యాన్ పశూన్=ఇతరములైన గవాది పశువులను, పరి=పరిత్యజించి, ప్రజాయతే=ప్రకర్షముగ పుట్టుచున్నది.

తాత్పర్యము : బస్తాజినమునందు వామ పాద ప్రవేశమును విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది. మేకరూపము పుష్టికొఱకే అగుచున్నది. మేక పుష్టి కలదని యర్థము. సంవత్సరమునందు ఒక్క పర్యాయము ప్రసవించునట్టి గవాదికములైన ఇతర పశువులను పరిత్యజించి మేక సంవత్సరమునందు మూఁడు అపత్యములను ప్రసవించుచున్నది. అందువలన మేక పుష్టిరూపత్వమని యర్థము.

19. మంత్రము : బస్తాజిన మధ్యవరోహతి । పుష్ట్యామేవ ప్రజనే ప్రతితిష్ఠతి (ఽ), ఇతి ।

పరిధావయతి గోధూమా జుహోతి త్వం నైతి ప్రత్యఞ్చం ఘున్తి లోకా నవ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాణ్డే తృతీయ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

[illegible] బస్తాజినమ్ అధి=మేఁకపోతు చర్మమునందు, అవరోహతి=దిగవలెను, ప్రజనే=ప్రకృష్టమైన జననమందు, పుష్ట్యామేవ=పుష్టియందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

[illegible] బస్తాజినమునందు వామపాద ప్రవేశమును ఈ బ్రాహ్మణము విధించుచున్నది. యూపమునుండి దిగుచున్న యజమానుఁడు ప్రథమమున దక్షిణ పాదమును బస్తాజినమునందలి హిరణ్యమునందు ఉంచిన పిమ్మట వామ పాదమును బస్తాజినమునందు ఉంచవలెను. బస్తాజినము పుష్టము, బహు సంతానోత్పాదకమునని "పుష్టిరసి ప్రజననమసి" అను శ్రుతి చెప్పియుండుట వలన బస్తాజినమందు పాదము నుంచిన యజమానుఁడు పుష్టియందు, బహు సంతానోత్పాదనమునందును ప్రతిష్ఠితుఁ డగును.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే తృతీయ ప్రపాఠకే

అష్టమో ఽనువాకః

1. మంత్రము : సప్తాన్నహోమాఞ్జుహోతి । సప్త వా అన్నాని । యావన్త్యేవాన్నాని । తాన్యేవావరున్ధే । సప్త గ్రామ్యా ఓషధయః । సప్త కృష్ణ్యా ఉభయీషా మవరుద్ధ్యై, ఇతి ।

అవతారిక: సప్తమానువాకమునందు యూపారోహణాదులు విధించబడినవి. ఈ యష్టమానువాకమునందు అన్నహోమములు విధించ బడుచున్నవి. ఈ యన్నహోమములు చేయునపుడు పఠించవలసిన ''వాజస్యేమం ప్రసవః'' ఇత్యాది మంత్రములు సంహితయందలి ప్రథమకాండస్థ సప్తమప్రపాఠకమునఁ గల దశమానువాకమునందు అమ్నాతములైనవి. ఈ అన్న హోమములు సప్త సంఖ్యాకములు. అ అన్నహోమ మంత్రములు కూడ సప్త సంఖ్యాకములే. ఆ దశమానువాకమందలి అష్టమ మంత్రము యజమానునకు అధ్వర్యుఁడు సువర్ణాభిషేకము చేయుమ పఠించవలసినది. ఆ మంత్రము అన్నియు అచటనే వ్యాఖ్యానించబడినవి.

అర్థము : సప్త అన్నహోమాన్ జుహోతి=ఏడు అన్నహోమములను చేయవలెను (ఏడు అన్నాహుతులను హోమము చేయవలెను). అన్నాని=అన్నములు, సప్త వై=సప్త సంఖ్యాకములే. అన్నాని=అన్నములు, యావన్తి వీవ=ఎన్నియే కలవో, తాన్యేవ=ఆ అన్నములనే, అవరున్ధే=యజమానుఁడు పొందుచున్నాఁడు. గ్రామ్యాః ఓషధయః=గ్రామములందుఁ గల ఓషధులు, సప్త=సప్త సంఖ్యాకములు. అరణ్యాః=అరణ్యములందలి ఓషధులు, సప్త=సప్త సంఖ్యాకములు. వీవే=ఈ సప్తాన్నహోమములు, ఉభయీషామ్=గ్రామ్యములు, అరణ్యములునైన ఉభయ విధాన్నములయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవన్తి=అగుచున్నవి.

తాత్పర్యము : ఈ బ్రాహ్మణము సప్తాన్నహోమములను విధించుచున్నది. ఏడు అన్నాహుతులను వాజపేయయాజి హోమము చేయవలెను. అన్నములు ఏడు రకములే. అన్నములు ఎన్ని రకములు కలవో, అన్నిరకములైన అన్నములనే యజమానుఁడు పొందును. గ్రామములందు ఏడు రకములైన ఓషధులు కలవు. అవి గ్రామ్యము లనఁబడును. అరణ్యములందు వీటి రకములైన ఓషధులు కలవు. అవి అరణ్యము లనఁబడును. ఈ సప్తాన్నహోమములు రెండు రకములైన అన్నముల యొక్క ప్రాప్తికి సాధనములగును. అన్నహేతువులైన ఓషధులు సప్త సంఖ్యాకములు కనుక ఓషధికార్యములైన అన్నములకు గూడ సప్తత్వము సిద్ధించుచున్నది. అగ్నిచయన ప్రకరణమందు ఓషధులకు సప్తత్వము నీవిధముగ అమ్నాయములు చెప్పియుండిరి, ''తిల మాష వ్రీహి యవాః ప్రియఙ్గవోో గోధూమా వేణుః శ్యామాకా నీవారా జర్తిలాశ్చ గవీధుకా అరణ్యజా మార్కుటకా విజ్ఞేయా గార్యుత సప్తమా కులత్థ సప్తమా వా సప్త గ్రామ్యాః కృష్టే సప్తాఽఽరణ్యా అకృష్టే'' గ్రామ్యములు దున్నిన భూమియందు పండునవి. అరణ్యములు దున్నకయే పండునవి.

2. మంత్రము : అన్నస్యాన్నస్య జుహోతి । అన్నస్యాన్నస్యావరుద్ధ్యై, ఇతి ।

అర్థము : అన్నస్య అన్నస్య=ఒక్కొక్క అన్నమును, జుహోతి=హోమము చేయవలెను. (అయమ్=ఈ హోమము.) అన్నస్య=ప్రతియొక అన్నముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : సప్త విధములైన అన్నములలో ఒక్కొక్క అన్నమును హోమము చేయవలెను. ఈ హోమముచే యజమానుఁడు సప్త విధములైన అన్నములలో ప్రతియొక అన్నమును పొందును. ఇవట వీతైకాన్నమునకు వేఱు వేఱుగా హోమము విధించఁబడినది. ఈ పక్షము నవలంబించి ఆపస్తంబ మహర్షి ''వాజప్రసవీయం జుహోతి సప్తగ్రామ్యా ఓషధయ సప్తారణ్యాః పృథగన్నాని ప్రవిభక్తాన్యేదుమ్బరేణ స్రువేణ వాజస్యేమం ప్రసవః సుషువ ఇతి గ్రామ్యాన్ సప్తారణ్యాన్ సప్తాన్నహోమాన్ జుహోతి'' = 'వాజప్రసవీయ హోమమును చేయవలెను. గ్రామ్యములైన ఓషధులు ఏడు. ఆరణ్యములైన ఓషధులు ఏడు. వీనిని వేఱు వేఱుగా ద్రవముగాఁ జేసి ఔదుంబర స్రువముతో ''వాజస్యేమం ప్రసవః'' ఇత్యాది మంత్రములను పఠించుచు ప్రథమమున గ్రామ్యములను హోమము చేసి, అనంతరము ఆరణ్యములను హోమము చేయవలెనని చెప్పియుండెను.

3. మంత్రము : యద్వాజపేయయాజ్యనవరుద్ధస్యాగ్నీయాత్ (ఀ) । అవరుద్ధేవ వ్వధ్యేత । సర్వస్య సమవదాయ జుహోతి । అనవరుద్ధస్యావరుద్ధ్యై, ఇతి ।

వాజపేయయాజీ=వాజపేయ యాగకర్త. అనవరుద్ధస్య=హోమకాలమందు గ్రహించఁబడని అన్నము, (కర్మణి షష్ఠీ.) అగ్నీయాత్ యత్=భుజించుచో, (తదా=అప్పుడు,) అవరుద్ధేన=హోమకాలమందు స్వీకరించఁబడిన అన్నముతో, వ్యృధ్యేత=వియుక్తుఁ డగును. (అతః=ఇందువలన,) సర్వస్య సమవదాయ=సర్వాన్నమును ఏకముగాఁ జేసి, జుహోతి=హోమము చేయవలెను. (అయమ్=ఈ హోమము,) అనవరుద్ధస్య=స్వీకృతము కాని అన్నముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

భావము : అప్పుడు బోధాయనుని కథితమైన అన్ని అన్నములను ఏకముగాఁ జేసి చేయు హోమమును ఈ బ్రాహ్మణము విధించుచున్నది. హోమకాలమందు స్వీకరించఁబడిన అన్నమును ఉపేక్షించి స్వీకరించఁబడని అన్నమును వాజపేయయాజి కాలాంతరమందు భుజించుచో, అప్పుడు ఉపేక్షితమును, యాగకాలీనమునైన అన్నముతో అతఁడు వియుక్తుఁ డగును. ఇందువలన సర్వాన్నమును ఏకముగాఁ జేసి హోమము చేయఁగా, సర్వము యాగకాలమందు స్వీకరించఁబడుటచే దోషము ఉండదు కావున స్వీకరించఁబడనిది కొంచెము కూడ ఉండదు. ఇందువలన స్వీకరించఁబడిన సర్వాన్నమును యాగకాలమందు స్వీకరించుటకై ఏకము చేసి హోమమని యర్థము.

4. మంత్రము : ఔదుమ్బరేణ స్రువేణ జుహోతి । ఊర్వా అన్న ముదుమ్బరః । ఊర్జ ఏవాన్నాద్యస్యావరుద్ధ్యై, ఇతి ।

ఔదుమ్బరేణ స్రువేణ=మేడిచెట్టుకు సంబంధించిన స్రువముతో, జుహోతి=హోమము చేయవలెను. ఉదుమ్బరః=ఉదుంబరమే అయిన, అన్నమ్=అన్నము, ఊర్క్=బలప్రదమే. (అయమ్=ఈ ఔదుంబరముతో హోమము,) ఊర్జ ఏవ అన్నాద్యస్య=బలప్రదమే అయిన శ్రేష్ఠాన్నముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికై, భవతి=అగుచున్నది.

భావము : ఈ బ్రాహ్మణము హోమమునందు సాధన విశేషమును విధించుచున్నది. మేడికఱ్ఱతో చేయఁబడిన స్రువముతో హోమము చేయవలెను. ఉదుంబరము అన్నహోమ సాధన మగుటచే అన్నము ఉదుంబర సదృశము. కనుక అన్నము బలప్రదమే. కనుకనే కొన్ని దేశములందలి ప్రజలు, అన్నము నధికముగ తినుచుందురు. ఔదుంబర స్రువముతో హోమము చేయుటవలన బలప్రదమైన అన్నాద్యము యజమానునకు లభించును. అన్నాద్యము=శ్రేష్ఠమైన అన్నము.

5. మంత్రము : దేవస్య త్వా సవితుః ప్రసవ ఇత్యాహ । సవిత్రప్రసవ ఏవైనం బ్రహ్మణా దేవతాభి రభిషిఞ్చతి, ఇతి ।

భావము : దేవస్య త్వా సవితుః ప్రసవే ఇతి ఆహ='ఓ యజమానుఁడా! ప్రేరకుఁడైన సవిత్ర దేవునియొక్క అనుజ్ఞ కలుగుచుండఁగా నిన్ను అధ్వర్యుఁడనైన నేను సువర్ణ రజతములతో అభిషేకము చేయుచున్నాను' అని ఆ మంత్రము చెప్పినది. సవిత్ర ప్రసవే ఏవ=సవిత్ర దేవుని అనుజ్ఞ ఉండఁగానే, ఏనమ్=ఈ యజమానుని, బ్రహ్మణా=మంత్రముచే, దేవతాభిః=ప్రతిపాదించఁబడిన సరస్వత్యాది దేవతలచే, అభిషిఞ్చతి=అధ్వర్యుఁడు సువర్ణముతో అభిషేకము చేయుచున్నాఁడు.

తాత్పర్యము : వాజపేయయాజి అధ్వర్యుఁడు స్వర్ణాభిషేకము చేయుచు 'దేవస్య త్వా సవితుః'' ఇత్యాది మంత్రమును అధ్వర్యు పఠించును. ఈ సప్తవిధాన్న హోమ మంత్రములందు చివర ఆమ్నాత మైనది. 'ఓ యజమానుఁడా! ప్రేరణ చేయునియొక్క అనుజ్ఞ కలుగుచుండఁగా అశ్వనీదేవతలయొక్క బాహువులచేతను, పూషదేవుని హస్తములచేత సూనృత వాగభిమాని దేవతయొక్కయు, వాక్సామాన్యాభిమాని దేవతయొక్కయు, అంతర్యామి, అగ్ని, ఇంద్ర హస్తములయొక్కయు అనుజ్ఞచేత సామ్రాజ్యము నిమిత్తము నిన్ను బంగారముతో అభిషేకము చేయుచున్నాను' 'దేవస్య త్వా సవితుః'' ఇత్యాది మంత్రమయొక్క అర్థము. ఆ మంత్రమునందలి ప్రసవ పదాభిప్రాయమును బ్రాహ్మణము చెప్పుచున్నది. సవిత్రాజ్ఞయందే అధ్వర్యుఁడు తన్మంత్ర ప్రతిపాద్యులైన దేవతలచే యజమానుని సువర్ణాభిషేకము చేయుచున్నాఁడని ఈ బ్రాహ్మణము వ్యాఖ్యానించినది.

6. మంత్రము : అన్నస్యాన్నస్యాభిషిఞ్చతి । అన్నస్యాన్నస్యావరుద్ధ్యై (౨), ఇతి ।

అర్థము : అన్నస్య అన్నస్య=ఓషధి రసమైన ప్రతియన్నమును, అభిషిఞ్చతి=అభిషేకము చేయవలెను. (అయమ్=ఈ అభిషేకము)

తాత్పర్యము : అన్నస్య అన్నస్య=సర్వవిధమైన అన్నములయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

ఈ బ్రాహ్మణము సర్వౌషధి రసమును అభిషేక ద్రవ్యముగా విధించుచున్నది. సర్వౌషధి రసమైన సర్వాన్నమును అభిషేకం చేయవలెను. ఈ అన్నాభిషేకముచే యజమానునకు సర్వాన్న ప్రాప్తి కలుగును.

7. మంత్రము : పురస్తాత్త్వత్యఞ్జ మభిషిఞ్చతి । పురస్తాద్ధి ప్రతీచీన మన్న మద్యతే । శీర్షతో ఽభిషిఞ్చతి । శీర్షతో హ్యన్నమద్యతే, ఇతి ।

అర్థ తాత్పర్యములు : ఈ మంత్రమునకు సప్తమానువాకమునందలి (ఆనపుటఘాత విషయ వాక్యమునకు వలె) 12 వ మంత్రమునకు వలె అర్థ సమన్వయము చేసికొనవలెను. అభిషిఞ్చతి=అభిషేకము చేయవలెను.

8. మంత్రము : అముష్మా దన్నవ(స్రావయతి । ముఖత ఏవాస్మా అన్నాద్యం దధాతి; ఇతి ।

అర్థము : అముష్మాత్=శిరస్సునుండి ముఖమువఱకు, అన్నవ(స్రావయతి=క్రమముగ అన్నరసమును స్రవింప(జేయవలెను. (ఇట్ల విధముగ స్రవింప(జేసిన అధ్వర్యుఁడు,) అస్మై=ఈ యజమానునియొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ.) ముఖతః=ముఖమునందే, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట గుణాంతరము విధించ(బడుచున్నది. శిరస్సునుండి ముఖమువఱకు అన్నమును అన్నరసమును స్రవింప(జేయవలెను. ఆ విధముగ స్రవింప(జేసిన అధ్వర్యుఁడు ఈ యజమానునియొక్క ముఖమునందే అన్నాద్యమును స్థాపించిన (ఉంచిన) వాఁ డగును. ముఖ పర్యంతమే స్రవింప(జేయవలెను. కాని ముఖమున కధోభాగమున స్రవింప(జేయరాదని యర్థము.

9. మంత్రము : అగ్నేస్త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామీత్యాహ । ఏష వా అగ్నేః సవః । తేనైవైన మభిషిఞ్చతి । ఇన్ద్రస్య త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామీత్యాహ(౩) । ఇన్ద్రియ మేవాస్మిన్నేతేన దధాతి । బృహస్పతేస్త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామీత్యాహ । బ్రహ్మ వై దేవానాం బృహస్పతిః । బ్రహ్మణైవైన మభిషిఞ్చతి, ఇతి ।

అర్థము : అగ్నేస్త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామి ఇతి ఆహ='ఓ యజమానుఁడా! అగ్నియొక్క అనుజ్ఞచే నిన్ను సామ్రాజ్యము నిమిత్తము సువర్ణముతో అభిషేకించుచున్నాను' అని శ్రుతి చెప్పినది. ఏషః=ఈ ఓషధి రసము, అగ్నేః సవః వై=అగ్ని

ప్రేరణమే. (అతః=ఈ కారణమువలన, అగ్నిశబ్దమ్ ఉచ్చారయన్=యజమానునిచే అగ్నిశబ్దము నుచ్చరింప(జేయుచు,) తేనైవ=ఆ అగ్నిసంబంధముచే ఆ ఓషధి రసముచేతనే, ఏనమ్=ఈ యజమానుని, అభిషిఞ్చతి=అధ్వర్యుఁడు అభిషేకించినవాఁ డగుచున్నాఁడు. ఇన్ద్రస్య త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామి ఇతి ఆహ='ఓ యజమానుఁడా! ఇంద్రునియొక్క అనుజ్ఞచే నిన్ను సామ్రాజ్యము నిమిత్తము అభిషేకించుచున్నాను' అని శ్రుతి చెప్పినది. ఏషేన=యజమానునిచే ఇంద్రశబ్దము నుచ్చరింప(జేయుచు జేసినసువర్ణాభిషేకముచేత, అస్మిన్=ఈ యజమానునియందు, ఇన్ద్రియమేవ=ఇంద్రియ సామర్థ్యమునే, దధాతి=అధ్వర్యుఁడు స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

బృహస్పతేస్త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామి ఇతి ఆహ='ఓ యజమానుఁడా! బృహస్పతియొక్క అనుజ్ఞచే నిన్ను సామ్రాజ్యము నిమిత్తము సువర్ణముతో అభిషేకించుచున్నాను' అని శ్రుతి చెప్పినది. దేవానామ్=దేవతలకు, బృహస్పతిః=బృహస్పతి, బ్రహ్మ వై=బ్రహ్మయే. (అతః=ఇందువలన,) బ్రహ్మణైవ=బ్రహ్మచేతన, ఏనమ్=ఈ యజమానుని, అభిషిఞ్చతి=అభిషేకింప(జేసినవాఁ డగుచున్నాఁడు. 'అగ్నేస్త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామి' ఇత్యాది మంత్రభాగములు ''దేవస్య త్వా సవితుః ప్రసవే'' అను మంత్రములోనివి. ఆ మంత్రము వాజపేయోపయుక్తాన్నహోమ మంత్రములలోనిది. (కాం.1, ప్ర.7, అను.10).

పూర్వోక్త మంత్రభాగములందుఁ గల అగ్నీంద్ర బృహస్పతి శబ్దములయొక్క తాత్పర్యమును ఈ బ్రాహ్మణము వివరించినది. తాత్పర్యము స్పష్టము.

సోమగ్రహాంశ్చావదానీయాని చర్త్విగ్భ్య ఉపహరన్తి । అముమేవ తైర్లోక మన్నవన్తం కరోతి । సురాగ్రహాంశ్చావదానీయాని చ వాజసృద్భ్యః । ఇమమేవ తైర్లోక మన్నవన్తం కరోతి । అథో ఉభయీష్వేవాభిషిచ్యతే, ఇతి ।

సోమగ్రహాన్ చ=సోమగ్రహములను, అవదానీయాని చ=యజ్ఞపశువుయొక్క అవదానీయములైన హృదయాదులందలి భాగములను, ఋత్విగ్భ్యః=ఋత్విజులకొఱకు, (యజమానః=యజమానుఁడు,) ఉపహరన్తి=ఈయవలెను. తైః=ఆ ఈయఁబడిన సోమగ్రహాదులచే, అముం లోకమేవ=స్వర్గ లోకమునే, అన్నవన్తమ్=అన్నము కలదానినిగా, కరోతి=చేయుచున్నవాఁ డగుచున్నాఁడు. సురాగ్రహాన్ చ=సురాగ్రహములను, అవదానీయాని చ=అవదానము చేయఁదగని యజ్ఞపశువుయొక్క శిరస్సునకు, అంసములకు సంబంధించిన భాగములను, వాజసృద్భ్యః=అన్నము నిమిత్తము ఆజినిఁ గూర్చి రథాంతరములోఁ బోవునట్టి వైశ్యులకొఱకును, ఉపహరన్తి=ఈయవలెను. తైః= ఈయఁబడిన ఆ సురాగ్రహాదులచే, ఇమం లోకమేవ=ఈ భూలోకమునే, అన్నవన్తమ్=అన్నము కలదానినిగా, కరోతి=చేయుచున్నవాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, యజమానః=యజమానుఁడు, ఉభయీష్వేవ=దైవ మానుష ప్రజలందు, అభిషిచ్యతే=అభిషేకించఁబడినవాఁ డగుచున్నాఁడు.

ఈ బ్రాహ్మణము సోమగ్రహాదుల దానమును విధించుచున్నది. ''హృదయస్యాగ్రేఽవద్యతి'' అను శ్రుతి యజ్ఞపశువు యొక్క హృదయమునుండి వపను అవదానము చేయవలెనని చెప్పుచున్నది. కనుక అవదానీయములైన ఆ హృదయ భాగములను సోమగ్రహములను యజమానుఁడు ఋత్విజులకొఁ ఈయవలెను. ''న శీర్ష్ణోఽనవద్యతి నాంసయోః'' అను శ్రుతి యజ్ఞపశువుయొక్క శిరోభాగమునుండి, అంసములనుండియు అవదానము చేయరాదని చెప్పుచున్నది. కనుక అవదానము చేయఁదగని శిర అదులను, సురాగ్రహములను వాజపేయమునందు అన్నము నిమిత్తము ఆజినిఁ గూర్చి రథాంతరములోఁ బోవునట్టి వైశ్యులకును ఈయవలెను. సురాగ్రహాదుల నొసఁగుటచే యజమానుఁడు స్వర్గ లోకమునే అన్నవంతముగాఁ జేసినవాఁ డగును. సురాగ్రహాదులను వాజసృత్తుల కిచ్చుటచే ఈ భూ లోకమునే అన్నవంతముగాఁ జేసినవాఁ డగును. మఱియు యజమానుఁడు దైవ మానుష ప్రజలయందు ఉభయులయందును అభిషిక్తుఁ డగును.

11. మంత్రము : **వి॑మాథం కుర్వతే వా॒జసృ॑తః (౪) । ఇ॒న్ద్రి॒యస్యా॒వరు॑ద్ధ్యై, ఇతి ।**

అర్థము : వా॒జస్యతః=వా॒జస్యత్రులు, వివా॑థమ్=కలహమునుం, కుర్వతే=చేయువలెనుం. (ఏషః=ఈ కలహకర్త) ఇ॒న్ద్రి॒యస్య=ఇంద్రియ సామర్థ్యముయొక్క, అవరు॑ద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : వా॒జపేయమునందు అన్నము నిమిత్తము అజినఁ గూర్చి రథాంతరములతోఁ బోవునట్టివైశ్యులు (వా॒జసృ॑తులు) విరోధుల ఆలోడనము (కలహము) చేయవలెను. ఈ కలహము ఇంద్రియ సామర్థ్య ప్రాప్తికి సాధన మగును. ఇవఁట కలహమును విధించఁబడినది.

12. మంత్రము : **అ॒నిరు॑క్తాభిః ప్రా॒తఃస॑వనే స్తువతే । అనిరుక్తః ప్ర॒జాప॑తిః । ప్ర॒జాప॑తేరా॒ప్త్యై । వా॒జవ॑తీభి॒ర్మాధ్యం॑దినే అన్నం॒ వై వా॒జః । అన్న॑మే॒వావ॑రున్ధే । శ॒పి॒విష్ట॑వతీభి స్తృ॒తీయ॑సవనే । య॒జ్ఞో వై విష్ణుః । ప॒శవః॑ శ॒పిః । య॒జ్ఞ ఏ॑వ ప॒శూ॒న్ ప్ర॑తి॒ష్ఠా॒ప్య॒తి॒, ఇతి ।**

అర్థము : అనిరుక్తాభిః=అవ్యక్త దేవతాకములైన ఋక్కులచే, ప్రాతఃసవనే=ప్రాతఃసవనమునందు, స్తువతే=స్తోత్రము చేయవలెను. ప్రజాపతిః=ప్రజాపతి, అనిరుక్తః=అనిరుక్తుఁడు. (ఏతత్=ఈ స్తోత్రము.) ప్రజాపతేః=ప్రజాపతియొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది. వా॒జవతీభిః=వా॒జశబ్దోపేతములైన ఋక్కులచే, మాధ్యందినే=మాధ్యందినసవనమునందు, స్తువతే=స్తోత్రము చేయవలెను. అన్నం వై=అన్నమే, వా॒జః=వా॒జశబ్దార్థము. (అనేన=ఈ స్తోత్రముచే,) అన్నమేవ=అన్నమునే, అవరున్ధే=యజమానుఁడు పొందుచున్నాఁడు. శ॒పి॒విష్ట॑వతీభిః=శపిష్టశబ్దోపేతములైన ఋక్కులచే, తృతీయసవనే=తృతీయసవనమందు, స్తువతే=స్తోత్రము చేయవలెను. యజ్ఞో వై విష్ణుః=విష్ణు శబ్దార్థము. పశవః=పశువులు, శపిః=శపి శబ్దార్థములు. (అతఃఈ కారణమువలన, శపివిష్టవతీభిః=శపివిష్ట శబ్దోపేతములైన ఋక్కులచే, యజమానఃయజమానుడు, యజ్ఞే=యజ్ఞమునందు, పశూన్=పశువులందు, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : సవనత్రయమందు స్తోత్రములందు ఋగ్విశేషము నీ బ్రాహ్మణము విధించుచున్నది. ప్రాతఃసవనమందు అవ్యక్త దేవతాకములైన ఋక్కులతో స్తోత్రము చేయవలెను. అవ్యక్తదేవతాకము అనఁగా దేవతా మహిమను సాకల్యముగ చెప్పఁ జాలనిది అశక్యములని యర్థము. ఋక్కులచే సంపూర్ణముగ తెలియఁజేయఁబడలేని మహిమ కలవాఁడు ప్రజాపతి. అట్టి ఋక్కులచే స్తోత్రము చేయుటవలన యజమానునకు ప్రజాపతి ప్రాప్తి కలుగును. మాధ్యందిన సవనమందు వాజ శబ్దోపేతములైన ఋక్కులచే స్తోత్రము చేయవలెను. అన్నమే వాజ శబ్దార్థము కనుక అట్టి వాజ శబ్దోపేత ఋక్కులచే స్తోత్రము చేయుటవలన యజమానునకు అన్నప్రాప్తి కలుగును. శపివిష్ట శబ్దోపేతములైన ఋక్కులచే సాయంసవనమందు స్తోత్రము చేయవలెను. విష్ణు వనఁగా సర్వవ్యాపకుఁడు. విష్ణ శబ్దము విష్ణు పర్యాయ మగుచు ఇచట ఫలవ్యాపియైన యజ్ఞమును చెప్పుచున్నది. శపి శబ్దము పశువాచకము. కనుక శపివిష్ట శబ్దోపేతములైన ఋక్కులచే స్తోత్రము చేయుటవలన యజమానుడు యజ్ఞమునందును పశువులందును నిశ్చయముగ ప్రతిష్ఠితుఁ డగును.

13. మంత్రము : **బృ॒హదత్ర్యం॑ భవతి । అ॒న్తమే॒వైన॑గ్ం శ్రి॒యై గ॑మయతి (౫), ఇతి ।**

అ॒శ్వీ॒యా॒ దన్త్యా॒న్త్యా॒వరు॑ద్ధ్యై ఇ॒వ్రస్య॒ త్వా సా॒మ్రాజ్యే॒నాభి॑ష్ఞామీత్యాహ వా॒జసృ॑తః శపిస్తృ॒ణి॒వ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే తృతీయ ప్రపాఠకోష్టమోఽనువాకః ॥ ౮ ॥

అర్థము : అన్త్యమ్=అంతిమ స్తోత్రముయొక్క అంత్య సామము, బృహత్=బృహత్సామము, భవతి=కావలెను. (తేన=ఆ బృహత్సామముచేత, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) ఏనమ్=ఈ యజమానుని, శ్రియై=సంపత్సిద్ధికొఱకు, అన్తమే=అంతిమమైన యజ్ఞముయొక్క సమాప్తినే, గమయతి=పొందించినవాఁ డగుచున్నాఁడు.

ఇవఁట సామవిశేషము విధించఁబడుచున్నది. అంతిమ స్తోత్రముయొక్క అంతిమ సామము బృహత్సామము కావలెను. అధ్వర్యుఁడు అంతిమమైన ఆ బృహత్సామముచే ఈ యజమానునకు సంపద సిద్ధించుటకై యజ్ఞ సమాప్తిని పొందించినవాఁ డగును.

అష్టమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాణ్డే తృతీయ ప్రపాఠకే

నవమోఽనువాకః

1. మంత్రము : నృషదం త్వేత్యాహ। ప్రజా వై నృన్। ప్రజానామేవైతేన సూయతే। ద్రుషద మిత్యాహ। వనస్పతయో వై ద్రు। వనస్పతీనామేవైతేన సూయతే। ధ్రువనసద మిత్యాహ। యదా వై వసీయా నృవతి। ధ్రువన మగన్నితి వై తమాహ। ధ్రువనమేవైతేన గచ్ఛతి, (౧) ఇతి।

అవతారిక : అష్టమానువాకమునందు అన్నహోమములు విధించఁబడినవి. ఈ నవమానువాకమునందలి బ్రాహ్మణము అతిగ్రాహ్య మంత్రములను వ్యాఖ్యానించుచున్నది. అతిగ్రాహ్య మంత్రములు సంహితయందు ప్రథమకాండస్థ సప్తమ ప్రపాఠకమునందలి ద్వాదశానువాకమునందామ్నాతములైనవి. ''ఉపయామగృహీతోఽసి నృషదం త్వా'' ఇత్యాదులు అతిగ్రాహ్య మంత్రములు. ఏకాదశానువాకమునందు ఉఖ్జితి మంత్రములు ఆమ్నాతములైనవి. ఆజినిఁ గూర్చి రథములు బయలిడుచుండఁగా అధ్వర్యుఁడు యజమానునిచేత ఆ ఉఖ్జితి మంత్రములను పఠింపఁజేయును. ఆ మంత్రములు ఏకాదశానువాకమునందే వ్యాఖ్యానించఁబడినవి.

అర్థము : నృషదం త్వా ఇతి ఆహ = 'ఓ ప్రథమాతిగ్రాహ్య పాత్రమా! మనుష్యులందు స్వామివిగా ఉన్నటువంటి నిన్ను గ్రహించుచున్నాను' అని ఆ మంత్రభాగము చెప్పినది. నృన్=నరులు, (ప్రథమార్థే ద్వితీయా విభక్తిః.) ప్రజాఃవై = ప్రజలే వీతేన = ఈ యజుష్పాత్రము (మంత్రపాత్రము) చేత, ప్రజానామ్ = ప్రజలలో, సూయతే = యజమానుఁడు స్వామిగా అభిషేకించఁబడుచున్నాఁడు. ద్రుషదమ్ ఇతి ఆహ = ఓ ప్రథమాతిగ్రాహ్యమా! వనస్పతులందు స్వామివిగా ఉంటున్న నిన్ను గ్రహించుచున్నాను' అని ఆ మంత్రభాగము చెప్పినది. వనస్పతయఃవై = వనస్పతులే, ద్రు = ద్రుశబ్దార్థము. వీతేన = ఈ యజుష్పాత్రముచేత, వనస్పతినామ్ = వనస్పతులలో, సూయతే = స్వామిగా అభిషేకించఁబడుచున్నాఁడు. ధ్రువనసద మిత్యాహ ఇతి ఆహ = 'ఓ ప్రథమాతిగ్రాహ్యమా! భువనములలో స్వామివిగా ఉంటున్న నిన్ను గ్రహించుచున్నాను' అని మంత్రభాగము చెప్పినది. యదా వై = ఎప్పుడైతే, వసీయాన్ భవతి = లోకమునందు పురుషుఁడు ధనాఢ్యుఁడగుచున్నాఁడో, తమ్ = ఆ పురుషుని, భువనమ్ అగన్ ఇతి వై = స్వామిగా సర్వ జగత్తును పొందెననియే, ఆహుః = జనులు చెప్పుచున్నారు. వీతేన = ఈ యజుష్పాత్రముచే, భువనమేవ = సర్వ జగత్తునే, గచ్ఛతి = యజమానుఁడు పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ''ఉపయామగృహీతోఽసి నృషదం త్వా ద్రుషదం ధ్రువనసద మిన్ద్రాయ జుష్టం గృహ్ణామ్యేష తే యోని రిన్ద్రాయ త్వా'' అను ప్రథమాతిగ్రాహ్య మంత్రమునందలి 'నృషదమ్' ఇత్యాది పదముల తాత్పర్యమును ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది. ఇంద్రదేవతాకము లయిన అతిగ్రాహ్యములనెడి పేరుగల అయిదు పాత్రములను సోమయాగమునందు నింపి యజ్ఞమునం దుపయోగింతురు. ఆ సందర్భమున ఈ మంత్రమునందు మొదటి అతిగ్రాహ్య గ్రహమును గూర్చి చెప్పఁబడినది. ''ఓ ప్రథమాతిగ్రాహ్యమా! నీవు దారుపాత్రముచే గ్రహించఁబడినదాన వగుచున్నావు. నీవు మనుష్యులలోను, వృక్షములలోను, భువనములలోను స్వామివిగా ఉన్నావు. ఇంద్రునకు ప్రియమైన దానవు. నీవు ఖరప్రదేశము నీకు స్థానము. కావున ఇంద్రునికై నిన్ను ఈ ఖరప్రదేశమునందు ఉంచుచున్నాను.'' అని ఆ మంత్రమునకు తాత్పర్యము. అయిదు అతిగ్రాహ్యములలో మొదటిదానిని తీసికొని ఆ మంత్రమును పఠించుచు ఖరప్రదేశమునందు ఉంచవలెను. ఈ బ్రాహ్మణము వివరించిన ఆ మంత్రమునందలి 'నృషదమ్' ఇత్యాది పదముల తాత్పర్యము [illegible]

2. మంత్రము : అప్సుషదం త్వా ఘృతసద మిత్యాహ। అపామేవైతేన ఘృతస్య సూయతే। వ్యోమసద మిత్యాహ। యదా వై వసీయా నృవతి। వ్యోమగన్నితి వై తమాహుః। వ్యోమైవైతేన గచ్ఛతి, ఇతి।

అప్సుషదం త్వా ఘృతసదమ్ ఇతి ఆహ = 'ఓ ద్వితీయాతిగ్రాహ్యమా! ఉదకములందు ఉన్నదానవును, ఆజ్యమునందు ఉన్నదానవునగు నిన్ను గ్రహించుచున్నాను' అని రెండవ అతిగ్రాహ్య మంత్ర భాగము చెప్పినది. వీతేన = ఈ యజుష్పాత్రముచేత, అపామ్ = ఉదకములకు, ఘృతస్య = ఘృతమునకును, యజమానుఁడు, సూయతే వీవ = నిశ్చయముగ స్వామిగ అభిషిక్తుఁ డగుచున్నాఁడు. వ్యోమసదమ్ ఇతి ఆహ = 'ఓ ద్వితీయాతిగ్రాహ్యమా! ఆకాశమునందు ఉంటున్న నిన్ను గ్రహించుచున్నాను' అని ద్వితీయాతిగ్రాహ్య మంత్ర భాగము చెప్పినది. యదా వై = ఎప్పుడైతే, వసీయాన్ భవతి = పురుషుఁడు ధనాఢ్యుఁడగుచున్నాఁడో, తమ్ = ఆ పురుషుని, వ్యోమ అగన్నితి = ఆకాశమును పొందెనని (గజాశ్వముల నారోహించినవాఁడని), ఆహుః = జనులు చెప్పుచుందురు.

అప్సుషదమ్, ఘృతసదమ్, వ్యోమసదమ్ అను పదములు రెండవ అతిగ్రాహ్య మంత్రములోనివి. ఆ పదముల తాత్పర్యమును ఈ బ్రాహ్మణము వివరించుచున్నది. ''ఓ ద్వితీయాతిగ్రాహ్యమా! ఉదకములందు ఉన్నదానవును, ఆజ్యమునందు ఉన్నదానవును, ఆకాశమునందు ఉన్నదానవును, ఇంద్రునకై ప్రియమైనదానవునగు నిన్ను గ్రహించుచున్నాను.'' అని ఆ ద్వితీయ మంత్రముయొక్క తాత్పర్యము. ఈ బ్రాహ్మణముయొక్క తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. ధనాఢ్యునకు వ్యోమగామిత్వ మనఁగా గజాశ్వారోహణము.

3. మంత్రము : పృథివిసదం త్వాఽన్తరిక్షసద మిత్యాహ। ఏషామేవైతేన లోకానాగ్ం సూయతే। తస్మా ద్వాజపేయయాజీ న కంచన ప్రత్యవరోహతి। అపీవ హి దేవతానాగ్ం సూయతే। నాకసద మిత్యాహ। యదా వై వసీయా నృవతి। నాక మగన్నితి వై తమాహుః। నాకమేవైతేన గచ్ఛతి, ఇతి।

పృథివిసదం త్వాఽన్తరిక్షసదమ్ ఇతి ఆహ = 'ఓ తృతీయాతిగ్రాహ్యమా! పృథివియందు ఉన్నదానవును, అంతరిక్షమునందు ఉన్నదానవునగు నిన్ను గ్రహించుచున్నాను' అని తృతీయాతిగ్రాహ్య మంత్రభాగము చెప్పినది. వీతేన = ఈ యజుష్పాత్రముచేత, (యజమానుఁడు,) ఏషాం లోకానామ్ వీవ = ఈ పృథివ్యంతరిక్ష లోకములనే, సూయతే = స్వామిగా అభిషిక్తుఁ డగుచున్నాఁడు.అపీవ = మఱియు, దేవతానాం సూయతే హి = దేవతల మధ్యమందు అభిషిక్తుఁ డగుచున్నాఁడు కదా!, తస్మాత్ = ''అగ్నేస్త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామి'' ఇత్యాది మంత్రములందు అగ్న్యాది దేవతల సామ్రాజ్యము నిమిత్తముగ అభిషేకము చెప్పఁబడుటవలన, వాజపేయయాజీ = వాజపేయయాజి, కంచన ప్రతి = ఒక మనుష్యునిఁ గూర్చియు, నావరోహతి = గజాదివాహనమునుండి దిగరాదు. (విధి.)

నాకసదమ్ ఇతి ఆహ = 'ఓ తృతీయాతిగ్రాహ్యమా! స్వర్గ లోకమునందు ఉంటున్న నిన్ను గ్రహించుచున్నాను' అని తృతీయాతిగ్రాహ్య మంత్రభాగము చెప్పినది. యదా వై = ఎప్పుడైతే, వసీయాన్ భవతి = పురుషుఁడు ధనాఢ్యుఁడగుచున్నాఁడో, తమ్ = ఆ పురుషుని, నాకమ్ అగన్నితి వై = స్వర్గ లోకమును పొందెననియే, ఆహుః = జనులు చెప్పుచున్నారు. వీతేన = ఈ యజుష్పాత్రముచేత, (యజమానుఁడు,) నాకమేవ = స్వర్గలోకమునే, గచ్ఛతి = పొందుచున్నాఁడు.

మూఁడవ అతిగ్రాహ్యమునందలి పృథివిసదమ్, అన్తరిక్షసదమ్, నాకసదమ్ అను పదముల తాత్పర్యమును ఈ బ్రాహ్మణము వివరించినది. ఆ తృతీయాతిగ్రాహ్య మంత్రముయొక్క అర్థ తాత్పర్యములను ప్రథమాతిగ్రాహ్య మంత్రముయొక్క అర్థతాత్పర్యములవలెనే గ్రహించవలెను. పృథివిసద మిత్యాది యజుష్పాత్రముచేత యజమానుఁడు పృథివ్యంతరిక్ష లోకములనే స్వామిగా అభిషిక్తుఁ డగుచున్నాఁడు. ''అగ్నేస్త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామి'' ఇత్యాది

మంత్రములందు అగ్న్యాదుల సామ్రాజ్యము నిమిత్తమున అభిషేకము చెప్పఁబడుటవలన, మజీయు అగ్న్యాది మధ్యమున అభిషిక్తుఁ డగుటవలనను ఈ వాజపేయయాజి పీ ఒక మనుష్యునిఁ గూర్చియు గజాది వాహనములపై క్రిందకు దిగరాదు. స్వర్గలోకమునందు ఉంటున్న అతిగ్రాహ్యమును గ్రహించుచున్నానని తృతీయాతిగ్రాహ్య మంత్రభాగము చెప్పినది. లోకమునందు పురుషుఁడు ధనాఢ్యుడగునపుడు అతనిని 'స్వర్గమును పొందెన'నియే, అనఁ చెప్పుచుందురు. 'నాకసదమ్' ఇత్యాది యజుశ్చాతముచేత యజమానుఁడు స్వర్గలోకమునే పొందును.

4. మంత్రము : **యే గ్రహాఃపఞ్చజనీనా ఇత్యాహ।పఞ్చజనానా మేవైతేన సూయతే, ఇతి।**

అర్థము : యే గ్రహాఃపఞ్చజనీనాఃఇతి ఆహ='పీ అతిగ్రాహ్య పాత్రములు దేవ మనుష్యాసుర రక్షో గంధర్వులకు, పీ నిషాదవర్ణముతో కలసి పంచవర్ణస్థులైన మనుష్యులకు హితము లైనవో, (ఆ అతిగ్రాహ్యములకు ఆగ్నేయ్యాది సౌర్యాఖ్యములైన అతిగ్రాహ్యములు ప్రకృతులు.') అని నాల్గవ అతిగ్రాహ్య మంత్రభాగము చెప్పినది. పీతేన=ఈ మంత్రపాఠముచే, (యజమానఃయజమానుఁడు,) పఞ్చజనానామేవ=దేవ మనుష్యాసుర రక్షో గంధర్వులకు, పీ నిషాదవర్ణముతో కలసి పంచవర్ణస్థులైన మనుష్యులకే, సూయతే=స్వామిగా అభిషిక్తుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : 'యే గ్రహాఃపఞ్చజనీనాఃఇ' అనునది నాల్గవ అతిగ్రాహ్య మంత్రములోని భాగము. అ యజుశ్చాతముచే యజమానుఁడు పంచజనీనులకే స్వామిగా అభిషిక్తుఁ డగును. ఆ నాల్గవ అతిగ్రాహ్య మంత్రపాఠమును, దాని వ్యాఖ్యానమును సంహితయందు అతిగ్రాహ్య మంత్ర ప్రకరణమునందు చూడవలెను.

5. మంత్రము : **అపాగ్ం రస ముద్వయస మిత్యాహ।అపామేవైతేన రసస్య సూయతే ।సూర్యరశ్మిగ్ం సమాభృత మిత్యాహ సశుక్రత్వాయ**

(ఎ), ఇతి । గచ్ఛతి సూయతే నవ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే తృతీయ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

అర్థము : ''అపాగ్ం రస ముద్వయసగ్ం సూర్యరశ్మిగ్ం సమాభృతమ్ । అపాగ్ం రసస్య యో రసస్తం వో గృహ్ణామ్యుత్తమ యోని ర్ఋత్వ్యాత్వా'' ఇది అయిదవ అతిగ్రాహ్య మంత్రము.='ఓ అతిగ్రాహ్యములారా! మాలో చరమమైన రసమును పూర్ణమైన గ్రహమును గ్రహించుచున్నాను. ఓ చరమగ్రహమా! నీ కీ ఖరప్రదేశము స్థానము. ఇంద్రునకై నిర్మించి ఖరప్రదేశమునందుంచుచున్నాను. ఉదక రసమే సోమరసముగా పరిణతి చెందినది. అన్నమైనది. లేక, జీవనోపాధి సూర్యరశ్మిచే పరిపక్వ మగునది. గాయత్రిచే ద్యులోకమునుండి యీ లోకమునకు తీసికొనిరాఁబడినది. సోమరసము పరిణతి చెందిన ఉదక రసమునకుఁ గూడ సార మైనది' అని యీ పంచమ మంత్రముయొక్క తాత్పర్యము.

అపాగ్ం రస ముద్వయసమ్ ఇతి ఆహ='ఉదకముల రసము సోమరసముగా పరిణతి చెంది అన్న మైనది' అని ఆ మంత్రభాగము చెప్పినది. ఏతేన=ఈ మంత్రపాఠముచే, అపాంరసస్యైవ=ఉదకముల రసమునకే, (యజమానఃయజమానుఁడు,) సూయతే=స్వామిగా అభిషిక్తుఁ డగుచున్నాఁడు. సూర్యరశ్మిగ్ం సమాభృతమ్ ఇతి ఆహ='సూర్యుఁడు పరిపాక హేతువుగాఁ గలదియు, (వృష్టిచే దెబ్బతిన్న సస్యములు సూర్యరశ్మిచే పక్వము అగునని యర్థము.) ద్యులోకమునుండి గాయత్రిచే తీసికొనిరాఁబడినదియు' అని యీ మంత్రభాగము చెప్పినది. ఏతేన=ఈ యజుశ్చాతము, సశుక్రత్వాయ=తేజోయుక్తత్వముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : అయిదవ అతిగ్రాహ్య మంత్రములోని ''అపాగ్ం రస ముద్వయసమ్'', ''సూర్యరశ్మిగ్ం సమాభృతమ్'' అను భాగద్వయముచేతను వరుసగా యజమానునకు స్వామిత్వము, తేజోయుక్తత్వము కలుగునని యీ బ్రాహ్మణము చెప్పినది.

నవమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే తృతీయ ప్రపాఠకే

దశమోఽనువాకః

1. మంత్రము : **ఇన్ద్రో వృత్రగ్ం హత్వా ।అసురా న్పరాభావ్య ।సోఽమావాస్యాం ప్రత్యాగచ్ఛత్ ।తే పితరః పూర్వేద్యు రాగచ్ఛన్ ।పిత్యా**

న్థ్సోఽచ్ఛత్ ।తం దేవాఃపున రయాచన్త ।తమేభ్యో నపున రదదుః ।తే ఽబ్రువన్వరం వృణామహై।అథ వఃపునర్దాస్యామఃఅస్మభ్యమేవ పూర్వేద్యుఃక్రియాతా ఇతి (౧)। తమేభ్యఃపున రదదుఃతస్మాత్పితృభ్యఃపూర్వేద్యుఃక్రియతే। యత్పితృభ్యఃపూర్వేద్యుఃకరోతి ।పితృభ్య ఏవ తద్యజ్ఞం నిష్క్రీయ యజమానఃప్రతనుతే, ఇతి।

అవతరణిక : నవమానువాకమునందు అతిగ్రాహ్య మంత్రములకు బ్రాహ్మణము చెప్పఁబడినది. ఈ దశమానువాకమునందు పిండపితృయజ్ఞము చెప్పఁబడుచున్నది. అందు ప్రథమున ఇవట కాల విశేషము విధించఁబడుచున్నది.

పదవిభాగము : ఇన్ద్రఃఇంద్రుఁడు, వృత్రమ్=వృత్రుని, హత్వా=సంహరించి, అసురాన్=అసురులను, పరాభావ్య=పరాభవించి, సఃఅయింద్రుఁడు, అమావాస్యాం ప్రతి=అమావాస్యాయాగదినమును గూర్చి, అగచ్ఛత్=స్వగృహమునకు వచ్చెను. యే పితరఃఅ పితృదేవతలు, పూర్వేద్యుఃపూర్వదినమున, అగచ్ఛన్=వచ్చిరి. పిత్యాన్=పితృదేవతలను గూర్చి (పితృదేవతలతోఁ గూడ), యజ్ఞఃయజ్ఞము, అచ్ఛత్=వెళ్లెను. దేవాఃదేవతలు, తం పునఃమఱల ఆ యజ్ఞమునే (తమకొఱకు,) అయాచన్త=యాచించిరి. తమ్=ఆ యజ్ఞమును ఏభ్యఃఈ దేవతలకొఱకు, పునఃన అదదుఃమఱల పితృదేవతలు ఒసఁగరైరి.

'వరం వృణామహై=వరమును కోరుకొందుము. అథ=అనంతరము, వఃమీకొఱకు, పునఃదాస్యామఃమఱల ఒసఁగుదుము. అస్మభ్యమేవ=మాకొఱకే, పూర్వేద్యుఃపూర్వదినమున (దర్శదినమున), క్రియాతై=కర్మను చేయుఁడు', ఇతి=అని, తే=ఆ పితృదేవతలు, అబ్రువన్=పలికిరి. తమ్=ఆ యజ్ఞమును, ఏభ్యఃఈ దేవతలకొఱకే, పునఃఅదదుఃమఱల పితృదేవత లొసఁగిరి. తస్మాత్=అ కారణమువలన, పితృభ్యఃపితృదేవతలకొఱకు, పూర్వేద్యుఃశుక్ల ప్రతిపత్తునకు పూర్వదినమున (అమావాస్యా దినమున), క్రియతే=కర్మ చేయఁబడుచున్నది. పితృభ్యఃపితృదేవతలకొఱకు, పూర్వేద్యుఃపూర్వదినమున, కరోతి యత్=దర్శయాగ కర్త కర్మను చేయునెడల, పితృభ్యఃఏవ=పితృదేవతలనుండియే, తద్యజ్ఞమ్=ఆ యజ్ఞమును, నిష్క్రీయ=వెలయించి కొని, యజమానఃయజమానుఁడు, ప్రతనుతే=దానిని అనుష్ఠించుటకై ప్రవర్తించినవాఁ డగుచున్నాఁడు.

భావము : పూర్వము ఇంద్రుఁడు యుద్ధమునందు వృత్రుని సంహరించి అసురులను పరాభూతులను చేసి అనంతరము అమావాస్యాదినమును గూర్చి స్వగృహమునకు వచ్చెను. ప్రతిపత్తునందు దర్శపూర్ణమాస యాగమును చేయవలెను. ఆ ప్రతిపత్తునకు పూర్వదినమున (అమావాస్యనాడు) పితృదేవతలు వచ్చిరి. వారితోఁ గూడ ఆ యాగము కూడ వెళ్లినది. 'పూర్వము మాదియైన యాగము ఇప్పుడు మీయొద్దకు వచ్చినది. ఆ యజ్ఞమును మఱల మాకే ఈయవలసినదని' దేవతలు పితృదేవతలను యాచించిరి. అనంతరము పితృదేవతలు ఆ యాగము నొసఁగక ఆ యాగము నొసఁగుటకై ఉత్కోచమును (లంచమును) అపేక్షించినవారై 'పూర్వదినమున (దర్శ దినమున) మాకొఱకు కర్మను చేయవలెను. అనంతరము ప్రతిపత్తునందు అనుష్ఠేయమైన దర్శపూర్ణమాస నామక యజ్ఞమును మీ కీయఁగలము' అని వరమును కోరుకొనిరి (తెలియఁబఱిచిరి). అనంతరముదేవతలు 'ఆ విధముగనే చేయుదుమని' అంగీకరించగా, వారా యజ్ఞమును దేవతల కిచ్చిరి. అందువలన ప్రతిపత్తునకు పూర్వ దినమునందు పితృదేవతలకొఱకు కర్మను చేయవలెను.

అ విధముగఁ జేసిన యనంతరము ఆ మూల్యముతో పితృదేవతలనుండి యజ్ఞమును కొని యజమానుఁడు ఆ యజ్ఞమును నిర్వహించుటకై ప్రవర్తించును. ఇచట పిండపిత్రయజ్ఞకాలము విధించఁబడినది.

2. మంత్రము : **సోమాయ పితృపీతాయ స్వధా నమ ఇత్యాహ। పితురేవాధి సోమపీథ మవరున్ధే। న హి పితా ప్రమీయమాణ ఆహైతు**

సోమపీథ ఇతి। ఇన్ద్రియం వై సోమపీథ। ఇన్ద్రియమేవ సోమపీథ మవరున్ధే। తేనేన్ద్రియేణ ద్వితీయాం జాయా మధ్యశ్నుతే

(౨), ఇతి।

అర్థము : సోమాయ పితృపీతాయ స్వధా నమః ఇతి ఆహ = 'పితృదేవతలచే త్రాగఁబడినదియై అమృతముగ పరిణమించిన సోమముకొఱకు స్వధ రఁయఁబడినది. ఈ నమస్కారము కూడ చేయఁబడినదను ఈ మంత్రమును హోమకాలమందు పలుకవలెను. (అనేన = ఈ హోమముచేత,) పితుః = తన తండ్రికి, అధి = పైని కల, సోమపీథమ్ ఏవ = సోమపానమునే గూడ, అవరున్ధే = యజమానుఁడు పొందుచున్నాఁడు. ప్రమీయమాణః పితా = నిరూపించఁబడుచున్న తండ్రి, పీథ సోమపీథః ఇతి = ఈ సోమపానము నీకని, న హి ఆహ = వ్రుత్రునితోఁ జెప్పలేదు కదా!, సోమపీథః = సోమపానము, ఇన్ద్రియం వై = ఇంద్రియ సామర్థ్య రూపమే. (అనేన = ఈ సోమముచేత, యజమానః = యజమానుఁడు,) ఇన్ద్రియమ్ = ఇంద్రియ సామర్థ్య రూపమైన, సోమపీథమేవ = సోమపానమునే, అవరున్ధే = పొందుచున్నాఁడు. ఈ ఇన్ద్రియేణ = ఆ ఇంద్రియ సామర్థ్యముచే, ద్వితీయాం జాయామధి = రెండవ భార్యను గూడ, అశ్నుతే = అనుభవించుటకు సమర్థుఁ డగుచున్నాఁడు.'

తాత్పర్యము : పిండపిత్రయజ్ఞము చేయు యజమానుఁడు ''సోమాయ పితృపీతాయ స్వధా నమః'' అను మంత్రముతో హోమకాలమందు పఠించవలెను. ఈ హోమముచేత యజమానుఁడు తనతండ్రికి పైని పూర్వము ప్రవృత్తమైన సోమపానమును స్వయముగ పొందును. అనఁగా తనతండ్రికి పూర్వము ఉండెడి పితామహాదులు పొందిన సోమపానమును ఈ హోమసామర్థ్యముచే తాను స్వయముగ పొందునని యర్థము. పితృసంబంధియైన గృహమేధ్రాదులు హోమము లేకుండనే తనకు లభించిన విధముగ ఈ సోమపానముకూడ హోమములేకుండ లభ్యమగును కదా! అని అనరాదు. గృహమేధ్రాదులలె తండ్రి కుమారుని ఆహ్వానించి ఈ సోమపానము నీకు కుమారుని హస్తమునందు సమర్పించలేదు కదా! కనుక హోమముచేతనే సోమపాన ఫలమును సంపాదించవలెను. ప్రయాస సాధ్యమైన ఈ సోమపాన మవసరమే లేదని యనరాదు. సోమపానము ఇంద్రియ వృద్ధికరము కనుక అవశ్యముగ సంపాదించఁదగినది. పూర్వము తనకుఁ గల ఇంద్రియసామర్థ్యముచే ఒకభార్యను అనుభవించుటకు సమర్థుఁడగును. పితృప్రసాద లభ్యమైన ఇంద్రియ సామర్థ్యముచేత రెండవభార్యను కూడ అనుభవించుటకు సమర్థుఁ డగును. ఇచట హోమమంత్రము విధించఁబడినది.

3. మంత్రము : **ఏతద్వై బ్రాహ్మణం పురా వాజశ్రవసా విదామక్రన్। తస్మాత్తే ద్వే ద్వే జాయే అభ్యక్షత। య ఏవం వేద। అధి ద్వితీయాం**

జాయా మశ్నుతే, ఇతి।

అర్థము : వాజశ్రవసాః = వాజశ్రవసు లనెడి మహర్షులు, పురా = పూర్వము, ఏతత్ బ్రాహ్మణం వై = ''సోమాయ పితృపీతాయ'' అను మంత్రమునకు వ్యాఖ్యాన రూపమైన ఈపూర్వోక్త బ్రాహ్మణమునే, విదామక్రన్ = తెలిసికొనిరి. తస్మాత్ = ఆ (తెలిసికొనుట)వలన, తే = ఆ మహర్షులు, ద్వే ద్వే జాయే = ప్రత్యేకముగ ఇద్దఱు భార్యలను, అభ్యక్షత = అనుభవించుటకు పొందిరి. యఃఏవంవేద = ఏపురుషుఁడు ఈ విధముగతెలిసికొనునో, సోఽపి = అతఁడు కూడ, ద్వితీయాంజాయామ్ =

భార్యను, అధ్యశ్నుతే = పొందును. వాజః = అన్నమ్. తద్దాన నిమిత్తం శ్రవః = కీర్తిః యస్య సః వాజశ్రవాః. తస్య పుత్రాః వాజశ్రవసః.

పూర్వము చెప్పఁబడిన హోమమంత్ర బ్రాహ్మణముయొక్క వేదనము ఇచట ప్రశంసించఁబడుచున్నది. వాజశ్రవస నామక మహర్షులు పూర్వము ''సోమాయ పితృపీతాయ'' అను మంత్రమునకు వ్యాఖ్యాన రూపమైన బ్రాహ్మణమును తెలిసికొని ఆ వేదనమువలన ఒక్కొక్కరు ప్రత్యేకముగ ఇద్దఱేసి భార్యలను పొందిరి. కావున ఈ విధముగ తెలిసికొనిన యితరుఁడు కూడ ఇద్దఱు భార్యలను పొందును.

అగ్నయే కవ్యవాహనాయ స్వధా నమ ఇత్యాహ। య ఏవ పితృణామగ్నిం। తం ప్రీణాతి, ఇతి।

కవ్యవాహనాయ అగ్నయే స్వధా నమః ఇతి ఆహ = 'కవ్య నామకమైన పిత్ర్య హవిస్సును వహించునట్టి అగ్నికొఱకు ఈ స్వధ రఁయఁబడినది. నమస్కారము కూడ చేయఁబడినది' అను ఈ మంత్రమును హోమకాలమందు పలుకవలెను. పితృణామ్ = పితృదేవతలకు, అగ్నిః యఃఏవ = అగ్ని ఎవరో, తమ్ = ఆ అగ్నిని, ప్రీణాతి = సంతోషపఱచుచున్నాఁడు.

ఈ బ్రాహ్మణము ఇచట ద్వితీయ హోమమంత్రమును విధించుచున్నది. ''అగ్నయే కవ్యవాహనాయ స్వధా నమః'' అను మంత్రమును పిండపిత్ర యజ్ఞకర్త రెండవ హోమము చేయునపుడు పలుకవలెను. దీనిచే యజమానుఁడు పితృదేవతలకు సంబంధించిన అగ్నినే సంతోషపఱచినవాఁ డగును. ''త్రయో వా అగ్నయో హవ్యవాహనో దేవానాం కవ్యవాహనః పితృణాం సహ రక్షా అసురాణామ్'' 'అగ్నులు ముగ్గురు. వారిలో హవ్యవాహనుఁడు దేవతలకు అగ్ని. కవ్యవాహనుఁడు పితృదేవతలకు అగ్ని. అసురులకు సహరక్షోనామకుఁడైన అగ్ని' అని శ్రుతియందు మఱియొక చోట అమ్నాత మైనది. కవ్యమ్ = పిత్ర్యం హవిః. కవ్యం వహతీతి కవ్యవాహనః. హవ్యమ్ = దైవం హవిః. హవ్యం వహతీతి హవ్యవాహనః.

తిస్ర ఆహుతీ ర్జుహోతి, ఇతి।

తిస్రః ఆహుతీః = మూఁడు ఆహుతులను, జుహోతి = హోమము చేయవలెను.

''యమాయాఙ్గిరస్వతే పిత్రమతే స్వధా నమః'' అను మంత్రముతో కలసి మొత్తము మూఁడు ఆహుతులను హోమము చేయవలెనని యీ బ్రాహ్మణము ఆహుతులకు త్రిత్వమును విధించినది. ఈ విషయమునే వివరించుచు సూత్రకారుఁడు ఈ విధముగఁ జెప్పెను - ''సోమాయ పితృపీతాయ స్వధా నమ ఇతి ప్రథమాం దక్షిణాగ్నౌ జుహోతి యమాయాఙ్గిరస్వతే పిత్రమతే స్వధా నమ ఇతి ద్వితీయా మగ్నయే కవ్యవాహనాయ స్వధా నమ ఇతి తృతీయామ్।'' 'సోమాయ పితృపీతాయ' అను మంత్రమును పఠించుచు మొదటి ఆహుతిని, 'యమాయాఙ్గిరస్వతే' అను మంత్రమును పఠించుచు రెండవ ఆహుతిని 'అగ్నయే కవ్యవాహనాయ' అను మంత్రమును పఠించుచు మూఁడవ ఆహుతిని దక్షిణాగ్నియందు హోమము చేయవలెనని సూత్రకారుఁడు వివరించియుండెను.

త్రిర్నిదధాతి, ఇతి।

త్రిః = మూఁడు పిండములను, నిదధాతి = బర్హిస్సునందు ఉంచవలెను.

''సవ్యం జానూచ్యావాచీనపాణిః సకృదాచ్ఛిన్నే బర్హిషి దక్షిణాసవర్నిధ్యాన్నిదధాతి'' అని సూత్రకారుఁడు ఈ బ్రాహ్మణమును వివరించెను. మూఁడు పిండములను బర్హిస్సునందు ఉంచవలెను. ఆ బర్హిస్సు ఒక ప్రయత్నముచే ఛిన్నమై యుండవలెను.

షట్ సంపద్యన్తే (౩)। షడ్వా ఋతవః। ఋతూనేవ ప్రీణాతి, ఇతి।

అర్థము : షట్‌సంపద్యన్తే=ఆహుతులు పిండములు కలసి షట్సంఖ్యాకములుగా ఏర్పడుచున్నవి. ఋతవః=వసంతాది ఋతువులు, షట్ వై=ఆఱు కదా! (అనేన=ఈ ఆహుతుల హోమముచేత, పిండ ప్రదానముచేతను, అయమ్=ఈ యజమానుఁడు,) ఋతూనేవ=షట్సంఖ్యా సాదృశ్యముచే ఋతువులనే, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాఁడు.

తాత్పర్యము : స్పష్టము. ఇచట శ్రుతి ఆహుతి త్రయమును, పిండత్రయమును కలిపి ప్రశంసించినది.

8. మంత్రము : **తూష్ణీం మేక్షణ మాదధాతి । అస్తి వా హి షష్ఠ ఋతుర్న వా, ఇతి ।**

అర్థము : మేక్షణమ్=ప్రాదేశ మాత్ర పరిమితమును, హవిరవదాన సాధనమునగు సమిధను, తూష్ణీమ్=మంత్ర రహితముగ, అదధాతి=అగ్నియందు ఉంచవలెను. షష్ఠ ఋతుః=ఆఱవ ఋతువు, అస్తి వా హి=ఉన్నదా? న వా=లేదా?

తాత్పర్యము : ప్రాదేశమాత్ర పరిమితమైన సమిధమేక్షణమనఁబడును. అది హవిరవదానమునందు సాధనము. దానిని మంత్రోచ్చారణ రహితముగ అగ్నియందు ఉంచవలెను. మంత్ర రహితముగ మేక్షణము నగ్నియందు పడవేయుటకు కారణ మేమనఁగా -''షడ్వా ఋతవః'' అను శ్రుతి ననుసరించి ఋతువులు ఆఱని శాస్త్రములు చెప్పుచున్నవి. ఇది యొక పక్షము. ''షణ్ణర్తవో హేమన్త శిశిరయోః సమాసేన''='హేమంత శిశిరము లొకటి యగుటచే ఋతువులు అయిదని' చెప్పుశ్రుతి ననుసరించి ఋతువులు ఆఱు కాదనునది మఱియొక పక్షము. కనుక మంత్ర రహితముగ మేక్షణమును (సమిధను) అగ్నియందు ఆధానము చేసినచో ఈ పద్ధతి పక్షద్వయము ననుసరించిన దగును. అందు సమిధను ప్రక్షేపించుటలో అస్తిత్వ పక్షము అంగీకృత మగును. మంత్ర రాహిత్యమువలన అభావ పక్షము అంగీకృత మగును. ఈ కారణముచేతనే మంత్ర రహితముగ మేక్షణము నగ్నియందు ఉంచుట ఇచట విధించఁబడినది.

9. మంత్రము : **దేవాన్వై పిత్ర్యాన్ప్రీతాన్ । మనుష్యాఃపితరోఽను ప్రపీతే । త్రిర ఆహుతీ ర్జుహోతి । త్రిర్నిదధాతి । షట్ సంపద్యన్తే । షడ్వా ఋతవః (ఴ) । ఋతవః ఖలు వై దేవాఃపితరః । ఋతూనేవ దేవాన్పిత్ర్యాన్ప్రీణాతి । తాన్ప్రీతాన్ । మనుష్యాఃపితరోఽను ప్రపీతే, ఇతి ।**

అర్థము : ప్రీతాన్=సంతుష్టులైన, దేవాన్ పిత్ర్యాన్ అను=దేవాత్మక పితరుల ననుసరించి, మనుష్యాఃపితరః=మనుష్యాత్మక పితరులు, ప్రపీతే=సంతోషించుచున్నారు. త్రిరః ఆహుతీః=మూఁడు ఆహుతులను, జుహోతి=హోమము చేయుచున్నాఁడు. త్రిః=మూఁడు పిండములను, నిదధాతి=ప్రదానము చేయుచున్నాఁడు. షట్ సంపద్యన్తే=ఆఱు సంపన్నము లగుచున్నవి. ఋతవః=వసంతాది ఋతువులు, షట్ వై=ఆఱే. దేవాఃపితరః=దేవాత్మక పితరులు, ఋతవః ఖలు వై=ఋత్వభిమానులే కదా! (అనేన=ఈ సంఖ్యా సామ్యముచే, యజమానః=యజమానుఁడు,) ఋతూన్ దేవాన్ పిత్ర్యాన్=ఋత్వభిమానులగు దేవాత్మక పితరులనే, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాఁడు. ప్రీతాన్ తాన్ అను=సంతోషించిన వారి ననుసరించి, మనుష్యాఃపితరః=మనుష్యాత్మక పితరులు, ప్రపీతే=ప్రహర్షముగ సంతోషించుచున్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఆహుతి త్రయమును, పిండత్రయమును ప్రకారాంతరమున ప్రశంసించుచున్నది. దేవాత్మక, మనుష్యాత్మకులును అని పితృదేవతలు రెండు విధములుగ ఉన్నారు. పితృలోక స్వాములు దేవాత్మక పితరులు. మనుష్యులు మృతు లగుచు భోగమునకై పితృలోకమును పొందుదురు. వారు మనుష్యాత్మక పితరులు. వారిలో దేవాత్మక పితరులు సంతుష్టులు కాఁగా, వారి ననుసరించి మనుష్యాత్మక పితరులు సంతుష్టి నొందుదురు. అందుకై ప్రథమమున ఆహుతిత్రయ హోమము, అనంతరము పిండత్రయ ప్రదానము చేయుటవలన ఉభయ మేళనముచే షట్సంపత్తిచేత తత్సంఖ్యాకములగు ఋతువులు సంపన్నము లగును. మఱియు, దేవాత్మక పితరులు ఋత్వభిమానులు. అందువలన సంఖ్యా మాత్రమునే దేవాత్మక పితరులు సంతుష్టు లగుచుండఁగా, అనంతరము వారి ననుసరించి మనుష్యాత్మక పితరులు సంతుష్టు లగుదురు.

సకృదాచ్ఛిన్నం బర్హిర్భవతి । సకృదేవ హి పితరః, ఇతి ।

బర్హిః=(పిండముల కధోభాగమున పఱచఁబడునట్టి) బర్హిస్సు, సకృత్=ఒక్కమాఱు (ఒక ప్రయత్నముచే), అచ్ఛిన్నమ్=ఛేదనీయము, భవతి=కావలెను. పితరః=పితరులు, సకృదేవ=సకృన్మరణముచేతనే, హి=పితృత్వమును పొందుచున్నారు కదా!

పిండముల క్రింద పఱచఁబడు బర్హిస్సు ఒక ప్రయత్నముచేతనే ఛేదనీయము కావలెను. ఒక్క రత్తిపేటుచే ఎంత బర్హిస్సు ఛిన్న మగునో, అంత బర్హిస్సునే తేవలెను. పితరులు ఒక్కమాఱు మరణముచేతనే పితృత్వమును పొందుచున్నారు కాని, పితృత్వమును పొందుటకై మఱల మఱల మరణించుటలేదు కదా! ఇచట సకృదాచ్ఛిన్న బర్హిస్సు విధించఁబడినది.

తిర్నిదధాతి । తృతీయే వా ఇతో లోకే పితరః । తానేవ ప్రీణాతి, ఇతి ।

తిరః నిదధాతి=యజమానుఁడు మూఁడు పిండములను ఉంచుచున్నాఁడు (ప్రదానము చేయుచున్నాఁడు). ఇతః=ఈ భూలోకమునుండి, తృతీయే లోకే వై=మూఁడవదియే అయిన లోకమునందు, పితరః=పితృదేవతలు, సన్తి=ఉంటున్నారు. తానేవ=ఆ పితృదేవతలనే, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాఁడు.

పితృదేవతలు ఈ భూలోకమునుండి మూఁడవదియే అయిన లోకమునందు ఉంటున్నారు. కనుక మూఁడు పిండములను ప్రదానముచేయుటచే ఆ పితరులనే సంతోషపఱచును. ఇచట పిండదానముయొక్క త్రిత్వము ప్రశంసించఁబడినది.

పరాఙ్పర్తే (ఽ) । హ్రీకా హి పితరః, ఇతి ।

పరాఙ్ ఆవర్తతే=(దక్షిణాభిముఖుఁడై పిండ ప్రదానము చేసిన యజమానుఁడు) పరాఙ్ముఖుఁడు కావలెను. పితరః=పితృదేవతలు, హ్రీకాః హి=లజ్జాశీలులు కదా!

దక్షిణాభిముఖుఁడై పిండ ప్రదానము చేసే యజమానుఁడు పిండ నిరీక్షణమును పరిత్యజించి పరాఙ్ముఖుఁడు కావలెను. పితృదేవతలు లజ్జాశీలులు కనుక పిండ నిరీక్షణము చేయరాదని యర్థము. లోకమునందు కూడ భుజించుచున్న ప్రభువులను ఇతరులు వీక్షించరు. ఇచట పరాఙ్ఆవర్తనము విధించఁబడినది.

ఓష్ణో వ్యావృత ఉపాస్తే । ఔష్మభగా హి పితరః, ఇతి ।

ఓష్ణః=పిండముల ఔష్మము (పోవు) పర్యంతము, వ్యావృతః=వ్యావృతుఁడై, ఉపాస్తే=పిండములను సేవించవలెను. పితరః=పితృదేవతలు, ఔష్మభాగాః హి=ఔష్మమును పొందినవారు కదా!

పితృదేవతలు ఔష్మమును పొందినవారు కనుక ఆ ఔష్మము శాంతించువఱకు వారిభోజన మగుటవలన పిండముల ఔష్మము శమించువఱకు అట్లే ఉండి యజమానుఁడు వ్యావృతుఁడై సేవించవలెను. ఇచట పిండోపాస్తి విధించఁబడినది.

బ్రువాదినో వదన్తి । ప్రాశ్యా న ప్రాశ్యమితి । యత్ర్కాశ్నీయాత్ । జన్యమన్న మద్యాత్ । ప్రమాయుకః స్యాత్ । యన్న ప్రాశ్నీయాత్ । అహవి స్యాత్ (ఒ) । పితృభ్య ఆవృశ్చ్యేత । అవఘ్రేయమేవ । తన్నైవ ప్రాశితం నైవాప్రాశితమ్, ఇతి ।

ప్రాశ్యామ్=పిండ శేషమును భుజించవలెనా? న ప్రాశ్యామ్=భుజించరాదా?, బ్రహ్మవాదినః వదన్తి=అని మంత్రజ్ఞులు అనుచున్నారు. ప్రాశ్నీయాత్ యత్=భుజించుచో, జన్యమ్ అన్నమ్ అద్యాత్=జన్యమైన అన్నమును తినినవాఁడగును. ప్రమాయుకః=మరణశీలుఁడు, స్యాత్=అగును. న ప్రాశ్నీయాత్ యత్=భుజించనిచో, అహవి స్యాత్=పిండ శేషము

హవిస్సు కానిదగును. (అతః అయమ్=ఇందువలన ఈ యజమానుఁడు,) పితృభ్యః ఆవృశ్చ్యేత=పితృదేవతలనుండి విచ్ఛిన్నుఁ డగును. అవఘ్రేయమేవ=పిండ శేషము, అవఘ్రేయమేవ=ఆఘ్రాణించఁదగినదియే. తత్=ఆ ఆఘ్రాణిం న ప్రాశితమివ=ప్రాశితమువంటిది కాదు. న అప్రాశితమివ=అప్రాశితమువంటిదియు కాదు.

తాత్పర్యము : '3' అను హ్రస్వ విచారార్థకము. యజమానుఁడు పిండప్రదానానంతరము పిండశేషమును భక్షించవలెనా? భక్షించరాదా? ప్రాశనపక్షమున వీఱభక్షణమువలె అదనీయము లేనందువలన యజమానుఁడు క్షుధితుఁడై మరణించును. అప్రాశనపక్షమున సర్వ కర్మలందు హవిశ్శేషము భక్షింపఁబడుచున్నదిగా కనఁబడుచుండుటవలన ఇది హవిస్సు కానిదనుఁ అందువలన ఈ యజమానుఁడు పితృదేవతలనుండి విచ్ఛిన్నుఁ డగును. ఇందువలన దోషద్వయ పరిహారముకై ఈ పిండశేషమును ఆఘ్రాణించవలెను (వాసన చూడవలెను). ఆ ఆఘ్రాతమైన పిండశేషము నిగరణము (భోజనము) చేయఁబడలేదు కనుక ప్రాశితమువంటిది కాదు. ఆ పిండశేషముయొక్క గంధము (వాసన) లోనికి పోవుటకన అప్రాశితమువంటిదియు కాదు. ఇచట విచార పూర్వకముగ పాత్రగతమైన పిండ శేషమునకు ఆఘ్రాణం విధించఁబడినది.

15. మంత్రము : వీరం వా వై పితరః ప్రయన్తోహరన్తి। వీరం వా దదతి। దశాం ఛినత్తి। హరణభాగా హి పితరః। పిత్యానేవ నిరవదయతే ఇతి।

అర్థము : పితరః=పిండ రూపమైన అన్నమును భుజించిన పితృదేవతలు, ప్రయన్తః=స్వస్థానమునకు పోవుచున్నవారై, వీరం హరన్తి వై=ఉన్నటువంటి పుత్రునైనను అపహరింతురు. వా=లేదా, వీరం దదతి=లేని పుత్రుని ఇచ్చుట, దశాం=వస్త్రముయొక్క అంచును, ఛినత్తి=ఛేదించవలెను. పితరః=పితృదేవతలు, హరణభాగాః హి=అపహరణమును భజించువారు కదా! (తత్=ఆ కారణమువలన,) పిత్యానేవ=పితృదేవతలనే, నిరవదయతే=నిర్దోష భాగ దానముచేత విసర్జించుచున్నాఁడు.

తాత్పర్యము : పితరులు పిండరూపమైన అన్నమును భుజించి స్వస్థానమునకు పోవునపుడు ఈ యజమానునియొక్క పుత్రుని అపహరించుట కాని, లేని కుమారుని ఇచ్చుట కాని చేయుదురు. పక్షద్వయము కూడ సంభావ్యమే. కర్మ వైకల్యము జరిగినచో యజమాన పుత్రుని పితరులు చంపుదురు. కర్మ సాకల్యము ఉన్నచో యజమానునకు లేనిపుత్రుని ఇవ్వగలరు ఇచట వైకల్యము దుష్పరిహారము కనుక వస్త్రాగ్రమును కొంచెము చించి పిండములందు ఉంచవలెను. పితరులు అపహరణమునే భజింతురు కనుక యజమానుఁడు పితరులను నిర్దోషభాగ దానముచేత విసర్జించును. ''వాసో ఛిత్వా నిదధాతి'' అని సూత్రకారుఁడు చెప్పియుండెను. అదియే యిచట విధించఁబడినది.

16. మంత్రము : ఉత్తర ఆయుషి లోమ ఛిన్ధిత। పిత్యాభాగం హ్యేతర్హి నేదీయః (ఽ), ఇతి।

అర్థము : ఉత్తరే ఆయుషి=ఉత్తరమైన ఆయువునందు (వయస్సునందు), లోమ=తన రోమమును, ఛిన్ధిత=తెంపవలెను (పిండములందు ఉంచవలెను). ఏతర్హి=ఈ ఉత్తర వయస్కుఁడైన యజమానుఁడే, పిత్యభాగం=పితరులకు, నేదీయః హి=సమీపవర్తి కదా!

తాత్పర్యము : మానవుని ఆయుః పరిమితి నూఱు సంవత్సరములు. దానిలో మొదటి ఏఁబది సంవత్సరముల వయస్సు పూర్వాయువు. మిగిలిన ఆయువు ఉత్తరాయువు. ఉత్తరాయువు నందుఁగల యజమానుఁడు వస్త్రాగ్రమును ఛేదించరాదు; అట్టి ప్రత్యామ్నాయముగ తన రోమమును తెంచి పిండములందు ఉంచవలెను. ఉత్తరాయువులో ఉన్నటువంటి యజమానుఁడు ఆసన్న మరణుఁడు (సమీపమున మరణము కలవాఁడు) కనుక పితరులకు కూడ సమీపవర్తి యగును. అందువలన ఈ రోమమును తెంచి పిండములం దుంచుట యుక్తము. ఇచట పూర్వోక్త విధిలో కొంచెము విశేషము విధించఁబడినది.

నమస్కరోతి। నమస్కారో హి పిత్యాణామ్, ఇతి।

నమస్కరోతి=యజమానుఁడు పిండములను నమస్కరించవలెను. పిత్యాణామ్=పితరులకు, నమస్కారః=నమస్కారము, (అత్యంతం ప్రియః) హి=మిక్కిలి యిష్టము కదా!

యజమానుఁడు పిండములందు వస్త్రాగ్రమును చించి ఉంచిన పిమ్మట ఆ పిండములకు నమస్కారము చేయవలెను. పితృదేవతలకు నమస్కారము అత్యంత ప్రియ మైనది కదా! ఇచట నమస్కారము విధించఁబడినది.

నమో వః పితరో రసాయ। నమో వః పితరః శుష్మాయ। నమో వః పితరో జీవాయ। నమో వః పితరః స్వధాయై। నమో వః పితరో మన్యవే। నమో వః పితరో ఘోరాయ। పితరో నమో వః। య ఏతస్మిల్లోకే స్థ (ఽ)। యుష్మాగ్ంస్తేకను। యే కస్మిల్లోకే। మా తేకను। య ఏతస్మిల్లోకే స్థ। యూయం తేషాం వసిష్ఠా భూయాస్త। యే కస్మిల్లోకే। అహం తేషాం వసిష్ఠో భూయాస మిత్యాహ। వసిష్ఠః సమానానాం భవతి। య ఏవం విద్వాన్పితృభ్యః కరోతి, ఇతి।

హే పితరః!=ఓ పితృదేవతలారా!, వః=మీయొక్క రసాయ=భుజించఁబడుచున్న క్షీరాది రసముకొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక, హే పితరః!, వః=మీయొక్క, శుష్మాయ=బలముకొఱకు, నమః, అస్తు. హే పితరః!, వః=మీయొక్క, జీవాయ=దేహాధ్యమునికొఱకు, నమః, అస్తు. హే పితరః!, వః=మీయొక్క, స్వధాయై=అదేహాధ్యమని శ్రీకొఱకు, నమః, అస్తు. హే పితరః!, వః=మీయొక్క, మన్యవే=రోషము కొఱకు, నమః, అస్తు, హే పితరః! వః=మీ యొక్క ఘోరాయ=మారణాది వ్యాపారముకొఱకు, నమః, అస్తు. హే పితరః!, యే=ఏ మీరు, ఏతస్మిన్ లోకే=ఈ భూ లోకమునందు, స్థ=ఉంటున్నారో, (తేభ్యః) వః=ఆ మీకొఱకు, నమః, అస్తు.

అస్మిన్ లోకే=ఈ లోకమునందు, యే=మీకంటె ఇతరులైన పరలోక పితరులు, స్థ=ఉంటున్నారో తే=ఆ పరలోక పితరులు, యుష్మాన్=మిమ్ము, అను వర్తన్తామ్=అనుసరింతురు గాక. యే=ఏ మనుష్యులు, ఏతస్మిన్ లోకే, స్థ, తే=ఆ మనుష్యులు, మామ్=నన్ను, అను వర్తన్తామ్=అనుసరింతురు గాక. యే=ఏ మీరు, అస్మిన్ లోకే=ఈ లోకమునందు, (పరలోకైః పితృభిః సహ=పరలోక పితరులతో గూడ), స్థ=ఉంటున్నారో, యూయమ్=మీరు, తేషామ్=ఆ పరలోక పితరులకు, వసిష్ఠాః=అతిశయముగ నివాస హేతువులు, భూయాస్త=కండు. యే=ఏ మనుష్యులు, అస్మిన్ లోకే=ఈ లోకమునందు, స్థ=ఉంటున్నారో, తేషామ్=వారికి, అహమ్=నేను, వసిష్ఠః భూయాసమ్=(మీ అనుగ్రహమువలన) అతిశయముగ నివాస హేతువు నగుదును. ఇతి=ఈ మంత్రమును, ఆహ=పిండములను నమస్కరించుచు పఠించవలెను. యః=ఏ పురుషుఁడు, ఏవం విద్వాన్=ఈ విధముగ నమస్కార మంత్రమును తెలిసికొనినవాఁడై, పితృభ్యః=పితృదేవతలకొఱకు, కరోతి= పిండప్రదానమును చేయుచున్నాఁడో, సః=అతఁడు, సమానానామ్=సజాతీయ మనుష్యులకు, వసిష్ఠః=అతిశయముగ నివాసహేతువు, భవతి=అగుచున్నాఁడు.

ఇచట నమస్కార మంత్రము వినియోగించఁబడుచున్నది. ''నమో వః పితరో రసాయ. . . అహం తేషాం వసిష్ఠో భూయాసమ్'' అనునది నమస్కార మంత్రము. ఓ పితృదేవతలారా! మీయొక్క రసాదులకు నమస్కారము. ఈ లోకమునందు ఉంటున్న మీకు నమస్కారము. ఈ లోకమునందు ఉంటున్న పరలోక పితరులు అందఱు మిమ్ము అనుసరింతురు గాక. ఈ లోకమునఁ గల మనుష్యులు నన్ను అనుసరింతురు గాక. ఈ లోకమునందు మీకంటె ఇతరులైన పరలోక పితరులతోఁ గూడ ఉంటున్న మీరు ఆ పరలోక పితరులకు అతిశయముగ నివాస హేతువులు కండు. ఈ లోకమునందలి మనుష్యులకు నేను మీ యనుగ్రహమువలన అతిశయముగ నివాస హేతువు నగుదును గాక.

యజమానుఁడు పిండములను నమస్కరించుము ఈ మంత్రమును పఠించవలెను. ఈ విధముగ నమస్కార మంత్రమును తెలిసికొని పితరులకు పిండ ప్రదానము చేయు నతఁడు సజాతీయ మనుష్యులకు అతిశయముగ నివాసహేతు వగును.

19. మంత్రము : ఏష వై మనుష్యాణాం యజ్ఞః (౯) । దేవానాం వా ఇతరే యజ్ఞాః । తేన వా ఏతత్పితృలోకే చరతి, ఇతి ।

అర్థము : మనుష్యాణాం వై=మనుష్యత్యక పితరులకే, ఏషః యజ్ఞః=ఈ పిండపిత్యయజ్ఞము, ఇతరే యజ్ఞాః=దర్శపూర్ణమాసాదులైన ఇతర యజ్ఞములు, దేవానాం వై=దేవతలకే, తేన=ఆ కారణముచేత, ఏతత్ వై=ఈ పిండపిత్యయజ్ఞముచేతనే, పురుషః=పురుషుఁడు, పిత్యలోకమునందు, చరతి=సంచరించుచున్నాఁడు.

తాత్పర్యము : రెండు విధములుగా ఉన్న పితరులలో మనుష్యాత్యక పిత్యదేవతలకే ఈ పిండపిత్యయజ్ఞము. దర్శపూర్ణమాసాదులైన ఇతర యజ్ఞములు దేవతలకే. ఆ కారణముచే ఈ పిండపిత్యయజ్ఞముచేతనే పురుషుఁడు పిత్యలోకమునందు సంచరించుచున్నాఁడు. ఇచట శ్రుతి పిండపిత్యయజ్ఞమును ప్రశంసించినది.

20. మంత్రము : యః పితృభ్యః కరోతి । స ఈశ్వరః ప్రమేతోః । ప్రాజాపత్యయర్చా పునరైతి । యజ్ఞో వై ప్రజాపతిః । యజ్ఞేనైవ సహ పునరైతి । న ప్రమాయుకో భవతి, ఇతి ।

అర్థము : యఃఁ=ఏ పురుషుఁడు, పితృభ్యః=పిత్యదేవతలకొఱకు, కరోతి=పూర్వోక్తమైన పిత్యమేధ కర్మను, కరోతి=చేయుచున్నాఁడో, సః=ఆ పురుషుఁడు, ప్రమేతోః=శీఘ్రముగ మరణించుటకు, ఈశ్వరః భవతి=సమర్థుఁడగుచున్నాఁడు. (తత్పరిహారాయ=ఆ దోషము పోవుటకై,) ప్రాజాపత్యయా ఋచా=ప్రజాపతి దేవతాకమైన మంత్రము చేత, పునఃఐతి=గార్హపత్య ప్రదేశమును గూర్చి మఱల రావలెను. ప్రజాపతిః=ప్రజాపతి, యజ్ఞః వై=యజ్ఞస్వరూపుఁడే, (తథా సతి=అట్లుకాఁగా,) యజ్ఞేన సహైవ=యజ్ఞముతో కూడనే, పునఃఐతి=మఱల వచ్చినవాఁ డగుచున్నాఁడు, (తదా=అప్పుడు) సఃఁ=ఆ యజ్ఞకర్త, ప్రమాయుకఃఁ న భవతి=మరణించువాఁ డగుటలేదు.

తాత్పర్యము : ''ప్రజాపతే నత్వదేతాని'' అను మంత్రప్రకరణముతో గార్హపత్య ప్రదేశమును గూర్చి ఆగమనము ఇచట విధించఁబడుచున్నది. పిత్యదేవతల నిమిత్తము పిత్యమేధ యజ్ఞమును చేసిన యజమానుఁడు పిత్యదేవత లకు ప్రియుఁడు కనుక శీఘ్రముగ మరణించును. ఆ దోషము పోవుటకై ప్రాజాపత్య మంత్రముచే ఆ యజ్ఞకర్త గార్హపత్య ప్రదేశమునకు మఱల రావలెను. ప్రజాపతి యజ్ఞస్వరూపుఁడే కావున యజ్ఞరూపుఁడే అగును. ప్రాజాపత్య మంత్రముతో గార్హపత్య ప్రదేశమునకు వచ్చుటవలన యజ్ఞముతో కూడనే వచ్చినవాఁ డగును. అందువలన యజ్ఞకర్త మరణించఁడు.

21. మంత్రము : పితృలోకే వా ఏతద్యజమాన శ్చరతి । యత్పితృభ్యః కరోతి । స ఈశ్వర ఆర్తిమార్తోః । ప్రజాపతిస్త్వా వైనం తత ఉన్నేష్యతీత్యాహుః । యత్ప్రాజాపత్యయర్చా పునరైతి । ప్రజాపతిరేవైనం తత ఉన్నయతి । నా ఽఽర్తిమార్ఛతి యజమానః (౧౦) ఇతి ।

ఇత్యష్టౌ పద్యన్తే పద్యన్తే షడ్వా ఋతవో వర్తన్తే ఽనవ స్యాన్నేదీయఃస్థ యజ్ఞో యజమాన శ్చరతి యత్పితృభ్యః కరోతి పఞ్చ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే తృతీయ ప్రపాఠకే దశమో ఽనువాకః ॥ ౧౦ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమాష్టకే తృతీయాధ్యాయే దశమో ఽనువాకః ॥ ౧౦ ॥

దేవాసురా అగ్నిష్టోమయోర్వై వై యశ్చాదర్శే దేవా వై యదన్యైర్ధర్మైర్బ్రహ్మవాదినో నాగ్నిష్టోమో నపవిత్రం దేవస్యాహం త్వాగ్ం సప్తన్నహోమాన్నుషదం త్వేడ్రే వృతగ్ం హత్యా దశ । దేవాసురా వా ఽఽజ్యేనం తస్మాద్యాజపేయయాజీ దేవస్యాహం వాజస్యావరుద్ధ్యా ఇన్ద్రియమేవాస్మిన్ హ్లాకా హి పితరః పఞ్చషష్ఠిః ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమాష్టకే తృతీయో ఽధ్యాయః ॥ 3 ॥

పిత్యభ్యః కరోతి యత్=పిత్యదేవతలకొఱకు పిండపిత్యయజ్ఞమును చేయుచున్నాఁ డనుట యేది కంటో, తేన=దానిచే, యజమానఃఁ=యజమానుఁడు, పిత్యలోకే వై=పిత్యలోకమునందే, చరతి=సంచరించుచున్నాఁడు. (అతఃఁ=ఇందువలన,) సఃఁ=ఆ యజమానుఁడు, ఆర్తిమ్=పీడను, ఆర్తోఃఁ=పొందుటకు, ఈశ్వరఃఁ భవతి=సమర్థుఁడగుచున్నాఁడు. తమ్ ఏనమ్=ఆ ఆర్తిని పొందిన ఈ యజమానుని, ప్రజాపతిఃఁ వై=ప్రజాపతియే, తతఃఁ=ఆ ఆర్తి నుండి, ఉన్నేష్యమ్=ఉద్ధరించుటకై, అర్హతీతి=యోగ్యుఁడగుచున్నాఁడని, ఆహుఃఁ=అభిజ్ఞులు చెప్పుచున్నారు. ప్రాజాపత్యా ఋచా=ప్రాజాపత్య మంత్రముచే, పునఃఐతి యతిఁ=గార్హపత్య దేశమును గూర్చి మఱల వచ్చినచో, ప్రజాపతిరేవ=ప్రజాపతియే, ఏనమ్=ఈ యజమానుని, తతఃఁ=ఆ ఆర్తినుండి, ఉన్నయతి=ఉద్ధరించును. యజమానఃఁ=యజమానుఁడు, ఆర్తిమ్=పీడను, నార్ఛతి=పొందఁడు.

ఏమంత్రకపునరాగమనమును ఈ శ్రుతి ప్రశంసించుచున్నది. పిత్యదేవతలకై పిండపిత్యయజ్ఞమునుచేసిన యజమానుఁడు పిత్యలోకమునందే సంచరించును. అందువలన ఆ యజమానుఁడు మనుష్యలోకమునందు నిస్పృహఁ డగుటవలన ఈ లోకమున పీడను పొందును. అట్టి యీ యజమానుని ప్రజాపతియే ఆ ఆర్తినుండి ఉద్ధరించుటకు యోగ్యుడని అభిజ్ఞులు చెప్పుచున్నారు. అందువలన ప్రాజాపత్య మంత్రమును పఠించుచు మఱల గార్హపత్య ప్రదేశమునకు వచ్చుచున్న ఈ యజమానుని ప్రజాపతియే ఉద్ధరించును. ఆ యజమానుఁడును ఆర్తిని పొందఁడు.

దశమానువాకము సమాప్తము.

తైత్తిరీయ బ్రాహ్మణమందు ప్రథమకాండమందు తృతీయాధ్యాయము పరిసమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే చతుర్థః ప్రపాఠకః

ప్రథమోఽనువాకః

1. మంత్రము : ఉభయే వా ఏతే ప్రజాపతే రధ్యసృజ్యన్త । దేవాశ్చాసురాశ్చ । తాన్వ్యజానాత్ । ఇమే కన్య ఇమే కన్య ఇతి । స దేవాన్గంఽ
సకరోత్ । తానభ్యషుణోత్ । తాన్పవిత్రేణాపునాత్ । తాన్రస్తై త్పవిత్రస్య వ్యగృహ్ణాత్ । తే గ్రహా అభవన్ । తద్గ్రహాణాం
గ్రహత్వమ్ (౧) । దేవతా వా ఏతా యజమానస్య గృహే గృహ్యన్తే । యద్గ్రహాః । విదురేవం దేవాః । యస్యైవం విదుష
ఏతే గ్రహా గృహ్యన్తే, ఇతి ।

అవతారిక : తృతీయ ప్రపాఠకమునందు ప్రధానముగ వాజపేయ క్రతువు వర్ణించఁబడినది. పునరాధేయము, పిండపిత్యయజ్ఞము
కూడ అందే వర్ణించఁబడినవి. సోమాది బ్రాహ్మణమునందు పూర్వము చెప్పఁబడినది ఈ చతుర్థ ప్రపాఠకమునందు
చెప్పఁబడును. ఈ ప్రథమానువాకమునందు గ్రహములు చెప్పఁబడుచున్నవి.

అర్థము : దేవాశ్చ అసురాశ్చ=దేవతలును, అసురులునగు, ఏతే ఉభయే=ఈ ఉభయులు, ప్రజాపతేః వై=ప్రజాపతినుండియే,
అధ్యసృజ్యన్త=అధికముగ సృజించఁబడిరి. 'ఇమే అన్యే ఇమే అన్యే ఇమే అన్యే' ఇతి='వీరు ఇతరులైన దేవతలు, వీరు
ఇతరులైన అసురులు' అని, తాన్=ఆ దేవాసురులను, న వ్యజానాత్=ప్రజాపతి విశేషముగ తెలిసికొనలేకపోయెను.
సః=ఆ ప్రజాపతి, దేవాన్=దేవతలను, అంశూన్=సోమ లతావయవ రూప శరీరములు కలవారినిగా, అకరోత్=చేసెను.
తాన్=ఆ లతావయవ రూప శరీరములను, అభ్యషుణోత్=అభిషవము చేసెను. తాన్=ఆ లతాశరీరములను, అభ్యషుణో
=అభిషవము చేసెను. తాన్=ఆ లతాశరీరములను, పవిత్రేణ=దశాపవిత్ర నామక వస్త్రఖండముచే,
అపునాత్=శోధించెను. పవిత్రస్య=దశాపవిత్రమయొక్క, పరస్తాత్=పరభాగమునఁ (ఉర్ధ్వమునఁ) గల, తాన్=ఆ
రసములను, వ్యగృహ్ణాత్=ఇంద్రవాయ్వాది దేవతలై వివిధముగ గ్రహించెను. తే=ఆ రసములు, గ్రహాః=గ్రహములుగా,
అభవన్=అయినవి. తత్=అందువలన, గ్రహాణామ్=గ్రహములకు, గ్రహత్వమ్=గ్రహ నామము,
సంపన్నమ్=సంపన్నమైనది. గ్రహాః యత్=ఈ గ్రహములు ఏవి కలవో, ఏతాః దేవతాః వై=ఈ గ్రహములు దేవతలే
అయి, యజమానస్య=యజమానునియొక్క, గృహే=గృహమునందు, గృహ్యన్తే=గ్రహించఁబడుచున్నవి. ఏవం
విదుషఃఁ=ఈ విధముగ తెలిసికొనిన, యస్య=ఏ యజమానునియొక్క, గృహే=గృహమునందు, ఏతే గ్రహాఃఁ=ఈ
గ్రహములు, గృహ్యన్తే=గ్రహించఁబడుచున్నవో, ఏనమ్=ఈ యజమానుని, దేవాఃఁ=దేవతలు, విదుఃఁ=తెలిసికొందురు.

తాత్పర్యము : ఇచట శ్రుతి గ్రహముల గ్రహణమును విధించుచున్నది. ప్రజాపతికి అపత్యవిశేషములైన దేవతలు, అసురులు, ఉభయులు
ప్రజాపతినుండి అధికముగ సృజించఁబడుటవలన, అనఁగా వారు బహులముగ నుండుటచే సంకీర్ణులుగా నుండుటవలన,
'వీరు దేవతలు, వీరు అసురులు' అని, ప్రజాపతి వారిని ప్రత్యేకముగ గుర్తింపలేకపోయెను. అందువలన విశిష్ట
జ్ఞానమునై ప్రజాపతి దేవతల శరీరములను సోమలతావయవ రూపములుగాఁ జేసెను. దేవతలు ఆ లతాశరీరములను
తమకు చిహ్నములనుగా ధరించి అసురులకంటే వేఱుగా ప్రజాపతిచే తెలిసికొనఁబడిరి. ప్రజాపతి ఆ లతాదేహము
నభిషవము చేసి దశాపవిత్ర రూప వస్త్రఖండముచే రసమును శోధించి దశాపవిత్రమున ఋధ్వభాగమునఁగల వివిధ
రసమును ఇంద్రవాయ్వాది దేవతలై గ్రహించెను. ఆ రసములు గ్రహములైనవి. 'గృహ్యన్తే ఇతి గ్రహాఃఁ
గ్రహించఁబడుచున్నవి కనుక గ్రహములు'అను వ్యుత్పత్తిచే ఆ రసములకు గ్రహత్వము సంపన్నమైనది.

ఈ గ్రహములు దేవతలుగా అయి యజమానునియొక్క గృహము నందు హవిర్ధానమందు గ్రహించఁబడుచున్నవి.
కనుక ఈ గ్రహములు గ్రహీతవ్యములని విధి. ఈ విధముగ మహిమను తెలిసికొని గ్రహములను గ్రహించిన యజమానుని
దేవతలు తెలిసికొందురు. ఈ యజమానుఁడు బాగుగ ననుష్ఠించినవాఁడని దేవలోకమునందు ప్రసిద్ధిని పొందునని
యర్థము. సౌమిక మంత్ర వ్యాఖ్యాన రూపమైన షష్ఠకాండమునందు ఐంద్ర వాయ్వాది గ్రహవిశేషములే విహితములైనవి.
గ్రహ సామర్థ్యము విధించఁబడలేదు. ఇచట ఆ సామర్థ్యము విహితమైనది కనుక ఈ యనువాకము ఆ షష్ఠకాండమునకు
శేష మగుచున్నది.

2. మంత్రము : ఏషా వై సోమస్యాకూతిః । యదుపాగ్ంశుః । సోమేన దేవాగ్ం స్తర్పయాతీతి ఖలు వై సోమేన యజతే ।
యదుపాగ్ంశుం జుహోతి । సోమేనైవ తద్దేవాగ్ం స్తర్పయతి, ఇతి ।

పదము : ఉపాంశుః యత్=ఉపాంశు గ్రహము ఏది కలదో, ఏషా వై="వాచస్పతయే పవస్వ వాజిన్" అను అనువాకమునే
సిద్ధమైన ఈ ఉపాంశుగ్రహమే, సోమస్య=సోమమునకు, ఆహూతిఃఁ=అంతటను హుతి. సోమేన=సోమరసముచే,
దేవాన్=దేవతలను, తర్పయాతి ఇతి=తృప్తిపఱుచుమనుని, (యజమానఃఁ=యజమానుఁడు,) సోమేన యజతే ఖలు
వై=సోమయాగమునే చేయుచున్నాఁడు కదా! ఉపాంశుమ్=ఉపాంశుగ్రహమును, జుహోతి యత్=హోమము
చేయుచున్నచో, (హోమము చేయవలెను.) తత్ సోమేనైవ=ఆ సంపూర్ణ సోమముచేతనే, దేవాన్=దేవతలను, తర్పయతి=
తృప్తిపఱుచుచున్నాఁడు.

తాత్పర్యము : గ్రహ గ్రహణమును విధించి శ్రుతి యిచట ఉపాంశు గ్రహ హోమమును విధించుచున్నది. "వాచస్పతయే పవస్వ
వాజిన్" అను అనువాకమునే సిద్ధమైన ఈ ఉపాంశుగ్రహమే సోమమునకు అంతటను హుతి. ఇచట పాత్రమునందుఁ
గల సోమరస మంతయు హోమము చేయఁబడుచున్నది. గ్రహాంతరమునందు వలెకొంచెమైనను ఇచట శేషము ఉండదు.
యజమానుఁడు కూడ సోమముచే దేవతలను తృప్తులను చేయుటనను అభిప్రాయముతో సోమయాగమునందు ప్రవ
క్తుఁ డయ్యెను. అందువలన ఉపాంశుగ్రహమును హోమము చేయవలెను. ఆ సంపూర్ణ హోమముచేతనే యజమానుఁడు
దేవతలను తృప్తులను చేయును.

3. మంత్రము : యద్గ్రహాఞ్జుహోతి (౨) । దేవా ఏవ తద్దేవాన్గచ్ఛతి, ఇతి ।

పదము : గ్రహాన్=గ్రహములను, జుహోతి యత్=హోమము చేయుచున్నచో, (హోమము చేయవలెనని విధి.) దేవాః ఏవ=
లతాశరీర ధారులైన దేవతలే, తత్=ఆ గ్రహ హోమముచే, దేవాన్=దివ్య విగ్రహ ధారులైన ఇంద్రవాయ్వాది దేవతలను,
గచ్ఛన్తి=పొందుచున్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఇతర గ్రహ హోమమును విధించుచున్నది. గ్రహములను హోమము చేయవలెను. ఆ గ్రహ హోమముచే
లతాశరీర ధారులైన దేవతలే దివ్య విగ్రహ ధారులైన దేవతలను పొందుదురు.

4. మంత్రము : యచ్చమసా ఞ్జుహోతి । తేనైవానురూపేణ యజమానఃసువర్గం లోకమేతి, ఇతి ।

పదము : చమసాన్=చమస పాత్రములను, జుహోతి యత్=హోమము చేయుచున్నచో, (హోమము చేయవలెనని విధి.) అను
రూపేణ=అనురూపమైన, తేనైవ=ఆ చమస హోమముచేతనే, యజమానఃఁ=యజమానుఁడు, సువర్గం లోకమ్=స్వర్గ
లోకమును, ఏతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఉర్ధ్వ పాత్రస్థములైన సోమరసాత్మక చమసములయొక్క హోమమును విధించి శ్రుతి ఉర్ధ్వమున లేని చతురస్ర పాత్ర
స్థితములైన సోమరసాత్మక చమసములయొక్క హోమము నిచట విధించుచున్నది. దేవతలు గ్రహములచేతనే తృప్తు

అగుటవలన, యజమానుఁడు స్వర్గాది యగుటచే చమసహోమము అనురూప మైనది. అందువలన అనురూప్యత అ చమసహోమముచేతనే యజమానుఁడు స్వర్గమును పొందును.

5. మంత్రము : కిం న్వేతదగ్ర ఆసీదిత్యాహుః । యత్కాత్రాణీతి । ఇయం వా ఏతదగ్ర ఆసీత్ । మృన్మయాని వా ఏతాన్యాస్ । తే నా వ్యావృత మగచ్ఛన్ । త ఏతాని దారుమయాణి పాత్రాణ్యపశ్యన్ । తాన్యకుర్వత (౩) । తైర్వై తే వ్యావృత మగచ్ఛన్ । యద్దారుమయాణి పాత్రాణి భవన్తి । వ్యావృతమేవ తైర్యజమానో గచ్ఛతి, ఇతి ।

అర్థము : పాత్రాణీతి యత్=యజ్ఞశాలయందు కనఁబడుచున్న పాత్రములు ఏవి కలవో, ఏతదగ్రే=ఈ పాత్రముల నిమ్మిళి ము, కిం ను ఆసీత్ ఇతి=ఏ వస్తువు ఉండెనో అని, ఆహుఃకొందఱు అనుచున్నారు. ఏతదగ్రే=ఈ పాత్రము కి పూర్వము, ఇయం వై=ఈ భూమియే, ఆసీత్=ఉండెను. ఏతాని=ఈ పాత్రములు, మృన్మయాని వై=మృ ములుగానే, ఆసన్=ఉండెను. (ఇది సమాధానము.)తైఃఆ మృన్మయ పాత్రములచే, దేవాఃదేవతలు, వ్యా =మనుష్యులకంటె వ్యావృత్తిని (వేఱుచేయుటను), న అగచ్ఛన్=పొందరైరి. (ఇది ప్రశ్న.) తే=ఆ దేవతలు, దారుమయాణి పాత్రాణి=ఒకచోట ఉన్నటువంటి దారుమయములైన పాత్రములను, అపశ్యన్=చూచిరి. తాని=ఆ మయ పాత్రములను, అకుర్వత=చేసిరి. తైఃవై=ఆ దారుపాత్రములచేతనే, తే=ఆ దేవతలు, వ్యావృతమ్=వ్యా అగచ్ఛన్=పొందిరి. దారుమయాణి పాత్రాణి=దారుమయ పాత్రములు, భవన్తి యత్=అగుచున్నచో, వై=ఆ ములచే, యజమానఃయజమానుఁడు, వ్యావృతమ్=వ్యావృత్తిని, గచ్ఛత్యేవ=నిశ్చయముగ పొందును.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రశ్నోత్తరములచే రసగ్రహణాధార రూపములైన పాత్రములను విధించుచున్నది. యజ్ఞశాలయం బడుచున్న పాత్రములు తదుత్పత్తికి పూర్వము ఏ వస్తువుగా ఉండెను? అనఁగా ఆ పాత్రములకు ఉపాదా వస్తువు ఏది? అని కొందఱు ప్రశ్నించుచున్నారు. ఈ పాత్రములు మృన్మయములుగానే కనఁబడుచున్నవి కావు త్పత్తికి పూర్వము ఆ పాత్రములకు ఉపాదానముగ ఈ భూమియే ఉన్నదని సమాధానము. మనుష్యులొఁ లయందు రూఢ మృన్మయ పాత్రములే ఉండును కనుక ఆ మృన్మయ పాత్రములచేత మనుష్యులకంటె దేవతలు త్తిని (వేఱగుటను) పొందరైరని మఱల ప్రశ్నవాదులనుచున్నారు. ఆ దేవతలు ఒకచోట ఉన్నటువంటి దారుమ ములనే చూచి ఆ పాత్రములను తమకొఱకు స్వీకరించి ఆ దారుమయ పాత్రములచే మనుష్యులకంటె వ్యావృత్తి భక్తత్వమును) పొందుచున్నారని ఉత్తరవాదు లనుచున్నారు. కావున దారుమయ పాత్రములను చేయవలెను. ఆ ములచే యజమానుఁడు ఇతరులకంటె వ్యావృత్తిని పొందును.

6. మంత్రము : యాని దారుమయాణి పాత్రాణి భవన్తి । అముమేవ తైర్లోక మభిజయతి । యాని మృన్మయాని । ఇమమేవ తైర్లో మభిజయతి, ఇతి ।

అర్థము : యాని దారుమయాణి పాత్రాణి భవన్తి=ఏ దారుమయ పాత్రములు కలవో, తైఃఆ పాత్రములచే, య యజమానుఁడు, అముం లోకమేవ=స్వర్గలోకమునే, అభిజయతి=అంతమును పొందుచున్నాఁడు (జయించుచున్నా యాని మృన్మయాని=ఏ మృన్మయ పాత్రములు, భవన్తి=కలవో, తైఃఆ పాత్రములచే, ఇమం లోకమేవ=ఈ లోకమునే, అభిజయతి=అంతమును జయించుచున్నాఁడు.

తాత్పర్యము : దేవతల నిమిత్తము ఉన్నటువంటి దారుమయ పాత్రములు, అన్యద్రవ్య సంహార్యము ఉన్నటువంటి మృన్మయ పాత్రములను ఇచట ప్రశంసించఁబడుచున్నవి. యజమానుఁడు దారుమయ పాత్రములచే స్వర్గ లోకమును, మృన్మయ పాత్రములచే భూ లోకమును జయించును.

7. మంత్రము : బ్రహ్మవాదినో వదన్తి । కాశ్చతస్రః స్థాలీర్యాయవ్యాః సోమగ్రహణీరితి । దేవా వై పృశ్నిం మదుహ్రన్ (౪) । తస్యా ఏతే స్తనా అసన్ । ఇయం వై పృశ్నిః । తామాదిత్యా ఆదిత్యస్థాల్యా చతుష్పదః పశూ నదుహ్రన్ । యదాదిత్యస్థాలీ భవతి । చతుష్పద ఏవ తయా పశూన్యజమాన ఇమాం దుహే । తామిన్ద్ర ఉక్థ్యస్థాల్యేన్ద్రియ మదుహత్ । యదుక్థ్యస్థాలీ భవతి । ఇన్ద్రియమేవ తయా యజమాన ఇమాం దుహే । తాం విశ్వే దేవా ఆగ్రయణ స్థాల్యోర్ధ్వ మదుహ్రన్ । యదాగ్రయణ స్థాలీ భవతి । ఊర్ధ్వమేవ తయా యజమాన ఇమాం దుహే । తాం మనుష్యా ధ్రువస్థాల్యాయు రదుహ్రన్ । యద్ధ్రువస్థాలీ భవతి । ఆయురేవ తయా యజమాన ఇమాం దుహే । స్థాల్యా గృహ్ణాతి । వాయవ్యేన జుహోతి । తస్మా దన్యేన పాత్రేణ పశూన్గృహన్తి । అన్యేన ప్రతిగృహ్ణన్తి । అథో వ్యావృతమేవ తద్యజమానో గచ్ఛతి (౫), ఇతి ।

గ్రహత్వం గ్రహో ఋహోత్యకుర్యాదుహ న్నాగ్రయణ స్థాలీ భవతి నవ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాండే చతుర్థ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ౧ ॥

అర్థము : వాయవ్యాఃవాయ్వాది దేవతాకములును, సోమగ్రహణీఃసోమరసమును గ్రహించునవియునగు, చతస్రఃస్థాలీఃస్థాల్యఃఆ నాలుగు పాత్రములు, కాఃఎటువంటివి?, ఇతిఅని, బ్రహ్మవాదినఃమంత్రజ్ఞులు, వదన్తిఅనుచున్నారు (ప్రశ్నించుచున్నారు). దేవాఃదేవతలు, పృశ్నిమ్గోరూప భూమిని, అదుహ్రన్వై=పాలు పితికిరి కదా! తస్యాఃఆ గోరూప భూమికి, ఏతేఈ నాలుగు స్థాలులు, స్తనాఃస్తనములుగా, ఆసన్=అయినవి. ఇయం వై=ఈ భూమియే, పృశ్నిఃపృశ్ని శబ్దార్థము. తామ్=ఆ పృశ్నిని, ఆదిత్యాఃఆదిత్యులు, ఆదిత్యస్థాల్యా=ఆదిత్యస్థాలిచే, చతుష్పదఃపశూన్=నాలుగు పాదములు కల పశువులను అదుహ్రన్=పితికిరి. ఆదిత్యస్థాలీ భవతి యత్=ఆదిత్యస్థాలి యేది కలదో, తయా=ఆ ఆదిత్యస్థాలిచే, యజమానఃయజమానుఁడు, ఇమామ్=ఈ పృశ్నిని, చతుష్పదఃపశూనేవ=నాలుగు పాదములు గల పశువులనే, దుహే=పితుకుచున్నాఁడు.

ఇన్ద్రఃఇంద్రుఁడు, తామ్=ఆ పృశ్నిని, ఉక్థ్యస్థాల్యా=ఉక్థ్యస్థాలిచేత, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, అదుహత్ =పితికెను. ఉక్థ్యస్థాలీ భవతి యత్=ఉక్థ్యస్థాలి యేది కలదో, తయా=ఆ ఉక్థ్యస్థాలిచేత, యజమానఃయజమానుఁడు, ఇమామ్=ఈ గోరూప భూమిని, ఇన్ద్రియమేవ=ఇంద్రియ సామర్థ్యమునే, దుహే=పితుకుచున్నాడు. తామ్=ఆ గోరూపభూమిని విశ్వే దేవాఃవిశ్వేదేవ దేవతలు, ఆగ్రయణస్థాల్యా=ఆగ్రయణ స్థాలిచేత, ఊర్ధమ్ =ఊర్ధమును (శరీర బలమును), అదుహ్రన్=పితికిరి. ఆగ్రయణస్థాలీ భవతి యత్=ఆగ్రయణస్థాలి యేది కలదో, తయా=దానిచే, యజమానఃయజమానుఁడు, ఇమామ్=ఈ పృశ్నిని, ఊర్ధమేవ=ఊర్ధమునే, దుహే=పితుకుచున్నాఁడు.

మనుష్యాఃమనుష్యులు, తామ్=ఆ పృశ్నిని, ధ్రువస్థాల్యా=ధ్రువస్థాలిచేత, ఆయుఃఆయువును, అదుహ్రన్=పితికిరి. ధ్రువస్థాలీ భవతి యత్=ధ్రువస్థాలి యేది కలదో, తయా=దానిచే, యజమానఃయజమానుఁడు, ఇమామ్=ఈ

గోరూప భూమిని, అయునేవ=అయువునే, దుహే=పీతుకుచున్నాఁడు. స్థాల్యా=మృన్మయస్థాలితో, గృహ్ణాతి=సో
సమును గ్రహించవలెను. వాయవ్యేన=తత్తద్దేవతాకమైన దారుమయ పాత్రముచే, జుహోతి=హోమము చేయవలె
తస్మాత్=అకారణమువలన, (లోకే=లోకమునందు,) అన్యేన పాత్రేణ=మఱియొక పాత్రముచేత, పయాన్=పశువులని
దుహన్తి=పాలుపితుకుచున్నారు. అన్యేన=ఇంకొక పాత్రముచే, ప్రతిగృహ్ణన్తి=ప్రతిగ్రహించుచున్నారు. అథో=మఱియు
తద్యజమానః=ఆ విధముగఁ జేయుచున్న యజమానుఁడు, వ్యావృతమేవ=ఇతరులకంటె వ్యావృత్తినే, గచ్ఛతి=పొం
చున్నాఁడు.

తాత్పర్యము : శ్రుతి యిచట ప్రశ్నోత్తరములచే స్థాలిని నిరూపించి, మృన్మయ పాత్రములకు, దారుమయ పాత్రములకు యా
క్రమముగ గ్రహణ హోమముల వ్యవస్థను విధించుచున్నది. వాయుఃస్వామీ యేషాం దారుమయాణాం పా
షాణాం తే వాయవ్యాఃవాయువు దేవతగాఁ గల దారుమయ పాత్రములు వాయవ్యములని అర్థము. ఒక్కొక్క
పాత్రమునకు ఒక్కొక్క దేవుఁడు స్వామిగా నుండును. కాని వాయువు వరమును కోరియుండుటచే వాయవ్య శబ్దం
చేతనే తత్తద్దేవతాక దారుమయ పాత్రములకు వ్యవహారమేర్పడినది. ఈ విషయము ఐన్ద్రవాయవ గ్రహ బ్రాహ్మణం
నందు ''శే వాయు మబ్రువన్నిమం నఃస్వదయేతి। సోఽబ్రవీద్వరం వృణై మద్దేవత్యాన్యేవ వఃపాత్రాణ్యుద్యన్తా ఇతి।
తస్మాన్నానాదేవత్యాని సన్తి వాయవ్యాన్యుద్యన్తే'' అని ఆమ్నాత మైనది. 'ఐన్ద్రవాయవం గృహ్ణాతి మైత్రావరుణం
గృహ్ణాతి' అని శ్రుతి చెప్పుటవలన ఆ వాయవ్యములైన పాత్రవిశేషములు సోమగ్రహణార్థములని స్పష్ట మగుచున్నది.
ఆ విధముగనే, నాలుగు మృన్మయ స్థాలులు (పాత్రములు) కూడ సోమగ్రహణులని యిచట ప్రసిద్ధి కలదు. ఆ స్థాలు
లెటువంటివని మంత్రజ్ఞుల ప్రశ్న. ఆ ప్రశ్నకు సమాధానము ఈ విధముగా చెప్పఁబడుచున్నది. పూర్వము ఒక్కప్పుడు
భూమి (పృశ్ని) శ్వేత గోరూపముగ అయినది. భూ వికారములైన ఆదిత్యస్థాలి, ఉష్ణ్యస్థాలి, ఆగ్రయణస్థాలి, ధ్రు
స్థాలి అను నాలుగు స్థాలివిశేషములు శ్వేతగోరూపయైన భూమికి (పృశ్నికి) స్తనములుగా అయినవి. ఆ స్తనములను
పీతికి, ఆదిత్యాదులు పశ్వాది ఫలములను పొందిరి. ఈ విధముగ యజమానుఁడు కూడ ఆ ఫలములను పొందుటకై
స్థాలీచతుష్టయమును చేయవలెను. చేసి, తత్తద్దేవతా సంబంధినియైన స్థాలియందు అయా దేవతలకొఱకు సోమ
మును గ్రహించవలెను. ఆ సోమరసమును హోమకాలమున, దారుమయ వాయవ్య పాత్రమందు పోసి ఆ దారుమయ
పాత్రముతో హోమము చేయవలెను. ఈ విధముగ యజ్ఞములందు ఉండుటవలననే లోకమునందుఁ గూడ ధేనూ
పాత్రము ఒకటిగాను, క్షీరగ్రహణ పాత్రము ఇంకొకటిగాను ఉండును. మఱియు ఈ విధముగ చేయుటచే
యజమానుఁడు ఇతరులకంటె వ్యావృత్తిని (పృథక్త్వమును) పొందుచున్నాఁడు.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే చతుర్థ ప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

యువగ్ం సురామ మశ్వినా। నముచావాసురే సచా। పిపిపానా శుభస్పతీ। ఇన్ద్రం కర్మస్వావతమ్, ఇతి।

ప్రథమానువాకమున సోమవిశేషమందు గ్రహవిధి చెప్పఁబడినది. ద్వితీయానువాకమందు సౌత్రామణీ శేషములైన మంత్రములు చెప్పఁబడుచున్నవి. అందు ఆశ్విన సారస్వతైంద్ర గ్రహములందు మూఁడింటియందును సాధారణమైన యాజ్యానువాక్యా యుగళము చెప్పఁబడుచున్నది. అందు ఇది పురోనువాక్య.

హే అశ్వినా! (అశ్వినౌ!)=ఓ అశ్వినీదేవతలారా!, నముచౌ అసురే=నముచి నామకుఁడైన ఒకానొక అసురునియందు, సచా=సంబద్ధమైనదియు, సురామమ్=సురచే సంపాదితమునైన, ఇమమ్=ఈ పాత్రస్థమైన ద్రవ్యశేషమును, పిపీపానా=విశేషముగ త్రాగుచున్నవారును, శుభస్పతీ=శోభన కర్మకు పాలకులైన, యువమ్(యువామ్)=మీరు, కర్మసు=ఈ కర్మలందు, ఇన్ద్రమ్=ఇంద్రుని, అవతమ్=సహపానమునచే పాలించుఁడు.

నముచి నామకుఁడైన అసురునియందు సంబద్ధమైన ఈ పాత్రమునందుఁగల ద్రవ్య శేషమును విశేషముగ త్రాగుచున్న మీరు కర్మలందు ఇంద్రుని సహపానమునచే పాలించుఁడు. మీరు శోభన కర్మను పాలించువారు. ఇది పురోనువాక్య.

పుత్రమివ పితరా వశ్వినోభా। ఇన్ద్రావతం కర్మణా దగ్ంసనాభిః। యత్సురామం వ్యపిబఃశచీభిః। సరస్వతీ త్వా మఘ
వన్నభీష్టౌత్, ఇతి।

హే అశ్వినా!=ఓ అశ్వినీదేవతలారా!, ఉభా=మీరుభయులు, పితరౌ పుత్రమివ=తల్లిదండ్రులు పుత్రునివలె, కర్మణా=ఈ కర్మచేత, అవతమ్=యజమానుని రక్షించుఁడు. హే ఇన్ద్ర!=ఓ ఇంద్రుఁడా!, దగనాభిః=కర్మవిశేషములచేత, శచీభిఃసహశక్తులతోఁ గూడ, త్వమ్=నీవు, సురామమ్=సురచే సంపాదితమైన ఈ రస విశేషమును, వ్యపిబఃయత్=విశేషముగ త్రాగితివికనుక, (యజమానం రక్ష=యజమానుని రక్షించుము). హే మఘవన్!=ఓ యింద్రా!, సరస్వతీ=ఈ సరస్వతి, త్వా=నిన్ను, అభీష్టౌత్=అంతటను సంతోషముఁబొఁగాక.

ఓ అశ్వినీదేవతలారా! లోకమునందు తల్లిదండ్రులు కుమారుని పాలించువిధముగ యజమానుని ఈ కర్మచే రక్షించుఁడు. ఓ యింద్రా! కర్మవిశేషముచేత శక్తులతోఁ గూడ నీవు సురచే సంపాదితమైన ఈ రసవిశేషమును విశేషముగ త్రాగితివి కనుక యజమానుని రక్షించుము. ఓ యింద్రా! ఈ సరస్వతి నిన్ను అంతటను సంతోషింపఁజేయుఁగాక. ఇది యాజ్య.

అహావ్యగ్నే హవిరాస్యే తే। స్రుచీవ ఘృతం చమూ ఇవ సోమఃపవీతమ్। వాజసనిగ్ం రయిమస్మే సువీరమ్। ప్రశస్తం ధేహి
యశసం బృహన్తమ్, ఇతి।

హే అగ్నే!=ఓ అగ్నీ!, స్రుచి ఘృతమివ=జుహువు మొదలగు దానియందు అజ్యముపలె, చమూ సోమఃఇవ=చమస పాత్రములందు సోమమువలెను, తే=నీయొక్క, ఆస్యే=ముఖమునందు, హవిఃఈ హవిస్సు, అహావి=హుతమైనది. అస్మే=మాయందు, వాజసనిమ్=అన్నదాతయు, రయిమ్=ధనవంతుఁడును, ప్రశస్తమ్=విద్యాది గుణములచే ప్రశస్తుఁడును, యశసమ్=యశస్వియు, బృహన్తమ్=గొప్పవాఁడునగు (సర్వకార్య సమర్థుఁడునగు) సువీరమ్=శోభన కర్మ శూరుఁడైన పుత్రుని, ధేహి=సంపాదించుము.

తాత్పర్యము : ఇక మంత్రద్వయముచే హవిరూపమైన సురకు అనుమంత్రణము చెప్పఁబడుచున్నది. అందు ఇది ప్రథమ మంత్ర ఓ అగ్నీ! జుహ్వాది రూపమైన హోమసాధనమందు ఆజ్యమువలెను, చమస పాత్రములందు సోమమువలెన ముఖమునందు ఈ హవిస్సు (ద్రవ్యము) హుత మైనది. అందువలన మాయందు వాజసనీత్యాది గుణ విశిష్ట శోభన కర్మ శూరుఁడునగు పుత్రుని ఉంచుము (సంపాదించుము).

4. మంత్రము : యస్మిన్నశ్వాస ఋషభాస ఉక్షణః। వశా మేషా అవస్పశాస ఆహుతాః। కీలాలపే సోమపృష్ఠాయ వేధసే। హృదా మతిం జనయ చారు మగ్నయే, ఇతి।

అర్థము : యస్మిన్=ఏ అగ్నియందు, ఆహుతాః=ఆహుతములైన, అశ్వాసః=అశ్వములు, ఋషభాః=ఋషభములు (ఎద్దులు) ఉక్ష(వా)ణః=వీర్యసేచన సమర్థములైన ఎద్దులు, వశాః=గొడ్డుటావులు, మేషాః=పొట్టేళ్లు, అవస్పశాసః=యజమానులచే సమర్పించఁబడినవో, కీలాలపే=అన్నరసమును త్రాగువాఁడును, సోమపృష్ఠాయ=సోమయాగమునందలి పృష్ఠస్తోత్ర కలవాఁడును, వేధసే=విధాతయునగు, అగ్నయే=ఆ అగ్నికొఱకు, హృదా=అంతఃకరణముచే, చారుం మతిం=కర్మానుష్ఠాన విషయమున సమీచీన బుద్ధిని, జనయాహమ్=సంపాదించుచున్నాను.

తాత్పర్యము : అశ్వమేధ యాగమున అగ్నియందు అశ్వములు హుతము లగును. ''ఐన్ద్ర వృషభమ్'' ఇత్యాది విహిత కర్మలందు ఋషభములు అగ్నియందు హుతము లైనవి. ''ఐన్ద్రముక్షాణమ్'' ఇత్యాది విహిత కర్మలందు వీర్య సేచన సమర్థములైన ఎద్దులు అగ్నియందు హుతము లైనవి. ''మైత్రావరుణీం వశా మాలభేత'' ఇత్యాది విహిత కర్మలందు గొడ్డుటావులు అగ్నియందు హుతము లైనవి. ''సారస్వతం మేషమ్'' ఇత్యాది విహిత కర్మలందు పొట్టేళ్లు అగ్నియందు హుతము లైనవి. ఇవి యన్నియు యజ్ఞకర్తచే అగ్నియందు సమర్పించఁబడినవి. అటువంటి అగ్నికొఱకు అంతఃకరణమున కర్మానుష్ఠాన విషయమున సమీచీన బుద్ధిని సంపాదించుచున్నాను. ఆ అగ్ని అన్నరసమును త్రాగువాఁడు, సోమయాగమునందలి పృష్ఠస్తోత్రములు కలవాఁడు. మఱియు విధాత. ఇది రెండవ అనుమంత్రణ మంత్రము.

5. మంత్రము : నానా హి వాం దేవహితగ్ం సదో మితమ। మా సగ్ంస్కృతాం పరమే వ్యోమన్। సురా త్వమసి శుష్మిభిర్న ఊర్జా। మా మా హిగ్ంసీ స్వాం యోని మావిశన్ (అ)। యదత్ర శిష్టగ్ం రసినః సుతస్య। యదిన్ద్రో అపిబచ్ఛచీభిః। అహం తదస్య మనసా శివేన। సోమగ్ం రాజానమిహ భక్షయామి।

అర్థము : (హే సోమగ్రహా సురాగ్రహా!=ఓ సోమగ్రహా సురాగ్రహములారా!,) వామ్=మీకు, దేవహితమ్=దేవతలకు హితకరమైన, సదః=నివాస స్థానము, నానా మితమ్=వేఱుగానే సంపాదించఁబడినది. (అతః=ఈ కారణమువలన,) పరమే వ్యోమన్=ప్రవృద్ధమైన ఆకాశమునందు (భక్షణ స్థానమందు), మా సంస్కృతాం=పరస్పరము సంస్పృష్టులు కావలదు. (ఓ పాత్రస్థ ద్రవ్య!=ఓ పాత్రమునందలి ద్రవ్యమా! త్వమ్=నీవు,) శుష్మిభిః=బలము కల, సురా=సురవు, అసి=అగుచున్నావు. ఏషః సోమః=ఈ సోమము, (సుప్రసిద్ధవిభవః=సుప్రసిద్ధ వైభవము కలది). త్వమ్=నీవు, స్వాం యోనిమ్=స్వకీయస్థానమును, ఆవిశన్=అంతటను ప్రవేశించుచు, మామ్=నన్ను, మా హింసీః=హింసింపకుము.

అత్ర=ఈ పాత్రమునందు, రసినః=రసవంతమును, సుతస్య=అభిషుతమునైన సోమమునొక్క, యత్=అస్తి=అవశేషము ఏది కలదో, ఇన్ద్రః=ఇంద్రుఁడు, శచీభిః=స్వశక్తులతోఁగూడ, యత్ అపిబత్=ఏ సోమ త్రాగెనో, అస్య=ఈ పాత్రస్థ ద్రవ్యముయొక్క, తత్=ఏకదేశమైన, సోమం రాజానమ్=ఓషధిరాజైన సోమమును, అహమ్=నేను, శివేన మనసా=భక్తియుక్తమైన మనస్సుతో, ఇహ=ఈ కర్మయందు, భక్షయామి=భక్షించుచున్నాను.

తాత్పర్యము : ఓ సోమగ్రహ సురాగ్రహములారా! మీయొక్క నివాసస్థానము వేఱుగానే సంపాదించఁబడినది. కనుక ప్రకృష్టమైన ఆకాశమున (భక్షణస్థానమందు) పరస్పరము సంస్పృష్టులు కావలదు. ఓ పాత్రమందలి ద్రవ్యమా! నీవు బలము కలిగిన సురవు అగుచున్నావు. ఈ సోమము సుప్రసిద్ధ వైభవము కలది. నీవు ఉదర రూపమైన స్వకీయ స్థానమును ప్రవేశించుము నన్ను హింసింపకుము. ఈ పాత్రమునందుఁ గల అభిషుతమైన ఓషధిరాజైన సోమముయొక్క శేషమును భక్తియుక్త మనస్సుతో నేను ఈ కర్మయందు త్రాగుదును. ఇంద్రుఁడు దీనిని స్వశక్తులతోఁ గూడ త్రాగెను. ఇచట రెండు మంత్రములు కలవు. ''నానా హి వాం దేవహితమ్'' ఇత్యాదికము ఒక మంత్రము. వీనిలో ఏదియేని ఒక మంత్రమును పఠించుచు యజమానుఁడు పాత్రమునఁ గల సోమరస శేషమును త్రాగవలెను.

5. మంత్రము : ద్వే స్రుతీ అశృణవం పితౄణామ। అహం దేవానాముత మర్త్యానామ। తాభ్యామిదం విశ్వం భువనగ్ం సమేతి। అన్తరా పూర్వమపరం చ కేతుమ।

పితౄణామ్=మా పూర్వపురుషులకు, ద్వే స్రుతీ ఇతి=రెండు మార్గములని, అహమ్=నేను, అశృణవమ్=శాస్త్రముఖమున వినియుంటిని. దేవానామ్=దేవతలకు, ఏకః మార్గః=ఒక మార్గము. ఉత=మఱియు, మర్త్యానామ్=మనుజులకు, ఏకః మార్గః=ఒక మార్గము. తాభ్యామ్=ఆ రెండు మార్గములచే, ఇదం విశ్వం భువనమ్=ఈ సర్వ భువనమును, సమేతి=శాస్త్రార్థానుష్ఠాన పరమైన సర్వ ప్రాణిజాతము బాగుగ పొందుచున్నది. పూర్వం కేతుమ్=పూర్వ చిహ్నమైన పృథివిని, చ=మఱియు, అపరం కేతుమ్=అపర చిహ్నమైన దివిని, అన్తరా=మధ్యమమున, ద్వే స్రుతీ వర్తేతే ఇత్యర్థః=రెండు మార్గములు ఉన్నవని యర్థము.

తాత్పర్యము : మా పూర్వపురుషులకు రెండు మార్గములని నేను శాస్త్రముఖమున వినియుంటిని. ఆ మార్గములలో ఒకటి దేవతలకు, ఇంకొకటి మర్త్యులకుఁ గలవు. మర్త్యులు దేవమార్గమున బ్రహ్మలోకమునకు వెళ్లి అచట దేవతలై తిరిగి భూలోకమునకు రారు. మర్త్యుల మార్గమున మానవులు స్వర్గమునకు వెళ్లి అచట స్వర్గసుఖము ననుభవించి తిరిగి భూలోకమునకు వత్తురు. అరెండు మార్గములచే ఈ సమస్త భువనమును శాస్త్రార్థానుష్ఠాన పరమైన సర్వ ప్రాణిజాతము బాగుగ పొందును. ఈ మంత్రమును చదువుచు పూర్వమంత్రమునందు చెప్పఁబడిన పాత్రస్థద్రవ్య దేశమును వల్మీకవపయందైనను పోయవచ్చునని ''ద్వే స్రుతీ..కేతుమితి వా వల్మీకవపాయా మవనయేత్'' అను కల్పసూత్రము చెప్పుచున్నది.

యస్తే దేవ వరుణ గాయత్రచ్ఛన్దాః పాశః। తం త ఏతేనావయజే, ఇతి।

హే వరుణ దేవ!=ఓ వరుణ దేవా!, తే=నీకు, గాయత్రచ్ఛన్దాః=గాయత్రి ఛందస్సులోఁ గూడినదైన, యః పాశః=ఏ పాశము, అస్తి=కలదో, తే=నీయొక్క, తం పాశమ్=ఆ పాశమును, ఏతేన=ఈ పాత్రముచే, అవయజే=నశింపఁజేయుచున్నాను.

తాత్పర్యము : ఓ వరుణ దేవా! గాయత్రి ఛందస్సులోఁ గూడిన నీ పాశమును ఈ పాత్రముచే నశింపఁజేయుచున్నాను. ఈ మంత్రమును చదువుచు అశ్విన పాత్రమును స్వాహా అని అవభృథమునందు పడవేయవలెనని ''యస్తే దేవ..... అశ్వినపాత్ర మవభృథే ప్రవిధ్యన్తి'' అను కల్పసూత్రము చెప్పుచున్నది.

యస్తే దేవ వరుణ త్రిష్టుప్చన్దాః పాశః తం త ఏతేనావయజే। యస్తే దేవ వరుణ జగతీ ఛన్దాః పాశః। తం త ఏతే నావయజే, ఇతి।

అర్థము : హే వరుణ దేవ!, తే, త్రిష్టుప్పన్నాః యః పాశః అస్తి=త్రిష్టుప్ఛందస్సులోఁ గూడిన పాశ మేది కలదో, తం [illegible] ఏతేన=ఈ పాత్రముచే, అవయజే=నిరోపఁజేయుచున్నాను. హే వరుణ దేవ!, తే, యః జగతీఛన్నాః పాశః అస్తి, [illegible] ఏతేన, అవయజే.

తాత్పర్యము : ఓ వరుణ దేవా! త్రిష్టుప్ఛందస్సులోఁగూడిన నీ పాశమును ఈ సారస్వత పాత్రముచే నిరోపఁజేయుచున్నాను. ఓ [illegible] దేవా! జగతీఛ్ఛందస్సులోఁగూడిన నీ పాశమును ఈ ఐంద్రపాత్రముచే నిరోపఁజేయుచున్నాను. పూర్వము[illegible] మంత్రములను పఠించుచు 'స్వాహా'అని చెప్పి సారస్వతపాత్రమును, ఐంద్రపాత్రమును అవభృథమం[illegible] పడవేయవలెను. అనుత్తార్థ పదముల అర్థమును పూర్వమువలెనే గ్రహించవలెను. దీనితో సౌత్రామణి శేష మంత్ర[illegible] సమాప్తములు.

9. మంత్రము : సోమో వా ఏతస్య రాజ్యమాదత్తే। యో రాజా సన్రాజ్యో వా సోమేన యజతే। దేవసువామేతాని హవీగ్ంషి భవన్తి। వన్తే వై దేవానాగ్ం సవాఃత ఏవాస్మై సవాన్ప్రయచ్ఛన్తి। త ఏనం పునఃసువన్తే రాజ్యాయ। దేవసూ రాజా భవతి, సోమ ఆవిశన్యజే రాజ్యాయైకం చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే చతుర్థ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

అర్థము : యఃఁ పురుషుఁడు, రాజా సన్=రాజు అగుచును, వా=లేదా, రాజ్యాఃసన్=రాజత్వ యోగ్యుఁడగుచు, [illegible] యజతే=సోమయాగమును చేయుచున్నాఁడో, సోమఃవై=సోమదేవుఁడి, ఏతస్య=ఇతనియొక్క, రాజ్యమ్=రాజ్యమ్ [illegible] అదత్తే=తీసికొనుచున్నాఁడు. (అతఃతన్నివారణాయ=ఇందువలన దానిని నివారించుట [illegible] దేవసువామ్=రాజ్యముకొఱకు ప్రేరణ చేయునట్టి అగ్న్యాది దేవతలయొక్క, ఏతాని హవీంషి='అగ్నయే గృహపతయే పురోడాశ మష్టాకపాలమ్' అను అనువాకమునందు చెప్పఁబడిన హవిస్సులు, భవన్తి=నిర్వాపము చేయఁబడు [illegible] యుండవలెను. దేవానాం సవాఃఅగ్న్యాది దేవతలయొక్క ఐశ్వర్య విశేషములు, ఏతావన్తఃవై="అగ్నిర్వై గృహపతినాగ్ం సువతే" ఇత్యాదికముచేఁ జెప్పఁబడినవియే. తే ఏవఆ హవిస్సులచే తుష్టులైన ఆ అగ్న్యాది దేవతలు అస్మై=హవిర్నిర్వాపము చేసిన ఈ యజమానునికొఱకు, సవాన్=ఆ గృహపతిత్వాద్యైశ్వర్య విశేషములను, ప్రయచ్ఛన్తి=ఒసఁగుచున్నారు. తే=ఆ దేవతలు, ఏనమ్=ఈ యజమానుని, పునఃమఱల, రాజ్యాయ=రాజ్యముకొఱకు, సువన్తే=ప్రేరణ చేయుచున్నారు.

తాత్పర్యము : రాజు కాని, రాజత్వ యోగ్యుఁడు కాని సోమ యాగము చేయుచున్నచో, అతని రాజ్యమును సోమదేవుఁడు పీడించు [illegible] కావున తన్నివారణమునకై "అగ్నయే గృహపతయే పురోడాశ మష్టాకపాలమ్" అను అనువాకమునందు చెప్పఁబడిన హవిస్సులను నిర్వాపము చేయవలెను (అగ్న్యాది దేవతలకై ఉంచవలెను.) "అగ్నిర్వైనం గృహపతినాగ్ం [illegible] సోమో వనస్పతీనామ్" ఇత్యాదికముచే చెప్పఁబడిన గృహపతిత్వాద్యైశ్వర్యములు యజమానాపేక్షితములు చేసిన సంబంధించినవి. ఆ హవిర్నిర్వాపముచే సంతుష్టులైన ఆ అగ్న్యాది దేవతలు ఈ హవిర్నిర్వాపము చేసిన యజమానుని కొనుగుదురు. మఱియు ఆ దేవతలు ఈ యజమానుని మఱల రాజ్యమునకై ప్రేరణ చేయుదురు. ఇక ఇచట పోషణ విధి ఒకటి ఇచట చెప్పఁబడినది

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే చతుర్థ ప్రపాఠకే

తృతీయోఽనువాకః

ఉదస్థాద్ధేవ్యదితి ర్విశ్వరూపీ। ఆయుర్యజ్ఞపతావధాత్। ఇన్ద్రాయ కృణ్వతీ భాగమ్। మిత్రాయ వరుణాయ చ, ఇతి।

ద్వితీయానువాకమునందు సౌత్రామణి మంత్రములు చెప్పఁబడినవి. తృతీయ చతుర్థానువాకములందు అగ్నిహోత్ర విషయ ప్రాయశ్చిత్తము చెప్పఁబడుచున్నది. అందును ఈ యనువాకమునందు దోహవిషయ ప్రాయశ్చిత్త మభిహిత మగుచున్నది. ఆ ప్రాయశ్చిత్త సందర్భమున ఈ ఉదస్థాత్ ఇత్యాది మంత్రమును యజమానుఁడు పఠించవలెను.

దివీ=దేవతా రూపయు, అదితిఃభూమిరూపయు, విశ్వరూపీ=కృష్ణత్వాది నానారూప యుక్తయునగు అగ్నిహోత్ర హవిర్దోహనార్థమైన ధేనువు, ఉదస్థాత్=లేచుఁగాక! ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, మిత్రాయ=మిత్రదేవునికొఱకు, వరుణాయ చ=వరుణ దేవునికొఱకును, భాగమ్=హవిర్భాగమును, కృణ్వతీ=సంపాదించుచు, యజ్ఞపతౌ=యజ్ఞకర్తయందు, ఆయుఃఆయువును, అధాత్=స్థాపించుఁగాక. (లోడర్థమున లఙ్ప్రయోగము ఛాందసము.)

అగ్నిహోత్ర హవిర్దోహనమునకై ఉన్నటువంటి ఈ ధేనువు దేవీత్యాది పోషణ విశిష్ట యైనది. అట్టి యీ ధేనువు కూర్చుండినచోటునుండి లేచి ఇంద్రాది దేవతలకు హవిర్భాగమును సంపాదించుచు యజ్ఞకర్తయందు ఆయువును స్థాపించుఁగాక.

ఇయం వా అగ్నిహోత్రీ। ఇయం వా ఏతస్య నిషీదతి యస్యాగ్నిహోత్రీ నిషీదతి। తా ముత్థాపయేత్। ఉదస్థాద్ధేవ్యదితిరితి। ఇయం వై దేవ్యదితిః (ం)। ఇమామేవాస్మా ఉత్థాపయతి, ఇతి।

యస్య=అగ్నిహోత్ర హవిర్దోహనమునకై ప్రవర్తించిన ఏ పురుషునియొక్క, అగ్నిహోత్రీ=ధేనువు, నిషీదతి=కూర్చున్నదో, ఏతస్య=ఈ పురుషునకు, అగ్నిహోత్రీ=ధేనువు, ఇయం వై=ఈ భూమిరూపయే అని, ఇయం వై=ఈ భూమి దేవతయే, నిషీదతి=దోహమును ప్రతిబంధించుచున్నదై కూర్చున్నది. తస్మాత్=ఆ కారణమువలన, 'ఉదస్థాద్ధేవ్యదితిః' ఇతి='ఉదస్థాద్ధేవ్యదితిః' ఇత్యాది మంత్రముచే, తామ్=ఆ ధేనువును, ఉత్థాపయేత్=లేపవలెను. ఇయం వై=ఈ భూమియే, అదితిఃదేవీ=మంత్రగతమైన అదితి శబ్దార్థమైన దేవి. (అతఃఇందువలన,) ఇమామేవ=ఈ భూమినే, అస్మై=ఈ యజమానునకై, ఉత్థాపయతి=లేపినవాఁ డగుచున్నాఁడు.

అగ్నిహోత్రహవిర్దోహనమునకై ప్రవర్తుఁడైన యజ్ఞకర్తయొక్క ధేనువు కూర్చున్నది. అగ్నిహోత్ర హవిర్దోహనమునకై ఉన్న ధేనువు భూమిరూపయే అని భూమిదేవతయే దోహమును ప్రతిబంధించుచున్నదై కూర్చున్నది. అందువలన అధ్వర్యుఁడు "ఉదస్థాద్ధేవ్యదితిః" అను మంత్రమును పఠించుచు ఆ ధేనువును లేపవలెను. మంత్రమునందలి అదితిదేవ్యర్థము ఈ భూమియే కనుక, అధ్వర్యుఁడు ఈ భూమినే ఈ యజమానునకై లేపినవాఁ డగును. శ్రుతి యిచట "ఉదస్థాద్ధేవ్యదితిః" అను మంత్రమయొక్క వినియోగమును చెప్పినది. హవిర్దోహనము=పయోరూప హవిస్సును పిదుకుట. దోహనము=పాలు పిదుకుట.

3. మంత్రము : అయుర్యజ్ఞపతావధా దిత్యాహ। అయురేవాస్మిన్ దధాతి, ఇతి।

అర్థము : ''ఆయుః యజ్ఞపతౌ అధాత్'' ఇతి ఆహ = 'అగ్నిహోత్ర దోహనార్థమైన ధేనువు యజ్ఞపతియందు ఆయుస్సు స్థాపించుఁగాక' ''ఉదస్థాత్'' ఇత్యాది ప్రథమ మంత్ర ద్వితీయ పాదము చెప్పుటచే, అస్మిన్ = ఈ యజ్ఞకర్తయందు, ఆయురేవ = ఆయువునే, దధాతి = స్థాపించుచున్నదనియర్థము.

తాత్పర్యము : హవిర్దోహనార్థమైన ధేనువు యజ్ఞకర్తయందు ఆయువును స్థాపించుఁగాక యని ప్రథమ మంత్ర ద్వితీయ పాదము చెప్పుటచే ఆ ధేనువు ఈ యజమానునియందు ఆయువునే స్థాపించునని ఈ బ్రాహ్మణము ఆ మంత్రభాగముయొక్క తాత్పర్యమును చెప్పినది. ఇచట ప్రథమ మంత్ర ద్వితీయ పాద తాత్పర్యము నీ శ్రుతి చూపించినది.

4. మంత్రము : ఇన్ద్రాయ కృణ్వతీ భాగం మిత్రాయ వరుణాయ చేత్యాహ। యథాయజురేవైతత్।

అర్థము : ''ఇన్ద్రాయ కృణ్వతీ భాగం మిత్రాయ వరుణాయ చ'' ఇతి ఆహ = 'హవిర్దోహనార్థయైన ధేనువు ఇంద్రునికొఱకును వరుణునికొఱకును హవిర్భాగమును సంపాదించుచు' (యజమానునియందు ఆయువును స్థాపించుఁగాక) అని ప్రథమ మంత్రముయొక్క ఉత్తరార్థము చెప్పినది. ఏతత్ = ఇది, యథాయజురేవ = యథార్థమే.

తాత్పర్యము : సృష్టము. ఈ బ్రాహ్మణము ప్రథమ మంత్రముయొక్క ఉత్తరార్థముయొక్క యథార్థతను చూపినది.

5. మంత్రము : అవర్తిం వా ఏషైతస్య పాప్మానం ప్రతిఖ్యాయ నిషీదతి యస్యాగ్నిహోత్ర్యుపస్పృష్టా నిషీదతి। తాం దుగ్ధ్వా బ్రాహ్మణాయ దద్యాత్। యస్యాన్నం నాద్యాత్। అవర్తిమేవాస్మిన్నాత్మానం ప్రతిముఞ్చతి (౨), ఇతి।

అర్థము : యస్య = ఏ యజ్ఞకర్త నిమిత్తము, అగ్నిహోత్రీ = అగ్నిహోత్ర హవిర్దోహనార్థమైన ధేనువు, ఉపస్పృష్టా = దోహనమున్నాడు దూడతో కలుపఁబడినదో, ఏషస్య = ఈ యజ్ఞకర్తయొక్క, అవర్తిమ్ = దారిద్ర్య హేతువైన, పాప్మానమ్ = పాపమును, ప్రతిఖ్యాయ = అంతటును తెలియపఱచి, నిషీదతి = కూర్చొనుచున్నది. (అతః ఈ కారణముచేత, యజమానః = యజమానుఁడు,) యస్య = ఏ బ్రాహ్మణునియొక్క, అన్నమ్ = అన్నమును, న అద్యాత్ = ఏతదనంతరము భుజింపఁడో, తామ్ = ఆ ధేనువును, దుగ్ధ్వా = పాలు పిదికి, బ్రాహ్మణాయ = అటువంటి బ్రాహ్మణునికొఱకు, దద్యాత్ = ఈయవలెను. (అనేన = ఈ దానముచేత, యజమానః = యజమానుఁడు,) అవర్తిమ్ = దారిద్ర్యహేతువైన, పాప్మానమేవ = తన పాపమునే, అస్మిన్ = ఈ బ్రాహ్మణునియందు, ప్రతిముఞ్చతి = విడుచుచున్నాఁడు.

తాత్పర్యము : యజ్ఞకర్త నిమిత్తము దోహనమున్నై దూడతో కలుపఁబడిన అగ్నిహోత్ర హవిర్దోహనార్థమైన ధేనువు కూర్చున్నచో ఆ ధేనువు యజమానునియొక్క దారిద్ర్య హేతువైన పాపమును అంతటును ప్రకర్షముగ తెలియపఱచి కూర్చున్నది గావున యజమానుఁడు ఏ బ్రాహ్మణుని యన్నమును ఏతదనంతరము భుజింపఁడో, ఆ ధేనువును పాలు పిదికి ఆ బ్రాహ్మణున కీయవలెను. ఈ దానముచేత యజమానుఁడు దారిద్ర్య హేతువైన పాపమునే ఆ బ్రాహ్మణునికిని విడుచును. వర్తిః = వర్తనమ్. జీవనోపాయః ఇత్యర్థః. అవర్తిః = దారిద్ర్యమ్. ఇచట ప్రాయశ్చిత్తాంతరము విధించఁబడినది.

6. మంత్రము : దుగ్ధ్వా దదాతి। న హ్యదృష్టా దక్షిణా దీయతే, ఇతి।

అర్థము : దుగ్ధ్వా = పాలు పిదికి, దదాతి = ఆ ధేనువును దానము చేయవలెను. అదృష్టా = కనఁబడని, దక్షిణా = దమిణ, హి = ఈయఁబడుట లేదు కదా!

ఇచట దోహన పూర్వక గో దానము ప్రశంసించఁబడుచున్నది. ప్రతి గ్రహీతచే (దానమును స్వీకరించినవానిచే) దూడఁబడని దక్షిణ దానయోగ్యము కాదు కనుక, పాలు పిదుకకుండ గోవును దానము చేయరాదు. లోకమునందు దూడ పాలు పిదికి చూపించి గవాదులను విక్రయించుచుందురు. అందువలన గోవును పాలు పిదికి చూపించి నీవు ఈ విధముగ పాలు పిదికి భుజించుమని యీవిధముగ బ్రాహ్మణునకు గోవును దక్షిణగా నీయవలెను.

7. మంత్రము : పృథివీం వా ఏతస్య పయః ప్రవిశతి। యస్యాగ్నిహోత్రం దుహ్యమానగ్ం స్కన్దతి, ఇతి।

యస్య = ఏ యజమానునియొక్క, అగ్నిహోత్రమ్ = అగ్నిహోత్రముకొఱకు, దుహ్యమానమ్ = పిదుకఁబడిన క్షీరము, స్కన్దతి = భూమిపైని పడునో, ఏతస్య = ఈ యజమానునియొక్క, పయః = క్షీరము, పృథివీం వై = భూమినే, ప్రవిశతి = ప్రవేశించును.

యజమానునియొక్క అగ్నిహోత్రము నిమిత్తము పిదుకఁబడిన క్షీరము కొంచెము నేలమీఁద పడినను అతనియొక్క క్షీర మంతయు పృథివినే ప్రవేశించును. ఇచట ప్రాయశ్చిత్తాంతరమును విధించుటకై శ్రుతి ప్రస్తుతించినది.

8. మంత్రము : యదద్య దుగ్ధం పృథివీ మసక్త। యదోషధీ రప్యపర ద్యదాపః। పయో గృహేషు పయో అఘ్న్యాసు, పయో వత్సేషు పయో అస్తు తన్మయీత్యాహ। పయ ఏవాऽऽత్మన్నగృహేషు పశుషు ధత్తే, ఇతి।

అద్య = ఈ దినమునందు, యత్ దుగ్ధమ్ = ఏ క్షీరము, పృథివీమ్ = భూమిని, అసక్త = తగిలెనో, యత్ = ఏ క్షీరము, ఓషధీః = ఓషధులను, అసక్త. యత్ = ఏ క్షీరము, ఆపః అపి = ఉదకములను కాని, అసక్త. తత్ పయః = ఆ క్షీరము, గృహేషు = నా గృహములందు, అస్తు = ఉండుఁగాక. తత్ పయః అఘ్న్యాసు = నా గోవులందు అస్తు. తత్ పయః, వత్సేషు = నా వత్సములందు, అస్తు. తత్ పయః, మయి = నాయందు, అస్తు = ఉండుఁగాక; ఇతి = అనెడి ఈ మంత్రమును, అహ = పఠించవలెను. (ఏతేన = ఈ మంత్ర పాఠముచే,) పయః ఏవ = నేలమీఁద పడిన పయస్సునే, ఆత్మన్ = తనయందు, గృహేషు = గృహములందు, పశుషు = పశువులందును, ధత్తే = స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

ప్రాయశ్చిత్త రూప మంత్రపాఠము నిచట శ్రుతి విధించుచున్నది. ''ఈ దినమున నేల మీఁదఁగాని, ఓషధులందుఁ గాని, ఉదకములందుఁ గాని పడిన క్షీరబిందువు నా గృహములందు, నా గోవులందు నా వత్సములందు, నాయందును ఉండుఁగాక'' అను ఈ మంత్రమును యజమానుఁడు పఠించవలెను. ఈ మంత్రపాఠముచే పాలు పిదుకునప్పుడు క్రింద పడిన పయస్సు యజమానునియందు, గృహములందు, పశువులందును స్థాపిత మగును.

9. మంత్రము : అప ఉపస్పృజతి (౩)। అధ్వరేవైన దాప్నోతి, ఇతి।

అపః = ఉదకములను, ఉపస్పృజతి = విడువవలెను. అధ్వరేవ = ఉపస్పృష్టములైన ఉదకములచేతనే, (యజమానః = యజమానుఁడు,) ఏతత్ = స్కన్నమైన ఈ పయస్సును, ఆప్నోతి = మఱల పొందుచున్నాఁడు.

క్రింద పడిన క్షీరము నైని ఉదకములను విడువవలెను. ఆ ఉపస్పృష్టములైన ఉదకములచేతనే యజమానుఁడు స్కన్నమైన ఈ పయస్సును మఱల పొందును. ఇచట ఉదక స్పర్శము విధించఁబడినది.

10. మంత్రము : యో వై యజ్ఞస్యాऽకర్తేనార్తగ్ం సగ్ం సృజతి। ఉభే వై తే తర్ష్యార్ఛతః। ఆర్ఛతి ఖలు వా ఏతదగ్నిహోత్రమ్। యద్దుహ్యమానగ్ం స్కన్దతి। యదభిదుహ్యతే। ఆర్తేనార్తం యజ్ఞస్య సగ్ంసృజేత్। తదేవ యాదృక్కీదృక్ చ హోతవ్యమ్। అథాన్యాం దుగ్ధ్వా పునర్హోతవ్యమ్। అనార్తేనైవాऽకర్తం యజ్ఞస్య నిష్కరోతి (౪) ఇతి।

అర్థము : యఁ వై =ఏ యజమానుఁడైతే, యజ్ఞస్య =యజ్ఞ సంబంధియైన, ఆర్తమ్ =అర్త హవిస్సును, అనార్తేన =అనార్త హవిస్సుతో, సంస్యఞతి =సంయస్పష్టము చేయుచున్నాఁడో, తర్హి =అప్పుడు (అట్టినచో), తే ఉభే =ఆ రెండును, అర్తతఃవై =అర్తత్వమును పొందుచున్నవి. దుహ్యమానమ్ =పిదుకఁబడుచున్న పయస్సు, స్కన్నతి యత్ =పడినచో, ఏతత్ వై =ఈ అగ్నిహోత్రమ్ =అగ్నిహోత్రము, అర్తతి ఖలు =పొందునుకదా! అభిదుహ్యత్ యత్ =ఆ పయఃపాత్రము నిండియుండి పాలు పిదుకుచో, యజ్ఞస్య =యజ్ఞసంబంధియైన, అనార్తమ్ =అనార్త హవిస్సును, ఆర్తేన =ఆర్త హవిస్సుతో, సంస్పృజేత్ =సంస్పృష్టము చేసినవాఁడగును. తదేవ యాదృక్ =ఆ ఆర్తమే ఎటువంటిదో, తాదృక్ చ =ఆ మాత్రమే అనార్త హవిస్సు, హోతవ్యమ్ =హోమము చేయఁదగినది. అథ =అప్పుడు, అన్యామ్ =మఱియొక గోవును, దుగ్ధ్వా =పాలు పిండి, పునఃమఱల, హోతవ్యమ్ =హోమము చేయఁదగినది. (తేన =ఆ పునర్హోమముచేత,) యజ్ఞస్య =యజ్ఞసంబంధియైన, ఆర్తమ్ =ఆర్త హవిస్సును, అనార్తేనైవ =అనార్త హవిస్సుచేతనే, నిష్క్రోతి =నిష్క్రయము చేసినవాఁడగును. నిష్క్రయము =తిరిగి విడిపించుట.

తాత్పర్యము : ఈ శ్రుతి యిచట ప్రాయశ్చిత్తాంతరమును విధించుచున్నది. అర్తము, అనార్తము అని యజ్ఞ సంబంధియైన హవిస్సు రెండు విధములుగా ఉన్నది. పాలు పిదుకుచుండఁగా క్రిందపడినది ఆర్తమనఁబడును. ఉత్తరోత్తర కాలమున పిదుకఁబడుచున్న పాలు అనార్త హవిస్సు అనఁబడును. యజమానుఁడు ఆర్తహవిస్సుతో అనార్త హవిస్సును కలిపినచో ఆ రెండు హవిస్సులును ఆర్త హవిస్సులే యగును. పాలు పిదుకుచుండఁగా స్కందమైనచో దానిచే అగ్నిహోత్రము పొందుచున్నది కదా! ఆర్తహవిస్సుకు సంబంధించిన పాత్రములో అనార్తమైన పాలను పిండినచో అది ఆర్తమే యగును. ఆర్త హవిస్సు ఎంత ఉండునో అంత అనార్త హవిస్సును హోమము చేయవలెను. అప్పుడు మఱియొక గోవునుండి పాలు పిండి మఱల హోమము చేయవలెను. ఆ పునర్హోమముచే యజమానుఁడు యజ్ఞము యొక్క పూర్వపు ఆర్త హవిస్సును నిష్క్రయము చేసినవాఁ డగును.

11. మంత్రము : యద్యుద్ధుతస్య స్కన్దేత్ । యత్తతో హుత్వా పునరేయాత్ । యజ్ఞం విచ్ఛిన్ద్యాత్ । యత్ర స్కన్దేత్ । తన్నిపద్య పునర్గృహ్ణీయాత్ । యత్రైవ స్కన్దతి । తత ఏవైనత్పునర్గృహ్ణాతి । తదేవ యాదృక్కీదృక్ హోతవ్యమ్ । అథాన్యాం దుగ్ధ్వా పునర్హోతవ్యమ్ । అనార్తేనైవా ఽఽర్తం యజ్ఞస్య నిష్క్రోతి (గ), ఇతి ।

అర్థము : ఉద్ధుతస్య =ఆహవనీయమును గూర్చి తీసికొనిరాఁబడిన క్షీరముయొక్క, (లేశః =లేశము,) స్కన్దేత్ యది =భూమిపడినచో, (తదా =అప్పుడు,) అహుత్వా =హోమము చేయక, తతః =ఆ ప్రదేశమునుండి, పునః =మఱల, నివర్తేత =తిరిగి, యత్ =వచ్చునెడల, యజ్ఞమ్ =యజ్ఞమును, విచ్ఛిన్ద్యాత్ =విచ్ఛిన్నము చేసినవాఁ డగును. యత్ర =ఏ ప్రదేశమునందు, నిషద్య =కూర్చుండి, పునః =మఱల, గృహ్ణీయాత్ =పయస్సును పాత్రములోనికి గ్రహించవలెను. యత్రైవ =ఏ ప్రదేశమునందే, స్కన్దతి = పయస్సు పడుచున్నదో, తతః =ఆ ప్రదేశమునందే పునః గృహ్ణాతి =మఱల గ్రహించుటవలన, తదేవ =ఆ పతిత మైనదే, యాదృక్ చ =ఎట్టిదియో, తాదృక్ చ =అట్టిదియు, హోతవ్యమ్ =హోమము చేయఁదగినది. అథ =అనంతరము, అన్యామ్ = మఱియొక గోవును, దుగ్ధ్వా =పాలుపిండికి, పునఃమఱల హోతవ్యమ్ = హోమముచేయఁదగినది. (అనేన =ఈ పునర్హోమముచే,) యజ్ఞసంబంధియైన, ఆర్తమ్ =ఆర్త హవిస్సును, అనార్తేనైవ =అనార్త హవిస్సు చేతనే, నిష్క్రోతి =నిష్క్రయము చేసినవాఁ డగును.

తాత్పర్యము : పాలు పిదికిన పిమ్మట ఆహవనీయమునకు తీసికొనిరాఁబడిన క్షీరముయొక్క బిందువు ఏ ప్రదేశమునందు పడినచో, అప్పుడు హోమము చేయక యజమానుఁడు ఆహవనీయమునుండి తిరిగి వచ్చినచో యజ్ఞము విచ్ఛిన్నమగును. అందువలన ఆ దోషము లేకుండుటకై క్షీరబిందువు పడిన ప్రదేశమందే యజమానుఁడు కూర్చుండి ఆ పడిన క్షీరమును తీసి

ములోనికి తీసికొనవలెను. అట్లు చేయుటవలన క్షీరము పడిన ప్రదేశమందే మఱల తీసికొనుటవలన అది మఱియొక క్షీరము కాదు. పునర్గృహీతమైన క్షీరముకోఁ గూడ పాత్రమునందుఁగల క్షీరమును నిత్యముకొఱకు హోమము చేసి ప్రాయశ్చిత్తముకొఱకు మఱియొక అవ్వనుండి పాలు పిదికి హోమము చేయవలెను. ఈ పునర్హోమముచేత యజ్ఞ సంబంధియైన అర్త హవిస్సును అనార్త హవిస్సుచే నిష్క్రయము చేసినవాఁ డగును. ఇచట మఱియొక ప్రాయశ్చిత్తము విధించఁబడినది.

ప్ర. పాఠము : వి వా ఏతస్య యజ్ఞ శ్ఛిద్యతే । యస్యాగ్నిహోత్రే కధిశ్రితే శ్వా కవ్తరా ధావతి । రుద్రః ఖలు వా ఏషః । యదగ్నిః । యద్ధామన్యత్కావర్తయేత్ । రుద్రాయ పశూనపిదధ్యాత్ । అపశు ర్యజమానః స్యాత్ । యదపో కన్వతిషిఞ్చేత్ । అవాద్యా మగ్నేరాపః । అనాద్యా మాభ్యామపిదధ్యాత్ । గార్హపత్యా దృష్ట్వా కకదాయ । ఇదం విష్ణు ర్విచక్రమ ఇతి వైష్ణవ్యర్చా కకవపనీయా ధ్వ్యగ్ంపయన్నుద్రవేత్ । యజ్ఞో వై విష్ణుః । యజ్ఞేనైవ యజ్ఞగ్ం సంతనోతి । భస్మనా పదమపి వపతి శాన్త్యై (ఒ), ఇతి ।

వై దేవ్యదితి ర్ముఞ్చతి సృజతి కరోతి కరోత్యాభ్యామపి దధ్యా త్ముఞ్చ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠకే తృతీయో ఽనువాకః ॥ 3 ॥

అర్థము : యస్య =ఏ యజమానునియొక్క, అగ్నిహోత్రే =అగ్నిహోత్ర హవిస్సు, అధిశ్రితే =(గార్హపత్యాగ్నియందు) పాకము చేయఁబడుచుండఁగా, అన్తరా =ఆహవనీయ గార్హపత్యముల మధ్యమందు, శ్వా =శునకము, ధావతి =పరుగిడునో, ఏతస్య =ఈ యజమానునియొక్క, యజ్ఞః =యజ్ఞము, విచ్ఛిద్యతే వై =తప్పక విచ్ఛిన్నమగును. అగ్నిః యత్ =అగ్ని ఎవరో, ఏషః వై =ఈ యగ్నియే, రుద్రః ఖలు =క్రూరుఁడు కదా!. గామ్ =గోవును, అను ఆవర్తయేత్ యత్ =శునక మార్గమును ననుసరించి అవర్తింపఁజేయుచో, రుద్రాయ =రుద్రునికొఱకు, పశూన్ =పశువులను, అపిదధ్యాత్ =సమర్పించినవాఁ డగును. యజమానః =యజమానుఁడు, అపశుః =పశుహీనుఁడు, స్యాత్ =అగును. అపః =ఉదకములను, అను =శునక మార్గమును ననుసరించి, అతిషిఞ్చేత్ యత్ =చెల్లునెడల, అగ్నేః =అగ్నికి, ఆపః =ఉదకములు, అనాద్యామ్ =అనాద్యములు. (అద్యములు కానివి.) అనాద్యామ్ =అనాద్య వస్తువును, ఆభ్యామ్ =ఈ ఆహవనీయ గార్హపత్యాగ్నులకొఱకు, అపిదధ్యాత్ =సమర్పించినవాఁ డగును.

గార్హపత్యాత్ =గార్హపత్యమునుండి, భస్మ =బూడిదను, ఆదాయ =తీసికొని, ''ఇదం విష్ణుర్విచక్రమే'' ఇతి ='ఇదం విష్ణుర్విచక్రమే' అనెడి, వైష్ణవ్యర్చా =విష్ణుదేవతాకమైన మంత్రముచే, ఆహవనీయాత్ =ఆహవనీయము పర్యంతము, ధ్వంసయన్ =ప్రసరింపఁజేయుచు, ఉద్రవేత్ =ఆ భస్మమువైపు పోవలెను. యజ్ఞః =యజ్ఞము, విష్ణుః వై =విష్ణు రూపమే. యజ్ఞేనైవ = విష్ణురూప యజ్ఞముతోనే, యజ్ఞమ్ =వర్తమాన యజ్ఞమును, సంతనోతి =సంతతముగా (ఎడతెగనిదిగా) చేసినవాఁ డగును. భస్మనా =భస్మముచే, పదమపి =శునకముయొక్క అడుగుగుర్తును, అపి =ఆచ్ఛాదించవలెను. (ఏతత్ =ఈ భస్మముచే ఆచ్ఛాదించుట,) శాన్త్యై =శాంతికొఱకు, భవతి =అగుచున్నది.

తాత్పర్యము : ఇంకను మఱియొక ప్రాయశ్చిత్తమును ఈ బ్రాహ్మణము విధించుచున్నది. యజమానునియొక్క అగ్నిహోత్ర హవిస్సు గార్హపత్యాగ్నియందు పాకము చేయఁబడుచుండఁగా, ఆహవనీయ గార్హపత్యముల మధ్యమున శునకము పరుగిడుచో యజమానుని యజ్ఞము విచ్ఛిన్న మగును. ఇందువలన తత్పరిహారమునకై ఆ శునక మార్గముచే గోవును ఆవర్తింపఁజే యుచో అగ్ని క్రూర రుద్ర రూపుఁడు కనుక యజమానుఁడు ఆ రుద్రునికొఱకు పశువులను సమర్పించువాఁ డగును. అందువలన యజమానుఁడు పశురోహితుఁ డగును. శునకముయొక్క అడుగు గుర్తునందు అనుక్రమముగ జలము నధిక ముగ చెల్లుచో, ఉదకములు అగ్నికి అద్యములు కావు కనుక అనాద్యమైన వస్తువును (జలమును) ఆహవనీయ గార్హ పత్యాగ్నులను సమర్పించువాఁ డగును. అందువలన పూర్వోక్త దోషపరిహారమునకై గోనయనమును, ఉదక నిషేచనమును చేయరాదు.

ఇక దోష పరిహారమునకై ''ఇదం విష్ణుర్విచక్రమే'' అను విష్ణు దేవతాక (విష్ణు శబ్ద ఘటిత) మంత్రమును పఠించుచు గార్హపత్యమునుండి కొంచెము భస్మము తీసికొని ఆహవనీయ పర్యంతము ప్రసరింపఁజేయుచు యజమానుఁడు ఆ భస్మము వైని నడవవలెను. యజ్ఞము విష్ణు రూప మగుటవలన విష్ణురూపమే అయిన యజ్ఞముతో వర్తమాన యజ్ఞమును అవిచ్ఛిన్నము నుగా (ఎడతెగనిదిగా) చేసినవాఁ డగును. ఆ భస్మముచే శునకముయొక్క అడుగుగుర్తును అచ్ఛాదించవలెను. అది దోషముయొక్క శాంతి కగును.

చతుర్థ ప్రపాఠకమునందు తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే చతుర్థ ప్రపాఠకే

చతుర్థోఽనువాకః

పదపాఠము : ని వా ఏతస్యాక్నహవనీయో గార్హపత్యం కామయతే । ని గార్హపత్య ఆహవనీయమ్ । యస్యాగ్ని మనుద్ధృతగ్ం సూర్యోఽభి నిమ్రోచతి । దర్భేణ హిరణ్యం ప్రబధ్య పురస్తాద్ధరేత్ । అథాగ్నిమ్ । అథాగ్నిహోత్రమ్ । యద్ధిరణ్యం పురస్తా ద్ధరతి । జ్యోతిర్వై హిరణ్యమ్ । జ్యోతిరేవైనం పశ్యన్నుద్ధరతి । యదగ్నిం పూర్వగ్ం హరత్యథాగ్నిహోత్రమ్ (ం) । భాగధేయేనైవైనం ప్రణయతి, ఇతి ।

తృతీయానువాకమునందు దోహ విషయ ప్రాయశ్చిత్త మభిహిత మైనది. ఈ చతుర్థానువాకమునందు వహ్ని విషయ ప్రాయశ్చిత్తము చెప్పఁబడుచున్నది.

యస్య=ఏ పురుషునియొక్క, అనుద్ధృతమ్ అగ్నిమ్=ఆహవనీయమునకు తీసికొనిరాఁబడని అగ్ని నుపలక్షించి, సూర్యః=సూర్యుఁడు, అభినిమ్రోచతి=అస్తమించుచున్నాఁడో, ఏతస్య=ఈ పురుషునియొక్క, ఆహవనీయః=ఆహవనీయాగ్ని, గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, నికామయతే వై=నిశ్చయముగ తిరస్కరింప నిచ్ఛయించును. గార్హపత్యః=గార్హపత్యాగ్ని, ఆహవనీయమ్=ఆహవనీయాగ్నిని, నికామయతే=తిరస్కరింప నిచ్ఛయించును. దర్భేణ=దర్భతో, హిరణ్యమ్=బంగారమును, ప్రబధ్య=దృఢముగ కట్టి, పురస్తాత్=అగ్నికి ముందుభాగమున, హరేత్=తీసికొనిపోవలెను. అథ=అనంతరము, అగ్నిమ్=అగ్నిని, హరేత్=తీసికొనిపోవలెను. అథ=పిమ్మట, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్ర హవిస్సును, హరేత్=తీసికొనిపోవలెను.

పురస్తాత్=ముందు భాగమున, హిరణ్యమ్=బంగారమును, హరతి యత్=తీసికొనిపోవుచో, హిరణ్యమ్=బంగారము, జ్యోతిః వై=జ్యోతిరూపము కదా!. జ్యోతిరేవ=జ్యోతిస్సునే, పశ్యన్=చూచుచు, ఏనమ్=ఈ యగ్నిని, ఉద్ధరతి=ఎత్తి తీసికొనిపోవువాఁ డగును. అగ్నిమ్=అగ్నిని, పూర్వమ్=హవిస్సునకు ముందుభాగమున, అథ=అనంతరము, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్రార్థ హవిస్సును, హరతి యత్=తీసికొనిపోవుచో, భాగధేయేనైవ=అగ్నిభాగమైన హవిస్సుతోనే, ఏనమ్=ఈ యగ్నిని, ప్రణయతి=తీసికొనిపోవువాఁ డగును.

ఇచట అగ్నివిషయ ప్రాయశ్చిత్త మొకటి విధించఁబడుచున్నది. సాయంకాలినమైన అగ్నిహోత్రార్థ హవిస్సుకంటె ఆహవనీయమునకు అగ్నిని తీసికొనిపోవుటకు పూర్వమే సూర్యుఁ డస్తమించినచో, యజమానునియొక్క ఆహవనీయాగ్ని గార్హపత్యాగ్నిని తిరస్కరింప నిచ్ఛయించును. గార్హపత్యాగ్నియు ఆహవనీయాగ్నిని తిరస్కరింప నిచ్ఛయించును. అందువలన అగ్నిద్వయము కూడ ఫలప్రదము కాదు. కావున సూర్యాస్తమయానంతరము అగ్నిని తీసికొనిపోవునట్టి పురుషుఁడు ఒకానొక దర్భతో హిరణ్యమును గట్టిగా కట్టి ముందుగా ఆహవనీయమునకు తీసికొనిపోవలెను. ఆ హిరణ్యమునకు వెనుక అగ్నిని తీసికొనిపోవలెను. ఆ అగ్నికి వెనుక అగ్నిహోత్రార్థ హవిస్సును తీసికొనిపోవలెను. హిరణ్యము జ్యోతిరూపమే కనుక పురోభాగమున హిరణ్యమును తీసికొనిపోవుటచేత జ్యోతిరూప హిరణ్యమును పురోభాగమునఁ జూచుచు ఆ హిరణ్యమునకు వెనుక అగ్నిని తీసికొనిపోవుటవలన సూర్యాస్తమయ దోషము కలుగదు. హవిస్సునకు పురోభాగముగ అగ్నిని, అగ్నికి వెనుక హవిస్సును తీసికొనిపోవుటవలన యజమానుఁడు ఈ యగ్నిని అగ్నిభాగమైన హవిస్సుతోనే తీసికొనివెళ్లినవాఁ డగును.

2. మంత్రము : బ్రాహ్మణ ఆర్షేయ ఉద్ధరేత్ । బ్రాహ్మణో వై సర్వా దేవతాః । సర్వాభి రేవైనం దేవతాభి రుద్ధరతి, ఇతి ।

అర్థము : ఆర్షేయః=స్వకీయ ఋషులను తెలిసినవాఁడగు, బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, ఉద్ధరేత్=అగ్నిని తీసికొనిపోవలెను. బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, సర్వాః దేవతాః వై=సర్వ దేవతా స్వరూపుఁడు కదా! సర్వాభిః దేవతాభిః ఏవ=సర్వదేవతలచేతనే, ఏనమ్=ఈ అగ్నిని, ఉద్ధరతి=తీసికొనిపోవువాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ అగ్నిని ఉద్ధరించుటయందు ఇచట కొంచెము విశేషము విధించఁబడుచున్నది. 'స్వకీయాన్ ఋషీన్ యో వేత్తి సః ఆర్షేయః=ప్రవరాధిష్ఠ ఇత్యర్థః' అని విద్యారణ్యము వివరించినది. తన గోత్రమునకు సంబంధించిన ఋషులను తెలిసినవాఁడు ఆర్షేయుఁడు. ప్రవరను తెలిసినవాఁడని యర్థము. దర్భతో దృఢముగ కట్టఁబడిన హిరణ్యమునకు వెనుక ఆర్షేయ బ్రాహ్మణుఁడు అగ్నిని ఆహవనీయమునకు తీసికొనిపోవలెను. బ్రాహ్మణుఁడు సర్వదేవతా స్వరూపుఁడే కనుక యజమానుఁడు సర్వదేవతలచేతనే ఈ అగ్నిని ఆహవనీయమునకు తీసికొనిపోయినవాఁ డగును.

3. మంత్రము : అగ్నిహోత్ర ముపసాద్యతమితో రాసీత । వ్రతమేవ హతమను మ్రియతే, ఇతి ।

అర్థము : అగ్నిహోత్రమ్=అగ్నిహోత్రహవిస్సును, ఉపసాద్య=ఆ అగ్ని సమీపమున ఉంచి, అతమితోఃగ్లానికలుగునంతవఱకు శ్వాసమును నిరోధించి, ఆసీత=కూర్చుండవలెను. (ఏవంసతి=ఇట్లుకాఁగా,) హతం వ్రతమ్ అను=సూర్యాస్తమయముచే వినాశితమైన వ్రతము ననుసరించి, మ్రియతే=మరణించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట మఱియొక విశేషము విధించఁబడుచున్నది. ఆర్షేయ బ్రాహ్మణునకు వెనుక అగ్నిహోత్రహవిస్సును తీసికొనిపోయి అగ్ని సమీపమున యజమానుఁడు శ్వాసమును నిరోధించి గ్లాని కలుగువఱకు కూర్చుండవలెను. ఇట్లు చేయుటవలన సూర్యాస్తమయముచే వినాశితమైన వ్రతము ననుసరించియే యజమానుఁడు కూడ మరణోపచారమును చేసినవాఁ డగును. లోకమునందు కూడ మరణించిన స్నిగ్ధు ననుసరించి మరణించుచుండుట ప్రసిద్ధమే. స్నిగ్ధుఁడు=స్నేహము కలవాఁడు.

4. మంత్రము : అన్తం వా ఏష ఆత్మనో గచ్ఛతి । యస్తైమ్యతి । అస్తమేష యజ్ఞస్య గచ్ఛతి । యస్యాగ్ని మనుద్ధృతగ్ం సూర్యోఽభినిమ్రోచతి (౪) । పునః సమన్య జుహోతి । అన్తేనైవాన్తం యజ్ఞస్య నిష్కరోతి, ఇతి ।

అర్థము : యఃఏ పురుషుఁడు, తామ్యతి=గ్లానిని పొందుచున్నాఁడో, ఏషఃఇతఁడు, ఆత్మనఃతనయొక్క, అన్తం వై=వినాశమువంబిడానిని, గచ్ఛతి=పొందుచున్నాఁడు. యస్యఃఏ పురుషునియొక్క, అనుద్ధృతమ్=అగ్నిమ్=ఉద్ధరించఁబడని అగ్ని నుపలక్షించి, సూర్యఃసూర్యుఁడు, అభినిమ్రోచతి=అస్తమించుచున్నాఁడో, ఏషఃఇతఁడు, యజ్ఞస్యయజ్ఞముయొక్క, అన్తమ్=నాశమును, గచ్ఛతి=పొందుచున్నాఁడు. (అతఃఇందువలన, దోషవ్యయ నివృత్త్యర్థమ్=దోషవ్యయ నివృత్తికొఱకు,) పునఃమఱల, సమన్యశ్వాసనుచేసి, జుహోతిహోమము చేయవలెను. (తథా సతి=అట్లు కాఁగా,) అన్తేనైవస్వకీయ వినాశముతోఁ గూడ, యజ్ఞస్యయజ్ఞముయొక్క, అన్తమ్=వినాశమును, నిష్కరోతినిశ్చయము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : శ్వాసను నిరోధించి గ్లానిని పొందిన యతఁడు వినాశమును పొందినవానివలెనుండును. అగ్ని నుద్ధరించుటపూర్వము సూర్యుఁడస్తమించుటవలన ఆ యజమానుని యజ్ఞము వినాశము నొందును. కావున ఈ దోషద్వయము పోవుటకై మఱల యజమానుఁడు శ్వాసను వదలి హోమము చేయవలెను. అట్లు చేయుటవలన తన వినాశముతోఁగూడ యజ్ఞవినాశమును నిశ్చయము చేసినవాఁ డగును. మఱల ఇచట విశేషాంతరము విధించఁబడినది.

5. మంత్రము : వరుణో వా ఏతస్య యజ్ఞం గృహ్ణాతి । యస్యాగ్ని మనుద్ధృతగ్ం సూర్యోఽభినిమ్రోచతి । వారుణం చరుం నిర్వపేత్ । తేనైవ యజ్ఞం నిష్క్రీణీతే, ఇతి ।

అర్థము : యస్యఃఏ యజమానునియొక్క, అనుద్ధృతమ్ అగ్నిమ్=ఉద్ధరించఁబడని అగ్నినుపలక్షించి, సూర్యఃసూర్యుఁడు, అభినిమ్రోచతి=అస్తమించుచున్నాఁడో, ఏతస్యఃఈ యజమానునియొక్క, యజ్ఞమ్=యజ్ఞమును, వరుణఃవరుణ దేవుఁడు, గృహ్ణాతి వై=గ్రహించుచున్నాఁడు కదా!, వారుణం చరుమ్=వరుణ దేవతాకమైన చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను (ఉంచవలెను). తేనైవ=ఆ చరు నిర్వాపముచేతనే, యజ్ఞమ్=యజ్ఞమును, నిష్క్రీణీతే=మఱల కొనినవాఁ డగును.

తాత్పర్యము : ఇంకను మఱియొక విశేషమును ఈ శ్రుతి విధించుచున్నది. అగ్న్యుద్ధరణమునకు పూర్వము సూర్యుఁ డస్తమించినచో, ఆ యజమానుని యజ్ఞమును వరుణ దేవుఁ డపహరించును. ఆ దోషము నివర్తించుటకై వరుణ దేవతాక చరువును నిర్వాపము చేయవలెను. ఈ విధముగఁ జేసిన యజమానుఁడు వరుణాపహృతమైన యజ్ఞమును చరు రూప మూల్యముచే మఱల కొనినవాఁ డగును. హిరణ్య బంధనమునుండి చరుపర్యంతము కల యీ ప్రాయశ్చిత్త మొక్కటియే.

6. మంత్రము : ని వా ఏతస్యాకహవనీయో గార్హపత్యం కామయతే । ని గార్హపత్య ఆహవనీయమ్ । యస్యాగ్ని మనుద్ధృతగ్ం సూర్యోఽభ్యుదేతి । చతుర్గృహీత మాజ్యం పురస్తా ద్ధరేత్ (౩) అథాగ్నిమ్ । అథాగ్నిహోత్రమ్ । యదాజ్యం పురస్తా ద్ధరతి । ఏతద్వా అగ్నేః ప్రియం ధామ । యదాజ్యమ్ । ప్రియేణైవైనం ధామ్నా సమర్ధయతి । యదగ్నిం పూర్వగ్ం హరత్యథాగ్నిహోత్రమ్ । భాగధేయేనైవైనం ప్రణయతి । బ్రాహ్మణ ఆర్షేయ ఉద్ధరేత్ । బ్రాహ్మణో వై సర్వా దేవతాః (౪) । సర్వాభి రేవైనం దేవతాభి రుద్ధరతి, ఇతి ।

అర్థము : యస్యఃఅనుద్ధృతమ్ అగ్నిమ్, సూర్యఃఅభ్యుదేతి=అంతట నుదయించుచున్నాఁడో, ఏతస్యఃఆహవనీయఃగార్హపత్యమ్, నికామయతే వైగార్హపత్యఃఆహవనీయమ్, నికామయతేఅతఃచతుర్గృహీతమ్=నాలుగు మారులగ్రహించి, అజ్యమ్=ఆజ్యమును, పురస్తాత్=అగ్నికిపురోభాగమున, హరేత్=తీసికొనిపోవలెను. అథఅగ్నిమ్, హరేత్. అథఅగ్నిహోత్రమ్=అగ్నిహోత్ర హవిస్సును, హరేత్. ఆజ్యం యత్=ఆజ్యమేది కలదో, ఏతత్ వై=ఈ ఆజ్యమే, అగ్నేః=అగ్నికి, ప్రియం ధామ=ఇష్టమైన స్థానము (లేదా - శరీరము). ప్రియేణ ధామ్నైవ=ప్రియమైన ధామముచేతనే, ఏనమ్=ఈ అగ్నిని, సమర్ధయతి=సమృద్ధునిగాఁ జేయుచున్నాఁడు. అగ్నిమ్=అగ్నిని, పూర్వమ్=అగ్నిహోత్ర హవిస్సునకు పురోభాగమున, అథ=అనంతరము, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్ర హవిస్సును, హరతియత్=తీసికొనిపోవుచున్నచో, ఏనమ్=ఈ యగ్నిని, భాగధేయేనైవ=అగ్నిభాగమువలెనే, ప్రణయతి=తీసికొనిపోవుచున్నవాఁ డగుచున్నాఁడు. ''బ్రాహ్మణఃఆర్షేయఃఉద్ధరేత్'' ఇత్యాదికము ద్వితీయ మంత్రవ్యాఖ్యానమున గతార్థము. అర్థము వ్రాయని మిగిలిన పదములకు అర్థమును ప్రథమ మంత్ర వ్యాఖ్యానమున చూడుఁడు.

తాత్పర్యము : ఇంతవఱకు సూర్యాస్తమయ నిమిత్తమైన ప్రాయశ్చిత్తము విధించఁబడినది. ఇచట సూర్యోదయ నిమిత్తమైన ప్రాయశ్చిత్తము విధించఁబడుచున్నది. సూర్యోదయమునకు పూర్వము యజమాన సంబంధియైన అగ్నిని ఆహవనీయమునకు తీసికొనిపోయినచో ఆ యజమానునియొక్క ఆహవనీయాగ్ని గార్హపత్యాగ్నిని తిరస్కరింప నిచ్ఛయించును. ఆ

విధముగనే గార్హపత్యాగ్ని ఆహవనీయాగ్నిని తిరిగి రింప నిశ్చయించును. అందువలన అగ్నిద్వయము కూడ ఫలభూతము కాదు. కావున ఈ దోషము నివర్తించుటకై అగ్నిని ఆహవనీయమునకు తీసికొనుటకు పూర్వము పాత్రములోనికి నాలుగు మారులు అజ్యమును గ్రహించి ఆ అజ్యమును తీసికొనిపోవలెను. ఆ అజ్యమునకు వెనుక అగ్నిని అగ్నికి వెనుక అగ్నిహోత్ర హవిస్సును తీసికొనిపోవలెను.

అజ్యము అగ్నికి ప్రియమైన స్థానము. లేదా - ప్రియమైన శరీరము. అగ్నిప్రణయనమునకు ముందు అజ్యమును తీసికొనిపోయినచో యజమానుడు ఈ యగ్నిని ప్రియమైన ధామముచేతనే సమృద్ధునిగాఁ జేసినవాఁ డగును. ఆ అజ్యనయనమునకు వెనుక అగ్నిని, అగ్ని ప్రణయనమునకు వెనుక అగ్నిహోత్ర హవిస్సును తీసికొనిపోయినచో అగ్నిభాగమైన హవిస్సులోనే ఈ యగ్నిని తీసికొనిపోయినవాఁ డగును. ఆర్వేయుఁడైన బ్రాహ్మణుఁడు అగ్నికి ఆహవనీయమునకుఁ గొనిపోవలెను. బ్రాహ్మణుఁడు సర్వదేవతా స్వరూపుఁడు కనుక యజమానుఁడు సర్వదేవతలచేతనే ఈ యగ్ని నుద్ధరించినవాఁ డగును.

7. మంత్రము : పరాచీ వా ఏతస్మై వ్యుచ్యన్తీ వ్యుచ్యతి । యస్యాగ్ని మనుద్ధృతగ్ం సూర్యోऽభ్యుదేతి । ఉషాः కేతునా జుషతామ్ । యజ్ఞం దేవేభిర్ఇన్వితమ్ । దేవేభ్యో మధుమత్తమగ్ం స్యాహేతి ప్రత్యభిషద్యాऽऽజ్యేన జుహుయాత్ । ప్రతీచీ మేవాస్మై వివాసయతి, ఇతి ।

అర్థము : యస్య=ఏ యజమానునియొక్క, అనుద్ధృతమ్ అగ్నిమ్=ఉద్ధరించఁబడని అగ్ని నుపలక్షించి, సూర్యః=సూర్యుఁడు, అభ్యుదేతి=అంతట నుదయించుచున్నాఁడో, ఏతస్మై=ఈ యజమానునికొఱకు, ఉషాः=ఉషఃకాల దేవత, వ్యుచ్యన్తీ=ప్రభాతమును చేయుచు, పరాచీ వై=పునరావృత్తి రహితయేయై, వ్యుచ్యతి=ప్రభాతమును చేయుచున్నది (చేయును). (ఏతద్దోష పరిహారాయ=ఈ దోషమునొక్క పరిహారమునకై, యజమానः=యజమానుఁడు,) ప్రత్యగ్ దక్షిణాగ్నిని పశ్చిమాభిముఖముగ, నిషద్య=కూర్చుండి, ''ఉషాः కేతునా....స్వాహా'' ఇతి='ఉషాः కేతునా' అను మంత్రమును నుచ్చరించి, ఆజ్యేన=ఆజ్యముతో, జుహుయాత్=హోమము చేయవలెను. మంత్రార్థము-

''ఇయమ్=ఈ ఉషఃకాల దేవత, కేతునా=దివస చిహ్నమైన సూర్యునితోఁ గూడ, దేవేభిः=ఇతర దేవతలచేతఁ, ఇన్వితమ్=ప్రీతిపూర్వకముగ స్వీకరించఁబడిన ఈ యజ్ఞమును, జుషతామ్=సేవించుఁగాక. దేవేభ్యः=దేవతలకొఱకు, మధుమత్తమమ్=అత్యంత మాధుర్యోపేతమైన ఆజ్యము, స్యాహా=సుష్ఠుగ హుత మగుఁగాక.'' (తతः=అందువలన, ఇయమ్=ఈ ఉషోదేవత,) అస్మై=ఈ యజమానునికొఱకు, ప్రతీచీమేవ=పునరావృత్తి యుక్తముగానే, స్వావృతంకృత్వా=తన ఆకృతిని చేసి, వివాసయతి=దైనందిన ప్రభాతమును సంభావన చేయును.

తాత్పర్యము : పూర్వముకంటె కొంచెము అధికమైన దోషమును శ్రుతి యిచట విధించుచున్నది. ఆహవనీయమునకు అగ్నిని తీసికొనిపోవుటకు ముందుగానే సూర్యోదయమైనచో ఈ యజమానునికొఱకు ఉషఃకాల దేవత ప్రభాతమును చేయును. పునరావృత్తి రహితయేయై ప్రభాతమును చేయును. అనఁగా - ఒక దినమున ప్రభాతమును చేసి నశించును, ఇక్కడ దినములందు ప్రభాతమును చేయుటకై ఉండదని యర్థము. ఈ దోషము పోవుటకై యజమానుఁడు ప్రత్యఙ్ముఖుఁడై కూర్చుండి ''ఉషాः కేతునా.....స్వాహా'' అను మంత్రము నుచ్చరించి ఆజ్యముతో హోమము చేయవలెను. ఈ విధముగ హోమము చేయుటవలన ఉషఃకాల దేవత ఈ యజమానునికొఱకు పునరావృత్తి యుక్తమైన స్వాకృతిని చేసి దైనందిన ప్రభాతమును సంభావన చేయును. 'ఈ ఉషఃకాల దేవత దివస చిహ్నమైన ఆదిత్యునితోఁ గూడి ఇక్కడ

దేవతలచే ప్రీతిపూర్వకముగ స్వీకరించఁబడిన ఈ యజ్ఞమును సేవించుఁగాక. దేవతలకొఱకు అత్యంత మాధుర్యోపేతమైన అజ్యము బాగుగ హుత మగుఁగాక' అని మంత్రార్థము.

8. మంత్రము : అగ్నిహోత్ర ముపసాద్యతమితో రాసేత । ప్రతమేవ హత మనుమ్రియతే । అన్తం వా ఏష ఆత్మనో గచ్ఛతి (౫) । యస్తైమ్యతి । అన్తమేష యజ్ఞస్య గచ్ఛతి । యస్యాగ్ని మనుద్ధృతగ్ం సూర్యోऽభ్యుదేతి । పునः సమన్య జుహోతి । అన్తమేవాన్తం యజ్ఞస్య నిష్కరోతి । మిత్రో వా ఏతస్య యజ్ఞం గృహ్ణాతి । యస్యాగ్ని మనుద్ధృతగ్ం సూర్యోऽభ్యుదేతి । మైత్రం చరుం నిర్వపేత్ । తేనైవ యజ్ఞం నిష్క్రీణీతే, ఇతి ।

పదవిభాగము : సూర్యాస్తమయ నిమిత్త ప్రాయశ్చిత్తమునకు సంబంధించిన మంత్రములలోని (3,4,5) మూఁడు, నాలుగు, అయిదు మంత్రములే ఇచట ఒక మంత్రముగా అమ్నాతము లైనవి. ఆ మంత్రములలోని 'అభినిష్క్రామతి, వరుణः, వారుణమ్' అను పదముల స్థానమున ఈ మంత్రములలో 'అభ్యుదేతి, మిత్రः, మైత్రమ్' అను పదములు ప్రయుక్తము లైనవి. అభ్యుదేతి=అంతట నుదయించుచున్నాఁడు. మిత్రः=మిత్ర దేవుఁడు (ద్వాదశాదిత్యులలో ఒక దేవత), మైత్రమ్=మిత్ర దేవతాకమైన. అర్థ తాత్పర్యములను ఆ మంత్రముల అర్థ తాత్పర్యములవలెనే గ్రహించవలెను. ఆజ్యోద్ధరణమునుండి మైత్ర చరు పర్యంతము కల ప్రాయశ్చిత్త మొకటియే.

9. మంత్రము : యస్యాऽऽహవనీయే ऽనుద్యాతే గార్హపత్య ఉద్యాయేత్ (౬) । యదాహవనీయ మనుద్యాప్య గార్హపత్యం మన్థేత్ । విచ్ఛిన్ద్యాత్ । భ్రాతృవ్య మస్మై జనయేత్ । యద్వై యజ్ఞస్య వాస్తవ్యం క్రియతే । తదను రుద్రో ऽవచరతి । యత్పూర్వ మన్వవస్యేత్ । వాస్తవ్య మగ్ని ముపాసీత । రుద్రో ऽస్య పహన్తాతుకः స్యాత్ । ఆహవనీయ ముద్యాప్య । గార్హపత్యం మన్థేత్ (౭), ఇతి ।

అర్థము : యస్య=ఏ యజమానునియొక్క, ఆహవనీయే=ఆహవనీయాగ్ని, అనుద్యాతే సతి=నశించని దగుచుండఁగా, గార్హపత్యः=గార్హపత్యాగ్ని, ఉద్యాయేత్=నశించునో, తదా=అప్పుడు, ఆహవనీయమ్=ఆహవనీయాగ్నిని, అనుద్యాప్య=నశింపజేయక, గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, మన్థేత్=మథించునో, విచ్ఛిన్ద్యాత్=యజ్ఞము విచ్ఛిన్న మగును. అస్మై=ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, జనయేత్=ఉత్పాదింపఁజేసినవాఁ డగును. యజ్ఞస్య=యజ్ఞమునకు, వాస్తవ్యం వై=లౌకికాగ్నిహోత్రమే, క్రియతే యత్=చేయఁబడుచున్నచో, తత్ అను=ఆ లౌకికాంగము ననుసరించి, రుద్రः=క్రూర దేవుఁడు, అవచరతి=యజ్ఞశాలయందు ప్రవేశించును. పూర్వమ్ అను=పూర్వము ఉన్నటువంటి ఆహవనీయము ననుసరించి, అవస్యేత్ యత్=కర్మను సమాప్తము చేయుచో, వాస్తవ్యమ్ అగ్నిమ్=లౌకికాగ్నిని, ఉపాసీత=యజమానుఁడు ఉపాసించినవాఁ డగును. అస్య=ఈ యజమానునియొక్క, పశూన్=పశువులను, రుద్రः=క్రూరదేవుఁడు, ఘాతుకः=చంపువాఁడు, స్యాత్=అగును. తత్=ఆ కారణమువలన, ఆహవనీయమ్=ఆహవనీయాగ్నిని, ఉద్వాప్య=నశింపఁజేసి, గార్హపత్యమ్= గార్హపత్యాగ్నిని, మన్థేత్=మథించవలెను.

తాత్పర్యము : ఇచట అగ్న్యుద్వాన నిమిత్తమైన ప్రాయశ్చిత్తము విధించఁబడుచున్నది. (ఉద్వానము=వినాశము.) యజమానునియొక్క ఆహవనీయాగ్ని ఉండఁగా గార్హపత్యాగ్ని నశించినప్పుడు ఆహవనీయాగ్నిని నశింపఁజేయక గార్హపత్యాగ్ని నిమిత్తము మంథనము చేయుచో, అప్పుడు ఆహవనీయ జనకుఁడైన గార్హపత్యాగ్ని లేఁడు కనుక యజ్ఞము నశించును. ఆహవనీయ జనకుఁడైన పూర్వ గార్హపత్యాగ్ని నశించెను. ఇటు పిమ్మట మంథనీయుఁడైన అగ్ని ఈ విద్యమానాహవనీయాగ్నికి జనకుఁడు కాఁడు. మఱియు మంథనీయుఁడైన అగ్ని పూర్వాహవనీయాగ్నికి విరోధి కనుక, ఆ అగ్నిమంథనము చేత మంథన కర్త యజమానునకు శత్రువును పుట్టించినవాఁ డగును.

అట్లైనచో 'శాశ్రీయ గార్హపత్యాహవనీయాగ్నులు లేకుండురు గాక. లౌకికమైన అగ్నిహోత్రమునే చేయుఁగాక' అని యనినచో, అదియు ఉపపన్నము కాదు. యజ్ఞసంబంధి అంగమైన అగ్నిహోత్రమును లౌకికమును చేయుచో క్రూరదేవుఁడు యజ్ఞశాలయందు ప్రవేశించును. ఇట్లు కాఁగా పూర్వము ఉన్నటువంటి ఆహవనీయము ననుసరించి యజ్ఞకర్మను సమాప్తము చేయుచో యజమానుఁడు లౌకికాగ్నినే ఉపాసించినవాఁ డగును. అందువలన రుద్రుఁడు (క్రూరదేవుఁడు) ఈ యజమానునియొక్క పశువులను నశింపఁజేయును. ఆ కారణమువలన పూర్వము ఉన్నటువంటి ఆహవనీయాగ్నిని నశింపఁజేసి గార్హపత్యాగ్నిని మథించవలెను.

10. మంత్రము : ఇతఃప్రథమం జజ్ఞే అగ్నిఃస్వాద్యోనేరధి జాతవేదాఃసగాయత్రియా త్రిష్టుభా జగత్యాదేవేభ్యోహవ్యం వహతు ప్రజానన్నితిఽఛన్దోభిరేవైనగ్ం స్వాద్యోనేః ప్రజనయతి, ఇతి।

అర్థము : జాతవేదాఃఉత్పన్నమైన సర్వ జగత్తును తెలిసిన, అగ్నిఃఅగ్ని, స్వాత్ యోనేఃస్వకీయ కారణమైన, ఇతఃఈ అరణినుండి, ప్రథమమ్=ప్రథమమున, అధిజజ్ఞే=పుట్టెను. సఃఆ యగ్ని, గాయత్రియా=గాయత్రీ ఛందస్సుచేతను, త్రిష్టుభా=త్రిష్టుప్ ఛందస్సుచేతను, జగత్యా=జగతీ ఛందస్సుచేతను, ప్రజానన్=దేవతలను, హవిస్సును ప్రకర్షముగ తెలిసికొనుమ, హవ్యమ్=మదీయ హవిస్సును, దేవేభ్యఃదేవతలకొఱకు, వహతు=వహించుఁగాక, ఇతి=అనెడి మంత్రముచేత, మన్థనం కుర్యాత్=మంథనమును చేయుఁగాక. తథా సతి=అట్లు కాఁగా, ఛన్దోభిఃవీవ=ఛందస్సులచేతనే, (అనుగృహీతఃఅనుగ్రహించఁబడినవాఁడై, అయమ్=ఈ యజమానుఁడు,)వీనమ్=ఈ యగ్నిని, స్వాత్ యోనేఃస్వకీయ కారణమైన అరణినుండి, ప్రజనయతి=ప్రకర్షముగ పుట్టించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : 'ఉత్పన్నమైన సర్వ జగత్తు నెఱిఁగిన అగ్ని తనకు కారణమైన ఈ అరణినుండి ప్రథమమున పుట్టెను. ఆ యగ్ని గాయత్రీ త్రిష్టుప్ జగతీ ఛందస్సులసహాకారముతో దేవతలను, హవిస్సును ప్రకర్షముగతెలిసికొనుచు నా హవిస్సును దేవతలకొఱకు వహించుఁగాక' అనునట్టి యీ మంత్రమును పఠించుచు మంథనము చేయవలెను. ఈ విధముగ చేయఁగా గాయత్ర్యాది ఛందస్సులచే అనుగ్రహింపబడినవాఁడై యజమానుఁడు ఈ యగ్నిని స్వకీయ కారణమైన అరణినుండి పుట్టించినవాఁడగును. ఇచట మంథన మంత్రము విధించఁబడినది.

11. మంత్రము : గార్హపత్యం మన్థతి।గార్హపత్యం వా అన్వాహితాగ్నేఃపశవ ఉపతిష్ఠన్తే।స యదుద్వాయతి।తదను పశవఃపక్రామన్తి।ఇషే రయ్యై రమస్వ (ఴ)।సహసే ద్యుమ్నాయ।ఊర్జే పత్యాయేత్యాహ।పశవో వై రయిఃపశవేవాస్మై రమయతి, ఇతి।

అర్థము : గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, మన్థతి=మథించవలెను. గార్హపత్యమ్ అను వై=మంథనముచే నిష్పన్నుఁడైన అగ్ని ననుసరించియే, అహితాగ్నేః=అహితాగ్నియైన యజమానునకు, పశవఃపశువులు, ఉపతిష్ఠన్తే=సంపన్నము లగుచున్నవి

సఃఆ గార్హపత్యాగ్ని, ఉద్వాయతి యత్=నశించుచో, తదను=ఆ గార్హపత్యాగ్ని ననుసరించి, పశవఃపశువులు, అపక్రామన్తి=తొలఁగిపోవు (నశించు) చున్నవి. (అతఃఈ కారణమువలన, తదుద్వాసనం వారయితుమ్=ఆ గార్హపత్యాగ్నియొక్క ఉద్వాసనమును వారించుటకై.) హే అగ్నే!=ఓ యగ్ని!, ''ఇషే=అన్నముకొఱకు, రయ్యై=ధనముకొఱకు, సహసే=బలముకొఱకు, ద్యుమ్నాయ=యశస్సుకొఱకు, ఊర్జే=క్షీరాది రసముకొఱకు, పత్యాయ=స్వామిత్వముకొఱకును, (త్వమ్=నీవు, అత్ర=ఇచట,) రమస్వ=క్రీడించుము, ఇతి ఆహ=అనునట్టి మంత్రముచే, అభిమన్తయేత్=అభిమంత్రించవలెను. పశవఃవై=పశువులే, రయిఃరయి శబ్దార్థమైన ధనము. అస్మై=ఈ యజమానునికొఱకు, పశూనేవ=పశువులనే, రమయతి=క్రీడింపఁజేయును.''

తాత్పర్యము : యఁభోక్తమైన మంథన విధి ననువదించుచు శ్రుతి యచట అనుమంత్రణమును విధించుచున్నది. మంథనముచే నిష్పన్నుఁడైన అగ్ని ననుసరించి ఆహితాగ్నియైన యజమానునకు పశువులు సంపన్నము లగును. ఆ గార్హపత్యాగ్ని నశించుచో ఆ గార్హపత్యాగ్ని నాశము ననుసరించి పశువులు నశించును. ఇందువలన తదుద్వాసనమును వారించుటకై ''ఇషే రయ్యై---పత్యాయ'' అను మంత్రముచే గార్హపత్యాగ్ని నభిమంత్రించవలెను. 'ఓ యగ్ని! అన్నముకొఱకు, ధనముకొఱకు, బలముకొఱకు, యశస్సుకొఱకు, క్షీరాది రసముకొఱకు, స్వామిత్వముకొఱకును నీవు ఇచట క్రీడించుము' అని ఈ మంత్రమున కర్థము. ఈ మంత్రమునందలి ధనవాచియైన రయి శబ్దముచే పశువులు కూడ అభిమతము లగుటవలన గార్హపత్యాగ్ని ఈ యజమానునికొఱకు పశువులను సంపాదించును.

12. మంత్రము : సారస్వతౌ త్వోత్సౌ సమిన్ధాతా మిత్యాహఃఋక్సామే వై సారస్వతావుత్సౌ।ఋక్సామాభ్యా మేవైనగ్ం సమిన్ధే, ఇతి।

అర్థము : హే అగ్నే!=ఓ అగ్ని! ఉత్సౌ=ఉత్సకములను, సారస్వతౌ=సరస్వతి సంబంధులైన ఋగ్వేద సామవేదములు, త్వా=నిన్ను, సమిన్ధాతామ్=బాగుగ దీపింపఁజేయుఁగాక. ఋక్సామే వై=ఋగ్వేద సామవేదములే, సారస్వతౌ=సరస్వతి సంబంధులు, ఉత్సౌ=ఉత్సకములను. (అనేన=మంత్ర పఠన పూర్వకమైన ఈ సమింధనముచే, అయమ్=ఈ యజమానుఁడు,) ఋక్సామాభ్యామేవ= ఋగ్వేద సామవేదములచేతనే, ఏనమ్=ఈ గార్హపత్యాగ్నిని, సమిన్ధే=బాగుగ దీపింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి మంత్రముచే సమింధనవిధి నఖిలషించి ఆ మంత్రముయొక్క ఒక భాగము ననువదించి వ్యాఖ్యానించుచున్నది. ''సారస్వతౌ త్వోత్సౌ సమిన్ధాతామ్'' అనునది సమింధన మంత్రము. 'ఓ యగ్ని! సరస్వతి సంబంధులును, కౌతూహలము కలియునగు ఋగ్వేద సామవేదములు నిన్ను బాగుగ దీపింపఁజేయుఁగాక' అని మంత్రార్థము. ఋగ్వేద సామవేదములే సారస్వతములు, ఉత్సకములును. యజమానుఁడు ఈ మంత్రమును పఠించుచు గార్హపత్యాగ్నిని ప్రజ్వలింపఁజేయుటచే ఋగ్వేద సామవేదములచేతనే ఈ యగ్నిని బాగుగ దీపింపఁజేసినవాఁ డగును.

13. మంత్రము : సమ్రాడసి విరాడసీత్యాహ।రథన్తరం వై సమ్రాట్।బృహద్విరాట్ (ఴ)।తాభ్యామేవైనగ్ం సమిన్ధే, ఇతి।

అర్థము : (హే అగ్నే!=ఓ అగ్ని!, త్వమ్=నీవు,) సమ్రాట్=సమ్రాట్స్వరూపము, అసి=అగుచున్నావు. విరాట్=విరాట్స్వరూపము, అసి=అగుచున్నావు. ఇతి ఆహ=అను మంత్రమును పఠించవలెను. రథన్తరం వై=రథంతర సామమే, సమ్రాట్=సమ్రాట్టు. బృహత్=బృహత్సామము, విరాట్=విరాట్టు. తాభ్యామేవ=ఆ బృహద్రథంతర సామములచేతనే, ఏనమ్=ఈ గార్హపత్యాగ్నిని, సమిన్ధే=బాగుగ దీపింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి సమింధన మంత్రముయొక్క రెండవ భాగమును వ్యాఖ్యానించుచున్నది. యజమానుఁడు ''సమ్రాడసి విరాడసి'' 'ఓ యగ్ని! నీవు సమ్రాట్స్వరూపము, విరాట్స్వరూపము నగుచున్నావు' అను మంత్రమును పఠించి అగ్నిని జ్వలింపఁజేయవలెను. రథంతర సామమే సమ్రాట్టు, బృహత్సామము విరాట్టును కనుక ఈ మంత్రమును పఠించుచు అగ్నిని ప్రజ్వలింపఁజేసిన యజమానుఁడు ఆ బృహద్రథంతర సామములచేతనే అగ్నిని బాగుగ దీపింపఁజేసినవాఁ డగును. సమ్యక్ రాజతే ఇతి సమ్రాట్=బాగుగ రాజిల్లువాఁడు, వివిధం రాజతే ఇతి విరాట్=వివిధముగ రాజిల్లువాఁడు.

14. మంత్రము : వజ్రో వై చక్రమ్। వజ్రో వా ఏతస్య యజ్ఞం విచ్ఛినత్తి। యస్యానో వా రథో వా కన్తరాగ్నేయాతి। ఆహవనీయమ్ ముద్వాస్యా గార్హపత్యా దుద్ధరేత్। యదగ్నే పూర్వం ప్రభృతం పదగ్ం హి తే। సూర్యస్య రశ్మీనన్వాతతాన। తత్ర రయిష్మా మను సంభరైతమ్। సం నః సృజ సుమత్యా వాజవత్యేతి। పూర్వేణైవాస్య యజ్ఞేన యజ్ఞ మనుసంతనోతి, ఇతి।

అర్థము : చక్రమ్=చక్రము, వజ్రః వై=వజ్ర స్వరూపమే. యస్య=ఏ యజమానునియొక్క, అగ్నీ అన్తరా=ఆహవనీయ గార్హపత్యాగ్నుల మధ్యమున, అనః వా=శకటము కాని, రథః వా=రథము కాని, యాతి=వెళ్లునో, వజ్రః వై=వజ్రమే, ఏతస్య=ఈ యజమానునియొక్క, యజ్ఞమ్=యజ్ఞమును, విచ్ఛినత్తి=నశింపఁజేయును. ఆహవనీయమ్=ఆహవనీయాగ్నిని, ఉద్వాస్య=నశింపఁజేసి, ''యదగ్నే.... వాజవత్యా'' ఇతి='యదగ్నే' ఇత్యాది మంత్రముచే, గార్హపత్యాత్=గార్హపత్యమునుండి, ఉద్ధరేత్=మఱల ఉద్ధరించవలెను.

''హే అగ్నే!=ఓ అగ్నీ!, తే=నీయొక్క, ప్రభృతమ్=ప్రకర్షముగ, పుష్టమ్=పుష్టి కలిగిన, యత్ పదమ్=ఏ స్వరూపము, పూర్వమ్=పూర్వము, సూర్యస్య=సూర్యునియొక్క, రశ్మీన్=రశ్ములను, అను=అనుక్రమముగ, ఆతతాన=అంతటను ప్రసరింపఁజేసెనో, తత్ర=అచట, రయిష్మామ్=ధనసమృద్ధియందు, (అవస్థితమ్=ఉన్నటువంటి,) ఏతమ్=ఈ ఆహవనీయమును, అను=అనుక్రమమున, సంభర=బాగుగ పోషించుము. నః=మమ్ము,వాజవత్యా=అన్నముతోఁ గూడిన, సుమత్యా=శోభనబుద్ధితో, సంసృజ=కలుపుము.'' (అనేన=ఈ మంత్రముచేత, ఆహవనీయోద్ధరణే=ఆహవనీయాగ్నియొక్క ఉద్ధరణము కలుగుచుండఁగా,) పూర్వేణైవ యజ్ఞేన=పూర్వ సిద్ధమే అయిన యజ్ఞముతో, అస్య=ఈ యజమానునియొక్క, యజ్ఞమ్=చేయఁబడఁబోవు యజ్ఞమును,అను సంతనోతి=అనుక్రమముగ అవిచ్ఛిన్నముగఁ జేయును.

తాత్పర్యము : ''రథతృతీయమ్'' అను వజ్రాంశత్వ శ్రుతి ననుసరించి, ఈ శ్రుతిననుసరించియు శకట చక్రము కాని, రథ చక్రము కాని వజ్ర రూప మగును. యజ్ఞకర్తయొక్క ఆహవనీయ గార్హపత్యముల మధ్యమందు శకటము కాని, రథము కాని వెళ్లినచో ఆ యజ్ఞకర్తయొక్క యజ్ఞము విచ్ఛిన్న మగును. అందువలన ఆ దోషము పోవుటకై యజమానుఁడు ఆహవనీయాగ్నిని నశింపఁజేసి ''యదగ్నే పూర్వమ్'' ఇత్యాది మంత్రమును పఠించుచు గార్హపత్యాగ్నినుండి ఆహవనీయాగ్నిని మఱల ఉద్ధరించవలెను.

''ఓ అగ్నీ! పూర్వము ప్రకర్షముగ పుష్టి నొందియున్న నీ స్వరూపము అనుక్రమమున సూర్యరశ్ముల నంతటను ప్రసరింపఁజేసినది. అట్టి నీవు ధనసమృద్ధితోఁ గూడియున్న ఈ ఆహవనీయమును అన్నముతోఁగూడిన శోభనబుద్ధితో కలుపుము'' అని మంత్రార్థము. ఈ మంత్రముచే ఆహవనీయాగ్ని ఉద్ధరించఁబడఁగా పూర్వము సిద్ధమే అయియున్న యజ్ఞముతో ఈ యజమానునియొక్క కరిష్యమాణ యజ్ఞమును అగ్ని అనుక్రమముగ అవిచ్ఛిన్నముగఁ జేయును. అట్టి నిమిత్తాంతర కృతమైన ప్రాయశ్చిత్తము విధించఁబడినది.

15. మంత్రము : త్వమగ్నే సప్రథా అసీత్యాహ। అగ్నిః సర్వా దేవతాః। దేవతాభిరేవ యజ్ఞగ్ం సంతనోతి, ఇతి।

అర్థము : ''హే అగ్నే!=ఓ అగ్నీ! త్వమ్=నీవు, సప్రథాః=కీర్తియుక్తుఁడవు, అసి=అగుచున్నావు.'' ఇతి ఆహ=అని శ్రుతి చెప్పినది. అగ్నిః=ఈ మంత్ర భాగమున ప్రశంసించఁబడిన అగ్ని, సర్వాః దేవతాః=సర్వదేవతలు, భవతి=అగుచున్నాఁడు. (అతః=ఈ కారణమువలన, అగ్నిః=అగ్ని,) దేవతాభిః ఏవ=సహాయభూత దేవతలచేతనే, యజ్ఞమ్=యజ్ఞమును, సంతనోతి=సంతతముగ (అవిచ్ఛిన్నముగ)చేయును.

తాత్పర్యము : ఈ ఆహవనీయోద్ధరణమునందే ఇచట మంత్రాంతరము విధించఁబడుచున్నది. ''ఓ అగ్నీ! నీవు కీర్తియుక్తుఁడవగుచున్నావు'' అను నర్థము కల ''త్వమగ్నే సప్రథా అసి'' అను మంత్రభాగమును పఠించుచు ఆహవనీయాగ్నిని గార్హపత్యాగ్నినుండి ఉద్ధరించవలెను. (ఈ మంత్రముయొక్క ఉత్తర భాగము ఉపహోమకాండమునందు సమామ్నాత మైనది.) ఈ మంత్రభాగమునందు ప్రశంసించఁబడిన అగ్ని సర్వదేవతాత్మకుఁడు. ''తే దేవా విభ్యతోఽగ్నిం ప్రావిశంస్తస్మాదాహు రగ్నిః సర్వా దేవతాః''= 'ఆ దేవతలు భయపడినవారై అగ్నిని ప్రవేశించిరి. ఆ కారణమువలన అగ్ని సర్వదేవతా స్వరూపుఁడు' అని వేదమున మఱియొకచోట చెప్పఁబడినది.కనుక సర్వదేవతాత్మకుఁడైన అగ్ని సర్వదేవతల సహాయముతో ఈ యజ్ఞమును అవిచ్ఛిన్నముగఁ జేయును.

16. మంత్రము : అగ్నయే పథికృతే పురోడాశమష్టాకపాలం నిర్వపేత్। అగ్నిమేవ పథికృతగ్ం స్వేన భాగధేయేనోపధావతి। స ఏవైనం యజ్ఞియం పన్థామపి నయతి। అనడ్వాన్దక్షిణా। వహీ హ్యేష సమృద్ధ్యై (౧౦), ఇతి।

హరత్యథాగ్నిహోత్రం నిర్మోచతి హరే దేవతా గచ్ఛత్యుద్వాయే న్యన్నేద్రమస్య బృహద్రథాడేతి నవ చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాండే చతుర్థ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

నివై పూర్వం త్రీణి నిమోచతి దర్శేన యద్ధిరణ్య మగ్నిహోత్రమ్। పునర్వరుణో వారుణం నివా ఏతస్యాభ్యుదేతి చతుర్గృహీత మాజ్యం యదాజ్యం యదగ్నిం పరిచక్ష్యాహ। పునర్మిత్రో మైత్రం యస్యైకమహవనీయే కమద్యాతే గార్హపత్యే యద్వై మన్థేదుద్ధరేత్ ॥

అర్థము : పథికృతే=మార్గకర్తయైన, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలమ్=ఎనిమిది మూఁకుడుళ్లయందు సంస్కరింపఁబడిన, పురోడాశమ్=పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. పథికృతమ్=పథికర్తైన, అగ్నిమ్=అగ్నిని, స్వేన భాగధేయేన=నిరుక్తమైన స్వకీయ పురోడాశ భాగముచే, ఉపధావతి=సేవించవలెను. సః ఏవ=సేవించఁబడిన ఆ అగ్నియే, ఏనమ్=ఈ యజమానుని, యజ్ఞియమ్=యజ్ఞయోగ్యమైన, పన్థామపి (పన్థానమపి) మార్గమును కూడ, నయతి=పొందించును. అనడ్వాన్=ఎద్దు, దక్షిణా=దక్షిణగా ఱేయఁదగినది. వహీ హ్యేషః=భారవాహియైన ఈ ఎద్దు, సమృద్ధ్యై=సమృద్ధిపొందుఁకు, భవతి హి=అగుచున్నది కదా! పన్థానం కరోతీతి పథికృత్ తస్మై పథికృతే.

భాష్యార్థము : ఇచటనే కర్తవ్య శేషము విధించఁబడుచున్నది. యజ్ఞకర్త మార్గకర్తయైన అగ్నికి అష్టాకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. అట్టి అగ్నికి నిరుక్తమైన స్వకీయ పురోడాశ భాగముచే సేవించవలెను. అటువంటి పథికృత్తైన అగ్ని స్వకీయ భాగముచే సేవితుఁడై ఈ యజమానుని యజ్ఞయోగ్యమైన మార్గమును పొందించును. భారవాహియైన ఎద్దును దక్షిణగా నీయవలెను. ఆ యెద్దు భారవాహి యగుటవలన సమృద్ధిపొందు గాకును.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే చతుర్థ ప్రపాఠకే

పఞ్చమోఽనువాకః

1. మంత్రము : యస్య ప్రాతఃసవనే సోమో కతిరిచ్యతే । మాధ్యందినగ్ం సవనం కామయమానో కభ్యతిరిచ్యతే । గౌర్ధయతి మరుతామితి ధయద్యతీషు కుర్వన్తి । హినస్తి వై సంధ్యధీతమ్ । సంధీవ ఖలు వా ఏతత్ । యత్సవనస్యాతిరిచ్యతే । యద్ధయద్యతీషు కుర్వన్తి । సన్ధేఃశాన్త్యై, ఇతి ।

అవతారిక: చతుర్థానువాకమునందు అగ్నివిషయ ప్రాయశ్చిత్తము చెప్పఁబడినది. ఈ పంచమానువాకమున సోమవిషయ ప్రాయశ్చిత్తము చెప్పఁబడుచున్నది. అందు ఇచట శ్రుతి ప్రాతఃసవన విషయ ప్రాయశ్చిత్తమును విధించుచున్నది.

అర్థము : యస్య=ఏ యజమానునియొక్క, ప్రాతఃసవనే=ప్రాతఃసవనమందు, సోమఃసోమము=అభిషుతమైన సోమము, అతిరిచ్యతే=అతిరిక్త మగునో, మాధ్యందినమ్=మాధ్యందిన సవనమును, కామయమానఃకోరుచున్నవై, అభ్యతిరిచ్యతే=అతిరిక్త మగును. ''గౌర్ధయతి మరుతామ్'' ఇతి=''గౌర్ధయతి మరుతామ్'' అనెడి, ధయద్వతీషుధయచ్ఛందోపేతములైన ఋక్కులందు, కుర్వన్తి=స్తోత్రము చేయవలెను. సంధ్యధీతమ్=అహోరాత్రముల సంధికాలమున అధ్యయనము చేయఁబడిన వేదవాక్యము, హినస్తి వై=అధ్యేతను హింసించును కదా! సవనస్య యత్ అతిరిచ్యతే=ప్రాతఃసవన సంబంధియైన ఏ సోమము, అతిరిక్తమగునో, ఏతత్=ఈ సోమాతిరేకము, సంధీవ ఖలు వై=సంధికాలమందలి అధ్యయనమువంటిదియే కదా!. ధయద్వతీషుధయచ్ఛందోపేతములైన ఋక్కులందు, కుర్వన్తి యత్=అతిరిక్త సోమమును స్తోత్రము చేయుచో, ఏతత్=ఈ స్తోత్రము, శాన్త్యైసోమాతిరేక దోష శాంత్యై, భవేత్=అగును.

తాత్పర్యము : యజమానుఁడు ప్రాతఃసవనమునుషించుచుండఁగా అభిషుతమైన సోమము ఏ కొంచెమైనను మిగిలినచో ఆ సోమము మాధ్యందినమందు తన ఉపయోగమునకు మించినదగును. ఆ అతిరేక దోష పరిహారమునై ధయచ్ఛందోపేతములగు ''గౌర్ధయతి మరుతామ్'' ఇత్యాది ఋక్కులందు అతిరిక్త సోమమును స్తోత్రము చేయవలెను. అహోరాత్రముల సంధిసమయమున అధ్యయనము చేయఁబడిన వేదవాక్యము అధ్యేతను హింసించును. ఈ సోమాతిరేకము అహోరాత్ర సంధిసమయమున అధీతమైన వేదవాక్యమువంటిదే యగును. ఎట్లనఁగా -సంధికాలము అహోరాత్రములను రెండింటిని స్పృశించును. ఆ విధముగనే అతిరిక్త సోమము కూడ ప్రాతఃసవన మాధ్యందిన సవనములను రెండింటిని స్పృశించును. కనుక సంధ్యాకాలాధ్యయన సమాన దోషము ప్రాప్తించును. అప్పుడు ధయచ్ఛందోపేతములైన ఋక్కులందు స్తోత్రమును చేయఁగా, అతిరిక్త సోమము కూడ ప్రాతఃసవనమునందు చేరినదగును. అప్పుడు సంధిత్వము శాంతి మగును. ఇచట ప్రాతఃసవన విషయ ప్రాయశ్చిత్తము విధించఁబడినది.

2. మంత్రము : గాయత్రగ్ం సామ భవతి పఞ్చదశ: స్తోమ: । తేనైవ ప్రాతఃసవనాన్నయన్తి (౧), ఇతి ।

అర్థము : గాయత్రం సామ=గాయత్ర సామము, భవతి=ఉపయుక్తము కావలెను. పఞ్చదశ: స్తోమ:=పంచదశ స్తోమము భవతి=ఉపయుక్తము కావలెను. తేనైవ=దానిచేతనే, ప్రాతఃసవనాత్=ప్రాతఃసవనమునుండి, న యన్తి=అతిరిక్త సోమమును నసుషించువారు తొలఁగిపోరు.

తాత్పర్యము : అతిరిక్త సోమముయొక్క స్తోమమునై ధయచ్ఛందోపేతములైన ఋక్కులందు చేయఁబడు స్తోత్రమునందు సామ స్తోమ విశేషము ఇచట విధించఁబడుచున్నది. ప్రాతఃసవనమందు బహిష్పవమాన స్తోత్రము గాయత్ర సామముచే నిష్పన్నమైనది. అజ్యస్తోత్రములు పంచదశ స్తోమముచే నిష్పన్నములైనవి. ఆ ఉభయమును అతిరిక్త సోమమును స్తోత్రము చేయునపుడు అనుషించవలెను. దానిచే ప్రాతఃసవన లక్షణము పరిపూర్ణమువలన అతిరిక్త సోమానుష్ఠాతలు ప్రాతఃసవనమునుండి తొలఁగిపోరు.

3. మంత్రము : మరుత్వతీము కుర్వన్తి । తేనైవ మాధ్యందినాత్ సవనాన్న యన్తి, ఇతి ।

అర్థము : మరుత్వతీషుమరుచ్ఛబ్దోపేతములైన ''గౌర్ధయతి మరుతామ్'' ఇత్యాది ఋక్కులందు, కుర్వన్తి=అతిరిక్త సోమమును స్తోత్రము చేయవలెను. తేనైవ=దానిచేతనే, మాధ్యందినాత్ సవనాత్=మాధ్యందిన సవనమునుండి, న యన్తి=తొలఁగిపోరు.

తాత్పర్యము : ధయచ్ఛందోపేతములైన ''గౌర్ధయతి మరుత్వతామ్'' ఇత్యాది ఋక్కులందు మరుచ్ఛబ్దము ఉండుటవలన మరుత్ప్రయుక్తమైన గుణము ఇచట చూపఁబడుచున్నది. మాధ్యందిన సవనమునందు మరుత్వతీయ గ్రహములు గ్రహించఁబడుటవలన మరుత్తులు మాధ్యందిన సవన సంబంధులగుదురు.'' మాధ్యందినే సవనే మరుత్వతీయా గృహ్యన్తే '' అని శ్రుతి. మరుత్వత్తులైన ఋక్కులందు స్తోత్రము చేయుటచే మాధ్యందిన లక్షణము ఉండుటవలన అతిరిక్త సోమముచే కామితమైన మాధ్యందిన సవనమునుండి అతిరిక్త సోమానుష్ఠాతలు తొలఁగిపోరు.

4. మంత్రము : హోతు శ్చమస మనూన్నయన్తే । హోతా కనుశగ్ంసతి । మధ్యత ఏవ యజ్ఞగ్ం సమాదధాతి, ఇతి ।

అర్థము : హోతుఃహోతయొక్క, చమసమ్=చమస పాత్రమును, అను=అనుసరించి, ఉన్నయన్తే=అన్య చమసములను సోమముచే పూరించవలెను. హోతా=హోత, అను శంసతి=అనుక్రమముగ శస్త్రమును పఠించవలెను. మధ్యతఃమధ్యమందే, ఏవ=మధ్యమందే, యజ్ఞమ్=యజ్ఞమును, సమాదధాతి=సవనద్వయమును అన్యూనాతిరిక్తముగ సమీకరించినవాఁడగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి అతిరిక్త సోమానుష్ఠాన ప్రకారమును విధించుచున్నది. పదునైదు చమసములలో మధ్యమమగు చమసము హోతృచమసము. అదియందు ఆ హోతృ చమసమును అతిరిక్త సోమరసముచే పూరించవలెను. మిగ్మాట ఇతర చమసములను పూరించవలెను. ఇచట హోతయే శస్త్రమును పఠించవలెను. కనుకనే ''ఐన్ద్రావైష్ణవం హోతాऽऽను శంసతి'' అని కల్పసూత్రము చెప్పుచున్నది. ఈ విధముగఁ జేయుచు యజ్ఞమును మధ్యమందే సమాధాన పఱుచుచున్నాఁడు. సంధిదోషము కలుగని విధముగ సవనద్వయమును అన్యూనాతిరిక్తముగ చేసినవాఁడగును.

5. మంత్రము : యస్య మాధ్యందినే సవనే సోమో కతిరిచ్యతే । ఆదిత్యం తృతీయసవనం కామయమానో కభ్యతిరిచ్యతే । గౌరీవితగ్ం సామ భవతి । అతిరిక్తం వై గౌరీవితమ్ । అతిరిక్తం యత్సవనస్యాతిరిచ్యతే (౨) । అతిరిక్తస్య శాన్త్యై, ఇతి ।

అర్థము : యస్య=ఏ యజమానునియొక్క, మాధ్యందినే సవనే=మాధ్యందిన సవనమునందు, సోమఃసోమము=అభిషుతమైన సోమము, అతిరిచ్యతే=మిగులునో, ఆదిత్యం తృతీయ సవనమ్=ఆదిత్య దేవతాక తృతీయ సవనమును, కామయమానఃకోరుచున్న సోమము, అభ్యతిరిచ్యతే=అతిరిక్త మగుచున్నది. గౌరీవితం సామ=గౌరీవిత నామక సామము, భవతి=అనుష్ఠితము కావలెను. గౌరీవితమ్=గౌరీవిత సామము, అతిరిక్తం వై=అక్షరాతిరేకము కలదియే. సవనస్యసవనమునకు, యత్ అతిరిచ్యతే=ఏది తన ఉపయోగముకంటె అతిరిక్త మగుచున్నదో, తత్=అది, అతిరిక్తమ్=

అతిరిక్తము, భవతి=అగుచున్నది. ఏతత్=ఇది, అతిరిక్తస్య=సోమాతిరేక దోషముయొక్క, శాన్త్యై=శాంతికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి మాధ్యందిన సవన విషయ ప్రాయశ్చిత్తమును విధించుచున్నది. యజమానునియొక్క మాధ్యందిన సవనమందు అభిషుతమైన సోమము తన ఉపయోగముకంటె మిగిలియున్నచో, అది ఆదిత్య దేవతాకమైన తృతీయ సవనము నపేక్షించినదై అచటను అతిరిక్త మగును. అప్పుడు గౌరీత నామకమైన సామమును గానము చేయవలెను. ఆ సామము అక్షరాతిరేకము కలది. సామమును గానము చేయుటవలన మాధ్యందిన సవన సోమాతిరేక దోషము పరిహృత మగును.

6. మంత్రము : బణ్మహాగ్ం అసి సూర్యేతి కుర్వన్తి। యస్యైవా ఽ ఽదిత్యస్య సవనస్య కామేనాతిరిచ్యతే। తేనైనం కామేన సమర్ధయన్తి, ఇతి।

అర్థము : 'బణ్మహాగ్ం అసి సూర్యేతి' కుర్వన్తి=గౌరీత నామక సామమునకు ఆధారమైన ''బణ్మహాగ్ం అసి సూర్య'' అను ఋక్కునందు అతిరిక్త సోమమును స్తోత్రము చేయవలెను. యస్య ఆదిత్యస్య సవనస్య కామేనైవ=ఆదిత్య సంబంధియైన ఏ తృతీయ సవనముయొక్క కామముచే, అతిరిచ్యతే=సోమము అతిరిక్త మగునన్నదో, తేనైవ కామేన=ఆ కామముచేతనే, ఏనమ్=ఈ మాధ్యందిన సవనమును, సమర్ధయన్తి=అతిరిక్త సోమానుష్ఠితలు సమృద్ధమునుగాఁ జేయుచున్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి సామాధార ఋగ్విశేషమును విధించుచున్నది. బదిత్యాదికము ఋక్ప్రతీకము, ''బణ్మహాగ్ం అసి సూర్య'' అను ఋక్కునందు ఆదిత్య వాచక సూర్య శబ్ద మామ్నాత మైనది. తృతీయ సవనము ఆదిత్య సంబంధి. ''ఆదిత్యారమ్భణం తృతీయ సవనమ్''. అని సూత్రకారుఁడు చెప్పుటచే ఆదిత్యగ్రహముతోనే తృతీయ సవన మారంభమగును. మాధ్యందిన సవనమందలి అతిరిక్త సోమము తృతీయ సవనము నపేక్షించును. ఈ విధముగనుండఁగా అతిరిక్త సోమమునే కామ్యమానమైన ఆదిత్య సంబంధి తృతీయ సవనము సూర్య శబ్ద ఘటిత మంత్రమునే ఉక్త మగుటవలన ఆ కామముచే యజమానుఁడు అతిరిక్త సోమమును సమృద్ధమునుగాఁ జేసినవాఁ డగును.

7. మంత్రము : గౌరీవీతగ్ం సామ భవతి। తేనైవ మాధ్యందినాత్సవనాన్నయన్తి, ఇతి।

అర్థము : గౌరీవీతం సామ=గౌరీత నామక సామము, భవతి=మాధ్యందినమునందు అనుష్ఠితము కావలెను. తేనైవ=ఆ సామముచేతనే, మాధ్యందినాత్ సవనాత్=మాధ్యందిన సవనమునుండి, న యన్తి=అతిరిక్త సోమానుష్ఠితలు తొలఁగిపోరు.

తాత్పర్యము : పూర్వ మంత్రమున ఋక్కును విధించి శ్రుతి యిచట సామవిశేషమును విధించుచున్నది. మాధ్యందిన సవనమందు గౌరీత సామము పృష్ఠస్తోత్రమందు వికల్పముగ విహిత మగుటవలన ఆ సామము మాధ్యందిన సవన లక్షణ మగును. కనుక ఆ గౌరీత సామముచేతనే అతిరిక్త సోమానుష్ఠితలు మాధ్యందిన సవనమునుండి తొలఁగిపోరు.

8. మంత్రము : సప్తదశ స్తోమ। తేనైవ తృతీయ సవనాన్నయన్తి, ఇతి।

అర్థము : సప్తదశ స్తోమ=సప్తదశ స్తోమము, భవతి=అనుష్ఠితము కావలెను. తేనైవ=ఆ సప్తదశ స్తోమముచేతనే, తృతీయ సవనాత్=తృతీయ సవనమునుండి, న యన్తి=అతిరిక్త సోమానుష్ఠితలు తొలఁగిపోరు.

తాత్పర్యము : ఇచట శ్రుతి స్తోమ విశేషమును విధించుచున్నది. సప్తదశ స్తోమమును అనుష్ఠించవలెను. తృతీయ సవన నిష్పత్తి అర్థవసమాన స్తోత్రము సప్తదశ స్తోమ యుక్త మగుటవలన ఈ సప్తదశ స్తోమము ఆ సవనమునకు లక్షణ మగును. ఆ స్తోమముచేతనే అతిరిక్త సోమానుష్ఠితలు తృతీయ సవనమునుండి తొలఁగిపోరు.

9. మంత్రము : హోతుశ్చమస మనూన్నయన్తే। హోతా కనుశగ్ంసతి (3)। మధ్యత ఏవ యజ్ఞగ్ం సమాదధాతి, ఇతి।

తాత్పర్యము : శ్రుతి యిచట అతిరిక్త సోమానుష్ఠాన ప్రకారమును విధించుచున్నది. దీని అర్థతాత్పర్యాదులను నాల్గవ మంత్ర వ్యాఖ్యానమున చూడవలసినది.

10. మంత్రము : యస్య తృతీయసవనే సోమో కతిరిచ్యేత। ఉక్థ్యం కుర్వీత। యస్యోక్థ్యే కతిరిచ్యేత। అతిరాత్రం కుర్వీత।

యస్యాతిరాత్రే కతిరిచ్యేత। తత్రైదుప్రజ్ఞానమ్। యజమానం వా ఏతత్పశవ ఉపాహ్వయన్తి। బృహత్సామ భవతి।

బృహద్వా ఇమాల్లోకాన్ధార। బార్హతాः పశవः। బృహతైవాస్మై పశూన్ధార, ఇతి।

అర్థము : యస్య=ఏ యజమానునియొక్క, తృతీయ సవనే=తృతీయ సవనమందు, సోమः=అభిషుతమైన సోమము, అతిరిచ్యేత=అతిరిక్త మగునో, (తస్య ఉపయోగాయ=ఆ అతిరిక్త సోమముయొక్క ఉపయోగమునకై,) ఉక్థ్యమ్=స్తోత్ర త్రయోపేతమైన ఉక్థ్యమును, కుర్వీత=అనుష్ఠించవలెను. యస్య=ఏ యజమానునియొక్క, ఉక్థ్యే=ఉక్థ్యమునందు, అతిరిచ్యేత=సోమము అతిరిక్త మగునో, తస్య ఉపయోగాయ=ఆ అతిరిక్త సోమముయొక్క ఉపయోగమునకై, అతిరాత్రమ్=ఏకోనవింశ స్తోత్ర యుక్తమైన అతిరాత్రమును, కుర్వీత=అనుష్ఠించవలెను. యస్య=ఏ యజమానునియొక్క, అతిరాత్రే=అతిరాత్రమందు, అతిరిచ్యేత=సోమము అతిరిక్త మగునో, తత్రై=ఆ అతిరాత్రముకంటె, దుష్ప్రజ్ఞానమ్=అతిరేక సమాధానమును తెలిసికొనుట దుస్సాధ్యము. (మా భూత్ సమాధానమ్ ఇతి చేత్=ఆ అతిరేక సమాధానము ఉండనిచో), ఏతత్=ఈ సోమాతిరేకముచే, పశవः=పశువులు, యజమానం వై=యజమానునే, అసాహ్య=పరిభవించి, యన్తి=తొలఁగిపోవును.

బృహత్ సామ=బృహత్ అను సామము, భవతి=అనుష్ఠితము కావలెను. బృహత్=బృహత్సామము, ఇమాన్ లోకాన్ వై=ఈ లోకములనే, దాధార=ధరించెను. పశవः=పశువులు, బార్హతాः=బృహత్సామమునకు సంబంధించినవి. బృహతైవ= బృహత్సామముచేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, పశూన్=పశువులను, దాధార=ధరియఁజేసినవాఁ డగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి తృతీయ సవనమునందు ప్రాయశ్చిత్త విశేషమును విధించుచున్నది. ద్వాదశ స్తోత్ర యుక్తమైన అగ్నిష్టోమము యజమానుఁడు అనుష్ఠించుచుండఁగా తృతీయ సవనమునందు అభిషుతమైన సోమము స్వోపయోగముకంటె అవశిష్ట మైనచో, ఆ అతిరిక్త సోమమునై ద్వాదశ స్తోత్రముల పైని స్తోత్రత్రయ యుక్తమైన ఉక్థ్య క్రతువు ననుష్ఠించవలెను. ఆ ఉక్థ్యమునందును సోమము అతిరిక్త మగుచో ఏకోనవింశ స్తోత్రయుక్తమైన అతిరాత్ర క్రతువు ననుష్ఠించవలెను. ఆ అతిరాత్రమునందును సోమము అతిరిక్త మగుచో అతిరాత్రముకంటెను అధిక స్తోత్రయుక్తమైన క్రతువు లేనందువలన సోమాతిరేక సమాధానమును తెలిసికొనుటకు సాధ్యము కాదు. సోమాతిరేక సమాధానమే అవసరము లేదనినచో పశుహాని కలుగును. అనఁగా ఈ సోమాతిరేకముచే పశువులు యజమానుని పరాభవించి పాఱిపోవును.

అందువలన సోమాతిరేక సమాధానము చేయవలెను. బృహత్సామ గానముచేత ఆ సోమాతిరేకము సమాహిత మగును. బృహత్సామము సర్వ లోక ధారణ సమర్థము లగుటవలనను, పశువులు ఆ సామగానముచే ఆకర్షించఁబడుటచే పలాయమానములైన పశువులను యజమానునై సామ గానము చేసిన యతఁడు ఆ సామముచేతనే ధరియఁజేయును.

11. మంత్రము : శిపివిష్టవతీము కుర్వన్తి । శిపివిష్టో వై దేవానాం పుష్టమ్ । పుష్ట్యైవైనగ్ం సమర్ధయన్తి, ఇతి ।

అర్థము : శిపివిష్టవతీము=శిపివిష్ట శబ్ద ఘటితములైన ఋక్కులందు, కుర్వన్తి=అతిరిక్త సోమ స్తోత్రమును చేయవలెను. శిపివిష్ట వై=శిపివిష్ట శబ్ద వాచ్యుడైన విష్ణువే, దేవానామ్=దేవతలకు, పుష్టమ్=పుష్టిహేతువు. పుష్ట్యైవ=పుష్టిచేతనే, ఏనమ్=ఆ యజమానుని, సమర్ధయన్తి=సమృద్ధునిగా జేయుచున్నవా రగుదురు.

తాత్పర్యము : ఇచట శ్రుతి బృహత్సామమున కాధారములైన ఋక్కులను విధించుచున్నది. శిపివిష్ట శబ్దము కల ఋక్కులు శిపివిష్టవతులు. శిపివిష్ట శబ్దము విష్ణువాచి. ''యా పరోర్యామా యా పుష్టిస్తద్విష్ణుః శిపివిష్టః'' అను శ్రుతి శం విష్ణువుని చెప్పుచున్నది. ఆ విష్ణువు దేవతలకు పుష్టిహేతువు. అందువలన శిపివిష్టవతులైన ఋక్కులు గానము చేయఁబడుచుండగా పుష్టిచేతనే యజమానుని సమృద్ధునిగా జేయువా రగుదురు.

12. మంత్రము : హోతుర్మనస మనూన్నయన్తే । హోతా కనుశగ్ంసతి । మధ్యత ఏవ యజ్ఞగ్ం సమాదధాతి, ఇతి ।

యన్తి పవనస్యాతిరిచ్యతే శగ్ంసతి దాధరాశ్చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాండే చతుర్థ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

వివరణము : ఇచట అనుష్ఠాన ప్రకారమును శ్రుతి విధించినది. దీని అర్థ తాత్పర్యాదులను చతుర్థ మంత్రవ్యాఖ్యానములో చూడవలసినది.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే చతుర్థ ప్రపాఠకే

షష్ఠోఽనువాకః

1. మంత్రము : ఏకైకో జనతాయా మిన్ద్రః । ఏకం వా ఏతావిన్ద్ర మభిసగ్ంసునుతః । యౌ ద్వౌ సగ్ంసునుతః । ప్రజాపతిర్వా ఏష యితాయతే । యద్యజ్ఞః । తస్య గ్రావాణో దన్తాః । అన్యతరం వా ఏతే సగ్ంసున్వతో ర్నిర్భర్ష్యన్తి । పూర్వేణోపసృత్యా దేవతా ఇత్యాహుః । పూర్వోపసృతస్య వై శ్రేయాన్భవతి । ఏతివన్త్యాజ్యాని భవన్త్యభిజిత్యై (౧), ఇతి ।

భాష్యము : పంచమానువాకమునందు సోమాతిరిక్త ప్రాయశ్చిత్తము చెప్పఁబడినది. ఈ షష్ఠానువాకమునందు ఏక గ్రామవర్తి బహుసోమయాగ విషయ విశేష మభిహిత మగుచున్నది. అనఁగా ఒక గ్రామమునందు అనేక సోమయాగములు అనుష్ఠించఁబడుచుండు సమయమున డిన్నటువంటి విశేషములు చెప్పఁబడుచున్నవని అర్థము.

పదార్థము : జనతాయామ్=ఒక్కొక్క జనసమూహమునందు, ఏకైకః=ఒక్కొక్కఁడు, ఇన్ద్రః=స్వామి, (ఇంద్రుఁడు) కదా!, యౌ ద్వౌ=ఏ యిద్దరు యజమానులు, సంసునుతః=కలసి సోమయాగము ననుష్ఠించుచున్నారో, ఏతౌ=ఈ యిద్దఱు యజమానులు, ఏకమ్ ఇన్ద్రమ్=ఒక యింద్రునే, అభిసంసునుతః=అఖిలఁకించి కలసి ఒక కాలమునందు అనుష్ఠించుచున్నారు. యజ్ఞః యత్=యజ్ఞమేది కలదో, ఏషః=ఈ యజ్ఞము, ప్రజాపతిః వై=ప్రజాపతియేయై, యితాయతే=విస్తరించఁబడుచున్నది. తస్య=ఆ ప్రజాపతి రూప యజ్ఞమునకు, గ్రావాణాః=ఉపాంశు సవనాదులు, దన్తాః=దంత స్థానీయములు. ఏతే=ఈ ఉపాంశు సవనాదులు, సంసున్వతోః=కలసి సోమము నభిషవము చేయుచున్న ఉభయులలో, అన్యతరం వై=ఒకడైన యజమానుని, నిర్భర్ష్యన్తి=నిశ్శేషముగ భర్త్సనము చేయుచున్నవి. పూర్వేణ=ప్రథమ ప్రవృత్తుఁడైన యజమానునిచేత, దేవతాః=దేవతలు, ఉపసృత్యాః ఇతి=ప్రాప్యులని, (పొందఁదగినవారని), ఆహుః=చెప్పుచున్నారు. (లోకేపి=లోకమునందును) పూర్వోపసృతస్య=ప్రథమమున ప్రవృత్తుఁడైనవానికి, శ్రేయాన్=శ్రేయస్సు, భవతి వై=కలుగుచున్నది కదా! అభిజిత్యై=అభిజయముకొఱకు, ఏతివన్తి=ఏతివంతములైన, ఆజ్యాని=ఆజ్యస్తోత్రములు, భవన్తి=చేయఁదగినవి కావలెను.

భాష్యము : ఇచట ఒక విశేషము విధించఁబడుచున్నది. జనానాం సమూహాః జనతా. ఒక్కొక్క జన సమూహమునందు ఒక్కొక్కఁడే స్వామిగా నుండును. ఆ జనసమూహమును యోగక్షేమ సంపాదనముచే పరిపాలించుచుండునని యర్థము. ఇట్లుండఁగా, ఒక గ్రామమునందలి జనసమూహములో ఇద్దఱు యజమానులు కలసి సోమయాగమును ఒక సమయమున చేయుచున్నారు. ఆ యజమాను లుభయులు ఒక్క యింద్రు నభిలక్షించియే కలసి వీకకాలమందు అనుష్ఠానము చేయుచున్నారు. అప్పుడు 'నాకే ఱం యింద్రుఁడు ఉండుఁ గాక' అని యీవిధముగ వారికి విప్రతిపత్తి కలుగును. అచట ఏది యజ్ఞమో, ఆ యజ్ఞమే ప్రజాపతిరూపమై విస్తరింపఁజేయఁబడును. ఆ ప్రజాపతి రూప యజ్ఞమునకు ఉపాంశుసవనాదులు దంతస్థానీయములు. ఱం ఉపాంశుసవనాదులు కలసి సోమాభిషవము చేయుచున్న ఉభయ యజమానులలో ఒక యజమానుని నిశ్శేషముగ భర్త్సనము చేయును.

ఒక యజమానునిచే ఇంద్రుఁడు పరిగ్రహించఁబడుటవలనరెండవ యజమానునకు ఇంద్రుఁడు లేకుండుటచే యాగాభావ మగును. ఆ యాగాభావమే భర్త్సన మనఁబడును. కనుకనే ప్రథమప్రవృత్తుఁడైన యజమానునిచే దేవతలు పొందఁదగినవారని అభిజ్ఞులు చెప్పుచున్నారు. లోకమునందుఁ గూడ ప్రథమమున సేవించుచున్న సేవకునియందు స్వామి (యజమానుఁడు)పక్షపాతమును చేయుచుండును కదా! ఆ కారణమువలన అనంతర ప్రవృత్తుఁడైన దేవతా యూథుఁడైనయజమానునిదంతస్థానీయములైనఉపాంశుసవనాదులుకణమును. ఱం దోషముపరిహరియఁబడుటకై ఏతివంతములైన

ఆజ్యస్తోత్రములను చేయవలెను. 'ఇణ్=గతౌ' అను ధాతువునకు 'క్తిన్' ప్రత్యయమును, 'ఆఙ్' అను ఉపసర్గమును చేయఁగా ఏతి శబ్దము ఏర్పడినది. ఈ ఏతి శబ్దము 'ఇణ్' ధాత్వర్థమునే చెప్పుచున్నది. అట్టి ఏతి శబ్దము కల ఆజ్యస్తోత్రములను ప్రాతఃసవనమునందు చేయవలెను. అవిధముగ చేయుటవలన ఇంద్రాభావ దోషము పరిహృతమై ఈ యజమానునకు అభిజయ మగును.

2. మంత్రము : మరుత్వతీ: ప్రతిపదः। మరుతో వై దేవానా మపరాజిత మాయతనమ్। దేవానా మేవాపరాజిత అయతనే యతతే, ఇతి।

అర్థము : మరుత్వతీ:= మరుచ్ఛబ్దము కలిగియుండు ఋక్కులను, ప్రతిపదः=ఆజ్యస్తోత్రమునందు ప్రథమమున ఉండునవిగాఁ (ఋర్యాత్=చేయవలెను.), దేవానామ్=దేవతలలో, మరుతः=మరుత్తులు, అపరాజితమ్=పరాజయ రహితమైన, ఆయతనం వై= స్థానము కదా! (తదా=అప్పుడు, యజమానः=యజమానుఁడు,) దేవానామ్=దేవతల సంబంధియైన, అపరాజితే ఆయతనే ఏవ=పరాజయ రహిత స్థానమునందే, యతతే=ప్రయత్నము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట మఱియొక విశేషము విధించఁబడుచున్నది. మరుచ్ఛబ్దము కలిగియున్న ఋక్కులు మరుత్వతులు. ఆజ్యస్తోత్రమునందు ఆ మరుత్వతులైన ఋక్కులను ప్రథమమునఁ జేర్చి ఆ స్తోత్రములను చేయవలెను. మరుత్తులు బలవంతు లగుటచే వారు పరాజయ రహిత స్థాన మగుచున్నారు కనుక, ఈ విధముగఁ జేసిన యజమానుఁడు దేవతల సంబంధియైన అపరాజిత స్థానమునందే ప్రయత్నము చేసినవాఁడగును.

3. మంత్రము : ఉభే బృహద్రథంతరే భవతः। ఇయం వావ రథంతరమ్। అసౌ బృహత్। అభ్యామేవైన మన్తరేతి। వాచశ్చ మనసశ్చ। ప్రాణాచ్చాపానాచ్చ। దివశ్చ పృథివ్యాశ్చ (ం)। సర్వస్మా ద్వితాద్వేద్యాత్, ఇతి।

అర్థము : ఉభే బృహద్రథంతరే=బృహత్ రథంతర సామములు రెండు, భవతः=నాలుగు ఆజ్యస్తోత్రములందు అనుష్ఠితములు కావలెను. రథంతరమ్=రథంతర సామము, ఇయం వావ=ఈ భూమియే. బృహత్=బృహత్సామము, అసౌ=ద్యులోక స్వరూపము. ఆభ్యామేవ=భూలోక ద్యులోక రూపములైన ఈ సామములచేతనే, ఏనమ్=ఈ యజమానుని, అన్తరేతి=సంస్రవ దోషమునుండి వ్యవహితునిగాఁ జేయుచున్నాఁడు. వాచశ్చ=వాక్కునుండియు, మనసశ్చ=మనస్సునుండియు, ప్రాణాచ్చ=ప్రాణమునుండియు, అపానాచ్చ=అపానమునుండియు, దివశ్చ=ద్యులోకమునుండియు, పృథివ్యాశ్చ=భూలోకమునుండియు, సర్వస్మాత్=సమస్తమైన, విత్తాత్=విత్తమునుండి, వేద్యాత్=వేద్యమునుండి, అన్తరేతి=వ్యవధానమును చేయుచున్నాఁడు.

తాత్పర్యము : శ్రుతిపూర్వము ఋగ్విశేషమును విధించి యిచట సామవిశేషమును విధించుచున్నది. ఒక స్తోత్రమునందు బృహత్సామము, మఱియొక స్తోత్రమునందు రథంతర సామము, అను విధముగ నాలుగు ఆజ్యస్తోత్రములందు పర్యాయముగ ఈ సామద్వయమును గానము చేయవలెను. రథంతర సామము ఈ భూలోకస్వరూపము. బృహత్సామము ద్యులోకస్వరూపము. అవిధముగనే వాఙ్నస్సుల యుగ్మము, ప్రాణాపానముల యుగ్మము, దివిపృథువుల యుగ్మము, సమస్త విత్త వేద్యముల యుగ్మము రథంతర బృహత్సామముల స్వరూప మగుటవలన ఉద్గాత ఆ రథంతర బృహత్సామములనే ఆజ్యస్తోత్రములందు గానము చేయుటవలన ఆ వాగాదులచేతఁ గూడ వ్యవధానము చేయును. విత్తము=పూర్తిలభ్యమైనది. వేద్యము=వీతదనంతరము పొందఁదగినది.

4. మంత్రము : అభివర్తో బ్రహ్మసామం భవతి। సువర్గస్య లోకస్యాభివృత్యై, ఇతి।

అర్థము : బ్రహ్మసామమ్=బ్రహ్మసామమైన, అభివర్తः=అభివర్త నామక సామము, భవతి=గానము చేయఁదగినది కావలెను. ఏతత్=ఈ గానము, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, అభివృత్యై=అభిముఖస్థితికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : శ్రుతి ఆజ్యస్తోత్రములందు సామవిశేషమును విధించి యిచట మూఁడవదైన పృష్ఠస్తోత్రమునందు సామవిశేషమును విధించుచున్నది. ఉద్గాత బ్రహ్మ శంసించునట్టి ఋక్కునందు ఉద్గాత గానము చేయునట్టి సామమైన అభివర్త నామక సామమును గానము చేయవలెను. ఈ అభివర్త సామ గానముచే యజమానునకు స్వర్గము అభిముఖముగ నుండును.

5. మంత్రము : అభిజిద్భవతి। సువర్గస్య లోకస్యాభిజిత్యై। విశ్వజిద్భవతి విశ్వస్య జిత్యై, ఇతి।

అర్థము : అభిజిత్=అభిజిత్ అను ఏకాహము, భవతి=అనుష్ఠితము కావలెను. ఏతత్=ఈ అభిజిదనుష్ఠానము, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, అభిజిత్యై=అభిజయము కొఱకు, భవతి=అగుచున్నది. విశ్వజిత్=విశ్వజిత్ అను ఏకాహము, భవతి=అనుష్ఠితము కావలెను. ఏతత్=ఈ విశ్వజిదనుష్ఠానము, విశ్వస్య=సర్వముయొక్క, జిత్యై=జయముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి అహర్విశేషమును విధించుచున్నది. అభిజిత్ అను యాగము, విశ్వజిత్ అను యాగము ఒక అహస్సునందు అనుష్ఠించఁదగినవి. అందువలన అవి ఏకాహము లనఁబడుచున్నవి. యజమానుఁడు అభిజిత్ యాగమును గాని, విశ్వజిత్ యాగమును గాని అనుష్ఠించవలెను. ఈ యనుష్ఠానముచే యజమానునకు జయము కలుగును.

6. మంత్రము : యస్య భూయాగ్ంసో యజ్ఞక్రతవ ఇత్యాహుः। స దేవతా వృజ్యేతి। యద్యగ్నిష్టోమः సోమः పరస్తాత్స్యాత్ (ం)। ఉక్థ్యం కుర్వీత। యదుక్థ్యः స్యాత్। అతిరాత్రం కుర్వీత। యజ్ఞక్రతుభిరేవాస్య దేవతా వృజ్యే, ఇతి।

అర్థము : యస్య=ఏ యజమానునియొక్క, యజ్ఞక్రతవः=యజ్ఞక్రతువులు, భూయాంసः=అంగభూత బహు యజ్ఞములు కలవియో, సः=ఆ యజమానుఁడు, దేవతాः=ఇతర యజమానునియొక్క దేవతలను, వృజ్యే=నశింపఁజేయుచున్నాఁడని, ఆహుः=అభిజ్ఞులు చెప్పుచున్నారు. (అతः=ఈ కారణమువలన,) పరస్తాత్=ఇతర యజమానునియొక్క గృహమునందు, అగ్నిష్టోమः సోమः=అగ్నిష్టోమ నామక సోమయాగము, స్యాద్యది=అనుష్ఠించఁబడున దగుఁగో, ఉక్థ్యమ్=ఉక్థ్యక్రతువును, కుర్వీత=చేయవలెను. ఉక్థ్యः=ఉక్థ్యక్రతువు, స్యాద్యది=ఇతర యజమాన గృహమునందు అగునెడల, అతిరాత్రమ్= అతిరాత్ర క్రతువును, కుర్వీత=అనుష్ఠించవలెను. యజ్ఞక్రతుభిः ఏవ=స్వకీయములైన అధిక యజ్ఞక్రతువులచేతనే, అస్య=ఈ యితర యజమానునియొక్క, దేవతాः=దేవతలను, వృజ్యే=నాశము చేయుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి మఱియొక విశేషమును విధించుచున్నది. ఇద్దఱు యజమానులలో అనుష్ఠేయ ధర్మ బాహుల్యము కలిగిన ప్రధాన క్రతువులు కల యజమానుఁడు అల్పధర్మానుష్ఠాతయైన ఇతర యజమానునియొక్క దేవతలను నశింపఁజేయును. కనుక అల్పధర్మానుష్ఠాతయైన ఇతర యజమానునియొక్క గృహమునందు అగ్నిష్టోమ నామక సోమయాగము జరుగునెడల అనుష్ఠేయ ధర్మబహుల ప్రధాన క్రతువులు కల యజమానుఁడు అంతకంటె నధికమైన ఉక్థ్య క్రతువును చేయవలెను. ఇతర యజమాన గృహమునందు ఉక్థ్యము ప్రవర్తించునెడల తాను అతిరాత్రము ననుష్ఠించవలెను. ఈ విధముగ తనవియైన అధిక యజ్ఞక్రతువులచేతనే ఇతరుని దేవతలను నశింపఁజేయును. ఫలాధిక్యాభావమే కారణమని చెప్పఁబడుచున్నది.

7. మంత్రము : యో వై ఛన్దోభి రభిభవతి। స సగ్ంసున్వతో రభిభవతి। సంవేశాయ త్వోపవేశాయ త్వేత్యాహ। ఛన్దాగ్ంసి వై సంవేశ ఉపవేశः। ఛన్దోభిరేవాస్య ఛన్దాగ్ంస్యభిభవతి, ఇతి।

అర్థము : యः=ఏ యజమానుఁడు, ఛన్దోభిः=స్వకీయములైన ఛందస్సులచే, అభిభవతి=ఇతర యజమానుని ఛందస్సులను, అభిభవతి=అభిభవించుటకై ఉద్యుక్తుఁడగుచున్నాఁడో, సः వై=ఆ యజమానుఁడే, సంసున్వతోः=మాత్సర్యముతో సోమము నభిషవము చేయువారిలో, పరకీయాణి ఛన్దాంసి=ఇతరుని ఛందస్సులను, అభిభవతి=అభిభవించుటకై సమర్థుఁ

డగుచున్నాఁడు. (తస్మాత్=ఆ కారణమువలన, తత్సామర్థ్యాయ=ఆ సామర్థ్యమునకై, సంవేశాది మంత్ర హోమమ్=సంవేశాది మంత్రముంచే హోమమును, కుర్యాత్=చేయవలెను.) ''సంవేశాయ త్వోపవేశాయ త్వా'' ఇతి ఆహ='ఓ దేవా! నాయొక్క సంవేశముకొఱకు, త్వా=నిన్ను, భజే=సేవించుచున్నాను. ఉపవేశాయ=ఉపవేశముకొఱకు, త్వా=నిన్ను, భజే=సేవించుచున్నాను.' ఇతి=అను మంత్రమును, ఆహ=హోమకాలమందు పలుకవలెను. ఛన్దాంసి వై=స్వకీయ ఛందస్సులే, సంవేశః ఉపవేశః=సంవేశోపవేశములు. ఛన్దోభిరేవ=హోమతుష్టములైన స్వకీయ ఛందస్సులచేతనే, అస్య=ఈ యితరునియొక్క, ఛన్దాంసి=ఛందస్సులను, అభిభవతి=అభిభవించును. సంవేశము=సంప్రాప్యావస్థితి, ఉపవేశము=అచట ఆసనము. ఈ సంవేశ హోమ మంత్ర శేషము సంహితయందలి తృతీయకాండమునందు వ్యాఖ్యానించఁబడినది.

తాత్పర్యము : ఇచట శ్రుతి విశేషాంతరమును విధించుచున్నది. యజమానుఁడు తన ఛందస్సులచే ఇతరుని ఛందస్సులను తిరస్కరించుటకై ఉద్యుక్తుఁ డగునెడల మాత్సర్యముతో సోమమును నభిషవము చేయుచున్న యిద్దఱిలో ఒకఁడు మఱియొకని ఛందస్సులను తిరస్కరించుటకు సమర్థుఁ డగును. ఆ విధముగ ఉద్యుక్తుఁడైన యజమానుఁడు హోమకాలమందు ''సంవేశాయ త్వోపవేశాయ త్వా'' అను మంత్రమును పఠించవలెను. 'ఓ దేవా! సంవేశముకొఱకు, ఉపవేశముకొఱకు నిన్ను సేవించుచున్నాను' అని ఆ మంత్రముయొక్క అర్థము. స్వకీయములైన ఛందస్సులే సంవేశోపవేశములు. ఈ యజమానుఁడు తనవియైన ఛందస్సులచేతనే ఇతరుని ఛందస్సులను తిరస్కరించును.

8. మంత్రము : ఇష్టర్షే వా ఋత్విజా మధ్వర్యుః (ఴ) । ఇష్టర్షుః ఖలు వై పూర్వ ఏవర్త్విక్కర్మణ్యుః క్షీయతే । ప్రాణాపానౌ మృత్యోర్మా పాతమిత్యాహ। ప్రాణాపానయోరేవ శ్రయతే । ప్రాణాపానౌ మా మా హాసిష్ట మిత్యాహ। నైనం పురా కకయుషః ప్రాణాపానౌ జహితః, ఇతి।

అర్థము : అధ్వర్యుః వై=అధ్వర్యుఁడే, ఋత్విజామ్=ఋత్విజులయొక్క, ఇష్టర్షుః=యజ్ఞకర్మమును నశింపఁజేయువాఁడు, అర్ష్టుః=అర్తిని పొందునట్టి ఋత్విక్సంఘముకంటె, పూర్వః=ముందు ఉండువాఁ డగుచు (ప్రథమభావి యగుచు), ఇష్టర్షుః వై=అధ్వర్యుఁడే, క్షీయతే ఖలు=క్షీణించుచున్నాఁడు కదా!. (తతః=అందువలన, క్షయవ్యావృత్తయే=క్షీణత్వ నివృత్తికై.) ''ప్రాణాపానౌ మృత్యోర్మా పాతమ్'' ఇతి ఆహ='ఓ ప్రాణాపాన వాయువులారా! మృత్యువునుండి నన్ను రక్షింపుడు' అను మంత్ర పూర్వభాగమును హోమకాలమందు పఠించవలెను. (అనేన=ఈ మంత్ర పూర్వ భాగముచే, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) ప్రాణాపానయోరేవ=ప్రాణాపానములందే, శ్రయతే=ఆశ్రితుఁ డగుచున్నాఁడు. ''ప్రాణాపానౌ మా మా హాసిష్టమ్'' ఇతి ఆహ='ఓ ప్రాణాపాన వాయువులారా! నన్ను పరిత్యజింపకుఁడు' అను మంత్రోత్తర భాగమును పఠించవలెను. (అనేన=ఈ మంత్రోత్తర భాగముచే,) ప్రాణాపానౌ=ప్రాణాపానములు, అయమ్=ఈ పురా=శతసంవత్సరాయువుకంటె పూర్వము, వీనమ్=ఈ అధ్వర్యుని, నజహితః=పరిత్యజించవు.

తాత్పర్యము : ఇచట శ్రుతి మఱల మఱియొక విశేషమును విధించుచున్నది. అనుష్ఠాన బాహుళ్యమువలన ప్రమాదము సంభవించువఱకును అధ్వర్యుఁడే ఋత్విజుల యజ్ఞకర్మమును నశింపఁజేయును. అర్తిని పొందునట్టి ఋత్విక్సంఘమునకు ముందుండువాఁడై యజ్ఞకర్మమును నశింపఁజేయునట్టి అధ్వర్యుఁడే క్షీణించును కనుక, ఆ అధ్వర్యుఁడు క్షీణత్వ నివృత్తికై ''ప్రాణాపానౌ మృత్యోర్మా పాతమ్''='ఓ ప్రాణాపానములారా! మీరు నన్ను మృత్యువునుండి రక్షింపుఁడు' అను మంత్ర పూర్వభాగమును హోమకాలమందు పఠించవలెను. ఈ మంత్ర పూర్వ భాగముచే అధ్వర్యుఁడు ప్రాణాపానములందే ఆశ్రితుఁడగును. అనంతరము ''ప్రాణాపానౌ మా మా హిగ్ంసీః''='ఓ ప్రాణాపానములారా! మీరు నను ఒప్పుడు హింస పరిత్యజింపకుఁడు' అను మంత్రోత్తర భాగమును హోమకాలమందు పఠించవలెను. ఈ మంత్రోత్తర భాగముచే శతసంవత్సరాయువుకంటె ముందు ప్రాణాపానము లీ యధ్వర్యుని పరిత్యజించవు.

9. మంత్రము : అర్తిం వా ఏతే నియన్తి । యేషాం దీక్షితానాం ప్రమీయతే । తం యదవవర్షేయుః । క్రూరకృతామివైషాం లోకః స్యాత్ । అహర దహేతి బ్రూయాత్ (స) । తం దక్షిణతో వేద్యై నిధాయ । సర్పరాజ్ఞియా ఋగ్భిః స్తుయుః । ఇయం వై సర్పతో రాజ్ఞీ । అస్యా ఏవైనం పరిదదతి, ఇతి ।

అర్థము : యేషాం దీక్షితానామ్=సత్రయాగమునకొఱకు దీక్ష వహించిన ఏ యజమానులలో, ప్రమీయతే=ఒక దీక్షితుఁడు మరణించునో, ఏతే=ఈ సత్రకర్తలు, అర్తిం వై=బాధనే, నియన్తి=నిరంతరము పొందుదురు. తమ్=ఆ మృతుని, అవవర్షేయుః యత్=అవమానించి దూరముగ వర్జించినచో, ఏషామ్=ఈ వర్జించిన దీక్షితులకు, క్రూరకృతామివ=బ్రహ్మహత్యాది రూప పాపమును చేసినవారికివలె, లోకః=నరక లోకము, స్యాత్=అగును. 'అహర=ఆ మృతుని ఇచటకు తెమ్ము. దహ=దహనాది సంస్కారమును చేయుము' ఇతి=అని, బ్రూయాత్=తదీయ పుత్రాదులను గూర్చి అదరముగ పలుకవలెను. తమ్=ఆ ప్రేతమును (శవమును) వేద్యై=వేదియొక్క, దక్షిణతః=దక్షిణ భాగమున, నిధాయ=ఉంచి, సర్పరాజ్ఞియై=సర్పరాజ్ఞియొక్క, ఋగ్భిః=ఋక్కులచేత, స్తుయుః=స్తోత్రము చేయవలెను. ఇయం వై=ఈ భూమియే, సర్పతః=సంచరించు ప్రాణి జాతమునకు, రాజ్ఞీ=రాజ్ఞి. అతః=ఇందువలన, అస్యాః ఏవ=ఈ భూమికే, ఏనమ్=ఈ మృతుని, పరిదదతి=సమర్పించుచున్నవా రగుచున్నారు.

తాత్పర్యము : ఇచట యాగ (సత్ర) విషయమున ఒకానొక విశేషమును శ్రుతి విధించుచున్నది. యాగమునకై దీక్ష వహించినవారిలో ఒకఁడు మరణించినచో మిగిలిన యాగకర్తలు యజ్ఞవినాశ రూపమైన బాధను పొందుదురు. ఆ మృతుని ఇతర దీక్షితులు తిరస్కరించి దూరమున విసర్జించినచో వారికి బ్రహ్మహత్యాది పాపమును చేసిన వారికి వలె నరకము ప్రాప్త మగును. ఇందువలన అవజ్ఞను చేయక ఆ మృతుని ఇచటకు తెచ్చి దహనాది సంస్కారములను చేయుమని ఆ మృతునియొక్క పుత్రునితో ఆదరముగ పలుకవలెను. ఆ మృతుని (ప్రేతమును) వేదికి దక్షిణ భాగమున ఉంచి సర్పరాజ్ఞీదేవతాకములైన ''భూమిర్భూమ్నే'' ఇత్యాది మంత్రములచే స్తోత్రము చేయవలెను. ఈ భూమియే సంచరించు ప్రాణి జాతమునకు రాజ్ఞి. ఇందువలన ఈ భూమికే ఈ మృతుని సమర్పించినవా రగుదురు.

10. మంత్రము : వ్యృద్ధం తదిత్యాహుః । యత్స్రుత మననుశస్తమితి । హోతా ప్రథమః ప్రాచీనవీతీ మార్జాలీయం పరీయాత్ । యామీరనుబ్రువన్ । సర్పరాజ్ఞీనాం కీర్తయేత్ । ఉభయోరేవైనం లోకయోః పరిదదతి (ఒ) । అథోధువన్త్యేవైనమ్। అథో కన్యే వా కస్మై హ్నువతే, ఇతి ।

అర్థము : యత్=ఏ దేవతా రూపము, స్రుతమ్=స్తుతించఁబడినదై, అననుశస్తమ్=శ్రమచే ప్రశంసింపఁబడనిదో, తత్=ఆ దేవతా రూపము, వ్యృద్ధమితి=సమృద్ధి హీనమగునని, ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. అతః=ఇందువలన, హోతా=హోత, ప్రథమః=పురోగామియై, ప్రాచీనావీతీ=ప్రాచీనావీతియై. (యజ్ఞోపవీతమును ప్రాచీనావీతముగఁ జేసికొని), యామీనీః=''యోఽస్య కౌష్ఠ్యా'' ఇత్యాది యామీ ఋక్కులను, అనుబ్రువన్=అనుక్రమముగ పఠించుచు, మార్జాలీయం పరీయాత్=మార్జాలీయ నామక ధిష్ణ్యమున (స్థానమున) కంతటును వెళ్లవలెను. తతః=అనంతరము, సర్పరాజ్ఞీనాం కీర్తయేత్=''భూమి ర్భూమ్నా'' ఇత్యాది సర్పరాజ్ఞి ఋక్కులను పఠించవలెను. (తథా సతి=అట్లు కాఁగా,) వీనమ్=ఈ మృతుని, ఉభయోః లోకయోః ఏవ=రెండు లోకములందును, పరిదదతి=ప్రతిష్ఠితుని చేయుచున్నారు. అథో=మఱియు, వీనమ్=ఈ మృతుని, ధువన్త్యేవ=వస్త్ర ధూననాది వ్యాపారములచే ఉపచారము చేయుచున్నవారే యగుచున్నారు. అథో=మఱియు, అన్యే=ఇతరులు, అస్మై=ఈ మృతయజమానునికై, హ్నువతే వై=వియోగాసహిష్ణుతఁ ప్రలాపాదులచే అపలాపము చేయుచున్నవారే యగుచున్నారు. అపలాపము=మఱుఁగుమాట.

తాత్పర్యము : ఇచట శ్రుతి స్తుతి కనంతరము శంసనమును విధించుచున్నది. దేవతా రూపమును స్తుతించిన యనంతరము శస్త్రము శంసించనిచో ఆ దేవతా రూపము సమృద్ధి హీన మగునని అభిజ్ఞులు చెప్పుచున్నారు. అందువలన ''భూమిర్భూమ్నా'' ఇత్యాది ఋక్కులచే దేవతా రూపమును స్తోత్రము చేయఁగానే హోత పురోగామియై ప్రాచినావీతియై ''యో రాష్ట్ర్యా'' ఇత్యాది యామినీ ఋక్కులను పఠించుచు మార్జాలీయ నామక ధిష్ణియమున అంతఱును వెళ్లవలెను. తదనంతరము ''భూమిర్భూమ్నా'' ఇత్యాది సర్పరాజ్ఞీ దేవతాక ఋక్కులను పఠించవలెను. ఆ విధముగ చేయుటచే యమవిషయ ఋక్కులచేతను, భూమివిషయ ఋక్కులచేతను రెండు లోకములందును ఈ మృతుని ప్రతిష్ఠింపఁబడినవారగుదురు. మఱియు ఈ మృత సత్రిని (యజ్వను) వర్ష ధారనాదులచే ఉపచారము చేసినవారగుదురు. ఇంకను ఈ మృత యజమానునికొఱకు వియోగాసహిష్ణుత్వ ప్రలాపములచే అపలాపము చేసినవా రగుదురు.

11. మంత్రము : త్రిఃపరియన్తి। త్రయ ఇమే లోకాః। ఏభ్య ఏవైనం లోకేభ్యో ధువతే। త్రిఃపునఃపరియన్తి। షట్ సంపద్యన్తే। షడ్వా ఋతవః। ఋతుభిరేవైనం ధువతే, ఇతి।

అర్థము : త్రిఃమూఁడు మారులు, పరియన్తి=మార్జాలీయ ధిష్ణియమును ప్రదక్షిణము చేయవలెను. ఇమే లోకాఃఈ లోకములు, త్రయఃత్రిసంఖ్యాకములు. ఏభ్యఃలోకేభ్యఃఏవఈ లోకములకొఱకే, ఏనమ్ఈ మృత యజమానుని, ధువతే=ఉపచారము చేయుచున్నారు. పునఃమఱల, త్రిఃమూఁడు మారులు, పరియన్తి=మార్జాలీయ స్థానమును ప్రదక్షిణము చేయవలెను. షట్ సంపద్యన్తే=ఆఱు ప్రదక్షిణము లగుచున్నవి. ఋతవఃఋతువులు, వై=ఆఱు కదా! ఋతుభిఃఏవఋతువులచేతనే, ఏనమ్ఈ మృతయజ్వను, ధువతే=ఉపచరించుచున్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి మార్జాలీయ భ్రమణముయొక్క ఆవృత్తిని విధించుచున్నది. మూఁడు మారులు మార్జాలీయ ధిష్ణియమును పరిభ్రమించవలెను. ఈ భూరాది లోకములు మూఁడే. కనుక త్రిత్వసంఖ్యా సామ్యముచే మూఁడు లోకముల ప్రాప్తికొఱకే ఈ మృత యజమానుని ఉపచరించినవా రగుదురు. మఱల మూఁడు మారులు మార్జాలీయమును పరిభ్రమించుటకు దీనితో మొత్తము ఆఱు పరిభ్రమణములు ఏర్పడుచున్నవి. ఋతువులు ఆఱు కదా! కనుక షట్త్వ సంఖ్యా సామ్యముచే ఋతువులచేతనే ఈ మృత యజ్వను ఉపచరించినవా రగుదురు. ఉపచరించుట=సేవించుట.

12. మంత్రము : అగ్న ఆయూగ్ంషి పవస ఇతి ప్రతిపదం కుర్వీరన్। రథంతరసామైషాగ్ం సోమఃస్యాత్। ఆయురేవాऽऽత్మన్ధత్తే। అథో పాప్మానమేవ విజహతో యన్తి (౭), ఇతి।

అభిజిత్యై పృథివ్యాశ్చ స్యాదధ్వర్యూ ర్వ్రూయాల్లోకయోఃపరిదదతి కుర్వీరగ్ంస్త్రీణి చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే చతుర్థ ప్రపాఠకే షష్ఠోऽనువాకః ॥ ౬ ॥

అర్థము : ''అగ్న ఆయూగ్ంషి పవసే'' ఇతి =''అగ్న ఆయూగ్ంషి'' అను ఋక్కును, ప్రతిపదమ్=ప్రతిపదమును, కుర్వీరన్=చేయవలెను (పఠించవలెను). ఏషామ్=ఈ దీక్షితులకు, రథంతర సామ=రథంతర సామముకల, సోమఃసోమయాగము, స్యాత్=అనుష్ఠితము కావలెను. (ప్రతిపత్ప్రాతేన=ప్రతిపత్ప్రాతముచేత,) ఆత్మన్=ఆత్మయందు, ఆయురేవ=ఆయుస్సును, ధత్తే=ధరించుచున్నారు. అథో=మఱియు, (రథంతర సామ్నా=రథంతర సామముచే,) పాప్మానమేవ=ప్రారబ్ధకర్మ లోక ప్రాప్తి రూపమైన పాపమునే, విజహతఃత్యజించినవారై, యన్తి=పుణ్యలోకమును పొందుచున్నారు.

తాత్పర్యము : ఇచట బహిష్పవమాన స్తోత్రమునకై శ్రుతి ఋగ్విశేషమును, సామ విశేషమును విధించుచున్నది. బహిష్పవమాన స్తోత్రమునకు ఆదియందు పూర్వప్రాప్తమైన ఋక్కును బాధించి ''అగ్న ఆయూగ్ంషి పవసే'' అను ఋక్కును పఠించవలెను. ఆ విధముగ గాయత్ర సామమును బాధించి రథంతర సామమును గానము చేయవలెను. ఆ విధముగ ప్రతిపత్ప్రాతమునే, ఆత్మయందు ఆయువునే ధరించుదురు. దీక్షితులు రథంతర సామ గానమునే క్రూరకృత్యమాన లోక ప్రాప్తి రూప పాపమునే త్యజించినవారై పుణ్యలోకమును పొందుదురు.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే చతుర్థ ప్రపాఠకే

సప్తమోఽనువాకః

1. మంత్రము : అసుర్యం వా ఏతస్యాద్వర్ణం కృత్వా । పశవో వీర్యమపక్రామన్తి । యస్య యూపో విరోహతి । త్వాష్ట్రం । బహురూప మాలభేత । త్వష్టా వై రూపాణాం మీశే । య ఏవ రూపాణాం మీశే । సో ఽస్మిన్నూర్జం యచ్ఛతి । నాస్మాత్పశవో వీర్యమపక్రామన్తి, ఇతి ।

అవతారిక : షష్ఠానువాకమునందు సవన నిమిత్త ప్రాయశ్చిత్త మభిహిత మైనది. ఈ సప్తమానువాకమునందు యూపవిరోహణాది ప్రాయశ్చిత్తములు చెప్పఁబడుచున్నవి. అందు ప్రథమమున ఈ శ్రుతి యూపవిరోహణ ప్రాయశ్చిత్తమును విధించుచున్నది. యూపవిరోహణము=యూపాంకురము.

అర్థము : యస్య=ఏ యజమానునియొక్క, యూపః=యూపస్తంభము, విరోహతి=అంకురించుచున్నదో, ఏతస్మాత్=ఈ యజమానునినుండి, పశవః=పశువులు, వీర్యమ్=సామర్థ్యమును, అసుర్యం వర్ణమేవ=అసురులకొఱకై హితమునే, కృత్వా=చేసి, అపక్రామన్తి=తొలఁగిపోవుచున్నవి. త్వాష్ట్రమ్=త్వష్ట్ర దేవతాకమైన, బహురూపమ్=బహువర్ణోపేత పశువును, ఆలభేత=ఆలంభనము చేయవలెను. త్వష్టా=త్వష్ట్ర దేవుఁడు, రూపాణామ్=రూపములకు, ఈశే వై=స్వామి యగుచున్నాఁడు కదా!. యఃఏవ=ఏ త్వష్టయే, రూపాణామ్=రూపములకు, ఈశే=స్వామి యగుచున్నాఁడో, సఃఅ త్వష్ట, అస్మిన్=ఈ యజమానునియందు, ఊర్జమ్=పశువులను, వీర్యమ్=సామర్థ్యమును, యచ్ఛతి=ఇచ్చుచున్నాఁడు. అస్మాత్=ఈ యజమానునినుండి, పశవః=పశువులు, వీర్యమ్=సామర్థ్యము, నాపక్రామన్తి=తొలఁగిపోవుట లేదు.

తాత్పర్యము : యజ్ఞకర్త యజ్ఞమునందు యజ్ఞపశు బంధనమునకై ఉపయోగించునట్టి యూపస్తంభము అంకురించినచో ఆ యజమానునియొక్క పశువులు, సామర్థ్యము అసురులకై హితమును చేసి అతనినుండి తొలఁగిపోవును. ఆ అపక్రమణమును నివారించుటకై త్వష్ట్రదేవతాక పశువు నాలంభనము చేయవలెను. ''త్వష్టా వై పశూనాం మిథునానాగ్ం రూపకృత్'' = 'త్వష్ట్ర దేవుఁడు పశుమిథునములకు రూపకర్త' యని శ్రుతి చెప్పుటవలన ఆ త్వష్ట్ర రూపములకు స్వామి యగుచున్నాఁడు. త్వష్ట్రకై బహువర్ణోపేత పశ్వాలంభనము చేయుటవలన ఆ త్వష్ట ఈ యజమానునకు పశువులను, సామర్థ్యము నొసఁగును. కావున ఈ యజమానునినుండి పశువులు, సామర్థ్యమును తొలఁగిపోవు.

2. మంత్రము : ఆర్తిం వా ఏతే నియన్తి । యేషాం దీక్షితానామగ్నిరుద్యాయతి (౧) । యదాహవనీయ ఉద్యాయేత్ । యత్తం మన్థేత్ । విచ్ఛిన్ద్యాత్ । భ్రాతృవ్యమస్యై జనయేత్ । యదాహవనీయ ఉద్యాయేత్ । అగ్నీధ్రా దుద్ధరేత్ । యదాగ్నీధ్ర ఉద్యాయేత్ । గార్హపత్యా దుద్ధరేత్ । యద్గార్హపత్య ఉద్యాయేత్ అత ఏవ పునర్మన్థేత్ (౨) । అత్ర వావ స నిలయతే । యత్ర ఖలు వై నీలీన ముత్తమం పశ్యన్తి । తదేన మిచ్ఛన్తి, ఇతి ।

అర్థము : యేషాం దీక్షితానామ్=ఏ సత్రదీక్షను పొందినవారియొక్క, అగ్నిః=అగ్ని, ఉద్యాయేత్=నశించునో, ఏతే=ఈ దీక్షితులు, ఆర్తిమ్=బాధను (నాశమును), నియన్తి వై=తప్పక పొందుదురు. ఆహవనీయః=ఆహవనీయాగ్ని, ఉద్యాయేత్ యత్=నశించునో, తమ్=ఆ ఆహవనీయాగ్నిని, మన్థేత్ యత్=మథించునో, విచ్ఛిన్ద్యాత్=యజ్ఞము విచ్ఛిన్న మగును. అస్యై

ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, జనయేత్=పుట్టించును. ఆహవనీయఃఉద్యాయేత్ యత్=ఆహవనీయాగ్ని నశించునో, అగ్నీధ్రాత్=అగ్నీధ్ర ధిష్ణియము (స్థానము) నుండి, ఉద్ధరేత్=అగ్నిని ఉద్ధరించవలెను. అగ్నీధ్రఃఅగ్నీధ్ర ధిష్ణియాగ్ని, ఉద్యాయేత్ యత్=నశించునో, గార్హపత్యాత్=గార్హపత్యాగ్నినుండి, ఉద్ధరేత్=ఉద్ధరించవలెను. గార్హపత్యఃగార్హపత్యాగ్ని, ఉద్యాయేత్ యత్=నశించునో, అతఃఏవ=ఈ గార్హపత్యమునుండియే, పునఃమఱల, మన్థేత్=మథించవలెను.

అత్ర వావ=ఈ గార్హపత్యమునందే, సఃఅ అగ్ని, నిలయతే=అంతర్హిత మగుచున్నది. యత్ర=ఎచ్చట, ఉత్తమమ్=మణి ముక్తాదిరత్నమైన ఉత్తమ వస్తువు, నిలీనమ్=అంతర్హితముగా, పశ్యన్తి=చూచుచున్నారో, తత్ర వై=అచ్చటనే, తత్=ఆ వస్తువును, అన్విష్య=వెదకి, ఇచ్ఛన్తి ఖలుపొందుటకై యిచ్ఛయించుచున్నారు కదా!

తాత్పర్యము : ఇచట శ్రుతి అగ్నివినాశ ప్రాయశ్చిత్తమును విధించుచున్నది. సత్ర దీక్షను పొందినవారియొక్క ఆహవనీయాద్యగ్నులలో ఏ యగ్ని నశించినను ఆ దీక్షితులు వినాశమును పొందుదురు. తత్పరిహారమునకై ఆహవనీయాగ్ని నశించినచో ఆహవనీయముకొఱకు అగ్నిని మథించవలెనని ఒకానొక భ్రాంతుఁడు సమాధానము చెప్పెను. అది సరియైనది కాదు. ఆహవనీయము కొఱకే మంథనము చేసినచో, ఆ మథితమైన ఆహవనీయాగ్ని గార్హపత్య జన్యము కాదుకనుక, ఆ ఉభయాగ్నులకు ఐకమత్యము లేకుండుటచే యజ్ఞము విచ్ఛిన్న మగును. మథితాగ్నికి గార్హపత్యముతో విరోధ ముండుట వలన ఆ మథితాగ్ని యజమానునకు శత్రువును పుట్టించును. అందువలన ఆహవనీయాగ్ని నష్టమైన సమయమున అగ్నీధ్ర ధిష్ణియమునుండి అగ్నిని తెచ్చి ఆహవనీయమునందు ఉంచవలెను. మంథనము మాత్రము చేయరాదు.

అగ్నీధ్రాగ్ని నశించినచో, గార్హపత్యమునుండి అగ్నిని తెచ్చి అగ్నీధ్ర ధిష్ణియమునందు ఉంచవలెను. ఆ గార్హపత్య స్థానమందలి అగ్ని నశించినచో, ఆ గార్హపత్య స్థానమునుండియే అర్ధభాగము కాలిన కాష్ఠమునుండి మఱల అగ్నిని మథించవలెను. ఈ గార్హపత్యమునందే అగ్ని విలీనమైనది కనుక, అచ్చటనే మంథనము చేయుట యుక్తము. లోకమునందు కూడ మణి ముక్తాది రూపమైన ఉత్తమ వస్తువు ఏ భూ ప్రదేశమందు పడి అంతర్హిత మగునో, అచ్చటనే ఆ వస్తువు నన్వేషించి పొందుటకై ఇచ్ఛయించుచున్నారు కదా! కావున గార్హపత్య స్థిత కాష్ఠమునందే మంథనము చేయవలెను.

3. మంత్రము : యస్మాద్దారో రుద్యాయేత్ । తస్యారణీ కుర్యాత్ । క్రుముకమపి కుర్యాత్ । ఏషా వా అగ్నేః ప్రియా తనూః । యత్క్రుముకః । ప్రియయైవైనం తనువా సమర్ధయన్తి, ఇతి ।

అర్థము : యస్మాత్ దారోఃఏ కాష్ఠమునుండి, ఉద్యాయేత్=అగ్ని నశించునో, తస్య=ఆ కాష్ఠముయొక్క, అరణీ=అరణులను, కుర్యాత్=చేయవలెను. క్రుముకమపి=క్రుముకమును కూడ, కుర్యాత్=చేయవలెను. క్రుముకఃయత్=క్రుముకము ఏది కలదో, ఏషా వై=ఇదియే, అగ్నేః=అగ్నికి, ప్రియా తనూఃఇష్టమైన శరీరము. (అతఃఈ కారణమువలన,) ప్రియయైవ తనువా=ఇష్టమైన శరీరముచేతనే, ఏనమ్=ఈ అగ్నిని, సమర్ధయన్తి=సమృద్ధముగా చేయుచున్నారు.

తాత్పర్యము : పూర్వోక్త మంథనమందు ఒకానొక విశేష మిచట విధించఁబడుచున్నది. గార్హపత్యమునందు అర్ధదగ్ధ కాష్ఠములలో ఏ కాష్ఠమందు చిట్టచివర అగ్ని నశించునో, ఆ అర్ధ దగ్ధ కాష్ఠమునే అరణులుగా చేయవలెను. ఆ కాష్ఠమును అరణులుగా చెక్కునపుడు ఏర్పడిన అతిలఘువైన శకలమును కూడ చేయవలెను. ఈ సన్నని కాష్ఠశకలమే క్రుముక మనఁబడుచున్నది. క్రుముకమునందు అగ్ని శీఘ్రముగా జ్వలించును కనుక, ఆ క్రుముకము అగ్నికి ప్రియమైన శరీరము. ఇట్లు చేయుటవలన ప్రియమైన శరీరముచేతనే అగ్నిని సమృద్ధముగాఁ జేసినవా రగుదురు.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే చతుర్థ ప్రపాఠకే

సప్తమోఽనువాకః

1. మంత్రము : అసుర్యం వా ఏతత్పాద్వర్దం కృత్వా । పశవో వీర్యమపక్రామన్తి । యస్య యూపో విరోహతి । త్వాష్ట్రం । బహురూప మాలభేత । త్వష్టా వై రూపాణాం మిశే । య ఏవ రూపాణాం మిశే । సో ఽస్మిన్నూర్వీర్యం యచ్ఛతి । నాస్మాత్పశవో వీర్యమపక్రామన్తి, ఇతి ।

అవతారిక : షష్ఠానువాకమునందు సవన నిమిత్త ప్రాయశ్చిత్త మభిహిత మైనది. ఈ సప్తమానువాకమునందు యూపవిరోహణాది ప్రాయశ్చిత్తములు చెప్పఁబడుచున్నవి. అందు ప్రథమమున ఈ శ్రుతి యూపవిరోహణ ప్రాయశ్చిత్తమును విధించుచున్నది. యూపవిరోహణము=యూపాంకురము.

అర్థము : యస్య=ఏ యజమానునియొక్క, యూపః=యూపస్తంభము, విరోహతి=అంకురించుచున్నదో, ఏతస్మాత్=ఈ యజమానునినుండి, పశవః=పశువులు, వీర్యమ్=సామర్థ్యమును, అసుర్యం వర్తమేవ=అసురులకొఱకై న హితమునే, కృత్వా=చేసి, అపక్రామన్తి=తొలఁగిపోవుచున్నవి. త్వాష్ట్రమ్=త్వష్టృ దేవతాకమైన, బహురూపమ్=బహువర్ణోపేత పశువును, ఆలభేత=ఆలంభనము చేయవలెను. త్వష్టా=త్వష్టృ దేవుఁడు, రూపాణామ్=రూపములకు, మిశే వై=స్వామి యగుచున్నాఁడు కదా!. యః ఏవ=ఏ త్వష్టయే, రూపాణామ్=రూపములకు, మిశే=స్వామి యగుచున్నాఁడో, సః=ఆ త్వష్ట, అస్మిన్=ఈ యజమానునియందు, పశూన్=పశువులను, వీర్యమ్=సామర్థ్యమును, యచ్ఛతి=ఇచ్చుచున్నాఁడు. అస్మాత్=ఈ యజమానునినుండి, పశవః=పశువులు, వీర్యమ్=సామర్థ్యము, నాపక్రామన్తి=తొలఁగిపోవుట లేదు.

తాత్పర్యము : యజ్ఞకర్త యజ్ఞమునందు యజ్ఞపశు బంధనమునకై ఉపయోగించునట్టి యూపస్తంభము అంకురించినచో ఆ యజమానునియొక్క పశువులు, సామర్థ్యము అసురులకై హితమును చేసి అతనినుండి తొలఁగిపోవును. ఆ అపక్రమణమును నివారించుటకై త్వష్టృదేవతాక పశువు నాలంభనము చేయవలెను. ''త్వష్టా వై పశూనాం మిథునానాగ్ం రూపకృత్'' = 'త్వష్టృ దేవుఁడు పశుమిథునములకు రూపకర్త' యని శ్రుతి చెప్పుటవలన ఆ త్వష్ట రూపములకు స్వామి యగుచున్నాఁడు. త్వష్టకై బహువర్ణోపేత పశ్వాలంభనము చేయుటవలన ఆ త్వష్ట ఈ యజమానునకు పశువులను, సామర్థ్యము నొసఁగును. కావున ఈ యజమానునినుండి పశువులు, సామర్థ్యమును తొలఁగిపోవు.

2. మంత్రము : ఆర్తిం వా ఏతే నియన్తి । యేషాం దీక్షితానామగ్నిరుద్యాయతి (౧) । యదాహవనీయ ఉద్యాయేత్ । యత్తం మన్థేత్ । విచ్ఛిన్ద్యాత్ । భ్రాతృవ్యమస్యై జనయేత్ । యదాహవనీయ ఉద్యాయేత్ । అగ్నీధ్రా దుద్ధరేత్ । యదాగ్నీధ్ర ఉద్యాయేత్ । గార్హపత్యా దుద్ధరేత్ । యద్గార్హపత్య ఉద్యాయేత్ అత ఏవ పునర్మన్థేత్ (౨) । అత్ర వావ స నిలయతే । యత్ర ఖలు వై నిలీన ముత్తమం పశ్యన్తి । తదేన మిచ్ఛన్తి, ఇతి ।

అర్థము : యేషాం దీక్షితానామ్=ఏ సత్రదీక్షను పొందినవారియొక్క, అగ్నిః=అగ్ని, ఉద్యాయేత్=నశించునో, ఏతే=ఈ దీక్షితులు, ఆర్తిమ్=బాధను (నాశమును), నియన్తి వై=తప్పక పొందుదురు. ఆహవనీయః=ఆహవనీయాగ్ని, ఉద్యాయేత్ యత్=నశించుచో, తమ్=ఆ ఆహవనీయాగ్నిని, మన్థేత్ యత్=మథించుచో, విచ్ఛిన్ద్యాత్=యజ్ఞము విచ్ఛిన్న మగును. అస్యై=ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, జనయేత్=పుట్టించును. ఆహవనీయః ఉద్యాయేత్ యత్=ఆహవనీయాగ్ని నశించుచో, అగ్నీధ్రాత్=అగ్నీధ్ర ధిష్ణియము (స్థానము) నుండి, ఉద్ధరేత్=అగ్నిని ఉద్ధరించవలెను. అగ్నీధ్రః=అగ్నీధ్ర ధిష్ణియాగ్ని, ఉద్యాయేత్ యత్=నశించుచో, గార్హపత్యాత్=గార్హపత్యాగ్నినుండి, ఉద్ధరేత్=ఉద్ధరించవలెను. గార్హపత్యః=గార్హపత్యాగ్ని, ఉద్యాయేత్ యత్=నశించుచో, అతః ఏవ=ఈ గార్హపత్యమునుండియే, పునఃమథుల, మన్థేత్=మథించవలెను.

అత్ర వావ=ఈ గార్హపత్యమునందే, సః=ఆ అగ్ని, నిలయతే=అంతర్హిత మగుచున్నది. యత్ర=ఎచ్చట, ఉత్తమమ్=మణి ముక్తాదిరమైన ఉత్తమ వస్తువు, నిలీనమ్=అంతర్హితముగా, పశ్యన్తి=చూచుచున్నారో, తత్ర వై=అచ్చటనే, తత్=ఆ వస్తువును, అన్విష్య=వెదకి, ఇచ్ఛన్తి ఖలు=పొందుటకై యిచ్ఛయించుచున్నారు కదా!

తాత్పర్యము : ఇవట శ్రుతి అగ్నివినాశ ప్రాయశ్చిత్తమును విధించుచున్నది. సత్ర దీక్షను పొందినవారియొక్క ఆహవనీయాదగ్నులలో ఏ యగ్ని నశించినను ఆ దీక్షితులు వినాశమును పొందుదురు. తత్పరిహారమునకై ఆహవనీయాగ్ని నశించినచో ఆహవనీయముకొఱకు అగ్నిని మథించవలెనని ఒకానొక భ్రాంతుఁడు సమాధానము చెప్పెను. అది సరియైనది కాదు. ఆహవనీయము కొఱకే మంథనము చేసినచో, ఆ మథితమైన ఆహవనీయాగ్ని గార్హపత్య జన్యము కాదుకనుక, ఆ ఉభయాగ్నులకు ఐకమత్యము లేకుండుటచే యజ్ఞము విచ్ఛిన్న మగును. మథితాగ్నికి గార్హపత్యముతో విరోధ ముండుట వలన ఆ మథితాగ్ని యజమానునకు శత్రువును పుట్టించును. అందువలన ఆహవనీయాగ్ని నష్టమైన సమయమున అగ్నీధ్ర ధిష్ణియమునుండి అగ్నిని తెచ్చి ఆహవనీయమునందు ఉంచవలెను. మంథనము మాత్రము చేయరాదు.

అగ్నీధ్రాగ్ని నశించినచో, గార్హపత్యమునుండి అగ్నిని తెచ్చి అగ్నీధ్ర ధిష్ణియమునందు ఉంచవలెను. ఆ గార్హపత్య స్థానమందలి అగ్ని నశించినచో, ఆ గార్హపత్య స్థానమునుండియే అర్థభాగము కాలిన కాష్ఠమునుండి మథుల అగ్నిని మథించవలెను. ఈ గార్హపత్యమునందే అగ్ని విలీనమైనది కనుక, అచ్చటనే మంథనము చేయుట యుక్తము. లోకమునందు కూడ మణి ముక్తాది రూపమైన ఉత్తమ వస్తువు ఏ భూ ప్రదేశమందు పడి అంతర్హిత మగునో, అచ్చటనే ఆ వస్తువు నన్వేషించి పొందుటకై ఇచ్ఛయించుచున్నారు కదా! కావున గార్హపత్య స్థిత కాష్ఠమునందే మంథనము చేయవలెను.

3. మంత్రము : యస్మాద్దారో రుద్యాయేత్ । తస్యారణీ కుర్యాత్ । క్రుముకమపి కుర్యాత్ । ఏషా వా అగ్నేః ప్రియా తనూః । యత్క్రుముకః । ప్రియయైవైనం తనువా సమర్ధయన్తి, ఇతి ।

అర్థము : యస్మాత్ దారోః=ఏ కాష్ఠమునుండి, ఉద్యాయేత్=అగ్ని నశించునో, తస్య=ఆ కాష్ఠముయొక్క, అరణీ=అరణులను, కుర్యాత్=చేయవలెను. క్రుముకమపి=క్రుముకమును కూడ, కుర్యాత్=చేయవలెను. క్రుముకః యత్=క్రుముకము ఏది కలదో, ఏషా వై=ఇదియే, అగ్నేః=అగ్నికి, ప్రియా తనూః=ఇష్టమైన శరీరము. (అతః=ఈ కారణమువలన,) ప్రియయైవ తనువా=ఇష్టమైన శరీరముచేతనే, ఏనమ్=ఈ అగ్నిని, సమర్ధయన్తి=సమృద్ధముగా చేయుచున్నారు.

తాత్పర్యము : పూర్వోక్త మంథనమందు ఒకానొక విశేష మిచట విధించఁబడుచున్నది. గార్హపత్యమునందు అర్థదగ్ధ కాష్ఠములలో ఏ కాష్ఠమందు చిట్టచివర అగ్ని నశించునో, ఆ అర్ధ దగ్ధ కాష్ఠమునే అరణులుగా చేయవలెను. ఆ కాష్ఠమును అరణులుగా చెక్కునపుడు ఏర్పడిన అతిలఘువైన శకలమును కూడ చేయవలెను. ఈ సన్నని కాష్ఠశకలమే క్రుముక మనఁబడుచున్నది. క్రుముకమునందు అగ్ని శీఘ్రముగా జ్వలించును కనుక, ఆ క్రుముకము అగ్నికి ప్రియమైన శరీరము. ఇట్లు చేయుటవలన ప్రియమైన శరీరముచేతనే అగ్నిని సమృద్ధముగాఁ జేసినవా రగుదురు.

4. మంత్రము : గార్హపత్యం మన్థతి (౩)। గార్హపత్యో వా అగ్నేర్యోనిः। స్వాదేవైనం యోనేర్జనయతి। నాస్మై భ్రాతృవ్యం జనయతి, ఇతి।

అర్థము : గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, మన్థతి=మథించవలెను. గార్హపత్యः వై=గార్హపత్యాగ్నియే, అగ్నేः=ఇతర సర్వాగ్నికీ, యోనిः= కారణము (జన్మస్థానము). స్వాత్ యోనేరేవ=స్వీయ యోనినుండియే, ఏనమ్=ఈ ఆహవనీయాగ్నిని, జనయతి=పుట్టించుచున్నాఁడు. అస్మై=ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, న జనయతి=పుట్టించుట లేదు.

తాత్పర్యము : ఆహవనీయ మంథనమునందు పూర్వము చూపఁబడిన దోషము గార్హపత్య మంథనమందు కనఁబడనందున గార్హపత్య మంథనమును శ్రుతి యిచట ప్రశంసించుచున్నది. ఆధాన కాలమందు గార్హపత్యమే ఇతరాగ్నికి యోని యని చూడఁబడినది. ఇందువలన ఇచటఁ గూడ గార్హపత్య మంథనము చేయఁగా స్వకీయ యోని నుండియే అధ్వర్యుఁడు ఉత్తర భావియైన ఆహవనీయాద్యగ్నిని పుట్టించుచున్నాఁడు. ఇందువలన విరోధము లేదు కనుక, యజమానునకు శత్రువును పుట్టించుట లేదు.

5. మంత్రము : యస్య సోమ ఉపదస్యేత్। సువర్ణం హిరణ్యం ద్వేధా విచిద్యా। ఋజీషే కన్యదా ధూనుయాత్। జుహుయాదన్యత్। సోమమేవాభిషుణోతి। సోమం జుహోతి, ఇతి।

అర్థము : యస్య=ఏ యజమానునియొక్క, సోమः=అభిషుతమైన సోమము, ఉపసద్యేత్=క్షీణించునో, సः=ఆ యజమానుఁడు, సువర్ణమ్=మంచి వర్ణము గల, హిరణ్యమ్=హిరణ్యమును, ద్వేధా=రెండుగా, విభజ్య=శకలములు చేసి, అన్యత్=అ రెండు శకలములలో అన్యతరమును, ఋజీషే=సోమలతకు సంబంధించిన బాణలియందు, ఆధూనుయాత్=మిశ్రమముచేసి మఱల అభిషవము చేయవలెను. అన్యత్=ఇతర శకలమును, జుహుయాత్=ముఖ్య చమస పాత్రమందలి రసముతో కూడ హోమము చేయవలెను. (తథా కృతే సతి=ఆ విధముగ చేయఁబడఁగా,) సోమమేవ=సోమమునే, అభిషుణోతి=అభిషవము చేసినవాఁ డగుచున్నాఁడు. సోమమ్=సోమరసమును, జుహోతి=హోమము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : అభిషుతమైన యజమానుని సోమరసము సంపూర్ణానుష్ఠానమునకు చాలనిచో, అతఁడు మంచి వర్ణము గల బంగారమును రెండు శకలములుగా విభజించి అందు ఒక శకలమును బాణలియందలి సోమలతతో మిశ్రమము చేసి మఱల అభిషవము చేయవలెను. రెండవ హిరణ్య శకలమును ముఖ్య చమసమునందు ఉంచి ఆ రసముతోఁ గూడ హోమము చేయవలెను. ఆ విధముగ చేయుటవలన సోమమే అభిషుత మగును. అభిషుత సోమము హుతము కూడ నగును. పూర్వము ''యస్య ప్రాతఃసవే'' అను అనువాకమునందు సోమాతిరిక్త ప్రాయశ్చిత్త మభిహిత మైనది. ఇచట సోమోపక్రయ నిమిత్తమైన ప్రాయశ్చిత్తము విధించఁబడినది.

6. మంత్రము : సోమస్య వా అభిభూయమాణస్య ప్రియా తనూ రుదక్రామత్ (౪)। తత్సువర్ణగ్ం హిరణ్య మభవత్। యత్సువర్ణగ్ం హిరణ్యం కుర్వన్తి। ప్రియయైవైనం తనువా సమర్ధయన్తి, ఇతి।

అర్థము : అభిభూయమాణస్య=అభిషవము చేయఁబడుచున్న, సోమస్య=సోమముయొక్క, ప్రియా తనూः=ప్రియమైన తనువు, ఉదక్రామత్ వై=పైకి పోయినదఁట! తత్=అది, సువర్ణం హిరణ్యమ్=మంచి వర్ణము గల బంగారము, అభవత్=అయినది. సువర్ణం హిరణ్యమ్=మంచి వర్ణము గల బంగారమును, కుర్వన్తి యత్=చేయుచున్నచో, ప్రియయైవ తనువా=ప్రియమైన శరీరముతోడనే, ఏనమ్=ఈ సోమమును, సమర్ధయన్తి=సమృద్ధముగాఁ జేయుచున్నారు.

తాత్పర్యము : పూర్వోక్తమైన సువర్ణమును శ్రుతి యిచట ప్రశంసించుచున్నది. సోమము నభిషవము చేయుచుండఁగా ఆ సోమముయొక్క ప్రియమైన తనువు (సోమలతయొక్క అంశము) పైకి పోయి అది మంచి వర్ణము గల బంగారమైనది. పంచమ మంత్రము చెప్పిన విధముగ సోమమునందు బంగారమును మిశ్రమము చేసి అభిషవమును, హోమమును చేసినచో ఆ సోమమును ప్రియమైన తనువుచేతనే సమృద్ధముగఁ జేసిన ట్లగును.

7. మంత్రము : యస్యాక్రీతగ్ం సోమ మపహరేయుः। క్రీణీయాదేవ। సైవ తతः ప్రాయశ్చిత్తిः, ఇతి।

అర్థము : యస్య=ఏ యజ్వయొక్క, అక్రీతం సోమమ్=క్రయము చేయఁబడని సోమమును, అపహరేయుः=ఇతరు లపహరింతురో, (తదానీమ్=అప్పుడు, సः=ఆ యజమానుఁడు, కంచిత్ సోమం సంపాద్య=కొంత సోమమును సంపాదించి, తమ్=దానిని,) క్రీణీయాత్=క్రయము చేయవలెను (కొనవలెను). తతः=ఆ సోమాపహార దోషమునుండి, సైవ=ఆ క్రయానుష్ఠితియే, ప్రాయశ్చిత్తిः=విముక్తి హేతువు.

తాత్పర్యము : సోమోపక్రయ ప్రాయశ్చిత్తమును చెప్పి శ్రుతి యిచట సోమాపహార ప్రాయశ్చిత్తమును విధించుచున్నది. దీక్షణీయాగ్నికి పూర్వమే సోమమును సంపాదించి యజమానుఁడు దానిని కొనువఱకు ఒకచోట ఉంచి పరిచర్య చేయవలెనని ''అత్ర రాజాన మాహ్యత్యయసాదనేన పరివిషేషయన్త్యా క్రయాత్'' అని సూత్రకారుఁడు చెప్పియుండెను. ఇచట క్రయమునకు పూర్వము దీక్షాదినములందు పరిచర్య చేయఁబడుచున్న సోమమును కొంద ఱపహరించినచో, ఇతర సోమమును కొంత సముదాయమును సంపాదించి దానిని క్రయము చేయవలెను. ఆ క్రయానుష్ఠానమే ఆ అపహార దోషమునుండి విముక్తి హేతువు.

8. మంత్రము : యస్యాక్రీత మపహరేయుः అదారాగ్ంశ్చ ఫల్గునాని చాభిమణుయాత్। గాయత్రీ యగ్ం సోమ మాహరత్। తస్యా కగ్ంశः పరా కుపత్(౫)। త అదారా అభవన్। ఇన్ద్రో వృత్ర మహన్। తస్య వల్కాः పరా కుపత్। తాని ఫల్గునాన్యభవన్। పశవో వై ఫల్గునాని పశవः సోమో రాజా। యదాదారాగ్ంశ్చ ఫల్గునాని చాభిమణోతి। సోమమేవ రాజాన మభిమణోతి, ఇతి।

అర్థము : యస్య=ఏ యజమానునియొక్క, క్రీతమ్=క్రయము చేయఁబడిన సోమమును, అపహరేయుः=ఇతరు లపహరింతురో, సः=ఆ యజమానుఁడు, అదారాన్ చ=పాలతోఁ గూడిన లతామోషములను, ఫల్గునాని చ=గణిక మొలకలు మొదలగు తృణములను, అభిమణుయాత్=అభిషవము చేయవలెను. గాయత్రీ=గాయత్రి ఛందో దేవత, సోమమ్=సోమమును, ఆహరత్=తెచ్చెనో, తస్య=ఆ సోమముయొక్క, యः అంశः=అంశము, పరా కుపత్=భూమియందు పడెనో, తే=అవి, అదారాः=అదారములు (పాలకూర లేదా-పాలకాఁడలు), అభవన్=అయినవి.

ఇన్द्రः=ఇంద్రుఁడు, వృత్రమ్=వృత్రాసురుని, అహన్=సంహరించెను. తస్య=ఆ వృత్రునియొక్క, వల్కాः=ఒకానొక అవయవము, పరా కుపత్=భూమియందు పడెను. తాని=అవి, ఫల్గునాని=గణిక మొలకలు మొదలగు తృణములుగా, అభవన్=అయినవి. ఫల్గునాని=ఫల్గునములు, పశవः వై=పశువులే. సోమः రాజా=అతఁడు రాజైన సోమము, పశవः=పశువులే. అదారాన్ చ=అదారములను, ఫల్గునాని చ=ఫల్గునములను, అభిషుణోతి యత్=అభిషవము చేయుచున్నచో, రాజానం సోమమేవ=అతారాజైన సోమమునే, అభిషుణోతి=అభిషవము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : క్రయము చేయఁబడిన సోమమునకు అపహారము కలిగినప్పుడు చేయవలసిన ప్రాయశ్చిత్త మిచట విధించఁబడుచున్నది. యజమానుఁడు కొనియుంచిన సోమమును ఇతరు లపహరించినచో, ఆ యజమానుఁడు సోమమునకు ప్రతినిధులుగా

పాలాకును లేదా - పాలకాఁడలను, గణికమొలకలు మొదలగు తృణములను అభిషవము చేయవలెను. పూర్వము గాయత్రీ చ్ఛందో దేవత దివినుండి సోమలతను తెచ్చునపుడు ఆ సోమముయొక్క అంశమొకటి భూమిపైని పడి సోమ మైనది. పూర్వము ఇంద్రుఁడు వృత్రాసురుని సంహరించినపుడు ఆ వృత్రుని అవయవ మొకటి భూమిపైని పడి దూర్వాంకురాది తృణము లాయెను. ఫాల్గునములు పశువిషయములు కనుక పశురూపములనఁబడినవి. సోమము పశుప్రాప్తి హేతువు కనుక పశురూప మనఁబడినది. సోమ ప్రతినిధులుగా ఆ రెండింటిని అభిషవము చేసిన యజమానుఁడు సోమమునే అభిషవము చేసినవాఁడగును.

9. మంత్రము : కృతేన ప్రాతఃసవనే శ్రీణీయాత్ । దధ్నా మధ్యందినే (౬) । నీతమిశ్రేణ తృతీయసవనే । అగ్నిష్టోమః సోమః స్యాద్రథంతరసామ । య ఏవర్త్విజో వృతాః స్యుః । త ఏనం యాజయేయుః । ఏకాం గాం దక్షిణాం దద్యాత్తేభ్య ఏవ । పునఃసోమం క్రీణీయాత్ । యజ్ఞైనైవ తద్యజ్ఞ మిచ్ఛతి । సైష తతః ప్రాయశ్చిత్తిః, ఇతి ।

అర్థము : ప్రాతఃసవనే=ప్రాతఃసవనమందు, కృతేన=పశ్వైన క్షీరముతో, శ్రీణీయాత్=అభిషుతమైన అదార ఫాల్గున రసములను మిశ్రమము చేయవలెను. మధ్యందినే=మధ్యందిన సవనమునందు, దధ్నా=దధితో, శ్రీణీయాత్. తృతీయసవనే=తృతీయసవనమందు, నీతమిశ్రేణ=నీతమిశ్రమముతో, శ్రీణీయాత్. రథంతరసామ=రథంతర సామపృష్ఠమైన, అగ్నిష్టోమః సోమః=అగ్నిష్టోమ రూప సోమయాగము, స్యాత్=అనుష్ఠితము కావలెను. యే ఋత్విజః వ ఏవ=ఏ ఋత్విజులో, వృతాః=వరించఁబడినవారు, స్యుః=అగుదురో, తే=ఆ ఋత్విజులు, ఏనమ్=ఈ యజమానుని, యాజయేయుః=యజింపఁజేయవలెను. తేభ్యః=ఆ అందఱికి, ఏకాం గామ్=ఒక గోవును, దక్షిణామ్=దక్షిణగా, దద్యాత్=ఈయవలెను. పునఃసోమమ్=సోమమును, క్రీణీయాత్=కొనవలెను. యజ్ఞైనైవ=నైమిత్తిక ప్రయోగ రూప యజ్ఞమునే, యజ్ఞమ్=నిత్యప్రయోగ రూప యజ్ఞమును, తత్=అప్పుడు, ఇచ్ఛతి=ఇచ్ఛయించును. తతః=క్రీత సోమాపహార దోషమునుండి, సా ఏషా=ఆ యీ ప్రయోగానుష్ఠానము, ప్రాయశ్చిత్తిః=విముక్తి హేతువు.

తాత్పర్యము : ప్రాతఃసవనమునందు అభిషుతమైన అదారమును, ఫాల్గున రసమును పశ్వైన క్షీరముతోను, మధ్యందిన సవనమునందు దధితోను, సాయంసవనమునందు నీత మిశ్రమముతోను మిశ్రమము చేయవలెను. ప్రాయశ్చిత్త రూపమైన ఈ ప్రయోగమునందు రథంతర పృష్ఠమైన అగ్నిష్టోమ రూప సోమయాగమును చేయవలెను. పూర్వము అచట వరించిన ఋత్విజులే ఈ యజమానుని యజింపఁజేయవలెను. ఆ సర్వ ఋత్విజులకు ఒక గోవును దక్షిణగా నీయవలెను.

ఆ విధముగ నైమిత్తిక ప్రయోగమును ననుష్ఠించి మఱల నిత్యప్రయోగమునై సోమమును కొనవలెను. ఈ విధముగ చేయుటగ్ నైమిత్తిక ప్రయోగ రూప యజ్ఞమునే నిత్యప్రయోగ రూప యజ్ఞమును పొందుట కిచ్ఛయించవలెను. ఈ విధమైన అనుష్ఠానమే ఆ క్రీత సోమాపహార దోషమునుండి విముక్తి హేతువు. ఇచట శ్రుతి కర్తవ్య విశేషములను విధించినది.

10. మంత్రము : సర్వాభ్యో వా ఏష దేవతాభ్యః సర్వేభ్యః పృష్ఠేభ్య ఆత్మాన మాగురతే । యః సత్రాయా ఽఽగురతే । ఏతావాన్హ వై పుంసో యావదస్య విత్తమ్ । సర్వవేదసేన యజేత । సర్వపృష్ఠో ఽస్య సోమః స్యాత్ । సర్వాభ్య ఏవ దేవతాభ్యః సర్వేభ్యః పృష్ఠేభ్య ఆత్మానం నిష్క్రీణీతే (౭), ఇతి ।

ఉద్యాయతి మన్థేన్నన్థత్యకామ త్సరాపత న్నధ్యందిన ఆగురతే పఞ్చ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే చతుర్థ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

అన్వయము : యః=ఏ యజమానుఁడు, సత్రాయ=సత్రయాగముకొఱకు, ఆగురతే=సంకల్పించుచున్నాఁడో, ఏషః వై=ఈ యజమానుఁడే, సర్వాభ్యః దేవతాభ్యః=సర్వదేవతలకొఱకు, సర్వేభ్యః పృష్ఠేభ్యః=తత్ప్రతిపాదక సర్వ పృష్ఠస్తోత్రములకొఱకును, ఆత్మానమ్=స్వాత్మను, ఆగురతే=సంకల్పించువలెను. అస్య=ఈ యజమానునకు, యావత్ విత్తమ్ అస్తి=ఎంత ధనము కలదో, పురుషః=పురుషుఁడు, ఏతావాన్ వై ఖలు=ఇంతమాత్రపు సర్వకర్మ నిర్వాహక సారభూత స్వరూపుఁడే కదా! సః=ఆ పరుషుఁడు, సర్వవేదసేన=సమస్త ధనముతో, యజేత=యాగము చేయవలెను. అస్య=ఈ యజమానునకు, సర్వపృష్ఠ సోమః=సర్వపృష్ఠస్తోత్ర యుక్త సోమయాగము, స్యాత్=అనుష్ఠితము కావలెను. (తేన=స్వ ప్రతినిధిభూత తాదృశ యాగకర్మచే, సః=ఆ యజమానుఁడు,) సర్వాభ్యః దేవతాభ్యః ఏవ=సర్వ దేవతలకొఱకే, సర్వేభ్యః పృష్ఠేభ్యః=తద్దేవతా ప్రతిపాదకములైన సర్వ పృష్ఠస్తోత్రముల కొఱకు, ఆత్మానమ్=స్వాత్మను, నిష్క్రీణీతే=నిష్క్రయము చేసికొనువాఁ డగుచున్నాఁడు. నిష్క్రయము=దక్షిణిచ్చి విడిపించుట.

తాత్పర్యము : సత్రయాగమును సంకల్పించి దానిని (చేయక) విరమించుకొనునపుడు చేయవలసిన ప్రాయశ్చిత్తమును శ్రుతి యిచట విధించుచున్నది. సత్రయాగముకొఱకు సంకల్పము చేసి సర్వదేవతలకు, ఆ దేవతలను ప్రతిపాదించునట్టి సర్వ పృష్ఠస్తోత్రములకును స్వాత్మను సంకల్పించునట్టి పురుషుఁడు స్వరూప సారభూత సర్వవేదసదక్షిణాకమును, సర్వ పృష్ఠస్తోత్ర యుక్తమును, స్వ సంకల్పిత దోష ప్రాయశ్చిత్త భూతమునగు సోమయాగమును చేయవలెను. అందువలన స్వ ప్రతినిధిభూత తాదృశ యాగకర్మచే సర్వదేవతలకొఱకు, తత్ప్రతిపాదక సర్వపృష్ఠస్తోత్రములకొఱకును సంకల్పితమైన స్వాత్మను నిష్క్రయము చేసికొనువాఁ డగును. వేదః శబ్దము ధనవాచకము. 'సర్వవేదః=సర్వధనం దక్షిణా యస్మిన్ యజ్ఞే' అను వ్యుత్పత్తిచే యజ్ఞమునకు సర్వవేదసత్వము సిద్ధించుచున్నది. ఇది సత్రయాగములందు సంకల్పభ్రష్టునకు ప్రాయశ్చిత్తము. ఈ సోమ ప్రతినిధి రూపమైన ప్రాయశ్చిత్తము ''సోమాభావే.....సర్వవేదస దక్షిణేన యజేత'' అను కల్పసూత్రమునందు స్పష్టీకరించఁబడినది.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే చతుర్థ ప్రపాఠకే

అష్టమోఽనువాకః

1. మంత్రము : పవమానఃసువర్జనఃపవిత్రేణ విచర్షణిఃయఃపోతాపునాతు మా, ఇతి।

అవతారిక : సప్తమానువాకమునందు విరోహణాది ప్రాయశ్చిత్తము చెప్పఁబడినది. ఇఁక ఈ అష్టమానువాకమునందు శుద్ధిహేతువులైన మంత్రములు చెప్పఁబడుచున్నవి. ఆ మంత్రములు ''అనారభ్యాధీతం ప్రకృతిగామి'' అను న్యాయముచే ప్రకృతి యాగమునందు వినియోగింపఁదగినవి. ఆ ప్రకృతియందుఁ గూడ శుద్ధిలింగముచే ఇవి శోధనక్రియా సంబంధులగుచున్నవి. ఆ శోధనక్రియ సోమప్రకరణమునందు దీక్షిత సంస్కారములందు ''దర్భపిఞ్జూలైః పవయతి'' అని ఆమ్నాతమైనది. అందు అధ్వర్యునిసంబంధములైన ''చిత్పతిస్త్వా పునాతు'' ఇత్యాది మంత్రములు ఆ ప్రకరణమునంచే ఆమ్నాతములైనవి. ఇందువలన పరిశేష న్యాయము ననుసరించియు, 'పునీమహే' అను ఉత్తమపురుష లింగములవలను పావ్యమానుఁడైన యజమానునియొక్క జపమని గమ్య మగుచున్నది. ఈ విషయముసే సూత్రకారులు ''పావ్యమానో జపతి తస్య తే పవిత్రయసే'' అను సూత్రమున విశదీకరించినారు.

అర్థము : యఃఏ దేవుఁడు, పోతాఅందఱకు శోధకుఁడో, పవమానఃశోధన కుశలుఁడును, సువర్జనఃస్వర్గ లోకమునందే పుట్టినవాఁడును, విచర్షణిఃవివిధ శోధన ప్రకారములను తెలిసినవాడునగు, సఃఅదేవుఁడు, పవిత్రేణశుద్ధి సాధనమైన మాయొక్క జప ధ్యానాదికమునే, మాఃనన్ను, పునాతుశోధించుఁగాక.

తాత్పర్యము : అందఱకు శోధకుఁడును, పవమానాది విశేషణ విశిష్టుఁడునగు దేవుఁడు మాయొక్క శుద్ధి సాధనమైన జప ధ్యానాదికమునే నన్ను శోధించుఁగాక (శుద్ధునిఁ జేయుఁగాక). యజమానుఁడు జపించవలసిన ఋక్కులలో ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : పునన్తు మా దేవజనాఃపునన్తు మనవో ధియాపునన్తు విశ్వ ఆయవఃఇతి।

అర్థము : దేవజనాఃదేవరూప జనులు, ధియాఅనుగ్రహ బుద్ధితో, మాఃనన్ను, పునన్తుశోధింతురు గాక. మనవఃస్వాయంభువ మను ప్రభృతులు, మాధియా, పునన్తు. ఆయవఃమనుష్యులు, సర్వేఅందఱు, మాధియా, పునన్తు.

తాత్పర్యము : కల్పాదియందు స్వర్గలోకములందు పుట్టినవారు దేవజనులు. స్వాయంభువ మను ప్రభృతులు ఋషులు. స్వకర్మ వశమున మనుష్య లోకమునకు వచ్చినవారు మనుష్యులు. ఆ దేవజనులు, స్వాయంభువ మనుప్రభృతులైన ఋషులు, సదాచార సంపన్నులు, విద్వాంసులునగు మనుష్యులు, అందఱును నన్ను అనుగ్రహ బుద్ధితో శోధింతురు గాక. అయాన్తి మనుష్య లోకమితి ఆయవఃమనుష్యాఃఇది జపించవలసిన ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : జాతవేదఃపవిత్రవత్పవిత్రేణ పునాహి మాశుక్రేణ దేవ దీద్యత్అగ్నే క్రత్వా క్రతూగ్ంరను (౧), ఇతి।

అర్థము : హే జాతవేదఃదేవ!=ఉత్పన్న సర్వ జగత్తును తెలిసిన ఓ అగ్నిదేవా!, శుక్రేణ దిద్యత్=భాసమాన దీప్తిచే భాసించుచున్న, త్వమ్=నీవు, క్రతూన్ రను=మేము అనుష్ఠించఁదగిన కర్మల ననుసరించి, పవిత్రేణ క్రత్వా=శోధకమైన నీ సంకల్పముచే, పవిత్రవత్=మే మనుష్ఠించిన కర్మ శుద్ధియుక్త మగునట్లు, మాఃనన్ను, పునాహి=శోధించుము.

తాత్పర్యము : ఉత్పన్న సర్వజగ దభిజ్ఞుఁడైన ఓ అగ్నిదేవా! ప్రకాశించుచున్న దీప్తిచే భాసమానుఁడైన నీవు మే మనుష్ఠించఁదగిన కర్మల ననుసరించి శోధకమైన నీ సంకల్పముచే మే మనుష్ఠించిన కర్మ శుద్ధియుక్త మగునట్లు నన్ను శోధించుము. యజమానుఁడు జపించవలసిన ఋక్కులలో ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : యత్తే పవిత్ర మర్చిషి।అగ్నే వితత మన్తరా।బ్రహ్మ తేన పునీమహే; ఇతి।

అర్థము : హే అగ్నే!=ఓ అగ్నీ!, తే=నీయొక్క, అర్చిషి=జ్వాలయందు, అన్తరా=మధ్యమున, వితతమ్=విస్తృతమైన, యత్ పవిత్రమ్=ఏ శుద్ధి సాధనము, బ్రహ్మ=ప్రవృద్ధమై, అస్తి=కలదో, తేన=ఆ శుద్ధి సాధనముచేత, (వయమ్=మేము,) పునీమహే=పవిత్రుల మగుచున్నాము.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీ జ్వాలయొక్క మధ్యమున విస్తరించి ప్రవృద్ధమైయున్న శుద్ధిసాధనముచే మేము శుద్ధుల మగుచున్నాము. ఇది జప్యమైన చతుర్థ ఋక్కు.

5. మంత్రము : ఉభాభ్యాం దేవ సవితఃపవిత్రేణ సవేన చ।ఇదం బ్రహ్మ పునీమహే; ఇతి।

అర్థము : హే సవితఃదేవ!=ప్రేరకుఁడైన ఓ దేవా!, తే=నీయొక్క, పవిత్రేణ=శుద్ధిసాధనముచేత, సవేన చ=ప్రేరణముచేతను, ఉభాభ్యామ్=ఆ రెండింటిచేతను, బ్రహ్మ=పరివృద్ధమైన, ఇదమ్=ఈ కర్మను, పునీమహే=శోధించుచున్నాము.

తాత్పర్యము : ఓ సవిత్యదేవా! నీయొక్క శుద్ధిసాధన ప్రేరణముల రెండింటిచేతను పరివృద్ధమైన ఈ కర్మను శోధించుచున్నాము. ఇది జప్యమైన పంచమ ఋక్కు.

6. మంత్రము : వైశ్వదేవీ పునతీ దేవ్యాగాత్।యస్యై బహ్వీస్తనువో వీతపృష్ఠాఃతయా మదన్తఃసధ మాద్యేమ।వయగ్ం స్యామ పతయో రయీణామ్ (౨), ఇతి।

అర్థము : వైశ్వదేవీ=సర్వదేవ సంబంధినియైన, దేవీ=దేవి, పునతీ=మమ్ము శోధించుచున్నదై, ఆగాత్=మాయెద్దకు వచ్చుఁగాక. యస్యై=ఏ దేవియొక్క, బహ్వీఃఅనేకములైన, తనువఃశుద్ధి హేతువులైన దేహవిశేషములు, వీతపృష్ఠాఃశాంతమైన స్తుతికలవో, తయాఆదేవిచేత, (అనుగృహీతాఃఅనుగ్రహించఁబడిన వారమును,) సధమాద్యేమఋత్విక్కులతోఁ గూడ హర్షయోగ్యములైన కర్మలందు, మదన్తఃసంతోషించుచున్నవారమునగు, వయమ్మేము, రయీణామ్ధనములకు, పతయఃపతులము, స్యామఅగుదుముగాక.

తాత్పర్యము : సర్వదేవ సంబంధినియు, శోధన కుశలయునగు దేవి మా యొద్దకు వచ్చుఁగాక. ఆ దేవియొక్క అనేకములైన శుద్ధి హేతువులైన దేహవిశేషములచే అనుగ్రహింపఁబడినవారము, ఋత్విక్కులతోఁ గూడ హర్షయోగ్యములైన కర్మలయందు సంతోషించుచున్నవారమునగు మేము ధనపతుల మగుదుము గాక. ఇది జప్యమైన షష్ఠ ఋక్కు.

7. మంత్రము : వైశ్వానరో రశ్మిభిర్యా పునాతు।వాతఃప్రాణేనేషిరో మయోభూఃద్యావాపృథివీ పయసా పయోభిఃఋతావరీ యజ్ఞియే మా పునీతామ్, ఇతి।

అర్థము : వైశ్వానరఃసర్వనరులకు హితుఁడైన అగ్నిదేవుఁడు, లేదా - ఆదిత్యదేవుఁడు, రశ్మిభిఃస్వీయ రశ్ములచే, మాఃనన్ను, పునాతుశోధించుఁగాక. వాతఃవాయుదేవుఁడు, ప్రాణేనేషిరఃప్రాణరూపమున శరీరములందు వెళ్లుచు, మయోభూఃసుఖమును భావన చేయువాఁడు, భవతుఅగుఁగాక. ద్యావాపృథివీద్యావాపృథువులు, ఋతావరీసత్యవతులును, యజ్ఞియేయజ్ఞమునకై హితములునై, పయసాజలముచేత, పయోభిఃక్షీరాది రసములచేతను, మాఃనన్ను, పునీతామ్శుద్ధునిఁ జేయుఁగాక.

తాత్పర్యము : సర్వనరులకు హితుఁడైన అగ్నిదేవుఁడు, లేదా -ఆదిత్య దేవుఁడు తన రశ్ములచేత నన్ను శోధించుఁగాక. వాయు దేవుఁడు ప్రాణ రూపమున శరీరములందు వెళ్లుచు సుఖమును భావన చేయువాఁడగుఁగాక. ద్యావాపృథువులు సత్యము కలవియు,

యజ్ఞమునకు హితమును చేయునవియు నగుము జలముచేత, క్షీరాది రసములచేతను నన్ను శోధించుఁగాక. ఇది జప్యమైన సప్తమ ఋక్కు.

8. మంత్రము : బృహద్భిఃసవితస్తుభిఃవర్షిష్ఠైర్దేవమన్మభిఃఅగ్నే దక్షైఃపునాహి మా, ఇతి।

అర్థము : హే సవితఃఅగ్నే!=కర్మలందు ప్రేరకుఁడైన ఓ అగ్నీ!, బృహద్భిఃగొప్పవియు, స్తృభిఃపాపతరణ సాధనములును, వర్షిష్ఠైఃచిరకాలానువృత్తిచే వృద్ధతమములును, దక్షైఃశోధన కుశలములునగు, మన్మభిఃఅస్మదను గ్రహవిషయములైన మననములచే, మాఁనన్ను, పునాహి (పునీహి)=శుద్ధునిఁ జేయుము. ''కశఁగతౌ'' అను ధాతువునుండి సకారాంతమైన కొశ్ఛబ్దము పుట్టినది. గతివాచకము.

తాత్పర్యము : కర్మలందు ప్రేరణ చేయునట్టి ఓ అగ్నిదేవా! మమ్ము అనుగ్రహించవలెననెడి బృహద్భి రిత్యాది విశేషణ విశిష్టములైన మననములచే (చింతనలచే) నన్ను శుద్ధునిఁ జేయుము. ఇది జపింపవలసిన ఋక్కులలో అష్టమ ఋక్కు.

9. మంత్రము : యేనఁ దేవా అపునత।యేనాऽऽపో దివ్యం కశఃతేన దివ్యేన బ్రహ్మణా (౩)।ఇదం బ్రహ్మ పునీమహే, ఇతి।

అర్థము : యేన=ఏ శుద్ధి సాధనముచే, దేవాఃదేవతలు, అపునత=పూర్వ యజమానులను శుద్ధులను చేసిరో, యేన=ఏ శుద్ధి సాధనముచే, ఆపఃఅబ్దేవతలు, దివ్యం కశఃదివ్యలోక విషయమైన గతిని, అపునత=శోధించిరో, దివ్యేన=ద్యులోక యోగ్యమును, బ్రహ్మణా=పరివృఢమునగు, తేన=ఆ శుద్ధి సాధనముచే, ఇదం బ్రహ్మ=అనుష్ఠించఁబడుచున్నదియు, పరివృఢమునైన ఈ కర్మను, పునీమహే=శోధించుచున్నాము.

తాత్పర్యము : ద్యులోక యోగ్యమును, దృఢమునైన శుద్ధి సాధనముచే ఈ అనుష్ఠించఁబడుచున్న దృఢమైన కర్మను మేము శోధించుచున్నాము. దేవతలు ఆ శుద్ధిసాధనముచే పూర్వ యజమానులను శోధించిరి. అబ్దేవతలు ఆ శుద్ధి సాధనమునే ద్యులోక విషయమైన గతిని శోధించిరి. ఇది జప్యమైన నవమ ఋక్కు.

10. మంత్రము : యఃపావమానీ రధ్యేతి।ఋషిభిఃసంభృతగ్ం రసమ్।సర్వగ్ం స పూత మశ్నాతి।స్వదితం మాతరిశ్వనా, ఇతి।

అర్థము : యఃఏ పురుషుఁడు, పావమానీఃశోధక దేవతా సంబంధులైన ఈ ఋక్కులను, అధ్యేతి=పఠించుచున్నాఁడో, లేదా-అర్థయుక్తముగ స్మరించుచున్నాఁడో, సఃఆ పురుషుఁడు, ఋషిభిఃమంత్రములచేతను, తదభిజ్ఞులైన మునులచేతను, సంభృతమ్=సంపాదించఁబడినదియు, (అతఃఏవ=కనుకనే,) పూతమ్=శుద్ధమైనదియు, మాతరిశ్వనా=వాయువునఁ, స్వదితమ్=స్వాదువుగాఁ జేయఁబడినదియునగు, సర్వం రసమ్=సమస్తమైన సారభూత ఫలమునుఁ, అశ్నాతి=భుజించుచున్నాఁడు.

తాత్పర్యము : శోధక దేవతా సంబంధులైన ఈ ఋక్కులను పఠించుచున్న, లేదా -అర్థతఃస్మరించుచున్న పురుషుఁడు సారభూత ఫలమును ననుభవించుచున్నాఁడు. ఆ సారభూత ఫలము మంత్రములచేతను, మంత్రాభిజ్ఞులైన మునులచేతను సంపాదించఁబడినది. కనుకనే శుద్ధ మైనది. వాయువుచే స్వాదువుగాఁ జేయఁబడినది. ఇది జప్యమైన దశమ ఋక్కు.

11. మంత్రము : పావమానీర్యో అధ్యేతి।ఋషిభిఃసంభృతగ్ం రసమ్।తస్మై సరస్వతీ దుహే।క్షీరగ్ం సర్పిర్మధూదకమ్, ఇతి।

అర్థము : యఃఏ పురుషుఁడు, పావమానీఃశోధక దేవతా సంబంధులైన ఈ ఋక్కులను, అధ్యేతి=పఠించుచున్నాఁడో, తస్మైఆ పురుషునికొఱకు, ఋషిభిఃమంత్రములచేతను, తదభిజ్ఞులైన మునులచేతను, సంభృతమ్=సంపాదించఁబడినదియు, క్షీరమ్=క్షీరరూపమును, సర్పిఃఆజ్యరూపమును, మధు=మధురూపమును, ఉదకమ్=జలరూపమునగు, రసమ్=సారభూత ఫలమును, సరస్వతీ=సరస్వతీ దేవి, దుహే=పిదుకుచున్నది.

తాత్పర్యము : ఈ పావమానీ ఋక్కుల నధ్యయనము చేసిన పురుషునికొఱకు సరస్వతీ దేవి క్షీరాది రూపమైన రసమును పిదుకును. ఆ సారభూత ఫలము మంత్రములచేతను, మంత్రాభిజ్ఞులైన మునులచేతను సంపాదించఁబడినది. ఇది జప్యమైన ఏకాదశ ఋక్కు.

12. మంత్రము : పావమానీఃస్వస్త్యయనీఃసుదుఘా హి పయస్వతీఃఋషిభిఃసంభృతో రసఃబ్రాహ్మణేష్వమృతగ్ం హితమ్, ఇతి।

అర్థము : స్వస్త్యయనీఃక్షేమమును పొందించునవియు, సుదుఘాఃబాగుగ ఫలమును పిదుకునవియు, పయస్వతీఃక్షీరాది రస హేతువులును, హి=ప్రసిద్ధములునగు, పావమానీఃపావమానీ ఋక్కులు, అస్మాన్=మమ్ము, అనుగృహ్ణన్తు=అనుగ్రహించుఁగాక. ఋషిభిఃమంత్రదర్శులైన మునులచే, రసఃఫలసారము, సంభృతఃమాయందు సంపాదించఁబడిన దగుఁగాక. బ్రాహ్మణేషుమంత్రపాఠకులమైన మాయందు, అమృతమ్=వినాశరహితమైన ఫలము, హితమ్=సంపాదించఁబడినది, అస్తుఅగుఁగాక.

తాత్పర్యము : పావమానీ ఋక్కులు క్షేమమును కలుగఁజేయునవి, బాగుగ ఫలము నొసఁగునవి, క్షీరాది రస హేతువులు, ప్రసిద్ధములును అయినవి. అట్టి పావమానీ ఋక్కులు మమ్ము అనుగ్రహించుఁగాక. మంత్రద్రష్టలైన మునులచే ఫలసారము మాయందు సంపాదిత మగుఁగాక. మంత్ర పాఠకులమైన మాయందు వినాశము లేని ఫలము సంపాదిత మగుఁగాక. బ్రహ్మ=మంత్రః. తత్పాఠకాఃబ్రాహ్మణాఃఇది జప్యమైన ద్వాదశ ఋక్కు.

13. మంత్రము : పావమానీర్దిశన్తు నఃఇమం లోకమథో అముమ్।కామాన్సమర్ధయన్తు నఃదేవీర్దేవైఃసమాభృతాఃఇతి।

అర్థము : దేవైఃఇంద్రాది దేవతలచే, సమాభృతాఃసంపాదించఁబడిన, పావమానీఃదేవీఃపవమాన మంత్రాభిమాని దేవతలు, నఃమాకు, ఇమం లోకమ్=ఈ భూలోకమును, అథోమఱియు, అముం లోకమ్=ద్యులోకమును, దిశన్తుఒసఁగుదురు గాక. కామాన్=అచటి ఉన్న కామములను, నఃమాకొఱకు, సమర్ధయన్తు=సమృద్ధములనుగా చేయుదురు గాక.

తాత్పర్యము : ఇంద్రాది దేవతలు సంపాదించిన పవమాన మంత్రాభిమాని దేవతలు మాకు లోక ద్వయము నిచ్చుఁగాక. అచటి కోరికలను సమృద్ధములనుగాఁ జేయుదురు గాక. ఇది జప్యమైన త్రయోదశ ఋక్కు.

14. మంత్రము : పావమానీఃస్వస్త్యయనీఃసుదుఘా హి ఘృతశ్చుతఃఋషిభిఃసంభృతో రసః (౫)।బ్రాహ్మణేష్వమృతగ్ం హితమ్, ఇతి।

అర్థము : ఘృతమ్=ఆజ్యమ్, శ్చోతన్తి=క్షారయన్తీతి ఘృతశ్చుతఃపావమానీ ఋక్కులు ఆజ్యమును స్రవియఁజేయునవి. శేషము 12 వ మంత్రమునకువలె గ్రాహ్యము. ఇది జప్యమైన చతుర్దశ ఋక్కు.

15. మంత్రము : యేన దేవాఃపవిత్రేణ।ఆత్మానం పునతే సదా।తేన సహస్రధారేణ।పావమాన్యఃపునన్తు మా, ఇతి।

అర్థము : దేవాఃఇంద్రాది దేవతలు, యేన పవిత్రేణఏ శుద్ధి సాధనముచే, సదాఎల్లప్పుడు, ఆత్మానమ్=స్వదేహమును, పునతే=శోధించుచున్నారో, సహస్రధారేణసహస్ర సంఖ్యాకములైన అవాంతర భేదములతో కూడిన, తేనఆ సాధనముచేత, పావమానఃపావమానీ ఋక్కులు, మాఁనన్ను, పునన్తుశుద్ధునిఁ జేయుఁగాక.

తాత్పర్యము : ఇంద్రాది దేవతలు శుద్ధి సాధనముచే సర్వదా స్వ దేహమును శోధించుకొనుచుందురు. ఆ సాధనము సహస్ర సంఖ్యాకములైన అవాంతర భేదములతో గూడినది. అట్టి శుద్ధి సాధనముచే పావమానీ ఋక్కులు నన్ను శుద్ధునిఁ జేయుఁగాక.(''దర్భపింజూలైః పవయతి''='దర్భపింజూలములచే శుద్ధి చేయవలెనని కల్ప సూత్రకారుఁడు చెప్పియుండెను.' దర్భపింజూలములనఁగా దర్భల కొనలనియర్థము. ఆ దర్భల కొనల సముదాయమే శుద్ధి సాధనమగును. అది అనేకములైన అవాంతర భేదములు కలిగియున్నది. ఇది ఋష్యమైన పంచదశ ఋక్కు.

16. మంత్రము : ప్రాజాపత్యం పవిత్రమ్ । శతోద్యామగ్ం హిరణ్మయమ్ । తేన బ్రహ్మవిదో వయమ్ । పూతం బ్రహ్మ పునీమహే, ఇతి ।

అర్థము : పవిత్రమ్=శుద్ధి సాధనము, ప్రాజాపత్యమ్=ప్రజాపతి సంబంధి. శతోద్యామమ్=దర్భలతో నిర్మిత మగుటవలన శత సంఖ్యాకములైన నాడులతో కూడినది. హిరణ్మయమ్=పాప హరణ సాధన ద్రవ్యముచే నిర్మితము. తేన=అటువంటి పవిత్రముచే, బ్రహ్మవిదః=వేదార్థవిదులమైన, వయమ్=మేము, పూతమ్=పూర్వము కూడ శుద్ధమును, బ్రహ్మ=పరివృధమునైన కర్మను, పునీమహే=మఱలఁ గూడ శోధించుచున్నాము.

తాత్పర్యము : వేదార్థ విదులమైన మేము ఆ శుద్ధి సాధనముచే పూర్వము కూడ శుద్ధమును, పరివృధమును అయిన కర్మను మఱల గూడ శోధించుచున్నాము. ఆ శుద్ధి సాధనము ప్రాజాపత్యాది విశేషణ విశిష్టము. ఇది షోడశి ఋక్కు.

17. మంత్రము : ఇన్ద్రః సునీతీ సహ మా పునాతు । సోమః స్వస్త్యా వరుణః సమీచ్యా । యమో రాజా ప్రమృణాభిః పునాతు మా । జాతవేదా

మోర్జయన్త్యా పునాతు (౬), ఇతి ।

అను రయీణాం బ్రహ్మణా స్వస్త్యయనీ సుదుఘా హి । ఘృతక్షుత ఋషిభిః సంభృతో రసః పునాతు త్రీణి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే చతుర్థ ప్రపాఠకే అష్టమోఽనువాకః ॥ ౮ ॥

అర్థము : ఇన్ద్రః=ఇంద్రుఁడు, సునీతి (సునీత్యా) సహ=శోభన ఫలమును పొందించునట్టి దేవితోఁ గూడ, మా=ననున్ను, పునాతు=శోధించుఁగాక. సోమః=సోముఁడు, స్వస్త్యా=క్షేమమును పొందించునట్టి దేవితోఁ గూడ, మా, పునాతు. వరుణః=వరుణుఁడు, సమీచ్యా=అనుకూలయైన దేవితోఁ గూడ, మా, పునాతు. యమః రాజా=రాజైన యముఁడు, ప్రమృణాభిః=ప్రకర్షముగ మారికలైన దేవులతోఁ గూడ, మా, పునాతు. జాతవేదాః=అగ్ని, మోర్జయన్త్యా=కీర్తిని పుష్టిని పొందించునట్టి దేవితోఁ గూడ, మా, పునాతు.

తాత్పర్యము : సులభము. ఇది సప్తదశ ఋక్కు.

అష్టమానువాకము సమాప్తము

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే చతుర్థ ప్రపాఠకే

నవమోఽనువాకః

1. మంత్రము : ప్రజా వై సత్రమాసత తపస్తప్యమానా అజుహ్వతీః । దేవా అపశ్యం చమసం ఘృతస్య పూర్ణగ్ం స్వధామ్ । తముపోదతిష్ఠన్త

మజుహవుః । తేనార్ధమాసే ఊర్జ మవారున్ధత । తస్మాదర్ధమాసే దేవా ఇజ్యన్తే, ఇతి ।

అవతారిక : అష్టమానువాకమునందు శుద్ధ్యర్థములైన మంత్రములు చెప్పఁబడినవి. దానితో సోమశేషమును అశేషముగఁ జేసి శ్రుతిశః నవమానువాకమునందు రాజసూయ గత చాతుర్మాస్యశేషము చెప్పఁబడుచున్నది. ఆ చాతుర్మాస్యములను విధించుటకై అదియందు ఆఖ్యాయికను చెప్పుచున్నది.

అర్థము : ప్రజాః=దేవ పితృ మనుష్య పశ్వసురు లనెడి ప్రజలు,తపః=ఉపవాసాది రూపమైన తపస్సును, తప్యమానాః=అనుష్ఠించుచున్నవారును, అజుహ్వతీః=హోమము చేయనివారు నగుచు, సత్రమ్ ఆసత వై=సత్రయాగము ననుష్ఠించిరఁట!, సత్ర సద్యశ్శమైన సుకృతమును సంపాదించిరని యర్థము. దేవాః=దేవతలు, ఘృతస్య పూర్ణమ్=ఘృత పూరితమును, స్వధామ్=స్వోచితాన్న ధారకమునగు, చమసమ్=చమస పాత్రమును, అపశ్యమ్ (అపశ్యన్)=చూచిరి. తమ్ ఉప ఉదతిష్ఠన్=దానిని (పొంది) సమీపమున లేచి నిలుచుండిరి. తమ్=ఆ చమసమును, అజుహవుఃహోమము చేసిరి. తేన=ఆ హోమముచేత, అర్ధమాసే=ఒక్కొక్క అర్ధమాసమందు, ఊర్జమ్=రస విశేషమును, అవారున్ధత=పొందిరి. తస్మాత్=ఆ కారణమువలన, అర్ధమాసే=పౌర్ణమాసీ రూపము, అమావాస్యా రూపమునైన అర్ధమాసమందు, దేవాః=దేవతలు, ఇజ్యన్తే=యజింపఁబడుచున్నారు.

తాత్పర్యము: పూర్వము ఒక్కపుడు దేవ పితృ మనుష్య పశ్వసురులనెడి ప్రజలు ఉపవాసాది రూపమైన తపస్సు నాచరించుచు కొంచెమైనను హోమమును చేయక సత్రయాగము ననుష్ఠించిరి. అనగా సత్ర సద్యశ్శమైన సుకృతమును సంపాదించిరి. వారిలో దేవతలు కొంచెము కాలము తపస్సు చేసి ఘృతపూరితమును, స్వోచితాన్నధారకమునగు ఒకానొక చమస పాత్రమును చూచి, దానిని పొంది, దాని సమీపమున లేచి నిలుచుండి ఆ చమసమును హోమము చేసిరి. ఆ హోమముచేత ఒక్కొక్క అర్ధమాసమందు స్వభోజ్యమైన రసవిశేషమును పొందిరి. ఆ కారణమువలన పౌర్ణమాసీ రూపమును అమావాస్యా రూపమునైన అర్ధమాసమందు దేవతలు యజింపఁబడుచున్నారు.

2. మంత్రము : పితరో ఽపశ్యం చమసం ఘృతస్య పూర్ణగ్ం స్వధామ్ । తముపోదతిష్ఠన్త మజుహవుః । తేన మాస్యార్ధ మవారున్ధత ।

తస్మాన్మాసి పితృభ్యః క్రియతే । మనుష్యా అపశ్యం చమసం ఘృతస్య పూర్ణగ్ం స్వధామ్ (౧) । తముపోదతిష్ఠన్త

మజుహవుః । తేన ద్వయీ మూర్జ మవారున్ధత । తస్మాద్ద్వయోర్మనుష్యేభ్య ఉపహ్రియతే । ప్రాతశ్చ సాయం చ ।

పశవో ఽపశ్యం చమసం ఘృతస్య పూర్ణగ్ం స్వధామ్ । తముపోదతిష్ఠన్త మజుహవుః । తేన త్రయీ మూర్జ మవారున్ధత ।

తస్మాత్త్రిరహ్నః పశవః ప్రేరతే । ప్రాతః సజ్ఞవే సాయమ్ । అసురా అపశ్యం చమసం ఘృతస్య పూర్ణగ్ం స్వధామ్ (౨)।

తముపోదతిష్ఠన్త మజుహవుః । తేన సంవత్సర ఊర్జ మవారున్ధత, ఇతి ।

అర్థము : పితరః, ఘృతస్య, పూర్ణమ్, స్వధామ్, చమసమ్, అపశ్యమ్ (అపశ్యన్). తమ్, ఉప, ఉదతిష్ఠన్. తమ్, అజుహవుః. (అర్థము పూర్వోక్తమే.) తేన=ఆ హోమముచే, మాసి=ఒక్కొక్క మాసమందు, ఊర్జమ్=(అన్నమును) రసవిశేషమును, అవారున్ధత=పొందిరి. తస్మాత్=ఆ కారణమువలన, మాసి=ప్రతిమాసమందు (అమావాస్యయందు) పితృభ్యః=పితృదేవతలకొఱకు, క్రియతే=పిండపిత్రయజ్ఞము చేయఁబడుచున్నది. [1]మనుష్యాః, ఘృతస్య, పూర్ణమ్, స్వధామ్, చమసమ్, అపశ్యమ్ (అపశ్యన్). (అర్థము పూర్వోక్తమే.) తమ్, ఉప, ఉదతిష్ఠన్. తమ్, అజుహవుః. తేన=ఆ హోమముచే, ద్వయ్యామ్=కాలద్వయమునకు సంబంధించిన, ఊర్జమ్=రసవిశేషమును (అన్నమును), అవారున్ధత=పొందిరి. తస్మాత్, అహ్నాః=అహస్సునకు, ద్వయ్యాః=రెండు మారులు, ప్రాతశ్చ=ప్రాతఃకాలమందును, సాయం చ=సాయంకాలమందును, మనుష్యేభ్యః=మనుష్యులచే (తృతీయార్థే చతుర్థీ.) ఉపహ్రియతే=స్వీకరించఁబడుచున్నది (భుజింపఁబడుచున్నది).

[2]పశవః=పశ్వభిమాని దేవతలు, ఘృతస్య, పూర్ణమ్, స్వధామ్, చమసమ్, అపశ్యమ్ (అపశ్యన్). తమ్, ఉప, ఉదతిష్ఠన్. తమ్, అజుహవుః. తేన=ఆ హోమముచే, త్రయ్యామ్=కాలత్రయమునకు పరిమితమైన, ఊర్జమ్, అవారున్ధత. తస్మాత్, పశవః=పశువులు, అహ్నాః=అహస్సునకు, త్రిః=మూఁడు మారులు, ప్రాతః=ప్రాతఃకాలమందు, సఙ్గవే=మధ్యకాలమందు, సాయమ్=సాయంకాలమందును, ప్రేరతే=తృణభక్షణమునకై సంచరించుచున్నవి. [3]అసురాః=అసురులు, ఘృతస్య, పూర్ణమ్, స్వధామ్, చమసమ్, అపశ్యమ్ (అపశ్యన్). తమ్, ఉప, ఉదతిష్ఠన్. తమ్, అజుహవుః. తేన=ఆ హోమముచేత, సంవత్సరే=ఒక సంవత్సరమందు, ఊర్జమ్=స్వభోజ్యమైన రసవిశేషమును (అన్నమును) అవారున్ధత=పొందిరి. (ఇందు అనుక్తార్థములైన పదములకు ప్రథమ మంత్ర వ్యాఖ్యానమున అర్థము వ్రాయఁబడినది.)

తాత్పర్యము : [1]ఇచట శ్రుతి పితృదుల ఆ తపఃఫలమునే చూపుచున్నది. పితృదేవతలు కొంతకాలము ఉపవాసాది రూపమైన తపస్సు చేసి ఘృతపూరితమును, సోచితాన్న ధారకమునగు చమసమును చూచి దాని సమీపమున నిలుచుండి ఆ చమసమును హోమము చేసిరి. ఆ హోమముచే ఆ పితృదేవతలు ఒక మాసమందు స్వభోజ్యమైన అన్నమును పొందిరి. ఆ కారణమువలన ప్రతిమాసము అమావాస్యయందు పితృదేవతలకొఱకు పిండపిత్రయజ్ఞము చేయఁబడుచున్నది. [2]మనుష్యులు కొంత కాలము ఉపవాసాది రూపమైన తపస్సుచేసి ఘృతపూరితమును, సోచితాన్న ధారకమునగు చమసమును చూచి, దానిని పొంది దాని సమీపమున నిలుచుండి ఆ చమసమును హోమము చేసిరి. ఆ హోమముచే మనుష్యులు ఒక అహస్సునందు కాలద్వయవర్తియైన అన్నమును పొందిరి. ఆ కారణమువలన మనుష్యులు అహస్సునందు ప్రాతఃకాలమందు, సాయంకాలమందును మొత్తము రెండు మారులు అన్నమును భుజించుచున్నారు.

[2]పశ్వభిమాని దేవతలు కొంతకాలము తపస్సు చేసి ఘృతపూరితమును, సోచితాన్న ధారకమునగు చమసమును చూచి, దానిని పొంది, దాని సమీపమున నిలుచుండి ఆ చమసమును హోమము చేసిరి. ఆ హోమముచే ఆ పశ్వభిమాని దేవతలు ఒక అహస్సునందే కాలత్రయమునందు భోజ్యమైన అన్నమును పొందిరి. ఆ కారణమువలన అహస్సున మూఁడు కాలములందు పశువులు తృణ భక్షణమునకై సంచరించుచున్నవి. ఆ యా మధ్యకాలమందు రోమంథమును చేయుచు వర్తించుచున్నవి. [3]అసురులు కొంతకాలము తపస్సు చేసి ఘృతపూరితమును, సోచితాన్న ధారకమునగు చమసమును చూచి, దానిని పొంది, దాని సమీపమున నిలుచుండి, ఆ చమసమును హోమము చేసిరి. ఆ హోమముచే అసురులు ఒక సంవత్సరమందు స్వ భోజ్యమైన అన్నమును పొందిరి.

3. మంత్రము : తే దేవా అమన్యన్త । అమీ వా ఇదమభూవన్ । యద్వ్యగ్ం స్మ ఇతి । త ఏతాని చాతుర్మాస్యాన్యపశ్యన్ । తాని నిరవపన్ । తైరేవైషాం తామూర్జమవృఞ్జత । తతో దేవా అభవన్ । పరాऽసురాः (౩), ఇతి ।

అర్థము : తే దేవాः=ఆ దేవతలు, అమన్యన్త=ఆలోచించిరి. 'వయమ్=మనము, యత్=ఏ ఐశ్వర్యమును, (ప్రాప్య=పొంది,) స్మ=ఉన్నామో, అమీ వై=ఈ అసురులే, ఇదం=ఈ ఐశ్వర్యమును, (ప్రాప్య=పొంది,) అభూవన్=ఉండిరి. ఇతి=అని, (అమన్యన్త=తలఁచిరి). తాని ఏతాని చాతుర్మాస్యాని=ఆ ఈ వక్ష్యమాణములైన వైశ్వదేవాది చాతుర్మాస్య ప్రకరములను,

అపశ్యన్=చూచిరి. తాని=ఆ చాతుర్మాస్యములను, నిరవపన్=నిర్వాపము చేసిరి (అనుష్ఠించిరి). తైరేవ=ఆ చాతుర్మాస్యములచేతనే, ఏషామ్=ఈ అసురులయొక్క, తామ్ ఊర్జమ్=సంవత్సర పర్యాప్తమైన భోజ్యమును, అవృఞ్జత=నశింపఁజేసిరి. తతః=అందువలన, దేవాः=దేవతలు, అభవన్=విజయులైరి. అసురాः=అసురులు, పరాऽభవన్=పరాభూతులైరి.'

తాత్పర్యము : అనంతర మిచట శ్రుతి దేవత లాచరించిన వ్యాపారమును చూపుచున్నది. దేవత లందఱు ఒకచోట కలసి ఈ విధముగ ఆలోచించిరి, ''మనము ఏ ఐశ్వర్యము నిప్పుడు పొంది ఉంటున్నామో, ఆ ఐశ్వర్యమును ఈ అసురులే పొందిరి. అందువలన సంవత్సరమున ఒక్క పర్యాయము భుజించి తృప్తి లగుచు, అసురులు మఱల సంవత్సర సమాప్తి పర్యంతము స్వ భోజన వ్యాపారము లేనందువలన, నిరంతరము యుద్ధము చేయుచు మమ్ము క్లేశపఱచుచున్నారు'' అని ఆలోచించి ఆ దేవతలు అసుర వినాశ హేతువులుగా ఈ వక్ష్యమాణములైన చాతుర్మాస్యములను చూచిరి. ఆ చాతుర్మాస్యములను నిర్వాపము చేసి ఆ దేవతలు ఆ నిరుక్తములైన చాతుర్మాస్యములచేతనే సంవత్సర పర్యాప్తమైన వారి భోజ్యమును నశింపఁజేసిరి. ఆ విధముగ అసురుల భోజ్యమును నశింపఁజేయుటవలన దేవతలు విజయులైరి. అసురులు పరాజయము నొందిరి.

4. మంత్రము : యద్యజతే । యామేవ దేవా ఊర్జమవారున్ధత । తాం తేనావరున్ధే । యత్పితృభ్యः కరోతి । యామేవ పితర ఊర్జమవారున్ధత । తాం తేనావరున్ధే । యదావసథే కన్యగ్ం హరన్తి । యామేవ మనుష్యా ఊర్జమవారున్ధత । తాం తేనావరున్ధే । యద్దక్షిణాం దదాతి (౪) । యామేవ పశవ ఊర్జమవారున్ధత । తాం తేనావరున్ధే । యచ్చాతుర్మాస్యైర్యజతే । యామేవాసురా ఊర్జమవారున్ధత । తాం తేనావరున్ధే । భవత్యాత్మనా । పరాऽస్య భ్రాతృవ్యో భవతి, ఇతి ।

అర్థము : (యజమానः=యజమానుఁడు,) యజతే యత్=దర్శపూర్ణమాస యాగముల ననుష్ఠించునో, దేవాः=దేవతలు, యామ్ ఊర్జమేవ=ఏ అన్నరూప రసవిశేషమునే, అవారున్ధత=పొందిరో, తామ్=ఆ అన్నరూప రసమును, తేన=ఆ దర్శపూర్ణమాసానుష్ఠానముచే, అవరున్ధే=దర్శపూర్ణమాస యాగకర్త, పొందుచున్నాఁడు. పితృభ్యः=పితృదేవతలకొఱకు, కరోతి యత్=పిండపిత్రయజ్ఞమును చేయునో (చేయువలెను), పితరः=పితృదేవతలు, యామ్ ఊర్జమేవ=ఏ అన్నరూప రసమునే, అవారున్ధత=పొందిరో, (అయమ్=ఈ పిండపిత్రయజ్ఞకర్త,) తేన=ఆ పిండపిత్రయజ్ఞముచే, తామేవ=ఆ అన్నరూప రసవిశేషమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

ఆవసథే=వైశ్వదేవాంతమైన అవసథమందు, అన్నమ్=అన్నమును, హరన్తి యత్=ఒసఁగినచో, (అన్నము నతిథుల కొసఁగవలెను), మనుష్యాः=మనుష్యులు, యామ్ ఊర్జమేవ=ఏ అన్నరూప రసమునే, అవారున్ధత=పొందిరో, అయమ్=అవసథమునందు అన్నదానముచే అతిథులను పూజించిన ఈ యజమానుఁడు, తేన=ఆ అవసథముచే, తామ్=ఆ అన్నరూప రసమును, అవరున్ధే=పొందుచున్నాఁడు. దక్షిణామ్=(అన్వాహార్యమును) గవాది దక్షిణను, దదాతి యత్=ఇచ్చినచో, పశవः=పశువులు, యామ్ ఊర్జమేవ=ఏ రస విశేషమునే, అవారున్ధత=పొందినవో, తామ్=దానిని, తేన=ఆ అన్వాహార్యముచే, అవరున్ధే=యజమానుఁడు పొందుచున్నాఁడు.

చాతుర్మాస్యాన్ యజతి యత్=యజమానుఁడు చాతుర్మాస్య యాగముల ననుష్ఠించినచో, (అనుష్ఠించవలెనని విధి.) అసురాः=అసురులు, యామ్ ఊర్జమేవ=సంవత్సర పర్యాప్తమైన అన్నరూప రసమునే, అవారున్ధత=పొందిరో, అయమ్=ఈ చాతుర్మాస్య కర్త, తేన=ఆ చాతుర్మాస్య యాగానుష్ఠానముచే, తామ్=ఆ ఫలమును, అవరున్ధే=పొందుచున్నాఁడు. (తతః=అందువలన, అయమ్=ఈ చాతుర్మాస్య కర్త,) ఆత్మనా=స్వయముగ,

భవతి=విజయవంతుఁ డగుచున్నాఁడు. అస్య=ఈ యజమానునియొక్క, భ్రాతృవ్యః=శత్రువు, పరాభవతి=పరాభూతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ విధముగ ఆఖ్యాయికచే చాతుర్మాస్యలయొక్క ప్రాశస్త్యమును చూపుటచే దర్శపూర్ణమాసాది ప్రశంసా పూర్వకముగ తత్తత్ప్రశంసను ప్రస్తావించి, శ్రుతి చర్మాది విధ్యనువాద పురస్సరముగ ఇచట చాతుర్మాస్యలను విధించుచున్నది.

యజమానుఁడు దర్శపూర్ణమాసయాగములను, పిండపిత్ర యజ్ఞమును అనుష్ఠించవలెను. వైశ్వదేవాంతమందు అన్నముచే అతిథులను పూజించవలెను. అన్వాహార్య గవాది రూప దక్షిణ నీయవలెను. ఆ యా కర్మలచే ఆ యా ఫలములను పొందుటచే దర్శపూర్ణమాసాదులు అనుష్ఠేయము లైనవిధముగనే, ఇచటఁ గూడ యజమానుఁడు ఫలప్రాప్తికై చాతుర్మాస్య యాగముల ననుష్ఠించవలెను. దానివలన యజమానుఁడు స్వయముగనే విజయవంతుఁ డగును. ఇతని శత్రువు పరాభూతుఁ డగును.

5. మంత్రము : విరాజో వా ఏషా విక్రాన్తిः । యచ్చాతుర్మాస్యాని । వైశ్వదేవేనాస్మిల్లోకే ప్రత్యతిష్ఠత్ । వరుణప్రఘాసై రన్తరిక్షే । సాకమేధై రముష్మిల్లోకే । ఏష హ్యత్వా వై తత్సర్వం భవతి । య ఏవం విద్వాగ్ం శ్చాతుర్మాస్యై ర్యజతే (౫), ఇతి ।

మనుష్యా అపశ్యం చమసం ఘృతస్య పూర్ణగ్ం స్వధామసురా అపశ్యం చమసం ఘృతస్య పూర్ణగ్ం స్వధామసురా

దదాత్యతిష్ఠచ్చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే చతుర్థ ప్రపాఠకే నవమోఽనువాకः ॥౯॥

అర్థము : చాతుర్మాస్యాని యత్=చాతుర్మాస్యములనునవి యేవి కలవో, ఏషా=ఇది, విరాజः=ప్రజాపతియొక్క, విక్రాన్తిः వై=లోకత్రయాక్రమణ సాధనముల విక్రాంతియే. (సः=ఆ ప్రజాపతి,) వైశ్వదేవేన=వైశ్వదేవపర్వముచే, అస్మిన్ లోకే=భూలోకమునందు, ప్రత్యతిష్ఠత్=ప్రతిష్ఠించెను. వరుణప్రఘాసైः=వరుణప్రఘాసము లనెడి పర్వముచే, అన్తరిక్షే=అంతరిక్ష లోకమునందు, ప్రత్యతిష్ఠత్=ప్రతిష్ఠించెను. సాకమేధైः=సాకమేధ పర్వముచే, అముష్మిన్ లోకే=ద్యులోకమునందు, ప్రత్యతిష్ఠత్=ప్రతిష్ఠించెను. యఃఁ=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, చాతుర్మాస్యైः యజతే=చాతుర్మాస్య యాగముచేయునో, ఏషః=ఇతఁడు, హ్యత్వాయై=చాతుర్మాస్యముల నాచరించియే, తత్సర్వమ్=ఆ సమస్తమును, భవతి=పొందినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : చాతుర్మాస్యవిధియందు తాత్పర్యమును చూపుటచే శ్రుతి మఱల ప్రశంసించుచున్నది. ప్రజాపతి చాతుర్మాస్యములను ననుష్ఠించియే పృథివ్యంతరిక్ష ద్యులోకములందు ప్రతిష్ఠ నొందెను. చాతుర్మాస్యములలో వైశ్వదేవ, వరుణప్రఘాస, సాకమేధము లనెడి మూఁడు పర్వములు కలవు. ప్రజాపతి అందు వైశ్వదేవ పర్వముచే భూ లోకమునందును, వరుణప్రఘాస పర్వముచే అంతరిక్షమందును, సాకమేధపర్వముచే ద్యులోకమందును ప్రతిష్ఠించెను. ఈ విధముగ తెలిసికొని చాతుర్మాస్యముల ననుష్ఠించిన యజమానుఁడు ప్రజాపతివలె ఆ సర్వమును పొందును.

నవమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే చతుర్థ ప్రపాఠకే

దశమోఽనువాకः

1. మంత్రము : అగ్నిర్వావ సంవత్సరः । ఆదిత్యः పరివత్సరः । చన్ద్రమా ఇదావత్సరः । వాయు రనువత్సరः, ఇతి ।

ఉపోద్ఘాతము : నవమానువాకమునందు చాతుర్మాస్యములు విహితము లైనవి. ఈ దశమానువాకమునందు అందలి విశేషమును విధించుటచై శ్రుతి ప్రస్తుతించుచున్నది.

అర్థము : అగ్నిः వావ=అగ్నియే, సంవత్సరः=సంవత్సర రూపుఁడు. ఆదిత్యः=అదిత్యుఁడు, పరివత్సరः= పరివత్సర రూపుఁడు. చన్ద్రమాः=చంద్రుఁడు, ఇదావత్సరः=ఇదావత్సర రూపుఁడు. వాయుः=వాయువు, అనువత్సరः=అనువత్సర రూపుఁడు.

తాత్పర్యము : ప్రభవాది షష్టి సంవత్సరములలో ఒక్కొక్క సంవత్సర పంచకము ఒక్కొక్క యుగము. ఆ యుగమునందు ఉంటున్న ఐదేసి సంవత్సరములకు క్రమముగ సంవత్సరము, పరివత్సరము, ఇదావత్సరము, అనువత్సరము, ఇద్వత్సరము అనునవి నామధేయములు. అగ్న్యాదులు సంవత్సరాది రూపులు. అనఁగా సంవత్సరాదుల నాలుగింటిని అభిమానించుటచే అగ్న్యాదులు క్రమముగ సంవత్సరాది రూపులని యర్థము. ఇచట అగ్న్యాదులను సంవత్సరాది స్వరూపులుగ శ్రుతి ప్రస్తుతించినది.

2. మంత్రము : యద్వైశ్వదేవేన యజతే । అగ్నిమేవ తత్సంవత్సర మాప్నోతి । తస్మాద్వైశ్వదేవేన యజమానः । సంవత్సరీణాగ్ం స్వస్తి

మాశాస్త ఇత్యాశాసీత; ఇతి ।

అర్థము : వైశ్వదేవేన యజతే యత్=చాతుర్మాస్యములందలి ప్రథమ పర్వమైన వైశ్వదేవ యాగమును చేయునో, (చేయవలెను.) తత్=ఆ వైశ్వదేవమువలన, సంవత్సరమ్ అగ్నిమేవ=సంవత్సర రూపుఁడైన అగ్నినే, ఆప్నోతి=వైశ్వదేవ కర్త పొందును. తస్మాత్=ఆ కారణమువలన, యజమానः=యజమానుఁడు, వైశ్వదేవేన=వైశ్వదేవముచే, ''సంవత్సరీణాగ్ం స్వస్తి మాశాస్తే''=''సంవత్సరీణాం స్వస్తి మాశాస్తే'' అను మంత్రభాగమును ఆశాసీత=పఠించవలెను.

తాత్పర్యము : యజమానుఁడు చాతుర్మాస్యములందలి వైశ్వదేవ పర్వము ననుష్ఠించవలెను. ఆ వైశ్వదేవానుష్ఠానముచే నతఁడు సంవత్సర రూపుఁడైన అగ్నినే పొందును. ఆ కారణమువలన యజమానుఁడు వైశ్వదేవానుష్ఠాన సమయమున ''సంవత్సరీణాగ్ం స్వస్తి మాశాస్తే దివ్యం ధామాఽఽశాస్తే'' అను సూక్తవాకమునందలి '' సంవత్సరీణాగ్ం స్వస్తి మాశాస్తే'' అను వాక్యమును పఠించవలెను. ఇచట వైశ్వదేవ రూప కర్మమందు సంవత్సర స్వరూపాగ్ని ప్రతిపాదన పురస్సరముగ ఒకానొక మంత్రవిశేషము విధించఁబడినది.

3. మంత్రము : యద్వరుణప్రఘాసై ర్యజతే । అదిత్యమేవ తత్పరివత్సర మాప్నోతి (౧) । తస్మాద్వరుణప్రఘాసై ర్యజమానः ।

పరివత్సరీణాగ్ం స్వస్తి మాశాస్త ఇత్యాశాసీత । యత్కామేధై ర్యజతే । చన్ద్రమసమేవ తదిదావత్సర మాప్నోతి ।

తస్మాత్కామేధై ర్యజమానः । ఇదావత్సరీణాగ్ం స్వస్తి మాశాస్త ఇత్యాశాసీత, ఇతి ।

అర్థము : వరుణప్రఘాసైः యజతే యత్=వరుణప్రఘాస పర్వానుష్ఠానము చేసినచో, (చేయవలెనని విధి.) తత్=ఆ వరుణప్రఘాసానుష్ఠానముచే, పరివత్సరమ్ అదిత్యమేవ=పరివత్సర స్వరూపుఁడైన అదిత్యునే, (సః=ఆ వరుణప్రఘాస యాగ కర్త,)

ఆప్నోతి=పొందుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, యజమానః=యజమానుఁడు, వరుణప్రఘాసైః=వరుణ ప్రఘాసములచే, ''పరివత్సరీణాగ్ం స్వస్తి మాశాస్తే'' ఇతి='పరివత్సరీణాగ్ం స్వస్తి మాశాస్తే' అను మంత్ర భాగమును, ఆశాసీత=పఠించవలెను. సాకమేధైః యజతే యత్=సాకమేధ పర్వానుష్ఠానము చేసినచో, (చేయవలెనని విధి) తత్=ఆ సాకమేధానుష్ఠానమువలన, (సః=ఆ యజమానుఁడు,) ఇదావత్సరం చన్ద్రమసమేవ=ఇదావత్సర స్వరూప చంద్రుని, ఆప్నోతి=పొందుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, యజమానః=యజమానుఁడు, సాకమేధైః=సాకమేధము లచే, ''ఇదావత్సరీణాగ్ం స్వస్తి మాశాస్తే'' ఇతి=''ఇదావత్సరీణాం స్వస్తి మాశాస్తే'' అను మంత్రభాగమును, ఆశాసీత=పఠించవలెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి ద్వితీయ తృతీయ పర్వములైన పరివత్సరేదావత్సర స్వరూపులైన ఆదిత్య చంద్రమసులయొక్క ప్రతిపాదనము చేయుచు యథాక్రమముగ మంత్రవిశేషములను విధించినది. తాత్పర్యము సులభము.

4. మంత్రము : **యత్పితృయజ్ఞేన యజతే । దేవానేవ తదన్వవస్యతి, ఇతి ।**

అర్థము : పితృయజ్ఞేన యజతే యత్=పితృయజ్ఞము ననుష్ఠించుచో, (అనుష్ఠించవలెనని విధి.) తత్=ఆ పితృయజ్ఞముచేత, (సః=ఆ పితృయజ్ఞకర్త,) దేవానేవ=పితృమదృష్టవిశేషణ యుక్త సోమాది దేవతలనే, అన్వవస్యతి=అనుక్రమముగ సంతోషపఱిచినవాఁ డగును.

తాత్పర్యము : ఇంతవఱకు శ్రుతి చాతుర్మాస్యావయవ రూపములైన వైశ్వదేవాదులగు పర్వములను మూఁడింటిని, తదీయ మంత్ర విశేషములను విధించి, తదవయవ రూపమైన మహాపితృయజ్ఞమును విధించుచున్నది. వైశ్వదేవాది పర్వముల ననుష్ఠించిన యజమానుఁడు తదవయవరూపమైన మహాపితృయజ్ఞము ననుష్ఠించవలెను. అతఁడు ఆ మహాపితృయజ్ఞమునే పితృమదృష్టవిశేషణ యుక్తులైన సోమాది దేవతలనే అనుక్రమముగ సంతోషపఱిచినవాఁ డగును.

5. మంత్రము : **అథ వా అస్య వాయుశ్చానువత్సరశ్చాప్రీతా వృచ్ఛిష్యేతే । యన్మునాసీరీయేణ యజతే (౨) । వాయుమేవ తదనువత్సరమాప్నోతి । తస్మాన్మునాసీరీయేణ యజమానః । అనువత్సరీణాగ్ం స్వస్తి మాశాస్త ఇత్యాశాసీత, ఇతి ।**

అర్థము : అథ=అప్పుడు, అస్య=ఈ యజమానునియొక్క, అనువత్సరః=అనువత్సర కాలము, వాయుశ్చ=తదభిమానియైన వాయువును, అప్రీతౌ=తృప్తులు కానివారై, ఉచ్ఛిష్యేతే=అవశిష్టులగుచున్నారు. మునాసీరీయేణ యజతే యత్=మునాసీరీయ మనెడి నాల్గవ పర్వము ననుష్ఠించుచో, (అనుష్ఠించవలెనని విధి.) తత్=ఆ మునాసీరీయముచేత, అనువత్సరం వాయుమేవ=అనువత్సర స్వరూపుఁడైన వాయువునే, (సః=ఆ మునాసీరీయ పర్వకర్త,) ఆప్నోతి=పొందుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, యజమానః=యజమానుఁడు, మునాసీరీయేణ=మునాసీరీయ పర్వముచే, ''అనువత్సరీణాగ్ం స్వస్తి మాశాస్తే'' ఇతి='అనువత్సరీణాగ్ం స్వస్తి మాశాస్తే' అను మంత్రభాగమును, ఆశాస్తే=పఠించవలెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి చతుర్థ పర్వమునందు అనువత్సర రూప వాయు ప్రాప్తి ప్రతిపాదన పురస్సరముగ మంత్రవిశేషమును విధించుచున్నది. పూర్వోక్తములైన వైశ్వదేవాది పర్వముల ననుష్ఠించినప్పుడు అనువత్సర కాలము, తదభిమాని యైన వాయువును మాత్రమే అత్యల్పులై మిగులుచున్నారు. అందుచే యజమానుఁడు చాతుర్మాస్యావయవమైన మునాసీరీయ మనెడి నాల్గవ పర్వము ననుష్ఠించవలెను. ఆ మునాసీరీయముచే తదనుష్ఠిత అనువత్సర రూప వాయువునే పొందును. ఆ కారణమువలన యజమానుఁడు మునాసీరీయ పర్వమునందు 'అనువత్సరీణాగ్ం స్వస్తి మాశాస్తే' అను మంత్రభాగమును పఠించవలెను.

6. మంత్రము : **సంవత్సరం వా ఏష ఈప్సతీత్యాహుః । యశ్చాతుర్మాస్యైర్యజత ఇతి । ఏష హ వై సంవత్సరమాప్నోతి । య ఏవం విద్వాగ్ంశ్చాతుర్మాస్యైర్యజతే, ఇతి ।**

అర్థము : యః=ఏ పురుషుఁడు, చాతుర్మాస్యైః యజతే=చాతుర్మాస్య యాగము ననుష్ఠించుచున్నాఁడో, ఏషః=ఈ పురుషుఁడు, సంవత్సరంవై=సంవత్సరాభిమానియైన ప్రజాపతినే, ఈప్సతీతి=పొందఁగోరుచున్నాఁడని, ఇతి=ఈ విధముగ, ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, చాతుర్మాస్యైః యజతే=చాతుర్మాస్య యాగము ననుష్ఠించుచున్నాఁడో, ఏషః=ఇతఁడు, సంవత్సరం హ వై=సంవత్సరాభిమానియైన ప్రజాపతినే, ఆప్నోతి హ=పొందుచున్నాఁడు కదా!

తాత్పర్యము : ఇచట పర్వచతుష్టయాత్మకమైన చాతుర్మాస్య యాగమును శ్రుతి ప్రశంసించుచున్నది. పర్వచతుష్టయోపేతమైన చాతుర్మాస్య యాగము ననుష్ఠించునట్టి పురుషుఁడు సంవత్సరాభిమానియైన ప్రజాపతినే పొందఁగోరుచున్నాఁడని అభిజ్ఞులు చెప్పుచున్నారు. ఈవిధముగఁ దెలిసికొని పర్వచతుష్టయోపేతమైన చాతుర్మాస్యయాగము ననుష్ఠించునట్టి పురుషుఁడు సంవత్సరాభిమాని యగు ప్రజాపతినే పొందుచున్నాఁడు కదా! అందువలన ఆ చాతుర్మాస్యయాజి సంవత్సరాభిమానిత్వమును పొందును.

7. మంత్రము : **విశ్వే దేవాః సమజయన్త । తే కమగ్నిమేవాయజన్త । త ఏతం లోకమజయన్ (౩) । యస్మిన్నగ్నిః । యద్వైశ్వదేవేన యజతే । ఏతమేవ లోకం జయతి । యస్మిన్నగ్నిః । అగ్నేరేవ సాయుజ్యముపైతి, ఇతి ।**

అర్థము : విశ్వే దేవాః=విశ్వేదేవత లనెడి గణదేవతలు, సమజయన్త=బాగుగ యజించుటకై ఉద్యుక్తులైరి. తే=ఆ విశ్వేదేవతలు, అగ్నిమేవ=అగ్నినే, అజయన్త=యజించిరి. యస్మిన్=ఏ లోకమునందు, అగ్నిః=అగ్ని, అస్తి=కలఁడో, తే=ఆ విశ్వేదేవతలు, తం లోకమ్=ఆ లోకమును, అజయన్=జయించిరి (పొందిరి). వైశ్వదేవేన యజతే యత్=వైశ్వదేవ యాగము ననుష్ఠించుచో, యస్మిన్=ఏ లోకమందు, అగ్నిః=అగ్ని, అస్తి=కలఁడో, ఏతం లోకమేవ=ఈ అగ్ని యుండు లోకమునే, జయతి=జయించుచున్నాఁడు (పొందుచున్నాఁడు). అగ్నేః=అగ్నియొక్క, సాయుజ్యమ్=సహావస్థానమును, ఉపైతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : శ్రుతి యిచట వైశ్వదేవ కర్మను ప్రశంసించుచున్నది. విశ్వేదేవత అనువారు దేవగణమునకు చెందినవారు. ఆ విశ్వేదేవతలు అగ్నినే యజించి, ఆ అగ్ని యుండునట్టి లోకమును పొందిరి. కనుక వైశ్వదేవ యాగము ననుష్ఠించునట్టి పురుషుఁడు అగ్ని ఉండునట్టి లోకమును పొంది ఆ అగ్నియొక్క సాయుజ్యమును సహావస్థానమును పొందును.

8. మంత్రము : **యదా వైశ్వదేవేన యజతే । అథ సంవత్సరస్య గృహపతిమాప్నోతి । యదా సంవత్సరస్య గృహపతిమాప్నోతి । అథ సహస్రయాజినమాప్నోతి । యదా సహస్రయాజినమాప్నోతి (౪) । అథ గృహమేధినమాప్నోతి । యదా గృహమేధినమాప్నోతి । అథాగ్నిర్ఋధ్నోతి । యదాగ్నిర్ఋధ్నోతి । అథ గౌర్ఋధ్నోతి । ఏషా వై వైశ్వదేవస్య మాత్రా । ఏతద్యా ఏతేషా మవమమ్ । అతో కతో వా ఉత్తరాణి శ్రేయాగ్ంసి భవన్తి । యదిశ్వే దేవాః సమయజన్త । తద్వైశ్వదేవస్య వైశ్వదేవత్వమ్ (౫), ఇతి ।**

అర్థము : యదా=ఎప్పుడు, వైశ్వదేవేన యజతే=వైశ్వదేవ యాగము చేయుచున్నాఁడో, అథ=అప్పుడు, (సః=ఆ వైశ్వదేవ కర్త,) సంవత్సరస్య=సంవత్సర నామకమైన గవామయన సత్ర (యాగ)మునకు యజమానుఁడైన, గృహపతిమ్=గృహపతిని, ఆప్నోతి=పొందుచున్నాఁడు. యదా=ఎప్పుడు, సంవత్సరస్య=సంవత్సర యాగముయొక్క, గృహపతిమ్=గృహపతిని, ఆప్నోతి=పొందుచున్నాఁడో, అథ=అప్పుడు, సహస్రయాజినమ్=సహస్ర దక్షిణా యుక్తమైన అగ్న్యాధేయాదికముచే యజమానుఁడైన సహస్రయాజిని, ఆప్నోతి=పొందుచున్నాఁడు. యదా=ఎప్పుడు, సహస్రయాజినమ్=సహస్రయాజిని,

ఆప్నోతి=పొందుచున్నాఁడో, అథ=అప్పుడు, గృహమేధినమ్=శ్రుతి స్మృత్యుదిత గార్హస్థ్యము ననుష్ఠించుచున్న గృహమేధిని, ఆప్నోతి=పొందుచున్నాఁడు.

యదా=ఎప్పుడు, గృహమేధినమ్=గృహమేధిని, ఆప్నోతి=పొందుచున్నాఁడో, అథ=అప్పుడు, అగ్నిః=అగ్నిదేవుఁడు, భవతి=అగుచున్నాఁడు. యదా=ఎప్పుడు, అగ్నిః=అగ్నిదేవుఁడు, భవతి=అగుచున్నాఁడో, అథ=అప్పుడు, గార్హపత్యాగ్ని గవాభిమానియగు ఒకానొక దేవుఁడు, భవతి=అగుచున్నాఁడు. ఏషా వై=ఇదియే, వైశ్వదేవస్య=వైశ్వదేవ పర్వమునొక్క మాత్రా=ఫలప్రస్తి. (ఫలముయొక్క పీర్పాటు. ఇదియే ఫలమని యర్థము.) ఏతత్ వై=ఈ వైశ్వదేవ పర్వ ఫలము కాగా ఏతేషామ్=ఈ ఇతర పర్వ ఫలములలో, అవమమ్=అత్యల్పము. అతః అతః=ఈ ఒక్కొక్క పర్వఫలమునంచి, ఉత్తరాణి వై=ఉత్తరోత్తర పర్వఫలములే, శ్రేయాంసి=అత్యంత ప్రశస్తములు, భవన్తి=అగుచున్నవి. తత్=వ్రోవ్వేవతలు దీని సర్వమును బాగుగ అనుష్ఠించుటవలన, వైశ్వదేవస్య=వైశ్వదేవ పర్వమునకు, వైశ్వదేవత్వమ్=వైశ్వదేవ నామము సంభవిస్తున్నది.

తాత్పర్యము : మఱల ఇచట శ్రుతి వైశ్వదేవమును ప్రకారాంతరమున ప్రశంసించుచున్నది. సంవత్సరాఖ్యమైన గవామయన సత్రయాగము ననుష్ఠించిన యజమానుఁడు యజమానులలో ముఖ్య గృహపతి. సహస్ర దక్షిణా యుక్తమైన అగ్నిష్టోమాది వరుసచే యజ్ఞ సహస్రయాజి యగును. అతఁ డొకఁడు శ్రుతి స్మృత్యుదిత గార్హస్థ్యానుష్ఠాయి గృహపతి యగును. ఈ గృహపత్యాదులు మనుష్యులలో శ్రేష్ఠులు. వైశ్వదేవము ననుష్ఠించినవాడు ఆయజ్వ గృహపతి, సహస్రయాజి గృహమేధి, అగ్నిదేవ, గవాభిమాని దేవతల మహిమచే యోగ్యుఁడగును. ఈ ఫలప్రస్తి వైశ్వదేవ పర్వమునకు ఇతరమైనది. అనఁగా వైశ్వదేవ పర్వమున కీమాత్రమే ఫలమని యర్థము. ఈ వైశ్వదేవ పర్వముయొక్క ఫలము ఇతర పర్వముల ఫలములలో అత్యల్ప మైనది. ఇందు పూర్వ పర్వముల ఫలములకంటె ఉత్తరోత్తర పర్వముల ఫలములు అత్యధిక ప్రశస్తములు. వ్రోవ్వేవతలు ఈ సర్వమును బాగుగ అనుష్ఠించుటవలన దీనికి వైశ్వదేవ మనెడి నామధేయ మేర్పడినది.

9. మంత్రము : **అథా ऽऽదిత్యే వరుణꣳ రాజానం వరుణప్రఘాసై రయజత। స ఏతం లోక మజయత్। యస్మిన్నాదిత్యః। యద్యదిత్యే ప్రఘాసై ర్యజతే। ఏతమేవ లోకం జయతి। యస్మిన్నాదిత్యః। ఆదిత్యస్యైవ సాయుజ్యముపైతి। యదాదిత్యే వరుణꣳ రాజానం వరుణప్రఘాసై రయజత। తద్వరుణప్రఘాసానాం వరుణప్రఘాసత్వమ్, ఇతి।**

అర్థము : అథ=అనంతరము, ఆదిత్యే=ఆదిత్యుఁడు, వరుణం రాజానమ్=వరుణరాజును, వరుణప్రఘాసైః=వరుణప్రఘాసములనెడి హవిర్విశేషములచే, అయజత=యజించెను (పూజించెను). యస్మిన్=ఏ లోకమునందు, ఆదిత్యః=ఆదిత్యుఁడు, అస్తి=కలఁడో, ఏతం లోకమేవ=ఈ ఆదిత్య లోకమునే, సః=ఆ ఆదిత్యుఁడు, అజయత్=జయించెను (పొందెను) వరుణప్రఘాసైః=వరుణప్రఘాస హవిస్సులచే, యజతే యత్=యజించుచో, అదిత్యః=ఆదిత్యుఁడు, యస్మిన్=ఏ లోకమునందు, అస్తి=కలఁడో, సః=ఆ వరుణప్రఘాసములచే యజించిన యజమానుఁడు, ఏతం లోకమేవ=ఈ ఆదిత్య లోకమునే, జయతి=జయించును (పొందును). అదిత్యస్య=ఆదిత్యునియొక్క, సాయుజ్యమేవ=సహావస్థానమునే, ఉపైతి=పొందును. యత్=ఏ కారణమువలన, ఆదిత్యః=ఆదిత్యుఁడు, వరుణం రాజానమ్=వరుణ రాజును, వరుణప్రఘాసైః=వరుణప్రఘాస హవిర్విశేషములచే, అయజత=యజించెనో తత్=ఆ కారణమువలన, వరుణప్రఘాసానామ్= వరుణప్రఘాస హవిస్సులకు, వరుణప్రఘాస నామము, నిష్పన్నమ్=నిష్పన్నమైనది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ద్వితీయమైన వరుణప్రఘాస పర్వమును ప్రశంసించుచున్నది. ప్రకృష్టాః ఘాసాః - భక్ష్యవిశేషాః యేషు హవిర్విశేషేషు, తే ప్రఘాసాః, వరుణస్య ప్రఘాసాః, వరుణప్రఘాసాః- ప్రకృష్టమైన పోట్టలురు సంబంధించిన ఘాసము కల హవిర్విశేషములు ప్రఘాసములు. అవి వరుణపాశ విమోకమునకై అనుష్ఠేయమానములగుటచే వరుణప్రఘాసము అనఁబడుచున్నవి. వ్రోవ్వేవతలకు పీమ్మట అదిత్యుఁడు వరుణప్రఘాసములనెడి హవిస్సులచే

వరుణరాజును యజించి తాను ఱప్పుడు ఉంటున్న లోకమును పొందెను. ఈ విధముగ ఇతర పురుషుఁడు కూడ వరుణప్రఘాసములచే వరుణుని యజించినో ఆదిత్య లోకమును పొంది ఆ ఆదిత్యునియొక్క సహావస్థానమును (సాయుజ్యమును) పొందును. ఆదిత్యుఁడు వరుణు నుద్దేశించి యజింపఁబడుటవలన వరుణప్రఘాస నామము సిద్ధించినది.

10. మంత్రము : **అథ సోమో రాజా ఛన్దాꣳసి సాకమేధై రయజత (౬)। స ఏతం లోక మజయత్। యస్మిꣳశ్చన్ద్రమా విభాతి। యత్సాకమేధై ర్యజతే। ఏతమేవ లోకం జయతి। యస్మిꣳశ్చన్ద్రమా విభాతి। చన్ద్రమస ఏవ సాయుజ్య ముపైతి। సోమో వై చన్ద్రమాः। ఏష హ త్వై సాకాత్సోమం భక్షయతి। య ఏవం విద్వాన్త్సాకమేధై ర్యజతే। యత్సోమశ్చ రాజా ఛన్దాꣳసి చ సమైధన్త (౭)। తత్సాకమేధానాꣳ సాకమేధత్వమ్, ఇతి।**

అర్థము : అథ=అనంతరము, సోమః రాజా=సోమరాజు (ఓషధిరాజైన సోమలతా విశేషము), సాకమేధైః=సాకమేధ నామక హవిర్విశేషములచే, ఛన్దాంసి=ఛందోదేవతలను, అయజత=యజించెను (పూజించెను). యస్మిన్=ఏ లోకమందు, చన్ద్రమాः=చంద్రుఁడు, విభాతి=ప్రకాశించుచుండెనో, ఏతం లోకమ్=ఈ చంద్రలోకమును, సః=ఆ సోమరాజు, అజయత్=జయించెను (పొందెను). సాకమేధైః=సాకమేధ హవిస్సులచే, యజతే యత్=యజించుచో, యస్మిన్=ఏ లోకమందు, చన్ద్రమాः=చంద్రుఁడు, విభాతి=ప్రకాశించుచున్నాఁడో, సః=ఆ సాకమేధయాజి, ఏతం లోకమేవ=ఈ చంద్రలోకమునే, జయతి=పొందును. చన్ద్రమసः=చంద్రునియొక్క, సాయుజ్యమేవ=సహావస్థానమునే, ఉపైతి=పొందును. సోమः వై=సోమరాజే, చన్ద్రమాः=చంద్రుఁడు.

యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, సాకమేధైః=సాకమేధ హవిస్సులచే, యజతే=యజించుచున్నాఁడో, ఏషః వై=ఈ సాకమేధ యాజియే, సాకాత్=కాలవ్యవధానము లేకుండ, సోమమ్=సోమరాజును (సోమమును), భక్షయతి హ=సోమయాగము చేసి భక్షించుచున్నాఁడు కదా! యత్=ఏ కారణమువలన, ఛన్దాంసి చ=ఛందోదేవతలును, సోమः రాజా చ=సోమరాజును, సమైధన్త=పూజ్య పూజక భావముచే కలసి వృద్ధి నొందిరో, తత్=ఆ కారణమువలన, సాకమేధానామ్=సాకమేధ హవిస్సులకు, సాకమేధ నామము సంపన్నమైనది.

ప్రశ్నము : ఇచట శ్రుతి తృతీయమైన సాకమేధ పర్వమును ప్రశంసించుచున్నది. అదిత్యునకు పీమ్మట సోమరాజు ఛందోదేవతలను సాకమేధ నామకములైన హవిర్విశేషములచే పూజించి ఱప్పుడు చంద్రుఁడు ప్రకాశించుచు ఉన్నట్టి చంద్ర లోకమును పొందెను. ఈ విధముగ ఇతరుఁడు కూడ సాకమేధ హవిస్సులచే ఛందోదేవతలను పూజించినచో, చంద్ర లోకమును జయించి చంద్రునియొక్క సాయుజ్యమును పొందును. చంద్రుఁడు ఏతదభిమానియగుటవలన ఈ సోమరాజే చంద్రుఁడు. కావున చంద్రుని యనుగ్రహమువలననే కాలవ్యవధానము లేకుండ సాకమేధయాజి సోమయాగమును చేసి సోమమును భక్షించుచున్నాఁడు కదా! ఈ యజ్ఞమునందు పూజ్యపూజక భావముచే ఛందోదేవతలును సోమరాజును కలసి వృద్ధి నొందిరి కనుక "సాకమే ధేధస్తే- వర్ధన్తే హవిర్విశేషైः" అను వ్యుత్పత్తిచే ఆ హవిస్సులకు సాకమేధ నామము సంపన్న మైనది.

11. మంత్రము : **అథర్తవः పితరः ప్రజాపతిం పితరం పిత్రయజ్ఞేనాయజన్త। త ఏతం లోక మజయన్। యస్మిన్నృతవः। యత్పిత్రయజ్ఞేన యజతే। ఏతమేవ లోకం జయతి। యస్మిన్నృతవः। ఋతూనామేవ సాయుజ్య ముపైతి। యదృతవः। పితరः ప్రజాపతిం పితరం పిత్రయజ్ఞేనాయజన్త। తత్పిత్రయజ్ఞస్య పిత్రయజ్ఞత్వమ్ (౮), ఇతి।**

అర్థము : అథ=అనంతరము, పితరః=ప్రాణులకు పితరులైన, ఋతవః=ఋతుదేవతలు, పితరమ్=ఋతువులకు పితయైన, ప్రజాపతిమ్=ప్రజాపతిని, పిత్యయజ్ఞేన=పిత్యయజ్ఞముచే, అయజన్త=పూజించిరి. యస్మిన్=ఏ లోకమునందు, ఋతవః=ఋతుదేవతలు, సన్తి=కలరో, తే=ఆ ఋతుదేవతలు, ఏతం లోకమ్=ఈ ఋతులోకమును, అజయన్=జయించిరి (పొందిరి). పిత్యయజ్ఞేన=పిత్యయజ్ఞముచే, యజతే యత్=ప్రజాపతిని పూజించుచో, ఋతవః, సన్తి.సః=ఆ పిత్యయజ్ఞకర్త, ఏతం లోకమేవ=ఈ ఋతులోకమునే, జయతి=పొందును. ఋతూనామ్=ఋతుదేవతలయొక్క, సాయుజ్యమేవ=సహావస్థానమునే, ఉపైతి=పొందును. యత్=ఏ కారణమువలన, పితరః=ప్రాణులకు పితరులైన, ఋతవః=ఋతుదేవతలు, పితరమ్=ఋతువులకు పితయైన, ప్రజాపతిమ్=ప్రజాపతిని, అయజన్త=పూజించిరో, తత=ఆ కారణమువలన, పిత్యయజ్ఞస్య=పిత్యయజ్ఞమునకు, పిత్యయజ్ఞత్వమ్=పిత్యయజ్ఞత్వము సంపన్న మైనది.

తాత్పర్యము : ఇచట శ్రుతి పిత్యయజ్ఞమును ప్రశంసించుచున్నది. సాకమేధ పర్యానంతరము ప్రాణులకు పితరులైన ఋతుదేవతలు ఋతువులకు పితయైన ప్రజాపతిని పిత్యయజ్ఞముచే పూజించిరి. ప్రాణ్యుత్పత్తి కాలాధీన మగుచున్నారు. ఆ ఋతుదేవతలు ఇప్పుడు ఉంటున్న లోకమునే పిత్యయజ్ఞముచే పొందిరి. ఇతరుడు కూడ పిత్యయజ్ఞముచే ప్రజాపతిని యజించినచో, అతడు ఆ పిత్యయజ్ఞముచే ఋతులోకమును పొందును. ప్రాణులకు పితరులైన ఋతుదేవతలు తమకు పితయైన ప్రజాపతిని పిత్యయజ్ఞముచే యజించుటవలన ఆ యజ్ఞమునకు పిత్యయజ్ఞమనెడి నామము సంపన్నమైనది. లేదా - ప్రజాపత్యాక్యులైన పిత ఈ యజ్ఞముచే యజింపఁబడుటవలన పిత్యయజ్ఞమనెడి నామము వీర్పడినది. పిత్యకర్తృక మగుటచేఁగాని పిత్యసంబంధియైన యజ్ఞమని అర్థము.

12. మంత్రము : **అథౌషధయ ఇమం దేవం త్ర్యమ్బకై రయజన్త ప్రథేమహీతి । తతో వై తా అప్రథన్త । య ఏవం విద్వాగ్ం స్త్ర్యమ్బకై ర్యజతే । ప్రథతే ప్రజయా పశుభిఃఇతి ।**

అర్థము : అథ=అనంతరము, ఓషధయః=ఓషధి దేవతలు, (వయం) ''ప్రథేమహి'' ఇతి='మేము విస్తరింతుము గాక' అని, త్ర్యమ్బకైః=త్ర్యంబక నామక హవిర్విశేషములచే, ఇమం దేవమ్=ఈ రుద్రదేవుని, అయజన్త=పూజించిరి. ఈ యజ్ఞమువలననే, తాః=ఆ ఓషధి దేవతలు, అప్రథన్త=విస్తరించిరి. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, త్ర్యమ్బకైః=త్ర్యంబక హవిస్సులచే, యజతే=రుద్ర దేవుని యజించునో, సః=అట్టి, ప్రజయా=సంతానముచేత, పశుభిఃపశువులచేతను, ప్రథతే=విస్తరించును.

తాత్పర్యము : ఇచట శ్రుతి త్ర్యంబక హవిస్సులను ప్రశంసించుచున్నది. పిత్యయజ్ఞానంతరము ఓషధి దేవతలు తాము విస్తరింపఁగోరి భావించి త్ర్యంబక నామకములైన హవిస్సులచే ఈ రుద్రదేవుని యజించిరి. ఆ ఓషధి దేవతలు ఆ యాగముచేతనే విస్తరించిరి. ఈ విధముగ తెలిసికొని త్ర్యంబక హవిస్సులచే రుద్రదేవుని పూజించిన యతఁడు సంతానమునను పశువులచేతను విస్తరిల్లును.

13. మంత్రము : **అథ వాయుఃపరమేష్ఠినగ్ం శునాసీరీయేణాయజత । స ఏతం లోకమజయత్ । యస్మిన్వాయుఃయమ్భవాసీరీయేణ యజతే । ఏతమేవ లోకం జయతి । యస్మిన్వాయుః (ఴ) । వాయోరేవ సాయుజ్య ముపైతి, ఇతి ।**

అర్థము : అథ=అనంతరము, వాయుఃవాయు దేవుఁడు, పరమేష్ఠినమ్=బ్రహ్మను, శునాసీరీయేణ=శునాసీరీయ మనెడి పర్వముచే, అయజత=యజించెను. యస్మిన్= ఏ లోకమునందు, వాయుఃవాయువు, అస్తి (ఉన్నచో) కలఁడో, వాయువు, ఏతం లోకమ్=ఈ వాయులోకమును, అజయత్=జయించెను. శునాసీరీయేణ=శునాసీరీయ పర్వముచే,

యజతే యత్=యజించుచో, యస్మిన్, వాయుఃఅస్తి. (సఃఆ శునాసీరీయ యాజి,) ఏతం లోకమేవ=ఈ వాయులోకమునే, జయతి=జయించును. వాయోఃవాయువుయొక్క, సాయుజ్యమేవ=సహావస్థానమునే, ఉపైతి=పొందును.

తాత్పర్యము : ఇచట శ్రుతి చతుర్థమైన శునాసీరీయ పర్వమును ప్రశంసించుచున్నది. వాయువు నాల్గవదైన శునాసీరీయ పర్వముచే పరమేష్ఠి నారాధించి ఛప్పుడు తాను ఉన్నఋవంటి (వాయు) లోకమును పొందెను. ఈ విధముగ ఇతరుఁడు కూడ శునాసీరీయ పర్వముచే పరమేష్ఠి నారాధించినచో, అతఁడు వాయులోకమును పొంది వాయువుయొక్క సాయుజ్యమునే పొందును. ''ఇన్ద్రాయ శునాసీరయ పురోడాశ మష్టాకపాలమ్'' అను శ్రుతి శునాసీర సంబంధమును చెప్పుటవలన ఈ చతుర్థ పర్వమునకు శునాసీరీయత్వము సంపన్న మైనది.

వైశ్వదేవము ''అగ్నేయ మష్టాకపాలమ్'' అను అనువాకముచే నిరూపితము. వరుణప్రఘాస హవిస్సులు ''బార్హస్పత్య మేకాదశకపాలం మారుతీ మామిక్షామ్ ''అను అనువాకముచే నిరూపితములు. సాకమేధ హవిస్సులు ''అగ్నయేఽనీకవతే పురోడాశ మష్టాకపాలం నిర్వపతి'' అను అనువాకముచే నిరూపితములు. పిత్యయజ్ఞము ''సోమాయ పిత్యమతే పురోడాశగ్ం షట్కపాలమ్'' అను అనువాకముచే నిరూపితము. త్ర్యంబక హవిస్సులు ''ప్రతిపూరుష మేక కపాలాన్నిర్వపతి'' అను అనువాకముచే నిరూపితములు. శునాసీరీయము ''బార్హస్పత్యం ద్వాదశకపాలం వైశ్వదేవం చరుమ్'' అను అనువాకముచే నిరూపితము. ఈ శునాసీరీయముతోఁ గూడ నాలుగు పర్వములు నాలుగు నాలుగు మాసములందు నిష్పాద్యము లగుటవలన చాతుర్మాస్యములని చెప్పఁబడుచున్నవి.

14. మంత్రము : **బ్రహ్మవాదినో వదన్తి । ప్ర చాతుర్మాస్యయాజీ మీయతా3 న ప్రమీయతా3 ఇతి । జీవన్వా ఏష ఋతూ నప్యేతి యది వసన్తే ప్రమీయతే । వసన్తే భవతి । యది గ్రీష్మే గ్రీష్మః । యది వర్షాసు వర్షాః । యది శరది శరత్ । యది హేమన్తేమన్తః । ఋతుర్భూత్వా సంవత్సర మప్యేతి । సంవత్సరః ప్రజాపతిః । ప్రజాపతి ర్వైసహ (౧౦), ఇతి ।**

పరివత్సర మాప్నోతి శునాసీరీయేణ యజతే ऽజయన్సహస్రయాజిన మాప్నోతి వైశ్వదేవత్వగ్ం సాక్షమేధైరయజత సమైధన్త పిత్యయజ్ఞత్వం జయతి యస్మిన్న్యాయు ర్హేమన్త స్త్రీణి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే చతుర్థ ప్రపాఠకే దశమో ऽనువాకః ॥ ౧౦ ॥

ఉభయే యువగ్ం సురా మముదస్థాన్వై యస్య ప్రాతఃసవన మేకోఽసుర్యం పవమానః ప్రజా వై సత్రమాసతాగ్నిర్వావ సంవత్సరో దశ । ఉభయే వా ఉదస్థా త్సర్వాభి ర్ఋధ్యతోఽత్র వావ బ్రాహ్మణేష్వథ గృహమేధినగ్ం షట్షష్టిఃఉభయే వా వైషః ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

అర్థము : చాతుర్మాస్యయాజీ=చాతుర్మాస్య యాగ కర్త, ప్రమీయతా 3!=ఫలావస్థనుండి, ప్రమీయతా3?=మరణించునా!, న ప్రమీయతా 3?=మరణించఁడా?, ఇతి=అని, బ్రహ్మవాదినఃమంత్రజ్ఞులు, వదన్తి=ప్రశ్నించుచున్నారు. ఏషఃచాతుర్మాస్యయాజి, జీవన్వైజీవించుచునే, ఋతూన్=ఋతుదేవతలను, అప్యేతి=పొందుచున్నాఁడు. వసన్తే=వసంత ఋతుదేవతా దేహము, ప్రమీయతే యది=పతన మగుచో, వసన్తఃవసంత ఋతుదేవతా దేహము,

భవతి=అంపరితమై ఉండును. గ్రీష్మో యది=గ్రీష్మ ఋతువునందైనచో, గ్రీష్మః=గ్రీష్మర్తు దేవతా దేహము, భవతి=అంపరితమై యుండును. వర్షాసు యది=వర్షర్తువునందైనచో, వర్షాః భవతి=వర్షర్తు దేవతా దేహము అంపరితమగును. శరది యది=శరదృతువునందైనచో, శరత్ భవతి. హేమన్ యది=హేమంతర్తువునందైనచో, హేమన్తః, భవతి. ఋతుః భూత్వా=ఋతు దేవతయై, అథ=ఆ భోగముల ననుభవించినపిమ్మట, సంవత్సరమ్=సంవత్సర దేవతా దేహమును, అప్యేతి=పొందును. సంవత్సరః=సంవత్సర దేవుఁడు, ప్రజాపతిః=ప్రజాపతి స్వరూపుఁడు. ప్రజాపతిః=ఆ ప్రజాపతి, వీర్యః వై=ఔప్పుడు, శాస్త్రములచే వర్ణించఁబడుచున్న ఠం ప్రజాపతియే.

తాత్పర్యము : చాతుర్మాస్యయాజులకు పునరావృత్తి రహితమైన ఫలమును విచార పూర్వకముగ శ్రుతి ఇచట చూపించుచున్నది. దర్శపూర్ణమాసయాజులు ఆ దర్శపూర్ణమాస యాగ ఫలమును పొంది ఆ ఫలము అనిత్యము కావున ఫలభోగానంతరము ఆ ఫలమునుండి పతితులై పునరావృత్తు లగుచున్నారు. ఆ విధముగనే చాతుర్మాస్యయాజి కూడ ఆ చాతుర్మాస్య ఫలావస్థనుండి చ్యుతుఁడగునా? కాఁడా? అని బ్రహ్మవాదులు ప్రశ్నించుచున్నారు. చాతుర్మాస్యయాజి ఆ ఫలావస్థనుండి చ్యుతుఁడు కాఁడని అభిజ్ఞులు ఠం విధముగ సమాధానము చెప్పుచున్నారు.

చాతుర్మాస్య యాగము వమష్ఠించిన యజ్ఞ అనుష్ఠానానంతరమే ఋతు దేవతలను పొందును. దేవతా రూపము ఇతరులకు దృశ్యము కానిదైనను అంతర్భీజ రూపమున అంపరితమై యుండును. కనుకనే దేవతా జన్మము లేకుండ జన్మాంతరము సంభవించదు. ఏ ఋతువునందు ఠం చాతుర్మాస్యయాజికి వర్తమాన దేహపాతము జరుగునో, ఆ ఋతుదేవతా దేహము పూర్వము అంపరితమై విస్పష్ట మగును. ఠం విధముగ ఋతుదేవతా దేహముచే తత్ఫలభోగముల ననుభవించియు సంవత్సర దేవతా దేహమును ప్రవేశించును. ఆ సంవత్సర దేవుఁడు ప్రజాపతి రూపుఁడు. ఆ ప్రజాపతి ఔప్పుడు శాస్త్రములచే వర్ణించఁబడుచున్న ప్రజాపతియే. కనుక ఠం చాతుర్మాస్యయాజి ఫలానంతరము మరణించఁడు''

దర్శపూర్ణమాసాధికారము సమాప్తము.

తైత్తిరీయబ్రాహ్మణమునందలి ప్రథమకాండమందు చతుర్థ ప్రపాఠకము పరిసమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే పఞ్చమః ప్రపాఠకః

ప్రథమోఽనువాకః

1. మంత్రము : అగ్నేః కృత్తికాఃఋక్రం పరస్తాజ్జ్యోతి రవస్తాత్, ఇతి।

అవతారిక : చతుర్థ ప్రపాఠకమునందు సోమగ్రహాదులు విహితములైనవి. నక్షత్ర నామకములైన ఇష్టులు మంత్రసహితముగ ఠం పంచమ ప్రపాఠకమునందు శ్రుతములైనవి. ఠం నక్షత్రేష్టకా మంత్రములు కొన్నిచోట్ల విశ్రుతిరూపమైన చయనమునందు మూఁడఁదగినవి. సామిధేనీ సాప్తదశ్యము ప్రత్యక్ష శ్రుతమైన పాంచదశ్యముచే ప్రకృతి అవరుద్ధము కాఁగా, అచట అవకాశము లేక విశ్రుతియందు నివిష్టమైన విధముగ ఠం నక్షత్రేష్టకా మంత్రములు కూడ ప్రత్యక్ష శ్రుతములైన ''కృత్తికా నక్షత్ర మగ్నిర్దేవతా'' ఇత్యాది మంత్రములచే అవరుద్ధమైన ప్రకృతియందు అవకాశము లేనందువలన విశ్రుతియందు వినియుక్తము లగుచున్నవి.

అర్థము : అగ్నేః=అగ్నికి, కృత్తికాఃస్వకీయములైన ''అంబ, దుల'' ఇత్యాది సప్తకృత్తికా నక్షత్రాణి దేవతలు, మధ్యే=మధ్యభాగమున, వర్తన్తే=ఉంటున్నారు. ఋక్రమ్=తేజస్సు. (దీప్తిసాధన కాష్ఠము కాని), పరస్తాత్=పరపార్శ్వమునందు, వర్తతే=ఉంటున్నారు. అవస్తాత్=అపర పార్శ్వమునందు, జ్యోతిః=జ్వాల, వర్తతే= ఉంటున్నది.

తాత్పర్యము : అగ్ని నక్షత్రమునకు స్వామి. ఆ అగ్నికి స్వకీయములైన 'అంబ, దుల' ఇత్యాది కృత్తికా నక్షత్ర దేవతలు మధ్యమున ఉంటున్నారు. ఆ కృత్తికా నక్షత్ర దేవతలకు పరపార్శ్వమున తేజోభిమాని దేవతయు, అపర పార్శ్వమున జ్వాలా దేవతయు అధికముగ దీపింపఁజేయుచున్నవారై ఉంటున్నారు. నక్షత్రేష్టకా మంత్రములలో అది ప్రథమ మంత్రము.

2. మంత్రము : ప్రజాపతే రోహిణీఅపఃపరస్తా దోషధయోఽవస్తాత్, ఇతి।

అర్థము : ప్రజాపతేఃప్రజాపతికి, రోహిణీస్వకీయయైన రోహిణీ నక్షత్ర దేవత, మధ్యే=మధ్యమున, వర్తతే=ఉంటున్నది. అపఃఅప్ దేవతలు, పరస్తాత్=పరపార్శ్వమున, ఓషధయఃఓషధి దేవతలు, అవస్తాత్=అపర పార్శ్వమున, వర్తన్తే=ఉంటున్నారు.

తాత్పర్యము : ప్రజాపతి నక్షత్ర స్వామి. ఆ ప్రజాపతికి స్వకీయమైన రోహిణీ నక్షత్ర దేవత మధ్యమునను, అబ్దేవతలు పరపార్శ్వమునను, ఓషధి దేవతలు అపర పార్శ్వమునను ఉంటున్నారు. ఇది ద్వితీయ మంత్రము.

3. మంత్రము : సోమస్యేన్వకాఽవతాని పరస్తా ద్వయన్తోఽవస్తాత్, ఇతి।

అర్థము : సోమస్యసోమదేవునకు, ఇన్వకాఃమృగశీర్ష సంఘగతలైన తారకలు, మధ్యే=మధ్యమందు, వితానివిస్తీర్ణములైన తంతువుల అభిమాని దేవతలు, పరస్తాత్=పరపార్శ్వమున, వయన్తఃవత్ర నిర్మాతలైన దేవతలు, అవస్తాత్=అపర పార్శ్వమునను, వర్తన్తే=ఉంటున్నారు.

తాత్పర్యము : సోమదేవునకు స్వకీయలైన మృగశీర్ష సంఘగత తారకా దేవతలు మధ్యమునను, విస్తీర్ణములైన తంతువుల అభిమాని దేవతలు పరపార్శ్వమునను, వత్రనిర్మాతలైన దేవతలు అపర పార్శ్వమునను ఉంటున్నారు. ఇది తృతీయ మంత్రము.

4. మంత్రము : రుద్రస్య బాహాఽమృగయవఃపరస్తా ద్విక్కారోఽవస్తాత్, ఇతి।

అర్థము : రుద్రస్యరుద్ర దేవునకు, బాహాఽస్వకీయయైన ఆర్ద్రా నక్షత్ర దేవత, మధ్యే=మధ్యమందు, వర్తతే=ఉంటున్నది.

మృగయవః=వ్యాధపోష దేవతలు, పరస్తాత్=పర పార్శ్వమునందు, వికారః=విశిష్ట లక్ష్యవేధ దేవత, అవస్తాత్=అపర పార్శ్వమునందును, వర్తన్తే=ఉంటున్నారు.

తాత్పర్యము : ఇచట ద్వివచనాంతమైన బాహు శబ్దముచేత ఆర్ద్రా నక్షత్రము ఉపలక్షించఁబడుచున్నది. బాహువులలె ఆర్ద్రా నక్షత్రము ప్రయత్న హేతువగును. రుద్ర దేవునకు స్వకీయయైన ఆర్ద్రా నక్షత్ర దేవత మధ్యమందును, వ్యాధ పోష దేవతలు పర పార్శ్వమందును, విశిష్ట లక్ష్యవేధ దేవత అపర పార్శ్వమందును ఉంటున్నారు. ఇది చతుర్థ మంత్రము.

5. మంత్రము : **అదిత్యై పునర్వసూ । వాతః పరస్తా ద్ధ్రువమవస్తాత్ (౧), ఇతి ।**

అర్థము : అదిత్యై=అదితి దేవతకు స్వకీయయైన, పునర్వసూ=పునర్వసూ నక్షత్ర దేవత, మధ్యే=మధ్యమందు, వాతః=వృష్టిపూర్వభావియైన వాయు దేవత, పరస్తాత్=పర పార్శ్వమందు, ఆగ్రమ్=వృష్టి జన్య ద్రవత్వాభిమాని దేవత, అవస్తాత్=అపర పార్శ్వమునందును, వర్తన్తే=ఉంటున్నారు.

తాత్పర్యము : స్పష్టము. ఇది పంచమ మంత్రము.

6. మంత్రము : **బృహస్పతే స్తిష్యః । జుహ్వతః పరస్తా ద్యజమానా అవస్తాత్, ఇతి ।**

అర్థము : బృహస్పతేః=బృహస్పతికి, తిష్యః=స్వకీయయైన పుష్యమీ నక్షత్ర దేవత, మధ్యే=మధ్యమందు, వర్తతే=ఉంటున్నది. జుహ్వతః=హోమము చేయుచున్న ఋత్విజులు, పరస్తాత్=పరపార్శ్వమునందు, యజమానాః=యజమానులు, అవస్తాత్=అపర పార్శ్వమునందును, వర్తన్తే=ఉంటున్నారు.

తాత్పర్యము : స్పష్టము. ఇది షష్ఠ మంత్రము.

7. మంత్రము : **సర్పాణా మాశ్లేషాः । అభ్యగచ్ఛన్తः పరస్తా దభ్యానృత్యన్తో కవస్తాత్, ఇతి ।**

అర్థము : సర్పాణామ్=సర్పదేవతలకు, ఆశ్లేషాः=స్వకీయయైన ఆశ్లేషా నక్షత్ర దేవత, మధ్యే=మధ్యమందు, వర్తతే=ఉంటున్నది. అభ్యగచ్ఛన్తः=సర్ప నృత్త దర్శనమునకై అభిముఖముగ వచ్చుచున్న పురుషులు, పరస్తాత్=పరపార్శ్వమునందు, అభ్యానృత్యన్తः=పడగల (ఫణముల) ప్రసరణనముల కభిముఖముగ నృత్తము చేయుచున్న సర్పములు, అవస్తాత్=అపర పార్శ్వమునందును, వర్తన్తే=ఉంటున్నారు.

తాత్పర్యము : స్పష్టము. ఇది సప్తమ మంత్రము.

8. మంత్రము : **పితృణాం మఘాः । రుదన్తः పరస్తా దపభ్రగ్ంశో కవస్తాత్, ఇతి ।**

అర్థము : పితృణామ్=పితృదేవతలకు, మఘాः=స్వకీయయైన మఘా నక్షత్ర దేవత, మధ్యే=మధ్యమందు, వర్తతే=ఉంటున్నది. రుదన్తः=ఏడ్చుచున్న బంధువులు, పరస్తాత్=పర పార్శ్వమందు, అపభ్రంశः=దేహపాతము, అవస్తాత్=అపర పార్శ్వమునందు, వర్తన్తే=ఉంటున్నారు.

తాత్పర్యము : స్పష్టము. ఇది అష్టమ మంత్రము.

9. మంత్రము : **అర్యమ్ణः పూర్వే ఫల్గునీ । జాయా పరస్తా ద్పతిషో కవస్తాత్, ఇతి ।**

అర్థము : అర్యమ్ణः=అర్యమ దేవునకు, పూర్వేఫల్గునీ=స్వకీయయైన పూర్వ ఫల్గునీ నక్షత్ర దేవత, మధ్యే=మధ్యమందు, వర్తతే=ఉంటున్నది. జాయా=భార్య, పరస్తాత్=పర పార్శ్వమందు, పతిషः=భర్త, అవస్తాత్=అపర పార్శ్వమునందు, వర్తతే=ఉంటున్నారు.

తాత్పర్యము : స్పష్టము. ఇది నవమ మంత్రము.

10. మంత్రము : **భగస్యోత్తరే । వహతవः పరస్తా ద్వహమానా అవస్తాత్, ఇతి ।**

అర్థము : భగస్య=సూర్యునకు, ఉత్తరే ఫల్గునీ=స్వకీయయైన ఉత్తర ఫల్గునీ నక్షత్ర దేవత, మధ్యే=మధ్యమందు, వర్తతే=ఉంటున్నది. వహతవः=పితృగృహమునుండి కన్యతో కూడ తీసికొనిరాఁబడిన ధనవిశేషములు, పరస్తాత్=పరపార్శ్వమునందు, వహమానాः=ఆ ధనవిశేషములను వహించుచున్నవారు, అవస్తాత్=అపర పార్శ్వమునందును, వర్తన్తే=ఉంటున్నారు.

తాత్పర్యము : స్పష్టము. ఇది దశమ మంత్రము.

11. మంత్రము : **దేవస్య సవితు ర్హస్తः । ప్రసవः పరస్తా త్సనిరవస్తాత్, ఇతి ।**

అర్థము : సవితుः దేవస్య=సవితృ దేవునకు, హస్తः=స్వకీయయైన హస్తా నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే ప్రసవः=కార్యములందు ప్రేరణ రూప దేవత, పరస్తాత్=పరపార్శ్వమునందు, సనిः=ధన దాన దేవత, అవస్తాత్=అపర పార్శ్వమునందును, వర్తతే=ఉంటున్నారు.

తాత్పర్యము : స్పష్టము. ఇది ఏకాదశ మంత్రము.

12. మంత్రము : **ఇన్ద్రస్య చిత్రా ఋతం పరస్తాత్సత్య మవస్తాత్, ఇతి ।**

అర్థము : ఇన్ద్రస్య=త్వష్టకు, చిత్రా=స్వకీయయైన చిత్తా నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. ఋతమ్=చింత్యమాన వస్తుతత్త్వము, పరస్తాత్=పర పార్శ్వమునందు, సత్యమ్=వాచ్యమాన వస్తు తత్త్వము, అవస్తాత్=అపర పార్శ్వమునందు, వర్తతే=ఉంటున్నారు. ఇచట ఇన్ద్ర శబ్దము. ఇది=పరమైశ్వర్యే అను ధాతువునుండి పుట్టినది. పరమైశ్వర్య యుక్త త్వష్ట దేవుఁడని యర్థము.

తాత్పర్యము : స్పష్టము. ఇది ద్వాదశ మంత్రము.

13. మంత్రము : **వాయోర్నిష్ట్యా । వ్రతభృతः పరస్తా దసిద్ధి రవస్తాత్, ఇతి ।**

అర్థము : వాయోः=వాయు దేవునకు, నిష్ట్యా=స్వీయ స్వాతి నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. వ్రతభృతः=వాయువుచే చలింపఁజేయుటకై శక్యయైన వల్లీ దేవత, పరస్తాత్ అసిద్ధిः=వల్లియొక్క అధఃపాతము, అవస్తాత్=అపర పార్శ్వమునందు, వర్తతే=ఉంటున్నారు.

తాత్పర్యము : స్పష్టము. ఇది త్రయోదశ మంత్రము.

14. మంత్రము : **ఇన్ద్రాగ్నియో ర్విశాఖే । యుగాని పరస్తా త్కృషమాణా అవస్తాత్, ఇతి ।**

అర్థము : ఇన్ద్రాగ్నియోः=ఇంద్రాగ్నులకు, విశాఖే=స్వకీయయైన విశాఖా నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. యుగాని=కర్షకులచే ఎద్దుల మలములందు స్థాపించఁబడిన కాష్ఠములు, పరస్తాత్, కృషమాణాः=కర్షకులు, అవస్తాత్, వర్తన్తే.

తాత్పర్యము : స్పష్టము. ఇది చతుర్దశ మంత్రము.

15. మంత్రము : **మిత్రస్యానూరాధాः । అభ్యారోహత్పరస్తా దభ్యారూఢ మవస్తాత్, ఇతి ।**

అర్థము : మిత్రస్య=మిత్ర దేవునకు, అనూరాధాః=స్వీయయైన అనూరాధా నక్షత్ర దేవత, మధ్యే వర్తతే. అభ్యారోహత్=అభిముఖమునఁగల ఉన్నత దేశము నెక్కుటకై ఉద్యతమైన పదము, పరస్తాత్, అభ్యారూధమ్=ఆ ఉన్నత దేశము నారోహించిన పదము (పాదము), అవస్తాత్, వర్తతే=ఉంటున్నవి.

తాత్పర్యము : స్పష్టము. ఇది పంచదశ మంత్రము.

16. మంత్రము : ఇన్ద్రస్య రోహిణీ । శృణత్పరస్తా త్ప్రతిశృణ దవస్తాత్, ఇతి ।

అర్థము : ఇన్ద్రస్య=దేవేంద్రుఁడుగ ప్రసిద్ధుఁడైన ఇంద్రునకు, రోహిణీ=స్వకీయయైన జ్యేష్ఠా నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. శృణత్=హింసనోద్యుక్తమైన స్వకీయ బలము, పరస్తాత్, ప్రతిశృణత్=హింసనోద్యుక్తమైన పరకీయ బలము, అవస్తాత్, వర్తతే. సంగ్రామారోహణ హేతు వగుటచే రోహిణీ పద మిచట జ్యేష్ఠానక్షత్ర వాచకము.

తాత్పర్యము : స్పష్టము. ఇది షోడశ మంత్రము.

17. మంత్రము : నిర్ఋత్యై మూలబర్హణీ । ప్రతిభఞ్జన్తః పరస్తా త్ప్రతిశృణన్తోఽవస్తాత్, ఇతి ।

అర్థము : నిర్ఋత్యై=నిర్ఋతి దేవునకు, మూలబర్హణీ=విరోధి పదార్థమును నశింపఁజేయ సమర్థమైన మూల నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. ప్రతిభఞ్జన్తః=ప్రతికూల సేనను భగ్నము చేయునట్టి పురుషులు, పరస్తాత్, ప్రతిశృణన్తః=స్వాత్మను ప్రతికూలముగ హింసించునట్టి పురుషులు, అవస్తాత్, వర్తన్తే. ప్రతికూలాం సేనాం భగ్నాం కుర్వన్తః పురుషాః ప్రతిభఞ్జన్తః.

తాత్పర్యము : స్పష్టము. ఇది సప్తదశ మంత్రము.

18. మంత్రము : అపాం పూర్వా అషాఢాః । వర్చః పరస్తా త్సమితిః రవస్తాత్, ఇతి ।

అర్థము : అపామ్=అబ్దేవతలకు, పూర్వా అషాఢాః=స్వకీయయైన పూర్వాషాఢ నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. వర్చః=పరసైన్యాభిభవ క్షమమైన బలము పరస్తాత్, సమితిః=యుద్ధ దేవత, అవస్తాత్, వర్తతే.

తాత్పర్యము : స్పష్టము. ఇది అష్టాదశ మంత్రము.

19. మంత్రము : విశ్వేషాం దేవానా ముత్తరాః । అభిజయ త్పరస్తా దభిజిత మవస్తాత్, ఇతి ।

అర్థము : విశ్వేషాం దేవానామ్=విశ్వేదేవ దేవతలకు, ఉత్తరాః అషాఢాః=స్వకీయయైన ఉత్తరాషాఢ నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. అభిజయత్=అభిముఖమైన సైన్యము, పరస్తాత్, అభిజితమ్=లబ్ధజయము, అవస్తాత్, వర్తతే. ఈ మంత్రమునందు పూర్వమంత్రమునుండి 'అషాఢాః' అను పదము అనువర్తించినది.

తాత్పర్యము : స్పష్టము. ఇది ఏకోనవింశ మంత్రము.

20. మంత్రము : విష్ణోః శ్రోణా । పృచ్ఛమానాః పరస్తాత్సన్ధా అవస్తాత్, ఇతి ।

అర్థము : విష్ణోః=విష్ణువునకు, శ్రోణా=స్వకీయయైన శ్రవణ నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. పృచ్ఛమానాః=విష్ణులోక జిజ్ఞాసువులైన పురుషులు, పరస్తాత్, పన్థాః=విష్ణులోక ప్రాప్త్యుపాయము, అవస్తాత్, వర్తన్తే.

తాత్పర్యము : స్పష్టము. ఇది వింశతి మంత్రము.

21. మంత్రము : వసూనాగ్ం శ్రవిష్ఠాః । భూతం పరస్తాద్భూతి రవస్తాత్, ఇతి ।

అర్థము : వసూనామ్=వసువులకు, శ్రవిష్ఠాః=స్వకీయయైన ధనిష్ఠా నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. భూతమ్=పూర్వము అనుభూతమైన ఐశ్వర్యము, పరస్తాత్, భూతిః=అనుభవించఁబడుచున్నదియు, అనుభవించఁబడఁబోవునదియునగు ఐశ్వర్యము, అవస్తాత్, వర్తతే.

తాత్పర్యము : స్పష్టము. ఇది ఏకవింశతి మంత్రము.

22. మంత్రము : ఇన్ద్రస్య శతభిషక్ । విశ్వవ్యచాః పరస్తా ద్విశ్వక్షితి రవస్తాత్, ఇతి ।

అర్థము : ఇన్ద్రస్య=పరమైశ్వర్య యుక్తుఁడైన వరుణునకు, శతభిషక్=స్వకీయయైన శతభిష నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. విశ్వవ్యచాః=విశ్వమును వ్యాపించునట్టి వృష్టి దేవత, పరస్తాత్ విశ్వక్షితిః=సర్వ సస్యముల కాధారమైన క్షేత్రవిశేష దేవత, అవస్తాత్, వర్తతే.

తాత్పర్యము : పూర్వము చిత్రా నక్షత్ర స్వామిగాఁ బ్రస్తుత దేవుఁడు ఇంద్రశబ్దముచేఁ జెప్పఁబడినాఁడు. రోహిణీ నక్షత్ర స్వామిగాఁ బేర్కొనఁబడిన ఇంద్రుఁడు ప్రసిద్ధ దేవేంద్రుఁడే ఇంద్ర శబ్దముచేఁ జెప్పఁబడినాఁడు. ఇచట శతభిష నక్షత్ర స్వామియైన వరుణుఁడు ఇంద్రశబ్దముచేఁ జెప్పఁబడినాఁడు. ''ఇది- పరమైశ్వర్యే'' అను ధాతువునుండి పుట్టిన ఇంద్ర శబ్దమునకు వ్యుత్పత్తి ననుసరించి ఆ యా అర్థములు ''త్వష్టా నక్షత్ర మస్యేతి చిత్రామ్,'' ''ఇన్ద్రో జ్యేష్ఠా మను నక్షత్రమేతి,'' ''క్షత్రస్య రాజా వరుణోఽధిరాజో నక్షత్రాణాగ్ం శతభిష గ్వసీష్ఠః'' అను శ్రుతుల ననుసరించి ప్రకరణానుసారముగఁ జెప్పఁబడినవి. శేషము స్పష్టము. ఇది ద్వావింశ మంత్రము.

23. మంత్రము : అజస్యైకపదః పూర్వే ప్రోష్ఠపదాః । వైశ్వానరం పరస్తా ద్వైశ్వావసవ మవస్తాత్, ఇతి ।

అర్థము : అజస్య=పుట్టుక లేనివాఁడును, ఏకపదః=ఒక్కఁడుగానే సంచరించువాఁడునగు సూర్యునకు (పరబ్రహ్మమునకు), పూర్వే ప్రోష్ఠపదాః=స్వకీయయైన పూర్వాభాద్ర నక్షత్ర దేవత, పరస్తాత్, మధ్యే, వర్తతే. వైశ్వానరమ్=సమస్త నరులకు హితమైన జగత్ప్రకాశనము, పరస్తాత్, వైశ్వావసవమ్=సర్వులకు నివాస హేతుత్వము, అవస్తాత్, వర్తతే.

తాత్పర్యము : ఇచట అజ శబ్దముచేతను, 'ఏకపాత్' శబ్దముచేతను సూర్యుఁడు చెప్పఁబడుచున్నాఁడు. ''తగ్ం సూర్యం దేవ మజ మేకపాదమ్'' అను శ్రుతి వలన ఋ యర్థము వ్యక్త మగుచున్నది. జగత్తు ననుగ్రహించుటకై స్వేచ్ఛగా గ్రహించఁబడిన శరీరమును విడిచి మనుష్యునకువలె కర్మపారతంత్ర్యమునే జన్మము లేదు కనుక సూర్యుఁడు అజ శబ్ద వాచ్యుఁడగుచున్నాఁడు. ఏక ఏవ పద్యతే- సంచరతీతి ఏకపాత్ అని ఏకపాచ్ఛబ్దముయొక్క వ్యుత్పత్తి. ''సూర్య ఏకాకీ'' అను శ్రుతి ఇందుకు ప్రమాణము. విశ్వేషాం నరాణాం హితం జగత్ప్రకాశనం వైశ్వానరమ్. వృష్టిద్వారా విశ్వేషాం నివాస హేతుత్వం వైశ్వావసవమ్. ''ఆదిత్యాజ్జాయతే వృష్టిః'' అను స్మృతి ఈ యర్థమున ప్రమాణము. శేషము స్పష్టము. ఇది త్రయోవింశ మంత్రము.

24. మంత్రము : అహీర్బుధ్నియ స్యోత్తరే । అభిషిఞ్చన్తః పరస్తా దభిషుణ్వన్తోఽవస్తాత్, ఇతి ।

అర్థము : అహేః=అహింసకుఁడును, అహింసితుఁడును, బుధ్నియస్య=జగదాదియందు పుట్టినవాఁడునగు ఆవసథ్య నామక పంచమాగ్నికి, ఉత్తరే ప్రోష్ఠపదాః=స్వకీయయైన ఉత్తరాభాద్ర నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. అభిషిఞ్చన్తః=రాజసూయాది యాగ వైషములందు అభిషేకము చేయునట్టి ఋత్విజులు, పరస్తాత్, అభిషుణ్వన్తః=సోమయాగములందు సోమము నభిషవము చేయునట్టి ఋత్విజులు, అవస్తాత్, వర్తన్తే.

తాత్పర్యము : ''అహే బుధ్నియ మన్తగ్ం మే గోపాయ'' అను శ్రుతి ననుసరించి ఇచట అహి బుధ్నియ శబ్దములకు ఆవసథ్య నామక పంచమాగ్నియని యర్థము. ఈ యగ్ని హింసకుఁడు కాఁడు, హింసించుటకై శక్యుఁడును కాఁడు కనుక అహి యని

చెప్పఁబడుచున్నాఁడు. ఐధ్నే- మూలే (జగదాదౌ) ఉత్పన్నః బుధ్నియః. 'ఉత్తరే' అనుచోట పూర్వ మంత్రమునుండి 'ప్రోష్ఠపదాః' అను పదము అనువృత్త మగును. శేషము స్పష్టము. ఇది చతుర్వింశ మంత్రము.

25. మంత్రము : పూష్ణో రేవతీ । గావః పరస్తా ద్వత్సా అవస్తాత్, ఇతి ।

అర్థము : పూష్ణః=పూష దేవునకు, రేవతీ=స్వకీయయైన రేవతీ నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. గావః=గోవులు, పరస్తాత్, వత్సాః=పోషణీయములైన వత్సములు, అవస్తాత్, వర్తన్తే.

తాత్పర్యము : స్పష్టము. ఇది పంచవింశ మంత్రము.

26. మంత్రము : అశ్వినో రశ్వయుజౌ । గ్రామః పరస్తా త్సేనా కవస్తాత్, ఇతి ।

అర్థము : అశ్వినోః=అశ్వినీ దేవతలకు (దేవవైద్యులకు), అశ్వయుజౌ=స్వకీయయైన అశ్వినీ నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే, గ్రామః=దేవభిషక్కులైన అశ్వినీ దేవతలచే చికిత్సనీయము, వీరస్థాన నివాసము కల జన సంఘము, పరస్తాత్, సేనా=పరరాష్ట్రమునందు పోవుచున్న జనసంఘము, అవస్తాత్, వర్తతే. ఇదియు అశ్వులచే చికిత్సనీయమే.

తాత్పర్యము : స్పష్టము. ఇది షడ్వింశ మంత్రము.

27. మంత్రము : యమస్యాపభరణీః । అపకర్తన్తః పరస్తా దపహన్తో కవస్తాత్, ఇతి ।

అర్థము : యమస్య=యమునకు, అపభరణీః=స్వకీయయైన భరణీ నక్షత్ర దేవత, మధ్యే, వర్తతే. అపకర్తన్తః=పాపులను హింసించుటకై తీసికొనువచ్చునట్టి యమదూతలు, పరస్తాత్, అపహన్తః=తీసికొనిరాఁబడిన పాపులకు యాతనను కలుగఁజేయునట్టి యమదూతలు, అవస్తాత్, వర్తన్తే.

తాత్పర్యము : స్పష్టము. ఈ పూర్వోక్తములైన సర్వమంత్రములందును నక్షత్రాధిపతి దేవతకు రెండు పార్శ్వములందు అనుకూలులైన దేవతలు ఉంటున్నారని సమన్వయము చేసికొనవలెను.

28. మంత్రము : పూర్వా పశ్చాద్యత్తే దేవా అదధుః (౫), ఇతి

ఆర్ద్రా మవస్తా ద్వహమానా అవస్తా దభ్యూధ మవస్తాత్కన్థా అవస్తాద్వత్సా అవస్తాత్ఛ్రు చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ౦ ॥

వరణము : "పూర్వా పశ్చాత్" అనునది "పూర్వా పశ్చాదుత పూర్వా పురస్తాత్" అను ఋక్కునకు ప్రతీకము. "యత్తే దేవా అదధుః" అనునది "యత్తే దేవా అదధు ర్భాగధేయమ్" అను ఋక్కునకు ప్రతీకము. ఈ రెండు ఋక్కులు (మంత్రములు) సంహితయందలి కృతీయ కాండమునందు వ్యాఖ్యానించబడినవి.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే పఞ్చమః ప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

1. మంత్రము : యత్పుణ్యం నక్షత్రమ్ । తద్యథ్కుర్వీతోపవ్యుషమ్ । యదా వై సూర్య ఉదేతి । అథ నక్షత్రం నైతి । యావతి తత్ర సూర్యో గచ్ఛేత్ । యత్ర జఘన్యం పశ్యేత్ । తావతి కుర్వీత యత్కారీ స్యాత్ । పుణ్యాహ ఏవ కురుతే । ఏవగ్ం హ వై యజ్ఞేను శతద్యుమ్నం చ మాత్స్యం నిరవసాయయాం చకార (౧), ఇతి ।

అవతారిక: ప్రథమానువాకమునందు వైకృతి నక్షత్రేష్టకా మంత్రములు చెప్పఁబడినవి. ఇక ద్వితీయ తృతీయానువాకములందు కర్మానుష్ఠానమునకై పుణ్యకాలము నిరూపించఁబడుచున్నది. ఆ పుణ్యకాలమునకు కర్మవిశేష సంబంధమును ప్రతిపాదించునట్టి వాక్యాదికము లేనందువలన పురుషార్థత్వమే కలదు కాని క్రత్వర్థత్వము లేదని గ్రహించఁదగినది.

అర్థము : పుణ్యం నక్షత్రం యత్=పుణ్య నక్షత్ర మేది కలదో, ఉపవ్యుషమ్=ఉషఃకాల సమీపమున, తత్=ఆ నక్షత్రము, వట్ కుర్వీత=సూర్యోదయ దేశమున ఊర్ధ్వమున ఇంతమాత్రము దూరమున ఉన్నదని బుద్ధియందు దృఢ నిశ్చయమును చేయవలెను. యదా వై=ఎప్పుడైతే, సూర్యః=సూర్యుఁడు, ఉదేతి=ఉదయించుచున్నాఁడో, అథ=అప్పుడు, నక్షత్రమ్=నక్షత్రమును, నైతి=పురుషుఁడు పొందుటలేదు (తెలిసికొనలేఁడు). యత్ర=ఏ నక్షత్ర స్థానమందు, జఘన్యమ్=నక్షత్రాపేక్షచే జఘన్యముగా (వెనుకటిదిగా), పశ్యేత్=చూచునో, తత్ర=ఆ జఘన్య ప్రదేశమందు, యావతి=ఎంతకాలమునందు, సూర్యః=సూర్యుఁడు, గచ్ఛేత్=వెళ్లునో, యత్కారీ స్యాత్=ఏ కర్మను చేయ నిశ్చయించునో సః=ఆ కర్మను చేయ నిశ్చయించు నతఁడు, తావతి=ఆ కాలమున, కుర్వీత=కర్మను చేయవలెను. (తథా సతి=అట్లుకాఁగా, సః=ఆ సమయమున కర్మను చేయునట్టి ఆ పురుషుఁడు,) పుణ్యాహ ఏవ=పుణ్యమైన అహస్సునందే, కురుతే=చేసినవాఁడగుచున్నాఁడు. ఏవం హ వై=ఈ విధముగనే కదా!, మాత్స్యః=మాత్స్య నామకుఁడైన ఋషి, యజ్ఞేషు చ=యజ్ఞేషు నామక పురుషుని, శతద్యుమ్నం చ=శతద్యుమ్న నామక పురుషుని, నిరవసాయయాం చకార=ఇటువంటి ముహూర్తమున చేయించి నిశ్చేషముగ శ్రేష్ఠత్వమును పొందించెను.

తాత్పర్యము : ఏదియేని ఒక పుణ్యకర్మను చేయఁగోరు పురుషుఁడు జ్యోతిశ్శాస్త్ర ప్రసిద్ధిచేతను, తాను చేయునట్టి కర్మకు అనుకూల మగువిధముగను ఉషఃకాల సమీపమునందలి నక్షత్రమును బాధముగ నిశ్చయించు కొనవలెను. ఆకాశమునందు సూర్యోదయ దేశమున అంత దూరమున ఆ నక్షత్రము ఉన్నదని బుద్ధియందు దృఢ నిశ్చయమును చేసికొనవలెను. సూర్యోదయ సమయమున సూర్య ప్రకాశముచే నక్షత్రము తిరోహిత మగుటచే అది కనఁబడదు కావున సూర్యోదయమునకు పూర్వమే నక్షత్ర దర్శన కాలమున ఆ నక్షత్రముయొక్క స్థానవిశేషమును నిశ్చయించుకొనవలెనని యర్థము. ఆ నక్షత్రము ఎంతకాలమువఱకు ప్రాగ్దిక్కునందు ఉదయించి పశ్చిమాభిముఖముగ వెళ్లుచున్నదో, అట్లుకాఁగా ఏ దేశమునందు నక్షత్ర స్థానమును తాను నిశ్చయించెనో, ఆ స్థానముకంటె ప్రాచీనమైన సమీప దేశము నక్షత్రాపేక్షచే జఘన్యమైనది.

ఆ జఘన్య ప్రదేశమునందు ఎంతకాలములో సూర్యుఁడు వెళ్లునో, ఆ కాలమునందు అతఁడు చేయవలసిన కర్మను చేయవలెను. ఆ విధముగ చేయఁదలచిన పురుషుఁడు ఆ కాలమున కర్మను ప్రారంభించవలెను. ఆ విధముగఁ జేయుటవలన శాస్త్రోక్తములైన కాలదోషము లున్నను, ఆ దోషములు ఉపశమించుటచే అతఁడు పుణ్యదినమునందే ఆ కర్మను చేసినవాఁడగును. ఇది సాంప్రదాయికము. కనుకనే మాత్స్య డనెడి ఒకానొక ఋషి యజ్ఞేషువను పురుషునిచేతను, శతద్యుమ్నుఁడను పురుషునిచేతను ఇటువంటి ముహూర్తమునందు కర్మను చేయించి ఆ యుభయులకు నిశ్చేషముగ శ్రేష్ఠత్వమును సంపాదించెను. ఈ అనువాకమందు నక్షత్రాధారమున కాలవిశేషమును శ్రుతి విధించుచున్నది.

2. మంత్రము : యో వై నక్షత్రియం ప్రజాపతిం వేద । ఉభయోరేవం లోకయోర్విదుః । హస్త ఏవాస్య హస్తః । చిత్రా శిరః । నిష్ట్యా హృదయమ్ । ఊరూ విశాఖే । ప్రతిష్ఠానూరాధాః । ఏష వై నక్షత్రియః ప్రజాపతిః । య ఏవం వేద । ఉభయోరేవం లోక యోర్విదుః (౨) । అస్మిగ్ం శ్చాముష్మిగ్ంశ్చ, ఇతి ।

అర్థము : నక్షత్రియమ్=నక్షత్రములే శరీరముగఁ గల, ప్రజాపతిమ్=ప్రజాపతిని, యో వై=ఏ పురుషుఁడైనే, వేద=ఉపాసించున్నాఁడో, ఏనమ్=ఈ పురుషుని, ఉభయోః లోకయోః=రెండు లోకములందు, విదుః=దేవతలు, మనుష్యులును తెలిసికొనుచున్నారు. అస్య=ఈ ప్రజాపతికి, హస్తః=హస్త నక్షత్రమే, హస్తః=హస్త స్థానీయము. చిత్రా=చిత్రా నక్షత్రము, శిరః=శిరస్థానీయము. నిష్ట్యా=స్వాతీ నక్షత్రము, హృదయమ్=హృదయ స్థానీయము. విశాఖే=విశాఖా నక్షత్రము, ఊరూ=ఊరు స్థానీయము. అనూరాధాః=అనూరాధా నక్షత్రము, ప్రతిష్ఠా=పాదస్థానీయము. ఏషః ప్రజాపతిః వై=ఈ విధముగ ఉపాసించఁబడుచున్న ఈ ప్రజాపతియే, నక్షత్రియః=నక్షత్రములే శరీరముగఁ గలవాఁడు. యః, ఏవమ్, వేద. ఏనమ్, ఉభయోః లోకయోః, విదుః. (అర్థము పైని చెప్పఁబడినది.)

తాత్పర్యము : ఇచట ప్రసంగవశమున లోకద్వయమునందు శ్రేయస్కారమైన నక్షత్ర సమూహ ధ్యాన విశేషమును శ్రుతి విధించుచున్నది. నక్షత్రములే శరీరముగాఁ గల ప్రజాపతిని ఉపాసించిన (ధ్యానించిన) పురుషుని దేవ లోకమునందు దేవతలు, మనుష్య లోకమునందు మనుష్యులును తెలిసికొందురు. అటువంటి ఖ్యాతి యుక్తుఁ డగునని యర్థము. హస్త నక్షత్రమే ప్రజాపతికి హస్త స్థానీయము. చిత్రా నక్షత్రము శిరస్థానీయము. స్వాతీ నక్షత్రము హృదయ స్థానీయము. విశాఖా నక్షత్రము తొడ స్థానీయము. అనూరాధా నక్షత్రము పాద స్థానీయము. ఈవిధముగ ఉపాసించఁబడు ప్రజాపతి నక్షత్రియుఁడనఁబడును. ''య ఏవం వేద'' ఇత్యాదికము ఉపసంహారమునకై పునరుక్త మైనది.

3. మంత్రము : యాం కామయేత దుహితరం ప్రియా స్యాదితి । తాం నిష్ట్యాయాం దద్యాత్ । ప్రియైవ భవతి । నైవతు పునరాగచ్ఛతి ఇతి ।

అర్థము : యాం దుహితరమ్=ఏ కుమార్తెను, ప్రియా స్యాదితి=భర్తకు ప్రియ కావలెనని, కామయేత=కోరునో, తామ్=ఆ దుహితను, నిష్ట్యాయామ్=స్వాతి నక్షత్రమునందు, దద్యాత్=ఈయవలెను. (తదా=అప్పుడు, సా=ఆ దుహిత భర్తుః=భర్తకు) ప్రియైవ=ప్రియయే, భవతి=అగుచున్నది. తు=కాని, పునః=మఱల, నైవ ఆగచ్ఛతి=పితృగృహమునకు రానే రాదు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రసంగ వశమున ఒకానొక లౌకిక కామ్య కర్మను విధించుచున్నది. ఒక యజమానుఁడు తన కూతురు భర్తకు ప్రియయై ఉండవలెనని కాంక్షించినచో అతఁడు ఆ కుమార్తెను స్వాతీ నక్షత్రమునందు జామాతకు ఇవ్వవలెను. అప్పు డా దుహిత భర్తకు ప్రియ యగును. అంతియ గాక ఆమె పితృగృహమునకు మఱల రానేరాదు. అనఁగా పితృగృహమునకు మఱల వచ్చుటకై ఇష్టపడదని యర్థము. ఇది నక్షత్ర నింద కాదు. ప్రీత్యతిశయమును కలుగఁజేయుటకై నక్షత్ర స్తుతియే యగును.

4. మంత్రము : అభిజిన్నామ నక్షత్రమ్ । ఉపరిష్టా దష్టానామ్ । అవస్తాద్భ్రవణాయై । దేవాసురాః సంయత్తా ఆసన్ । తే దేవా స్తస్మిన్నక్షత్రే కభ్యజయన్ (౩) । యదభ్యజయన్ । తదభిజితో కభిజిత్త్వమ్ । యం కామయేతావపజయ్యం జయేదితి । తమేతస్మి న్నక్షత్రే పాతయేత్ । అవపజయ్యమేవ జయతి । పాపపరాజితమివ తు, ఇతి ।

అర్థము : ఉత్తరాషాఢాయామ్=ఉత్తరాషాఢయందు, ఉపరిష్టాత్=అంత్య భాగమునందు, శ్రోణాయై=శ్రవణ నక్షత్రముయొక్క, అవస్తాత్=ప్రథమ భాగమునందును, అభిజిత్ నామ నక్షత్రమ్=అభిజిత్ అను పేరు గల నక్షత్రము, అస్తి=కలదు. దేవాసురాః=దేవతలు, అసురులు, సంయత్తాః=యుద్ధసన్నద్ధులు, ఆసన్=అయిరి. దేవాః=దేవతలు, తస్మిన్ నక్షత్రే=ఆ అభిజి న్నక్షత్రమునందు, అభ్యజయన్=అంతటును జయించిరి. అభ్యజయన్ యత్=అంతటును జయించుట యేది కలదో, తత్=దానివలన, అభిజితః=అభిజిత్ అను నక్షత్రమునకు, అభిజిత్త్వమ్=అభిజిత్ అను పేరు, సంపన్నమ్=సిద్ధించినది.

అనపజయ్యమ్=జయింప సాధ్యము కానట్టి, యమ్=ఏ సైన్యమును, జయేత్ ఇతి=ఈ రాజు జయించవలెనని, కామయేత=అధ్వర్యుఁడు కోరునో, తమ్=ఆ రాజును తస్మిన్ నక్షత్రే=ఆ అభిజిన్నక్షత్రమునందు, పాతయేత్=ప్రయత్నింపఁజేయవలెను. అనపజయ్యమేవ=జయింప సాధ్యము కాని సైన్యమునే, జయతి=జయించును. తు=మఱేమనఁగా, పాప పరాజితమివ=శత్రువుయొక్క పాపమువేత అతని సైన్యము పరాభితమువలె నగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి మఱియొక లౌకిక కర్మను విధించుచున్నది. ఉత్తరాషాఢా నక్షత్రముయొక్క చతుర్థ పాదము, శ్రవణ నక్షత్రముయొక్క ప్రథమ పాదము కలసి 'అభిజిత్' అను పేరు గల ఒక నక్షత్ర మగును. పూర్వము దేవతలు అసురులు యుద్ధ సన్నద్ధులైరి. దేవతలు 'అభిజిత్' నక్షత్రమునందు యుద్ధము చేసి రాక్షసుల నంతటను జయించిరి. అభిజి న్నక్షత్రమందు దేవతలు అంతటను జయించిరి కనుక ఆ నక్షత్రమునకు అభిజిత్ (అంతటను జయించునది) అను పేరు సిద్ధించినది. ఎవనిచేతను జయింప సాధ్యము కాని సైన్యమును ఠః రాజు జయించుఁగాక అని, అధ్వర్యుఁడు ఏ రాజుని కోరునో, ఆరాజును ఆ అభిజిన్నక్షత్రమందు యుద్ధప్రయత్నింపఁజేయవలెను. అప్పుడు ఆ రాజు జయింప శక్యము కాని సైన్యమునే జయించును. ఇంతను ఏమనఁగా - శత్రువు యొక్క పాపమునే శత్రు సైన్యము జయింపఁబడినదానివలె నగును. అనఁగా ఠః రాజునకు కొంచెమైనను ప్రయాసము ఉండదు. ఇది కూడ నక్షత్ర ప్రశంసయే.

5. మంత్రము : ప్రజాపతిః పశూనసృజత । తే నక్షత్రం నక్షత్ర ముపాతిష్ఠన్త । తే సమావన్త ఏవాభవన్ । తే రేవతీ ముపాతిష్ఠన్త (౪) । తే రేవత్యాం ప్రాభవన్ । తస్మాద్రేవత్యాం పశూనాం కుర్వీత । యత్కించార్వాచీనగ్ం సోమాత్ । ప్రైవ భవన్తి, ఇతి ।

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, పశూన్=పశువులను, అసృజత=సృజించెను. తే=ఆ పశువులు, నక్షత్రం నక్షత్రమ్=రేవతీ వ్యతిరిక్తమైన నక్షత్రమును, ఉపాతిష్ఠన్త=సమీపించి యుండెను. తే=అవి, సమావన్తః ఏవ=సమానములుగానే, అభవన్=ఉండెను. తే=ఆ పశువులు, రేవతీమ్=రేవతీ నక్షత్రమును సమీపించి యుండెను. తే=అవి, రేవత్యామ్=రేవతీ నక్షత్రమునందు, ప్రాభవన్=వృద్ధి నొందినవి. తస్మాత్=ఆ కారణమువలన, రేవత్యామ్=రేవతీ నక్షత్రమునందు, పశూనామ్=పశువులకు సంబంధించినదియు, సోమాత్=సోమయాగము కంటె, అర్వాచీనమ్=అర్వాచీనమైనదియు నగు, యత్ కించ=ఏదియేని ఒక కర్మను, కుర్వీత=చేయవలెను. ప్ర భవన్త్యేవ=ప్రభూతములే యగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి రేవతీ నక్షత్రమును శ్రౌత కర్మాంగముగ విధించుచున్నది. ప్రజాపతి సృష్టించిన పశువులు రేవతీ వ్యతిరిక్తమైన ఆ అభిజిన్నక్షత్రమునందు స్వకీయ స్వామిగృహమునందు సమాగతములై సమముగానే ఉండెను. ఎన్ని పశువులు వచ్చినవో, అన్ని పశువులే యుండెను. వృద్ధిని మాత్రము పొందలేదు. అనంతరము అవి రేవతీ నక్షత్రమునందు స్వ స్వామిగృహమును పొందినవై వృద్ధి నొందినవి. ఆ కారణమువలన పశువులకు సంబంధించిన నదియు, ''వాయవ్యగ్ం శ్వేత మాలభేత'' ఇత్యాదిమైనదియు, సోమయాగముకంటె అర్వాచీన మైనదియునగు కర్మను రేవతీ నక్షత్రమునందు చేయవలెను. దానిచే పశువులు వృద్ధి నొందును. సమ శబ్దమునకుఁ జేరిన 'అవతు' ప్రత్యయము స్వార్థకము.

6. మంత్రము : సలిలం వా ఇద మన్తరాసీత్ । యదతరన్ । తత్తారకాణాం తారకత్వమ్ । యో వా ఇహ యజతే । అముగ్ం స లోకం నక్షతే । తన్నక్షత్రాణాం నక్షత్రత్వమ్ (౫) । దేవగృహా వై నక్షత్రాణి । య ఏవం వేద । గృహ్యైవ భవతి, ఇతి ।

అన్వయము : అన్తఃకు=ద్యావాపృథివుల మధ్యమందు, ఇదమ్=ఈ కనఁబడుచున్న సర్వ జగత్తు, సలిలం వై=సలిలముగానే (ఉదకముగానే), ఆసీత్=ఉండెను. అతరన్ యత్=కృత్తికాది నక్షత్రములు ఆ సలిలమును తరించుట (దాఁటుట) యేది కలదో, తత్=అతరించుటవలన, తారకాణామ్=నక్షత్రములకు, తారకత్వమ్='తారక' అనుపేరు (తారకత్వము), సంపన్నమ్=సంపన్న మైనది. యఃవై=ఏ యజమానుఁడైతే, ఋహ=ఈ నక్షత్ర యుక్త కాలమందు, యజతే=యాగమును చేయునో, సఃకు=ఆ యజమానుఁడు, అముం లోకమ్=స్వర్గ లోకమును, నక్షతే=పొందును. తత్=ఆ కారణమువలన, నక్షత్రాణామ్=నక్షత్రములకు, నక్షత్రత్వమ్='నక్షత్రము' అను నామము, సంపన్నమ్=సంపన్న మైనది. నక్షత్రాణి=నక్షత్రములు, దేవగృహాఃవై=దేవతా గృహ సదృశములే. యఃకు=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనునో, సఃకు=అతఁడు, గృహ్యేవ=ప్రసిద్ధ గృహములు కలవాఁడే (లేదా - బహు గృహములు కలవాఁడే), భవతి=అగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి నామ నిరుక్తిచేతను, దేవ సంబంధముచేతను నక్షత్రములను ప్రశంసించుచున్నది. పూర్వము ద్యావాభూముల మధ్యమునఁ గనఁబడుచున్న ఈ స్థావర జంగమాత్మక జగత్తు అంతయు ఉదకముగనే ఉండెను. అప్పుడు కృత్తికాదులు ఆ సలిలమును దాఁటి లోకాంతరములకు వెళ్లినవి. కావున 'తరన్తీతి తారకాఃకు' అను వ్యుత్పత్తిచే తారకలకు (నక్షత్రములకు) 'తారక' అను పేరు సిద్ధించినది. ఈ నక్షత్ర యుక్త కాలమందు యాగమును చేయు యజమానుఁడు స్వర్గ లోకమును పొందును. ''నక్ష-గతౌ'' అను ధాతువునుండి నక్షత్ర శబ్దము ఉత్పన్న మైనది. గతి అనఁగా పొందుట. 'నక్షతే-పొందుచున్నాఁడు' అను వ్యుత్పత్తిచే నక్షత్రములకు 'నక్షత్రము' అను పేరు సిద్ధించినది. మనుష్యులు దీని ప్రకాశముచే గృహములందు వ్యవహరించుచున్నవిధముగనే దేవతలు నక్షత్ర ప్రకాశముచే వ్యవహరించుచుందురు. కనుక నక్షత్రములు దేవతా గృహ సదృశములు. ఈ విధముగ తెలిసికొనిన పురుషుఁడు ప్రసిద్ధ గృహము కలవాఁడు. కాని, బహు గృహములు కలవాఁడు కాని యగును.

7. మంత్రము : యాని వా ఇమాని పృథివ్యాశ్చిత్రాణి। తాని నక్షత్రాణి। తస్మాదక్షీలనామగ్ంశ్చిత్రే। నావాస్యేన్న యజేత। యథా పాపాహే
కురుతే। తాదృగేవ తత్, ఇతి।

అన్వయము : పృథివ్యాఃకు=పృథివీ సంబంధులైన, ఇమాని చిత్రాణి=ఈ గ్రామ నగరాది స్థానములు, యానివై=ఏవియైతే, సన్తి=కలవో, తాని=అవి, నక్షత్రాణి=నక్షత్ర సదృశములు. తస్మాత్=ఆ కారణమువలన, చిత్రే=భూ సంబంధియైన చిత్రరూప స్థానమునందలి, అశ్లీల నామమ్=అశ్లీల నామకమైన గ్రామాదికమును, న అవస్యేత్=అధిష్ఠించరాదు, న యజేత=యాగాద్యనుష్ఠానమును (ఆ స్థానమునందు) చేయరాదు. యథా=ఏ విధముగ, పాపాహే=నిషిద్ధ దినమునందు, కురుతే=చేయుచున్నాఁడో, తత్=ఆ నిషిద్ధ దేశమునందు చేయఁబడినది కూడ, తాదృగేవ=అటువంటిదియే, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇక ఇచట ప్రసంగవశమున శ్రుతి లౌకికమైన ఒకానొక ధర్మమును విధించుచున్నది. పృథివీ సంబంధులైన వివిధములైన గ్రామ నగరాదులు నక్షత్ర సదృశములు. ద్యులోకమునందు ఉపకారకములైన వివిధ నక్షత్రములు కనఁబడుచున్నవిధముగ భూమియందు గ్రామ నగరాదులు కనఁబడుచున్నవి. అందువలన భూలోకమునందు చిత్రరూపమును, ప్రతికూల నక్షత్రమువలె నిందితమును, మ్లేచ్ఛ జన భూయిష్ఠమును అశ్లీల నామకమైన గ్రామమునందు నివసించరాదు. మఱియు యాగాద్యనుష్ఠానమును చేయరాదు. ఆ అశ్లీలగ్రామమునందు నివసించుట కాని, యాగాద్యనుష్ఠానము చేయుట కాని నిషిద్ధ దినమునందు చేయఁబడినదివలె నగును.

8. మంత్రము : దేవనక్షత్రాణి వా అన్యాని (ఽ)। యమనక్షత్రాణ్యన్యాని। కృత్తికాఃకు ప్రథమమ్। విశాఖే ఉత్తమమ్। తాని దేవనక్షత్రాణి।
అనూరాధాఃకు ప్రథమమ్। అపభరణీరుత్తమమ్। తాని యమనక్షత్రాణి। యాని దేవనక్షత్రాణి। తాని దక్షిణేన పరియన్తి।
యాని యమనక్షత్రాణి (ఽ)। తాన్యుత్తరేణ, ఇతి।

అన్వయము : అన్యాని=యమ నక్షత్రములకంటె ఇతరములైనవి, దేవనక్షత్రాణి వై=దేవ నక్షత్రములే. అన్యాని=దేవ నక్షత్రములకంటె ఇతరములైనవి, యమనక్షత్రాణి=యమ నక్షత్రములు. కృత్తికాఃకు=(అంబ, దుల ఇత్యాది కృత్తికల సమష్టి) కృత్తికా నక్షత్రము, ప్రథమమైనది. విశాఖే=విశాఖా నక్షత్రము, ఉత్తమమ్=అంతిమ మైనది. తాని=కృత్తికాదులు, విశాఖాంతములైన ఆ నక్షత్రములు, దేవ నక్షత్రాణి=దేవ నక్షత్రములు. అనూరాధాఃకు=అనూరాధా నక్షత్రము, ప్రథమమ్=ప్రథమ మైనది. అపభరణీఃకు=భరణీ నక్షత్రము, ఉత్తమమ్=అంతిమమైనది. తాని=అనూరాధాదులు, భరణ్యంతములైన ఆ నక్షత్రములు, యమ నక్షత్రాణి=యమ నక్షత్రములు.

దేవ నక్షత్రాణి యాని (సన్తి)=కృత్తికాదులు, విశాఖాంతములైన ఏ దేవ నక్షత్రములకలవో, తాని=ఆ దేవ నక్షత్రములు, దక్షిణేన=దేవలోకమునకు సమీపమైన దక్షిణ పార్శ్వమునందు, పరియన్తి=పరిభ్రమించుచున్నవి. యాని యమ నక్షత్రాణి సన్తి=అనూరాధాదులు, భరణ్యంతములైన ఏ యమ నక్షత్రములు కలవో, తాని=ఆ యమ నక్షత్రములు, ఉత్తరేణ=యమ లోకమునకు సమీపమైన ఉత్తర పార్శ్వమునందు, పరియన్తి=పరిభ్రమించుచున్నవి.

తాత్పర్యము : నక్షత్రములలోని ఉత్తమాధమ విభాగమును చూపుటకై యిచట శ్రుతి నక్షత్రములను దేవ యమ సంబంధులుగా ఉపన్యసించి ఆ నక్షత్రముల సంచారమును తెలియఁజేయుచున్నది.

దేవ నక్షత్రములు, యమ నక్షత్రములునని నక్షత్రములు రెండు వర్గములుగా నున్నవి. కృత్తికనుండి విశాఖవఱకుఁ గల నక్షత్రములు దేవ నక్షత్రములు. అనూరాధనుండి భరణివఱకుఁ గల నక్షత్రములు యమ నక్షత్రములు. కృత్తికాదులైన దేవ నక్షత్రములు దేవ లోకమునకు సమీపమైన దక్షిణ పార్శ్వమునందు సంచరించుచున్నవి. అనూరాధాదులైన యమ నక్షత్రములు యమ లోకమునకు సమీపమైన ఉత్తర పార్శ్వమునందు సంచరించుచున్నవి. అశ్విన్యాదులు, రేవత్యంతములునని లోకమునందు నక్షత్ర పరిగణనము కలదు. వేదమునందు కృత్తికాదులు, భరణ్యంతములునని పరిగణనము చేయఁబడినది. 'దక్షిణేన,' 'ఉత్తరేణ' అను దక్షిణోత్తర శబ్దములమీఁది 'ఏనబ్' ప్రత్యయము ''ఏనబన్యతరస్యా మదూరేఽపఞ్చమ్యాఃకు'' అను సూత్రముచే విహిత మైనది. ఇది అదూరార్థకము. కనుక సమీప దక్షిణ పార్శ్వమునందు, సమీపోత్తర పార్శ్వమునందు అని అర్థము చెప్పఁబడినది.

9. మంత్రము : అన్వేషా మరాట్స్మేతి। తదనూరాధాఃకు। జ్యేష్ఠమేషా మవధిష్మేతి। తజ్జ్యేష్ఠఘ్నీ। మూలమేషా మవృక్షామేతి। తస్మాదపభరణీ।
యన్నాసహన్త తదసౌధాఃకు। యదశ్లీఙత్ (ఙ)। తత్క్లీబా। యదశృణోత్। తత్పుంవిష్ఠాఃకు। యచ్ఛత మభిషజ్యన్।
తచ్ఛతభిషక్ ప్రోష్ఠపదేమాదపచ్ఛన్త। రేవత్యా మరవన్త। అశ్వయుజీ రయుఞ్జత। అపభరణీష్వపవహన్। తాని వా
ఏతాని యమనక్షత్రాణి, ఇతి।

అన్వయము : ఏషామ్=ఈ అసురులయొక్క, (యుద్ధార్థే=యుద్ధము నిమిత్తము, వయమ్=మనము,) అను=అనుకూల, సామగ్రిసే, అరాట్స్మేతి=సమృద్ధుల మైతిమి, ఇతి=అని, (దేవాఃకు=దేవతలు, యస్మిన్=ఏ నక్షత్రమునందు, అబ్రువన్=పలికిరో,) తత్=ఆ నక్షత్రమునకు, అనూరాధాఃకు=అనూరాధ అనిపేరు, (సంపన్నమ్=సంపన్నమైనది). ఏషామ్=ఈ యసురులలో, జ్యేష్ఠమ్=ముఖ్యుని, అవధిష్మేతి=వధించితిమని, యస్మిన్=ఏ నక్షత్రమునందు, దేవాఃకు=దేవతలు, అబ్రువన్=పలికిరో, తత్=ఆ నక్షత్రమునకు, జ్యేష్ఠఘ్నీ=జ్యేష్ఠఘ్ని అని పేరు, సంపన్నమ్. ఏషామ్=ఈ అసురులయొక్క, మూలమ్=నివాస స్థానమును, అవృక్షామేతి=విచ్ఛిన్నము చేసితిమని, యస్మిన్, దేవాఃకు, అబ్రువన్=ఏ నక్షత్రమందు పలికిరో, తత్=ఆ నక్షత్రమునకు, మూలబర్హణీ=మూలబర్హణి యను పేరు, సంపన్నమ్. (యయోఃకు నక్షత్రయోఃకు=ఏ నక్షత్రములందు, దేవకృతమ్ ఉపద్రవమ్=దేవతలచేఁ జేయఁబడిన ఉపద్రవమును,) యత్=ఏ కారణమువలన, న అసహన్త=అసురులు సహింప నశక్తులైరో, తత్=ఆ కారణమువలన, అషాఢాఃకు ఇతి=నక్షత్ర ద్వయమునకు అషాఢ అని, సంపన్నమ్=పేరు సిద్ధించినది.

అయుఙ్ఞేతి అశ్వినీ' అను వ్యుత్పత్తిచే ఈ నక్షత్రమునకు అశ్వయుక్ యను పేరు ఏర్పడినది. అశ్విని యని లౌకిక వ్యవహారము. అపభరణీ నక్షత్రమందు ప్రాణాపహారమును అసురులు వహించిరి కనుక 'అపభరణమ్- ప్రాణాపహారమ్, అహన్' అను వ్యుత్పత్తిచే దీనికి అపభరణి అను పేరు ఏర్పడినది. భరణి యని లౌకిక వ్యవహారము. ఆ యీ అనూరాధాది నక్షత్రములు యమునివలె అసురులకు మరణ హేతువు లగుటవలన యమనక్షత్రము లనఁబడినవి.

10. మంత్రము : యాన్యేవ దేవ నక్షత్రాణి । తేషు కుర్వీత యత్కామీ స్యాత్ । పుణ్యాహ ఏవ కురుతే (ఴ), ఇతి ।

చకారైవం వేదభయోరేవం లోకయోర్విదు రజయ న్రేవతీ ముపతిష్ఠన్త నక్షత్రత్వ మన్యాని యాని యమనక్షత్రాణ్యృక్షేణ

ద్యమనక్షత్రాణి త్రీణి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

అర్థము : దేవనక్షత్రాణ్యేవ=దేవనక్షత్రములే, యానిసన్తి=ఏవికలవో, యఃయత్కామీ స్యాత్=ఏపురుషుఁడు కామ్యకర్మను చేయువాఁడగునో, సఃఅ పురుషుఁడు, తేషు=ఆ దేవ నక్షత్రములందు, కుర్వీత=కామ్యకర్మలను, కుర్వీత=చేయవలెను, సఃఅతఁడు, పుణ్యాహే ఏవ=పుణ్యదినమునందే, కురుతే=చేసినవాఁ డగును.

తాత్పర్యము : అనూరాధాది యమనక్షత్రములు నామనిర్వచనమువలననే అధమములని స్పష్ట మగుటచే అవి విడువఁదగినవని స్మరించుటవలన ఇతరములైన కృత్తికాది దేవనక్షత్రములు ఉత్తమములని ధ్వనించుటవలనను, ఆ కృత్తికాది దేవనక్షత్రములందు లౌకిక, వైదిక కామ్యకర్మానుష్ఠానమును శ్రుతి యిచట విధించుచున్నది.

కామ్యకర్మను చేయునతఁడు కృత్తికాదులైన దేవనక్షత్రములందే కామ్యకర్మలను చేయవలెను. ఆ దేవనక్షత్రములందు చేయుటవలన ఇతరములైన కాలదోషములు ఉపశమించుటచే అతఁడు పుణ్యదినమునందే చేసినవాఁడగును.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే

తృతీయోఽనువాకః

1. మంత్రము : దేవస్య సవితుః ప్రాతః ప్రసవ ప్రాణ । వరుణస్య సాయ మాసవేకపానః, ఇతి ।

అవతారిక: ద్వితీయానువాకమునందు నక్షత్రాధారముగ శుభకాలము నిరూపించఁబడినది. దివసభాగాధారముగ శుభకాలము ఈ తృతీయానువాకమునందు నిరూపించఁబడుచున్నది. అహస్సునకు అయిదు విభాగములు కలవు. ప్రాతఃకాలము, సంగవ కాలము, మధ్యాహ్న కాలము, అపరాహ్ణ కాలము, సాయంకాలము అనునవి ఆ విభాగములు. వానిలో అద్యంతములైన ప్రాత స్సాయంకాలముల స్వభావమును ఈ మంత్రము తెలియఁజేయుచున్నది.

అర్థము : ప్రాతఃప్రాతఃకాలము, సవితుఃదేవస్య=ప్రేరకుఁడైన దేవునియొక్క, ప్రసవఃప్రేరణ యుక్త మైనది. ప్రాణఃప్రాణ రూపమైనది. సాయమ్=సాయంకాలము, వరుణస్య=వరుణ సంబంధి. ఆసవఃప్రాణి ప్రేరణను ఉపరమింపఁజేయునది. అపానఃఅపాన రూపము.

తాత్పర్యము : ఉదయానంతర భావియైన ముహూర్త త్రయాత్మక కాలము ప్రాతశ్శబ్ద వాచ్యము. అది ప్రేరకుఁడైన సూర్య దేవుని ప్రేరణతో కూడియుండునది. సూర్యుఁ డుదయించఁగానే అనుష్ఠాతలు, కర్షకులు, సేవకులు, వణిజులు తమ తమ కార్యములందు సూర్య ప్రకాశముచే ప్రేరణ చేయఁబడుచుందురు. ఆ కారణమువలన ప్రకర్షేణ అనితి- చేష్టతే సర్వో లోకః అత్రేతి ప్రాణఃఅను వ్యుత్పత్తిచే ఆ ప్రాతఃకాలము ప్రాణరూపము. అహస్సునకు అంతిమమైన ముహూర్త త్రయాత్మక కాలము సాయం శబ్ద వాచ్యము. తదనంతరము తమస్సుచే జగత్తు ఆవరించఁబడుటవలన ఆ కాలము వరుణ సంబంధి యగుచున్నది. అస్తమయ కాలమున సర్వ ప్రాణులు తమ తమ వ్యాపారములనుండి ఉపరమించుటవలన ఆ కాలము ఆసవ మనఁబడుచున్నది. అపగత చేష్ట మగుటవలన అపాన రూపమని చెప్పఁబడుచున్నది.

2. మంత్రము : యత్ప్రతీచీనం ప్రాతస్తనాత్ । ప్రాచీనగ్ం సంగవాత్ । తతో దేవా అగ్నిష్టోమం నిరమిమత । తత్తదాత్తవీర్యం నిర్మార్ష్టిః,

ఇతి ।

అర్థము : యత్=ఏది, ప్రాతస్తనాత్=ప్రాతస్తనముకంటె, ప్రతీచీనమ్=ప్రతీచీనమో, సంగవాత్=సంగవ కాలముకంటె, ప్రాచీనమ్=ప్రాచీనమో, తతఃఆ సంధి రూప కాలమునుండి, అగ్నిష్టోమమ్=అగ్నిష్టోమ సంస్థా రూపమైన సోమ యాగమును, దేవాఃదేవతలు, నిరమిమత=నిర్మించిరి. తత్=ఆ కారణమువలన, తత్=అది, ఆత్తవీర్యమ్=దేవతలచే గ్రహించఁబడిన సారము కలది, నిర్మార్ష్టిఃనిర్గతమైన మార్గము (శుద్ధి) కలదియు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ప్రాతస్సంగవములలోని ప్రథమ ద్వితీయ భాగములయొక్క సంధిరూప కాలమును హేయముగా శ్రుతి ఇచట నిరూపించుచున్నది.ముహూర్త త్రయాత్మకమైన ప్రాతఃకాలమునందలి అంతిమ ముహూర్తమును వేఱుచేయఁగా నేర్పడిన స్వరూపము ప్రాతస్తన కాలముకంటె ప్రతీచీనమని చెప్పఁబడుచున్నది. ముహూర్త త్రయాత్మకమైన సంగవ మనెడి ద్వితీయ భాగముయొక్క ప్రథమ ముహూర్తమును వేఱుచేయఁగా నేర్పడిన స్వరూపము సంగవముకంటె ప్రాచీనమని వ్యపదేశించఁబడుచున్నది. ప్రాతఃకాలమునుండి ప్రతీచీనమును, సంగవమునుండి ప్రాచీనమునైన ముహూర్త ద్వయాత్మక సంధిరూపమైన కాలరూపమునుండి అగ్నిష్టోమ సంస్థారూపమైన సోమయాగమును దేవతలు నిర్మించిరి. ఆ విధముగ ఆ సంధిరూపముయొక్క సారమును దేవతలు గ్రహించుటవలన అది సార విహీన మైనది. అందువలన అది నిర్మార్ష్టికాల మైనది. మార్ష్టి- మార్జనము. అనఁగా శుద్ధి. ఆ శుద్ధినుండి నిర్గత మైనది నిర్మార్ష్టిమని యర్థము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే తృతీయోఽనువాకః

1. మంత్రము : దేవస్య సవితుః ప్రాతః ప్రసవః ప్రాణః । వరుణస్య సాయ మాసవీకపానః, ఇతి ।

అవతారిక: ద్వితీయానువాకమునందు నక్తంధారముగ శుభకాలము నిరూపించఁబడినది. దివసభాగాధారముగ శుభకాలము శృతృతీయానువాకమునందు నిరూపించఁబడుచున్నది. అహస్సునకు అయిదు విభాగములు కలవు. ప్రాతఃకాలము, సంగవకాలము, మధ్యాహ్నకాలము, అపరాహ్ణకాలము, సాయంకాలము అనునవి ఆ విభాగములు. వానిలో అద్యంతములైన ప్రాత స్సాయంకాలముల స్వభావమును ఈ మంత్రము తెలియఁజేయుచున్నది.

అర్థము : ప్రాతఃప్రాతఃకాలము, సవితుఃదేవస్య=ప్రేరకుఁడైన దేవునియొక్క, ప్రసవఃప్రేరణ యుక్త మైనది. ప్రాణఃప్రాణ రూపమైనది. సాయమ్=సాయంకాలము, వరుణస్య=వరుణ సంబంధి. ఆసవఃప్రాణి ప్రేరణను ఉపరమింపఁజేయునది. అపానఃఅపాన రూపము.

తాత్పర్యము : ఉదయానంతర భావియైన ముహూర్త త్రయాత్మక కాలము ప్రాతశ్శబ్ద వాచ్యము. అది ప్రేరకుఁడైన సూర్య దేవుని ప్రేరణతో కూడియుండునది. సూర్యుఁడుదయించఁగానే అనుష్ఠాతలు, కర్తలు, సేవకులు, వణిజులు తమ తమ కార్యములందు సూర్య ప్రకాశముచే ప్రేరణ చేయఁబడుచుందురు. ఆ కారణమువలన ప్రకర్షేణ అనితి - చేష్టతే సర్వో లోకః అస్మాతి ప్రాణఃప్రాణ, అను వ్యుత్పత్తిచే ఆ ప్రాతఃకాలము ప్రాణరూపము. అహస్సునకు అంతిమమైన ముహూర్త త్రయాత్మక కాలము సాయం శబ్ద వాచ్యము. తదనంతరము తమస్సుచే జగత్తు ఆవరించఁబడుటవలన ఆ కాలము వరుణసంబంధి యగుచున్నది. అస్తమయ కాలమున సర్వ ప్రాణులు తమ తమ వ్యాపారములనుండి ఉపరమించుటవలన ఆ కాలము అసవ మనఁబడుచున్నది. అపగత చేష్ట మగుటవలన అపాన రూపమని చెప్పఁబడుచున్నది.

2. మంత్రము : యత్ప్రతీచీనం ప్రాతస్తనాత్ । ప్రాచీనగ్ం సంగవాత్ । తతో దేవా అగ్నిష్టోమం నిరమిమత । తత్తదాత్తవీర్యం నిర్మార్గః, ఇతి ।

అర్థము : యత్=ఏది, ప్రాతస్తనాత్=ప్రాతస్తనముకంటె, ప్రతీచీనమ్=ప్రతీచీనమో, సంగవాత్=సంగవ కాలముకంటె, ప్రాచీనమ్=ప్రాచీనమో, తతఃఆ సంధి రూప కాలమునుండి, అగ్నిష్టోమమ్=అగ్నిష్టోమ సంస్థ రూపమైన సోమయాగమును, దేవాఃదేవతలు, నిరమిమత=నిర్మించిరి. తత్=ఆ కారణమువలన, తత్=అది, ఆత్తవీర్యమ్=దేవతలచే గ్రహించఁబడిన సారము కలది, నిర్మార్గఃనిర్గతమైన మార్గము (శుద్ధి) కలదియు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ప్రాతస్సంగవములలోని ప్రథమ ద్వితీయ భాగములయొక్క సంధిరూప కాలమును హేయముగా శ్రుతి ఇచట నిరూపించుచున్నది.ముహూర్త త్రయాత్మకమైన ప్రాతఃకాలమునందలి అంతిమ ముహూర్తమును వేఱుచేయఁగా నేర్పడిన స్వరూపము ప్రాతస్తన కాలముకంటె ప్రతీచీనమని చెప్పఁబడుచున్నది. ముహూర్త త్రయాత్మకమైన సంగవ మనెడి ద్వితీయ భాగముయొక్క ప్రథమ ముహూర్తమును వేఱుచేయఁగా నేర్పడిన స్వరూపము సంగవముకంటె ప్రాచీనమని వ్యపదేశించఁబడుచున్నది. ప్రాతఃకాలమునుండి ప్రతీచీనమును, సంగవమునుండి ప్రాచీనమునైన ముహూర్త ద్వయాత్మక సంధిరూపమైన కాలరూపమునుండి అగ్నిష్టోమ సంస్థారూపమైన సోమయాగమును దేవతలు నిర్మించిరి. ఆ విధముగ అ సంధిరూపమయొక్క సారమును దేవతలు గ్రహించుటవలన అది సార విహీన మైనది. అందువలన అది నిర్మార్గమైనది. మార్గము- మార్జనము. అనఁగా శుద్ధి. ఆ శుద్ధినుండి నిర్గత మైనది నిర్మార్గమని యర్థము.

3. మంత్రము : మిత్రస్య సంగవః । తత్పుణ్యం తేజస్వ్యహః । తస్మాత్తర్హి పశవః సమాయన్తి, ఇతి ।

అర్థము : సంగవఃసంగవ మనెడి అహస్సుయొక్క ద్వితీయ భాగము, మిత్రస్యమిత్రదేవ సంబంధి. తత్ అహఃఆ మిత్ర దేవుని సంబంధియైన అహస్స్వరూపము, పుణ్యమ్=పుణ్య మైనది. తేజస్వీతేజస్వంతము. తస్మాత్=ఆ అహస్స్వరూపము తేజస్వియగుటవలన, తర్హి= ఆ సంగమ కాలమందు, (అహస్స్వరూపమందు), పశవఃపశువులు, సమాయన్తి=అరణ్యములందు బాగుగ సంచరించుచున్నవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రాతఃకాలమునువలెసంగవ కాలమును ప్రశంసించుచున్నది. అహస్సుయొక్క ద్వితీయ భాగమైన ముహూర్త త్రయాత్మక సంగమ కాలమునకు మిత్రదేవుఁడు స్వామి. మిత్రదేవుఁడు సర్వానుగ్రాహకుఁడు. ఆ అహస్స్వరూపము అధ్యయనాది పుణ్యకర్మోపేత మగుటవలన పుణ్యమైనది. కనుకనే తేజస్వంతము. తేజస్వి యగుటవలననే ఆ సంగవ కాలమునందు పశువులు అరణ్యములందు బాగుగ సంచరించుచున్నవి.

4. మంత్రము : యత్ప్రతీచీనగ్ం సంగవాత్ (౧) । ప్రాచీనం మధ్యందినాత్ । తతో దేవా ఉక్థ్యం నిరమిమత । తత్తదాత్తవీర్యం నిర్మార్గః, ఇతి ।

అర్థము : సంగవాత్=సంగవ కాలముకంటె, యత్=ఏది, ప్రతీచీనమ్=ప్రతీచీనమో, మధ్యందినాత్=మధ్యందినముకంటె, ప్రాచీనమ్=ప్రాచీనమో, తతఃఆ సంధి రూప కాలమునుండి, దేవాఃదేవతలు, ఉక్థ్యమ్=ఉక్థ్య మనెడి కర్మను, నిరమిమీత=నిర్మించిరి. తత్=ఆ కారణమువలన, తత్=అది, ఆత్తవీర్యమ్=దేవతలచే గ్రహించఁబడిన సారము కలది. నిర్మార్గఃనిర్గతమైన శుద్ధి కలదియు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి అహస్సుయొక్క ద్వితీయతృతీయ భాగములయొక్క సంధినిపూర్వసంధినివలె నిందించుచున్నది. ముహూర్త త్రయాత్మక సంగవ కాలమందలి అంతిమ ముహూర్తమును వేఱుచేయగా నేర్పడిన స్వరూపము సంగవ కాలముకంటె ప్రతీచీన మగును. ముహూర్త త్రయాత్మక మధ్యాహ్నముయొక్క ప్రథమ ముహూర్తమును వేఱుచేయఁగా నేర్పడిన స్వరూపము మధ్యాహ్నముకంటె ప్రాచీన మగును. ఆ ముహూర్త ద్వయాత్మక సంధికాలమునుండి దేవతలు ఉక్థ్య క్రతువును నిర్మించిరి. ఆ కారణమువలన ఆ సంధిరూప కాలము దేవతలచే గ్రహించఁబడిన సారము కలదైనది. కనుకనే నిర్మార్గ శుద్ధి రహిత మైనది.

5. మంత్రము : బృహస్పతేర్మధ్యందినః । తత్పుణ్యం తేజస్వ్యహః । తస్మాత్తర్హి తేకక్ష్యం తపతి, ఇతి ।

అర్థము : మధ్యందినఃమధ్యందిన కాలము, బృహస్పతేఃబృహస్పతి సంబంధి. తత్ అహఃఆ అహస్స్వరూపము, పుణ్యమ్=పుణ్యమైనది. తేజస్వీతేజస్వంతము. తస్మాత్=ఆ కారణమువలన, తర్హి=ఆ మధ్యాహ్న కాలమున, తే=ఆ పశువులు, అక్ష్యిష్ఠం తపతి=ఉద్వేగ రహితముగ నాశరహితమైన అవస్థాన రూప తపస్సు నాచరించుచున్నవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి అహస్సుయొక్క తృతీయ భాగమైన మధ్యాహ్న కాలమును ప్రశంసించుచున్నది. మధ్యాహ్న కాలమునకు బృహస్పతి స్వామి. బృహస్పతి అతిశయముగ బ్రహ్మవర్చసి యగుటవలన ఆ బృహస్పతి సంబంధియగు అహస్స్వరూపము పుణ్య మైనది. ఆ సమయమున పశువులు ఉద్వేగము లేకుండ నాశ రహితమైన అవస్థాన రూప తపస్సు నాచరించుచుండును.ఆ విధముగ అవస్థానమే (ఉండుటయే) పశువుల తపస్సు. ''గావో వా ఏతత్క్రతుమాసత'' అను చోట అటువంటి తపస్సే ప్రతిపాదించఁబడినది. పశువులు మధ్యాహ్న కాలమున ఒకచోట పరుండి నెమరువేయుచుండును. అనఁగా అవి సంగవ కాలమున అరణ్యములందు మేత మేసి మధ్యాహ్న కాలమున ఒకచోట పరుండి కొంచెము నమలి తిన్నదానిని నోటికి తెచ్చుకొని మరల చక్కఁగా నమలుచుండును. ఆ విధముగ నెమరువేయుచు ప్రశాంతముగ నుండుటయే పశువుల తపస్సని భావము.

6. మంత్రము : యత్ప్రతీచీనం మధ్యందినాత్ । ప్రాచీనమపరాహ్ణాత్ । తతో దేవాः షోడశినం నిరమిమత । తత్తదాత్తవీర్యం నిర్మార్ష్టి (౨), ఇతి ।

అర్థము : మధ్యందినాత్ యత్ ప్రతీచీనమ్, అపరాహ్ణాత్, ప్రాచీనమ్, తతः, దేవాः షోడశినమ్=షోడశి క్రతువును, నిరమిమత, తత్, తత్, ఆత్తవీర్యమ్. నిర్మార్ష్టి. అర్థమును ద్వితీయ చతుర్థ మంత్రములకువలెనే గ్రహించవలెను. ఇందలి పదము లన్నియు ఆ మంత్రముల వ్యాఖ్యానమున వివరించఁబడినవి.

తాత్పర్యము: ఇచట శ్రుతి అహస్సుయొక్క తృతీయ చతుర్థ భాగముల సంధిని నిందించుచున్నది. తాత్పర్యము పూర్వమువలెనే గ్రాహ్యము.

7. మంత్రము : భగస్యాపరాహ్ణः । తత్పుణ్యం తేజస్వ్యహः । తస్మాదపరాహ్ణే కుమార్యः భగమిచ్ఛమానా శ్చరన్తి, ఇతి ।

అర్థము : అపరాహ్ణः=ముహూర్త త్రయాత్మకమైన అహస్సుయొక్క చతుర్థ భాగము, భగస్య=సౌభాగ్య దేవతా సంబంధి, తత్ అహः=ఆ సౌభాగ్య దేవ సంబంధియైన అహస్స్వరూపము, పుణ్యమ్=పుణ్య మైనది. తేజస్వి=తేజస్వంతమైనది, తస్మాత్=ఆ కారణమువలన, అపరాహ్ణే=అపరాహ్ణ కాలమందు, కుమార్యः=కుమార్తెలు, భగమ్=సౌభాగ్యమును (శృంగార విశేషమును), ఇచ్ఛమానాः=కోరుచున్నవారై, చరన్తి=సంచరించుచున్నారు.

తాత్పర్యము : భగదేవుఁడు సౌభాగ్యాధిపతి. ఈ భగుఁడు ద్వాదశాదిత్యులలో నొకఁడు. అపరాహ్ణ కాలము భగదేవ సంబంధి. ఆ అపరాహ్ణాత్మకమైన అహస్స్వరూపము పుణ్యము, తేజస్వంతమునైనది. గృహమునందుఁ గల అందఱు స్త్రీలును వ్యాపారములను పూర్తిచేసిన పిమ్మట అపరాహ్ణ కాలమునందు తల్లులు తమ కుమార్తెలకు అంగప్రక్షాళన, ధమ్మిల్ల బంధన, నయనాంజనాదులచే శృంగారమును (సౌభాగ్యమును) చేయుచుందురు. సౌభాగ్య దేవత అపరాహ్ణాధి స్వామి యగుటచే ఇది యుచితమే. ఇచట శ్రుతి చతుర్థ భాగమైన అపరాహ్ణమును ప్రశంసించినది.

8. మంత్రము : యత్ప్రతీచీన మపరాహ్ణాత్ । ప్రాచీనగ్ం సాయాత్ । తతో దేవా అతిరాత్రం నిరమిమత । తత్ర దాత్తవీర్యం నిర్మార్ష్టి, ఇతి ।

అర్థము : అపరాహ్ణాత్, యత్, ప్రతీచీనమ్. సాయాత్=సాయాహ్నముకంటె (ముహూర్త త్రయాత్మక సాయంకాలముకంటె), ప్రాచీనమ్. తతः, దేవాः, అతిరాత్రమ్=అతిరాత్ర క్రతువును, నిరమిమత, తత్, తత్, ఆత్తవీర్యమ్. నిర్మార్ష్టి. అర్థము ద్వితీయ చతుర్థ మంత్రముల వ్యాఖ్యానం వివరించఁబడినది.

తాత్పర్యము : ఇచట శ్రుతి అహస్సుయొక్క చతుర్థ పంచమ భాగముల యొక్క సంధిని నిందించుచున్నది. తాత్పర్యము పూర్వమువలెనే గ్రాహ్యము.

9. మంత్రము : వరుణస్య సాయమ్ । తత్పుణ్యం తేజస్వ్యహः । తస్మాత్తర్హి నానృతం వదేత్ (౩), ఇతి ।

అర్థము : సాయమ్=సాయంకాలము, వరుణస్య=వరుణ దేవ సంబంధి. తత్ అహः=ఆ అహస్స్వరూపము, పుణ్యమ్=పుణ్య మైనది. తేజస్వి=తేజస్వంతమైనది, తస్మాత్=ఆ కారణమువలన, తర్హి=ఆ సాయంకాలమందు, అనృతమ్=అసత్యమును, న వదేత్=చెప్పరాదు.

తాత్పర్యము : శ్రుతి ఇచట అహస్సుయొక్క పంచమ భాగమైన సాయంకాలమును ప్రశంసించుచున్నది. సాయంకాలమునకు వరుణ దేవుఁడు స్వామి. వరుణ సంబంధియైన ఆ సాయంకాలము పుణ్యమైనది. తేజస్వ్యంతమైనది. వరుణుఁడు ధర్మదేవత కనుక ఆ పుణ్యకాలమందు అన్యతమును పలికినవానిని వరుణుఁడు బాధించును. కావున ఆ సాయంకాలమందు

అసత్యమును చెప్పరాదు. కనుకనే ''అన్యతే ఖలు వై క్రియమాణే వరుణో గృహ్ణాతి'' 'అసత్యమును పలుకఁగా వరుణుఁడు గ్రహించును' అని శ్రుత్యంతరము చెప్పుచున్నది.

10. మంత్రము : బ్రాహ్మణో వా అష్టావింశో నక్షత్రాణామ్ । సమానస్యాహ్నः పఞ్చ పుణ్యాని నక్షత్రాణి । చత్వార్యశ్లీలాని । తాని నవ । యచ్చ పరస్తా న్నక్షత్రాణాం యచ్చావస్తాత్ । తాన్యేకాదశ । బ్రాహ్మణో ద్వాదశः । య ఏవం విద్వాన్సంవత్సరం వ్రతం చరతి । సంవత్సరేణైవాస్య వ్రతం గుప్తం భవతి, ఇతి ।

అర్థము : బ్రాహ్మణः=బ్రాహ్మణుఁడు, నక్షత్రాణామ్=నక్షత్రములలో, అష్టావింశः వై=అష్టావింశ నక్షత్రము కదా! సమానస్య=సమానమైన, అహ్నः=అహస్సునకు, పుణ్యాని నక్షత్రాణి=అహర్భాగములతోఁ గూడిన నక్షత్రములు, పఞ్చ=అయిదు. అశ్లీలాని=నిందితములైన సంధి కాలములతోఁ గూడిన నక్షత్రములు, చత్వారి=నాలుగు. తాని=ఆ పుణ్యములు, అశ్లీలములును (కలసి), నవ=నవ సంఖ్యాకములు. నక్షత్రాణామ్=పూర్వోక్త నవసంఖ్యాకములైన నక్షత్రాంశయుక్త ప్రాతఃకాలాదులకు, పరస్తాత్=ఉపరిభాగమున, యత్ చ=ఏ ప్రదోష కాల రూపమును, అవస్తాత్=పూర్వభాగమున, యత్ చ = ఏ ఉషఃకాల రూపమును, స్తः=కలవో, తాని=అవి యన్నియు, ఏకాదశ=పదునొకండు, భవన్తి = అగుచున్నవి. బ్రాహ్మణः = పుణ్యాహ వాచనముచే బ్రాహ్మణుఁడు, ద్వాదశः = పండ్రెండవ నక్షత్రము, భవతి = అగుచున్నాఁడు.

యఃఏ పురుషుఁడు, ఏవమ్= పూర్వోక్త విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, సంవత్సరం వ్రతమ్=సంవత్సర కర్మ విశేషమును, చరతి=ఆచరించుచున్నాఁడో, అస్య=ఈ పురుషునియొక్క, సంవత్సరం వ్రతమ్=సంవత్సర వ్రతము, సంవత్సరేణైవ=ప్రసిద్ధమైన సంవత్సర క్రత్వనుష్ఠానముచేతనే, గుప్తమ్=రక్షితము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఉత్తమాధమ కాల విభాగ జ్ఞానమును ప్రశంసించుచున్నది. కృత్తికాదులు, భరణ్యంతములు నైన నక్షత్రములు భరువదియేడు. తదపేక్షచే బ్రాహ్మణుఁడు ఇరువదియెనిమిదవ నక్షత్రము. నక్షత్ర యోగమువలన కాలమునకు కర్మయోగ్యత కలుగువిధముగ బ్రాహ్మణ వచనమువలనఁ గూడ కాలము కర్మయోగ్య మగుచున్నది. కనుకనే ఓష్ఠులు కర్మారంభములందు పుణ్యాహమును చెప్పించుచున్నారు. ఒక అహస్సునకు ప్రాప్తములైన ప్రాతస్సంగవాదులు అయిదు భాగములు నక్షత్రాంశోపేతములగుటవలన అయిదు నక్షత్రము లనఁబడుచున్నవి. అవి పూర్వోక్త విధముగ ప్రశస్తము లగుటవలన పుణ్యములు. సంధిరూపములు నాలుగును అగ్నిష్టోమాద్యుత్పాదనముచే నిస్సారము లగుటవలన అశ్లీలములు నిందితములు ననఁబడినవి. ఈ విధముగ పుణ్యములు, అశ్లీలములును కలసి నవ సంఖ్యాకములైనవి.

నవ సంఖ్యాకములైన ఈ నక్షత్రములకు ఉపరిభాగమున ప్రదోష కాలరూపము, పూర్వమున ఉషఃకాల రూపమును కలసి మొత్తము పదునొకండు అగును. తదపేక్షచే పుణ్యాహ వచనముచేత పుణ్యాహత్వ సంపాదకుఁడైన బ్రాహ్మణుఁడు ద్వాదశ సంఖ్యాకుఁ డగుచున్నాఁడు. ఈ విధముగ ఈ కాల విశేషములు ద్వాదశ మాసములుగా భావితములై సంవత్సరత్వమును పొందుచున్నవి. ఈ ప్రకారముగ తెలిసికొనిన పురుషుఁడు సంవత్సర సంపాదనముచేత ఒక దినమునందు వ్రతమును (కర్మవిశేషమును) చేయుచున్నాఁడు. అట్టి అతని వ్రతము ప్రసిద్ధమైన సంవత్సరానుష్ఠానముచే రక్షితమగును. సంవత్సరానుష్ఠానముచే లభించు ఫలము ఈ ఒక దినమునందు అనుష్ఠించఁబడిన వ్రతమువలన లభించునని అర్థము. ఈ విధముగ ఒక ప్రకారమున ద్వాదశ భాగానుసంధానము చెప్పఁబడినది.

11. మంత్రము : సమానస్యాహ్నః పఞ్చ పుణ్యాని నక్షత్రాణి । చత్వార్యశ్లీలాని తాని నవ । అగ్నేయీ రాత్రిః । ఐన్ద్రమహాః । తాన్యేకాదశ । ఆదిత్యో ద్వాదశః । య ఏవం విద్వాన్సంవత్సరం వ్రతం చరతి । సంవత్సరేణైవాస్య వ్రతం గుప్తం భవతి (౪), ఇతి । సఙ్గవా ఖ్షడహ నిరమిమత తత్ర దాత్తవీర్యం నిర్మార్ష్టవేదృవతి సమానస్యాహ్నః పఞ్చ పుణ్యాని నక్షత్రాణ్యష్టౌ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠే తృతీయోఽనువాకః ॥ 3 ॥

అర్థ -

తాత్పర్యములు : సమానస్య అహ్నః, పఞ్చ, పుణ్యాని, నక్షత్రాణి. చత్వారి, అశ్లీలాని, తాని, నవ. అగ్నేయీ =అగ్నిదేవతాకమైన, రాత్రిః = రాత్రి. ఐన్ద్రమ్= ఇంద్ర దేవతాకమైన, అహాః= అహస్సు, తాని=అవి యన్నియు (కలసి). ఏకాదశ=ఏకాదశ సంఖ్యా కములు. అదిత్యః=సూర్యుఁడు, ద్వాదశః=పండ్రెండవ నక్షత్రము. యః, ఏవమ్, విద్వాన్, సంవత్సరం వ్రతమ్, చర తి, అస్య, వ్రతమ్, సంవత్సరేణైవ, గుప్తమ్, భవతి. ఈ మంత్రముయొక్క అర్థ తాత్పర్యములను 10 వ మంత్రముయొక్క అర్థ తాత్పర్యమువలెనే గ్రహించవలెను. పూర్వ మంత్రమునందు ప్రదోషకాలోషఃకాల, బ్రాహ్మణులచే ద్వాదశ సంఖ్య పూరించఁబడినది. ఇచట ఆ త్రయమును పరిత్యజించి అగ్ని దేవతాక రాత్రిని, ఇంద్ర దేవతాకమైన అహస్సును, ఆదిత్యుని ఆ త్రయముయొక్క స్థానమునందు ఉంచి ద్వాదశ భాగానుసంధానము చెప్పఁబడినది.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే

చతుర్థోఽనువాకః

1. మంత్రము : బ్రహ్మవాదినో వదన్తి । కతి పాత్రాణి యజ్ఞం వహన్తీతి । త్రయోదశేతి బ్రూయాత్ । స య ఏవ్రూయాత్ । కస్తాని నిరమిమీతేతి । ప్రజాపతిరితి బ్రూయాత్ । స య ఏవ్రూయాత్ । కుతస్తాని నిరమిమీతేతి । ఆత్మన ఇతి । ప్రాణాపానాభ్యామేవోపాగం శ్వన్తర్యామౌ నిరమిమీత (౧) । వ్యానా దుపాంశుసవనమ్ । వాచ ఐన్ద్రవాయవమ్ । దక్షక్రతుభ్యాం మైత్రావరుణమ్ । శ్రోత్రా దాశ్వినమ్ । చక్షుషః శుక్రామన్థినౌ । ఆత్మన అగ్రయణమ్ । అఙ్గేభ్య ఉక్థ్యమ్ । ఆయుషో ధ్రువమ్ । ప్రతిష్ఠాయా ఋతుపాత్రే, ఇతి ।

అర్థము : తృతీయానువాకమునందు హేయోపాదేయ కాలవిభాగము నిరూపించఁబడినది. ఆ కాలవిశేషమునకు ఋతు విశేష సంబంధము లేదు కనుక అది పురుషార్థము. అందువలన అది సామాన్యముగ సర్వకర్మలందు సంబంధము కలిగియుండును. ఈ చతుర్థానువాకమునందు సోమవిషయమున విశేషము చెప్పఁబడుచున్నది. హేయము-విడువఁదగినది. ఉపాదేయము=స్వీకరింపఁదగినది.

భాష్యము : కతి పాత్రాణి=ఎన్ని పాత్రములు, యజ్ఞమును, వహన్తీతి=నిర్వహించుచున్నవని, బ్రహ్మవాదినః=మంత్రజ్ఞులు, వదన్తి= చెప్పుచున్నారు (ప్రశ్నించుచున్నారు). త్రయోదశ ఇతి=త్రయోదశ పాత్రములని, బ్రూయాత్=సమాధానము చెప్పవలెను. సః=అతఁడు, యత్ బ్రూయాత్=దేనిని పలుకునో, కః=ఎవరు, తాని=ఆ పాత్రములను, నిరమిమీత ఇతి=నిర్మించెనని, బ్రహ్మవాదినః, వదన్తి. ప్రజాపతిః ఇతి=ప్రజాపతియని, బ్రూయాత్=పలుకవలెను. సః=అతఁడు, యత్ బ్రూయాత్=పలుకునో, కుతః=దేనినుండి, తాని=ఆ పాత్రములను, నిరమిమీత ఇతి=నిర్మించెనని, బ్రహ్మవాదినః, వదన్తి. ఆత్మనః=శరీరమునుండి, ఇతి=అని, బ్రూయాత్.

ప్రాణాపానాభ్యామేవ=ప్రాణాపానములనుండియే, ఉపాంశ్వన్తర్యామౌ=ఉపాంశు, అంతర్యామ పాత్రములను, నిరమిమీత=నిర్మించెను. వ్యానాత్=వ్యాన వాయువునుండి, ఉపాంశుసవనమ్=ఉపాంశుసవన మనెడి పాషాణమును, వాచః=వాక్కునుండి, ఐన్ద్రవాయవమ్=ఇంద్ర వాయువులు దేవతలుగాఁ గల పాత్రమును, దక్షక్రతుభ్యామ్=ఉత్సాహ సంకల్పముల నుండి, మైత్రావరుణమ్=మిత్ర వరుణులు దేవతలుగాఁ గల పాత్రమును, శ్రోత్రాత్=శ్రోత్రమునుండి, ఆశ్వినమ్=అశ్వినీ దేవతలు దేవతలుగాఁ గల పాత్రమును, చక్షుషః=చక్షువునుండి, శుక్రామన్థినౌ= శుక్రామంథి గ్రహములను (పాత్రములను), ఆత్మనః=మధ్య శరీరమునుండి, ఆగ్రయణమ్=ఆగ్రయణ పాత్రమును, అఙ్గేభ్యః=హస్త పాదాదులనుండి, ఉక్థ్యమ్=ఉక్థ్య పాత్రమును, ఆయుషః=తన ఆయువునుండి, ధ్రువమ్=ధ్రువ పాత్రమును, ప్రతిష్ఠాయాః=ప్రతిష్ఠా హేతువులైన పాదములనుండి, ఋతుపాత్రే=ఋతుపాత్రములను, ప్రజాపతిః=ప్రజాపతి, నిరమిమీత=నిర్మించెను.

తాత్పర్యము : సోమగ్రహణ సాధనములుగ యజ్ఞనిర్వాహక పాత్రముల సంఖ్యా విశేషము, నిర్మాత్య విశేషము, నిర్మాణ సాధనము అను త్రయము బ్రహ్మవాదుల ప్రశ్నముచేతను, అభిజ్ఞ పురుషునియొక్క సమాధానముచేతను నిర్ణీత మైనది. అనఁగా యజ్ఞనిర్వాహకములైన పాత్రములు త్రయోదశ సంఖ్యాకములని, వానిని ప్రజాపతి తన శరీరమునుండి నిర్మించెనని స్పష్టమైనది. ప్రజాపతి స్వ శరీరమునుండి నిర్మించెనని సామాన్యముగఁ జెప్పఁబడినదానికి ప్రాణాపానాభ్యా

మిత్యాదికముచే హోషము చెప్పఁబడినది. ప్రాణాపానాదులనుండి ఉపాంశు, అంతర్యామేత్యాది పాత్రములను ప్రజాపతి నిర్మించెనని యర్థము. (ఈ పాత్రములు సోమరసమును గ్రహించునవి. వాగాదులు ఇంద్రియములు. ఉపాంశుసవనమనెడి పేరు గల పాషాణముచే సోమలతను నలఁగఁగొట్టి రసమును తీయుదురు. దక్షః=ఉత్సాహము. క్రతుఃసంకల్పము.) ఇచట పాత్రముల ప్రశంస చేయఁబడినది.

2. మంత్రము : యజ్ఞం వావ తం ప్రజాపతి ర్నిరమిమీత । స నిర్మితో వాధ్రియత సమప్లీయత । స ఏతా ప్రజాపతి రపివాపా వపశ్యత్ । తాన్నిరవపత్ । తైర్వై స యజ్ఞ మప్యవపత్ । యదపివాపా భవన్తి । యజ్ఞస్య ధృత్యా అసంప్లయాయ (౨), ఇతి ।

ఉపాగం శ్వన్తర్యామా నిరమిమీతామిమీత షట్ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, తం యజ్ఞమ్=ఆ సోమయజ్ఞమును, నిరమిమీత వావ=నిర్మించెను కదా!, నిర్మితఃసః=నిర్మితమైన ఆ సోమయజ్ఞము, నాధ్రియత=దృఢము కాలేదు. సమప్లీయతఃవిశీర్ణ మైనది. సఃప్రజాపతిఃఆ ప్రజాపతి, ఏతాన్ అపివాపాన్=ఈ సవనీయ పురోడాశములను, అపశ్యత్=చూచెను. తాన్=ఆ సవనీయ పురోడాశములను, నిరవపత్=నిర్వాపము చేసెను. సఃఆ ప్రజాపతి, తైఃవైఆ సవనీయ పురోడాశములచేతనే, యజ్ఞమ్=యజ్ఞమును, అప్యవపత్=దృఢము చేసెను. అపివాపాఃసవనీయ పురోడాశములు, భవన్తియత్=నిరుప్తములైనచో, సఃఆ పురోడాశనిర్వాపము, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, ధృత్యై=దార్ఢ్యముకొఱకు, అసంప్లయాయ=అవిశీర్ణము కొఱకును, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి సవనీయపురోడాశములను ప్రశంసించుచున్నది. పూర్వోక్త గ్రహపాత్ర సాధ్యమును, ప్రజాపతి నిర్మితమైన సోమయజ్ఞము దృఢపడలేదు. విశీర్ణ మైనది. అందువలన ప్రజాపతి యజ్ఞ దార్ఢ్యహేతువులైన సవనీయ పురోడాశములను చూచి పురోడాశనిర్వాపముచే ఆ యజ్ఞమును దృఢముగాఁ జేసెను. కావున ఇతర యజ్ఞమునకుఁ గూడ ఆ పురోడాశ నిర్వాపము యజ్ఞముయొక్క దార్ఢ్యముకొఱకు, యజ్ఞము విశీర్ణము కాకుండుటకొఱకును అగును. సోమప్రకరణమున షష్ఠకాండమునందలి ''ప్రాన్యాని పాత్రాణి'' అను అనువాకమునందు పాత్రస్తుతి, సవనీయ పురోడాశ నిర్వాపవిధియు ఆమ్నాతము లైనవి. కనుక ఈ యనువాకము తదనువాక శేషమని గ్రహించవలెను.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాణ్డే పఞ్చమ ప్రపాఠకే

పఞ్చమోఽనువాకః

1. మంత్రము : ఋతమేవ పరమేష్ఠి । ఋతం నాత్యేతి కించన । ఋతే సముద్ర అహితః । ఋతే భూమిరియగ్ం శ్రితా । అగ్నిస్తిగ్మేన శోచిషా । తప అక్రాన్త ముష్ణిహా । శిరస్తపస్యాహితమ్ । వైశ్వానరస్య తేజసా । ఋతేనాస్య నివర్తయే । సత్యేన పరివర్తయే (౧) ।

తపసా కస్యానువర్తయే । శివేనాస్యాపవర్తయే । శగ్మేనాస్యాభివర్తయే । తదృతం తత్సత్యమ్ । తదృతం తచ్ఛకేయమ్ ।

తేన శకేయం తేన రాధ్యాసమ్, ఇతి ॥

అవతారిక : చతుర్థానువాకమునందు సోమయాగ శేషమైన పాత్ర స్తుతి చెప్పఁబడినది. ఈ పంచమానువాకమునందు చాతుర్మాస్య శేషములైన మంత్రములు చెప్పఁబడుచున్నవి. ''ఋతమేవ పరమేష్ఠీ'' ఇత్యాదికము, ''శగ్మేనాస్యాభివర్తయే'' ఇత్యంతమునైన మంత్రములు వపనకర్మయందు (శేషనివర్తనమందు) అధ్వర్యుఁడు పలుకవలసినవి. ''తదృతం తత్సత్యమ్'' ఇత్యాదికమును యజమానుఁడు పఠించవలెను (జపించవలెను).

అర్థము : ఋతమేవ=మానస సత్యవదనమే, పరమేష్ఠి=జగత్సృష్టయైన పరమేష్ఠియొక్క స్వరూపము. కించన=ఒక వస్తువు కూడ, ఋతమ్=ఋతమును, నాత్యేతి=అతిక్రమించుట లేదు. ఋతే=ఋతమునందు, సముద్రః=అత్యున్నతమైన జలరాశి, అహితః=వ్యవస్థిత మైనది. ఋతే=ఋతమునందు, ఇయం భూమిఃఈ భూమి, శ్రితా=ఆశ్రిత మైనది. అగ్నిఃఅగ్ని, తిగ్మేన శోచిషా=తీష్ణ రశ్మితో, యుక్తఃకూడినవాఁడై, వర్తతే=ఉంటున్నాఁడు. తపఃమహర్షులు ఆచరించునట్టి తపస్సు, ఉష్ణిహా=ఉష్ణిహాది ఛందో యుక్తమైన మంత్రముచే, ఆక్రాన్తమ్=ఆక్రమించఁబడినది. తపసి=శిరో ముండనాది లక్షణమైన తపస్సునందు, శిరఃశిరస్సు, ఆహితమ్=వ్యవస్థిత మైనది. తస్మాత్=ఆ కారణమువలన, వైశ్వానరస్య=స్వామియగు ప్రజాపతియొక్క, తేజసా ఋతేన=తేజో రూపమైన ఋతముచే, అస్య=ఈ యజమానునియొక్క, కేశాన్=కేశములను, నివర్తయే=తొలఁగింపఁజేయుచున్నాను. సత్యేన=ప్రజాపతియొక్క, సత్యవాక్యముచే, పరివర్తయే=యజమానకేశముల నంతటను విడువఁబడినవిగాఁ జేయుచున్నాను. (ఋతము మానసము. సత్యము వాచికమని ఋత సత్యముల భేదము.)

అస్య=ఈ యజమానునియొక్క, తపసా=తపస్సుచే, అనువర్తయే=కేశముల ననుకూలములనుగాఁ జేయుచున్నాను. శివేన=శాంతమైన ప్రజాపతి యొక్క సత్యవాక్యముచే, అస్య కేశాన్=ఈ యజమానునియొక్క కేశములను, ఉపవర్తయే=సమీపమైనకేశమూలమందు మరవృత్తినిచేయుచున్నాను. శగ్మేన=సుఖమును కలిగించునట్టి ప్రజాపతియొక్క సత్యవాక్యముచే, అస్య=ఈ యజమానునియొక్క, కేశాన్ అభివర్తయే=కేశముల నంతటను మర వ్యాపారము చేయుచున్నాను. (ఇది యంతయు అధ్వర్యుఁడు యజ్ఞకర్తయొక్క కేశములకు మరకర్మ చేయుచు పలుకవలసిన మంత్రభాగము. మరము=మంగలికత్తి.)

ఇక యజమానుఁడు జపించవలసిన మంత్రము - తదృతమ్=ఆ ప్రజాపతియొక్క మానస సత్యమును, తత్సత్యమ్=ఆ ప్రజాపతియొక్క వాచిక సత్యమును, తద్వ్రతమ్=ఆ ప్రజాపతియొక్క కర్మ లక్షణమైన, తత్=ఆ సర్వమును, శకేయమ్=సంపాదించుటకై శక్తుఁడ నగుదును గాక. తేన=ఆప్రజాపతియొక్క సత్యముచే శకేయమ్=శక్తుడ నగుదును గాక. తేన=ఆ వ్రతముచే (కర్మచే), రాధ్యాసమ్=సమృద్ధుఁడ నగుదును గాక.

తాత్పర్యము : ఋత మనఁగా మానసమైన యథార్థము. సత్య మనఁగా వాచికమైన యథార్థము. సత్యవదనమే జగత్సృష్టికి ప్రజాపతియొక్క స్వరూపము. ఆ కారణమువలన లోకమునందు ఒక వస్తుజాతము అతిక్రమించుట గుట లేదు. ఎట్లనఁగా - ఈ కనఁబడుచున్న అత్యున్నతమైన జలరాశి (సముద్రము) కూడ ఋతమునందు సమాహితమై యున్నది. ప్రజాపతి ఒక వేలను (హద్దును) చేసి ఈ హద్దు నతిక్రమించకుమని సముద్రునితోఁ జెప్పెను. ఆ సముద్రుఁడు ఆ సత్యవాక్యమందు ఆ విధముగనే వ్యవస్థితుఁడై యుండెను. సముద్రుఁడు ఎక్కువ ఉన్నతుఁడైనను ఆ వేలనతిక్రమించి భూమిని తన ప్రవాహమునందు ముంచుట లేదు. ఆ విధముగ భేదము లేకుండ సర్వ ప్రాణులను ధరించుచుని ప్రజాపతి చెప్పిన సత్యవాక్యమందు ఈ భూమి అస్థితమై యున్నది. ఆ విధముగనే ప్రజాపతి సత్యవాక్యముచేతఁ ఈ యగ్ని తీక్ష్ణరశ్మితో కూడి యుండున్నాఁడు.

ఆ విధముగ ప్రజాపతియొక్క సత్యవాక్యమునే మహర్షులు చేయునట్టి తపస్సు ఉష్ణిహాది ఛందోయుక్త మంత్రములచే ఆక్రాంత మైనది. అనఁగా తపస్సు చేయుచున్నవారు ఛందోయుక్తములైన మంత్రములను జపించుచుందురు. అటులనే ప్రజాపతి సత్యవాక్యముచే యజ్ఞకర్తలు శిరోముండనాది లక్షణమైన తపస్సునందు వ్యవస్థితులై యుండిరి. అందువలన స్వామియగు ప్రజాపతియొక్క తేజోరూపమైన ఋతముచే ఈ యజమానునియొక్క శేషములను తొలఁగించుచున్నాను. అతని సత్యముచేతనే పరిత్యక్తములనుగాఁ జేయుచున్నాను. ఈ యజమానుని తపస్సుచే శేషముల ననుకూలములనుగాఁ జేయుచున్నాను. శాంతమైన ప్రజాపతియొక్క సత్యవాక్యముచే ఈ యజమానునియొక్క మూలమునంది కురమును ప్రవర్తింపఁజేయుచున్నాను. అధ్వర్యుఁడు యజ్ఞకర్తయొక్క శేషములను వపనము చేయుచు ఈ మంత్రమును పఠించవలెను.

ఇఁక యజమానుఁడు జపించవలసిన మంత్రము:- ఆ ప్రజాపతియొక్క ఋతమును, సత్యమును, ఆ సత్యముచే అనుష్ఠించఁదగిన కర్మలక్షణమైన సర్వమును సంపాదించుటకై శక్తుఁడ నగుదును గాక. ఆ ప్రజాపతియొక్క సత్యముచేతనే శక్తుఁడ నగుదును గాక. కర్మచే సమృద్ధుఁడ నగుదును గాక.

2. మంత్రము : యద్ధర్మః పర్యవర్తయత్ । అన్తాన్పృథివ్యా దివః । అగ్నిరీశాన ఓజసా । వరుణో ధీతిభిః సహ(౨) । ఇన్ద్రో మరుద్భిః సఖిభిః సహ, ఇతి ।

అర్థము : యద్ధర్మః=దీప్యమానుఁడైన ఏ ఆదిత్యుఁడు, అస్తి=కలఁడో, సః=ఆ ఆదిత్యుఁడు, పృథివ్యాః=భూమియొక్క, దివః=దివియొక్కయు, అన్తాన్=అంతములను, పర్యవర్తయత్=ప్రజాపతియొక్క సత్యవాక్యముచేతనే ప్రకాశింపఁజేసెనో. అగ్నిః=అగ్ని, ఓజసా=తేజోబలముచే, ఈశానః భవతి=సర్వమును దగ్ధము చేయుటకై ప్రభువగుచున్నాఁడు. వరుణః=వరుణుఁడు, ధీతిభిః సహ=బుద్ధి విశేషములతోఁ గూడ, స్వ వ్యాపారే=తన వ్యాపారమునందు, ప్రభవతి=సమర్థుఁ డగుచున్నాఁడు. ఇన్ద్రః=ఇంద్రుఁడు, సఖిభిః=సఖులైన, మరుద్భిః సహ=మరుత్తులతోఁ గూడ, ప్రజాపతి సత్యవాక్యేన=ప్రజాపతియొక్క సత్యవాక్యముచే, స్వ వ్యాపారే ప్రభుః భవతి=తన వ్యాపారమునందు సమర్థుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట వరుణప్రఘాస పర్వానంతర భావి వపన మంత్రము లామ్నాతము లైనవి. ఈ మంత్రములు కూడ అధ్వర్యుఁడు వపన సమయమున పఠించవలసినవి. పూర్వమంత్రమునందలి 'అగ్నిస్తిగ్మేన' ఇత్యాదికము ఇచటఁగూడ పఠించవలసినది. ప్రజాపతియొక్క సత్యవాక్యముచేతనే ఆదిత్యుఁడు, అగ్ని, వరుణుఁడు, ఇంద్రుఁడు తమ తమ వ్యాపారములందు సమర్థులైరి.

3. మంత్రము : అగ్నిస్తిగ్మేన శోచిషా । తప ఆక్రాన్త ముష్ణిహా । శిరస్తపస్యాహితమ్ । వైశ్వానరస్య తేజసా । ఋతేనాస్య నివర్తయే । సత్యేన పరివర్తయే । తపసా కస్యానువర్తయే । శివేనాస్యోపవర్తయే । శగ్మేనాస్యాభివర్తయే (౩) । తద్ఋతం తత్సత్యమ్ తద్వ్రతం తచ్ఛకేయమ్ । తేన శకేయం తేన రాధ్యాసమ్, ఇతి ।

అవతరణము : ఇది పూర్వమంత్రముయొక్క అవశిష్ట భాగము. ఈ మంత్రభాగమంతయు ప్రథమ మంత్రవ్యాఖ్యానమున గతార్థమైనది. పూర్వమువలె వైశ్వదేవాంతమందు శ్మశ్రువులతే (మీసములతే) వపనము, కేశములకు కర్తనము (కత్తిరించుట). ఇచట కేశములకు వపన కర్తనములు వికల్పితములు. వపనము-గొఱుగుట. కర్తనము-కత్తిరించుట.

4. మంత్రము : యో అస్యాః పృథివ్యాస్త్వచి । నివర్తయత్యోషధీః । అగ్నిరీశాన ఓజసా వరుణో ధీతిభిః సహ । ఇన్ద్రో మరుద్భిః సఖిభిః సహ, ఇతి ।

అర్థము : యః=ఏ ఆదిత్యుఁడు, అస్తి=కలఁడో, సః=ఆ ఆదిత్యుఁడు, ప్రజాపతి సత్యవాక్యేన=ప్రజాపతియొక్క సత్యవాక్యముచేత, అస్యాః=ఈ పృథివియొక్క, త్వచి=ఉపరిభాగమునందు, ఓషధీః=ఓషధులను, నివర్తయతి=మిక్కిలి వర్తింపఁజేయుచున్నాఁడు. అగ్నిః, ఓజసా, ఈశానః, భవతి. వరుణః, ధీతిభిః సహ, స్వవ్యాపారే ప్రభుః భవతి. ఇన్ద్రః, సఖిభిః మరుద్భిః సహ, స్వ వ్యాపారే, ప్రభుః భవతి.

తాత్పర్యము : ఇచట సాకమేధానంతర భావి వపన మంత్రము లామ్నాతము లైనవి. అదిత్యుఁడు భూమియొక్క ఉపరిభాగమున ఓషధుల నంతటను వర్తింపఁజేయుచున్నాఁడు. ''అగ్నిరీశానః'' ఇత్యాది మంత్రభాగమునకు అర్థ తాత్పర్యములు ద్వితీయ మంత్ర వ్యాఖ్యానమున వివరించఁబడినవి.

5. మంత్రము : అగ్నిస్తిగ్మేన శోచిషా । తప ఆక్రాన్త ముష్మిహా (౪) । శిరస్తపస్యాహితమ్ । వైశ్వానరస్య తేజసా । ఋతేనాస్య నివర్తయే । సత్యేన పరివర్తయే । తపసా కస్యానువర్తయే । శివేనాస్యోపవర్తయే । శగ్మేనాస్యాభివర్తయే । తద్ఋతం తత్సత్యమ్ । తద్వ్రతం తచ్ఛకేయమ్ । తేన శకేయం తేన రాధ్యాసమ్ (౫), ఇతి ।

అవతరణము : ఈ మంత్రభాగము చతుర్థ మంత్రముయొక్క అవశిష్టము. అర్థ తాత్పర్యాదులను ప్రథమ మంత్ర వ్యాఖ్యానమునఁ జూడవలెను.

6. మంత్రము : ఏకం మాసముదసృజత్ । పరమేష్ఠీ ప్రజాభ్యః । తేనాక్షీభ్యో మహ ఆవహత్ । అమృతం మర్త్యేభ్యః । ప్రజామస్మై ప్రజాయతే తదు తే మర్త్యామృతమ్ । యేన మాసా అర్ధమాసాః ఋతవః పరివత్సరాః । యేన క్లృప్తే ప్రజాపతే । ఈజానస్య న్యవర్తయన్ (౬) । తేనాహమస్య బ్రహ్మణా । నివర్తయామి జీవసే ।

అర్థము : పరమేష్ఠీ=ప్రజాపతి, ఏకం మాసమ్=మాసోపలక్షితమైన చాతుర్మాస్యానుష్ఠాన యోగ్యమైన ఒక కాలవిశేషమును, ఉదసృజత్=ఉత్కర్షముగ సృష్టించెను. ఆభ్యః మర్త్యేభ్యః ప్రజాభ్యః=ఈ జగత్తునందు కనఁబడుచున్న మనుష్యరూప ప్రజలకొఱకు, తేన=ఆ చాతుర్మాస్యానుష్ఠాన యోగ్య కాలముచేత, మహః=గొప్పదియైన, అమృతమ్=నశించని ఫలమును, అవహత్=సంపాదించెను. హే మర్త్య!=ఓ మనుష్య రూప యజమానుఁడా! ప్రజామ్=పుత్ర పౌత్రాది రూప ప్రజను, అను ప్రజాయసే=అనుక్రమముగ పుట్టించుచున్నావు. తదు=ఆ పుత్ర పౌత్రాది రూపమున ఉండుటయే, తే=నీకు, అమృతమ్=అవినాశియైన ఫలము. యేన=ఏ మంత్ర సామర్థ్యముచే, మాసాః=మాసములు, అర్ధమాసాః=అర్ధమాసములు, ఋతవః=ఋతువులు, పరివత్సరాః=సంవత్సర విశేషములు, స్వోచిత కార్యకారిణః ప్రవర్తన్తే=తమతమ

ఉచితములైన కార్యములను చేయునటై ప్రవర్తించుచున్నవో, హే ప్రజాపతే! =పుత్ర పౌత్రాది రూప ప్రజలకు పాలకుఁడైన ఓ యజమానుఁడా!, ఈజానస్య=యాగము చేయుచున్న, తే=నీయొక్క, తే=మాసాదికములైన ఆ కాలవిశేషములు, యేన=ఏ మంత్రముచే, న్యవర్తయన్=నిరంతరము సంపాదింపఁబడెనో, తేన బ్రహ్మణా=ఆ మంత్రముచే, అహమ్=అధ్వర్యుఁడైననేను, అస్య=ఈ యజమానునియొక్క, జీవసే=జీవనముకొఱకు, నివర్తయామి=కృంతనముచే కేశములను నివృత్తములుగాఁ జేయుచున్నాను. కృంతనము=కత్తిరించుట, కోయుట.

తాత్పర్యము : శునాసీరీయ పర్వానంతర భావి వపన మంత్రములు ఇచట అమ్నాతము లైనవి. ప్రజాపతి మాసాదిరూపమైన చాతుర్మాస్యానుష్ఠాన యోగ్య కాలమును ఉత్కర్షముగ సృజించెను. ఈ జగత్తునందు కనఁబడుచున్న మనుష్య రూప ప్రజలై ఆ చాతుర్మాస్యానుష్ఠాన యోగ్య కాలముచేత నశించని గొప్ప ఫలము నతఁడు సంపాదించెను. (ఆ ఫలము పూర్వ ప్రపాఠకమునందు చాతుర్మాస్యయాజియొక్క మరణ విచార ప్రకరణమున నిర్ణయించఁబడినది.) ఓ మనుష్య రూప యజమానుఁడా! పుత్ర పౌత్రాది రూప ప్రజను అనుక్రమముగ పుట్టించుచున్నావు. ఆ పుత్ర పౌత్రాది రూపమున ఉండుటయే నీకు నశించని ఫలము. మనుష్యుఁడు మర్త్యుఁడు కనుక శరీరము నశించినను పుత్ర పౌత్రాది సంతతి విచ్ఛిన్నము కాదు కనుక అది అవినాశి ఫల మగును.

మంత్రసామర్థ్యముచే మాస, అర్ధమాస, ఋతు, సంవత్సర విశేషములు స్వోచిత కార్యకారులై ప్రవర్తించుచున్నవి. పుత్ర పౌత్రాది ప్రజలను పాలించునట్టి ఓ యజమానుఁడా! యాగముచేయుచున్న నీకు ఆ మాసాది కాల విశేషములు మంత్రముచే నిరంతరము సంపాదితము లగుచున్నవి. అట్టి మంత్రముచే అధ్వర్యుఁడైన నేను ఈ యజమానునియొక్క జీవనముకొఱకు కృంతనముచే కేశములను తొలఁగించుచున్నాను. ఇదియే ఇచట ఈ మంత్ర విశేషము. "అగ్నిస్తిగ్మేన శోచిషా" ఇత్యాదికమైన అవశిష్ట మంత్ర భాగము పూర్వమువలె నిచట అనుసంధేయము.

7. మంత్రము : అగ్నిస్తిగ్మేన శోచిషా । తప అక్రాన్త ముష్ణిహా । శిరస్తపస్యాహితమ్ । వైశ్వానరస్య తేజసా । ఋతేనాస్య నివర్తయే । సత్యేన పరివర్తయే । తపసా కస్యానువర్తయే । శివేనాస్యోపవర్తయే । శగ్మేనాస్యాభివర్తయే । తదృతం తత్సత్యమ్ । తద్ధ్రువం తచ్ఛకేయమ్ । తేన శకేయం తేన రాధ్యాసమ్ (౭), ఇతి ।

పరివర్తయే సహాభివర్తయ ఉష్ణిహా రాధ్యాసం న్యవర్తయ న్నుపవర్తయే చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

అవతరణము : ఈ మంత్రము 6 వ మంత్రమునకు అవశిష్ట భాగము. ఇది ప్రథమ మంత్ర వ్యాఖ్యానమున వ్యాఖ్యానించఁబడినది.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే

షష్ఠోఽనువాకః

1. మంత్రము : దేవా వై యద్యజ్ఞే కకుర్వత । తదసురా అకుర్వత । తే కసురా ఊర్ధ్వం పృష్ఠేభ్యో నాపశ్యన్ । తే కేశానగ్రే కవపన్త । అథ శ్మశ్రూణి । అథోపక్షౌ । తతస్తే కవాఞ్చో అయన్ । పరాభవన్ । యస్యైవం వపన్తి । అవాఙేతి (౧) । అథో పరైవ భవతి ।

అథ దేవా ఊర్ధ్వం పృష్ఠేభ్యో కపశ్యన్ । త ఉపపక్షావగ్రే కవపన్త । అథ శ్మశ్రూణి । అథ కేశాన్ । తతస్తే కభవన్ । సువర్గం లోకమాయన్ । యస్యైవం వపన్తి । భవత్యాత్మనా । అథో సువర్గం లోకమేతి (౨), ఇతి ।

అవతారిక : పంచమానువాకమందు చాతుర్మాస్యయాజులకు వపన మంత్రములు చెప్పఁబడినవి. ఈ షష్ఠానువాకమందు వపన విధి చెప్పఁబడుచున్నది. అందు ప్రథమమున అన్వయ వ్యతిరేకములచే వపన క్రమమును శ్రుతి విధించుచున్నది.

అర్థము : దేవాః వై=దేవతలే, యజ్ఞే=యజ్ఞమునందు, యత్=ఏ అంగమును, అకుర్వత=అనుష్ఠించిరో, అసురాః=అసురులు, తత్=దానిని, అకుర్వత=చేసిరి. తే అసురాః=ఆ అసురులు, పృష్ఠేభ్యః ఊర్ధ్వమ్=చంకలకు పై భాగమున, వపనం కర్తవ్యమితి=వపనము చేయఁదగినదను శాస్త్రార్థమును, న అపశ్యన్=తెలిసికొనరైరి. తే=ఆ అసురులు, అగ్రే=ప్రథమమున, కేశాన్=కేశములను, అవపన్త=వపనము చేసిరి. అథ=అనంతరము, శ్మశ్రూణి=మీసములను, అవపన్త. అథ=అనంతరము, ఉపపక్షౌ=బాహుమూలములను, అవపన్త. తతః=ఆ కారణమువలన, తే=ఆ అసురులు, అవాఞ్చః అయన్=నీచులైరి. పరాభవన్=పరాభూతులైరి. యస్య=ఏ పురుషునకు, ఏవం వపన్తి=ఈ విధముగ వపనము చేయుచున్నారో, సః=అతఁడు, అవాఙ్ ఏతి=నీచుఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, పరాభవత్యేవ=తప్పక పరాభూతుఁ డగుచున్నాఁడు.

అథ=ఇఁక, దేవాః=దేవతలు, పృష్ఠేభ్యః ఊర్ధ్వమ్=కక్షములనుండి ఊర్ధ్వక్రమమును, అపశ్యన్=చూచిరి (తెలిసికొనిరి). తే=ఆ దేవతలు, అగ్రే=ప్రథమమున, ఉపపక్షౌ=బాహుమూలములను, అవపన్త=వపనము చేసిరి. అథ=అనంతరము, శ్మశ్రూణి=మీసములను, అవపన్త. అథ=పిమ్మట, కేశాన్=కేశములను, అవపన్త. తతః=ఆ కారణమువలన, తే=ఆదేవతలు, అభవన్=(ఈ లోకమునందు ఐశ్వర్యమును పొందినవారు)అయిరి. సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, అయన్=పొందిరి. యస్య=ఏ పురుషునకు, ఏవమ్=ఈ విధముగ, వపన్తి=వపనము చేయుచున్నారో, సః=అతఁడు, ఆత్మనా=స్వయముగ, భవతి=ప్రభు వగుచున్నాఁడు. అథో=అనంతరము, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ఏతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : దేవతలు యజ్ఞమునందు అనుష్ఠించిన అంగమునే అసురులు కూడ అనుష్ఠించిరి. యజ్ఞాంగములలో ఒకటియైన వపనకర్మ విషయమున మాత్రము తమ బుద్ధికి తోఁచినవిధముగ నాచరించిరి. ఆ అసురు లందఱు కక్షముల నారంభించి ఊర్ధ్వమునఁగల శ్మశ్రు కేశములను వరుసగా వపనము చేయవలెననెడి శాస్త్రార్థమును తెలిసికొనరైరి. ఆ శాస్త్రార్థమును తెలియక ప్రథమమున కేశములను, పిమ్మట మీసములను, అనంతరము కక్షములను వపనమును చేసికొని స్వయముగ నీచులై లోకమునందు వచ్చి పరాభూతు లైరి. దేవతలు మాత్రము కక్షములనుండి ఊర్ధ్వక్రమమును తెలిసికొని కక్ష శ్మశ్రు కేశ క్రమముతో వపనమును చేసుకొని ఈ లోకమునందు ఐశ్వర్యమును పొంది అనంతరము ఊర్ధ్వక్రమమున స్వర్గమును పొందిరి. ఇతరుఁడు కూడ ఈ విధముగఁ జేసికొని ఈ లోకమున స్వయముగ ప్రభు వగును. అనంతరము స్వర్గమును కూడ పొందును. కక్షము=చంక. శ్మశ్రువులు=మీసములు.

2. మంత్రము : అథైత న్మనుర్వ్యప్రే మిథున మపశ్యత్ । స శ్మశ్రూణ్యగ్రే కవపత । అథోపధౌ । అథ కేశాన్ । తతో వై స ప్రజాయత ప్రజయా పశుభిః । యస్యైవం వపన్తి । ప్ర ప్రజయా పశుభి ర్మిథునై ర్జాయతే, ఇతి ।

అర్థము : అథ=మఱియు, మనుః=మనువు, వ్యప్రే=అధ్వర్యునియొక్క అనుష్ఠానముకొఱకు, ఏతత్ మిథునమ్=ఈర్ధ్వము, అవాంచమునైన ఈ ద్వివిధ వపన ప్రకారమును, అపశ్యత్=చూచెను. సః=ఆ మనువు, అగ్రే=ప్రథమమున, శ్మశ్రూణి=మీసములను, అవపత=వపనము చేసెను. అథ=అనంతరము, ఉపధౌ=శకములను, అవపత. అథ=అనంతరము, కేశాన్=కేశములను, అవపత. తతః వై=అటువంటి వపనమువలననే, సః=ఆ మనువు, ప్రజయా=సంతానముతోడను, పశుభిః=పశువులతోడను, ప్రాజాయత=ప్రకర్షముగ జనించెను. యస్య=ఏ పురుషునకు, ఏవమ్=ఈ విధముగ, వపన్తి=వపనము చేయుచున్నారో, సః=ఆ పురుషుఁడు, ప్రజయా మిథునైః=మనుష్య మిథునములతోడను, పశుభిః మిథునైః=పశు మిథునములతోడను, ప్రజాయతే=ప్రకర్షముగ జనించుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట ఈర్ధ్వక్రమముతోఁ గూడ వికల్పార్థము క్రమాంతరమును శ్రుతి విధించుచున్నది. (క్రమాంతరము-మఱియొక క్రమము.) అధ్వర్యుఁడు అనుష్ఠించుటకై మనువు ఈర్ధ్వ క్రమము, అవాంచక్రమము అను ఈ ఉభయవిధ క్రమమును చూచెను. చూచి ప్రథమమున మధ్యమున ఉండునట్టి శ్మశ్రువులను, అనంతరము అధోభాగమున ఉండునట్టి శకములను, పిమ్మట ఈర్ధ్వమునఁ గల కేశములను వపనము చేసెను. అటువంటి వపనమువలననే ఆ మనువు సంతానముతోను, పశువులతోను ప్రభూతుఁడయ్యెను. ఈ విధముగ వపనము చేయించుకొనిన పురుషుఁడు మనుష్య మిథునములతోను, పశు మిథునములతోను ప్రభూతుఁ డగును.

3. మంత్రము : దేవాసురాః సంయత్తా ఆసన్ । తే సంవత్సరే వ్యాయచ్ఛన్త । తాన్దేవా శ్చాతుర్మాస్యై రేవాభిప్రాయుఞ్జత (౩) । వైశ్వదేవేన చతురో మాసో కవృఞ్జతేన్ద్రరాజానః । తాఞ్ఛీర్షం ని చావర్తయన్త । పరి చ । వరుణప్రఘాసై శ్చతురో మాసో కవృఞ్జత వరుణరాజానః । తాఞ్ఛీర్షం ని చావర్తయన్త పరి చ । సాకమేధై శ్చతురో మాసో కవృఞ్జత సోమరాజానః । తాఞ్ఛీర్షం ని చావర్తయన్త పరి చ । యా సంవత్సర ఉపజీవా కకపీత్ । తామేష మవృఞ్జత । తతో దేవా అభవన్ । పరాకసురాః (౪) । య ఏవం విద్యాగ్ం శ్చాతుర్మాస్యై ర్యజతే । భ్రాతృవ్యస్యైవ మాసో కవృఙ్క్ష్య । శీర్షన్ని చ వర్తయతే పరి చ । యైవా సంవత్సర ఉపజీవా । వృఙ్క్తే తాం భ్రాతృవ్యస్య క్షుధా కస్య భ్రాతృవ్యః పరాభవతి, ఇతి ।

అర్థము : దేవాసురాః=దేవతలు, అసురులు, సంయత్తాః=యుద్ధ సన్నద్ధులు, ఆసన్=అయిరి. తే=ఆ దేవాసురులు, సంవత్సరే=సంవత్సరానుష్ఠాన సాధ్యమైన ఫలము విషయమున, వ్యాయచ్ఛన్త=విరోధము నారంభించిరి. తాన్=ఆ అసురుల నఖిలఁజించి, దేవాః=దేవతలు, చాతుర్మాస్యైర్వైశ్వదేవేన=చాతుర్మాస్యములచేతనే, ప్రాయుఞ్జత=అనుష్ఠానము చేసిరి. ఇన్ద్రరాజానః=ఇంద్రుఁడు స్వామిగాఁ గల దేవతలు, వైశ్వదేవేన=వైశ్వదేవ నామకమైన పర్వమునఁ, చతురః మాసః=అసుర సంబంధులైన నాలుగు మాసములను, అవృఞ్జత=నాశము చేసిరి. తాన్=ఆ నష్టములైన మాసముల నఖిలఁజించి, శీర్షన్=తల శిరస్సునందు, న్యవర్తయన్త చ=కేశములను నివర్తనమును చేసిరి. చ=మఱియు, పర్యవర్తయన్త=పరివర్తనమును చేసిరి.

వరుణ రాజానః=వరుణుఁడు స్వామిగాఁ గల దేవతలు, వరుణప్రఘాసైః=వరుణ ప్రఘాసములచే, చతురః మాసః=అసుర సంబంధులైన నాలుగు మాసములను, అవృఞ్జత=నాశము చేసిరి. తాన్ అథి, శీర్షన్, న్యవర్తయన్త చ. చ, పర్యవర్తయన్త. (అర్థము పూర్వోక్తము.) సోమరాజానః=సోముఁడు స్వామిగాఁ గల దేవతలు, సాకమేధైః=సాకమేధములచే, చతురః మాసః=అసుర సంబంధులైన నాలుగు మాసములను, అవృఞ్జత=నాశము చేసిరి. తాన్ అథి, శీర్షన్, న్యవర్తయన్త చ. చ, పర్యవర్తయన్త. సంవత్సరే=ఒక సంవత్సరమందు, యా ఉపజీవా*=ఉపజీవనమునైన యే సంపద, ఆసీత్=ఆ అసురులకు ఉండెనో, ఏషామ్=ఈ అసురులయొక్క, తామ్=ఆ సంపదను, అవృఞ్జత=నశింపఁజేసిరి.

యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసినవాఁడై, చాతుర్మాస్యైః యజతే=చాతుర్మాస్య యాగమును చేయునో, భ్రాతృవ్యస్యైవ=ఇతని శత్రువుయొక్కయే, మాసః=మాసములను, అవృఙ్క్ష్య=నాశము చేయును. (తదర్థార్థమున లఙ్ ప్రయోగము ఛాందసము.) శీర్షన్=స్వశిరస్సు నందు, నివర్తయతే చ=కేశములను నివర్తనము చేయువాఁడగుచున్నాఁడు. చ=మఱియు, పరివర్తయతే=పరివర్తనము చేయువాఁ డగును. సంవత్సరే=సంవత్సరమందు, యా ఏషా ఉపజీవా=ఉపజీవనమునైన యే సంపద కలదో, భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, తామ్=ఆ సంపదను, వృఙ్క్తే=నశింపఁజేయును. అస్య=ఈ శత్రువుయొక్క, భ్రాతృవ్యః=శత్రువు, కుధా=ఆఁకలిచేత, పరాభవతి=పరాభూతుఁ డగుచున్నాఁడు. మాసః. ఇది సకారాంతమైన 'మాస్' శబ్దముయొక్క ద్వితీయా బహువచనాంత రూపము.

తాత్పర్యము : దేవతలు, అసురులును యుద్ధోద్యుక్తు లగుచు సంవత్సరానుష్ఠాన సాధ్యమైన ఫలము విషయమున ఈ ఫలము మాకే కలుగుఁగాక యని ఒండొరులు కలహించుకొనిరి. అప్పుడు ఆ అసురుల నఖిలఁజించి వారి ఫలమును వారించుటకై దేవతలు చాతుర్మాస్య యాగము చేసిరి.ఆ దేవతలు మూడు వ్యూహములుగా (సమూహములుగా) వీర్పడిరి. అందు ఇంద్ర స్వామికమైన దేవతా సమూహము ఒకటి. వరుణ స్వామిక దేవతా సమూహము ఇంకొకటి. సోమ స్వామిక దేవతా సమూహము మఱియొకటి.ఇంద్ర స్వామిక దేవతా వ్యూహము చాతుర్మాస్య యాగమునందలి వైశ్వదేవ పర్వము ననుష్ఠించి అసురుల సంబంధులైన నాలుగు మాసములను నశింపఁజేసెను. ఆ విధముగ వరుణ స్వామిక దేవతా వ్యూహము వరుణ ప్రఘాస పర్వము ననుష్ఠించి అసురుల నాలుగు మాసములను నశింపఁజేసెను. సోమ స్వామిక దేవతా వ్యూహము సాకమేధ పర్వము ననుష్ఠించి అసురుల నాలుగు మాసములను నశింపఁజేసెను.

ఆ మూఁడు వ్యూహములలోని దేవతలు తాము వైశ్వదేవాది పర్వానుష్ఠానముచే అసురుల ద్వాదశ మాసములను నశింపఁజేసి తమ శిరస్సులందు కేశములను నివర్తనమును పరివర్తనమును చేసిరి. ఈ విధముగ వివిధ మాస చతుష్టయానుష్ఠానముచే ఒక సంవత్సరమందు ఉపజీవనమునైకల అసురుల ధనాది సంపదను నశింపఁజేసిరి. దానివలన దేవతలు సంపన్నులైరి. అసురులు పరాభూతులైరి. ఈ విధముగ తెలిసికొని చాతుర్మాస్య యాగము చేయు నతఁడు తదనుష్ఠానముచే శత్రువుల సంబంధములైన మాసములను నశింపఁజేసి, తద్వినాశమునకై తన శిరస్సునందు కేశముల నివర్తన పరివర్తనములను చేసి శత్రువునకు సంవత్సర కాలము ఉపజీవ్యమైన ధనాది సంపదను నశింపఁజేయును. ఆ శత్రువు అన్నము లేకుండుటచే కుత్పీడితుఁ డగును. నివర్తనము- వపనీయములైన కేశములను శిరస్సునందు ఉంచఁదగిన కేశములనుండి వేఱుచేయుట. పరివర్తనము-వేఱుచేయఁబడిన కేశముల వపనము. ఇచట పూర్వవిహిత వపనము ప్రశంసించఁబడినది.

4. మంత్రము : లోహితాయసేన నివర్తయతే । యద్యా ఇమా మగ్నిర్భృతా వాగతే నివర్తయతి । ఏతదేవైనాగ్ం రూపం కృత్వా నివర్తయతి । సా తతః శ్వ శ్యో భూయసీ భవత్యేతి (౫) । ప్రజాయతే । య ఏవం విద్వాల్లోహితాయసేన నివర్తయతే । ఏతదేవ రూపం కృత్వా నివర్తయతే । స తతః శ్వ శ్యో భూయా నృవన్నేతి । ప్రైవ జాయతే, ఇతి ।

అర్థము : లోహితాయసేన=లోహితమైన అయో నిర్మితమైన కత్తిచే, నివర్తయతే=కేశములను నివర్తింపఁజేయవలెను. (మొదటి చేయవలెను.) అగ్నిః=దావాగ్ని, ముతో అగతే=గ్రీష్మర్తువు రాఁగానే, యత్ వై=ఏ ఉగ్రరూపముసే, (ధృత్వా=ధరించి,) ఇమామ్=ఈ భూమిని, నివర్తయతి=(జలాశయములఁ శుష్కింపఁజేసి, పలాశవృక్షములను ఎండింపఁజేసి, ధాన్యములను రాల్చి) ముండితనుగాఁ జేయుచున్నాఁడో. తదానీమ్=అప్పుడు, ఏతదేవ రూపం కృత్వా=ఈ లోహిత మయ సమాన రూపమును చేసి, ఇమామ్=ఈ భూమిని, నివర్తయతి=నివృత్త జలాది యుక్తనుగా చేయుచున్నాఁడు. సా=దగ్ధతృణాదియై ఆ భూమి, తతః=అనంతరము, శ్వః శ్వః=ఉత్తరోత్తర దినమునందు, భూయసీ భవన్తీ=వృద్ధి నొందుచున్న దగును, ఏతి=వర్తించుచున్నది. ప్రజాయతే=తృణాదికమును ఉత్పాదించుచున్నది.

యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, లోహితాయసేన=లోహితమైన అయోనిర్మితమైన కత్తిచే, నివర్తయతే=కేశములను నివర్తింపఁజేయుచున్నాఁడో, సః=ఆ పురుషుఁడు, ఏతదేవ రూపం కృత్వా=ఆ కత్తికి ఈ అగ్ని సమాన రూపమునే చేసి, నివర్తయతే=ఏపనము చేయించుకొనినవాఁ డగుచున్నాఁడు, సః=అతఁడు, తతః=అనంతరము, శ్వః శ్వః=ఉత్తరోత్తర దినమునందు, భూయాన్ భవన్ ఏతి=ధనాదులచే సమృద్ధుఁ డగుచు లోకమునందు సంచరించును. ప్రజాయతే ఏవ=నిశ్చయముగ ప్రజలను పుట్టించును. అయసము=ఇనుమునకు చేయఁబడినది. లోహితము=ఎఱుపు. మరము=కత్తి.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఏపన సాధనమును విధించుచున్నది. యాగకర్త లోహితాయసముతో ఏపనము చేయించుకొనవలెను. గ్రీష్మకాలమందు దావాగ్ని జలాశయములను శుష్కింపఁజేసియు, పలాశవృక్షములను నశింపఁజేసియు, ధాన్యములను రాల్చియు భూమిని ముండితనుగాఁ జేయును. అప్పుడు ఆ దావాగ్ని ఈ లోహిత మయసమాన రూపమును కలిగియుండి ఈ భూమిని నివృత్త జలాది యుక్తనుగాఁ జేయుచున్నది. ఆ భూమి దగ్ధతృణ యగును తదనంతరము ఉత్తరోత్తర దినమందు వృద్ధి నొందుచు తృణాదికమును పుట్టించుచున్నది. ఈ విధముగ తెలిసికొని ఇతరుఁడు లోహితాయసమైన కత్తిచే ఏపనమును పొందుచు ఆ కత్తికి అగ్నిసమాన రూపమును చేసి ఏపనమును పొందినవాఁ డగును. అతఁడు అనంతరము ధనాదులచే సమృద్ధుఁ డగుచు లోకమునందు సంచరించును. సంతానమును పొంది కలిగియుండును.

5. మంత్రము : త్రేధ్యా శల్యా నివర్తయేత । త్రీణి త్రీణి వై దేవానామృద్ధాని । త్రీణి ఛన్దాగ్ంసి । త్రీణి సవనాని । త్రయ ఇమే లోకాః(౬)। ఋద్ధ్యామేవ తద్వీర్య ఏషు లోకేషు ప్రతితిష్ఠతి, ఇతి ।

అర్థము : త్రేధ్యా=మూఁడు తెల్లని వరుసలు కల, శల్యా=ఏడుపంది ముల్లుచే, నివర్తయేత=ఏపనీయ కేశములను ఉండఁదగిన కేశములనుండి వేఱుచేయవలెను. దేవానామ్=దేవతలయొక్క, ఋద్ధాని=సమృద్ధ వస్తువులు, త్రీణి త్రీణి వై=ప్రత్యేకముగ త్రిసంఖ్యాయుక్తములే. ఛందాంసి=గాయత్రి, త్రిష్టుప్, జగతి ఛందస్సులు, త్రీణి=త్రిసంఖ్యాకములు. సవనాని=ప్రాతర్మాధ్యందిన సాయం సవనములు, త్రీణి=త్రిసంఖ్యాకములు. ఇమే లోకాః=ఈ పృథివ్యంతరిక్ష ద్యులోకములు, త్రయః=త్రిసంఖ్యాకములు. (అతఃఈ కారణమువలన, రాజిత్రయ యోగే సతి=మూఁడు వరుసల సంబంధము కలుగుచుండఁగా, అయమ్=ఈ యజమానుఁడు,) ఋద్ధ్యామ్=దేవ సంబంధినియైన సమృద్ధియందు, తద్వీర్యే=ఆ దేవతల సంబంధియైన సామర్థ్యమునందు, ఏషు లోకేషు=ఈ పృథివ్యాది లోకములందును, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఏపనీయములైన ఇతర కేశముల పృథక్కరణమునందు సాధనమును విధించుచున్నది. మూఁడు వరుసలు కల తెల్లని ఏడుపంది ముల్లుచే ఏపనీయకేశములను ఉండఁదగిన కేశములనుండి వేఱుచేయవలెను. ఆశ్వేతరాజి త్రయము ప్రశస్తమైనది. కనుకనే దేవతలకు సంబంధించిన సమృద్ధ వస్తువులు త్రిసంఖ్యాకములుగాఁ గనఁబడుచున్నవి. గాయత్ర్యాది ఛందస్సులు మూఁడు. ప్రాతరాది సవనములు మూఁడు. ఈ పృథివ్యాది లోకములు మూఁడు. కావున తెల్లని మూఁడు

వరుసలు కల ఏడుపంది ముల్లుచే ఏపనీయ కేశములను వేఱుచేయుటచే యజమానుఁడు దేవ సంబంధినియైన సమృద్ధియందు, వీర్యమునందు, లోక త్రయమునందును ప్రతిష్ఠితుఁ డగును. త్రిసృ ఏణ్యాః-శ్వేతరాజయుః యస్యాఃశల్యాః త్రేణీ-మూఁడు ఏణులు (శ్వేతరాజులు) కల శలలి త్రేణి యని సమాసార్థము. శలలము అనెడి క్షుద్రవ్యగము (ఏడుపందియొక్క) తోఁకయందలి తిక్కాగ్ర లోహ సదృశ శలాకా సదృశమైన రోమవిశేషము శలలి యనుఁబడును.

6. మంత్రము : యచ్చాతుర్మాస్యయాజ్యాత్మనో నావద్యేత్ । దేవేభ్య అవృశ్చ్యేత । చతృమ చతృమ మాసేమ నివర్తయేత । పరోక్షమేవ తద్దేవేభ్య ఆత్మనే కవద్యత్యా వ్రస్కాయ, ఇతి ।

అర్థము : చాతుర్మాస్యయాజీ=చాతుర్మాస్యయాగకర్త, ఆత్మనః=తననుండి, నావద్యేత్ యత్=అవదానము చేయనిచో, దేవేభ్యః=దేవతలనుండి, అవృశ్చ్యేత=విచ్ఛిన్నుఁ డగును. అతః=ఈ కారణమువలన, చతుర్థు చతుర్థు మాసేషు=నాలుగు నాలుగు మాసములందు, నివర్తయేత=కేశములను నివర్తింపఁజేయవలెను. తత్=అప్పుడు, పరోక్షమ్=పరోక్షముగా, ఆత్మనః=తననుండి, దేవేభ్యః=దేవతలకొఱకు, అవద్యత్యేవ=అవదానమునే చేసినవాఁడగుచున్నాఁడు. తత్=అది, అనావ్రస్కాయ=అవిచ్ఛేదముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : శ్రుతి యింతవఱకు ఏపన క్రమమును, ఏపన సాధనమును విధించి, యిప్పుడు ఏపనమును విధించుచున్నది. చాతుర్మాస్య యాగ కర్త తన శరీరాంశమును దేవతలకై అవదానము చేయనిచో దేవతలనుండి విచ్ఛిన్నుఁ డగును. కావున విచ్ఛేదము లేకుండుటకై అప్పుడప్పుడు మాసచతుష్టయమునకు ఒకమాఱు ఏపనము చేయవలెను. అట్లు చేయుటవలన ఆ చాతుర్మాస్యయాజి ఏపన వ్యవధానముచే స్వ శరీరావదానమునే దేవతలకొఱకు చేసినవాఁ డగును. అది అవిచ్ఛేదము కొఱ కగును.

7. మంత్రము : దేవానాం వా ఏష అనీతః । యచ్చాతుర్మాస్యయాజీ । య ఏవం విద్వాన్ని చ వర్తయతే పరి చ । దేవతా ఏవాప్యేతి । నాస్య రుద్రః ప్రజాం పశూ నభిమన్యతే (౭), ఇతి ।

ఏత్యేత్యయుష్టాసుర ఏతి లోకా మన్యతే ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠకే షష్ఠోనువాకః ॥౬॥

అర్థము : చాతుర్మాస్యయాజీ=ఏ చాతుర్మాస్య యాగకర్త కలఁడో, ఏషః వై=ఇతఁడే, దేవానామ్=దేవతలకు స్వీయుఁ డగును, అనీతః=లోకమునందు తీసికొనిరాఁబడినవాఁడు. యః=ఏ చాతుర్మాస్యయాజి, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, నివర్తయతే చ=శలలిచే కేశములను నివర్తనము చేయుచున్నాఁడో, చ=మఱియు, పరివర్తయతే=లోహితాయసముచే ఏపనము చేయునో, సః=అతఁడు, దేవతాః ఏవ=దేవతలనే, అప్యేతి=పొందుచున్నాఁడు. అస్య=ఇతనియొక్క, ప్రజామ్=సంతానమును, పశూన్=పశువులను, రుద్రః=రుద్ర దేవుఁడు, నాభిమన్యతే=హింసించుట లేదు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఏపనమును ప్రశంసించుచున్నది. చాతుర్మాస్యయాజి దేవతలకు స్వీయుఁ డగును లోకమునందు తీసికొనిరాఁబడినాఁడు. ఆ కారణమువలన ఈ విధముగ తెలిసికొనిన పురుషుఁడు శలలిచే కేశములను వేఱుచేసి ఏపనము చేసికొనవలెను. అప్పుడతఁడు దేవతలనే పొందును. రుద్ర దేవుఁడు ఇతని సంతానమును, పశువులను హింసించఁడు.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే
సప్తమోఽనువాకః

1. మంత్రము : అత్యుసః ప్రాణగ్ం సంతను । ప్రాణా దపానగ్ం సంతను । అపానాద్వ్యానగ్ం సంతను । వ్యానాచ్చక్షుః సంతము । చక్షుషః శ్రోత్రగ్ం సంతను । శ్రోత్రాన్మనః సంతను । మనసో వాచగ్ం సంతను । వాచ ఆత్మానగ్ం సంతను । ఆత్మనః పృథివీగ్ం సంతను । పృథివ్యా అన్తరిక్షగ్ం సంతను । అన్తరిక్షా ద్దివగ్ం సంతను । దివః సువః సంతను (౦), ఇతి । పృథివ్యా అన్తరిక్షగ్ం సంతను ద్యేచ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥౭॥

అవతారిక : షష్ఠానువాకమునందు చాతుర్మాస్యశేషమైన పవన విధి చెప్పఁబడినది. ఈ సప్తమానువాకమునందు అగ్నిచయనశేషములైన ఇష్టకోపధాన మంత్రములు చెప్పఁబడుచున్నవి. ''ప్రాచీ దిశామ్'' ఇత్యాది మంత్రములచే అపానభృత్ అను ఇష్టకలు చెప్పఁబడినవి. ఆ యిష్టకల ఉపధానమున కనంతరము ఈ ''అయుషః'' ఇత్యాది మంత్రములచే పండ్రెండు 'సంతతి' నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను.

అర్థము : (హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు) అయుషః=అయువుతో కూడ, (తృతీయార్థే పంచమీ) ప్రాణమ్=ప్రాణమును, సంతను=బాగుగకలుపుము. ప్రాణాత్=ప్రాణముతో కూడ, అపానమ్=అపానమును, సంతను. అపానాత్=అపానముతో కూడ, వ్యానమ్=వ్యానమును, సంతను. వ్యానాత్=వ్యానముతో కూడ, చక్షుషః=చక్షువును, సంతను. చక్షుషః=చక్షువుతో కూడ, శ్రోత్రమ్=శ్రోత్రమును, సంతను. శ్రోత్రాత్=శ్రోత్రముతో కూడ, మనసః=మనస్సును, సంతను. మనసః=మనస్సుతో కూడ, వాచమ్=వాక్కును, సంతను. వాచః=వాక్కుతో కూడ, ఆత్మానమ్=పరమాత్మను జీవాత్మను, సంతను. ఆత్మనః=ఆత్మతో కూడ, పృథివీమ్=పృథివిని, సంతను. పృథివ్యాః=పృథివితో కూడ, అన్తరిక్షమ్=అంతరిక్షమును, సంతను. అన్తరిక్షాత్=అంతరిక్షముతో కూడ, దివమ్=దివిని, సంతను. దివః=దివితో కూడ, సువః=దివియందలి భోగస్థాన విశేషమును, సంతను.

తాత్పర్యము : ఓ యిష్టకా! అయుఃప్రాణములకు, ప్రాణాపానములకు, అపానవ్యానములకు, వ్యానచక్షువులకు, చక్షుశ్శ్రోత్రములకు, శ్రోత్రమనస్సులకు, మనో వాక్కులకు, వాగాత్మలకు, ఆత్మ పృథువులకు, పృథివ్యంతరిక్షములకు, అంతరిక్ష ద్యులోకములకు, ద్యులోకస్వర్గములకును పరస్పరము సంతతమును (అవిచ్ఛేదమును) చేయుము. 'అయుషః, ప్రాణాత్' ఇత్యాది పంచమ్యంతపదము లన్నియు తృతీయార్థమునపంచమ్యంతములుగా అమ్నాతములైనవి. ప్రాణాపానవ్యానములు వాయువృత్తి విశేషములు. చక్షురాది పదములు తత్తదింద్రియ వాచకములు. పృథివ్యాది పదములు తత్తల్లోక వాచకములు. 'సువః' అను పదము ద్యులోకమునందలి భోగస్థాన విశేష వాచకము.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే
అష్టమోఽనువాకః

1. మంత్రము : ఇన్వ్రో దధీచో అస్థిభిః । వృత్రాణ్యప్రతిష్కుతః । జఘాన నవతీర్నవ, ఇతి ।

అవతారిక : సప్తమానువాకమునందు సంతతి నామకములైన ఇష్టకల ఉపధానమంత్రములు అమ్నాతము లైనవి. ఈ అష్టమానువాకమునందు అథర్వశిరో నామకములైన పది యిష్టకలకు మంత్రములు చెప్పఁబడుచున్నవి. ''ప్రాచ్యా త్వా దిశా సాదయామి'' అను మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలకు పీమ్మట ఈ అథర్వశిరో నామకేష్టకలను పదింటిని పంచమ చితియందు ఉపధానము చేయవలయును. అందు ఇది ప్రథమ ఋక్కు.

అర్థము : అప్రతిష్కుతః=ప్రతికూల శత్రు రహితుఁడైన, ఇన్వ్రః=ఇంద్రుఁడు, దధీచః=అథర్వ పుత్రుఁడైన దధ్యఙ్ఙృషియొక్క, అస్థిభిః=ఎముకలచే, నవ నవతీః=నవ సంఖ్యాక దశాధికాష్టశత సంఖ్యాకములైన, వృత్రాణి=పర బలములను, జఘాన=సంహరించెను.

తాత్పర్యము : ఇంద్రుఁడు అథర్వ కుమారుఁడైన దధ్యఙ్ఙృషియొక్క వజ్ర సమానములైన యెముకలచే నవ సంఖ్యాక దశాధికాష్టశత సంఖ్యాకములైన పరసైన్యములను సంహరించెను.

2. మంత్రము : ఇచ్ఛన్నశ్వస్య యచ్ఛిరః । పర్వతేష్వపశ్రితమ్ । తద్విదచ్ఛర్యణావతి, ఇతి ।

అర్థము : ఇన్వ్రః=ఇంద్రుఁడు, అశ్వస్య=అశ్వముయొక్క, యత్ శిరః=ఏ శిరస్సును, ఇచ్ఛన్=చూడ నిచ్ఛయించుచు, పర్వతేషు=పర్వతములందు, (చచార=సంచరించెనో,) పర్వతేషు=పర్వతములందు, అపశ్రితమ్=ఆశ్రితమైన, తత్=ఆ అశ్వ శిరమును, శర్యణావతి='శర్యణావత్' అను పర్వతమునందు, విదన్=పొందినవాఁడు, అభూత్=అయెను.

తాత్పర్యము : అగ్ని ఒకానొకప్పుడు అశ్వముగా అయి దేవతలనుండి తొలఁగిపోయి పర్వతములందు దాఁగియుండెను. అప్పుడు ఈ యింద్రుఁడు ఆ అశ్వ శిరమును చూడ నిచ్ఛయించుచు పర్వతములందు తిరుగుచుండఁగా అతఁడు ఆ శిరమును శర్యణావత్పర్వతమునందు పొందెను. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : అత్రాహ గోరమన్వత । నామ త్వష్టురపీచ్యమ్ । ఇత్యా చన్ద్రమసో గృహే, ఇతి ।

అర్థము : త్వష్టుః=సూర్యునియొక్క, అపీచ్యమ్=మాటిమాటికి పోవునట్టి, గోః నామ=గో నామకమైన రశ్మి, అత్రాహ=ఈ యగ్నియందే ఉండెనని, అమన్వత=యజమానులు తలఁచిరి. ఇత్యా=ఈ విధముగనే, చన్ద్రమసః గృహే=చంద్రమండలము విషయమునను, అమన్వత=తలఁచిరి.

తాత్పర్యము : సూర్య రశ్ములలో గో నామక రశ్మి యొకటి కలదు. అది మాటిమాటికి పోవునది. ఆ సూర్యరశ్మి ఈ అగ్నియందే ఉన్నదని యజమానులు తలఁచిరి. అనఁగా బాగుగ దీపించుచున్న అగ్నిని చూచి దానిని సూర్యరశ్మియని యజమానులు భావించిరని అర్థము. ఈవిధముగనే చంద్రమండలమునందుఁ గల రశ్మి గూడ ఈ యగ్నియందు కలదని భావించిరి. సూర్య చంద్రుల రశ్ములు వేవి కలవో, ఈ అగ్నిత్వాల తదుభయరూపమని తాత్పర్యార్థము. ఓ యిష్టకా! నీవు అటువంటి అగ్నిరూప వగుచున్నావు. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : ఇన్వ్ర మిద్గాథినో బృహత్ (౦) । ఇన్వ్ర మర్కేభి ర్కిణః । ఇన్వ్రం వాణీ రనూషత, ఇతి ।

అర్థము : గాథినః=సామగాయకులు, ఇన్వ్రమిత్=ఇంద్రునే, బృహత్=గొప్పవానినిగా, గాయన్తి=గానము చేయుచున్నారు. అర్కిణః=శత్రుము చేయు హోతలు, అర్కేభిః=శత్రుములచే, ఇన్వ్రమ్=ఇంద్రుని, శంసన్తి=ప్రశంసించుచున్నారు. వాణీః=

అధ్వర్యుని వాక్కులు, ఇన్ద్రమ్=ఇంద్రుని, అనూషత=స్తుతించుచున్నవి. (వర్తమానార్థమున భూతకాలిక లఙ్ ప్రయోగము.) వాణీః=వాఙ్మయాః.

తాత్పర్యము : సామగాయకులు ఇంద్రునే గొప్పవానినిగా గానము చేయుచున్నారు. శత్రువులను పతించునట్టి హోతలు శత్రువులచే ఇంద్రుని ప్రశంసించుచున్నారు. అధ్వర్యుని వాక్కులు ఇంద్రుని స్తుతించుచున్నవి. ఓ యిష్టకా! నీవు అటువంటి ఇంద్ర రూప వగుచున్నావు. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : ఇన్ద్ర ఇద్ధరీ॒ఽ సచా ।సంమిశ్ల॒ ఆ వచో॑యుజా ।ఇన్ద్రో॑ వజ్రీ॑ హిర॒ణ్యయ॑ఃఇతి ।

అర్థము : హరీ॑ఽ = అశ్వములందు (హరి ద్వయ యుక్తమైన రథమునందు), ఇన్ద్రఃఇత్ = ఇంద్రుఁడే, సచా = సక్తుఁడు (ఉన్నవాఁడు). వచో॑యుజా =నానావిధ వాక్యసందర్భ యుక్తమైన స్తోత్రముతో, ఆ=అంతటను, సంమిశ్లఃసంయుక్తుఁడు. ఇన్ద్రఃఆ యింద్రుఁడే, వజ్రీ=వజ్రహస్తుఁడు. హిరణ్యయఃసువర్ణాభరణ యుక్తుఁడు.

తాత్పర్యము : హరి (అశ్వ) ద్వయ యుక్తమైన రథమునందు ఇంద్రుఁడే ఉండెను. నానావిధ వాక్యసందర్భ యుక్తమైన స్తోత్రముతో అంతటను కూడియుండెను. ఆ యింద్రుఁడే వజ్రహస్తుఁడు. సువర్ణాభరణ యుక్తుఁడు. ఓ యిష్టకా! నీవు అటువంటి ఇంద్ర రూప వగుచున్నావు. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : ఇన్ద్రో॑ దీ॒ర్ఘాయ॑ చక్ష॒సే ।ఆ సూర్యగ్ం॑ రోహయద్ది॒వి ।వి గోభి॑ రద్రి॒ మైర॑యత్, ఇతి ।

అర్థము : ఇన్ద్రఃఇంద్రుఁడు, దీర్ఘాయ చక్షసేదూరవర్తియైన వస్తువుయొక్క దర్శనముకొఱకు, దివి=ద్యులోకమునందు, సూర్యమ్=సూర్యుని, ఆరోహయన్=ఆరోహింపఁజేసెను. (సఃఆ సూర్యుఁడు,) గోభిఃరశ్ములచేత, అద్రిమ్=పర్వాది యుక్తమైన భూమిని, వ్యైరయత్=విశేషముగ ప్రేరణ చేసెను (ప్రకాశింపఁజేసెను).

తాత్పర్యము : ఇంద్రుఁడు దూరవర్తియైన వస్తువుయొక్క దర్శనమునకై దివియందు సూర్యుని ఆరోహింపఁజేసెను. ఆ సూర్యుఁడు రశ్ములచే పర్వతాది యుక్తమైన భూమిని విశేషముగ ప్రకాశింపఁజేసెను. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : ఇన్ద్ర॒ వాజే॑షు నో అవ ।సహ॑స్ర॒ప్రధ॑నేషు చ (౨) ।ఉ॒గ్ర ఉ॒గ్రాభి॑ రూ॒తిభిఃఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ ఇంద్రుఁడా!, (త్వమ్=నీవు,) ఉగ్రఃప్రతికూల నివారణమందు ఉగ్రుఁడ వగుచు, వాజేషుఅన్నములందు, సహస్ర ప్రధనేషు చ=సహస్ర సంఖ్యాకములైన ప్రకృష్ట ధనములందును, ఉగ్రాభిఃఊతిభిఃప్రతిబంధ నివారణమునకై తీవ్రములైన రక్షణములచే, నఃమమ్ము, అవరక్షించుము.

తాత్పర్యము : ఓ యింద్రుఁడా! నీవు ప్రతికూల నివారణమునందు ఉగ్రుఁడ వగుచు, అన్నముల విషయమున, సహస్ర సంఖ్యాకములైన ప్రకృష్ట ధనముల విషయమునను ప్రతిబంధ నివారణమునకై ఉగ్రుఁడ వగుచును, మమ్ము రక్షించుము. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము : తమి॒ద్వ॑ం వాజయామసి ।మ॒హే వృ॒త్రాయ॑ హన్త॒వే ।స వృ॒షా వృ॑ష॒భో॑ కభువత్, ఇతి ।

అర్థము : తమ్ ఇన్ద్రమ్=అటువంటి (పూర్వోక్త గుణ యుక్తుఁడైన) యింద్రుని, వయమ్=మేము, మహే వృత్రాయ హన్తవే=మహా పాప రూప వైరిని చంపుటకై, వాజయామసి=భక్తితో ప్రేరణ చేయుచున్నాము. సఃఆ యింద్రుఁడును, వృషామా కోరికలను వర్షించువాఁ డగుచు, వృషభఃశ్రేష్ఠుఁడు, అభువత్ (అభవత్)=అయెను.

తాత్పర్యము : పూర్వము అభివర్ణించబడిన అటువంటి యింద్రుని మహా పాపరూప శత్రువును చంపుటకై మేము భక్తితో ప్రేరణ చేయుచున్నాము. ఆ యింద్రుఁడును మా కోరికల నొసఁగువాఁ డగుచు శ్రేష్ఠుఁ డాయెను. ఇది అష్టమ ఋక్కు.

9. మంత్రము : ఇన్ద్ర॑ స దా॒మనే॑ కృతఃఓజి॑ష్ఠ స బలే॑ హితఃద్యు॒మ్నీ శ్లోకీ॑ స సో॒మ్యఃఇతి ।

అర్థము : సఃఇన్ద్రఃఆ యింద్రుఁడు, దామనే కృతఃదామన్యమైన బంధనమందు చేయఁబడినవాఁడు. పాశములచే వశీకృతుఁడని యర్థము. సఃఆ యింద్రుఁడు, ఓజిష్ఠఃఅతి బలవంతుఁడు. (అతఃఏవ=కనుకనే,) బలే హితఃబలకృత్యమైన వైరి వినాశనమునందు (మాచే భక్తిచే) ప్రేరితుఁడు. సఃఆ యింద్రుఁడు, ద్యుమ్నీధనవంతుఁడు. శ్లోకీకీర్తిమంతుఁడు. సౌమ్యఃరమణీయుఁడు. దామము=త్రాడు.

తాత్పర్యము : ఆ యింద్రుఁడు పాశములచే వశీకృతుఁడు. అతిబలవంతుఁడు. కనుకనే బలకృత్యమైన వైరి వినాశనమందు భక్తితో మాచే ప్రేరితుఁడు. ధనవంతుఁడు. కీర్తిమంతుఁడు. రమణీయుఁడు.

10. మంత్రము : గిరా॑ వజ్రో॑ న సంభృ॑తఃసబలో॑ అనపచ్యుతఃవవక్షు॑ రు॒గ్రో అస్పృ॑తఃఇతి (౩) । (బృహచ్ఛ్రుతఃఇతి ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠకే అష్టమోఽనువాకఃసమాప్తః ॥ ౮ ॥

అర్థము : (సఃఅయమ్=పూర్వోక్తుఁడైన ఈ యింద్రుఁడు,) గిరాస్తుతిరూపమైన మా వాక్కుచే, వజ్రఃన=వజ్రమువలె, సంభృతఃబాగుగ (మాచే) వశీకృతుఁడు. సబలఃసైన్యముతోఁ గూడినవాఁడు. అనపచ్యుతఃఒరిప్పుడును పాఱిపోనివాఁడు. వవక్షుఃయుద్ధభారమును వహించుట కిచ్ఛయించువాఁడు. ఉగ్రఃశత్రువులకు భయంకరుఁడు. అస్పృతఃఎవ్వనిచేతను హింసింపఁబడనివాఁడు. (హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, ఈదృగిన్ద్రరూపాఇటువంటి ఇంద్రరూపవు, అసిఅగుచున్నావు. ఈదృగిన్ద్రఃఇటువంటి యింద్రుఁడు, త్వామ్=నిన్ను, ఉపదధాతుఉపధానము చేయుఁగాక. ఈ భాగమును అన్ని ఋక్కులందును అధ్యాహారము చేయవలెను.)

తాత్పర్యము : స్పష్టము.

అష్టమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే నవమో ఽనువాకః

1. మంత్రము : దేవాసురాः సంయత్తా ఆసన్। స ప్రజాపతి రిన్ద్రం జ్యేష్ఠం పుత్ర మపన్యధత్త। నేదేన మసురా బలీయాగ్ంసో ఽహనిన్ధిరి। ప్రహ్లదో హ వై కాయాధవः। విరోచనగ్ం స్వం పుత్ర మపన్యధత్త। నేదేనం దేవా అహనన్నితి। తే దేవాः ప్రజాపతి ముపసమేత్యోచుः। నారాజకస్య యుద్ధ మస్తి। ఇన్ద్ర మన్విచ్ఛామేతి। తం యజ్ఞక్రతుభి రయ్యేచ్ఛన్ (ం) తం యజ్ఞక్రతుభి ర్నాన్వవిన్దన్। తమిష్టిభి రన్వైచ్ఛన్। తమిష్టభి రన్వవిన్దన్। తదిష్టీనా మిష్టిత్వమ్। ఏష్టయో హ వై నామ। తా ఇష్టయ ఇత్యాచక్షతే పరోక్షేణ। పరోక్షప్రియా ఇవ హి దేవాः, ఇతి।

అవతారిక : అష్టమానువాకమందు అథర్వశిరో నామకములైన ఋక్కుల మంత్రములు చెప్పఁబడినవి. ఈ నవమానువాకమునందు సోమాహుతులైన ఋష్ములు విధించఁబడుచున్నవి. అందు ప్రథమమున శబ్ద నిర్వచనముచే ఋష్ములు ప్రశంసించఁబడుచున్నవి.

అర్థము : దేవాసురాः=దేవతలు, అసురులు, సంయత్తాः=యుద్ధ సన్నద్ధులు, ఆసన్=అయిరి. సः ప్రజాపతిः=ఆ ప్రజాపతి, జ్యేష్ఠం పుత్రమ్, ఇన్ద్రమ్=పెద్ద కుమారుఁడైన ఇంద్రుని, ఏనమ్=ఈ యింద్రుని, బలీయాంసः=బలవంతులైన, అసురాः=అసురులు, న అహనిన్ ఇతి=సంహరింపకుందురు గాక యని, అపన్యధత్త=యుద్ధభూమినుండి తొలఁగించి ఒక స్థానమునందు ఉంచెను (దాఁచెను). కాయాధవः=కయాధువు అను హిరణ్యకశిపు భార్యయొక్క కుమారుఁడైన, ప్రహ్లాదः హ వై=ప్రసిద్ధుఁడైన ప్రహ్లాదుఁడు కూడ, స్వం పుత్రం విరోచనమ్=తనకుమారుఁడైన విరోచనుని, 'దేవాः=దేవతలు, ఏనమ్=ఈ తన కుమారుని, న అహనిన్ ఇతి=చంపకుండుఁగాక' యని, అపన్యధత్త=యుద్ధభూమినుండి తొలఁగించి ఒక స్థానమునందు ఉంచెను.

తే దేవాः=ఆ దేవతలు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపసమేత్య=సమీపించి, అరాజకస్య=రాజ రహితమైన సైన్యమునకు, యుద్ధమ్=యుద్ధము, నాస్తి=లేదు. ఇన్ద్రమ్=ఇంద్రుని, అన్విచ్ఛామ=వెదకుదుము', ఇతి=అని; ఊచుఃమ=పలికిరి. తమ్=ఆ యింద్రుని, యజ్ఞక్రతుభిः=జ్యోతిష్టోమాది రూప క్రతువులచే, అన్వైచ్ఛన్=వెదకిరి. తమ్=ఆ యింద్రుని, యజ్ఞక్రతుభిः=జ్యోతిష్టోమాది రూప క్రతువులచే, న అన్వవిన్దన్=వెదకి పొందలేకపోయిరి. తమ్=ఆ యింద్రుని, ఇష్టిభిः=క్రత్వంగములైన ఇష్టులచే, అన్వైచ్ఛన్=వెదకిరి. తమ్=ఆ యింద్రుని, ఇష్టిభిः=ఇష్టులచే, అన్వవిన్దన్=పొందిరి. తత్=అన్వేషణ సాధనము లగుటవలన, ఇష్టీనామ్=ఇష్టులకు, ఇష్టిత్వమ్='ఇష్టి' అను నామము, సిద్ధ్యతి=సిద్ధించుచున్నది. ఏష్టయः వై నామ హ=ఏష్టులనియే ముఖ్య నామము. తాఃఆ ఏష్టులను, పరోక్షేణ=పరోక్షముగ, ఇష్టయः ఇతి=ఇష్టులని, ఆచక్షతే=చెప్పుచున్నారు (వ్యవహరించుచున్నారు.) దేవాः=దేవతలు, పరోక్షప్రియాः ఇవ హి=పరోక్షనామ ప్రియులే కదా!

తాత్పర్యము : ఒకప్పుడు దేవతలు, అసురులు యుద్ధము చేయుటకై సన్నద్ధులైరి. అప్పుడు ప్రజాపతి తన జ్యేష్ఠకుమారుఁడైన యింద్రుని యుద్ధభూమినుండి తొలఁగించి ఒకానొక దృఢమైన స్థానమునందు ఉంచెను. బలవంతులైన అసురులు ఈ దుర్బలుఁడైన యింద్రుని చంపకుండ ఉండవలెనని ప్రజాపతి అభిప్రాయము. ఆ విధముగ కయాధువను హిరణ్యకశిపుని భార్య యొక్క కుమారుఁడైన ప్రహ్లాదుఁడు అసుర సైన్య స్వామియు, తన కుమారుఁడునైన విరోచనుని దేవతలు సంహరింప

కుండుటకై యుద్ధభూమినుండి తొలఁగించి ఒకానొకచోట ఉంచెను. ఈ విధముగ ఉభయ సేనలు రాజవ్యవహితములై యుండఁగా దేవతలు ప్రజాపతి యొద్దకు వెళ్లి 'రాజులేని సైన్యమునకు ఒక్కచోటఁ గూడ యుద్ధము ఉండదు. యుయుత్సువులందఱు రాజు లేకుండుటచే పారిపోవుచున్నారు. కావున రాజైన యింద్రుని అచ్చటచ్చట వెదకుదుమని' పలికి, ప్రజాపతిచే అనుజ్ఞాతులై ఆ యింద్రుని పొందుటకై జ్యోతిష్టోమము, ఉక్థ్యము మొదలగు క్రతువుల ననుష్ఠించిరి.

అంగరహితములైన ఆ మహాక్రతువులచే ఇంద్రుని పొందలేక అందుకు కారణమును అంగేష్టివైకల్యమునుగా నిశ్చయించి దేవతలు ఆ యిష్టుల ననుష్ఠించి ఆ యిష్టులచే ఈ యింద్రుని పొందిరి. ఇట్లుండఁగా, అన్వేషణ సాధనము లగుటవలన వీనికి వీష్టులని ముఖ్యమైన నామధేయము. అయినను ఆ ముఖ్యమైన పేరును గోపనము చేసి (దాఁచి) పరోక్షమైన (తిరోహితమైన) నామముతో వ్యవహరించుటకై ఇష్టులని చెప్పుచున్నారు. అన్వేషణ సాధనత్వము ఏష్టిత్వము. యజన సాధనత్వము ఇష్టిత్వము. కనుక ఆ విధముగ వ్యవహారము ఉండఁగా ముఖ్య నామము పరోక్ష మైనది. దేవతలకు పరోక్ష నామము ఇష్టము కదా! కనుకనే లోకమునందు కూడ దేవదత్తాది నామమును పరిత్యజించి ఆచార్యులు, ఉపాధ్యాయులు ఇత్యాది నామములచే పూజ్యులుగా సంతోషించుచున్నారు. పరిశీలించినచో, అన్వేషణార్థమును స్వీకరించినను, 'ఇచ్ఛతి' ధాతువునకు 'క్తిన్' ప్రత్యయము చేయఁగా యజి ధాతువువలె 'ఇష్టి' అనియే రూప మేర్పడుచున్నది. అయినను కారరహితమైన ఒకానొక ఔణాదిక ప్రత్యయమునుగా అభిప్రాయపడి శ్రుతి యిటువంటి రూపమును వివక్ష చేసినది.

2. మంత్రము : తస్మా ఏత మాగ్నావైష్ణవ మేకాదశకపాలం నిరవపన్। తదపద్రుత్యాతన్వత। తాన్పత్నీసంయాజాన్త ఉపానయన్ (ం) తే తదన్తమేవ కృత్యోదద్రవన్, ఇతి।

అర్థము : తస్మై=ఆ ఇంద్ర లాభమునకై, దేవాः=దేవతలు, ఏతమ్=ఈ, అగ్నావైష్ణవమ్=అగ్ని, విష్ణువు దేవతలుగాఁ గలదియు, ఏకాదశకపాలమ్=పదునొకండు కపాలములందు సంస్కృతమైన పురోడాశము కలదియునగు, దీక్షణీయమ్=దీక్షణీయ నామకమైన కర్మను (ఇష్టిని). నిరవపన్=అనుష్ఠించిరి. తత్=ఆ దీక్షణీయ కర్మను, అపద్రుత్య=ఋత్విగ్యజమాన రూపులైన కొందఱు దేవతలు, తొలఁగి, అతన్వత=విస్తరింపఁజేసిరి. పత్నీసంయాజాన్తే=పత్నీసంయాజ పర్యంతమైన కర్మ అనుష్ఠించఁబడుచుండఁగా, తాన్=అనుష్ఠానము చేయుచున్న దేవతలను గూర్చి, ఉపానయన్=ఇతర దేవతలు సమీపమునందు ఇంద్రుని తెచ్చిరి. తే=ఆ ఋత్విగ్రూప దేవతలు, తదన్తమేవ=పత్నీసంయాజాంతమే అయిన కర్మను, కృత్వా=చేసి, ఉదద్రవన్=ఆ కర్మను పరిత్యజించి లేచిరి.

తాత్పర్యము : దేవతలు ఏ యిష్టులచే ఇంద్రుని కోరిరో, ఆ యిష్టులలో ప్రథమేష్టిని శ్రుతి యిచట చూపుచున్నది. దేవతలు ఇంద్రుని పొందుటకై ఇంద్ర విష్ణు దేవతాకమును, ఏకాదశ కపాల పురోడాశ యుక్తమునగు దీక్షణీయ నామకమైన యిష్టిని అనుష్ఠించిరి. ఆ దేవతలలో ఎందఱు ఋత్విగ్రూపులును, యజమాన రూపులునైన దేవతలచే కర్మను అనుష్ఠింపఁబడుటకు సాధ్యమగునో, తావన్మాత్రపు దేవతలు ఆ దేవ సంఘమునుండి విడివడి ఒక దేవయజన ప్రదేశమునందు ఆ దీక్షణీయాఖ్య కర్మను విస్తరింపఁజేసిరి. ఆ సమయమున ఇతర దేవతలు ఇంద్రుని వెదకి ఆ ఋత్విగ్రూప దేవతలు పత్నీసంయాజాంతము వఱకు కర్మను చేయఁగానే ఆ అనుష్ఠాతృ దేవతల సమీపమునకు తీసికొని వచ్చిరి. ఆ ఋత్విగ్రూప దేవతలు స్వప్రయోజనము సిద్ధించినది కనుక అంతటితో ఆ కర్మను విడిచి అక్కడనుండి లేచిరి.

3. మంత్రము : తే ప్రాయణీయ మభి సమారోహన్। తదపద్రుత్యాతన్వత। తాఞ్ఛ్యస్త్ర ఉపాకనయన్। తే తదన్తమేవ కృత్యోదద్రవన్, ఇతి।

అర్థము : తే=ఆ దేవతలు, ప్రాయణీయమ్ అభి=ప్రాయణీయాఖ్య కర్మను అభిలక్షించి, సమారోహన్=దేవయజన ప్రదేశమును ప్రవేశించిరి. తత్ అపద్రుత్య అతన్వత=ఆ కర్మ ననుష్ఠించుటకు ఎందఱు ఋత్విగ్యజమాన రూప దేవతలు సరిపోవుదురో, తావన్మాత్ర పరిమితులైన దేవతలు ఆ దేవసంఘమునుండి విడివడి ఆ ప్రాయణీయేష్టిని విస్తరియఁజేసిరి. శంయుస్తే=ఆ దేవతలు శంయ్వంతము వఱకు ప్రాయణీయేష్టిని చేయఁగా, తాన్=ఆ అనుష్ఠాతృ దేవతలను గూర్చి, ఉపాకనయన్=సమీపమునకు ఇంద్రుని తెచ్చిరి. తే=అనుష్ఠాతలైన ఆ దేవతలు, తదన్తమేవ=ఆ శంయ్వంతము వఱకే ప్రాయణీయేష్టిని, కృత్వా=చేసి, ఉదద్రవన్=ఆ అనుష్ఠానమును విరమించి లేచిరి.

తాత్పర్యము : పూర్వోక్తమైన దీక్షణీయేష్టివేత ఇంద్రునకు స్థైర్యము కలుగకుండుటచే మఱల దేవతలు ప్రాయణీయేష్టిని అనుష్ఠించిరని శ్రుతి యిచటఁ దెలియఁజేయుచున్నది. పూర్వము దీక్షణీయేష్టిని చేసినవిధముగనే కొందఱు దేవతలు ప్రాయణీయేష్టి యనెడి మఱియొక యిష్టిని శంయ్వంతమువఱకు చేయఁగా ఇతర దేవతలు ఇంద్రుని తెచ్చిరి. అప్పుడు అనుష్ఠానము చేయుచున్న ఋత్విగ్రూప దేవతలు ఆ కర్మను అంతటితో విరమించి అఁటనుండి లేచిరి.

4. మంత్రము : త ఆతిథ్యమభి సమారోహన్। తదపద్రుత్యాతన్వత। తానిడాన్తా ఉపాకనయన్। తే తదన్తమేవ కృత్వోదద్రవన్। తస్మాదేతా తదన్తా ఇష్టయః సంతిష్ఠన్తే (౩), ఇతి।

అర్థము : తే, ఆతిథ్యమ్ అభి=ఆతిథ్య నామకమైన కర్మను (ఇష్టిని) అభిలక్షించి, సమారోహన్=దేవయజన ప్రదేశమును అరోహించిరి (ప్రవేశించిరి). తత్, అపద్రుత్య, అతన్వత. (అర్థము పూర్వవత్తు.) ఇడాన్తే=ఇడాంతము ఆతిథ్య కర్మను ఋత్విగ్రూప దేవతలు చేయఁగా, తే=ఆ ఇతర దేవతలు, ఉపానయన్=ఆ అనుష్ఠాతృ దేవతల సమీపమునకు ఇంద్రుని తెచ్చిరి. తే, తదన్తమేవ, కృత్వా, ఉదద్రవన్. (అర్థము పూర్వవత్తు.) తస్మాత్=ఆ కారణమువలన, ఏతాః ఇష్టయః=ఈదీక్షణీయాదులైన ఇష్టులు, ఏతదన్తాః=పత్నీసంయాజ, శంయువాక, ఇడాంతములు కలవియై, సంతిష్ఠన్తే=బాగుగ ఉంటున్నవి.

తాత్పర్యము : మఱల ఇంద్రుని స్థైర్యమునకై ఆతిథ్య నామకమైన ఇష్టిని శ్రుతి యిచట చూపుచున్నది. దేవతలు ఆతిథ్యేష్టి నభిలషించి దేవయజన ప్రదేశమును ప్రవేశించిరి. ఆ దేవతలలో కొందఱు ఋత్విగ్యజమానులుగా ఉండి ఆ ఆతిథ్యేష్టిని విస్తరింపఁజేసిరి. ఇతర దేవతలు ఇంద్రుని తెచ్చుటకై వెళ్లిరి. ఆతిథ్యేష్టిని ఇడాంతమువఱకు చేయఁగా ఆ ఇతర దేవతలు అనుష్ఠాతృ దేవతల సమీపమునకు ఇంద్రుని తెచ్చిరి. వారు ఇడాంతము వఱకు ఆతిథ్యేష్టిని చేసి స్వ ప్రయోజనము సిద్ధించుటవలన అంతటితో అచటనుండి లేచిరి. పత్నీసంయాజములు ఒకవిధముగనే ఉండుటవలన ఆ విషయమున సందేహము లేదు. శంయ్వాడలలో ద్వైవిధ్యము కలదు. పత్నీసంయాజములకు పూర్వము హోత శంయువాకమును పఠించుమండఁగా అహవనీయమునందు పరిధులను పడవేయవలెను. ఇది యొకవిధము. పత్నీసంయాజములను చెప్పి తదనంతరము శంయువాక వికల్పమును ఆశ్వలాయనుఁడు ''శంయువాకో భవేన్న వా'' అని ఉదాహరించెను. ఇడ పురోడాశ రూపము, ఆజ్యరూపము అని రెండు విధములుగా నున్నది. అందు పూర్వమైన ఇడాంతత్వమును గ్రహించవలెను.

5. మంత్రము : ఏవగ్ం హి దేవా అకుర్వత। ఇతి దేవా అకుర్వత। ఇత్యు వై మనుష్యాః కుర్వతే, ఇతి।

అర్థము : దేవాః=దేవతలు, ఏవమ్=ఈ ప్రకారముగ, అకుర్వత హి=చేసిరి కనుక, ఇతి దేవాః అకుర్వత=ఈ విధముగ దేవతలు చేసిరి. ఇతి ఉ వై=ఈ ప్రకారముగనే, మనుష్యాః=మనుష్యులు, కుర్వతే=చేయుచున్నారు.

తాత్పర్యము : ఈపూర్వోక్త విధముగ ఇష్టులను ప్రశంసించి శ్రుతి యిచట ఆ మూఁడు ఇష్టులను విధించుచున్నది. దేవతలు ఈపూర్వోక్త విధముగ చేసిరి. మనుష్యులు కూడ ఈ విధముగనే ఈ మూఁడు ఇష్టులను అనుష్ఠించవలెను. కనుక మనుష్యులు ఈ

విధముగ చేయుచున్నారు. ''ఇతి దేవా అకుర్వత'' అను వాక్యము మనుష్య వక్తృకమైన అనువాదము. ఈ ప్రకారముగ దేవతలు చేసిరి అని అనువదించి మనుష్యులు దేవానుష్ఠితమైన ఆ ప్రకారమును సర్వమును మనస్సునందు ఉంచుకొని అనంతరము ఆ యిష్టులననుష్ఠించుచున్నారు.

6. మంత్రము : తే దేవా ఊచుః। యద్యా ఇదముచ్చైర్యజ్ఞేన చరామ। తన్నో కనురాః పాప్మా కనువిన్దతి। ఉపాగ్ంశూపసదా చరామ। తథా నో కనురాః పాప్మా నానువేత్స్యన్తీతి। త ఉపాగ్ంశూపసద మతన్వత। తిస్ర ఏవ సామిధేనీ రనూచ్య (౪)। స్రువేణా కఘూర మాఘూర్య। తిస్రః పరాచీ రాహుతీర్హుత్వా। స్రువేణోపసదం జుహవాంచక్రుః। ఉగ్రం వచో అపావధీం త్స్వేషం వచో అపావధీగ్ం స్వాహేతి। అశనయాపిపాసే హ వా ఉగ్రం వచః। ఏనశ్చ వైరహత్యం చ త్స్వేషం వచః। ఏతగ్ం హ వావ తచ్చతుర్ధా విహితం పాప్మానం దేవా అపజఘ్నిరే, ఇతి।

అర్థము : తే దేవాః=ఆ దేవతలు, ఊచుః=పరస్పరము ఈ విధముగ మాటలాడుకొనిరి. వయమ్=మనము, ఉచ్చైః=ఉచ్చధ్వనితో, ఇదం యజ్ఞేన చరామ యత్=ఈ యజ్ఞము ననుష్ఠించుచో, తత్=అప్పుడు, పాప్మా అసురాః=పాపిష్ఠులైన అసురులు, నః అను విన్దన్తి=మనల ననుసరించి తెలిసికొందురు. ఉపాంశు=ఉపాంశువుగా, ఉపసదా చరామ=ఉపసత్కర్మ ననుష్ఠించుదము. తథా సతి=అట్లు కాఁగా, పాప్మా అసురాః=పాపిష్ఠులైన అసురులు, నః=మనలను, అను=ప్రయోగము ననుసరించి, న వేత్స్యన్తి=తెలిసికొనలేరు. ఇతి=అని, ఊచుః=పరస్పరము మాటలాడుకొనిరి. తే=ఆ దేవతలు, ఉపాంశు=ఉపాంశువుగా, ఉపసదమ్=ఉపసత్కర్మను, అతన్వత=అనుష్ఠించిరి. తిస్రః ఏవ సామిధేనీః=మూఁడు సామిధేనీ ఋక్కులనే, అనూచ్య=పఠించి, స్రువేణ=స్రువముతో, ఆఘూరమ్ ఆఘూర్య=ఆఘూర హోమమును చేసి, తిస్రః పరాచీః ఆహుతీః హుత్వా=మూఁడు ప్రధానములైన ఆహుతులను పరావములుగా హోమము చేసి, స్రువేణ=స్రువముతో, ఉపసదమ్=ఉపసన్నామకమైన నాల్గవ ప్రధానాహుతిని, (''యా తే అగ్నే అయాశయా'' ఇత్యాది మంత్రముల నుచ్చరించి,) జుహవాం చక్రుః=స్రువముతో హోమము చేసిరి.

(తస్య మన్త్రస్య=''యా తే అగ్నే'' ఇత్యాదిమైన ఆ మంత్రము యొక్క, ఉత్తరభాగే=ఉత్తర భాగమునందు,) ఉగ్రం వచః అపావధీమ్=ఉగ్రవాక్కును నశింపఁజేసితిని. త్వేషం వచః=త్వేష వాక్కును, అపావధీమ్=నశింపఁజేసితిని. స్వాహా=ఈ ఆహుతి హుత మగుఁగాక, ఇతి=అను వాక్యము, అస్తి=కలదు. అశనయా పిపాసే వై=అఁకలి దప్పికలే, ఉగ్రం వచః హ=ఉగ్ర వాక్కు కదా!. ఏనః చ=గో వధాది రూపమైన ఉపపాతకము, వైరహత్యం చ=వీరహత్యాది రూపమైన మహాపాతకమును, త్వేషం వచః=త్వేషవాక్కు. ఏతం హ వావ తత్ చతుర్ధా విహితం పాప్మానమ్=ఈ అఁకలి, దప్పిక, మహాపాతకము, ఉపపాతకము అని నాలుగు విధములుగా విహితమైన పాపమును, దేవాః=దేవతలు, అపజఘ్నిరే=ఉపసద్ధోమముచే నశింపఁజేసికొనిరి. ప్రకృతియందు ప్రతి ప్రధానమును గూర్చి వేఱుగా వేదియొక్క ఉత్తర భాగమునుండి దక్షిణ భాగమునకు వచ్చి హోమము చేయఁబడుచున్నది. ఇచట మాత్రము ఒక్కమాఱే వచ్చి హోమత్రయము చేయఁబడుచున్నది. ఈ పునరావృత్తి రాహిత్యము పరావ శబ్దముచే వివక్షితమైనది. ఉపాంశువు=ప్రక్కనున్నవారికి వినఁబడకుండునట్లు.

తాత్పర్యము : 'ఇతఉపసదనుష్ఠాన ప్రకారమును విధించుటవై శ్రుతి యిచట ఆ ఉపసద్ధోమ ప్రకారమును స్తుతించుచున్నది. అసురులు అన్నిచోటులందును స్వయముగ ప్రయోగమును తెలియనివారై దేవతల సమీపమున ఒక గూఢపురుషుని ఉంచి అతని మూలమున తెలిసికొని స్వయముగఁ కూడ అనుష్ఠానము చేయుచుండిరని దేవతలు తెలిసికొని వారు పరస్పరము ఈ విధముగ మాటలాడుకొనిరి:-

మనము ఉచ్చధ్వనితో యజ్ఞము ననుష్ఠించుచున్నచో మనల ననుసరించి సర్వ ప్రయోగమును పాపిష్ఠులైన అసురులు తెలిసికొందురు. అందువలన వారు తెలిసికొనకుండుటకై ఉపాంశువుగా ఉపసత్కర్మ ననుష్ఠించుదము. అట్లైనచో పాపిష్ఠులైన అసురులు మనల ననుసరించి ప్రయోగమును తెలిసికొనలేరు' అని నిశ్చయించి దేవతలు ఉచ్చధ్వనిని పరిత్యజించి ఉపాంశువుగానే ఉపసత్కర్మ ననుష్ఠించిరి. ఆ అనుష్ఠాన ప్రకారము ఈ విధముగ నున్నది - చోదక ప్రాప్తములైన పదుగ్గురు సామధేనులను పరిత్యజించి మూఁడు సామధేనీ ఋక్కులనే వారు పఠించిరి. ఆ విధముగ స్రుక్కుతో ఆఘారమును విడిచి స్రువముతోనే ఆఘార హోమము ననుష్ఠించిరి. తదనంతరము మూఁడు ప్రధానాహుతులను అగ్నిని, సోముని, విష్ణువును ఉద్దేశించి పరాచులుగా హోమము చేసిరి. (పరాచీ శబ్దార్థము పైని వివరించఁబడినది.)

ఆ ఆహుతి త్రయమును హోమము చేసి నాల్గవదైన 'ఉపసత్' అను ప్రధానాహుతిని ''యా తే అగ్నే అయాశయా'' అని సంహితయందు ఆమ్నాతములైన మంత్రముల నుచ్చరించి స్రువముతో హోమము చేసిరి. ఆ మంత్రముయొక్క ఉత్తర భాగమునందు ''ఉగ్రం వచో అపావధీం త్వేషం వచో అపావధీమ్'' అను వాక్యము కలదు. ఆఁకలిదప్పికలే 'ఉగ్రం వచః' అను పదముల కర్థము. 'ఆఁకలి దప్పికలచే బాధపడుచున్నాము. మాకు అన్న పానములు లేవు' అనెడి ఈ ఘోరవాక్యమును కృపాళువులు విన సహించలేరు. కనుక ఇది ఉగ్రత్వము. గోవధాది రూపమైన మహాపాతకమును 'త్వేషం వచః'' అను పదములచేఁ జెప్పఁబడుచున్నవి. ఉపపాతకము, ''మహాపాతకము సంభవించినవి'' అని వినినవానియొక్క మనస్సునందు మహోత్పాతము కలుగును. దీప్తివానలమైన త్వేష శబ్దముచే చిత్తోత్పాత రూపమైన జ్వాల ఉపలక్షణచే వ్యక్త మగుచున్నది. 'క్షుత్పిపాసలు, మహాపాతకోపపాతకములు' అని యీ విధముగ ఫల రూపమునను, తత్సాధన రూపమునను ఉన్నటువంటి చతుర్విధ పాపమును దేవతలు ఉపసద్రూపముచే నశింపఁజేసిరి. ఈ దేవత లనుష్ఠించిన ప్రకార మంతయు సూత్రకారుఁడు ''ధ్రువాదక్షా జుహ్వాం గృహ్ణాతి చతురుప గృణాతి'' ఇత్యాది సూత్రముచే సంగ్రహముగఁ దెలియజేసెను.

7. మంత్రము : **తథో ఏవైతదేవంవిద్యజమానః । త్రిప్ర ఏవ సామిధేనీ రనూచ్య । స్రువేణా కఽఘార మాఘార్య (ఞ) । త్రిప్రః పరాచీ రాహుతీర్హుత్వా స్రువేణోపపదం జుహోతి । ఉగ్రం వచో అపావధీం త్వేషం వచో అపావధీగ్ం స్వాహేతి । అశనయా పిపాసే హ వా ఉగ్రం వచః । ఏనశ్చ వైరహత్యం చ త్వేషం వచః । ఏతమేవ తచ్చతుర్థా విహితం పాప్మానం యజమానోఽపహతే, ఇతి ।**

అర్థము : ఏవంవిత్=ఈ పూర్వోక్త ప్రకారమును తెలిసికొనిన, యజమానః=యజమానుఁడు, తథో ఏవ=ఆ దేవతలు అనుష్ఠించిన ప్రకారముననే, త్రిప్రః సామిధేనీః ఏవ=మూఁడు సామిధేనీ ఋక్కులనే, అనూచ్య=పఠించి, స్రువేణ=స్రువముతో, ఆఘారమ్ ఆఘార్య=ఆఘార హోమము చేసి, త్రిప్రః పరాచీః ఆహుతీః హుత్వా=మూఁడు పరాచులైన ఆహుతులను హోమము చేసి, 'ఉగ్రం వచో అపావధీం త్వేషం వచో అపావధీగ్ం స్వాహా' ఇతి='యజమానుఁడనైన నేను ఉగ్ర వాక్కును, త్వేష వాక్కును నశింపఁజేసితిని. ఈ ఆహుతి బాగుగ హుత మగుఁగాక' అని, జుహోతి=ప్రధానమైన ఉపసదాహుతిని యజమానుఁడు హోమము చేయవలెను. అశనయా పిపాసే హ వై=ఆఁకలి దప్పికలే, ఉగ్రం వచః=ఉగ్రవాక్యమున కర్థములు. వీనః చ=గో వధాది రూపమైన ఉపపాతకము, వైరహత్యం చ =వీరహత్యా రూప మహాపాతకమును, త్వేషం వచః=త్వేషవాక్యమున కర్థములు. తత్ చతుర్థా విహితమ్=ఆ ఋత్విపాసలు, మహాపాతకోపపాతకములని నాలుగు విధములుగా విహితమైన, ఏతం పాప్మానమేవ =ఈ పాపమునే, యజమానః=యజమానుఁడు, అపహతే=పోఁగొట్టుకొనుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఉపసదనుష్ఠాన ప్రకారమును విధించినది. పూర్వోక్తమైన దేవవాక్య తాత్పర్యమువలె ఈ యజమాన వాక్య తాత్పర్యమును గ్రహించవలెను. పరాచీః, ఉగ్రం వచఃత్వేషం వచః ఇత్యాది పదములు పూర్వ మంత్ర వ్యాఖ్యానమునందు వివరించఁబడినవి.

8. మంత్రము : **తే కఽభినీయైవాహఃపశు మాలభన్త । అహ్న ఏవ తద్దేవా అవర్తిం పాప్మానం మృత్యు మపజఘ్నిరే । తేనాభినీయైవ రాత్రేః ప్రాచరన్ । రాత్రియా ఏవ తద్దేవా అవర్తిం పాప్మానం మృత్యు మపజఘ్నిరే (ఒ), ఇతి ।**

అర్థము : తే=ఉపసదనుష్ఠానము చేసిన ఆ దేవతలు, అహఃన అభినీయైవ=అస్తమయమునకు పూర్వము అహస్సుయొక్క విశిష్ట కాలమును పొందియే, పశుమ్=అగ్నీషోమీయ పశువును, ఆలభన్త=ఆలంభము చేసిరి. తత్=ఆ పశ్వాలంభముచేత, దేవాఃన దేవతలు, అవర్తిమ్=జీవనార్థ ప్రతిబంధకమైనదియు, మృత్యుమ్=మృత్యుసదృశమునైన, పాప్మానమ్=పాపమును, అహ్నఃన ఏవ=అహస్సునుండియే, అపజఘ్నిరే=తొలఁగించి, నశింపఁజేసిరి. అభినీయైవ=అహస్సునందు పశువును చేరియే, తేన=ఆ పశువుచే, రాత్రేః=రాత్రికి సంబంధించిన కాలదోషమునందు, ప్రాచరన్=అనుష్ఠించిరి. తత్=ఆ అనుష్ఠానముచే, దేవాఃన దేవతలు, రాత్రియై ఏవ=రాత్రినుండియే, అవర్తిమ్=జీవనార్థ ప్రతిబంధకమైనదియు, మృత్యుమ్=మృత్యు సదృశ మైనదియునగు, పాప్మానమ్=ఆ పాపమును, అపజఘ్నిరే=తొలఁగించి నశింపఁజేసిరి.

తాత్పర్యము : ఇంతవఱకు ఉపసదనుష్ఠాన ప్రకారమును విధించి అనంతరమిచట శ్రుతి పశ్వనుష్ఠానమును విధించుటకైస్తుతించుచున్నది. ఉపసదనుష్ఠానము చేసిన ఆ దేవతలు అస్తమయమునకు పూర్వము అహస్సుయొక్క విశిష్టకాలమును పొందియే అగ్నీషోమీయ పశువు నాలంభము చేసిరి. దేవతలు ఆ పశ్వాలంభముచే జీవనార్థ ప్రతిబంధకమును, మృత్యు సదృశమునైన పాపమును అహస్సునుండి తొలఁగించి నశింపఁజేసిరి. అహస్సునందు పశువును చేరి ఆ పశువుచే రాత్రిసంబంధియైన కాలదోషమునందు అనుష్ఠించిరి. ఆ అనుష్ఠానముచే దేవతలు అట్టి పాపమును రాత్రినుండియు తొలఁగించి నశింపఁజేసిరి. అహస్సునందు ప్రయాజ పర్యంతము అనుష్ఠించవలెను. శేషమును రాత్రియందు అనుష్ఠించవలెనని యర్థము. ఈ విషయమునే సూత్రకారుఁడు ''దివా ప్రయాజైః ప్రచర్య'' అను సూత్రమునందు ఉదాహరించెను.

9. మంత్రము : **తస్మాదభినీయైవాహఃపశు మాలభేత । అహ్న ఏవ తద్యజమానో కవర్తిం పాప్మానం భ్రాతృవ్యా నపనుదతే । తేనాభినీయైవ రాత్రేః ప్రచరేత్ । రాత్రియా ఏవ తద్యజమానో కవర్తిం పాప్మానం భ్రాతృవ్యా నపనుదతే, ఇతి ।**

అర్థము : తస్మాత్=దేవత లనుష్ఠించుటవలన, అహఃన అభినీయైవ, పశుమ్, ఆలభేత. తత్, యజమానఃన యజమానుఁడు, అవర్తిమ్, భ్రాతృవ్యాన్=శత్రు సదృశమునైన, పాప్మానమ్, అహ్నఃన ఏవ, అపనుదతే=పోఁగొట్టినవాఁ డగుచున్నాఁడు. తేన, అభినీయైవ, రాత్రేః, ప్రచరేత్=అనుష్ఠించవలెను. తత్, యజమానఃన, అవర్తిమ్, భ్రాతృవ్యాన్=శత్రు సదృశమునైన, పాప్మానమ్, రాత్రియాఃన ఏవ, అపనుదతే. ఇందలి 'అవర్తిమ్' ఇత్యాది పదము లన్నియు 8 వ మంత్ర వ్యాఖ్యానమునందు వ్యాఖ్యానించఁబడినవి.

తాత్పర్యము : 8 వ మంత్రమున చెప్పఁబడిన అనుష్ఠాన ప్రకారమును శ్రుతి యిచట విధించినది. పూర్వోక్తమైన దేవ వాక్యమునకువలెనే ఈ యజమాన వాక్యమునకు తాత్పర్యమును గ్రహించవలెను.

10. మంత్రము : **స ఏష ఉపవసథీయే కహ్న్యేవత్యై పశు రాలభ్యతే । ద్వయం వా అస్మిల్లోకే యజమానఃఅస్థి చ మాగ్ంసం చ । అస్థి చైవ తేన మాగ్ంసం చ యజమానఃసగ్ంస్కురుతే, ఇతి ।**

అర్థము : సః ఏషః పశుః=పూర్వ మంత్రమున ఆలంభనీయముగా విధించఁబడిన ఆ యీ పశువు, ఉపసత్తీయే అహన్=ఉపసత్తీ దినమునందు, ద్విదేవత్యః=ద్వి దేవతాకమై, ఆలభ్యతే =ఆలంభించఁబడవలెను. అస్మిన్ లోకే =ఈ మనుష్య లోకమునందు, యజమానః=యజమాన శరీరము, అస్థి చ మాంసం చ ద్వయం వై=అస్థి మాంస రూప ద్వయాత్మకమే తేన=అ ద్విదేవత్య పశువుచే, యజమానః=యజమానుఁడు, అస్థి చ మాంసం చైవ =స్వకీయములైన అస్థి మాంసములనే సంస్కురుతే =సంస్కరించుకొనుచున్నాఁడు. యజమాన సమీపమున దేవతలు ఉన్నదినము ఉపసత్తీయ మనఁబడు యాగము చేయుటకు పూర్వదినమున యజమాన గృహమున దేవతలు ఉందురు. కనుక ఆ దినము ఉపసత్తీయ మనఁబడు

తాత్పర్యము : ఏ దినమునందు పశువు ఆలంభము చేయఁబడునో ఆ పశువు ద్విదేవత్యము. అగ్ని, సోముఁడు ఆ దేవతలు. యజమాన శరీరము కూడ మనుష్య లోకమందు అస్థి మాంస ద్వయాత్మకము. ఆ కారణమువలన ద్విదేవత్య పశువు చే యజమానుఁడు తన అస్థిని, మాంసమును సంస్కరించుకొనుచున్నాఁడు. పూర్వ విహితమైన పశువునకు ఇవ దేవతా సంబంధమును విధించినది.

11. మంత్రము : తా వా ఏతాఃపఞ్చ దేవతాఃఅగ్నీషోమా వగ్నిర్మిత్రావరుణౌ పఞ్చపఞ్చ వై యజమానఃత్వఙ్మాగ్ంసగ్ం స్నావాస్థి మజ్జాఏతమేవ తత్పఞ్చధా విహిత మాత్మానం వరుణపాశా న్ముఞ్చతి భేషజతాయై నిర్వరుణత్వాయ, ఇతి।

అర్థము : అగ్నీషోమౌ=అగ్నీషోములు, అగ్నిఃఅగ్ని, మిత్రావరుణౌ =మిత్రావరుణులు అను, తాఃఏతాఃదేవతాఃవై=ఆ ఐదు దేవతలే, పఞ్చ =పంచసంఖ్యాకులు. యజమానఃయజమానుఁడు, పఞ్చ పఞ్చ వై=పంచసంఖ్యాకములైన పంచికలు భవతి=అగుచున్నాఁడు. త్వక్=తోలు, మాంసమ్=మాంసము, స్నావాస్థి=సన్నని నరము, ఎముక, మజ్జా=ఎముక యందలి నేయి, పఞ్చ=పంచ సంఖ్యాకములు. తత్=ఆ కారణమువలన, పఞ్చధా=అయిదు అవయవములుగా విహితమ్=విహితమైన, ఏతమ్ ఆత్మానమేవ=ఈ శరీరమునే, యజమానఃయజమానుఁడు, వరుణ పాశాత్=వరుణ పాశమునుండి, ముఞ్చతి=విడిపించుకొనుచున్నాఁడు. తత్=ఆ దేవతా సేవనము, భేషజతాయై=ఔషధ సిద్ధికొఱకు, భవతి=అగుచున్నది. సా=ఆ ఔషధ సిద్ధి, నిర్వరుణత్వాయ=వరుణోపద్రవ పరిహారముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఈ పూర్వోక్త పశుదేవతా ప్రసంగముచే అగ్నిరూప సవనీయ పశుదేవతను, మిత్రావరుణ రూపమైన అనుబంధ్యా పశుదేవతను కలిపే శ్రుతి యిచట ప్రశంసించుచున్నది. ఉపసత్తీయాహస్సునందు ఆలంభ్యమాన పశువునకు అగ్నిరూపత్వము ఉభయులు దేవతలు. ఉపసత్తీయాహస్సునకు మఱునటి దినమున సవనీయ పశువునకు అగ్ని దేవత. అనుబంధ్యా అనూబంధ్యా పశువునకు మిత్రావరుణులు ఉభయులు దేవతలు. మొత్తము ఈ దేవతలు పంచసంఖ్యాకులు. యజమానుఁడు అవయవ పంచకము కలిగియుండుటవలన పంచి యగుచున్నాఁడు. కనుక పశువధయందు పంచదేవతా కల యజమానుఁడు పంచావయవోపేతమైన తనదేహమును వరుణ పాశమునుండి విడిపించుకొనును. కనుక ఆ దేవతా సేవ ఔషధ సిద్ధికొఱకగును. ఆ ఔషధ సిద్ధి వరుణోపద్రవ పరిహారమున కగును. కనుక ఈ దేవతలు సేవింపఁదగినవారు యజమానదేహము త్వఙ్మాంసాస్థి స్నావాస్థి మజ్జలు అనెడి అయిదు అవయవములు కలిగియున్నది.

12. మంత్రము : తగ్ం సప్తభిర్ఛన్దోభిఃప్రాతరహ్వయన్।తస్మాత్సప్త చతురుత్తరాణి చున్దాగ్ంసి ప్రాతరనువాకేఽనూచ్యన్తే, ఇతి।

అర్థము : దేవాఃదేవతలు, తమ్=ఆ యింద్రుని, సప్తభిఃఛన్దోభిఃఏడు ఛందస్సులచే (ఛందోయుక్త ఋక్కులచే), ప్రాతఃప్రాతఃకాలమునందు, అహ్వయన్=ఆహ్వానించిరి. తస్మాత్=ఆ కారణమువలన, చతురుత్తరాణి=నాలుగు సప్త=ఉత్తరములైన ఉష్ణిక్, అనుష్టుప్, బృహతీ, పంక్తిచ్ఛందస్సులతోఁగూడిన గాయత్రీ, త్రిష్టుప్, జగతీ అను ముచ్ఛందస్సులు ఛందస్సు లనెడి సప్త సంఖ్యాకములైన ఛందస్సులను (ఛందో యుక్త ఋక్కులను), ప్రాతరనువాకే=ప్రాతఃకాలమునందు, అనూచ్యన్తే=పఠించఁబడవలెను.

ప్ర. 1, ప్ర. 5, అ. 9.

ప్రశ్నార్థము : ఇచట శ్రుతి ప్రాతరనువాక మనెడి ఋక్సమూహమునందు ఛందోవిశేషములను విధించుచున్నది. దేవతలు ఇంద్రుని ప్రాతఃకాలమందు గాయత్ర్యాది సప్తచ్ఛందో యుక్తములైన ఋక్కులచే ఆహ్వానించిరి. కావున గాయత్ర్యాది సప్తచ్ఛందోయుక్తములైన ఋక్కులను ప్రాతఃకాలమునందు పఠించవలెను. ప్రాతఃకాలమున పఠించవలసిన ఋక్కుల సమూహము ప్రాతరనువాక మనఁబడును. ఆ ఋక్కులు గాయత్ర్యాది సప్తచ్ఛందోయుక్తములై యుండవలెను. అట్టి ఛందో విశేషయుక్తములైన ఋక్కులను ఐతరేయబ్రాహ్మణమునుండి గ్రహించవలెను.

13. మంత్రము : తమేతయోపసమేత్యాసీదన్।ఉపాస్మై గాయతా నర ఇతి।తస్మాదేతయా బహిష్పవమాన ఉపసద్యః (౭), ఇతి।

ఐచ్ఛన్నన్తయగ్ం స్తిష్ఠన్తే కమాచ్యానూచ్య స్రువేణా కఘోర మఘార్య రాత్రియా ఏవ తద్దేవా అవర్తిం పాప్మానం మృత్యు మపజఘ్నిరే మిత్రావరుణౌ నవ చ।

(జుహ్వమేతగ్ం హ దేవాథో జుహోత్యేతమేవ తద్యజమానస్తే కభినీయ దేవా యజమానో దేవా దేవా యజమానో యజమానఃప్రాచర న్ప్రచరే దాలభన్తాలభేత మృత్యు మపజఘ్నిరే మిత్రావరుణౌ భ్రాతృవ్యావ్ (౧)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాణ్డే పఞ్చమ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

అర్థము : (దేవాఃదేవతలు,) తమ్=ఆ యింద్రుని, ''ఉపాస్మై గాయతా నరః'' ఇతి వీతయా='ఉపాస్మై గాయతా నరః' అనెడి ఋక్కుచే, ఉపసమేత్య=సమీపమును పొంది, ఉపాసీదన్=సమీపమునందు కూర్చుండిరి. తస్మాత్=ఆ కారణమువలన, వీతయా=ఈ ఋక్కుచే, బహిష్పవమానఃబహిష్పవమాన నామకమైన స్తోత్రవిశేషము, ఉపసద్యఃసామగులచే ఆరంభింపఁజేయవలసినది.

తాత్పర్యము : ఇచట శ్రుతి బహిష్పవమానాఖ్యమైన స్తోత్రమునొక్క ప్రథమ ఋక్కును విధించుచున్నది. దేవతలు 'ఉపాస్మై గాయతా నరః' అను ఋక్కుచే ఇంద్రుని సమీపమునకు చేరి ఆ సమీపమునందు కూర్చుండిరి కనుక, ఈ ఋక్కుచే బహిష్పవమాన స్తోత్రమును సామగాయకులు ఆరంభించవలెను.

నవమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే

దశమోఽనువాకః

1. మంత్రము : స స॑ముద్ర ఉత్తర॒తః ప్రాజ్వ॑ల ద్భూమ్యన్తే॑న । ఏ॒ష వావ స స॑ముద్రః । యచ్చా॒త్వాలః । ఏ॒ష ఉ॒ వే॒వ స భూమ్యన్తః । యద్వే॒ద్యన్తః । తదే॑త త్రి॒శలం త్రి॒పురు॑షమ్ । తస్మా॒త్తం త్రి॒వితస్తం ఖనన్తి, ఇతి ।

అవతారిక : నవమానువాకమునందు దీక్షణీయాదులును, బహిష్పవమానోపప్రమాంతములైన సోమాంగములు చెప్పఁబడినవి. ఈ దశమానువాకమునందు త్రివృదాది స్తోమ రూపములైన సోమాంగములు చెప్పఁబడుచున్నవి. అందు ప్రథమమున చాత్వాల ఖననమును సప్రమాణముగ శ్రుతి విధించుచున్నది.

అర్థము : సః సముద్రః=ప్రసిద్ధమైన ఈ లవణ సముద్రము, ఉత్తరతః=ఉత్తర దిక్కునందు, భూమ్యన్తేన=భూమియొక్క అంతిమ భాగముతోఁగూడ, (కదాచిత్=ఒకానొకప్పుడు,) ప్రాజ్వలత్=ప్రకర్షముగ జ్వలించెను. చాత్వాలః యత్=చాత్వాలము ఏది కలదో, ఏషః వావ=ఈ చాత్వాలమే, సః సముద్రః=ప్రసిద్ధమైన ఆ లవణ సముద్రము. వేద్యన్తః యత్=వేదియొక్క అవసాన భాగము ఏది కలదో, ఏషః ఉ వేవ=ఈ వేదియొక్క అవసాన భాగమే, సః భూమ్యన్తః=ఆ భూమియొక్క అవసాన భాగము. త్రిపూరుషం యత్=సముద్రముయొక్క పురుషత్రయ పరిమాణమైన ఊర్ధ్వ ప్రజ్వలనము ఏది కలదో, తత్=అది, ఏతత్ త్రిశలమ్=ఈ చాత్వాలమందు శలలీ మృగ సంబంధి రోమత్రయ పరిమితము, భవతి=అగుచున్నది. తస్మాత్=ఆ కారణమువలన, తమ్=ఆ చాత్వాలమును, త్రివితస్తమ్=వితస్తి త్రయ పరిమితముగ, ఖనన్తి=తవ్వవలెను.

తాత్పర్యము : ఉత్తర దిశయందు ప్రసిద్ధమైన లవణ సముద్రము ఒకప్పుడు భూమియొక్క అంతిమ భాగముతోఁ గూడ ప్రజ్వలించెను. ఆ ప్రజ్వలనము ఈ దేవయజన భూమియందు సంపాదించఁబడుచున్నది. ఈ దేవయజన భూమియందుఁ గల చాత్వాల నామకమైన గర్తము (గుంట) సముద్ర స్థానీయము. ఇచటఁ గల వేదియొక్క అవసాన భాగము భూమియొక్క అవసాన భాగము. ఈ విషయమునే ''ఏతావతీ వై పృథివీ'' అను శ్రుతి చెప్పుచున్నది. సముద్రముయొక్క పురుష త్రయపరిమాణమైన కల ప్రజ్వలనము ఈ చాత్వాలమునందలి శలలీమృగ సంబంధి రోమత్రయ పరిమిత మగుచున్నది. ఆ రోమముయొక్క పరిమాణము, ఆ రోమత్రయము ఇవట పురుష త్రయ రూపమున ఉపవర్ణింపబడుచున్నది. ఆ కారణమువలన ఆ చాత్వాలమును శలలీ మృగ సంబంధి రోమత్రయ పరిమాణము కలదానినిగా తవ్వవలెను. శలలీమృగము- ఏదమంది. గర్తము- గుంట. ఇచట చాత్వాల ఖననము (గుంటను త్రవ్వుట) సప్రమాణముగ విధించబడినది.

2. మంత్రము : స సు॑వర్ణ రజతా॒భ్యాం కుశీ॒భ్యాం ప॑రిగృ॒హీత ఆసీత్ । తం యదస్యా అధ్య॒జన॑యన్ । తస్మా॒ దాదిత్యః (ం) । అథ యత్సు॑వర్ణ రజతా॒భ్యాం కుశీ॒భ్యాం ప॑రిగృ॒హీత ఆసీత్ । సా ఽస్య॑ కౌశికతా, ఇతి ।

అర్థము : సః=ఆ చాత్వాలము, సువర్ణ రజతాభ్యామ్=సువర్ణ రజత నిర్మితములైన, కుశీభ్యామ్=శకలములచే, పరిగృహీతః=అంతటను గ్రహించఁబడినది, ఆసీత్=అయెను. యత్=ఏ కారణమువలన, అస్యాః అధి=ఈ భూమియొక్క ఉపరిభాగమున, తమ్=ఆ చాత్వాలమును, అజనయన్=పుట్టించిరో, తస్మాత్=ఆ కారణమువలన, అయమ్=ఈ చాత్వాలము, అదిత్యాఃఅదితిసంబంధిగా (ఆదిత్యుఁడుగా) ఉచ్యతే=చెప్పఁబడుచున్నది. అథ=మఱియు, యత్=ఏ కారణమువలన, సువర్ణ రజతాభ్యాం కుశీభ్యామ్=సువర్ణ రజత శకలములచే, పరిగృహీతఃఆసీత్=పరిగ్రహించఁబడినదాయెనో, సా=అది, అస్య=ఈ చాత్వాలమునకు, కౌశికతా=కౌశికమని పేరు.

తాత్పర్యము : పూర్వోక్తమైన చాత్వాలమును శ్రుతి యిచట ఆదిత్య రూపమున ప్రశంసించుచున్నది. ఆ చాత్వాలము అంతటను సువర్ణ రజత శకలములచే గ్రహించఁబడినది. అనఁగా- స్తోత్రమును చేయుచున్న సామగాయకులు స్తోత్రముయొక్క ఆవృత్తిని లెక్కించుటకై ప్రాదేశ మాత్ర పరిమితమైన కాష్ఠ శలాకను భూమియందు స్థాపించుదురు. అట్టి కాష్ఠ శలాక కుశీయనఁబడుచున్నది. అటువంటి సువర్ణ రజత నిర్మితమైన కుశీ ద్వయమును చాత్వాలముయొక్క సమీపమున స్థాపించి ఆ చాత్వాలమునకు అహోరాత్ర నిష్పాదకుఁడైన ఆదిత్యునితో సామ్యమును సంపాదించిరి. ఈ భూమికి (అదితికి) ఉపరి భాగమునందు చాత్వాలమును నిర్మించుటచే అదితి సంబంధి యగుటవలన చాత్వాలము ఆదిత్యుఁడని (ఆదిత్యమని) చెప్పఁబడుచున్నది. కుశీద్వయ పరిగృహీత మగుటవలన కౌశిక మనియు నామము వీర్పడినది.

3. మంత్రము : తం త్రి॒వృతా ఽభిప్రస్తు॑వత । తం త్రి॒వృతా ఽదద॑త । తం త్రి॒వృతా ఽహ॑రన్ । యా॑వతీ త్రి॒వృతో మా॒త్రా, ఇతి ।

అర్థము : దేవాఃదేవతలు, త్రివృతా=త్రివృత్స్తోమముచే, తమ్=ఆ అదిత్యుని, ప్రస్తువత=ప్రకర్షముగ స్తుతించిరి. త్రివృతా=త్రివృత్స్తోమముచే, తమ్=ఆ అదిత్యుని, అదదత=స్వాధీనునిగా తీసికొనిరి. త్రివృతా=త్రివృత్స్తోమముచే, తమ్=ఆ అదిత్యుని, అహరన్=తాము అపేక్షించిన స్థానమునందు తెచ్చిరి. త్రివృతఃత్రివృత్స్తోమమునకు, యావతీ మాత్రా=ఎంత ధనసంపద, విద్యతే=ఉంటున్నదో, తావతీ=ఆ మాత్రము ధనాది సంపద, దేవైఃదేవతలచే, లభ్యా=పొందఁబడినది. (ఇచట విద్యతే ఇత్యాదిపదము అధ్యాహారము చేయఁబడినది.)

తాత్పర్యము : ఈ పూర్వోక్తవిధముగ చాత్వాలమును విధించి శ్రుతి త్రివృదాది స్తోమములను విధించుటకై ప్రథమమున ఇచట త్రివృత్స్తోమమును ప్రశంసించుచున్నది. మూఁడు ఋక్కులు అవయవములుగాఁ గల స్తోమము త్రివృత్ అని యర్థము. త్రిఃవృతఃవృత్-కృచరూపావయవాఃయస్య స్తోమస్యసఃస్తోమఃత్రివృత్ అని సమాసార్థము. దేవతలు ఆ త్రివృత్స్తోమముచేత ఇంద్రుని స్తుతించి, అతనిని స్వాధీనునిఁజేసికొని తా మపేక్షించిన స్థానమందు తెచ్చిరి. ఆ త్రివృత్స్తోమ సంబంధినియైన ధనాది సంపద నంతటిని దేవతలు పొందిరి.

4. మంత్రము : తం పఞ్చ॑దశే నాభిప్రస్తు॑వత । తం పఞ్చ॑దశే నా ఽదద॑త । తం పఞ్చ॑దశే నా ఽహ॑రన్ । యా॑వతీ పఞ్చ॑దశస్య మా॒త్రా (ఒ) । తగ్ం స॑ప్తద॒శే నాభిప్రస్తు॑వత । తగ్ం స॑ప్తద॒శే నా ఽదద॑త । తగ్ం స॑ప్తద॒శే నా ఽహ॑రన్ । యా॑వతీ సప్తద॒శస్య మా॒త్రా । తస్య॑ సప్తద॒శేన హ్రియ॑మాణస్య తేజో హ॑రో ఽపత॑త్ । తమే॑కవిగ్ం॒శే నాభిప్రస్తు॑వత । తమే॑కవిగ్ం॒శే నా ఽదద॑త । తమే॑కవిగ్ం॒శే నా ఽహ॑రన్ । యా॑వత్యే॑కవిగ్ం॒శస్య మా॒త్రా, ఇతి ।

అర్థము : తమ్=ఆదిత్యుని, దేవాఃదేవతలు, పఞ్చదశేన=పంచదశ స్తోమముచే, అభిప్రాస్తువత=అభిముఖముగ ప్రకర్షముగ స్తుతించిరి. తమ్=ఆ ఆదిత్యుని, పఞ్చదశేన=పంచదశ స్తోమముచే, అదదత=స్వాధీనునిగా తీసికొనిరి. తమ్, పఞ్చదశేన, ఆహరన్. పఞ్చదశస్య, యావతీ మాత్రా, విద్యతే, తావతీ, దేవైఃదేవతలచే, లభ్యా. (అర్థము పూర్వోక్తము.) తమ్=ఆ ఆదిత్యుని, సప్తదశేన=సప్తదశ స్తోమముచే, అభిప్రాస్తువత. తమ్, సప్తదశేన, అదదత. తమ్, సప్తదశేన, ఆహరన్. తస్య, యావతీ, మాత్రా, విద్యతే, తావతీ, దేవైఃదేవతలచే, లభ్యా. (అర్థము పూర్వోక్తము.) సప్తదశేన=సప్తదశ స్తోమముచే, హ్రియమాణస్య=తీసికొనిరాఁబడుచున్న, తస్య=ఆ ఆదిత్యునియొక్క, తేజఃహరఃతేజోంశము, అపతత్=క్రింద పడెను. తమ్=ఆ ఆదిత్యుని, ఏకవింశేన=ఏకవింశ స్తోమముచే, అభిప్రాస్తువత. తమ్, ఏకవింశేన, అదదత. తమ్, ఏకవింశేన, ఆహరన్. ఏకవింశస్య, యావతీ మాత్రా, విద్యతే, తావతీ దేవైఃలభ్యా (అర్థము పూర్వోక్తము.).

తాత్పర్యము : ఇవట శ్రుతి ఇతరములైన మూఁడు స్తోమములను ప్రశంసించుచున్నది. ఒక ఋక్సమూహమునందుఁ గల మూఁడు ఋక్కులను బ్రాహ్మణమునందుఁ జెప్పఁబడిన ఆవృత్తి విశేషముచే అయిదు ఋక్కులు అయిన స్తోమము పంచదశ స్తోమ మనఁబడును. ఈ విధముగనే సప్తదశ స్తోమము, ఏకవింశతి స్తోమము కూడ వీర్పడును. దేవతలు పంచదశ స్తోమముచే ఆదిత్యుని ప్రకర్షముగ స్తుతించి, స్వాధీనుని చేసికొని, తాము అపేక్షించిన స్థానమునందు తెచ్చిరి. దానిచే ఆ పంచదశ స్తోమమునకు సంబంధించిన ధనాది సంపద నంతటిని దేవతలు పొందిరి. ఈ విధముగనే సప్తదశ స్తోమముచేతను, ఏకవింశతి స్తోమముచేతను ఆదిత్యుని స్తుతించి స్వాధీనుని చేసికొని తాము అపేక్షించిన స్థానమునందు తెచ్చిరి. దానిచే వారు ఆ సప్తదశైకవింశ స్తోమములకు సంబంధించిన సంపద నంతటిని ఆ దేవతలు పొందిరి. సప్తవింశ స్తోమముచే స్వాధీనుని చేసికొని తీసికొనిరాఁబడిన ఆదిత్యుని యొక్క తేజోంశము క్రింద పడినది. మీయతే -అవగమ్యతే ఇతి మాత్రా -సంపత్ అని వ్యుత్పత్త్యర్థము.

5. మంత్రము : తే యత్రివృతా స్తువతే (౩) । త్రివృతైవ తద్యజమాన మాదదతే । తం త్రివృతైవ హరన్తి । యావతీ త్రివృతో మాత్రా ।
అగ్నిర్వై త్రివృత్ । యావద్వా అగ్నేర్దహతో ధూమ ఉదేత్యానువ్యేతి । తావతీ త్రివృతో మాత్రా । అగ్నేరేవైనం తత్ ।
మాత్రాగ్ం సాయుజ్యగ్ం సలోకతాం గమయన్తి, ఇతి ।

అర్థము : తే=ఆ ఉద్గాతలు, త్రివృతా=త్రివృత్తోమముచే, స్తువతే యత్=స్తుతించుచో, త్రివృతైవ=త్రివృత్తోమముచేతనే, తత్=అప్పుడు, యజమానమ్=యజమానుని, ఆదదతే=ఉద్గాతలు గ్రహింతురు. తమ్=ఆ యజమానుని, త్రివృతైవ=త్రివృత్తోమ సామర్థ్యముచేతనే, హరన్తి=లోకవిశేషమునందు తీసికొనివత్తురు. త్రివృతః=త్రివృత్తోమ దేవతకు, యావతీ మాత్రా=ఎంత భోగ్య వస్తు సంపద, విద్యతే=కలదో, తావతీమ్=అంత సంపదను, అయమ్=ఈ యజమానుఁడు, ప్రాప్నోత్=పొందును. అగ్నిర్వై=అగ్నియే, త్రివృత్=త్రివృత్తోమాభిమానిదేవత. దహతః అగ్నేః=అరణ్యమును దహించుచున్న అగ్నినుండి, యావత్ వై ధూమ ఉదేత్య అనువ్యేతి=దహన సమయమందు ధూమము పైకి వెడలి ఎంత ప్రదేశమును వివిధముగ పొందుచున్నదో, తావతీ త్రివృతః మాత్రా=త్రివృత్సంబంధినియైన భోగభూమి అంతమాత్రమైనది. తత్=ఆ కారణమువలన, ఉద్గాతారఃఉద్గాతలు, ఏనమ్=ఈ యజమానుని, అగ్నేరేవ మాత్రామ్= అగ్నిదేవతా సంబంధినియేయైన భోగ్యవస్తు సంపత్తిని, సాయుజ్యమ్=సహావస్థానమును, సలోకతామ్=ఏక లోకావస్థానమును, గమయన్తి=పొందించుదురు.

తాత్పర్యము : శ్రుతిపూర్వోక్త విధముగ స్తోమములను ప్రశంసించి అనంతరము ఇవట త్రివృత్తోమమును విధించుచున్నది. ఆ ఉద్గాతలు సోమయాగమునందు త్రివృత్తోమముచే స్తుతించుచో (స్తుతించవలెనని విధి.) వారు త్రివృత్తోమ సామర్థ్యముచేతనే యజమానుని గ్రహించి లోకవిశేషమునందు తీసికొని వత్తురు. అచట త్రివృత్తోమ దేవతకు ఎంత భోగ్యవస్తు సంపద కలదో, అంత సంపదను యజమానుఁడు పొందును. ఈ యర్థమే సంగ్రహముగ మఱల స్పష్టీకరించఁబడుచున్నది.

అగ్నియే త్రివృత్తోమాభిమానియైన దేవుఁడు. అరణ్యమును దహించుచున్న అగ్నినుండి దహన సమయమున ధూమము పైకి వెడలి అనుక్రమముగ ఎంత దేశమును వివిధముగ వ్యాపించునో, త్రివృత్తోమ సంబంధినియైన భోగభూమి ఆ మాత్రము కలది. అందువలన ఉద్గాతలు ఈ యజమానునకు అగ్ని దేవతా సంబంధినియైన అంతటి భోగ్యవస్తు సంపత్తిని కలుగఁజేయుదురు. ఆ విధముగ అగ్నితో సహావస్థానమును కలిగింతురు. అటులనే అగ్ని సంబంధియైన ఏకలోకావస్థానమును కల్పింతురు. అగ్ని సమాన భోగ్య వస్తు ప్రాప్తి ఉత్తమ ఫలము. అగ్ని సమీపమున అవస్థానము మధ్యమ ఫలము. అగ్నిలోకమున అవస్థానము అధమ ఫలము. ఇది అనుష్ఠాన శ్రద్ధా తారతమ్యముచే నిర్ణయించఁదగినది.

6. మంత్రము : అథ యత్పఞ్చదశేన స్తువతే । పఞ్చదశేనైవ తద్యజమాన మాదదతే (౪) । తం పఞ్చదశేనైవ హరన్తి । యావతీ పఞ్చదశ్యో
మాత్రా । చన్ద్రమా వై పఞ్చదశః । ఏష హి పఞ్చదశ్యా మపక్షీయతే । పఞ్చదశ్యా మాపూర్యతే । చన్ద్రమస ఏవైనం తత్ ।

మాత్రాగ్ం సాయుజ్యగ్ం సలోకతాం గమయన్తి । అథ యత్సప్తదశేన స్తువతే । సప్తదశేనైవ తద్యజమాన మాదదతే ।
తగ్ం సప్తదశేనైవ హరన్తి (౫) । యావతీ సప్తదశస్య మాత్రా । ప్రజాపతిర్వై సప్తదశః । ప్రజాపతేరేవైనం తత్ । మాత్రాగ్ం
సాయుజ్యగ్ం సలోకతాం గమయన్తి । అథ యదేకవిగ్ంశేన స్తువతే । ఏకవిగ్ంశేనైవ తద్యజమాన మాదదతే ।
తమేకవిగ్ంశేనైవ హరన్తి । యావత్యేకవిగ్ంశస్య మాత్రా । అసౌ వా అదిత్య ఏకవిగ్ంశః । అదిత్యస్యైవైనం తత్ (౬) ।
మాత్రాగ్ం సాయుజ్యగ్ం సలోకతాం గమయన్తి, ఇతి ।

అర్థము : (ఈ మంత్రమునకు అర్థతాత్పర్యములను పూర్వమంత్రమునకువలె గ్రహించవలెను. సమన్వయము, విశేషము మాత్రము ఇవట వివరించఁబడుచున్నవి. పూర్వమంత్రమున త్రివృత్తోమమును విధించి శ్రుతి యిచట తదుత్తరములైన మూఁడు స్తోమములను విధించుచున్నది.)

అథ=అనంతరము, తే, పఞ్చదశేన, స్తువతే యత్, తత్, యజమానమ్, ఉద్గాతారః, ఆదదతే, తమ్, పఞ్చదశేనైవ, హరన్తి. పఞ్చదశస్య, యావతీ మాత్రా, తావతీమ్, అయమ్, ప్రాప్నోతి. చన్ద్రమాఃవై=చంద్రుఁడే, పఞ్చదశః=పంచదశ స్తోమాభిమానియైన దేవుఁడు. ఏషఃఈ చంద్రుఁడు, పఞ్చదశ్యామ్=కృష్ణపక్ష పంచదశియైన అమావాస్యయందు, అపక్షీయతే హి=క్షీణించుచున్నాఁడు కదా! పఞ్చదశ్యామ్=శుక్లపక్ష పంచదశియైన పూర్ణిమయందు, ఆపూర్యతే=పూరింపఁబడుచున్నాఁడు. తత్, ఉద్గాతారఃఏనమ్, చన్ద్రమసఃఏవ, మాత్రామ్, సాయుజ్యమ్, సలోకతామ్, గమయన్తి.

అథ, తే, సప్తదశేన, స్తువతే యత్, తత్, ఉద్గాతారఃసప్తదశేనైవ, యజమానమ్, అదదతే సప్తదశేనైవ, తమ్, హరన్తి. సప్తదశస్య, యావతీ మాత్రా, తావతీమ్, అయమ్, ప్రాప్నోతి. ప్రజాపతిఃవై=ప్రజాపతియే, సప్తదశఃసప్తదశ స్తోమాభిమానియైన దేవుఁడు. తత్, ఉద్గాతారఃఏనమ్, ప్రజాపతేరేవ, మాత్రామ్, సాయుజ్యమ్, సలోకతామ్, గమయన్తి.

అథ, తే, ఏకవిగ్ంశేన, స్తువతే యత్, తత్, ఉద్గాతారఃఏకవిగ్ంశేనైవ, యజమానమ్, అదదతే. ఏకవిగ్ంశేనైవ, తమ్, హరన్తి. ఏకవిగ్ంశస్య, యావతీ మాత్రా, తావతీమ్, అయమ్, ప్రాప్నోతి. అసౌ వై అదిత్యఃఈ అదిత్యుఁడే, ఏకవిగ్ంశఃఏకవింశ స్తోమాభిమానియైన దేవుఁడు. తత్, ఉద్గాతారఃఏనమ్, అదిత్యస్యైవ, మాత్రామ్, సాయుజ్యమ్, సలోకతామ్, గమయన్తి.

విశేషాంశములు: చంద్రుఁడు కృష్ణపక్ష పంచదశియైన అమావాస్యయందు క్షీణించుచున్నాఁడు. శుక్లపక్ష పంచదశియైన పూర్ణిమయందు సంపూర్ణముగ వృద్ధి నొందుచున్నాఁడు. కావున చంద్రుఁడు పంచదశ స్తోమాభిమానియైన దేవుఁడగుచున్నాఁడు. ప్రజాపతిని ''ప్రజాపతే రాశ్రావయ'' అను శ్రుతి సప్తదశావత్యర్చునిగా వర్ణించుటవలన ప్రజాపతి సప్తదశ స్తోమ స్వామి యగుచున్నాఁడు. ''ద్వాదశ మాసాఃపఞ్చర్తవ త్రయ ఇమే లోకా అసావాదిత్య ఏకవిగ్ంశఃఁ'' అను శ్రుతి ఆదిత్యుని ఏకవింశ స్తోమ పూరకునిగాఁ జెప్పుటవలన ఆదిత్యుఁడు ఏకవింశ స్తోమ స్వామి యగుచున్నాఁడు. శేష తాత్పర్యము పూర్వమువలె గ్రాహ్యము.

7. మంత్రము : తే కుశ్యే । వ్యహ్నున్ । తే అహోరాత్రే అభవతామ్ । అహరేవ సువర్ణ కభవత్ । రజతా రాత్రిః । స యదాదిత్య ఉదేతి ।
ఏతామేవ తత్సువర్ణం కుశే మనుసమేతి । అథ యదస్తమేతి । ఏతామేవ తద్రజతాం కుశే మను సంవిశతి, ఇతి ।

అర్థము : తే కుంభ్యౌ=పూర్వోక్తములైన సువర్ణ రజత శకలములను, తే దేవాః=ఆ దేవతలు, వ్యభ్జన్=వేఱుచేసి తీసిరి(పరిత్యజించిరి). తే =విడువఁబడిన ఆ సువర్ణ రజత శకలములు, అహోరాత్రే =అహోరాత్రములుగా, అభవతామ్=అయినవి. సువర్ణా=సువర్ణ కుశి, అహరేవ=అహస్సుగానే, అభవత్=అయెను. రజతా=రజత కుశి, రాత్రిః=రాత్రిగా, అభవత్. సః ఆదిత్యః=ఆ ఆదిత్యుఁడు, యత్=ఎప్పుడు, ఉదేతి=ఉదయించుచున్నాఁడో, తత్=అప్పుడు, ఏతాం సువర్ణాం కుశీమేవ=ఈ సువర్ణ శకలాత్మక కుశినే, అను సమేతి=అనుసరించి బాగుగ ప్రవర్తించుచున్నాఁడు. అథ=మఱియు, యత్=ఎప్పుడు, అస్తమ్ ఏతి=అస్తమించుచున్నాఁడో, తత్=అప్పుడు, ఏతాం రజతాం కుశీమేవ=ఈ రజత శకలాత్మక కుశినే, అను సంవిశతి=అనుసరించి బాగుగ ప్రవేశించుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వము దేవతలు కుశిద్వయముచే చాత్వాలమును గ్రహించిరి. ఇచట ఆ కుశిద్వయముయొక్క అపనయనము చూపఁబడుచున్నది. అనంతరము దేవతలు కుశి ద్వయమును వేఱుచేసి తీసివైచిరి. ఆ కుశిద్వయములో అహస్సు సువర్ణాత్మక కుశి. సువర్ణ కుశి అహోరూప మగుటవలన సూర్యుఁడు ఉదయించుచునే ఆ సువర్ణకుశిని అనుసరించి బాగుగ ప్రవర్తించుచున్నాఁడు. అస్తమించు సమయమున రాత్రిరూపమైన రజత కుశిని ప్రవేశించుచున్నాఁడు.

8. మంత్రము : ప్రహ్లాదో హ వై కాయాధవిరోచనగ్ం స్వం పుత్ర ముదాస్యత్ ।స ప్రదరో ఽభవత్ ।తస్మాత్ప్రదరా దుదకం నా ఽచామేత్

(౮), ఇతి ।

ఆదిత్యః పఞ్చదశస్య మాత్రాం స్తువతే పఞ్చదశైవ తద్యజమాన మాదదతే సప్తదశైవ హరన్త్యాదిత్యస్యై వైనం తద్దిశతి

చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠకే దశమోఽనువాకః ॥౧౦ ॥

అర్థము : కాయాధవః=కయాధు నామక స్త్రీయొక్క పుత్రుఁడైన, ప్రహ్లాదః=ప్రహ్లాదుఁడు, స్వం పుత్రమ్=తన పుత్రుఁడైన, విరోచనమ్=విరోచనుని, ఉదాస్యత్ హ వై=పడవైచెనఁట కదా! సః=ఆ విరోచనుఁడు పడిన భూ ప్రదేశము, ప్రదరః=బెజ్జము, అభవత్=అయెను. తస్మాత్=ఆ ప్రదరము అసుర మగుటవలన, ప్రదరాత్=ప్రదరమునుండి, ఉదకమ్=ఉదకమును, న ఆచామేత్=అచమించరాదు.

తాత్పర్యము : ఇఁక చాత్వాల ప్రసంగవశమున ఇచట శ్రుతి బుద్ధిస్థమైన ప్రదరమందు ఒక యంశమును నిషేధించుటై పురుషార్థమును చూపుచున్నది. కయాధువను పేరు గల స్త్రీయొక్క పుత్రుఁడైన ప్రహ్లాదుఁడు ఒకానొక కారణముచే తనకుమారుఁడైన విరోచనుని చేతితో ఎత్తి ఒక భూ ప్రదేశమునందు పడవైచెను. ఆ భూప్రదేశము ప్రదర మాయెను. ప్రదరము అసుర మగుటవలన ప్రదరమునందు పడిన ఉదకమును ఆచమించరాదు. కనుకనే అపస్తంబ మహర్షి ''న వర్షధారాస్వాచామేత్తథా న ప్రదరోదకే'' ప్రదరోదకాచమనమును నిషేధించిరి. ప్రదరము-ఛిద్రము, బెజ్జము.

దశమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాణ్డే పఞ్చమ ప్రపాఠకే

ఏకాదశోఽనువాకః

1. మంత్రము : యే వై చత్వారఃస్తోమాఃకృతం తత్ ।అథ యే పఞ్చ ।కలిఃసః ।తస్మాచ్చతుష్టోమఃతచ్చతుష్టోమస్య చతుష్టోమత్వమ్,

ఇతి ।

అవతారిక : దశమానువాకమునందు త్రివృదాది స్తోమములు విహితము లైనవి. ఈ ఏకాదశానువాకమునందు సవనీయ పశు పురోడాశములు చెప్పఁబడుచున్నవి. ''తస్మాదనుసవనం పురోడాశా నిరూప్యన్తే'' అని సంహితయొక్క షష్ఠకాండమునందు చెప్పఁబడినది. ఆ పురోడాశములు ఇచట వివరించఁబడుచున్నవి. అందు ప్రథమమున జ్యోతిష్టోమమునందు స్తోమముల ఇయత్తను (కొలఁదిని) శ్రుతి చూపించుచున్నది.

అర్థము : చత్వారఃస్తోమాఃయే వై =త్రివృత్పంచదశ సప్తదశైకవింశ స్తోమములు ఏవి కలవో, తత్ కృతమ్=అ స్తోమములు కృతయుగ స్వరూపములు. యే పఞ్చ=ఇతరమైన ఐశ స్తోమముతో కలసి అయిదు స్తోమములు ఏవి కలవో, సఃకలిఃసః=ఆ అయిదు స్తోమములు కలియుగ స్వరూపములు. తస్మాత్=ఆ కారణమువలన, చతుష్టోమఃచతుష్టోమముగా, కర్తవ్యఃచేయఁదగినది. తత్, చతుష్టోమస్య=చత్వారఃస్తోమాఃయత్ర సఃనాలుగు స్తోమములు కలది అను వ్యుత్పత్తిచే చతుష్టోమమైన సోమయాగమునకు, చతుష్టోమత్వమ్=చతుష్టోమ మనెడి పేరు, సంపన్నమ్=ఏర్పడినది.

తాత్పర్యము : త్రివృత్పంచదశ సప్తదశైకవింశ స్తోమములు నాలుగు కృతయుగ స్వరూపములు. కృతయుగమునందు ధర్మము నాలుగు పాదములు కలిగి యున్నది. మఱియొక స్తోమముతో కలసి అయిదు స్తోమములు కలియుగ స్వరూపములు. ఆ పంచస్తోమములలో నాలుగు స్తోమములను కృతయుగార్థములుగా విభాగము చేయఁగా కలికి అసాధారణ స్తోమము ఒకటియే మిగులును. ధర్మము కూడ కలియుగమున ఒక పాదమే కలిగియున్నది. అందువలన పంచస్తోమ పశుము కలియుగ స్వరూప మగుటచే నిందిత మగుటవలన, చతుష్టోమ పశుము కృతయుగ స్వరూప మగుటచే ప్రశస్త మగుటవలనను ఈ సోమయాగము చతుష్టోమముగానే చేయఁదగినది. చతుస్సంఖ్యాకములైన స్తోమములు కలదను వ్యుత్పత్తిచే 'చతుష్టోమము' అను పేరు సిద్ధించినది.

2. మంత్రము : తదాహుఃకతమాని తాని జ్యోతీగ్ంషి ।య ఏతస్య స్తోమా ఇతి ।త్రివృత్పఞ్చదశఃసప్తదశ ఏకవిగ్ంశఃఁ (౧) ।ఏతాని

వావ తాని జ్యోతీగ్ంషి ।య ఏతస్య స్తోమాఃఇతి ।

అర్థము : ఏతస్య=ఈ జ్యోతిష్టోమ యాగమునకు, యే స్తోమాఃఏ స్తోమములు, జ్యోతిష్ట్వార్హాఃజ్యోతిష్ట్వమున కర్హములో, తాని జ్యోతీంషి=ఆ జ్యోతిస్సులు, కతమాని=ఏవి? ఇతి=అని, తత్ అహుఃజిజ్ఞాసువులు అడిగిరి. త్రివృత్ పఞ్చదశఃసప్తదశఃఏకవింశఃత్రివృత్పంచదశ సప్తదశైకవింశములు, ఏతస్య=ఈ జ్యోతిష్టోమ యాగమునకు, యే స్తోమాఃసన్తి=ఏ స్తోమములు కలవో, తాని=అవి, ఏతాని జ్యోతీంషి వావ=ఈ జ్యోతిస్సులే.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రశ్నోత్తర రూపమున స్తోమములకు జ్యోతిష్ట్వమును సంపాదించుచున్నది. ఈ జ్యోతిష్టోమ నామక యాగమునందు స్తోమములు, జ్యోతిస్సులును ఏవి ప్రతీయమానము లగుచున్నవో, సామానాధికరణ్యమువలన స్తోమములకే జ్యోతిష్ట్వ మవళాసించుచున్నది. ఆ స్తోమములలో కొన్ని పూర్వము ఉదాహరించఁబడినవి. వీనికనంతరము ఈ యాగమునకు ఏ స్తోమములు జ్యోతిష్ట్వార్హములో, ఆ స్తోమములలో ఏవి జ్యోతిస్సులు? అని

జిజ్ఞాసువు లడుగుచున్నారు. పూర్వము చెప్పఁబడిన త్రివృదాది స్తోమములే ఈ యాగమునకు జ్యోతిస్సులు. ఈ త్రివృదాది స్తోమములచే నిప్పున్న మగుటచేత జ్యోతిస్సులచేతనే యాగము అవభాసించుచున్నది. కనుకనే సప్తమ కాండమునందు ''తస్మాత్తజ్జ్యోతి రుచ్యతే ద్వా స్తోమా ప్రాతఃసవనం వహతః'' అని ఆమ్నాత మైనది.

3. మంత్రము : సో ఽబ్రవీత్ । సప్తదశేన స్తోమేనా హరియమాణో వ్యలోషి । అభిషజ్యతమేతి । తమశ్వినా ధానాభి రభిషజ్యతామ్ । పూషా కరమ్భేణ । భారతీ పరివాపేణ । మిత్రావరుణౌ పయస్యయా, ఇతి ।

అర్థము : సప్తదశేన=సప్తదశ స్తోమముచే, హ్రియమాణః=తీసికొనిరాఁబడిన నేను, వ్యలోషి=తేజో వియోగమువలన అల్పుఁడ నైతిని. మా=నన్ను, భిషజ్యత=చికిత్సతునిఁ జేయుఁడు. ఇతి=అని, సః=ఆ ఆదిత్యుఁడు, అబ్రవీత్=దేవతలతో అనెను. తమ్=ఆ ఆదిత్యుని, అశ్వినౌ=అశ్వినీ దేవతలు, ధానాభిః=భృష్టయవలచే తను (వేపుడు వియ్యముచేతను), పూషా=పూషదేవుఁడు కరమ్భేణ=అజ్యమిశ్రితమైన యవపిష్టముచేతను, భారతీ=సరస్వతీ దేవి, పరివాపేణ=లాజల (పేలాల) చేతను, మిత్రావరుణా=మిత్రావరుణ దేవతలు, పయస్యయా=అమిక్షచేతను, అభిషజ్యతామ్=చికిత్సతుని చేసిరి.

తాత్పర్యము : ఈ విధముగ శ్రుతి చతుస్తోమత్వమును, స్తోమములకు జ్యోతిష్టోమత్వమును చెప్పి యిచట ఆఖ్యాయికా రూపమున సవనీయ పురోడాశములను వివరించి చెప్పుచున్నది. దేవతలు ఆదిత్యుని సప్తదశ స్తోమముచే తీసికొనివచ్చుచుండఁగా ఆతని తేజోంశము భూమియందు పడినదని దశమానువాకమునందలి చతుర్థ మంత్రమునందు చెప్పఁబడినది. 'ఆ సప్తదశ స్తోమముచే తిసికొనిరాఁబడుచున్న నేను తేజోవిహీనుఁ డగుటవలన అల్పుఁడ నైతిని. నాకు చికిత్స చేయుఁడని' ఆదిత్యుఁడు దేవతల నడిగెను. అప్పుడు అశ్వినీ దేవతలు ధానలచేతను, పూష దేవుఁడు కరంభముచేతను, భారతీ దేవి పరివాపముచేతను, మిత్రావరుణ దేవతలు అమిక్షచేతను ఆదిత్యునకు చికిత్సచేసిరి. ఆమిక్ష=పాలవిఱుగుడు. లేదా- దధి మిశ్రితమైన క్షీరము. ధానాదులు అర్థమునందు వివరించఁబడినవి.

4. మంత్రము : తదాహుః (౨) । యదశ్విభ్యాం ధానాః । పూష్ణః కరమ్భుః । భారత్యై పరివాపః । మిత్రావరుణయోః పయస్యా కథం । కస్మాదేతేషాగ్ం హవిషా మిశ్రమేవ యజన్తీతి । ఏతాభ్యేనం దేవతా ఇతి బ్రూయాత్ । ఏతైర్హవిర్భి రభిషజ్యగ్ం స్యన్తీతి, ఇతి ।

అర్థము : ధానాః=వేపుడు బియ్యము, అశ్విభ్యామ్=అశ్వినీ దేవతలవి, కరమ్భుః=నేతితో కలిపిన యవపిష్టము, పూష్ణః=పూష దేవునిది, పరివాపః=పేలాలు, భారత్యై=భారతీ దేవిది, పయస్యా=అమిక్ష, మిత్రావరుణయోః=మిత్రావరుణ దేవులది, అథాఽయజ్=అయినచో, అథ=అప్పుడు, కస్మాత్=ఏ కారణమువలన, ఏతేషాం హవిషామ్=ఈ ధానాది హవిస్సులకు, ఇన్ద్రమేవ=ఇంద్రునే, యజన్తీతి=స్వామినిగా యజించుచున్నారు? అని, తదాహుః=ఆ వేదవిదులు అడుగుచున్నారు, హి=ఏ కారణమువలన, ఏతాః దేవతాః=ఈ అశ్విన్యాది దేవతలు, ఏనమ్=ఈ యింద్రుని, ఉపజీవన్తి=ఆశ్రయించి జీవించుచున్నారో, తస్మాత్=ఆ కారణమువలన, ఇన్ద్రస్యైవ=ఇంద్రునకే, ధానాది హవిస్స్వామిత్వమ్=ధానాది హవిస్సుల స్వామిత్వము, యుక్తమ్=తగినది, ఇతి=అని, అభిజ్ఞాః=అభిజ్ఞుఁడు, బ్రూయాత్=(సమాధానము చెప్పవలెను) పలుకవలెను. తస్మాత్=ఆ కారణమువలన, అశ్వి పూషాది దేవతాః=అశ్వి పూషాది దేవతలు, ఏతైః హవిర్భిః=ఈ ధానాది హవిస్సులచే, అభిషజ్యన్=ఆదిత్యునకు చికిత్స చేసిరి. (ఇచట మంత్రములో లేని కొన్ని పదములు అధ్యాహరింపఁ బడినవి.)

తాత్పర్యము : పూర్వమంత్రమునందు చెప్పఁబడిన విధముగ ధానాదులు అశ్విన్యాదులకు సంబంధించిన ద్రవ్యము లగుచున్నవి. అటులైనచో హోమకాలమునందు అశ్విన్యాది దేవతలను పరిత్యజించి ఏ కారణమువలన ఈ ధానాది హవిస్సులకు ఇంద్రుని స్వామినిగాఁ జేసి పూజించుచున్నారు? అని వేదవిదులు ప్రశ్నించుచున్నారు. ఈ అశ్వి పూషాది దేవతలు ఇంద్రు నాశ్రయించి జీవించుచున్నారు కనక ఈ ధానాది హవిస్సులకు ఇంద్రుని స్వామినిగాఁ జేసి యజించుచున్నారని అభిజ్ఞుఁడు సమాధానము చెప్పవలెను. ఆ కారణమువలన అశ్వి పూషాదులు ఈ ధానాదులచే ఆదిత్యునకు చికిత్స చేసిరి. ఇచట ప్రశ్నోత్తర రూపమున ధానాదులైన నాలుగు ద్రవ్యముల హవిస్సులకు ఇంద్రదేవతాకత్వమును శ్రుతి చూపించినది.

5. మంత్రము : తం వసవ ఏకాష్టకపాలేన ప్రాతఃసవనే ఽభిషజ్యన్ । రుద్రా ఏకాదశకపాలేన మాధ్యన్దినే సవనే । విశ్వే దేవా ద్వాదశకపాలేన తృతీయసవనే (౩), ఇతి ।

అర్థము : వసవః=అష్టవసు దేవతలు, తమ్=ఆ ఆదిత్యుని, ప్రాతఃసవనే=ప్రాతఃసవనమునందు, అష్టాకపాలేన=ఎనిమిది కపాలములందు సంస్కృతమైన పురోడాశముచే, అభిషజ్యన్=చికిత్సతుని చేసిరి. రుద్రాః=ఏకాదశ రుద్ర దేవతలు, మాధ్యన్దినే సవనే=మాధ్యందిన సవనమునందు, ఏకాదశకపాలేన=పదునొకండు కపాలములందు సంస్కరించఁబడిన పురోడాశముచే, అభిషజ్యన్. విశ్వే దేవాః=విశ్వేదేవ దేవతలు, ద్వాదశకపాలేన=పండ్రెండు కపాలములందు సంస్కరించఁబడిన పురోడాశముచే, తృతీయ సవనే=తృతీయ సవనమందు, అభిషజ్యన్.

తాత్పర్యము : శ్రుతి ధానాది హవిశ్చతుష్టయమును ప్రశంసించి యిచట పంచమమైన పురోడాశ్య హవిస్సును ప్రశంసించుచున్నది. అష్ట వసువులు అష్టాకపాల పురోడాశముచేత ప్రాతఃసవనమునందును, ఏకాదశ రుద్రులు ఏకాదశ కపాల పురోడాశము చేత మాధ్యందిన సవనమందును, విశ్వేదేవ దేవతలు ద్వాదశ కపాల పురోడాశముచేత సాయంసవనమందును ఆ ఆదిత్యునకు చికిత్స చేసిరి. ఇచట ఇంద్రుఁడు స్తోతవ్యుఁ డగుచుండఁగా భైషజ్యముచే ఆదిత్య స్తుతి అయుక్తము కదా! అని అనరాదు. ఇంద్రునియొక్క మూర్త్యంతరమును స్వీకరించి ఆదిత్య రూపమున ఉండుటవలన ఆ విధముగ స్తుతించుట యుక్తమే యగును. లేదా- 'అదితేఃపుత్రః, ఆదిత్యః' అను వ్యుత్పత్తిచే ఇంద్రుఁడు అదితియొక్క పుత్రుఁడు కావున ఆదిత్య శబ్దముచే ఇంద్రుఁడే వివక్షితుఁడని గమనించవలెను.

6. మంత్రము : స యదష్టాకపాలా ప్రాతఃసవనే కుర్యాత్ । ఏకాదశ కపాలాన్మాధ్యన్దినే సవనే । ద్వాదశ కపాలగ్ం స్తృతీయసవనే । విలోమ తద్యజ్ఞస్య క్రియేత । ఏకాదశ కపాలానేవ ప్రాతఃసవనే కుర్యాత్ । ఏకాదశ కపాలా న్మాధ్యన్దినే సవనే । ఏకాదశ కపాలగ్ం స్తృతీయ సవనే । యజ్ఞస్య సలోమత్వాయ, ఇతి ।

అర్థము : సః=ఆ యజ్ఞకర్త, అష్టాకపాలాన్=ఎనిమిది కపాలములను, ప్రాతఃసవనే=ప్రాతఃసవనమందు, కుర్యాత్ యత్=పురోడాశార్థములనుగా చేయుచో, మాధ్యన్దినే సవనే=మాధ్యందిన సవనమందు, ఏకాదశ కపాలాన్=పదునొకండు కపాలములను, తృతీయ సవనే=తృతీయ సవనమందు, ద్వాదశ కపాలాన్=పండ్రెండు కపాలములను, కుర్యాత్ యత్=పురోడాశార్థములనుగా చేయుచో, తత్=అప్పుడు, యజ్ఞస్య=యజ్ఞమునకు, విలోమ=వైలక్షణ్యమును, క్రియేత=చేయును. ప్రాతఃసవనే=ప్రాతఃసవనమందు, ఏకాదశ కపాలానేవ=పదునొకండు కపాలములనే, కుర్యాత్=పురోడాశార్థములనుగా, కుర్యాత్=చేయవలెను. మాధ్యందినే సవనే, ఏకాదశ కపాలేనేవ, కుర్యాత్. సాయంసవనే, ఏకాదశ కపాలానేవ, కుర్యాత్.

తాత్పర్యము : ఇవట చెప్పఁబడిన అర్థవాదము ననుసరించి సవన త్రయమునందు విలక్షణ పురోడాశము ప్రాప్తించఁగా శ్రుతి అన్వయ వ్యతిరేకములచే దానిని వారించుచున్నది. సవన త్రయమందు పురోడాశార్థములైన కపాలముల సంఖ్య విభిన్నముగ నున్నచో యజ్ఞమునకు వైలక్షణ్యము సంభవించును. సవనత్రయమునందు ఆ కపాలములు ఏకాదశసంఖ్యాకములుగానే ఉండవలెను. అట్లు చేసినచో యజ్ఞమునకు ఏకవిధత్వరూప సమలోమత్వము కలుగును. సూత్రకారుఁడు ''అష్టౌ పురోడాశ కపాలాన్యేకాదశ'' ఇత్యాది సూత్రముచే 'విలోమత్వము, సలోమత్వము' అను పక్షద్వయమును చెప్పియుండెను.

7. మంత్రము : తదాహుఃయదస్యసూనాం ప్రాతఃసవనమ్ ।రుద్రాణాం మాధ్యందినగ్ం సవనమ్ ।విశ్వేషాం దేవానాం తృతీయ సవనమ్ ।అథ కస్మా దేతేషాగ్ం హవిషా మిన్ద్రమేవ యజన్తీతి ।ఏతా హ్యేనం దేవతా ఇతి బ్రూయాత్ ।ఏతై ర్హవిర్భి రభిషజ్యగ్ం స్తస్మాదితి (౪), ఇతి ।

ఏకవిగ్ంశ ఆహ స్తృతీయసవనే ప్రాతఃసవనం పఞ్చ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ॥౧౧ ॥

అర్థము : వసూనామ్=వసువులకు, ప్రాతఃసవనమ్=ప్రాతఃసవనము, రుద్రాణామ్=రుద్రులకు, మాధ్యందినం సవనమ్=మాధ్యందిన సవనము, విశ్వేషాం దేవానామ్=విశ్వేదేవ దేవతలకు, సాయంసవనమ్=సాయంసవనము, స్యుఃయత్=అగుచో, అథ=అప్పుడు, కస్మాత్=ఏ కారణమువలన, ఏతేషాం హవిషామ్=ఈ పురోడాశ హవిస్సులకు, ఇన్ద్రమేవ=ఇంద్రునే, యజన్తీతి=స్వామినిగా పూజించుచున్నారని, తత్ అహుఃఃవేదవిదులు అడుగుచున్నారు. హి ఏతాఃదేవతాఃఃఏనమ్, ఉపజీవన్తి, తస్మాత్, ఇతి, అభిజ్ఞఃబ్రూయాత్. తస్మాత్, ఏతైఃహవిర్భిఃఅభిషజ్యన్. ఈ పదముల కర్థము నాల్గవ మంత్రమైన ధానాది వాక్య వ్యాఖ్యానమందు వ్రాయఁబడినది. అర్థ తాత్పర్యములు ఆ మంత్రమునకు వలెనే గ్రహించవలెను. ధానాదులు పురోడాశములు కానున్నను, పురోడాశ సాహచర్యమువలన ఛత్రి న్యాయముచే పురోడాశములని వ్యవహారము. బహుజనులలో ఒకఁడు ఛత్రమును కలిగియున్నను 'ఛత్రిణో గచ్ఛన్తి' అని అందుకు ఛత్రిత్వ వ్యవహారము ఏర్పడినది. ఇదియు అట్టిదియే.

ఏకాదశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే

ద్వాదశోఽనువాకః

1. మంత్రము : తస్యా వాచో కవపాదా దబిభయుఃతమేతేషు సప్తసు ఛన్దస్సు త్రయన్ ।యదత్రయన్ ।తత్త్రాయన్తీయస్య త్రాయన్తీయత్వమ్ ।యదవారయన్ ।తద్వారవన్తీయస్య వారవన్తీయత్వమ్, ఇతి ।

అవతారిక : ఏకాదశానువాకమునందు సవనీయ పురోడాశములు వివరించఁబడినవి. ఇఁక ఈ ద్వాదశానువాకమునందు సప్త ఛందస్సులు వివరించఁబడుచున్నవి.

అర్థము : తస్యాఃవాచఃఃఆ ఋక్కుయొక్క, అవపాదాత్=అవపాదమువలన, దేవాఃఃదేవతలు, అబిభయుఃఃభయపడిరి. తమ్=ఆ ఆదిత్యుని, ఏతేషు సప్తసు ఛన్దస్సు=ఈ గాయత్ర్యాదులైన ఏడు ఛందస్సులందు, అత్రయన్=అత్రయింపఁజేసిరి. అత్రయన్ యత్ తత్=అత్రయ మగుటవలన, త్రాయన్తీయస్య=త్రాయన్తీయ సామమునకు, త్రాయన్తీయత్వమ్=త్రాయంతీయ మనెడి నామము, సంపన్నమ్=సంపన్నమైనది. అవారయన్ యత్ తత్=ఆదిత్యుఁడు అధఃపతితుఁడు కాకుండ వారించుటవలన వారవన్తీయస్య=వారవంతీయ సామమునకు, వారవన్తీయత్వమ్=వారవంతీయ నామము, సంపన్నమ్=ఏర్పడినది.

తాత్పర్యము : ఆకాశమున సంచరించుచున్న సూర్యుఁడు అధో భాగమున పడునేమోయని భయపడినవారై దేవతలు క్రిందపడకుండుటకై ఆ ఆదిత్యుని గాయత్ర్యాది ఛందస్సులందు స్థాపించిరి. ఈ విధముగ దేవతలు ఛందస్సుల నాశ్రయించిరి కావున, ఆ ఛందస్సులందు గానము చేయఁబడుచున్న సామ బోషమునకు త్రాయంతీయ మనెడి నామమేర్పడినది. ఛందస్సులందు ఆదిత్యుని స్థాపించి ఆ ఆదిత్యునియొక్క అధఃపాతమును నివారించిరి కనుక, ఆ ఛందస్సులందు గానము చేయఁబడవలసిన సామ బోషమునకు వారవంతీయ మనెడి నామము సిద్ధించినది. ఛందస్సులు స్తోత్ర కర్మ సాధనములైన త్రాయంతీయాది సామముల కాధారము లగుటవలన ప్రశస్తములని యర్థము.

2. మంత్రము : తస్యా వాచ ఏవావపాదా దబిభయుఃతస్మా ఏతాని సప్త చతురుత్తరాణి ఛన్దాగ్ంస్యుపదధుఃతేషామతి త్రీణ్యరిచ్యన్త। న త్రీణ్యుదభవన్ (౧) ।స బృహతీ మేవాస్పృశత్ ।ద్వాభ్యా మక్షరాభ్యామ్ ।అహోరాత్రాభ్యామేవ, ఇతి ।

అర్థము : తస్యాఃవాచఃఃఆ ఋక్కుయొక్క, అవపాదాత్ ఏవ=అవపాదమువలనఁ గూడ, దేవాఃఃదేవతలు, అబిభయుఃఃభయపడిరి. చతురుత్తరాణి=నాలుగు ఛందస్సులు ఉత్తర భాగమునఁగల, ఏతాని సప్త ఛన్దాంసి=ఈ ఏడు ఛందస్సులను, ఉప=ఆదిత్యునియొక్క సమీపమునందు, అదధుఃఃస్థాపించిరి. తేషామ్=ఆ సప్త ఛందస్సులలో, త్రీణి=పంక్తి, త్రిష్టుప్, జగతీ ఛందస్సులు, అతిరిచ్యన్తే=గాయత్ర్యాది ఛందస్సులకంటే అక్షరములచే అతిరిక్తములు (అధికములు) అగుచున్నవి. త్రీణి=గాయత్ర్యాది ఛందస్సులు మూఁడు, న ఉదభవన్=బృహతిని పూరించుటకై సమర్థములు కాలేక పోయెను. సఃఃఆ ఆదిత్యుఁడు, బృహతీమేవ=బృహతీ ఛందస్సునే, అస్పృశత్=స్పృశించెను. (సా=ఆ బృహతి,) అహోరాత్రాభ్యామ్=అహోరాత్ర రూపములైన, ద్వాభ్యామ్ అక్షరాభ్యామేవ=రెండు అక్షరములచేతనే, ఆదిత్యస్య=ఆదిత్యునకు, ఉపకరోతి=ఉపకరించుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఆ ఛందస్సులలో బృహతీ ఛందస్సును బోషముగ ప్రశంసించుచున్నది. ఛందస్సులందు ఆదిత్యుని స్థాపించియు, ఆ ఛందస్సులకు న్యూనాధిక భావముచే కార్యక్షమత్వము ఉండదని ఆశంకించినవారై దేవతలు మఱల ఆదిత్యుఁడు అధఃపతితుఁ డగునేమో యని భయపడుచు ఆ ఛందస్సులందే కార్యక్షమమైన ఒక ఛందస్సును అన్వేషించుచున్నవారై ఆ సప్త ఛందస్సులను ఆదిత్యుని సమీపమున స్థాపించిరి. వానిలో గాయత్రి, త్రిష్టుప్, జగతి

ఛందస్సులు ప్రసిద్ధములు, ముఖ్యములును కూడ. ఉష్ణిక్, అనుష్టుప్, పంక్తిః, బృహతీ ఛందస్సులు నాలుగు తదుత్తరములు. ఇవి మొత్తము ఏడు ఛందస్సులు.

బృహతి ఆధారముగాఁ జేసి సామగానము చేయునపుడు ఆ ఏడు ఛందస్సులలో పంక్తి, త్రిష్టుప్, జగతీఛందస్సులు అక్షరాధిక్యము కలవగుటచే గాయత్ర్యాది ఛందస్సులు మూఁడు బృహతినిపూరించుటకై సమర్థములు కాలేకపోయినవి. ఆ మూఁడు ఛందస్సులు అక్షర సంఖ్యలో న్యూనములైనవి. ఛందస్సుల అక్షరములలోని న్యూనాధికభావమును మున్ముందు శ్రుతి కనఁబఱచును. అప్పుడు ఆదిత్యుఁడు ఆ ఱుఱు ఛందస్సులను పరిత్యజించి బృహతియే స్వకార్యక్షమమని తలఁచి ఆ బృహతిని స్పృశించెను. ఆ బృహతియు స్వకార్యములైన ముప్పదియాఱు అక్షరములందు రెండే అక్షరములకు అహోరాత్ర రూపమును కల్పించి వానిచేత ఆదిత్యునకు ఉపకరించుచున్నది.

3. మంత్రము : **తదాహుఃకతమా సా దేవాక్షరా బృహతీ।యస్యాం తత్ర్యత్యతిష్ఠత్।ద్వాదశ పౌర్ణమాస్యఃద్వాదశాష్టకాఃద్వాదశామావాస్యాఃఏషా వావ సా దేవాక్షరా బృహతీ (౨)।యస్యాం తత్ర్యత్యతిష్ఠదితి, ఇతి।**

అర్థము : యస్యామ్=ఏ బృహతియందు, తత్=ఆ అదిత్య మండలము, ప్రత్యతిష్ఠత్=ప్రతిష్ఠితమో, దేవాక్షరా=దేవతా రూపములైన అక్షరములు అవయవములుగాఁ గల, సా=ఆ బృహతీ=బృహతి, కతమా?=ఎటువంటిది? తదాహుఃఅని ప్రశ్నించిరి. ద్వాదశ పౌర్ణమాస్యఃసంవత్సర గతములైన పండ్రెండు పూర్ణిమలు, ద్వాదశాష్టకాఃసంవత్సర గతములైన పండ్రెండు కృష్ణాష్టమములు, ద్వాదశ అమావాస్యాఃపండ్రెండు అమావాస్యలు, (సర్వాఃమిలిత్వా=అన్నియు కలసి, దేవతా రూపాఃదేవతా రూపములైన, అక్షరావయవాఃఅక్షరావయవములు. యస్యామ్=ఏ బృహతియందు, తత్=ఆ అదిత్య మండలము, ప్రత్యతిష్ఠత్=ప్రతిష్ఠితమో, ఏషా వావ=ఇదియే, దేవాక్షరా సా బృహతీ=ఆ దేవతాక్షర సంఘాతయైన బృహతి. ఇతి=అని, అభిజ్ఞుఃఅభిజ్ఞుఁడు, ఉత్తరమ్=సమాధానమును, బ్రూతే=చెప్పుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రశ్నోత్తర రూపమున బృహతీ మహిమను తెలియఁజేయుచున్నది. శబ్దాత్మిక, దేవతాత్మిక అని బృహతి రెండు విధములుగ ఉన్నది. ఆ బృహతికి అవయవములైన అక్షరములు కూడ శబ్దాత్మకములు, దేవతాత్మకములు అను భేదముచే రెండు విధములుగ ఉన్నవి. నక్షరతి ఏభిఃద్వివిధైఃఅవయవైఃఇతి అక్షరఃఁ. 'క్షర-సంచలనే' అను ధాతువునుండి అక్షరశబ్దము ఏర్పడినది. రెండు విధములైన అవయవములచేతను చలించనిది అని వ్యుత్పత్త్యర్థము. అందుశబ్దాత్మకములైన అక్షరావయవములు "పునానఃసోమ" ఇత్యాది ఋక్కులందు ప్రసిద్ధములు. దేవతారూపములైన అక్షరావయవములతో కూడిన బృహతియందు ఆదిత్య మండలము ప్రతిష్ఠిత మైనది. అటువంటి బృహతి తదవయవములు ఎటువంటివి? అని కొందఱు ప్రశ్నించుచున్నారు.

అభిజ్ఞుఁడు ఆ ప్రశ్నకు ఈ విధముగ సమాధానము చెప్పుచున్నాఁడు.- సంవత్సరములోని పండ్రెండు పూర్ణిమలు, కృష్ణపక్షపు అష్టములు పండ్రెండును, అమావాస్యలు పండ్రెండును అన్నియు కలసి దేవతా రూపములైన అక్షరావయవములు, తత్సంఘాత రూపయైన బృహతీ దేవత ఆదిత్య మండలమునకు ఆధార మయినది. ఆ బృహతీ దేవతచే ఆదిత్యమండలము అధిష్ఠితమగుటచే ఆదిత్యమండలము స్తోత్ర గానకాలమందు భావన కలుగుటకై ఈ దేవతా రూపము నిరూపించఁబడినది.

4. మంత్రము : **యాని చ ఛన్దాగ్ంస్యత్యరిచ్యన్త।యాని చ నోదభవన్।తాని నిర్వ్యాజీ హీనాన్యమన్యన్త।సా ఽబ్రవీద్బృహతీ।మామేవ భూత్యా।మాముపసగ్ంశ్రయతేతి।చతుర్భి రక్షరై రనుష్టు బ్బృహతీం నోదభవత్।చతుర్భి రక్షరైఃపఙ్క్తి ర్బృహతీ మత్యరిచ్యత।తస్యా మేతాని చత్వార్యక్షరాణ్యపచ్ఛిద్యా ఽదధాత్ (౩)।తే బృహతీ ఏవ భూత్యా బృహతీ ముపసమ్శ్రయతామ్, ఇతి।**

అర్థము : యాని ఛన్దాగ్ంసి=ఏ పంక్త్యాది ఛందస్సులు, అత్యరిచ్యన్త=బృహతి ఛందస్సురంటే అధికాక్షరములు కలవియో, యానిచ=ఏ అనుష్టుబాది ఛందస్సులను, నోదభవన్=బృహతినిపూరించుటకై సమర్థములు కాఁజాలనివియో, తాని=ఆ ద్వివిధ ఛందస్సులు, (వయమ్=మేము,) నిర్వ్యాజీ=బృహతీ కార్యమును సంపాదించుటకై అసమర్థములము, హీనాని=కనుక అధములము, ఇతి=అని, అమన్యన్త=మనస్సునందు తలఁచినవి. 'హే ఛన్దాగ్ంసి!=ఓ ఛందస్సులారా!, మామేవ=నన్నే, భూత్వా=పొంది (నా అక్షర రూపమునే ధరించి), మామ్ ఉపసంశ్రయత=నన్ను సమీపించి సేవించుఁడు', ఇతి=అని, సా బృహతీ=ఆ బృహతి, అబ్రవీత్=పలికెను.

చతుర్భిఃఅక్షరైఃనాలుగు అక్షరములచే, (న్యూనా=తక్కువదియైన,) అనుష్టుప్=ముప్పదిరెండు అక్షరములు కల అనుష్టుప్ ఛందస్సు, బృహతీమ్=ముప్పదియాఱు అక్షరములు కల బృహతీ ఛందస్సును, నశదభవత్=పూరించుటకు సమర్థము కాలేకపోయెను. చతుర్భిఃఅక్షరైఃనాలుగు అక్షరములచేత, పఙ్క్తిఃనలుబది అక్షరములు కల పంక్తి ఛందస్సు, బృహతీమ్=బృహతిని, అత్యరిచ్యత=అధిగమించినది. తస్యామ్=ఆ పంక్తి ఛందస్సునందలి, ఏతాని చత్వారి అక్షరాణి=అధిరముగా ఉన్న ఈ నాలుగు అక్షరములను, అపచ్ఛిద్య=తీసివైచి, (సా=ఆ బృహతి, అనుష్టుభి=న్యూనయైన అనుష్టుప్సునందు,) అదధాత్=స్థాపించెను. (తతఃఅందువలన,) తే=ఆ పంక్త్యనుష్టుప్ ఛందస్సులు, బృహతీ ఏవ భూత్వా=బృహతులుగానే అయి, బృహతీమ్=బృహతిని, ఉపసమ్శ్రయతామ్=చేరి సేవించినవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి దేవతా రూపములైన ఛందస్సులయొక్క సంవాద రూపమున అన్ని ఛందస్సులలో బృహతీ రూపత్వమును ప్రశస్తమునుగా సంపాదించుమన్నది. పంక్తి ఛందస్సునందు అయిదు పాదములు కలవు. ఒక్కొక్క పాదమునందు ఎనిమిదేసి అక్షరములు కలవు. కనుక పంక్తి ఛందస్సునందు నలుబది అక్షరములున్నవి. బృహతీ ఛందస్సునందు ముప్పదియాఱు అక్షరములు, అనుష్టుప్ ఛందస్సునందు ముప్పదిరెండు అక్షరములును కలవు. అందువలన పంక్తి ఛందస్సు బృహతికంటె నాలుగు అక్షరములచే అధిక మగుచున్నది. అనుష్టుప్ ఛందస్సు బృహతికంటె నాలుగు అక్షరములచే న్యూన మగుచున్నది. ఈ కారణముచే ఈ పంక్త్యనుష్టుప్ఛందస్సులు రెండును బృహతీ కార్యమును సంపాదించుట కసమర్థములై 'మేము బృహతీ కార్యమును సంపాదించుట కసమర్థులము, కనుక హీనులము' అని మనస్సునందు అనుకొనినవి.

ఆ పంక్త్యనుష్టుప్సుల భేదమును చూచి బృహతి తత్పరిహారోపాయమును ఈ విధముగ చెప్పినది.- ఓ ఛందస్సులారా! నా అక్షర సంఖ్యనే పొంది నన్ను చేరి సేవించుఁడు. బృహతికంటె నాలుగక్షరములచే అతిరిచ్యమానమైన పంక్తిచ్ఛందస్సు బృహతీ కార్యమును సంపాదింప నసమర్థ మైనది. బృహతికంటె నాలుగక్షరములచే హీనమైన అనుష్టుప్ఛందస్సు కూడ బృహతీ కార్యమును సంపాదింప నసమర్థమైనది. అప్పుడు బృహతిపంక్తిచ్ఛందస్సులో అధికముగ ఉన్న నాలుగక్షరములను తీసి అనుష్టుప్ఛందస్సునందు ఉంచినది. అందువలన ఆ పంక్త్యనుష్టుప్సులు రెండును బృహతులుగానే అయి ఆ బృహతిని చేరి సేవించినవి. ఇచట ఒక న్యూనాధిక యుగ్మమునకు బృహతీత్వము సంపాదించఁబడినది.

5. మంత్రము : **అష్టాభి రక్షరై రుష్ణిగ్బృహతీం నోదభవత్।అష్టాభి రక్షరై స్త్రిష్టుగ్బృహతీ మత్యరిచ్యత।తస్యా మేతాన్యష్టా వక్షరాణ్యపచ్ఛిద్యా ఽదధాత్।తే బృహతీ ఏవ భూత్వా। బృహతీ ముపసమ్శ్రయతామ్। ద్వాదశభి రక్షరై ర్గాయత్రీ బృహతీం నోదభవత్।ద్వాదశభి రక్షరై ర్జగతీ బృహతీ మత్యరిచ్యత।తస్యా మేతాని ద్వాదశాక్షరాణ్యపచ్ఛిద్యా ఽదధాత్ (౪)।తే బృహతీ ఏవ భూత్వా।బృహతీ ముపసమ్శ్రయతామ్, ఇతి।**

అర్థము : అష్టాభిః అక్షరైః=ఎనిమిది అక్షరములచే, ఉష్ణిక్=(న్యూనమైన) ఉష్ణిక్ ఛందస్సు, బృహతీమ్=బృహతిని, న ఉదభవత్=పూరించుటకు సమర్థము కాలేదు. అష్టాభిః అక్షరైః=ఎనిమిది అక్షరములచే, త్రిష్టుప్=త్రిష్టుప్ఛందస్సు, బృహతీమ్=బృహతిని, అత్యరిచ్యత=అధిగమించెను. తస్యామ్=ఆ త్రిష్టుప్ఛందస్సునందలి, ఏతాని అష్టౌ అక్షరాణి=ఈ అధికములైన ఎనిమిది అక్షరములను, అపచ్ఛిద్య=తీసివైచి, అదధాత్=బృహతి ఉష్ణిక్ఛందస్సునందు స్థాపించెను. తే=ఆ త్రిష్టుబుష్ణిక్ఛందస్సులు రెండును, బృహతీ వీవ=బృహతులుగా అయి, బృహతీమ్=బృహతిని, ఉపసమాశ్రయతామ్=చేరి సేవించినవి.

ద్వాదశభిః అక్షరైః=పండ్రెండు అక్షరములచే (న్యూనమైన), గాయత్రీ=గాయత్రీ ఛందస్సు, బృహతీమ్=బృహతిని, న ఉదభవత్=పూరించుటకు సమర్థము కాలేదు. ద్వాదశభిః అక్షరైః=పండ్రెండు అక్షరములచే, జగతీ=జగతీ ఛందస్సు, బృహతీమ్=బృహతిని, అత్యరిచ్యత=అధిగమించెను. తస్యామ్=ఆ జగతీ ఛందస్సునందలి, ఏతాని ద్వాదశాక్షరాణి=ఈ అధికములైన పండ్రెండు అక్షరములను, అపచ్ఛిద్య=తీసివైచి, అదధాత్=బృహతి గాయత్రీ ఛందస్సునందు స్థాపించెను. తే= ఆ గాయత్రీ జగతీ ఛందస్సులు రెండును, బృహతీ వీవ=బృహతులుగానే, భూత్వా=అయి, బృహతీమ్=బృహతిని, ఉపసమాశ్రయతామ్=చేరి సేవించినవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఇతరములైన రెండు న్యూనాధిక యుగ్మములకు బృహతీత్వమును సంపాదించుచున్నది. బృహతీ ఛందస్సునందు వుప్పదియాఱు అక్షరములు, ఉష్ణిక్ఛందస్సునందు ఇరువదియెనిమిది అక్షరములు, త్రిష్టుప్ఛందస్సునందు నలుబదినాలుగు అక్షరములును గలవు. ఈ న్యూనాధికభావ కారణము వలన ఉష్ణిక్ఛందస్సు బృహతిని పూరింప సమర్థము కాలేదు. ఎనిమిది అక్షరములచే త్రిష్టుప్ఛందస్సు బృహతిని అధిగమించినది. అప్పుడు బృహతి త్రిష్టుప్ఛందస్సులో అధికముగా ఉన్న ఎనిమిది అక్షరములను తీసి ఉష్ణిక్ఛందస్సునందు స్థాపించినది. అందువలన ఆ ఉష్ణిక్ త్రిష్టుప్ ఛందస్సులు రెండును బృహతులుగా అయి ఆ బృహతిని చేరి సేవించినవి.

గాయత్రీ ఛందస్సునందు ఇరువదినాలుగు అక్షరములు, జగతీ ఛందస్సునందు నలుబదియెనిమిది అక్షరములును గలవు. ఆ కారణముచే గాయత్రీ ఛందస్సు బృహతిని పూరింప సమర్థము కాలేదు. జగతీ ఛందస్సు పండ్రెండు అక్షరములచే బృహతిని అధిగమించినది. అప్పుడు బృహతి జగతీ ఛందస్సునందు అధికముగానున్న ఈ పండ్రెండు అక్షరములను తీసి గాయత్రీ ఛందస్సు నందు స్థాపించినది. అందువలన ఆ గాయత్రీ జగతీ ఛందస్సులు రెండును బృహతులై ఆ బృహతిని చేరి సేవించినవి. ఇచట రెండు న్యూనాధిక యుగ్మములకు బృహతీత్వము సంపాదించఁబడినది.

6. మంత్రము : సో ఽబ్రవీత్ప్రజాపతిః । ఛన్దాగ్ంసి రథో మే భవత । యుష్మాభి రహ మేత మధ్వాన మనుసంచరాణీతి । తస్య గాయత్రీ చ జగతీ చ పక్షా వభవతామ్ । ఉష్ణిక్ త్రిష్టుప్ ప్రష్ట్యౌ । అనుష్టుప్ పఙ్క్తిశ్చ ధుర్యౌ । బృహత్యేవోద్ధి రభవత్ । స ఏతం ఛన్దోరథ మాస్థాయ । ఏత మధ్వాన మనుసమచరత్ । ఏతగ్ం హ వైఛన్దోరథ మాస్థాయ । ఏత మధ్వాన మనుసంచరతి । యేనైష ఏతత్సంచరతి । య ఏవం విద్వాన్సోమేన యజతే । య ఉ చైన మేవం వేద (గ), ఇతి ।

అభవన్వావ సా దేవాక్షరా బృహత్యదధా ద్ద్వాదశాక్షరాణ్యపచ్ఛిద్యాదధా దాస్యాయ షట్ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ౧౨ ॥

అగ్నేః కృత్తికా యత్పుణ్యం దేవస్య సవితు ర్బ్రహ్మవాదినః కత్యైత మేవ దేవా వా అయుష ఇష్ట్వా దధీచీ దేవాసురాఃస ప్రజాపతిః స సముద్రో యే వై చత్వార స్తస్యా వాచో ద్వాదశ అగ్నేః కృత్తికా దేవగృహా వా ఋత మేవార్ధ్యమేవ తిస్రః పరాచీర్మే వై చత్వారో నవపఞ్చాశత్ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే పఞ్చమ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ౧౨ ॥

అర్థము : హే ఛన్దాంసి!=ఓ గాయత్ర్యాది ఛందస్సులారా!, యూయమ్=మీరు, మే=నాకొఱకు, రథః భవత=రథ మగుఁడు, యుష్మాభిః=రథాకారములైన మీచేత, అహమ్=నేను, ఏతమ్ అధ్వానమ్=ఈ ఆకాశ మార్గమును, అను=అనుదినము, సంచరామి=అదిత్య రూపమున సంచరింతును, ఇతి=అని, సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి, అబ్రవీత్=పలికెను. తస్య=ఆ ప్రజాపతియొక్క, (గమనార్థమ్=గమనముకొఱకు,) గాయత్రీ చ జగతీ చ=గాయత్రియు, జగతియు, పక్షౌ=రథ చక్రములుగా, అభవతామ్=అయినవి. ఉష్ణిక్ చ త్రిష్టుప్చ=ఉష్ణిక్కును, త్రిష్టుప్పును, ప్రష్ట్యౌ=ఈషా రూపములైన దీర్ఘ కాష్ఠముగా (నాగేటియేఁటికోలగాను) అభవతామ్=అయినవి. అనుష్టుప్ చ పఙ్క్తిశ్చ=అనుష్టుప్పును, పంక్తియు, ధుర్యౌ=బరువు మోసెడి అశ్వములుగా, అభవతామ్=అయినవి. బృహత్యేవ=బృహతియే, ఉద్ధిః=ఉర్ధ్వమున (పైని) స్థాపించఁదగిన పీఠ సమానమగు ఉపవేషన ఫలకరూప (పీట), అభవత్=అయినది.

సః=ఆ ప్రజాపతి, ఏతం ఛన్దోరథమ్=ఈ ఛందోరథమును, ఆస్థాయ=అధిష్ఠించి, ఏతమ్ అధ్వానమ్=ఈ ఆకాశ మార్గమును, అను సంచరతి=అనుదినము సంచరించుచున్నాఁడు. యః=ఏ పురుషుఁడు, ఏవం విద్వాన్=ఈ విధముగ రథమును అనుసంధానము చేయుచున్నవాఁడగుచు, సోమేన యజతే=సోమయాగము చేయుచున్నాఁడో, చ=మఱియు, యః=ఏ పురుషుఁడు, ఏనమ్=ఈ రథమును, ఏవమ్=ఈ విధముగ, వేద=ధ్యానించుచున్నాఁడో, సః=ఆ ఉభయవిధ పురుషుఁడు, యేన=ఏ మార్గముచేత, ఏషః=ఈ ప్రజాపతి, ఏతత్=ఈ కనఁబడుచున్న స్థానమును, సంచరతి=సంచరించుచున్నాఁడో, ఏతం వై=ఈ మార్గమునే, ఏతం ఛన్దోరథమ్ ఆస్థాయ=ఈ ఛందోరథము నధిరోహించి, అను సంచరతి హ=అనుదినము సంచరించును.

తాత్పర్యము : ఇక శ్రుతి అనుసంధానమునకై రథరూపకమును కల్పించుచున్నది. ఆ ప్రజాపతి ఆదిత్యరూపమున ఆకాశ మార్గమునందు సంచరించుటకై గాయత్ర్యాది ఛందస్సులతో 'ఓ ఛందస్సులారా! మీరు నాకొఱకు రథాకారమును పొందుఁడు. రథాకారములైన మీచేత నేను ఈ ఆకాశ మార్గమును అనుదినము సంచరింతునని' పలికెను. అనంతరము ప్రజాపతి గమనమునకై గాయత్రి జగత్తులు రథచక్రములుగాను, ఉష్ణిక్ త్రిష్టుప్పులు నాగేటియేఁటికోలగాను, అనుష్టుప్పు పంక్తియు బరువు మోసెడి అశ్వములుగాను, బృహతియే రథమున డిండెడి ఆసనముగాను అయినవి. ఆ ప్రజాపతి అట్టి ఛందోరథము నధిరోహించి అనుదినము ఆకాశ మార్గమున సంచరించుచున్నాఁడు.

ఈ విధముగ రథమును అనుసంధానము చేయుచు సోమయాగము చేసిన పురుషుఁడు, ఈ రథమును ఈ విధముగ ధ్యానము చేసిన పురుషుఁడును ప్రజాపతి ఏ మార్గముచేతనే వెళ్లి ఈ కనఁబడుచున్న స్థానమున సంచరించుచున్నాఁడో, ఆ మార్గమున ఛందోరథము నధిరోహించి సంచరింతురు. ''ఏవం విద్వాన్సోమేన యజతే'' అను వాక్యమునందలి 'ఏవం' శబ్దముచే 'దేవాసురాః' ఇత్యాద్యనువాక చతుష్టయమునందు చెప్పఁబడిన సాంగమైన సోమయాగ ప్రకారము పరామర్శించఁబడుచున్నది. ఈ కారణమువలన ఇది సోమయాగమునకు ప్రయోగవిధియని గ్రహించఁదగినది.

ద్వాదశానువాకము సమాప్తము.

తైత్తిరీయ బ్రాహ్మణమునందు ప్రథమ కాండమున పంచమ ప్రపాఠకము పరిసమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాణ్డే షష్ఠ ప్రపాఠకః

ప్రథమోఽనువాకః

1.మంత్రము : అనుమత్యై పురోడాశ మష్టాకపాలం నిర్వపతి । యే ప్రత్యఞ్చ: శమ్యాయా అవశీయన్తే । తై ర్నైర్ఋత మేకకపాలమ్ ।

ఇయం అనుమతిః । ఇయం నిర్ఋతిః ॥

అవతారిక : సంహితయందుఁగల ప్రథమ కాండములోని అష్టమ ప్రపాఠకమునందు రాజసూయ యాగము విధించఁబడినది. అందు అనేకములైన ప్రధాన కర్మలు విధించఁబడినవి. ఆ కర్మలకు సంబంధించిన మంత్రములు, ఆ మంత్రములకు బ్రాహ్మణము కూడ అచట చెప్పఁబడినవి. అది ముఖ్యమైన బ్రాహ్మణము. ఆ మంత్రముల ననువదించుచు సార్థవాదకమైన బ్రాహ్మణము ఇచట చెప్పఁబడుచున్నది. కనుక ఈ బ్రాహ్మణమునకు అనుబ్రాహ్మణమని పేరు కలిగినది. ఈ షష్ఠ, సప్తమ, అష్టమ ప్రపాఠక రూపమైనది అనుబ్రాహ్మణము. ఈ అనువాకమునఁ గల ''అనుమత్యై పురోడాశ మష్టాకపాలమ్'' ఇత్యాది మంత్రము లన్నియు సంహితయందలి ప్రథమ కాండములోని అష్టమ ప్రపాఠకమునఁ గల ప్రథమానువాకమున వ్యాఖ్యానించఁబడినవి. కనుక ఆ మంత్రములకు వ్యాఖ్యా[illegible]నవటనే చూడవలసినది. ఆ భాగము ప్రథమ సంపుటమునందు కలదు.

అర్థము : ''అనుమత్యై పురోడాశమ్.....నైర్ఋత మేకకపాలమ్'' ఈ భాగము వ్యాఖ్యాతము. ఇయం వై=ఈ భూమియే, అనుమతిః=అనుమతి దేవత. ఇయమ్=ఈ భూమి, నిర్ఋతిః=నిర్ఋతి దేవత.

తాత్పర్యము : అనుమతిదేవతాకమైన కర్మ ఒకటియు, నిర్ఋతి దేవతాకమైన కర్మ మఱియొకటియుఁ ''అనుమత్యై'' ఇత్యాది బ్రాహ్మణమునే విధించఁబడినవి. భూమి రెండు విధములుగా నున్నది. శాలి, గోధూమాది సర్వ సస్యములతో ఒప్పుచున్న భూమి మొదటిది. ఆ సర్వసస్యములకు యోగ్యము కాని భూమి రెండవది. అందు అనుమతి దేవత ప్రథమ భూమి రూప, నిర్ఋతి దేవత ద్వితీయ భూమిరూప.

2. మంత్రము : నైర్ఋతేన పూర్వేణ ప్రచరతి । పాప్మానమేవ నిర్ఋతిం పూర్వా నిరవదయతే ।

అర్థము : పూర్వేణ నైర్ఋతేన ప్రచరతి=ప్రథమమైన నిర్ఋతి దేవతాక కర్మను అనుష్ఠించవలెను. పాప్మానం నిర్ఋతిమేవ=ప్రతికూలయైన నిర్ఋతి దేవతనే, పూర్వామ్=ప్రథమ మైనదానినిగా, నిరవదయతే=తొలఁగించుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : అనుమతి దేవతాక పురోడాశమునంటి అనంతరము నిరుష్టమైన నిర్ఋతి దేవతాక కర్మను అనుమతి దేవతాక కర్మకంటి అనంతర కాలమందు న్యాయప్రాప్తమైన ప్రధాన యాగానుష్ఠానమును వారించుటకై యిచట నిర్ఋతి దేవతాక కర్మకు శ్రుతి పూర్వకాలమును విధించుచున్నది. లోకమునందు రోగగ్రస్తులైన పురుషులకు అనిష్టమైన రోగమును నివారించి అనంతరము అభిమతమైన శరీర పుష్టి సంపాదించఁబడుచున్నది. ఆ విధముగనే ఇచట గూడ ప్రతికూలయైన నిర్ఋతి దేవతను పురోడాశ రూప భాగమును ప్రథమమున ఇచ్చి ఆ ప్రతికూల నిర్ఋతి దేవతను యజమానుఁడు నివారించినవాఁ డగుచున్నాఁడు. కనుక యజ్ఞకర్త ప్రథమమున నిర్ఋతి దేవతాక కర్మను అనుష్ఠించవలెను. అట్లు చేయుటచే అతఁడు పాపరూపయైన (ప్రతికూలయైన) నిర్ఋతి దేవతను ప్రథమమున భాగదానముచే నివారించినవాఁ డగుచున్నాఁడు

3. మంత్రము : ఏకకపాలో భవతి । ఏకధైవ నిర్ఋతిం నిరవదయతే ।

అర్థము : ఏకకపాలఃభవతి=నిర్ఋతి దేవతాక పురోడాశ ద్రవ్యము ఒక కపాలమునందు సంస్కృతమై ఉంచఁబడిన దగుచున్నది. (అతఃఈ కారణమువలన,) ఏకధైవ=ఒక్క ప్రయత్నముచేతనే, నిర్ఋతిమ్=నిర్ఋతి దేవతను, నిరవదయతే=నివారించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : విధివాక్యగతమైన కపాలైక్యమును అనువదించి ప్రశంస చేయఁబడుచున్నది. కపాల బాహుళ్య మైనచో ప్రయత్న బాహుళ్యము సంభవించును కనుక ఏక కపాల సంస్కృత పురోడాశముసే నిర్ఋతి దేవతకు నిర్వాపము చేయుటవలన ఏక ప్రయత్నముచేతనే యజమానుఁడు నివారించినవాఁ డగుచున్నాఁడు. ఈ అనుమతి దేవతాకము, నిర్ఋతి దేవతాకము మొదలగు కర్మజాత మంతయు అన్వారంభణీయ స్థానీయమును, పవిత్రాఖ్యమునునగు అగ్నిష్టోమమున కనంతరము అనుష్ఠించఁదగినది.

4. మంత్రము : యదహుత్వా గార్హపత్య ఈయుః (౧) । రుద్రో భూత్వా ఽగ్నిరనూత్థాయ । అధ్వర్యుం చ యజమానం చ హన్యాత్ । వీహి స్వాహా ఽహుతిం జుషాణ ఇత్యాహ । ఆహుత్యైవైనగ్ం శమయతి । నార్తి మార్ఛత్యధ్వర్యుర్న యజమానః ।

అర్థము : గార్హపత్యే=గార్హపత్యాగ్నియందు, అహుత్వా=హోమము చేయక, ఈయుఃయత్=అధ్వర్యు యజమానులు పోవునెడల, అగ్నిః=అగ్ని, అను=వెంటనే, రుద్రః భూత్వా=రుద్రుఁడు అయి, ఉత్థాయ=లేచి, అధ్వర్యుం చ=అధ్వర్యుని, యజమానం చ=యజమానుని, హన్యాత్=సంహరించును. (తత్=అ కారణమువలన,) ''వీహి స్వాహా ఽహుతిం జుషాణ'' ఇతి ఆహ=ఓ గార్హపత్యాగ్నీ! నీ కొసఁగఁబడిన ఆహుతిని సేవించుచున్నవాఁడవై దక్షిణ దిక్కునకు పోఁబోవుమాలో విడిపోవుమని వీహీత్యాది మంత్రము చెప్పినది. (యజమానఃయజమానుఁడు,) ఆహుత్యైవ=ఆహుతిచేతనే, ఏనమ్=ఈ గార్హపత్యాగ్నిని, శమయతి=శాంతింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. (తదా=అప్పుడు,) అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, ఆర్తిమ్=మరణ రూపమైన ఆర్తిని, న ఆర్ఛతి=పొందఁడు. యజమానఃయజమానుఁడు, ఆర్తిమ్, న ఆర్ఛతి.

తాత్పర్యము : అధ్వర్యు యజమానులు గార్హపత్యాగ్నియందు హోమము చేయకుండ వెళ్లుచో రుద్రుఁడు క్రూర దేవుఁడని ''రుద్రో వై క్రూరః'' అను శ్రుతి చెప్పుటవలన గార్హపత్యాగ్ని రుద్రుడై అధ్వర్యు యజమానులను సంహరించును. కనుక అధ్వర్యు యజమానుల ఆర్తినివారణమునకై హోమము చేయవలెనని 'వీహి స్వాహా' అను శ్రుతి చెప్పినది. ఈ హోమముచే యజమానుఁడు గార్హపత్యాగ్నిని శాంతింపఁచేసినవాఁ డగును.

5. మంత్రము : ఏకోల్ముకేన యన్తి । తద్ధి నిర్ఋత్యై భాగధేయమ్ ।

అర్థము : ఏకోల్ముకేన యుక్తాఃఒక కొఱవితోఁ గూడినవారై, యన్తి=వెళ్లవలెను. తత్=అ కొఱవి, నిర్ఋత్యై (త్యాఃఁ)=నిర్ఋతి దేవతకు, భాగధేయం హి=భాగము కదా!

తాత్పర్యము : అధ్వర్యు యజమానులు దక్షిణాగ్నినుండి ఒక కొఱవిని తీసికొనిపోవలెను. ఆ కొఱవి నిర్ఋతి దేవతకు ప్రియ మైనది కదా! నిర్ఋతి దేవతకు ఏకోల్ముక ప్రియత్వము అర్థవాదాంతరమున చెప్పఁబడినట్లు హి శబ్దమువలన సూచింపఁబడినది.

6. మంత్రము : ఇమాం దిశం నయతి । ఏషా వై నిర్ఋత్యై దిక్ । స్వాయామేవ దిశి నిర్ఋతిం నిరవదయతే (౨) ।

అర్థము : ఇమాం దిశమ్=ఈ దక్షిణ పశ్చిమముల మధ్యమునఁ గల దిక్కును గూర్చి, యన్తి=అధ్వర్యు యజమానాదులు కొఱవిని తీసికొనిపోవలెను. ఏషా వై=ఈ దక్షిణ పశ్చిమముల మధ్యమునఁ గల దిక్కే, నిర్ఋత్యై=నిర్ఋతి దేవతయొక్క, దిక్=దిశ. స్వాయాం దిశి ఏవ=తన దిక్కునందే, నిర్ఋతిమ్=నిర్ఋతి దేవతను, నిరవదయతే=ఉంచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి దక్షిణ పశ్చిమముల అవాంతర దిశను అంగుళి 'ఇమాం దిశమ్' అంగుళి నిర్దేశముచే విధించుచున్నది. అధ్వర్యు యజమానాదులు ఈ దక్షిణ పశ్చిమముల అవాంతర దిశకు ఏకోల్ముకమును తీసికొనిపోవలెను. ఇదియే నిర్ఋతియొక్క దిక్కు. ఆ విధముగ తీసికొనుటవలన యజమానుఁడు నిర్ఋతిని నిర్ఋతిదిక్కునందే ఉంచినవాఁ డగును.

7. మంత్రము : స్వకృత ఇరిజే జుహోతి ప్రదరే వా ।ఏతద్వై నిర్ఋత్యా ఆయతనమ్ ।స్వ ఏవా ఽఽయతనే నిర్ఋతిం నిరవదయతే ।

అర్థము : స్వకృతే ఇరిజే=స్వతస్సిద్ధమైన ఊషర క్షేత్రమునందు, వా=లేదా, స్వకృతే ప్రదరే=స్వతస్సిద్ధమైన భూచ్ఛిద్రమందు, జుహోతి=హోమము చేయవలెను. ఏతత్ వై=ఇదియే, నిర్ఋత్యాః=నిర్ఋతి దేవతయొక్క, ఆయతనమ్=స్థానము. స్వ ఆయతనే ఏవ=స్వీయ స్థానమునందే, నిరవదయతే=ఉంచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : తీసికొనిపోఁబడిన కొఱవిని ఉంచుటకై స్థానము ఇచట విధించఁబడుచున్నది. తీసికొనిపోఁబడిన ఆ కొఱవిని స్వతస్సిద్ధమైన ఊషరక్షేత్రమునందుఁ గాని, స్వతస్సిద్ధమైన భూచ్ఛిద్రమునందుఁ గాని ఉంచవలెను. ఇదియే నిర్ఋతియొక్క స్థానము. ఇట్లు చేయుటవలన యజమానుఁడు నిర్ఋతిని నిర్ఋతియొక్క స్థానమునందే ఉంచినవాఁ డగును.

8. మంత్రము : ఏష తే నిర్ఋతే భాగ ఇత్యాహ।నిర్ఋత్యై వైనామ్ ।

అర్థము : ''ఏషః తే నిర్ఋతే భాగః'' ఇతి ఆహ=ఓ నిర్ఋతి దేవతా! ఇది నీయొక్క భాగమని శ్రుతి చెప్పుటచే, (యజమానః=యజమానుఁడు,) ఏనామేవ=ఈ నిర్ఋతినే, నిర్ఋత్యై=నిర్ఋతికొఱకు, నిర్దిశతి=నిర్దేశించుచున్నాఁడు.

తాత్పర్యము : నిర్ఋతి దేవత నుద్దేశించి ప్రత్యక్షముగనే భాగమును సమర్పించుటకై ఏతచ్ఛబ్దము మంత్రము ప్రయుక్తమైనదని యీ బ్రాహ్మణము ''ఏషతే నిర్ఋతే భాగః'' అను మంత్రమును వ్యాఖ్యానించుచున్నది. ''ఓ నిర్ఋతిదేవతా! ఇది నీ భాగము'' అని మంత్రము చెప్పుటచే యజమానుఁడు ఈ నిర్ఋతినే నిర్దేశించినవాఁ డగుచున్నాడు.

9. మంత్రము : భూతే హవిష్మత్యసీత్యాహ।భూతిమేవాపావర్తతే ।

అర్థము : 'భూతే హవిష్మతీ అసి' ఇతి ఆహ='అస్మదైశ్వర్య హేతువైన ఓ నిర్ఋతి దేవతా! నీవు హవిస్సు కలదాన వగుచున్నావు' అని మంత్రము చెప్పుటచే, (ఈ యజమానుఁడు,) భూతిమ్=ఐశ్వర్యమును, ఉపావర్తతే ఏవ=తప్పక పొందును.

తాత్పర్యము : మంత్రమునందలి భూతి శబ్దముచే నిర్ఋతి పరామర్శ చేయఁబడినదని ఈ బ్రాహ్మణము చెప్పినది. తాత్పర్యము స్పష్టము.

10. మంత్రము : ముఞ్చేమ మగ్ంహస ఇత్యాహ అగ్ంహస ఏవైనం ముఞ్చతి ।

అర్థము : ''ముఞ్చ ఇమమ్ అంహసః'' ఇతి ఆహ=ఓ నిర్ఋతి దేవతా! ఈ యజమానుని పాపమునుండి విడువుము అని మంత్రము చెప్పుటచే, ఏనమ్=ఈ యజమానుని, అంహసః=పాపమునుండి, ముఞ్చతి ఏవ=నిర్ఋతి నిశ్చయముగ విడిపించును.

తాత్పర్యము : మంత్ర సామర్థ్యమువలన నిర్ఋతి యజమానుని పాపమునుండి సర్వథా విడిపించుటను అభిప్రాయమును ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది. తాత్పర్యము స్పష్టము.

11. మంత్రము : అఙ్గుష్ఠాభ్యాం జుహోతి (౩) ।అన్తత ఏవ నిర్ఋతిం నిరవదయతే ।

అర్థము : అఙ్గుష్ఠాభ్యామ్=వ్రేళ్లతో, జుహోతి=హోమము చేయవలెను. అన్తతః ఏవ=హస్తాగ్రముచేతనే, నిర్ఋతిమ్=నిర్ఋతిని, నిరవదయతే=తొలఁగించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : జుహువుతో హోమము చేయవలెనని చోదక ప్రాప్త విధిని అపవదించుటకై ఈ బ్రాహ్మణము (శ్రుతి) వ్రేళ్లతో హోమము చేయవలెనని విధించుచున్నది. అంగుష్ఠములతో హోమము చేయుటవలన యజమానుఁడు నిర్ఋతిని హస్తాగ్రముచేతనే తొలఁగించినవాఁ డగును.

12. మంత్రము : కృష్ణం వాసః కృష్ణతూషం దక్షిణా ।ఏతద్వై నిర్ఋత్యై రూపమ్ ।రూపేణైవ నిర్ఋతిం నిరవదయతే ।

అర్థము : కృష్ణ తూషమ్=నల్లని అంచు కల, కృష్ణం వాసః=నల్లని వస్త్రము, దక్షిణా=నిర్ఋతి దేవతాక కర్మయందు దక్షిణ. ఏతత్ వై=ఈ నలుపే, నిర్ఋత్యై=నిర్ఋతియొక్క, రూపమ్=రూపము. రూపేణైవ=నిర్ఋతి రూపముతోనే, నిర్ఋతిమ్=నిర్ఋతిని, నిరవదయతే=తొలఁగించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణమునందు విధించఁబడిన దక్షిణ ఇచట ప్రశంసించఁబడుచున్నది. నిర్ఋతి దేవతాక కర్మయందు నల్లని అంచుకల వస్త్రమును దక్షిణగా నీయవలెనని ముఖ్యబ్రాహ్మణమందు విధించఁబడినది. రాజు తాతికి చెందిన పాపరూప నిర్ఋతి దేవతయొక్క దేహము నల్లని వర్ణము కలది. కనుక కృష్ణ వస్త్రమును దక్షిణగా ఇచ్చిన యజమానుఁడు నిర్ఋతిని నిర్ఋతి రూపముతోనే తొలఁగించినవాఁ డగును.

13. మంత్రము : అప్రతీక్ష మాయన్తి ।నిర్ఋత్యా అన్తర్హిత్యై ।

అర్థము : అప్రతీక్షమ్=పృష్ఠభాగ దర్శన రహితముగ, ఆయన్తి=అధ్వర్యు యజమానాదులు నిర్ఋతి దేవతనుండి రావలెను. (ఏతత్=ఈ ఆగమనము.) నిర్ఋత్యాః=నిర్ఋతియొక్క, అన్తర్హిత్యై=అదర్శనమునకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి పృష్ఠభాగ దర్శన రహితముగ యజమానాదులు నిర్ఋతి దేవతనుండి తిరిగి రావలెను. ఇట్లు వచ్చుటవలన నిర్ఋతి దేవతను దర్శింపరుండుట సిద్ధించును.

14. మంత్రము : స్వాహా నమో య ఇదం చకారేతి పునరేత్య గార్హపత్యే జుహోతి ।ఆహుతైవ నమస్యన్తే గార్హపత్య ముపావర్తన్తే ।

అర్థము : ''స్వాహా నమో య ఇదం చకార'' ఇతి='వీహి' అను మంత్రముచే మేము ప్రార్థించిన అనుష్ఠానమును యథోక్తముగ అచరించిన గార్హపత్యానికి హవిస్సు ఱయఁబడినది. నమస్కారము కూడ చేయఁబడినది' అను మంత్రముచే, పునః=మఱల, ఏత్య=వచ్చి, గార్హపత్యే=గార్హపత్యాగ్నియందు, జుహోతి=హోమము చేయవలెను. ఆహుతైవ=ఆహుతిచేతనే, నమస్యన్తః=యజమానాదులు నమస్కరించుచున్నవారై, గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, ఉపావర్తన్తే=మఱలు తిరుగవలెను.

తాత్పర్యము : ఇచట గార్హపత్యాగ్నికి హవిర్దానము, నమస్కారము విధించఁబడినవి. యజమానాదులు మఱల గార్హపత్యాగ్ని యొద్దకు వచ్చి ''స్వాహా నమో య ఇదం చకార'' అను మంత్రమును పఠించుచు ఆ గార్హపత్యాగ్నియందు హోమము చేసి అగ్నికి చుట్టు తిరిగి నమస్కారము చేయవలెను.

15. మంత్రము : అనుమతేన ప్రచరతి ।ఇయం వా అనుమతిః (౪) ।ఇయమేవాస్మై రాజ్య మనుమన్యతే ।

అర్థము : అనుమతేన ప్రచరతి=నైర్ఋత కర్మానుష్ఠానంతరము అనుమతి దేవతాకమైన కర్మను అనుష్ఠించవలెను. ఇయం వై=ఈ సర్వ సస్యాఢ్యయైన భూమియే, అనుమతిః=అనుమతి దేవతా రూపము. ఇయమేవ=సర్వ సస్యాఢ్య భూమి రూపమైన ఈ అనుమతి దేవతయే, అస్మై=ఈ యజమానునికొఱకు, రాజ్యమ్=రాజ్యమును, అనుమన్యతే=అనుమతించుచున్నది.

తాత్పర్యము : నైర్ఋత ప్రచారానంతరము లభ్యావసరమైన అనుమతి దేవతాక హవి రనుష్ఠానమును ఈ బ్రాహ్మణము విధించుచున్నది. తాత్పర్యము స్పష్టము. సర్వ సస్యాఢ్యయైన భూమియందు ఱ అనుమతి శబ్దము సార్థకమని అభిప్రాయము.

16. మంత్రము : ధేను ర్దక్షిణా ।ఇమామేవ ధేనుం కురుతే ।

అర్థము : ధేనుః=నూతనముగ ఱనిన గోవు, దక్షిణా=అనుమతి దేవతాక కర్మయందు దక్షిణ. (అనేన=ఈ ధేను దానముచే, యజమానః=యజమానుఁడు,) ఇమామేవ=ఈ అనుమతి రూప భూమినే, ధేనుమ్=ధేనువునుగా, కురుతే=చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ధేను దానమును ప్రశంసించుచున్నది. 'ధేట్-పానే' అను ధాతువునుండి ధేను శబ్దము ఉత్పన్న మైనది. చేఁగడి ఆవు అని ధేనుశబ్దార్థము. దూడ దినిపాలు త్రాగునని వ్యుత్పత్త్యర్థము. యజమానుఁడు అనుమతి దేవతాక కర్మయందు ధేనువును దక్షిణగా ఇచ్చుటవలన ఈ అనుమతి రూప భూమినే ధేనువునుగా చేసినవాఁ డగును. పాలనొసఁగు ధేనువువలె సస్యాది ఫలముల నొసఁగు భూమినిగాఁ జేయునని తాత్పర్యార్థము.

17. మంత్రము : **ఆదిత్యం చరుం నిర్వపతి । ఉభయీష్వేవ ప్రజాస్వభిషిచ్యతే । దైవీషు చ మానుషీషు చ ।**

అర్థము : ఆదిత్యం చరుమ్=అదితి దేవతాకమైన చరు హవిస్సును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. దైవీషు చ మానుషీషు చ ఉభయీషు ప్రజాసు వీవ=దైవ మానుష ప్రజలైన ఉభయులందును, అభిషిచ్యతే=ఈ అదితి దేవతాక హవిస్సును నిర్వాపము చేసిన యజమానుఁడు అభిషేకించఁబడుచున్నాఁడు.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణము రాజసూయమునందు ప్రథమ దినమున అనుమతము, నైర్ఋతము అను కర్మద్వయము విధించి, తదనంతర దినములందు అదిత్యాది కర్మలను 'ఆదిత్యం చరుం నిర్వపతి' ఇత్యాది రూపమున విధించినది. ఈ అనుబ్రాహ్మణము ఆ అదిత్యాది కర్మలలో మొదటిదైన అదితి దేవతాక కర్మను ప్రశంసించుచున్నది. రాజసూయ యాగ కర్త అదితి దేవతాక మైన చరు హవిస్సును నిర్వాపము చేయవలెను. అనుమతి అనఁగా మానుష భూమి. కనుకనే 'రాజ్య మనుమన్యతే' రాజ్యము ననుమతించుచున్నదని 15 వ మంత్రమునందు చెప్పఁబడినది. అదితి యనఁగా దేవభూమి యనెడి అభిప్రాయముతో దైవ ప్రజలందు అభిషేకమును ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది. అనఁగా పూర్వరాజ్యముతోఁ గూడ కలిపి ఉభయ ప్రజలందు ఈ యజమానుఁడు పట్టాభిషిక్తుఁ డగునని యర్థము.

18. మంత్రము : **వరో దక్షిణా । వరో హి రాజ్యగ్ం సమ్యద్ధ్యై ।**

అర్థము : వరః=శ్రేష్ఠమైన గోవు, దక్షిణా=దక్షిణ. వరః=శ్రేష్ఠమైన గోవు, రాజ్యం హి=రాజ్యము కదా। సమ్యద్ధ్యై=సమృద్ధిఁ గొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి శ్రేష్ఠ గో దానమును ప్రశంసించుచున్నది. అదితి దేవతాక కర్మయందు శ్రేష్ఠమైన గోవు దక్షిణ. శ్రేష్ఠ గో రాజగృహమునందు ఉండుట కర్తకు కావున రాజ్య స్వరూప మగుచున్నది. శ్రేష్ఠ గో దక్షిణ సమృద్ధి కొఱ కగును.

19. మంత్రము : **ఆగ్నావైష్ణవ మేకాదశకపాలం నిర్వపతి । అగ్నిఃసర్వా దేవతాః (౫) । విష్టుర్యజ్ఞః । దేవతాశ్చైవ యజ్ఞం చావరున్ధే ।**

అర్థము : ఆగ్నావైష్ణవమ్=అగ్నియు, విష్ణువును దేవతలుగాఁ గల, ఏకాదశకపాలమ్=పదునొకండు కపాలములందు సంస్కృతమైన పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. అగ్నిఃఅగ్ని దేవుఁడు, సర్వాఃదేవతాఃసర్వదేవతా స్వరూపుఁడు, విష్టుఃవిష్ణువు, యజ్ఞఃయజ్ఞస్వరూపుఁడు. (అయమ్=ఈ యజమానుఁడు,) దేవతాఃచ=సర్వదేవతలను, యజ్ఞం చ=యజ్ఞమును, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి అగ్నిని, విష్ణువును వేఱువేఱుగా ప్రశంసించుచున్నది. రాజసూయ యాగకాలమున మఱియొక దినమునందు రాజసూయ యజ్ఞకర్త అగ్ని దేవతాకమును, విష్ణు దేవతాకమును అగు ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. అగ్ని సర్వ దేవతా స్వరూపుఁడు. విష్ణువు యజ్ఞస్వరూపుఁడు. కనుక ఇట్టి హవిస్సును నిర్వాపము చేసిన యజ్ఞకర్త సర్వ దేవతలను, యజ్ఞమును పొందును. ఈ ''అదిత్యం చరుం నిర్వపతి'' ఇత్యాది బ్రాహ్మణ భాగమంతయు అర్థవాదాత్మకమే విధాయకము కాదు. ఆదిత్య చరు నిర్వాపాదికము ముఖ్యబ్రాహ్మణమే. ''తే దేవా అగ్నౌ [illegible] సన్యదధత । తస్యాదాహుః, అగ్నిఃసర్వా దేవతాఃఇతి'' ''తే దేవా విభ్యతోఽగ్నిం ప్రావిశన్తస్మాదాహురగ్నిఃసర్వా దేవతాఃఇతి'' 'ఆ దేవతలు తన శరీరములను అగ్నియందు బాగుగ ఉంచిరి. అందువలన అగ్ని సర్వదేవతా స్వరూపుఁడని మంత్రజ్ఞులు చెప్పుచున్నారు.' 'ఆ దేవతలు భయపడినవారై అగ్నియందు ప్రవేశించిరి. కనుక అగ్ని సర్వ దేవతా స్వరూపుఁడని వేదవిదులు చెప్పుచున్నారు.' ఇత్యాది శ్రుతులందు అగ్ని సర్వ దేవతా స్వరూపుఁడుగా చెప్పఁబడినది.

20. మంత్రము : **వామనో వహి దక్షిణా । యద్వహాతేనాऽऽగ్నేయః । యద్వామనస్తేన వైష్ణవః సమ్యద్ధ్యై ।**

అర్థము : వామనఃహొట్టిదియగు, వహిఃబరువు మోయునట్టి యెద్దు, దక్షిణాదక్షిణ. వహి యత్=వహి యేది కలదో, తేన=ఆ వహిచేత, ఆగ్నేయఃఅగ్ని దేవతాకము. భవతి=అగుచున్నది. వామనఃయత్=హొట్టిది యేది కలదో, తేన=ఆ వామనముచేత, వైష్ణవఃవిష్ణుదేవతాకము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి అగ్నికి, విష్ణువునకును ప్రీతికరమైన వహిత్వమును, వామనత్వమును చూపుచున్నది. తాత్పర్యము స్పష్టము.

21. మంత్రము : **అగ్నిషోమీయ మేకాదశకపాలం నిర్వపతి । అగ్నిషోమాభ్యాం వా ఇన్ద్రో వృత్ర మహన్నితి । యదగ్నిషోమీయ మేకాదశకపాలం నిర్వపతి (౬) । వార్త్రఘ్నమేవ విజిత్యై ।**

అర్థము : అగ్నిషోమీయమ్=అగ్నియు, సోముఁడును, దేవతలుగాఁ గల ఏకాదశకపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. అగ్నిషోమాభ్యాంవై=అగ్ని సోమ దేవతలచేతనే, ఇన్ద్రఃఇంద్రుఁడు, వృత్రమ్=వృత్రాసురుని, అహన్=సంహరించెను. ఇతి=కనుక, అగ్నిషోమీయమ్ ఏకాదశకపాలం నిర్వపతి యత్=అగ్ని సోములు దేవతలుగాఁ గల ఏకాదశకపాలపురోడాశమును నిర్వాపము చేసినచో, తత్=ఆ అగ్నిషోమీయ కర్మ, వార్త్రఘ్నమేవ=శత్రు సంహారకమే, భూత్వా=అయి, విజిత్యై=విశేష జయముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : అగ్నిషోమీయ కర్మకు వైరిఘాతిత్వము యాజమాన మంత్ర బ్రాహ్మణములందు, వృత్రవధ బ్రాహ్మణమునందు స్పష్టీకరించఁబడినదను నభిప్రాయముతో ఆ విషయమునే ఈ అనుబ్రాహ్మణము చెప్పినది. రాజసూయయాగమున మఱియొక దినమునందు ఈ అగ్నిషోమీయ కర్మను చేయవలెను. తాత్పర్యము స్పష్టము.

22. మంత్రము : **హిరణ్యం దక్షిణా సమ్యద్ధ్యై ।**

అర్థము : హిరణ్యం దక్షిణా=పూర్వోక్తమైన అగ్నిషోమీయ కర్మయందు, బంగారము దక్షిణ. (తత్=ఆ హిరణ్య దానము,) సమ్యద్ధ్యై=సమృద్ధిఁ గొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : హిరణ్యమునకు సమృద్ధి హేతుత్వము లోకప్రసిద్ధమే యని యీ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది.

23. మంత్రము : **ఇన్ద్రో వృత్రగ్ం హత్వా । దేవతాభిశ్చేన్ద్రియేణ చావ్యర్ధత । స ఏతా మైన్ద్రాగ్న మేకాదశకపాల మపశ్యత్ । తం నిరవపత్ । తేన వై స దేవతాశ్చేన్ద్రియం చావారున్ధ ।**

అర్థము : ఇన్ద్రఃఇంద్రుఁడు, వృత్రమ్=వృత్రుని, హత్వా=సంహరించి, దేవతాభిశ్చ=దేవతలచేతను, ఇన్ద్రియేణ చ=ఇంద్రియ సామర్థ్యముచేతను, వ్యార్ధ్యత=వియుక్తుఁ డయ్యెను. సఃఆ యింద్రుఁడు, ఐన్ద్రాగ్నమ్=ఇంద్రాగ్నులు దేవతలుగాఁ గల, ఏకాదశకపా[illegible]ఏకాదశకపాల పురోడాశమును, అపశ్యత్=చూచెను. తమ్=ఆ ఐన్ద్రాగ్నమగు ఏకాదశకపాల పురోడాశమును, నిరవపత్[illegible]నిర్వాపము చేసెను. తేన వై=ఆ పురోడాశ నిర్వాపముచేతనే, సఃఆ యింద్రుఁడు, దేవతాశ్చ=దేవతలను, ఇన్ద్రియం చ=ఇంద్రియ సామర్థ్యమును, అవారున్ధ=పొందెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి ముఖ్యబ్రాహ్మణోక్తుఁడైన ఇంద్రునితోఁ గూడ వికల్పితమైన ఐంద్రాగ్న కర్మను ప్రస్తుతించుచున్నది. ఇంద్రుఁడు వృత్రుని చంపి ఆ పాపమువలన దేవతలను, ఇంద్రియ సామర్థ్యమును పోఁగొట్టుకొనెను. అనంతర మతఁడు ఐంద్రాగ్న కర్మను దేవతా ప్రాప్తికి, ఇంద్రియ సామర్థ్య ప్రాప్తికిని సాధనముగా కనుఁగొని ఆ ఐంద్రాగ్నమైన ఏకాదశ

కపాల పురోడాశమును నిర్వాపము చేసెను. దానిచేతనే ఆ యింద్రుఁడు మణల దేవతలను, ఇంద్రియ సామర్థ్యమును పొందెను.

24. మంత్రము : యదైన్ద్రాగ్న మేకాదశకపాలం నిర్వపతి । దేవతాశ్చైవ తేనేన్ద్రియం చ యజమానో ఽవరున్ధే ।

అర్థము : ఐన్ద్రాగ్నమ్=ఇంద్రాగ్నులు దేవతలుగాఁ గల, ఏకాదశకపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, నిర్వపతి యత్=నిర్వాపము చేసినచో, (నిర్వాపము చేయవలెనని విధి.) యజమానఃనిర్వాపము చేసిన యజమానుఁడు, తేన=అట్టి పురోడాశ నిర్వాపముచేత, దేవతాశ్చ=దేవతలను, ఇన్ద్రియం చ=ఇంద్రియ సామర్థ్యమును, అవరున్ధే=నిశ్చయముగ పొందును.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఐంద్రాగ్న కర్మను విధించినది. ఈ బ్రాహ్మణము ఐంద్రాగ్న కర్మ విధాయకము. తాత్పర్యము స్పష్టము.

25. మంత్రము : ఋషభో వహీ దక్షిణా (౭) । యద్వ్యహీ । తేనా ఽఽగ్నేయః । యదృషభః । తేనైన్ద్రః సమ్యద్ధ్యై ।

అర్థము : ఋషభః=ఇంద్రియ సేచన సమర్థము, అండ సహితమునగు, వహీ=బరువును మోయునట్టి యెద్దు, దక్షిణా=ఐంద్రాగ్న కర్మయందు దక్షిణ. వహీ యత్, తేన, ఆగ్నేయః. ఋషభః యత్, తేన, ఐన్ద్రః. సమ్యద్ధ్యై, భవతి (వీని యర్థము 20వ మంత్ర వ్యాఖ్యానమునందు చూడఁదగినది.)

తాత్పర్యము : ఇచట శ్రుతి దేవద్వయ ప్రీతికై గుణ ద్వయమును చూపినది. తాత్పర్యము స్పష్టము.

26. మంత్రము : ఆగ్నేయ మష్టాకపాలం నిర్వపతి । ఐన్ద్రం దధి । యదా ఽఽగ్నేయో భవతి । అగ్నిర్వై యజ్ఞముఖమ్ । యజ్ఞముఖమేవర్ధ్వం పురస్తాద్ధత్తే । యదైన్ద్రం దధి (౮) । ఇన్ద్రియ మేవావరున్ధే ఋషభో వహీ దక్షిణా । యద్వ్యహీ । తేనా ఽఽగ్నేయః । యదృషభః । తేనైన్ద్రః సమ్యద్ధ్యై ।

అర్థము : ఆగ్నేయమ్=అగ్ని దేవతగాఁ గల, అష్టాకపాలమ్=ఎనిమిది కపాలములందు సంస్కృతమైన పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. దధి=దధి, ఐన్ద్రమ్=ఇంద్ర దేవతాకముగా, నిర్వపతి. ఆగ్నేయఃభవతి యత్=అగ్నిదేవతాక పురోడాశము నిర్వాపము అయినచో, అగ్నిఃవై=అగ్నియే, యజ్ఞముఖమ్=యజ్ఞముఖము, పురస్తాత్=ప్రథమమున, యజ్ఞముఖమేవ=యజ్ఞ ప్రారంభముననే, ఋధ్నిమ్=సమృద్ధిని, ధత్తే=యజమానుఁడు ధరించుచున్నాఁడు (పొందుచున్నాఁడు). దధి=దధి, ఐన్ద్రంయత్=ఇంద్రదేవతాకముగ నిరూపమైనచో, ఇన్ద్రియమేవ=ఇంద్రియ సామర్థ్యమునే, అవరున్ధే=యజమానుఁడు పొందుచున్నాఁడు. ఋషభఃవహీ, దక్షిణా. వహీ యత్, తేన, ఆగ్నేయఃఋషభఃయత్, తేన, ఐన్ద్రః. సమ్యద్ధ్యై, భవతి. (అర్థము పూర్వము చెప్పఁబడినది.)

తాత్పర్యము : ఇచట శ్రుతి ఒక యాగమునందు విహితమైన హవిర్ద్వయమును, గోగతమైన గుణద్వయమును వేఱు వేఱుగా ప్రశంసించినది. అగ్ని లేకుండ యజ్ఞము ప్రవృత్తము కాదు కనుక అగ్ని యజ్ఞముగఁ జెప్పఁబడెను. అటువంటి అగ్నికి ప్రథమమున హవిస్సు నొసఁగుటచే యాగకర్త అధియందే యాగమునకు సమృద్ధిని ధరించినవాఁ డగును. అగ్ని అగ్నిదేవతాకము, ఇంద్రదేవతాకమును అగు రెండు కర్మలు చెప్పఁబడినవి. ఆగ్నేయ కర్మయందు అష్టాకపాల పురోడాశ ద్రవ్యము. ఐంద్రకర్మయందు దధి ద్రవ్యము. ఈ దధి హవిస్సు, పురోడాశ హవిస్సు అను హవిర్ద్వయము ప్రశంసించఁబడినది. ఇంద్రియసేచన సమర్థము, బరువు మోయునది యగు ఎద్దు దక్షిణాగాఁ జెప్పఁబడినది. గోగతమైన ఇంద్రియ సేచన సామర్థ్యము, భారవాహిత్వము అను గుణద్వయము ప్రశంసించఁబడినవి.

27. మంత్రము : యావతీర్వై ప్రజా ఓషధీనా మహుతానా మశ్నన్ । తాఃపరాభవన్ ।

అర్థము : అహుతానామ్=హుతము కానట్టి, ఓషధీనామ్=ఓషధుల సంబంధములైన, యావతీఃవై=ఎన్నిండినచో, ప్రజాఃప్రజలు, అశ్నన్=భుజించిరో, తాఃఆ తినిన ప్రజలు, పరాభవన్=పరాభూతులైరి.

తాత్పర్యము : పూర్వోక్తమైన కర్మయందు హవిర్ద్వయము, దక్షిణా ద్వయము వినఁబడుచున్నను, కర్మైకత్వము సిద్ధించుటచే సంఘరూపమైన ఆగ్రయణతను విధించుటచే శ్రుతి ప్రస్తుతించుచున్నది. హుతము కాని ఓషధుల సంబంధములైన వానిని తినిన ప్రజలు పరాభూతులైరి.

28. మంత్రము : ఆగ్రయణం భవతి హుతాద్యాయ । యజమానస్యాపరాభావాయ (౯) ।

అర్థము : హుతాద్యాయ=హుతమును భుజించుటచే, ఆగ్రయణమ్=దేవతా సంఘరూపమైన ఆగ్రయణ కర్మ, భవతి=అనుష్ఠేయము కావలెను. యత్=ఈ అనుష్ఠానము, యజమానస్య=యజమానునియొక్క, అపరాభావాయ=పరాభావము లేకుండుటచే, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : హుతమును భక్షించుటచే దేవతా సంఘ రూపమైన ఆగ్రయణ కర్మను అనుష్ఠించవలెను. ఈ అనుష్ఠానముచే యజమానునకు పరాభావము లేకుండుట సిద్ధించును. ఈ బ్రాహ్మణము ఆగ్రయణ కర్మ విధాయకము.

29. మంత్రము : దేవా వా ఓషధీష్వాజిమయుఃతా ఇన్ద్రాగ్నీ ఉదజయతామ్ । తావేతైరైన్ద్రాగ్నం ద్వాదశకపాలం నిరవృఞ్జతామ్ । యదైన్ద్రాగ్నో భవత్యుజ్జిత్యై ।

అర్థము : దేవాఃదేవతలు, ఓషధీషుఓషధులందు, ఆజిమ్=ఆజిని, అయుఃపొందిరి. తాఃఆ ఓషధులను, ఐన్ద్రాగ్నీ=ఇంద్రాగ్నులు, ఉదజయతామ్=జయించిరి. తౌ=ఆ యింద్రాగ్నులు, ఏతమ్ ఐన్ద్రాగ్నమ్=ఇంద్రాగ్నులు దేవతలుగాఁ గలదియు, ద్వాదశకపాలమ్=పండ్రెండు కపాలములందు సంస్కృతమైన పురోడాశమును, నిరవృఞ్జతామ్=మిక్కిలిగ వరించిరి. ఐన్ద్రాగ్నఃభవతియత్=ఐంద్రాగ్న కర్మ అనుష్ఠింపఁబడిన దైనచో, తత్=ఆ అనుష్ఠానము, ఉజ్జిత్యై=జయమునకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : పూర్వోక్త దేవతా సంఘమునందుఁ గల ఐంద్రాగ్న కర్మకు శ్రుతి ఇచట జయహేతుత్వమును చూపుచున్నది. దేవతలు ఓషధులందు ఆజిని పొందిరి. ఆ ఓషధులను ఇంద్రాగ్నులు జయించిరి. ఆ యింద్రాగ్నులు ఐంద్రాగ్నమగు ద్వాదశ కపాల పురోడాశమును వరించిరి. (కోరిరి). ఐంద్రాగ్న కర్మ జయ హేతు వగుచున్నది.

30. మంత్రము : ద్వాదశకపాలో భవతి । ద్వాదశ మాసాఃసంవత్సరఃసంవత్సరేణైవాస్మా అన్న మవరున్ధే ।

అర్థము : ద్వాదశకపాలఃభవతి=ఇంద్రాగ్నులు దేవతలుగాఁ గల పురోడాశము ద్వాదశ కపాల సంస్కృతము అగుచున్నది. ద్వాదశమాసాఃపండ్రెండు మాసములు, సంవత్సరఃఒక సంవత్సరము. సంవత్సరేణైవ=సంవత్సర కాల పర్యంతము, అస్మై=ఈ యజమానునికొఱకు, అన్నమ్=అన్నమును, అవరున్ధే=అధ్వర్యుఁడు పొందుచున్నాఁడు.

తాత్పర్యము : మాససామాన్యముచే కపాల సంఖ్య యిచట ప్రశంసించఁబడుచున్నది. ఐంద్రాగ్న కర్మ ద్వాదశ కపాల పురోడాశము కలదగుచున్నది. పండ్రెండు మాసములు ఒక సంవత్సరము. ఈ కర్మయందు ద్వాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేసిన అధ్వర్యుఁడు ద్వాదశ మాస సామ్యముచే సంవత్సర పర్యంతము ఈ యజమానునికొఱకు అన్నమును పొందును.

31. మంత్రము : వైశ్వదేవ శ్చరు ర్భవతి । వైశ్వదేవం వా అన్నమ్ । అన్న మేవాస్మై స్వదయతి (౧౦) ।

అర్థము : వైశ్వదేవః=విశ్వేదేవ దేవతాకమైన, చరుః=చరు పురోడాశము, భవతి=నిర్వాపము చేయఁబడిన దగుచున్నది. అన్నమ్=అన్నము, వైశ్వదేవం వై=విశ్వేదేవ దేవతాక మైనదియే. అస్మై=ఈ యజమానునికొఱకు, అన్నమేవ=అన్నమునే, స్వదయతి=వైశ్వదేవ చరు హవిస్సు రుచిమంతముగాఁ జేయుచున్నది.

తాత్పర్యము : వైశ్వదేవమైన అన్నము రుచిహేతువని యిచట శ్రుతి చెప్పుచున్నది. తాత్పర్యము స్పష్టము.

32. మంత్రము : ప్రథమజో వత్సో దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : ప్రథమజాః=ప్రథమమున పుట్టినదైన, వత్సః=దూడ, దక్షిణా=వైశ్వదేవ చరు హవిష్కర్మయందు దక్షిణ. ఏషః=ఈ వత్సము, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ప్రథమమున జన్మించిన వత్సము జనిష్యమాణ వత్సాపేక్షచే సమృద్ధి హేతువని యీ శ్రుతి చెప్పుచున్నది. తాత్పర్యము స్పష్టము.

33. మంత్రము : సౌమ్యగ్ం శ్యామాకం చరుం నిర్వపతి। సోమో వా అకృష్టపచ్యస్య రాజా। అకృష్టపచ్యమేవాస్మై స్వదయతి।

అర్థము : సౌమ్యమ్=సోమ దేవతాకమును, శ్యామాకమ్=శ్యామాక (చామ) ధాన్య సంబంధియునగు, చరుమ్=చరు పురోడాశ రూపమగు హవిస్సును, నిర్వపతి=నిర్వాపము చేయుచున్నాఁడు. సోమః వై=సోమ దేవుఁడి, అకృష్టపచ్యస్య=దున్నకయే పండిన ధాన్యమునకు, రాజా=రాజు. అస్మై=ఈ యజమానునికొఱకు, అకృష్టపచ్యమేవ=దున్నకయే పండిన ధాన్యమునే, స్వదయతి=రుచికర మగుచున్నది.

తాత్పర్యము : తృతీయ హవిస్సును సోమదేవుఁడు స్వీకరించుటకు కారణమును ఈ శ్రుతి చెప్పుచున్నది. చామ (శ్యామాక) అకృష్టపచ్యము. దానికి సోముఁడు రాజు. కనుక ఆ శ్యామాక చరుహవిస్సు సోమదేవున కర్పించఁబడినది. ఆ విధమున సోమునకు శ్యామాక చరు హవిస్సు నొసఁగిన యజమానునికొఱకు ఆ అకృష్టపచ్యము ఈ యజమానునకు రుచికరమగుచున్నది. 31, 32, 33 మంత్రములలో వరుసగా ద్వాదశ కపాల పురోడాశము, వైశ్వదేవ చరువు, సౌమ్య చరువు అను మూఁడు హవిస్సులు చెప్పఁబడినవి. ఐంద్రాగ్న, వైశ్వదేవ, సౌమ్యములగు మూఁడు హవిస్సులతోఁ గూడిన ఆగ్రయణ రూప యాగ మంతయు నొక్కటియే.

34. మంత్రము : వాసో దక్షిణా। సౌమ్యగ్ం హి దేవతయా వాసః సమృద్ధ్యై।

అర్థము : వాసః=వస్త్రము, దక్షిణా=సౌమ్య చరు హవిష్కర్మయందు దక్షిణ. దేవతయా=దేవతచే, సౌమ్యం వాసః=సోమ సంబంధియగు వస్త్రము, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ప్రతిగ్రహ మంత్రమునందు "సోమాయ వాసః" అను శ్రుతిని అభిసంధానము చేసి దక్షిణ యిచట ప్రశంసించఁబడినది. తాత్పర్యము స్పష్టము.

35. మంత్రము : సరస్వత్యై చరుం నిర్వపతి। సరస్వతే చరుమ్। మిథున మేవావరున్ధే। మిథునౌ గావౌ దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : సరస్వత్యై=సరస్వతీ దేవతకొఱకు, చరుమ్=చరు హవిస్సును, నిర్వపతి=యజమానుఁడు నిర్వాపము చేయుచున్నాఁడు. సరస్వతే=సరస్వద్దేవతకొఱకు, చరుమ్, నిర్వపతి. మిథునమేవ=మిథునమునే, అవరున్ధే=యజమానుఁడు పొందుచున్నాఁడు. మిథునౌ గావౌ దక్షిణా=మిథునములైన గోవుల దక్షిణ, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి సరస్వతి సరస్వద్దేవతలను, చరు హవిస్సును, మిథున దక్షిణను సమృద్ధి హేతువులుగా ప్రశంసించినది. యజమానుఁడు సరస్వతి సరస్వద్దేవతలకు చరు హవిస్సు నొసఁగి గోమిథునమును దక్షిణగా నిచ్చుటవలన మిథునమును పొందుచున్నాఁడు సమృద్ధిమంతుఁడు నగుచున్నాఁడు.

36. మంత్రము : ఏతి వా ఏష యజ్ఞముఖాద్యద్ధ్యాగ్నేః। యో ఽగ్నేర్దేవతాయా ఏతి।

అర్థము : యః=ఏ పురుషుఁడు, అగ్నేః దేవతాయాః=అగ్నిదేవతనుండి, ఏతి=వేఱు అగుచున్నాఁడో, ఏషః=అట్టి యీ పురుషుఁడు, యజ్ఞముఖాత్ వై=యజ్ఞప్రారంభమునుండియే, ఋద్ధ్యాగ్నేః=యజ్ఞసమాప్తినుండియే, ఏతి=వేఱు అగుచున్నాఁడు.

తాత్పర్యము : అగ్నిదేవతనుండి తొలఁగిన పురుషుఁడు యజ్ఞప్రారంభమునుండి, యజ్ఞసమాప్తినుండియు తొలఁగును. అగ్ని అష్టత్వ సంఖ్య కలవాఁడని ఇఁకముందు చెప్పఁబడును. ఆ అష్టత్వ సంఖ్యనుండి తొలఁగుటయే అగ్ని సమీపమునుండి తొలఁగుటయని యర్థము. పూర్వోక్త ద్రవ్య దేవతా సంబంధములు ఎనిమిదికంటె అధికముగా నుండుటవలన, ఈ చెప్పఁబడిన యాగములు కూడ అధికము అనెడి భ్రమను నివారించుటకై అష్టసంఖ్యను విధించుటకై ఇచట ప్రస్తుతి చేయఁబడినది.

37. మంత్రము : అష్టావేతాని హవీగ్ంషి భవన్తి। అష్టాక్షరా గాయత్రీ। గాయత్రో ఽగ్నిః। తేనైవ యజ్ఞముఖాద్యద్ధ్యాగ్నేర్దేవతాయై నైతి (౧౧), ఇతి।

ఈయుర్నిరవదయతే ఽజుష్టాభ్యాం జుహోత్యనుమతి ర్దేవతా నిర్వపతి వహ్నీ దక్షిణా యద్వైష్ణవం దధ్యపరాభావాయ స్వదయతి గావౌ దక్షిణా సమృద్ధ్యై షట్చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే షష్ఠ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ౧ ॥

అర్థము : ఏతాని హవీంషి=ఈ పూర్వోక్తములైన హవిర్భవ్య వాచ్యములైన కర్మలు, అష్టౌ భవన్తి=ఎనిమిది కావలెను. గాయత్రీ=గాయత్రి, అష్టాక్షరా=(ఒక్కొక్క పాదమునందు) ఎనిమిది అక్షరములు కలది. అగ్నిః=అగ్ని, గాయత్రః=గాయత్రి సంబంధి. తేనైవ=అ హవిర్భవ్య వాచ్యములైన కర్మలయొక్క అష్టత్వ సంఖ్యచేతనే, యజమానఃయజమానుఁడు, యజ్ఞముఖాత్=యజ్ఞప్రారంభమునుండి, ఋద్ధ్యాగ్నేః=యజ్ఞసమాప్తినుండి, అగ్నేః దేవతాయై (యాః)=అగ్ని దేవతనుండియు, నైతి=తొలఁగి పోవుట లేదు.

తాత్పర్యము : ఇచట పూర్వోక్త హవిర్భవ్య వాచ్య కర్మలకు అష్టత్వ సంఖ్య విధించఁబడుచున్నది. ఈ పూర్వోక్తములైన అనుమత యైన్ద్రాది కర్మలు ఎనిమిది కావలెను. గాయత్రి ఎనిమిది అక్షరములు కలది. అగ్ని గాయత్రి సంబంధి. గాయత్రి అగ్నియు ప్రజాపతి నుండి పుట్టుటచే ఈ యుభయుల సంబంధము సహోత్పన్నత్వ లక్షణ మైనది. ఆ అష్టత్వ సంఖ్యచేతనే యజమానుఁడు యజ్ఞప్రారంభమునుండి, యజ్ఞ సమాప్తినుండి, అగ్నినుండియు తొలఁగి పోఁడు. అనఁగా కర్మల సంఖ్య ఎనిమిది. గాయత్రి సంబంధము కల అగ్ని అష్టత్వ సంఖ్యాకుఁడు యజమానుఁడు యజ్ఞముఖాదులనుండి తొలఁగి పోఁడని యర్థము.

రాజసూయ యాగము చేయుటకు ముందుగా ఒక దినమున అనుమతి, దేవతాకము, నైర్ఋతి దేవతాకమునైన ఒక యాగమును చేయవలెనని చెప్పఁబడినది. ఆ అదిత్యాదులైన ఏడు యాగములందు ఏ యే దేవతల నుద్దేశించి యెంతెంత పురోడాశము నీయవలెనో, దేనిని దక్షిగా నొసఁగవలెనో ఈ ముఖ్యబ్రాహ్మణమందు, ఈ అనుబ్రహ్మణ ప్రథమానువాకమునందును స్పష్టీకరించఁబడినది. వీనిలో అగ్నేయైంద్ర దేవతాకములైన హవిస్సులతోఁ గూడిన ఒకే యాగము. ఇట్లే ఐంద్రాగ్న వైశ్వదేవ సౌమ్యములగు హవిస్సుల మూఁడింటితోఁ గూడిన యాగమొక్కటియే. ఇట్లు విభజించినచో ఇందు పేర్కొనఁబడిన ఆనుమత నైర్ఋత యాగములో కలసి ఆదిత్యాది యాగములు ఎనిమిదియేయని స్పష్ట మగుచున్నది. కనుకనే ''సహైవాఽనుమతే నాష్టౌ యాగాఃప్రథమ ఈరితాఃఁ'' అని సాయణాచార్యులు వినియోగసంగ్రహమందు పేర్కొనిరి.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే షష్ఠ ప్రపాఠకే

ద్వితీయోఽనువాకఃఁ

1. మంత్రము : వైశ్వదేవేన వై ప్రజాపతిఃప్రజా అసృజత। తాఃసృష్టా నప్రాజాయన్త। సోఽగ్నిరకామయత। అహమిమాఃప్రజనయేయమితి। స ప్రజాపతయే శుచమదధాత్। సోఽశోచత్ప్రజా మిచ్ఛమానఃఁ। తస్మాద్యం చప్రజా భునక్తి యం చన। తావుభౌ శోచతఃప్రజా మిచ్ఛమానౌ। తాస్యగ్నిమప్యసృజత్। తా అగ్నిరధ్యైత్(ం)। సోమో రేతోఽదధాత్। సవితా ప్రాజనయత్। సరస్వతీ వాచమదధాత్। పూషాఽపోషయత్। తే వా ఏతే త్రిఃసంవత్సరస్య ప్రయుజ్యన్తే। యే దేవాఃపుష్టిపతయఃఁ। సంవత్సరో వై ప్రజాపతిఃసంవత్సరేణైవాస్మై ప్రజాఃప్రాజనయత్।

అవతారిక : ప్రథమానువాకమునందు ప్రాయణీయాహస్సునకు అనంతర కర్తవ్యములైన ఆనుమతాది యాగములు చెప్పఁబడినవి. ఈ ద్వితీయానువాకమందు చాతుర్మాస్యములందు ప్రథమ పర్వరూపమైన హవిరుష్టకము సంహితలోని ముఖ్యబ్రాహ్మణమునందు విధించఁబడినది. ఆ హవిరుష్టకము ఈ అనుబ్రాహ్మణమునందు ప్రశంసించఁబడుచున్నది.

అర్థము : వైశ్వదేవేన వై=వైశ్వదేవ కర్మచేతనే, ప్రజాపతిఃప్రజాపతి, ప్రజాఃప్రజలను, అసృజత=సృజించెను. సృష్టాఃసృజించఁబడిన, తాఃఆ ప్రజలు, న ప్రాజాయన్త=సంతానమునుపుట్టించుకొనలేకపోయిరి. 'అహమ్=నేను, ఇమాఃఁసంతాన రూప ప్రజలను, ప్రజనయేయమ్=పుట్టింతునని', సఃఅగ్నిఃఆ అగ్ని, అకామయత=కోరుకొనెను. సఃఆ అగ్ని, ప్రజాపతయేప్రజాపతికొఱకు, శుచమ్=శోకమును, అదధాత్=పుట్టించెను. సఃఆ ప్రజాపతి, ప్రజామ్=పౌత్రరూప ప్రజను, ఇచ్ఛమానఃకోరుచున్నవాఁడై, అశోచత్=శోకించెను. తస్మాత్=ఆ కారణమువలన, యం చ=ఏ తండ్రిని, ప్రజా=పుత్రరూప ప్రజ, భునక్తి=పాలించుచున్నదో, యం చ=అపత్యరహితుఁడైన ఏ తండ్రిని, న భునక్తి=పుట్టని పుత్ర రూప ప్రజ పాలించుట లేదో, తౌ ఉభౌ=ఆ ఉభయులు, ప్రజామ్=పుత్ర రూపమును పౌత్ర రూపమునైన ప్రజను, ఇచ్ఛమానౌ=కోరుచున్నవారై, శోచతఃశోకించుచున్నారు.

తాసు=ప్రజాపతిచే సృజించఁబడిన ఆ ప్రజలలో,అగ్నిమపి=అగ్నిని కూడ, అసృజత్=సంతానమును పుట్టించుటకై ప్రజాపతి అనుమతించెను. అగ్నిఃఅనుజ్ఞాతుఁడైన అగ్ని, తాఃఆ ప్రజలను, అధ్యైత్=మిథునభావమునఁ గలసికొనెను. సోమఃసోమ దేవుఁడు, రేతఃఆగ్నేయ రేతస్సును, అదధాత్=ఆ ప్రజలందు గర్భభావమున ధరింపఁజేసెను. సవితా=సవిత, ప్రాజనయత్=సంతానమునుపుట్టించెను. సరస్వతిఃసరస్వతి, వాచమ్=వాక్కును, అదధాత్=స్థాపించెను. పూషా=పూష దేవుఁడు, అపోషయత్=వృద్ధిపఱచెను. యే దేవాఃఅగ్ని సోమాదులైన దేవతలు, పుష్టిపతయఃఁఅపత్య పోషులు, అపత్యపాలకులును, భవన్తిఅగుచున్నారో, తే ఏతేవై= ఆ యీ అగ్న్యాదులు, పూషాంతులునైన అయిదుగురు దేవతలు, సంవత్సరస్యసంవత్సరముయొక్క, మధ్యేమధ్యమున, త్రిఃమూఁడు వారులు, ప్రయుజ్యన్తేప్రయోగించఁబడుచున్నారు. సంవత్సరోవైప్రయోగత్రయ కాలమైన సంవత్సరమే, ప్రజాపతిఃప్రజాపతి స్వరూపము. (అతఃఈ కారణమువలన, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) సంవత్సరేణైవప్రజాపతి రూపమును, ప్రయోగత్రయ యుక్తమునైన సంవత్సరముచేతనే, అస్మైఈ అనుష్ఠాతకొఱకు, ప్రజాఃప్రజలను, ప్రాజనయత్ఉత్పాదింపఁజేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : ఆ వైశ్వదేవ కర్మయందు ప్రథమమున అనుష్ఠేయములైన అగ్నేయాదులగు పంచ హవిస్సులను శ్రుతి యిచట ఉపాఖ్యా రూపమున ప్రశంసించుచున్నది. పూర్వము ప్రజాపతి ప్రజాకాముఁడై వైశ్వదేవ మనెడి కర్మ ననుష్ఠించి తత్ప్రభావముచేత ప్రజలను సృష్టించెను. సృష్టించఁబడిన ఆ ప్రజలు తాము సంతానమును పుట్టించుకొనలేకపోయిరి. అప్పుడు ప్రజాపతి సృష్టియందుఁ గల అగ్ని 'ఈ సంతాన రహితులైన ప్రజలు ఏమిటి? నేను ఈ ప్రజలను సంతానోత్పాదకులనుగా చేయఁగలను.' అని మనమునందు తలఁపుకొనినవాఁడై ప్రజలను సృష్టించిన ప్రజాపతికి శోకమును పుట్టించెను. ప్రజాపతి సృష్టులైన ప్రజలయొక్క అపత్యాభావమును అపత్యోత్పాదన కామియైన అగ్ని స్మరింపఁజేయుటవలన ప్రజాపతియందు వహ్ని శోకోత్పాదకుఁడని చెప్పఁబడుచున్నాఁడు. ఆ యగ్ని ప్రజాపతికి శోకమును కలిగించి తనకు సంతానమును లేకుండుటచే సంతాన రూప ప్రజను కోరుచున్నవాఁడై శోకించెను. పుత్రవంతుఁడైన ప్రజాపతి పౌత్రులను కోరుచు శోకించుటవలనను, పుత్రాభావమువలన అగ్ని శోకించుటవలనను, లోకమునందు కూడ ఏ తండ్రినిపుట్టిన పుత్రులును ప్రజలు పోషించుచున్నారో, సంతానము లేని ఎవనిని పుట్టని ప్రజలు పోషించుట లేదో, ఆ ఉభయులును పౌత్రరూపులును, పుత్రరూపులును ప్రజలను కోరుచున్నవారై తదభావమువలన శోకించుచున్నారు.

ప్రజాపతి ఆ ప్రజలయందు సంతానమును పుట్టింపఁజేయుటకై అగ్నిని అనుమతించెను. అనుజ్ఞాతుఁడైన ఆ యగ్ని ఆ ప్రజలను మిథునభావముచే కలసికొనెను. అనంతరము సోముఁడు ఆగ్నేయమైన రేతస్సును ఆ ప్రజలయందు గర్భభావమున ధరింపఁజేసెను. పిమ్మట సవిత్ర దేవుఁడు ప్రసవ కాలమున ప్రజలను పుట్టింపఁజేసెను. తదుపరి పుట్టిన ఆ సంతానమునందు సరస్వతి మాటలాడుటకు అభ్యాసము చేయించెను. అటు పిమ్మట సంభాషించుచున్న వారిని పూష దేవుఁడు వృద్ధి నొందించెను. వైశ్వదేవ వరుణప్రఘాస, సాకమేధములనెడి పర్వములందు సంచారితులగుటవలన అపత్య పోషులు, అపత్య పాలకులునైన ఈ అగ్న్యాది దేవతలు ఐదుగురు సంవత్సర మధ్యమున చాతుర్మాస్యములలోని మూఁడు మారులు ప్రయోగించఁబడుచున్నారు. ఆ యీ ప్రయోగ త్రయ కాలమైన సంవత్సరమే ప్రజాపతి స్వరూపము. ఈ కారణమువలన అధ్వర్యుఁడు ప్రజాపతి రూపమును, ప్రయోగ త్రయ యుక్తమునగు సంవత్సరముచేతనే అనుష్ఠితమైన ప్రజలను పుట్టించినవాఁ డగుచున్నాఁడు.

2. మంత్రము : తాఁ ప్రజా జాతా మరుతో ఽభ్యన్ । అస్మానపి ప్రాయుక్షతేతి (౨) । స ఏతం ప్రజాపతిర్మారుతꣳ సప్తకపాలం మహ్యతి । తం నిరవపత్ । తతో వై ప్రజాభ్యో ఽకల్పత । యన్మారుతో నిరుప్యతే । యజ్ఞస్య క్లృప్త్యై । ప్రజానా మఘూతాయ ।

అర్థము : జాతాఃపుట్టిన, తాఃప్రజాఃఆ ప్రజలను, మరుతఃమరుద్దేవతలు, 'అస్మానపిమమ్ముంగూడ, న ప్రాయుక్షత ఇతి ప్రయోగించరైరి' అని, అభ్యన్ఽసంహరించిరి. సఃప్రజాపతిఃఆ ప్రజాపతి, ఏతమ్ఽతమ్, మారుతమ్మరుద్దేవతాకమును, సప్తకపాలమ్ఽఏడు కపాలములందు సంస్కృతమునైన పురోడాశమును, అహ్యత్ఽయజ్ఞసమాప్తి సాధనముగ చూచెను. తమ్ఽఆ పురోడాశమును, నిరవపత్ఽనిర్వాపముచేసెను. తతఃతైఽఆ పురోడాశ నిర్వాపమువలననే, ప్రజాభ్యఃప్రజల (రక్షణము) కొఱకు, అకల్పతసమర్థఁడాయెను; మారుతఃమరుద్దేవతాక పురోడాశము, నిరుప్యతే యత్ఽనిర్వాపము చేయఁబడుచున్నచో, (సఃఆ పురోడాశ నిర్వాపము,) యజ్ఞస్యయజ్ఞముయొక్క, క్లృప్త్యైసంపూర్తికొఱకు, ప్రజానామ్ఽప్రజలయొక్క, అఘూతాయఅపాయము లేకుండుటకొఱకు, భవతిఅగుచున్నది.

తాత్పర్యము : శ్రుతి ఇంతవఱకు అయిదు యాగములను ప్రశంసించి, యిచట షష్ఠ యాగమును ప్రశంసించుచున్నది. మరుద్దేవతలు తమ్ము ఈ వైశ్వదేవ కర్మయందు ప్రజలు ప్రయోగించలేదనెడి అభిప్రాయముతో ఆ పుట్టిన ప్రజలను సంహరించిరి. అప్పుడు ఆ ప్రజాపతి మరుద్దేవతాకమును, సప్తకపాలమునైన పురోడాశమును ప్రజారక్షణ సాధనముగా కనుగొని ఆ పురోడాశమును నిర్వాపము చేసెను. ఆ పురోడాశ నిర్వాపమువలననే ప్రజాపతి ప్రజల రక్షణమునకై సమర్థుఁడాయెను. కనుక మరుద్దేవతాక పురోడాశ నిర్వాపము యజ్ఞసమాప్తికి, ప్రజల రక్షణమునకు సమర్థ మగును.

3. మంత్రము : సప్తక్రపాలో భవతి । సప్తగణా వై మరుతః । గణశ ఏవాస్మై విశం కల్పయతి ।

అర్థము : సప్తకపాలఃమరుద్దేవతాక పురోడాశము సప్తకపాలం సంస్కృత మగుచున్నది. మరుతఃమరుద్దేవతలు, సప్తగణాఃవైసప్తగణములే. గణశఃఏవసప్తగణములవలననే, అస్మైఈ యజమానునికొఱకు, విశమ్ప్రజను, కల్పయతిసంపాదించుచున్నాఁడు.

తాత్పర్యము : శ్రుతి యిచట కపాలసంఖ్యను ప్రశంసించుచున్నది. వీడుగురి సమూహము ఒక్కొక్క మరుద్గణము. అట్టి మరుద్గణములు సప్తసంఖ్యాకములు. అందువలన ఈ ప్రజాపతి ఆ విధముగ సప్తసంఖ్యచేతనే ఈ యజమానునకు బహుగణ రూప ప్రజను సంపాదించును.

4. మంత్రము : స ప్రజాపతి రశోచత్ (౩) । యాఃపూర్వాఃప్రజా అస్సృక్షి । మరుతస్తా అవధిషుఃకథ మపరాఃసృజేయేతి । తస్య శుష్మ ఆణ్డం భూతం నిరవర్తత । తద్వ్యదహరత్ । తదపాసయత్ । తత్రాజాయత । ఆణ్డస్య వా ఏతద్రూపమ్ । యదామిక్షా । యద్వ్యూధ్వరతి (౪) । ప్రజా ఏవ తద్యజమానఃపోషయతి ।

అర్థము : సఃప్రజాపతిఃఆ ప్రజాపతి, యాఃపూర్వాఃప్రజాఃఏపూర్వ ప్రజలను, అస్సృక్షిసృజించెనో, మరుతఃమరుద్దేవతలు, తాఃఆ ప్రజలను, అవధిషుఃచంపిరి. అపరాఃఇతరులను, కథం సృజేయ?ఎట్లు సృజింతును?, ఇతిఅని, అశోచత్శోకించెను. తస్యఆ ప్రజాపతియొక్క, శుష్మఃబలము, ఆణ్డం భూతమ్పిండాకారమై, నిరవర్తతనిర్గతమైనది. తత్దానిని, వ్యదహరత్విభజించి యెత్తెను. తత్దానిని, అపాసయత్పోషించెను. తత్దానిని, ప్రాజాయతప్రజా రూపమున పుట్టించెను. ఆమిక్షా యత్కీరపిండ రూపమైన ఆమిక్ష యేది కలదో, ఏతత్ఇది, ఆణ్డస్య రూపం వైఅండ రూపమే. వ్యూధ్వరతి యత్దానిని ఉద్ధరించినచో, యజమానుఁడు, తత్అప్పుడు, ప్రజాఃఏవప్రజలనే, పోషయతిపోషించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : శ్రుతి యిచట సప్తమ యాగమునందలి ఆమిక్షా రూప ద్రవ్యమును ప్రశంసించుచున్నది. 'నేను సృష్టించిన ప్రజలను మరుద్దేవతలు చంపిరి. ఇఁక ఇతర ప్రజల నెట్లు సృజింతును?' అని ప్రజాపతి శోకించెను. అప్పు డా ప్రజాపతియొక్క బలము పిండాకారమును పొంది అతనినుండి బయలువెడలెను. ప్రజాపతి ఆ పిండమును విభజించి ఉద్ధరించెను. ఉద్ధరించియు, పోషించి ప్రజారూపమున పుట్టించెను. కీరపిండ రూపమైన ఆమిక్ష అండ రూప మగుటవలన ఆ ఆమిక్షను ఉద్ధరించుటచే ప్రజాపతివలె యజమానుఁడు ప్రజలను పోషించినవాఁ డగును. ఈ అర్థవాదముచేత అపూర్వార్థ మగుటవలన 'ఆమిక్షను ఉద్ధరించవలెను' అను విధి ఊహించఁ దగిన దగుచున్నది.

5. మంత్రము : వైశ్వదేవ్యామిక్షా భవతి । వైశ్వదేవ్యో వై ప్రజాఃప్రజా ఏవాస్మై ప్రజనయతి ।

అర్థము : ఆమిక్షాఆమిక్ష, వైశ్వదేవీఅనేక దేవతలు దేవతలుగాఁ గలది, భవతిఅగుచున్నది. ప్రజాఃప్రజలు, వైశ్వదేవ్యఃవైఅగ్న్యాద్యనేక దేవతల సంబంధులే. (ప్రజాపతిఃప్రజాపతి, అతఃఈ వైశ్వ దేవమువలన,) అస్మైఈ యజమానునికొఱకు, ప్రజాఃఏవప్రజలనే, ప్రజనయతిపూర్వముగ పుట్టించుచున్నాఁడు.

తాత్పర్యము : శ్రుతి యిచట సప్తమ యాగీయ దేవతను ప్రశంసించుచున్నది. ఆమిక్ష అను హవిర్ద్రవ్యము అనేక దేవతలు దేవతలుగాఁ గలది. ప్రజలును అగ్న్యాది బహుదేవతలచే పూర్వోక్త ప్రకారమున పుట్టించఁబడినవారే. కనుక ప్రజాపతి ఈ వైశ్వదేవ దేవతాక యాగమువలన ఈ యజమానునకు ప్రజలను ఉత్కర్షముగ పుట్టించును.

6. మంత్రము : వాజి॑న మా॒నయ॑తి । ప్ర॒జాస్వే॑వ ప్ర॒జాతా॑సు రే॒తోద॑ధాతి ।

అర్థము : వాజినమ్=క్షీరమునందలి నీరమును (నీటిని) ఆనయతి=విభజించి ఉద్ధరించఁబడిన ఆమిక్షా భాగములందు ఉంచవలెను. (అనేన=ఈ నీర సేచనముచే, యజమానః=యజమానుఁడు,) ప్రజాతాసు=ఉత్పన్నులైన, ప్రజాస్వేవ=ప్రజలయందే, రేతః=రేతస్సును, దధాతి=ధరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి విభజించి ఉద్ధరించఁబడిన ఆమిక్షా భాగములందు వాజిన సేచనమును విధించుచున్నది. వాజిన మనఁగా - క్షీరములోని నీరు. క్షీరమందు చధి నుంచుటచే ఘనీభూత మైన పదార్థము (క్షీరపిండము) ఆమిక్ష యనఁబడుచున్నది. అట్టి క్షీరపిండముయొక్క అవిర్భావము పూర్వార్థవాదమునందు నిరూపించఁబడినది. ఇందువలన ఆ క్షీరపిండమందు వాజిన మనెడి క్షీరగతమైన ఉదకమును చల్లవలెను. ఆ సేచనముచే ప్రకర్షముగ ఉద్భవించిన ప్రజలందు రేతస్సు ధారిత మగుచున్నది.

7. మంత్రము : ద్యావా॑పృథి॒వ్య ఏ॑కకపా॒ల భ॑వతి । ప్ర॒జా ఏ॑వ ప్ర॒జాతా॒ ద్యావా॑పృథి॒వీభ్యా॑ ము॒భయ॑తః । పరి॑గృహ్ణాతి ।

అర్థము : ద్యావాపృథివ్యః=ద్యావాపృథివీ దేవతలు దేవతలుగాఁ గలదియు, ఏకకపాలః=ఏకకపాల సంస్కృత పురోడాశము కలదియు, భవతి=అష్టమ యాగము అగుచున్నది. (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ యజమానుఁడు,) ప్రజాతాః=ప్రకర్షముగ ఉత్పన్నులైన, ప్రజాః=ప్రజలను, ద్యావాపృథివీభ్యామ్ ఉభయతః ఏవ=ద్యావాపృథివీ దేవతలైన ఉభయులనుండియే, పరిగృహ్ణాతి=అంతటను గ్రహించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : శ్రుతి యిచట అష్టమ యాగ దేవతను ప్రశంసించుచున్నది. అష్టమ యాగమునందు ద్యావా పృథివీ దేవతలు దేవతలుగా నున్నారు. ద్రవ్యము ఏకకపాల సంస్కృతపురోడాశము. కనుక యజమానుఁడు ప్రకర్షముగ ఉత్పన్నులైన ప్రజలను ద్యావాపృథివీ దేవతలనుండియే గ్రహించినవాఁ డగును.

8. మంత్రము : దే॒వాసు॑రాః సంయ॑త్తా ఆసన్ । సో॑ కామ్నీ॑ర॒బవీ॑త్ (౫) । మామ॒గ్రే కయ॑జత । మయా॒ ము॒ఖేనా॑సురా॒ జ్యే॑ష్ఠ్యమే॑తి । మాం ద్వి॒తీయ॑మితి॒ సో॑మో కబ్రవీత్ । మయా॑ రాజ్ఞా॒ జ్యే॑ష్ఠ్యమే॑తి । మాం తృ॒తీయ॑మితి॒ సవి॑తా । మయా॑ ప్ర॒సూతా॒ జ్యే॑ష్ఠ్యమే॑తి । మాం చ॒తుర్థ॑మితి॒ సర॑స్వతీ । ఇన్ద్రి॑యం వీ॒ర్యా॑ ధాస్యామీతి । మాం ప॒ఞ్చమ॑మితి॒ పూషా । మయా॑ ప్రతి॒ష్ఠయా॒ జ్యే॑ష్ఠ్యమే॑తి (౬) । తే కామ్నీ॒వా ము॒ఖేనా॑సురా నజయన్ । సో॑మేన రాజ్ఞా । సవి॒త్రా ప్ర॒సూతాః । సర॑స్వతీ॒న్ద్రి॑య మదధాత్ । పూషా ప్ర॑తి॒ష్ఠా కసీ॑త్ । తతో॑ వై దేవా॑ వ్యజయన్త । యదే॒తాని॑ హ॒వీగ్ం॑షి॒ నిరు॑ప్యన్తే॒ విజి॑త్యై । నోత్త॑రవేది ముప॑వపతి । ప॒శవో॑ వా ఉత్త॑రవేదిః । అ॒జాతా ఇ॑వ॒ హ్యే॑తర్హి॑ ప॒శవః (౭) ।

ఐది॑త్యోప॒ద్యు॒ద్ధర॑త్యబ్రవీ॒ త్ప్రతి॒ష్ఠయా॒ జ్యే॑ష్ఠ్యా॒యే॑త్యే॑తర్హి॑ ప॒శవః ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే షష్ఠ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

అర్థము : దేవాసురాః=దేవతలు, అసురులు, సంయత్తాః=యుద్ధసన్నద్ధులు, ఆసన్=అయిరి. 'మామ్=నన్ను, అగ్రే=ప్రథమమున, యజత=యజించుఁడు. మయా ముఖేన= నా ముఖమున (నన్ను ముందుంచుకొని), అసురాన్=అసురులను, జేష్యథ=జయించఁగలరు,' ఇతి=అని, సః అగ్నిః=ఆ యగ్ని, అబ్రవీత్=పలికెను. 'మామ్=నన్ను, ద్వితీయమ్ ఇతి=రెండవ వానినిగా, యజత=యజించుఁడు. మయా రాజ్ఞా=రాజైన నాచేత, జేష్యథేతి=అసురులను జయించఁగలరని' సోమః=సోముఁడు, అబ్రవీత్=పలికెను. 'మామ్=నన్ను, తృతీయమ్=మూఁడవవానినిగా, యజత=యజించుఁడు. మయా=నాచే, ప్రసూతాః=ప్రోత్సహింపఁబడినవారై, జేష్యథేతి=అసురులను జయించఁగలరని', సవితా=ప్రేరకుఁడైన సవిత్ర దేవుఁడు, అబ్రవీత్=పలికెను. 'మామ్=నన్ను, చతుర్థీమ్=నాల్గవదాననుగా, యజత్=యజించుఁడు. అహమ్=నేను, వః=మీకు, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, ధాస్యామీతి=ధరింపఁజేయఁగలనని', సరస్వతీ=సరస్వతి దేవి, అబ్రవీత్=పలికెను. 'మామ్=నన్ను, పఞ్చమమ్=అయిదవవానినిగా, యజత. మయా ప్రతిష్ఠయా=నా చేతనైన ప్రతిష్ఠచే, జేష్యథేతి', పూషా=పూషదేవుఁడు, అబ్రవీత్.

తే=ఆ దేవతలు, అగ్నినా ముఖేన=అగ్నిముఖమున (అగ్నిని ముందుంచుకొని), సోమేన రాజ్ఞా=సోముఁడు స్వామిగా, సవిత్రా=సవితచే, ప్రసూతాః=ప్రేరితులై, అసురాన్=అసురులను, అజయన్=జయించిరి. సరస్వతీ=సరస్వతి దేవి, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, అదధాత్=ఆ దేవతలందు స్థాపించెను. పూషా=పూష దేవుఁడు, ప్రతిష్ఠా=ప్రతిష్ఠగా, అసీత్=ఉండెను. తతఃవై=అకారణమువలననే, దేవాః=దేవతలు, వ్యజయన్త=పోషముగ జయించిరి. యేతాని హవీంషి=అగ్న్యాది దేవతాకములైన ఠఁ అయిదు హవిస్సులు, నిరుప్యన్తే యత్=నిర్వాపము చేయఁబడిన వైనచో, వీషః=ఈ హవిర్నిర్వాపము, విజిత్యై=పోష జయమునకై, భవతి=అగుచున్నది.

భాత్పర్యము : ఠఁ యనువాకమందలి ప్రథమ మంత్రమున చెప్పఁబడిన అగ్న్యాది పంచ దేవతల పాఠమున ప్రాప్తమైన క్రమమును శ్రుతి యిచట ప్రశంసించుచున్నది. లోకమునందు యుద్ధమునకై సన్నద్ధమైన సేనయందు కొందఱు శూరులైన భటులు పురోభాగమున యుద్ధము చేయుటకై పోవుచుందురు. ఇచట అగ్ని అటువంటివాఁడు. వారి యుద్ధమును చూచుటకై ఒకానొక రాజు స్వామిగా ఆ సమీపమున ఉండును. ఇచట సోముఁడు అట్టివాఁడు. కొందఱు దండహస్తులు వెనుక వైపున ఉండి ఆ యోధులను తిరిగి రాకుండుటకై ప్రోత్సహించుచుందురు. ఆ స్థానమున ఇచట సవిత యుండెను. ఇతరులు కొందఱు దుందుభ్యాది జయ ఘోషముచే యోధులకు ఉత్సాహమును కలుగఁజేయుచుందురు. ఇచట సరస్వతి అటువంటిది. మఱికొంత సేన యుద్ధము చేయుచున్న సేనకు వెనుక సహాయముగ నుండును. ఇచట పూష దేవుఁడు అటువంటివాఁడు. ఠఁ విధముగ ఆ పంచవిధ వ్యాపారములను అగ్న్యాదులు క్రమముగ స్వీకరించిరి కనుక దేవతలకు జయము కలిగినది. అందువలన ఇచటఁ గూడ పంచవిధ హవిస్సుల నిర్వాపము చేసినచో జయము కలుగును.

అర్థము : ఉత్తరవేదిం న ఉపవపతి=ఉత్తరవేది ఉపవపనీయము కాదు. ఉత్తరవేదిః=ఉత్తరవేది, పశు స్వరూపమే. ఏతర్హి=ఈ సమయమున, పశవః=పశువులు, అజాతాః ఇవ హి=ఉత్పన్నములు కానివంటివే కదా!

భాత్పర్యము : శాఖాంతరమున 'ఉపవపన్తి' అను వాక్యము కలదు. ఆ వాక్యముచే వైశ్వదేవాది చాతుర్మాస్య పర్వముల నాల్గింటియందు సాధారణముగ ఉత్తరవేద్యుపవాపము ప్రాప్తమైనది. వైశ్వదేవపర్వమునందు ఆ ఉపవాపమును ఠఁ అనుబ్రాహ్మణ మంత్రము నిషేధించుచున్నది. ఉత్తరవేది సమీపమున తదభిముఖముగ పశువులను కట్టుటవలన ఉత్తరవేది పశు స్వరూపముగ చెప్పఁబడినది. పూర్వము చెప్పఁబడినవిధముగ వైశ్వదేవము ప్రజాపతి సృష్టిసాధనమగుటవలన సృష్టింపవలసిన ప్రజలలో అంతర్భూతములైన పశువులకు ఉత్పత్తికాలము వైశ్వదేవానుష్ఠానానంతరమే కాని ఛన్దుడు కాదు. కనుక పశురూపమైన ఉత్తరవేది ఇచట ఉపవపనీయము కాదు.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే షష్ఠ ప్రపాఠకే

తృతీయోఽనువాకః

1. మంత్రము : త్రివృద్వర్షిర్భవతి । మాతా పితా పుత్రః । తదేవ తన్మిథునమ్ । ఉల్బం గర్భో జరాయు । తదేవ తన్మిథునమ్ ।

అవతారిక: ఈ అనుబ్రాహ్మణమందలి "వైశ్వదేవేన వై ప్రజాపతిః" అను ద్వితీ యానువాకముచేత అగ్నేయాదులైన ఎనిమిది హవిస్సులు ప్రశంసించఁబడినవి. ఇక ఈ తృతీయానువాకముచేత వైశ్వపర్వమునందలి విశేషాంగములు విధించఁబడు చున్నవి. అందు చోదక ప్రాప్తమైన బర్హిస్సునకు త్రైగుణ్యమును శ్రుతి ప్రథమమున విధించుచున్నది.

అర్థము : బర్హిః=బర్హిస్సు, త్రివృత్=మూఁడు వరుసలు కలది, భవతి=కావలెను. మాతా=తల్లి, పితా=తండ్రి, పుత్రః=పుత్రుఁడు, తదేవ=ఆ త్రయమే, తన్మిథునమ్=సార్థకమైన మిథునము. ఉల్బమ్=ఉల్బము, గర్భః=గర్భము, జరాయు=జరాయువు, తదేవ=ఆ త్రయమే, తన్మిథునమ్=సఫలమైన మిథునము.

తాత్పర్యము : వైశ్వదేవ పర్వమునందలి బర్హిస్సు మూఁడు వరుసలు కలదిగా ఉండవలెను. మాతా పిత్ర పుత్రుల త్రయము పుత్రునితో కూడియుండుటవలన ఆ మిథునము సార్థక మైనది. ఉల్బ గర్భ జరాయువుల త్రయము సారభూత గర్భముతో కూడియుండుటవలన ఆ త్రయము సఫల మైనది. ఉల్బ జరాయువులకు ద్విత్వ సామాన్యముచే మిథునత్వము సంపన్న మగుచున్నది. బర్హిస్సునకు త్రైగుణ్యము ఉండఁగా యథోక్త మిథున ద్వయ సామ్యము సంపన్న మగుచున్నది. ఉల్బము=గర్భపిండమును చుట్టుకొని క్రిందనుండు మావి. జరాయువు=గర్భపిండమును చుట్టుకొనియైన ఉండు మావి.

2. మంత్రము : త్రేధా బర్హిః సంనద్ధం భవతి । త్రయ ఇమే లోకాః । ఏష్వేవ లోకేషు ప్రతితిష్ఠతి ।

అర్థము : త్రేధా=మూఁడు వరుసలుగ, బర్హిః=బర్హిస్సు, సంనద్ధమ్=బాగుగ కట్టబడినదై ఉండవలెను. ఇమే లోకాః=ఈ భూరాది లోకములు, త్రయః=మూఁడు. ఏషు లోకేష్వేవ=ఈ భూరాది లోకములందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వము మూఁడు వరుసలుగా కూర్చఁబడిన దర్భముష్టులను మూఁడుగా బాగుగ కట్టవలెను. ఈ భూరాది లోకములు మూఁడు. ఈ విధముగ చేసిన యజమానుఁడు ఈ భూరాది ముల్లోకములందు ప్రతిష్ఠితుఁడగును.

3. మంత్రము : ఏకధా పునః సంనద్ధం భవతి । ఏక ఇవ హ్యయం లోకః (౧) । అస్మిన్నేవ తేన లోకే ప్రతితిష్ఠతి ।

అర్థము : పునః=మఱల, ఏకధా=ఒకటిగా, సంనద్ధం భవతి=బాగుగ కట్టబడినది కావలెను. అయం లోకః=ఈ భూలోకము, ఏకః ఇవ హి=ఒకటివలె నున్నది కదా! అస్మిన్నేవ లోకే=ఈ భూలోకమునందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వము మూఁడుగా వేఱు వేఱుగా కట్టఁబడిన దర్భముష్టులను మఱల కలిపి ఒకటిగా కట్టవలెను. ఈ భూలోకము ఒకటిగానే ఉన్నది కదా! కనుక ఈ విధముగఁ జేసిన యజమానుఁడు ఈ భూలోకమునందే ప్రతిష్ఠితుఁడగును. చోదక ప్రాప్తమైన బంధనమునకు పృథగ్బంధనమునే బాధ ప్రాప్తము కాఁగా ఇచట ప్రతిప్రసవ రూప విధి చేయఁబడినది.

4. మంత్రము : ప్రసువో భవన్తి । ప్రథమజామేవ పుష్టిమవరున్ధే ।

అర్థము : ప్రసువః భవన్తి=పూర్వోక్తములైన దర్భలు పుష్పములతో కూడినవై ఉండవలెను. (యజమానః=యజమానుఁడు,) ప్రథమజాం పుష్టిమేవ=ప్రథమమున కలిగిన పుష్టినే అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : చోదకముచే సామాన్యముగ ప్రాప్తములైన దర్భలకు పుష్పితత్వ రూప విశేషము ఇచట విధించఁబడుచున్నది. మైనచెప్పఁబడిన దర్భలు (బర్హిస్సు) పుష్పములు కలిగినవై ఉండవలెను. ఈ విధముగ యజమానుఁడు ప్రథమమున కలిగిన పుష్టిని పొందును.

5. మంత్రము : ప్రథమజో వత్సో దక్షిణా సమ్యద్ధ్యై ।

అర్థము : ప్రథమజః=ప్రథమమున పుట్టిన, వత్సః=దూడ, దక్షిణా=దక్షిణ, భవేత్=కావలెను. (ఇయమ్=ఈ దక్షిణ,) సమ్యద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ప్రథమమున పుట్టిన దూడను ఈ కర్మయందు దక్షిణగా ఈయవలెను. ఇట్టి దక్షిణ సమృద్ధికొఱ కగును.

6. మంత్రము : పృషదాజ్యం గృహ్యతి । పశవో వై పృషదాజ్యమ్ । పశూనేవావరున్ధే ।

అర్థము : పృషదాజ్యమ్=దధిమిశ్రమైన ఆజ్యమును, గృహ్యతి=అనూయాజార్థము తీసికొనవలెను. పృషదాజ్యమ్=పృషదాజ్యము, పశవః వై=పశు స్వరూపమే. (యజమానః=యజమానుఁడు,) పశూనేవ=పశువులనే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి అనుయాజ కర్మకొఱకు ద్రవ్యగ్రహణమును విధించుచున్నది. అనూయాజ కర్మకొఱకు దధిమిశ్రమైన ఆజ్యమును తీసికొనవలెను. పృషదాజ్యము పశుస్వరూపమే. కనుక పృషదాజ్యమును గ్రహించిన యజమానుఁడు పశువులనే పొందును.

7. మంత్రము : పఞ్చగృహీతం భవతి । పాఙ్క్తా హి పశవః ।

అర్థము : పఞ్చగృహీతం భవతి=పృషదాజ్యము ఐదు మారులు గ్రహించఁబడినది కావలెను. పశవః=పశువులు, పాఙ్క్తాః హి=పుచ్ఛ పాదములచే పంచత్వ సంఖ్య కలవి కదా!

తాత్పర్యము : పృషదాజ్య గ్రహణమందు సంఖ్య విధించఁబడుచున్నది. పూర్వవిహితమైన పృషదాజ్యమును అయిదు మారులు గ్రహించవలెను. పశువులు ఒక తోఁకను, నాలుగు పాదములను కలిగియుండుటచే పంచత్వ సంఖ్య కలవగుటవలన పంక్తిచ్ఛందస్సాధ్య మగుటచే వానికి పాంక్తత్వము (పంచత్వము) వీర్పడుచున్నది.

8. మంత్రము : బహురూపం భవతి (౨) । బహురూపా హి పశవః సమృద్ధ్యై ।

అర్థము : బహురూపం భవతి=పృషదాజ్యము బహురూప మగుచున్నది. పశవః బహురూపాః హి=పశువులు గో మహిషాది రూపమున బహురూపములు కలవి కదా! బహురూపం పృషదాజ్యమ్=బహురూపమైన పృషదాజ్యము, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి దధ్యాజ్య మిశ్రణమును ప్రశంసించుచున్నది. పృషదాజ్యమునందలి దధి బిందువులు, ఆజ్య బిందువులును అనేక రూపము లగుటవలన పృషదాజ్యము బహురూప మగుచున్నది. పశువులు గో మహిషాది రూపమున బహురూపములు. ఈ బహురూపత్వమైన దధ్యాజ్య మిశ్రణము సమృద్ధికొఱ కగును.

9. మంత్రము : అగ్నిం మన్థన్తి అగ్నిముఖా వై ప్రజాపతేః ప్రజా అసృజత । యదగ్నిం మన్థన్తి । అగ్నిముఖా ఏవ తత్ప్రజా యజమానః సృజతే ।

అర్థము : అగ్నిమ్=అగ్నిని, మన్థన్తి=మథించవలెను. ప్రజాపతేః=ప్రజాపతి, అగ్నిముఖాః ప్రజాః వై=అగ్ని ప్రథమముఁడుగాఁ గల ప్రజలనే అసృజత=సృజించెను. అగ్నిం మన్థన్తి యత్=అగ్నిని మథించినచో, తత్=అప్పుడు, యజమానః=యజమానుఁడు, అగ్నిముఖాః ప్రజాః ఏవ=అగ్ని ప్రథమముఁడుగాఁ గల ప్రజలనే, సృజతే=సృజించుకొనుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి హవిరాసాదనానంతరము, సామిధేనులకు పూర్వము మంథనమును విధించుచున్నది. హవిరాసాదనానంతరము అగ్నిమంథనముచేయవలెను. ప్రజాపతి ప్రథమమున అగ్నినిసృష్టించి, అనంతరము ప్రజలను సృజించెను. కనుక ఇట్టి యజమానుఁడు అగ్నిని పుట్టించి అనంతరము సంతాన రూప ప్రజలను పుట్టించుకొనినవాఁడగును.

10. మంత్రము : నవ ప్రయాజా ఇజ్యన్తే। నవానూయాజాః। అష్టా హవీగ్ంషి। ద్వావాఘారౌ। ద్వావాజ్యభాగౌ (3)। త్రిగ్ంశత్సంపద్యన్తే। త్రిగ్ంశదక్షరా విరాట్। అన్నం విరాట్। విరాజైవాన్నాద్య మవరున్ధే।

అర్థము : నవ ప్రయాజాః ఇజ్యన్తే=తొమ్మిది ప్రయాజ యాగములు చేయఁబడుచున్నవి. నవ అనూయాజాః ఇజ్యన్తే=తొమ్మిది అనూయాజ యాగములు చేయఁబడుచున్నవి. అష్టౌ హవీంషి=ఎనిమిది హవిస్సులు, ద్వౌ ఆఘారౌ=రెండు ఆఘారములు, ద్వౌ ఆజ్యభాగౌ=రెండు ఆజ్యభాగములు, హూయన్తే=హోమము చేయఁబడుచున్నవి. త్రిగ్ంశత్ సంపద్యన్తే=మొత్తము ముప్పది సంపన్నము లగుచున్నవి. విరాట్=విరాట్ఛందస్సు, త్రిగ్ంశదక్షరా=ముప్పది అక్షరములు కలది. అన్నమ్=అన్నము, విరాట్=విరాట్స్వరూపము. విరాజైవ=విరాట్టుచేతనే, అన్నమ్=అన్నమును, అవరున్ధే=(యజమానుఁడు) పొందుచున్నాఁడు.

తాత్పర్యము : శ్రుతి శాఖాంతరమున అభిహితమైన ప్రయాజానూయాజ సంఖ్యను మనమున నుంచుకొని, సాంగమైన కర్మను ప్రశంసించుచున్నది. తొమ్మిది ప్రయాజ యాగములు, తొమ్మిది అనూయాజ యాగములు, ఎనిమిది హవిస్సులు, రెండు ఆఘార హోమములు, రెండు ఆజ్యభాగ హోమములు చేయఁబడుచున్నవి. ఇవి యన్నియు కలసి ముప్పది యగుచున్నవి. పదేసి అక్షరములు కల మూఁడు పాదములు కల విరాట్ ఛందస్సు ముప్పది అక్షరములు కలది. అన్నము విరాట్స్వరూపము. కనుక ఇట్టి సాంగమైన కర్మను చేసిన యజమానుఁడు విరాట్టుచేతనే అన్నమును పొందును.

11. మంత్రము : యజమానో వా ఏకకపాలః। తేజ ఆజ్యమ్। యద్యేకకపాల ఆజ్య మానయతి। యజమానమేవ తేజసా సమర్ధయతి యజమానో వా ఏకకపాలః। పశవ ఆజ్యమ్ (4)। యదేకకపాల ఆజ్య మానయతి। యజమానమేవ పశుభిః సమర్ధయతి।

అర్థము : ఏకకపాలః=ఏక కపాలము, యజమానః వై=యజమాన స్వరూపమే, ఆజ్యమ్=ఆజ్యము, తేజః=తేజస్స్వరూపము. ఏకకపాలే=ఒక కపాలంబందు, ఆజ్యమ్=ఆజ్యమును, ఆనయతి యత్=పూరించి తెచ్చినచో, యజమానమేవ=యజమానునే, తేజసా=తేజస్సుచే, సమర్ధయతి=సమృద్ధునిగాఁ జేసినవాఁడగుచున్నాఁడు. ఏకకపాలః, యజమానః వై. ఆజ్యమ్=ఆజ్యము, పశవః=పశు స్వరూపము. ఏకకపాలే, ఆజ్యమ్, ఆనయతి యత్, యజమానమేవ=యజమానునే, పశుభిః=పశువులచే, సమర్ధయతి=సమృద్ధునిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : అలంకరణ కాలమందు ఆజ్యముచే ఏకకపాలమును పూరించవలెనని ఆపస్తంబ మహర్షి చెప్పినదానిని శ్రుతి రెండుగా ప్రశంసించి విధించుచున్నది. ఏకకపాలము యజమాన స్వరూపమే. ఆజ్యము తేజస్స్వరూపము. అధ్వర్యుఁడు ఏకకపాలమందు ఆజ్యమును పూరించి తెచ్చినచో, (పూరించి తీసికొనివలెనని విధి.) అధ్వర్యుఁడు యజమానుని తేజస్సుచే సమృద్ధునిగాఁ జేసినవాఁ డగును. ఏకకపాలము యజమాన స్వరూపమే. ఆజ్యము పశుస్వరూపము. అధ్వర్యుఁడు ఏకకపాలమందు ఆజ్యమును నింపినచో, (ఆజ్యమును నింపవలెనని విధి.) ఆ అధ్వర్యుఁడు యజమానుని పశువులచే సమృద్ధునిగాఁ జేసినవాఁ డగును.

12. మంత్రము : యదల్ప మానయేత్। అల్పా ఏనం పశవోఽభుఞ్జన్త ఉపతిష్ఠేరన్। యద్బహ్వానయేత్। బహవ ఏనం పశవో భుఞ్జన్త ఉపతిష్ఠేరన్।

అర్థము : అల్పమ్=అజ్యమును అల్పముగ, ఆనయేత్ యత్=తెచ్చినచో, అల్పాః పశవః=అల్పములైన పశువులు, ఏనమ్=ఈ యజమానుని, అభుఞ్జన్తః=క్షీర దానాదికమునే పాలించనివై, ఉపతిష్ఠేరన్=లేచును. బహు ఆనయేత్=ఆజ్యము నధికముగ తెచ్చినచో, బహవః పశవః=బహుసంఖ్యాకములైన పశువులు, ఏనమ్=ఈ యజమానుని, భుఞ్జన్తః=క్షీర దానాదికమునే పాలించుచున్నవై, ఉపతిష్ఠేరన్=లేచును.

తాత్పర్యము : ఆజ్యము నల్పముగ తెచ్చినచో అల్ప సంఖ్యాకములైన పశువులు ఈ యజమానుని క్షీర దానాదికముచే పాలించవు. ఆజ్యము నధికముగ తెచ్చినచో బహు సంఖ్యాకములైన పశువులు ఈ యజమానుని క్షీర దానాదికముచే పాలించుట సమృద్ధినిఁ జేయును. ఇచట పశువుల అల్పత్వము, అపాలయిత్వము అను రెండును దోషములు. బహుత్వము, పాలయిత్వము అను రెండును గుణములు.

13. మంత్రము : బహ్వీయా ఽకవిఃపృష్ఠం కుర్యాత్। బహవ ఏవైనం పశవో భుఞ్జన్త ఉపతిష్ఠన్తే।

అర్థము : బహు అనీయ=అధికముగ ఆజ్యమును తెచ్చి, అవిఃపృష్ఠమ్=పురోడాశ పృష్ఠభాగమును అవిర్భూతముగా, కుర్యాత్=చేయవలెను. (తదా=అప్పుడు,) బహవః పశవః ఏవ=బహు పశువులే, ఏనమ్=ఈ యజమానుని, భుఞ్జన్తః=క్షీర దానాదికముచే పాలించుచున్నవై, ఉపతిష్ఠన్తే=లేచును.

తాత్పర్యము : ఇచట శ్రుతి గుణ సంపాదనముచే ప్రశంసించుమ ఆ గుణమును విధించుచున్నది. అధికమైన ఆజ్యమునందు పురోడాశ పృష్ఠభాగము మునుగని విధముగ బహ్వాజ్యమును తేవలెను. అట్లు చేయుటవలన ఆజ్యముయొక్క బహుత్వమువలన పశువుల అల్పత్వ దోషము ఉండదు. పురోడాశ పృష్ఠభాగము అవిర్భూత మగుటవలన అపాలయిత్వత్వ దోషము కూడ ఉండదు.

14. మంత్రము : యజమానో వా ఏకకపాలః। యదేకకపాలస్యావద్యేత్ (౬)। యజమానస్యావద్యేత్। ఉద్వా మాద్యేద్యజమానః। ప్ర వా మీయేత।

అర్థము : ఏకకపాలః, యజమానః వై=ఏకకపాలము యజమాన స్వరూపమే. ఏకకపాలస్య అవద్యేత్ యత్=ఏకకపాలమునకు (నుండి) అవదానము చేయుచో, యజమానస్య అవద్యేత్=యజమానునకు అవదానము చేయువాఁ డగును. (తదా=అప్పుడు,) యజమానః=యజమానుఁడు, ఉన్మాద్యేత్ వా=ఉన్మత్తుఁడు కావచ్చును. వా=లేదా, ప్రమీయేత=మరణించును.

తాత్పర్యము : కృత్స్నపురోడాశముయొక్క హోమమును విధించుటచే శ్రుతి ప్రస్తుతించుచున్నది. అధ్వర్యుఁడు ఏకకపాలము యజమాన స్వరూపమే. ఏకకపాలమునుండి ఆజ్యమును అవదానము చేసినచో (అనఁగా కొంతభాగమును మాత్రము హోమము చేయుటచే తీసినచో) యజమానునినుండి అవదానము చేసినవాఁ డగును. అప్పుడు యజమానుఁడు ఉన్మత్తుఁడు కాని, మృతుఁడు కాని యగును. ఇతరపురోడాశములందు భక్షణాదికమునకై కొంతభాగమును మిగిల్చి కొంచెమే అవదానము చేయఁబడుచుండును. ఆ విధముగ ఇచట అవదానము చేసినచో ఏకకపాలము యజమాన స్వరూపము కనుక యజమానునియొక్క అవయవము ఛిన్న మగును. లేదా - అతఁడు ఉన్మత్తుఁ డగును. లేదా, మరణించునని యర్థము. కృత్స్నము=సమస్తము.

15. మంత్రము : సకృదేవ హోతవ్యః । సకృదివ హి సువర్గో లోకః ।

అర్థము : సకృదేవ హోతవ్యః=పురోడాశ మంతయు హోమము చేయఁదగినది. సువర్గః లోకః=స్వర్గ లోకము. సకృదివ హి=అఖండితమే కదా!

తాత్పర్యము : శ్రుతి యిచట కృత్స్న హోమమును విధించుచున్నది. సమస్త పురోడాశమును హోమము చేయవలెను. స్వర్గలోకము అఖండితమే కదా!

16. మంత్రము : హుత్వా ఽభిజుహోతి । యజమానమేవ సువర్గం లోకం గమయిత్వా । తేజసా సమర్ధయతి ।

అర్థము : హుత్వా=పురోడాశమును హోమము చేసి, అభిజుహోతి=అంతటను ఆజ్యమును హోమము చేయవలెను. (అయమ్=ఈ హోమము చేసిన అధ్వర్యుఁడు,) యజమానమేవ=యజమానునే, సువర్గం లోకం గమయిత్వా=స్వర్గ లోకమును పొందించి, తేజసా=తేజస్సుచే, సమర్ధయతి=సమృద్ధుని చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : వికృతాంశములోనికి పూర్వము తీసికొనిరాఁబడిన బహ్వాజ్యములయొక్క హోమమును శ్రుతి విధించుచున్నది. అధ్వర్యుఁడు ప్రథమమున పురోడాశమును హోమము చేసి, అనంతరము ఆ పురోడాశమువైని ఆజ్యమును హోమము చేయవలెను. ఇట్లు హోమము చేసిన అధ్వర్యుఁడు యజమానునే స్వర్గ లోకమునకు పంపి సమృద్ధుని చేసినవాఁ డగును.

17. మంత్రము : యజమానో వా ఏకకపాలః । సువర్గో లోక ఆహవనీయః (ఓ) । యదేకకపాల మాహవనీయే జుహోతి । యజమానమేవ సువర్గం లోకం గమయతి ।

అర్థము : ఏకకపాలః యజమానః వై=ఏకకపాలము యజమాన స్వరూపమే. ఆహవనీయః=ఆహవనీయము, సువర్గః లోకః=స్వర్గ లోక స్వరూపము. ఏకకపాలమ్=ఆజ్య పూరితమైన ఏకకపాలమును, ఆహవనీయే=ఆహవనీయాగ్నియందు, జుహోతి యత్=హోమము చేయుచున్నచో, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) యజమానమేవ=యజమానునే, సువర్గం లోకం గమయతి=స్వర్గలోకమునే పొందించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : చోదక ప్రాప్తమైన ఆహవనీయ హోమముచేత, శ్రుతి ఏకకపాలమును ప్రశంసించుచున్నది. ఏకకపాలము యజమాని స్వరూపమే. ఆహవనీయము స్వర్గ లోక స్వరూపము. అధ్వర్యుఁడు ఏకకపాలమును ఆహవనీయమందు హోమము చేసినచో యజమానునే స్వర్గలోకమునకు పంపినవాఁ డగును.

18. మంత్రము : యద్ధస్తేన జుహూయాత్ । సువర్గా ల్లోకా ద్యజమాన మవివ్ధేత్ । స్రుచా జుహోతి । సువర్గస్య లోకస్య సమష్ట్యై ।

అర్థము : హస్తేన=హస్తముతో, జుహుయాత్ యత్=హోమము చేయుచో, సువర్గాత్ లోకాత్=స్వర్గలోకమునుండి, యజమానుని, అవవిధ్యేత్=జారినవాఁ డగును. స్రుచా=స్రుక్కుతో, జుహోతి=హోమము చేయవలెను. (అయమ్=స్రుక్కుతో జేసిన ఠః హోమము,) సువర్గస్య లోకస్య=స్వర్గ లోకముయొక్క, సమష్ట్యై=ప్రాప్తికై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఒకానొక ఉపపత్తిచే చోదక ప్రాప్తమైన స్రుక్కుతోడి హోమమును అపవదించి, హస్తముతో హోమము ప్రాప్తి స్థితి, దానిని వారించుటకై శ్రుతి స్రుక్కుచే హోమమునకు ప్రతి ప్రసవమును విధించుచున్నది. అధ్వర్యుఁడు హస్తముతో హోమము చేయుచో యజమానుని స్వర్గ లోకమునుండి జారినవాఁ డగును. ఆ అనర్థము కలుగకుండుటకై స్రుక్కుతో హోమము చేయవలెను. ఠః స్రుక్కుచే చేయు హోమము స్వర్గప్రాప్తికి సాధన మగును. (పురోడాశము ప్రాతమంది ఏ సన్నివేశముతో ఉన్నదో ఆ సన్నివేశముతోడనే ఆ పురోడాశము అగ్నియందు ఉండవలెనని శాఖాంతరమందు

విహితమైనది. స్రుక్కుచే హోమము చేయఁబడిన పురోడాశము మాత్రము అగ్నియందు అవాఙ్ముఖమై పడును. తద్విధి విరోధమును పరిహరించుటకై హస్తముతో హోమము చేయవలెనని మందులు ఉపపత్తిని కల్పించుచున్నారు.)

19. మంత్రము : యత్ర్పాఙ్ప్రత్యేత । దేవలోక మభిజయేత్ । యద్ధక్షిణా పితృలోకమ్ । యత్ర్పత్యక్ (ఒ) । రక్షాగ్ంసి యజ్ఞగ్ం హన్యుః । యదుదఙ్ । మనుష్యలోక మభిజయేత్ ।

అర్థము : ప్రాక్ పద్యేత యత్=హోమము చేయఁబడిన పురోడాశము అగ్నియందు తూర్పువైపున పడినచో, (యజమానః=యజమానుఁడు,) దేవలోకమ్=దేవలోకమును, అభిజయేత్=అంతటను జయించును. దక్షిణా=దక్షిణపు వైపున, పద్యేత యత్=పడినచో, పితృలోకమ్=పితృలోకమును, అభిజయేత్. ప్రత్యఙ్=పశ్చిమమున, పద్యేత యత్, రక్షాంసి=రాక్షసులు, యజ్ఞమ్=యజ్ఞమును, హన్యుః=నాశము చేయుదురు. ఉదఙ్=ఉత్తరమున, పద్యేత యత్ మనుష్యలోకమ్, అభిజయేత్.

తాత్పర్యము : హుతమైన పురోడాశమునకు నిశ్చలత్వమును విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది. హోమము చేయఁబడిన పురోడాశము అగ్నియందు ప్రాగ్దిశయందు పడినచో యజమానుఁడు దేవ లోకమును జయించును. దక్షిణమున పడినచో పితృలోకమును జయించును. పశ్చిమమున పడినచో రాక్షసులు ఆ యజ్ఞమును నాశము చేయుదురు. ఉత్తరమున పడినచో మనుష్య లోకమును జయించును. లోకాది జయము సహజముగ దోషము కాకున్నను, అధికఫల భావన కలుగఁగా ఆ మాత్రము కూడ దోషమే యగును.

20. మంత్రము : ప్రతిష్ఠితో హోతవ్యః । ఏకకపాలం వై ప్రతిష్ఠా ద్యావాపృథివీ అనుప్రతిష్ఠతః । ద్యావాపృథివీ ఋతవః । ఋతూన్యజ్ఞాః । యజ్ఞం యజమానః । యజమానం ప్రజాః । తస్మాత్ప్రతిష్ఠితో హోతవ్యః (ఙ) ।

అర్థము : ప్రతిష్ఠితః=ప్రతిష్ఠితమై, హోతవ్యః=హోమము చేయఁదగినది. ప్రతిష్ఠితమ్ ఏకకపాలమ్ అను వై=ప్రతిష్ఠితమైన ఏకకపాలము ననుసరించియే, ద్యావాపృథివీ= ద్యావాభూములు, ప్రతితిష్ఠతః=ప్రతిష్ఠితము లగుచున్నవి. ద్యావాపృథివీ అను=ద్యావాభూముల ననుసరించి, ఋతవః=ఋతువులు, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితము లగుచున్నవి. ఋతూన్ అను=ఋతువుల ననుసరించి, యజమానః=యజమానుఁడు, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. యజమానమ్ అను=యజమాను ననుసరించి, ప్రజాః=ప్రజలు, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు. తస్మాత్=అ కారణమువలన, ప్రతిష్ఠితః, హోతవ్యః.

తాత్పర్యము : ఇచట శ్రుతి హుతమైన పురోడాశమునకు నిశ్చలత్వమును విధించుచున్నది. ప్రాగాది దిక్కులందు పతనము కలుగకుండ హోమస్థానమునందే నిశ్చలమై యుండునట్లుగా పురోడాశమును అగ్నియందు హోమము చేయవలెను. ప్రతిష్ఠితమై యున్న పురోడాశము ననుసరించి ద్యావాభూములు ప్రతిష్ఠితములగును. ద్యావాభూముల ననుసరించి ఋతువులు, ఋతువుల ననుసరించి యజమానుఁడు, యజమాను ననుసరించి ప్రజలు ప్రతిష్ఠితులగుదురు. 'తస్మాత్' అనునది పూర్వవిధికి ఉపసంహారము.

21. మంత్రము : వాజినే యజతి । అగ్నిర్వాయుః సూర్యః । తే వై వాజినః । తానేవ తద్యజతి । అథో ఖల్వాహుః । ఛన్దాగ్ంసి వై వాజినః । ఇతి । తాన్యేవ తద్యజతి ।

అర్థము : వాజినః=వాజి సంజ్ఞకులైన దేవతల నుద్దేశించి, యజతి=యాగము చేయవలెను. అగ్నిః=అగ్ని, వాయుః=వాయువు, సూర్యః=సూర్యుఁడు, తే వై=వారే, వాజినః=వాజిన్ శబ్దవాచ్యులు. తత్=అ కారణమువలన, తానేవ=ఆ అగ్ని వాయు

సూర్యులనే, యజతి=యజించిన (పూజించిన) వాఁడగుచున్నాఁడు. అథో=మఱియు, ఆహుః ఖలు=అభిజ్ఞులు చెప్పుచున్నారు కదా! -ఛందాంసి వై=ఛందస్సులే (ఛందో దేవతలే), వాజినః=వాజిన్ శబ్ద వాచ్యములు. తత్=ఆ కారణమువలన, తాన్యేవ=ఆ ఛందస్సులనే, యజతి=యజించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : వైశ్వదేవ్యామిక్షనుండి కారిన నీరు వాజిన శబ్దాభిధేయము. ఆ వాజినమునకు వాజిన్ శబ్దాభిధేయులైన దేవతల నుద్దేశించి యాగమును శ్రుతి విధించుచున్నది. వాజిన్ శబ్దాభిధేయులైన దేవతల నుద్దేశించి యాగము చేయవలెను. అగ్ని వాయు సూర్యులు వాజిన్ శబ్దాభిధేయులు. వారి నుద్దేశించియే యజమానుఁడు యాగము చేసినవాఁ డగును. అభిజ్ఞులు కొందఱు ఛందస్సులు వాజిన్ శబ్ద వాచ్యములని చెప్పుచున్నారు. అప్పుడు ఛందస్సులే వాజిన్ శబ్ద వాచ్యము లగును. ఆ కారణము వలన యజమానుఁడు ఛందస్సుల నుద్దేశించియే యాగము చేసినవాఁ డగును.

22. మంత్రము : ఋక్సామే వా ఇంద్రస్య హరీ సోమపానౌ। తయోః పరిధయ ఆధానమ్। వాజినం భాగధేయమ్ (౯)। యదప్రహృత్య పరిధీ ఋహాయాత్। అన్తరాధానాభ్యాం ఘాసం ప్రయచ్ఛేత్।

అర్థము : ఋక్సామే వై=ఋక్సామములే, ఇంద్రస్య=ఇంద్రునకు, సోమపానౌ=సోమ పానము చేయునట్టి, హరీ=అశ్వములు. తయోః=ఆ ఋక్సామము లనెడి అశ్వములకు, పరిధయః=పరిధులు, ఆధానమ్=ఆధానము. వాజినమ్=ఆమిక్షయందలి నీరు, భాగధేయమ్=యాగ దేవతల కర్పించఁబడు ద్రవ్యము. పరిధీన్=పరిధులను, అప్రహృత్య=అగ్నియందు పడవేయక, జుహుయాత్ యత్=హోమము చేయుచో, అన్తరాధానాభ్యామ్=అంతర్ముఖమధ్యమున ఆధానము కలిగియున్న అశ్వములకొఱకు, ఘాసమ్=ఆజ్య సహిత శర్కర ముద్గాది పిండమును, లేదా - తృణవిశేషమును, ప్రయచ్ఛేత్=ఇచ్చినవాఁ డగును. పరిధులు=హోమాగ్నికి మఱుఁ డించిన మోదుగు పుల్లలు. ఆధానము=వశీకరణమునై అశ్వ ముఖమున ఉంచఁబడిన లోహవిశేషము=కళ్ళెము.

తాత్పర్యము : పూర్వ మంత్రమున చెప్పఁబడిన యాగమునకు కాలమును విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది. ఋక్సామములే సోమపానము చేయు నశ్వములు ఇంద్రునియొద్ద ఉన్నవి. ఆ ఋక్సామము లనెడి అశ్వములకు పరిధులు కళ్ళెము. ఆమిక్షయందలి నీరము వాజియాగ దేవతలకు సమర్పించు ద్రవ్యము (భాగధేయము). యజమానుఁడు పరిధులను అగ్నియందు పడవేయ కుండ వాజినమును హోమము చేయుచో కళ్ళెము తీయకుండ అశ్వములకు ఆజ్య సహిత శర్కర ముద్గాది పిండమును, లేదా - తృణ విశేషమును ఒసఁగినట్లగును. నోటియందు కళ్ళెము ఉండఁగా అశ్వము తృణమును భక్షించలేదు కదా!

23. మంత్రము : ప్రహృత్య పరిధీ ఋహోతి। నిరాధానాభ్యామేవ ఘాసం ప్రయచ్ఛతి।

అర్థము : పరిధీన్=పరిధులను, ప్రహృత్య=అగ్నియందు పడవైచి, జుహోతి=వాజినమును హోమము చేయవలెను. నిరాధానాభ్యామేవ=ఆధానరహితములైన ఋక్సామము లనెడి అశ్వములకొఱకు, ఘాసమ్=ఆజ్యసహిత శర్కరముద్గాది పిండమును (ముద్దను) లేదా - తృణ విశేషమును ప్రయచ్ఛేత్=ఒసఁగినవాఁ డగును.

తాత్పర్యము : పరిధులను అగ్నియందు పడవైచి వాజిన ద్రవ్యమును హోమము చేయవలెను. అప్పుడు యజమానుఁడు కళ్ళెము లేని అశ్వముల ముఖములందు ఘాసము పెట్టినవాఁ డగును. పరిధులను అగ్నియందు పడవేయుటవలన ఆధానము తొలఁగించఁబడిన ట్లగును. అప్పుడు ఘాసము భక్షించుటకు సాధ్యమగును. ఇచట పరిధి ప్రహరణానంతరము వాజిన హోమము విధించఁబడినది.

24. మంత్రము : బర్హిషి విషిఞ్చ్యాజిన మానయతి। ప్రజా వై బర్హిః। రేతో వాజినమ్। ప్రజాస్వేవ రేతో దధాతి।

అర్థము : బర్హిషి=వాజిన పాత్రమున శఫోభాగమున ఉన్నట్టి బర్హిస్సునందు, విషిఞ్చన్=విశేషముగ సేచనము చేయుచు వాజినమ్=వాజినమును, ఆనయతి=పాత్రములోనికి తీసికొనవలెను. ప్రజా వై=ప్రజయే, బర్హిః=బర్హిస్సు. వాజినమ్=వాజినము, రేతః వై=రేతస్సే, ప్రజాస్వేవ=ప్రజలయందే, రేతః=రేతస్సును, దధాతి=ఉంచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : పాత్రములోనికి వాజినమును తీసికొనునప్పుడు వాజినముచే పాత్రమును నిండించుటచే పాత్రమునకు క్రిందనున్న బర్హిస్సునందు వాజిన సేచనమును శ్రుతి విధించుచున్నది. బర్హిస్సునందు వాజినమును సేచనము చేయుము (చల్లుము) పాత్రములోనికి తీసికొనవలెను. బర్హిస్సు ప్రజా స్వరూపము. వాజినము రేత స్స్వరూపము. కనుక సేచనము చేసిన యజమానుఁడు ప్రజలయందే రేతస్సు నుంచినవాఁ డగును.

25. మంత్రము : సముపహూయ భక్షయన్తి। ఏతత్సమపీథా హ్యేతే। అథో ఆత్మన్నేవ రేతో దధతే।

అర్థము : సముపహూయ=ఋత్విజులు, పరస్పరము ఆహ్వానించుకొని, భక్షయన్తి=హోమశేషమైన వాజినమును భక్షించవలెను. ఏతే=ఈ ఋత్విజులు, ఏతత్సమపీథాః హి=ఈ వాజిన భక్షణమే సోమపానముగాఁ గలవారు కదా! అథో=మఱియు, ఆత్మన్నేవ=తమయందే, రేతః=రేతస్సును, దధతే=ధరించినవా రగుచున్నారు.

తాత్పర్యము : సోమమువలె పరస్పరాహ్వాన పూర్వకముగ భక్షణము చోదక ప్రాప్తము కాలేదు కనుక శ్రుతి యిచట వాజిన భక్షణమును విధించుచున్నది. ఋత్విజులు ఒండొరులను పిలుచుకొని వాజిన భక్షణము చేయవలెను. ఈ వాజిన యాగము సాంనాయ్య యాగమునకు వికృతి యైనను సాంనాయ్యమువలె ఱేడా భక్షణము చేయరాదు. ఇక సోమమువలె భక్షించవలెను. ఈ ఋత్విజులు వాజిన భక్షణము సోమ పానముగాఁ గలవారు కదా! మఱియు వీరు వాజిన భక్షణమువలన తమయందు రేతస్సును ధరించినవా రగుదురు.

26. మంత్రము : యజమాన ఉత్తమో భక్షయతి। పశవో వై వాజినమ్। యజమాన ఏవ పశూన్ప్రతిష్ఠాపయన్తి (౧౦)।

లోకో బహురూపం భవత్యాజ్యభాగౌ పశవ ఆజ్యమవద్యే దాహవనీయః ప్రత్యక్ప్రస్తా త్ప్రతిష్ఠితో హోతవ్యో భాగధేయ మేతే వత్కారీ వ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే షష్ఠ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥3॥

అర్థము : యజమానః=యజమానుఁడు, ఉత్తమః=చరముఁడై, భక్షయతి=వాజినమును భక్షించవలెను. వాజినమ్=వాజినము, పశవః వై=పశుస్వరూపమే. (తత్=ఆ కారణమువలన, ఋత్విజః=ఋత్విజులు,) యజమానే వ=యజమానునియందే, పశూన్=పశువులను, ప్రతిష్ఠాపయన్తి=ప్రతిష్ఠింపఁ జేసినవా రగుచున్నారు.

తాత్పర్యము : ఇచట వాజిన భక్షణమందు యజమానునకు చరమ భక్షణమును విధించుచున్నది. ఋత్విజులు వాజిన భక్షణము చేసిన పిమ్మట అవసానమున యజమానుఁడు వాజినమును భక్షించవలెను. వాజినము పశు స్వరూపమే కనుక ఋత్విజులు యజమానునియందు పశువులను ప్రతిష్ఠింపఁ జేసినవా రగుదురు.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే షష్ఠ ప్రపాఠకః

చతుర్థోఽనువాకః

1. మంత్రము : ప్రజాపతిఃసవితా భూత్వా ప్రజా అసృజత। తా ఏనమత్యమన్యన్త। తా అస్మా దపాక్రామన్। తా వరుణో భూత్వా ప్రజా వరుణేనాగ్రాహయత్। తాఃప్రజా వరుణగృహీతాఃప్రజాపతిం పునరుపాధావన్నాథమిచ్ఛమానాఃప ఏతాన్ప్రజాపతిర్వరుణప్రఘూపా నపశ్యత్। తాం నిరవపత్। తైర్వై సప్రజా వరుణపాశా దముఞ్చత్।

అవతారిక : చాతుర్మాస్య యాగములలోని వైశ్వదేవ మనెడి ప్రథమ పర్వమునకు సంబంధించిన విశేషాంశములు తృతీయానువాకమునందు చెప్పఁబడినవి. ఈ చతుర్థానువాకమునందు వరుణప్రఘూస నామకమైన ద్వితీయపర్వమునందలి వరుణప్రఘూస యాగములను విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది.

అర్థము : ప్రజాపతిఃప్రజాపతి, సవితా భూత్వా=ఉత్పాదకుఁడు అయి, ప్రజాఃప్రజలను, అసృజత=సృజించెను. తాఃఆ ప్రజలు, ఏనమ్=ఈ ప్రజాపతిని, అత్యమన్యన్త=తిరస్కరించిరి. తాఃఆ ప్రజలు, అస్మాత్=ఈ ప్రజాపతినుండి, అపాక్రామన్=తొలఁగి పోయిరి. వరుణఃభూత్వా=వరుణుఁడు అయి, తాఃప్రజాఃఆ ప్రజలను, వరుణేన=వరుణ పాశరూప జలోదర రోగముచే, అగ్రాహయత్=గ్రహింపఁజేసెను. తాఃప్రజాఃఆ ప్రజలు, వరుణగృహీతాఃజలోదర రోగ గ్రస్తులైరి. నాథమ్=స్వామిని, ఇచ్ఛమానాఃకోరుచున్నవారై, తాఃఆ ప్రజలు, పునఃమఱల, ప్రజాపతిమ్ ఉపాధావన్=ప్రజాపతి సమీపమునకు పరుగిడిరి. సఃప్రజాపతిఃఆ ప్రజాపతి, ఏతాన్ వరుణప్రఘూసాన్=వరుణ ప్రఘూసములనెడి ఈ యాగవిశేషములను, అపశ్యత్=కనుఁగొనెను. తాన్=ఆ వరుణ ప్రఘూసములనే, నిరవపత్=నిర్వాపము చేసెను. తైఃవై=ఆ వరుణప్రఘూసములచేతనే, సఃఆ ప్రజాపతి, ప్రజాఃప్రజలను, వరుణపాశాత్=వరుణపాశ రూప జలోదర రోగమునుండి, అముఞ్చత్=విడిపించెను.

తాత్పర్యము : ప్రజాపతి ఉత్పాదకుఁడై ప్రజలను సృజించెను. ఆ ప్రజలు ఈ ప్రజాపతిని అవజ్ఞఁజేసి ప్రజాపతినుండి తొలఁగిపోయిరి. అప్పుడు ఆ ప్రజాపతి వరుణుఁడై ఆ ప్రజలను వరుణపాశ రూప జలోదర రోగమునకు గుఱిచేసెను. జలోదర రోగ గ్రస్తులైన ఆ ప్రజలు మఱల ప్రజాపతిని చేరి రోగ శాంతికై తమకు స్వామి కావలెనని కోరిరి. ప్రజాపతి వరుణప్రఘూసములను వరుణపాశ విమోచకములనుగా కనుఁగొని వానిని నిర్వపము చేసి ఆ వరుణప్రఘూసములచేతనే ఆ ప్రజాపతి ప్రజలను వరుణప్రఘూస రూప జలోదర రోగమునుండి విడిపించెను. ఇచట వరుణప్రఘూసముల ప్రశంసించఁబడినవి.

2. మంత్రము : యద్వరుణప్రఘూసా నిరుప్యన్తే (ం)। ప్రజానా మవరుణగ్రాహాయ।

అర్థము : వరుణప్రఘూసాఃవరుణప్రఘూసములు, నిరుప్యన్తే యత్=వరుణప్రఘూసములు నిర్వాపము చేయఁబడినచో, (నిర్వాపము చేయవలెనని విధి.) ఏషఃఈ నిర్వాపము, ప్రజానామ్=ప్రజలకు, అవరుణగ్రాహాయ=వరుణపాశ రూప జలోదర రోగము లేకుండుటకై, భవతి=అగుచున్నది. ఇచట వరుణప్రఘూస నిర్వాప మనఁగా -వరుణప్రఘూసానుష్ఠానమని యర్థము.

తాత్పర్యము : స్పష్టము. ''తతశ్చతుర్ణు మాసేష్వాషాఢ్యాం శ్రావణ్యాం వోదవసాయ వరుణప్రఘూసైర్యజేత''=నాలుగు మాసములలో ఆషాఢ పూర్ణిమయందుఁ గాని, శ్రావణ పూర్ణిమయందుఁ గాని వరుణప్రఘూస యాగముల ననుష్ఠించవలెనని అప్యయ మహర్షి ఈ వరుణప్రఘూస పర్వమునకు కాలమును చెప్పియుండెను.

3. మంత్రము : తాసాం దక్షిణో బాహు ర్న్యక్క ఆసీత్। సవ్యఃప్రసృతఃస ఏతాం ద్వితీయాం దక్షిణతో వేది ముదహన్। తతో వై స ప్రజానాం దక్షిణబాహుం ప్రాసారయత్।

అర్థము : తాసామ్=ఆ ప్రజలయొక్క, దక్షిణఃబాహుఃదక్షిణ బాహువు, న్యక్కఃశీతవాత రోగముచే మిక్కిలి సంకుచితము, ఆసీత్=ఆయెను. సవ్యఃఎడమచేయి, ప్రసృతఃచాచఁబడినది. సఃఆ ప్రజాపతి, దక్షిణతఃచోదక ప్రాప్తమైన వేదికి దక్షిణ భాగమునందు, ద్వితీయాం వేదిమ్=రెండవ వేదిని, ఉదహన్=వైపి త్రవ్వెను. తతఃవై=ఆ ద్వితీయ వేదియొక్క ఉద్ధననమువలననే, సఃఆ ప్రజాపతి, ప్రజానామ్=ప్రజలయొక్క, దక్షిణం బాహుమ్=దక్షిణ బాహువును, ప్రాసారయత్=ప్రసరింపఁజేసెను (చాఁగఁజేసెను).

తాత్పర్యము : రెండవదైన ఈ వరుణప్రఘూస పర్వమునందు ద్వితీయ వేదిని విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది. ప్రజాపతి సృష్టించిన ప్రజలకు కడిపేయి శీతవాత రోగముచే ముడుచుకొనిపోయెను. ఎడమచేయి చాచఁబడెను. అప్పుడు ప్రజాపతి చోదక ప్రాప్తమైన వేదికి దక్షిణ భాగమునందు రెండవ వేదిని నిర్మించెను. దానివలననే ప్రజాపతి ఆ ప్రజల కడిపేటిని చాఁగఁజేసెను. ఇచట ద్వితీయ వేది ప్రస్తుతించఁబడినది.

4. మంత్రము : యద్ద్వితీయాం దక్షిణతో వేది ముద్ధన్తి। ప్రజానామేవ తద్యజమానే దక్షిణం బాహుం ప్రసారయతి। తస్మాద్ధాతుర్మాస్య యాజ్యముష్మిల్లోక ఉభయాబాహుఃయజ్ఞభిజితగ్ం హ్యస్య।

అర్థము : దక్షిణతఃచోదక ప్రాప్తమైన వేదికి దక్షిణ భాగమునందు, ద్వితీయాం వేదిమ్=రెండవ వేదిని, ఉద్ధన్తి యత్=వైపి త్రవ్వినచో, తత్=ఆ ద్వితీయవేద్యుద్ధననమువలన, యజమానఃయజమానుఁడు, ప్రజానామ్=ప్రజలయొక్క దక్షిణం బాహుమేవ=కుడిచేతినే, ప్రసారయతి=ప్రసరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, చాతుర్మాస్యయాజీ=చాతుర్మాస్యయాగము చేసిన యజ్వ, అముష్మిన్=స్వర్గలోకమునందు, ఉభయాబాహుఃబాహుద్వయోపేతుఁడు, భవతి=అగుచున్నాఁడు. యత్=ఇది, అస్య=ఈ యజమానునకు, యజ్ఞాభిజితం హి=యజ్ఞముచే సంపాదించఁబడినది కదా!

తాత్పర్యము : ఇచట శ్రుతి ద్వితీయ వేద్యుద్ధననమును విధించుచున్నది. చోదక ప్రాప్తమైన వేదికి దక్షిణ భాగమున యజమానుఁడు ద్వితీయ వేదిని త్రవ్వవలెను. అప్పు డతఁడు ప్రజల దక్షిణ బాహువునే ప్రసరింపఁజేసినవాఁ డగును. చాతుర్మాస్య యాగములందు వేది ద్వయము ఉండుటవలన చాతుర్మాస్యయాజి స్వర్గమునందు బాహుద్వయము కలవాఁడై యుండును. బాహుద్వయము ఉండుట సర్వ ప్రజలకు సాధారణమే కాని ఈ యజ్వయొక్క బాహుద్వయము కూడ అత్యంత సామర్థ్యము కలిగియుండుట విశేషము. ఈ విశేషము ఈ చాతుర్మాస్యయాజికి యజ్ఞముచే సంపాదించఁబడినది.

5. మంత్రము : పృథమాత్రాద్వేదీ అసంభిన్నే భవతః (ం)। తస్మాత్పృథమాత్రం వ్యగ్ంసౌ।

అర్థము : వేదీ=రెండువేదులు, పృథమాత్రాత్=త్రయోదశాంగుళుల పరిమాణమువలన, అసంభిన్నే భవతఃవ్యవధానము కలవియై ఉండవలెను. తస్మాత్=ఆ కారణమువలన, లోకే=లోకమునందు, అంసౌ=వామ దక్షిణాంసములు, పృథమాత్రం వి=పృథమాత్రపు వ్యవధానము కలవి. పృథ=పదుమూఁడు అంగుళముల పరిమాణము. అంసము=మూఁపు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఉభయ వేదుల మధ్యమున త్రయోదశాంగుళుల పరిమితమైన వ్యవధానమును విధించినది. తాత్పర్యము స్పష్టము.

6. మంత్రము : ఉత్తరస్యాం వేద్యా ముత్తరవేది ముపవపతి । పశవో వా ఉత్తరవేదిః । పశూనేవావరున్ధే । అథో యజ్ఞపరుషో కవ్యవ్యచ్ఛై ।

అర్థము : ఉత్తరస్యాం వేద్యామ్=ఉత్తర వేదియందు, ఉత్తర వేదిమ్=ఉత్తర వేదిని, ఉపవపతి=సమీపమున నిర్మించవలెను. పశవో వై=పశువులే, ఉత్తరవేదిః=ఉత్తర వేది. పశూనేవ=పశువులనే, అవరున్ధే=పొందుచున్నాఁడు. అథో=మఱియు, యజ్ఞపరుషః=యజ్ఞావయవయమయొక్క, అనన్తరిత్యై=అంతరాయము లేకుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఉత్తరవేదిని విధించుచున్నది. ఉత్తరవేదియందు ఉత్తరమున సమీపమున వేదిని నిర్మించవలెను. ఉత్తరవేది పశు స్వరూపమే. కనుక ఉత్తరవేది నిర్మాణమువలన యజమానుఁడు పశువులను నిశ్చయముగ పొందును. మఱియు ఈ ఉత్తరవేద్యుపవాపమువలన యజ్ఞావయవయము అంతరితము కాదు.

7. మంత్రము : ఏతద్వ్రాహ్మణాన్వేవ పఞ్చ హవీగ్ంషి ।

అర్థము : పఞ్చ హవీంషి=వైశ్వదేవ పర్వమునందు బ్రాహ్మణము విధించిన అయిదు హవిస్సులు, ఏతద్బ్రాహ్మణాన్వేవ=ఈ వరుణప్రఘాస పర్వ బ్రాహ్మణ విహితములు కూడ.

తాత్పర్యము : వైశ్వదేవ పర్వమునందు చెప్పఁబడిన ''ఆగ్నేయ మష్టాకపాలమ్'' ఇత్యాదులైన పంచ హవిస్సులయొక్క ముఖ్యబ్రాహ్మణమును, అనుబ్రాహ్మణమును కూడ శ్రుతి యిచట అతిదేశించుచున్నది. అనఁగా ఆ బ్రాహ్మణములీ ఈ వరుణప్రఘాస పర్వమునందలి పంచహవిస్సులకు విధాయకములని యర్థము. ఆ అయిదు హవిస్సులనీ ఇచట గూడ అదియందు అనుష్ఠించవలెనని తాత్పర్యార్థము.

8. మంత్రము : అథైష ఐన్ద్రాగ్నో భవతి।

అర్థము : అథ=ఆ అతిదిష్ట పంచ హవిస్సుల అనంతరము, ఐన్ద్రాగ్నః=ఇంద్రాగ్నులు దేవతలుగాఁ గల యాగము, భవతి=అనుష్ఠేయము కావలెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి ముఖ్యబ్రాహ్మణమునందు విహితమైన అతిదిష్టపంచహవిరానంతర్యమును విధించుచున్నది. పైమంత్రములో అతిదిష్టములైన పంచహవిస్సుల అనుష్ఠానానంతరము ఐంద్రాగ్న యాగము ననుష్ఠించవలెను.

9. మంత్రము : ప్రజాపానై వా ఏతై దేవానామ్ । యదిన్ద్రాగ్నీ । యదైన్ద్రాగ్నో భవతి (౩) । ప్రజాపానవేవావరున్ధే । ఓజో బలం వా ఏతత్ దేవానాం । యదిన్ద్రాగ్నీ । యదైన్ద్రాగ్నో భవతి । ఓజో బలమేవావరున్ధే ।

అర్థము : ఇన్ద్రాగ్నీ యత్=ఇంద్రాగ్నులు ఎవరు కలరో, ఏతౌ=ఈ ఇంద్రాగ్నులు, దేవానామ్=దేవతలకు, ప్రజాపానౌ వై=ప్రాణాపానములే. ఐన్ద్రాగ్నః భవతి యత్=ఐంద్రాగ్న యాగము అనుష్ఠింపఁబడిన వైనచో, (యజమానః=యజమానుఁడు,) ప్రాణాపానావేవ=ప్రాణాపానములనే, అవరున్ధే=పొందుచున్నాఁడు. ఇన్ద్రాగ్నీ యత్=ఇంద్రాగ్న లెవరు కలరో, ఏతౌ వై=ఈ ఇంద్రాగ్నులే, ఓజః=మానసమైన ఉత్సాహము, బలమ్=శారీరమైన బలము, భవతః=అగుచున్నారు. ఐన్ద్రాగ్నః భవతి యత్=ఐంద్రాగ్నయాగము ననుష్ఠించినచో, ఓజ బలమేవ=ఓజో బలములనే, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఆ ఐంద్రాగ్నయాగమునందుఁ గల దేవతలను ప్రశంసించుచున్నది. ఇంద్రాగ్నులు దేవతలకు ప్రాణాపాన స్వరూపులే. కనుక అట్టి ఐంద్రాగ్న యాగము ననుష్ఠించిన యజమానుఁడు ప్రాణాపానములనే పొందును. ఈ ఇంద్రాగ్నులు దేవతలకు ఓజస్సు, బలము అగుచున్నారు. కనుక ఐంద్రాగ్న యాగము ననుష్ఠించిన యజమానుఁడు ఓజో బలములనే పొందును.

ప్ర. 1, ప. 6, అ. 4.

10. మంత్రము : మారుత్యామిక్షా భవతి । వారుణ్యామిక్షా । మేషీ చ మేషశ్చ భవతః । మిథునా ఏవ ప్రజా వరుణపాశాన్ముఞ్చతి ।

అర్థము : మారుతీ=మరుద్దేవతాకము, ఆమిక్షా=ఆమిక్షా ద్రవ్యకమునైన యాగము, మేషీ చ=యవమయమైన మేషి కలదిగా, భవతి=కావలెను. వారుణీ=వరుణ దేవతాకము, ఆమిక్షా=ఆమిక్షా ద్రవ్యకమునైన యాగము, మేషః=యవమయమైన మేషము కలదిగా, భవతి=కావలెను. అయమ్=ఈ యాగకర్త, మిథునాః ప్రజాః ఏవ=మిథునాత్మక ప్రజలనే, వరుణ పాశాత్= వరుణపాశమునుండి, ముఞ్చతి=విడిపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ముఖ్యబ్రాహ్మణ విహితమైన ఆమిక్షా యాగము ననువదించి తద్దేవతాకములే అయిన యవమయములైన మేషీ మేషములను విధించుచున్నది. మరుద్దేవతాకమును, ఆమిక్షా ద్రవ్యకమునైన యాగమును యవమయమైన మేషిని కలదిగాను, వరుణ దేవతాకమును, ఆమిక్షా ద్రవ్యకమును అయిన యాగమును యవమయమైన మేషము కలదిగాను యజమానుఁ డనుష్ఠించవలెను. స్త్రీ పురుష రూపములైన మేషీ మేషముల ననుష్ఠించుటచే ఈ యాగకర్త మిథునములైన ప్రజలను వరుణ పాశమునుండి విడిపించినవాఁ డగును.

11. మంత్రము : లోమశౌ భవతో మేధ్యత్వాయ (౪) ।

అర్థము : మేధ్యత్వాయ=పవిత్రతకొఱకు, లోమశౌ=పూర్వోక్తములైన మేషీ మేషములు రోమములు కలవిగా, భవతః=ఉండవలెను.

తాత్పర్యము : పై మంత్రమున చెప్పఁబడిన మేషీ మేషములు రోమములు కలవిగా నుండవలెను. ఆ విధముగ ఉండుటవలన పవిత్రత యేర్పడును.

12. మంత్రము : శమీపర్ణాన్యుపవపతి । ఘాసమేవాభ్యా మపియచ్ఛతి ।

అర్థము : శమీపర్ణాని=జమ్మి ఆకులను, ఉపవపతి=ఉంచవలెను. ఘాసమ్ వీవ=ఘాసమును (తృణపోషమును) కూడ, ఆభ్యామ్=ఈ మేషీ మేషములకై, (యజమానః=యజమానుఁడు,) అపియచ్ఛతి=ఒసఁగినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఆ మేషీ మేషముల కెదుట శమీపర్ణ స్థాపనమును శ్రుతి యిచట విధించుచున్నది. యజమానుఁడు పూర్వోక్తములైన మేషీ మేషముల యెదుట శమీపర్ణములను ఉంచవలెను. ఈ విధముగ చేసిన యజమానుఁడు ఈ మేషీ మేషములకై లేతపచ్చికను కూడ ఇచ్చినవాఁ డగును.

13. మంత్రము : ప్రజాపతి మన్నాద్యం నోపానమత్ । స ఏతేన శతేన్ధ్యేన హవిషా కన్నాద్య మవారున్ధ । యత్పరఃశతాని శమీపర్ణాని భవన్తి । అన్నాద్యస్యావరుద్ధ్యై ।

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, నోపానమత్=పొందలేదు. సః=ఆ ప్రజాపతి, ఏతేన శతేన్ధ్యేన హవిషా=ఈ శత సంఖ్యాక శమీకాష్ఠ సమూహముచే జ్వలింపఁజేయఁబడిన అగ్నియందు హుతమైన హవిస్సుచే, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, అవారున్ధ=పొందెను. పరఃశతాని శమీపర్ణాని=శతాధిక సంఖ్యాకములైన శమీపర్ణములు, భవన్తి యత్=ఉంచఁబడిన వైనచో, శత్=ఆ శతాధిక శమీపర్ణ స్థాపనము, అన్నాద్యస్య=శ్రేష్ఠమైన అన్నమునొక్క, అవరుద్ధ్యై= ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : శమీపర్ణములయొక్క శతాధిక సంఖ్యను విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది. ప్రజాపతి అన్నాద్యమును పొందలేదు. (అన్నాద్య మనఁగా - తినుటకు యోగ్యమైన శాల్యాది జన్యమైన అన్నము. అత్తుం యోగ్యం శాల్యాది జన్యమ్ అన్నమ్, అన్నాద్యమ్ అని వ్యుత్పత్తి.) అప్పుడా ప్రజాపతి శతాధిక సంఖ్యాకములైన జమ్మి చెట్టుకు సంబంధించిన ఇధ్మములచే

(కాష్ఠములచే) అగ్నిని దీపింపఁజేసి ఆ అగ్నియందు హవిస్సును హోమముచేసి తన్మహిమవలన అన్నాద్యమును పొంది శతాధికముగ శమీపర్ణములను మేషీ మేషముల యెదుట ఉంచినచో దానివలన అన్నాద్యము లభించును.

14. మంత్రము : సౌమ్యాని వై కరీరాణి । సౌమ్యా ఖలు వా ఆహుతి ర్దివో వృష్టిం చ్యావయతి ।

అర్థము : కరీరాణి=వెదురు మొలకలు, సౌమ్యానివై=సోమవల్లీ సద్యశములే. సౌమ్యా ఆహుతిః=సోమ సంబంధినియైన ఆహుతి దివఃదివినుండి, వృష్టిమ్=వర్షమును, చ్యావయతి ఖలు వై=ప్రవింపజేయుమన్నదియే కదా!

తాత్పర్యము : కరీరోద్యాపమును విధించుటకై శ్రుతి యివట ప్రస్తుతించుమన్నది. వెదురు మొలకలు సోమవల్లీ సద్యశములే. సోమ సంబంధినియైన ఆహుతి దివినుండి వర్షమును నిశ్చయముగ కురియించుమన్నది కదా!

15. మంత్రము : యత్కరీరాణి భవన్తి । సౌమ్యయైవా ऽऽహుత్యా దివో వృష్టి మవరున్ధే ।

అర్థము : కరీరాణి=వెదురు మొలకలు, భవన్తి యత్=మేషీ మేషముల యెదుట ఉంచఁబడిన వగుచున్నచో, (ఉంచవలెను) సౌమ్యయా ఆహుత్యైవ=సోమవల్లీ సంబంధినియైన ఆహుతిచేతనే, (యజమానః=యజమానుఁడు,) దివఃదివినుండి వృష్టిమ్=వర్షమును, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : ఇవట శ్రుతి కరీరోద్యాపమును విధించుమన్నది. యజమానుఁడు మేషీ మేషముల యెదుట వెదురు మొలకలను ఉంచవలెను. ఇట్టి యజమానుఁడు సోమ సంబంధినియైన ఆహుతిచేతనే దివినుండి వర్షమును పొందినవాఁడగును. కరీ శబ్దముచే ఖర్జురీ ఫలములు చెప్పఁబడుచున్నవని కొంద ఱనుచున్నారు. ఆ ఫలములను శమీ పర్ణములవలె ధన్యతా చారముచే ఆ మేషీ మేషముల యెదుట నుంచవలెను. ''అథా ऽऽహ్యాం శమీపర్ణ కరీరాణ్యుపమంథతి పరుషాణి ప్రతీచీ ప్రాణీ చ'' అని సూత్రకారుఁడు చెప్పుచున్నాఁడు.

16. మంత్రము : కాయ ఏకకపాలో భవతి । ప్రజానాం కన్త్యాయ ।

అర్థము : కాయఃప్రజాపతి దేవతాకము, ఏకకపాలఃఏక కపాల సంస్కృత పురోడాశము కలియునగు యాగము, ఖలు అనుష్ఠేయ మగుచున్నది. అయమ్=ఈ యాగము, ప్రజానామ్=ప్రజలయొక్క, కంత్వాయ=సుఖత్వము (సుఖకరము) కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇవట శ్రుతి నవమ యాగమును ప్రశంసించుమన్నది. ప్రజాపతి దేవతాకము, ఏకకపాల సంస్కృత పురోడాశము కలి యునగు యాగము అనుష్ఠేయ మగుచున్నది. ఈ యాగము ననుష్ఠించుటవలన ప్రజలకు సుఖము కలుగును.

17. మంత్రము : ప్రతిపూరుషం కరమ్భపాత్రాణి భవన్తి । జాతా ఏవ ప్రజా వరుణపాశాన్ముఞ్చతి । ఏక మతిరిక్తమ్ । జనిష్యమాణా ఏవ ప్రజా వరుణపాశా న్ముఞ్చతి (ఽ) । (నిరుప్యన్తే భవతో భవతి మేధ్యత్వాయ రున్ధే షట్కృ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే షష్ఠ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ४ ॥

అర్థము : ప్రతిపూరుషమ్=ప్రతిపురుషునకు సమానముగా, కరమ్భపాత్రాణి=కరంభ పాత్రములు, భవన్తి=ఉండవలెను. (అనుష్ఠే ఈ యాగము,) జాతాఃప్రజాఃఏవ=పుట్టిన ప్రజలనే, వరుణపాశాత్=వరుణ పాశమునుండి, ముఞ్చతి=విడిపించు చున్నది. ఏకమ్=ఒక పాత్రము, అతిరిక్త=అధికము, భవేత్=కావలెను. ఇదమ్=ఈ అధిక పాత్రము, జనిష్యమాణాఃప్రజాఃఏవ=పుట్టఁబోవు ప్రజలనే, వరుణపాశాత్=వరుణ పాశమునుండి, ముఞ్చతి=విడిపించుచున్నది.

తాత్పర్యము : ఇవట శ్రుతి దీపపాత్ర సద్యశములు, యవపిష్ట నిర్మితములైన పాత్రములను విధించుమన్నది. పెరుఁగుతో కలిపిన యవలపిండి కరంభ మనఁబడును. యాగకర్త యింటియందు ఎందఱు పురుషులు కలరో, అన్ని కరంభపాత్రములను ఈ ప్రజాపతి దేవతాక యాగమందు ఉపయోగించవలెను. అప్పుడు ఈ యజమానుఁడు పుట్టిన ప్రజలనే వరుణపాశము నుండి (రోగవిశేషమునుండి) విడిపించినవాఁడగును. అంతకంటె ఒక పాత్రము నధికముగ ఉపయోగించినచో పుట్టఁ బోవు ప్రజలను వరుణ పాశమునుండి విడిపించినవాఁడగును. అనఁగా ఆ ప్రజలకు రోగమే రాదని యర్థము. కరంభ పాత్రములను హోమము చేయవలెనని భావము.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే షష్ఠ ప్రపాఠకే

పఞ్చమోఽనువాకః

1. మంత్రము : ఉత్తరస్యాం వేద్యామన్యాని హవీగ్ంషి సాదయతి । దక్షిణాయాం మారుతీమ్ । అపధురమేవైనాం యునక్తి । అథో ఓజ ఏవాऽऽసా మవహరతి । తస్మాద్బ్రహ్మణశ్చ క్షత్రాచ్చ విశోऽన్యతోऽపక్రమణీః ।

అవతారిక : ఈ విధముగ అనుబ్రాహ్మణమునందలి చతుర్థానువాకముచేత వరుణప్రఘాసాది విధులు దేవతా ప్రశంసలును చెప్పఁబడినవి. ఇఁక పంచమానువాకముచేత హవిరాసాదనాది ప్రయోగములు చెప్పఁబడుచున్నవి. అందు వేదిద్వయమందు హవిస్సాదన వ్యవస్థను శ్రుతి విధించుచున్నది.

అర్థము : ఉత్తరస్యాం వేద్యామ్ = ఉత్తరవేదియందు, అన్యాని హవీంషి=మారుత్యామికకంటె ఇతరములైన ఆగ్నేయాద్యష్ట హవిస్సులను, సాదయతి=ఁుంచవలెను. దక్షిణాయామ్=దక్షిణ వేదియందు, మారుతీమ్=మారుతియైన ఆమిక్షా రూప హవిస్సును, సాదయతి. వీనాఃఁ=ఈ మరుత్తులను, అపధురమేవ=బహువిధ హవిర్వహన యోగ్య భూమియైన ఉత్తర వేది నుండి అపగమన మగునట్లుగా వేద్యంతరమునందే, యునక్తి=ఈ యజమానుఁడు సమకూర్చినవాఁడగును. అథో=మఱియు, ఆసామ్=ఈ మరుత్పజలయొక్క, ఓజఃఁ=బలమును, అవహరత్యేవ=తిరస్కరించినవాఁడే యగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, బ్రహ్మణశ్చ=బ్రాహ్మణునినుండియు, క్షత్రాచ్చ=క్షత్రియునినుండియు, అన్యతఃఁ=గ్రామాంతరమునందు, ఇమాఃఁ=ఈ మరుత్పజలు, అపక్రమిణీఃఁ=అపక్రమించుచున్నారు (పాఱిపోవుచున్నారు).

తాత్పర్యము : మారుత్యామికకంటె అన్యములైన ఆగ్నేయాది హవిస్సులు అష్ట హవిస్సులను ఉత్తరవేదియందు ఉంచవలెను. దేవతలలో మరుత్తులు దేవలోకములో శ్రోత్రియులుగా నున్నారు. మారుత్యామికను దక్షిణవేదియందు ఉంచవలెను. ఇట్లు చేయుటవలన యజమానుఁడు బహువిధ హవిర్వహన యోగ్యమైన ఉత్తరవేదినుండి మరుద్రూప ప్రజలను తొలఁగిపోవునట్లు చేసినవాఁడగును. అనఁగా ఇట్టి ప్రజలను వేద్యంతరమందు చేర్చినవాఁడగును. మఱియు ఈ మరుత్తులయొక్క బలమును నిశ్చయముగ తిరస్కరించినవాఁ డగును. మరుద్రూప ప్రజలను తిరస్కరించుటవలన బ్రాహ్మణ జాతి నుండి, క్షత్రియజాతి నుండియు ఈ విద్రూప ప్రజలు గ్రామాంతరమందు, వాటికాంతరమందును వెళ్ళి యుంటున్నారు. విశఃఁ=గోమటులు. ప్రజలు. వాటిక=ఇండ్లవరుస. వాటికాంతరము= మఱియొక ఇండ్లవరుస. ఇవిధ వేది ద్వయమందు హవిస్సాదన వ్యవస్థ విధించఁబడినది.

2. మంత్రము : మారుత్యా పూర్వయా ప్రచరతి । అన్యత మేవాన్వయజతే । వారుణ్యోత్తరయా । అన్తత ఏవ వరుణ మన్వయజతే ।

అర్థము : మారుత్యా పూర్వయా ప్రచరతి=మారుత్యామిక ప్రథమమున అనుష్ఠించఁబడుచున్నది. అన్యతమేవ=దోషమునే, అన్వయజతే=నశింపఁజేయుచున్నాఁడు. వారుణ్యా ఉత్తరయా ప్రచరతి=ఉత్తరకాలీనమైన వారుణ్యామికచే అనుష్ఠింపఁబడి న్నాఁడు. (తేన=ఆ ఉత్తరకాలీనానుష్ఠానముచే,) అన్తతఃఁ ఏవ=సర్వవిధములచేత, వరుణమ్=వరుణపాశ రూప జలోదర రోగమును, అవయజతే=నశింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము : పాతముచేతనే ప్రాప్తమైన అనుష్ఠాన (ప్రచార) పౌర్వాపర్యయమును శ్రుతి యిచట ప్రశంసించుచున్నది. యజమానుఁడు మరుద్దేవతాకమైన అమిక్షను ప్రథమమున అనుష్ఠించుటచే దోషమును పోఁగొట్టుచున్నాఁడు. తదనంతరము వరుణ దేవతాకమైన అమిక్షను అనుష్ఠించుటచే వరుణపాశ రూప జలోదర రోగమును సర్వత్రైవ నశింపఁజేయుచున్నాఁడు.

3. మంత్రము : యదేవాధ్వర్యుఃఁ కరోతి (ఁ) । తత్ప్రతిప్రస్థాతా కరోతి । తస్మాద్యత్ర్కేయా న్యరోతి । తత్పాపీయా న్యరోతి ।

అర్థము : అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు, యదేవఁ=ఏ యంగమునే, కరోతి=చేయుచున్నాఁడో, తత్=ఆ యంగమును, ప్రతిప్రస్థాతా=ప్రతిప్రస్థాత, కరోతి=చేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, శ్రేయాన్=శ్రేష్ఠుఁడైన పురుషుఁడు, యత్=దేనిని, కరోతి=చేయుచున్నాఁడో, పాపీయాన్=అల్పుఁడు, తత్=దానిని, కరోతి=చేయుచున్నాఁడు.

భాష్యార్యము : పూర్వ మంత్రమున చెప్పఁబడిన అనుష్ఠానముకంటె ప్రాచీనములైన యజ్ఞాంగముల అనుష్ఠాన విషయమున పూర్వోక్త పౌర్వాపర్య వైపరీత్యమును శ్రుతి యిచట విధించుచున్నది. అధ్వర్యుఁడు ఉత్తర వేదియందలి వారుణియైన ఆమిక్షను అనుష్ఠించుచుండును. ప్రతిప్రస్థాత దక్షిణ వేదియందు మారుతియైన ఆమిక్షను అనుష్ఠించుచుండును. ఆ ఉత్తరవేది యందు ఏ యే అన్వాధానాదికమైన ఒక్కొక్క అంగమును అధ్వర్యుఁడనుష్ఠించునో, ఆ యా అంగమును ప్రతి ప్రస్థాత అనుష్ఠించవలెను. అందువలనే లోకమునందు కూడ సందిగ్ధములైన లౌకిక వైదిక వ్యవహారములందు ప్రామాణికుఁడుగా సంప్రతిపత్తి గల పురుషుఁడు దేనిని చేయునో, దానినే మూఁఢుఁడు కూడ చేయుచున్నాఁడు.

4. మంత్రము : పత్నీం వాచయతి । మేధ్యామేవైనాం కరోతి । అథో తప ఏవైనాముప నయతి ।

అర్థము : పత్నీం వాచయతి=విద్యమాన జారు నుద్దేశించి యజమాన భార్యను ప్రతిప్రస్థాత చెప్పించవలెను. (తేన=ఆ చెప్పించుటచే,) వీనామ్=ఈ యజమాన పత్నిని, మేధ్యామేవ=యాగ యోగ్యురాలినిగానే, కరోతి=చేయుచున్నాఁడు. అథో=మఱియు, తపఃఁ ఏవ=సభామధ్యమున మానహాని సహిష్ణుత్వ రూపమైన తపస్సును, వీనామ్=ఈ యజమాన పత్నిని, ఉపనయతి=ప్రతిప్రస్థాత పొందించుచున్నాఁడు.

భాష్యార్యము : పాపీయని పాపమును ప్రఖ్యాపనము చేయవలెనని స్మృతికారులు చెప్పియున్నారు కావున, ప్రతి ప్రస్థాత యజమానపత్నికిఁ గల జారుని గుఱించి ఆమెచే చెప్పించవలెను. అట్లు చెప్పించుటచే ఆమెను యాగయోగ్యురాలినిగాఁ జేసినవాఁ డగును. మఱియు సభామధ్యమందు మానహాని సహిష్ణుత్వ రూపమైన తపస్సును ఆమెకు పొందించినవాఁ డగును. జారుఁడు=వ్యభిచరించెడు పురుషుఁడు.

5. మంత్రము : యజ్జారగ్ం సన్తం న ప్రబ్రూయాత్ । ప్రియం జ్ఞాతిగ్ం రున్ధ్యాత్ । అసౌ మే జార ఇతి నిర్దిశేత్ । నిర్దిశ్యైవైనం వరుణపాశేన గ్రాహయతి (ఁ) ।

అర్థము : సన్తం జారమ్=ఉంటున్న జారుని గూర్చి, న ప్రబ్రూయాత్ యత్=స్పష్టముగ చెప్పనియెడల, ప్రియం జ్ఞాతిమ్=ప్రియుఁడైన జ్ఞాతిని, రున్ధ్యాత్=నిరోధించిన దగును. 'అసౌ=ఇతఁడు, మే=నాకు, జారఃఁ ఇతి=జారుఁడని నిర్దిశేత్=యజమాన పత్ని నిర్దేశించవలెను.' నిర్దిశ్యైవ=నిర్దేశించియే, ఏనమ్=ఈ జారుని, వరుణపాశేన=వరుణపాశ రూప జలోదర రోగమునే, గ్రాహయతి=గ్రహింపఁజేసిన దగును.

భాష్యార్యము : ఆ యజమాన పత్నికి సిగ్గును విడిచి జారనిర్దేశమును శ్రుతి యిచట విధించుచున్నది. యజమాన పత్ని ఉన్న జారుని గుఱించి స్పష్టముగ పలుకనిచో, ప్రియుఁడైన జ్ఞాతిని నిరోధించిన దగును. 'ఇతఁడు నాకు జారుఁడు' అని యజమానపత్ని నిర్దేశించవలెను. అప్పుడు ఆమె నిర్దేశించియే ఈ జారునకు వరుణపాశ రూపమైన జలోదర రోగమును కలుగఁజేసిన దగును.

6. మంత్రము : ప్రఫూర్వ్యా వ్నవామహ ఇతి పత్నీ ముదానయతి । అహ్నైవైనామ్ ।

అర్థము : ''ప్రఫూర్వ్యా వ్నవామహే'' ఇతి=''ప్రఫూర్వ్యా వ్నవామహే మరుతో యజ్ఞవాససః కర్మ్యేణ సజోషసః'' అను మంత్రముచే, పత్నీమ్=యజమాన పత్నిని, ఉదానయతి=ప్రతిప్రస్థాత ఆహ్వానించవలెను. అనేన=ఈ మంత్రపాఠముచే, వీనామ్=ఈ యజమాన పత్నిని, అహ్నైవ=ఆహ్వానించినవాఁడే యగును.

తాత్పర్యము : వరుణ పాశ రూప కర్మను నశింపఁజేయునవి వరుణప్రఘాసములు. ఆ వరుణప్రఘాసములను గూర్చి అర్థం వరుణప్రఘాస్యులు. అనఁగా మరుద్గణములు. అట్టి మరుద్గణముల నాహ్వానించుమన్నాము అని చెప్పునట్టి 'ప్రఘాస్యా స్తవామహే' ఇత్యాది మంత్రమును పఠించుచు ప్రతిప్రస్థాత యజమాన పత్నిని ఆహ్వానించవలెను. ఈ మంత్రపాఠముచే ప్రతిప్రస్థాత యజమాన పత్నిని ఆహ్వానించినవాఁడే యగును.

7. మంత్రము : **యత్పత్నీ పురోనువాక్యా మనుబ్రూయాత్। నిర్వీర్యో యజమానః స్యాత్। యజమానో వన్యాహ। ఆత్మన్నేవ వీర్యం ధత్తే। ఉభౌ యాజ్యాగం సవీర్యత్వాయ।**

అర్థము : పత్నీ=యజమానపత్ని, పురోనువాక్యామ్=''మో షూ ణ ఇన్ద్ర పృత్సు'' ఇత్యాదిపురోనువాక్యను (మంత్ర విశేషమును), అనుబ్రూయాత్ యత్=పఠించుచో, యజమానః=యజమానుఁడు, నిర్వీర్యః=సామర్థ్య శూన్యుఁడు, స్యాత్=అగును, యజమానః=యజమానుఁడు, అన్వాహ=పఠించవలెను. ఆత్మన్నేవ=తనయందే, వీర్యమ్=సామర్థ్యమును, ధత్తే=ధరించును. ఉభౌ=యజమానుఁడు, యజమాన పత్నియు, యాజ్యామ్=''యద్గ్రామే యదరణ్యే'' ఇత్యాది యాజ్యను (మంత్ర విశేషమును), అన్వాహతుః=పఠించవలెను. వీతత్=ఇది, సవీర్యత్వాయ=సామర్థ్యము కలిగియుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ''మో షూ ణ ఇన్ద్ర'', ''యద్గ్రామే యదరణ్యే'' అను ఈ రెండు యాజ్యా పురోనువాక్యలకు హవిస్త్యాగమును పవదించుటకై పురోనువాక్యను యజమానుఁడు పఠించవలెననియు, యాజ్యను ఉభయులు పఠించవలెననియు శ్రుతి యిచట విధించినది. పురోనువాక్యను యజమాన పత్ని పఠించుచో యజమానుఁడు నిర్వీర్యుఁ డగును. కనుక యజమానుఁడు పురోనువాక్యను పఠించవలెను. దీనివలన యజమానుఁడు తనయందు వీర్యమును ధరించును. ఉభయులు యాజ్యను పఠించవలెను. దీనివలన ఉభయులకు సామర్థ్యము కలుగును. యాజ్యా దృష్టాంతముచే పురోనువాక్యయందుఁ గూడ ప్రాప్తమైన పత్నిని ఈ అర్థవాదముచే శ్రుతి వారించినది.

8. మంత్రము : **యద్గ్రామే యదరణ్య ఇత్యాహ। యథోదితమేవ వరుణ మవయజతే।**

అర్థము : ''యద్గ్రామే యదరణ్యే'' ఇతి ఆహ=మేము గ్రామ విషయమునఁగాని, అరణ్య విషయమునఁగాని, ఏ పాపము చేసితిమో, అని 'యద్గ్రామే యదరణ్యే' ఇత్యాది యాజ్య చెప్పినది. యథోదితం వరుణమ్=పుట్టిన పాపమునే, అవయజతే=యజమానుఁడు కరంభ హోమముచే పోఁగొట్టుకొనుచున్నాఁడు.

తాత్పర్యము : వరుణుఁడు పాపరూపమున ప్రవేశించి యజ్ఞఘాతి అయెనను అభిప్రాయముచే 'యద్గ్రామే' ఇత్యాది యాజ్యయందలి వీనిశబ్దముచే వరుణుఁడు వివక్ష చేయఁబడెనని ఈ బ్రాహ్మణమునందు చూపఁబడినది. తాత్పర్యము స్పష్టము. (ఈ యాజ్యా పురోనువాక్యాది మంత్రములు నాలుగు కలవు. ఆ నాలుగు మంత్రములను పఠించుచు కరంభపాత్ర జాతమును యజమానుఁడు హోమము చేయవలెనని ప్రథమకాండమునందలి ఆ ప్రకరణమునందు చెప్పఁబడినది. తద్విషయకు వివరణమును అచటనే చూడవలెను.)

9. మంత్రము : **యజమాన దేవత్యో వా ఆహవనీయః (౩)। భ్రాతృవ్యదేవత్యో దక్షిణః। యదాహవనీయే జుహుయాత్। యజమానం వరుణపాశేన గ్రాహయేత్।**

అర్థము : ఆహవనీయః=ఆహవనీయాగ్ని, యజమాన దేవత్యః వై=యజమానదేవత్యుఁడే, దక్షిణః=దక్షిణాగ్ని, భ్రాతృవ్య దేవత్యః=శత్రు దేవత్యుఁడు. ఆహవనీయే= ఆహవనీయాగ్నియందు, జుహుయాత్ యత్=హోమము చేయుచో, యజమానమ్=యజమానుని, వరుణపాశేన= వరుణపాశమున, గ్రాహయేత్=గ్రహింపఁజేసినవాఁ డగును.

తాత్పర్యము : దక్షిణవేదియందలి అగ్నియందు హోమమును విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది. ఉత్తర దిశయందలి వేదియందు స్థాపనమునే నిష్పన్నమైనది ఆహవనీయము. ఇతర వేదియందలి అగ్ని దక్షిణాగ్ని. ఆహవనీయము యజమాన దేవత్యమే. దక్షిణాగ్ని భ్రాతృవ్య దేవత్యము ఆహవనీయాగ్నియందు అధ్వర్యుఁడు హోమము చేయుచో యజమానుని వరుణపాశముచే గ్రహింపఁజేయువాఁ డగును.

10. మంత్రము : **దక్షిణేఽగ్నౌ జుహోతి। భ్రాతృవ్యమేవ వరుణపాశేన గ్రాహయతి।**

అర్థము : దక్షిణే అగ్నౌ=దక్షిణాగ్నియందు, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) జుహోతి=హోమము చేయవలెను. (తదా=అప్పుడు,) భ్రాతృవ్యమేవ=శత్రువునే, వరుణపాశేన=వరుణపాశముచే, గ్రాహయతి=గ్రహింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి దక్షిణాగ్నియందు హోమమును విధించుచున్నది. అధ్వర్యుఁడు దక్షిణాగ్నియందు కరంభపాత్ర జాతమును హోమము చేయవలెను. అప్పుడతఁడు శత్రువునే వరుణపాశముచే గ్రహింపఁజేసినవాఁ డగును.

11. మంత్రము : **శూర్పేణ జుహోతి। అన్యమేవ వరుణ మవయజతే।**

అర్థము : శూర్పేణ=చేటతో, జుహోతి=హోమము చేయవలెను. అన్యమ్=అన్నసాధనమైన శూర్పమందు వీర్పడిన భోజ్యద్రవ్యమును, వరుణమేవ=నాశము చేయువానినే, అవయజతే=నశింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోమసాధనముగా జుహువును అపవదించుటకై శూర్పమును విధించుచున్నది. అధ్వర్యుఁడు కరంభపాత్ర సమూహమును శూర్పముతో హోమము చేయవలెను. అప్పు డతఁడు భోజ్యద్రవ్య వినాశనే నశింపఁజేసినవాఁ డగును. అన్నసాధనే=శూర్పే, భవమ్ అన్యమ్=భోజ్యద్రవ్యము.

12. మంత్రము : **శీర్షన్నధిధాయ జుహోతి। శీర్షత ఏవ వరుణ మవయజతే। ప్రత్యఞ్చిష్ఠ ఋచ్ఛతి (౪)। ప్రత్యఞ్చేవ వరుణపాశా న్ని ర్ముచ్యతే।**

అర్థము : శీర్షన్ అధినిధాయ=కరంభపాత్ర పూర్ణమైన శూర్పమును శిరమునందు ఉంచుకొని, జుహోతి=హోమము చేయవలెను. శీర్షతః ఏవ=శిరమునుండియే, వరుణమ్=రోగసమూహమును, అవయజతే=నశింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. ప్రత్యఞ్ఞిష్ఠన్=పశ్చిమాభిముఖుఁడై నిలుచుండును, జుహోతి=హోమము చేయవలెను. ప్రత్యఞ్చేవ=పశ్చిమముననే వరుణుఁడు ప్రతిహరుఁ డగుటచే ప్రబలుఁ డగుచునే, వరుణపాశాత్=వరుణ పాశమునుండి, నిర్ముచ్యతే=నిష్క్రమ్యుఁడై విడిపింపఁబడుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోమమునందు గుణద్వయమును క్రమముగ విధించుచున్నది. అధ్వర్యుఁడు కరంభపాత్ర పూర్ణమైన శూర్పమును ఒకమాఱు శిరస్సుపైని ఉంచుకొని పిమ్మట హోమము చేయవలెను. ఆ హోమముచే శిరోరోగాదికము శమించును. పశ్చిమాభిముఖముగ నిలుచుండి హోమము చేయవలెను. ఆ పశ్చిమాభిముఖ హోమముచే వరుణుఁడు పశ్చిమముననే ప్రతిహరుఁ డగుటచే హోమకర్త ప్రబలుఁడే అగుచు వరుణపాశమునుండి నిష్క్రమ్యుఁడై విడిపింపఁబడును.

13. మంత్రము : **అక్రన్కర్మ కర్మకృత ఇత్యాహ। దేవానృణం నిరవదాయ। అన్యథా గృహముపప్రేతేతి వావైతదాహ।**

అర్థము : ''అక్రన్కర్మ కర్మకృతః'' ఇతి ఆహ='కర్మను జేయునట్టి అధ్వర్యు ప్రభృతి యజమానపర్యంతము గల సర్వులు కరంభపాత్ర హోమాంతమైన కర్మను చేసిరి', అని ఆ మంత్రభాగము చెప్పినది. దేవానృణం=దేవతలకు ప్రత్యర్పణీయమైన ఋణమును, నిరవదాయ=నిశ్శేషముగ ప్రత్యర్పణము చేసి, అనృణాః=ఋణ రహితులై, గృహాన్ ఉపప్రేత ఇతి వావ ఏతత్ ఆహ=గృహములకు పొండు అనియే ఈ 'అక్రన్కర్మే'త్యాది మంత్రము చెప్పినది.

తాత్పర్యము : ''అవ్రన్కర్మ కర్మకృతః'' ఇత్యాది మంత్రముయొక్క తాత్పర్యమును ఈ బ్రాహ్మణము వివరించుచున్నది. అధ్వర్యు ప్రభృతు లందఱు కరంభపాత్ర హోమాంతము వఱకుఁ గల కర్మను చేసినారు. ఓ అధ్వర్యు ప్రభృతులారా! దేవతలకు ప్రత్యర్పణీయమైన ఋణమును నిర్హేషముగ ప్రత్యర్పణము చేసి ఋణ రహితులై స్వగృహమునకు పొండు అనియే ఫై మంత్రముయొక్క తాత్పర్యము.

14. మంత్రము : వరుణగృహీతం వా ఏతద్యజ్ఞస్య। యద్యజుషా గృహీతస్యాతిరిచ్యతే। తుషాశ్చ నిష్క్రాసశ్చ।

అర్థము : యజుషా=మంత్రముచే, గృహీతస్య=గ్రహింపఁబడిన ద్రవ్యమునకు, తుషాః చ=పొట్టు (డీఱ), నిష్క్రాసః చ=పాత్రమందు లగ్నమైన అమిక్షా లేపమును, యత్=ఏది కలదో, యజ్ఞస్య వీతత్=యజ్ఞసంబద్ధమైన ఇది, వరుణ గృహీతం వై=వరుణ గృహీతమే.

తాత్పర్యము : ఇచట శ్రుతి అవభృథ ద్రవ్యమును విధించుటకై ప్రస్తుతించుచున్నది. వారుణ యాగమునందు యవలయందలి పొట్టు, (డీఱ), పాత్రమున లగ్నమైన అమిక్షా లేపమును పూర్వము మంత్రముచే గ్రహించఁబడిన ద్రవ్యమునకు అతిరిక్తమైన అంశము. కనుక యజ్ఞసంబద్ధమైన యీ అంశము వరుణ గృహీత మైనదే.

15. మంత్రము : తుషైశ్చ విష్క్రాసేన చావభృథ మవైతి। వరుణగృహీతేనైవ వరుణ మవయజతే।

అర్థము : తుషైశ్చ=పొట్టుతోడను, నిష్క్రాసేన చ=పాత్రలగ్నమైన అమిక్షా లేపముతోడను, అవభృథమ్=అవభృథ కర్మను, అవైతి=పొందవలెను. వరుణగృహీతేనైవ=వరుణ గృహీతమైన పదార్థముచేతనే, వరుణమ్=వరుణుని, అవయజతే=నశింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి అవభృథ ద్రవ్యమును విధించుచున్నది. యజమానుఁడు అధ్వర్యు ప్రభృతులతోఁ గూడ యవల పొట్టుతోను, నిష్క్రాసముతోను అవభృథ కర్మ ననుష్ఠించవలెను. అప్పుడు వరుణ గృహీత ద్రవ్యముచేతనే వరుణుని నశింపఁజేసినట్లగును.

16. మంత్రము : అపోఽవభృథ మవైతి (ఈ)। అప్సు వై వరుణఃసాక్షాదేవ వరుణ మవయజతే। ప్రతియుతో వరుణస్య పాశ ఇత్యాహ। వరుణపాశాదేవ నిర్ముచ్యతే। అప్రతీక్ష మాయన్తి। వరుణస్యానర్తిత్యై। ఏధోఽస్యేధిషీమహీత్యాహ। సమిధైవాగ్నిం నమస్యన్త ఉపాయన్తి। తేజోఽసి తేజో మయి ధేహీత్యాహ। తేజ ఏవాఽఽత్మన్ధత్తే (ఓ)।

కరోతి గ్రాహయత్యాహవనీయ స్తిష్ఠఞ్జుహోత్యపోఽవభృథ మవైతి ధత్తే।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే షష్ఠ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ఈ ॥

అర్థము : అపః అవభృథమ్ అవైతి=ఉదకములను గూర్చి అవభృథమును అనుష్ఠించవలెను. (ఉదకములందు చేయవలెనని యర్థము.) వరుణః=వరుణుఁడు, అప్సు వై=ఉదకములందే, (తిష్ఠతి=ఉంటున్నాఁడు.) సాక్షాదేవ=వ్యవధానము లేకుండనే, వరుణమ్=వరుణుని, అవయజతే=(ఉదకములందు హోమము చేయుటచే) నశింపఁజేయుచున్నవాఁ డగుచున్నాఁడు. ''ప్రతియుతో వరుణస్య పాశః'' ఇతి ఆహ=వరుణునియొక్క పాశము పరిత్యక్తమని మంత్రము చెప్పుచున్నది. (అనేన=ఈ వరుణపాశ పరిత్యాగముచే,) వరుణపాశాదేవ=వరుణపాశమునుండియే, నిర్ముచ్యతే=విడువఁబడుచున్నాఁడు.

అప్రతీక్షమ్ ఆయన్తి=పృష్ఠభాగమును చూడకుండ తిరిగిరావలెను. (ఏతత్=ఈ ఆగమనము.) వరుణస్య=వరుణునియొక్క, అన్తర్తిత్యై=అంతర్ధానము (అదర్శనము) కొఱకు, భవతి=అగుచున్నది. ''ఏధోఽస్యేధిషీమహి'' ఇతి ఆహ='ఓ అగ్నీ! ఈ సమిధచే నీవు అభివృద్ధుఁడ వగుచున్నావు. కనుక నీ యనుగ్రహమువలన మేము కూడ సమృద్ధుల మగుదుము' అను మంత్రములచే, సమిధైవ=సమిధచేతనే, అగ్నిమ్=అగ్నిని, నమస్యన్తః=నమస్కరించుచున్నవారై, ఉపాయన్తి=అగ్ని సమీపమును గూర్చి రావలెను. ''తేజోఽసి తేజో మయి ధేహి'' ఇతి ఆహ=ఓ అగ్నీ! నీవు తేజస్వరూపుడగుచున్నావు. కనుక నాయందు తేజస్సును స్థాపించుము అని మంత్రము చెప్పినది. అనేన=దీనిచే, తేజః ఏవ=తేజస్సునే, ఆత్మన్=తనయందు, ధత్తే=ధరించుచున్నాఁడు.

తాత్పర్యము : సోమికావభృథ కర్మను స్మరింపఁజేయుటకై అచటఁగల అర్థవాదసహిత విధులను శ్రుతి యిచట అనువదించుచున్నది. అవభృథ కర్మను ఉదకములందు అనుష్ఠించవలెను. వరుణుఁడు ఉదకములకధిపతికావున ఉదకములందుఁ ఉంటున్నాఁడు. అచట హోమము చేయుటచే యజమానుఁడు వ్యవధానము లేకుండనే వరుణుని నశింపజేసినవాఁ డగును. కర్మానుష్ఠానానంతరము ''ప్రతియుతః'' అను మంత్రముచేత ఉదక సమీపమును పరిత్యజించవలెను. ఉదకములందుఁ గల వరుణపాశము పరిత్యజింపఁబడినదని అర్థము. పరిత్యజించి పృష్ఠ భాగమును చూడకయే యజమానాదులు తిరిగి రావలెను. వచ్చి ''ఏధోఽసి,'' ''తేజోఽసి'' అనునెందు మంత్రములచే ఆహవనీయాగ్నియందు సమిధ నుంచవలెను. ఓ అగ్నీ! నీవు ఈ సమిధనే అభివృద్ధుడగుచున్నావు. నీ యనుగ్రహమువలన మేము కూడ సమృద్ధుల మగుదుము. సమిధవలన పుట్టిన జ్వాలచే నీవు తేజస్స్వరూపుఁడవగుచున్నావు. కనుక నాయందు తేజస్సును స్థాపించుము అని యజమానుఁడు ప్రార్థించుటచే తనయందు తేజస్సునే స్థాపించుకొనినవాఁ డగును.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే షష్ఠ ప్రపాఠకే
షష్ఠోఽనువాకః

1. మంత్రము : దేవాసురాఃసంయత్తా ఆసన్।సోఽగ్నిరబ్రవీత్।మమేయ మనీకవతీ తనూఃI తాం ప్రీణీత।అథాసురా నభిభవిష్యథేతి।
తే దేవా అగ్నయేఽనీకవతే పురోడాశ మష్టాకపాలం నిరవపన్ । సోఽగ్నిరనీకవాన్స్వేన భాగధేయేన ప్రీతఃI
చతుర్ధాకనీకాన్యజనయత। తతో దేవా అభవన్। పరాఽసురాఃI(౧)।యదగ్నయేఽనీకవతే పురోడాశమష్టాకపాలం
నిర్వపతి।అగ్నిమేవానీకవన్తగ్ం స్వేన భాగధేయేన ప్రీణాతి।సోఽగ్నిరనీకవాన్స్వేన భాగధేయేన ప్రీతఃI చతుర్ధాకనీకాని
జనయతే।

అవతారిక: పంచమానువాకమునందు హవిరాసాదనాది ప్రయోగములు చెప్పఁబడినవి. అనుబ్రాహ్మణమందలి ఠః షష్ఠానువాకమునందు చాతుర్మాస్య యాగమునందు సాకమేధ మనెడి తృతీయ పర్వమునందు అనుష్ఠేయములును, ముఖ్యబ్రాహ్మణ విహితములైన మూఁడు ఋక్కులు వ్యాఖ్యానింపఁబడుచున్నవి.

అర్థము : దేవాసురాఃదేవతలు, అసురులు, సంయత్తాఃయుద్ధసన్నద్ధులైరి. సఃఅగ్నిఃఆ అగ్ని, అబ్రవీత్పలికెను. మమనాయొక్క, ఇయం తనూఃఈ శరీరము, అనీకవతీఅనీకవతి (సైన్యవతి) నామకము. తామ్ఆ అనీకవతి శరీరమును, ప్రీణీతసంతోషఁజుఁడు. అథఅనంతరము, అసురాన్అసురులను, అభిభవిష్యథపరిభవించుఁడు. (ఇతి అబ్రవీత్అనిపలికెను.)తేదేవాఃఆ దేవతలు, అనీకవతేఅగ్నయేఅనీకవంతుఁడైన అగ్నికొఱకు, అష్టాకపాలమ్ఎనిమిది కపాలములందు సంస్కరించఁబడిన, పురోడాశమ్పురోడాశమును, నిరవపన్నిర్వాపము చేసిరి. అనీకవాన్అనీకవంతుఁడైన, సఃఅగ్నిఃఆ యగ్ని, స్వేన భాగధేయేనతనకర్పించఁబడిన పురోడాశ భాగముచే, ప్రీతఃసంతోషించినవాఁడై, అనీకానిసేనలను, చతుర్ధానాలుగు విధములుగ, అజనయతపుట్టించెను. తతఃఆ చతుర్విధసైన్యమువలన, దేవాఃదేవతలు, అభవన్విజయులైరి. అసురాఃఅసురులు, పరాఃఅభవన్పరాభూతులైరి.

అనీకవతేసైన్యవంతుఁడైన, అగ్నయేఅగ్నికొఱకు, అష్టాకపాలమ్అష్టాకపాల సంస్కృతమైన, పురోడాశమ్పురోడాశమును, నిర్వపతి యత్నిర్వాపము చేయుచున్నచో, అనీకవన్తమ్సైన్యవంతుఁడైన, అగ్నిమేవఅగ్నినే, స్వేన భాగధేయేనస్వీయ పురోడాశ భాగముచే, ప్రీణాతిసంతోషపఱుచున్నాఁడు. అనీకవాన్సైన్యవంతుఁడైన, సఃఅగ్నిఃఆ అగ్ని, స్వేన భాగధేయేనస్వీయపురోడాశ భాగముచే, ప్రీతఃసంతుష్టుఁడై, చతుర్ధానాలుగు విధములుగా, అనీకానిసైన్యములను, జనయతేపుట్టించుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వము దేవాసురులు యుద్ధసన్నద్ధులు కాఁగా, అగ్ని తనయొక్క అనీకవత్తైన శరీరమును సంతోషఁజుచి, అనంతరము అసురులను పరిభవించుడని దేవతలతో పలికెను. అప్పుడు దేవతలు అనీకవంతుఁడైన అగ్నికై అష్టాకపాల పురోడాశమునర్పించిరి. అనీకవంతుఁడైన అగ్ని తన కర్పించిన పురోడాశ భాగముచే తృప్తుఁడై నాలుగు దిక్కులందును గల అసురులనవరోధించుటకై నాలుగు విధములుగ సైన్యములను కల్పించెను. ఆ చతుర్విధ సైన్యముచేత దేవతలు విజయులైరి. అసురులు పరాభూతులైరి. కనుక అనీకవంతుఁడైన అగ్నికి అష్టాకపాల పురోడాశమునర్పించినచో ఆ పురోడాశ భాగముచే అగ్ని తృప్తుఁడగును. తన పురోడాశ భాగముచే తృప్తుఁడైన అగ్ని నాలుగువిధములుగ సైన్యములను పుట్టించును.

మూఁడవదియైన సాకమేధ పర్వమునందు ముఖ్యబ్రాహ్మణమునే విధించఁబడిన ఋక్కులలో ప్రథమేష్టి దేవతా గుణమును శ్రుతి యిచట ప్రశంసించినది. అనీకము-సైన్యము.

2. మంత్రము : అసౌ వా ఆదిత్యోఽగ్నిరనీకవాన్।తస్య రశ్మయోఽనీకాని।సాకగ్ం సూర్యేఽభ్యుదితా నిర్వపతి।సాకాదేవాస్మా అనీకాని
జనయతి।

అర్థము : అనీకవాన్అగ్నిఃఅనీకవంతుఁడైన అగ్ని, అసౌ ఆదిత్యఃవైఠఃకనఁబడుచున్న ఆదిత్యుఁడే, తస్యఆ ఆదిత్యుని యొక్క, రశ్మయఃకిరణములు, అనీకానిఅనీకములు, భవన్తిఅగుచున్నవి. ఉద్యతా సూర్యేణ సాకమ్ఉదయించుచున్న సూర్యునితోఁగూడ, (సూర్యోదయ కాలమందని యర్థము.) నిర్వపతిపూర్వోక్తమైన అష్టాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. సాకాదేవఁబెంటనే, అస్మైపురోడాశ నిర్వాపము చేసిన ఠః యజమానునికొఱకు, (అగ్నిఃఅగ్ని.) అనీకానిసైన్యములను, జనయతిపుట్టించుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి సూర్యోదయకాలమును ప్రశంసించుచున్నది. అనీకవంతుఁడైన అగ్ని ఠః కనఁబడుచున్న ఆదిత్యుఁడే. ఆ ఆదిత్యుని రశ్మలు సైన్యము లగును. ఆదిత్యుఁడు ఉష్ణఁ డగుటవలన అగ్నిగా వర్ణించఁబడెను. ఆ విధముగనే ఉత్సాహవంతులైన యోధులవలె అంతటను ప్రసరించుటవలన రశ్మలు అనీకములుగా వర్ణించఁబడినవి. కనుకసూర్యుఁడు ఉదయించుచుండఁగా పురోడాశ నిర్వాపము చేయవలెను. అందువలన వ్యవధానము లేకుండనే అగ్ని సైన్యములను పుట్టించును.

3. మంత్రము : తే కసురాఃపరాజితా యన్తఃద్యావాపృథివీ ఉపాశ్రయన్(౨)।తే దేవా మరుద్భ్యఃసాంతపనేభ్యశ్చరుం నిరవపన్।
తాన్ద్యావాపృథివీభ్యా మేవేభయతఃసమతపన్।యన్మరుద్భ్యఃసాంతపనేభ్యశ్చరుం నిర్వపతి।ద్యావాపృథివీభ్యామేవ
తదుభయతో యజమానో భ్రాతృవ్యా న్త్సంతపతి।

అర్థము : తేఅసురాఃఆ అసురులు, పరాజితాఃపరాజితులై, యన్తఃపోవుచు, ద్యావాపృథివీద్యావాభూములను, ఉపాశ్రయన్ఆశ్రయించిరి.తేదేవాఃఆ దేవతలు, సాంతపనేభ్యఃసంతాపమును కలుగఁజేయునట్టి, మరుద్భ్యఃమరుద్దేవతలకొఱకు, చరుమ్చరు హవిస్సును, నిరవపన్నిర్వాపము చేసిరి. తాన్ఆ అసురులను, ద్యావాపృథివీభ్యామేవ ఉభయతఃద్యావా భూముల ఉభయ పార్శ్వములందు, సమతపన్బాగుగ తపింపఁజేసిరి. సాంతపనేభ్యఃమరుద్భ్యఃసంతాపమును కలుగఁజేయునట్టి మరుద్దేవతలకొఱకు, చరుమ్చరు హవిస్సును, నిర్వపతి యత్నిర్వాపము చేయుచున్నచో, తత్ఆ చరు నిర్వాపమువలన, యజమానఃచరు నిర్వాపము చేసిన యజ్ఞకర్త, ద్యావాపృథివీభ్యామేవద్యావాభూములయొక్కయే, (షష్ఠ్యర్థే పంచమీ.) ఉభయతఃఉభయ భాగములందును, భ్రాతృవ్యాన్శత్రువులను, సంతపతిబాగుగ తపింపఁజేసినవాఁ డగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి ద్వితీయేష్టి దేవతా గుణమును ప్రశంసించుచున్నది. ఆ అసురులు పరాజితులై పోయి ద్యావాభూముల నాశ్రయించిరి. అప్పు డా దేవతలు సంతాపమును కలుగఁజేయునట్టి మరుద్దేవతలై చరు హవిస్సు నొసఁగి తన్మహిమచే ఆ అసురులను డిగ్భ్వాధో భాగములందు ప్రహారాద్యుపద్రవముచే బాగుగ తపింపఁజేసిరి.

4. మంత్రము : మధ్యందినే నిర్వపతి।తర్హి హి తేజ్జిష్ఠం తపతి।

అర్థము : మధ్యందినే నిర్వపతి=మరుత్తులకు మధ్యాహ్న సమయమున చరు హవిస్సును నిర్వాపము చేయవలెను. తర్హి=అ మధ్యాహ్న కాలమందు, తేష్టిష్మమ్=తీక్ష్ణముగా, తపతి హి=సూర్యుడు తాపము కలుగఁజేయుచున్నాఁడు కదా!

తాత్పర్యము : ఇచట శ్రుతి కాలమును ప్రశంసించుచున్నది. సూర్యుడు మధ్యాహ్న కాలమందు తాపమును కలుగఁజేయుచుండును కనుక చరు హవిస్సును మధ్యాహ్న కాలమునందు నిర్వాపము చేయవలెను.

5. మంత్రము : చరుర్భవతి। సర్వత ఏవైనా వ్వ్ంపతి।

అర్థము : చరుః=చరు హవిస్సు, భవతి=భాగుగ ఉప్పమాన మగుచున్నది. (అతః=ఈ కారణమువలన, నిరుప్తః హవిః=నిర్వాపము చేయఁబడిన చరు హవిస్సు.) ఏనాన్=ఈ శత్రువులను, సర్వతః=అంతటను, సంతపత్యేవ=నిశ్చయముగ బాగుగ తపింపఁజేయుచున్నది.

తాత్పర్యము : ఇచటశ్రుతి చరు హవిస్సును ప్రశంసించుచున్నది. చరు పాక భాండము అంతటను తపింపఁబడిన దగుటవలన అట్టి చరు హవి ర్నిర్వాపమువలన శత్రువులకుఁ గూడ అంతటను తాపము కలుగును.

6. మంత్రము : తే దేవా శ్వో విజయినః సన్తః। సర్వాసాం దుగ్ధే గృహమేధీయం చరుం నిరవపన్ (౩) అతీతా ఏవాద్యోపవసామ। కస్య వా హేదమ్। కస్య వా శ్వో భవితేతి। పశుతోకభవత్। తస్యాహుతస్య నాకనాశ్నన్। న హి దేవా అహుతస్యాశ్నన్తి। తేకబ్రువన్। కస్మా ఇమగ్ం హోష్యామ ఇతి। మరుద్భ్యో గృహమేధిభ్య ఇత్యబ్రువన్। తం మరుద్భ్యో గృహమేధిభ్యోకజుహవుః (౪) తతో దేవా అభవన్। పరాకసురాః। యస్యైవం విదుషో మరుద్భ్యో గృహమేధిభ్యో గృహే జుహ్వతి। భవత్యాత్మనా। పరాకస్య భ్రాతృవ్యో భవతి।

అర్థము : తే దేవాః=ఆ దేవతలు, శ్వః=ఱేపు, విజయినః సన్తః=విజయుల మయ్యెదమని, సర్వాసాం దుగ్ధే=సర్వ గోవుల దోహన కాలమందు, గృహమేధీయం చరుమ్=గృహమేధులగు మరుత్తులకు సంబంధించిన చరు హవిస్సును, నిరవపన్=నిర్వాపము చేసిరి. 'ఇదమ్=ఈ హవిస్సు, అద్య=ఇప్పుడు, కస్య వై భవతి హ=ఎవనికి అగుచున్నది? శ్వః=ఱేపు, కస్య వై భవితా?=ఎవనికి కాఁగలదు?(న జ్ఞాయతే=తెలియఁబడుట లేదు. తత్=ఆ కారణమువలన, వయమ్=మనము,) అతీతాః ఏవ=అందఱము భుజించినవారమే అయి, ఉపవసామ=అగ్ని సమీపమున వసించుదము, ఇతి=అని, తే=ఆ దేవతలు, (విచారితవన్తః=ఆలోచించినవారై). సః=ఆ చరువు, కృతః అభవత్=పక్వ మాయెను. అహుతస్య=హుతముకాని తస్య=ఆ చరు హవిస్సును, (కర్మణి షష్ఠీ.) దేవాః=దేవతలు, నాకనాశ్నన్=భుజించలేదు. దేవాః=దేవతలు, అహుతస్య=హుతము కానిదానిని, న అశ్నన్తి హి=భుజించకుండుట లేదు కదా!

కస్మై=ఎవనికొఱకు, ఇమమ్=ఈ చరువును, హోష్యామః?=హోమము చేయఁగలము?, ఇతి=అని, తే=ఆ దేవతలు, అబ్రువన్=పలికిరి (అనుకొనిరి). గృహమేధిభ్యః=గృహమేధులైన, మరుద్భ్యః=మరుద్దేవతలకొఱకు, ఇతి=అని, తే అబ్రువన్=ఆ దేవతలు అనిరి (నిశ్చయించుకొనిరి). తమ్=ఆ చరువును, గృహమేధిభ్యః=గృహమేధులైన, మరుద్భ్యః=మరుద్దేవతలకొఱకు, అజుహవుః=హోమము చేసిరి. తతః=ఆ చరు హోమమువలన, దేవాః=దేవతలు, అభవన్=విజయులైరి. అసురాః=అసురులు, పరాభవన్=పరాభూతులైరి. ఏవం విదుషః= ఈ విధముగ తెలిసికొనిన, యస్య=ఎవనియొక్క, గృహే=గృహమునందు, గృహమేధిభ్యః మరుద్భ్యః=గృహమేధులైన మరుద్దేవతలకొఱకు,

జుహ్వతి=హోమము చేయుచుండురో, సః=ఆతఁడు, ఆత్మనా=స్వయముగ, భవతి=విజయుఁడగుచున్నాఁడు. అస్య=ఇతనియొక్క, భ్రాతృవ్యః=శత్రువు, పరాభవతి=పరాభూతుఁ డగుచున్నాడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి సాకమేధ పర్వమునందలి తృతీయేష్టిలోని 'గృహమేధిభ్యః' అను దేవతా విశేషణమును ప్రశంసించుచున్నది. మేధః=యజ్ఞము. గృహం చ మేధశ్చ తదుభయవన్తః గృహమేధినః=ఉభయపాలకా ఇత్యర్థః - గృహమును, మేధమును పాలించువారని అర్థము. ఈ పదము దేవతలను తెలుపునట్టి మరుద్భ్యః అను పదమునకు విశేషణము.

ఆ దేవతలు ఈ దినమున ప్రథమేష్టిచే సైన్యములను సంపాదించి, ద్వితీయేష్టిచే విరోధులైన అసురులను అంతటను తపింపఁజేసి, మఱల మఱునాఁడు జయించగలమని తలఁచి, గృహమేధీయ హవిస్సును నిర్వాపము చేసి యీ విధముగ ఆలోచించిరి. 'ఈ హవిస్సు ఱేపు ఎవరికి అగునో, ఎవనికి జీవు అగునో, తెలియుట లేదు. అందువలన మనము ఒక్కసారిగా భుజించినవారమై అగ్నిసమీపమున వసించెదము.' ఈ విచార సమయమందు చరువు పక్వ మైనది. అప్పుడు హవిస్సు హుతము కాలేదు కనుక దేవతలు ఆ హవిస్సును భుజించలేదు. దేవతలు ఎప్పటను హుతము కాని హవిస్సును భుజింపరు కనుక ఇది యుక్తమే. అప్పుడు వారు ఏ దేవునికై ఈ హవిస్సును హోమము చేయఁగలమని ఆలోచించి, పిమ్మట నిశ్చయించుకొని, గృహమేధులైన మరుత్తులకై హోమము చేసి విజయమును పొందిరి. అసురులు పరాజయమును పొందిరి.

7. మంత్రము : యద్వై యజ్ఞస్య పాకత్రా క్రియతే। పశవ్యం తత్। పాకత్రా వా ఏతత్క్రియతే। యన్నేధ్మా బర్హిరుపతి। న సామిధేనీ రన్వాహ(౫)। న ప్రయాజా ఇజ్యన్తే। నానూయాజాః। య ఏవం వేద। పశుమాన్భవతి।

అర్థము : యజ్ఞస్య=యజ్ఞసంబంధియైన, యత్ వై=ఏ యనుష్ఠానమైతే, పాకత్రా=పాకములందు (పాకయజ్ఞములవలె), క్రియతే=చేయఁబడుచున్నదో, తత్=అది, పశవ్యమ్=పశు సంబంధి. యత్=ఏ కారణమువలన, ఇధ్మాబర్హిః=ఇధ్మాబర్హిస్సు, న భవతి=లేదో, సామిధేనీః=సామిధేనీ ఋక్కులను, న అన్వాహ=పఠించుట లేదో, తస్మాత్=ఆ కారణమువలన, ఏతత్=ఈ పశుకర్మ, పాకత్రా వై=పాకయజ్ఞములవలెనే, క్రియతే=చేయఁబడుచున్నది.

తాత్పర్యము : ఈ చాతుర్మాస్య కర్మయందు '' ఆజ్యభాగౌ యజతి'' ఇత్యాదికముచే కొన్ని అంగములు విధించఁబడుచున్నవి. తత్సర్వాంగోపేతమైన యీ కర్మ అపూర్వ మైనదే కాని, దర్శపూర్ణమాస వికృతి కాదని జైమిని మహర్షి విచారించి యుండెను. అందువలన సామిధేన్యాద్యభావము అర్థప్రాప్త మైనది. ఆ విషయమును విశేషముగ స్పష్టము చేయుటకై శ్రుతి అనువదించుచున్నది. యజ్ఞమునకు సంబంధించిన అనుష్ఠానము పాకయజ్ఞమువంటిది. దానికి పశవ్యత్వము యుక్తము. కనుకనే ''పాకయజ్ఞం వా అన్వాహితాగ్నేః పశవ ఉపతిష్ఠన్తే'' అని శ్రుతియందు వినఁబడుచున్నది. ఈ కర్మయందు ఇధ్మాబర్హిరాదులు లేవు కనుక ఇది పాకయజ్ఞమువలెనే చేయఁబడుచున్నది.

8. మంత్రము : ఆజ్యభాగౌ యజతి। యజ్ఞస్యైవ చక్షుషీ నాన్తరేతి।

అర్థము : ఆజ్యభాగౌ యజతి=ఆజ్యభాగ కర్మను అనుష్ఠించవలెను. యజ్ఞస్యైవ=యజ్ఞమునకే, చక్షుషీ=ఈ ఆజ్యభాగములు అంగములు చక్షుస్సులు.న అన్తరేతి=వ్యవహితము అగుట లేదు.

తాత్పర్యము : ఇచట ప్రాచ్యమైన అంగము విధించఁబడుచున్నది. చాతుర్మాస్య యజ్ఞమునందు ఆజ్యభాగముల ననుష్ఠించవలెను. ఈ యంగములు యజ్ఞమునకు చక్షుస్థానీయములు.

9. మంత్రము : మరుతో గృహమేధినో యజతి । భాగధేయేనైవైన న్ప్రీణయతి ।

అర్థము : గృహమేధినః=గృహమేధులైన, మరుతః=మరుద్దేవతల నుద్దేశించి, యజతి=యజమానుఁడు యాగము చేయుచున్నాఁడు. (తత్=ఆ కారణమువలన, అసౌ=ఈ యజమానుఁడు,) భాగధేయేనైవ= మరుద్దేవతల హవిర్భాగముచేతనే, ఏనాన్=ఈ మరుత్తులను, సమర్ధయతి=సమృద్ధులనుగాఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి యాగసమయమున ఉద్దేశించఁబడిన దేవతను ప్రశంసించుచున్నది. ఈ యాగకర్త గృహమేధులైన మరుద్దేవతల నుద్దేశించి యాగము చేయుచున్నాఁడు కనుక ఆ మరుద్దేవతల హవిర్భాగము చేతనే ఆ మరుత్తులను సమృద్ధులనుగాఁ జేయును.

10. మంత్రము : అగ్నిగ్ం స్విష్టకృతం యజతి ప్రతిష్ఠిత్యై ।

అర్థము : స్విష్టకృతమ్ అగ్నిమ్=స్విష్టకృదగ్నిని, యజతి=యజించవలెను. ఏతత్=ఈ యజనము, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠాంశము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట ఉదీచ్యమైన అంగము విధించఁబడుచున్నది. స్విష్టకృదగ్నిని ఉదీచ్యాంగముగా యజించవలెను. ఈ యనుష్ఠానముచే ప్రతిష్ఠ యేర్పడును.

11. మంత్రము : ఇడాన్తే భవతి । పశవో వా ఇడా । పశుష్వేవోపరిష్టా త్ప్రతితిష్ఠతి (౬) । అసురా అశ్రయన్గృహమేధీయం చరుం నిరవప న్నజుహవు రన్యాహిడాన్తే భవతి ద్వే చ ।

ఇతి కృష్ణ యజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే షష్ఠ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

అర్థము : ఇడాన్తః భవతి=ఈ యజ్ఞము ఇడా యాగము అంతమున కలదిగా నుండవలెను. పశవః వై=పశువులే, ఇడా=ఇడ, ఉపరిష్టాత్=చివఱకు, పశుష్వేవ=పశువులందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట అంగాంతరము విధించఁబడుచున్నది. ఈ యజ్ఞము ఇడాయాగముతో అంతము కావలెను. పశువులే ఇడా శబ్దార్థము, కనుక చాతుర్మాస్య యజ్ఞమును ఇడాయాగ మనెడి అంగాంతరముతో సమాప్తము చేసిన యజమానుఁడు చివఱకు పశువులందే ప్రతిష్ఠితుఁ డగును. పశుసంపద కలవాఁడగునని అర్థము.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే షష్ఠః ప్రపాఠకే

సప్తమోఽనువాకః

1. మంత్రము : యత్పత్నీ గృహమేధీయస్యాశ్నీయాత్ । గృహమేధ్యేవ స్యాత్ । వి త్వస్య యజ్ఞ ఋధ్యేత । యన్నాశ్నీయాత్ । అగృహమేధీ స్యాత్ । నాస్య యజ్ఞో వ్యృధ్యేత ।

అవతారిక : ఈ పూర్వోక్తవిధముగ అనుబ్రాహ్మణ గతమైన షష్ఠానువాకముచే ఒక దినమునందు అనుష్ఠేయములైన ముఖ్యబ్రాహ్మణ విహితములైన మూఁడు ఋష్టులు వ్యాఖ్యానించఁబడినవి. ఈ సప్తమానువాకముచే ద్వితీయ దినమున అనుష్ఠేయములుగా విహితములైన ఋష్టులు వ్యాఖ్యానింపవలసినవై యున్నవి. అందు ప్రథమమున గృహమేధీయ శేషమైన ఒక అంగమును విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది.

అర్థము : పత్నీ=యజమాన పత్ని, గృహమేధీయస్య అశ్నీయాత్ యత్=గృహమేధీయమైన చరు హవిస్సుయొక్క భాగమును భుజించుచో, (యజమానః=యజమానుఁడు,) గృహమేధ్యేవ=గృహముతోను, యజ్ఞముతోను కూడినవాఁడే, స్యాత్=అగును. తు=కాని, అస్య=ఈ యజమానునియొక్క, యజ్ఞః=యజ్ఞము, వ్యృధ్యేత=సమృద్ధి రహిత మగును. న అశ్నీయాత్ యత్=గృహమేధీయ చరు హవిర్భాగమును యజమాన పత్ని భుజించనిచో, అగృహమేధీ స్యాత్=యజమానుఁడు గృహమేధిత్వ రహితుఁ డగును. అస్య=ఈ యజమానునియొక్క, న వ్యృధ్యేత=సమృద్ధి రహితము కాదు.

తాత్పర్యము : గృహమేధీయ చరు హవిర్భాగమును యజమాన పత్ని భుజించుచో యజమానుఁడు గృహమేధియే యగును. కాని, ఇతని యజ్ఞము సమృద్ధి రహిత మగును. భుజించనిచో యజమానుఁడు గృహమేధి కానేరఁడు. ఈ అభోజన పక్షమున యజ్ఞము సమృద్ధి హీనము కాదు. (గృహమేధులైన మరుద్దేవతలకై చరు హవిస్సును హోమమము చేయవలెనని పూర్వము చెప్పఁబడినది. ఆ హోమము చేయఁగా మిగిలిన భాగము ఇచట గృహమేధీయ శేషముగాఁ బేర్కొనఁబడినది.)

2. మంత్రము : ప్రతిపేశం పచేయుః । తస్యాశ్నీయాత్ । గృహమేధ్యేవ భవతి । నాస్య యజ్ఞో వ్యృధ్యతే (౧) ।

అర్థము : ప్రతిపేశమ్=పత్న్యర్థమైన ఓదనమును, పచేయుః=దక్షిణాగ్నియందు పక్తలు వండవలెను. తస్య=ఆ అన్నమును, (కర్మణి షష్ఠీ). అశ్నీయాత్=పత్ని భుజించవలెను. (తదా=అప్పుడు, అసౌ=ఈ యజమానుఁడు,) గృహమేధీ=గృహమేధి, స్యాత్=అగును. అస్య=ఈ యజమానునియొక్క, యజ్ఞః=యజ్ఞము, న వ్యృధ్యతే=సమృద్ధి హీనము కాదు.

తాత్పర్యము : పక్తలు ప్రత్యేకముగ యజమానపత్నికై దక్షిణాగ్నియందు అన్నమును వండవలెను. ఆ అన్నమును ఆమె భుజించవలెను. అప్పుడు యజమానుఁడు గృహమేధి యగును. యజమానుని యజ్ఞము సమృద్ధి హీనము కాదు. ఇచట శ్రుతి యజమాన పత్నికై ప్రత్యేకముగ యజమాన పత్నికై ఓదన పచనమును, తద్భోజనమును విధించినది. అందువలన పూర్వోక్త దోషద్వయము లేదు.

3. మంత్రము : తే దేవా గృహమేధీయేనేష్వా । అశీతా అభవన్ । అక్షతాభ్యక్షత । అనువత్సానవాసయన్ । తేభ్యోఽసురాః క్రుధం ప్రాహిణ్వన్ । సా దేవేషు లోక మవిన్త్యా । అసురా న్నరగచ్ఛత్ ।

అర్థము : తే దేవాః=ఆ దేవతలు, గృహమేధీయేన ఇష్ట్వా=గృహమేధీయేష్టిని చేసి, ఆశితాః అభవన్=ఆ అన్నమును భుజించినవారై, అక్ష్ణ=నేత్రములందు అంజనమును ఉంచుకొనిరి. అభ్యక్ష్ణత=అభ్యంగమును చేసికొనిరి. అన్వ=ధేనువుల ననుసరించి, వత్సాన్=దూడలను, అవాసయన్=విడిచిరి. తేభ్యః=ఆ దేవతలకొఱకు, అసురాః=అసురులు, మధమ్=ఆకలిని, ప్రాహిణ్వన్=ప్రేరణ చేసిరి. సా=ఆ ఆకలి (మత్తు), దేవేషు=దేవతలందు, లోకమ్=స్థానమును, అవిత్వా=పొందక, పునః=మఱల, అసురాన్=అసురులను, అగచ్ఛత్=పొందెను.

తాత్పర్యము : భోజనాదులను విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది. ఆ దేవతలు గృహమేధీయేష్టి ననుష్ఠించి ఆ హవిష్శేషమును భుజించిరి. మఱియు నేత్రములందు అంజనము నుంచుకొని అభ్యంగము చేసికొనిరి. స్తన్యపానమునకై దూడలను ధేనువుల సమీపమున విడిచిరి. అప్పుడు అసురులు దేవతల సమీపమున ఆకలిని ప్రేరణ చేయగా ఆ మత్తు తృప్తులైన దేవతలందు స్థానమును పొందక మఱల అసురులనే పొందెను.

4. మంత్రము : గృహమేధీయేనేష్ట్వా। ఆశితా భవన్తి। అక్ష్ణేకభ్యక్ష్ణతే (౨)। అన్వవత్సా న్యాసయన్తి। భ్రాతృవ్యాయైవ తదసమానం క్రూధం ప్రహిణోతి।

అర్థము : గృహమేధీయేన ఇష్ట్వా=గృహమేధీయేష్టి ననుష్ఠించి, ఆశితాః భవన్తి=అన్నమును భుజించవలెను. అక్ష్ణే=కన్నులందు అంజనము నుంచుకొనవలెను. అభ్యక్ష్ణతే=అభ్యంగము చేసికొనవలెను. అన్వ=ధేనువుల ననుసరించి, వత్సాన్=దూడలను, వాసయన్తి=విడువవలెను. తత్=అప్పుడు, యజమానః=యజమానుఁడు, భ్రాతృవ్యాయైవ=శత్రువుకొఱకే, మధమ్=ఆకలిని, ప్రహిణోతి=ప్రేరణ చేయును.

తాత్పర్యము : ఇచట శ్రుతి గృహమేధీయేష్టిని, భోజనాదులను విధించుచున్నది. చాతుర్మాస్య యాగ కర్తలు గృహమేధీయేష్టి ననుష్ఠించవలెను. భోజనము చేయవలెను. కన్నులందు అంజనము నుంచుకొనవలెను. అభ్యంగము చేసికొనవలెను. స్తన్యపానమునకై దూడలను ధేనువుల సమీపమున విడువవలెను. అప్పుడు ఆ యజమానుఁడు శత్రువుకొఱకే ఆకలిని ప్రేరణ చేయును.

5. మంత్రము : తే దేవా గృహమేధీయేనేష్ట్వా। ఇన్ద్రాయ నిష్క్రామం న్యదధుః। అస్మానేవ శ్వ ఇన్ద్రో నిహితభాగ ఉపావర్తతేతి। తానిన్ద్రో నిహితభాగ ఉపావర్తత।

అర్థము : తే దేవాః=ఆ దేవతలు, గృహమేధీయేన ఇష్ట్వా=గృహమేధీయేష్టి ననుష్ఠించి, 'నిహితభాగః=ఉంచఁబడిన భాగము కల, ఇన్ద్రః=ఇంద్రుఁడు, శ్వః=ఱేపు, అస్మానేవ ఉపావర్తతా ఇతి=మన సమీపమునకు రాఁగలఁడని', ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, నిష్క్రామమ్=పాత్రలగ్నమైన అమికా లేశమును, న్యదధుః=ఉంచిరి. నిహితభాగః ఇన్ద్రః=ఉంచఁబడిన భాగము కల ఇంద్రుఁడు, తాన్ ఉపావర్తత=ఆ దేవతల సమీపమునకు వచ్చెను.

తాత్పర్యము : పూర్వము చెప్పఁబడినవిధముగ నిష్కామ హోమమును విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది. ఆదేవతలు గృహమేధీయేష్టి ననుష్ఠించి నిహిత భాగుఁడైన ఇంద్రుఁడు ఱేపు మన సమీపమునకే రాఁగలఁడని ఆ యింద్రునకు నిష్కామము నుంచిరి.అప్పుడు నిహితభాగుఁడైన ఇంద్రుఁడు ఆ దేవతల సమీపమునకు వచ్చెను.

6. మంత్రము : గృహమేధీయేనేష్ట్వా। ఇన్ద్రాయ నిష్క్రామం నిదధ్యాత్। ఇన్ద్ర ఏవైనం నిహితభాగ ఉపావర్తతే।

అర్థము : గృహమేధీయేన ఇష్ట్వా=గృహమేధీయేష్టి ననుష్ఠించి, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, నిష్క్రామమ్=పాత్రలగ్నమైన అమికాభాగమును, నిదధ్యాత్=ఉంచవలెను. నిహితభాగః=నిహితభాగుఁడైన, ఇన్ద్రః ఏవ=ఇంద్రుఁడే, ఏనమ్=ఈ యజమాన సమీపమునకు వచ్చును.

తాత్పర్యము : ఇచట శ్రుతి నిష్కామ హోమమును విధించుచున్నది. గృహమేధీయేష్టి ననుష్ఠించి ఇంద్రునకు పాత్ర లగ్నమైన అమికా లేశమును ఉంచవలెను. అప్పుడు నిహితభాగుఁడైన ఇంద్రుఁడే ఈ యజమాన సమీపమునకు వచ్చును.

7. మంత్రము : గార్హపత్యే జుహోతి (౨)। భాగధేయేనైవైనగ్ం సమర్ధయతి।

అర్థము : గార్హపత్యే=గార్హపత్యాగ్నియందు, జుహోతి=ఇంద్రునికై నిష్కామమును హోమము చేయవలెను. (తేన=ఆ హోమముచేత, అసౌ=ఈ యజమానుఁడు,) ఏనమ్=ఈ యింద్రుని, భాగధేయేనైవ=ఇంద్రుని భాగముచేతనే, సమర్ధయతి=సమృద్ధునిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచటశ్రుతి హోమమునకై ప్రాప్తమైన ఆహవనీయమును వారింపుటకై గార్హపత్యమును హోమమునకై విధించుచున్నది. తాత్పర్యము స్పష్టము.

8. మంత్రము : ఋషభమా హ్వయతి। వషట్కార ఏవాస్య సః। అథో ఇన్ద్రియమేవ తద్వీర్యం యజమానో భ్రాతృవ్యస్య వృఙ్క్తే।

అర్థము : ఋషభమ్=ఎద్దును, ఆహ్వయతి=ఆహ్వానించవలెను (పిలువవలెను). సః=ఆ ఎద్దు, అస్య=ఈ యాగమునకు, వషట్కారః ఏవ=వషట్కారమే. అథో=మఱియు, యజమానః=యజమానుఁడు, తత్=అందువలన, భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, ఇన్ద్రియం వీర్యమేవ=ఇంద్రియ సామర్థ్యమునే, వృఙ్క్తే=నశింపఁజేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : యాగకాలమందు ధ్వనిచేయుటకై శ్రుతి ఋషభాహ్వానమును విధించుచున్నది. ఈ యాగకాలమందు ఋషభమును తీసికొనిరావలెను. ఆ ఋషభము ఈ యజ్ఞమునకు వషట్కారమువంటిదే. మఱియు అందువలన యజమానుఁడు శత్రువుయొక్క ఇంద్రియ సామర్థ్యమునే నశింపఁజేసినవాఁడగును.

9. మంత్రము : ఇన్ద్రో వృత్రగ్ం హత్వా। పరాం పరావత మగచ్ఛత్। అపారధమితి మన్యమానః। సో కబ్రవీత్। క ఇదం వేదిష్యతీతి। తే కబ్రువన్మరుతో వరం వృణామహై (౪)। అథ వయం వేదామ। అస్మభ్యమేవ ప్రథమగ్ం హవిర్నిరుప్యాతా ఇతి। త ఏన మధ్యక్రీడన్। తత్క్రీడినాం క్రీడిత్వమ్। యన్మరుద్భ్యః క్రీడిభ్యః ప్రథమగ్ం హవిర్నిరుప్యతే విజిత్యై।

అర్థము : ఇన్ద్రః=ఇంద్రుఁడు, వృత్రమ్=వృత్రుని, హత్వా=సంహరించి, అపారాధమ్ ఇతి=ద్రోహము చేసితినని, మన్యమానః=తలఁచుచున్నవాఁడై, పరాం పరావతమ్ అగచ్ఛత్=చాల దూరము వెళ్లెను. కః=ఎవఁడు, ఇదమ్=ఈ వృత్రమరణమును, వేదిష్యతి ఇతి=తెలిసికొనగలఁడని, సః=ఆ ఇంద్రుఁడు, అబ్రవీత్=పలికెను. 'అస్మభ్యమేవ=మాకొఱకే, ప్రథమమ్=ప్రథమమున, హవిః=హవిస్సును, నిరుప్యతా=నిర్వాపము చేయవలెను, ఇతి=అని, వరం వృణామహై=వరమును కోరుకొందుము. అథ=పిమ్మట, వయమ్=మేము, వేదామ=తెలిసికొందుము, ఇతి=అని, తే మరుతః=ఆ మరుత్తులు, అబ్రువన్=పలికిరి. తే=ఆ మరుత్తులు, ఏనమ్ అధ్యక్రీడన్=భూమియందు పడిన ఈ వృత్రుని అధిరోహించి క్రీడించిరి(నాట్యము చేసిరి). తత్=ఆ కారణమువలన, క్రీడినామ్=క్రీడించిన మరుత్తులకు, క్రీడిత్వమ్=క్రీడిత్వ విశేషణము సంపన్న మైనది. క్రీడిభ్యః మరుద్భ్యః=క్రీడించు మరుత్తులకొఱకు, ప్రథమమ్=ప్రథమమున, హవిః=హవిస్సు, నిరుప్యతే యత్=నిర్వాపము చేయఁబడుచున్నచో, సః=ఆ ప్రథమ హవిర్నిర్వాపము, విజిత్యై=విశేష జయమునకై, భవతి=అగుచున్నది.'

తాత్పర్యము : ద్వితీయ దినమునందు అనుష్ఠేయములైన మారుతాగ్నేయాది హవిస్సులు ముఖ్యబ్రాహ్మణమున విధించఁబడినవి. ''మరుద్భ్యః క్రీడిభ్యః పురోడాశగ్ం సప్తకపాలమ్'' ఇత్యాది శ్రుతి పాఠముచే ప్రాప్తమైన మారుత హవిస్సుయొక్క

ప్రాథమ్యమును శ్రుతి ప్రశంసించుచున్నది. ఇంద్రుఁడు వృత్రుని సంహరించి 'ద్రోహము చేసితినని' తలఁచినవాఁడై భయముచే చాల దూరము పాఱిపోయి, మరుత్తుల సమీపమున శ ఈ విధముగ పలికెను.- ''వృత్రుఁడు మరణించెనా? లేదా? అను విషయమును వృత్ర సమీపమునకు వెళ్లి ఎవరు తెలిసికొనఁగలరు?.'' అప్పుడు మరుత్తులు 'వరము నొసఁగినచో తెలిసికొనఁగలమని' పలికిరి. ఇతరులైన అగ్న్యాదులకంటె ప్రథమమున మరుత్తులకు హవిర్నిర్వాపము చేయవలెనని ఆ వరమును వివరించిరి. అనంతరము ఆ మరుత్తులు భూమిపై పడియున్న వృత్రు నధిరోహించి బహువిధమైన నృత్యముచే విహరించి వృత్రుఁడు మరణించెనని తెలిసికొనిరి. అందువలన వీరికి ''మరుద్భ్యః క్రీడిభ్యః'' అను శ్రుతియందు క్రీడిత్వ విశేషణము సంపన్న మైనది.

10. మంత్రము : సాకగ్ం సూర్యేణోద్యతా నిర్వపతి । ఏతస్మైన్వై లోక ఇన్ద్రో వృత్ర మహన్త్సమృద్ధ్యై ।

అర్థము : ఉద్యతా సూర్యేణ సాకమ్=సూర్యుఁడు ఉదయించుచుండగా, నిర్వపతి=మరుత్తులకు హవిర్నిర్వాపము చేయవలెను. ఏతస్మిన్ లోకే వై = సూర్యోదయముచే అవలోకించఁబడుచున్న భూప్రదేశమందే, ఇన్ద్రః =ఇంద్రుఁడు, వృత్రమ్ = వృత్రుని, అహన్=సంహరించెను. ఏషః=సూర్యోదయ కాలమున చేసిన హవిర్నిర్వాపము, సమృద్ధ్యై=సమృద్ధి కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : శ్రుతి నిర్వాప కాలమును ప్రశంసించుచున్నది. సూర్యుఁడు ఉదయించుచుండఁగనే హవిర్నిర్వాపము చేయవలెను. ఇంద్రుఁడు సూర్యోదయముచే అవలోకించఁబడుచున్న భూప్రదేశమందే వృత్రుని సంహరించెను, కనుక ఈ హవిర్నిర్వాపము సమృద్ధి కగును.

11. మంత్రము : ఏతద్బ్రాహ్మణాన్వేవ పఞ్చ హవీగ్ంషి । ఏతద్బ్రాహ్మణ ఐన్ద్రాగ్నః ।

అర్థము : పఞ్చ హవీంషి=ఈ సాకమేధ పర్వమందలి అయిదు హవిస్సులు, ఏతద్బ్రాహ్మణాన్యేవ=వైశ్వదేవ పర్వమునందు ఉక్తమైన ఆగ్నేయాది పంచక ప్రశంసకమును, వరుణప్రఘాస పర్వమునందు ఉక్తమైన ఐంద్రాగ్న ప్రశంసకమునైన బ్రాహ్మణములచే విధించఁబడినవే. ఏతద్బ్రాహ్మణః=ఈ బ్రాహ్మణము, ఐన్ద్రాగ్నః=ఇంద్రాగ్ని ప్రతిపాదకము.

తాత్పర్యము : ఈ సాకమేధ పర్వమందలి అయిదు హవిస్సులు వైశ్వదేవ, వరుణ ప్రఘాస పర్వములందు బ్రాహ్మణములు విధించినవే. ఈ బ్రాహ్మణము ఇంద్రాగ్ని ప్రతిపాదకము.

12. మంత్రము : అథైష ఐన్ద్ర శ్చరు ర్భవతి । ఉద్ధారం వా ఏతమిన్ద్ర ఉదహరత । వృత్రగ్ం హత్వా । అన్యేషు దేవతాస్వధి । యదేష ఐన్ద్ర శ్చరు ర్భవతి । ఉద్ధారమేవ తం యజమాన ఉద్ధరతే । అన్యేషు ప్రజాస్వధి ।

అర్థము : అథ=ఇక, ఏషః చరుః=ఈ చరుహవిస్సు, ఐన్ద్రః=ఇంద్రదేవతాకము, భవతి=అగుచున్నది. ఇన్ద్రః=ఇంద్రుఁడు, ఏతమ్=ఈ చరువును, ఉద్ధారం వై=అగ్న్యాది దేవతాక హవిస్సుకంటె ఉత్కర్షాభిమానముగ, ఉదహరత=ఉత్పాదించెను, వృత్రమ్ హత్వా=సంహరించి, అన్యేషు దేవతాసు=ఇతరులైన అగ్న్యాది దేవతలలో, అయమ్=ఈ యింద్రుఁడు, అధి=అధిపుఁడు, భవతి=అగుచున్నాఁడు. ఏషః చరుః=ఈ చరు హవిస్సు, ఐన్ద్రః భవతి యత్=ఇంద్ర దేవతాకమైనచో, యజమానః=యజమానుఁడు, తమ్=ఆ చరువును, ఉద్ధారమేవ=ఉత్కర్షాభిమానముగనే, ఉద్ధరతే=సంపాదించుచున్నాఁడు. అన్యేషు ప్రజాసు=ఇతర ప్రజలయందు, అధి భవతి=అధిపుఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇవట చరువుయొక్క ఐంద్రత్వమును ప్రశంసించుచున్నది. ఇంద్రుఁడు ఈ చరు హవిస్సును ఉత్కర్షాభిమానముతోనే ఉత్పాదించెను. వృత్రుని సంహరించి ఇతరులైన అగ్న్యాది దేవతలలో అధిపుఁడాయెను. ఈ చరువు ఐంద్రదేవతాకముగ

హోమము చేయఁబడినచో ఆ హోమకర్తయైన యజమానుఁడు ఆ చరువును ఉత్కర్షాభిమానముతోనే సంపాదించును. అతఁడు ఇతర ప్రజలలో అధిపుఁ డగును.

13. మంత్రము : వైశ్వకర్మణ ఏకకపాలో భవతి । విశ్వాన్యేవ తేన కర్మాణి యజమానో కవరున్ధే (గ) ।

ఋధ్యతే కభ్యఞ్జతే జుహోతి వృణామ్యై భవత్యష్టౌ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే షష్ఠ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

అర్థము : వైశ్వకర్మణః=విశ్వకర్మ రూప దేవతాకమైన చరువు, ఏకకపాలఃఏకకపాల సంస్కృతము, భవతి=అగుచున్నది. తేన= ఆ విశ్వకర్మ దేవతాకమైన ఏకకపాల పురోడాశ హోమముచే, యజమానఃయజమానుఁడు, విశ్వాని కర్మాణ్యేవ= సర్వకర్మలనే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : మారుతాది హవిస్సులలో అంత్యమైన హవిస్సుయొక్క విశ్వకర్మ రూప దేవతను శ్రుతి ప్రశంసించుచున్నది. విశ్వకర్మ రూప దేవతాక చరు హవిస్సు ఏకకపాల సంస్కృత మగుచున్నది. అట్టి విశ్వకర్మ దేవతాకము, ఏకకపాల సంస్కృతమునైన చరు హవిర్హోమముచే యజమానుఁడు అనేక కర్మలను పొందును.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే షష్ఠ ప్రపాఠకే

అష్టమోఽనువాకః

1. మంత్రము : వైశ్వదేవేన వై ప్రజాపతిః ప్రజా అసృజత । తా వరుణప్రఘాసై ర్వరుణపాశా దముఞ్చత్ । సాకమేధైః ప్రత్యస్థాపయత్। త్ర్యమ్బకై రుద్రం నిరవాదయత। పిత్యయజ్ఞేన సువర్గం లోక మగమయత్ । యద్వైశ్వదేవేన యజతే । ప్రజా ఏవ తద్యజమానః సృజతే । తా వరుణప్రఘాసై ర్వరుణపాశా న్ముఞ్చతి । సాకమేధైః ప్రతిష్ఠాపయతి । త్ర్యమ్బకై రుద్రం నిరవదయతే (౧) । పిత్యయజ్ఞేన సువర్గం లోకం గమయతి ।

అవతారిక : సప్తమానువాకమందు తృతీయ పర్వమైన సాకమేధమందలి ప్రధాన హవిస్సులు వివరించఁబడినవి. ఈ అష్టమానువాకమందు తదీయ శేషమైన మహాపిత్యయజ్ఞము చెప్పఁబడుచున్నది. ప్రథమమున మూఁడు హవిస్సులు ముఖ్య బ్రాహ్మణమున విధించఁబడినవి. ఆ పిత్యయజ్ఞముయొక్క విధిని ఈ అనుబ్రాహ్మణమునందలి ప్రథమ మంత్రము అర్థవాదముచే తెలియ జేయుచున్నది.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, వైశ్వదేవేన వై=వైశ్వదేవ మనెడి ప్రథమ పర్వముచేతనే, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. తాః=ఆ ప్రజలను, వరుణప్రఘాసైః=వరుణప్రఘాసము లనెడి ద్వితీయ పర్వములే, వరుణపాశాత్=వరుణపాశమనెడి జలోదర రోగమునుండి, అముఞ్చత్=విడిపించెను. సాకమేధైః=సాకమేధ మనెడి తృతీయ పర్వములనే, ప్రత్యస్థాపయత్=ఆ ప్రజలను ప్రతిష్ఠింపఁజేసెను. త్ర్యమ్బకైః=త్ర్యంబక యాగములచే, రుద్రమ్=క్రూరుఁడైన రుద్ర దేవుని, నిరవాదయత=తొలఁగించెను. పిత్యయజ్ఞేన=పిత్యయజ్ఞమునే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అగమయత్=పొందించెను.

వైశ్వదేవేన యజతే యత్=చాతుర్మాస్య యాగమందు ప్రథమ పర్వమైన వైశ్వదేవ కర్మ ననుష్ఠించుచున్నచో, తద్యజమానః=ఆ వైశ్వదేవకర్మ ననుష్ఠించిన యజమానుఁడు, ప్రజాః=ప్రజలను, సృజతే ఏవ=తప్పక సృజించును. తాః=ఆ ప్రజలను (సంతానమును), వరుణప్రఘాసైః=వరుణ ప్రఘాస కర్మచే, వరుణపాశాత్=వరుణపాశమనెడి జలోదర రోగమునుండి, ముఞ్చతి=విడిపించుచున్నాఁడు. సాకమేధైః=సాకమేధ కర్మచే, ప్రతిష్ఠాపయతి=ప్రతిష్ఠింపఁజేయుచున్నాఁడు. త్ర్యమ్బకైః=త్ర్యంబక యాగములచే, రుద్రమ్=క్రూరదేవుని, నిరవదయతే=తొలఁగించుచున్నాఁడు. పిత్యయజ్ఞేన=పిత్యయజ్ఞమునే, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, గమయతి=పొందించుచున్నాఁడు.

తాత్పర్యము : శ్రుతి ఈ అర్థవాదముచే ''పిత్యయజ్ఞః కర్తవ్యః'' 'పిత్యయజ్ఞమును చేయవలెను' అను విధిని దిఙ్మాత్రముగఁ జేయుచున్నది. వైశ్వదేవము, వరుణప్రఘాసములు, సాకమేధము అను మూఁడును చాతుర్మాస్య యాగమునందలి పర్వములు. అవి చాతుర్మాస్య యాగమునకు అంగములు. ప్రజాపతి వైశ్వదేవము ననుష్ఠించి తత్ప్రభావముచేతనే ప్రజలను సృష్టించెను. వరుణప్రఘాసానుష్ఠానము చేసి ఆ ప్రజలను వరుణపాశమునుండి (జలోదర రోగమునుండి) విడిపించెను. సాకమేధానుష్ఠానము చేసి ఆ ప్రజలను ప్రతిష్ఠింపఁజేసెను.

''ప్రతిపూరుషమేకపాలా న్నిర్వపతి'' (కా.1, ప్ర.8, అను.6,) ఇత్యాదికముచే విధించఁబడిన మూఁడు యాగములు త్ర్యంబకము లనఁబడును. ఆ త్ర్యంబక యాగముల ననుష్ఠించి ప్రజాపతి క్రూరుఁడైన రుద్ర దేవుని తొలఁగించెను. పిత్యయజ్ఞానుష్ఠానముచే ఆ ప్రజలను స్వర్గమునకు పంపెను. కనుక వైశ్వదేవ కర్మ ననుష్ఠించిన యజమానుఁడు ప్రజలను (సంతానమును) సృజించును. వరుణప్రఘాస కర్మ ననుష్ఠించినచో ఆ సంతానమును వరుణపాశమునుండి (జలో

రోగమునుండి) విడిపించును. సాకమేధము ననుష్ఠించినచో వారిని ప్రతిష్ఠింపఁజేయును. త్ర్యంబక యాగముల ననుష్ఠించినచో క్రూరదేవుని తొలఁగించును. పిత్యయజ్ఞము ననుష్ఠించినచో వారికి స్వర్గప్రాప్తిని కలుగఁజేయును. పిత్యయజ్ఞము స్వర్గాది లోక హేతు వగుటచే అత్యంత ప్రశస్త మగుటవలన పిత్యయజ్ఞమును చేయవలెను అను విధి సిద్ధించుచున్నది.

2. మంత్రము : దక్షిణతః ప్రాచీనావీతి నిర్వపతి । దక్షిణావృద్ధి పిత్యాయై ।

అర్థము : పిత్యాయై=పిత్రదేవతల సంబంధియగు కర్మ, దక్షిణావృత్ హి=తఱచుగా దక్షిణదిశయందు జరుగునట్టిది కనుక, దక్షిణతః=గార్హపత్యమునకు దక్షిణ దేశమునందు, (యజమానః=యజమానుఁడు,) ప్రాచీనావీతి=ప్రాచీనావీతియై, నిర్వపతి=''సోమాయ పిత్యవతే పురోడాశగ్ం షట్కపాలం నిర్వపతి'' ఇత్యాదికముచే ముఖ్య బ్రాహ్మణమున విహితములైన హవిత్త్రయమును నిర్వాపము చేయవలెను.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణమునందు 'సోమాయ పిత్యవతే' ఇత్యాదికముచే మూఁడు హవిస్సులు విధించఁబడినవి. పిత్యకర్మ తఱచుగా దక్షిణ దిశయందు చేయఁబడుచుండును కనుక యజమానుఁడు పైని పేర్కొనఁబడిన హవిత్త్రయమును గార్హపత్యమునకు దక్షిణదేశమందు ప్రాచీనావీతియై నిర్వాపము చేయవలెను. ఇది పూర్వపక్షము.

3. మంత్రము : అనాదృత్య తత్ । ఉత్తరత ఏవోపవీయ నిర్వపేత్ । ఉభయే హి దేవాశ్చ పితరశ్చేజ్యన్తే ।

అర్థము : తత్=ఆ పక్షమును, అనాదృత్య=తిరస్కరించి, ఉత్తరతః ఏవ=గార్హపత్యమునకు ఉత్తర దేశమునందే, ఉపవీయ=యజ్ఞోపవీతమును ఉపవీతముగాఁ జేసికొని, నిర్వపేత్=పూర్వోక్త హవిత్త్రయమును నిర్వాపము చేయవలెను. దేవాశ్చ=ఆజ్యభాగాది దేవతలును, పితరశ్చ=అగ్నిష్వాత్తాది పిత్రదేవతలును, ఉభయే=ఉభయులు, ఇజ్యన్తే హి=యజింపఁబడుచున్నారు కదా!

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వపక్షమును దూషించి, సిద్ధాంతమును విధించుచున్నది. ఏహ్యూర్ధ్వ ప్రాద్ధాదికమునందు పిత్రదేవతలు పూజింపఁబడుచున్నారు కావున, అచట దక్షిణావృత్త్వము ఉండుఁగాక. ఇచట అయినచో, ఆజ్యభాగాది దేవతలు, అగ్నిష్వాత్తాది పితరులును పూజింపఁబడుచున్నారు. కనుక దేవతల ప్రీతికై ఉత్తర దిశయందు అవస్థానము, ఉపవీతమును కర్తవ్యములు.

4. మంత్రము : అథో యదేవ దక్షిణార్ధే కధిశ్రయతి । తేన దక్షిణావృత్ ।

అర్థము : అథో=మఱియు, యదేవ=ఏ హవిస్సునే, దక్షిణార్ధే=గార్హపత్యమున దక్షిణార్ధ భాగమునందు, అధిశ్రయతి=పాకము చేయుచున్నాఁడో, తేన=ఆ హవిష్పాకమునే, దక్షిణావృత్=దక్షిణ దేశవర్తిత్వము, భవిష్యతి=కాఁగలదు.

తాత్పర్యము : పూర్వోక్త సిద్ధాంత పక్షమున పిత్రదేవతలకు ప్రీతి కలుగకపోవునని ఆశంకించి శ్రుతి విధ్యంతరముచే దక్షిణావృత్త్వమును సంపాదించుచున్నది. యజమానుఁడు హవిస్సును పాకమునకై గార్హపత్యముయొక్క దక్షిణార్ధమున వండవలెను. దానినే దక్షిణావృత్త్వము కూడ కాఁగలదు.

5. మంత్రము : సోమాయ పిత్యవతే పురోడాశగ్ం షట్కపాలం నిర్వపతి । సంవత్సరో వై సోమః పిత్యవాన్ (౨) । సంవత్సర మేవ ప్రీణాతి । పితృభ్యో బర్హిషద్భ్యో ధానాః । మాసా వై పితరో బర్హిషదః । మాసానేవ ప్రీణాతి । యస్మిన్వా ఋతౌ పురుషః ప్రమీయతే । సో ఽస్యాముష్మిల్లోకే భవతి ।

అర్థము : ''సోమాయ పితృమతే పురోడాశ(గ్ం) షట్కపాలం నిర్వపతి''=పితృస్వామియగు సోమదేవతకొఱకు ఆ కపాలములందు సంస్కృతమైన పురోడాశమును నిర్వాపము చేయవలెను. పితృమాన్ సోమః=పితృస్వామియగు సోమదేవుఁడు, సంవత్సరః వై=సంవత్సర స్వరూపుఁడే. అయమ్=ఈ సోమదేవతాక పురోడాశమును నిర్వాపము చేసిన యజమానుఁడు, సంవత్సరమేవ=సంవత్సరమునే, ప్రీణాతి=సంతోషపఱచినవాఁ డగుచున్నాఁడు. బర్హిషద్యైఃయజ్ఞమునందుండునట్టి, పితృభ్యః=పితృదేవతలకొఱకు, ధానాః పేయించిన యవలను,నిర్వపతి=నిర్వాపము చేయవలెను. బర్హిషదఃయజ్ఞనిష్ఠులైన, పితరఃపితృదేవతలు, మాసాఃవై=మాసస్వరూపులే. అయమ్=ఈ పితృదేవతాకధానహవిస్సును నిర్వాపము చేసిన యజమానుఁడు, మాసానేవ=మాసములనే, ప్రీణాతి=సంతోషపఱచినవాఁడగుచున్నాఁడు. యస్మిన్ ఋతౌ వై=ఏ ఋతువునందే, పురుషఃపురుషుఁడు, ప్రమీయతే=మరణించుచున్నాఁడో, సఃఆఋతువు, అస్యఈ పురుషునకు, అవుష్మిన్ లోకే =స్వర్గలోకమునందు, భవతి=అగుచున్నది. ధానములు=పేఁపుడుబియ్యము.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణమునందు 'సోమాయ పితృమతే' ఇత్యాదికమునే విధించఁబడిన హవిత్రయమును శ్రుతి యిట కాలరూపమున ప్రశంసించుచున్నది. ''వసన్తే జ్యోతిషా యజేత'' 'వసంత ఋతువునందు జ్యోతిష్టోమ యాగమ చేయవలెను' అని శ్రుతి విధించుటవలన సోమదేవతకు సంవత్సరత్వము సంపన్న మగుచున్నది. ''మాసి పితృభ్యఃక్రియతే'' ప్రతిమాసమునందు అమావాస్యా శ్రాద్ధమును పితృదేవతలకొఱకు చేయవలెనని చెప్పుటవలన పితృదేవతలకు మాసత్వము ఉపపన్న మగుచున్నది. ''యది వసన్తా ప్రమీయతే, వసన్తో భవతి, యది గ్రీష్మేః గ్రీష్మః'' వసంత ఋతువునందు మరణించినచో వసంత స్వరూపుఁడును, గ్రీష్మర్తువునందు మరణించినచో గ్రీష్మ స్వరూపుఁడును అగుచున్నాఁడని శ్రుతి చెప్పుటవలన ఆ యా ఋతుదేవతల ప్రీతియే ఇతనికి స్వర్గలోకమునఁ గల ఋతు సంబంధము.

6. మంత్రము : బహూరూపా ధానా భవన్తి। అహోరాత్రాణామభిజిత్యై।

అర్థము : ధానాఃపేఁపుడుబియ్యము (ధానములు), బహురూపాఃఅనేక రూపములు కలవై, భవన్తి=ఉండవలెను. ఏతత్=ఈ ధానముల బహురూపత్వము, అహోరాత్రాణామ్=అహోరాత్రములయొక్క, అభిజిత్యై=అభిజయమునకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : పితృదేవతలు మాసస్వరూపులుగా పూర్వ మంత్రమున వర్ణించఁబడినారు. వారికి ఒసఁగఁబడు హవీరూప ధానములు బహురూపములుగా నుండవలెనని యీ శ్రుతి విధించినది. ధానము లనఁగా పేఁపుడుబియ్యము. బియ్యమును వేయించుటచేత కొన్ని బియ్యములో కొంతభాగము కొంచెము నల్లగాను, కొంతభాగము నల్లగాను, కొంతభాగము నలువు లేకుండగను ఉండుటవలన ధానములకు వైవిధ్యమేర్పడుచున్నది. అహస్సులు అకృష్టములుగాను, అమావాస్యారాత్రి నల్లగాను, ఇతర రాత్రులు కొంచెము నల్లఁగాను ఉండును. కనుక అహోరాత్రములకు కూడ వైవిధ్యము ఉన్నది. కనుక ఈ సాదృశ్యమువలన ధానహవిస్సు నొసఁగుటవలన అహోరాత్రముల విజయము కలుగునీ యర్థము.

7. మంత్రము : పితృభ్యోఽగ్నిష్వాత్తేభ్యో మన్థమ్। అర్ధమాసా వై పితరోఽగ్నిష్వాత్తాఃస(ఁ)। అర్ధమాసానేవ ప్రీణాతి।

అర్థము : ''పితృభ్యోఽగ్నిష్వాత్తేభ్యో మన్థమ్''='యజ్ఞనిష్ఠులు కానట్టి పితృదేవతలకొఱకు మంథ హవిస్సును నిర్వాపము చేయవలెను.' అగ్నిష్వాత్తాఃయజ్ఞనిష్ఠులు కానట్టి, పితరఃపితృదేవతలు, అర్ధమాసాఃవై=అర్ధమాస (పక్ష) స్వరూపులే, అతఃఇందువలన, అయమ్=అగ్నిష్వాత్తులైన పితరులకు,మంథ హవిస్సు నొసఁగిన ఈ యజమానుఁడు, అర్ధమాసానేవ=అర్ధమాసములనే, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాడు. మంథము=పాలయందు యవల పిండిని ఉంచి మిశ్రమము చేసిన ద్రవ్యము.

తాత్పర్యము : ఇచట శ్రుతి తృతీయయాగదేవతను ప్రశంసించుచున్నది. బర్హిషదులు యాగము ననుష్ఠించినవారు కనుక వారికి మాసత్వము, అగ్నిష్వాత్తులకు యాగము లేదు కావున వారికి అర్ధమాసత్వము అని యర్థము. శేషము సుగ్రాహ్యము. ఈ విషయము ''యే వై యజ్వానఃతే పితరో బర్హిషదఃఇత్యాది శ్రుతియందు చెప్పఁబడినది.

8. మంత్రము : అభివాన్యాయై దుగ్ధే భవతి। సా హి పితృదేవత్యం దుహే।

అర్థము : అభివాన్యాయై (యాఃమృతవత్సయగు ధేనువుయొక్క, దుగ్ధేపాలయందలి, మన్థమ్=మంథము, భవతి=హవిస్సుగా ఉండవలెను. సా=ఆ మృతవత్సయగు ధేనువు, పితృదేవత్యమ్=పితృదేవతలకొఱకు హితమును, దుహే హి=పితఁకు (కలుగఁజేయు) చున్నది కదా!

తాత్పర్యము : ఇచట శ్రుతి మృతవత్సయగు ధేనువును ప్రశంసించుచున్నది. అగ్నిష్వాత్తులైన పితృదేవతలకు మంథహవిస్సు నొసఁగవలెనని పూర్వము చెప్పఁబడినది. ఆ మంథ హవిస్సు మృతవత్సయగు ధేనువుయొక్క పాలయందలిదై యుండవలెను. మృతవత్సయగు ధేనువు పితృదేవతలకు హితమును కలుగఁజేయును. కావున ఆ మంథము ప్రశస్తము. మృతులైన పురుషులు పితృదేవత లగుదురు. అభివాన్య యనఁగా మృతవత్స కనుక ఆ పితృదేవతలకు మృతవత్సయైన ధేనువునందు ప్రీతి యుండునని భావము.

9. మంత్రము : యత్పూర్ణమ్। తన్మనుష్యాణామ్। ఉపర్యర్ధే దేవానామ్। అర్ధఃపితౄణామ్। అర్ధ ఉపమన్థతి। అర్ధో హి పితౄణామ్।

అర్థము : పూర్ణం యత్=పాత్రమునందు సంపూర్ణముగ నున్న ఆజ్యమేది కలదో, తత్=అది, మనుష్యాణామ్=మనుష్యులకు, (ప్రియమ్=ఇష్ట మైనది.) ఉపరి అర్ధఃపైని గల అర్ధ భాగము, దేవానామ్=దేవతలకు, ప్రియమ్=ఇష్ట మైనది. పితౄణామ్=పితృదేవతలకు, అర్ధమ్=మిగిలిన అర్ధ భాగము, ప్రియమ్=ఇష్ట మైనది. అర్ధే=అర్ధ భాగమునందు, ఉపమన్థతి=మథించవలెను (త్రచ్చవలెను). పితౄణామ్=పితృదేవతలకు, అర్ధఃహి=అర్ధభాగము కదా!

తాత్పర్యము : ఇచట శ్రుతి అర్ధశరావమునందు మంథనమును విధించుచున్నది. భోజనము చేయుచున్న మనుష్యులు పాత్రములో నిండియున్న ఘృతమును కోరుచుందురు. ప్రయాజదేవతలు జుహువునందు ఉపరిభాగమునఁ గల ఆజ్యభాగముతో తృప్తిపడుచున్నారు. పితృదేవతలు అర్ధభాగముచే తృప్తిపడుచున్నారు. కనుక యవల పిండిని మృతవత్సయగు ధేనువుయొక్క పాలయందు మిశ్రణము చేసి ఇకుశలాకచేతఁగాని, ఇకుకాండముచేఁగాని మథించవలెను (త్రచ్చవలెను).

10. మంత్రము : ఏకయోపమన్థతి (ఴ)। ఏకా హి పితౄణామ్।

అర్థము : ఏకయా=ఒక ఇకుశలాకచే, ఉపమన్థతి=శరావమందలి మృతవత్స క్షీరమందు యవలపిండిని మథించవలెను. పితౄణామ్=పితృదేవతలకు, ఏకా=ఏకత్వ సంఖ్య, హి=ప్రీతి హేతువు కదా!

తాత్పర్యము : స్పష్టము. ఇచట ఇకుశలాక విధించఁబడినది.

11. మంత్రము : దక్షిణోపమన్థతి। దక్షిణావృద్ధి పితౄణామ్।

అర్థము : దక్షిణా=దక్షిణాభిముఖముగ ఉపమన్థతి=మథించవలెను. పితౄణామ్=పితృదేవతలకు, దక్షిణావృత్ హి=దక్షిణాభిముఖత్వము ఇష్టము కదా!

తాత్పర్యము : దక్షిణాభిముఖముగ మంథనము చేయవలెను. పితృదేవతలకు దక్షిణావృత్త్వము ఇష్టము కదా! ''ప్రాచీం దేవా దక్షిణా పితర;'' ఇత్యాదియందు పితృదేవతలకు దక్షిణ దిక్ప్రీతి ప్రసిద్ధమైనది.

12. మంత్రము : అనారభ్యోపమన్థతి। తద్ధి పిత్ర్యాన్థ్సవృతి।

అర్థము : అనారభ్య=కవ్వమును స్తంభమునందు కట్టకుండ, ఉపమన్థతి=హస్తకములచే మథించవలెను. తత్=అది, పిత్ర్యాన్=పితృదేవతలను, గచ్ఛతి హి=పొందుచున్నది కదా।

తాత్పర్యము : ఇచట శ్రుతి హస్తములచే మథించుటను విధించుచున్నది. కవ్వమును స్తంభమునందు కట్టి దానితో మథించుట దేవతలకు ప్రియము. కవ్వమును కట్టకుండ హస్తములచేతనే మథించుట పితృదేవతలకు ఇష్టము. ఇది దేవపైలక్ష్యముపలన పితృదేవతలకు ప్రియము.

13. మంత్రము : ఇమాం దిశం వేది ముద్ధన్తి। ఉభయే హి దేవాశ్చ పితరశ్చైజ్యన్తే।

అర్థము : ఇమాం దిశమ్=ఈ ఆగ్నేయి దిశను (దిశయందు), వేదిమ్=వేదిని, ఉద్ధన్తి=నిర్మించవలెను. దేవాశ్చ=దేవతలును, పితరశ్చ=పితృదేవతలును, ఉభయే=ఉభయులు, ఇజ్యన్తే హి=యజింపఁ (పూజింపఁ) బడుచున్నారు కదా।

తాత్పర్యము : దేవతలకు తూర్పు దిక్కు. పితృదేవతలకు దక్షిణ దిక్కును ఇష్టము లైనవి. కనుకనే దేవయజ్ఞమునకు వేదిని తూర్పు దిక్కునందును, పితృయజ్ఞమునకు దేవతలకు వేదిని దక్షిణ దిక్కునందును నిర్మింతురు. ఈ యజ్ఞము దేవతలకు, పితృదేవతలకును, ఉభయులకు సంబంధించినది కనుక, ప్రాగ్దక్షిణ దిక్కులుకాక, ఆ రెండు దిక్కుల మధ్యములోఁ గల ఆగ్నేయి దిశయందు వేదిని నిర్మాణము చేయవలెనని 'ఇమామ్' అని ఇదం శబ్దముచే హస్తనిర్దేశముగా శ్రుతి విధించినది.

14. మంత్రము : చతుస్రక్తి ర్భవతి। సర్వా హ్యను దిశః పితరః। అథాతా భవతి (౫)। థాతా హి దేవానామ్। మధ్యతో ऽగ్ని రాధీయతే।

అన్తతో హి దేవానా మాధీయతే। వర్షీయానిధ్మ ఇధ్మాద్భవతి వ్యావృత్యై।

అర్థము : చతుఃస్రక్తిః భవతి=వేది చతురస్రమయి ఉండవలెను. పితరః=పితృదేవతలు, సర్వాః దిశః అను=సర్వదిక్కుల ననుసరింతి, హి=ఉంటున్నారు కదా! అథాతా భవతి=వేది త్రవ్వఁబడనిదై ఉండవలెను. దేవానామ్=దేవతలకు, థాతా హి=త్రవ్వఁబడిన వేది కదా! పిత్ర్యాణామ్=పితృదేవతలకు, అగ్నిః=అగ్ని, మధ్యతః=మధ్యమందు, ఆధీయతే=ఆధానము చేయఁబడవలెను. అన్తతః=అంతమున, దేవానామ్=దేవతలకు, ఆధీయతే హి=అగ్ని ఆధానము చేయఁబడుచున్నాఁడు కదా! ఇధ్మాత్=దేవయజ్ఞ సంబంధియైన ఇధ్మముకంటె, వర్షీయాన్=వర్షీయమైన, ఇధ్మః=ఇధ్మము, భవతి=ఉండవలెను. ఏతత్=ఇది వ్యావృత్యై=వైలక్షణ్యముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఆ వేదికి నాలుగు విధములైన దైవిక వైలక్షణ్యమును విధించుచున్నది. పితృదేవతలు సర్వదిక్కుల ననుసరించి ఉందురు కనుక, వేది సమచతురస్రాకారమై ఉండవలెను. వేది త్రవ్వఁబడనిదియై ఉండవలెను. దేవతలకు వేది త్రవ్వఁబడినదై యుండును. పితరులకు వేది మధ్యమునుండి అగ్నిని ఆధానము చేయవలెను. దేవతలకు వేదియొక్క అంతమున అగ్ని ఆధానము చేయఁబడును. దేవతల ఇధ్మముకంటె పితరుల ఇధ్మము వర్షీయమై యుండవలెను. ఈ విధముగ చేయుట దైవిక వైలక్షణ్యము కొఱకు అగును. ఈ విధముగ నాలుగు విధములైన దైవిక వైలక్షణ్యము విధించఁబడినది.

15. మంత్రము : పరిశ్రయతి అన్తర్ధితో హి పిత్ర్యలోకో మనుష్యలోకాత్।

అర్థము : పరిశ్రయతి=వేదిని కప్పుదులచే ఆచ్ఛాదనము చేయవలెను. పిత్ర్యలోకః=పిత్ర్యలోకము, మనుష్యలోకాత్=మనుష్యలోకముకంటె, అన్తర్ధితః హి=అంతర్ధిత మైనది కదా।

తాత్పర్యము : స్పష్టము. ఇచట శ్రుతి వేదికి అంతటను కప్పుదులచే ఆచ్ఛాదనము విధించఁబడినది.

16. మంత్రము : యత్పురుషి దినమ్। తద్దేవానామ్। యదన్తరా। తన్మనుష్యాణామ్ (౬)। యత్పమూలమ్। తత్పిత్ర్యాణామ్। సమూలం బర్హిర్భవతి వ్యావృత్యై।

అర్థము : పురుషి=పర్వ సంధియందు, దినమ్=భిన్నమైన, యత్=ఏ బర్హిస్సు, అస్తి=కలదో, తత్=అది, దేవానామ్=దేవతలకు, ప్రియమ్=ఇష్ట మైనది. అన్తరా=పర్వ మధ్యమున, దినం యత్=భిన్నమైన బర్హిస్సు, ఏది కలదో, తత్=ఆ బర్హిస్సు, మనుష్యాణామ్=మనుష్యులకు, ప్రియమ్=ఇష్టమైనది. సమూలం యత్=వేరుతో (మొదలుతోఁ) గూడిన బర్హిస్సు ఏది కలదో, తత్=అది, పిత్ర్యాణామ్=పితృదేవతలకు, ప్రియమ్ =ఇష్టమైనది. సమూలం బర్హిః=వేరుతోఁ గూడిన, బర్హిః=బర్హిస్సు, భవతి=ఉపయోగించఁబడినదై ఉండవలెను. ఏతత్=ఇది, వ్యావృత్యై=దైవిక వైలక్షణ్యముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : పర్వసంధియందు తెగిన బర్హిస్సు హింసితము కాదు కనుక దేవతలకు ప్రియము. పర్వసంధి భిన్నము మనుష్యులకు తెలియదు కనుక పర్వమధ్యమునతెగిన బర్హిస్సు మనుష్యులకు ప్రియము. పరిశేష న్యాయముచే మూలముతో కూడియున్న బర్హిస్సు పితృదేవతలకు ప్రియమైనదని వ్యక్త మగుచున్నది. కనుక మూల సహితమైన బర్హిస్సును ఉపయోగించవలెను. అనఁగా బర్హిస్సును భూమినుండి పెళ్లగించి (ఉన్మూలించి) తేవలయునని అర్థము. ఇది దైవిక వైలక్షణ్యమునకై అగును. ఇచట శ్రుతి బర్హిస్సుయొక్క ఉన్మూలనమును విధించినది.

17. మంత్రము : దక్షిణా స్రుణాతి। దక్షిణావృద్ధి పిత్ర్యాణామ్।

అర్థము : దక్షిణా స్రుణాతి=బర్హిస్సును దక్షిణాగ్రముగా ఛేదించవలెను. పిత్ర్యాణామ్=పితృదేవతలకు, దక్షిణావృద్ధి హి=దక్షిణావర్తనము ప్రియము కదా।

తాత్పర్యము : ఇచట శ్రుతి బర్హిస్సునకు దక్షిణాగ్రత్వమును విధించినది. తాత్పర్యము స్పష్టము.

18. మంత్రము : త్రిఃపర్యేతి। తృతీయే వా ఇతో లోకే పితరః। తానేవ ప్రీణాతి। త్రిఃపునఃపర్యేతి। షడ్భిఃపద్యన్తే (౭)। షడ్వా ఋతవః। ఋతూనేవ ప్రీణాతి।

అర్థము : త్రిఃపర్యేతి=బర్హిస్సులను మూఁడింటిని ప్రదక్షిణముగ ఉంచవలెను. పితరః=పితృదేవతలు, ఇతఃఈ భూలోకమునుండి, తృతీయే లోకే వై=మూఁడవ లోకమునందే, సన్తి=ఉంటున్నారు. తానేవ=ఆ పితృదేవతలనే, ప్రీణాతి=సంతోషముఁ చున్నాఁడు. పునఃమఱల, త్రిఃమూఁడు బర్హిస్సులను, పర్యేతి=వేదికి అప్రదక్షిణముగ ఉంచవలెను. షట్ సంపద్యన్తే=మొత్తము ఆఱు అగుచున్నవి. ఋతవఃఋతువులు, షట్ వై=ఆఱే. ఋతూనేవ=ఋతువులనే, ప్రీణాతి=సంతోష పఁంచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఆఱు బర్హిస్సుల ఆస్తరమును (ప్రస్తరముగా చేయుటను) విధించుచున్నది. ప్రథమమున మూఁడు బర్హిస్సులను ప్రదక్షిణముగ చుట్టవలెను. ఈ భూలోకమునుండి మూఁడవ లోకమునందు పితృదేవతలు ఉంటున్నారు. కనుక, ఈ విధముగ చేసిన యజమానుఁడు పితృదేవతలనే సంతోషముఁచినవాఁ డగుచున్నాఁడు. మఱల మూఁడు బర్హిస్సులను అప్రదక్షిణముగ చుట్టవలెను. మొత్తము ఆఱు బర్హిస్సు లగును. ఋతువులు ఆఱు కనుక ఈ విధముగచేసిన యజమానుఁడు ఆఱు ఋతువులను తప్పక సంతోషముఁచినవాఁ డగును. ప్రస్తరము=దర్భలకట్ట.

19. మంత్రము : యత్ప్రస్తరం యజుషా గృహ్ణీయాత్ । ప్రమాయుకో యజమానః స్యాత్ । యన్న గృహ్ణీయాత్ । అనాయతనః స్యాత్ ।

తూష్ణీమేవ న్యస్యేత్ । న ప్రమాయుకో భవతి । నానాయతనః ।

అర్థము : ప్రస్తరమ్=ప్రస్తరమును, యజుషా=మంత్రముతో (మంత్రోచ్చారణము చేయుము) గృహ్ణీయాత్ యత్=వేదియొక్క పఱచినచో, యజమానః=యజమానుఁడు, ప్రమాయుకః=మరణించువాఁడు, స్యాత్=అగును. న గృహ్ణీయాత్ యత్=పఱచనిచో, అనాయతనః స్యాత్=స్థాన రహితుఁ డగును. తూష్ణీమేవ=మంత్రరహితముగనే, న్యస్యేత్=ప్రస్తరమునుంచవలెను. ప్రమాయుకః న భవతి=యజమానుఁడు మరణించఁడు, అనాయతనః న భవతి=స్థాన రహితుఁడు కాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రస్తరమునకు మంత్రకాసాదనమును విధించుచున్నది. వేది దగ్గర ప్రస్తరమును మంత్రోచ్చారణపూర్వకముగా పఱచినచో, యజమానుఁడు మరణించువాఁ డగును. ప్రస్తరమును ఆసాదనము చేయనిచో స్థానము లేనివాఁ డగును. కనుక ప్రస్తరమును మంత్ర రహితముగ ఉంచవలెను. అట్లు చేయుటవలన యజమానుఁడు ప్రమాయుకుఁడు కాఁడు. స్థానరహితుఁడును కాఁడు.

20. మంత్రము : యత్త్రీన్పరిధీ న్పరిదధ్యాత్ (ఴ) । మృత్యునా యజమానం పరిగృహ్ణీయాత్ । యన్న పరిదధ్యాత్ । రక్షాగ్ంసి యజ్ఞగ్ం హన్యుః ।

పశుగ్ం । ద్వౌ పరిధీ పరిదధాతి । రక్షసా మపహత్యై । అథో మృత్యోరేవ యజమాన ముత్సృజతి ।

అర్థము : త్రీన్ పరిధీన్=మూఁడు పరిధులను, పరిదధ్యాత్ యత్=వేదికి మూఁడు దిక్కులందు (అధ్వర్యుఁడు) పఱచునో, సః= ఆ అధ్వర్యుఁడు, యజమానమ్=యజమానుని, మృత్యునా=మృత్యువుచే, పరిగృహ్ణీయాత్=గ్రహింపఁబడినవాఁ డగును. న పరిదధ్యాత్ యత్=పరిధులను పఱచనిచో, రక్షాంసి=రాక్షసులు, యజ్ఞమ్=యజ్ఞమును, హన్యుః=నశింపఁ జేయుదురు. ద్వౌ పరిధీ=రెండు పరిధులను, పరిదధాతి=పఱచవలెను. వీతత్=ద్వి పరిధి పరిధానము, రక్షసామ్=రాక్షసులయొక్క, అపహత్యై=నాశముకొఱకు, భవతి=అగుచున్నది. అథో=మఱియు, మృత్యోః వీత=మృత్యువునుండియే, యజమానమ్=యజమానుని, ఉత్సృజతి=విడిపించినవాఁ డగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి దక్షిణ పరిధి వర్జనము నభిప్రాయపడి పరిధి పరిధానమును విధించినది. తాత్పర్యము స్పష్టము. పరిధిః పరితః దధాతి=పుష్టేతి పరిధిః=యజ్ఞార్థమైన మేదిచెట్టునకు సంబంధించిన పుల్ల. హోమాగ్నికి రక్షణముగా వీతి నాల్గువైపులందు పఱవఁబడి ఉండును.

21. మంత్రము : యత్త్రీణి త్రీణి హవీగ్ంష్యుదాహరేయుః । త్రయస్త్రయ ఏషగ్ం సాకం ప్రమీయేరన్ । ఏకైక మనూచీనాన్యుదాహరేత్ ।

ఏకైక ఏవైషా మన్వఞ్చ్యః ప్రమీయతే ।

అర్థము : త్రీణి త్రీణి హవీంషి=మూఁడు మూఁడు హవిస్సులను, ఉదాహరేయుః యత్=ఆసాదనము చేయుచో (ఉండునో), ఏషామ్=ఈ యజమానుని బంధువులలో, సాకమ్=కూడ (ఒక్కసారిగా), త్రయః త్రయః=ముగ్గురు, ముగ్గురు, ప్రమీయేరన్=మరణింతురు. వీప్సైకమ్=ఒక్కటొక్కటిగా, అనూచీనాని=అనుక్రమాగతములైన హవిస్సులను, ఉదాహరన్తి=ఆసాదనము చేయవలెను. (తేన=ఆ ఆసాదనముచేత,) ఏషామ్=ఈ యజమాన బంధువులలో, ఏకైక ఏవ=ఒక్కొక్కఁడే, అన్వఞ్చ్యః=వృద్ధ బాలానుక్రమ గతులైన వారు, ప్రమీయతే=మరణింతురు.

తాత్పర్యము : ఇచట శ్రుతి హవిస్సులకు అనుక్రమమున సాదనమును విధించుచున్నది. మూఁడు మూఁడు హవిస్సులను ఒక్కసారి ఆసాదనము చేయుచో, ఈ ఆసాదనము చేసిన యజమానునియొక్క బంధువులలో ముగ్గురు ముగ్గురు చొప్పున ఒక్కసారి

మరణింతురు. అందువలన ఒక్కొక్క హవిస్సు చొప్పున అనుక్రమాగతములైన హవిస్సుల నాసాదనము చేయవలెను. ఇట్టి ఆసాదనము చేయుటచే ఈ యజమాన బంధువులలో వృద్ధ బాలానుక్రమమున ఒక్కొక్కఁడు మరణించును.

22. మంత్రము : కశిపు కశిపవ్యాయ । ఉపబర్హణ ముపబర్హణ్యాయ । ఆఞ్జన మాఞ్జన్యాయ । అభ్యఞ్జన మభ్యఞ్జన్యాయ । యథాభాగ

మేవైనా ప్రీణాతి (ఴ) ।

ఏరవదయతే పిత్యమా నగ్నిష్వాత్తా ఏకయోపమన్థ్యభాతా భవతి మనుష్యాణాం పద్యన్తే పరిదధ్నీయతే పఞ్చ వ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమాష్టకే షష్ఠాధ్యాయేఽష్టమోఽనువాకః ॥ ౮ ॥

అర్థము : కశిపవ్యాయ=కశిపు ప్రియుఁడైన పితకు, కశిపు=తూలపూరిత శయ్యాదికమును, ఉపబర్హణ్యాయ=ఉపబర్హణ ప్రియుఁడైన పితకు, ఉపబర్హణమ్=ఉపబర్హణమును, ఆఞ్జన్యాయ=అంజన ప్రియుఁడైన పితకు, ఆఞ్జనమ్=ఆంజనమును అభ్యఞ్జన్యాయ=అభ్యంజన ప్రియుఁడైన పితకు, అభ్యంజనమ్=అభ్యంజనమును, ఉదాహరన్తి=ఆసాదనము చేయవలెను. అనేన=ఈ కశిప్యాద్యాసాదనముచే, అయమ్=ఈ యజమానుఁడు, యథాభాగమేవ=స్వ స్వ భాగమునతిక్రమింపకయే, వీనామ్=ఈ పితృదేవతలను, ప్రీణాతి=సంతోషపఱచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ''దక్షిణతః కశిపూపబర్హణ మాఞ్జన మభ్యఞ్జన ముదకుమ్భ మిత్యేకైక మాసాద్య'' = 'వేదికి దక్షిణమున కశిప్యాదులను ఒక్కొక్కటిగా ఆసాదనము చేయవలెనని కల్పసూత్రమునందు చెప్పినవిధముగ ఇచట శ్రుతి కశిప్యాదికమును విధించినది. తాత్పర్యము స్పష్టము. కశిపు=దూదిపఱుపు. ఉపబర్హణము=తలగడ. పిత=పితృదేవత.'

అష్టమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే షష్ఠ ప్రపాఠకే

నవమోఽనువాకః

1. మంత్రము : అగ్నయే దేవేభ్యః పితృభ్యః సమిధ్యమానాయానుబ్రూహీత్యాహ। ఉభయే హి దేవాశ్చ పితరశ్చేజ్యన్తే।

అవతారిక : ఈ అనుబ్రాహ్మణమునందలి అష్టమానువాకముచే పిత్యయజ్ఞమందలి హవిరాసాదన పర్యంతమైన పూర్వప్రయోగ మభిహిత మైనది. ఈ నవమానువాకముచే సామిధేన్యాదిమైన ఉత్తరభాగము చెప్పఁబడుచున్నది. శ్రుతి అందు అధ్వర్యునకు ప్రైషము నుత్పాదించి మంత్రమును వ్యాఖ్యానించుచున్నది.

అర్థము : దేవేభ్యః=దేవతలకొఱకు, పితృభ్యః=పితృదేవతలకొఱకును, సమిధ్యమానాయ=బాగుగ జ్వలింపఁజేయఁబడుచున్న, అగ్నయే=అగ్నికొఱకు, అనుబ్రూహి=చెప్పుము. ఇతి=అని, ఆహ=అధ్వర్యుఁడు ప్రైష మంత్రమును చెప్పవలెను. దేవాశ్చ=దేవతలును, పితరశ్చ=పితృదేవతలును, ఇజ్యన్తే హి=యజింపఁ (పూజింపఁ) బడుచున్నారు కదా!

తాత్పర్యము : ఈ బ్రాహ్మణము అధ్వర్యుఁడు చెప్పవలసిన ప్రైష మంత్రమును ఉత్పాదించి ఆ ప్రైష మంత్రమును వ్యాఖ్యానించుచున్నది. ఓ హోతా! దేవతలు, పితృదేవతలును ఈ పిత్యయజ్ఞమందు యజింపఁబడుచున్నారు. కనుక దేవతలకును, పితృదేవతలకు ఉపకారియైన అగ్నికొఱకు పలుకుమని అధ్వర్యుఁడు ప్రైషమును పలుకవలెను.

2. మంత్రము : ఏకామవ్యాహ। ఏకా హి పితృణామ్।

అర్థము : ఏకామ్=''ఉశన్తస్త్వా'' అను ఋక్కు నొకదానిని, అన్వాహ=పఠించవలెను. పితృణామ్=పితృదేవతలకు, ఏకా=ఏకత్వ సంఖ్య, హి=ప్రియమైనది కదా!

తాత్పర్యము : ''ఉశన్తస్త్వా'' అను ఋక్కు నొకదానిని సామిధేనీ ఋక్కుగా పఠించవలెను. పితృదేవతలకు ఏకత్వ సంఖ్య ప్రియమైనది కదా!. ఇచట శ్రుతి ''ఉశన్తస్త్వా'' అను ఋక్కును సామిధేనిగా విధించినది.

3. మంత్రము : త్రిరన్వాహ। త్రిర్హి దేవానామ్।

అర్థము : త్రిః అన్వాహ=పూర్వోక్త ఋక్కును మూఁడు మారులు పఠించవలెను. దేవానామ్=దేవతలకు, త్రిః=త్రిత్వ సంఖ్య, హి=ప్రియమైనది కదా!

తాత్పర్యము : దేవతలకు త్రిత్వ సంఖ్య ప్రియమైనది కనుక పూర్వోక్త ఋక్కును మూఁడు మారులు పలుకవలెను.

4. మంత్రము : అఘారావాఘారయతి। యజ్ఞపరుషో రనన్తరిత్యై।

అర్థము : అఘారౌ అఘారయతి=అఘార హోమములను చేయవలెను. అయమ్=ఈ అఘార హోమము, యజ్ఞపరుషోః=యజ్ఞాంశములకు, అనన్తరిత్యై=అంతరాయము కలుగకుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి చోదక ప్రాప్తములైన అఘారములను ప్రశంసించుచున్నది. అఘార హోమము యజ్ఞాంశములకు అంతరాయము కలుగకుండుటకై యగును.

5. మంత్రము : నాకార్షేయం వృణీతే। న హోతారమ్ (ం)। యదార్షేయం వృణీతే। యదృషిమార్ఛేత్। ప్రమాయుకో యజమానస్య భవతీ। ప్రమాయుకో హోతా। తస్మాన్న వృణీతే। యజమానస్య హోతుర్గోపీథాయ।

అర్థము : ఆర్షేయం న వృణీతే=''అగ్నిర్ఋషిర్ హోతా దేవాన్యక్షత్'' అని ఆర్షేయ వరణమును చేయరాదు. వృణీతే యది=వరించినచో, యజమానః=యజమానుఁడు, ప్రమాయుకః=మరణించువాఁడు, స్యాత్=అగును. హోతారమ్=హోతను, న వృణీతే=వరించరాదు. వృణీతే యది=వరించినచో, హోతా=హోత, ప్రమాయుకః=మరణించువాఁడు, స్యాత్=అగును. తస్మాత్=అకారణమువలన, న వృణీతే=వరించరాదు. ఏతత్=ఈ వరించకుండుట, యజమానస్య=యజమానునియొక్క, హోతుః=హోతయొక్క, గోపీథాయ=రక్షణముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి వరణమును నిషేధించినది. ''అగ్నిర్ఋషిర్ హోతా దేవాన్యక్షత్'' అను నిగదపాఠము ఆర్షేయవరణము. నిగదావసానమున 'విష్ణుర్మా', 'మానుషః' ఇత్యాది నామోచ్చారణము హోతృవరణము. తాత్పర్యము స్పష్టము.

6. మంత్రము : అపబర్హిషః ప్రయాజాన్యజతి। ప్రజా వై బర్హిః। ప్రజా ఏవ మృత్యోరుత్సృజతి।

అర్థము : అపబర్హిషః=బర్హిర్నామక దేవతను విడిచి, ప్రయాజాన్=ప్రయాజ దేవతలను, యజతి=యజించవలెను. బర్హిః=బర్హి దేవత, ప్రజా వై=ప్రజయే. ప్రజాః ఏవ=ప్రజలనే, మృత్యోః=మృత్యు దేవతకు, ఉత్సృజతి=విడిచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి బర్హిర్నామక చతుర్థ ప్రయాజమును నిషేధించుచున్నది. బర్హిర్నామక ప్రయాజమును విడిచి మిగిలిన ప్రయాజ దేవతలను యజించవలెను. ప్రజయే బర్హిర్నామక ప్రయాజము కనుక, బర్హిర్నామక ప్రయాజ దేవతను యజించినచో ప్రజలనే మృత్యువునకు విడినవాఁ డగును.

7. మంత్రము : ఆజ్యభాగౌ యజతి (ం)। యజ్ఞస్యైవ చక్షుషీ నాన్తరేతి।

అర్థము : ఆజ్యభాగౌ=ఆజ్యభాగ దేవతలను, యజతి=యజించవలెను. యజ్ఞస్య=యజ్ఞముయొక్క, చక్షుషీ ఏవ=చక్షుస్సులనే, న అన్తరేతి=అంతర్హితములను చేసినవాఁ డగుటలేదు.

తాత్పర్యము : ఇచట శ్రుతి చోదక ప్రాప్తములైన ఆజ్యభాగములను ప్రశంసించుచున్నది. ఆజ్యభాగ దేవతలను యజించవలెను. ఆజ్యభాగములు యజ్ఞమునకు చక్షుస్సులవంటివి కావున ఆజ్యభాగ దేవతా యజనము చేయుటచే యజమానుఁడు యజ్ఞముయొక్క చక్షుస్సుల నంతర్హితములను చేసినవాఁడు కాఁడు.

8. మంత్రము : ప్రాచీనావీతీ సోమం యజతి। పితృదేవత్యా హి ఏషాऽऽహుతిః।

అర్థము : ప్రాచీనావీతీ=ప్రాచీనావీతియై, సోమం యజతి=సోమదేవతను యజించవలెను. ఏషా ఆహుతిః=ఈ ఆహుతి, పితృదేవత్యా హి=పితృదేవత దేవతగాఁ గలది కదా!

తాత్పర్యము : ఇచట శ్రుతి హవిస్సును హోమము చేయునపుఁడు ప్రాచీనావీతమును విధించుచున్నది. ఈ ఆహుతి పితృదేవత్యము కనుక యజమానుఁడు ప్రాచీనావీతియై సోమదేవతను యజించవలెను. అనఁగా సోమదేవత నుద్దేశించి హోమము చేయునపుడు యజమానుఁడు ప్రాచీనావీతిగా నుండవలెను.

9. మంత్రము : పఞ్చకృత్వో ఽవద్యతి। పఞ్చ హ్యేతా దేవతాః। ద్వే పురోనువాక్యే। యాజ్యా దేవతా వషట్కారః తా ఏవ ప్రీణాతి।

అర్థము : పఞ్చకృత్వః=ఐదు మారులు, అవద్యతి=హవిస్సును పాత్రమునుండి జుహువులోనికి తీసికొనవలెను. ఏతాః దేవతాః=ఈ యాగోద్దిష్టములైన దేవతలు, పఞ్చ హి=పంచ సంఖ్యాకులు కదా! ద్వే పురోనువాక్యే=పురోనువాక్య దేవతలు ఇద్దఱు. యాజ్యా=యాజ్య, ఏకా=ఒక దేవత. దేవతా=పితృస్వామియైన సోముఁడు ఒక దేవత. వషట్కారః=వషట్కారము ఒక దేవత. తాః ఏవ=ఆ దేవతలనే, ప్రీణాతి=సంతోషపుఁజినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట చతురవదానమును అపవదించుటకై ప్రత్యేకముగ అవదానమును విధించుచున్నది. ''త్వగ్ం సోమ ప్రచికిత్స్వయా హి నః పితరః'', అను రెండును పురోనువాక్యలు. ''త్వగ్ం సోమ పిత్యభిః సంవిదానః'' అనునది ఒక యాజ్య. పిత్య స్వామియైన సోముఁడు దేవత. వషట్కారము. ఈ అయిదును పంచ దేవతలు హవిస్సును హోమము చేయుటకు ముందు పాత్రమునుండి జుహువులోనికి అయిదు మారులు తీసికొనుచే (అవదానము చేయుచే) ఈ అయిదుగురు దేవతలను సంతోషఁబఱచినవాఁ డగును.

10. మంత్రము : సంతత మవద్యతి (౩) । ఋతూనాగ్ం సంతత్యై ।

అర్థము : సంతతమ్=అవిచ్ఛిన్నముగ, అవద్యతి=హవిస్సు నవదానము చేయవలెను. ఏతత్=ఈ సంతతావదానము, ఋతూనామ్=ఋతువులయొక్క, సంతత్యై=అవిచ్ఛేదముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఒక్కొక్క దేవతకొఱకు మూఁడు హవిస్సులందు అవిచ్ఛిన్నావదానము విధించఁబడుచున్నది. అవిచ్ఛిన్నముగ హవిస్సును జుహువులోనికి అవదానము చేయవలెను. దీనిచే ఋతువుల ప్రచారము అంతరాయము లేకుండ జరుగుచుండును.

11. మంత్రము : ప్రైవైభ్యః పూర్వ్యా పురోనువాక్యా ఽకరోతి । ప్రణయతి ద్వితీయయా । గమయతి యాజ్యయా । తృతీయే వా ఇతో లోకే పితరః । అస్మ ఏవైనాం పూర్వ్యా పురోనువాక్యా ఽకరోతి । రాత్రియై ద్వితీయయా । ఏవైవైనాన్ యాజ్యయా గమయతి ।

అర్థము : పూర్వ్యా పురోనువాక్యా=''త్వగ్ం సోమ ప్రచికితః'' అను ప్రథమ పురోనువాక్యచేత, ఏభ్యః=ఈ పిత్య దేవతలకొఱకు, ప్రైవ భవతి=ప్రకర్షముగ హవిస్సును చెప్పినవాఁ డగుచున్నాఁడు. ద్వితీయయా=''త్వయా హి నః పితరః'' అను ద్వితీయ పురోనువాక్యచే, ప్రణయతి=హవిస్సును పిత్యదేవతలకు పొందించినవాఁ డగుచున్నాఁడు. యాజ్యయా=''త్వగ్ం సోమ పిత్యభిః సంవిదానః'' అను యాజ్యచే, గమయతి=హవిస్సును పిత్యదేవతలకు పొందించినవాఁ డగుచున్నాఁడు. పితరః= పిత్యదేవతలు, ఇతః=ఈ భూ లోకమునుండి, తృతీయే లోకే వై=మూఁడవదియైన లోకమునందే, వర్తన్తే=ఉంటున్నారు. పూర్వ్యా పురోనువాక్యయా=ప్రథమ పురోనువాక్యచే, ఏనాన్=ఈ పిత్యదేవతను, అస్మై ఏవ=అహస్సునకే, ఆనయతి=తెచ్చుచున్నవాఁ డగుచున్నాఁడు. ద్వితీయయా=ద్వితీయ పురోనువాక్యచే, రాత్రియై=రాత్రికి, ఆనయతి=తెచ్చుచున్నవాఁ డగుచున్నాఁడు. యాజ్యయా=యాజ్యచే, ఏనాన్=ఈ పితరులను, గమయత్యేవ=హవిస్సును గూర్చి పొందించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి రెండు పురోనువాక్యలయొక్కయు, ఒక యాజ్యయొక్కయు విధిని మనస్సునందు నిశ్చయించుకొని పురోనువాక్యా యాజ్యానువాక్యలను ప్రశంసించుచున్నది. యజమానుఁడు ప్రథమ పురోనువాక్యచే ఈ పిత్యదేవతలకు హవిస్సును ప్రకర్షముగ చెప్పినవాఁ డగుచున్నాఁడు. ద్వితీయ పురోనువాక్యచే ఈ పిత్యదేవతలను అహస్సునకు, రాత్రికిని తెచ్చినవాఁ డగుచున్నాఁడు. యాజ్యచేత హవిస్సును ఈ పిత్యదేవతలకు పొందించినవాఁ డగుచున్నాఁడు. పిత్యదేవతలు తృతీయ లోకమునందు ఉండుటచే ఇచట మంత్ర త్రిత్వము యుక్తము. మఱియు ఈ మూఁడు మంత్రములచే క్రమముగ అహస్సునకు, రాత్రికిని పిత్యదేవతలను తెచ్చి వారిని హవిస్సు దగ్గఱకు చేర్చినవాఁ డగుచున్నాఁడు.

12. మంత్రము : దక్షిణతో ఽవదాయ । ఉదఙ్ఙతిక్రామతి వ్యావృత్యై (౪) ।

అర్థము : దక్షిణతః=దక్షిణ దిశనుండి, అవదాయ=హవిస్సును జుహువులోనికి తీసికొని, ఉదఙ్=ఉత్తర దిశగా, అతిక్రామతి=అతిక్రామతి=అతిక్రమించవలెను, ఏతత్=ఇది, వ్యావృత్యై=ఇతర వ్యావృత్తికై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : యజమానుఁడు దైవయజ్ఞములందు వేదికి ఉత్తర దిశయందు కూర్చుండి హవిస్సును తీసికొని, దక్షిణాముఖుఁడై వేది నతిక్రమించి, ఉత్తర దిఙ్ముఖుఁడై నిలుచుండి హోమము చేయవలెను. ఈ బ్రాహ్మణము తద్వైపరీత్యమును విధించుచున్నది. యజమానుఁడు హవిస్సును దక్షిణ దిశనుండి తీసికొని, ఉత్తర దిశను అతిక్రమించవలెను (జరుగవలెను). ఇట్లు చేయుటవలన పైని చెప్పిన దైవయజ్ఞ పద్ధతికి వైపరీత్యము సిద్ధించుచున్నది.

13. మంత్రము : అస్వధేత్యాక్రావయతి । అస్తు స్వధేతి ప్రత్యాక్రావయతి । స్వధా నమ ఇతి వషట్కరోతి । స్వధాకారో హి పిత్యాణామ్ ।

అర్థము : అ స్వధా ఇతి=ఓ అగ్నీషోమీయా! యజ్యమాన పిత్యదేవతను గూర్చి నీ కిది కర్తవ్యమని, ఆక్రావయ=అ పిత్యదేవతకు అధ్వర్యుఁడు అగ్నీషోమునిచే వినిపింపఁజేయవలెను. అస్తు స్వధా ఇతి=అగ్నీషోమీయుఁడు అగుఁగాక (నిజే) అని అంగీకరించి, ఓ పిత్యదేవతలారా! కవ్యము నొసఁగుచున్నామని, ప్రత్యాక్రావయతి=పిత్యదేవతలకు వినిపించవలెను. స్వధా నమః ఇతి వషట్కరోతి=కవ్యము కర్తవ్యమైనది. నమస్కారము అని వషట్ అని పలుకవలెను. పిత్యాణామ్=పిత్య దేవతలకు, స్వధాకారః=స్వధా వాచక శబ్దము, హి=ప్రియమైనది కదా!

తాత్పర్యము : దేవ యజ్ఞములందు వినియోగింపఁబడెడి 'ఆక్రావయాస్తు శ్రౌషట్ వౌషట్' అను మంత్ర త్రయమున నపవదించుటకై శ్రుతి ఆస్వధేత్యాది మంత్ర త్రయమును విధించుచున్నది. పిత్యదేవతలకు స్వధాకారము ప్రియమైనది కనుక పిత్యయజ్ఞమునందు ఆక్రావయేత్యాది శబ్దములను పలుకరాదు. ఆస్వధేత్యాదికమునకు తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. పిత్య దేవతలను గుఱించి చెప్పఁదగిన సర్వమునకు స్వధాకారము వాచకము.

14. మంత్రము : సోమమగ్రే యజతి । సోమప్రయాజా హి పితరః । సోమం పిత్యమన్తం యజతి । సంవత్సరో వై సోమః పిత్యమాన్ । సంవత్సరమేవ తద్యజతి । పిత్యాన్పర్షదో యజతి (౫) । యే వై యజ్వానః । తే పితరో బర్హిషదః । తానేవ తద్యజతి । పిత్యానగ్నిష్వాత్తా న్యజతి । యే వా అయజ్వానో గృహమేధినః । తే పితరో ఽగ్నిష్వాత్తాః । తానేవ తద్యజతి ।

అర్థము : సోమమ్=సోమ నామక పిత్యదేవతను, అగ్రే=ప్రథమమున, యజతి=యజించవలెను. పితరః=పిత్యదేవతలు. సోమప్రయాజాః హి=సోముఁడు ప్రథమమున యష్టవ్యుఁడుగాఁ గలవారు కదా! సోమమ్=సోమని, పిత్యమన్తమ్=పిత్య దేవతా స్వామినిగా, యజతి=యజించవలెను. పిత్యమాన్=పిత్యదేవతా స్వామియైన, సోమః=సోముఁడు, సంవత్సరో వై=సంవత్సర స్వరూపుఁడే. తత్=ఆ కారణమువలన, సంవత్సరమేవ=సంవత్సరమునే, యజతి=పూజించినవాఁడగుచున్నాఁడు. (అథ=అనంతరము,) బర్హిషదః=బర్హిషదులైన, పిత్యాన్=పిత్యదేవతలను, యజతి=యజించవలెను. యే వై=ఏ ఏ పితరులే, యజ్వానః=భూ లోకమందు యజ్ఞమునను ష్ఠించినవారో, తే పితరః=ఆ పిత్యదేవతలు, బర్హిషదః=బర్హిషత్ శబ్ద వాచ్యులు. తత్=ఆ కారణమువలన, తానేవ=ఆ యజ్వలైన పిత్యదేవతలనే, యజతి=యజించినవాఁ డగుచున్నాఁడు. తతః=అనంతరము, అగ్నిష్వాత్తాన్ పిత్యాన్=అగ్నిష్వాత్తులైన పిత్యదేవతలను, యజతి=యజించవలెను. యే వై=ఏ పితరులే, అయజ్వానః=యజ్ఞము ననుష్ఠంచనివారై, గృహమేధినః=గృహస్థులుగా, అవర్తన్త=ఉండిరో, తే పితరః=ఆ పిత్యదేవతలు, అగ్నిష్వాత్తాః=అగ్నిష్వాత్తులు, తత్=ఆ కారణమువలన, తానేవ=యజ్వలు కాని ఆ పిత్యదేవతలనే, యజతి=యజించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : విధివాక్యమునందు పాఠమువలనే ప్రాప్తమైన ప్రచారక్రమమును శ్రుతి ప్రశంసించుచున్నది. పితృదేవతలు సోముఁడు ప్రథమమున యజింపఁదగినవాఁడుగాఁ గలవారు కనుక పితృదేవతా స్వామియైన సోమదేవతను ప్రథమమున యజించవలెను. (ప్రథమమున సోమదేవతకు కవ్యము నొసఁగవలెనని యర్థము.) పితృస్వామియైన సోముఁడు సంవత్సర రూపుఁడే కనుక ప్రథమమున సోముని యజించిన యజమానుఁడు సంవత్సరమునే పూజించినవాఁ డగును. అనంతరము బర్హిషదులైన పితృదేవతలను యజించవలెను. ఈ భూ లోకమున యజ్ఞమును చేసి పితృలోకమునకు చేరినవారు బర్హిషదులనఁబడుచున్నారు. కనుక యజమానుఁడు అట్టి బర్హిషదులైన పితృదేవతలనే యజించినవాఁ డగును. పిమ్మట అగ్నిష్వాత్తులైన పితృదేవతలను యజించవలెను. ఈ లోకమున యజ్ఞరహితులైన గృహస్థులు పితృలోకమునకు చేరి అగ్నిష్వాత్తులని వ్యవహరించఁబడుచున్నారు. కనుక యజమానుఁడు వారినే పూజించినవాఁ డగును.

15. మంత్రము : అగ్నిం కవ్యవాహనం యజతి । య ఏవ పిత్యణామగ్నిः । తమేవ తద్యజతి (౬) । అథో యథా కగ్నిగ్ం స్విష్టకృతం యజతి । తాదృగేవ తత్ ।

అర్థము : కవ్యవాహనమ్=పితృయైన హవిస్సును వహించునట్టి, అగ్నిమ్=అగ్నిని, యజతి=యజించవలెను. పిత్యణామ్=పితృదేవతలకు, యఃఏవ అగ్నిః అస్తి=ఏ అగ్నియే కలఁడో, తత్=ఆ కారణమువలన, తమేవ=ఆ యగ్నినే, యజతి=యజించినవాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, యథా=ఏవిధముగ, స్విష్టకృతమ్ అగ్నిమ్=స్విష్టకృదగ్నిని, యజతి=యజించుచున్నాఁడో, తత్=ఆ కవ్యవాహనాగ్నిని పూజించుట, తాదృగేవ=అటువంటిదియే.

తాత్పర్యము : స్విష్టకృత్సంజ్ఞక దేవతను అపవదించుటకై శ్రుతి కవ్యవాహనాగ్ని యజనమును విధించుచున్నది. యజమానుఁడు కవ్యవాహనాగ్నిని యజించవలెను. పితృయైన హవిస్సు కవ్య మనఁబడును. ఆ కవ్యమును వహించువాఁడు కవ్యవాహనుఁడు. మఱియు ఈ కవ్యవాహనాగ్ని యజనము స్విష్టకృదగ్ని యజనమువంటిదే యగును.

16. మంత్రము : ఏతత్తే తత యే చ త్వామన్వితి తిసృషు స్రక్తిషు నిదధాతి । తస్మాదా తృతీయా న్పురుషాన్వా నిగృహ్ణన్తి । ఏతావన్తో హీజ్యన్తే ।

అర్థము : ''ఏతత్తే తత యే చ త్వామను''ఇతి='ఓ పిత్య, పితామహ, ప్రపితామహులారా! పిండములుగాఁ జేయఁబడిన యీ అన్నము మీరు, మిమ్మనుసరించియున్న యితరులకును ఈయఁబడినది' అను మంత్రముచే, తిసృషు స్రక్తిషు=మూఁడు స్రక్తులందు, నిదధాతి=పిండముల నుంచవలెను. తస్మాత్=ఆ పిత్య, పితామహ, ప్రపితామహులకు ముగ్గురికి మాత్రమే పిండముల నుంచుటవలన, ఆ తృతీయాత్ పురుషాన్=తనకు పూర్వము కల మూఁడవ పురుషుని వఱకు, నామ=ఆ పిత్య పితామహ ప్రపితామహుల నామమును, నిగృహ్ణన్తి=పార్వణ శ్రాద్ధములందు నిర్దేశించుచున్నారు. ఏతావన్తః=ఈ మువ్వురు మాత్రమే, ఇజ్యన్తే హి=పూజింపఁబడుచున్నారు కదా!

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణమందు పైత్యకములైన మూఁడు హవిస్సులను విధించి ''ఏతత్తే తత'' ఇత్యాదులైన ఏకాదశమంత్రములు ఆమ్నాతములైనవి. మంత్రములందు తత, పితామహ, ప్రపితామహ అని మాత్రమే సాధారణశబ్ద నిర్దేశము చేయఁబడినది కనుక లోకమునందు కూడ ప్రపితామహ పర్యంతము సంబంధ బోధముచేతనే వ్యవహరించుచున్నారు. పార్వణ శ్రాద్ధములందు పితృదులు మువ్వురు మాత్రమే పూజించఁబడుచున్నారు కనుక ఇచట మువ్వురియొక్క నిర్దేశము యుక్తము. ఓ పిత్య, పితామహ, ప్రపితామహులారా! పిండములుగాఁ జేయఁబడిన యీ అన్నము మీరు, మిమ్మనుసరించియున్న యితరులకును ఈయఁబడినది అను నర్థము గల 'ఏతత్తే' ఇత్యాది మంత్రములను పఠించుచు హోమము చేయఁగా మిగిలిన పైత్యక హవిస్సులను మూఁడింటిని మర్దనము చేసి పిమ్మట పిండములుగాఁ జేసి ఆ పిండములను పిత్య పితామహాదుల నుద్దేశించి మూఁడు స్రక్తులందు ఉంచవలెను.

17. మంత్రము : అత్ర పితరో యథాభాగం మన్దధ్వమిత్యాహ। హ్రీకా హి పితరः ।

అర్థము : అత్ర పితరో యథాభాగం మన్దధ్వమ్ ఇతి ఆహ='ఓ పిత్య పితామహ ప్రపితామహాదులారా! మీ కీయఁబడిన యీ పిండములలో మీ మీ భాగముల ననుసరించి సంతుష్టులు కండు' అని ''అత్ర పితరः'' ఇత్యాది మంత్రము చెప్పినది. పితరः=పితృదేవతలు, హ్రీకాः హి=లజ్జాస్వభావులు కదా!

తాత్పర్యము : మంత్రమునందలి 'మన్దధ్వమ్' అను పదమునొక్క అభిప్రాయమును శ్రుతి చెప్పుచున్నది. ఓ పిత్యదేవతలారా! ఈ స్రక్తిగత పిండములందు స్వ స్వ భాగము నతిక్రమించక హృష్టులు కండు. పితృదేవతలు లజ్జాశీలులు కనుక స్వ స్వ భాగానంతరము అజ్ఞను వారించుటకై స్వేచ్ఛగా సంతుష్టు లగుఁడని (మన్దధ్వమ్ అని) చెప్పఁబడినది.

18. మంత్రము : ఉదఙ్ఙో నిష్క్రామన్తి । ఏషా వై మనుష్యాణాం దిక్ । స్యామేవ తద్దిశమను నిష్క్రామన్తి (౭) ।

అర్థము : ఉదఙ్ఙः=ఉత్తర దిగభిముఖులై నిష్క్రామన్తి=తొలఁగిపోవలెను. ఏషా వై=ఈ ఉత్తర దిక్కే, మనుష్యాణాం దిక్=మనుష్యులయొక్క దిక్కు. తత్=ఆ కారణమువలన, స్యామేవ దిశమ్ అను=తమ దిక్కునే అనుసరించి, నిష్క్రామన్తి=తొలఁగిపోవలెను.

తాత్పర్యము : యజమానాదులు పిత్య పితామహాదులకు పిండములను దక్షిణ దిగభిముఖులై యిచ్చి, అనంతరము ఉత్తర దిగభిముఖులై నిష్క్రమించవలెను. ఈ ఉత్తర దిక్కే మనుష్యుల దిక్కు కనుక ఉత్తర దిగభిముఖులై నిష్క్రమించవలెను. పిత్యత్వ దశయందు దక్షిణ దిక్కు ప్రాప్త మైనది. అంతకంటె పూర్వము మనుష్యతా దశయందు ఉత్తరదిక్కే ఉంటున్నది.

19. మంత్రము : అహవనీయ ముపతిష్ఠన్తే । న్యఞ్చాన్యే తద్ధ్రువాతే । యత్సత్యాహవనీయే । అథాన్యత్ర చరన్తి ।

అర్థము : అహవనీయమ్=ఆహవనీయాగ్నిని, ఉపతిష్ఠన్తే=సేవించవలెను. ఆహవనీయే సతి=ఆహవనీయాగ్ని ఉండఁగా, అథ=అప్పుడు, అన్యత్ర=ఇతరమైన పైత్యక వేది మధ్యస్థమగు అగ్నియందు, చరన్తి యత్=సంచరించుచున్నారనుటయేది కలదో, తత్=దానిచే, అన్యే=ఈ యగ్నికొఱకు, నిధ్మపాతే=అహ్వానము చేయుచున్నారు.

తాత్పర్యము : యజమానాదులు గార్హపత్యాగ్నిని సేవించవలెను. ఎదుట ఆహవనీయాగ్ని ఉండఁగా యజమానాదులు ఆహవనీయ భిన్నమైనపైత్యక వేదిమధ్యస్థాగ్ని విషయమున సంచరించుటచే ఈ ఆహవనీయమును అహ్వానము చేసినవారగుచున్నారు. అందువలన శ్రుతి ఆహవనీయోపస్థానమును విధించినది. అహ్వానము=మఱుగుపఱుచుట.

20. మంత్రము : అ తమితో రుపతిష్ఠన్తే । అగ్నిమేవోపద్రష్టారం కృత్వా । పిత్యాన్నిరవదయన్తే ।

అర్థము : అ తమితోः=గ్లాని (కలుగు) వఱకు, ఉపతిష్ఠన్తే=ఆహవనీయాగ్నిని సేవించవలెను. అగ్నిమేవ=అగ్నినే, ఉపద్రష్టారం కృత్వా=సాక్షినిగాఁ జేసికొని, పిత్యాన్=పితృదేవతలను, నిరవదయన్తే=స్వభాగ ప్రదానముచేత విడిచినవారగుచున్నారు.

తాత్పర్యము : పూర్వోక్తమైన ఆహవనీయోపస్థానమునకు అవధిని శ్రుతి విధించుచున్నది. ఉచ్ఛ్వాసరహితముగ మంత్రమునుచ్చరించుచుండఁగా ఎంతకాలము నిరోధ రూపమైన గ్లాని యేర్పడునో, అంతకాలము యజమానాదులు పిండప్రదానానంతరము ఆహవనీయాగ్నిసేవించవలెను. అప్పుడు యజమానాదులు ఆ ఉపస్థానముచే అగ్నినే సాక్షినిగాఁ జేసికొని పిత్యదేవతలను స్వ భాగ ప్రదానముచే విడిచినవారగుదురు.

21. మంత్రము : అన్తం వా ఏతే ప్రాణానాం గచ్ఛన్తి । య ఆ తమితో రుపతిష్ఠన్తే । సుసంధ్యం త్వా వయమిత్యాహ(౮) । ప్రాణో వై సుసంధ్యక్ । ప్రాణమేవాऽऽత్మన్ధత్తే ।

అర్థము : యే=ఏ యజమానాదులు, ఆ తమితోఃశ్వాస నిరోధ రూప గ్లానివఱకు, ఉపతిష్ఠన్తే=ఆహవనీయమును సేవించుచున్నారో, ఏతే=అట్టి ఈ యజమానాదులు, ప్రాణానామ్=ప్రాణములయొక్క, అన్తం వై=అంతమునే, గచ్ఛన్తి=పొందుచున్నారు. ''సుసంద్యశం త్వా వయమ్'' ఇతి ఆహ='ఓ యింద్రా! మంచి కటాక్ష వీక్షణముచే మమ్ము జూచుచున్న నిన్ను తృప్తిపఱచుచున్నాము' అని ''సుసంద్యశమ్'' అను మంత్రము చెప్పినది. ప్రాణఃవై=ప్రాణమే, సుసంద్యక్=కటాక్ష నిరీక్షణము. ప్రాణమేవ=ప్రాణమునే, ఆత్మన్=తనయందు, ధత్తే=ధరించుచున్నవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : మంత్రగతమైన 'సుసంద్యశమ్' అను పదమున కభిప్రాయమును శ్రుతి వివరించుచున్నది. శ్వాసనిరోధరూపమైన గ్లాని వీర్పడువఱకు యజమానాదులు ఉపస్థానము చేయుటవలన వీరు ప్రాణ నాశమునే పొందుదురు. అందువలన 'సుసంద్యశమ్' అని శ్రుతి చెప్పినది. శ్వాసనిరోధమునే గ్లానిని పొందినవారియందు కటాక్షనిరీక్షణ మనఁగా ప్రాణ నిరోధపరిహారము ప్రాణనిరోధము పరిహరించఁబడునని యర్థము. అప్పుడు వారు ఆత్మయందు ప్రాణమును ధరింతురు.

22. మంత్రము : యోజా న్వింద్ర తే హరీ ఇత్యాహ। ప్రాణమేవ పునరయుక్త।

అర్థము : ''యోజా న్వింద్ర తే హరీ'' ఇతి ఆహ='ఓ యింద్రా! నీయొక్క అశ్వములు రథమునందు నియుక్తము లైనవి (పూన్చఁబడినవి) కదా!' అని యోజా న్వింద్రేత్యాది మంత్రము చెప్పినది. ప్రాణమేవ=ప్రాణమునే, పునఃమఱల, అయుక్త=ఆత్మయందు సమకూర్చెను.

తాత్పర్యము : మంత్రమందలి 'యోజా' అను పదముయొక్క అభిప్రాయమును శ్రుతి చెప్పుచున్నది. ఓ యింద్రా! నీ యశ్వములను రథమునందు సమకూర్చిన (పూన్చిన) విధముగనే మాయందు ప్రాణమును సమకూర్చుమని అభిప్రాయము.

23. మంత్రము : అక్తన్నమీమదన్త హీతి గార్హపత్య ముపతిష్ఠన్తే।

అర్థము : ''అక్తన్నమీమదన్త హీతి''='పితృదేవతలు హవిస్సును భుజించినవారై మిక్కిలి సంతోషించిరి' అను మంత్రమునే, గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, ఉపతిష్ఠన్తే=సేవించవలెను.

తాత్పర్యము : శ్రుతి గార్హపత్యోపస్థానమును విధించుచున్నది. ''అక్తన్నమీమదన్త'' అను మంత్రమును పఠించుచు యజమానాదులు గార్హపత్యాగ్నిని సేవించవలెను (ప్రార్థించవలెను).

24. మంత్రము : అక్తన్నమీమదన్తోత్త్వోపతిష్ఠామహ ఇతి వావైతదాహ।

అర్థము : ''అక్తన్నమీమదన్తోత్త్వోపతిష్ఠామహ'' ఇతి వావైతత్ ఆహ='పితృదేవతలు భుజించినవారై సంతుష్టులైరి అప్పుడు నిన్ను సాకినిగా నిన్ను ప్రార్థించుచున్నాము' అని మాత్రమే ఆ మంత్రవాక్యము చెప్పినది.

తాత్పర్యము : అక్తన్నిత్యాది మంత్రము పితృదేవతా ప్రతిపాదకము. ఉపస్థేయుఁడు (సేవింపఁదగినవాఁడు) గార్హపత్యాగ్ని. ఈ వైయధికరణ్యమే కాని, సామానాధికరణ్యము లేదు అను ఆక్షేపణము రాఁగా, ఆ ఆక్షేపణమును శ్రుతి నివారించుచున్నది. మంత్రమునందలి 'మఘవన్', 'ఇన్ద్ర' అను రెండు శబ్దములు అగ్ని పరములుగా వ్యాఖ్యానించి ఆ ఆక్షేపణమును తొలఁగించవలెను. 'పితృదేవతలు భుజించినవారై సంతుష్టులైరి. ఓ అగ్నీ! అప్పుడు నిన్ను సాకినిగా సేవించుచున్నాము' అని చెప్పుటచే ఆ ఆక్షేపణము తొలఁగిపోయినది.

25. మంత్రము : అమీమదన్త పితరఃసోమ్యా ఇత్యభిప్రపద్యన్తే। అమీమదన్త పితరోకథ్త్వాకభిప్రపద్యామహ ఇతి వావైతదాహ।

అర్థము : ''అమీమదన్త పితరఃసోమ్యాఃఇతి అభిప్రపద్యన్తే=సౌమ్యమనస్కులైన పితృదేవతలు సంతృప్తులైరి అను మంత్రమునే గార్హపత్యాగ్నిని సేవించవలెను. ''అమీమదన్త పితరోకథ్త్వాకభిప్రపద్యామహే'' ఇతి వావైతత్ ఆహ= పితృదేవతలు సంతృప్తులైరి. 'ఓ అగ్నీ! అప్పుడు నిన్ను పొందుచున్నాము' అని మాత్రమే 'అమీమదన్త' ఇత్యాది మంత్రము చెప్పినది.

తాత్పర్యము : ''అమీమదన్త పితరఃసోమ్యా ఇత్యాతమితో రుపతిష్ఠన్తే'' 'సౌమ్యమనస్కులైన పితరులు సంతృప్తులైరి' అను మంత్రమునే గ్లాని వీర్పడువరకు యజమానాదులు గార్హపత్యాగ్నిని సేవించవలెనని సూత్రకారుఁడు శాఖాంతర మంత్రమునకు కూడ వినియోగమును చెప్పియుండెను. ఆ గార్హపత్యోపస్థానమును విధించుచు శ్రుతి **24** వ మంత్రమునందువలె వైయధికరణ్యమును పరిహరించినది. శేషము **24** వ మంత్ర తాత్పర్యమువలెనే గ్రహించవలెను.

26. మంత్రము : అపఃపరిషిఞ్చతి। మార్ష్టయత్యేవైనాన్ (ఏ)। అథో తర్పయత్యేవ।

అర్థము : అపఃపరిషిఞ్చతి=ఉదకములను పరిషేచనము చేయవలెను. (అనేన=ఈ పరిషేచనముచే, అసౌ=ఈ యజమానుఁడు,) ఏనాన్=ఈ పితృదేవతలను, మార్ష్టయతి=మార్జనము చేసినవాఁడగుచున్నాఁడు. అథో=మఱియు, తర్పయత్యేవ=తృప్తులను చేసినవాఁడే యగుచున్నాఁడు.

తాత్పర్యము : ఉదక పాత్రమును తీసికొని యజమానుఁడు 'శున్ధన్తాం పితరఃశ='పితృదేవతలారా! శుద్ధులు కండు' అని మూఁడు మారులు సవ్యముగా వేదిని పరిషేచనము చేయుచు వెడికి చుట్టు తిరుగవలెనని కల్పసూత్రము చెప్పినదానిని ఈ శ్రుతి విధించుచున్నది. తాత్పర్యము స్పష్టము. పరిషేచనము=అంతటను చల్లుట (తడుపుట). మార్జనము=శుద్ధిచేయుట.

27. మంత్రము : తృప్యతి ప్రజయా పశుభిఃయ ఏవం వేద।

అర్థము : యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సఃఅతఁడు, ప్రజయా=సంతానముచేతను, పశుభిఃపశువులచేతను, తృప్యతి=తృప్తుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వోక్త విధానమును తెలిసికొనుటను శ్రుతి ప్రశంసించుచున్నది. ఈ పూర్వోక్త విధముగ తెలిసికొనిన పురుషుఁడు సంతానముచేతను, పశువులచేతను తృప్తుఁ డగును.

28. మంత్రము : అపబర్హిషా వనూయాజౌ యజతి। ప్రజా వై బర్హిఃప్రజా ఏవ మృత్యో రుత్సృజతి।

అర్థము : అపబర్హిషౌ=బర్హిర్నామకానూయాజ దేవతా భిన్నులైన, అనూయాజౌ యజతి=అనూయాజ దేవతలను యజించవలెను. ప్రజా వై=ప్రజయే, బర్హిఃబర్హిర్నామక దేవత. ప్రజాఃఏవ=ప్రజలనే, మృత్యోఃమృత్యువునుండి, ఉత్సృజతి=విడిపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : చతుర్థ ప్రయాజమువలె బర్హిర్నామకమైన ప్రథమానూయాజమును శ్రుతి నిషేధించుచున్నది. బర్హిర్నామక ప్రథమానూయాజ దేవతను విడిచి మిగిలిన అనూయాజ దేవతలను యజించవలెను. ప్రజయే బర్హిర్నామకయైన అనూయాజ దేవత కావున ఈ విధముగ అనూయాజ యాగము ననుష్ఠించిన యజమానుఁడు నిశ్చయముగ ప్రజను మృత్యువునుండి విడిపించినవాఁ డగును.

29. మంత్రము : చతురఃప్రయాజాన్యజతి। ద్వావనూయాజౌ। షడ్వంపద్యన్తే। షడ్వా ఋతవఃఋతూనేవ ప్రీణాతి।

అర్థము : చతురఃప్రయాజాన్=రాజసూయ యాగకర్త నాలుగు ప్రయాజ యాగములను, ద్వౌ అనూయాజౌ=రెండు అనూయాజ యాగములను, యజతి=అనుష్ఠించవలెను. షట్ సంపద్యన్తే=మొత్తము ఆఱు యాగములు సంపన్నము లగుచున్నవి. షడ్ వై ఋతవఃఋతువులు ఆఱే. ఋతూనేవ=ఋతువులనే, ప్రీణాతి=సంతోషఱుచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : శ్రుతి ప్రయాజానూయాజములను ప్రశంసించుచున్నది. రాజసూయ యాగకర్త ప్రయాజములను నాల్గింటిని, అనూయాజములను రెండింటిని అనుష్ఠించవలెను. మొత్తము ఆఱు యాగము లగుచున్నవి. ఋతువులు ఆఱే. కనుక ఈ యజమానుఁడు షట్సంఖ్యా సామ్యముచే నిశ్చయముగ ఋతువులను సంతోషఱుచినవాఁ డగును.

30. మంత్రము : న పత్న్యున్వాస్తే। న సంయాజయన్తి। యత్పత్న్యున్వాసీత। యత్సంయాజయేయుః। ప్రమాయుకా స్యాత్। తస్మాన్వాస్తే న సంయాజయన్తి। పత్న్యై గోపీథాయ (౧౦)।

హోతార మాజ్యభాగౌ యజతి సంతత మవద్యతి వ్యావృత్యై బర్హిషదో యజతి తమేవ తద్యజత్యనిష్కమన్త్రైర్హోన్నృతవో నవ చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే షష్ఠ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

అర్థము : పత్నీ=యజమాన పత్ని, న అన్వాస్తే=గార్హపత్య సమీపమున పూర్ణపాత్రానయన పర్యంతము కూర్చుండరాదు. న సంయాజయన్తి=సంయాజముల ననుష్ఠించరాదు. పత్నీ=యాజమానపత్ని, అన్వాసీత యది=కూర్చుండినచో, సంయాజయేయుః యత్=సంయాజముల ననుష్ఠించు నెడలను, పత్నీ=యజమానపత్ని, ప్రమాయుకా=మరణించునది, స్యాత్=అగును. తస్మాత్=ఆ కారణమువలన, న అన్వాసీత=పైని చెప్పినవిధముగ కూర్చుండరాదు. న సంయాజయన్తి=సంయాజముల ననుష్ఠించరాదు. ఏతత్=ఇది, పత్న్యై (క్ష్యాః)=పత్నియొక్క, గోపీథాయ=రక్షణముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ''యుక్తా మే యజ్ఞమన్వాసాతా ఇతి యజమానః సంప్రేష్యతి'' అను ప్రైషము ననుసరించి గార్హపత్య సమీపమున కూర్చుండిన యజమానపత్ని పూర్ణపాత్రానయన పర్యంతము కూర్చుండవలెనని సంప్రాప్తమైన పత్న్యున్వాసీనమును ఈ బ్రాహ్మణము నిషేధించుచున్నది. ఆ విధముగనే చోదకప్రాప్తమైన పత్నీసంయాజానుష్ఠానమును కూడ ఈ బ్రాహ్మణము నిషేధించుచున్నది. యజమానపత్ని పూర్ణపాత్రానయన పర్యంతము గార్హపత్య సమీపమున ఉండరాదు. పత్నీసంయాజములను ననుష్ఠించరాదు. యజమానపతి అంతపర్యంతము గార్హపత్య సమీపమున కూర్చుండినను, పత్నీసంయాజములను ననుష్ఠించినను మరణించును. ఈ నిషేధమువలన యజమానపత్నికి రక్షణము కలుగును.

నవమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే షష్ఠ ప్రపాఠకే

దశమోఽనువాకః

1. మంత్రము : ప్రతిపూరుషమేకకపాలా నిర్వపతి। జాతా ఏవ ప్రజా రుద్రాన్నిరవదయతే। ఏకమతిరిక్తమ్। జనిష్యమాణా ఏవ ప్రజా రుద్రా న్నిరవదయతే। ఏకకపాలా భవన్తి। ఏకధైవ రుద్రం నిరవదయతే।

అవతారిక : సాకమేధ శేషములైన త్ర్యంబక పురోడాశములు ఈ దశమానువాకమునందు చెప్పఁబడుచున్నవి.

అర్థము : ప్రతిపూరుషమ్=ప్రతిపురుషు ననుసరించి, ఏకకపాలాన్=ఒక్కొక్క కపాలమునందు సంస్కృతములైన పురోడాశములను, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. అనేన=ఈ పురోడాశ నిర్వాపముచేత, యజమానః=యజమానుఁడు, జాతాః ప్రజాః ఏవ=పుట్టియున్న ప్రజలనే (సంతానమునే), రుద్రాత్=రుద్ర (క్రూర) దేవునినుండి, నిరవదయతే=తొలగించినవాఁ డగుచున్నాఁడు. ఏకమ్ అతిరిక్తమ్ నిర్వపతి=యజమాన గృహమునందుఁగల పురుషుల సంఖ్యకంటే అధికముగ ఒక కపాలమునందు సంస్కృతమైన పురోడాశమును నిర్వాపము చేయవలెను. అనేన=ఈ అధిక పురోడాశ నిర్వాపముచేత, జనిష్యమాణాః ప్రజాః ఏవ=పుట్టఁబోవు ప్రజలనే (సంతానమునే), రుద్రాత్=క్రూర దేవునినుండి, నిరవదయతే=తొలఁగించినవాఁ డగుచున్నాఁడు. ఏకకపాలాః భవన్తి=ఒక్కొక్క కపాలమునందు సంస్కృతమైన పురోడాశములు నిరుష్టములు కావలెను. ఏకధైవ=సంపూర్ణముగానే, రుద్రమ్=క్రూరదేవుని, నిరవదయతే=తొలఁగించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : యజమాన గృహమందు ఎందఱు మనుష్యులు కలరో, అన్ని కపాలములందు సంస్కృతములైన పురోడాశములను నిర్వాపము చేయవలెను. ఈ నిర్వాపముచే యజమానుఁడు అప్పటికి పుట్టియున్న సంతానమును క్రూర దేవునినుండి రక్షించినవాఁడగును. అంతకంటె అధికముగ ఒక్క కపాలమునందు సంస్కృతమైన పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఈ అధిక పురోడాశ నిర్వాపముచే పుట్టఁబోవు సంతానమును రుద్ర దేవునినుండి రక్షించినవాఁ డగును. ఒక్కొక్క కపాలమునందు సంస్కృతమైన పురోడాశములను నిర్వాపము చేయుటవలన రుద్రదేవుని సంపూర్ణముగ తొలగించినవాఁ డగును.

2. మంత్రము : నాభిఘారయతి। యదభిఘారయేత్। అన్తరవచారిణగ్ం రుద్రం కుర్యాత్।

అర్థము : న అభిఘారయతి=పక్వములైన పురోడాశములందు అభిఘారణము చేయరాదు. అభిఘారయేత్ యత్=అభిఘారణము చేయుచో, రుద్రమ్=అనిష్టకారియైన క్రూరదేవుని, అన్తరవచారిణమ్=గృహమధ్యమున సంచరించువానినిగా, కుర్యాత్=చేయువాఁ డగును.

తాత్పర్యము : పక్వములైన పురోడాశములందు చోదక ప్రాప్తమైన అభిఘారణమును ఈ బ్రాహ్మణము (శ్రుతి) నిషేధించుచున్నది. పక్వములైన పురోడాశములందు అభిఘారణము చేయరాదు. అభిఘారణము చేయుచో, ఆ యజమానుఁడు అనిష్టకారియైన క్రూరదేవుని గృహమధ్యమున మమ్ము అవరోధించుటకు సంచరించువానినిగాఁ చేయువాఁ డగును.

3. మంత్రము : ఏకోల్ముకేన యన్తి (౧)। తద్ధి రుద్రస్య భాగధేయమ్। ఇమాం దిశం యన్తి। ఏషా వై రుద్రస్య దిక్। స్వాయామేవ దిశి రుద్రం నిరవదయతే।

అర్థము : ఏకోల్ముకేన యన్తి=అధ్వర్యు యజమానాదులు ఒక కొఱవితో ఆహవనీయాదుల అవాంతర దేశమునకు వెళ్లవలెను. తత్=ఆ ఉల్ముకము, రుద్రస్య=క్రూరదేవునకు, భాగధేయం హి=భాగము కదా! ఇమాం దిశం యన్తి=ఈ ఉత్తర దిక్కును గూర్చి వెళ్లవలెను. ఏషా వై=ఇదియే, రుద్రస్య=రుద్రునియొక్క, దిక్=దిక్కు. స్వాయాం దిశ్యవ=రుద్రునకు స్వీయమైన దిక్కునందే, రుద్రమ్=క్రూరదేవుని, నిరవదయతే=విడిచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : రుద్రదేవునకు ధూపమునకై దక్షిణాగ్నినుండి ఒక కొఱవిని తీసికొని వెళ్లవలెను అని ఈ శ్రుతి విధించుచున్నది. క్రూరదేవునకు ధూపమునకై అధ్వర్యు యజమానాదులు దక్షిణాగ్నినుండి ఒక కొఱవిని తీసికొని దానితో దక్షిణాగ్ని ఆహవనీయాగ్నుల అవాంతర దేశమును గూర్చి వెళ్లవలెను. ఆ కొఱవి క్రూరదేవునకు భాగధేయము కదా! ఈ ఉత్తర దిక్కును గూర్చి వెళ్లవలెను. ఇదియే రుద్రునియొక్క దిక్కు. ఇట్లు చేయుటవలన యజమానుఁడు రుద్రునకు స్వీయమైన దిక్కునందే రుద్రదేవుని విడిచినవాఁ డగును.

4. మంత్రము : రుద్రో వా అపశుకామా అహన్త్యై నాతిష్ఠత। అసౌ తే పశురితి నిర్దిశేద్యం ద్విష్యాత్। యమేవ ద్వేష్టి। తమస్యై పశుం నిర్దిశతి। యది న ద్విష్యాత్। అఖుస్తే పశురితి బ్రూయాత్ (౨)। న గ్రామ్యా న్పశూ హినస్తి। నారణ్యాన్।

అర్థము : రుద్రః=రుద్రదేవుఁడు, అపశుకాయై అహన్త్యై=పశు రహితమైన అహంతికై న అతిష్ఠత=ఉండఁడు. యం ద్విష్యాత్=యజమానుఁడు ఎవనిని ద్వేషించునో, హే రుద్ర!=ఓ రుద్రదేవా!, అసౌ పశుః=ఈ పశువు నీకొఱకు, ఇతి=అని, నిర్దిశేత్=నిర్దేశించవలెను. యమేవ=ఎవనినే, ద్వేష్టి=యజమానుఁడు ద్వేషించుచున్నాఁడో, తమ్=అతనిని, అస్యై=ఈ క్రూరదేవునికొఱకు, పశుమ్=పశువునుగా, నిర్దిశతి=నిర్దేశించినవాఁ డగుచున్నాఁడు. న ద్విష్యాత్ యది=ఎవనిని ద్వేషించనిచో, హే రుద్ర!=ఓ రుద్రదేవా!, అఖుః=మూషికము, తే=నీకొఱకు, పశుః ఇతి=పశువని, బ్రూయాత్=పలుకవలెను. గ్రామ్యాన్ పశూన్=గ్రామ్య పశువులను, న హినస్తి=హింసించరాదు. అరణ్యాన్=అరణ్య పశువులను, న హినస్తి=హింసించరాదు.

తాత్పర్యము : రుద్రదేవుఁడు పశు రహితమైన అహుతి నంగీకరించఁడు. కనుక యజమానుఁడు, తాను ద్వేషించుచున్న పురుషుని రుద్రదేవునకై పశువునుగా నిర్దేశించవలెను. అప్పుడు ఆ యజమానుఁడు, తాను ద్వేషించుచున్న పురుషునే ఈ రుద్రునకు పశువునుగా నిర్దేశించినవాఁ డగును. యజమానుఁడు ఏ ఒకనిని గూడ ద్వేషించనిచో, అప్పుడు ఓ రుద్ర దేవా! ఈ మూషికము నీకు పశువని పలుకవలెను. గ్రామ్య పశువులను, అరణ్య పశువులను హింసించరాదు.

5. మంత్రము : చతుష్పథే జుహోతి। ఏష వా అగ్నీనాం షడ్వీశో నామ। అగ్నిష్వేవ జుహోతి। మధ్యమేన పర్ణేన జుహోతి। మ్రుగ్వై ఖలు। అథో ఖలు। అన్తమేనైవ హోతవ్యమ్। అన్తత ఏవ రుద్రం నిరవదయతే (౩)।

అర్థము : చతుష్పథే=నాలుగు వీధుల కూడలియందు హోమము చేయవలెను. ఏషః వై=ఇదియే, అగ్నీనామ్=అగ్నులయొక్క, షడ్వీశః=పాదప్రదేశ స్థానము. అగ్నిష్వేవ=అగ్నిశల ప్రదేశమునందే, జుహోతి=హోమము చేసినవాఁ డగుచున్నాఁడు. మధ్యమేనపర్ణేన=మధ్యమమైన పలాశపర్ణముతో, జుహోతి=హోమము చేయవలెను. ఏషా=ఈ పలాశపర్ణమధ్యభాగము, మ్రుక్ హి=మ్రుగ్రూపము కదా! అథో ఖలు=లేదా, అన్తమేనైవ=అన్తిమమైన పలాశపర్ణముతో, హోతవ్యమ్=హోమము చేయవలెను. అన్తతః ఏవ=అంతమునందే, రుద్రమ్=ఈ క్రూరదేవుని, నిరవదయతే=విడిచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ''ఏష తే రుద్ర భాగః'' ఇత్యాది మంత్రముచే చేయఁదగిన హోమమును ఈ బ్రాహ్మణము విధించుచున్నది. రుద్రదేవునకై పురోడాశముల అంశమును చతుష్పథమునందు హోమము చేయవలెను. ఈ చతుష్పథము నందు అగ్నులు మూడి

మాటికి సంచరించుచుండును కనుక ఇది అగ్నులయొక్క పాద ప్రదేశ స్థానము. ఈ చతుష్పథమందు హోమము చేయుటవలన యజమానుఁడు అగ్నియున్న ప్రదేశమునందే హోమము చేసినవాఁ డగును. మోదుగు కొమ్మయందుఁ గల మూఁడు ఆకులలో మధ్యమ పర్ణము మ్రుక్రూప మగుటచే మ్రుగ్రూప మగుటవలన ఆ మధ్యమ పర్ణముతో హోమము చేయవలెను. లేదా, అంతిమ పర్ణముతో హోమము చేయవలెను. ఆ హోమముచే రుద్రుఁడు యాగభూమియొక్క అంతమునుండి తొలఁగించఁబడినవాఁ డగును. చతుష్పథము=నాలుగు మార్గములు కలయు దారి.

6. మంత్రము : ఏష తే రుద్ర భాగః సహ స్వస్రాంబికయేత్యాహ। శరద్వా అస్యామ్బికా స్వసా। తయా వా ఏష హినస్తి। యగ్ం హినస్తి। తయైవైనగ్ం సహ శమయతి।

అర్థము : ''ఏష తే రుద్ర భాగః స్వస్రాంబికయా'' ఇతి ఆహ='ఓ రుద్రదేవా! పలాశ పర్ణములోనికి తీసికొనఁబడిన ఈ పురోడాంశము నీవు గ్రహింపఁదగిన భాగము. ఈ భాగమును భగినివలె హితకారిణియగు పార్వతితోఁ గూడ సేవించుము' అని ''ఏష తే రుద్ర'' అను మంత్రము చెప్పినది. శరత్=శరత్తే (శరత్కాలమే), అమ్బికా స్వస్రా=భగినివంటి పార్వతి. తయా వై=శరత్తువంటి ఆ అంబికతోడనే, ఏషః=ఈ రుద్రుఁడు, హినస్తి=హింసించుచున్నాఁడు. యమ్=ఏ ప్రాణిని, హినస్తి= హింసించుచున్నాఁడో, ఏనమ్=ఈ రుద్రుని, తయైవ సహ=పురోడాశ భాగ సేవనే తుష్టయైన ఆ అంబికతో కూడనే, శమయతి=హింసా రహితునిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ''సహ స్వస్రాంబికయా'' అను మంత్ర భాగముయొక్క తాత్పర్యమును ఈ బ్రాహ్మణము వివరించుచున్నది. శరత్కాలము పీనస, జ్వరాదులను కలిగించుటచే హింసక మగుచుండుట ప్రసిద్ధము. ఆ విధముగ అంబిక కూడ హింసిక యగుచున్నది. అందువలన అంబిక శరత్కాలముగ వర్ణించఁబడినది. ఈ రుద్రుఁడు ఆ అంబికా సహాయముచే ప్రాణిని హింసించుచున్నాఁడు. ఇందువలన పురోడాశ భాగమును సేవించుటచే తృప్తి నొందిన ఆ పార్వతితోఁ గూడ ఈ రుద్రుని యజమానుఁడు హింసా రహితునిగాఁ జేసినవాఁ డగును.

7. మంత్రము : భేషజం గవ ఇత్యాహ। యావన్త ఏవ గ్రామ్యా పశవః। తేభ్యో భేషజం కరోతి।

అర్థము : ''భేషజం గవే'' ఇతి ఆహ='ఓ రుద్రదేవా! మా గోజాతికొఱకు ఆరోగ్యమును చేయుము' అని 'భేషజం గవే' అను మంత్ర భాగము చెప్పినది. యావన్తః ఏవ గ్రామ్యాః పశవః (సన్తి) ఎన్ని గ్రామ్యపశువులు కలవో, తేభ్యః=ఆ సర్వ గ్రామ్య పశువులకొఱకు, భేషజమ్=ఆరోగ్యమును, కరోతి=యజమానుఁడు చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : 'భేషజం గవేఽశ్వాయ' ఇత్యాది మంత్రమునందలి గవాశ్వాది శబ్దములచే సర్వ పశువులును ఉపలక్షింపఁబడుచున్నవని ఈ బ్రాహ్మణము చెప్పుచున్నది. శేషము స్పష్టము.

8. మంత్రము : అవావ్మ రుద్రమదిమహీత్యాహ। అశిష మేవైతా మాశాస్తే (౪)।

అర్థము : ''అవ్మావ్మ రుద్ర మదిమహి'' ఇతి ఆహ='ఓ పార్వతీ దేవీ! రుద్రు నుద్దేశించి పురోడాశావదానమును చేసితిమి' అని 'అవ్మావ్మ' అను మంత్రభాగము చెప్పినది. ఏతామ్ అశిషమేవ ఆశాస్తే=ఓ పార్వతీ దేవీ! ఈ రుద్రుఁడు మమ్ము అధ్యయనాదులచే మమ్ము శ్రేష్ఠులనుగాను, అత్యంత ధనవంతులనుగాను, గవాశ్వాది పశుమంతులనుగాను, శాస్త్రార్థ నిశ్చయజ్ఞాన యుక్తులనుగాను చేయుటకై త్రిసృఁడగు రుద్రు నుద్దేశించి పురోడాశావదానము చేసితి మనెడి ఈ ప్రార్థనను, రుద్రునియొక్క ఆశీస్సునుగానే యజమానుఁ డాశించుచున్నాఁడు.

తాత్పర్యము : స్పష్టము.

9. మంత్రము : త్ర్యమ్బకం యజామహ ఇత్యాహ। మృత్యోర్ముక్షీయ మా ఽమృతాదితి వావైతదాహ।

అర్థము : ''త్ర్యమ్బకం యజామహే'' ఇతి ఆహ = 'త్ర్యంబకుఁడగు ఈశ్వరుని పూజించుచున్నాము' అని 'త్ర్యమ్బకమ్' ఇత్యాది మంత్రము చెప్పినది. ''మృత్యోర్ముక్షీయ ముక్షీయ మా ఽమృతాదితి'' వావ ఏతత్ ఆహ = 'త్ర్యమ్బకం యజామహే' అను ఈ వాక్యము 'మృత్యువునుండి విముక్తుఁడ నగుదును గాక. మరణ రాహిత్య రూప చిరజీవితమునుండి కాని, స్వర్గాదికమునుండి కాని విముక్తుఁడను కాకుండును గాక' అనియే చెప్పినది.

తాత్పర్యము : చతుర్థ పాదార్థమునందు మంత్రముయొక్క తాత్పర్యాతిశయమును ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది. తాత్పర్యము స్పష్టము.

10. మంత్రము : ఉత్కిరన్తి। భగస్య లీప్సన్తే।

అర్థము : ఉత్కిరన్తి = సర్వపురుషుల హస్తములందుఁ గల పురోడాశమును పైకి ఎగురవేయవలెను. భగస్య = భగ నామక దేవునియొక్క, (సకాశాత్ = సమీపమునుండి, సౌభాగ్యాభిమానినః = సౌభాగ్యమును అభిమానించువారు, లీప్సన్తే = పొందఁగోరుచున్నారు.

తాత్పర్యము : ఇచట పురోడాశముయొక్క ఉత్క్షేపణము విధించఁబడుచున్నది. సర్వపురుషుల హస్తములందుఁ గల పురోడాశ పిండములను పైకి ఎగురవేయవలెను. ఆ ఉత్క్షేపణముచేత సౌభాగ్యాభిమానులు భగ దేవునినుండి పొందఁగోరుచుందురు.

11. మంత్రము : మూతే కృత్వా సజన్తి। యథా జనం యతే కవసం కరోతి। తాదృగేవ తత్।

అర్థము : మూతే = మూతమునందు, (గంపవంటి వస్తువునందు), కృత్వా = చేసి ఉంచి, సజన్తి = వ్యక్తాగ్రమునందు కట్టవలెను. యథా = ఏ విధముగ, జనమ్ = బంధుజనమును గూర్చి, యతే = వెళ్లుచున్నవానికొఱకు, అవసమ్ = రహస్యమైన పాథేయమును, కరోతి = చేయుచున్నాఁడో, తత్ = వ్యక్తాగ్రమునందు ఆ పురోడాశ సంజ్ఞము, తాదృగేవ = అటువంటిదే.

తాత్పర్యము : ఇచట వ్యక్తాగ్రమునందు పురోడాశ సంజ్ఞము విధించఁబడుచున్నది. పురోడాశమును ఒక గంపవంటి వస్తువునందుంచి దానిని వ్యక్తాగ్రమునందు తగిలించవలెను. దూరదేశమునఁ గల బంధు జనమును గూర్చి పోవువానికై దారిఖర్చుకొఱకుగా నొసఁగఁబడిన ఆహార విశేషము ఎటువంటిదో, వ్యక్తాదియందు పురోడాశ సంజ్ఞము కూడ అటువంటిదే.

12. మంత్రము : ఏష తే రుద్ర భాగ ఇత్యాహ నిరవత్త్యై।

అర్థము : ''ఏష తే రుద్ర భాగః'' ఇతి ఆహ = 'ఓ రుద్రదేవా! వ్యక్తాదియందు పెట్టి యుంచిన ఈ పురోడాశ సముదాయము నీకు భాగము' అని 'ఏష తే' అను మంత్రము చెప్పినది. (ఏషః = ఇది,) నిరవత్త్యై = రుద్రదేవుని నిశ్శేషముగ విసర్జించుటకై, భవతి = అగుచున్నది.

తాత్పర్యము : ''ఏష తే రుద్ర భాగః'' అను మంత్రమునందలి భాగ నిర్దేశము నిశ్శేషముగ రుద్ర విసర్జనార్థమని ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది. తాత్పర్యము స్పష్టము.

13. మంత్రము : అప్రతీక్ష మాయన్తి। అపః పరిషిఞ్చతి। రుద్రస్యాన్తర్ధాత్యై। ప్ర వా ఏతేఽస్మా ల్లోకాచ్ఛ్యవన్తే। యే త్ర్యమ్బకై శ్చరన్తి।

ఆదిత్యం చరుం పునరేత్య నిర్వపతి। ఇయం వా అదితిః। అస్యామేవ ప్రతితిష్ఠన్తి।

యన్తి బ్రూయా న్నిరవదయతే శాన్తే నిఞ్జతి షడ్భి ర్వ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే షష్ఠ ప్రపాఠకే చమోఽనువాకః ॥౧౦॥

అనుమత్యై ప్రేష్వదేవేన తాఃసృష్ట్వాత్మ్వ ప్రజాపతిః సవితోత్తరస్యాం దేవాసురాఃసోఽగ్నిర్మమ యత్పత్నీ ప్రేష్వదేవేన తా

వరుణప్రఘాసై రగ్నయే దేవేభ్యః ప్రతిపూరుషం దశ ॥౧౦॥

అనుమత్యై ప్రథమజో వత్సో బహురూపా హి పశవస్తస్మాత్ప్రథమాత్రం యదగ్నయేఽనీకవత ఉద్ధారం వా ఏతమగ్నయే

దేవేభ్యః ప్రతిపూరుషం పఞ్చసప్తతిః ॥౭౫॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే షష్ఠ ప్రపాఠకః ॥౬॥

అర్థము : అప్రతీక్షమ్ = తిరిగి చూడకుండ, ఆయన్తి = అధ్వర్యు యజమానాదులు చతుష్పథమునకు రావలెను. అపః = ఉదకములను, పరిషిఞ్చన్తి = పరిషేచనము చేయవలెను. (ఏతత్ = ఈ ఉదక పరిషేచనము,) రుద్రస్య = రుద్రదేవునియొక్క, అన్తర్ధాత్యై = అంతర్ధానముకొఱకు, భవతి = అగుచున్నది. యే = ఎవరు, త్ర్యమ్బకైః చరన్తి = ప్రతిపూరుష మేకపాలానిత్యాది త్ర్యంబక యాగముల ననుష్ఠించుచున్నారో, వీరే = వీరు, అస్మాత్ లోకాత్ = ఈ భూ లోకమునుండి, ప్రవ్యవస్తే వై = ప్రకర్షముగ నిశ్చయముగ జారిపోవుచున్నారు. పునః = మఱల, ఏత్య = వచ్చి, ఆదిత్యం చరుమ్ = అదితి దేవతాకమైన చరు పురోడాశమును, నిర్వపతి = యజమానుఁడు నిర్వాపము చేయవలెను. ఇయం వై = ఈ భూమియే, అదితిః = అదితి శబ్దార్థము. అస్యామేవ = ఈ భూమియందే, ప్రతితిష్ఠన్తి = ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము : అధ్వర్యు యజమానాదులు తిరిగి చూడకుండ చతుష్పథమునకు రావలెను. వచ్చి రుద్రుని అంతర్ధానమునకై అచట ఉదకముల నంతటను చల్లవలెను. త్ర్యంబక యాగముల ననుష్ఠించినవారు ఈ భూ లోకమునుండి భ్రష్టులగుదురు కనుక, మఱల వచ్చి అదితి దేవతాక చరు పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఈ భూమియే అదితి శబ్దార్థము. అదితి దేవతాక చరు నిర్వాపము చేయుటవలన వారు ఈ భూమియందు ప్రతిష్ఠితు లగుదురు.

చమానువాకము సమాప్తము.

తైత్తిరీయ బ్రాహ్మణమున ప్రథమ కాండమందు షష్ఠ ప్రపాఠకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే సప్తమ ప్రపాఠకే

ప్రథమోఽనువాకః

1. మంత్రము : ఏతద్బ్రాహ్మణాన్యేవ పఞ్చ హవీగ్ంషి।

అవతారిక : పూర్వప్రపాఠకమున సాకమేధ పర్వము సమాప్త మైనది. ఈ సప్తమ ప్రపాఠకమున శునాసీర్యము, ఇంద్రతూర్యము (తురీయము) అను కర్మద్వయమునకు సంబంధించిన మంత్రములకు అయిదు ఇధ్మీయ మంత్రములకు, అపామార్గ హోమ మంత్రములకును బ్రాహ్మణము చెప్పఁబడుచున్నది.

అర్థము : పఞ్చ హవీంషి='ఆగ్నేయ మష్టాకపాలమ్' ఇత్యాది పంచహవిస్సులు, ఏతద్బ్రాహ్మణాన్యేవ=పూర్వ పర్వమునందు విధాయకములైన బ్రాహ్మణము కలవియే.

తాత్పర్యము : అగ్నేయాదులైన పంచహవిస్సులకు పూర్వపర్వమునందు ఏ బ్రాహ్మణము విధాయకమో, ఈ పర్వమునందు కూడ ఈ బ్రాహ్మణమే విధాయకమని భావము. ఏతదేవ అస్మిన్ పర్వణి బ్రాహ్మణం విధాయకం యేషాం పఞ్చానాం హవిషాం, తాని ఏతద్బ్రాహ్మణాని అని సమాస్సార్థము.

2. మంత్రము : అథేన్ద్రాయ శునాసీరాయ పురోడాశం ద్వాదశకపాలం నిర్వపతి। సంవత్సరో వా ఇన్ద్రశునాసీరః। సంవత్సరేణైవాస్మా అన్నమవరున్ధే। వాయవ్యం పయో భవతి। వాయుర్వై వృష్ట్యై ప్రదాపయితా। స ఏవాస్మై వృష్టిం ప్రదాపయతి। సౌర్య ఏకకపాలో భవతి। సూర్యేణ వా అముష్మిల్లోకే వృష్టిర్ధృతా। స ఏవాస్మై వృష్టిం నియచ్ఛతి (౦)। ద్వాదశగవగ్ం సీరం దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : అథ=అనంతరము, శునాసీరాయ=వాయ్వాదిత్యులతో కూడియున్న, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ద్వాదశకపాలమ్=పండ్రెండు కపాలములందు సంస్కృతమైన, పురోడాశమ్=పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. ఇన్ద్ర శునాసీరః=వాయ్వాదిత్యులతో గూడిన ఇంద్రుఁడు, సంవత్సరః వై=సంవత్సర స్వరూపుఁడే. సంవత్సరేణైవ=సంవత్సరముచేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, అన్నమ్=అన్నమును, అవరున్ధే=యాగకర్తకు ప్రతినిధిగా పురోడాశ నిర్వాపము చేసిన అధ్వర్యుఁడు పొందుచున్నాఁడు. వాయవ్యమ్=వాయు దేవతాకమైన, పయః=క్షీరము, భవతి=నిరుప్తమగుచున్నది. వాయుః వై=వాయువే, వృష్ట్యై (ష్ట్యైఃఁ) ప్రదాపయితా=వృష్టి నిష్పించువాఁడు. సః ఏవ=ఆ వాయువే, అస్మై=ఈ యజమానునికొఱకు, వృష్టిమ్=వర్షమును, ప్రదాపయతి=ప్రకర్షముగ ఇష్పించుచున్నాఁడు. సౌర్యః=సూర్య దేవతాకమైన, ఏకకపాలఃఁ=ఏక కపాల సంస్కృత పురోడాశము, భవతి=నిరుప్త మగుచున్నది. సూర్యేణ వై=సూర్యునిచేతనే, అముష్మిన్ లోకే=ద్యులోకమునందు, వృష్టిఃఁ=వర్షము, ధృతా=ధరించఁబడుచున్నది. సః ఏవ=ఆ సూర్యుఁడే, అస్మై=ఈ యజమానునికొఱకు, వృష్టిమ్=వర్షమును, నియచ్ఛతి=అతిశయముగ ఇచ్చుచున్నాఁడు. ద్వాదశగవమ్=పండ్రెండు గోవులచే (ఎద్దులచే) వహించఁబడుచున్న సీరమ్=నాగలి, దక్షిణా=దక్షిణ, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : వైశ్వదేవ, వరుణప్రఘాస, సాకమేధ పర్వముల అనంతరము వాయ్వాదిత్యులతోఁ గూడిన ఇంద్రునికొఱకు ద్వాదశకపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. వైశ్వదేవ, వరుణప్రఘాస, సాకమేధ పర్వముల మూఁడింటికి అనంతరము

నాలుగు మాసములను గడపి ఆ సంవత్సరమునకు మీమ్మట ఈ శునాసీర్య కర్మ అనుష్ఠించఁబడుచున్నది. కనుక శునాసీరుఁడైన ఇంద్రుఁడు సంవత్సర స్వరూపుఁడు. సంవత్సరము సమాప్తము కాఁగానే వాయు సూర్యులతోఁ గూడిన ఇంద్రుఁడు ప్రాప్తుఁడగుటవలన సంవత్సర స్వరూపుఁడని చెప్పఁబడెను.

వాయుదేవతాకమైన క్షీరము ఉండవలెను. వాయువు పురోవాత రూపమున వృష్టిప్రదాపయిత యగుచున్నాఁడు. సూర్యదేవతాకమైన ఏకకపాల సంస్కృత పురోడాశము నిరుప్త మగుచున్నది. సూర్యుఁడు స్వర్గమునందు వృష్టి ధారణఁ డగుచున్నాఁడు. ''అగ్నౌ ప్రాస్తాకాహుతిఃసమ్యగాదిత్య ముపతిష్ఠతే, ఆదిత్యాజ్జాయతే వృష్టిః'' 'అగ్నియందు వేల్పఁబడిన ఆహుతి బాగుగ అదిత్యుని పొందుచున్నది, ఆదిత్యునినుండి వర్షము పుట్టుచున్నది' అను స్మృతి ఇందుకు నిదర్శనము. వాయువు పురోవాత రూపమున వర్షమును ప్రేరణ చేయఁగా, సూర్యుఁడు ఆ వర్షము నతిశయముగ నిచ్చుచున్నాఁడని యర్థము. ఈ కర్మయందు పండ్రెండు ఎద్దులచే వహించఁబడు లాంగలము (నాఁగలి) దక్షిణగా నొసఁగఁబడుటవలన సమృద్ధి కలుగును.

3. మంత్రము : దేవాసురాఃసంయత్తా ఆసన్। తే దేవా అగ్నిమబ్రువన్। త్వయా వీరేణాసురా నభిభవామేతి। సోఽబ్రవీత్। త్రేధాఽఽత్మానం వికరిష్య ఇతి। స త్రేధాఽఽత్మానం వ్యకురుత। అగ్నిం తృతీయమ్। రుద్రం తృతీయమ్। వరుణం తృతీయమ్ (౨)। సోఽబ్రవీత్। క ఇదం తురీయమితి। అహమితీన్ద్రోఽబ్రవీత్। సం తు సృజావహా ఇతి। తౌ సమసృజేతామ్। స ఇన్ద్ర స్తురీయ మభవత్। యదిన్ద్ర స్తురీయ మభవత్। తదిన్ద్రతురీయస్యేన్ద్రతురీయత్వమ్। తతో వై దేవా వ్యజయన్త।

అర్థము : దేవాసురాఃఁ=దేవతలు, అసురులు, సంయత్తాఃఁ=యుద్ధ సన్నద్ధులు, ఆసన్=అయిరి. తే దేవాఃఁ=ఆ దేవతలు, అగ్నిమ్=అగ్నినిఁ గూర్చి, అబ్రువన్=పలికిరి. 'వీరేణ=వీరుఁడవైన, త్వయా=నీచేత, అసురాన్=అసురులను, అభిభవామ ఇతి=తిరస్కరించుము (జయించుము)' అని. సఃఁ=ఆ అగ్ని, అబ్రవీత్=దేవతలతో పలికెను. 'అహమ్=నేను, ఆత్మానమ్=శరీరమును, త్రేధా=మూఁడు విధములుగా, వికరిష్యే ఇతి=వేఱుగా చేయఁగలనని, సఃఁ=ఆ అగ్ని ఆత్మానమ్=శరీరమును, త్రేధా=మూఁడు విధములుగ, వ్యకురుత=వేఱుగఁ జేసెను. తృతీయమ్ = ఒక మూఁడవ భాగమును, అగ్నిమ్ = అగ్నినిగాను, తృతీయమ్=ఒక మూఁడవ భాగమును, రుద్రమ్=రుద్రునిగాను, తృతీయమ్=ఒక మూఁడవ భాగమును, వరుణమ్=వరుణునిగాను, వ్యకురుత=వేఱుగాఁ జేసెను. కఃఁ=ఎవఁడు, ఇదం తురీయమ్=ఈ నాల్గవ రూపమును, కరిష్యతీతి=విజయ సమర్థమునుగాఁ జేయఁగలఁడని, సఃఁ=ఆ అగ్ని, అబ్రవీత్=ఇంద్రునిఁ గూర్చి పలికెను.'

అహమ్ ఇతి=నేను అని, ఇన్ద్రఃఁ=ఇంద్రుఁడు, అబ్రవీత్=పలికెను. కిం తు=మఱేమనఁగా, ఆవాం సంసృజావహై=మనము యుద్ధ విజయ క్షములముగా కలసినవార మగుదుము. ఇతి=అని, ఇన్ద్రఃఁ అబ్రవీత్=ఇంద్రుఁడు పలికెను. తత్=ఆ కారణమువలన, ఇన్ద్ర తురీయస్య=ఇంద్రుఁడు తురీయుఁడు (చతుర్థుఁడు)గాఁ గల కర్మకు, ఇన్ద్రతురీయత్వమ్ = ఇంద్రతురీయ మనెడి నామము, అభవత్=అయెను. తతఃఁ వై=దానివలననే, దేవాఃఁ=దేవతలు, వ్యజయన్త=విజయులైరి.

తాత్పర్యము : ఇంద్రతురీయ కర్మను విధించుటకై ఇవట ఋతి ఆ కర్మను ప్రస్తుతించుచున్నది. దేవతలు, అసురులును యుద్ధముచేయుటకై అయత్తులైరి. ఓ అగ్నీ! వీరుఁడవైన నీచే మేము అసురులను జయించెదమని ఇంద్రుఁడు అగ్నితో పలికెను. అప్పుడు అగ్ని ఇంద్రునితో ఈ విధముగ పలికెను. వీరత్వ సిద్ధికై నా శరీరమును మూఁడు రూపములనుగాఁ జేయుదును. అందు ఒక మూఁడవ భాగము అగ్ని రూపము, ఇంకొక మూఁడవ భాగము రుద్ర రూపము. మఱియొక మూఁడవ భాగము వరుణ రూపము. ఇక ఈ చతుర్థ రూపమును విజయ సమర్థమునుగా ఎవఁడు చేయఁగలఁడని అని అగ్ని పలికెను. నేనే చేయఁగలనని ఇంద్రుఁడు పలికెను. మఱేమనఁగా, నీవు ఆ విధముగాఁ జేయుము. మనము ఉభయులము యుద్ధవిజయ

క్రమలముగా కలసినవారమై యుండెదమనియు ఇంద్రుఁడు పలికెను. ఇంద్రుఁడు తురీయుఁడుగాఁ గల కర్మ కనుక ఈ కర్మకు ఇంద్రతురీయ మనెడి పేరు వీర్పడినది. ఆ విధముగఁ జేయుటవలననే దేవతలు విజయులైరి.

4. మంత్రము : యదింద్ర తురీయం నిరుప్యతే విజిత్యై (౩)।

అర్థము : ఇన్ద్రతురీయమ్=ఇంద్రతురీయ హవిస్సు, నిరుప్యతే యత్=నిర్వాపము చేయఁబడుచున్నచో, (నిర్వాపము చేయవలెనని విధి.) తత్=ఆ ఇంద్ర తురీయము, విజిత్యై=విజయముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇంద్రతురీయ హవిస్సును నిర్వాపము చేయవలెను. అట్టి ఇంద్రతురీయము విజయ హేతు వగును. ఇచట ఇంద్రతురీయ హవిస్సు విధించఁబడినది.

5. మంత్రము : వహినీ ధేను ర్దక్షిణా। యద్వహినీ। తేనా ऽగ్నేయీ। యద్ధౌ। తేన రౌద్రీ యద్ధేనుః। తేనైన్ద్రీ। యత్సతీ దాన్తా। తేన వారుణీ సమృద్ధ్యై।

అర్థము : వహినీ=పృష్ఠమును భారమున వహించునట్టి, ధేనుః=అవు, దక్షిణా=దక్షిణగా, దేయా=ఈయఁదగినది. వహినీయత్=వహన సామర్థ్యము ఏది కలదో, తేన=ఆ అంశముచే, ఆగ్నేయీ=అగ్నికి ప్రియమగుచున్నది. గౌః యత్=గవాంశము ఏది కలదో, తేన=దానిచే, రౌద్రీ=రుద్రునకు ప్రియ మగుచున్నది. ధేనుః యత్=ధేన్వంశము ఏది కలదో, తేన=దానిచే, ఐన్ద్రీ=ఇంద్రునకు ప్రియ మగుచున్నది. శ్రీ సతీ దాన్తా యత్=శ్రీ యగుచు దాంత యగుట ఏది కలదో, తేన=దానిచే, వారుణీ=వరుణునకు ప్రియ మగుచున్నది. సమృద్ధ్యై=ఇది సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఈ ఇంద్రతురీయ కర్మయందు చెప్పఁబడిన దక్షిణను నలుగురు దేవతలకు ప్రియములైన అంశములు కలదిగా శ్రుతి ప్రశంసించుచున్నది. ఇంద్రతురీయ కర్మయందు వహినియైన ధేనువు దక్షిణగా విధించఁబడినది. దక్షిణగా నొసఁగఁబడు ఈ వహినీ ధేనువునందు భారవాహత్వము, గోత్వము (జాతి), నవప్రసవత్వ రూప ధేనుత్వము, శ్రీత్వము అను నాలుగు అంశములు వరుసఁగా అగ్ని, రుద్ర, ఇంద్ర, వరుణ దేవులకు ప్రియములైనవి. ధేనుః- లేఁగదియావు. ''ధేనుస్స్యాన్నవ ప్రసూతికా'' అని అమరనిఘంటువు.

6. మంత్రము : ప్రజాపతిర్యజ్ఞ మసృజత (౪)। తగ్ం సృష్టగ్ం రక్షాగ్ంస్యజిఘాగ్ంసన్। స ఏతాः ప్రజాపతి రాత్మనో దేవతా నిరమిమీత। తాభిర్వై స దిగ్భ్యో రక్షాగ్ంసి ప్రాణుదత।

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, యజ్ఞమ్=యజ్ఞమును, అసృజత=సృజించెను. సృష్టమ్=సృజించఁబడిన, తమ్=ఆ యజ్ఞమును, రక్షాంసి=రాక్షసులు, అజిఘాంసన్=నశింపఁజేసిరి. సः ప్రజాపతిः=ఆ ప్రజాపతి, ఆత్మనः=తననుండి, ఏతాः దేవతాः= ప్రాచ్యాది దిక్కులందుఁ గల అగ్ని, యమ, సవిత్, వరుణ, బృహస్పతి ప్రముఖులైన దేవతలను, నిరమిమీత=నిర్మించెను. తాభిः వై=ఆ దేవతలచేతనే, సः=ఆ ప్రజాపతి, దిగ్భ్యः=ప్రాచ్యాది దిక్కులనుండి, రక్షాంసి=రాక్షసులను, ప్రాణుదత=పోఁదోలెను.

తాత్పర్యము : పంచేధ్యయమును విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది. ప్రజాపతి యజ్ఞమును సృజించెను. సృష్టమైన ఆ యజ్ఞమును రాక్షసులు నశింపఁజేసిరి. అప్పుడు ఆ ప్రజాపతి తన నుండి ప్రాచ్యాది దిక్కులందుఁగల అగ్ని, యమ, సవిత్, వరుణ, బృహస్పతి ప్రముఖులైన దేవతలను నిర్మించి ఆ దేవతలచేతనే ప్రజాపతి దిక్కులనుండి రాక్షసులను పాఱఁదోలెను.

7. మంత్రము : యత్పఞ్చావత్తీయం జుహోతి। దిగ్భ్య ఏవ తద్యజమానో రక్షాగ్ంసి ప్రణుదతే।

అర్థము : పఞ్చావత్తీయమ్=అయిదు మారులు జుహువులోనికి అవదానము చేయఁబడిన (తీసికొనఁబడిన) ఆజ్యమును, జుహోతి యత్=హోమము చేయుచో, (చేయవలెనని విధి.) తద్యజమానः=పంచావత్తీయమును హోమము చేసిన ఆ యజమానుఁడు, దిగ్భ్యः ఏవ=దిక్కులనుండియే, రక్షాంసి=రాక్షసులను, ప్రణుదతే=ప్రకర్షముగ పాఱఁదోలినవాఁడగు(ను)చున్నాఁడు.

తాత్పర్యము : పఞ్చకృత్వः అవదాయ సంపాదితమ్ ఆజ్యం పఞ్చావత్తీయమ్=అయిదు మారులు జుహువులోనికి అవదానము చేయఁబడిన ఆజ్యము పంచావత్తీయమని సమాసార్థము. ఆ పంచావత్తీయ మిచట విధించఁబడినది. పంచావత్తీయమును హోమము చేయవలెను. పంచావత్తీయమును హోమము చేసిన ఆ యజమానుఁడు దిక్కులనుండియే రాక్షసులను పాఱఁదోలును.

8. మంత్రము : సమూఢగ్ం రక్షः సందగ్ధ్గం రక్ష ఇత్యాహ। రక్షాగ్ంస్యేవ సందహతి।

అర్థము : ''సమూఢగ్ం రక్షः సందగ్ధ్గం రక్షः'' ఇతి ఆహ=మాకు ప్రతికూలమైన రాక్షస సమూహము నశింపఁజేయుటకు ఏకీకృతమై బాగుగ దగ్ధము చేయఁబడినదని చెప్పుటచే, రక్షాంస్యేవ=రాక్షసులనే, దహతి=దహింపఁజేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : మాకు ప్రతికూలమైన రాక్షస సమూహము నశింపఁజేయుటకు ఏకీకృతమై బాగుగ దగ్ధము చేయఁబడినదని ''సమూఢమ్'' ఇత్యాది మంత్రము చెప్పుటచే యజమానుఁడు రాక్షసులనే దహింపఁజేసినవాఁడగుచున్నాఁడు. ''సమూఢ'' మిత్యాది మంత్రప్రకరమునే రాక్షసనాశ సిద్ధి యగునని యీ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది.

9. మంత్రము : అగ్నయే రక్షోఘ్న్ ఎ స్వాహేత్యాహ। దేవతాభ్య ఏవ విజిగ్యానాభ్యో భాగధేయం కరోతి।

అర్థము : ''అగ్నయే రక్షోఘ్న్ ఎ స్వాహా'' ఇతి ఆహ=రాక్షస సంహర్తయగు అగ్నికొఱకు ఈ హవిస్సు హుత మగుఁగాక అని 'అగ్నయే రక్షోఘ్నే' అను మంత్రము చెప్పుటచే, విజిగ్యానేభ్యः=విశేషముగ విజయవంతులైన దేవతాభ్యः ఏవ=దేవతలకొఱకే, భాగధేయం కరోతి=యజమానుఁడు హవిర్భాగమును చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : అగ్ని యమాదులు విజయవంతులు కనుక వారికి హోమము చేయుట యుక్తమని యీ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది. శేషము స్పష్టము.

10. మంత్రము : ప్రష్టివాహో రథో దక్షిణా సమృద్ధ్యై (౫)।

అర్థము : ప్రష్టివాహః=అశ్వత్రయముచే వహింపఁబడుచున్న, రథः=రథము, దక్షిణా=దక్షిణగా, దేయా=ఈయవలెను. ఇయమ్=ఈ దక్షిణ, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇంద్రతురీయ కర్మయందు అశ్వత్రయముచే వహింపఁబడుచున్న రథమును దక్షిణగా ''ప్రష్టివాహో రథో దక్షిణా'' అను ముఖ్యబ్రాహ్మణము విధించినది. ఆ దక్షిణసమృద్ధి హేతువని యీ అనుబ్రాహ్మణము ప్రశంసించినది.

11. మంత్రము : ఇన్ద్రో వృత్రగ్ం హత్వా। అసురా న్రాభ్యా। నముచి మాసురం నౌలభత। తగ్ం శత్యా ऽగృహ్ణత। తె సమలభేతామ్। సో ऽస్మాదభిశనతరో ऽభవత్। సో ऽబ్రవీత్। సంధాగ్ం సందధావహై। అథ త్యా ऽవప్రక్ష్యామి। న మా శుష్కేణ నా ऽర్ద్రేణ హనః (౬)। న దివా న నక్తమితి స ఏతమపాం ఫేన మసిఞ్చత్। న వా ఏష శుష్కో ऽర్ద్రో వ్యుష్ట్యా ऽహ్నో ऽభీత్। అనుదితः

సూర్యः। న వా ఏతద్దివా న నక్తమ్। తస్యైతస్మిల్లోకే। అపాం ఫేనేన శిర ఉదవర్తయత్। తదేవ మన్వవర్తత। మిత్రద్రుగితి

(౭)। స ఏతా నపామార్గా నజనయత్। తానజుహోత్। తైర్వై స రక్షాగ్ంస్యపాహత।

అర్థము : ఇన్ద్రः=ఇంద్రుడు, వృత్రమ్=వృత్రాసురుని, హత్వా=సంహరించి, అసురాన్=ఇతరులైన అసురులను, పరాభావ్య=పరిభవించి, నముచిమ్ ఆసురమ్=నముచి యను అసురుని, నాలభత=పరిభవించలేకపోయెను. తమ్=ఆ నముచిని, శచ్యా=స్వ శక్తిచే, అగృహ్ణాత్=గ్రహించెను. తౌ=ఆ యింద్ర నముచులు, సమలభేతామ్=పరస్పరము మర్దించుకొనువారైరి. సः=ఆ నముచి, అస్మాత్=ఈ యింద్రునికంటె, అభిశునతరः=అంతటను హస్తములందును, పాదములందును బలవత్తరుఁడు, అభవత్=అయెను. సः=ఆ నముచి, అబ్రవీత్=ఈ విధముగ పలికెను. 'సంధాం సందధావహై=పరస్పరాంగీకారముతో సంధిని చేసికొందము. అథ=అనంతరము, త్వా=నిన్ను, అవస్రక్ష్యామి=విడుచుదును. మా=నన్ను, శుష్కేణ=ఎండిన కాష్ఠాది సాధనముచే, న హనఃన=చంపరాదు. ఆర్ద్రేణ=తడిసిన కాష్ఠాది సాధనముచే, న హనఃన=చంపరాదు. దివా=పగలు, న హనఃన=చంపరాదు. నక్తమ్=రాత్రియందు, న హనఃన=చంపరాదు, ఇతి=అని, అబ్రవీత్=పలికెను.'

సः=ఆ యింద్రుఁడు, ఏతమ్=ఈ నముచిని గూర్చి అపాం ఫేనమ్=ఉదకముల నురుఁగును, అసిఞ్చత్=ప్రయోగించెను. ఏషः=ఈ ఫేనము, న శుష్కः వై=ఎండినదియే కాదు. న ఆర్द्రः=తడిసిన కాష్ఠాది సాధనము కాదు. వ్యుష్టా అసీత్=రాత్రి సమాప్త మాయెను. సూర్యः=సూర్యుఁడు, అనుదితः=ఉదయించినవాఁడు కాఁడు. ఏతత్=ఇది, న దివా వై=పగలే కాదు. న నక్తమ్=రాత్రి కాదు. తస్య శిరः=ఆ నముచి శిరమును, ఏతస్మిన్ లోకే=ఈ రాత్రసముల సంధికాలమందు, అపాం ఫేనేన=ఉదకముల నురుఁగుచే, ఉదవర్తయత్=ఛేదించెను. మిత్రద్రుక్ ఇతి=ఓ మిత్రద్రోహీ! అని, తత్=ఆ నముచి శిరము, ఏనమ్=ఈ యింద్రుని, అన్వవర్తత=వెంబడించెను. సः=ఆ యింద్రుఁడు, అపామార్గాన్=ఉత్తరేనువులను, అజనయత్=పుట్టించెను. తాన్=ఆ ఉత్తరేనువులను, అజుహోత్=హోమము చేసెను. తైः వై=హతములైన ఆ ఉత్తరేనువుల చేతనే, సः=ఆ యింద్రుఁడు, రక్షాంసి=నముచి శిరస్సహిత రాక్షసులను, అపాహత=సంహరించెను.

తాత్పర్యము : అపామార్గ హోమమును విధించుటకై శ్రుతి ఆ అపామార్గ హోమమును ప్రస్తుతించుచున్నది. ఇంద్రుఁడు వృత్రుని వధించి, అనంతరము ఇతర రాక్షసులను పరాభూతులనుఁ జేసి నముచి నామకుఁడైన అసురుని పరాభవించలేకపోయెను. పరాభూతుఁడు కాని ఆ నముచిని ఇంద్రుఁడు స్వ శక్తిచే పట్టుకొనెను. మల్లయుద్ధము చేయుచున్న ఒక మల్లుఁడు ఒకమారు అశక్తుడైనను ధైర్యముతో శక్తిని పొంది హస్తములతో ప్రతిమల్లుని ఆలింగనముచే పట్టుకొను విధముగ ఇంద్రుడు నముచిని పట్టుకొనెను. అనంతరము ఆ ఇంద్ర నముచులు పరస్పరము ఉపమర్దనములచే సంరంభించి వారై (ఆటోపము కలవారై) హస్తములచేతను, పాదములచేతను అన్యోన్యము గట్టిగా పట్టుకొని మల్లద్వయమువలె భూమియందు పడిరి. అప్పు డా నముచి యింద్రునికంటె హస్తములందు, పాదములందును అంతటను బలవత్తరుఁడై మూర్ఛనొందనున్న యింద్రునిఁ జూచి కృపాలుఁడై ఇంద్రునితో ఈ విధముగ పలికెను.

ఓ యింద్రా! ఒకరి నొకరు పట్టుకొనిన రాజద్వయమువలె మనము పరస్పరము అంగీకారముతో సంధిని చేసికొందము. అప్పుడు ముమూర్షువైన నిన్ను విడుచుదునని నముచి పలికెను. మఱియు ప్రహార సాధనము విషయమునను, కాల విషయమునను ఈ విధముగ ఒడంబడిక చేసెను.- ఓ యింద్రా! ఎండినది కాని, తడిసినది కాని అయిన కాష్ఠాది సాధనముచే నన్ను వధించరాదు. పగటియందు, రాత్రియందును వధించరాదు అనియు పలికెను. ఇంద్రుఁడును ఆ ఒడంబడికను అంగీకరించి నముచిచే విడిపింపఁబడినవాఁడై ధైర్యముతో స్వస్థుడై సమయాసారముగ (ఒడంబడిక ననుసరించి)ఆ నముచిని సంహరించుటకై నీటినురుగును ఆయుధమునుగా భావనచేసి ఆ నముచియందు నురుఁగును ప్రయోగించెను.

ఇట్లు చేయుటవలన ఇంద్రుఁడు ఒడంబడికను అతిక్రమించినవాఁడు కాదా? అని శంకించరాదు. ఫేన స్పర్శము కలిగినపుడు కాఠిన్యము కనఁబడుటలేదు కనుక ఆ ఫేనము ఎండినది కాదు. నురుఁగుచే వజ్రాదికము తడియుటలేదు కనుక అది ఆర్द्రమును కాదు. ఆ సమయమున రాత్రి సమాప్త మైనది కనుక ఆ సమయము రాత్రి కాదు. అప్పటికి సూర్యుఁడు ఉదయించలేదు కావున ఆ సమయము పగలును కాదు. ఆ విధముగ కాలమును కూడ ఒడంబడిన ప్రకారము ఇంద్రుఁడు సంపాదించుకొనెను. ఈ విధముగ ఇంద్రుఁడు రాత్ర్యహముల సంధికాలమున నముచి శిరమును ఉదక ముల నురుఁగుచే ఛేదించెను. ఆ ఉచ్ఛ్వసమైన శిరము మిత్రద్రోహమైన ఓ యింద్రా! అనుచు సర్వదా ఇంద్రుని వెంబడుమండెను. ఆ శిరస్సును వారించుటకై ఆ యింద్రుఁడు ఈ లోకమునందు ప్రసిద్ధములైన ఉత్తరేను మొక్కలను పుట్టించి, ఆ ఉత్తరేనువులను హోమముచేసి, హుతములైన ఆ ఉత్తరేనువులచేతనే (అపామార్గములచేతనే) నముచి శిరస్సహితములైన సర్వ రాక్షసులను వధించెను.

12. మంత్రము : యదపామార్గహోమో భవతి। రక్షసా మపహత్యై।

అర్థము : అపామార్గహోమः=అపామార్గ హోమము, భవతి యది అగుచున్నచో. (అపామార్గ హోమము చేయవలెనని విధి.) ఏషः=ఈ హోమము, రక్షసామ్=రాక్షసులయొక్క, అపహత్యై=నాశముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి అపామార్గహోమమును విధించుచున్నది. అపామార్గ హోమమును చేయవలెను. ఆ హోమము రాక్షస నాశ హేతు వగును.

13. మంత్రము : ఏకోల్ముకేన యన్తి। తద్ధి రక్షసాం భాగధేయమ్। ఇమాం దిశం యన్తి। ఏషా వై రక్షసాం దిక్। స్వాయామేవ దిశి రక్షాగ్ంసి హన్తి (౮)। స్వకృత ఇరిణే జుహోతి ప్రదరే వా। ఏతద్వై రక్షసా మాయతనమ్। స్వ ఏవా ऽऽయతనే రక్షాగ్ంసి హన్తి। పర్ణమయేన స్రువేణ జుహోతి। బ్రహ్మ వై పర్ణః। బ్రహ్మణైవ రక్షాగ్ంసి హన్తి। దేవస్య త్వా సవితుः ప్రసవ ఇత్యాహ। సవితృప్రసూత ఏవ రక్షాగ్ంసి హన్తి। హతగ్ం రక్షో ऽవధిష్మ రక్ష ఇత్యాహ। రక్షసాగ్ం స్ఫుత్యై। యద్వస్తే తద్ధ్యక్షిణా నిరవత్యై। అప్రతీక్ష మాయన్తి। రక్షసా మవస్ఫుత్యై (౯)।

యచ్ఛతి వరుణం తృతీయం విజిత్యా అసృజత సమృద్ధ్యా అహో మిత్రద్రుగితి హన్తి స్ఫుత్యై త్రీణి చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే సప్తమ ప్రపాఠకే ప్రథమో ऽనువాకः ॥౧॥

అర్థము : ఏకోల్ముకేన=ఒక కొంఎవితో, యన్తి=అధ్వర్యు యజమానాదులు వెళ్లవలెను. తత్=ఆ కొఱవి, రక్షసామ్=రాక్షసుల యొక్క, భాగధేయం హి=భాగము కదా! ఇమాం దిశమ్=ఈ వాయవ్య దిశను గూర్చి, యన్తి=వెళ్లవలెను. ఏషా వై=ఇదియే, రక్షసామ్=రాక్షసులయొక్క, దిక్=దిక్కు, (ఏవం కృతే సతి=ఇట్లు చేయఁ బడఁగా, యజమానः=యజమానుఁడు,) స్వాయాం దిశ్యేవ=రాక్షసులకు స్వీయమైన దిక్కునందే, రక్షాంసి=రాక్షసులను, హన్తి=సంహరించినవాఁడగుచున్నాఁడు. స్వకృతే=స్వకృతమైన, ఇరిణే=చవుటినేలయందు, ప్రదరే వా=ప్రదరమునందు కాని, జుహోతి=హోమము చేయవలెను. ఏతత్ వై=ఇదియే, రక్షసామ్=రాక్షసులయొక్క, ఆయతనమ్=స్థానము. తథా

సతి=అట్లు కాఁగా, స్వే అయతనే ఏవ=రాక్షసులకు స్వీయమైన స్థానమునందే, (యజమానః=యజమానుఁడు,) రక్షాంసి=రాక్షసులను, హన్తి=సంహరించినవాఁ డగుచున్నాఁడు.

పర్ణమయేన=మోదుగాకుతో చేయఁబడిన, స్రువేణ=స్రువముతో, జుహోతి=హోమము చేయవలెను. పర్ణః=మోదుగాకు, బ్రహ్మ వై=బ్రహ్మ స్వరూపమే. (తేన=ఆ కారణముచే,) బ్రహ్మణైవ=బ్రహ్మచేతనే, రక్షాంసి=రాక్షసులను, హన్తి=చంపినవాఁ డగుచున్నాఁడు. ''దేవస్య సవితుః ప్రసవే'' ఇతి ఆహ='ప్రేరకుఁడైన దేవునియొక్క ప్రేరణ ఉండఁగా' అని మంత్రము చెప్పినది. సవిత్ర ప్రసూతే ఏవ=సవిత ప్రేరణ ఉండఁగానే, రక్షాంసి=రాక్షసులను, హన్తి=యజమానుఁడు సంహరించినవాఁ డగుచున్నాఁడు. ''హతగ్ం రక్షోవధిష్మ రక్షః'' ఇతి ఆహ='రాక్షస జాతి హతమైనది. రాక్షస జాతిని వధించితిమి' అని మంత్రము చెప్పినది. ఏతత్=ఈ శతనము, రక్షసామ్=రాక్షసులయొక్క, హృత్యై=హననముకొఱకు భవతి=అగుచున్నది. యత్=ఏ వత్రము, వస్తే=హోమకాలమందు అచ్ఛాదించుచున్నదో, తత్=ఆ వత్రము, దక్షిణా=దక్షిణ. ఏషా=ఈ వత్ర దక్షిణ, నిరవత్యై=భాగప్రదానముచే రాక్షసులను తొలఁగించుటకై, భవతి=అగుచున్నది. అప్రతీక్షమ్=వెనుదిరిగి చూడకుండ, ఆయన్తి=అధ్వర్యు యజమానాదులు తిరిగి రావలెను. ఏతత్=ఈ అగమనము, రక్షసామ్=రాక్షసులయొక్క, అన్తర్హిత్యై=అంతర్ధానముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఇంద్రతురీయ కర్మయొక్క అంగవిధులను, ఆ మంత్రముల వ్యాఖ్యానమును తెలియఁజేసినది. తాత్పర్యము స్పష్టము. ప్రదరము=భూమి చీలిన (పగిలిన) చోటు. శునాశీర్యేంద్రతురీయ పంచేధ్మీయాపామార్గ హోమములు నాలుగును కర్మభేదమున్నను, ఒక దినమునందు చేయవలసినవి కనుక ఒక అనువాకముచే ఉప సంగ్రహము చేయఁబడినది.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే సప్తమ ప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

1. మంత్రము : ధాత్రే పురోడాశం ద్వాదశకపాలం నిర్వపతి। సంవత్సరో వై ధాతా। సంవత్సరేణైవాస్మై ప్రజాః ప్రజనయతి।

అన్వేవాస్మా అనుమతి ర్మన్యతే। రాత్యై రాకా। ప్ర సినీవాలీ జనయతి। ప్రజాస్వేవ ప్రజాతాసు కుహ్వా వాచం దధాతి।

మిథునౌ గావౌ దక్షిణా సమృద్ధ్యై।

వేదార్థదీపిక

అవతారిక : ప్రథమానువాకమునందు ఒక దినమునందు చేయఁదగిన శునాసీర్యాది కర్మచతుష్టయము చెప్పఁబడినది. ఈ ద్వితీయానువాకమునందు ఒక దినమందు అనుష్ఠించఁదగిన దేవికాది కర్మషట్క మభిహిత మగుచున్నది.

అర్థము : ధాత్రే=ధాతృదేవతకొఱకు, ద్వాదశకపాలం పురోడాశమ్=ద్వాదశ కపాల సంస్కృత పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. ధాతా=ధాత, సంవత్సరః వై=సంవత్సర స్వరూపుఁడే (సంవత్సరస్వామి). సః=ఆ ధాత, సంవత్సరేణైవ=సంవత్సరముచేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, ప్రజాః=ప్రజలను (సంతానమును), ప్రజనయతి=ప్రకర్షముగ పుట్టించుచున్నాఁడు. అస్మై=ఈ యజమానునికొఱకు, అనుమతిః=అనుమతి దేవత, అనుమన్యతే ఏవ=నిశ్చయముగ అంగీకరించుచున్నది. రాకా=రాకాదేవత, రాత్యై=పుత్రపుష్ట్యాదికము నొసఁగుచున్నది. సినీవాలీ=సినీవాలీ దేవత, ప్రజనయతి=పుత్రాదిరూప గర్భమును వెలుపలకు తెప్పించుచున్నది. ప్రజాతాసు=పుట్టిన, ప్రజాస్వేవ=ప్రజలయందే, కుహ్వాం=కుహూదేవతచే, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) వాచమ్=వాక్కును, దధాతి=స్థాపించుచున్నాఁడు. మిథునౌ గావౌ=మిథున గోవులు, దక్షిణా=దక్షిణ. ఇయమ్=ఈ దక్షిణ, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : దేవికా నామకములైన పంచహవిస్సుల నందుకొనునట్టి పంచ దేవతలవలన కలుగునట్టి ఫలమును ఈ అనుబ్రాహ్మణము ఇచట వివరించుచున్నది. ఆ పంచ దేవికా నామక హవిస్సులను ముఖ్యబ్రాహ్మణము విధించినది. సంవత్సరకాల స్వామియగు ధాత గర్భధారణము మొదలుకొని, సంవత్సరమునకు ముందుగానే ప్రజోత్పత్తిని చేయించుచున్నాఁడు. ఎట్లనఁగా - అనుమతి దేవత ఈ యజ్ఞకర్తకొఱకు ప్రజోత్పత్తిని అంగీకరించుచున్నది. రాకాదేవత పుత్రపుష్ట్యాదిరూపమును ఇచ్చుచున్నది. సినీవాలీదేవత తద్రూపమైన గర్భమును వెలుపలకు రప్పించుచున్నది. అధ్వర్యుఁడు పుట్టిన ఆ ప్రజలందు వాక్కును ఉచ్చరింపఁజేయుటకై సామర్థ్యమును కుహూదేవతచేత కలిగింపఁజేయుచున్నాఁడు. ఈ కర్మయందు మిథున గోవులు దక్షిణ. ఈ దక్షిణ సామర్థ్య హేతు వగును. అనుమత్యాది పదముల వివరణమును ప్రథమ సంపుటములోని 423 వ పేజీలో చూడుఁడు.

2. మంత్రము : అగ్నావైష్ణవ మేకాదశకపాలం నిర్వపతి। ఐన్ద్రావైష్ణవ మేకాదశకపాలమ్ (౧)। వైష్ణవం త్రికపాలమ్। వీర్యం వా అగ్నిః।

వీర్యమిన్ద్రః। వీర్యం విష్ణుః। ప్రజా ఏవ ప్రజాతా వీర్యే ప్రతిష్ఠాపయతి। తస్మాత్ప్రజా వీర్యావతీః। వామన ఋషభో వహే

దక్షిణా। యద్వహే। తేనా ऽऽగ్నేయః। యదృషభః (౨)। తేనైన్ద్రః। యద్వామనః। తేన వైష్ణవః సమృద్ధ్యై।

అర్థము : అగ్నావైష్ణవమ్=అగ్ని విష్ణువులు దేవతలుగాఁ గలదియు, ఏకాదశకపాలమ్=ఏకాదశ కపాల సంస్కృతమునగు పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. ఐన్ద్రావైష్ణవమ్=ఇంద్ర విష్ణువులు దేవతలుగాఁ గలదియు, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాల సంస్కృతమునగు పురోడాశమును, నిర్వపతి. వైష్ణవమ్=విష్ణుదేవతాకమును, త్రికపాలమ్=మూఁడు కపాలములందు సంస్కృతమునగు పురోడాశమును, నిర్వపతి. అగ్నిః=అగ్ని, వీర్యం వై=వీర్య స్వరూపుఁడే, ఇన్ద్రః=ఇంద్రుఁడు, వీర్యమ్=వీర్య స్వరూపుఁడు. విష్ణుః=విష్ణువు, వీర్యమ్=వీర్య స్వరూపుఁడు. ఏషః=ఈ త్రిహవిష్క హోమము చేసిన యజమానుఁడు, ప్రజాతాః=ప్రకర్షముగ పుట్టిన, ప్రజాః ఏవ=ప్రజలనే (సంతానమునే), వీర్యే=సామర్థ్యమునందు, ప్రతిష్ఠాపయతి=ప్రతిష్ఠింపఁజేసినవాఁ డగుచున్నాడు. తస్మాత్=ఆ కారణమువలన, ప్రజాః=ప్రజలు, వీర్యావతీః=వీర్యవంతులు. వామనః=పొట్టిదియైన, వహీ=భారవాహియైన, ఋషభః=ఎద్దు, దక్షిణా=ఈ ప్రథమ త్రిహవిష్క కర్మయందు దక్షిణ. వహీ యత్=ఋషభమునందలి భారవాహాంశము ఏది కలదో, తేన=ఆ అంశముచేత, అగ్నేయః=ఋషభము అగ్నికి ప్రియమైనది. ఋషభః యత్=ఋషభత్వము ఏది కలదో, తేన=దానిచేత, ఐన్ద్రః=ఆ ఎద్దు ఇంద్రునకు ప్రియమైనది. వామనః యత్=వామనత్వము ఏది కలదో, తేన=దానిచేత, వైష్ణవః=ఆ యెద్దు విష్ణువునకు ప్రియమైనది. ఇయమ్=ఈ దక్షిణ, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : త్రిహవిష్కములైన మూఁడు కర్మలను, ఏకైక హవిష్కములైన రెండు కర్మలను ముఖ్యబ్రాహ్మణము విధించినది. అందు ప్రథమ త్రిహవిష్కముయొక్క దేవతలను, దక్షిణను ఈ అనుబ్రాహ్మణము ప్రశంసించినది. అగ్నీంద్ర విష్ణువులు వీర్య ప్రదులు కనుక వీర్యరూపులుగా వర్ణించఁబడిరి. వీర్యమనఁగా ప్రజలకుఁ గల స్వ స్వ వ్యాపార సామర్థ్యము. వహీత్యాదులు అగ్న్యాదులకు ప్రియము లగుటవలన అగ్నేయాదులుగాఁ జెప్పఁబడినవి. శేషము స్పష్టము.

3. మంత్రము : అగ్నీషోమీయ మేకాదశకపాలం నిర్వపతి। ఇన్ద్రాసోమీయ మేకాదశ కపాలమ్। సౌమ్యం చరుమ్। సోమో వై రేతోధాः। అగ్నిः ప్రజానాం ప్రజనయితా। వృద్ధానా మిన్ద్రः ప్రదాపయితా। సోమ ఏవాస్మై రేతో దధాతి (౩)। అగ్నిः ప్రజాం ప్రజనయతి। వృద్ధా మిన్ద్రः ప్రయచ్ఛతి। బభ్రుర్దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : అగ్నీషోమీయమ్=అగ్ని సోములు దేవతలుగాఁ గలదియు, ఏకాదశకపాలమ్=ఏకాదశ కపాల సంస్కృతమునగు పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. ఇన్ద్రాసోమీయమ్=ఇంద్ర సోములు దేవతలుగాఁ గలదియు, ఏకాదశకపాలమ్=ఏకాదశ కపాల సంస్కృతమునగు పురోడాశమును, నిర్వపతి. సౌమ్యమ్=సోమదేవతాకమైన, చరుమ్=చరు హవిస్సును, నిర్వపతి. సోమఃవై=సోముఁడే, రేతోధాఃరేతస్సును, ధరింపఁజేయువాఁడు. అగ్నిఃఅగ్ని, ప్రజానామ్=ప్రజలను, ప్రజనయితా=ప్రకర్షముగ జనింపఁజేయువాఁడు. ఇన్ద్రఃఇంద్రుఁడు, వృద్ధానాం ప్రదాపయితా=ఉత్పన్నులైన ప్రజలు స్వ స్వోచిత గుణములచే అభివృద్ధు లగునట్లుగా సామర్థ్యము నొసఁగువాఁడు. సోమఃఏవసోముఁడే, అస్మైఈఁ యజమానునికొఱకు, రేతఃరేతస్సును, దధాతిధరింపఁజేయుచున్నాఁడు. అగ్నిఃఅగ్ని, ప్రజామ్=సంతానమును, ప్రజనయతిప్రకర్షముగ పుట్టించుచున్నాఁడు. ఇన్ద్రఃఇంద్రుఁడు, వృద్ధామ్ (ధ్ధిమ్)=అభివృద్ధిని, ప్రయచ్ఛతిప్రకర్షముగ నిచ్చుచున్నాఁడు. బభ్రుఃకపిలగోవు, దక్షిణాదక్షిణ. (ఇయమ్=ఈ దక్షిణ,) సమృద్ధ్యైసమృద్ధి కొఱకు, భవతిఅగుచున్నది.

తాత్పర్యము : మధ్యమమైన త్రిహవిష్క కర్మయందలి దేవతలను, దక్షిణను ఈ శ్రుతి (అనుబ్రాహ్మణము) ప్రశంసించుచున్నది. గర్భాశయమునందు నిక్షిప్తమైన రేతస్సును వెలుపలకు రాని విధముగను, దుర్గంధయుక్తము కానివిధముగను ధారణ సామర్థ్యమును సోముఁడిచ్చుచున్నాఁడు. ధరించఁబడిన గర్భమునకు పతనాది విఘ్నమును పరిహరించి, అగ్ని ప్రజలను ఉత్పాదింపఁజేయుచున్నాఁడు. ఇంద్రుఁ డైనచో ప్రజలను తమకు ఉచితములైన గుణములచే అభివృద్ధు లగువిధముగ సామర్థ్యము నొసఁగుచున్నాఁడు. కపిల గో దక్షిణ సామర్థ్య హేతు వగుచున్నది.

4. మంత్రము : సోమాపౌష్ణం చరుం నిర్వపతి। ఐన్ద్రాపౌష్ణం చరుమ్। సోమో వై రేతోధాः। పూషా పశూనాం ప్రజనయితా। వృద్ధానా మిన్ద్రः ప్రదాపయితా। సోమ ఏవాస్మై రేతో దధాతి। పూషా పశూన్ప్రజనయతి (౪)। వృద్ధానిన్ద్రः ప్రయచ్ఛతి। పౌష్ణశ్చరు ర్భవతి। ఇయం వై పూషా। అస్యామేవ ప్రతితిష్ఠతి। శ్యామో దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : సోమాపౌష్ణమ్=సోమపూషదేవతాకమైన, చరుమ్=చరుహవిస్సును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. ఐన్ద్రాపౌష్ణమ్=ఇంద్రపూషదేవతాకమైన, చరుమ్=చరుహవిస్సును, నిర్వపతి. సోమఃవై=సోముఁడే, రేతోధాఃరేతస్సును ధరింపఁజేయువాఁడు. పూషా,=పూష దేవుఁడు, పశూనాం ప్రజనయితా=పశువులను ప్రకర్షముగ జనింపఁజేయువాఁడు. ఇన్ద్రఃఇంద్రుఁడు, వృద్ధానాం ప్రదాపయితా=పశువు లభివృద్ధము లగువిధముగ సామర్థ్యము నొసఁగువాఁడు. సోమఃఏవసోముఁడే, అస్మైఈఁ యజమానునికొఱకు, రేతఃరేతస్సును, దధాతిధరింపఁజేయుచున్నాఁడు. పూషాపూష దేవుఁడు, పశూన్పశువులను, ప్రజనయతిప్రకర్షముగ పుట్టింపఁజేయుచున్నాఁడు. ఇన్ద్రఃఇంద్రుఁడు, వృద్ధాన్అభివృద్ధములైన పశువులను, ప్రయచ్ఛతిఇచ్చుచున్నాఁడు. పౌష్ణఃపూషదేవతాకమైన, చరుఃచరు హవిస్సు, భవతినిరుక్తము కావలెను. ఇయం వైఈఁ భూమియే, పూషాపూషన్ శబ్దార్థము. అస్యామేవఈఁ భూమియందే, ప్రతితిష్ఠతిప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. శ్యామఃశ్యామ వర్ణము కల గోవు, దక్షిణాదక్షిణ. ఇయమ్=ఈ దక్షిణ, సమృద్ధ్యైసమృద్ధికొఱకు, భవతిఅగుచున్నది.

తాత్పర్యము : అంత్యమైన త్రిహవిష్క కర్మకు సంబంధించిన దేవతలను, దక్షిణను ఈ అనుబ్రాహ్మణము (శ్రుతి) ప్రశంసించుచున్నది. ఈ కర్మయందు సోమాపౌష్ణ చరువు, ఐంద్రాపౌష్ణ చరువు, పౌష్ణ చరువు అను మూఁడు హవిస్సులు విధించఁబడినవి. సోమేంద్రుల ప్రశంస మూఁడవ మంత్రమునందువలెనే ఇచటఁ గూడ చేయఁబడినది. అద్యంతమైన త్రిహవిష్కమందు వ్యాపక్త దేవతాంతఃపాతియైన విష్ణువే ఏకాకిగా 'వైష్ణవం త్రికపాలమ్' అని అచ్చట చెప్పఁబడెను. ఇచట 'సోమాపౌష్ణమ్' అని వ్యాపక్త దేవతాంతఃపాతియైన పూష యనఁగా ఒకానొక పోషకుఁడైన పురుషవిశేషము. 'పౌష్ణం చరుమ్' అను పౌష్ణచరు హవిస్సునందు మాత్రము భూమి పూష. కనుక దేవతాభేదమువలన పృథక్ వ్యాఖ్యానము చేయఁబడినది. శేషము స్పష్టము.

5. మంత్రము : బహు వై పురుషో కమేధ్యం। ముపగచ్ఛతి। వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపతి। సంవత్సరో వా అగ్నిర్వైశ్వానరः। సంవత్సరేణైవైనగ్ం స్వదయతి। హిరణ్యం దక్షిణా (౫)। పవిత్రం వై హిరణ్యమ్। పునాత్యేవైనమ్।

అర్థము : పురుషఃపురుషుఁడు, బహు అమేధ్యం వై=బహువిధములైన అశుచిత్వమునే, ఉపగచ్ఛతి=పొందుచున్నాఁడు. వైశ్వానరమ్=వైశ్వానరాగ్ని దేవతాకమును, ద్వాదశకపాలమ్=ద్వాదశ కపాల సంస్కృతమునగు పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. వైశ్వానరఃఅగ్నిఃవైశ్వానరాగ్ని, సంవత్సరఃవై=సంవత్సర స్వరూపుఁడే. సఃసంవత్సరస్వామియైన ఆ వైశ్వానరాగ్ని, సంవత్సరేణైవసంవత్సర కాలముచేతనే, ఏనమ్=ఈ యజమానుని, స్వదయతిపవిత్రునిగాఁ జేయుచున్నాఁడు. హిరణ్యం దక్షిణా=ఈ పంచమ కర్మయందు హిరణ్యము దక్షిణ. హిరణ్యమ్=హిరణ్యము, పవిత్రం వై=పవిత్ర మైనదే. తత్=ఆ హిరణ్యము, ఏనమ్=ఈ యజమానుని, పునాత్యేవ=నిశ్చయముగ పవిత్రుని చేయుచున్నది.

తాత్పర్యము : ఏకహవిష్కమైన పంచమ కర్మయందలి దేవతను, దక్షిణను ఈ అనుబ్రాహ్మణము ప్రశంసించుచున్నది. ముఖ్యబ్రాహ్మణము 'అగ్నావైష్ణవ మేకాదశకపాలం నిర్వపతి' ఇత్యాదికముచే త్రిహవిష్కములైన కర్మలను మూఁడింటిని, ఏకైక హవిష్కములైన కర్మలను రెండింటిని విధించినది. ఇది ఏక హవిష్కమైన పంచమ కర్మ. అమేధ్యత్వ మనఁగా అశుచిత్వము. పురుషుఁడు

భోజనాదికాలములందు మఱల మఱల ప్రవర్తింఁ డగుటవలన అ అశుచిత్వము అనేక విధములుగా నుండును. యజ్ఞకర్త వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశకపాలపురోడాశమును నిర్వాపము చేయుటవలన, సంవత్సర స్వామియగు వైశ్వానరాగ్ని ఈ యజ్ఞకర్తను పవిత్రునిఁ జేయును. ఈ కర్మయందు హిరణ్యము దక్షిణ. హిరణ్యము పవిత్రమైనదే కావున దక్షిణగా నీయఁబడిన హిరణ్యము ఈ యజ్ఞకర్తను నిశ్చయముగ పవిత్రునిఁ జేయును.

6. మంత్రము : బహూ వై రాజన్యో ఽనృతం కరోతి । ఉప జామ్యై హరతే । జినాతి బ్రాహ్మణమ్ । వదత్యనృతమ్ । అనృతే ఖలు వై క్రియమాణే వరుణో గృహ్ణాతి । వారుణం యవమయం చరుం నిర్వపతి । వరుణపాశాదేవైనం ముఞ్చతి । అశ్వో దక్షిణా । వారుణో హి దేవతయా ఽశ్వః సమృద్ధ్యై (౬) ।

ఐన్ద్రైవైష్ణవ మేకాదశకపాలం యదృషభో దధాతి పూషా పశూన్ప్రజనయతి హిరణ్యం దక్షిణా దక్షిణైకం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే సప్తమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

అర్థము : రాజన్యః=క్షత్రియుఁడు, బహూ వై అనృతమ్=అనేకవిధములుగ అశాస్త్రీయమునే, కరోతి=చేయుచున్నాఁడు, జామ్యై=జాయాత్వమును సంపాదించుటకై, ఉపహరతే=ఏ ఒకని గృహమునకో వెళ్లి స్త్రీని హరించుచున్నాఁడు, బ్రాహ్మణమ్=బ్రాహ్మణుని, జినాతి=విద్యాప్రసంగాదికముచే జయించు (తిరస్కరించు)చున్నాఁడు. అనృతే క్రియమాణే ఖలు వై=అశాస్త్రీయము చేయఁబడినప్పుడే కదా!, వరుణఃవరుణుఁడు, గృహ్ణాతి=గ్రహించుచున్నాఁడు. వారుణమ్=వరుణ దేవతాకమును, యవమయమ్=యవమయమునైన, చరుమ్=చరు హవిస్సును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. (తదా=అప్పుడు, అధ్వర్యుఃయజమాన ప్రతినిధిగా వారుణ యవమయ చరు నిర్వాపము చేసిన అధ్వర్యుఁడు,) వైనమ్=ఈ యజమానుని, వరుణపాశాత్=వరుణ పాశమునుండి, ముఞ్చతి=విడిపించుచున్నాఁడు. అశ్వఃఅశ్వము, దక్షిణా=ఈ కర్మయందు దక్షిణ. అశ్వఃఅశ్వము, దేవతయా=దేవతచే, వారుణఃహి=వరుణ సంబంధి కదా!, ఏషాఁ=ఈ అశ్వ దక్షిణ, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఏక హవిష్కమైన షష్ఠ కర్మయందలి దేవతను, దక్షిణను ఈ అనుబ్రాహ్మణము ప్రశంసించుచున్నది. క్షత్రియుఁడు బహువిధములుగ అశాస్త్రీయమును చేయుచుండును. జాయాత్వమును సంపాదించుటకై ఏ ఒకనియొక్కయో గృహమునకు వెళ్లి స్త్రీని అపహరించును. బ్రాహ్మణుని విద్యాప్రసంగాదికముచే జయించును (ధిక్కరించును). అప్పుడు అశాస్త్రీయ కరణ దోషమునకై వరుణుఁడు ఈ క్షత్రియుని తన పాశముచే బంధించును. కనుక ఆ అశాస్త్రీయ కర్మ కరణజన్య దోష నివారణమునకై ఈ యజ్ఞకర్త వరుణ దేవునుద్దేశించి యవమయ చరు హవిస్సును నిర్వాపము చేయవలెను. అప్పుడు యజమాన ప్రతినిధిగా చరుహవి ర్నిర్వాపముచేసిన అధ్వర్యుఁడు ఈ యజమానుని వరుణ పాశమునుండి విడిపించును. అశ్వము ఈ కర్మయందు దక్షిణ. 'వరుణాయాశ్వమ్' అని ప్రతిగ్రహ మంత్రమునందు ఆమ్నాత మగుటవలన అశ్వము వరుణ దేవతాకము. కనుక అట్టి అశ్వదక్షిణ సమృద్ధి హేతు వగును.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే సప్తమ ప్రపాఠకే

తృతీయో ఽనువాకః

1. మంత్రము : రత్నినా మేతాని హవీగ్ంషి భవన్తి । ఏతే వై రాష్ట్రస్య ప్రదాతారః । ఏతే కపాదాతారః । య ఏవ రాష్ట్రస్య ప్రదాతారః । యే కపాదాతారః । త ఏవాస్మై రాష్ట్రం ప్రయచ్ఛన్తి । రాష్ట్రమేవ భవతి ।

అవతారిక : ద్వితీయానువాకమునందు ఒక దినమున అనుష్ఠించవలసిన దేవికాది కర్మషట్కమభిహిత మైనది. ఈ తృతీయానువాకమునందు అనుదినము అనుష్ఠించవలసిన రత్నిహవిస్సులు చెప్పఁబడుచున్నవి. ఇవి రాజసూయ యాగమునకు సంబంధించినవి.

అర్థము : ఏతాని హవీంషి=ముఖ్యబ్రాహ్మణమునందు (కా.1.ప్ర.8.అను.9.) చెప్పఁబడిన హవిస్సులు, రత్నినామ్=బ్రాహ్మణ, రాజన్య మహీష్యాల అభిమాని దేవతలకు సంబంధించినవి, భవన్తి=అగుచున్నవి. ఏతే వై=ఈ రత్న్యభిమాని దేవతలే, రాష్ట్రస్య ప్రదాతారఃరాష్ట్రము నొసఁగువారు. ఏతే=వీరు, అపాదాతారఃరాష్ట్రమును తొలఁగించువారు (కూడ). యే ఏవ=ఏ దేవతలే, రాష్ట్రస్య ప్రదాతారఃరాష్ట్రము నొసఁగువారో, యే=ఏ దేవతలు, అపాదాతారఃరాష్ట్రమును తొలఁగించువారో, తే ఏవ=వారే, అస్మై=ఈ యజమానునికొఱకు, రాష్ట్రమ్=రాష్ట్రమును, ప్రయచ్ఛన్తి=ప్రకర్షముగ నొసఁగుచున్నారు. రాష్ట్రమ్=రాష్ట్రము, భవత్యేవ=ఈ యజమానునకు నిశ్చయముగ సిద్ధ మగుచున్నది.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణమునందు చెప్పఁబడిన ఈ రత్నిహవిస్సులను అన్నింటిని సమష్టిగా శ్రుతి యివట ప్రశంసించుచున్నది. రత్నాని వీషాం సన్తీతి రత్నినఃరత్నములు కలవారు కనుక బ్రాహ్మణ రాజన్య మహీష్యాదులు రత్ను లనఁబడుచున్నారు. తదభిమాని దేవతలకు ఈ హవిస్సులు ప్రియములైనవి. ఇందువలన యజకర్త ఆ బ్రాహ్మణ రాజన్య మహీష్యాదుల గృహములకు వెళ్లి అచట ఈ హవిస్సులను నిర్వాపము చేయవలెను. ఈ బ్రాహ్మణ రాజన్య మహీష్యాద్యభిమాని దేవతలే రాష్ట్రము నొసఁగుటకు, తొలఁగించుటకును సమర్థులు. కనుక స్వకీయ బ్రాహ్మణాది గృహములందు నిర్వాపము చేయుటచే తుష్టులై ఆ దేవతలు ఈ యజమానునకు రాష్ట్రము నిత్తురు. అప్పుడు యజమానునకు రాష్ట్రము సిద్ధించును.

2. మంత్రము : యత్సమాహృత్య నిర్వపేత్ । అరత్నినఃస్యుఃయథాయథం నిర్వపతి రత్నిత్వాయ (౧) ।

అర్థము : సమాహృత్య=అన్ని హవిస్సులను కలిపి, నిర్వపేత్ యత్=నిర్వాపము చేయుచో, అరత్నినఃరత్న హీనులు (దరిద్రులు), స్యుఃఅగుదురు. రత్నిత్వాయ=రత్నములు కలిగియుండుటకై, యథాయథమ్=ఉన్నవి ఉన్నవిధముగనే, నిర్వపతి=నిర్వాపము చేయవలెను.

తాత్పర్యము : 'రత్ని' ఒక నామముచే ప్రసక్తమైన ప్రయోగైక్యమును అపవాదించి, దేశభేద ప్రాప్తమైన ప్రయోగ భేదమును శ్రుతి ప్రశంసించుచున్నది. అన్ని హవిస్సులను ఒకటిగాఁ జేసి నిర్వాపము చేసినవారు దరిద్రు లగుదురు. రత్నవత్వము కలుగుటకై యథాయథముగానే (విడి విడిగానే) నిర్వాపము చేయవలెను.

3. మంత్రము : యత్పద్యే నిర్వపేత్ । యావతీ మేకేన హవిషా ఽఽశిష మవరున్ధే । తావతీ మవరున్ధిత । అన్వహం నిర్వపతి ।

భూయసీమేవా ఽఽశిష మవరున్ధే । భూయసో యజ్ఞక్రతూ నుపైతి ।

అర్థము : సద్యఃనిర్వపేత్ యత్=ఒక దినమునందు హవిస్సులను నిర్వాపము చేయుచో, ఏకేన హవిషా=ఒక హవిస్సుచే, యావతీమ్ ఆశిషమ్=ఎంత ఫలమును, అవరున్ధే=పొందుచున్నాఁడో, తావతీమ్=అంత ఫలమును, అవరున్ధీత=పొందును. అన్వహమ్=ప్రతిదినము, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. భూయసీమ్ ఆశిషమేవ=గొప్ప (ఎక్కువ) ఫలమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు. భూయసః యజ్ఞక్రతూన్=ఎక్కువ యజ్ఞక్రతువులను, ఉపైతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వానువాకమున చెప్పఁబడిన దేవికాది హవిస్సులవలె ఒక అనువాకంచే విహితము లగుటచే ప్రసక్తమైన దినైక్యము నుపవదించుటకై యిచట శ్రుతి దినభేదమును విధించుచున్నది. రత్న హవిస్సులను ఒక దినమున అనుష్ఠించినచో అ యజ్ఞకర్త ఒక హవిస్సుచే పొందునట్టి ఫలమునే పొందును. కనుక ప్రతిదినము రత్నహవిస్సులను నిర్వాపము చేయవలెను. అప్పుడు అధిక ఫలమును పొందును. బహుదినానుష్ఠానము చేయుటవలన జనులకు క్రతుబాహుళ్యము లభించుచున్నది.

4. మంత్రము : బార్హస్పత్యం చరుం నిర్వపతి బ్రహ్మణో గృహే। ముఖత ఏవాస్మై బ్రహ్మ సగ్ంశ్యతి। అథో బ్రహ్మన్నేవ క్షత్ర మన్వారమ్భయతి। శితిపృష్ఠో దక్షిణా సమృద్ధ్యై (౭)।

అర్థము : బార్హస్పత్యమ్=బృహస్పతి దేవతాకమైన, చరుమ్=చరు హవిస్సును, బ్రహ్మణః=బ్రాహ్మణునియొక్క, గృహే=గృహమునందు, నిర్వపతి=యజ్ఞకర్త నిర్వాపము చేయవలెను. ముఖతః ఏవ=యజ్ఞోపక్రమమునందే, అస్మై=ఈ యజమానుని కొఱకు, బ్రహ్మ=బ్రాహ్మణ జాతిని, సంశ్యతి=బృహస్పతి బాగుగ తీక్ష్ణముగా (ఉత్కృష్టముగా) చేయును. అథో=మఱియు, బ్రహ్మన్నేవ=బ్రాహ్మణ జాతియందే, క్షత్రమ్=క్షత్రియ జాతిని, అన్వారమ్భయతి=క్రమముగ ఆరంభము చేయించిన వాఁడగుచున్నాఁడు. శితిపృష్ఠః=తెల్లని పృష్ఠభాగము కల గోవు, దక్షిణా=ఈ కర్మయందు దక్షిణ. సమృద్ధ్యై=ఈ దక్షిణ సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి బ్రాహ్మణాభిమానియగు బృహస్పతిని ప్రశంసించుచున్నది. బృహస్పతి దేవతాక చరు హవిస్సును బ్రాహ్మణ గృహమందు నిర్వాపము చేయవలెను. అప్పుడు బృహస్పతి యజ్ఞోపక్రమమందే ఈ యజమానునికొఱకు బ్రాహ్మణ జాతిని ఉత్కృష్టముగఁ జేయును. మఱియు ప్రథమమున బ్రాహ్మణ గృహము, అనంతరము రాజన్య గృహము అనువిధముగ బ్రాహ్మణ జాతి ననుసరించి క్షత్రియ జాత్యారంభము చేయఁబడిన దగుచున్నది.

5. మంత్రము : ఐన్ద్ర మేకాదశకపాలగ్ం రాజన్యస్య గృహే। ఇన్ద్రియ మేవావరున్ధే। ఋషభో దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : ఐన్ద్రమ్=ఇంద్ర దేవతాకమైన, ఏకాదశకపాలమ్=ఏకాదశ కపాల సంస్కృతమైన చరు హవిస్సును, రాజన్యస్య=క్షత్రియునియొక్క, గృహే=గృహమునందు, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. అయమ్=ఈ హవిర్నిర్వాపము చేసిన యజమానుఁడు, ఇన్ద్రియమేవ=ఇంద్రియ సామర్థ్యమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు, ఋషభః=ఎద్దు, దక్షిణా=ఈ కర్మయందు దక్షిణ. ఇయమ్=ఈ దక్షిణ, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఇంద్రుని ప్రశంసించుచున్నది. ఇంద్రదేవతాకమైన ఏకాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేసిన యజమానుఁడు ఇంద్రియ సామర్థ్యమును పొందును. ఈ కర్మయందు ఈయఁబడిన ఋషభ దక్షిణ సమృద్ధి హేతు వగును.

6. మంత్రము : ఆదిత్యం చరుం మహిష్యై గృహే। ఇయం వా అదితిః। అస్యామేవ ప్రతితిష్ఠతి। ధేనుర్దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : ఆదిత్యం చరుమ్=అదితి దేవతాకమైన చరు హవిస్సును, మహిష్యై=పట్టపురాజియొక్క, గృహే=గృహమునందు, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. ఇయం వై=ఈ భూమియే, అదితిః=అదితి శబ్దార్థము. అస్యామేవ=ఈ భూమియందే,

ప్రతితిష్ఠతి=యజమానుఁడు ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. ధేనుః=నవప్రసూతయైన ఆవు, దక్షిణా=ఈ కర్మయందు, దక్షిణా=దక్షిణ. ఇయమ్, సమృద్ధ్యై, భవతి.

తాత్పర్యము : ఇచట అదితి ప్రశంసించుఁబడుచున్నది. రాజసూయ యాగ కర్త అదితి దేవతాకమైన చరు హవిస్సును పట్టపురాజియొక్క గృహమునందు నిర్వాపము చేయవలెను. ఈ భూమియే అదితి కనుక అదితి దేవతాక చరు హవిస్సును నిర్వాపము చేసిన యజ్ఞకర్త భూమియందే ప్రతిష్ఠితుఁ డగును. ఇందు ఈయఁబడిన ధేను దక్షిణ సమృద్ధి హేతు వగును.

7. మంత్రము : భగాయ చరుం వావాతాయై గృహే। భగమేవాస్మి న్దధాతి। విచిత్తగర్భా పష్ఠౌహీ దక్షిణా సమృద్ధ్యై (౩)।

అర్థము : భగాయ=ద్వాదశాదిత్యులలో నొకఁడైన భగునికొఱకు, చరుమ్=చరు హవిస్సును, వావాతాయై=వావాత యను స్త్రీ యొక్క, గృహే=గృహమునందు, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. అస్మిన్=ఈ యజ్ఞకర్తయందు, భగమేవ=ఐశ్వర్యమునే, భగః=భగ నామకుఁడైన అదిత్యుఁడు, దధాతి=స్థాపించుచున్నాఁడు. విచిత్తగర్భా=అభివ్యక్త గర్భము కల, పష్ఠౌహీ=బాలగర్భిణియైన గోవు, దక్షిణా=ఈ కర్మయందు దక్షిణ. ఇయమ్, సమృద్ధ్యై భవతి.

తాత్పర్యము : పూర్వము ప్రశంసించఁబడిన బార్హస్పత్యాది హవిస్సు లన్నియు ముఖ్యబ్రాహ్మణమునందు విహితములే. ముఖ్య బ్రాహ్మణమందు ఉపేక్షించఁబడిన ఈ హవిర్విశేషమును ఈ అనుబ్రాహ్మణము విధించినది. వావాత యనఁగా పట్టపుదేవికంటె అర్వాచీనయు, పరివృక్తి యన ప్రీతి రహిత స్త్రీనంటె ఉత్తమయు, రాజనకుఁగల ఉత్తమ మధ్యమాధమ భార్యలలో మధ్యమయైన స్త్రీ. రాజసూయ యాగ కర్త ద్వాదశాదిత్యులలో నొకఁడైన భగునికొఱకు వావాతయొక్క గృహమునందు చరు హవిస్సును నిర్వాపము చేయవలెను. ఈ హవిర్నిర్వాపము చేసిన యజమానునకు భగదేవుఁడు ఐశ్వర్యము నొసఁగును. ఇందలి పష్ఠౌహీ దక్షిణ సమృద్ధి హేతు వగును.

8. మంత్రము : నైర్ఋతం చరుం పరివృక్త్యై గృహే కృష్ణానాం వ్రీహీణాం నఖనిర్ఘ్నమ్। పాప్మానమేవ నిర్ఋతిం విరవదయతే। కృష్ణా కూటా దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : కృష్ణానాం వ్రీహీణామ్=నల్లని వ్రీహుల (వడ్ల) సంబంధియు, నఖనిర్ఘ్నమ్=గోళ్లచే చీల్చఁబడి నెప్పన్న మైనదియు, నైర్ఋతమ్=నిర్ఋతి దేవతాకమునగు, చరుమ్=చరు హవిస్సును, పరివృక్త్యై=పరివృక్తియను స్త్రీయొక్క, గృహే=గృహమునందు, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. పాప్మానమ్=పాపరూపమైన, నిర్ఋతిమేవ=నిర్ఋతినే, నిరవదయతే=తొలఁగించినవాఁ డగుచున్నాఁడు. కృష్ణా=నల్లనిదైన, కూటా=కొమ్ములు వంకిన గోవు, దక్షిణా=దక్షిణ. ఇయమ్, సమృద్ధ్యై, భవతి.

తాత్పర్యము : రాజసూయ యాగ కర్త నల్లని వడ్లను గోళ్లతో పొట్టుతీసి చేయఁబడిన చరు హవిస్సును నిర్ఋతి దేవతకొఱకు పరివృక్తి గృహమందు నిర్వాపము చేయవలెను. ఈ హవిర్నిర్వాపము చేసిన యజ్ఞకర్త పాపరూప నిర్ఋతినే తొలఁగించినవాఁ డగును. ఇందలి భగ్నకృంగ గో దక్షిణ సమృద్ధి హేతు వగును. పరివృక్తి రాజపత్నులలో ఉత్తమ మధ్యమాధమ భేదముచే ముగ్గురు కలరు. వారిలో అధమ ప్రీతి రహితయై యుండును. అట్టి అధమ పరివృక్తి యనఁబడును. పాపము నిర్ఋతి శరీరమగుటవలన అట్టి నిర్ఋతిని గూర్చి యిది ప్రశంసయే యగును.

9. మంత్రము : ఆగ్నేయ మష్టాకపాలగ్ం సేనాన్యే గృహే। సేనామేవాస్య సగ్ంశ్యతి। హిరణ్యం దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : ఆగ్నేయమ్=అగ్ని దేవతాకమైన, అష్టాకపాలమ్=అష్టాకపాల సంస్కృత పురోడాశమును, సేనాన్యః=సేనానియొక్క, గృహే=గృహమునందు, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. అస్య=ఈ అగ్ని యొక్క, సేనామ్ ఏవ=సేననే, సంశ్యతి=ప్రశంసించినవాఁ డగుచున్నాఁడు. హిరణ్యమ్, దక్షిణా. ఇయమ్, సమృద్ధ్యై, భవతి. (అర్థము స్పష్టము).

తాత్పర్యము : శ్రుతి యిచట అగ్నిని, గృహస్వామిని ప్రశంసించుచున్నది. తాత్పర్యము స్పష్టము.

10. మంత్రము : వారుణం దశకపాలగ్ం సూతస్య గృహే। వరుణసవ మేవావరున్ధే। మహానిరష్టో దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : వారుణమ్=వరుణ దేవతాకమైన, దశకపాలమ్=దశకపాల సంస్కృత పురోడాశమును, సూతస్య=తేరుగదపువానియొక్క, గృహే=గృహమునందు, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. వరుణసవమేవ=వరుణునియొక్క అనుజ్ఞనే, అవరున్ధే=పొందుచున్నాఁడు. మహాన్ అరిష్టః=పీడిత వృషణమైన గొప్ప యెద్దు, దక్షిణా. ఇయమ్, సమృద్ధ్యై, భవతి.

తాత్పర్యము : ఇచట శ్రుతి వరుణుని ప్రశంసించుచున్నది. రాజసూయ యాగ కర్త వరుణుడై దశకపాల పురోడాశమును సారథియొక్క గృహమునందు నిర్వాపము చేయవలెను. ఇట్టి యజమానుఁడు వరుణుని అనుజ్ఞను పొందును. ఇందు పీడిత వృషణమైన ఎద్దును దక్షిణగా నిచ్చుటచే సమృద్ధి కలుగును.

11. మంత్రము : మారుతగ్ం సప్తకపాలం గ్రామణ్యే గృహే (ళ)। అన్నం వై మరుతః। అన్నమేవావరున్ధే। పృశ్నిర్దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : మారుతమ్=మరుద్దేవతాకమైన, సప్తకపాలమ్=సప్తకపాల సంస్కృత పురోడాశమును, గ్రామణ్యాః=గ్రామాధిపతియొక్క, గృహే=గృహమునందు, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. అన్నం వై=అన్నమే, మరుతః=మరుత్తులు, అన్నమేవ=అన్నమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు. పృశ్నిః=శుక్ల వర్ణము గల గోవు, లేదా -అల్పతనువైన గోవు, దక్షిణా=దక్షిణ. ఇయమ్, సమృద్ధ్యై, భవతి.

తాత్పర్యము : ఇచట శ్రుతి మరుత్తులను ప్రశంసించుచున్నది. రాజసూయ యాగ కర్త మరుత్తులై సప్తకపాల పురోడాశమును గ్రామాధిపతియొక్క గృహమునందు నిర్వాపము చేయవలెను. మరుత్తులు అన్నసంపాదకులు కనుక అన్నస్వరూపులుగా వర్ణించఁబడిరి. ఇట్టి యజమానుఁడు అన్నమునే పొందును. ఈ కర్మయందు ఈయఁబడిన పృశ్ని గో దక్షిణ సమృద్ధి హేతు వగును.

12. మంత్రము : సావిత్రం ద్వాదశకపాలం క్షత్తుర్గృహే సూత్యై। ఉపధ్వస్తో దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : సావిత్రమ్=సవిత్ర దేవతాకమైన, ద్వాదశకపాలమ్=ద్వాదశ కపాల సంస్కృత పురోడాశమును, క్షత్తుః గృహే=చేటి యందు కఞ్చను కలిగియుండు అంతఃపురాధ్యక్షునియొక్క గృహమునందు, ప్రసూత్యైసవిత్ర ప్రేరణకొఱకు, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. ఉపధ్వస్తః=సంకీర్ణ వర్ణము గల గోవు, దక్షిణా=దక్షిణ. ఇయమ్, సమృద్ధ్యై, భవతి.

తాత్పర్యము : శ్రుతి సవితను ప్రశంసించుచున్నది. శేషము స్పష్టము.

13. మంత్రము : అశ్వినం ద్వికపాలగ్ం సంగ్రహేతుర్గృహే। అశ్వినౌ వై దేవానాం భిషజౌ। తాభ్యామేవాస్మై భేషజం కరోతి। సవాత్యై దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : అశ్వినమ్=అశ్వినీదేవ దేవతాకమైన, ద్వికపాలమ్ =ద్వి కపాల సంస్కృత పురోడాశమును, సంగ్రహేతుః=కోశాధ్యక్షుని యొక్క, గృహే=గృహమునందు, నిర్వపతి. అశ్వినౌ =అశ్వినీదేవతలు, దేవానామ్=దేవతలకు, భిషజౌ వై=చికిత్సకులే (వైద్యులే). (అధ్వర్యుః=యజ్ఞకర్తకు ప్రతినిధిగా హవిర్నిర్వాపము చేసిన అధ్వర్యుఁడు,) తాభ్యామేవ=ఆ అశ్వినీ దేవతల చేతనే, అస్మై=ఈ యజ్ఞకర్తకొఱకు, భేషజమ్=వైద్యమును (చికిత్సను), కరోతి=చేసినవాఁ డగుచున్నాఁడు. సవాత్యై=ఏకోదరములైన (ఒక తల్లి బిడ్డలైన) గో వత్సములు, దక్షిణా=దక్షిణ. ఇయమ్, సమృద్ధ్యై, భవతి.

తాత్పర్యము : ఇచట శ్రుతి అశ్వినీ దేవతలను ప్రశంసించినది. తాత్పర్యము స్పష్టము.

14. మంత్రము : పౌష్ణం చరుం భాగదుఘస్య గృహే (ఇ)। అన్నం వై పూషా। అన్నమేవావరున్ధే। శ్యామో దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : పౌష్ణమ్=పూష దేవతాకమైన, చరుమ్=చరు హవిస్సును, భాగదుఘస్య=భాగదుఘునియొక్క, గృహే=గృహమునందు, నిర్వపతి. పూషా=పూష దేవుఁడు, అన్నం వై=అన్నపోషకుఁ డగుటవలన అన్న స్వరూపుఁడై, శ్యామః=నల్లని గోవు, దక్షిణా=దక్షిణ. ఇయమ్, సమృద్ధ్యై, భవతి.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూషుని ప్రశంసించుచున్నది. పూష దేవుఁడు అన్న పోషకుఁ డగుటవలన అన్న స్వరూపుఁడుగా వర్ణించఁబడెను. శేషము స్పష్టము. భాగదుఘుఁ=రాజునకు రాదగిన షష్ఠభాగమును ప్రజలనుండి తీసికొనువాడు.

15. మంత్రము : రౌద్రం గావీధుకం చరుమ్ క్షత్రాపస్య గృహే। అన్తత ఏవ రుద్రం నిరవదయతే। శబల ఉద్వారో దక్షిణా సమృద్ధ్యై।

అర్థము : రౌద్రమ్=రుద్ర దేవతాకమును, గావీధుకమ్=అరణ్య గోధూమ నిష్పన్నమునగు, చరుమ్=చరు హవిస్సును, అజాతాపస్య=ద్యూతకారునియొక్క, గృహే=గృహమునందు, నిర్వపతి. అన్తతః ఏవ=పురోభాగమునుండియే, రుద్రమ్=క్రూరదేవుని, నిరవదయతే=హవిర్నిర్వాపకర్త తొలఁగించినవాఁ డగుచున్నాఁడు. శబలః=చిత్రవర్ణము కలదియు, ఉద్వారః=దీర్ఘపుచ్ఛము కలదియునగు గోవు, దక్షిణా. ఇయమ్, సమృద్ధ్యై, భవతి.

తాత్పర్యము : ఇచట శ్రుతి క్రూరదేవుఁడైన రుద్రుని ప్రశంసించినది. భాగ ప్రదాన పూర్వకముగ పురోభాగమునుండి రుద్రుని తొలఁగించుట కూడ ప్రశంసయే. శేషము స్పష్టము.

16. మంత్రము : ద్వాదశైతాని హవీగ్ంషి భవన్తి। ద్వాదశ మాసాః సంవత్సరః। సంవత్సరేణైవాస్మై రాష్ట్ర మవరున్ధే। రాష్ట్రమేవ భవతి (ఒ)।

అర్థము : ఏతాని హవీంషి=ఈ పూర్వో హవిస్సులు, ద్వాదశ భవన్తి=ద్వాదశ సంఖ్యాకము లగుచున్నవి. ద్వాదశ మాసాః=పండ్రెండు మాసములు, సంవత్సరః=సంవత్సరము, భవతి=అగుచున్నది. అధ్వర్యుః=అధ్వర్యుఁడు, అస్మై=ఈ యజమానునికొఱకు, రాష్ట్రమేవ=రాష్ట్రమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు. అస్య=ఈ యజమానునకు, రాష్ట్రమ్=రాష్ట్రము, భవత్యేవ=నిశ్చయము సిద్ధ మగుచున్నది.

తాత్పర్యము : పాఠముచే అవగతమైన హవిస్సంఖ్యను శ్రుతి ఇచట ప్రశంసించినది. శేషము స్పష్టము. ఈ పూర్వోక్త హవిస్సులు ముఖ్యబ్రాహ్మణమునందు విహితము లైనవి. ఆ యా దేవతలు ఈ అనుబ్రాహ్మణమునందు ప్రశంసించఁబడిరి.

17. మంత్రము : యన్న ప్రతినిర్వపేత్। రక్షాన్స ఆశిష Kవరున్ధీరన్। ప్రతినిర్వపతి। ఇన్ద్రాయ సుత్రామ్ణే పురోడాశమేకాదశకపాలమ్। ఇన్ద్రాయా Kగ్ంహోముచే। ఆశిష ఏవావరున్ధే।

అర్థము : న ప్రతినిర్వపేత్ యత్=ముఖ్య బ్రాహ్మణము విధించిన హవిర్వ్యయ నిర్వాపము చేయనిచో, రక్షాన్సి=బ్రాహ్మణ రాజన్యాదులు, ఆశిషః=తద్విహిత ఫలములను, అవరున్ధీరన్=పొందుదురు. సుత్రామ్ణే=బాగుగ పాలించువాఁడగు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశకపాలమ్=ఏకాదశ కపాల సంస్కృత పురోడాశమును, అంహోముచే=పాపమునుండి విడిపించువాఁడగు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ప్రతినిర్వపతి=ప్రతినిర్వాపము చేయవలెను. ఏషః=ప్రతినిర్వాపము చేసిన ఈ యజమానుఁడు, ఆశిషః=ఆశీస్సులను (తద్విహిత ఫలములను), అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణము విధించిన పండ్రెండు హవిస్సులను అనుబ్రాహ్మణము (16 వ మంత్రము) ప్రశంసించినది. పిమ్మట ''ఇన్ద్రాయ సుత్రామ్ణే'' ఇత్యాది ముఖ్యబ్రాహ్మణము ఆ ద్వాదశ హవిస్సుల కనంతరము యజ్ఞకర్త స్వగృహమునందు సుత్రాముఁడైన ఇంద్రునకు, అంహోముక్ అయిన ఇంద్రునకును ఏకాదశ కపాలపురోడాశరూపమైన హవిర్ద్రవ్యమును నిర్వాపము చేయవలెనని చెప్పినది. ఆ ప్రతి నిర్వాపమును ఈ అనుబ్రాహ్మణము ప్రశంసించుచున్నది. రత్నులనఁగా బ్రాహ్మణ రాజన్య మహిష్యాదులు. హవిర్ద్రవ్యమును ప్రతినిర్వాపము చేయనిచో తద్విహిత ఫలములను బ్రాహ్మణ రాజన్యాదులు పొందుదురు. కనుక ముఖ్యబ్రాహ్మణోక్త విధముగ హవిర్ద్రవ్యమును సుత్రామ విశేషణ విశిష్టుడును, అంహోముగ్విశేషణ విశిష్టుడునగు ఇంద్రుని కొఱకు ప్రతినిర్వాపము చేయవలెను. అప్పుడు యజమానుఁడు తత్ఫలములను తప్పక పొందును.

18. మంత్రము : **అయం నో రాజా వృత్రహా రాజా భూత్వా వృత్రం వధ్యాదిత్యాహ। ఆశిష మేవైతా మాశాస్తే।**

అర్థము : ''అయం నో రాజా వృత్రహా రాజా భూత్వా వృత్రం వధ్యాత్'' ఇతి ఆహ='రాజసూయకర్తయగు ఈ మా రాజా శత్రువధ కముఁడగు రాజు అయి శత్రువును వధించుఁగాక' అని ముఖ్య బ్రాహ్మణము (శ్రుతి) చెప్పినది. ఏతామ్=దీనిని, ఆశిషమేవ=ఆశీస్సునుగానే, ఆశాస్తే=యజమానుఁడు తలఁచుచున్నాఁడు.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణమునందలి 'వధ్యాత్' అను పదము ఆశీరర్థకమని యీ అనుబ్రాహ్మణము తెలియఁజేయుచున్నది. తాత్పర్యము స్పష్టము.

19. మంత్రము : **మైత్రాబార్హస్పత్యం భవతి। శ్వేతాయై శ్వేతవత్సాయై దుగ్ధే (ఏ)। బార్హస్పత్యే మైత్రమపి దధాతి। బ్రహ్మ వైవాస్మై క్షత్రం చ సమీచీ దధాతి। అథో బ్రహ్మన్నేవ క్షత్రం ప్రతిష్ఠాపయతి।**

అర్థము : శ్వేతవత్సాయై=తెల్లని దూడ గల, శ్వేతాయై=తెల్లని ఆవుయొక్క, దుగ్ధే=పాలయందు, మైత్రాబార్హస్పత్యం=మిత్రదేవతాకమును, బృహస్పతి దేవతాకమునైన చరు హవిస్సు, భవతి=అగుచున్నది. బార్హస్పత్యే=బృహస్పతి దేవతాక చరు హవిష్పాత్రమునందు, మైత్రమ్=మిత్ర దేవతాక చరు హవిష్పాత్రమును, అపిదధాతి=కప్పవలెను (తిరోధానము చేయవలెను.) తదా=అప్పుడు, అస్మై=ఈ యజమానునికొఱకు, బ్రహ్మ చ=బృహస్పతి రూపమైన బ్రాహ్మణ జాతియు, క్షత్రం చ=మిత్ర రూపమైన క్షత్రియ జాతియు, సమీచీ భవతి=బాగుగ సంపాదింపఁబడిన దగుచున్నది. అథో=మఱియు, బ్రహ్మన్నేవ=ఆధార భూత బ్రాహ్మణునియందు, క్షత్రమ్=క్షత్రియ జాతిని, ప్రతిష్ఠాపయతి=ఆధేయముగ ప్రతిష్ఠింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : అభిషేచనీయ నామక సోమయాగమునకు అంగమైన దీక్షణీయేష్టిని ముఖ్యబ్రాహ్మణము ''మైత్రాబార్హస్పత్యం భవతి'' ఇత్యాదికమునే విధించినది. ఈ అనుబ్రాహ్మణము ఆ విధిని అనువదించుచు రెండు హవిష్పాత్రములకు సంసర్గమును (కలయికను) విధించుచున్నది. తెల్లని దూడ గల తెల్లని ఆవుయొక్క పాలయందు మిత్ర దేవతాకము, బృహస్పతి దేవతాకమునైన చరు హవిస్సు కావలెనని ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. అనఁగా బృహస్పతి దేవతాకమైన చరు హవిష్పాత్రము ఒకటియు, మిత్ర దేవతాకమైన చరు హవిష్పాత్రము మఱొకటియుఁ గలవు. అగ్నియందు బృహస్పతి చరు హవిష్పాత్రమును ఆధారముగ ఉంచి దానిపైని మిత్ర దేవతాక చరు హవిష్పాత్రమును ఆధేయముగ నుంచవలెనని యీ శ్రుతి చెప్పుచున్నది. ఇట్లు చేయుటవలన బృహస్పతి రూప బ్రాహ్మణ జాతియు, మిత్ర రూప క్షత్రియ జాతియు ఈ రాజసూయ యాగకర్తకై బాగుగ సంపాదింపఁబడిన వగును. మఱియు అధ్వర్యుఁడు ఆధారభూత బ్రాహ్మణునియందే క్షత్రియ జాతిని ఆధేయముగ ప్రతిష్ఠింపఁజేసినవాఁ డగును.

20. మంత్రము : **బార్హస్పత్యేన పూర్వేణ ప్రచరతి। ముఖత ఏవాస్మై బ్రహ్మ సగ్ంశ్యతి। అథో బ్రహ్మన్నేవ క్షత్ర మన్వారమ్భయతి।**

అర్థము : పూర్వేణ=ప్రథమమైన (ప్రథమమున), బార్హస్పత్యేన ప్రచరతి=బృహస్పతి దేవతాక చరు హవిస్సుతో అనుష్ఠించవలెను. అస్మై=ఈ యాగకర్తకొఱకు, ముఖతః ఏవ=ముఖమునందే, బ్రహ్మ=బ్రహ్మ తేజము, సంశ్యతి=బాగుగ నెలకొనిన దగుచున్నది. అథో=మఱియు, బ్రహ్మన్నేవ=బ్రాహ్మణునియందే, క్షత్రమ్=క్షత్రియ ధర్మమును, అన్వారమ్భయతి=అన్వారంభము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : పాశక్రమములచే అనంతర ప్రాప్తమైన బార్హస్పత్య చరుహవిరనుష్ఠానమును అపవదించుటకై ఈ అనుబ్రాహ్మణము బార్హస్పత్య హవిస్సునకు పూర్వానుష్ఠేయమును విధించుచున్నది. తాత్పర్యము స్పష్టము.

21. మంత్రము : **స్వయంకృతా వేదిర్భవతి। స్వయందినం బర్హిః। స్వయంకృత ఇధ్మః। అనభిజితస్యాభిజిత్యై। తస్మాద్రాజ్ఞా మరణ్య మభిజితమ్।**

అర్థము : వేదిః=వేది, స్వయంకృతా=స్వయంసిద్ధము, భవతి=అగుచున్నది. బర్హిః=బర్హిస్సు, స్వయందినమ్=స్వయందినము, భవతి=అగుచున్నది. ఇధ్మః=ఇధ్మము, స్వయంకృతః=స్వయంకృతము, భవతి. ఏతత్=ఇది, అనభిజితస్య=జయింపఁబడనిదానియొక్క, అభిజిత్యై=సర్వతో జయమునకై, భవతి. తస్మాత్=ఆ కారణమువలన, రాజ్ఞామ్=రాజులకు, అరణ్యమ్=అరణ్యము, అభిజితమ్=యుద్ధప్రయాసము లేకుండ స్వాధీనము (జయింపఁబడినది), భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇవట శ్రుతి స్వయం శబ్దముల తాత్పర్యమును చెప్పుచున్నది. రాజసూయ యాగమందలి దీక్షణీయేష్టియందు వేది స్వయంకృతయై అనఁగా శాస్త్రీయోద్ధననాది రహితయై యుండవలెను. బర్హిస్సు సమంత్రక శాస్త్రీయచ్ఛేదనము లేకుండనే ఖండితమై (స్వయందినము) యుండవలెను. ఇధ్మము శాస్త్రీయ సంపాదనము లేకుండనే నిష్పన్నమై (స్వయంకృతమై) యుండవలెను. పూర్వము యుద్ధప్రయాసముచేత జయింపఁబడని దేశ మంతయు ఈ స్వయంకృతాదులైన వేద్యాదులచే అభిజిత మగును. కావున లోకమునందు కూడ అరణ్యము యుద్ధప్రయాసము లేకుండనే రాజులకు అభిజితముగాఁ (స్వాధీన మైనదిగాఁ) గనఁబడుచున్నది.

22. మంత్రము : **సైవ శ్వేతా శ్వేతవత్సా దక్షిణా సమ్యద్ధ్యై (ఏ)।**

రత్నిత్వాయ సమృద్ధ్యై పష్ఠాహి దక్షిణా సమృద్ధ్యై గ్రామ్యో గృహే భాగదుఘస్య గృహే భవతి దుగ్ధే కభిజిత్యై ద్వే చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే సప్తమ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥ 3 ॥

అర్థము : శ్వేతవత్సా=తెల్లని దూడ కలిగిన, సైవ శ్వేతా=ఆ తెల్లని ఆవే, దక్షిణా=పూర్వోక్త దీక్షణీయేష్టియందు దక్షిణగా ఈయఁదగినది. ఇయమ్=ఈ దక్షిణ, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణము దీక్షణీయేష్టియందు విధించిన దక్షిణను ఈ అనుబ్రాహ్మణము ప్రశంసించుచున్నది. దీక్షణీయేష్టియందు తెల్లని దూడ గల తెల్లని ఆవుయొక్క పాలయందు నిష్పన్నమైన చరుహవిస్సును ప్రయోగించవలెనని ముఖ్యబ్రాహ్మణము చెప్పుచు, అట్టి తెల్లని దూడ గల తెల్లని గోవునే దక్షిణగా నీయవలెనని చెప్పినది. అట్టి శ్వేత గో దక్షిణ సమృద్ధి హేతువగునని ఈ అనుబ్రాహ్మణము ప్రశంసించినది.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే సప్తమ ప్రపాఠకే

చతుర్థోఽనువాకః

1. మంత్రము : దేవసువా మేతానీ హవీగ్ంషి భవన్తి । ఏతావన్తో వై దేవానాగ్ం సవాः । త ఏవాస్మై సవాన్ప్రయచ్ఛన్తి । త ఏనగ్ం సువన్తే। అగ్నిరేవైనం గృహపతీనాగ్ం సువతే । సోమో వనస్పతీనామ్ । రుద్రः పశూనామ్ । బృహస్పతిర్వాచామ్ । ఇన్ద్రో జ్యేష్ఠానామ్। మిత్రः సత్యానామ్ (౧) । వరుణో ధర్మపతీనామ్ । ఏతదేవ సర్వం భవతి ।

వేదార్థదీపిక

అవతారిక : తృతీయానువాకమునందు రత్నిహవిస్సులు చెప్పఁబడినవి. అభిషేచనీయ నామక సోమయాగ గతమైన అగ్నీషోమీయ పశుపురోడాశమున కనంతరము నిర్వాహ్యములైన దేవసూ హవిస్సులు ముఖ్యబ్రాహ్మణమునందు ''అగ్నయే గృహపతయే పురోడాశమ్'' ఇత్యాదికముచే విధించఁబడినవి. ఆ విధులందు శ్రూయమాణ దేవతల ప్రశంసాదులు ఈ చతుర్థానువాకమునందు వివరించఁబడుచున్నవి. ముఖ్యబ్రాహ్మణమునందుఁగల ''సవితా త్వా ప్రసవానామ్'' అను మంత్రమునందు యజమానుని 'రాజా' అను సంజ్ఞచే గుర్తించునట్టి అగ్న్యాది దేవతలు దేవసూ అనఁబడుదురు.

అర్థము : ఏతానిహవీంషి=''అగ్నయే గృహపతయే పురోడాశమష్టాకపాలం నిర్వపతి'' ఇత్యాదికముచే విధించఁబడిన హవిస్సులు, దేవానామ్=దేవతలకు సంబంధించినవి, భవన్తి=అగుచున్నవి. దేవానామ్=దేవతలలో, సవాः=అభ్యనుజ్ఞాతలు, ఏతావన్తः వై=ఈ మాత్రపువారే. తే ఏవ=అభ్యనుజ్ఞాతలైన ఆ అగ్న్యాదులే, అస్మై=ఈ యజమానునికొఱకు, సవాన్=అభ్యనుజ్ఞలను, ప్రయచ్ఛన్తి=ప్రకర్షముగ నిచ్చుచున్నారు. తే=ఆ అగ్న్యాదులు, ఏనమ్=ఈ యజమానుని, సువన్తే=ఈశ్వరుఁడగువిధముగ గుర్తించుచున్నారు. తత్ర=ఆదేవతలలో, అగ్నిరేవ=అగ్నియే, ఏనమ్=ఈయజమానుని, గృహపతీనామ్=గృహపతులకు, సువతే=ఈశ్వరునిగా గుర్తించుచున్నాడు. వనస్పతీనామ్=వనస్పతులకు, సోమः=సోముఁడు, సువతే. పశూనామ్=పశువులకు, రుద్రः=రుద్రుఁడు, సువతే. వాచామ్=వాక్కులకు, బృహస్పతిः=బృహస్పతి, సువతే. జ్యేష్ఠానామ్=జ్యేష్ఠులకు, ఇన్ద్రः=ఇంద్రుఁడు, సువతే. సత్యానామ్=సత్యములకు, మిత్రः= మిత్రదేవుఁడు, సువతే. ధర్మపతీనామ్=ధర్మపతులకు, వరుణः=వరుణుఁడు, సువతే. ఏతదేవ=గృహపత్న్యాది ధర్మపత్యంతములకు అపేక్షితమైన ఈ స్వామిత్వమే, సర్వమ్=సర్వైశ్వర్యము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : పూర్వోక్త హవిర్విధులందు శ్రూయమాణ లగుచున్న దేవతలను ఆ శ్రుతి ప్రశంసించుచున్నది. దేవः-భావిన్యా రాజేతి సంజ్ఞయా యజమానः. తం దేవం సువన్తే=అనుజానన్తీతి అగ్న్యాదయः దేవసువः ఇత్యర్థः. ఇచట దేవశబ్దము చెప్పఁబడఁబోవు రాజ సంజ్ఞచే యజమానార్థకము. ఆ దేవుని (యజమానుని) గుర్తించుచున్నారు (అనుజానన్తి)కనుక దేవసూ అనఁగా ''సవితా త్వా ప్రసవానాగ్ం సువతా మగ్ని ర్గృహపతీనామ్'' అనుమంత్రమునందు చెప్పఁబడిన అగ్న్యాది దేవతలని యర్థము. ''అగ్నయే గృహపతయే'' ఇత్యాదులైన ఉత్పత్తివిధులచే విహితములైన ఎనిమిది హవిస్సుల దేవతలకు సంబంధించినవి.

హవిరుత్పత్తి విధివాక్యములందు ఎంతమంది అగ్న్యాది దేవతలు శ్రూయమాణ లగుచున్నారో, వీరే దేవతలతో యజమానునకు అభ్యనుజ్ఞ నిచ్చువారు. కనుక ఆ అగ్న్యాది దేవతలే ఈ యజమానునకు స్వోచితములైన బళ్వాద్యైశ్వర్య విశేషములు నొసఁగుచున్నారు. ఆ అగ్న్యాదులు ఈ యజమానుని స్వామి యగువిధముగ అనుజ్ఞ నొసఁగుచున్నారు.

ఆ దేవతలలో అగ్ని ఈ యజమానుని గృహపతులకు స్వామినిగా గుర్తించుచున్నాఁడు (అనుజ్ఞ నిచ్చుచున్నాఁడు). వనస్పతులకు స్వామినిగా సోముఁడును, పశువులకు స్వామినిగా రుద్రుఁడును, సత్యప్రసవములకు సవితయు, వాక్కులకు స్వామినిగా బృహస్పతియు, జ్యేష్ఠులకు స్వామినిగా ఇంద్రుఁడును, సత్యములకు స్వామినిగా మిత్రదేవుఁడును, ధర్మపతులకు స్వామినిగా వరుణుఁడును యజమానునకు అనుజ్ఞ నిచ్చుచున్నారు.లోకమునందు సర్వులును అపేక్షించునట్టి యీ స్వామిత్వమే సర్వైశ్వర్యము.

2. మంత్రము : సవితా త్వా ప్రసవానాగ్ం సువతామితి హస్తం గృహ్ణాతి ప్రసూత్యై ।

అర్థము : 'సవితా త్వా ప్రసవానాగ్ం సువతామ్' ఇతి = 'ఓ యజమానుఁడా! సవిత్రాది దేవతలు సత్యప్రసవాదులకు నిన్ను స్వామినిగా గుర్తింతురుగాక' అను మంత్రముచే, ప్రసూత్యై=ప్రేరణముకొఱకు, (బ్రహ్మా=బ్రహ్మయను ఋత్విజుఁడు, యజమానస్య=యజమానునియొక్క,) హస్తమ్=హస్తమును, గృహ్ణాతి=పట్టుకొనవలెను.

తాత్పర్యము : సవితా అను పదము అగ్న్యాదులకు ఉపలక్షకము. స్వ ధ్వత్యులను గూర్చి ఐశ్వర్యము నిమిత్తము ఇచ్ఛనట్టి అభ్యనుజ్ఞలు ప్రసవములు అమోఘమములైన ఆ ప్రసవములు సత్యప్రసవములని యర్థము. ముఖ్యబ్రాహ్మణములోని ''సవితా ప్రసవానాగ్ం సువతామ్'' అను మంత్రమును పఠించుచు బ్రహ్మ యనుఋత్విజుఁడు యజమాన హస్తమును పట్టుకొనవలెను. ఈ ప్రక్రియ ప్రేరణకొఱ కగును.

3. మంత్రము : యే దేవా దేవసువः స్థేత్యాహ। యథా యజురేవైతత్ । మహతే క్షత్రాయ మహత ఆధిపత్యాయ మహతే జానరాజ్యాయేత్యాహ। ఆశిష మేవైతా మాశాస్తే ।

అర్థము : ''యే దేవాः దేవసువः స్థ'' ఇతి ఆహ='ఓ అగ్న్యాది దేవతలారా! ఏ మీరు యజమాన ప్రేరకులుగా ఉంటున్నారో'', అని ''సవితా త్వా ప్రసవానామ్'' అను మంత్రమయొక్క మధ్యభాగము చెప్పినది. ఏతత్=ఇది, యథాయజురేవ=స్పష్టార్థకమే. ''మహతే క్షత్రాయ మహత ఆధిపత్యాయ మహతే జానరాజ్యాయ'' ఇతి ఆహ='ప్రేరకులైన ఏ అగ్న్యాది దేవతలారా! ఈ యజమానుని, ఇతని కుమారుని, ఇతని పౌత్రుని సాటిలేని క్షత్రియ కులముకొఱకు, అప్రతిహత నియమన సామర్థ్యముకొఱకు, మహాసార్వభౌమత్వముకొఱకును గుర్తింతురు గాక' అని ''సవితా త్వా ప్రసవానామ్'' అను మంత్రమయొక్క చరమ భాగము చెప్పినది. ఏతామ్=దీనిని, ఆశిషమేవ ఆశీస్సునుగానే, ఆశాస్తే=యజమానుఁడు కోరుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ శ్రుతి పై మంత్రములోని మధ్యమ భాగము స్పష్టార్థకమని, చరమ భాగము ఆశీः పరమని తెలియఁజేసినది. శేషము స్పష్టము.

4. మంత్రము : ఏష వో భరతా రాజా సోమో ఽస్మాకం బ్రాహ్మణానాగ్ం రాజేత్యాహ। తస్మా త్సోమరాజానో బ్రాహ్మణాः ।

అర్థము : ''ఏష వో భరతా రాజా సోమో ఽస్మాకం బ్రాహ్మణానాం రాజా'' ఇతి ఆహ='ఓ రాజన్య వైశ్యాది ధనికులారా! ఈ యజమానుఁడు మీకు రాజు. బ్రాహ్మణులైన మాకు ఉత్తమ దేవుఁడు రాజు' అని ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. తస్మాత్=బ్రహ్మయైన ఋత్విజుఁడు స్వకీయ రాజును విభజించి నిర్దేశించుటవలన, బ్రాహ్మణాः=బ్రాహ్మణులు, సోమరాజానः=ఉత్తమ దేవుఁడు రాజుగాఁ గలవారుగా, భవన్తి=అగుచున్నారు.

తాత్పర్యము : రాజన్య వైశ్యాది ధనికులకు ఈ రాజసూయయాగ కర్తయగు యజమానుఁడు రాజని, బ్రాహ్మణులకు ఉత్తమ దేవుఁడు రాజనియు బ్రహ్మయైన ఋత్విజుఁడు విభజించుటవలన బ్రాహ్మణులు ఉత్తమ దేవుఁడు రాజుగాఁ గలిగియున్నారు. అనఁగా లోకమునందుఁ గూడ అగ్నిష్టోమాది యాగములందు సోమునే రాజశబ్దోపేతములైన ''సోమ రాజన్నేహ్యవరోహ'' ఇత్యాది మంత్రములచే ఉపచరించుచున్నారు.

5. మంత్రము : ప్రతి త్యన్నామ రాజ్య మధాయీత్యాహ(౨) । రాజ్యమేవాస్మి న్ప్రతిదధాతి । స్యాం తనువం వరుణో అశ్నైదిత్యాహ। వరుణసవ మేవావరున్ధే । శుచే ర్మిత్రస్య వ్రత్యా అభూమేత్యాహ। శుచిమేవైనం వ్రత్యం కరోతి । అమన్మహి మహత ఋతస్య నామేత్యాహ। మనుత ఏవైనమ్ । సర్వే వ్రాతా వరుణస్యాభూవన్నిత్యాహ సర్వవ్రాత మేవైనం కరోతి । వి మిత్ర ఏషైరరాతి మతారీదిత్యాహ(౩) । అరాతిమేవైనం తారయతి । అసూషుదన్త యజ్ఞియా ఋతేనేత్యాహ। స్వదయత్యేవైనమ్। వ్యు త్రితో జరిమాణం న ఆనడిత్యాహ। ఆయురేవాస్మి న్ధధాతి ।

అర్థము : ''ప్రతి త్యన్నామ రాజ్య మధాయి'' ఇతి ఆహ = 'పూర్వము చెప్పఁబడిన సార్వభౌమత్వాధికారముతోఁ గూడిన ఆ జానరాజ్యము యజమానున కవసరమగు విధముగ వరుణునిచే ప్రతిష్ఠింపఁబడినది' అని ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. (అనేన = ఈ చెప్పుటచే,) రాజ్యమేవ = రాజ్యమునే, అస్మిన్ = ఈ యజమానునియందు, ప్రతిదధాతి = వరుణుడు ప్రతిష్ఠించుచున్నవాఁ డగుచున్నాఁడు. ''స్యాం తనువం వరుణో అశ్నైత్'' ఇతి ఆహ = 'వరుణుఁడు యజమానునకు ఆ యా విషయములలో స్వామిత్వమునై అభ్యనుజ్ఞ నిచ్చిన శరీరము నాశ్రయించెను' అని ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. (అనేన = దీనిచే, యజమానః = యజమానుఁడు,) వరుణసవమేవ = వరుణునియొక్క అజ్ఞనే, అవరున్ధే = పొందినవాఁ డగుచున్నాఁడు. (వరుణునివలె అగ్న్యాదులు కూడ యజమానునకు తత్తద్విషయములలో అభ్యనుజ్ఞనిచ్చిన తమ తమ శరీరముల నాశ్రయించిరని దీనిచే ఉపలక్షిత మగుచున్నది.)

''శుచే ర్మిత్రస్య వ్రత్యా అభూమ'' ఇతి ఆహ = 'మేము కూడ పరిశుద్ధుఁడగు మిత్రదేవుని (సూర్యుని) అనుజ్ఞచే కర్మయోగ్యులమైతిమి' అని ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. (ఇచటఁ గూడ మిత్ర శబ్దము అగ్న్యాదులకు ఉపలక్షకము.) అనేన = దీనిచే, శుచిమ్ ఏవ = శుచియే అయిన, ఏనమ్ = ఈ యజమానుని, వ్రత్యమ్ = వ్రతయోగ్యునిగా, కరోతి = మిత్రదేవుఁడు చేయుచున్నవాఁ డగుచున్నాడు. ''అమన్మహి మహత ఋతస్య నామ'' ఇతి ఆహ = 'కనుకనే అగ్న్యాదుల అనుజ్ఞను పొందిన మేము రాజసూయ కర్మను చేసితి మనెడి గొప్ప యజ్ఞముయొక్క పేరును సర్వదా తలఁచుచున్నాము' అని ముఖ్యబ్రాహ్మణము చెప్పుటచే, ఏనమ్ = ఈ రాజసూయమును, మనుతే ఏవ = మఱల మఱల చేయుటకై యజమానుఁడు ఇచ్ఛయించుచున్నవాఁడే యగుచున్నాఁడు.

''సర్వే వ్రాతా వరుణస్యాభూవన్'' ఇతి ఆహ = 'ఋత్విజు లందఱు వరుణుని యనుజ్ఞచే కర్మయోగ్యులైరి' అని ముఖ్య బ్రాహ్మణము చెప్పుటచే, ఏనమ్ = ఈ యజమానుని, (వరుణః = వరుణుఁడు,) సర్వవ్రాతమ్ = వ్రతయోగ్యులైన అధ్వర్యు ప్రభృతు లందఱు కలవానినిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు. ''వి మిత్ర ఏషైరరాతి మతారీత్'' ఇతి ఆహ = 'మిత్రదేవుఁడును తన యాగమనములచే మేము శత్రువు నతిక్రమించిన విధముగఁ జేసెను' అని ముఖ్యబ్రాహ్మణము చెప్పుటచే, మిత్రః = మిత్రదేవుఁడు, ఏనమ్ = ఈ యజమానుని, అరాతిం తారయత్యేవ = వైర్యతిక్రమమును చేయించినవాఁడే యగుచున్నాఁడు. ''అసూషుదన్త యజ్ఞియా ఋతేన'' ఇతి ఆహ = 'ఋత్విజులు కూడ యజ్ఞముచే మమ్ము రక్షించిరి' అని ముఖ్యబ్రాహ్మణము చెప్పుటచే, (మిత్రః = మిత్రదేవుఁడు,) ఏనమ్ = ఈ యజ్ఞమును, స్వదయత్యేవ = స్వాదువుగానే చేసినవాఁ డగుచున్నాఁడు. (నిర్విఘ్నముగ పాలించుచున్నవాఁ డగుచున్నాఁడు.) ''వ్యు త్రితో జరిమాణం న ఆనట్'' ఇతి ఆహ = 'బ్రాహ్మణాది వర్ణత్రయముచే విస్తరింపఁజేయఁబడిన అగ్ని మా ముసలితనమునొందిన శరీరశైథిల్యము (శరీర సంధులు సడలుట)ను విశేషముగ పోఁగొట్టి అయువును కల్పించినాఁడు' అని ముఖ్య బ్రాహ్మణము చెప్పుటచే, అగ్నిః = అగ్ని, అస్మిన్ = ఈ యజమానునియందు, అయురేవ = అయువునే, దధాతి = స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ అనుబ్రాహ్మణము ''ప్రతి త్యన్నామ రాజ్యమ్'' ఇత్యాది మంత్రములోని ప్రతి పాదమును వ్యాఖ్యానించినది. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది.

6. మంత్రము : ద్వ్యాభ్యాం విమృష్టే । ద్విపాద్యజమానః ప్రతిష్ఠిత్యై ।

అర్థము : ద్వ్యాభ్యామ్ = ''ప్రతి త్యన్నామ రాజ్య మధాయి'' అను వరుణ దేవతాకములైన రెండు ఋక్కులచే, (ఋక్కులను పఠించుచు), విమృష్టే = యజమానుఁడు ముఖమును కడుగుకొనవలెను. యజమానః = యజమానుఁడు, ద్విపాత్ = రెండు పాదములు కలవాఁడు. ఏతత్ = ద్విపాదుఁడైన యజమానుఁడు రెండు ఋక్కులను పఠించుచు ముఖమును కడుగుకొనుట అను ఇది, ప్రతిష్ఠిత్యై = ప్రతిష్ఠకొఱకు (బాగుగ నిలఁబడుటకై) భవతి = అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి యజమానునకు ముఖమార్జనమును విధించినది. శేషము స్పష్టము.

7. మంత్రము : అగ్నీషోమీయస్య చైకాదశకపాలస్య దేవసువాం చ హవిషా మగ్నయే స్విష్టకృతే సమవద్యతి । దేవతాభి రేవైన ముభయతః పరిగృహ్ణాతి ।

అర్థము : ఏకాదశకపాలస్య = ఏకాదశ కపాల సంస్కృత పురోడాశముకల, అగ్నీషోమీయస్య చ = అగ్నీషోములు దేవతలుగాఁగల అగ్నీషోమీయ ప్రకృతియొక్కయు, దేవసువాం చ = యజమానుని రాజుగా గుర్తించిన అగ్న్యాది దేవతలయొక్కయు, హవిషామ్ = హవిస్సులను, స్విష్టకృతే అగ్నయే = స్విష్టకృదగ్నికొఱకు, సమవద్యతి = బాగుగ అవదానము చేయవలెను. ఏషః = ఈ అవదానము చేసిన యజమానుఁడు, దేవతాభిః ఏవ = అగ్నీషోములు, అగ్న్యాదులునైన దేవతలచేతనే, ఏనమ్ = ఈ యజ్ఞమును, ఉభయతః = రెండు చోటులందు, పరిగృహ్ణాతి = పరిగ్రహించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పురోభాగమున నిర్వాప్యమైన హవిస్సునకు అనునిర్వాప్య హవిస్సులతో కూడిన స్విష్టకృదవదానమును విధించుచున్నది. ఒకచోట అగ్నీషోములు దేవతలు. మఱియొకచోట అగ్న్యాది దేవతలు కలరు. కనుక రెండు చోటులందును దేవతలచేతనే యజ్ఞపరిగ్రహమని యర్థము.

8. మంత్రము : విష్ణుక్రమా న్క్రమతే । విష్ణురేవ భూత్వేమాల్లోకా నభిజయతి (౪) ।

సత్యాన మధాయీత్యాహాతారీదిత్యాహ క్రమత ఏకం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే సప్తమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

అర్థము : విష్ణుక్రమాన్ క్రమతే = యజమానుఁడు విష్ణు పాదవిన్యాసములవంటి పాద విన్యాసములను చేయవలెను (మూఁడు అడుగులు వేయవలెను = నడవవలెనని యర్థము). (ఏభిః = ఈ పాదవిన్యాసములచేత, యజమానః = యజమానుఁడు,) విష్ణురేవ = విష్ణువే, భూత్వా = అయి, ఇమాన్ లోకాన్ = ఈ భూరాది లోకములను, అభిజయతి = అంతటను జయించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : యజమానుఁడు ''విష్ణోఃక్రమోఽసి'' అను ముఖ్యబ్రాహ్మణమునందలి మంత్రమును పఠించుచు మూఁడు విష్ణు పాద విన్యాసములవంటి పాద విన్యాసములను చేయుచు ప్రౌఢ్యముగ నడవవలెను. నడచునపుడు చేయు నడుగులు విష్ణుపాద విన్యాసములుగా వర్ణించఁబడినవి. ఈ విధముగ మూఁడు అడుగులు నడచిన యజమానుఁడు ముల్లోకములను జయించును.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే సప్తమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః

1. మంత్రము : అర్ధేతఃస్థేతి జుహోతి । అహుత్వైవైనా నిష్క్రీయ గృహ్ణాతి । అథో హవిష్కృతానామేవాభిఘ్నతాం గృహ్ణాతి ।

వేదార్థదీపిక

అవతారిక : చతుర్థానువాకమునందు ముఖ్యబ్రాహ్మణమునందు ఆమ్నాతములైన దేవసూ హవిర్మంత్రములకు బ్రాహ్మణము చెప్పఁబడినది. ఈ పంచమానువాకమునందు ముఖ్యబ్రాహ్మణామ్నాతములైన రాజసూయ విషయాభిషేకార్థ జల విషయి మంత్రములకు బ్రాహ్మణము చెప్పఁబడుచున్నది.

అర్థము : ''అర్ధేతఃస్థ'' ఇతి='అర్ధేతఃస్థ' ఇత్యాది మంత్రముచే, జుహోతి=రాజసూయ యాగకర్త సరస్వత్యాది నదుల జలము లందు అజ్యముతో హోమము చేయవలెను. అహుత్వైవ=ఈ అజ్యాహుతిచేతనే, ఏనాఃఈ సరస్వత్యాది నదీగతములైన జలములను, నిష్క్రీయ=నిశ్శేషముగ క్రయము చేసి(కొని), గృహ్ణాతి=ఈ సరస్వత్యాది నదీ జలములను యజమానుఁడు గ్రహించినవాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, హవిష్కృతానామేవ=హవీరూపములుగాఁ జేయఁబడినవియునగు జలములను, గృహ్ణాతి=గ్రహించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : రాజసూయ యాగకర్తపట్టాభిషేకమునకు అవసరములైన జలములను సరస్వత్యాది నదులనుండి కొని తీసికొనిరావలెను. అందుకై ఆ సరస్వత్యాది నదులందు ఆజ్యముతో యజమానుఁడు హోమము చేయవలెను. ఈ అజ్యాహుతిచేతనే యాగకర్త నదీజలములను నిశ్శేషముగ క్రయము చేసినవాఁ డగును. మఱియు ఆ నదీజలములు అహుతిచేతనే హవీరూపత్వమును పొందించినఁబడిన వగుటయే గాక, ఆజ్యహోమము అభిఘారణ రూప మగుటవలన ఆ హవిష్కృతములైన ఉదకములు అభిఘారము చేయఁబడినవి కూడ నగుచున్నవి.ఇచట హోమము విధించఁబడినది. అర్ధేతఃస్థేత్యాది మంత్రములు పదునైదును సంహితలోని ప్రథమకాండముయొక్క అష్టమ ప్రపాఠకములోని వీతాదశానువాకములో ఆమ్నాతము లైనవి.

2. మంత్రము : వహన్తీనాం గృహ్ణాతి ఏతా వా అపాగ్ం రాష్ట్రమ్ । రాష్ట్రమేవాస్మై గృహ్ణాతి । అథో శ్రియమేవైన మభివహన్తి ।

అర్థము : వహన్తీనామ్=ప్రవహించుచున్న నదీ జలములను, గృహ్ణాతి=అధ్వర్యుడు గ్రహించవలెను. వీతాఃవై=ఈ ప్రవహించుచున్ని ఉదకములే, అపాం రాష్ట్రమ్=ఉదకముల రాష్ట్రము. అస్మై=ఈ యజమానునికొఱకు, రాష్ట్రమేవ=రాష్ట్రమునే, గృహ్ణాతి=గ్రహించినవాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, శ్రియమేవ=సంపదనే, ఏనమ్=ఈ యజమానునిఁ గూర్చి, వహన్తి=నదులు ప్రవహించుచున్న వగుచున్నవి.

తాత్పర్యము : రాజసూయ యాగకర్తై అధ్వర్యవమును వహించుచున్న అధ్వర్యుఁడు సరస్వతి నదియందుఁగాని ఇతర నదియందుఁగాని ప్రవహించుచున్న జలములనుండి ఉదకములను గ్రహించవలెను. ఈ ప్రవహించుచున్న జలముచే కుల్యా (కాలువ) రూపమున బహువిధ సస్యోపకారకము లగుటవలన ఉదకములకు రాష్ట్రము. అట్టి ఉదకములను గ్రహించుటచే యజమానునిమిత్తము రాష్ట్రము చేయఁబడిన దగుచున్నది. మఱియు ఈ యజమానునిఁ గూర్చి నదులు సంయుక్తములై వహించుచున్న వగుచున్నవి. హోమానంతరము ఈ మంత్రముచే ఉదక గ్రహణమును విధించినది.

3. మంత్రము : అపాం పతిరసీత్యాహ । మిథునమేవాకః ।

అర్థము : 'అపాం పతిరసి' ఇతి ఆహ='ఓ సముద్రుఁడా! నీవు ఉదకములకు పతి వగుచున్నా'వని ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. మిథునమేవ=స్త్రీ పురుషుల జంటనే, అకఃచేసిన ట్లాయెను.

తాత్పర్యము : మంత్రమునందు స్త్రీలింగ పులింగముల అభిప్రాయమును ఈ శ్రుతి చూపించుచున్నది. ''అపాం పతిఃఁ'' అని మంత్రము స్త్రీలింగ పులింగములను నిర్దేశించుటచే మిథునమును చేసినట్లైనది.

4. మంత్రము : వృషాకప్యూర్మిరిత్యాహ(ం) । ఊర్మిమన్తమేవైనం కరోతి ।

అర్థము : ''వృషాకప్యూర్మిఃఁ'' ఇతి ఆహ='వక్రముగా యుద్ధము చేయుచున్న ఓ జల తరంగమా! నీవు సేచక మగుచున్నా'వని ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. ఏనమ్=ఈ యజమానుని, ఊర్మిమన్తమేవ=జలసమృద్ధి కలవానినిగానే, కరోతి=శ్రుతి చేయుచున్న దగుచున్నది. లేదా, 'వృషాకప్యూర్మిఃఁ' అని చెప్పిన అధ్వర్యుఁడు ఈ యజమానుని ఊర్మిమంతుని చేసినవాఁ డగుచున్నాఁడు. వక్ష్యమాణ మంత్రములందుఁగూడ అధ్వర్యుడనియే గ్రహించవలెను. ఈ అనుబ్రాహ్మణము యజమానునకు సస్యాభివృద్ధిని జల సంపత్తిని చూపించినది.

తాత్పర్యము : స్పష్టము.

5. మంత్రము : వృషసేనోకసీత్యాహ । సేనామేవాస్య పగ్ంశ్యతి ।

అర్థము : ''వృషసేనోకసీతి'' ఆహ=అనుకూలముగా శీఘ్రముగఁ బోవుచు యుద్ధము చేయుచున్న ఓ జలతరంగమా! నీవు సేచన క్షమమైన జలరాశి రూప సేన వగుచున్నావని ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడనెను. అస్య=ఈ యజమానునకు, సేనామేవ=సేననే, సంశ్యతి=బాగుగ చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి యజమానునకు స్వాధీన సేనాయుక్తత్వమును చూపించుచున్నది. శేషము స్పష్టము.

6. మంత్రము : వ్రజక్షితఃస్థేత్యాహ । ఏతా వా అపాం విశఃఁ । విశమేవాస్మై పర్యూహతి ।

అర్థము : ''వ్రజక్షితఃస్థ'' ఇతి ఆహ='ఓ నూతి యుదకములారా! మీరు గోష్ఠమువలె వహ్నులకు నివాస యోగ్యమైన కూపస్థానమునందు నివసించుచున్నవా రగుచున్నారని ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడు చెప్పెను. వీతాఃఈ కూపోదకములే, అపామ్=ఉదకములకు విశఃఁవైశ్యాది ప్రజలు. విశమేవ=వైశ్యాది ప్రజా సంపదనే, అస్మై=యజమానునకై, పర్యూహతి=సమకూర్చినవాఁ డగుచున్నాఁడు.'

తాత్పర్యము : ఇచట శ్రుతి వైశ్యాది ప్రజాసంపత్తిని చూపించుచున్నది. నగరమునందలి వైశ్యులవలె సర్వదా ఉండుటవలన కూపోదకములకు వైశ్యత్వము చెప్పఁబడినది. శేషము స్పష్టము.

7. మంత్రము : మరుతామోజఃస్థేత్యాహ । అన్నం వై మరుతఃఁ । అన్నమేవావరున్ధే ।

అర్థము : ''మరుతామోజఃస్థ'' ఇతి ఆహ='ఓ వక్రముగఁ బోవు నుదకములారా! మీరు వాయువులకు బలరూపము లగుచున్నారని' ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడనెను. (స్త్రీపుంసులందు వాయువుచే ప్రతిహతములై ఉదకములు వక్రముగఁ బోవునని భావము.) అన్నంవై=అన్నమే, మరుతఃఁవాయువులు. అన్నమేవ=అన్నమునే, అవరున్ధే=అధ్వర్యుఁడు యజమానునికై పొందుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి అన్నప్రాప్తిని చూపించుచున్నది. వాయువులు అన్నప్రదము లగుటచే అన్నముగా వర్ణించఁబడినవి. శేషము స్పష్టము.

8. మంత్రము : సూర్యవర్చసః స్థేత్యాహ(౨) ।రాష్ట్రమేవ వర్చస్యకః ।

అర్థము : ''సూర్యవర్చసః స్థ'' ఇతి ఆహ='ఎందోఁ గూడిన వానకు సంబంధించిన ఓ ఉదకములారా! మీరు సూర్యునివలె తేజస్సు కలవా రగుచున్నారని' ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడనెను. రాష్ట్రమేవ =రాష్ట్రమునే, వర్చస్వి=తేజస్వంతమునుగ, అకః=చేసినవాఁ డాయెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి రాష్ట్రమునకు వైర్యనభివ రూప తేజస్సును చూపించుచున్నది. ఇచట తేజస్సనఁగా శత్రువులచే తిరస్కరింపఁబడకుండుట. ఈ విధముగ చెప్పిన అధ్వర్యుఁడు రాష్ట్రమునే తేజస్వంతముగ చేసినవాఁ డగును.

9. మంత్రము : సూర్యత్వచసః స్థేత్యాహ।సత్యం వా ఏతత్ ।యద్వర్షతి ।అనృతం యదా తపతి వర్షతి ।సత్యానృతే ఏవావరున్ధే ।

అర్థము : ''సూర్యత్వచసః స్థ'' ఇతి ఆహ='సూర్యాదుల ప్రతిబింబమును గ్రహించునట్టి ఓ యుదకములారా! మీరు సూర్యుని శరీరము ప్రతిబింబముగఁ గలవారని' ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడు పలికెను. వర్షతి యత్=వర్షము కురియుచుండుటయేది కలదో, ఏతత్=ఇది, సత్యం వై=సత్యమే. అతపతి వర్షతి యత్=ఎండ కాయుచుండుట, వర్షించుచుండుట అనునది ఏది కలదో, ఏతత్=ఇది, అనృతమ్=అసత్యము. అతః=ఇందువలన, సత్యానృతే ఏవ=సత్యానృతములనే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి సత్యానృత ప్రయుక్తమైన స్వాతంత్ర్యమును చూపుచున్నది. అతప రహిత వృష్టి ప్రధూతము కనుక అది ఫలపర్యంతము ఉండుటవలన, అతప యుక్త వృష్టి తద్విపరీత మైనది. అనఁగా మొదటిది సత్యము (నిత్యము). రెండవది అనృతము(అనిత్యము). అంతటను సత్యమును చెప్పుటను, అనృతమును త్యజించుటకును కమత్వమే ఆ సత్యానృతముల అవరోధము (పొందుట) అని యర్థము.

10. మంత్రము : నైనగ్ం సత్యానృతే ఉదితే హిగ్ంస్తః ।య ఏవం వేద ।

అర్థము : యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, ఏనమ్=ఈ యజమానుని, ఉదితే=ఉత్పన్నములైన, సత్యానృతే=సత్యానృతములు, న హింస్తః=హింసించవు.

తాత్పర్యము : ఇచట వేదనమును శ్రుతి ప్రశంసించుచున్నది. పూర్వోక్త విధముగతెలిసికొనిన పురుషుని సత్యానృతములు హింసించవు.

11. మంత్రము : మాన్తాఃస్థేత్యాహ।రాష్ట్రమేవ బ్రహ్మవర్చస్యకః (౩) ।

అర్థము : ''మాన్తాఃస్థ'' ఇతి ఆహ='కదలికలేని ఓ యుదకములారా! మీరు (గమనము లేకపోవుటచే) మందరూపు లగుచున్నారని' ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడు పలికెను. రాష్ట్రమేవ=రాష్ట్రమునే, బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చసము కలదానిగా అకః=చేసినవాఁ డాయెను.'

తాత్పర్యము : స్థిరములైన ఉదకములందు ఘర్షణాదికమును చేయుటను శక్యమగుటవలన రాష్ట్రగత బ్రాహ్మణ వర్ణమునకు బ్రహ్మవర్చసమును శ్రుతి యిచట చూపించినది. శేషము స్పష్టము.

12. మంత్రము : వాతాఃస్థేత్యాహ।రాష్ట్రమేవ వశ్యకః ।

అర్థము : ''వాతాఃస్థ'' ఇతి ఆహ=మంచునందలి ఓ ఉదకములారా! మీరు వశ్యు లగుచున్నారని ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడు పలికెను. నదీప్రవాహమువలె మంచు మనుష్యుని నడకను ప్రతిబంధించదు కావున వశ్యత్వమని భావము.

తాత్పర్యము : నీహారము (మంచు) నందు వశ్యత్వము చూపఁబడుటవలన రాష్ట్రమునకుఁ గూడ వశ్యత్వమును శ్రుతి యిచట చూపినది. శేషము స్పష్టము.

13. మంత్రము : శక్వరీఃస్థేత్యాహ।పశవో వై శక్వరీఃపశూనేవావరున్ధే ।

అర్థము : ''శక్వరీఃస్థ'' ఇతి ఆహ=గోవుయొక్క గర్భాశయమందలి గర్భపిండమునందు ఉండునట్టి ఓ యుదకములారా! మీరు గర్భ రక్షణమునందు శక్తు లగుచున్నారని ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడు పలికెను. పశవః=పశువులు, శక్వరీఃవై=గర్భరక్షణమునందు శక్తములే. అతః=ఈ కారణమువలన, పశూనేవ=పశువులనే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఉల్బములోని ఉదకములకు పశు సంబంధ ముండుటవలన శ్రుతి యిచట పశుప్రాప్తిని తెలియఁజేయుచున్నది. ఉల్బము-గర్భాశయము, లేక గర్భపిండము. శేషము స్పష్టము.

14. మంత్రము : విశ్వభృతఃస్థేత్యాహ।రాష్ట్రమేవ పయస్వ్యకః ।

అర్థము : ''విశ్వభృతఃస్థ'' ఇతి ఆహ=ఓ క్షీరమునందలి ఉదకములారా! మీరు విశ్వమును పోషించుచున్నవా రగుచున్నారని ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడు పలికెను. రాష్ట్రమేవ=రాష్ట్రమునే, పయస్వి=క్షీరవంతముగ, అకః=చేసినవాఁ డాయెను.

తాత్పర్యము : ఇచట క్షీరస్థ జలమునే క్షీరసమృద్ధిని చూపించుచున్నది. శేషము స్పష్టము. (ప్రాణిజాతము క్షీరమునే పోషింపఁబడుచుండుట ప్రసిద్ధము.)

15. మంత్రము : జనభృతఃస్థేత్యాహ।రాష్ట్రమేవేన్ద్రియావ్యకః ।

అర్థము : ''జనభృతఃస్థ'' ఇతి ఆహ='దధియందుండునట్టి ఓ యుదకములారా! మీరు జనులను పోషించుచున్నవాఁ రగుచున్నారని' ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడు పలికెను. రాష్ట్రమేవ=రాష్ట్రమునే, ఇన్ద్రియావి=ఇంద్రియ సామర్థ్యవంతముగా, అకః=చేసినవాఁడాయెను.

తాత్పర్యము : దధి ఇంద్రియ ప్రదము కావున శ్రుతి దధిస్థ జలముచే ఇంద్రియ సంపత్తిని చూపించుచున్నది. శేషము స్పష్టము.

16. మంత్రము : అగ్నేస్తేజస్యాఃస్థేత్యాహ(౪) ।రాష్ట్రమేవ తేజస్వ్యకః ।

అర్థము : ''అగ్నేస్తేజస్యాఃస్థ'' ఇతి ఆహ='ఓ ఆజ్య ద్రవ రూపములైన ఉదకములారా! మీరు అగ్ని తేజస్సునుండి పుట్టినవారగుచున్నారని' ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడు పలికెను. రాష్ట్రమేవ =రాష్ట్రమునే, తేజస్వి=తేజస్వంతముగ, అకః=చేసినవాఁ డాయెను.

తాత్పర్యము : ఘృతము తేజోరూప మగుటవలన శ్రుతి తేజస్సమృద్ధిని చూపుచున్నది. శేషము స్పష్టము. అగ్ని జ్వాలా రూపము కావున ఘృతము అగ్నితేజస్సని భావము.

17. మంత్రము : అపా మోషధీనాగ్ం రసఃస్థేత్యాహ। రాష్ట్రమేవ మధవ్యకః ।

అర్థము : ''అపామోషధీనాగ్ం రసఃస్థ'' ఇతి ఆహ = 'మధుద్రవ రూపములైన ఓ యుదకములారా! మీరు ఉదకములయొక్కయు, ఓషధులయొక్కయు రస స్వరూపము అగుచున్నారని' ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడు పలికెను. రాష్ట్రమేవ = రాష్ట్రమునే, మధవ్యమ్ = మధుసంపన్నముగ, అకః = చేసినవాఁ డాయెను.

తాత్పర్యము : ఓషధి రసము మధువు (తేనె) కావున శ్రుతి మధు సంపత్తిని చూపుచున్నది. శేషము స్పష్టము. మధుద్రవము పుష్పరస జన్య మగుటవలన ఉభయ సారత్వము ప్రసిద్ధము.

18. మంత్రము : సారస్వతం గ్రహం గృహ్ణాతి । ఏషా వా అపాం పృష్ఠమ్ । యత్సరస్వతీ । పృష్ఠమేవైనగ్ం సమానానాం కరోతి ।

అర్థము : సారస్వతం గ్రహమ్ = సరస్వతీ నది విశేషమునుండి తీసికొనిరాఁబడుచున్న గ్రహమును (పాత్రమును), గృహ్ణాతి = గ్రహించవలెను. సరస్వతీ యత్ = సరస్వతీ నది యేది కలదో, ఏషా వై = ఈ సరస్వతీ నదియే, అపాం పృష్ఠమ్ = ఉదకములకు పృష్ఠమువలె ఉపరి వర్తిని (ప్రశస్తమైనది). (అతః = ఈ కారణమువలన, ఏషః = ఈ గ్రహించఁబడిన సారస్వత గ్రహము,) ఏనమ్ = ఈ యజమానుని, సమానానామ్ = సమానులలో (సజాతీయులలో), పృష్ఠమేవ = ఉత్కృష్టునిగానే, కరోతి = చేయుచున్నది.

తాత్పర్యము : 'ఏహన్తీనాం గృహ్ణాతి' అను మంత్రముచే నదీమాత్ర ప్రవాహమునందు జలగ్రహణము చెప్పఁబడినది. దానికి అనుకల్పత్వమును సూచించుచు ఈ శ్రుతి ముఖ్యకల్పమును విధించుచున్నది. సరస్వతీ నదీవిశేషమునుండి తీసికొనిరాఁబడుచున్న పాత్రమును యజమానుఁడు గ్రహించవలెను. సరస్వతీ నదియే ఉదకములకు ప్రశస్తమైనది. కనుక గ్రహించఁబడిన సారస్వత గ్రహము ఈ యజమానుని సజాతీయులలో ఉత్కృష్టునిగాఁ జేయును.

19. మంత్రము : షోడశిభి ర్గృహ్ణాతి । షోడశకలో వై పురుషః । యావానేవ పురుషః । తస్మిన్వీర్యం దధాతి ।

అర్థము : షోడశిభిః = ''అర్శేతఃస్థ'' ఇత్యాదులైన పదునాఱు మంత్రములచేత, గృహ్ణాతి = పూర్వోక్త గ్రహమును, గృహ్ణాతి = గ్రహించవలెను. పురుషః = పురుషుఁడు, షోడశకలః వై = పదునాఱు అవయవములు కలవాఁడే. యావానేవ పురుషః = పురుషుఁడు ఎంత పరిమాణమే కలవాఁడో, తస్మిన్ = అంతటి పరిమాణము కల పురుషునియందు, వీర్యమ్ = సామర్థ్యమును, దధాతి = షోడశ మంత్రములచే గ్రహించఁబడిన గ్రహము స్థాపించుచున్న దగుచున్నది.

తాత్పర్యము : శాఖాంతర గతమైన ఒక మంత్రముతోఁ గూడ శ్రుతి షోడశ సంఖ్యను విధించుచున్నది. ''అర్శేతఃస్థ'' ఇత్యాది పంచదశ మంత్రములను, శాఖాంతరీయమైన ఒక మంత్రమును కలసి మొత్తము పదునాఱు మంత్రములను పఠించుచు యజమానుఁడు పూర్వోక్త గ్రహమును గ్రహించవలెను. పురుషుని శరీరము పదునొకండు ఇంద్రియములతోను పంచభూతములతోను ఉత్పాదిత మైనది. అంతటి శరీరమునందును పైని చెప్పఁబడినవిధముగ గ్రహించఁబడిన గ్రహము సామర్థ్యమును స్థాపించును. కల యనఁగా అవయవము.

20. మంత్రము : షోడశిభి ర్గృహీత్వా షోడశిభి ర్గృహ్ణాతి । ద్యావాపృథివీభ్యాగ్ం శత్సంపద్యతే । ద్యావాపృథివీభ్యాగ్ంశ దక్షరాకమష్ణుక్ । వాగనుష్ణుప్ఛన్దాగ్ంసి । వాచైవైనగ్ం సర్వేభి శ్ఛన్దోభి రభిషిఞ్చతి (ఈ) ।

ఊర్ధ్వరిత్యాహ సూర్యవర్చసఃస్థేత్యాహ బ్రహ్మవర్చస్యకస్తేజస్యాఃస్థేత్యాహైవ పురుషఃషట్ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే సప్తమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ఈ ॥

అర్థము : షోడశిభిః = పూర్వోక్తములైన ''అర్శేతఃస్థ'' ఇత్యాది షోడశ మంత్రములచేత, జుహోతి = హోమము చేయవలెను. షోడశిభిః గృహ్ణాతి = ఆ పదునాఱు మంత్రములచే సారస్వత గ్రహమును (పాత్రమును) గ్రహించవలెను. ద్వావాపృథివీభ్యాగ్ం శత్సంపద్యతే = సంపన్నము లగుచున్నవి. అనుష్టుప్ = అనుష్టుప్ఛందస్సు, ద్వావాపృథివీభ్యాగ్ంశ దక్షరా = ముప్పదిరెండు అక్షరములు కలది. అనుష్టుప్ వాక్ = అనుష్టుప్ఛందోయుక్తమైన వాక్కు, సర్వాభిః ఛన్దోభిః వాచైవ = సర్వచ్ఛందో రూపమైన వాక్కుచేతనే, అభిషిఞ్చతి = అభిషిక్తుని చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ''అర్శేతఃస్థేతి జుహోతి,'' ''ఏహన్తీనాం గృహ్ణాతి'' అని అభిహిత మగుటవలన ''అర్శేతఃస్థ'' ఇత్యాది మంత్రములకు హోమశేషత్వము, గ్రహణశేషత్వమును పూర్వము విహితములైనవి. అచటచెండు స్థలములందుఁగల షోడశ సంఖ్యను ఈ శ్రుతి ప్రశంసించుచున్నది. ''అర్శేతఃస్థ'' ఇత్యాది షోడశ మంత్రములను పఠించుచు హోమము చేయుటచేతను, ఆ షోడశ మంత్రములను పఠించుచు సారస్వత గ్రహమును గ్రహించుటచేతను మొత్తము మంత్రముల సంఖ్య ముప్పదిరెండు అగుచున్నది. అనుష్టుప్ఛందస్సు ముప్పదిరెండు అక్షరములు కలది. ఆ ఛందస్సు అక్షరసంఘాతమును పొందియుండుటచే వాగ్రూప మగుచున్నది. ''అనుష్టుభో వా ఇమాని జాయన్తే'' 'ఈ ఛందస్సు లన్నియు అనుష్టుప్పునుండి పుట్టుచున్నవని' తాపనీయోపనిషత్తునందు అభిహిత మగుటవలన అనుష్టుప్ సర్వ ఛందస్స్వరూప మగుచున్నది. రాజసూయ యాగకర్తకు ప్రతినిధిగా హోమ గ్రహణముల ననుష్ఠించిన అధ్వర్యుఁడు సంఖ్యా సామ్యము ననుసరించి ఈ రాజసూయ యాగకర్తను సర్వచ్ఛందోరూపమైన వాక్కుచేతనే అభిషిక్తుని చేసినవాఁ డగును.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే సప్తమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః

1. మంత్రము : దేవీరాపః సం మధుమతీ ర్మధుమతీభిః సృజ్యధ్వ మిత్యాహ। బ్రహ్మణైవైనాः సగ్ం సృజతి।

అవతారిక : పంచమానువాకమునందు రాజసూయ విషయాభిషేకార్థ జల విషయ మంత్రములను బ్రాహ్మణము చెప్పఁబడినది. ఈ షష్ఠానువాకమునందు ముఖ్యబ్రాహ్మణమునం దామ్నాతములైన ఆ అభిషేకజల మంత్రములను అనుబ్రాహ్మణము చెప్పఁబడుచున్నది.

అర్థము : ''దేవీరాపః సం మధుమతీ ర్మధుమతీభిః సృజ్యధ్వమ్'' ఇతి ఆహ='ఓ ఉదకదేవతలారా! నానాపాత్రములందు గ్రహింపఁబడిన మధురములైన మీరు రాజునకు గొప్పవర్చస్సును కలుగఁజేయుము మధురోదకములతో కలసికొనుఁడు'ముఖ్యబ్రాహ్మణము (శ్రుతి) చెప్పినది. బ్రహ్మణైవ=మంత్ర (సామర్థ్య)ముచేతనే, ఏనాः=ఈ నానాపాత్ర గతములైన ఉదకములను, సంసృజతి=(అధ్వర్యుఁడు) కలిపినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఓ ఉదకదేవతలారా! నానాపాత్రములందు గ్రహింపఁబడిన మధురములైన మీరు రాజసూయ యాగకర్తయైన రాజునకు గొప్పవర్చస్సును కలుగఁజేయుము మధురోదకములతో కలసికొనుఁడని అధ్వర్యుఁడు 'దేవీరాపః' అను మంత్రమునుచ్చరించుచు ప్రార్థించెను. మంత్రసామర్థ్యముచేతనే అధ్వర్యుఁడు ఈ ఉదకములను పరస్పరము కలుపుచున్నవాఁ డగుచున్నాఁడు. మంత్రము సామర్థ్యముచేతనే పరస్పరము సంసర్గము సంపన్న మగుచున్నదని ఈ అనుబ్రాహ్మణము చెప్పినది.

2. మంత్రము : అనాధృష్టాः సీదతేత్యాహ। బ్రహ్మణైవైనాः సాదయతి।

అర్థము : ''అనాధృష్టాः సీదత'' ఇతి ఆహ='ఓ ఉదకదేవతలారా! మీరు ఎవ్వరిచేతను తిరస్కృతులు కాకుండఁగ జలము కల వాఁడై రాజునకు గొప్ప జలమును చేరూర్చుచు ఉండుఁడు' అని అధ్వర్యుఁడు ఉదక దేవతలను ముఖ్యబ్రాహ్మణమున ప్రార్థించెను.బ్రహ్మణైవ=మంత్రము (సామర్థ్యము) చేతనే, ఏనాः=ఈ ఉదక దేవతలను, సాదయతి=ఆసాదింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : స్పష్టము.

3. మంత్రము : అన్తరా హోతుశ్చ ధిష్ణియం బ్రాహ్మణాచ్ఛంసినశ్చ సాదయతి। ఆగ్నేయో వై హోతా। ఐన్ద్రో బ్రాహ్మణాచ్ఛగ్ంసీ। తేజసా వైవేన్ద్రియేణ చోభయతో రాష్ట్రం పరిగృహ్ణాతి।

అర్థము : హోతుः చ=హోతయొక్కయు, బ్రాహ్మణాచ్ఛంసినः చ=బ్రాహ్మణాచ్ఛంసియొక్కయు, ధిష్ణియమ్ అన్తరా=స్థానముల మధ్యమున, సాదయతి=ఆసాదనము చేయవలెను. హోతా=హోత, ఆగ్నేయः వై=అగ్ని దేవతగాఁ గలవాఁడే, బ్రాహ్మణాచ్ఛంసీ=బ్రాహ్మణాచ్ఛంసి, ఐన్द्रः=ఇంద్రుఁడు దేవతగాఁ గలవాఁడు. తేజసా చ=తేజస్సుచేతను, ఇన్द्रియేణ చ=ఇంద్రియ సామర్థ్యముచేతను, ఉభయతः=ఉభయములనుండి, రాష్ట్రమ్=రాష్ట్రమును, పరిగృహ్ణాతి=యజమానుఁడు అంతటను గ్రహించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : యజమానుఁడు ఈ ఉదకదేవతలను హోత, బ్రాహ్మణాచ్ఛంసి అను ఋత్విజులయొక్క స్థానముల మధ్యమున ఆసాదింపఁజేయవలెను (ఉంచవలెను). ''ప్ర వో దేవాయాగ్నయే'' ఇత్యాద్యాగ్నేయ శస్త్రమును పఠించుటవలన హోత అగ్నేయుఁ డగుచున్నాఁడు. ''ఇన్द्र త్వా వృషభం వయమ్'' ఇత్యాద్యైంద్ర శస్త్రమును పఠించుటవలన బ్రాహ్మణాచ్ఛంసి ఇంద్రుఁడు దేవతగాఁగలవాఁ డగుచున్నాఁడు. ఈ కారణమువలన యజమానుఁడు (రాజసూయ యాగకర్త,) తేజస్సుతోను, ఇంద్రియ సామర్థ్యముతోను ఉభయములనుండి రాష్ట్రమునంతటను గ్రహించినవాఁ డగును.

4. మంత్రము : హిరణ్యేనోత్పునాతి। ఆహుత్యై హి పవిత్రాభ్యా ముత్పునన్తి వ్యావృత్యై (౧)।

అర్థము : హిరణ్యేన=బంగారముచేత, ఉత్పునాతి=పాత్రమునందలి ఆ అభిషేక జలములను ఉత్పవనము చేయవలెను. ఆహుత్యై=ఆహుతికొఱకు, పవిత్రాభ్యామ్=దర్భపవిత్రములచే, ఉత్పునన్తి హి=ఉత్పవనము చేయుచున్నారు కదా! ఏతత్=ఈ హిరణ్యముచే ఉత్పవనము, వ్యావృత్యై=ఆహుతి వ్యావృత్తికొఱకు, భవతి=అగుచున్నది. ఉత్పవనము=దర్భలచేఁ గాని, హిరణ్యముచేఁ గాని పాత్రమునందలి ఉదకములను గాని, అజ్యమును గాని ముందు వెనుకలకు కదలించుట యని యర్థము.

తాత్పర్యము : పాత్రమునందు ఉంచఁబడిన హిరణ్యమును దర్భలేఁ గాని, పొడమైన దారములేఁ గాని ముడివైచి ఆ దారమును చేతులతో పట్టుకొని ఉత్పవనము చేయవలెను. ఆజ్యమైనచో ఆహుతి నిమిత్తము దర్భపవిత్రములచేతనే ఉత్పవనము చేయఁబడుచున్నది. ఉదకములు అభిషేవనార్థములు కనుక ఆ ఉదకములను హిరణ్యముచే ఉత్పవనము చేయవలెను.

5. మంత్రము : శతమానం భవతి। శతాయుः పురుషः శతేన్द్రియः। ఆయుష్యేవేన్द్రియే ప్రతితిష్ఠతి।

అర్థము : శతమానమ్=ఉదక పాత్రమునందు ఉంచునట్టి బంగారము నూఱు మానముల పరిమాణము కలదియై, భవతి=ఉండవలెను. పురుషः=పురుషుఁడు, శతాయుः=నూఱు సంవత్సరముల ఆయువు కలవాఁడు. శతేన్द్రియः=నూఱు ఇంద్రియములు కలవాఁడు. (అతः=ఈ కారణమువలన, అయమ్=ఈ శతమాన హిరణ్యము నుంచిన యజమానుఁడు,) ఆయుషీ=శతాయువునందు, శతేన్द్రియే=నూఱు ఇంద్రియముల సముదాయమునందును, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఉత్పవనమునకై ఉదకపాత్రమునందు ఉంచునట్టి హిరణ్యముయొక్క పరిమాణమును ఈ శ్రుతి విధించుచున్నది. అభిషేవన జల పాత్రమునందు ఉంచునట్టి హిరణ్యము శతమాన పరిమాణము కలదిగా నుండవలెను. పురుషుఁడు నూఱు సంవత్సరముల ఆయువు కలవాఁడు. మఱియు శతేంద్రియుఁడు. కనుక శత సంఖ్యా సాదృశ్యముచే శతమాన హిరణ్యమును అభిషేవన జల పాత్రమునం దుంచిన యజమానుఁడు నూఱు సంవత్సరముల ఆయువును, శతేంద్రియములను కలిగియుండును. మాన మనఁగా పణములో (గవ్వయెత్తులో) ఇరువదవ భాగము. పది జ్ఞానేంద్రియములలో ఒక్కొక్క ఇంద్రియము పదినాదులలో సంచరించుటవలన (10 X 10) పురుషుఁడు నూఱు ఇంద్రియములు కలవాఁడని యర్థము.

6. మంత్రము : అనిభృష్టమసీత్యాహ। అనిభృష్టగ్ం హ్యేతత్। వాచో బన్ధు రిత్యాహ। వాచో హ్యేష బన్ధుः। తపోజా ఇత్యాహ। తపోజా హ్యేతత్। సోమస్య పాత్రమసీత్యాహ(౨)। సోమస్య హ్యేతత్పాత్రమ్। శుక్రా వः శుక్రేణోత్పునామీత్యాహ। శుక్రా హ్యాపः। శుక్రగ్ం హిరణ్యమ్। చన్द్రాశ్చన్द్రేణేత్యాహ। చన్द్రా హ్యాపः చన్द్రగ్ం హిరణ్యమ్। అమృతా అమృతేనేత్యాహ। అమృతా హ్యాపः। అమృతగ్ం హిరణ్యమ్ (౩)। స్యాహా రాజసూయాయేత్యాహ। రాజసూయాయ హ్యేనా ఉత్పునాతి।

అర్థము : ''అనిభృష్టమసి'' ఇతి ఆహ='ఓ హిరణ్యమా! నీవు భృష్టయవలవలె వేఁచఁబడినదానవు కావు' అని శ్రుతి చెప్పినది. ఏతత్=ఈ హిరణ్యము, అనిభృష్టం హి=వేఁచఁబడినది కాదు కదా! ''వాచో బన్ధుః'' ఇతి ఆహ=ఓ హిరణ్యమా! నీవు వాక్కునకు బంధువ వగుచున్నావని శ్రుతి చెప్పినది. ఏషః=ఈ హిరణ్యము (విధేయ ప్రాధాన్యమువలన ఏషః అని పుంలింగము ప్రయుక్త మైనది.) వాచః బన్ధుః హి=వాక్కునకు బంధువు కదా! (హిరణ్యవంతులైన రాజామాత్యాదుల వాక్కు ఆదరించఁబడుచున్నదని యర్థము.) ''తపోజాః'' ఇతి ఆహ=ఓ హిరణ్యమా! నీవు సంతాపవంతుఁడైన అగ్నినుండి పుట్టినదానవని శ్రుతి చెప్పినది. ఏతత్=ఈ బంగారము, తపోజాః హి=(హిరణ్యము అగ్నిరేతస్సుగుటచే) వేఁడిమి కల అగ్నినుండి పుట్టినది కదా! ''సోమస్య దాత్రమ్ అసి'' ఇతి ఆహ=సోమక్రయమునకై ఈయఁబడినదాన వగుచున్నావని శ్రుతి చెప్పినది. ఏతత్=ఈ హిరణ్యము, సోమస్య దాత్రం హి=(సోమయాగమునందు హిరణ్యము నిచ్చి సోమలతను క్రయము చేయుదురు కావున) సోమక్రయమునకై ఈయఁబడినది కదా!.

''శుక్రా వఃశుక్రేణోత్పునామి'' ఇతి ఆహ=ఓ ఉదకములారా! కాంతిమంతములైన మిమ్ము దీప్తిమంతమైన హిరణ్యముచే ఉత్పవనము (పవిత్రము) చేయుచున్నానని శ్రుతి చెప్పినది. ఆపః=ఉదకములు, శుక్రాః హి=కాంతిమంతములు కదా! హిరణ్యమ్=బంగారము, శుక్రమ్=దీప్తిమంతము. ''చన్ద్రాభ్యశ్చేణ'' ఇతి ఆహ='ఓ ఉదకములారా! మీరు చంద్రునిచే ఆహ్లాదకరములని' శ్రుతి చెప్పినది. ఆపః=ఉదకములు, చన్ద్రాః హి=ఆహ్లాదకరములు కదా! హిరణ్యమ్=బంగారము, చన్ద్రమ్=ఆహ్లాదకరము. (''చది=ఆహ్లాదనే'' అను ధాతువునుండి చన్ద్ర శబ్దము ఉత్పన్న మైనది.) ''అమృతా అమృతేన'' ఇతి ఆహ='ఓ ఉదకములారా! మీరు అమృతమునే (స్వాదువులు) అమృతములని' శ్రుతి చెప్పినది. ఆపః=ఉదకములు, అమృతాః హి=స్వాదువులు కదా! హిరణ్యమ్=బంగారము, అమృతమ్=అమృతమైనది (నాశము లేనిది). ''స్వాహా రాజసూయాయ'' ఇతి ఆహ='ఓ ఉదకములారా! మీరు స్వాహాకార సంపాదిత హోమముతోఁ గూడిన రాజసూయ యాగముకొఱకు సంపాదితములని' శ్రుతి చెప్పినది. రాజసూయాయ=రాజసూయ యాగముకొఱకు, ఏనాఃఁ=ఈ ఉదకములను, ఉత్పునాతి హి=యజమానుఁడు ఉత్పవనము చేయుచున్నాఁడు కదా! 'రాజసూయాయ' అనఁగా - రాజసూయాంతర్గత రాజాభిషేకముకొఱకని అర్థము.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణమునందు అమ్నాతములైన అభిషేకార్థ జల సంస్కార మంత్రముల యర్థము లోకప్రసిద్ధమని యీ అనుబ్రాహ్మణము వివరించినది. తాత్పర్యము అర్థమునందే తెలియఁబడినది.

7. మంత్రము : సధమాదో ద్యుమ్నినీరూర్జ ఏతా ఇతి వారుణ్యర్చా గృహ్ణాతి। వరుణసవ మేవావరున్ధే।

అర్థము : ''సధమాదో ద్యుమ్నినీరూర్జ ఏతాఃఁ'' ఇతి వారుణ్యర్చా=సధమాదఃఁ ఇత్యాదికమైన వరుణ సంబంధినియైన ఋక్కుచే, గృహ్ణాతి=ఉదకపాత్రమును గ్రహించవలెను. (అనేన=ఈఁ గ్రహణముచే,) వరుణసవమేవ=వరుణుని అనుజ్ఞానమునే, అవరున్ధే=పొందినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : వరుణ సంబంధియైన 'సధమాదఃఁ' ఇత్యాది మంత్రమును పఠించుచు అధ్వర్యుఁడు ఉత్పూతములైన ఉదకములను గ్రహించవలెను. ఈఁ విధముగ గ్రహించిన అధ్వర్యుఁడు వరుణుని అనుజ్ఞానమునే పొందినవాఁ డగును. ఇచట ఉదక గ్రహణము విధించఁబడినది.

8. మంత్రము : ఏకయా గృహ్ణాతి। ఏకధైవ యజమానే వీర్యం దధాతి।

అర్థము : ఏకయా=ఒక ఋక్కు (మంత్రము)చే, గృహ్ణాతి=ఉదకములను గ్రహించవలెను. (తథా సతి=అట్లు కాఁగా, అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు,) ఏకధైవ=ఒక్క మాఱే, యజమానే=యజమానునియందు, వీర్యమ్=సామర్థ్యమును, దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఒకఋక్కుతో గ్రహించుటచే అధ్వర్యుఁడు ఒక్కమాఱే యజమానునియందు సామర్థ్యమును స్థాపించినవాఁ డగును. ఇచట ఋక్కుయొక్క ఏకత్వము ప్రశంసించఁబడినది.

9. మంత్రము : క్షత్రస్యోల్బమసి క్షత్రస్య యోనిరసీతి తార్ప్యం చోష్ణీషం చ ప్రయచ్ఛతి సయోనిత్వాయ।

అర్థము : ''క్షత్రస్యోల్బమసి'', ''క్షత్రస్య యోనిరసీతి''=[1]నీతితో కూడుపఁబడిన ఓ వజ్రమా! నీవు రాజస్థానీయుఁడగు యజమానునకు ఆవరణ మగుచున్నావు. [2]శ్వేత మయమైన ఓ వజ్రమా! నీవు యజమాన శిరమునకు శీతనివారణ కారణ మగుచున్నావు అను ఈఁ మంత్రములచే (ఈఁ మంత్రములను పఠించుచు), తార్ప్యం చ=యజమానునకు ధృతాక్త వజ్రమును, ఉష్ణీషం చ=తెల్లని తలపాగను, ప్రయచ్ఛతి=ఈయవలెను. ఏతత్=ఈఁ ఉభయము, సయోనిత్వాయ=సమాన జాతిత్వముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : యజమానుఁడు రాజకనుక క్షత్రియుఁడు. తార్ప్యము,ఉష్ణీషములు కూడ క్షత్రియ సంబంధులు కనుక సమాన జాతిత్వము సిద్ధించుచున్నది. పై మంత్రములలో ప్రథమ మంత్రము నుచ్చరించుచు యజమానునకు ధృతాక్త వజ్రమును, రెండవ మంత్రము నుచ్చరించుచు ఉష్ణీషము నొసఁగవలెను. ఇచట తార్ప్యోష్ణీషముల ప్రదానము విధించఁబడినది.

10. మంత్రము : ఏకశతేన దర్భపుఞ్జీలైః పవయతి। శతాయుర్వై పురుషః శతవీర్యః। ఆత్మైకశతః (౧)। యావానేవ పురుషస్తస్మిన్వీర్యం దధాతి।

అర్థము : ఏకశతేన=ఏకాధిక శతసంఖ్యాకములైన, దర్భపుఞ్జీలైః=దర్భపుంజీలములచే, పవయతి=యజమానుని శోధించవలెను. పురుషః=పురుషుఁడు, శతాయుః వై=శతసంవత్సరముల ఆయువు కలవాఁడే. శతవీర్యఃఁ=శతేంద్రియుఁడు. ఆత్మా=యజమాన జీవుఁడు, ఏకశతఃఁ=శతాధికమైన ఏకత్వ సంఖ్యను పూరించువాఁడు. పురుషఃఁ=పురుషుఁడు, యావానేవ=ఎంతపరిమాణముకలవాఁడో, తస్మిన్=ఆ యజమానునియందు, వీర్యమ్=సామర్థ్యమును, దధాతి=ఏకాధిక తర్పపుంజీలముచే శోధించిన అధ్వర్యుఁడు స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి యజమానునకు ఏకాధిక దర్భపుంజీలముచే శోధనమును విధించుచున్నది. బహుదర్భ నాడులతో కూడిన కాండము దర్భపుంజీల మనఁబడును. అట్టి ఏకాధిక దర్భపుంజీలములచే అధ్వర్యుఁడు రాజసూయ యాగకర్తను శోధించవలెను. పురుషుఁడు శతాయువు, శతేంద్రియుఁడు నగుచున్నాఁడు. (ఈఁ విషయము 5 వ మంత్రమునందు వివరించఁబడినది.) నూఱు ఒక్కఱువవాఁడు యజమానజీవుఁడు. అనఁగా పురుషుని శరీరమునందు నూఱు ఇంద్రియములు ఉండఁగా జీవుఁడు నూఱు ఒక్కఱువవాఁడని యర్థము. కనుక జీవుఁడు శతాధికమైన ఏకత్వ సంఖ్యను పూరించువాఁడని పైని చెప్పఁబడినది.

11. మంత్రము : దధ్యాశయతి। ఇన్ద్రియ మేవావరున్ధే। ఉదుమ్బరమాశయతి। అన్నాద్యస్యావరుద్ధ్యై। శష్పాణ్యాశయతి। సురాబలి మేవైనం కరోతి।

అర్థము : దధి ఆశయతి=అధ్వర్యుఁడు యజమానునిచే దధిని భక్షింపఁజేయవలెను. (తేన=ఆ దధి భక్షణముచే, యజమానఃఁ=యజమానుఁడు,) ఇన్ద్రియమేవ=ఇంద్రియ సామర్థ్యమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు. ఉదుమ్బరమ్=అత్తిపండును, ఆశయతి=భక్షింపఁజేయవలెను. (ఏతత్=ఈఁ ఉదుంబర ఫల భక్షణము,) అన్నాద్యస్య=శ్రేష్ఠమైన అన్నముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది. శష్పాణి=బాలత్వణములను

మృదువు నగుటవలన అది తినుటకు యోగ్యమైనది. బాలతృణములు సురాజనకము లగుటవలన సురాశక్తిని సిద్ధించుచున్నది. శేషము స్పష్టము.

12. మంత్రము : **అవిద ఏతా భవన్తి । అవిద మేవైనం గమయన్తి (౫) ।**

అర్థము : ''ఏతాः అవిదः=అవిన్నో అగ్నిర్ఋహపతిः'' ఇత్యాదులైన అవిత్సంజ్ఞక మంత్రములు (సప్తసంఖ్యాకములు), భవన్తి=యజమానునిచే పఠింపఁజేయఁబడినవి (వాచనీయములు) కావలెను. ఏతాः=యజమానుచే పఠింపఁజేయఁబడిన ఈ అవిత్సంజ్ఞక మంత్రములు, ఏనమ్=ఈ యజమానుని, అవిదమేవ=గృహపతిత్వాది లాభమునే, గమయన్తి=పొందింపఁజేయుచున్న వగుచున్నవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి యజమానునకు అవిస్మంత్ర వాచనమును విధించినది. శేషము స్పష్టము.

13. మంత్రము : **అగ్నిరేవైనం గార్హపత్యేనావతి । ఇన్ద్ర ఇన్ద్రియేణ । పూషా పశుభిः । మిత్రావరుణౌ ప్రాణాపానాభ్యామ్ ।**

అర్థము : అగ్నిः=అగ్ని, ఏనమ్=అవిత్సంజ్ఞకములైన ''అవిన్నో అగ్ని ర్ఋహపతిः'' ఇత్యాది మంత్రములను పఠించిన ఈ యజమానుని, గార్హపత్యేనైవ=గృహపతిత్వమునిచేతనే, అవతి=రక్షించుచున్నాఁడు. ఇన్ద్రः=ఇంద్రుఁడు, ఇన్ద్రియేణ=ఇంద్రియ సామర్థ్యముచే, అవతి=రక్షించుచున్నాఁడు. పూషా=పూష దేవుఁడు, పశుభిः=పశువులచే, అవతి. మిత్రావరుణౌ=మిత్రావరుణ దేవతలు, ప్రాణాపానాభ్యామ్=ప్రాణాపానములచే, అవతి.

తాత్పర్యము : ''అవిన్నో అగ్నిర్ఋహపతిः'' ఇత్యాదులైన అవిత్సంజ్ఞక మంత్రములు ఏడు ముఖ్యబ్రాహ్మణమున అమ్నాతము లైనవి, ఆ మంత్రములను అధ్వర్యుఁడు యజమానునిచే పఠింపఁజేయవలెనని పూర్వము చెప్పఁబడినది. వానిలో అద్య మంత్ర చతుష్టయ పాఠమును ఈ శ్రుతి ప్రశంసించుచున్నది. ఆ అద్య మంత్ర చతుష్టయమందు అగ్నీంద్ర పూష మిత్రావరుణ దేవతలు పేర్కొనఁబడినారు. ఆ మంత్ర చతుష్టయ పాఠమునే ఈ యజమానుని అగ్నీంద్ర పూష మిత్రావరుణ దేవతలు వరుసఁగా గృహపతిత్వ, ఇంద్రియ సామర్థ్య, పశు, ప్రాణాపానములచే రక్షింతురని యర్థము.

14. మంత్రము : **ఇన్ద్రో వృత్రాయ వజ్ర ముదయచ్ఛత్ । స దివ మలిఖత్ । తే కర్మన్ పన్థా అభవత్ । స అవిన్నే ద్యావాపృథివీ ధృతవ్రతే ఇతి ద్యావాపృథివీ ఉపాధావత్ । స అభ్యమేవ ప్రసూత ఇన్ద్రో వృత్రాయ వజ్రం ప్రాహరత్ । అవిన్నే ద్యావాపృథివీ ధృతవ్రతే ఇతి యదాహ (౬) । అభ్యమేవ ప్రసూతో యజమానో వజ్రం భ్రాతృవ్యాయ ప్రహరతి ।**

అర్థము : ఇన్ద్రः=ఇంద్రుఁడు, వృత్రాయ=వృత్రునికొఱకు, వజ్రమ్=వజ్రాయుధమును, ఉదయచ్ఛత్=పైకి ఎత్తెను. సः=ఆ వజ్రాయుధము, దివమ్=ద్యులోకమును, అలిఖత్=తాఁకెను. (ద్యులోకమునందు రేఖ ఏర్పడెను.) సः=ఆ, అర్వ్యణः=సూర్యునకు, పన్థాः=మార్గము, అభవత్=అయెను. సः=ఆ యింద్రుఁడు, ''అవిన్నే ద్యావాపృథివీ ధృతవ్రతే'' ఇతి='ద్యావాపృథువులు ఈ కర్మచేతనే వ్రతధారణమును పొందినవి' అను మంత్రముచే, ద్యావాపృథివీ=ద్యావాపృథువులను, ఉపాధావత్=సేవించెను. సः ఇన్ద్రः=ఆ యింద్రుఁడు, అభ్యమేవ=ఈ ద్యావాభూములచేతనే, ప్రసూతः=అనుజ్ఞాతుఁడై, వృత్రాయ=వృత్రునికొఱకు, వజ్రమ్=వజ్రాయుధము, ప్రాహరత్=ప్రయోగించెను. (యజమానः=యజమానుఁడు, ''అవిన్నే ద్యావాపృథివీ ధృతవ్రతే'' ఇతి='అవిన్నే ద్యావాపృథివీ ధృతవ్రతే' అను మంత్రమును, ఆహ యత్=పఠించినచో, అభ్యమేవ=ఈ ద్యావాభూములచేతనే, యజమానः=యజమానుఁడు, ప్రసూతः=అనుజ్ఞాతుఁడై, భ్రాతృవ్యాయ=శత్రువునకొఱకు, వజ్రమ్=వజ్రాయుధమును, ప్రహరతి=ప్రయోగించును.

తాత్పర్యము : ఇచట శ్రుతి అవిస్మంత్రములోని ''అవిన్నే ద్యావాపృథివీ ధృతవ్రతే'' అను పంచమ మంత్రమును ప్రశంసించుచున్నది. ఇంద్రుఁడు వృత్రునిపైకి వజ్రాయుధమును ఎక్కుపెట్టెను. వజ్రాయుధము తీక్ష్ణ మగుటచే ద్యులోకమునందురేఖ యేర్పడెను. అరేఖ సూర్యునకు మార్గ మాయెను. అప్పుడు దివి ఉత్పాటనముచే క్రోధించినదై వజ్రప్రహారమునైతె అనుజ్ఞ నొసఁగఁగా ఆ యింద్రుఁడు ''అవిన్నే ద్యావాపృథివీ ధృతవ్రతే'' అను మంత్రముచే ద్యావాభూములను సేవించి ఆ ద్యావాపృథువులచే అనుజ్ఞాతుఁడై వృత్రునిపైకి వజ్రాయుధము ప్రయోగించెను. ఱం విధముగ యజమానుఁడు కూడ ఈ మంత్రముచే ద్యావాభూములను సేవించి తదనుజ్ఞాతుఁడై శత్రువుపైకి వజ్రాయుధమును ప్రయోగించును.

15. మంత్రము : **అవిన్నా దేవ్యదితి ర్విశ్వరూపీత్యాహ । ఇయం వై దేవ్యదితి ర్విశ్వరూపీ । అస్యామేవ ప్రతితిష్ఠతి ।**

అర్థము : ''అవిన్నా దేవ్యదితి ర్విశ్వరూపీ'' ఇతి ఆహ='దేవమాతయగు అదితి దేవి సర్వదేవ శరీర యుక్తత్వమును పొందినది'. (దేవరూప బహువుత్రుల నుత్పాదనము చేసినది.) అని ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. ఇయం వై=ఈ భూమియే, అదితిः దేవీ=అదితి దేవియై, విశ్వరూపీ=సర్వదేవ శరీర యుక్త యైనది. (అనేన=ఈ మంత్ర పాఠముచే, యజమానः=యజమానుఁడు,) అస్యామేవ=ఈ భూమియందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట అవిన్నా దేవ్యదితి ర్విశ్వరూపీ'' అను షష్ఠ మంత్రమును శ్రుతి ప్రశంసించుచున్నది. భూమియే ఒకానొక మూర్తిని (ఆకృతిని) ధరించి దేవమాతయైన అదితిగా చెప్పఁబడుచున్నది. శేషము స్పష్టము.

16. మంత్రము : **అవిన్నో కయ మసావాముష్యాయణో కస్యాం విశ్వస్మిన్నాష్ట్ర ఇత్యాహ । విశైవైనగ్ం రాష్ట్రేణ సమర్ధయతి ।**

అర్థము : ''అవిన్నో కయమసా వాముష్యాయణో కస్యాం విశ్వస్మిన్నాష్ట్రే'' ఇతి ఆహ='ఈ ఎదుటనున్న నరసింహవర్మ, ఈ రాజేంద్రునియొక్క పుత్రుఁడు కాని, పౌత్రుఁడు కాని, (అటువంటి యజమానుఁడు,) ఈ ప్రజయందు, ఈ రాష్ట్రమందు అపూర్వోక్త గుణములను పొందినవాఁడు' అని ముఖ్యబ్రాహ్మణము సప్తమ మంత్రమయొక్క పూర్వభాగమునఁ జెప్పినది. విశా=పన్న చెల్లించునట్టి ప్రజచేతను, రాష్ట్రేణ=సర్వస్వస్య యుక్తమైన భూమివిశేషముచేతను, ఏనమ్=ఈ యజమానుని, సమర్ధయత్యేవ ఏతత్=ఈ మంత్ర పఠనము, తప్పక సమృద్ధునిగాఁ జేయుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి సప్తమ మంత్రమయొక్క పూర్వభాగమును ప్రశంసించుచున్నది. శేషము స్పష్టము.

17. మంత్రము : **మహతే క్షత్రాయ మహత అధిపత్యాయ మహతే జానరాజ్యాయేత్యాహ । ఆశిష మేవైతా మాశాస్తే । ఏష వై భరతా రాజా సోమో కస్మాకం బ్రాహ్మణానాగ్ం రాజేత్యాహ । తస్మాత్నేమరాజానో బ్రాహ్మణాः (౭) ।**

అర్థము : ''మహతే క్షత్రాయ మహత అధిపత్యాయ మహతే జానరాజ్యాయ'' ఇతి ఆహ='గొప్ప క్షత్రియ కులముకొఱకు, గొప్ప యధికారముకొఱకు, గొప్ప సార్వభౌమత్వాధికారము కల జానరాజ్యముకొఱకు' పర్యాప్తముగ పూర్వోక్త యజమానుఁడు ఆ పూర్వోక్త గుణములను పొందినవాఁడని ముఖ్యబ్రాహ్మణము సప్తమ మంత్రమయొక్క ఉత్తర

భాగమునఁ జెప్పినది. ఏతామ్=దీనిని ఆశిషమేవ=ఆశీస్సునుగానే, యజమానఃయజమానుఁడు, ఆశాస్తే=తలఁచుచున్నాఁడు. ''ఏష వో భరతా రాజా'', ''సోమోఽస్మాకం బ్రాహ్మణానాం రాజా'' ఇతి ఆహ='ఓ రాజన్య వైశ్యాది ధనికులారా! ఈ యజమానుఁడు మీకు రాజు', 'బ్రాహ్మణులమైన మాకు ఉత్తమ దేవుఁడు రాజు' అని ఈ రెండు మంత్రములు అధ్వర్యుఁడు చెప్పినవి. తస్మాత్=ఆ కారణమువలన, బ్రాహ్మణాఃబ్రాహ్మణులు, సోమరాజానఃఉత్తమ దేవుఁడు రాజుగాఁ గలవారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి సప్తమ మంత్రముయొక్క ఉత్తర భాగమును, తదనంతర మంత్రములను వ్యాఖ్యానించినది. తాత్పర్యము స్పష్టము.

18. మంత్రము : **ఇంద్రస్య వజ్రోఽసి వార్త్రఘ్న ఇతి ధనుఃప్రయచ్ఛతి విజిత్యై।**

అర్థము : ''ఇంద్రస్య వజ్రోఽసి వార్త్రఘ్నః'' ఇతి='ఓ ధనువా! నీవు ఇంద్రునకు వజ్రాయుధమువలె ప్రహార సాధన మగుచున్నావు' అను మంత్రముచే, ధనుఃధనువును, ప్రయచ్ఛతి=అధ్వర్యుఁడు యజమానున కీయవలెను. ఏతత్=ఈ ధనుఃప్రదానము, విజిత్యై=విజయముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి యజమానునకు ధనుఃప్రదానమును విధించినది. శేషము స్పష్టము.

19. మంత్రము : **శత్రుబాధనాఃస్థేతీమావ్ ।శత్రూనేవాస్య బాధన్తే।**

అర్థము : ''శత్రుబాధనాఃస్థ'' ఇతి ఇషూన్ ప్రయచ్ఛతి='ఓ బాణములారా! మీరు శత్రుబాధకము లగుచున్నారు' అను మంత్రముచే అధ్వర్యుఁడు యజమానునకు బాణముల నొసఁగవలెను. ఏతే=యజమానున కొసఁగఁబడిన యీ బాణములు, అస్య=ఈ యజమానునియొక్క, శత్రూన్=శత్రువులను, బాధన్తే ఏవ=తప్పక బాధించు(మన్నవి)ను.

తాత్పర్యము : ఇచట యజమానునకు బాణప్రదానమును శ్రుతి విధించినది. శేషము స్పష్టము.

20. మంత్రము : **పాతమా ప్రత్యఞ్చం పాతమా తిర్యఞ్చ మన్వఞ్చం మా పాతేత్యాహ।తిస్రో వై శరవ్యాఃప్రతీచీ తిరశ్చ్యనూచీ।తాభ్య ఏవైనం పాన్తి।**

అర్థము : ''పాతమాం ప్రత్యఞ్చం పాతమా తిర్యఞ్చ మన్వఞ్చం మా పాత'' ఇతి ఆహ='ఓ మదీయ బాణములారా! శత్రుబాణము ఎదుటికి వచ్చునపుడు ప్రత్యఙ్ముఖుఁడనై పోవునట్టియు, పార్శ్వములనుండి వచ్చునట్టి శత్రుబాణమునకు అడ్డముగాఁ బోవునట్టియు, వెనుకనుండి వచ్చుచున్న శత్రుబాణమునకు వెనుకగాఁ బోవునట్టియు నన్ను రక్షింపుఁడు' అని యజమానుఁడు అనెను. శరవ్యాఃహింసకములైన పరిణీయ బాణములు, ప్రతీచీ, తిరశ్చీ, అనూచీ=పక్షిమము, అర్థము, అనుసరణము అని, తిస్రఃవై=మూఁడు భేదములు కలవియే అయి ఉన్నవి. తాభ్యఃవీవ=ఆ మూఁడు విధములైన శత్రుబాణములనుండియే, ఇషవఃయజమానునకొసఁగఁబడిన బాణములు, వీనమ్=ఈ యజమానుని, పాన్తి=రక్షించు(చున్నవి)ను.

తాత్పర్యము : ఈ శ్రుతి మంత్రముయొక్క పూర్వ భాగమును వ్యాఖ్యానించినది. శేషము స్పష్టము.

21. మంత్రము : **దిగ్భ్యో మా పాతేత్యాహ।దిగ్భ్య ఏవైనం పాన్తి।**

అర్థము : ''దిగ్భ్యో మా పాత'' ఇతి ఆహ='ఓ మదీయ బాణములారా! దిక్కులనుండి నన్ను రక్షించుము' అని ముఖ్య బ్రాహ్మణము చెప్పినది. (యజమానుఁడు బాణములను ప్రార్థించెను.) ఇషవఃబాణములు, దిగ్భ్యఃదిక్కులనుండియే, వీనమ్=ఈ యజమానుని, పాన్తి=రక్షించు(చున్నవి)ను.

తాత్పర్యము : ఇచట శ్రుతి మంత్రముయొక్క మధ్యమ భాగమును వ్యాఖ్యానించినది. శేషము స్పష్టము.

22. మంత్రము : **విశ్వాభ్యో మా నాష్ట్రాభ్యఃపాతేత్యాహ।అపరిమితాదేవైనం పాన్తి।**

అర్థము : ''విశ్వాభ్యో మా నాష్ట్రాభ్యఃపాత'' ఇతి ఆహ='ఓ మదీయ బాణములారా! నాశ హేతువులైన శత్రుకృత సర్వబాధలనుండియు నన్ను రక్షింపుఁడు' అని ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. (యజమానుఁడు ప్రార్థించెను.) అపరిమితాదేవ=బహువిధమైన గ్రామాపహారాది రూప బాధనుండియే, ఏతే ఇషవఃఈ బాణములు, వీనమ్=ఈ యజమానుని, పాన్తి=రక్షించు(చున్నవి)ను.

తాత్పర్యము : ఇచట శ్రుతి మంత్ర తృతీయ భాగమును వ్యాఖ్యానించినది. శేషము స్పష్టము.

23. మంత్రము : **హిరణ్యవర్ణా వృషసాం విరోక ఇతి త్రిష్టుభా బాహూ ఉద్గృహ్ణాతి ।ఇన్ద్రియం వై వీర్యం త్రిష్టుక్।ఇన్ద్రియమేవ వీర్యముపరిష్టా**

దాత్ధత్తే (ఴ)।

వ్యావృత్యై దాత్రమసీత్యాహామృతగ్ం హిరణ్య మేకతో గమయన్త్యేహ బ్రాహ్మణా నాష్ట్రాభ్యఃపాతేత్యాహ వత్సారీ వ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే సప్తమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

అర్థము : ''హిరణ్యవర్ణా వృషసాం విరోకే'' ఇతి='శత్రు నివారకమైన ఓ వామహస్తమా!, శత్రు మారకమైన ఓ దక్షిణ హస్తమా! సువర్ణ ఖచిత కవచమును ధరించుటచే బంగారమువలె భాసించుచున్న మీరు ఉషోదయ కాలమునందును, సూర్యోదయ కాలమునందును రథోపరిభాగము నధిష్ఠించుఁడు' అను త్రిష్టుభా=త్రిష్టుప్ఛందస్కమైన మంత్రముచే, బాహూ ఉద్గృహ్ణాతి=బాణములను విడుచుటకై బాహువులను పైకి ఎత్తవలెను. లేదా, వైకెత్తిన బాహువుల నభిమంత్రించవలెను. త్రిష్టుక్=త్రిష్టుప్ఛందస్సు, ఇన్ద్రియం వీర్యం వై=హస్త పాదాది సామర్థ్య ప్రద మగుటవలన తత్సామర్థ్య రూపమే, భవతి=అగుచున్నది. తతఃత్రిష్టుప్ఛందస్సుచే అభిమంత్రించుటవలన, ఇన్ద్రియం వీర్యమేవ=హస్తపాదాది సామర్థ్యమునే, యజమానఃయజమానుఁడు, ఆత్మన్ ఉపరిష్టాత్=ఆత్మయందు, ఉపరిభాగమునను, ధత్తే=ధరించినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి బాహువులకు అభిమంత్రణము, లేదా, ఉద్గ్రహణము విధించఁబడుచున్నది. బౌధాయన పక్షమున బ్రాహ్మణము ననుసరించి బాహూద్గ్రహణమే విధించఁబడుచున్నదని చెప్పవలెను. పక్షాంతరమున ఉద్యతములైన బాహువులకు అభిమంత్రణము విధించఁబడుచున్నదని గ్రహించవలెను. యజమానుఁడు ''హిరణ్యవర్ణా వృషసాం విరోకే'' అను త్రిష్టుప్ఛందస్కమైన మంత్రము నుచ్చరించుచు బాణములను విడుచుటకై బాహువులను వైకెత్తవలెను. లేదా -ఎత్తిన బాహువుల నభిమంత్రించవలెను. ఇంద్రియ ప్రద మగుటవలన త్రిష్టుప్ ఇంద్రియ సామర్థ్య రూపముగా వర్ణించఁబడినది.శేషము స్పష్టము.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే సప్తమ ప్రపాఠకే
సప్తమోఽనువాకః

1. మంత్రము : దిశో వ్యాస్థాపయతి । దిశా మభిజిత్యై ।

వేదార్థదీపిక

అవతారిక: ముఖ్యబ్రాహ్మణమునందు ఆమ్నాతములైన రాజసూయ విషయాభిషేకార్థ జల విషయ మంత్రములకు అనుబ్రాహ్మణము షష్ఠానువాకమునందు చెప్పఁబడినది. ముఖ్యబ్రాహ్మణమునం దామ్నాతములైన రాజసూయ విషయ దిగ్వ్యాస్థాపన మంత్రములకు అనుబ్రాహ్మణము ఈ సప్తమానువాకమునందు చెప్పఁబడుచున్నది.

అర్థము : దిశఃప్రాగాది దిక్కులను గూర్చి, వ్యాస్థాపయతి=రాజసూయ యాగ కర్తను వివిధ దిక్కుల కభిముఖునిగా పయనింపఁజేయవలెను. వీతత్=ఈ వ్యాస్థాపనము, దిశామ్=దిక్కులయొక్క, అభిజిత్యై=అంతటను జయముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : అధ్వర్యుఁడు రాజసూయ యాగకర్తను వివిధ దిగభిముఖునిగా పయనింపఁజేయవలెను. ఈ పయనింపఁజేయుట సర్వదిగ్విజయమున కగును. ఇచట శ్రుతి యజమానునకు దిగ్వ్యాస్థాపనమును విధించినది.

2. మంత్రము : యదను ప్రక్రామేత్ । అభి దిశో జయేత్ । ఉత్తు మాద్యేత్ ।

అర్థము : అను ప్రక్రామేత్ యత్=అధ్వర్యుఁడు యజమాన మనుసరించి పాదముచే పయనించుచో, దిశఃదిక్కులను, అభిజయేత్=అంతటను జయించును. తు=కాని, ఉన్మాద్యేత్=బుద్ధిభ్రమను పొందును.

తాత్పర్యము : యజమానుని దిక్కులందు పయనింపఁజేసిన అధ్వర్యునకు మానసమైన అనుక్రమణమును విధించుటకై శ్రుతి ప్రస్తుతించుచున్నది.అధ్వర్యుఁడు యజమానుతోఁ గూడ పాదముతో పయనము చేయుచో దిక్కుల అభిజయము కలుగును కాని, అతఁడు బుద్ధిభ్రాంతిని పొందును.

3. మంత్రము : మనసా ఽను ప్రక్రామతి । అభి దిశో జయతి । నోన్మాద్యతి ।

అర్థము : మనసా=మనస్సుచే, అను=యజమాను ననుసరించి, ప్రక్రామతి=పయనించవలెను. దిశఃఅభిజయతి=దిక్కుల నంతటను జయించును. న ఉన్మాద్యతి=బుద్ధి భ్రమము నొందఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి అధ్వర్యునకు మానసమైన అనుక్రమణమును విధించుచున్నది. శేషము స్పష్టము.

4. మంత్రము : సమిధమా తిష్ఠేత్యాహ। తేజ ఏవావరున్ధే (౦) । ఉగ్రమా తిష్ఠేత్యాహ। ఇన్ద్రియ మేవావరున్ధే । విరాజమా తిష్ఠేత్యాహ। అన్నాద్య మేవావరున్ధే। ఉదీచీమా తిష్ఠేత్యాహ। పశూనేవావరున్ధే। ఊర్ధ్వమా తిష్ఠేత్యాహ। సువర్గమేవ లోక మభిజయతి।

అర్థము : ''సమిధమా తిష్ఠ'' ఇతి ఆహ='ఓ యజమానుఁడా! నీవు తూర్పు దిక్కు నాక్రమించి యుండుము' అని అధ్వర్యుఁడు ముఖ్యబ్రాహ్మణమున చెప్పెను. యజమానఃయజమానుఁడు, తేజఃతేజస్సును, అవరున్ధే ఏవ=నిశ్చయముగా తేజస్సును

పొందును. (సమిచ్ఛబ్దము దీప్తి ప్రతిపాదకమగుటచే తేజఃప్రాప్తి కలుగును.) ''ఉగ్రామా తిష్ఠ'' ఇతి ఆహ=ఓ యజమానుఁడా! నీవు దక్షిణ దిక్కు నాక్రమించియుండుమని అధ్వర్యుఁడు ముఖ్యబ్రాహ్మణమున చెప్పెను. ఇన్ద్రియమ్ వీవ=ఇంద్రియ సామర్థ్యమునే, అవరున్ధే=యజమానుఁడు పొందును. (ఉగ్ర శబ్దము ఇంద్రియబలోపేతత్వమును చెప్పును కనుక ఇంద్రియ ప్రాప్తి కలుగును.) ''విరాజమా తిష్ఠ'' ఇతి ఆహ=ఓ యజమానుఁడా! నీవు పశ్చిమ దిక్కు నాక్రమించి యుండుమని అధ్వర్యుఁడు (శ్రుతి) చెప్పెను. అన్నాద్యమేవ=శ్రేష్ఠమైన అన్నమునే, అవరున్ధే=యజమానుఁడు పొందును. ('అన్నం వై విరాట్' అను శ్రుతి ననుసరించి అన్నప్రాప్తి కలుగును.) ''ఉదీచీమా తిష్ఠ'' ఇతి ఆహ='ఓ యజమానుఁడా! ఉత్తర దిక్కు నాక్రమించియుండుము' అని అధ్వర్యుఁడు (శ్రుతి) చెప్పెను. పశూన్ వీవ=పశువులనే, అవరున్ధే=యజమానుఁడు పొందును. ('యర్హి పశుమాప్రీత ముదఙ్ఙం నయన్తి' అను శ్రుతి పశువునకు ఉత్తర దిక్సంబంధమును చెప్పుటవలన పశుప్రాప్తి కలుగును.) ''ఊర్ధ్వమా తిష్ఠ'' ఇతి ఆహ='ఓ యజమానుఁడా! నీవు ఊర్ధ్వ దిక్కు నాక్రమించియుండుము' అని అధ్వర్యుఁడు (శ్రుతి) చెప్పెను. సువర్గం లోకమేవ=స్వర్గలోకమునే, అభిజయతి=యజమానుఁడు అంతటను జయించును. (స్వర్గలోకము ఊర్ధ్వభాగమున నుండుటవలన అభిజయము కలుగును.)

తాత్పర్యము : ఇచట శ్రుతి సమీదాదులైన దిక్కుల నామములను ప్రశంసించినది. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది.

5. మంత్రము : అనూజ్జిహీతే । సువర్గస్య లోకస్య సమష్ట్యై (౨) ।

అర్థము : ఏతత్=ఇది, సువర్గస్య లోకస్య=స్వర్గలోకమునొక్క, సమష్ట్యై=ప్రాప్తికై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి విహితమైన మానసమైన అనుక్రమణమును ప్రశంసించినది. శేషము స్పష్టము.

6. మంత్రము : మారుత ఏష భవతి । అన్నం వై మరుతఃI అన్న మేవావరున్ధే ।

అర్థము : ఏషఃఈ పురోడాశము, మారుతఃమరుద్దేవతాకము, భవతి=కావలెను. అన్నం వై=అన్నమే, మరుతఃమరుత్తులు. అతఃఈ కారణమువలన, అయమ్=మరుద్దేవతాక పురోడాశమును నిర్వాపము చేసిన ఈ యజమానుఁడు, అన్నమ్=అన్నమును, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందును.

తాత్పర్యము : యజమానుని దిగ్వ్యాస్థానానంతరము మరుద్దేవతలకై 'మారుత మేకవిగ్ంశతి కపాలం నిర్వపతి' అను కల్పసూత్రము పురోడాశ నిర్వాపమును విధించినది. ఈ అనుబ్రాహ్మణము చెప్పిన మరుద్దేవతాక పురోడాశ విధినే ఆ కల్పసూత్రము చెప్పినది.శేషము స్పష్టము.

7. మంత్రము : ఏకవిగ్ంశతికపాలో భవతి ప్రతిష్ఠిత్యై ।

అర్థము : ఏకవిగ్ంశతి కపాలఃభవతి=పూర్వోక్త మారుత పురోడాశము ఏకవింశతి కపాల సంస్కృతము కావలెను. ఏతత్=ఈ ఏకవింశతిత్వము, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠ (దృఢస్థితి) కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వోక్త పురోడాశమందు ఏకవింశతిత్వ రూప గుణవిశేషమును విధించినది. 'ఏకవిగ్ంశఃస్తోమానాం ప్రతిష్ఠా' అని చెప్పఁబడుటవలన ఏకవింశతిత్వమునకు ప్రతిష్ఠా హేతుత్వము వీర్చుచున్నది.

8. మంత్రము : యో కరణ్యే కనువాక్యో గణఃతం మధ్యత ఉపదధాతి । గ్రామ్యేభ్యో వై పశుభ్యో రారణ్యా న్పశూ న్పరిగృహ్ణాతి । తస్మాద్గ్రామ్యై ర్

పశుభి ర్రారణ్యాఃపశవఃపరిగృహీతాఃI

అర్థము : అరణ్యే=అరణ్యమునందు, అనువాక్యాఁ గణాఁ=అధ్యయనము చేయఁదగిన అనువాకమునందు ఆమ్నాతమైన మరుద్గణము, యఁ=ఏది, అస్తి=కలదో, తమ్=ఆ మరుద్గణమును, మధ్యతఁ=ఈద్యజ్ఞేత్యాది మంత్రమునందు (కా.1, ప్ర.8, అను.13) చెప్పఁబడిన 'ఈద్యట్' ఇత్యాది మరుద్గణములు రెండింటియొక్క మధ్యమునందు, ఉపదధాతి=ఉంచవలెను. గ్రామ్యైఃపశుభిఁ వీవ=గ్రామ్యపశువులచేతనే, అరణ్యాన్ పశూన్=అరణ్యపశువులను, పరిగృహ్ణాతి=పరిగ్రహించినవాఁడగుచున్నాఁడు. తస్మాత్=ఆకారణమువలన, గ్రామ్యైఃపశుభిఁ=గ్రామ్యపశువులచే, అరణ్యాఁపశవఁ=అరణ్యపశువులు, పరిగృహీతాఁ=పరిగ్రహించఁబడినవి.

తాత్పర్యము : కపాలోపధాన మంత్రముల శేషమును పూరించుటకై యిచట శ్రుతి గణాంతరమును విధించుచున్నది. ముఖ్యబ్రాహ్మణమునందు ''ఈద్యట్చాన్యాద్యఙ్ఙ'' అను మంత్రమునందు వీడుగురేసి మరుత్తులు కల రెండు మరుద్గణములు చెప్పఁబడినవి. ఈద్యట్ ఇత్యాదికములు ఆ యా మరుద్దేవతల నామధేయములు. మరుద్రూపమున భావన చేయఁబడిన ఉపధేయములైన కపాలములు కూడ ఆ 'ఈద్యట్' ఇత్యాది నామధేయములు కలవిగా పేర్కొనఁబడినవి. ఆ మరుద్గణములలో 'ఈద్యట్' ఇత్యాదికము సప్తసంఖ్యా యుక్తము ఒకటియు, 'ఋక్రజ్యోతిఃఇత్యాది సప్తసంఖ్యా యుక్తమైన ఇంకొక గణము ఒకటియుఁ గలవు. అరణ్యమునకు వెళ్లి అచట అధ్యయనము చేయఁదగిన అనువాకమునందు 'ధునిశ్చ ధ్వాన్తశ్చ' అను సప్తసంఖ్యా యుక్తమైన మఱియొక గణము పేర్కొనఁబడినది. ఆ అనువాక్య గణమును 'ఈద్యట్' ఇత్యాది గణద్వయ మధ్యమున ఉంచవలెను. ధుని, ధ్వాంత, ధ్వన, ధ్వనయన్, నిలింప, విలింప, విక్షిప నామధేయములు గల మరుత్తులు ఆ అనువాక్య గణమునందు పేర్కొనఁబడినారు.

ఈ అనువాక్యగణమును గణద్వయ మధ్యమున ఉపధానము చేయఁగా, ఇరు వైపులందు ఉన్నటువంటి గ్రామ్యపశువులచే సంతతను అవరోధము చేసి అరణ్య పశువులను పరిగ్రహించినవాఁడగును. అరణ్య గణము మధ్యమందు ప్రక్షిప్త మైనది కనుకనే లోకమునందుఁ గూడ అరణ్యమునందు సంచరించుమనఁబడి హరిణాదులను తెచ్చి అవి పాఱిపోకుండుటకై గ్రామమందు పరిచయము కలిగియున్న హరిణాదులతో రెండు వైపులను ఒక త్రాటిచే బంధించి తీసికొనుచున్నారు.

9. మంత్రము : పృథివ్యైన్యఃఁ। అభ్యషిఞ్చత (౩)। స రాష్ట్రం నాభవత్। స ఏతాని పార్ష్న్యపశ్యత్। తాన్యజుహోత్। తైర్వై స రాష్ట్ర మభవత్।

అర్థము : వైన్యఃవేనుని కుమారుఁడైన, పృథిఃపృథి అను రాజు, అభ్యషిఞ్చత=రాజ్యమునందు అభిషిక్తుఁడయ్యెను. సఃఆ పృథిరాజు, రాష్ట్రమ్=రాష్ట్రమును, నాభవత్=పొందలేదు. సఃఆపృథిరాజు, ఏతాని పార్ష్ణీని=ఈ ''అగ్నయే స్వాహా'' ఇత్యాది పార్ష్ణసంజ్ఞక మంత్రవాక్యములను, అపశ్యత్=రాష్ట్ర ప్రాప్తి సాధనములనుగా, చూచెను (తెలిసికొనెను). తాని=ఆ మంత్రవాక్య సాధ్యములైన హవిస్సులను, అజుహోత్=హోమము చేసెను. తైఃవైఆ హోమములచేతనే, సఃఆ పృథి రాజు, రాష్ట్రమ్=రాష్ట్రమును, అభవత్ (ప్రాప్నోత్)=పొందెను.

తాత్పర్యము : పార్ష్ణహోమమునను విధించుటకై ఇచట శ్రుతి ప్రస్తుతించుచున్నది. వేనుని కుమారుఁడైన పృథి యను ఒక రాజు రాజసూయమునందు పార్ష్ణహోమమును చేయకుండ అభిషించఁబడెను. అందువలన అతఁడు రాజ్యమును పొందలేదు. ఇందువలన రాష్ట్ర ప్రాప్తికై ఆ పృథిరాజు పార్ష్ణసంజ్ఞకములైన ''అగ్నయే స్వాహా'' ఇత్యాది మంత్రవాక్యములను చూచి (తెలిసికొని) ఆ మంత్రములచే హవిస్సులను హోమము చేసి రాష్ట్రమును పొందెను.

10. మంత్రము : యత్పార్ష్ణి జుహోతి। రాష్ట్రమేవ భవతి।

అర్థము : పార్ష్ణి=పార్ష్ణహవిస్సులను, జుహోతి యత్=హోమము చేయుచున్నచో, రాష్ట్రమ్=రాష్ట్రమును, భవత్యేవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పార్ష్ణహోమములను విధించుచున్నది. రాజసూయ యాగకర్త పార్ష్ణహోమముల ననుష్ఠించవలెను. అప్పుడతఁడు రాష్ట్రమును తప్పక పొందును.

11. మంత్రము : బార్హస్పత్యం పూర్వేషా ముత్తమం భవతి। ఐన్ద్ర ముత్తరేషాం ప్రథమమ్। బ్రహ్మ చైవాస్మై క్షత్రం చ సమీచీ దధాతి। అథో బ్రహ్మన్నేవ। క్షత్రం ప్రతిష్ఠాపయతి (౪)।

అర్థము : బార్హస్పత్యమ్=''బృహస్పతయే స్వాహా'' అను మంత్రవాక్యము, పూర్వేషామ్=''అగ్నయే స్వాహా'' ఇత్యాదులైన మొదటి ఆఱు మంత్రములలో, ఉత్తమం భవతి=చరమ మగుచున్నది. ఐన్ద్రమ్=''ఇన్ద్రాయ స్వాహా'' అను మంత్రవాక్యము, ఉత్తరేషామ్=తదనంతర మంత్రవాక్యములలో, ప్రథమమ్=మొదటిది, భవతి=అగుచున్నది. బ్రహ్మచ=బ్రాహ్మణజాతిని, క్షత్రం చ=క్షత్రియజాతిని, అస్మై=ఈయజమానునికొఱకు, సమీచీ=పరస్పరస్నేహయుక్తముగా, దధాతి=ఆ మంత్రవాక్యముల ద్వయము పూర్వోత్తర భావమునే చేయుచున్నది. అథో=మఱియు, బ్రహ్మన్నేవ=బ్రాహ్మణునియందే, క్షత్రమ్=క్షత్రియుని, ప్రతిష్ఠాపయతి=ప్రతిష్ఠితుని చేయుచున్నది.

తాత్పర్యము : పార్ష్ణహోమ మంత్రములలోని షష్ఠ సప్తమ మంత్రములను శ్రుతి ప్రశంసించుచున్నది. ''బృహస్పతయే స్వాహా'' అను మంత్రవాక్యము ''అగ్నయే స్వాహా'' ఇత్యాది మంత్రవాక్యములలో చివఱిది. ''ఇన్ద్రాయ స్వాహా'' అను మంత్రవాక్యము తదుత్తర మంత్రవాక్యములకు మొదటిది. అనఁగా ఆ రెండు మంత్రవాక్యములు వరుసఁగా నున్నవి. బృహస్పతి యింద్రుఁడును వరుసఁగా బ్రాహ్మణ క్షత్రియాభిమాను లగుటవలన ఈ మంత్ర వాక్యద్వయము ఈయజమానునికొఱకు ఆ జాతిద్వయమును పరస్పరస్నేహ యుక్తమునుగాఁ జేయును. మఱియు ఆ మంత్రము పూర్వోత్తర భావమునే బ్రాహ్మణునియందే క్షత్రియుని ప్రతిష్ఠింపజేయును. క్షత్రియుని బ్రాహ్మణానుకూలునిగాఁ జేయుననియర్థము.

12. మంత్రము : షట్పురస్తా ద్దభిషేకస్య జుహోతి। షడుపరిష్టాత్। ద్వాదశ సంపద్యన్తే। ద్వాదశ మాసాఃసంవత్సరఃసంవత్సరఃఖలు వై దేవానాం పూఃదేవానామేవ పురం మధ్యతో వ్యవసర్పతి। తస్య న కుతశ్చనోపావ్యాధో భవతి।

అర్థము : షట్=మొదటి హవిష్షట్కమును, అభిషేకస్య=అభిషేకమునకు, పురస్తాత్=పూర్వము (ముందు), జుహోతి=హోమము చేయవలెను. షట్=ద్వితీయ హవిష్షట్కమును, ఉపరిష్టాత్=అభిషేకమున కనంతరము, జుహోతి=హోమముచేయవలెను. ద్వాదశసంపద్యన్తే=మొత్తము పండ్రెండు హోమము లగుచున్నవి. ద్వాదశమాసాఃపండ్రెండు మాసములు, సంవత్సరఃసంవత్సరము, భవతి=అగుచున్నది. సంవత్సరఃసంవత్సరము, దేవానామ్=దేవతలకు, పూఃఖలు వై పురమేయగుచున్నది కదా! అయమ్=ఈ విధముగ హోమము చేసిన యజమానుఁడు, మధ్యతఃమధ్యమున, వ్యవసర్పతి=ప్రవేశించినవాఁడగుచున్నాఁడు. తస్య=ఆ యజమానునకు, కుతశ్చన=ఏ ఒక్కనినుండియు, ఉపావ్యాధో భవతి=బాధ కలుగుట లేదు.

తాత్పర్యము : రాజసూయ యాగకర్త రాజసూయమునందు పార్ష్ణహోమములలో ప్రథమ షట్కమునకు అభిషేకమునకు పూర్వము, ద్వితీయ షట్కమును అభిషేకమున కనంతరము చేయవలెను. ప్రతి వసంతమందు దేవతలు సోమమును త్రాగుచుండుటవలన భోగస్థాన మగుటచే సంవత్సరము దేవతలకు పురముఁబంటి దగుచున్నది. పురమునందు పణ్యవీధి (అంగడివీధి) ఉభయ పార్శ్వములందు వ్యవస్థితములైన రెండు వాటికలతో కూడియుండును. అందు పోవుచున్న పురుషుఁడు చోరులచే బాధింపఁబడఁడు. ఆ విధముగనే పార్శ్వములైన రెండు హోమషట్కముల మధ్యమున

అభిషేకముకొఱకు యజమానుఁడు దేవపుర మధ్యమునందు ప్రవేశించుచున్నాఁడు. ఆ యజమానునకు ఏ యితరునినుండియు బాధ కలుగదని యర్థము. ఇచట శ్రుతి అభిషేకమునకు పూర్వోత్తర సమయములందు హోమ షట్కమును విధించినది.

13. మంత్రము : భూతా॑నా మవేష్ఠీ ర్జుహోతి । అ॒క్తా॒త్ర వై మృత్యు॑ర్భ॒యతే । య॒త్ర య॒క్తై॒వ మృత్యు॑ర్భ॒యతే । త॒త ఏ॒వైన॑ మవయజతే।

త॒స్మా॒ద్రా॒జ॒సూ॒యేఽ॑జా॒నః స॒ర్వమా॑యు॒రే॑తి । స॒ర్వే॑ హ్యస్య మృత్యవే కవేష్టాఁ । త॒స్మా॒ద్రా॒జ॒సూ॒యేఽ॑జా॒నో నాధి॑చరి॒తవై ।

ప్ర॒త్యఙే॑న మభిచారఁ స్రు॒ణతే (ఽ) ।

ర్జు॒న్తే ప॑మ॒ష్యా అసిన్వత స్థాపయతి జాయతే పఞ్చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే సప్తమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ 7 ॥

అర్థము : భూతానామ్=యక్షరాక్షస పిశాచాదులయొక్క అవేష్టిః=వినాశమునకు హేతువులైన ఆహుతులను, జుహోతి=హోమము చేయవలెను. అక్తాత్ర వై=సంధ్యాకాలమునందు, మధ్యరాత్రమునందు, నిర్ఋతిదేశమునందు, ఉచ్ఛిష్టప్రదేశమునందు, బాల్యాద్యవస్థయందును, వ్యత్యయః=భూతోపద్రవరూప వ్యత్యయము, జాయతే=పుట్టుచున్నది. యత్ర యత్రైవ=ఎచ్చటెచ్చటైతే, మృత్యుః జాయతే=మృత్యువు ఉత్పన్న మగుచున్నదో, తతః ఏవ=ఆ దేశ కాలములనుండి, అవస్థావిశేషమునుండియు, ఏనమ్=ఈ మృత్యువును, అవయజతే=అవేష్టి హోమకర్త ఈ అవేష్టి హవిర్హోమముచే నశింపఁజేయుచున్నాఁడు. తస్మాత్=ఆ మృత్యు నాశమువలన, రాజసూయేన ఈజానః=రాజసూయ యాగము చేయుచున్న యజమానుఁడు, సర్వమ్ అయుః=సంపూర్ణమైన ఆయువును, ఏతి=పొందుచున్నాఁడు.

సర్వే అవేష్టాఃః=సమస్తములైన అవేష్టిహోమములు, అస్య=ఈ యజమానునియొక్క, మృత్యవః=మృత్యు నాశకములు, భవన్తి. తస్మాత్=ఆ కారణమువలన, రాజసూయేన ఈజానః=రాజసూయ యాగము చేయుచున్న యజమానుఁడు, నాధిచరితవై=అభిచారహోమము చేయరాదు. అభిచారః=పరులచే చేయఁబడిన అభిచారహోమము, ప్రత్యక్=అభిచార కర్త కభిముఖమై, ఏనమ్=ఈ అభిచారకర్తను, స్రుణతే=నశింపఁజేయుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి అవేష్టాహుతి హోమమును విధించుచున్నది. ముఖ్యబ్రాహ్మణమునందు ''అగ్నయే స్వాహా'' ఇత్యాది మంత్రజాతమందు ఇరువదినాలుగు ఆహుతులు ఆమ్నాతము లైనవి. వానిలో మొదటి పండ్రెండు ఆహుతులు పెళ్ళ సంజ్ఞకములు. ''పృథివ్యై స్వాహా'' ఇత్యాది ద్వాదశ మంత్ర సాధ్యములైన పండ్రెండు ఆహుతులు అవేష్టులనఁబడును. ఈ ఆహుతులు యక్ష రాక్షస పిశాచాదుల మృత్యువునకు హేతువులు. కనుక రాజసూయ యాగ కర్త ఈ ఆహుతులను హోమము చేయవలెను. సంధ్యాకాలమందు, మధ్యరాత్రమందు, నిర్ఋత దేశమునందు, ఉచ్ఛిష్ట ప్రదేశమందు, బాల్యాద్యవస్థయందును భూతోపద్రవ రూపమైన మృత్యువు ఉత్పన్న మగుమండును. రాజసూయ యాగకర్త ఈ అవేష్టి హోమముచే ఆ దేశమునుండియు, కాలమునుండియు, అవస్థా విశేషమునుండియు ఈ భూతోపద్రవ రూప మృత్యువును నశింపఁజేయును. ఆ మృత్యు నాశమువలన రాజసూయయాజి సంపూర్ణాయువును పొందును. శత్రువులచే అపాదించఁబడిన భూతాద్యుపద్రవము రాజసూయ యాగకర్తను పొందదు కనుక, రాజసూయయాజి అభిచార హోమమును చేయరాదు. శత్రువులచేఁ జేయఁబడిన అభిచారము తత్కర్తకే అభిముఖమై ఆ అభిచారకర్తను నశింపఁజేయును.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే సప్తమ ప్రపాఠకే

అష్టమోఽనువాకః

1. మంత్రము : సో॑మస్య త్విషిరసి తవేవ మే త్విషి ర్భూయాదితి కార్ష్ణలచర్మోపస్తృణాతి । యైవ సోమే త్విషిఃయా కార్ష్ణలే ।

తామే॑వ॒రున్ధే ।

అవతారిక: సప్తమానువాకమునందు దిగ్వ్యవస్థాపన మంత్రములకు బ్రాహ్మణము చెప్పఁబడినది. ఈ అష్టమానువాకమునందు రాజసూయ యాగకర్తకు రాజ్యాభిషేక మంత్రములకు బ్రాహ్మణము చెప్పఁబడుచున్నది.

అర్థము : ''సోమస్య త్విషిరసి తవేవ మే త్విషిర్భూయాత్'' ఇతి='ఓ కార్ష్ణలచర్మమా! నీవు సోముని దీప్తి వగుచున్నావు. నీకువలె నాకును దీప్తి యగుఁగాక' అను మంత్రమునే, కార్ష్ణలచర్మ=పులితోలును, ఉపస్తృణాతి=పఱచవలెను. సోమే=సోమునియందు, యా త్విషిః=ఏ కాంతి కలదో, కార్ష్ణలే=కార్ష్ణలమందు, యా=ఏ కాంతి కలదో, తామేవ=ఆ కాంతినే, అవరున్ధే=యజమానుఁడు పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ప్రకాస్తయను ఋత్విజుని స్థానమున కగ్రభాగమున ఖాదిరమైన ఆసందిని కాని, పౌదుంబరమైన ఆసందిని కాని ప్రతిష్ఠించి ఈ మంత్రమును పఠించుచు ఆ ఆసందియందు పులితోలును ప్రాచీనగ్రీవముగాను, ఉత్తరలోమముగాను పఱచవలెను. కార్ష్ణల చర్మ గతమైన దీప్తిని చూచి సోమదీప్తిగా భావన చేయుటవలన ఉభయప్రాప్తి కలుగును. ఖాదిరము=చంద్రవృక్షమునకు సంబంధించినది. పౌదుంబరము=మేడివృక్షమునకు సంబంధించినది. ఆసంది=పీట లేక - చిన్న కుర్చీ. ప్రాచీనగ్రీవము=మెడ తూర్పుగా నుండునది. ఉత్తరలోమము=రోమములు ఉపరిభాగమున ఉండునది. (ఈ వివరణము కల్పసూత్రము ననుసరించి చేయబడినది. ఇచట కార్ష్ణల చర్మోపస్తరము విధించబడినది.)

2. మంత్రము : మృత్యో॒ర్యా ఏ॒ష వర్ణ॑ । య॒చ్ఛార్ష్ణ॑లః । అ॒మృత॒గ్ం హిర॑ణ్యమ్ । అ॒మృత॑మసి మృత్యో॒ర్మా పా॑హి॒ హిర॑ణ్య ము॒పాస్య॑తి।

అ॒మృ॒తమే॒వ మృ॒త్యో॒రన్త॑ర్ధత్తే । శ॒తమా॑నం భవతి (ఁ) । శ॒తాయుఃర్వై పురుషఃః శ॑తే॒న్ద్రి॑యఃర్వీ॒ర్య॑ । ఆయు॑ష్యే॒వేన్ద్రి॑యే ప్ర॒తితి॑ష్ఠతి।

అర్థము : కార్ష్ణలః యత్ = కార్ష్ణలము ఏది కలదో, ఏషఃః=ఇది, మృత్యోఃః=మృత్యువుయొక్క, వర్ణఃః ఏవ=దేహమే. హిరణ్యమ్=బంగారము, అమృతమ్=అమృత స్వరూపము. (నాశము లేనిది.) ''అమృతమసి మృత్యోర్మా పాహి'' ఇతి='ఓ హిరణ్యమా! నీవు అమృత స్వరూపము (మరణము లేనిదానవు.) అగుచున్నావు. కావున మృత్యువునుండి నన్ను రక్షింపుము' అను మంత్రమునే, హిరణ్యమ్=బంగారమును, ఉపాస్యతి=పూర్వోక్తమైన కార్ష్ణల చర్మముపైని ఉంచవలెను. తేన=ఆ హిరణ్యము నుంచుటచే, మృత్యోఃః అన్తఃః=మృత్యువుయొక్క లోపల, అమృతమేవ=అమృతమునే, ధత్తే=అధ్వర్యుఁడు ఉంచినవాఁడగుచున్నాఁడు. శతమానం భవతి=ఆ హిరణ్యము శతమానమై యుండవలెను. శతాయుఃర్వై, పురుషఃర్వై, శతేన్ద్రియఃర్వీ, ఆయుష్యేవ, ఇన్ద్రియే, ప్రతితిష్ఠతి. (శతమానమ్ ఇత్యాది మంత్రమునకు వివరణమును సప్తమానువాకమునందలి పంచమ మంత్ర వ్యాఖ్యానమున చూడవలెను.)

తాత్పర్యము : కార్ష్ణలము మృత్యువుయొక్క దేహమే. బంగారము అమృత స్వరూపము (మరణము లేనిది). అధ్వర్యుఁడు కార్ష్ణల చర్మమువైని అమృతమసీత్యాది మంత్రమును పఠించుచు బంగారము నుంచవలెను. అప్పుడు అధ్వర్యుఁడు మృత్యువులోపల అమృతమునే ఉంచినవాఁడగును. ఆ బంగారము శతమానమై యుండవలెను. శేషము స్పష్టము. ఇచట హిరణ్య స్థాపనము, తత్ప్రమాణమును క్రమముగ విధించఁబడినది.

3. మంత్రము : దివ్యాన్మా పాహిత్యుపరిష్టా ద్వధినిదధాతి ।ఉభయత ఏవాస్మై శర్మ దధాతి।

అర్థము : ''దివ్యాన్మా పాహి'' ఇతి='ప్రకాశాత్మకమైన ఓ సువర్ణపాత్రమా! నీవు నన్ను రక్షింపుము' అను మంత్రముచే, ఉపరిష్టాత్=యజమానుని శిరమునపైని, అధినిదధాతి=సువర్ణ పాత్రము నుంచవలెను. ఉభయతః ఏవ=డిర్ష్వాధోభాగములు రెండింటినుండియే, అస్మై=ఈ యజమానునికొఱకు, శర్మ=సుఖమును, దధాతి=ఉంచినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : అధ్వర్యుఁడు ''దివ్యాన్మా పాహి'' అను మంత్రమును పఠించుచు యజమానుని శిరస్సుపై నభిషేక జలసేచన నిమిత్తము శతచ్ఛిద్రములు గల సువర్ణపాత్రము నుంచవలెను. అధోభాగమైన శార్దూలచర్మమందు సువర్ణము నుంచవలెనని పూర్వమంత్రమున చెప్పఁబడినది. యజమానునకు డిర్ష్వాధోభాగములందు అమృత రూపమైన సువర్ణము స్థాపిత మగుటవలన అధ్వర్యుఁడు యజమానునకు ఉభయ భాగములనుండియు సుఖమును కలుగఁజేయుచున్నాఁడు. ఇవఁట శిరోభాగమున సువర్ణ స్థాపనము విధించఁబడినది.

4. మంత్రము : అవేష్టా దందశూకా ఇతి క్లీబం సీసేన విధ్యతి ।దందశూకానేవావయజతే ।తస్మాత్క్లీబం దందశూకా దగ్ంశుకాఃఁ।

అర్థము : ''అవేష్టా దందశూకాఃఁ'' ఇతి='సర్పములు నశింపఁజేయఁబడినవి' అను మంత్రముచే, క్లీబమ్=నపుంసకుని, సీసేన=సీసముచే, విధ్యతి=గ్రుచ్చవలెను. దన్దశూకానేవ=సర్పములనే, అవయజతే=తొలఁగించిన వాఁడగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, క్లీబమ్=నపుంసకుని, దన్దశూకాఃఁ=సర్పములు, దంశుకాఃఁ=కఱచునవి, భవన్తి=అగుచున్నవి.

తాత్పర్యము : అధ్వర్యుఁడు ''అవేష్టా దన్దశూకాఃఁ'' అను మంత్రమును పఠించుచు యజమానునకు దక్షిణ భాగమున ఆసీనుఁడై యున్న నపుంసకుని సీసముచే గ్రుచ్చవలెను. అప్పుడు అధ్వర్యుఁడు సర్పములనే తొలఁగించినవాఁడగును. సర్పముగా భావన చేయఁబడిన సీసమును క్లీబునిపైని పడవేయుటవలన లోకమునందుఁ గూడ వల్మీకోపేతమైన (పుట్టలోఁ గూడియున్న) అరణ్యమునందు వెళ్లుచున్న నపుంసకుని సర్పములు కఱచునవి యగుచున్నవి. ఇచఁట క్లీబునకు సీస వేధ విధించఁబడినది.

5. మంత్రము : నిరస్తం నముచేఃశిర ఇతి లోహితాయసం నిరస్యతి పాప్మానమేవ నముచిం నిరవదయతే ।

అర్థము : ''నిరస్తం నముచేఃశిరఃఁ'' ఇతి='నముచి రాక్షసుని శిరము తొలఁగించఁబడినది' అను మంత్రముచే, లోహితాయసమ్=రాగివస్తువును, నిరస్యతి=వేది బహిర్భాగమున పడవేయవలెను. అనేన=దీనిచే, పాప్మానమ్=పాపరూపుఁడైన, నముచిమేవ=నముచినే, నిరవదయతే=తొలఁగించినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : ''నిరస్తం నముచేఃశిరఃఁ'' అను మంత్రమును పఠించుచు యజమానుఁడు ఎడమ పాదముచే రాగివస్తువును వేది బహిర్భాగమునకు త్రోయవలెను. ఇట్లు చేయుటవలన పాపరూపుఁడైన నముచినే తొలఁగించినట్లగును. యజమానుఁడు ఆసంది నెక్కుచు ''అవేష్టా దన్దశూకాఃఁ'' అను మంత్రమును చదువుచు కుడిపాదముచే సీసమును నపుంసకుని పైని ''నిరస్తం నముచేఃశిరఃఁ'' అను మంత్రమును పఠించుచు నాపికుని (మంగలి) పైని ఎడమ పాదమునిరాగివస్తువును ఉంచవలెనని, ఆ ఉభయులను వేది బహిర్భాగమునందు తొలఁగించవలెనని యిట ''తామారోహన్యజమానఃఁ'' అను ఆపస్తంబసూత్రము చెప్పుచున్నది. ఇచఁట లోహితాయస నిరసనము విధించఁబడినది. పూర్వము ఫేనము (సముద్రపు నురుఁగు) చే పడవేయఁబడిన నముచి శిరము ఈ తామ్రరూపముగా పరిత్యక్తమైనదని, ఈ తామ్రమును నాపికునిపైని ఉంచవలెనని యిట విద్యారణ్యమున స్పష్టీకరించఁబడినది.

6. మంత్రము : ప్రాణా అత్మనఃపూర్వేకభిషిచ్యా ఇత్యాహుః (౨) ।సోమో రాజా వరుణఃదేవా ధర్మసువశ్చ యే ।తే తే వాచగ్ం సువన్తం తే తే ప్రాణగ్ం సువన్తా మిత్యాహ।ప్రాణానేవాత్మనఃపూర్వా నభిషిఞ్చతి ।

అర్థము : ప్రాణాఃఁ=వాక్ప్రముఖాదులు, అత్మనఃఁ=యజమానునికంటె, పూర్వేఁ=పూర్వములై (పూర్వమందు), అభిషిచ్యాఃఁ=అభిషేకించఁబడినవి, ఇతి=అని, ఆహుఃఁ=అధ్వర్యులు చెప్పిరి. ''సోమో రాజా వరుణఃదేవా ధర్మసువశ్చ యే, తే తే వాచగ్ం సువన్తం తే తే ప్రాణగ్ం సువన్తామ్'' ఇతి ఆహ='ఓ యజ్ఞకర్తా! సోమరాజు, వరుణరాజు, అగ్న్యాది దేవతలు, ఎవరెవరు ధర్మమును తెలిసినవారైయున్నారో, వా రందఱు నీయొక్క వాగాదులైన ఇంద్రియములను తెలిసికొందురు గాక' అని ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడు పలికెను. ప్రాణానేవ=వాగాదులనే, ఆత్మనఃఁ=యజమానునికంటె, పూర్వాన్=ప్రథమములనుగా, అభిషిఞ్చతి=అధ్వర్యుఁడు అభిషేకము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : ''సోమో రాజా వరుణో దేవాఃఁ'' అనునది అభిమంత్రణ మంత్రపాఠము. యజమానుని అభిషేమముకంటె పూర్వము యజమానుని వాగాదులను సోమ వరుణాది దేవతలు తెలిసికొందురు (గుర్తింతురు) గాక యని ఆ అభిమంత్రణ పాఠమునందు చెప్పఁబడుటవలన యజమానుని వాగాదులు యజమానుని అభిషేకమునకంటె పూర్వమే అభిషేకించఁబడినవని అధిజ్ఞులు చెప్పినారు. అమూర్తములైన ఆ వాగాదులకు ''సోమో రాజా'' ఇత్యాది మంత్రపాఠ మాత్రమునే అభిషేకము యుక్తము కదా! సోమాది దేవతలు అభిషిక్తములైన వాగాదులను తెలిసికొందురనియే అవగత మగుచున్నది. ఆ పాఠము ప్రథమమున చేయఁబడినది కనుక ఇది పూర్వాభిషేనమని గ్రహించవలెను.

7. మంత్రము : యద్ర్యాయాత్ ।అగ్నేస్త్వా తేజసా ऽభిషిఞ్చామీతి ।తేజస్వ్యేవ స్యాత్ ।దుశ్చర్మా తు భవేత్ । సోమస్యత్వా

ద్యుమ్నేనాభిషిఞ్చామీత్యాహ। సోమ్యో వై దేవతయా పురుషః (౩) ।స్వయైవైనం దేవతయా ऽభిషిఞ్చతి

అర్థము : ''అగ్నేస్త్వా తేజసా ऽభిషిఞ్చామి'' ఇతి='ఓ యజమానుఁడా! నిన్ను అగ్నియొక్క తేజస్సుచే అభిషేకించుచున్నాను'! బ్రూయాత్ యత్=చెప్పినట్టి పక్షమున, తేజస్వ్యేవ స్యాత్=యజమానుఁడు తేజస్వంతుఁడే యగును. తు=కాని, దుశ్చర్మా=యజమానుఁడు దుష్టవర్ణము కలవాఁడు, స్యాత్=అగును. అతఃఁ=ఈ కారణమువలన, ''సోమస్య త్వా ద్యుమ్నేనాభిషిఞ్చామి'' ఇతి ఆహ='ఓ యజమానుఁడా! సోమునియొక్క దీప్తిచే నిన్ను అభిషేకించుచున్నానని' ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడు పలికెను. పురుషఃపురుషుఁడు, దేవతయా=దేవతచే, సోమ్యఃవై=సోముఁడు కలవాఁడే. (తదా=అప్పుడు, అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు,) స్వయా దేవతయైవ=స్వీయ దేవతచేతనే అభిషేకము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ''సోమస్య త్వా ద్యుమ్నేనాభిషిఞ్చామి'' అను ఈ అభిషేక మంత్రమునంతలి ప్రథమ భాగమునకు, ''అగ్నేస్త్వా తేజసా ऽభిషిఞ్చామి'' అను శాఖాంతర పాఠమును నిరాకరించి ఇచఁట గల పాఠమును శ్రుతి విధించుచున్నది. రాజసూయ యాగమునందు యజమానుని అభిషేకము చేయునపుడు ''అగ్నేస్త్వా తేజసా ऽభిషిఞ్చామి'' అని అధ్వర్యుఁడు పఠించినచో, యజమానుఁడు తేజస్వియే యగును. కాని దుశ్చర్ముఁ డగును. అందువలన ''సోమస్య త్వా ద్యుమ్నేనాభిషిఞ్చామి'' అని పఠించవలెను. ''సోమో వై రేతోధాఃఁ'' ఇత్యాది శ్రుతియందు రేతోధారియగు పురుషునకు సోమత్వము నిరూపించఁబడుటవలన పురుషుఁడు సోమదేవత్యుఁడని స్పష్టమైనది. సోమదేవతచే అభిషేకము జరుగుచో లావణ్యము లభించుటవలన యజమానునకు దుశ్చర్మత్వము సంభవించదు.

8. మంత్రము : అగ్నేస్తేజసేత్యాహ। తేజ ఏవాస్మి న్దధాతి । సూర్యస్య వర్చసేత్యాహ। వర్చ ఏవాస్మి న్దధాతి । ఇన్ద్రస్యేన్ద్రియేణేత్యాహ।

ఇన్ద్రియ మేవాస్మి న్దధాతి ।మిత్రావరుణయో ర్వీర్యేణేత్యాహ।వీర్యమేవాస్మి న్దధాతి ।మరుతా మోజసేత్యాహ(౪) ।ఓజ

ఏవాస్మి న్దధాతి ।

అర్థము : 'అగ్నేస్తేజసా' ఇతి ఆహ='ఓ యజమానుఁడా! నిన్ను అగ్నియొక్క తేజస్సునే అభిషేకించుమన్నానని' అధ్వర్యుఁడు యజమానుని అభిషేకించుమ పలికెను. అనేన=ఈ అగ్నితేజోఽభిషేకముచే, తేజ ఏవ=తేజస్సునే, అస్మిన్=ఈ యజమానునియందు, దధాతి=స్థాపించుమన్నాఁడు. 'సూర్యస్య వర్చసా' ఇతి ఆహ=' సూర్యునియొక్క తేజస్సునే అభిషేకించుమన్నానని' పలికెను. వర్చ ఏవ=తేజస్సునే, అస్మిన్, దధాతి. 'ఇన్ద్రస్యేన్ద్రియేణ' ఇతి ఆహ='ఇంద్రునియొక్క వీర్యముచే అభిషేకించుమన్నానని' చెప్పెను. ఇన్ద్రియమేవ=వీర్యమునే, అస్మిన్, దధాతి. 'మిత్రావరుణయో ర్వీర్యేణ' ఇతి ఆహ='మిత్రావరుణ దేవతల బలముచేత అభిషేకించుమన్నానని' పలికెను. వీర్యమేవ, అస్మిన్, దధాతి. 'మరుతామోజసా' ఇతి ఆహ='మిత్రావరుణుల తేజస్సుచేత అభిషేకించుమన్నానని' పలికెను. ఓజ ఏవ=తేజస్సునే, అస్మిన్, దధాతి.

తాత్పర్యము : "సోమస్యత్వాద్యుమ్నేనాభిషించామి" అను అభిషేక మంత్ర పాఠములో గల 'అగ్నేస్తేజసా' ఇత్యాది మంత్రభాగములను ఆ యా భాగములందు చెప్పఁబడిన తేజ ఆదులను యజమానుఁడు పొందుటచే ఈ శ్రుతి ఆ యా భాగములను ప్రశంసించినది. శేషము స్పష్టము.

9. మంత్రము : క్షత్రాణాం క్షత్రపతి రసీత్యాహ। క్షత్రాణామేవైనం క్షత్రపతిం కరోతి।

అర్థము : "క్షత్రాణాం క్షత్రపతిరసి" ఇతి ఆహ='ఓ యజమానుఁడా! నీవు సర్వక్షత్రియులకు నాయకుఁడ వగుమన్నావని' అభిషేకానంతరము అధ్వర్యుఁడు యజమానునితో అనెను. అనేన=ఈ పలుకుటచే, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, ఏనమ్=ఈ యజమానుని, క్షత్రాణామేవ=సర్వక్షత్రియులకే, క్షత్రపతిమ్=నాయకునిగా, కరోతి=చేయువాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : స్పష్టము. ఈ మంత్రముచే అధ్వర్యుఁడు యజమానుని అభిమంత్రించవలెను.

10. మంత్రము : అతి దివస్పాహీత్యాహ। అత్యన్యాన్పాహి వావైతదాహ।

అర్థము : "అతి దివస్పాహి" ఇతి ఆహ='ఓ యజమానుఁడా! ప్రకాశించుమన్న యితర రాజుల నతిక్రమించి నీవే సర్వ భూమిని పాలింపుము' అని అధ్వర్యుఁడు అభిషిక్తుఁడైన యజమానునితో పలికెను. అన్యాన్=ఇతర రాజులను, అతి=అతిక్రమించి, పాహీతి వావ=పరిపాలింపుమనియే, ఏతత్=ఈ అధ్వర్యు (మంత్ర) వాక్యము, ఆహ=చెప్పును.

తాత్పర్యము : స్పష్టము. ఈ మంత్రము చెప్పుచు అభిషేక కాలమందు లేపలిష్టములైన వస్త్రములను మాత్రము అధ్వర్యుఁడు విడువవలెను.

11. మంత్రము : సమావవృత్రన్నధరాగుదీచీ రిత్యాహ। రాష్ట్రమేవాస్మి న్ధ్రువమకః।

అర్థము : "సమావవృత్ర న్నధరాగుదీచీః" ఇతి ఆహ='యజమానుని శరీరమున లేపరూపముననున్న ఉదకములు అభిషేక కాలమందు అభిషేక జలముచే కడుగఁబడినవై క్రిందికి పైకిని చింది పడుచు శిరస్సునుండి పాదాగ్రమువఁకు స్రవించుమన్నవి' అని శ్రుతి చెప్పెను. అనేన=దీనిచే, రాష్ట్రమేవ=రాష్ట్రమునే, అస్మిన్=ఈ యజమానునియందు, ధ్రువమ్=నిశ్చయముగ (చలించనదిగ), అకఃచేసినట్లగుచున్నది.

తాత్పర్యము : లేపోదకములు ఊర్ధ్వాధోభాగములందు బాగుగ ఆవరించి ఉండుటచే శ్రుతి రాష్ట్ర స్థిరత్వ (ధ్రౌవ్య) సంపత్తిని తెలియఁజేయుచున్నది. శేషము స్పష్టము. (ఈ మంత్రముల కన్నింటికి ముఖ్యబ్రాహ్మణ వ్యాఖ్యానమునందు వినియోగము చెప్పఁబడినది.)

12. మంత్రము : ఉచ్ఛేషణేన జుహోతి। ఉచ్ఛేషణభాగో వై రుద్రః। భాగధేయేనైవ రుద్రం నిరవదయతే (గ)।

అర్థము : ఉచ్ఛేషణేన=అభిషేకము చేయఁగా పాత్రమందు శేషించియున్న జలముచే, జుహోతి=హోమము చేయవలెను. రుద్రఃరుద్రుఁడు, ఉచ్ఛేషణ భాగఃవై=శేషించిన భాగ స్వరూపుఁడే. భాగధేయేనైవ=రుద్ర భాగముచేతనే, రుద్రమ్=రుద్రుని (క్రూరదేవుని), నిరవదయతే=తొలఁగించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : "రుద్ర యత్తే క్రయా పరం నామ" అను ఉచ్ఛేషణ భాగ హోమ మంత్రము ముఖ్యబ్రాహ్మణమునందామ్నాతమైనది. ఆ మంత్రమును పఠించుమ చేయవలసిన ఉచ్ఛేషణ భాగహోమమును ఇచట ఈ అనుబ్రాహ్మణము (శ్రుతి) విధించినది. "యదగ్నయే స్విష్టకృతేఽవద్యతి భాగధేయేనైవ తద్రుద్రగ్ం సమర్ధయతి" అను శ్రుతియందు రుద్రుఁడు ఉచ్ఛేషణ భాగ స్వరూపుఁడని చెప్పఁబడినది. శేషము స్పష్టము.

13. మంత్రము : ఉదఙ్పరేత్యాఽగ్నీధ్రే జుహోతి। ఏషా వై రుద్రస్య దిక్। స్వాయామేవ దిశి రుద్రం నిరవదయతే।

అర్థము : ఉదఙ్=ఉత్తర దిశయందు, పరేత్య=వెళ్లి, అగ్నీధ్రే=అగ్నీధ్ర స్థానమునందు, జుహోతి=పూర్వోక్తమైన ఉచ్ఛేషణ జలభాగమును హోమము చేయవలెను. ఏషా వై=ఇదియే, రుద్రస్య=రుద్రునియొక్క, దిక్=దిక్కు, స్వాయాం దిశ్యేవ=రుద్రునకు స్వీయమైన దిక్కునందే, రుద్రమ్=రుద్రుని, నిరవదయతే=తొలఁగించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఆ హోమమునందే ఒక విశేషమును ఈ శ్రుతి విధించుమన్నది. అధ్వర్యుఁడు ఉత్తరపువైపున వెళ్లి అగ్నీధ్రస్థానమునందు ఉచ్ఛేషణ జలమును హోమము చేయవలెను. ఈ ఉత్తరమే రుద్రుని దిక్కు. కనుక ఈ విధముగ చేయుటవలన అధ్వర్యుఁడు రుద్రుని (క్రూరదేవుని) రుద్రునకు స్వకీయమైన దిక్కునందే విడిచినవాఁ డగుచున్నాఁడు.

14. మంత్రము : రుద్ర యత్తే క్రయా పరం నామేత్యాహ। యద్యా అస్య క్రయా పరం నామ। తేన వా ఏష హినస్తి। యగ్ం హినస్తి। తేనైవైనగ్ం సహ శమయతి।

అర్థము : "రుద్ర యత్తే క్రయా పరం నామ" ఇతి ఆహ='ఓ యీశ్వరా! నీకు శ్రేష్ఠమైన శర్వాది నామధేయము నీ నామమును జపించుమన్నవారినిఫలము నిచ్చుటచే వశము చేసికొనిదై వీది యున్నదో" అని ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. అస్య=ఈ యీశ్వరునియొక్క, క్రయా పరం నామ యత్తే=శ్రేష్ఠమైన శర్వాది నామధేయము (ఈశ్వర నామమును జపించుమన్నవారిని ఫలప్రదానముచే) వశము చేసికొనిదై యేది కలదో, తేన వై=ఆ శర్వాది నామముచేతనే, ఏషఃఈ రుద్రుఁడు, హినస్తి=తన క్రోధమున విషయుఁడైన పురుషుని హింసించుమన్నాఁడు. యమ్=ఏ పురుషుని, హినస్తి=హింసించుచున్నాఁడో, తేనైవ సహ=ఘాతకమైన ఆ నామముతో కూడనే, శమయతి=ఆహుతి నిచ్చుటచే, శమయతి=శాంతింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ రుద్రుఁడు ఆ శర్వాది నామముచేతనే స్వ క్రోధవిషయీభూత పురుషుని హింసించుమన్నాఁడు. అట్లు కాఁగా, వధ్యుఁడైన పురుషుని ఆ ఘాతక నామమముతోడనే శమింపఁజేయుచున్నాఁడు. ఆహుతి దానముచే ఘాతకమైన నామము శమించుమన్నది. అప్పుడే వధ్యుఁడు కూడ శాంతుఁ డగుచున్నాఁడు. వధ్యత్వము నివృత్త మగుచున్నదని యర్థము. 'రుద్ర యత్తే క్రయా పరం నామ' అను మంత్రమును పఠించుమ పరమేశ్వరునియొక్క శ్రేష్ఠమైన నామమునకు ఆహుతి ఈయఁబడినదని పూర్వము చెప్పఁబడినది. నామమునకు ఆహుతి ప్రదానముచే కలుగునట్టి ప్రయోజనమును ఈ శ్రుతి తెలియఁజేసినది.

15. మంత్రము : తస్మై హుతమసి యమేష్టమసీత్యాహ। యమాదేవాస్య మృత్యు మవయజతే (౬)।

అర్థము : "తస్మై హుతమసి, యమేష్టమసి" ఇతి ఆహ='ఆ నామముకొఱకు పాత్రస్థమైన అభిషేక జలము హుత మగుఁగాక. అది యమునకు ఇష్ట మగుఁగాక' అని ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడు పలికెను. యమాదేవ=యమునినుండియే, అస్య=ఈ యజమానునియొక్క, మృత్యుమ్=అపమృత్యును, అవయజతే=నశింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి 'యమేష్టమ్'అను పదముయొక్క తాత్పర్యమును తెలియఁజేయుచున్నది. యమునకు ఇష్టసిద్ధి కలిగిన దగుచుండఁగా అధ్వర్యుఁడు యజమానునియొక్క అపమృత్యువును నిరోధఁజేసినవాఁ డగును.

16. మంత్రము : ప్రజాపతే న త్వదేతాన్యన్య ఇతి తస్యై గృహే జుహుయాత్। యాం కామయేత రాష్ట్రమస్యై ప్రజా స్యాదితి। రాష్ట్రమేవాస్యై ప్రజా భవతి।

అర్థము : ''ప్రజాపతే న త్వదేతాన్యన్యః'' ఇతి='ఓ ప్రజాపతీ! నీవంబె ఇతరుఁడెవ్వఁడు రూఢ జాతములైన యీ విశ్వములను పరిభవింప సమర్థుఁడు కాలేడు' అను మంత్రమునే, అస్యై=ఇతని మహిషి (పట్టపుదేవి) యొక్క, ప్రజా=పుత్రుఁడు, రాష్ట్రమ్=రాష్ట్రమును, స్యాత్=పాలింప సమర్థుఁ డగుఁగాక, ఇతి=అని, యామ్=ఏ యజమానుని భార్య నుద్దేశించి కోరునో, అస్యై=ఈ ప్రియభార్యయొక్క, ప్రజా=పుత్రుఁడు, రాష్ట్రమ్=రాష్ట్రమును, భవత్యేవ=నిశ్చయముగ పాలింప సమర్థుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ''ప్రజాపతే న త్వదేతాన్యన్యః'' అను మంత్రమును పఠించుచు ఆ యజమానునియొక్క ప్రియభార్యయొక్క గృహమునందు అధ్వర్యుఁడు హోమము చేయవలెను. అధ్వర్యుఁడు ఏ యజమానుని భార్యయొక్క పుత్రుఁడు రాష్ట్రమును పాలింప సమర్థుఁ డగుఁగాక యని ఏ ప్రియభార్య నుద్దేశించి కోరునో, ఆ ప్రియభార్యయొక్క పుత్రుఁడు రాష్ట్రమును పాలింప సమర్థుఁ డగును. ఇచట శ్రుతి యజమానుని భార్యయొక్క గృహమందు హోమము చేయవలెనని విధించినది.

17. మంత్రము : పర్ణమయేనాధ్వర్యు రభిషిఞ్చతి। బ్రహ్మవర్చస మేవాస్మిన్ద్రియం దధాతి। ఔదుమ్బరేణ రాజన్యం। ఊర్జమేవాస్మా న్నన్నాద్యం దధాతి। ఆశ్వత్థేన వైశ్యం। విశ మేవాస్మిన్పుష్టిం దధాతి। నైయగ్రోధేన జన్యం। మిత్రాయ్యేవాస్మై కల్పయతి। అథో ప్రతిష్ఠిత్యై (౭)।

భవత్యాహుః పురుష ఓజసేత్యాహ నిరవదయతే యజతే జన్యో ద్యే చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే సప్తమ ప్రపాఠకే అష్టమోఽనువాకః ॥౮॥

అర్థము : పర్ణమయేన=మోదుగు ఆకుతో, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, అభిషిఞ్చతి=రాజసూయ యాగకర్తను అభిషేక జలముచే అభిషేకము చేయవలెను. అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, అనేన=ఈ అభిషేకముచే, అస్మిన్=ఈ యజమానునియందు, బ్రహ్మవర్చసం త్విషిమేవ=అధ్యయనాదిశ్రుతమైన ఉత్కర్షమునే, దధాతి=స్థాపించును. ఔదుమ్బరేణ=మేడిచెట్టుయొక్క ఆకుచేత, రాజన్యఃక్షత్రియుఁడు, అభిషిఞ్చతి. ఊర్జమ్అన్నాద్యమేవ=బలప్రదమును, ప్రియమును అయిన అన్నమునే, అస్మిన్=ఈ యజమానునియందు, దధాతి. ఆశ్వత్థేన=రావియాకుచేత, వైశ్యఃవైశ్యుఁడు, అభిషిఞ్చతి. విశమేవ పుష్టిమ్=కరప్రదాతృ ప్రజాసంపత్తినే, అస్మిన్, దధాతి. నైయగ్రోధేన=మఱ్ఱియాకుచే, జన్యఃసఖుఁడు, అభిషిఞ్చతి. మిత్రాయ్యేవ=మిత్రులనే, అస్మై=ఈ యజమానునికొఱకు, కల్పయతి=వైశ్యుఁడు మిత్రులనే సమకూర్చును. అథో=మఱియు, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : రాజసూయ యాగకర్తను అధ్వర్యుఁడు, క్షత్రియుఁడు, వైశ్యుఁడు, సఖుఁడు వరుసఁగా పర్ణమయాదులలో అభిషేక జలముచే అభిషేకించవలెను. ఈ అభిషేకముచే అధ్వర్యు క్షత్రియాదులు ఈ యజమానునియందు బ్రహ్మవర్చసాదులను స్థాపింతురు. మఱియు ఈ అభిషేకము రాజసూయ కర్తకు ప్రతిష్ఠాహేతు మగును.

అష్టమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే సప్తమ ప్రపాఠకే

నవమోఽనువాకః

1. మంత్రము : ఇన్ద్రస్య వజ్రోఽసి వార్త్రఘ్న ఇతి రథ ముపావహరతి విజిత్యై।

వేదార్థదీపిక

అవతారిక : ముఖ్యబ్రాహ్మణమునం దామ్నాతములైన అభిషేక మంత్రములకు అనుబ్రాహ్మణము అష్టమానువాకమునం దభిహిత మైనది. ఈ నవమానువాకమునందు రథవిజయ మంత్రములకు అనుబ్రాహ్మణము చెప్పఁబడుచున్నది.

అర్థము : ''ఇన్ద్రస్య వజ్రోఽసి వార్త్రఘ్నఃఇతి='ఓ శత్రుఘాతియగు ఇంద్రునియొక్క వజ్రాయుధ మగుచున్నావు' అను మంత్రమునే, రథమ్=రథమును, ఉపావహరతి=యజమానుని సమీపమునకు తీసికొనిరావలెను. ఏతత్=ఈ ఉపావహరణము, విజిత్యై=విజయమునకై, భవతి=అగుచున్నది. రథోపోహరణము నీ శ్రుతి విధించినది. 'ఇన్ద్రస్య వజ్రోఽసి' ఇత్యాది మంత్రములు ముఖ్యబ్రాహ్మణమునం దామ్నాతములైనవి.

2. మంత్రము : మిత్రావరుణయోస్త్వా ప్రశాస్త్రోః ప్రశిషా యునజ్మీత్యాహ। బ్రహ్మణైవైనం దేవతాభ్యాం యునక్తి।

అర్థము : ''మిత్రావరుణయోస్త్వా ప్రశాస్త్రోఃప్రశిషా యునజ్మి'' ఇతి అహ='ఓ దక్షిణాశ్వమా! అజ్ఞాపకులైన మిత్రావరుణుల యాజ్ఞచేత యజ్ఞనిమిత్తము నిన్ను రథమునకు కట్టిపేయుచున్నాను' అని అధ్వర్యుఁడు చెప్పెను. బ్రహ్మణైవ=మంత్రముచేతనే, ఏనమ్=దక్షిణాశ్వమును, దేవతాభ్యామ్=మిత్రావరుణ దేవతలచే, యునక్తి=కట్టిపేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట మంత్రమునందలి మిత్రావరుణ పదముయొక్క అభిప్రాయమును శ్రుతితెలియఁజేసినది. మంత్రముచే ప్రతిపాదితులైన మిత్రావరుణ దేవతలచే ప్రశాసితుఁడై అధ్వర్యుఁడు దక్షిణాశ్వమును రథమునకు కట్టిపేయుచున్నాఁడు.

3. మంత్రము : ప్రష్టివాహినం యునక్తి। ప్రష్టివాహీ వై దేవరథఃదేవరథ మేవాస్మై యునక్తి।

అర్థము : ప్రష్టివాహినమ్=అశ్వత్రయోపేతమైన రథమును, యునజ్మి=అధ్వర్యుఁడు సిద్ధము చేయవలెను. ప్రష్టివాహీ=అశ్వత్రయోపేతమైన రథము, దేవరథఃదేవరథమే. దేవరథమేవదేవరథమునే, అస్మై=ఈ యజమానునికొఱకు, యునక్తి=సమకూర్చినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి రథమునకు అశ్వత్రయోపేతత్వమును విధించుచున్నది. అధ్వర్యుఁడు అశ్వత్రయోపేతమైన రథమును సమకూర్చవలెను. అశ్వత్రయోపేతమైన రథము దేవరథమే. కనుక అధ్వర్యుఁడు ఈ యజమానునకై దేవరథమునే సమకూర్చినవాఁ డగుచున్నాఁడు.

4. మంత్రము : త్రయో కశ్వా భవన్తి। రథశ్చతుర్థః। ద్యౌ పవ్యేష్ఠసారథీ। షట్పదవ్యన్తే (౧)। షడ్వా ఋతవః। ఋతుభిరేవైనం యునక్తి।

అర్థము : త్రయః అశ్వాః=మూఁడు గుఱ్ఱములు, భవన్తి=ఈ రథమునకు కట్టఁబడినవై ఉంటున్నవి. రథః=రథము, చతుర్థః=నాల్గవది. ద్వౌ సవ్యేష్ఠసారథీ (సవ్యేష్ఠ దక్షిణస్య సారథీ)=సవ్య దక్షిణ పార్శ్వములందున్న సారథులు ఇద్దఱు. షట్ సంపద్యన్తే=మొత్తము ఆఱుగురు వీర్పడుచున్నారు. ఋతవః=ఋతువులు, షట్ వై=ఆఱే. ఋతుభిరేవ=ఋతువులచేతనే, ఏనమ్=ఈ రథమును, యునక్తి=సమకూర్చినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వోక్తమైన రథము ఇచట ప్రకారాంతరమున ప్రశంసించఁబడినది. మంత్రమునందలి 'సవ్యేష్ఠ' అను చోట 'దక్షిణస్థ' అను పదమును అధ్యాహారము చేయవలెను. అందువలన పార్శ్వద్వయ వర్తులగు ఇద్దఱు సారథులు వీర్పడుచున్నారు. శేషము స్పష్టము.

5. మంత్రము : విష్ణుక్రమాన్క్రమతే। విష్ణురేవ భూత్వేమాల్లోకా వభిజయతి।

అర్థము : విష్ణుక్రమాన్=త్రివిక్రముఁడైన విష్ణువుయొక్క పాదవిన్యాసములవంటి పాదవిన్యాసములను, క్రమతే=యజమానుఁడు దాఁటువలెను (అట్టి అడుగులను వేయవలెను). విష్ణురేవ భూత్వా=విష్ణువే అయి, ఇమాన్ లోకాన్=ఈ భూరాది లోకములను, అభిజయతి=అంతటను జయించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : 'విష్ణోః క్రమోఽసి' అను మంత్రమునందు త్రివిక్రమావతారమున విష్ణువు వేసిన మూఁడడుగులు వర్ణించఁబడినవి. ఇచట రాజసూయ యాగకర్త రథము నధిరోహించుటచే ముందుకు అటువంటి మూఁడడుగులు వేయవలెనని యీ శ్రుతి విధించినది . ఆ విధముగ మూఁడడుగులు నడచిన యజమానుఁడు విష్ణువే యై ఈ భూరాది లోకముల నంతటను జయించును.

6. మంత్రము : యః క్షత్రియః ప్రతిహితః। సో ఽన్వారభతే। రాష్ట్రమేవ భవతి।

అర్థము : యః క్షత్రియః=ఏ క్షత్రియుఁడు, ప్రతిహితః=ప్రేయపుత్రుఁడో, సః=ఆ ప్రేయపుత్రుఁడు, అన్వారభతే=అన్వారంభణము చేయవలెను. రాష్ట్రమేవ=ఆ ప్రేయపుత్రుఁడు రాష్ట్రమునే, భవతి=పొందినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రేయపుత్రునకు అన్వారంభమును విధించినది. క్షత్రియుఁడైన ప్రేయపుత్రుఁడు అన్వారంభమును చేయవలెను. ఆ అన్వారంభము చేసిన యతఁడు నిశ్చయముగ రాష్ట్రమును పొందును.

7. మంత్రము : త్రిష్టుభా ఽన్వారభతే। ఇన్ద్రియం వై త్రిష్టుక్। ఇన్ద్రియమేవ యజమానే దధాతి (౨)।

అర్థము : త్రిష్టుభా=త్రిష్టుప్ఛందస్కమైన ''ప్ర ససాహిషే'' అను ఋక్కుచే, అన్వారభతే=అన్వారంభము చేయవలెను. త్రిష్టుక్=త్రిష్టుప్ఛందస్సు, ఇన్ద్రియం వై=ఇంద్రియ సామర్థ్యరూపమే. అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, ఇన్ద్రియమేవ=ఇంద్రియ సామర్థ్యమునే, యజమానే=అన్వారంభకర్తయగు యజమాననియందు, దధాతి=స్థాపించుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ''ప్ర ససాహిషే'' అను ఋక్కును విధించుచున్నది. అది త్రిష్టుప్ఛందో యుక్తము. అది సంహితలోని తృతీయకాండమునందలి చతుర్థ ప్రపాఠకాంతమున 'త్వమగ్నే బృహద్వయః' అను అనువాకమునందు ఆమ్నాతమైనది. అది అచటనే వ్యాఖ్యానించఁబడినది. తాత్పర్యము స్పష్టము.

8. మంత్రము : మరుతాం ప్రసవే జేషమిత్యాహ। మరుద్భిరేవ ప్రసూత ఉజ్జయతి।

అర్థము : ''మరుతాం ప్రసవే జేషమ్'' ఇతి ఆహ='మరుద్దేవతల యనుజ్ఞచే నేను ఈ త్రైత్రయాత్రయందు జయమును పొందఁగలను' అని యజమానుఁడు పలికెను. మరుద్భిఃఏవ=మరుద్దేవతలచేతనే, ప్రసూతఃఆజ్ఞాపితుఁడై, ఉజ్జయతి=యజమానుఁడు ఉత్కర్షముగ జయించును.

తాత్పర్యము : ఇచట శ్రుతి మరుద్దేవతల అనుజ్ఞయందు జయహేతుత్వమును చూపుచున్నది. శేషము స్పష్టము.

9. మంత్రము : ఆప్తం మన ఇత్యాహ। యదేవ మనసైప్సీత్। తదాపత్।

అర్థము : ''ఆప్తం మనః'' ఇతి ఆహ='మనస్సు అఖిలషించినది ప్రాప్త మైనది.' అని యజమానుఁడు పలికెను. యదేవ=ఏ ఫలమునే, మనసా=మనస్సుచే, ఐప్సీత్=పొందుటకై యజమాను డిచ్ఛయించెనో, తత్=ఆ ఫలమును, ఆపత్=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ''ఆప్తం మనః'' అను మంత్రమునందు చెప్పఁబడిన యర్థమునే యీ శ్రుతి చూపించినది. తాత్పర్యము స్పష్టము.

10. మంత్రము : రాజన్యం జినాతి। అనాక్రాన్త ఏవ ఽక్రమతే।

అర్థము : రాజన్యం జినాతి=ఈ రాజసూయ యాగకర్త త్రైత్రయాత్రై వెదలి శత్రు రాజును జయించవలెను. అనాక్రాన్తఃఏవ=శత్రురాజుచే ఆక్రమించఁబడనివాఁడేయై, అక్రమతే=శత్రురాజు నాక్రమించుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి యజమానునియొక్క శత్రుజయమును విధించుచున్నది. త్రైత్రయాత్ర చేయు రాజసూయ యాగకర్త శత్రురాజును జయించవలెను. ఈ యజమానుఁడు బాణమును విడుచుటచే శత్రురాజు జితుఁడుకాఁగా ఇతఁడు స్వయముగ శత్రువుచే ఆక్రమించఁ బడనివాఁడేయై శత్రువు నాక్రమించినవాఁ డగుచున్నాఁడు.

11. మంత్రము : వీర్యేణ వా ఏష ఇన్ద్రియేణ వీర్యేణర్ధ్యతే। యో రాజన్యం జినాతి। సమహమింద్రియేణ వీర్యేణేత్యాహ (౩)। ఇన్ద్రియమేవ వీర్యమాత్మన్ధత్తే।

అర్థము : యః=ఏ రాజసూయ యాగకర్త, రాజన్యమ్=శత్రు రాజును, జినాతి=జయించుచున్నాఁడో, ఏషఃఇతఁడు, ఇన్ద్రియేణ వీర్యేణ=ఇంద్రియ గత సామర్థ్యముచే, వ్యృధ్యతే వై=నిశ్చయముగ బోషముగ సమర్థుఁ డగుచున్నాఁడు. ''సమహమింద్రియేణ వీర్యేణ'' ఇతి ఆహ='నేను ఇంద్రియ గత సామర్థ్యముతోఁ కూడినవాఁడ నైతిని' అని యజమానుఁడు పలికెను. (అనేన=ఈ మంత్రపాఠముచే, యజమానఃయజమానుఁడు,) ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును ఆత్మన్ధత్తే వీవ=నిశ్చయముగ అత్యయందు ధరించుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి సమహ మింద్రియేణేత్యాది మంత్రపాఠముచేత యజమానునకు వీర్యసంగతిని చూపుచున్నది. శేషము స్పష్టము.

12. మంత్రము : పశూనాం మన్యురసి తవేవ మే మన్యుర్భూయాదితి వారాహే ఉపానహా వుపముఞ్చతే। పశూనాం వా ఏష మన్యుః। యద్వారాహః। తేనైవ పశూనాం మన్యుమాత్మన్ధత్తే।

అర్థము : ''పశూనాం మన్యురసి తవేవ మే మన్యుర్భూయాత్'' ఇతి='ఓ వరాహ చర్మ నిర్మిత పాదుకా! నీవు పశువులయొక్క కోప స్వరూప మగుచున్నావు. నేనుఁ గూడ నీకువలె వైరుల విషయమున కోపమును కలిగియుందును గాక' అను మంత్రముచే, వారాహీ ఉపానహా ఉపముఞ్చతే=వరాహచర్మ నిర్మిత పాదుకలను యజమానుని దగ్గఱ ఉంచవలెను. వరాహఃయత్=వరాహమేదికలదో, ఏషఃఈ వరాహము, పశూనామ్=పశువులయొక్క, మన్యుఃవై=కోపస్వరూపమే. తేనైవ=దానిచేతనే, పశూనామ్=పశువులయొక్క, మన్యుమ్=కోపమును, ఆత్మన్=తనయందు, ధత్తే=యజమానుఁడు ధరించుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి యజమానునకు వారాహ పాదుకా విమోకమును విధించినది. వరాహమునకుఁగల అభినిపేశాధిక్యము మన్యురూపత్వము. తాత్పర్యము స్పష్టము. ఇచట వారాహత్వము ప్రశంసించఁబడినది.

13. మంత్రము : అభి వా ఇయగ్ం సువాణం కామయతే । తస్యేశ్వరేన్ద్రియం వీర్యమాదాతోः । వారాహ ఉపానహా వుపముఞ్చతే ।
అస్యా ఏవాన్తర్ధత్తే । ఇన్ద్రియస్య వీర్యస్యానాత్యై (౪) ।

అర్థము : ఇయం వై=ఈ భూమియే, సుషువాణమ్ అభి=అభిషిక్తుఁడైన యజమాను నభిలక్షించి, కామయతే=ఆ యజమానుని యింద్రియ సామర్థ్యమును తీసికొనుటకు కోరుచున్నది. తస్య=ఆ యజమానునియొక్క, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును ఆదాతోः=తీసికొనుటకు, ఈశ్వరా=సమర్థమైనది. యజమానః=యజమానుఁడు, వారాహీ=వరాహ చర్మ సంబంధములైన, ఉపానహా=పాదుకలను, ఉపముఞ్చతే=సమీపమున ఉంచవలెను. అనేన=ఈ ఉపమోకముచే, అస్యాः ఏవ=ఈ భూమి సమీపమునుండియే, అన్తः ధత్తే=అంతర్ధానము చేసినవాఁ డగుచున్నాఁడు. ఏతత్=ఈ అంతర్ధానము, ఇన్ద్రియస్య వీర్యస్య=ఇంద్రియ సామర్థ్యము యొక్క, అనాత్యై=స్వీకరించకుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఈ భూమి రాజసూయమున అభిషిక్తుఁడైన యజమాను నభిలక్షించి అతని ఇంద్రియ సామర్థ్యమును తీసికొనుటకై యిచ్ఛయించుచుండును. ఇచ్ఛయించియు అతని యింద్రియ సామర్థ్యమును తీసికొనుటకై సమర్థ మగుచున్నది. అందువలన యజమాన సమీపమున వరాహ చర్మముతో నిర్మించఁబడిన పాదుకల నుంచవలెను. ఈ పాదుకల ఉపమోకముచే ఈ భూమి సమీపమునుండి అంతర్ధానము చేసినవాఁ డగును. అతని అంతర్ధానము భూమి అతని సామర్థ్యమును గ్రహించకుండుటకై యగును. ఇచట పాదుకల ఉపమోకము ప్రశంసించఁబడినది.

14. మంత్రము : నమో మాత్రే పృథివ్యా ఇత్యాహ హిగ్ం సాయై ।

అర్థము : "నమో మాత్రే పృథివ్యై" ఇతి ఆహ='మాతృ రూపిణియగు భూదేవికి నమస్కారము' అని యజమానుఁడు పలికెను. ఇయమ్=ఈ ప్రార్థన, అహింసాయై=అన్యోన్య హింసాభావముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : యజమానుఁడు రథమునుండి భూమికై దిగఁబోవుచు మాతృరూపిణియగు పృథివికి నమస్కార మనెను. ఈ ప్రార్థన అన్యోన్యాహింసకొఱ కగును.

15. మంత్రము : ఇయదస్యాయు రస్యాయుర్మే ధేహీత్యాహ । అయురేవా ऽऽత్మన్ధత్తే । ఊర్జస్యూర్జం మే ధేహీత్యాహ । ఊర్జమేవా ऽऽత్మన్ధత్తే ।
యుఙ్క్ష్వా వర్చో ऽసి వర్చో మయి ధేహీత్యాహ । వర్చ ఏవా ऽऽత్మన్ధత్తే ।

అర్థము : "ఇయదస్యాయురస్యాయుర్మే ధేహి" ఇతి ఆహ='ఓ రాజతమణీ! నీవు ఈ మాత్రము పరిమాణము కలదానవు. పరిమిత మగుటచే ఆయుస్స్వరూప మగుచున్నావు. కావున నాకు ఆయువును కలుగఁజేయుము' అని యజమానుఁడు తాను ధరించియున్న రజత నిర్మిత మణి నుద్దేశించి యనెను. అనేన=దీనిచే, అయమ్=ఈ యజమానుఁడు, అయురేవ=ఆయువునే, ఆత్మన్=తనయందు, ధత్తే=స్థాపించుకొనుచున్నాఁడు. "ఊర్జస్యూర్జం మే ధేహి ఇతి ఆహ"='ఓ తామ్రమణీ! నీవు బలస్వరూప మగుచున్నావు. కావున నాకు బలమును కలుగఁజేయుమని యజమానుఁడు తామ్రమణి నుద్దేశించి పలికెను. (తామ్రమ్=రాగి) అనేన=దీనిచే, ఊర్జమేవ=బలమునే, ఆత్మన్=తనయందు, ధత్తే=స్థాపించుకొనుచున్నాఁడు. 'యుఙ్క్ష్వా వర్చో ऽసి వర్చో మయి ధేహి' ఇతి ఆహ='ఓ సౌవర్ణమణీ! నీవు ధారణ యోగ్యమైన దానవు. నీవు ధరించఁబడినపుడు తేజస్వి వగుచున్నావు' కావున నాయందు తేజస్సు నుంచుము అని యజమానుఁడు సువర్ణ ఖచిత మణి నుద్దేశించి పలికెను. అనేన=దీనిచే, వర్చः ఏవ=తేజస్సునే, ఆత్మన్=తనయందు, ధత్తే=ధరించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : "ఇయదస్యాయురస్యాది" మంత్రముల పాఠముచేతనే తదుక్త ఫలము సిద్ధించునని ఈ శ్రుతి చెప్పినది. శేషము స్పష్టము.

16. మంత్రము : ఏకధా బ్రహ్మణ ఉపహరతి । ఏకధైవ యజమాన ఆయురూర్జం వర్చో దధాతి ।

అర్థము : ఏకధా=ఒక్కమారు, బ్రహ్మణే=బ్రహ్మ యను ఋత్విజునికొఱకు, ఉపహరతి=పూర్వోక్త రాజతాది మణులను ఈయవలెను. ఏకధైవ=ఒక్కమారే, యజమానः=యజమానుఁడు, ఆయుः=ఆయువును, ఊర్జమ్=బలమును, వర్చः=తేజస్సును, దధాతి=ధరించుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట రాజతాది మణిదానమును శ్రుతి విధించుచున్నది. రాజసూయ యాగకర్త ఒక్కమారు రాజతాది మణులను బ్రహ్మకొసఁగవలెను. ఆ విధముగ ఇచ్చిన యజమానుఁడు ఒక్కమారే ఆయురాదులను ధరించును.

17. మంత్రము : రథవిమోచనీయా జుహోతి ప్రతిష్ఠిత్యై (౫) ।

అర్థము : రథవిమోచనీయాः=యజమానుఁడు రథమునుండి దిగునప్పుడు రథవిమోచనమునకు సంబంధించిన ఆహుతులను, జుహోతి=హోమము చేయవలెను. (అయం హోమः=ఈ హోమము,) ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : రాజసూయ కర్త రథమునుండి దిగునప్పుడు రథ విమోచనమునకు సంబంధించిన ఆహుతులను ఈ శ్రుతి విధించినది. ఈ హోమము ప్రతిష్ఠా దాయక మగును. ప్రతిష్ఠ=దృఢముగ నుండుట. "అగ్నయే గృహపతయే స్వాహా" ఇత్యాదులు రథ విమోచనీయ హోమ మంత్రములు. ఆ మంత్రములు ముఖ్య బ్రాహ్మణమున వ్యాఖ్యానించఁబడినవి.

18. మంత్రము : త్రయో ऽశ్వా భవన్తి । రథశ్చతుర్థः । తస్మాచ్చతు ర్జుహోతి ।

అర్థము : త్రయः అశ్వాः భవన్తి=రథమునకు పూన్చఁబడిన అశ్వములు మూఁడు ఉంటున్నవి. రథः=రథము, చతుర్థः=నాల్గవది. తస్మాత్=ఆ కారణమువలన, చతుः జుహోతి=నాలుగు ఆహుతులను హోమము చేయవలెను.

తాత్పర్యము : రాజసూయకర్త దిగిన రథమునకు పూన్చఁబడిన అశ్వములు మూఁడు కలవు. రథము నాల్గవది. ఈ చతుష్ట్వ సంఖ్యా సామ్యమువలన నాలుగు హోమములను చేయవలెను. కనుకనే రథవిమోచనీయ మంత్రములందు హోమోద్దిష్టులైన అగ్న్యాది దేవతలు కూడ నలుగురే పేర్కొనఁబడినారు. ఇచట ఆహుతి సంఖ్య ప్రశంసించఁబడినది.

19. మంత్రము : యదుభౌ సహవతిష్ఠేతామ్ । సమానం లోక మియాతామ్ । సహ సంగ్రహీత్రా రథవాహనే రథ మాదధాతి । సువర్ణ
దేవైనం లోకా దన్తర్ధాతి ।

అర్థము : ఉభౌ=యజమానుఁడు (రథ) సారథియు, సహ అవతిష్ఠేతాం యత్=స్వర్గరూప వేదియందు కలసి యుండుచో, సమానం లోకమ్=సద్యశమైన లోకమును పొందుదురు. (తత్ న యుక్తమ్=అది యుక్తము కాదు. తత్=ఆ కారణమువలన,) సంగ్రహీత్రా సహ=గుఱ్ఱములను పట్టు కొనియుండు సారథితో కూడ, రథమ్=రథమును, రథవాహనే=రథమును వహించియుండు కాష్ఠమునందు, అదధాతి=ఉంచవలెను. (తదా=అప్పుడు యజమానः=యజమానుఁడు,) ఏనమ్=ఈ సారథిని, రథాదేవ=రథమునుండియే, అన్తర్ధాతి=అంతర్హితుని చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : గుఱ్ఱముల పగ్గములను పట్టుకొను రథ సారథియు, రథమునుండి దిగిన యజమానుఁడును ఉభయులు కలసి స్వర్గరూప వేదియందు ఉందుచో, అప్పుడు యజ్ఞయు, ఇతరుఁడును సద్యశ (సమాన) లోకమును పొందుదురు. అది యుక్తము

కాదు. కనుక రథమునందే కూర్చుండిన సారథితో కూడ ఆ రథమును రథ వాహనమైన కాష్ఠమునందు ఉంచవలెను. అట్లు చేయుటవలన సంగ్రహీత (సారథి) వేది రూప స్వర్గమునుండి అంతర్ధితుఁ డగును. ఇచట శ్రుతి సారథి సహిత రథ స్థాపనమును విధించినది. అశ్వస్య గ్రగ్రహం సమ్యక్ గృహ్ణాతీతి సంగ్రహీతా=గుణముయొక్క పగ్గమును బాగుగ గ్రహించువాఁని వ్యుత్పత్తి.

20. మంత్రము : హగ్ంస శ్శుచిషదిత్యాదధాతి। బ్రహ్మణైవైన ముపావహరతి। బ్రహ్మణా దధాతి।

అర్థము : ''హగ్ంసః శుచిషత్'' ఇతి అదధాతి=ముఖ్యబ్రాహ్మణమున ఆమ్నాతమైన ''హగ్ంసః శుచిషత్'' అను మంత్రమును పఠించుచు రథమును రథవాహనమునందు ఉంచవలెను. మంత్రేణైవ=''ఇన్ద్రస్య వజ్రోఽసి'' అను మంత్రముచేతనే, ఏనమ్=ఈఁ రథమును, ఉపావహరతి=తీసికొనివచ్చుచున్నాఁడు (పూర్వము తెచ్చెనని యర్థము) బ్రహ్మణా=''హగ్ంసః శుచిషత్'' అను మంత్రముచే, దధాతి=రథవాహనమందు స్థాపించుచున్నాఁడు.

తాత్పర్యము : ''హగ్ంసః శుచిషత్'' అను మంత్రముయొక్క వినియోగమును ఇచట శ్రుతి చెప్పినది. రథము మంత్ర పఠనముతోనే తీసికొని రాఁబడినది కనుక, మంత్ర పఠనముతో రథమును స్థాపించుట యుక్తమని భావము.

21. మంత్రము : అతిచ్ఛన్దసా దధాతి। అతిచ్ఛన్దా వై సర్వాణి ఛన్దాగ్ంసి। సర్వేభిరేవైనం ఛన్దోభి రాదధాతి। వర్ష్మ వా ఏష ఛన్దసామ్।

యదతిచ్ఛన్దాః। యదతిచ్ఛన్దసా దధాతి। వర్ష్మైవైనగ్ం సమానానాం కరోతి (౬)।

పద్యన్తే దధాతి వీర్యేణ త్యాహనాత్రై ప్రతిష్ఠిత్యై బ్రహ్మణా దధాతి సప్త చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే సప్తమ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

అర్థము : అతిచ్ఛన్దసా=''హగ్ంసః శుచిషత్'' అను అతిచ్ఛందోయుక్తమైన మంత్రముచే, దధాతి=వైనిచెప్పినవిధముగ అధ్వర్యుఁడు రథమును రథవాహనమందు ఉంచవలెను. సర్వాణి ఛన్దాంసి=సర్వ ఛందస్సులు, అతిచ్ఛన్దాః వై=అతిచ్ఛందో రూపములే. అతః=ఈ కారణమువలన, సర్వేభిః ఛన్దోభిః ఏవ=సర్వచ్ఛందస్సులచేతనే, అదధాతి=రథమును ఉంచినవాఁ డగుచున్నాఁడు. అతిచ్ఛన్దాః యత్=అతిచ్ఛందస్సు ఏది కలదో, ఏషా=అతిచ్ఛందో రూపమైన ఈఁ అతి జగతీ ఛందస్సు, ఛన్దసాం వర్ష్మ వై=సర్వ ఛందస్సులకు శరీరమే, భవతి=అగుచున్నది. అతిచ్ఛన్దసా=అతిచ్ఛందస్సుచే, దధాతి యత్=రథమును ఉంచినచో, ఏనమ్=ఈఁ యజమానుని, సమానానామ్=సజాతీయులకు, వర్ష్మైవ=శరీరముగానే, కరోతి=అధ్వర్యుఁడు చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ''హగ్ంసః శుచిషత్'' అను మంత్రముయొక్క ఛందస్సు అతిజగతి. అది గాయత్ర్యాదులైన అల్పచ్ఛందస్సుల నతిక్రమించి ఉంటున్నది కనుక దానికి అతిచ్ఛందస్త్వము ఏర్పడినది. కనుకనే ఛందస్సులు ఆ అతిజగతియందు అంతర్భూతము లగుటచే దానికి సర్వచ్ఛందో రూపత్వము సిద్ధించినది. అట్లు కాఁగా, ఈఁ అతిజగతీ చ్ఛందస్సుచే ఉంచఁబడిన రథము సర్వ చ్ఛందస్సులచేతను ఉంచఁబడిన దగును. మఱియు ఇందలి అక్షరములలో కొన్నింటిచే ఒకానొకచోట ఒకానొక ఛందస్సును సంపాదించుటకు వీలగుచున్నది. కనుక ఈఁ అతిజగతి సర్వచ్ఛందస్సులకు శరీరమగుచున్నది. అట్లగుటవలన ఈఁ అతిజగతిచే రథాధానము జరుగఁగా యజమానుఁడు సమానులైన అందఱకు శరీర స్థానీయుఁ డగును.

నవమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే సప్తమ ప్రపాఠకే

దశమోఽనువాకః

1. మంత్రము : మిత్రోకసి వరుణోకసీత్యాహ। మైత్రం వా అహః। వారుణీ రాత్రిః అహోరాత్రాభ్యామేవైన ముపావహరతి।

వేదార్థదీపిక

అవతారిక : ముఖ్యబ్రాహ్మణమున ఆమ్నాతములైన రాజసూయ విషయ రథవిజయ మంత్రములకు నవమానువాకమునందు అనుబ్రాహ్మణము చెప్పఁబడినది. విజయానంతరము సింహాసనాధీశుఁడైన రాజసూయ యాగకర్తకు సర్వసేవ్యత్వ విషయ మంత్రములకు ఈఁ దశమానువాకమునందు అనుబ్రాహ్మణము చెప్పఁబడుచున్నది.

అర్థము : ''మిత్రోకసి వరుణోకసి'' ఇతి ఆహ='ఓ దక్షిణ బాహూ! నీవు మిత్రస్వరూప మగుచున్నావు. ఓ వామ బాహూ! నీవు వరుణ స్వరూప మగుచున్నావు' అని ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. అహఃఅహస్సు, మైత్రం వై=మిత్ర సంబంధియే. రాత్రిఃరాత్రి, వారుణీవరుణ సంబంధిని. అతఃఈఁ కారణమువలన, మిత్రావరుణాభ్యామేవ= అహోరాత్రులచేతనే, ఏనమ్=ఈఁహవిర్భాగమును, ఉపావహరతి=యజమానుఁడు తీసికొనివచ్చినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : మిత్ర శబ్దము సూర్యవాచి యగుటవలన మిత్ర నామముతో వ్యవహరించఁబడిన దక్షిణ బాహువునకు అహోరూపత్వము, వరుణ శబ్దము అంధకారమువలె ఆవరకవాచి యగుటవలన ఆ వరుణ నామముతో వ్యవహరించఁబడిన సవ్యబాహువునకు రాత్రిరూపత్వమును యుక్తమని యీ శ్రుతి తెలియఁజేయుచున్నది. శేషము స్పష్టము.

2. మంత్రము : మిత్రోకసి వరుణోకసీత్యాహ। మైత్రో వై దక్షిణః। వారుణః సవ్యః। వైశ్వదేవ్యామిక్షా। స్వమేవైనో భాగధేయ ముపావహరతి।

అర్థము : ''మిత్రోకసి వరుణోకసి'' ఇతి ఆహ='దక్షిణ బాహువు మిత్ర రూపమును, సవ్యబాహువు వరుణ రూపమునని' శ్రుతి చెప్పినది. దక్షిణఃదక్షిణ బాహువు, మిత్రఃమిత్ర స్వరూపమే. సవ్యఃసవ్య బాహువు, వరుణఃవరుణ స్వరూపము. ఆమిక్షా=ఆమిక్షయను హవిస్సు, వైశ్వదేవీ=సర్వదేవ సంబంధిని. (యజమానఃయజమానుఁడు,) ఏనౌ=ఈఁ మిత్రా వరుణ దేవతలను గూర్చి, స్వం భాగధేయమేవ=ఆ మిత్రావరుణులకు స్వీయమైన ఆమిక్షా హవిర్భాగమునే, ఉపావహరతి= తీసికొనివచ్చినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : మిత్రావరుణు లనేక దేవరూపు లగుటవలన సర్వదేవ సంబంధినియైన ఆమిక్ష మిత్రావరుణాత్మకముగ నిరూపించఁబడిన హస్తములకు ఉపావహరణత్వమును ఈఁ శ్రుతి తెలియఁజేయుచున్నది. శేషము స్పష్టము.

3. మంత్రము : సమహం విశ్వైర్దేవైరిత్యాహ(౧)। వైశ్వదేవ్యో వై ప్రజాః। తా ఏవాఽఽద్యాఃకురుతే।

అర్థము : ''సమహం విశ్వైర్దేవైఃఁ'' ఇతి ఆహ='నేను సర్వదేవతలతోడను కలసికొందును గాక' అని శ్రుతి చెప్పినది. ప్రజాఃప్రజలు, వైశ్వదేవ్యఃవై=సర్వదేవ సంబంధులే. తాఃఏవ=అ ప్రజలనే, ఆద్యాఃభోగ్యులనుగా, యజమానఃయజమానుఁడు, కురుతే=చేయుచున్నాఁడు.

తాత్పర్యము : శ్రుతియందలి ''విశ్వైర్దేవైః'' అను పదముల నుచ్చరించుటచే ఆ సర్వదేవతలకు సంబంధించిన ప్రజలకు యజమాన భోగ్యత్వము సంపన్న మగుచున్నదని యీ శ్రుతి తెలియఁజేసినది. శేషము స్పష్టము.

4. మంత్రము : క్షత్రస్య నాభిరసి క్షత్రస్య యోనిరసీత్యధీవాస మాప్యతి సయోనిత్యాయ।

అర్థము : ''క్షత్రస్య నాభిరసి క్షత్రస్య యోనిరసి'' ఇతి='ఓ కృత్స్న ధీవాసమా! నీవు క్షత్రియ జాతీయునకు కూర్చుండుటకై నాభివలె మధ్యస్థానము, కారణము నగుచున్నావు' అను మంత్రమునే, అధీవాసమ్=అధీవాసమును, ఆప్నుతి=ఆసందియందు పఱచవలెను. ఏతత్=ఈ చర్మవస్త్రాస్తరణము, సయోనిత్వాయ=సమాన యోనిత్వమునకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : శ్రుతియందు 'యోనిరసి' అనియుండుటచే చర్మవస్త్రము క్షత్రియునకు కారణముగా భావన చేయఁబడినది. కనుక క్షత్రియునకు సకారణత్వము సంపన్న మగుచున్నది. కృత్స్న ధీవాసము=శరీరము నంతను కప్పుతోలు చొక్కా, ఆసంది=చంద్రకొయ్యతో చేయఁబడిన పీఁట.

5. మంత్రము : స్యోనామా సీద।సుషదామా సీదేత్యాహ।యథాయజురేవైతత్। మా త్వా హిగ్ంసిన్మా మా హిగ్ంసీదిత్యాహహిగ్ంసాయై।

అర్థము : ''స్యోనామా సీద సుషదామా సీద'' ఇతి ఆహ='ఓ నాయొక్క శరీరమా! సుఖకరమైన యీ చంద్రపీఁటను సమీపించుము. సుఖముగా కూర్చుండుటకు యోగ్యమైన యీ చంద్రపీఁటను సమీపించుము' అని శ్రుతి (యజమానుఁడు) చెప్పెను. ఏతత్=ఇది, యథాయజుశ్చేవ=మంత్రోక్తవిధముగనే యున్నది. ''మా త్వా హిగ్ంసిన్మా మా హిగ్ంసీత్'' ఇతి ఆహ='ఓ నా శరీరమా! ఈ చంద్రపీఁట నిన్ను, శరీర స్వామినైన నన్నుఁగూడ హింసించకుండుఁగాక' అని యజమానుఁడు (శ్రుతి) చెప్పెను. ఏతత్=ఈ కథనము, అహింసాయై=హింస లేకుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : మంత్రద్వయముయొక్క అర్థము విస్పష్టమని యీ శ్రుతి తెలియఁజేసినది. శేషము స్పష్టము.

6. మంత్రము : నిషసాద ధృతవ్రతో వరుణఃపస్త్యాస్వా సామ్రాజ్యాయ సుక్రతురిత్యాహ।సామ్రాజ్య మేవైనగ్ం సుక్రతుం కరోతి।

అర్థము : ''నిషసాద ధృతవ్రతో వరుణః పస్త్యాస్వా సామ్రాజ్యాయ సుక్రతుః'' ఇతి ఆహ='ఈ యజమానుఁడు యజ్ఞమును స్వీకరించినవాఁడు, అనిష్ట నివారకుఁడునై యీ ఆసనమునందు కూర్చునియున్నాఁడు. ఇతఁడనేక వైరిగృహములకు వచ్చి సామ్రాజ్యము చేయుటకు సుసంకల్పుఁడగుఁగాక' అని శ్రుతి చెప్పెను. సామ్రాజ్యమేవ=సామ్రాజ్యమే, ఏనమ్=ఈ యజమానుని, సుక్రతుమ్=సుసంకల్పుని, కరోతి=చేయుచున్నది.

తాత్పర్యము : ఈ శ్రుతి సామ్రాజ్యము నుద్దేశించి సమ్యక్సంకల్పసిద్ధినే తెలియఁజేయుచున్నది. శేషము స్పష్టము.

7. మంత్రము : బ్రహ్మన్వగ్ం రాజన్బ్రహ్మకసి సవితాకసి సత్యసవ ఇత్యాహ।సవితారమేవైనగ్ం సత్యసవం కరోతి (౨)। బ్రహ్మన్వగ్ం రాజన్బ్రహ్మకసీంద్రోకసి సత్యౌజా ఇత్యాహ। ఇంద్రమేవైనగ్ం సత్యౌజసం కరోతి। బ్రహ్మన్వగ్ం రాజన్బ్రహ్మకసి మిత్రోకసి సుశేవ ఇత్యాహ।మిత్రమేవైనగ్ం సుశేవం కరోతి। బ్రహ్మన్వగ్ం రాజన్బ్రహ్మకసి వరుణోకసి సత్యధర్మేత్యాహ వరుణ మేవైనగ్ం సత్యధర్మాణం కరోతి।

అర్థము : ''బ్రహ్మన్వన్త్వగ్ం రాజన్బ్రహ్మకసి సవితాకసి సత్యసవః'' ఇతి ఆహ='ఓ రాజా! నీవు బ్రాహ్మణ ధర్మములను పాలించుము అస్మత్కర్మానుష్ఠానమునకు అనుజ్ఞ నిచ్చువాఁడవు. అమోఘానుజ్ఞకలవాఁడవును కావున నీవే బ్రాహ్మణుఁడవగుచున్నావు' అని శ్రుతిపురోహితాదుల ఆశీర్వాదరూపమున చెప్పినది. ఏషః=ఈ ఆశీర్వాదము, ఏనమ్=ఈ రాజసూయయాగకర్తను సవితారమ్=కర్మానుష్ఠానమునకై అనుజ్ఞనొసఁగువానినిగాను, సత్యసవమ్=అమోఘానుజ్ఞకలవానినిగాను, కరోత్యేవ= నిశ్చయముగ చేయుచున్నది.[2] ''బ్రహ్మన్వన్త్వగ్ం రాజన్బ్రహ్మకసీంద్రోకసి సత్యౌజాః'' ఇతి ఆహ='ఓ రాజా! నీవు పరమైశ్వర్యము కలవాఁడవు, అమోఘ వీర్యుఁడవు కావున నీవే బ్రాహ్మణుఁడ వగుచున్నావు' అని శ్రుతి పురోహితాదుల ఆశీర్వాద రూపమున చెప్పినది. ఏషః=ఈ ఆశీర్వాదము, ఏనమ్=ఈ యజమానుని, ఇన్ద్రమ్=పరమైశ్వర్యవంతునిగాను, సత్యౌజసమ్=అమోఘ సామర్థ్యము కలవానినిగాను, కరోత్యేవ=తప్పక చేయు (చున్నది) ను.

[2] ''బ్రహ్మన్వన్త్వగ్ం రాజన్బ్రహ్మకసి మిత్రోకసి సుశేవః'' ఇతి ఆహ='ఓ రాజా! నీవు శిష్టపరిపాలనకై దేవమిత్రుఁడవు, బాగుగ సేవింపఁదగినవాఁడవు నగుచున్నావు' అని శ్రుతి పురోహితాదుల ఆశీర్వాద రూపమున చెప్పినది. ఏషః=ఈ ఆశీర్వాదము, ఏనమ్=ఈ యజమానుని, మిత్రమ్=శిష్టపాలనకై దేవమిత్రునిగాను, సుశేవమ్=బాగుగ సేవింపఁదగినవానినిగాను, కరోత్యేవ=తప్పక చేయు (చున్నది) ను.[3] ''బ్రహ్మన్వన్త్వగ్ం రాజన్బ్రహ్మకసి వరుణోకసి సత్యధర్మా'' ఇతి ఆహ='ఓ రాజా! నీవు అనిష్ట నివారకుఁడవు, శాస్త్రీయ ధర్మయుక్తుఁడవు కావున నీవే బ్రాహ్మణుఁడ వగుచున్నావు' అని శ్రుతి పురోహితాదుల ఆశీర్వాద రూపమున చెప్పినది. ఏషః=ఈ ఆశీర్వాదము, ఏనమ్=ఈ యజమానుని, వరుణమ్=అనిష్ట నివారకునిగాను, సత్యధర్మాణమ్=శాస్త్రీయ ధర్మయుక్తునిగాను, కరోత్యేవ=నిశ్చయముగ చేయు(చున్నది)ను.

తాత్పర్యము : ఈ అనుబ్రాహ్మణము (శ్రుతి) ''బ్రహ్మన్వన్త్వగ్ం రాజన్'' ఇత్యాది మంత్రములను యథోక్తార్థ పరములనుగా వ్యాఖ్యానించినది. తాత్పర్యము స్పష్టము.

8. మంత్రము : సవితాకసి సత్యసవ ఇత్యాహ।గాయత్రీ మేవైనాభివ్యాహరతి।ఇన్ద్రోకసి సత్యౌజా ఇత్యాహ।త్రిష్టుభ మేవైనాభివ్యాహరతి(౩)।మిత్రోకసి సుశేవ ఇత్యాహ।జగతీ మేవైనాభివ్యాహరతి।సత్యమేతా దేవతాః।సత్యమేతాని ఛన్దాగ్ంసి। సత్యమేవావరున్ధే।

అర్థము : ''సవితాకసి సత్యసవః''ఇతి ఆహ='ఓ రాజా! నీవు సవితవు, సత్యసవుఁడవు' అని (శ్రుతి) అధ్వర్యుఁడు చెప్పెను. ఏతేన=ఈ సవిత్ర పదోచ్చారణముచే, గాయత్రీమేవ=గాయత్రి చ్ఛందస్సునే, అభివ్యాహరతి=అంతటను ఉచ్చరించినవాఁ డగుచున్నాఁడు. ''ఇన్ద్రోకసి సత్యౌజాః'' ఇతి ఆహ='ఓ రాజా! నీవు ఇంద్రుఁడవు, సత్యౌజుఁడవు' అని (శ్రుతి) అధ్వర్యుఁడు పలికెను. ఏతేన=ఈ ఇంద్రపదోచ్చారణముచే, త్రిష్టుభమేవ=త్రిష్టుప్ఛందస్సునే, అభివ్యాహరతి=అంతటను ఉచ్చరించినవాఁడగుచున్నాఁడు. ''మిత్రోకసి సుశేవః'' ఇతి ఆహ='ఓ రాజా! నీవు దేవమిత్రుఁడవు, సుశేవుఁడవు' అని శ్రుతి అధ్వర్యుఁడు పలికెను. ఏతేన=ఈ మిత్ర శబ్దోచ్చారణముచే, జగతీమేవ=జగతీ చ్ఛందస్సునే, అభివ్యాహరతి=అంతటను ఉచ్చరించినవాఁ డగుచున్నాఁడు.

ఏతాః దేవతాః=ఈ ఇంద్రాది దేవతలు, సత్యమ్=సత్యమును, పాలయన్తి=పాలించుచున్నారు. ఏతాని ఛన్దాంసి=ఈ గాయత్ర్యాది చ్ఛందస్సులు, సత్యమ్=అమోఘమైన ఫలమును, ప్రయచ్ఛన్తి=ప్రకర్షముగ ఇచ్చుచున్నవి. (అతః=ఈ కారణమువలన, యజమానః=యజమానుఁడు,) సత్యమేవ=సత్యవాదిత్వమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : 'సవితా, ఇన్ద్రః, మిత్రః' అను దేవతా పదముల ఉచ్చారణముచేత ఆ దేవతలకు ప్రియములైన ఛందస్సుల ఉచ్చారణము సంపన్నమగుచున్నదని యీ శ్రుతి చెప్పుచున్నది. ఈ యింద్రాది దేవతలు సత్యమును పాలించుచున్నారు. ఈ గాయత్ర్యాది చ్ఛందస్సులు అమోఘ (సత్య) ఫలము నొసఁగుచున్నవి. కనుక ఉభయులు సత్యరూపు లగుటవలన ఇంద్రాది పదోచ్చారణముచేత గాయత్ర్యుచ్చారణ సిద్ధి కలుగుచున్నది. దానిచే యజమానుఁడు సత్యవాదిత్వమునే అంతటను సంపాదించుచున్నాఁడు.

9. మంత్రము : వరుణో ఽసి సత్యధర్మేత్యాహ । అనుష్టుభ మేవైతేనాభివ్యాహరతి । సత్యానృతే వా అనుష్టుప్ । సత్యానృతే వరుణః । సత్యానృతే ఏవావరున్ధే (౪) ।

అర్థము : ''వరుణో ఽసి సత్యధర్మా'' ఇతి ఆహ = 'ఓ రాజా! నీవు అనిష్ట నివారకుఁడవు, శాత్రియ ధర్మయుక్తుఁడవు నగుచున్నావు' అని శ్రుతి చెప్పినది. ఏతేన = ఈ వరుణ శబ్దోచ్చారణముచే, అనుష్టుభేవ = అనుష్టుప్ఛందస్సునే, అభివ్యాహరతి = అంతటను ఉచ్చరించినవాఁడగుచున్నాఁడు. సత్యానృతే ఏవ = సత్యానృతములే, అనుష్టుప్ = అనుష్టుప్పు. సత్యానృతే = సత్యానృతములు, వరుణః = వరుణ స్వరూపములు. అతః = ఈ కారణమువలన, యజమానః = యజమానుఁడు, సత్యానృతే ఏవ = సత్యానృతములనే, అవరున్ధే = పొందు(చున్నాఁడు)ను.

తాత్పర్యము : ఇచట శ్రుతి వరుణ పదోచ్చారణముచే అనుష్టు బుచ్చారణ సిద్ధి కలుగునని తెలియఁ జేయుచున్నది. ''వ్యో దేవస్య సేతుః'' అను అనుష్టుప్పునందు ప్రథమ పాదము సప్తాక్షరములు కలది కనుక అది అనృత స్వరూపము. మిగిలిన మూఁడు పాదములు అష్టాక్షరములు కలవి కనుక అది సత్య స్వరూపము. వరుణుఁడు కూడ కొన్నిచోట్ల అనిష్టకారి కావున అనృత రూపుఁడు. కొన్నిచోట్ల అనిష్ట నివారకుఁడు కావున సత్యరూపుఁడు. ఈ విషయము ''వరుణో వా ఏతం గృహ్ణాతి'' ఇత్యాది బ్రాహ్మణములందు స్పష్టముగాఁ దెలియుచున్నది. ఇందువలన ఉభయ రూపత్వ సామ్యము ననుసరించి వరుణ పదోచ్చారణముచే అనుష్టుప్పు ఉచ్చారిత మగుచున్నది. దానిచే యజమానుఁడు అనృతమును విడుచుటకును, సత్యమును పలుకుటకును సమర్థుఁ డగుటవలన అతఁడు సత్యానృతములను స్వాధీనములనుగా చేసికొనుచున్నాఁడు.

10. మంత్రము : నైనగ్ం సత్యానృతే ఉదితే హిగ్ంస్తః । య ఏవం వేద ।

అర్థము : యః = ఏ పురుషుఁడు, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ, వేద = తెలిసికొనుచున్నాడో, ఏనమ్ = ఈ తెలిసికొనినవానిని, ఉదితే = ఉదితములైన, సత్యానృతే = సత్యానృతములు, న హింస్తః = హింసించుటలేదు.

తాత్పర్యము : ఇచట శ్రుతి వేదనమును ప్రశంసించుచున్నది. ఈ పూర్వోక్త విధముగ తెలిసికొనిన పురుషుని ఉదితములైన సత్యానృతములు హింసించవు.

11. మంత్రము : ఇన్ద్రస్య వజ్రో ఽసి వార్త్రఘ్న ఇతి । స్ప్యం ప్రయచ్ఛతి । వజ్రో వై స్ప్యః । వజ్రేణైవాస్మా అవరపరగ్ం రున్ధయతి । ఏవగ్ం హి తజ్ఞేయః । యదస్మా ఏతే రధ్యేయుః ।

అర్థము : ''ఇన్ద్రస్య వజ్రో ఽసి వార్త్రఘ్నః'' ఇతి = 'ఓ 'స్ప్య' మను ఖడ్గవిశేషమా! నీవు వజ్ర స్వరూపమవు, శత్రుఘాతివియు నగుచున్నావు' అను మంత్రము (పఠించుచు)చే, స్ప్యమ్ = 'స్ప్య' మను ఖడ్గవిశేషమును, ప్రయచ్ఛతి = రాజసూయ యాగ కర్తకు ఈయవలెను. స్ప్యః = స్ప్యము, వజ్రః వై = వజ్రాయుధ స్వరూపమే. వజ్రేణైవ = వజ్రాయుధముచేతనే, అస్మై = ఈ యజమానునికొఱకు, అవరపరమ్ = అపేక్షితమైన సర్వ కార్యమును, రున్ధయతి = సాధించుచున్నాఁడు. అస్మై = ఈ యజమానునికొఱకు, ఏతే రధ్యేయుః యత్ = ఈ కార్యవిశేషములు సిద్ధించుచో, ఏవమ్ = ఇట్లు కాఁగా, తత్ జ్ఞేయః హి = అది ప్రశస్తతరము కదా!

కా. 1, ప్ర. 7, అ. 10.

తాత్పర్యము : ఇచట స్ప్య ప్రదానము విధించఁబడుచున్నది. ''ఇన్ద్రస్య వజ్రో ఽసి'' అను మంత్రమును పఠించుచు అధ్వర్యుఁడు రాజసూయ యాగకర్తకు 'స్ప్య' మను నాయుధ విశేషము నొసఁగవలెను. ''స్ప్యస్త్రుతీయమ్'' అను శ్రుతి చెప్పిన విధముగ స్ప్యము వజ్రాయుధ స్వరూపమే. ఈ వజ్రాయుధముచేతనే అధ్వర్యుఁడు ఈ యజమానునకై అపేక్షితమైన సర్వకార్యమును సాధించుచున్నాఁడు. యజమానునకై ఈ కార్యవిశేషములు సిద్ధించుచో అది ప్రశస్తతరము కదా!

12. మంత్రము : దిశో ఽభ్యయగ్ం రాజా ఽభూదితి పఞ్చాక్రయ్ప్రయచ్ఛతి । ఏతే వై సర్వే ఽయాః । అపరాజాయిన మేవైనం కరోతి (౫) ।

అర్థము : ''దిశో ఽభ్యయగ్ం రాజా ఽభూత్'' ఇతి = 'ఈ యజమానుఁడు ప్రాగాదులు, ఊర్ధ్వాంతములైన సర్వ దిక్కులకు రాజు అయెను' అను మంత్రమును చదువుచు, పఞ్చ అక్రాన్ = అయిదు పాచికలను, ప్రయచ్ఛతి = ఈయవలెను. ఏతే వై = ఇవియే, సర్వే అయాః = సమస్తములైన పాచికలు. ఏతేన = ఈ అక్షప్రదానముచే, అధ్వర్యుః = అధ్వర్యుఁడు, ఏనమ్ = ఈ యజమానుని, అపరాజాయినమేవ = పరాజయ రహితునిగానే, కరోతి = చేయుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి అక్ష ప్రదానమును విధించుచున్నది. ఇచట అక్షములనఁగా సువర్ణ నిర్మితములైన పాచికలు. లేదా -గవ్వలు. సౌవర్ణములైన విభీతక ఫలములని కొందఱి మతము. ఆ అక్షములను శత సంఖ్యాకములుగాను, సహస్ర సంఖ్యాకములుగాను ద్యూత స్థానమందు పోసి ఆ రాశినుండి అయిదు పాచికలను తీసికొని ''దిశో ఽభ్యయగ్ం రాజా'' అను మంత్రమును చదువుచు 'ఈ రాజు జయించెను' అను నభిప్రాయముతో అధ్వర్యుఁడు ఈ రాజసూయ యాగకర్త కీయవలెను. ఇవియే పంచాక్షము లన్నియు. 'పంచదిక్కులందు ఉండునట్టి అక్షములు' అను నభిప్రాయముతో పంచాక్షముల నొసఁగుటవలన రాశియందలి అన్ని అక్షములు ఈయఁబడిన వగుచున్నవి. అట్లు చేయుటవలన అధ్వర్యుఁడు ఈ యజమానుని సర్వదా పరాజయ రహితునిగానే చేసినవాఁ డగుచున్నాఁడు.

13. మంత్రము : ఓదన ముద్ధ్రువతే । పరమేష్ఠీ వా ఏషః । యదోదనః । పరమా మేవైనగ్ం శ్రియం గమయతి ।

అర్థము : ఓదనమ్ ఉద్ధ్రువతే = జూదమాడు సమయమున అందఱును అన్నమును పణముగా చెప్పవలెను. ఓదనః యత్ = అన్నమనునది ఏది కలదో, ఏషః = ఈ ఓదనము, పరమేష్ఠీ వై = బ్రహ్మస్వరూపమే. ఏతేన = దీనిచే, ఏనమ్ = ఈ యజమానుని, పరమేష్ఠీ = పరమేష్ఠి, పరమాం శ్రియమేవ = గొప్ప సంపదనే పొందించును.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఓదన పణమును విధించుచున్నది. జూదమాడు సమయమున అన్నమును పణముగా అందఱు పరస్పరము పలుకవలెను. ఈ అన్నము పరమేష్ఠిస్వరూపమే. కనుక ఓదన పణ ప్రతిజ్ఞచే ఉత్కృష్టమైన శ్రీని యజమానుఁడు పొందును.

14. మంత్రము : శ్లోకా సుమఙ్గలా ౩ సత్యరాజా ౩ నిత్యాహ । ఆశిష మేవైతా మాశాస్తే ।

అర్థము : ''శ్లోకా సుమఙ్గలా సత్యరాజాన్'' ఆహ = 'శోభన స్తుతి కలవారగు సంగ్రహీతలను (గుజ్జము పగ్గములను పట్టుకొనువారిని, లేదా -కోశాధ్యక్షులు), కరాదాన రూప మంగళ కర్మ కలవారగు భాగదుఘులను (ప్రజలనుండి కప్పము తీసికొనువారిని), సత్యమైన అంతఃపుర రక్షణమునకుఁ స్వాములగు కంచుకులను ఆహ్వానించుచున్నాను' అని యజమానుఁడు అనెను. ఏతామ్ ఆశిషమేవ ఆశాస్తే = దీనిని తన సంగ్రహీతాదులు శ్లోకాదు లగుదురు గాక యనునట్టి ఆశీస్సుగానే యజమానుఁడు కోరుచున్నాఁడు.

తాత్పర్యము : ''శ్లోకా ౩ సుమఙ్గలా ౩ సత్యరాజాన్'' అను మంత్రమును ఆకారర్థకముగా ఈ శ్రుతి వ్యాఖ్యానించినది. శేషము స్పష్టము.

15. మంత్రము : శౌనశేప మాఖ్యాపయతే । వరుణపాశా దేవైనం ముఞ్చతి ।

అర్థము : శౌనశేపమ్=శునశేపునిచే దృష్టమైన శత్రమును (స్తుత్యర్థకమైన ఋక్సముదాయమును), ఆఖ్యాపయతే=అధ్వర్యుఁడు హోతచే పఠింపఁజేయవలెను. ఏతేన=ఈ శత్ర పఠనముచే, హోతా=హోత, ఏనమ్=ఈ యజమానుని, వరుణ పాశాత్=వరుణ పాశమునుండి, ముఞ్చతి=విడిపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి శస్త్రాఖ్యానమును విధించినది. శునశేపుఁడు కనుఁగొనిన శత్రమును అధ్వర్యుఁడు హోతచే పఠింపఁజేయవలెను. ఈ శత్ర పఠనముచే హోత (లేదా-ఈ ఆఖ్యానముచే అధ్వర్యుఁడు) ఈ యజమానుని వరుణ పాశమునుండి విడిపించినవాఁ డగును.

16. మంత్రము : పరఃశతం భవతి । శతాయుః పురుషః శతేన్ద్రియః । ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి ।

అర్థము : పరఃశతం భవతి=హోత పఠించునట్టి శౌనశేప శత్రమునందలి ఋక్కుల సంఖ్య శతముకంటె అధికమై ఁడవలెను. శతాయుఃపురుషః శతేన్ద్రియః । ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి । (ఈ మంత్రభాగము పలుమారులు వ్యాఖ్యానించఁబడినది.)

తాత్పర్యము : ఇచట ఋక్సంఖ్య విధించఁబడినది. శేషము స్పష్టము.

17. మంత్రము : మారుత్యా వైకవిగ్ంశతికపాలస్యా వైశ్వదేవ్యై చా ऽऽమిక్షాయా అగ్నయే స్విష్టకృతే సమవద్యతి । దేవతాభిర్ ఏవైనముభయతః పరిగృహ్ణాతి ।

అర్థము : మారుత్యా=మరుద్దేవతాకమైన, ఏకవింశతి కపాలస్య చ=ఏకవింశతి కపాల సంస్కృత పురోడాశమును, (కర్మణి షష్ఠి) వైశ్వదేవ్యై=విశ్వేదేవ దేవతాకమైన, ఆమిక్షాయై చ=ఆమిక్షను, (ద్వితీయార్థమున షష్ఠి.) స్విష్టకృతే అగ్నయే=స్విష్టకృదగ్నికొఱకు, సమవద్యతి=ఒకటిగాఁ జేసి అవదానము చేయవలెను. ఏతేన=ఈ అవదానముచే, అధ్వర్యుః=అధ్వర్యుఁడు, ఉభయతః=ఉభయ కర్మలందుఁ గల, దేవతాభిర్ ఏవ=దేవతలచేతనే, ఏనమ్=ఈ యజమానుని, పరిగృహ్ణాతి=అంతటను గ్రహించినవాఁ డగుచున్నాఁడు (పాలించినవాఁ డగుచున్నాఁడు).

తాత్పర్యము : ఇచట శ్రుతి ఆమిక్షా పురోడాశములకు ఏకీకరణ పూర్వకమైన అవదానమును విధించుచున్నది. మరుద్దేవతాకమును, ఇరువది యొక్క కపాలములందు సంస్కృతమునైన పురోడాశమును, విశ్వేదేవ దేవతాకమైన ఆమిక్షను ఒకటిగాఁ జేసి ఆ సమష్టినుండి స్విష్టకృదగ్నికై అవదానము చేయవలెను.

18. మంత్రము : అపాం నప్త్రే స్వాహార్ధ నప్త్రే స్వాహా ऽగ్నయే గృహపతయే స్వాహేతి తిస్ర ఆహుతీర్ హుతా । త్రయ ఇమే లోకాః । ఏష్వేవ లోకేషు ప్రతితిష్ఠతి (౬) ।

దేవైర్ ఇత్యాహ సత్యసవం కరోతి । త్రిష్టుభ మేవైతేనాభివ్యాహరతి సత్యావృతే ఏవావరున్ధే కరోతి శతేన్ద్రియః షట్ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే సప్తమ ప్రపాఠకే దర్శోపానువాకః ॥౧౦ ॥

ఏతద్ బ్రాహ్మణాని ధాతే రత్నినాం దేవసువామర్షకతో దేవర్షిశ్ శోమస్యేన్ద్రస్య మిత్రో దశ ॥౭ ॥

ఏతద్ బ్రాహ్మణాని వైష్ణవం త్రికపాలమన్వం వై పూషా వా ऽऽస్యేత్యాహ దిశ ఉదజ్యేత్యబ్రహ్మా త్వగ్ంరాజఞ్ఞితుః

షష్ఠిః ॥ 64 ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే సప్తమ ప్రపాఠకః ॥౭॥

అర్థము : ''అపాం నప్త్రే స్వాహోర్జో నప్త్రే స్వాహా ऽగ్నయే గృహపతయే స్వాహా'' ఇతి='ఉదకములను నశింపఁజేయనట్టి అగ్నికొఱకు ఈ హవిస్సు హుతమగుఁగాక, బలమును నశింపఁజేయని అగ్నికొఱకు ఈ హవిస్సు హుతమగుఁగాక గృహపతియగు అగ్నికొఱకు ఈ హవిస్సు హుతమగుఁగాక' అను ఈ మంత్రములచే, తిస్రః ఆహుతీః=మూఁడు ఆహుతులను, జుహోతి=హోమము చేయవలెను. భూమీ లోకాః=ఈ భూరాది లోకములు, త్రయః=మూఁడు. అనేన=ఈ మూఁడు ఆహుతుల హోమముచే, యజమానః=యజమానుఁడు, ఏషు లోకేషు=ఈ మూఁడు లోకములందు, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోమమును విధించినది. రాజసూయావభృథము ననుష్ఠించి ''అపాం నప్త్రే స్వాహా'' అను మంత్రమును పఠించు ఉదకములందు ప్రథమాహుతినిహోమము చేయవలెను. ''ఊర్జో నప్త్రే స్వాహా'' అను మంత్రమును పఠించుచు దర్భస్తంబమునందుఁగాని, స్థాణువునందుఁగాని, వల్మీకపయందుఁగానిహోమము చేయవలెను. ''అగ్నయే గృహపతయే స్వాహా'' అను మంత్రమును పఠించుచు గార్హపత్యాగ్నియందు హోమము చేయవలెను. ''అగ్నేరాహుః'' అను శ్రుతి అగ్నినుండి ఉదకములు పుట్టినవని చెప్పుటచే అగ్ని ఉదకములకు నాశకుఁడు కాఁడు. జఠరాగ్ని తినిన ఆహారమును జీర్ణము చేయుటచే అగ్ని బలము నిచ్చువాఁడే, కాని, బలమును నశింపజేయువాఁడు కాఁడు. గార్హపత్యాగ్ని గృహపతిగా బహుస్థలములందు వర్ణింపఁబడెను.

దశమానువాకము సమాప్తము.

తైత్తిరీయ బ్రాహ్మణమున ప్రథమ కాండమందు సప్తమ ప్రపాఠకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే అష్టమ ప్రపాఠకే

ప్రథమో ఽనువాకః

1. మంత్రము : వరుణస్య సుషువాణస్య దశధేన్ద్రియం వీర్యం పరాపతత్ । తత్సగ్ం సృష్టిరను సమపర్యత్ । తత్సగ్ంసృపాగ్ం సగ్ం సృప్త్యమ్ । అగ్నినా దేవేన ప్రథమే ఽహన్ను ప్రాయుఙ్క్త । సరస్వత్యా వాచా ద్వితీయే । సవిత్రా ప్రసవేన తృతీయే । పూష్ణా పశుభిశ్చతుర్థే । బృహస్పతినా బ్రహ్మణా పఞ్చమే । ఇన్ద్రేణ దేవేన షష్ఠే । వరుణేన స్వయా దేవతయా సప్తమే (ం) । సోమేన రాజ్ఞా ఽష్టమ త్వష్ట్రా రూపేణ నవమే । విష్ణునా యజ్ఞేనా ఽకల్పన్ । యత్సగ్ంసృప్తా భవన్తి । ఇన్ద్రియమేవ తద్వీర్యం యజమాన ఆప్నోతి ।

వేదార్థదీపిక

అవతారిక : సప్తమ ప్రపాఠకమునందు శునాసీర్యము, ఇంద్రతూర్యము (తురీయము) అను కర్మద్వయమునకు సంబంధించిన మంత్రములకు, అయిదు ఇధ్మీయ మంత్రములకు, అపామార్జహోమ మంత్రములకును బ్రాహ్మణము చెప్పఁబడినది. ఈ అష్టమ ప్రపాఠకమందు సంస్కృప హవిర్మంత్రములకు, దశేయము మొదలగువాని మంత్రములకును బ్రాహ్మణము చెప్పఁబడుచున్నది. ఈ ప్రథమానువాకమునందు దశ సంఖ్యాకములైన సంస్కృప హవిర్మంత్రములకు అనుబ్రాహ్మణము చెప్పఁబడుచున్నది.

అర్థము : సుషువాణస్య=సోమమును అభిషవము చేయుచున్న, వరుణస్య=వరుణునియొక్క, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యము, దశధా=పది విధములుగ అయి, పరాపతత్=వినష్ట మాయెను. సః=ఆ వరుణుఁడు, తత్=ఆ ఇంద్రియ సామర్థ్యమును, సంసృష్టిః=సంసృష్ శబ్దముచే అభిహితములైన హవిస్సులచే, అను=అనుక్రమముగ, సమసర్పత్=బాగుగ పొందెను. తత్=ఆ హవిస్సులచే ఇంద్రియ సామర్థ్యము పొందఁబడుటవలన, సంసృప్తామ్=సంసృష్ శబ్దాభిధేయములైన హవిస్సులకు, సంసృప్త్యమ్=సంసృప్త నామము నిష్పన్న మైనది. సమ్యక్ సృప్యతే=ప్రాప్యతే వీర్యమ్ అభిఃఅగ్న్యాదిభిఃదేవతాభిరితి - సంసృపఃఅగ్న్యాది దేవతాఃతాసాం హవీంష్యపి తన్నామకాని (సంసృష్ నామకాని) అని వ్యుత్పత్త్యర్థము.

సః=ఆ వరుణుఁడు, ప్రథమే అహన్=ప్రథమాహస్సునందు, దేవేన అగ్నినా సహ=ద్యోతనాత్మకుఁడైన అగ్నితో కూడ, అను=అనుక్రమముగ, ప్రాయుఙ్క్త=ఆగ్నేయమైన అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేసెను. (అగ్నేయమష్టాకపాలం నిర్వపతి అని విధి) ద్వితీయే=ద్వితీయాహస్సునందు, వాచా=వాగ్రూపిణియైన, సరస్వత్యా సహ=సరస్వతితో కూడ, ప్రాయుఙ్క్త=సారస్వత చరువును (సారస్వతం చరుఃనిర్వపతి అని విధి) నిర్వాపము చేసెను. తృతీయే=తృతీయాహస్సు నందు, ప్రసవేన=ప్రేరణ కారణమైన, సవిత్రా సహ=సవితతో కూడ, (సావిత్రం ద్వాదశకపాలమ్) ద్వాదశకపాల పురోడాశమును, ప్రాయుఙ్క్త. చతుర్థే=నాల్గవ అహస్సునందు, పశుభిఃపశూపలక్షితుఁడైన, పూష్ణా సహ=పూష దేవునితో కూడ, చరుమ్=చరు హవిస్సును, (పౌష్ణం చరుమ్ అని విధి) ప్రాయుఙ్క్త=నిర్వాపము చేసెను.

పఞ్చమే=పంచమాహస్సునందు, బ్రహ్మణా=బ్రాహ్మణాభిమానియైన, బృహస్పతినా సహ=బృహస్పతితో కూడ, చరుమ్=('బార్హస్పత్యం చరుమ్' అని విధి) చరు హవిస్సును, ప్రాయుఙ్క్త=(నిరవపత్)నిర్వాపము చేసెను.

షష్ఠే=షష్ఠాహస్సునందు, దేవేన=ద్యోతనాత్మకుఁడైన, ఇన్ద్రేణ సహ=ఇంద్రునితో కూడ, ఏకాదశకపాలమ్=ఏకాదశకపాల పురోడాశమును, (ఐన్ద్ర మేకాదశకపాలమ్' అని విధి.) నిరవపత్. సప్తమే=సప్తమాహస్సునందు, స్వయా దేవతయా=స్వకీయ దేవతా రూపుఁడైన, వరుణేన సహ=అతీత కల్పగత వరుణునితో కూడ, దశకపాలమ్=('వారుణం దశకపాలమ్' అని విధి.) దశకపాల పురోడాశమును, నిరవపత్. అష్టమే=అష్టమాహస్సునందు, రాజ్ఞా=యజమానుఁడైన, సోమేన సహ=సోమునితో కూడ, చరుమ్=('సౌమ్యం చరుమ్' అని విధి.) చరు హవిస్సును, నిరవపత్. నవమే=నవమాహస్సునందు, రూపేణ=రూపవంతుఁడైన (గర్భస్థ పిండమునకు రూపమును కల్పించువాఁడని యర్థము.) త్వష్ట్రా సహ=త్వష్టతో కూడ, అష్టాకపాలమ్=('త్వాష్ట్ర మష్టాకపాలమ్' అని విధి.) అష్టాకపాల పురోడాశమును, నిరవపత్. దశమే=దశమాహస్సునందు, యజ్ఞేన=యజ్ఞ రూపుడైన, విష్ణునా సహ=('వైష్ణవం త్రికపాలమ్'అని విధి.) విష్ణువుతో కూడ, త్రికపాలమ్=త్రికపాల హవిస్సును, నిరుప్య=నిర్వాపము చేసి, తత్=ఆ ఇంద్రియ సామర్థ్యమును, ఆప్నోత్=పొందెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి ముఖ్యబ్రాహ్మణమునందు విహితములైన దశ సంస్కృప హవిస్సులను ప్రశంసించినది. అభిషవనీయ కర్మయందు సోమము నభిషవము చేయుచున్న వరుణునియొక్క ఇంద్రియ సామర్థ్యము పదివిధములుగా అయి నష్ట మాయెను. అప్పుడు ఆ వరుణుఁడు ఆ ఇంద్రియ సామర్థ్యమును ఒక్కొక్క సంస్కృప హవిస్సును అగ్న్యాది దేవతలలో వరుసగా ఒక్కొక్కరితో కూడ నిర్వాపము చేసి బాగుగ పొందెను. యజమానునకు కూడ సంస్కృప యాగములు ఉన్నచో అప్పు డీ యజమానుఁడు ఇంద్రియ సామర్థ్యమును పొందును. ఉత్పత్తి విధులచే విహితములైన సంస్కృప హవిస్సులకు ఈ యర్థవాదముచే భిన్నదినానుష్ఠాన విధి ఊహింపఁదగినది.

2. మంత్రము : పూర్వా పూర్వా వేదిర్భవతి । ఇన్ద్రియస్య వీర్యస్యావరుద్ధ్యై ।

అర్థము : పూర్వా పూర్వా వేదిః=పూర్వదిగ్గతమై వేది, భవతి=ఉండవలెను. ఇయమ్=ఈ పూర్వదిగ్గత వేది, ఇన్ద్రియస్య వీర్యస్య=ఇంద్రియ సామర్థ్యముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట మఱియొక ప్రకార విశేషము విధించఁబడినది. దశ దినములందు వరుసగా దశహవిస్సులను నిర్వాపము చేయునపుడు ఎచట పూర్వ హవిస్సునకు ఆహవనీయము ఉండునో, అచట ఉత్తర హవిస్సునకు గార్హపత్యము ఉండవలెను. చివరిదైన వేదికి ప్రాగ్వంశమునందు ఆహవనీయము, వెలుపల గార్హపత్యము ఉండవలెనని ఆపస్తంబ మహర్షి విశదీకరించెను. బహువేదిత్వ ద్యోతనార్థము 'పూర్వా పూర్వా' అని వీప్స చేయఁబడినది.

3. మంత్రము : పురస్తాద్ధ్రుపదాగ్ం సౌమ్యేన ప్రచరతి । సోమో వై రేతోధాఃరేత ఏవ తద్ధధాతి । అన్తరా త్వాష్ట్రేణ । రేత ఏవ హితం త్వష్టా రూపాణి వికరోతి । ఉపరిష్టాద్ధ్రుపదేన । యజ్ఞో వై విష్ణుఃయజ్ఞ ఏవాన్తతఃప్రతితిష్ఠతి (ం) । సప్తమే దధాతి పఞ్చ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే అష్టమ ప్రపాఠకే ప్రథమో ఽనువాకః ॥ ౧ ॥

అర్థము : ఉపసదాం పురస్తాత్=ఉపసత్తులకు ముందు, సౌమ్యేన ప్రచరతి=సౌమ్య మనెడి అష్టమ సంస్కృప హవిస్సును నిర్వాపము చేయవలెను. సోమఃసోముఁడు, రేతోధాఃవై=రేతస్సును ధరింపఁజేయువాఁడు కదా! తత్=అప్పుడు, యజమానఃయజమానుఁడు, రేతఃఏవ=రేతస్సునే, దధాతి=ధరించుచున్నాఁడు. అన్తరా=పూర్వాహ్ణమునందలి ఉపసత్తునకు, అపరాహ్ణమునందలి ఉపసత్తునకు మధ్యమున, త్వాష్ట్రేణ=త్వష్ట్ర సంబంధియగు నవమ సంస్కృప హవిస్సుచే, ప్రచరతి=అనుష్ఠానము చేయవలెను. హితమ్=గర్భాశయమందు ఉంచఁబడిన, రేతఃఏవ=రేతస్సునే, త్వష్టా=త్వష్టృదేవుఁడు, రూపాణి=రూపములనుగా, వికరోతి=వివిధములనుగాఁ జేయుచున్నాఁడు.

ఉపరిష్టాత్=అంత్యమున, వైష్ణవేన ప్రచరతి=వైష్ణవమైన దశమ సంస్కృత హవిస్సుచే అనుష్ఠానము చేయవలెను. విష్ణుః=విష్ణువు, యజ్ఞః వై=యజ్ఞస్వరూపుఁడే. తథా సతి=అట్లు కాఁగా, యజమానుఁడు, అన్తతః=అంతమున, యజ్ఞే ఏవ=యజ్ఞానుష్ఠానమునందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి అష్టమ, నవమ, దశమ సంస్కృత హవిస్సులకు ఆ హవిస్సుల ననుష్ఠించు దినములందు ఒకానొక కాలవిశేషమును విధించుచున్నది. ఉపసత్తులనఁగా- ఒక్కొక్క ఆహుతిని ఒక్కొక్క దినము చొప్పున మూఁడు దినములందు హోమము చేయఁబడు మూఁడు ఆహుతులు. (తై.సం.కా. 1. ప్ర.2. అను.11. చూడుఁడు.) అభిషవనీయ సోమయాగమున కనంతరము దర్శపేయ సోమయాగము ననుష్ఠించవలెను. ఆ దర్శపేయ సోమయాగమునకు సంస్కృత్యాగ సంబంధియగు సప్తమాహస్సునందు ఒక దీక్షను వహించవలెను. తదనంతరము మూఁడు దినములందు ఉపసత్తు లనెడి ఆహుతులను హోమము చేయవలెను. అందలి ప్రథమోపసద్దినమునందు ఉపసద్యాగమునకు పూర్వము సౌమ్య మనెడి అష్టమ సంస్కృత హవి రనుష్ఠానము చేయవలెను. మధ్యమోపసద్దినమందు పూర్వాహ్ణపరాహ్ణముల ఉపసత్తుల మధ్యమున త్వాష్ట్రమైన నవమ సంస్కృత హవి రనుష్ఠానము చేయవలెను. తృతీయోపసద్దినమునందు పూర్వాహ్ణపరాహ్ణము లందు ఉపసత్తుల ననుష్ఠించి అనంతరము వైష్ణవమైన దశమ సంస్కృత హవి రనుష్ఠానము చేయవలెను.

సోముఁడు రేతో ధారణ హేతు వగుటవలన, ప్రథమమున సౌమ్య హవిఃప్రయోగము చేయఁగా యజమానుఁడు రేతస్సును ధరించును. అనంతరము త్వాష్ట్ర హవిఃప్రయోగము చేయఁగా ధృతమైన రేతస్సు నవలంబించి త్వష్ట వివిధ రూపములను చేయును. విష్ణువు యజ్ఞరూపుఁ డగుటవలన అంతమున వైష్ణవ హవిఃప్రయోగము చేయఁగా యజమానుఁడు రాజసూయానంతరము కూడ యజ్ఞానుష్ఠానమునందే ప్రతిష్ఠితుఁ డగును. దర్శపేయ సోమయాగ తంత్ర మధ్యమున మూఁడు హవిస్సుల యనుష్ఠానమును ఆపస్తంబ మహర్షి సృష్టీకరించియుండెను. అపరాహ్ణమందు దర్శపేయము యొక్క తంత్రమును ప్రారంభించవలెనని చెప్పి ''పేకా దీక్షా తిస్ర ఉపసదః పురస్తా దుపసదాగ్ం సౌమ్యం చరుం నిర్వపతి అన్తరా త్వాష్ట్ర మష్టాకపాల ముపరిష్టా ద్వైష్ణవం త్రికపాలమ్'' అని విశదీకరించెను. ఈ సూత్రార్థము ప్రకారమే ఇచట చెప్పఁబడినది.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే అష్టమ ప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

1. మంత్రము : జామి వా ఏతత్కుర్వన్తి । యత్సద్యో దీక్షయన్తి సద్యఃసోమం క్రీణన్తి । పుణ్డరిస్రజాం ప్రయచ్ఛత్యజామిత్యాయ । అఙ్గిరసఃసువర్గం లోకం యన్తఃఅప్వా దీక్షాతపసీ ప్రావేశయన్ । తత్పుణ్డరీకమభవత్ । యత్పుణ్డరిస్రజాం ప్రయచ్ఛతి । సాక్షాదేవ దీక్షాతపసీ అవరున్ధే ।

వేదార్థదీపిక

అవతారిక : ప్రథమానువాకమునందు సంస్కృహవిస్సులు ప్రశంసించఁబడినవి. ఈ ద్వితీయానువాకమునందు ముఖ్య బ్రాహ్మణమునం దామ్నాతములైన దర్శపేయ మంత్రములకు అనుబ్రాహ్మణము చెప్పఁబడుచున్నది.

అర్థము : సద్యఃకా=వెంటనే, దీక్షయన్తి యత్=రాజసూయ యాగకర్తలు దీక్షను వహించుచున్నచో, సద్యఃకా=వెంటనే, సోమమ్=సోమమును, క్రీణన్తి యత్=క్రయము చేయుచున్నచో, ఏతత్=ఈ కర్మను, జామి వై=ఆలస్యము లేకుండగానే, కుర్వన్తి=చేయుచున్నవా రగుచున్నారు.అజామిత్వాయ=ఆలస్య రాహిత్యమునకై, పుణ్డరీకస్రజామ్=పద్మములమాలను, ప్రయచ్ఛతి=యజ్ఞకర్తకు ఈయవలెను. అఙ్గిరసఃకా=అంగిరోమునులు, సువర్గం లోకమ్=స్వర్గలోకమును గూర్చి, యన్తఃకా=పోవుచున్నవారై, అప్వా=ఉదకములందు, దీక్షాతపసీ=దీక్షా తపస్సులను, ప్రావేశయన్=ప్రవేశపెట్టిరి. తత్పుణ్డరీకమ్ అభవత్=ఆ దీక్షాతపస్సులు పుండరీక మైనవి. పుణ్డరిస్రజామ్=పుండరీకముల మాలను, ప్రయచ్ఛతి యత్=యజమానునకు ఇచ్చినచో, సాక్షాదేవ=సాక్షాత్తుగానే, యజమానఃకా=యజమానుఁడు, దీక్షాతపసీ=దీక్షాతపస్సులను, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : ప్రకృతియాగమునందు దీక్షా సోమక్రయములు విభిన్న దినములందు ఆచరించబడును. ఈ రాజసూయ మందు దీక్షాసోమక్రయములు ఒక దినమందే చేయవలెను. అట్లు చేసినచో ఆలస్యము జరుగకుండును. ప్రకృతియాగమునందు దీక్షారంభమున ఉదకములందు స్నానము, ఉదక భక్షణము యజమానునకు విహితము లైనవి. అందుకు మాఱుగా ఈ దర్శపేయ సోమయాగ దీక్షాసమయమున పండ్రెండు పుండరీకములు గల మాలను యజమానున కీయవలెను. అనఁగా యజమానుఁడు ఆపద్మమాలను ధరించవలెను. అట్లుచేసినచో ఆలస్యము కాదు. పూర్వము అంగిరసులు స్వర్గమునకుఁ బోవుచు దీక్షా తపస్సుల నుదకములందు ప్రవేశపెట్టినారు. ఆ దీక్షాతపస్సులు పుండరీక మైనవి. రాజసూయ యాగకర్త దీక్షాస్నానమున పుండరీకస్రజమును ధరించినచో పుండరీకము దీక్షాతపస్సుల రూపమే కావున దీక్షాతపస్సులనే ధరించినవాఁ డగును.

2. మంత్రము : దశభిర్వత్సతరైఃసోమం క్రీణాతి । దశాక్షరా విరాట్(ఁ) । అన్నం విరాట్ । విరాజైవాన్నాద్యమవరున్ధే ।

అర్థము : దశభిఃకా వత్సతరైఃస్తనపానము మానిన పది వత్సములచే, సోమమ్=సోమమును, క్రీణాతి=కొనవలెను. విరాట్=విరాట్ఛందస్సు, దశాక్షరా=పది అక్షరములు కలది. అన్నమ్=అన్నము, విరాట్=విరాట్ స్వరూపము. విరాజైవ=విరాట్ఛందమునే, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : రాజసూయాంతర్భాగమైన దర్శపేయ మనెడి సోమయాగమందు యజమానుఁడు పది వత్సతరముల నిచ్చి సోమమును కొనవలెను. తల్లినుండి పాలు తాగుట మానిన దూడలు వత్సరములు. విరాట్ఛందస్సు పది అక్షరములు కలది. అన్నము

విరాట్స్వరూపము. కనుక దశసంఖ్యాక వత్సతరములచే సోమమును కొనిన యజమానుఁడు విరాట్టుచేతనే అన్నాద్యమును పొందును. అన్నాద్యము=రాజామాత్యాదులు భుజింప నర్హమైన శ్రేష్ఠమైన అన్నము. ఇచట దశ సంఖ్య ప్రశంసించఁబడినది.

3. మంత్రము : ముష్కరా భవన్తి సేన్ద్రత్వాయ।

అర్థము : ముష్కరాః భవన్తి=క్రయ సాధనములైన వత్సతరములు (అండములు) వృషణములు కలవిగా ఉండవలెను. ఏతత్=ఇది, సేన్ద్రత్వాయ=ఇంద్రియ సామర్థ్యముతో కూడియుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి సాందత్వమును విధించి ప్రశంసించుచున్నది. సోమ క్రయ సాధనములైన వత్సరములు వృషణోపేతములై ఉండవలెను. అట్లుండుటవలన యజమానుఁడు ఇంద్రియ సామర్థ్య సహితుఁ డగును.

4. మంత్రము : దశపేయో భవతి। అన్నాద్యస్యావరుద్ధ్యై।

అర్థము : దశపేయః భవతి=రాజసూయాంతర్భూతమైన క్రతువు దశపేయము కావలెను. ఏషః=ఈ దశపేయము, అన్నాద్యస్య అవరుద్ధ్యై=అన్నాద్యమును పొందుట కగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి దశపేయ కర్మను ప్రశంసించుచున్నది. ఈ రాజసూయమునందలి సోమయాగము దశపేయమై ఉండవలెను. దశసు వైకృత చమసేషు, పేయః=పాతవ్యః సోమయస్మిన్ యస్మిన్ క్రతౌ సః క్రతుః - దశపేయః=పదివైకృత చమస పాత్రములందు త్రాగఁదగిన సోమరసము కల క్రతువు దశపేయమని వ్యుత్పత్త్యర్థము. లేదా-ఏకైకస్మిన్ పాత్రే, దశభిః బ్రాహ్మణైః, పేయః=పాతవ్యః సోమః, యస్మిన్ సః - దశపేయః=ఒక్కొక్క పాత్రమందు పదిమంది బ్రాహ్మణులచే త్రాగఁదగిన సోమము కల క్రతువు దశపేయమని వ్యుత్పత్త్యర్థము. ఈ దశపేయ క్రతువు ననుష్ఠించిన యజమానుఁడు శ్రేష్ఠమైన అన్నమును పొందును.

5. మంత్రము : శతం బ్రాహ్మణాః పిబన్తి। శతాయుః పురుషః శతేన్ద్రియః। ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి।

అర్థము : శతం బ్రాహ్మణాః=నూఱుగురు బ్రాహ్మణులు, పిబన్తి=సోమరసమును త్రాగుచున్నారు. శతాయుః పురుషః శతేన్ద్రియః. ఆయుష్యేవ, ఇన్ద్రియే, ప్రతితిష్ఠతి. (ఈ మంత్రభాగము పలు మారులు వ్యాఖ్యానించఁబడినది.)

తాత్పర్యము : ఇచట 'శతం బ్రాహ్మణాః పిబన్తి' అను ముఖ్యబ్రాహ్మణోక్తము ప్రశంసించఁబడుచున్నది. దశపేయ కర్మయందు నూఱుగురు బ్రాహ్మణులు సోమరసమును త్రాగవలెనని ముఖ్యబ్రాహ్మణమున చెప్పఁబడినది. ఒక్కొక్క పాత్రమందు పదిమంది బ్రాహ్మణుల చొప్పున పదిసే బ్రాహ్మణులు కలసి సోమరసమును త్రాగినచో నూఱుగురు బ్రాహ్మణులు త్రాగినట్లగును. దీనిచే యజమానుఁడు 'శతాయుః పురుషః' ఇత్యాదికముచే చెప్పఁబడిన శతాయువు కలవాఁ డగును.

6. మంత్రము : సప్తదశగ్ం స్తోత్రం భవతి। సప్తదశః ప్రజాపతిః (౨)। ప్రజాపతేరాప్త్యై।

అర్థము : సప్తదశం స్తోత్రం భవతి=ఈ క్రతువునందు స్తోత్రము సప్తదశస్తోమమై ఉండవలెను. ప్రజాపతిః=ప్రజాపతి, సప్తదశః=సప్తదశ సంఖ్యాకుఁడు. ఏతత్=ఈ సప్తదశ స్తోమము, ప్రజాపతేః ఆప్త్యై =ప్రజాపతిని పొందుటకై, భవతి=సాధన మగుచున్నది.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణము విధించిన సప్తదశ స్తోమమును ఈ శ్రుతి ప్రశంసించినది. (ప్రజాపతి సప్తదశ సంఖ్యాకుఁడను విషయము పూర్వము పలు మారులు వివరించఁబడినది.) శేషము స్పష్టము.

7. మంత్రము : ప్రాకాశా వధ్వర్యవే దదాతి। ప్రకాశమేవైనం గమయతి।

అర్థము : ప్రాకాశా అధ్వర్యవే దదాతి=రెండు సువర్ణ దర్పణములను (అద్దములను) ఈయవలెను. (అని ముఖ్యబ్రాహ్మణము విధించినది.) ఏతత్=ఈ సువర్ణ దర్పణ దానము, ఏనమ్=ఈ యజమానుని, ప్రకాశమేవ=ప్రకాశమునే, గమయతి=పొందించుచున్నది.

తాత్పర్యము : ఇచట సువర్ణ దర్పణ దానము ప్రశంసించఁబడినది. శేషము స్పష్టము.

8. మంత్రము : ప్రజముద్గాతే। వ్యేవాస్మై వాసయతి।

అర్థము : ప్రజమ్ ఉద్గాత్రే దదాతి=బంగారపు మాలను ఉద్గాత యను ఋత్విజునికొఱకు ఈయవలెను. ఏతత్=ఈ సువర్ణమాలాదానము, అస్మై=ఈ యజమానునికొఱకు, వివాసయత్యేవ=విశిష్టముగనే దుకూలాదికమును ఉత్తరీయముగ అచ్ఛాదింపఁజేయును.

తాత్పర్యము : ఇచట సువర్ణ స్రగ్దానము ప్రశంసించఁబడినది. (దుకూలము=తెల్లని వస్త్రము, సన్నని వస్త్రము.) శేషము స్పష్టము.

9. మంత్రము : రుక్మగ్ం హోత్రే। ఆదిత్యమేవాస్మా ఉన్నయతి।

అర్థము : రుక్మమ్=వర్తులమైన సువర్ణాభరణమును, హోత్రే=హోతకొఱకు, దదాతి. ఏతత్=ఈ రుక్మదానము, అస్మై=ఈ యజమానునికొఱకు, ఆదిత్యమేవ=సూర్యునే, ఉన్నయతి=ఉదయమును పొందింపఁజేయుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి రుక్మదానమును ప్రశంసించుచున్నది. యజమానుఁడు హోతకు వర్తుల సువర్ణాభరణమును దానము చేయుటవలన ఈ యజమానునకై ఆదిత్యుఁడు ఉదయించునని తాత్పర్యము.

10. మంత్రము : అశ్వం ప్రస్తోత్రతిహర్తృభ్యామ్। ప్రాజాపత్యో వా అశ్వః। ప్రజాపతేరాప్త్యై।

అర్థము : అశ్వమ్=అశ్వమును, ప్రస్తోత్ర ప్రతిహర్తృభ్యామ్=ప్రస్తోత, ప్రతిహర్త అను ఋత్విజులకొఱకు, దదాతి=ఈయవలెను. (అని ముఖ్యబ్రాహ్మణము విధించినది.) అశ్వః=అశ్వము, ప్రాజాపత్యః వై=ప్రజాపతి సంబంధియే. అతః=ఈ కారణమువలన, ఏతత్=ఈ అశ్వదానము, ప్రజాపతేః=ప్రజాపతియొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, భవతి=సాధన మగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి అశ్వదానమును ప్రశంసించుచున్నది. అశ్వమేధ ప్రకరణమందు ''ప్రజాపతే రశ్వ్యస్య త్తత్పరాపతత్''అని శ్రుతి చెప్పుటవలన అశ్వము ప్రాజాపత్య మగుచున్నది. కనుక ఈ అశ్వదానము ప్రజాపతి ప్రాప్తికి సాధన మగును.

11. మంత్రము : ద్వాదశ పష్ఠోహే ర్బ్రహ్మణే। ఆయురేవావరున్ధే।

అర్థము : ద్వాదశ పష్ఠోహీ=పండ్రెండు బాలగర్భిణులైన గోవులను, బ్రహ్మణే=బ్రహ్మయను ఋత్విజునికొఱకు, దదాతి=ఈయవలెను. (అని ముఖ్యబ్రాహ్మణమునందు విధించఁబడినది.) (అనేన=ఈ ద్వాదశపష్ఠోహీ దానముచేత, అయమ్=ఈ యజమానుఁడు,) ఆయురేవ=ఆయువునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి వత్సద్వారా అభివృద్ధి సూచనమువలన ఆయుష్యాభివృద్ధిచే ద్వాదశపష్ఠోహీ దానమును ప్రశంసించినది. శేషము స్పష్టము.

12. మంత్రము : వశాం మైత్రావరుణాయ। రాష్ట్రమేవ వశ్యకః।

అర్థము : వశామ్=వంధ్యగోవును, మైత్రావరుణాయ=మైత్రావరుణునికొఱకు, దదాతి=ఈయవలెను. (అని ముఖ్యబ్రాహ్మణము విధించినది.) (అనేన=ఈ వశా దానముచే, అయమ్=ఈ యజమానుఁడు,) రాష్ట్రమేవ=రాష్ట్రమునే, వశ=స్వాధీనముగా, అకః=చేసికొనినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి వశా శబ్దముచే బుద్ధిస్థమైన వశిత్వము నభిప్రాయపడి ప్రశంసించుచున్నది. శేషము స్పష్టము.

13. మంత్రము : ఋషభం బ్రాహ్మణాచ్ఛగ్ంసినే । రాష్ట్రమేవేంద్రియావ్యకः ।

అర్థము : ఋషభమ్=రేతస్సేచన సమర్థమైన గోవును, బ్రాహ్మణాచ్ఛంసినే=బ్రాహ్మణాచ్ఛంసి యను ఋత్విజునికొఱకు, దదాతి=ఈయవలెను. (ఇతి ముఖ్యబ్రాహ్మణమునందు విధించఁబడినది.) అనేన=ఈ దానముచే, అయమ్=ఈ యజమానుఁడు, రాష్ట్రమేవ=రాష్ట్రమునే, ఇన్ద్రియావి=సామర్థ్యవంతముగ, అకः=చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఋషభ శబ్దముచే బుద్ధిస్థమైన ఇంద్రియము నభిప్రాయపడి ప్రశంసించుచున్నది. శేషము స్పష్టము.

14. మంత్రము : వాససీ నేష్టాపోత్రీభ్యామ్ । పవిత్రే ఏవాస్యైతే ।

అర్థము : వాససీ=రెండు తెల్లని వస్త్రములను, నేష్టాపోత్రీభ్యామ్=నేష్ట, పోత అను ఋత్విజులకొఱకు, దదాతి=ఈయవలెను. ఏతే=ఈ వస్త్రములు, అస్య=ఈ యజమానునకు, పవిత్రే ఏవ=శుద్ధిహేతువులే, భవతः=అగుచున్నవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి ముఖ్యబ్రాహ్మణోక్త విధి ననువదించి ధౌతవస్త్రములకు శుద్ధిహేతుత్వము నభిప్రాయపడి ప్రశంసించుచున్నది. శేషము స్పష్టము.

15. మంత్రము : స్థూరి యవాచిత మచ్ఛావాకాయ । అన్తత ఏవ వరుణ మవయజతే (౪) ।

అర్థము : స్థూరి=స్థూలమైన, యవాచితమ్=యవపూర్ణ శకటమును, అచ్ఛావాకాయ=అచ్ఛావాకుఁడను ఋత్విజునికొఱకు, దదాతి=ఈయవలెను. అనేన=ఈ దానముచే, అయమ్=ఈ యజమానుఁడు, వరుణమ్=వరుణుని, అన్తతः ఏవ=స్వకీయ దేహమునుండి వెలుపలికి, అవయజతే=తొలఁగించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ''వారుణం యవమయం చరుమ్'' అను శ్రుతి యుండుటవలన యవప్రియుఁడైన వరుణుని స్వకీయ భాగప్రదానముచే స్వకీయ దేహాంతమునుండి వెలుపలకు తొలఁగించినవాఁ డగుచున్నాఁడను అభిప్రాయముతో ఈ శ్రుతి ప్రశంసించుచున్నది. ముఖ్య బ్రాహ్మణోక్తవిధి ననువదించి యీ ప్రశంస చేయఁబడినది. శేషము స్పష్టము.

16. మంత్రము : అనడ్వాహ మగ్నీధే । వహ్నిర్వా అనడ్వాన్ । వహ్నిరగ్నేత్ । వహ్నినైవ వహ్ని యజ్ఞస్యావరున్ధే ।

అర్థము : అనడ్వాహమ్=ఎద్దును, అగ్నీధే=అగ్నీధ్రుఁడను ఋత్విజునికొఱకు, దదాతి=ఈయవలెను, అనడ్వాన్=ఎద్దు, వహ్నిः వై=ఆగ్నేయ హవిర్వ్యక్తమైన శకటమును వహించుటవలన వహ్ని స్వరూపమే. అగ్నేత్=అగ్నీధ్రుఁడు, వహ్నిः=వహ్నిని ప్రజ్వలింపఁజేయువాఁడు కనుక వహ్ని స్వరూపుఁడు. (ఉభయోः సంబంధే సతి=ఉభయ సంబంధము ఉండఁగా, యజమానः=యజమానుఁడు,) వహ్నినైవ=వహ్నిరూపమేయైన ఎద్దుచే, యజ్ఞస్య వహ్ని=యజ్ఞవాహకమైన ఆగ్నీధ్రాదికమైన ఋత్విగ్గాతమును, అవరున్ధే=పొందుచున్నాఁడు (స్వాధీనము చేసికొనుచున్నాఁడు).

తాత్పర్యము : ఇచట శ్రుతి వహ్నిద్వారకమైన ఆగ్నీధ్రానడ్వాహముల సంబంధముచే ఈ అనడ్వాహ దానమును ప్రశంసించినది. శేషము స్పష్టము.

17. మంత్రము : ఇన్ద్రస్య సుమవాణస్య త్రేధేన్ద్రియం వీర్యం పరాపత్ । భృగుష్వతీయ మభవత్ । క్రాయన్తీయం తృతీయమ్ । సరస్వతీ తృతీయమ్ । భార్గవో హోతా భవతి క్రాయన్తీయం బ్రహ్మసామం భవతి । వారవన్తీయ మగ్నిష్టోమసామమ్ । సారస్వతీ రపో గృహ్ణతి । ఇన్ద్రియస్య వీర్యస్యావరుద్ధ్యై ।

అర్థము : సుషువాణస్య=సోమమును అభిషవము చేయుచున్న, ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యము, త్రేధా=మూఁడు విధములై, పరాపతత్=వినష్ట మాయెను. తృతీయమ్=వినష్టమైన ఆ ఇంద్రియ వీర్యముయొక్క మూఁడవ భాగము, భృగుఃషు=భృగువు, అభవత్=అయెను. తృతీయమ్=ఇంకొక మూఁడవ భాగము, క్రాయన్తీయమ్=క్రాయంతీయ నామక సామము, అభవత్=అయెను. తృతీయమ్=మఱియొక తృతీయ భాగము, సరస్వతీ=సరస్వతి, అభవత్=అయెను. భార్గవः=భృగు గోత్రియుఁడు, హోతా=హోత, భవతి=కావలెను. క్రాయన్తీయమ్=''క్రాయన్త ఇవ సూర్యమ్'' అను ఋక్కునందు ఉత్పన్నమైన క్రాయంతీయ సామము, బ్రహ్మసామం భవతి=బ్రహ్మసామము కావలెను. వారవన్తీయమ్=''అశ్వం న త్వా వారవన్తమ్'' అను ఋక్కునందు ఉత్పన్నమైన వారవంతీయ సామము, అగ్నిష్టోమ సామం భవతి=అగ్నిష్టోమ సామము కావలెను. సారస్వతీः అపः=సరస్వతి నదీ సంబంధములైన ఉదకములను, గృహ్ణాతి=యజమానుఁడు గ్రహించవలెను. ఏతత్=ఇది, ఇన్ద్రియస్య వీర్యస్య=ఇంద్రియ సామర్థ్యముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణము ''భార్గవో హోతా భవతి క్రాయన్తీయం బ్రహ్మసామం భవతి'' ఇత్యాదికముచే భార్గవ హోతను, క్రాయన్తీయ బ్రహ్మసామమును, సరస్వత్యుదకములను విధించినది. ఆ త్రయమును ఇంద్రవీర్యమునుగా ఈ శ్రుతి ప్రశంసించినది. తాత్పర్యము స్పష్టము.

18. మంత్రము : క్రాయన్తీయం బ్రహ్మసామం భవతి । ఇన్ద్రియ మేవాస్మిన్వీర్యగ్ం శ్రయతి । వారవన్తీయ మగ్నిష్టోమసామమ్ । ఇన్ద్రియ మేవాస్మిన్వీర్యం వారయతి (౫) ।

విరాట్ ప్రజాపతిరశ్వः ప్రజాపతే రాప్త్యై యజతే బ్రహ్మసామం భవతి సప్త చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే అష్టమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకः ॥ ౨ ॥

అర్థము : క్రాయన్తీయం బ్రహ్మసామమ్=క్రాయంతీయము బ్రహ్మసామముగా, భవతి=గానము చేయఁదగిన దగుచున్నది. అనేన=ఈ సామముచే, అస్మిన్=ఈ యజమానునియందు, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యము, శ్రయతి=ఆశ్రితమై యుంటున్నది. వారవన్తీయమ్=వారవంతీయము, అగ్నిష్టోమసామమ్=అగ్నిష్టోమ సామముగా, భవతి=గానము చేయఁదగిన దగుచున్నది. అనేన=ఈ వారవంతీయ సామముచే, అస్మిన్=ఈ యజమానునియందు, ప్రయుక్తమ్=ప్రయుక్తమైన, ఇన్ద్రియం వీర్యమ్=వైరియొక్క ఇంద్రియ సామర్థ్యము, వారయతి=నివారిత మగుచున్నది.

తాత్పర్యము : వారవంతీయ సామము ఇంద్ర వీర్యముగా పూర్వమంత్రమున ప్రశంసింపఁబడలేదు కనుక ఆ వారవంతీయ సామముతోఁ గూడ స్తుతించుటకై క్రాయంతీయ సామమును గూడ శ్రుతి యిచట స్వీకరించుచున్నది. క్రాయంతీయ సామనామమునందు శ్రయతి ధాతువు ప్రతీయమాన మగుటవలన యజమానునికే వీర్యము ఆశ్రయించఁబడుచున్నది. ద్వితీయమైన వారవంతీయ సామ నామమందు వారయితృత్వము ప్రతీయమాన మగుటవలన ఈ యజమానునియందు ప్రయుక్తమైన వైరి వీర్యము (వైరి సామర్థ్యము) నివారితమగుచున్నది.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే అష్టమ ప్రపాఠకే

తృతీయోఽనువాకః

1. మంత్రము : ఈశ్వరో వా ఏష దిశో కనూన్మదితోः। యం దిశో కను వ్యాస్థాపయన్తి। దిశామవేష్టయో భవన్తి। దిక్ష్వేవ ప్రతి తిష్ఠత్యమాన్మాదాయ।

వేదార్థదీపిక

అవతారిక: ముఖ్యబ్రాహ్మణమునందు విహితమైన దశపేయ యాగము ద్వితీయానువాకమునందు ప్రస్తుతించఁబడినది. ఇఁక ముఖ్యబ్రాహ్మణమునందు విహితములైన అపేష్టి హవిరాదులు ఈ తృతీయానువాకమునందు ప్రస్తుతించఁబడుచున్నవి.

అర్థము : యమ్=ఏ యజమానుని, దిశः అను=దిక్కుల ననుసరించి, వ్యాస్థాపయన్తి=విశేషముగ పయనింపఁజేయుచున్నారో, ఏషः=ఈ యజమానుఁడు, దిశः అను (ప్రాప్య)=దిక్కులను అనుక్రమముగ పొంది, ఉన్మదితోः=ఉన్మత్తుఁ డగుటకు, ఈశ్వరः వై=సమర్థుఁడే, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : రాజసూయ యాగకర్తను దిగ్విజయమునకై అధ్వర్యుడు అయిదు దిక్కులకు పంపఁగా నతఁడు ఆ అయిదు దిక్కులందు తిరుగుటచే ఉన్మత్తుఁడు కావచ్చును. తదున్మాద పరిహారమునకై ముఖ్యబ్రాహ్మణమునందు ''అగ్నేయ మష్టాకపాలం నిరృతి హిరణ్యం దక్షిణా'' ఇత్యాదివిధముచే అయిదు హవిస్సులు విధించఁబడినవి. ఆ హవిస్సులకు అపేష్టులని పేరు. ఆ అపేష్టివిధిని ఈ శ్రుతి ప్రస్తుతించుచున్నది. ఏ రాజసూయ యాగకర్తను దిగ్విజయమునకై అధ్వర్యుఁడు పయనింపఁజేయుచున్నాఁడో, ఆ రాజసూయ యాగకర్త దిక్కులందు పరిభ్రమించుటచే ఉన్మత్తుఁ డగుటకై సమర్థుఁ డగును.

2. మంత్రము : పఞ్చ దేవతా యజతి। పఞ్చ దిశः। దిక్ష్వేవ ప్రతి తిష్ఠతి।

అర్థము : పఞ్చ దేవతాः=అగ్న్యాది దేవతల నైదుగురిని, యజతి=దిగ్విజయము గావించి వచ్చిన రాజసూయ యాగకర్త యజించవలెను. దిశः=దిక్కులు, పఞ్చ=అయిదు. దిక్ష్వేవ=అయిదు దిక్కులందే, ప్రతితిష్ఠతి=యజించిన యజమానుఁడు ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ''అగ్నేయ మష్టాకపాలమ్'' ఇత్యాది విధివాక్యగత దేవతా పంచకమును ఈ శ్రుతి ప్రస్తుతించుచున్నది. ఆ విధివాక్యము నందు అగ్నీంద్రాదు లైదుగురు దేవతలు పేర్కొనఁబడినారు. ఆ అయిదుగురు దేవతలను యజమానుఁడు పూజింపవలెను. దిక్కులు అయిదు. కనుక యజమానుఁడు అయిదు దిక్కులందే ప్రతిష్ఠితుఁ డగును.

3. మంత్రము : హవిషో హవిష ఇష్ట్వా బార్హస్పత్యమభిఘారయతి। యజమానదేవత్యో వై బృహస్పతిः। యజమానమేవ తేజసా సమర్ధయతి (౦)।

అర్థము : హవిషः హవిషः ఇష్ట్వా=అగ్నేయాది హవిస్సులను నాల్గింటిని, ఇష్ట్వా=హోమము చేసి, బార్హస్పత్యమ్=చివరిదైన బృహస్పతి దేవతాకమైన చరు హవిస్సును, అభిఘారయతి=అభిఘారణము చేయవలెను. బృహస్పతిः=బృహస్పతి, యజమానదేవత్యः వై=యజమాననుకు దేవతలైన అగ్న్యాదులకు హితుఁడు కదా! (తతः=అందువలన, అధ్వర్యుः=అభిఘారణము చేసిన అధ్వర్యుఁడు,) యజమానమేవ=యజమాననే, తేజసా=తేజస్సుచే, సమర్ధయతి=సమృద్ధునిగాఁ జేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఆగ్నేయాదులైన నాల్గింటిలో ఒక్కొక్క యాగమున కనంతరము పంచమమైన బార్హస్పత్య హవిస్సునందు అభిఘారణమును ఈ శ్రుతి విధించుచున్నది. ఆగ్నేయాదులైన నాలుగు హవిస్సులలో ఒక్కొక్క హవిస్సును హోమము చేసిన పిమ్మట పంచమమైన బృహస్పతి దేవతాక చరు హవిస్సునందు ఆజ్యము నభిఘరించవలెను. బృహస్పతి యజమాననుకు దేవతలుగా చెప్పఁబడిన అగ్న్యాదులకు హితుఁడు కనుక ఆ విధముగ అభిఘారణము చేయవలెను. ఆజ్యముతేజోరూపము కనుక బార్హస్పత్య హవిస్సునందు తేజోరూపమైన ఆజ్యము నభిఘరించిన అధ్వర్యుఁడు యజమానునే తేజస్సుచే సమృద్ధునిగాఁ జేసినవాఁ డగును.

4. మంత్రము : అదిత్యాం మల్దాం గర్భిణీ మాలభతే। మారుతీం పృశ్నిం పఞ్చాహ్నీమ్। విశం చైవాస్మై రాష్ట్రం చ సమీచీ దధాతి।

అర్థము : (అధ్వర్యుः=అధ్వర్యుఁడు, అస్మై=ఈ యజమాననికొఱకు,) అదిత్యామ్=అదితి (భూమి) దేవతాకమును, మల్దామ్=గోమునందు స్తనము కలదియు, గర్భిణీమ్=చూలు కలదియునగు గోవును, ఆలభతే=ఆలంభనము చేయవలెను. మారుతీమ్=మరుద్దేవతాకమును, పృశ్నిమ్=తెల్లనిదియు, (లేదా -అల్పతనువు కలదియు,) పఞ్చాహ్నీమ్=బాలగర్భిణీయునగు గోవును, ఆలభతే=ఆలంభనము చేయవలెను. (ముఖ్యబ్రాహ్మణోక్తమైన ఈ విధిద్వయము ఇచట అనువదింపఁబడినది.) ఏషः=ఆలంభనము చేసిన ఈ అధ్వర్యుఁడు, అస్మై=ఈ రాజసూయ యాగకర్తకై, విశం చ=ప్రైశ్యుని, రాష్ట్రం చ=రాష్ట్రమును, సమీచీ=సమీచీనములుగా, దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : అదితికి భూమి యగుటచే రాష్ట్రత్వము, మరుత్తులకు వైశ్యత్వము వేదమునందు పలుమారులు చెప్పఁబడినవి. ఆ అభిప్రాయముతో ఈ శ్రుతి ప్రశంసించుచున్నది. అధ్వర్యుఁడు రాజసూయ యాగకర్తకు ప్రతినిధిగ అదితి దేవతాకమును, గర్భిణియగు గోవును, మరుద్దేవతాకమును, తెల్లనిదియు, బాలగర్భిణియునగు గోవును ఆలంభనము చేయవలెనని ముఖ్యబ్రాహ్మణము విధించినది. ఈ విధముగ ఆలంభనము చేసిన అధ్వర్యుఁడు ఈ రాజసూయ యాగకర్తకై కరప్రదానముచే వైశ్యుని, సస్యనిష్పాదకముగా రాష్ట్రమును బాగుగ స్థాపించినవాఁ డగును. కరప్రదానము=కప్పము చెల్లించుట. పఞ్చాహ్నీ=బాల్యమందే తొలిచూలుగల పెయ్య లేదా - పంచవర్షయైన గోవు.

5. మంత్రము : అదిత్యా పూర్వ్యా ప్రచరతి। మారుత్యోత్తరయా। రాష్ట్ర ఏవ విశ మనుబధ్నాతి।

అర్థము : పూర్వ్యా అదిత్యా ప్రచరతి=ప్రథమమైన అదితి దేవతాక యఘోక్త గర్భిణీగోవుచే అనుష్ఠించవలెను. ఉత్తరయా మారుత్యా ప్రచరతి=ఉత్తరపుదైన మరుద్దేవతాక యఘోక్త బాలగర్భిణీ గోవుచే అనుష్ఠించవలెను. (దీనిని ముఖ్యబ్రాహ్మణము విధించినది. అనేన=దీనిచే, అధ్వర్యుः=అధ్వర్యుఁడు,) రాష్ట్రే ఏవ=రాష్ట్రమునందే, విశమ్=వైశ్యుని, అనుబధ్నాతి=అనుబంధము కలవానినిగాఁ జేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ''ఆదిత్యాం మల్దాం గర్భిణీమా లభతే మారుతీమ్'' అను మంత్రపాఠమునందు అదిత్యపశ్వాలంభనము ప్రథమమునను, మారుతీపశ్వాలంభము పిమ్మటను ఉన్నది. ఆ పాఠప్రాప్త క్రమమును ఈ శ్రుతి యిచట ప్రశంసించుచున్నది. అదితికి భూమియగుటచే రాష్ట్రత్వము, మరుత్తులకు వైశ్యత్వము పూర్వము చెప్పఁబడినది. కనుక ఈ పాఠక్రమము ననుసరించి ప్రథమమున రాష్ట్రము, అనంతరము వైశ్యులు అని అర్థమగుచున్నది. అందువలన రాష్ట్రమునందు వైశ్యులను అనుబంధము కలవారినిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

6. మంత్రము : ఉచ్చైరాదిత్యాయా శ్రావయతి। ఉపాగ్ంశు మారుత్యై। తస్మాద్రాష్ట్రం విశ మతివదతి।

అర్థము : ఆదిత్యాయైఃఅదిత్యైకై, ఉచ్చైः=ఉచ్చైస్స్వరముతో, శ్రావయతి=శ్రావణము చేయవలెను. మారుత్యైః=మారుతీష్టికై, ఉపాంశు=ఉపాంశు స్వరముతో, శ్రావయతి=శ్రావణము చేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, (రాజా=రాజు,) రాష్ట్రమ్=రాష్ట్రమును, (ఉజ్జిత్య=బలాత్కారముగ జయించి,) విశమ్=ప్రజను, అతివదతి=అదలించుచున్నాఁడు.

తాత్పర్యము : అశ్రావణమునకు చోదకప్రాప్తమైన ఉచ్చధ్వనిత్వమును అదిత్యయాగమునందు అనువదించి అపవదించుటకై శ్రుతి విధించుచున్నది. రాష్ట్రరూపమైన ఆదిత్యేష్టియందు ఉచ్చధ్వనియు, విడ్రూప (వైశ్యరూప) మారుతీష్టియందు ఉపాంశుధ్వనియు విహితము లగుటవలన లోకమునందు కూడ రాష్ట్రమును బలాత్కారముగ జయించి తత్పాలకుడైన రాజు సహాయకరదానమునకై ప్రజను అదలించుచున్నాడు. కరము=కప్పము. ఉపాంశువు=రహస్యము.

7. మంత్రము : గర్భిణ్యాదిత్యా భవతి (౨)। ఇన్ద్రియం వై గర్భః। రాష్ట్ర మేవేన్ద్రియావ్యకः। అగర్భా మారుతీ। విడ్వై మరుతः। విశమేవ నిరిన్ద్రియామకः।

అర్థము : ఆదిత్యా=అదితి దేవతాకమైన గోవు, గర్భిణీ భవతి=చూలు కలదియై ఉండవలెను. గర్భః=గర్భము, ఇన్ద్రియం వై=ఇంద్రియమే. అతః=ఈ కారణమువలన, అధ్వర్యుః=అధ్వర్యుడు, రాష్ట్రమేవ=రాష్ట్రమునే, ఇన్ద్రియావి=ఇంద్రియ సామర్థ్య యుక్తముగ, అరుః=చేసినవాడు గగుచున్నాడు. మారుతీ=మరుద్దేవతాకమైన గోవు, అగర్భా=గర్భరహితమై, భవతి=ఉండవలెను. మరుతః=మరుత్తులు, విట్ వై=వైశ్యులే. అతః=ఈ కారణమువలన, విశమేవ=వైశ్యునే, నిరిన్ద్రియామ్=ఇంద్రియ సామర్థ్య రహితముగా, అరుః=చేసినవాడు గగుచున్నాడు.

తాత్పర్యము : పూర్వోక్తమైన పశువిశేషణమును ఈ శ్రుతి ప్రశంసించుచున్నది. గర్భము ఇంద్రియ కార్య మగుటవలన ఇంద్రియముగా వర్ణించబడినది. ఆ గర్భముచే రాష్ట్రమునందలి బ్రాహ్మణ క్షత్రియ ప్రజలు ఇంద్రియ సామర్థ్య యుక్తులగుచున్నారు. మారుతి పశువు గర్భ రహిత మగుటచే వైశ్యులు ఇతరులవంటి క్షీణసామర్థు లగుచున్నారు. మారుతి గోవు పష్ఠౌహి (బాలగర్భిణి) అని చెప్పబడినది కదా! అన్నచో, పష్ఠౌహి శబ్దమునకు అయిదు సంవత్సరముల వయస్సు కల గోవు అని అర్థము చెప్పవచ్చును కనుక దోషము లేదు.

8. మంత్రము : దేవాసురాः సంయత్తా ఆసన్। తే దేవా అశ్వినోः పూషన్వాచः సత్యగ్ం సంనిధాయ। అన్యతేవాసురా వభ్యభవన్। తే ऽశ్వాభ్యాం పూష్ణే పురోడాశం ద్వాదశకపాలం నిరవపన్। తతో వై తే వాచः సత్యమవారున్ధత (౩)। యదశ్వాభ్యాం పూష్ణే పురోడాశం ద్వాదశకపాలం నిర్వపతి। అన్యతేనైవ భ్రాతృవ్యా నభిభూయ। వాచः సత్య మవరున్ధే।

అర్థము : దేవాసురాः=దేవతలు, అసురులు, సంయత్తాः=యుద్ధసన్నాహము కలవారై, ఆసన్=ఉండిరి. తే దేవాः=ఆ దేవతలు, అశ్వినోः=అశ్వినీ దేవతలందు, పూషన్=పూష దేవునియందును, వాచः సత్యమ్=వాక్సంబంధియగు సత్యమును (అన్యతరూపముగపలుకుటను) సంనిధాయ=నిక్షేపరూపమున ఉంచి, అన్యతేన=అన్యతమునే, అసురాన్=అసురులను, అభ్యభవన్=తిరస్కరించిరి (సంహరించిరి). తే=ఆ దేవతలు, అశ్విభ్యామ్=అశ్వినీదేవతలకొఱకు, పూష్ణే=పూష దేవునికొఱకును, ద్వాదశకపాలమ్=ద్వాదశ కపాల సంస్కృత పురోడాశమును, నిరవపన్=నిర్వపము చేసిరి. తతः వై=ఆ ఉత్కృచ రూప పురోడాశ నిర్వాపమువలననే, తే=ఆ దేవతలు, వాచः సత్యమ్=వాక్సంబంధి సత్యమును, అవారున్ధత=పొందిరి.అశ్వాభ్యామ్=అశ్వినులకొఱకు, పూష్ణే=పూషదేవునికొఱకును, ద్వాదశకపాలం పురోడాశమ్=ద్వాదశ కపాల సంస్కృత పురోడాశమును, నిర్వపతి యత్=నిర్వాపము చేయుచో, సः=ఆ నిర్వాపము చేసిన యజమానుడు, అన్యతేనైవ=అన్యతముచేతనే, భ్రాతృవ్యాన్=శత్రువులను, అభిభూయ=పరాభవించి, వాచः సత్యమ్=వాక్సంబంధి సత్యమును, అవరున్ధే=పొందు(చున్నాడు)ను. నిక్షేపము=తాకట్టు.

తాత్పర్యము : పశుబంధ కర్మను విధించిన యనంతరము ముఖ్యబ్రాహ్మణము ''అశ్విభ్యాం పూష్ణే పురోడాశం ద్వాదశకపాలం నిర్వపతి'' ఇత్యాదికముచే సాత్యదూతల హవిస్సులను మూడింటిని విధించినది. ఆ మూడు హవిస్సులలో ప్రథమ

హవిస్సును అశ్వినీ దేవతలకు, పూషదేవునకు నిర్వాపము చేయవలెనని చెప్పబడినది. ఆ ప్రథమ హవిస్సును ఈ శ్రుతి ప్రశంసించుచున్నది.

దేవతలు, అసురులును యుద్ధసన్నద్ధులైరి. ఆ దేవతలు తమయొక్క వాక్సంబంధియగు సత్యమును (అన్యతమును త్యజించి పలుకుటను) అశ్వినులయందు, పూషునియందును నిక్షేప (తాకట్టు) రూపమున ఉంచి, 'మిమ్ము సంహరించెదము' అని అసురుల యెదుట అన్యతమును పలికి ఆ విశ్వాసముచే యుద్ధ సన్నాహమును పరిత్యజించి ఒకానొకచోట నిద్రించుచున్న అసురులను సంహరించిరి. అనంతరము దేవతలు అన్యతదోష పరిహార క్షమమైన పూర్వ నిక్షిప్తవాక్సంబంధి సత్యమును గ్రహించుటకై అశ్వినులకు, పూషునకును స్వోత్కృచరూపమైన పురోడాశమును నిర్వాపము చేసి ఆ సత్యమును స్వాధీనము చేసికొనిరి. ఆ విధముగ యజమానుడు (రాజసూయ యాగకర్త) కూడ అశ్వినీ దేవతలకు, పూష దేవతకును ద్వాదశకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేసినచో అన్యతముచేతనే శత్రువులను సంహరించి వాక్సత్యమును పొందును. ఉత్కృచము=అంచము.

9. మంత్రము : సరస్వతే సత్యవాచే చరుమ్। పూర్వమేవోదితమ్। ఉత్తరేణాభిగృణాతి।

అర్థము : సత్యవాచే=సత్యమును పలుకునట్టి, సరస్వతే=సరస్వన్నామక దేవుని కొఱకు, చరుమ్=చరు హవిస్సును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. పూర్వమ్ ఉదితమేవ=పూర్వము ప్రథమ హవిఃప్రశంసలై వాక్సంబంధి సత్యమును పొందెనని చెప్పబడినదానినే, ఉత్తరేణ=తరువాతదియైన సత్యవాచే అను విశేషణముచే, అభిగృణాతి=విధివాక్య విశేషము ఉచ్చరింపజేయుచున్నది.

తాత్పర్యము : ఇవట శ్రుతి సాత్యదూత హవిస్సులలోని ద్వితీయ హవిస్సును ప్రశంసించుచున్నది. ఈ ద్వితీయ హవిర్యాగము చేతగూడ సత్యస్వీకారమే దృఢ మగుచున్నదని అభిప్రాయము.

10. మంత్రము : సవిత్రే సత్యప్రసవాయ పురోడాశం ద్వాదశకపాలం ప్రసూత్యై।

అర్థము : సత్యప్రసవాయ=అమోఘానుజ్ఞ కల, సవిత్రే=సవిత్ర దేవునికొఱకు, ద్వాదశకపాలం పురోడాశమ్=ద్వాదశ కపాల సంస్కృత పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. (అని ముఖ్యబ్రాహ్మణము విధించినది.) షిష్టః= ఈ పురోడాశ హవిర్నిర్వాపము, ప్రసూత్యై=అనుజ్ఞకొఱకు (ప్రేరణకొఱకు), భవతి=సాధన మగుచున్నది.

తాత్పర్యము : సాత్యదూత హవిస్సులలోని తృతీయ హవిర్విధాయక వాక్యమునందలి 'సత్యప్రసవాయ' అను విశేషణమును ఈ శ్రుతి ప్రశంసించుచున్నది. అమోఘానుజ్ఞ అను నర్థము కల 'సత్యప్రసవాయ' అను విశేషణము సత్యానుజ్ఞ హేతు వగుచున్నదని యర్థము.

11. మంత్రము : దూతాన్ప్రహిణోతి। ఆవిద ఏతా భవన్తి। ఆవిదమేవైనం గమయన్తి। అథో దూతేభ్య ఏవ న చ్ఛిద్యతే।

అర్థము : దూతాన్ ప్రహిణోతి=రాజసూయ యాగకర్త దిగ్విజయానంతరము దూతలను ఇతర రాజులయొద్దకు పంపవలెను. ఏతాः ఆవిదः భవన్తి=ఈ దూతలు ఆవిదులు (ఈ రాజసూయకర్తయొక్క ఆజ్ఞను అంతటను ప్రకటించుచున్నారు) అగుచున్నారు. తేన=ఆ దూత ప్రేషణముచేత, ఏనమ్=ఈ రాజసూయకర్తను, ఆవిదమేవ=కీర్తినే, గమయన్తి=పొందించినవా రగుచున్నారు. అథో=మఱియు, అయమ్=ఈ రాజసూయకర్త, దూతేభ్యः=దూతలనుండి, న విచ్ఛిద్యతే ఏవ=విచ్ఛిన్నుడే అగుట లేదు.

తాత్పర్యము : రాజసూయ యాగకర్త దిగ్విజయము చేసి వచ్చిన తరువాత ప్రతి రాజులయొద్దకు దూతలను పంపవలెను. ఈ దూతలు తదీయ శాసనమును అంతటను ప్రకటించువా రగుదురు. ఆ దూతప్రేషణముచేత ఆ దూతలు ఈ రాజులయొక్క కీర్తిని

అంతటను స్థాపింతురు. మరియు, 'అంతటను పంపుటకై ఒకానొకప్పుడు దూతలు లభ్యు లగుట అను' అను విధేయము లేదు. ఋతనియొద్ద సర్వకాలములందు దూతలు సన్నిహితులై యుందురు. ఇచట దూతప్రేషణము విధించఁబడినది. దూతప్రేషణ ప్రకారమును సూత్రకారుఁడు ఈ విధముగ స్పష్టీకరించినాఁడు-

''తాన్యధ్యవస్నాయ ప్రతిరాజభ్యః ప్రహిణో త్యధ్యషిి రాజాऽభూవ మిత్యాదేయతే''=దక్షిణా ద్రవ్యములైన ఆ తిస్రధన్వాదుల నంతటను అక్రమించి స్నానము చేసి ప్రతిరాజులకు చూపుటకై దూతహస్తమునందు ఉంచి పంపవలెను. ఆ దూత 'మీ కందఱకు రాజు నైతిని' అను రాజవచనమును ఆ ప్రతిరాజుల యెదుట చెప్పవలెను.

12. మంత్రము : తిస్రధన్వగ్ం శుష్మద్యుతి ర్దక్షిణా సమ్యద్ధ్యై (౪)।

అర్థయతి భవత్యరున్ధత గమయన్తి ద్వేవ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే అష్టమ ప్రపాఠకే తృతీయోऽనువాకः ॥ 3 ॥

అర్థము : తిస్రధన్వమ్=మూఁడు బాణములతో కూడియున్న ధనువు, శుష్మద్యుతిः=ఆ ధనువు నుంచుటకై ఉపయోగించునట్టి ఎండిన తోలునంచి, దక్షిణా=ఈ కర్మయందు దక్షిణ. ఇయమ్=ఈ దక్షిణ, సమ్యద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఈ సాత్యదూత హవిర్యాగమందు తిస్రధన్వము, శుష్మద్యుతి అనునవి దక్షిణగా విధించఁబడినవి. ఆ దక్షిణను ఈ శ్రుతి యిచట ప్రశంసించినది. అనఁగా- ఈ దక్షిణ సమృద్ధి హేతువగునని ప్రశంస చేయఁబడినది.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే అష్టమ ప్రపాఠకే

చతుర్థోऽనువాకः

1. మంత్రము : ఆగ్నేయ మష్టాకపాలం నిర్వపతి।తస్మాచ్ఛిశిరే కురుపఞ్చాలాः ప్రాఙ్యో యాన్తి।

వేదార్థదీపిక

అవతారిక : ముఖ్యబ్రాహ్మణమునందు విహితములైన అవేష్ట్యాది హవిస్సుల ప్రశంస తృతీయానువాకమునందు చేయఁబడినది. ఆ ముఖ్యబ్రాహ్మణమునందే విహితములైన ప్రయుక్కుల హవిస్సులు ఈ చతుర్థానువాకమునందు ప్రస్తుతించఁబడుచున్నవి.

అర్థము : ఆగ్నేయమ్ అష్టాకపాలం నిర్వపతి=అగ్ని దేవతాకమును, అష్టాకపాల సంస్కృతమునగు పురోడాశమును నిర్వాపము చేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, శిశిరే=శిశిర ఋతువునందు కురు, పాంచాల దేశవర్తులైన రాజులు, ప్రాఙ్చఃప్రాగ్దిగభిముఖులై, యాన్తి=దిగ్విజయమునకై పోవుచున్నారు.

తాత్పర్యము : ''ఆగ్నేయ మష్టాకపాలం నిర్వపతి'' ఇత్యాది మంత్రమునందు పండ్రెండు హవిస్సులు చెప్పఁబడినవి. ఈ అనువాకమున ''మాసి మాస్యేతాని హవీంషి నిరూప్యాణీత్యాహుः''అని నవమ మంత్రమునందు పరకీయ పక్షములు ఉపన్యసించఁబడును. ఆ పక్షము ననుసరించి ఫాల్గున మాసము నారంభించి క్రమముగ ఒక్కొక్క మాసమునందు ఒక్కొక్క హవిస్సును నిర్వాపము చేయవలెను. ఎట్లనఁగా-

ఫాల్గునమాసమునందలి పూర్ణిమకు పూర్వమే రాజసూయము నుపక్రమించి పవిత్ర నామకమైన అగ్నిష్టోమమును, అనుమతాదులను అనుష్ఠించి ఫాల్గున పూర్ణిమయందు అరంభించి వైశ్వదేవ, వరుణప్రఘాస, సాకమేధ పర్వములను నాలుగు నాలుగు మాసములందు నిప్పన్నము చేసి, రెండవ ఫాల్గున పూర్ణిమయందు శునాసీర, ఇంద్రత్రుతీయా దికము ననుష్ఠించి, ఉత్తర దినములందు దేవికాది హవిస్సులను, యథోక్త క్రమమున రత్ని హవిస్సులను అనుష్ఠించి ఫాల్గునామావాస్యనాడు అభిషేచనీయ కర్మకై దీక్ష వహించి ఆ దీక్షలను ఆ సంవత్సరమున పది రాత్రులు (దశరాత్రము) అవశిష్టములైయుండఁగా దర్శేయ నామక సోమయాగము ననుష్ఠించవలెను. ఆ దర్శేయమును పంచమియందు ప్రారంభించి నవమియందు సమాప్తము చేయవలెను.

దశమియందు ప్రాతఃకాలమున సాత్యదూత హవిస్సులను నిర్వాపము చేసి, అపరాహ్ణమందు ప్రయుక్కుల హవిస్సుల నుపక్రమింపవలెను. ఆ విధముగఁ జేయఁగా అగ్నేయమునకు ఫాల్గున రూపమైన ద్వితీయ శిశిరమాసము వచ్చును. ఆ శిశిరమందు ఆ ప్రయుక్కుల హవిస్సుల నిర్వాపమువలన శిశిరముద్వారా ఆ హవిస్సు స్తుతించఁబడుచున్నది. కురు, పాంచాల దేశవర్తులైన రాజులు ప్రాచ్యదేశములందు సస్యాభివృద్ధిని పొంది దిగ్విజయమునకై ప్రాగ్దిగభిముఖులై పోవుచుందురు. ఆగ్నేయ యాగ కాలమైన శిశిరము సస్యాభివృద్ధి హేతువు కావున 'ప్రాఙ్యో యాన్తి' అని స్తుతి చేయఁబడినది. ఈ పండ్రెండు హవిస్సులలోను పూర్వషట్కమును, అపరాహ్ణమందు హోమము చేయవలెను. ఆ పూర్వషట్కములోని ప్రథమ హవిస్సును ఈ శ్రుతి ప్రస్తుతించినది.

2. మంత్రము : సౌమ్యం చరుమ్।తస్మాద్వసన్తం వ్యవసాయాऽऽదయన్తి।

అర్థము : సౌమ్యం చరుమ్=సోమదేవతాకమైన చరు హవిస్సును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. తస్మాత్=ఆ సౌమ్య చరు నిర్వాపమువలన, కురుపఞ్చాలాः=కురు, పాంచాల దేశపు రాజులు, వసన్తం వ్యవసాయ=ప్రథమ వసంతమాసము వచ్చినదని నిశ్చయించి, ఆదయన్తి=అచటఁగల ధాన్యము తీసికొని బాగుగపక్వమైన అన్నమును స్వేచ్ఛగా భుజింపుఁడని చెప్పుచు, హస్తముచే తమ సేనను ప్రేరణ చేయుచున్నారు.

తాత్పర్యము : పూర్వోక్త ప్రకారముగ వసంత మాసములలోని ప్రథమ మాసమందు రెండవదియైన సోమదేవతాక చరు హవిస్సును నిర్వాపము చేయవలెను. అన్నమునకు దేవతగా సోముఁడు చెప్పఁబడుటవలన ప్రథమ వసంత మాసము వచ్చినదని నిశ్చయించి, ప్రాగ్దేశమును జయించుటకై వెళ్లిన రాజులు అచటఁగల ధాన్యమును సర్వమును ఉపహరించి, 'వసంతము వచ్చినది. బాగుగ పక్వమును, సమృద్ధమునైన యథేచ్ఛగా భుజింపుఁడని' చెప్పుచున్నవారై హస్తముచే సర్వ సేనను ప్రేరణ చేయు(దురు)మన్నారు. ఇచట శ్రుతి పూర్వషట్కమందలి ద్వితీయ హవిస్సును ప్రశంసించినది.

3. మంత్రము : సావిత్రం ద్వాదశకపాలమ్ । తస్మాత్పురస్తా ద్వసానాగ్ం సవిత్రా విరున్ధతే ।

అర్థము : సావిత్రం ద్వాదశకపాలమ్=సవిత్ర దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. తస్మాత్=ఆ సావిత్ర పురోడాశ నిర్వాపమువలన, పురస్తాత్=తూర్పుదిక్కునందు, (గతాః రాజానః=వెళ్లిన రాజులు,) సవిత్రా అనుజ్ఞాతాః సన్తః=అనుజ్ఞాతు లగుచు, యవానాం విరున్ధతే=పరకీయములైన యవధాన్యముల నన్నిటిని, కృషీవలులు గ్రహించలేని విధముగ విశేషముగ అవరోధించుచున్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వషట్కములోని తృతీయ హవిస్సును ప్రశంసించుచున్నది. ద్వితీయ వసంత మాసమునందు సావిత్ర యాగము (సవిత్ర దేవతాక పురోడాశ నిర్వాపము) చేయఁబడుటవలన, తూర్పు దిక్కునందు వెళ్లిన రాజులు సవితచే అనుజ్ఞాతు లగుచు పరకీయములైన యవధాన్యముల నన్నిటిని కృషీవలులు గ్రహించలేని విధముగ అవరోధమును చేయు(దురు)మన్నారు.

4. మంత్రము : బార్హస్పత్యం చరుమ్ । సవిత్రైవ విరుధ్య । బ్రహ్మణా యవానాదధతే ।

అర్థము : బార్హస్పత్యం చరుం నిర్వపతి=బృహస్పతి దేవతాకమైన చరు హవిస్సును నిర్వాపము చేయవలెను. సవిత్రైవ=సవితచేతనే విరుధ్య=యవధాన్యములను అవరోధించి, బ్రహ్మణా=బృహస్పతిచే, ఆదధతే=తీసికొని స్వగృహములందు స్థాపించుచున్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వషట్కములోని చతుర్థ హవిస్సును ప్రశంసించుచున్నది. ప్రథమమైన గ్రీష్మమాసమందు బార్హస్పత్య యాగము (బృహస్పతి దేవతాక చరు నిర్వాపము) చేయుటవలన రాజులు బృహస్పతిచే అనుజ్ఞాతు లగుచు పూర్వము సవిత్ర దేవుని యనుగ్రహమువలన పరదేశవర్తులైన కృషీవలులనుండి అవరోధించఁబడిన యవధాన్యముల నన్నిటిని తీసికొని స్వగృహములందు స్థాపించుకొనుచున్నారు.

5. మంత్రము : త్వాష్ట్రమష్టాకపాలమ్ (౮) । రూపాణ్యేవ తేన కుర్వతే ।

అర్థము : త్వాష్ట్రమ్ అష్టాకపాలం నిర్వపతి=త్వష్ట్ర దేవతాకమైన అష్టాకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. తేన=ఆ త్వాష్ట్ర పురోడాశ నిర్వాపము చేసిన కారణముచేత, రూపాణ్యేవ కుర్వతే=రూప నిర్మాతయైన త్వష్టచే అనుజ్ఞాతు లగుచు ప్రాచ్యదేశములకు విజయమునకై వెళ్లిన రాజులు పరకీయ ధాన్యములను యథేష్టముగ అనుభవించుటచే తమ శరీరములను పుష్టిమంతములుగానే చేయు(దురు)మన్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వషట్కములోని పంచమ హవిస్సును ప్రశంసించినది. ద్వితీయ గ్రీష్మమాసమందు త్వాష్ట్రయాగము చేయుటచే పూర్వోక్తులైన రాజులు ''త్వష్టా రూపాణి వి కురుతే'' అను శ్రుతి ననుసరించి రూపనిర్మాతయైన త్వష్టచే అనుజ్ఞాతులై పరకీయ ధాన్యములను యథేష్టముగ అనుభవించుటచే తమ శరీరములను పుష్టిమంతములుగానే చేయుచున్నారు.

6. మంత్రము : వైశ్వానరం ద్వాదశకపాలమ్ । తస్మాజ్జఘన్యే నైదాఘే ప్రత్యఞ్చ: కురుపఞ్చాలా యన్తి ।

అర్థము : వైశ్వానరం ద్వాదశకపాలమ్=వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశకపాల సంస్కృత పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. తస్మాత్=ఆ వైశ్వానర దేవతాక పురోడాశ నిర్వాపమువలన, జఘన్యే నైదాఘే గతే సతి=ద్వితీయ గ్రీష్మమాసము గతించఁగా, కురు పఞ్చాలాః=కురు పాంచాల దేశ రాజులు, ప్రత్యఞ్చ:=స్వదేశమును గూర్చి ప్రత్యఙ్ముఖులై, యాన్తి=వెళ్లుచున్నారు.

తాత్పర్యము : పూర్వషట్కములోని షష్ఠ హవిస్సును ఈ శ్రుతి ప్రశంసించుచున్నది. వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. వర్షర్తు సంబంధియైన ప్రథమ మాసమునందు వైశ్వానర యాగమును (వైశ్వానర పురోడాశ నిర్వాపమును) చేయుటవలన వైశ్వానరాగ్నిచే అనుజ్ఞాతు లగుచు కురుపాంచాల రాజులు (సర్వరాజులకు ఇది ఉపలక్షణము) ద్వితీయ గ్రీష్మమాసము తొలఁగిపోఁగా పరకీయ రాష్ట్రమును సంపూర్ణముగ నశింపఁజేసి స్వదేశమునకు తిరిగి వెళ్లుచున్నారు.

7. మంత్రము : సారస్వతం చరుం నిర్వపతి । తస్మాత్సావృషి సర్వా వాచో వదన్తి ।

అర్థము : సారస్వతం చరుం నిర్వపతి=సరస్వతీ దేవతాకమైన చరు హవిస్సును నిర్వాపము చేయవలెను. తస్మాత్=ఆ సారస్వత చరుహవిర్నిర్వాపమువలన ప్రావృషి=వర్షర్తువుయొక్క ద్వితీయ మాసమందు, సర్వాః వాచః వదన్తి=సర్వవిధములైన వాక్కులను మాట్లాడుకొనుచున్నారు.

తాత్పర్యము : ఉత్తర షట్కముయొక్క ప్రథమ హవిస్సును ఈ స్తుతి ప్రస్తుతించుచున్నది. సారస్వత యాగమును (సారస్వత చరు నిర్వాపమును) ద్వితీయ వార్షిక మాసమునందు చేయుటవలన వర్షర్తువునందు వృష్టిచే సంతుష్టులైన కృషీవలులు ''ఓయీ! నీవును, నేనును కృషికార్యమును చేసినాము. విత్తనములు సిద్ధముగా నున్నవి. ఎద్దులు ఏవి?'' ఇత్యాదివిషయములైన సర్వవిధ సంభాషణములు పరస్పరము జరుపుకొనుచున్నారు.

8. మంత్రము : పౌష్ణేన వ్యవస్యన్తి । మైత్రేణ కృషన్తే । వారుణేన విధృతా ఆసతే । కైత్రపత్యేన పాచయన్తే । ఆదిత్యేనా ऽऽదధతే (౨) ।

అర్థము : పౌష్ణేన వ్యవస్యన్తి=పూషదేవతయొక్క అనుగ్రహముచే, (పుష్టిలవారై) వ్యవస్యన్తి=ఈ మాత్రము భూమిని వ్యవసాయము చేయుచున్నాను (సాగుచేయుచున్నాను) .ఇత్యాది నిశ్చయము చేయుచున్నారు. మైత్రేణ కృషన్తే=ఖరదృతువుయొక్క ద్వితీయ మాసమునందు మైత్రయాగమును (మిత్ర దేవతాక చరు నిర్వాపమును) చేయుటవలన మిత్ర దేవుని అనుగ్రహముచే విఘ్నము లేనివారై వ్యవసాయము చేయుచున్నారు. వారుణేన విధృతాః ఆసతే=హేమంతర్తువుయొక్క ప్రథమ మాసమందు వారుణ యాగమును (వరుణ దేవతాక చరు నిర్వాపమును) చేయుటవలన వరుణ దేవుని యనుగ్రహముచే గోమయాదికమును ఉంచి నీటితో నిండిన క్షేత్రమును విశేషముగ పోషించుచు ఉంటున్నారు. కైత్రపత్యేన పాచయన్తే=హేమంతర్తువుయొక్క ద్వితీయ మాసమందు కైత్రపత్య యాగమును (క్షేత్రపతి దేవతాక చరు నిర్వాపమును) చేయుటవలన క్షేత్రపతియొక్క అనుగ్రహముచే సస్యమధ్యమున యథేష్టముగ ఉత్పన్నమైన నిరర్థక తృణాదికమును పెకలించి ఫలపాకమును సంపాదించుచున్నారు. ఆదిత్యేన ఆదధతే=శిశిరర్తు ప్రథమ మాసమందు ఆదిత్యయాగమును (అదితి దేవతాక చరు నిర్వాపమును) చేయుటవలన అదితి దేవతయొక్క అనుగ్రహముచే పండిన ధాన్యములను స్వగృహములందు తెచ్చి స్థాపించుకొనుచున్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఉత్తర హవిష్షట్కమును ప్రశంసించినది. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది.

9. మంత్రము : మాసి మాస్యేతాని హవీగ్ంషి నిరుప్యాణీత్యాహుః । తేనైవర్తూన్ర్ప్రయుఙ్క్త ఇతి ।

అర్థము : మాసి మాసి=ప్రతిమాసమందు, ఏతాని హవీంషి=ఈ పూర్వోక్త హవిస్సులు పండ్రెండు, నిరుప్యాణీ ఇతి ఆహుః=నిర్వాపము చేయఁదగినవని ఇతరపక్షమునకు చెందిన అభిజ్ఞులు చెప్పుచున్నారు. తేనైవ=ప్రతిమాసమునందు ప్రత్యేకముగ

హవిస్సులను నిర్వాపము చేయుటచేతనే, ఋతూన్=ఋతుధర్మములను, ప్రయుజ్యైక ఇతి=యథాయథముగ ప్రయోగించినవాఁ డగుచున్నాఁడు కనుక, (ఏతాని ప్రయుజాం హవింషీత్యభిప్రాయః=ఇవి ప్రయుక్కుల హవిస్సులం అభిప్రాయము.

తాత్పర్యము : పూర్వోక్తమైన ప్రతిమాస నిర్వాపమును పరిపూర్ణముగ ఈ శ్రుతి ఉపన్యసించినది. శేషము స్పష్టము.

10. మంత్రము : **అథో ఖల్వాహుఃకః సంవత్సరం జీవిష్యతీతి షడేవ పూర్వేద్యు ర్నిరుప్యాణి షడుత్తరేద్యుఃతేనైవర్తూ ప్రయుజ్యైక**

అర్థము : అథో=మఱియు, కఃఎవఁడు, సంవత్సరం జీవిష్యతీతి=సంవత్సర కాలము జీవించఁగలఁడు? కనుక, షడేవ=ఆఱు హవిస్సులనే, పూర్వేద్యుఃనిరుప్యాణి=పూర్వదినమున నిర్వాపము చేయఁదగినవి. షట్=మిగిలిన ఆఱు హవిస్సులు, ఉత్తరేద్యుఃపరదినమున, నిరుప్యాణి=నిర్వాపము చేయఁదగినవి. తేనైవ=ఆ విధమైన నిర్వాపముచేతనే, ఋతూన్=ఋతుధర్మములను, ప్రయుజ్యైక=ప్రయోగించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వోక్త పక్షమును నిరాకరించి శ్రుతి యిచట పక్షాంతరమును విధించుచున్నది. అయుపరిమాణమును తెలిసికొనుట కొఱ్ఱము కనుక, 'ధర్మస్య త్వరితా గతిః' అను న్యాయముచే పూర్వోక్తములైన హవిస్సులు దినద్వయమందు నిర్వాపము చేయఁదగినవి. ఆ విధముగ చేయుటవలన షట్సంఖ్య ''షడ్వా ఋుచవః'' అను శ్రుతి ననుసరించి ఋతుప్రయోగసిద్ధి కలుగుచున్నది. ఋతుప్రయోగములకు హవిష్ట్వమని అభిప్రాయము.

11. మంత్రము : **దక్షిణో రథవాహనవాహఃపూర్వేషాం దక్షిణా ఉత్తర ఉత్తరేషామ్ సంవత్సరస్యైవాన్తే యునక్తి సువర్గస్య లోకస్య సమష్ట్యై (౩)**

త్వాష్ట్ర మష్టకపాలం యునక్త్యేకం చ

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే అష్టమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

అర్థము : దక్షిణఃదక్షిణపుదైన, రథవాహనవాహఃశకటమును మోయునట్టి యెద్దు, పూర్వేషామ్=పూర్వ హవిష్కృమునకు, దక్షిణా=దక్షిణ. ఉత్తరేషామ్=ఉత్తరహవిష్కృమునకు ఉత్తరఃఉత్తరపుదైన, రథవాహనవాహఃశకటమును మోయునట్టి యెద్దు, దక్షిణా=దక్షిణ. అనేన=శకటముయొక్క కాడికి రెండు చివరలందు కట్టఁబడిన ఎద్దులను ఈ కర్మయందు దక్షిణగా నిచ్చుటచేత, సంవత్సరస్యైవ అన్తే=సంవత్సరముయొక్క ఉభయ మాస షట్కముల అంతములను, యునక్తి=యజమానుఁడు సంపాదించినవాఁ డగుచున్నాఁడు. ఏతత్=ఇది, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, సమష్ట్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : పూర్వోక్తహవిర్నిర్వాపకర్మయందు విధించఁబడిన దక్షిణాద్వయమును శ్రుతి ప్రశంసించుచున్నది. శకటయుగముయొక్క రెండు అంతములందు బద్ధములైన యెద్దులను దానము చేయుటచే యజమానుఁడు సంవత్సరముయొక్క రెండు మాసషట్కముల అంతములను సంపాదించినవాఁ డగును. దానిచే స్వర్గము లభ్య మగుచున్నది.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే అష్టమ ప్రపాఠకే

పఞ్చమోఽనువాకః

1. మంత్రము : **ఇన్ద్రస్య సుషువాణస్య దశధేన్ద్రియం వీర్యం పరాకపతత్ స యత్ప్రథమం నిరష్ఠీవత్ తత్క్వల మభవత్ యద్ద్వితీయమ్ తదరమ్ యత్తృతీయమ్ తత్కర్క్న్ధు యన్నస్తః సింగ్హః యదక్ష్యోః (౧) సకార్ష్ణుఃయత్కర్ణయోః సవ్యకఃయ ఉర్ధ్వ్యఃస సోమఃయా కవాచీ సా సురా**

వేదార్థదీపిక

అవతారిక: ముఖ్యబ్రాహ్మణమునందు సౌత్రామణీ మంత్రములు, హవువులు, హవిస్సులు చెప్పఁబడినవి. ఈ అనుబ్రాహ్మణము తత్సంబంధమైన ప్రశంస చేయుచున్నది.

అర్థము : సుషువాణస్య=సోమమును అభిషవము చేయుచున్న, ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యము, దశధా=పదివిధములుగా భిన్న మగుచు, పరాకపతత్=అంతటను పడిన దాయెను. సఃఆ యింద్రుఁడు, ప్రథమమ్=ప్రథమమున, యత్ నిరష్ఠీవత్=దేనిని ఉమ్మివేసెనో, తత్=అది, క్వలమ్=బాలఖర్జూరము, అభవత్=అయెను. ద్వితీయమ్=రెండవమాఱు, యత్=దేనిని, నిరష్ఠీవత్ తత్=అది, ఐదరమ్=క్రముక పరిమితము సూక్ష్మమునైనరేఁగుపండు, అభవత్. తృతీయమ్=మూఁడవమాఱు, యత్=దేనిని, నిరష్ఠీవత్, తత్=అది, కర్క్న్ధు=కరక్కాయయొక్క పరిమాణము గల స్థూలమైన రేఁగుపండు, అభవత్. యత్=ఏది, నస్తఃనాసికనుండి, నిస్యతమ్=వెలువడెనో, సఃఅది, సింహఃసింహము, అభవత్. అక్ష్యోఃకన్నులనుండి, యత్, నిస్యతమ్, సఃఅది, శార్దూలఃపులి, అభవత్. కర్ణయోఃచెవులనుండి, యత్, నిస్యతమ్, సఃఅది, వ్యకఃతోఁడేలు, అభవత్. యఃవీర్యభాగము, ఉర్ధ్వ్యఃముఖచ్ఛిద్రమునుండి ఉర్ధ్వముగ వెలువడెనో, సఃఅది, సోమఃసోమము, అభవత్. యా అవాచీఏ వీర్యకళ పాయు గుహ్యములనుండి అధోముఖముగ వెలువడెనో, సాఅది, సురా=మద్యము, అభవత్.

తాత్పర్యము : సత్తు ప్రభృతిక ద్రవ్యములను విధించుటచే ఈ శ్రుతి ప్రస్తుతించుచున్నది. ఇంద్రుఁడు సోమమును అభిషవము చేయుచుండఁగా అతని సామర్థ్యము దశ విధములుగ భిన్నమై పడెను. ''ఘ్నన్తి వా వీతత్సోమం యదభిషుణ్వన్తి'' అను శ్రుతి అభిషవమును వధగా వర్ణించుటచే అభిషవము చేయుచున్న యింద్రుని సామర్థ్యము దశ విధములుగ భిన్నమై పడిపోవుట యుక్తమే. అప్పుడు ఇంద్రుఁడు నోటితో మూఁడు మాఱులు ఉమ్మివేసెను. ఆ ఉమ్మివేయఁబడినది మూఁడు ద్రవ్యములుగా అయినది. అందుమొదటిది బాలఖర్జూరము అయినది. రెండవది క్రముక (పోఁక) పరిమితమైన సూక్ష్మమైన రేఁగుపండు అయినది. మూఁడవది కరక్కాయయొక్క పరిమాణమున స్థూలమైన రేఁగుపండు అయినది. ఈ త్రయము ముఖచ్ఛిద్రమునుండి వెలువడినది. నాసికా చ్ఛిద్రమునుండి వెలువడిన సామర్థ్యము సింహమైనది. ఈ విధముగనే అక్ష్యాదులనుండి వెలువడిన సామర్థ్యము శార్దూలాదిరూప మైనది. ఇవటచెప్పఁబడిన క్వలాదులు ఎనిమిది ద్రవ్యములే. అయినను ఛిద్రదశకమునుండి వెలువడుటచే దశధా వీర్యపాతము అభిహిత మైనది.

2. మంత్రము : **త్రయాఃసక్తవో భవన్తి ఇన్ద్రియస్యావరుద్ధ్యై త్రయాణి లోమాని (౨) త్వ్యేవావరున్ధే త్రయో గ్రహాఃవీర్యమేవావరున్ధే**

అర్థము : త్రయాఃసక్తవఃమూఁడు విధములైన సక్తువులు, భవన్తి=చేయఁదగినవి కావలెను. ఏమీఈ సక్తువులు, ఇన్ద్రియస్య=ఇంద్రియ సామర్థ్యముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవన్తి=అగుచున్నవి. త్రయాణి లోమాని

సంపాద్యాని=మూఁడు విధములైన సింహ శార్దూల వ్యకముల లోమములు సంపాదించఁదగినవి. త్విషిమేవ అవరున్ధే=లోమములచే దీప్తిని పొందుమన్నాఁడు. త్రయః గ్రహాః గ్రహీతవ్యాః=అశ్వి, సరస్వతి, సుత్రామ దేవతాకములగు గ్రహములు (పాత్రములు) గ్రహింపఁదగినవి. వీర్యమేవ అవరున్ధే=గ్రహములచే సామర్థ్యమును పొందుమన్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ద్రవ్యములను విధించుమన్నది. ఒకటవ మంత్రమునఁ జెప్పఁబడిన క్వల, బదర, కర్కంధువులచే నిష్పాద్యములైన మూఁడు విధములైన సక్తువులను చేయవలెను. సింహ, శార్దూల, వ్యకములకు సంబంధించిన మూఁడు విధములైన లోమములను సంపాదించవలెను. అశ్వి, సరస్వతి, సుత్రామ దేవతాకములైన మూఁడు గ్రహములను గ్రహించవలెను. ఈ విధముగఁ జేసిన యజమానుఁడు సక్తువులచే ఇంద్రియాభివృద్ధిని, లోమములచే దీప్తిని, గ్రహములచే వీర్యమును పొందును. సక్తువు- పిండి.

3. మంత్రము : నామ్నా దశమీ। నవ వై పురుషే ప్రాణాः। నాభిర్దశమీ। ప్రాణా ఇన్ద్రియం వీర్యమ్। ప్రాణానేవేన్ద్రియం వీర్యం యజమాన ఆత్మన్ధత్తే।

అర్థము : నామ్నా దశమీ=సౌత్రామణీ నామరూపములచే దశమీత్వ సంఖ్య. పురుషే=పురుషునియందు, ప్రాణాः=ప్రాణములు, నవ వై=తొమ్మిదియే. నాభిः=నాభి, దశమీ=పదవది. ప్రాణాः=నవచ్ఛిద్రగత ప్రాణములు, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ శబ్దముచేతను, వీర్యశబ్దముచేతను, (ఉచ్యన్తే=చెప్పఁబడుచున్నవి. అతః=ఈ కారణమువలన,) యజమానఃయజమానుఁడు, ప్రాణాన్=ప్రాణములను, ఇన్ద్రియమ్=ఇంద్రియ వృద్ధిని, వీర్యమ్=సామర్థ్యమును, ఆత్మన్=తనయందు, ధత్తే=సంపాదించుమన్నాఁడు.

తాత్పర్యము : సౌత్రామణికి ద్రవ్యాంతరత్వ శంకను వారించుచు సక్తుత్రయాదులైన ద్రవ్యములను ఈ శ్రుతి ప్రశంసించుమన్నది. సక్తుత్రయ, లోమత్రయ, గ్రహత్రయములచే నవసంఖ్య నిష్పన్న మైనది. అందు సౌత్రామణీ దశమీత్వము నామరూపముచేతనే కాని, ద్రవ్యరూపమునఁ గాదు. సౌత్రామణి అనునది యఙ్ఞోక్త ద్రవ్యనిష్పాద్య కర్మ సంఘ నామము. పురుషునియందుఁ గూడ శిరస్సున వీడు, అధోభాగమున రెండు అను భేదముచే ముఖ్యచ్ఛిద్రములు తొమ్మిదియు ప్రాణాధారము లగుటవలన ప్రాణములని చెప్పఁబడుచున్నవి. నాభి పదవది. ఈ నాభి ఛిద్రాభాస రూపమే కాని, ముఖ్యచ్ఛిద్రము కాదు. సౌత్రామణియు ద్రవ్యాంతరము కాదు. నవచ్ఛిద్ర గతములైన ప్రాణములు ఇంద్రియ శబ్దముచేతను, వీర్య శబ్దముచేతను చెప్పఁబడుచున్నవి. కనుక ద్రవ్యగత నవ సంఖ్యచే ప్రాణములను, ఇంద్రియమును, వీర్యమును ఈ సౌత్రామణి కర్మ యజమానునియందు సంపాదింపఁజేయుచున్నది.

4. మంత్రము : సీసేన క్లీబాచ్ఛష్కాణి క్రీణాతి। న వా ఏతదయో న హిరణ్యమ్ (౩)। యత్సీసమ్। న స్త్రీ న పుమాన్। యత్క్లీబః। న సోమో న సురా। యత్సౌత్రామణీ సమృద్ధ్యై।

అర్థము : సీసేన=సీసముచే, క్లీబాత్=నపుంసకునినుండి, శష్కాణి=బాలతృణములను (లేత పచ్చికను), క్రీణాతి=సౌత్రామణి కర్త కొనవలెను. సీసం యత్=సీసమేది కలదో, ఏతత్=ఈ సీసము, అయఃఇనుము కాదు. వా=లేదా, హిరణ్యమ్=బంగారము, న=కాదు. క్లీబః యత్=క్లీబుఁడు ఎవఁడు కలఁడో, ఏషఃఇతఁడు, స్త్రీ న=స్త్రీ కాదు. పుమాన్ న=పురుషుఁడు కాఁడు. సౌత్రామణీ యత్=సౌత్రామణి యనునది ఏది కలదో, ఏషా=ఈ సౌత్రామణి, సోమఃన=సోమము కాదు. సురా న=మద్యము కాదు. సమృద్ధ్యై భవతి=ఈ సౌత్రామణి సమృద్ధి హేతు వగుచున్నది.

తాత్పర్యము : సౌత్రామణి యాగ కర్త సీసముచే క్లీబునినుండి బాలతృణములను కొనవలెను. సీస క్లీబ శబ్దములకు (బాలతృణములకు) అంతరాళ వర్తిత్వము సామ్యము. సీసము అయస్సుకంటె అధికమైనది కనుక అయస్సు (ఇనుము) కాదు. హిరణ్యముకంటె

కా. 1, ప్ర. 8, అ. 5.

న్యూనము కనుక హిరణ్యము కాదు. అందువలన అయో హిరణ్యముల మధ్యమమున స్థానము కలది. క్లీబుఁడు స్త్రీకంటె అధికుఁ డగుటచే స్త్రీ కాఁడు. పురుషునికంటె తక్కువవాఁడు కనుక పురుషుఁడు కాఁడు. అందువలన క్లీబుడు స్త్రీ పురుషుల మధ్యమమున స్థానము కలవాఁడు. బాలతృణములు కూడ మద్యజనకము లగుటవలన సురకంటె అధికములు. సోమములవలె పవిత్రములు కావు కనుక సోమముకంటె న్యూనములు. అందువలన బాలతృణములు సురా సోమముల (అంతరాళమున) మధ్యమమున స్థానము కలవి. ఇచట శ్రుతి బాలతృణ క్రయమును విధించినది.

5. మంత్రము : స్వాద్వీం త్వా స్వాదునేత్యాహ। సోమమేవైనం కరోతి।

అర్థము : "స్వాద్వీం త్వా స్వాదునా" ఇతి అహ='ఓ సుర యనెడి మద్యవిశేషమా! స్వాదువైన నిన్ను స్వాదువైన సోమాత్మక బాలతృణముతో కలుపుచున్నాను' అని ముఖ్యబ్రాహ్మణమున అధ్వర్యుఁడనెను. అనేన=ఈ పలుకుటచే, ఏనామ్=ఈ సురను, సోమమేవ=సోమముగానే, కరోతి=చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ముఖ్యబ్రాహ్మణమందలి 'సోమేన సంస్యజామి' అను వాక్యముయొక్క అభిప్రాయమును తెలియఁజేయుచున్నది. శేషము స్పష్టము.

6. మంత్రము : సోమో కస్యాశ్విభ్యాం పచ్యస్వ సరస్వత్యై పచ్యస్వేన్ద్రాయ సుత్రామ్ణే పచ్యస్వేత్యాహ। ఏతాభ్యో హ్యేష దేవతాభ్యः పచ్యతే।

అర్థము : "సోమో కస్యాశ్విభ్యాం పచ్యస్వ సరస్వత్యై పచ్యస్వేన్ద్రాయ సుత్రామ్ణే పచ్యస్వ" ఇతి అహ='ఓ సురా రూపమా! నిన్ను సోమముతో కలుపుచున్నాను కనుక నీవు అశ్వినీ, సరస్వతీ, సుత్రామ దేవతలకొఱకు పక్వమగుము' అని అధ్వర్యుఁడనెను. ఏషా=ఈ సుర, ఏతాభ్యः దేవతాభ్యः=ఈ అశ్వినాద్యాది దేవతలకొఱకు, పచ్యతే హి=పక్వము చేయఁబడుచున్నది కదా!

తాత్పర్యము : ఇచట శ్రుతి దేవతార్థ పాక ప్రసిద్ధిని తెలియఁజేయుచున్నది. శేషము స్పష్టము.

7. మంత్రము : త్రిసः పగ్ంస్పృష్టా వసతి (౪)। త్రిసో హి రాత్రీः క్రీతः సోమో వసతి।

అర్థము : త్రిసः=మూఁడు రాత్రులు, సురా=సుర, సంస్పృష్టా=సోమాత్మక బాలతృణములతో కలుపఁబడినదై, వసతి=ఉండవలెను. క్రీతः సోమः=క్రయము చేయఁబడిన (కొనఁబడిన) సోమము, త్రిసः రాత్రీः=మూఁడు రాఁత్రులు, వసతి హి=ఉంటున్నది కదా!

తాత్పర్యము : బాలతృణములతో కలుపఁబడిన సురకు మూఁడు దినములందు ఆ విధముగనే ఉండుటను ఈ శ్రుతి విధించుమన్నది. క్రయము చేయఁబడిన సోమము వినియోగ రహితముగ మూఁడు దినములందు ఆ విధముగనే ఉంటున్నది కనుక బాలతృణములతో కలుపఁబడిన సుర మూఁడు దినములందు ఆ విధముగనే ఉండవలెను.

8. మంత్రము : పూనాతు తే పరిస్రుతమితి యజుషా పూనాత్యేవ్యావృత్త్యై।

అర్థము : "పూనాతు తే పరిస్రుతమ్" ఇతి='ఓ యింద్రా! నీకొఱకు సూర్యునియొక్క దుహిత స్థానీయమైన దీప్తి పవిత్రముచే ద్రవీభూతమును, సోమీకృతమునైన సురా ద్రవ్యమును శోధించుగాక' అను, యజుషా=మంత్రముచే, పునాతి=సురా ద్రవ్యమును శోధించవలెను. ఏతత్=ఈ మంత్రపూర్వక శోధనము, వ్యావృత్త్యై=మంత్రరహితమైన లౌకిక శోధనముయొక్క వ్యావృత్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి మంత్రపూర్వక శోధనమును విధించుచున్నది. లౌకిక కార్యములందు మంత్ర పఠనము లేకుండనే శోధనము చేయఁబడుచుండును. అట్టి శోధనమునుండి వ్యావృత్తికై ఇచట 'పునాతు తే పరిస్రుతమ్' అను మంత్రమును పఠించుచు సురా ద్రవ్యమును పవిత్రముచే శోధించవలెనని చెప్పఁబడినది.

9. మంత్రము : పవిత్రేణ పునాతి । పవిత్రేణ హి సోమం పునన్తి ।

అర్థము : పవిత్రేణ పునాతి=పవిత్రముచే సురను శోధించవలెను. పవిత్రేణ=దశాపవిత్రముచే, సోమమ్=సోమమును, పునన్తి హి=శోధించుచున్నారు కదా!

తాత్పర్యము : ఇచట శ్రుతి శోధన సాధనమును విధించుచున్నది. పవిత్రముచే సోమమును శోధించుచున్నారు కనుక సోమముగాఁ జేయఁబడుచున్న సురను పవిత్రముచే శోధించవలెను. దశాపవిత్రముచే సోమమును శోధించుట ప్రసిద్ధము.

10. మంత్రము : వారేణ శశ్వతా తనేత్యాహ। వారేణ హి సోమం పునన్తి ।

అర్థము : ''వారేణ శశ్వతా తనా'' ఇతి ఆహ='శాశ్వతము, విస్తృతమునైన వాలజన్య పవిత్రముచే శోధించవలెనని' ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. వారేణ=వాలజన్యపవిత్రముచే, సోమమ్=సోమమును, పునన్తి హి=శోధించుచున్నారు కదా!

తాత్పర్యము : ఇచట శ్రుతి సోమసామ్యమునకై వాలస్వీకారమని తెలియఁజేయుచున్నది. గొఱ్ఱెయొక్క తోఁకయందలి లోమములతో నొప్పున్నమును, శాశ్వతమును, విస్తృతమునైన దశాపవిత్రముచే సురను శోధించవలెనని ముఖ్యబ్రాహ్మణము చెప్పినది. వాలజన్య పవిత్రముచే సోమశోధనమును సోమప్రకరణమున సూత్రకారుఁడు ఈ విధముగ వివరించెను. ''శుక్లామూర్ణాస్తుకాం యజమానః ప్రయచ్ఛతి తాం స కాలే దశాపవిత్రస్య నాభిం కురుతే'' 'తెల్లని ఊర్ణాస్తుకను యజమానుఁడు అధ్వర్యున కీయవలెను. ఆ అధ్వర్యుఁడు ఆ ఊర్ణాస్తుకను దశాపవిత్రమునకు నాభిగా చేయవలెను.' కనుకనే వాలముచే సోమమును శోధించుచున్నారు కదా! అని యీ శ్రుతి చెప్పినది.

11. మంత్రము : వాయుఃపూతఃపవిత్రేణేతి నైతయా పునీయాత్ । వ్యృద్ధా హ్యేషా । అతిపవితస్యైతయా పునీయాత్ ।

అర్థము : ''వాయుఃపూతఃపవిత్రేణ ప్రత్యఙ్ సోమో అతిద్రుతః'' ఇతి ఏతయా న పునీయాత్='ఓ యింద్రా! ఈ పవిత్రముచే పునీతమైన సోమము వాయువువలె శీఘ్రగామియు, అధ్వర్తియునై పాత్రాభిముఖ మగుచు అంతటను శీఘ్రముగ ద్రుతమైనది' అను ఈ ఋక్కుచే శోధించరాదు. ఏషా=ఈ ఋక్కు వ్యృద్ధా హి=సమృద్ధి హీన మైనది కదా! అతిపవితస్య=జీర్ణసోముఁడైన సోమపీథికి, ఏతయా=ఈ ''వాయుఃపూతః'' అను ఋక్కుచే, పునీయాత్=శోధించవలెను.

తాత్పర్యము : ''వాయుఃపూతఃపవిత్రేణ'' అను ఋక్కు యొక్క ప్రయోగమును పురుష భేదముచే ఈ శ్రుతి వ్యవస్థ చేయుచున్నది. సోమవామి, జీర్ణసోముఁడు (అతిపవితుఁడు) అను భేదముచే సోమపీథి (యజ్ఞమునందు సోమపానము చేయువాఁడు) రెండు విధములుగ ఉన్నాఁడు. సోమవామికి సోమము బహిర్భాగమున నిర్గత మగును కనుక ''వాయుఃపూతఃపవిత్రేణ ప్రత్యఙ్ సోమో అతిద్రుతః'' అనునట్టి మంత్రపాఠమునందు ప్రత్యఙ్ అను పదముయొక్క అర్థము లేదు కనుక ఆ మంత్రపాఠము సోమవామియందు యుక్త మైనది. ఇక అతిపవితుఁడైన (జీర్ణసోముఁడైన) సోమపీథిని గూర్చి ప్రత్యఙ్ అను పదముయొక్క అర్థము కలదు కనుక ప్రత్యఙ్ పదఘటితమైన ఈ ''వాయుఃపూతఃపవిత్రేణ ప్రత్యఙ్ సోమో అతిద్రుతః'' అను మంత్రపాఠముచే సురను శోధించవలెనని భావము.

12. మంత్రము : కువిదఙ్గేత్యనిరుక్తయా ప్రాజాపత్యయా గృహ్ణాతి (౫) । అనిరుక్తః ప్రజాపతిః । ప్రజాపతేరాప్త్యై ।

అర్థము : కువిదఙ్గేతి అనిరుక్తయా ప్రాజాపత్యయా='కువిదఙ్గ' ఇత్యాదికమైన దేవతా విశేషనామమును పేర్కొనునట్టి ప్రజాపతి సంబంధినియైన ఋక్కుచే, గృహ్ణాతి=అశ్వి, సరస్వతీ, సుత్రామ దేవతాక గ్రహములను గ్రహించవలెను. ప్రజాపతిః=ప్రజాపతి (జగదీశ్వరుఁడు), అనిరుక్తః=మూర్తి రహితుఁడగుటవలన అనిరుక్తుఁడు. ఏతత్=ఈ అశ్వ్యాది దేవతాక గ్రహ గ్రహణము, ప్రజాపతేః=ప్రజాపతియొక్క, ఆప్త్యై =ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి అశ్విన్యాది దేవతాక గ్రహ గ్రహణమును విధించుచున్నది. ''కువిదఙ్గ యవమన్తో యవమ్'' అను ఋక్కును పఠించుచు పైని చెప్పఁబడిన గ్రహములను (పాత్రములను) గ్రహించవలెను. ఈ ఋక్కునందు ప్రస్తుతములైన అశ్వి సరస్వత్యాది నామములు వినిపించుట లేదు. 'అఙ్గ' అను సాధారణ శబ్దము శ్రుతమైనది. అందువలన 'ఈ దేవత' అని విశేష నిరుక్త వర్జితమైనది. ప్రజాపతి (జగదీశ్వరుఁడు) కూడ మూర్తి రహితుఁడగుటవలన అనిరుక్తుఁడు. కనుక నిరుక్త రాహిత్య సామ్యమువలన ఈ ఋక్కు ప్రాజాపత్య మగుచున్నది. ఇట్టి ప్రాజాపత్య ఋక్కును పఠించుచు అశ్వి సరస్వత్యాది దేవతాక గ్రహములను గ్రహించుటవలన యజమానునకు ప్రజాపతి ప్రాప్తి కలుగును.

13. మంత్రము : ఏకయర్చా గృహ్ణాతి । ఏకధైవ యజమానే వీర్యం దధాతి ।

అర్థము : ఏకయా ఋచా=ఒక ఋక్కుచే, గృహ్ణాతి=గ్రహములను గ్రహించవలెను. ఏకధైవ=ఒకటిగానే, యజమానే=యజమానునియందు, వీర్యమ్=సామర్థ్యమును, దధాతి=గ్రహ గ్రహణము చేసిన అధ్వర్యుఁడు స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట గ్రహములు భిన్నములు కనుక ప్రాప్తమైన మంత్రాంతర ప్రసక్తిని వారించుటకై ఈ ఒక ఋక్కుచేతనే గ్రహములను గ్రహించవలెనని యీ శ్రుతి విధించుచున్నది. శేషము స్పష్టము.

14. మంత్రము : అశ్వినం ధూమ్రమాలభతే । అశ్వినౌ వై దేవానాం భిషజౌ । తాభ్యామేవాస్మై । భేషజం కరోతి । సారస్వతం మేషమ్ ।

వాగ్వై సరస్వతీ । వాచైవైనం భిషజ్యతి । ఐన్ద్రమృషభగ్ం సేన్ద్రత్వాయ (౬) ।

అక్ష్యోర్లోమాని హిరణ్యం వసతి గృహ్ణాతి భిషజ్యత్యేకం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాణ్డే అష్టమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

అర్థము : అశ్వినం ధూమ్రమా లభతే=అశ్వి దేవతాకమైన మలినమైన తెల్లని వర్ణము (ధూమ్ర వర్ణము) కల పశువును ఆలంభనము చేయవలెను. (అని ముఖ్య బ్రాహ్మణము విధించినది.) అశ్వినౌ వై =అశ్వినీ దేవతలే, దేవానామ్=దేవతలకు, భిషజౌ =వైద్యులు. అతఃఈ కారణమువలన, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, తాభ్యామేవ=ఆ అశ్వి దేవతలచేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, భేషజమ్=వైద్యమును, కరోతి=చేయుచున్నవాఁ డగుచున్నాఁడు. సారస్వతం మేషమ్=సరస్వతీ దేవతాకమైన గొఱ్ఱెను, ఆలభతే. వాక్ వై =వాక్కే, సరస్వతీ=సరస్వతి. వాచైవ=వాక్కుచేతనే, ఏనమ్=ఈ యజమానుని, భిషజ్యతి=చికిత్సితుని చేయుచున్నవాఁ డగుచున్నాఁడు. ఐన్ద్రమ్ ఋషభమ్ ఆలభతే=ఇంద్ర దేవతాకమైన ఎద్దును ఆలంభనము చేయవలెను. ఏతత్=ఈ ఋషభాలంభనము, సేన్ద్రత్వాయ=ఇంద్రత్వముతో కూడియుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణము అశ్వి సరస్వత్యాది దేవతాకపశ్వాలంభనము విధించినది. ఈ శ్రుతి ఆ అశ్వి సరస్వత్యాది దేవతలను ప్రశంసించినది. యజ్ఞకర్తకు ప్రతినిధిగా అధ్వర్యుఁడు పశ్వాలంభనము చేయును కనుక అధ్వర్యుఁడు యజమానునకు భేషజాదులను చేయుచున్నవాఁ డగుచున్నాఁడని వ్రాయఁబడినది.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే అష్టమ ప్రపాఠకే

షష్ఠోఽనువాకః

1. మంత్రము : యత్రైమ యూపేష్వంభేత । బహిర్ధాస్మాదిన్ద్రియం వీర్యం దధ్యాత్ । భ్రాతృవ్యమస్మై జనయేత్ । ఏకయూప ఆలభతే ।

ఏకధైవాస్మిన్నిన్ద్రియం వీర్యం దధాతి । నాస్మై భ్రాతృవ్యం జనయతి ।

వేదార్థదీపిక

అవతారిక: ముఖ్యబ్రాహ్మణోక్తములైన సౌత్రామణీ మంత్రములందు విహితములైన పశు హవిరాదులకు సంబంధించిన ప్రశంస పంచమానువాకమునందు చేయఁబడినది. మఱికొన్ని విధులు కూడ చెప్పఁబడినవి. ఈ షష్ఠానువాకమునందు తత్సంబంధమైన ప్రశంస మఱికొన్నివిధులను చెప్పఁబడుచున్నవి.

అర్థము : త్రిషు యూపేషు=మూఁడు యూపములందు, ఆలభేత యత్=పూర్వోక్తములైన ధూమ్రమేష ఋషభముల నాలంభనము చేయుచో, అస్మాత్=ఈ యజమాన శరీరమునుండి, బహిర్ధా=బహిర్దేశమందు (వెలుపల), ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, దధ్యాత్=ఉంచినవాఁ డగును.అస్మై=ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, జనయేత్=పుట్టించును. ఏకయూపే=ఒక యూపమునందు, ఆలభతే=ఆ పశుత్రయమును ఆలంభనము చేయవలెను, ఏకధైవ=సంపూర్ణముగానే, అస్మిన్=ఈ యజమానునియందు, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, దధాతి=స్థాపించినవాఁ డగును. అస్మై=ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, న జనయతి=పుట్టించఁడు.

తాత్పర్యము : పశుభేదముచే ప్రసక్తమైన యూపభేదమును తొలఁగించి యూపైక్యమును ఈ శ్రుతి విధించుచున్నది. పూర్వము విహితమైన ధూమ్రాది పశుత్రయాలంభనమును అధ్వర్యుఁడు మూఁడు యూపములందు చేయుచో అతఁడు ఈ యజమాన శరీరమునుండి బహిర్దేశమునందు ఇంద్రియ సామర్థ్యమును ఉంచిన (స్థాపించిన) వాఁ డగును. మఱియు ఈ యజమానునకు శత్రువును పుట్టించును. కనుక ఒకయూపమునందు పశుత్రయము నాలంభనము చేయవలెను. ఆ విధముగ ఆలంభనము చేసిన అధ్వర్యుఁడు ఈ యజమాన శరీరమునుండి బహిర్దేశమందు ఇంద్రియ సామర్థ్యమును స్థాపించువాఁడు కాఁడు (స్థాపించఁడు). ఈ యజమానునకై శత్రువును పుట్టించఁడు.

2. మంత్రము : నైతేషాం పశూనాం పురోడాశా భవన్తి । గ్రహపురోడాశా హ్యేతే ।

అర్థము : పురోడాశాః=పురోడాశములు, ఏతేషాం పశూనామ్=ఈ పశువులకు సంబంధించినవి, న=కావు. ఏతే=ఇవి, గ్రహపురోడాశాః హి=గ్రహపురోడాశములు కదా!

తాత్పర్యము : ప్రకృతియందు 'యద్దేవత్యాః పశవస్తద్దేవత్యాః పురోడాశాః' అని చెప్పఁబడుటవలన ఇచట గూడ అది ప్రాప్తించుచుండఁగా ఈ శ్రుతి నిషేధించుచున్నది. గ్రహములే యిచట పురోడాశ స్థానీయములు. శేషము స్పష్టము.

3. మంత్రము : యువగ్ం సురామ మశ్వినేతి సర్వదేవత్యే యాజ్యానువాక్యే భవతః । సర్వా ఏవ దేవతాః ప్రీణాతి (౧) ।

అర్థము : ''యువగ్ం సురామ మశ్వినా'' ఇతి=(1)'యువగ్ం సురామ మశ్వినా', (2)''పుత్రమివ పితరా వశ్వినోభా । ఇన్ద్రావతం కర్మణా'' అనునట్టి, సర్వదేవత్యే=సర్వదేవత్యములైన, యాజ్యానువాక్యే=యాజ్యా పురోనువాక్యలు, భవతః=పూర్వోక్తములైన మూఁడు గ్రహములకు కావలెను. తదా=అప్పుడు, యజమానః=యజమానుఁడు, సర్వాః దేవతాః ఏవ=సర్వదేవతలనే, ప్రీణాతి=సంతోషఱుచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వోక్తములైన సర్వగ్రహములకు యాజ్యా పురోనువాక్యలను విధించుచున్నది. ''యువగ్ం సురామమశ్వినా'' ఇత్యాది ఋక్కు పురోనువాక్య. ''పుత్రమివ పితరా వశ్వినోభా. ఇన్ద్రావతం కర్మణా'' ఇత్యాది ఋక్కు యాజ్య. ఇందు మొదటి ఋక్కునందు అశ్వి శబ్దము శ్రుత మైనది. అవిధముగ రెండవ ఋక్కునందు ఇంద్ర శబ్దము కూడ శ్రుత మైనది. ఈ ద్వితీయ ఋక్కునందలి అంత్యపాదమున ''సరస్వతి త్వా'' అని సరస్వతి శబ్దము కూడ శ్రుత మైనది. ఈ ఋక్కులందు (యాజ్యానువాక్యలందు) ప్రకృత సర్వదేవతలు ప్రతీయమాను లగుటవలన ఈ యాజ్యానువాక్యలు సర్వదేవత్యము లగుచున్నవి. పూర్వోక్తములైన మూఁడు గ్రహములకు ఈ సర్వదేవత్యములైన యాజ్యానువాక్యలు ఉండవలెను. అప్పుడు యజమానుఁడు ప్రకృతస్థులైన సర్వదేవతలను సంతోషఱుచినవాఁ డగుచున్నాఁడు. (ఈ రెండు ఋక్కులు తైత్తిరీయ బ్రాహ్మణమునందలి ప్రథమకాండములోని చతుర్థ ప్రపాఠక గత ద్వితీయానువాకమునందు వ్యాఖ్యానించఁబడినవి.)

4. మంత్రము : బ్రాహ్మణం పరిక్రీణీయా దుచ్ఛేషణస్య పాతామ్ । బ్రాహ్మణో హ్యహుత్యా ఉచ్ఛేషణస్య పాతా ।

అర్థము : ఉచ్ఛేషణస్య=హుతమైన సురయొక్క శేషమును, (కర్మణి షష్ఠీ.) పాతామ్=త్రాగునట్టి, బ్రాహ్మణమ్=బ్రాహ్మణుని, పరిక్రీణీయాత్=అంతటను క్రయము చేయవలెను. బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, అహుత్యాః ఉచ్ఛేషణస్య=ఆహుతియొక్క శేషభాగమును, పాతా హి=త్రాగువాఁడు కదా!

తాత్పర్యము : ఇచట శ్రుతి బ్రాహ్మణ క్రయమును విధించినది. శేషము స్పష్టము.

5. మంత్రము : యది బ్రాహ్మణం న విన్దేత్ । వల్మీకవపాయా మవనయేత్ । సైవ తతః ప్రాయశ్చిత్తిః ।

అర్థము : బ్రాహ్మణమ్=బ్రాహ్మణుని, న విన్దేత్ యది=పొందనిచో, వల్మీకవపాయామ్=పుట్టయొక్క రంధ్రమునందు, అవనయేత్=పూర్వోక్తమైన సురాహుతి శేషమును పడఁద్రోయవలెను (పోయవలెను). సైవ=ఆ అవనయన క్రియయే, తతః=ఆ బ్రాహ్మణ పానాభావ వైకల్యమునందు, ప్రాయశ్చిత్తిః=ప్రాయశ్చిత్తి.

తాత్పర్యము : పూర్వవిధియందే అనుకల్పమును ఈ శ్రుతి విధించుచున్నది. సురాహుతిశేషమును త్రాగునట్టి బ్రాహ్మణుఁడు లభించనిచో ఆ ఆహుతి (సురా) శేషమును పుట్టయొక్క రంధ్రమునందు పోయవలెను. ఆ బ్రాహ్మణ పానాభావ వైకల్యమునందు ఆ అవనయన క్రియయే ప్రాయశ్చిత్తి.

6. మంత్రము : యద్వై సౌత్రామణ్యై వ్యృద్ధమ్ । తదస్యై సమృద్ధమ్ । నానా దేవత్యాः పశవశ్చ పురోడాశాశ్చ భవన్తి సమృద్ధ్యై ।

అర్థము : యదేవ=ఏ భిన్నదేవత్యత్వమే, వ్యృద్ధమ్=కర్మాంతరమందు సమృద్ధి హీనము, భవతి=అగుచున్నదో, తత్=ఆ భిన్నదేవత్యత్వము, అస్యై సౌత్రామణ్యై=ఈ సౌత్రామణియందు, (సప్తమ్యర్థే చతుర్థీ) సమృద్ధమ్=సమృద్ధముగ, సంపద్యతే=సంపన్న మగుచున్నది. (తస్మాత్=ఆ కారణమువలన, అత్ర=ఈ సౌత్రామణియందు, సమృద్ధ్యై=సమృద్ధి కొఱకు, పశవశ్చ=పశువులును, పురోడాశాశ్చ=పురోడాశములును, నానాదేవత్యాः=అనేక దేవత్యములు, భవన్తి=అగుచున్నవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి సౌత్రామణియందలి పశువులకును, పురోడాశములకును గల విలక్షణ దేవత్యత్వమును ప్రశంసించుచున్నది. కర్మాంతరమునందు పశువునకు, పురోడాశమునకును వీఱుదేవత్యత్వ విధానమువలన భిన్నదేవత్యత్వము సమృద్ధి హీన మగుచున్నది. కర్మాంతరమందు సమృద్ధిహీనమైన ఏ భిన్నదేవత్యత్వము సౌత్రామణియందు చేయఁబడుచున్నదో, ఆ భిన్నదేవత్యత్వము ఈ సౌత్రామణియందు వాచనిక మగుటవలన సమృద్ధముగ సంపన్న మగుచున్నది. అందువలన ఇచట సమృద్ధికై పశువులు, పురోడాశములును భిన్నదేవత్యము లగుచున్నవి.

7. మంత్రము : ఐన్ద్రఃపశూనా ముత్తమో భవతి ।ఐన్ద్రఃపురోడాశానాం ప్రథమః (౨) । ఇన్ద్రియే ఏవాస్మై సమీచీ దధాతి ।

అర్థము : ఐన్ద్రః=ఇంద్ర దేవతాక పశువు, పశూనామ్=పశువిధులలో, ఉత్తమః=చివరిది. ఐన్ద్రః=ఇంద్ర దేవతాక పురోడాశము, పురోడాశానామ్=పురోడాశ విధులలో, ప్రథమః=మొదటిది. అతః=ఈ కారణమువలన, వీతత్=ఈ పశుపురోడాశముల ఇంద్రియములను కూడ, సమీచీ=సమీచీనములనుగా, దధాతి=వ్యవస్థాపించిన దగుచున్నది.

తాత్పర్యము : శ్రుతి పాశమునందు ఉపాత్తములైన పశుపురోడాశములయొక్క నైరంతర్యమును ఈ శ్రుతి ప్రశంసించుచున్నది. ''అశ్వినం ధూమ్రమా లభతే సారస్వతం మేష మైన్ద్రమృషభమ్'' అనునది పశువిధాయక మంత్రము. ఈ మంత్రాంతరమున ''ఐన్ద్ర మృషభమ్'' అని ఇంద్ర దేవతాకమైన ఋషభము ఉపాత్త మైనది. వీతదనంతరము ''ఐన్ద్ర మేకాదశకపాలం నిర్వపతి సావిత్రం ద్వాదశకపాలం వారుణం దశకపాలమ్'' అను పురోడాశ విధాయక మంత్రపాఠయొక్క అదియందు ఇంద్ర దేవతాక పురోడాశము ప్రథమమున ఉపాత్త మైనది. కనుక ఈ పశు పురోడాశముల నైరంతర్యమువలన ఈ ఇంద్రియములు కూడ బాగుగ వ్యవస్థాపితము లగుచున్నవి.

8. మంత్రము : పురస్తా దనూయాజానాం పురోడాశైః ప్రచరతి ।పశవో వై పురోడాశాః ।పశూనేవావరున్ధే ।

అర్థము : అనూయాజానామ్=అనూయాజములకు, పురస్తాత్=ముందు (పూర్వము) పురోడాశైః ప్రచరతి=పురోడాశానుష్ఠానము చేయవలెను. పశవఃవై=పశువులే, పురోడాశాః=పురోడాశములు. అనేన=ఈ యనుష్ఠానముచేత, అసౌ=ఈ యజమానుఁడు, పశూనేవ=పశువులనే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ప్రకృతి యాగమందు అంగయాగము కంటె పూర్వము పశు పురోడాశానుష్ఠానము విహిత మైనది. ఇచట అంగయాగానంతరము తదీయములైన అనూయాజములకంటె పూర్వము పశు పురోడాశానుష్ఠానమును ఈ శ్రుతి విధించుచున్నది. తాత్పర్యము స్పష్టము.

9. మంత్రము : ఐన్ద్ర మేకాదశకపాలం నిర్వపతి ।ఇన్ద్రియ మేవావరున్ధే ।సావిత్రం ద్వాదశ కపాలం ప్రసూత్యై ।వారుణం దశకపాలమ్। అన్తత ఏవ వరుణ మవయజతే ।

అర్థము : ఐన్ద్రమ్ ఏకాదశకపాలం నిర్వపతి=ఇంద్ర దేవతాకమైన ఏకాదశకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. (అనేన=ఈ ఇంద్ర దేవతాక పురోడాశ నిర్వాపముచే, యజమానఃయజమానుఁడు,) ఇన్ద్రియమేవ=ఇంద్రియ సామర్థ్యమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు. సావిత్రం ద్వాదశకపాలం నిర్వపతి=సవిత్ర దేవతాకమైన ద్వాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. అయమ్=ఈ సవిత్రదేవతాక పురోడాశ నిర్వాపము, ప్రసూత్యై=సవిత్ర ప్రేరణకై, భవతి=అగుచున్నది. వారుణం దశకపాలం నిర్వపతి=వరుణ దేవతాకమైన దశకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. అనేన=ఈ పురోడాశ నిర్వాపముచే, యజమానఃయజమానుఁడు, వరుణమ్=వరుణుని, అన్తతఃఏవ=బహిఃప్రదేశమునందే, అవయజతే=తొలఁగించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ముఖ్యబ్రాహ్మణమునందు చెప్పఁబడిన ఇంద్రాది దేవతాక పురోడాశ నిర్వాప విధులను అనువదించుచు ఈ శ్రుతి ఆ పురోడాశ దేవతలను ప్రశంసించినది. శేషము స్పష్టము.

10. మంత్రము : వడవా దక్షిణా (౩)।ఉత వా ఏషా ఽశ్వగ్ం సూతే ।ఉతాశ్వతరమ్ ।ఉత సోమ ఉత సురా।యత్సౌత్రామణీ సమృద్ధ్యై ।

అర్థము : వడవా=అఁడు గుఱ్ఱము, దక్షిణా=సౌత్రామణి యాగమునందు దక్షిణ. ఏషా=ఈ అఁడుగుఱ్ఱము, అశ్వం వా, ఉత అశ్వతరం వా సూతే=అశ్వమును కాని, అశ్వతరమును కాని, ఉభయమును కాని ప్రసవించుచున్నది. సౌత్రామణీ

యత్=సౌత్రామణి యేది కలదో, ఏషా=ఇది, ఉత సోమఃఉత సురా=సోమము, సురయు అని ఉభయరూపము, భవతి=అగుచున్నది. సమృద్ధ్యై భవతి=ఈ వడవా దక్షిణ సమృద్ధికొఱకు అగుచున్నది.

తాత్పర్యము : ఈ శ్రుతి వడవను, సౌత్రామణికిని సామ్యముచే దక్షిణను ప్రశంసించుచున్నది. వడవ అశ్వమును, అశ్వతరమును ఉభయమును ప్రసవించుచున్నది. సౌత్రామణి కూడ ఆ వడవవలె సోమము, సుర అని ఉభయ రూప యగుచున్నది. ''స్వాద్వీం త్వా స్వాదునా'' ఇత్యాది మంత్రముచే సురను సోమముతో మిశ్రణము చేయవలెనని చెప్పుటచే సౌత్రామణి ఉభయాత్మక మగుచున్నది. అశ్వతరము=అశ్వ గర్దభ జాతిద్వయ సంగమమువలన పుట్టిన పశువు.

11. మంత్రము : బార్హస్పత్యం పశుం చతుర్థమతిపవితస్యా ఽఽలభతే।బ్రహ్మ వై దేవానాం బృహస్పతిః ।బ్రహ్మణైవ యజ్ఞస్య వ్యృద్ధమపి భవతి।

అర్థము : అతిపవితస్య=అతిపవితుఁడను సోమపీఠికి, బార్హస్పత్యమ్=బృహస్పతి దేవతాకమైన, చతుర్థం పశుమ్=నాల్గవ పశువును, ఆలభతే=ఆలంభనము చేయవలెను. బృహస్పతిఃబృహస్పతి, దేవానామ్=దేవతలలో, బ్రహ్మ వై=బ్రహ్మయే. అయమ్=ఈ అధ్వర్యుఁడు, బ్రహ్మణైవ=బ్రహ్మచేతనే, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, వ్యృద్ధమ్=వికలాంగమును, అపిభవతి=సమృద్ధమునుగాఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము : రెండు విధములుగా ఉన్న సోమపీఠులలో సోమవామికి చెప్పఁబడిన పశువులు మూఁడే. అతిపవితుఁడను సోమపీఠికి మాత్రము పోషమును ఈ శ్రుతి విధించుచున్నది. అతిపవితుఁడను సోమపీఠికి బృహస్పతి దేవతాకమైన నాల్గవ పశువు నాలంభనము చేయవలెను. బృహస్పతి దేవతలలో బ్రహ్మయే. కనుక ఈ బార్హస్పత్యమైన చతుర్థ పశువు నాలంభనము చేసిన అధ్వర్యుఁడు యజ్ఞముయొక్క వికలాంగమును బ్రహ్మచేతనే సమృద్ధముగాఁ జేసినవాఁ డగును.

12. మంత్రము : పురోడాశవానేష పశుర్భవతి ।న హ్యేతస్య గ్రహం గృహ్ణన్తి ।

అర్థము : ఏషఃపశుఃచతుర్థమైన ఈ బార్హస్పత్య పశువు, పురోడాశవాన్=పురోడాశము కలది, భవతి=అగుచున్నది. ఏతస్య=ఈ చతుర్థ పశువునకు, గ్రహమ్=గ్రహమును, న గృహ్ణన్తి హి=గ్రహించుట లేదు కదా!

తాత్పర్యము : పూర్వపశువులవలె సమాన దేవత్య పురోడాశాభావ ప్రయుక్తిరాఁగా, ప్రకృతివలె అటువంటి పురోడాశమునకు ప్రతిప్రసవమును ఈ శ్రుతి విధించుచున్నది. పూర్వపశువులకు సమాన దేవత్యములైన గ్రహములే పురోడాశ స్థానీయములని పూర్వము రెండవ మంత్రమున చెప్పఁబడినది. ఇచట మాత్రము గ్రహము లేదు కనుక పురోడాశము చేయఁదగినది.

13. మంత్రము : సోమప్రతీకాఃపితరస్తృప్తాఇతి శతాయ్వాయాగ్ం సమవనయతి (౪) ।శతాయుఃపురుషఃశతేన్ద్రియఃఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి ।

అర్థము : ''సోమప్రతీకాఃపితరస్తృప్తత'' ఇతి='సోమప్రభృతి పితృదేవతలు తృప్తి నొందుదురు గాక' అను మంత్రముచే, శతాయ్వాయామ్=శతచ్ఛిద్రములు కల స్థాలియందు, సమవనయతి=హుతమైన సురయొక్క శేషమును ఉంచవలెను. పురుషఃపురుషుఁడు, శతాయుఃనూఱు సంవత్సరముల ఆయువు కలవాఁడు. శతేన్ద్రియఃశతేంద్రియుఁడు. ఆయుష్యేవ, శతేన్ద్రియే, ప్రతితిష్ఠతి. (ఇది వ్యాఖ్యాతము.)

తాత్పర్యము : ''సోమప్రతీకాఃపితరస్తృప్తత'' అను మంత్రమును పఠించుచు హుతము కాఁగా మిగిలిన సురను నూఱు ఛిద్రములు కల స్థాలియందు ఉంచవలెను. పురుషుఁడు శతాయువు, శతేంద్రియుఁడును. శతాభిన్న యైన స్థాలి నూఱు ఛిద్రములు కలది. కనుక శతసంఖ్యా సామ్యమువలన యజమానుఁడు శతాయువునందు ప్రతిష్ఠితుఁ డగును.

14. మంత్రము : దక్షిణేకగ్నౌ జుహోతి । పాపవస్యసస్య వ్యావృత్యై ।

అర్థము : దక్షిణే అగ్నౌ జుహోతి=పూర్వోక్త సురను దక్షిణాగ్నియందు హోమము చేయవలెను. ఏషః=దక్షిణాగ్నియందు చేయఁబడిన హోమము, పాపవస్యసస్య=పాపముచే లభించిన ధనవత్తరత్వముయొక్క, వ్యావృత్యై =వ్యావృత్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : దక్షిణాగ్నికి ఉపరిభాగమున శతాతృణ్ణను బంధించవలెనని సూత్రకారుఁడు చెప్పియుండెను. ఈ శ్రుతి ఆ బంధనమును విధించుచున్నది. పాపవస్యస మనఁగా పాపముచే ధనవత్తరత్వము. నిషిద్ధమైన సురను స్వకీయ ద్రవ్యముగా సంపాదించుచున్న పురుషుఁడు పాపాచరణముచే ధనవత్తరుఁ డగును. అట్టి ధనవత్తరత్వముయొక్క నివృత్తి చేయవలెను. సోమాజ్యాదికమువలె ఆహవనీయమందే ఆ సురాహోమము జరుగుచో వ్యావృత్తి కలుగదు. అందువలన దక్షిణాగ్నియందు హోమము చేయవలెను.

15. మంత్రము : హిరణ్య మన్తరా ధారయతి । పూతామేవైనం జుహోతి ।

అర్థము : అన్తరా=దక్షిణాగ్ని సురలకు మధ్యమున, హిరణ్యమ్=బంగారమును, ధారయతి=స్థాపింపఁజేయవలెను. ఏనమ్=ఈ సురను, పూతామేవ=పవిత్రీకరింపఁబడినదాననిగానే, జుహోతి=హోమము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి శతాతృణ్ణయందు హిరణ్య స్థాపనమును విధించుచున్నది. శతాతృణ్ణయందు దక్షిణాగ్ని సురలకు మధ్యమున హిరణ్యము నుంచవలెను. ఆ సుర హిరణ్య స్పర్శచే పవిత్ర మగును. కనుక యజమానుఁడు పవిత్రము చేయఁబడినదానినే హోమము చేసినవాఁ డగుచున్నాఁడు.

16. మంత్రము : శతమానం భవతి । శతాయుః పురుషః శతేన్ద్రియః । ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి ।

అర్థము : శతమానం భవతి । శతాయుః పురుషః శతేన్ద్రియః । ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి. ఈ మంత్రము పూర్వము వ్యాఖ్యాతము. ఇచట హిరణ్యముయొక్క పరిమాణము విధించఁబడినది. (బ్రా.కా.1. ప్ర.7. అను.6. 5వ మంత్రవ్యాఖ్యానమును చూడుఁడు)

17. మంత్రము : యత్రైవ శతాతృణ్ణాం ధారయతి (ఞ) । తన్నిదధాతి ప్రతిష్ఠిత్యై ।

అర్థము : యత్రైవ=ఏ దక్షిణాగ్నియందే, శతాతృణ్ణామ్=శతచ్ఛిద్రయగు స్థాలిని, ధారయతి=ధరింపఁజేయుచున్నాఁడో, తత్=ఆ దక్షిణాగ్నియందు, నిదధాతి=శతాతృణ్ణను ఉంచవలెను. ఏతత్=ఈ స్థాపనము, ప్రతిష్ఠిత్యై భవతి=ప్రతిష్ఠకొఱకు అగుచున్నది.

తాత్పర్యము : సురాహోమ సమయమును శతాతృణ్ణను ఏ దక్షిణాగ్నియందు ధరింపఁజేసెనో, ఆ దక్షిణాగ్నియందే శతాతృణ్ణను స్థాపించవలెను. ఈ స్థాపనము ప్రతిష్ఠకొఱకగుచున్నది. ఇచట శ్రుతి దక్షిణాగ్నియందు శతాతృణ్ణా స్థాపనమును విధించినది.

18. మంత్రము : పిత్ర్యాన్వా ఏతస్యేన్ద్రియం వీర్యం గచ్ఛతి । యగ్ం సోమో అతిపవతే । పితృణాం యాజ్యానువాక్యాభి రుపతిష్ఠతే ।
యదేవాస్య పిత్ర్యాన్ద్రియం వీర్యం గచ్ఛతి । తదేవావరున్ధే ।

అర్థము : యమ్=ఏ యజమానుని, సోమః=సోమము, అతిపవతే =అతిశయముగ శోధించుచున్నదో, ఏతస్య=ఈ యజమానునియొక్క, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యము, పిత్ర్యాన్ వై=పితృదేవతలనే, గచ్ఛతి=పొందుచున్నది.

పితృణామ్=పితృదేవతలను, (కర్మణిషష్ఠీ) యాజ్యానువాక్యాభిః=యాజ్యాపురోనువాక్యలచేత, ఉపతిష్ఠతే=సేవించవలెను (ప్రార్థించవలెను). అస్య=ఈ యజమానునియొక్క, యత్ ఇన్ద్రియం వీర్యమేవ=ఏ ఇంద్రియ సామర్థ్యమో, పిత్ర్యాన్ =పితృదేవతలను, గచ్ఛతి=పొందుచున్నదో, తదేవ=ఆ ఇంద్రియ సామర్థ్యమునే, అయమ్=ఈ యజమానుఁడు, గచ్ఛతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ''త్వగ్ం సోమ ప్రచరితః'' ఇత్యాదులచే ఉపస్థానమును విధించుచున్నది. సోమము అతిశయముగ శోధనము చేసిన యజమానునియొక్క ఇంద్రియ సామర్థ్యము అతనియొక్క పితృదేవతలను పొందును. అందువలన యజమానుఁడు యాజ్యాపురోనువాక్యలచే సేవించవలెను. పితృదేవతలను పొందిన ఆ ఇంద్రియ సామర్థ్యమునే యాజ్యాపురోనువాక్యలచే పితృదేవతలను సేవించిన యజమానుఁడు మఱల పొందును.

19. తిస్రభి రుపతిష్ఠతే । తృతీయే వా ఇతో లోకే పితరః । తానేవ ప్రీణాతి ।

అర్థము : తిస్రభిః=మూఁడు యాజ్యా పురోనువాక్య ఋక్కులచే, ఉపతిష్ఠతే =పితృదేవతలను సేవించవలెను. ఇతః=ఈ భూలోకమునుండి, తృతీయే లోకే వై=మూఁడవ లోకమునందే, పితరః=పితృదేవతలు, సన్తి=ఉండుచున్నారు. తానేవ=ఆ పితృదేవతలనే, ప్రీణాతి=సంతోష పఱచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి యాజ్యాపురోనువాక్య ఋక్కులసంఖ్యను విధించుచున్నది. మూఁడు యాజ్యాపురోనువాక్య ఋక్కులచే సేవించవలెను. ఈ లోకమునుండి వరుసలో మూఁడవదియైన లోకమునందే పితృదేవతలు ఉండుచున్నారు. కనుక ఆ పితృదేవతలనే సంతోషపఱచినవాఁ డగును.

20. మంత్రము : అథో త్రీణి వై యజ్ఞస్యేన్ద్రియాణి । అధ్వర్యుర్హోతా బ్రహ్మా । త ఉపతిష్ఠన్తే । యానేవ యజ్ఞస్యేన్ద్రియాణి । తైరేవాస్మై
భేషజం కరోతి (ఒ) ।

ప్రీణాతి ప్రథమో దక్షిణా సమవనయతి ధారయతీన్ద్రియాణి చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే అష్టమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

అర్థము : అథో=మఱియు, యజ్ఞస్య=యజ్ఞమునకు, త్రీణి వై=మూఁడే, ఇన్ద్రియాణి=ఇంద్రియములు. అధ్వర్యుః, హోతా, బ్రహ్మా=అధ్వర్యుఁడు, హోత, బ్రహ్మ అనువారు, తాని భవన్తి=ఆ ఇంద్రియము లగుచున్నారు. తే=ఆ అధ్వర్యు హోతృ బ్రహ్మలు, ఉపతిష్ఠన్తే=సేవించవలెను. యజ్ఞస్య=యజ్ఞమునకు, యాన్యేవ=ఏ అధ్వర్యు హోతృ బ్రహ్మలే, ఇన్ద్రియాణి=ఇంద్రియ స్థానీయములో, తైరేవ=ఆ అధ్వర్వ్యాదులచేతనే, అస్మై=ఈ యజ్ఞముకొఱకు, యజమానుఁడు, భేషజమ్=చికిత్సను, కరోతి=చేయుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఉపస్థాతలను విధించుచున్నది. యజ్ఞమునకు అధ్వర్యు, హోతృ, బ్రహ్మలు ఇంద్రియములవలె వ్యవహార నిర్వాహకులగుటవలన ఇంద్రియ స్థానీయులు. యజమానునకు ప్రతినిధులుగా ఆ అధ్వర్యు హోతృబ్రహ్మలు ఉపస్థానము చేయవలెను. వారు యజ్ఞములకు ఇంద్రియ స్థానీయులు కనుక వారిచేతనే యజమానుఁడు ఈ యజ్ఞమునకు భేషజమును చేయుచున్నాఁడు.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే అష్టమ ప్రపాఠకే

సప్తమోఽనువాకః

1. మంత్రము : అగ్నిష్టోమమగ్ర ఆహరతి। యజ్ఞముఖం వా అగ్నిష్టోమః। యజ్ఞముఖమేవా ऽऽరభ్య సవమాక్రమతే।

వేదార్థదీపిక

అవతారిక: ఇంతవఱకు అనుబ్రాహ్మణముచే మంత్రకాండోక్తములైన ప్రధానకర్మవిధులు, తన్మంత్రములును వ్యాఖ్యానించఁబడినవి. ఇఁక అనుబ్రాహ్మణోక్తముచేత వ్యాఖ్యానింపఁదగిన మంత్రకాండ నిరపేక్షమైన రాజసూయ ప్రయోగము చెప్పఁబడుచున్నది.

అర్థము : అగ్రే=ప్రథమమున, అగ్నిష్టోమమ్=అగ్నిష్టోమ యాగమును, ఆహరతి=అనుష్ఠించవలెను (ఆరంభించవలెను). అగ్నిష్టోమః=అగ్నిష్టోమము, యజ్ఞముఖం వై=యజ్ఞముఖమే. యజ్ఞముఖమేవ=యజ్ఞముఖమైన అగ్నిష్టోమమునే, ఆరభ్య=ఆరంభించి, సవమ్=అభిషేక యుక్తమైన రాజసూయమును, ఆక్రమతే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ శ్రుతి ఆరంభకాలమున చేయఁదగిన పవిత్ర నామకమైన సోమయాగమును విధించుచున్నది. సర్వసోమయాగములకు ప్రకృతి యగుటచే అగ్నిష్టోమము యజ్ఞముఖ మగుచున్నది. కనుక రాజసూయ కర్త ప్రథమమున అగ్నిష్టోమమును ఆరంభించవలెను. అగ్నిష్టోమము యజ్ఞముఖమే కావున ఆ రాజసూయకర్త యజ్ఞముఖమునే ఆరంభించి అభిషేక యుక్తమైన రాజసూయమును పొందును.

2. మంత్రము : అథైషోऽభిషవనీయ శ్చతుస్త్రింశవమానో భవతి। త్రయస్త్రిగ్ంశద్వై దేవతాः। తా ఏవాऽప్నోతి। ప్రజాపతి శ్చతుస్త్రిగ్ంశः। తమేవాऽప్నోతి।

అర్థము : అథ=అగ్నిష్టోమమునకు ఊర్ధ్వమున, అభిషవనీయः=అభిషేక యుక్తమైన రాజసూయము (సవము), చతుస్త్రింశవమానः=చతుస్త్రింశ స్తోమ యుక్త పవమానము కలదియై, భవతి=ఉండవలెను. దేవతాः=దేవతలు, త్రయస్త్రింశత్ వై=ముప్పదిముగ్గురే. తాः ఏవ=ఆ త్రయస్త్రింశద్దేవతలనే, ఆప్నోతి=రాజసూయ కర్త పొందుచున్నాఁడు. ప్రజాపతిः=ప్రజాపతి, చతుస్త్రింశः=ముప్పదినాల్గవవాఁడు. తమేవ=ఆ ప్రజాపతినే, ఆప్నోతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ శ్రుతి అభిషేచనీయమందు చతుస్త్రింశ స్తోమమును విధించుచున్నది. అథ అనఁగా అగ్నిష్టోమమునకుపరిభాగమున అని యర్థము. అగ్నిష్టోమమునకు అభిషేచనీయమునకు మధ్యమున అనుమతాదులును, రత్నహవిఃపర్యంతములునైన యాగములు ఉండుటవలన అగ్నిష్టోమానంతరము అని అర్థము చెప్పరాదు. ప్రకృతియందు ఐహిష్ఠవమాన, మాధ్యందిన పవమానాభ్యవ పవమానములకు క్రమముగ త్రివృత్, పంచదశ, సప్తదశ స్తోమములు విహితములైనవి. ఇచట మాత్రము త్రయస్త్రింశస్తోమ విధాయకమైన బ్రాహ్మణము ఉదాహృత మైనది. అచటనే అవస్థితి విశేషమునే స్తోత్రసంబంధినియైన ఒక ఋక్కును అధికముగ సంపాదించి చతుస్త్రింశస్తోమమును చేయవలెను. ఋక్కుల అవృత్తి విశేషమునే స్తోమము ఏర్పడును. ఆ అవృత్తి విశేషము సామసూత్రమునందు చూడఁదగినది.

''యే దేవా దివ్యేకాదశ స్థ'' అను మంత్రమునందు త్రయస్త్రింశద్దేవతలు చెప్పఁబడిరి. ఆ త్రయస్త్రింశద్దేవతలు శాకల్యబ్రాహ్మణమునందు ఈ విధముగ పేర్కొనఁబడిరి. అష్టవసువులు, ఏకాదశరుద్రులు, ద్వాదశాదిత్యులు కలసి ఏకత్రింశద్దేవత లగుచున్నారు. ఇంద్రుఁడును, ప్రజాపతియుఁ జేరి ముప్పదిముగ్గురు దేవత లగుచున్నారు. వీరు కర్మభుక్కులైన దేవతలు. ప్రజారూపులైన యీ ముప్పదిముగ్గురు దేవతలకు పాలకుఁడైన ప్రజాపతి ముప్పదినాల్గవవాఁడు

(చతుస్త్రింశుఁడు). అభిషేచనీయ కర్మయందు చతుస్త్రింశస్తోమము ననుష్ఠించిన యజమానుఁడు సర్వదేవతలను పొందును.

3. మంత్రము : పగ్ంశర ఏష స్తోమానా మయథాపూర్వమ్। యదీషమాः స్తోమాः (ం)। ఏతావాన్వై యజ్ఞः। యావాన్పవమానాः। అన్తఃక్లేషణం త్వా అన్వత్। యత్పమాः పవమానాः। తేనాసగ్ంశరः। తేన యథాపూర్వమ్।

అర్థము : స్తోమాः విషమాः యత్=స్తోమములు విషమము లగుట యేది కలదో, ఏషः=ఈ వైషమ్యము, స్తోమానామ్=స్తోమములకు, సంశరः భవతి=బాగుగ హింసన మగుచున్నది. అయథాపూర్వమ్=అయథాపూర్వత్వ మనెడి దోషము కూడ, భవతి=అగుచున్నది. పవమానాः యావాన్=ఈ మూఁడు పవమానము లనునది యెంతయో, ఏతావాన్ వై=ఇదియే, యజ్ఞः=ముఖ్య యజ్ఞము. ఆ అన్యత్ కు=ఇతరము సర్వము మాత్రము, అన్తఃక్లేషణమ్=యజ్ఞమునకు దార్ఢ్యమును కలుగఁజేయుటకై, ప్రక్షిప్త మైనది. పవమానాः సమాः యత్=పవమానములు సమము లగుచో, తేన=దానిచే, అసంశరः=హింసన దోషాభావము, భవతి=అగుచున్నది. తేన=దానిచే, యథాపూర్వమ్=యథాపూర్వత్వము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : రెండవ మంత్రమునందలి పవమాన శబ్దముచేత ప్రథమమైన ఐహిష్ఠవమానమే శీఘ్రముగ బుద్ధిగోచర మగుటవలన ఆ ఐహిష్ఠవమానమందే ఈ చతుస్త్రింశత్స్తోమ మనెడి భ్రమను తొలఁగించుటకై యీ శ్రుతి మూఁడు పవమానములందును ఈ చతుస్త్రింశత్స్తోమమును విధించుచున్నది. ఈ ప్రథమమైన ఐహిష్ఠవమానమందే చతుస్త్రింశస్తోమమును చేసి మాధ్యందినార్భవ పవమానములందు చతుస్త్రింశస్తోమమును చేయనిచో వైషమ్యము మేర్పడును. ఈ వైషమ్యము స్తోమములకు బాగుగ హింసన మగును. ద్వితీయ తృతీయ పవమానములందు చోదక ప్రాప్తములైన పంచదశ సప్తదశ స్తోమములు ప్రథమ పవమాన ప్రయుక్త చతుస్త్రింశస్తోమముకంటె న్యూనము లగుటచే హింసయే యగును. మఱియు అయథాపూర్వత్వ మనెడి మఱియొక దోషము కూడ సంభవించును.

స్తోమములు దుష్టము లగుచో, యజ్ఞమునకు నష్టమేమి? అని శంకించరాదు. పవమాన స్తోమ దోషము యజ్ఞభ్రంశమునందు పర్యవసన్న మగును. ఐహిష్ఠవమానాదులైన ఈ మూఁడు పవమానములే ముఖ్యయజ్ఞము. మిగిలిన అంగజాత మంతయు గోడయొక్క దార్ఢ్యమునకై ఉంచఁబడు దృఢకాష్ఠమువంటిది కాని, పాషాణమువంటిది కాని యగును. ఆ అంగజాతము యజ్ఞసంపూర్తికొఱకు చేయఁబడుచున్నది కాని, ముఖ్యస్వరూపము కాదు. ఈ మూఁడు పవమానములకు కూడ చతుస్త్రింశస్తోమమును చేయునెడల పూర్వోక్త దోష ద్వయము సంభవించదు.

4. మంత్రము : ఆత్మనైవాగ్నిష్టోమేనర్ధ్నోతి। ఆత్మనా పుణ్యో భవతి। ప్రజా వా ఉక్థాని। పశవ ఉక్థాని। యదుక్థ్యో భవత్యమసంతత్యై (ం)।

స్తోమాः పశవ ఉక్థాన్యేకం చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే అష్టమ ప్రపాఠకే సప్తమోऽనువాకः ॥ ౭ ॥

అర్థము : అగ్నిష్టోమేన=ద్వాదశశత్ర యుక్తమైన అగ్నిష్టోమభాగముచేత, యజమానः=యజమానుఁడు, ఆత్మనైవ=స్వయముగనే, ఋధ్నోతి=ధనాదులచే సమృద్ధుఁ డగుచున్నాఁడు. ఆత్మనా=స్వయముగ, పుణ్యः భవతి=పవిత్రుఁ డగుచున్నాఁడు.

ఉక్థాని=శత్రుములు, ప్రజాః వై=ప్రజా రూపములే. ఉక్థాని=శత్రుములు, పశవః=పశు రూపములు. ఉక్థ్యః భవతి యత్=పఱ్ఱాదశ స్తోత్రయుక్తమైన ఉక్థ్య రూపమైనచో, అనుసంతత్యై భవతి=ప్రజలందు, పశువులందును సమృద్ధి అనుసంతత మగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి అభిషేచనీయ యాగమునకు ఉక్థ్యసంస్థా రూపత్వమును విధించుచున్నది. అగ్నిష్టోమమునందు ద్వాదశ శత్రుములే కలవు. ఉక్థ్య క్రతువునందు ఆ ద్వాదశ శత్రుములకు ఊర్ధ్వము మూఁడు శత్రుములు కలవు. అట్లు కాఁగా ద్వాదశ శత్రుయుక్తమైన అగ్నిష్టోమముచే యజమానుఁడు స్వయముగనే ధనాదులచే సమృద్ధుఁ డగుచున్నాఁడు. స్వర్గహేతు పుష్టితో కూడినవాఁడు కూడ అగుచున్నాఁడు. అంతకంటె ఉత్తర భావులైన మూఁడు శత్రుములు ప్రజా పశు రూపము లగుటవలన పంచదశ స్తోత్రయుక్తమైన ఉక్థ్య రూపత్వము కలిగినచో ప్రజలయందు పశువులందును సమృద్ధి అనుసంతత మగును.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే అష్టమ ప్రపాఠకే

అష్టమోఽనువాకః

1. మంత్రము : ఉప॑ త్వా జా॒మయో॑ గిర॒ ఇతి॑ ప్ర॒తిప॑ద్యవతి। వాగ్వై వా॒యుః। వా॒చ ఏ॒వైషో కభి॑షేకః। స॒ర్వా॒సా॒మే॒వ ప్ర॒జానా॑గ్ం సూయతే। స॒ర్వా ఏనం॑ ప్ర॒జా రాజే॑తి॒ వద॑న్తి।

అవతారిక: ఈ అష్టమానువాకమునందు రాజసూయ ప్రయోగము వివరించఁబడుచున్నది. అనఁగా కొన్నింటిని ప్రశంసించుట, కొన్నింటిని విధించుట ఈ అనుబ్రాహ్మణమునఁ జేయఁబడుచున్నది.

అర్థము : ''ఉప త్వా జామయో గిరః'' ఇతి='ఉప త్వా జామయో గిరః' అను ఋక్కు, ప్రతిపత్=బహిష్పవమాన స్తోత్ర ప్రారంభమున పఠించఁదగినది. భవతి=అగుచున్నది. వాయుః=వాయువు, వాక్ వై=వాగ్రూపమే. ఏషః అభిషేకః=అభిషేచనీయ కర్మయందలి ఈ అభిషేకము, వాచః ఏవ=వాక్కునకే, భవతి=అగుచున్నది. అయమ్=ఈ రాజసూయ కర్త, సర్వాసాం ప్రజానామేవ (మధ్యే)=సర్వప్రజలయొక్క మధ్యమందే, సూయతే=అభిషేకింపఁబడుచున్నాఁడు. సర్వాః ప్రజాః=సర్వ ప్రజలు. ఏనమ్=ఈ రాజసూయ కర్తను, రాజా ఇతి=రాజని, వదన్తి=చెప్పుచున్నారు (చెప్పుదురు).

తాత్పర్యము : బహిష్పవమాన స్తోత్రముయొక్క ప్రారంభమందు చోదక ప్రాప్తమైన ''ఉపాస్మై గాయతా నరః'' అను ఋక్కును బాధించుటకై ఈ శ్రుతి ఋగంతరమును విధించుచున్నది. బహిష్పవమాన స్తోత్ర ప్రారంభమునందు ''ఉప త్వా జామయో గిరః'' అను ఋక్కును పఠించవలెను. ఈ ఋక్కునందు ''వాయోరనీకే అస్థిరన్'' అని వాయు సమీపమున వాక్కుల స్థితి పఠించఁబడుచున్నది. తోష్టాగ్ని ప్రేరితమైన వాయువునకు కంఠ తాల్వాద్యభిఘాతముచే అక్షర విశేష ముత్పన్న మగుటవలన ఆ వాయువు వాక్స్వరూప మగుచున్నది. అభిషేచనీయకర్మయందు చేయఁబడుచున్న అభిషేకము వాక్కుయొక్క అభిషేకమే. ఎట్లనఁగా సర్వప్రజల మధ్యమందే ఈ రాజసూయ కర్త అభిషేకింపఁబడుచున్నాఁడు. సర్వప్రజలును ఇతనిని 'రాజా' అని చెప్పుచున్నారు (చెప్పుచుందురు).

2. మంత్రము : ఏత॑ము త్యం ద॒శకి॑ప ఇ॒త్యా॑హ॒ అది॑త్యా వై ప్ర॒జాః। ప్ర॒జానా॑ మే॒వైతే॑న సూయతే।

అర్థము : ''ఏతము త్యం దశకిపః'' ఇతి ఆహ='ఏతము త్యం దశకిపః' అను మఱియొక ఋక్కును పఠించవలెను. ప్రజాః=ప్రజలు, అదిత్యాః వై=అదితినుండి పుట్టుటచే అదిత్యులే. ఏతేన=ఈ మంత్రపాఠముచే, ప్రజానామేవ=ప్రజలయొక్క మధ్యమందే, సూయతే=అభిషేకించఁబడుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి మఱియొక ఋక్కును విధించుచున్నది. ''ఏతము త్యం దశకిపః'' అను ఋక్కును బహిష్పవమాన స్తోత్ర పాఠ ప్రారంభమున పఠించవలెను. ఈ ఋక్కునందు ప్రజలు అదితినుండి పుట్టుటవలన ఆదిత్యులే యని వినఁబడుచున్నారు. ఆ మంత్రపాఠముచేత ప్రజల మధ్యమున రాజు అభిషేకించఁబడుచున్నాఁడు.

3. మంత్రము : యన్తి॒ వా ఏ॑తే య॑జ్ఞ॒ముఖా॑త్। యే పం॑భార్యా అక్రన్ (౧)। యదా॑హ॒ పవ॑స్వ॒ వాచో॑ అగ్రి॒య ఇతి। తే॑నై॒వ య॑జ్ఞ॒ముఖా॑ న్న॑యన్తి।

అర్థము : యే=ఏ ఉద్గాతలు, సంభార్యాఃతృచములయొక్క అద్య ఋక్కులను, అక్రన్=చేయుచున్నారో (పఠించుచున్నారో లేక -పఠించిరో), ఏతే=ఈ యుద్గాతలు, యజ్ఞముఖాత్=యజ్ఞముఖమునుండి, యన్తి వై=తప్పక తొలఁగిపోవుచున్నారు. ''పవస్వ వాచో అగ్రియఃʼʼ ఇతి ఆహ యత్=''పవస్వ వాచో అగ్రియఃʼʼ అను ఋక్కును పఠించినచో, లేనైవ=ఆ ఋక్ప్రాతము చేతనే, యజ్ఞముఖాత్=యజ్ఞముఖమునుండి, న యన్తి=తొలగిపోవుట లేదు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఋగంతర పాఠమును విధించుచున్నది. ఉద్గాతలు తృచములయొక్క అద్య ఋక్కులను పఠించినచో వారు యజ్ఞముఖమునుండి తొలఁగిపోవుదురు. కనుక ''పవస్వ వాచో అగ్రియఃʼʼ అను ఋక్కును పఠించవలెను. ఈ ఋక్కునందు 'ఓ సోమఁడా! నీవు అద్యుఁడ వగుచు వాక్కులను శోధించుము' అని చెప్పఁబడుటవలన యజ్ఞముఖమునుండి అపగమనము కలుగదు.

4. మంత్రము : అనుష్టు క్ప్రథమా భవతి। అనుష్టుగుత్తమా। వాగ్వా అనుష్టుక్। వాచైవ ప్రయన్తి। వాచోద్యన్తి। ఉద్యతీ ర్భవన్తి। ఉద్యద్భా అనుష్టుభో రూపమ్। అనుష్టుభో రాజన్యఃʼ (౨)। తస్మాదుద్యతీ ర్భవన్తి।

అర్థము : అనుష్టుక్=అనుష్టుక్ ఛందో యుక్తమైన ఋక్కు, ప్రథమా భవతి=బహిష్పవమాన స్తోత్రపాఠ ప్రారంభమున పఠించఁదగినదై యుండవలెను. అనుష్టుక్=అనుష్టుక్ ఛందో యుక్తమైన ఋక్కు, ఉత్తమా భవతి=బహిష్పవమాన స్తోత్ర పాఠాంతమున పఠించఁదగినదియై ఁడవలెను. అనుష్టుక్=అనుష్టుక్ ఛందస్సు, వాక్ వై=వాక్స్వరూపమే. తథా సతి=అట్లు కాఁగా, వాచైవ ప్రయన్తి=వాక్కుచేతనే ప్రారంభించినవా రగుచున్నారు. వాచా ఉద్యన్తి=వాక్కుచేత సమాప్తి చేసినవా రగుచున్నారు. ఉద్యతీఃభవన్తి=ఉచ్ఛ్ర యుక్తములైన ఋక్కులు చేయఁదగినవి (పఠించఁదగినవి) కావలెను. ఉద్యత్ వై=ఉచ్ఛ్రయమే కూడినదియే, అనుష్టుభఃరూపమ్=అనుష్టుక్కు యొక్క రూపము. రాజన్యఃక్షత్రియుఁడు, అనుష్టుభఃఅనుష్టుక్సంబంధి. తస్మాత్=ఆ కారణమువలన, ఉద్యతీఃభవన్తి=ఉచ్ఛ్ర యుక్తములైన ఋక్కులు పఠించఁదగినవి కావలెను.

తాత్పర్యము : ఈ శ్రుతి ఉచ్ఛ్ర యుక్తములైన కొన్ని ఋక్కులను విధించుచున్నది. స్తోత్రముయొక్క ఆదియందు,అంతమునందును అనుష్టుప్ఛందస్కములైన ఋక్కులు ఁడవలెను. అట్లు కాఁగా, అనుష్టుప్ఛందస్సు వాగ్విశేష మగుటచే వాగ్రూప మగుటవలన వాక్కుచేతనే ప్రారంభ సమాప్తులు చేయఁబడిన వగుచున్నవి. అనుష్టుప్పయొక్క స్వరూపము ఉత్కృష్ట మగుటవలన ఉచ్ఛ్రయుక్త మైనది. లేదా- అనుష్టుప్ఛందస్కములైన ''ఉద్యన్నద్య మిత్రʼʼ ఇత్యాది ఋక్కులందు ఉచ్ఛ్రయము కనఁబడుటవలన అనుష్టుబ్రూపము ఉచ్ఛ్రయములతో కూడియున్నది. ''అనుష్టుభఃసంబన్ధీ రాజన్యోఽనుష్టుప్బన్ధసాం ప్రతిష్ఠాʼʼ అను శ్రుతి కలదు. ఛందస్సులలో అనుష్టుప్పునకు ఉత్తమత్వము ఉన్నవిధముగ సర్వప్రాలకుఁ డగుటచే రాజునకు ఉత్తమత్వము కలదు. ఆ కారణమువలన ప్రాప్త మగుటవలన ఉచ్ఛ్ర యుక్తములైన ఋక్కులను పఠించవలెను. ఉత్+శబ్దఃఉచ్ఛ్రఃʼ.

5. మంత్రము : సౌర్యనుష్టుగుత్తమా భవతి। సువర్గస్య లోకస్య సంతత్యై।

అర్థము : సౌరీ అనుష్టుక్ ఉత్తమా భవతి=సూర్య సంబంధినియైన ఋక్కును స్తోత్ర సమాప్తియందు పఠించఁదగినది కావలెను. ఇయమ్=ఈ సౌరి ఋక్కు, సువర్గస్య లోకస్య సంతత్యై భవతి=అవిచ్ఛిన్నముగ స్వర్గ ప్రాప్తి కలుగుటకై అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి స్తోత్రసమాపిక యైన ఋక్కును విధించుచున్నది. స్తోత్ర సమాప్తియందు సూర్యసంబంధినియైన ఋక్కును పఠించవలెను. ఈ సౌరి ఋక్కు నిరంతరము స్వర్గప్రాప్తి కలుగుటకై సాధన మగుచున్నది.

6. మంత్రము : యో వై సవాదేతి। నైనగ్ం సవ ఉపనమతి। యఃసామభ్య ఏతి। పాపీయా న్ప్రసువాజో భవతి। ఏతాని ఖలు వై సామాని। యత్సప్తాని। యత్సప్తాని భవన్తి (౩)। తైరేవ సవాన్నైతి।

అర్థము : యఃవై=ఏ యజమానుఁడే, సవాత్=ప్రస్తుత సోమాభిషవమునుండి, ఏతి=పోవుచున్నాఁడో, ఏనమ్=ఈ యజమానుని, సవఃభావి సోమాభిషవము, నోపనమతి=పొందుట లేదు. యఃఏ యజమానుఁడు, సామభ్యఃసామములనుండి, ఏతి=పోవుచున్నాఁడో, సుషువాణఃసోమాభిషము చేయుచున్న ఆ యజమానుఁడు, పాపీయాన్=పాపి, భవతి=అగుచున్నాఁడు. ప్లుష్ణి యత్=పృష్ఠ స్తోత్ర గత సామములు ఏవి కలవో, ఏతాని వై=ఈ సామములే, సామాని ఖలు=ముఖ్య సామములు కదా! ప్లుష్ణి భవన్తి యత్=పృష్ఠస్తోత్ర గత సామములు గానముచేయఁబడిన వైనచో, తేరేవ=ఆ సామములచేతనే, సవాత్=సోమాభిషవమునుండి, నైతి=పోవుట లేదు.

తాత్పర్యము : ఈ శ్రుతి ప్రకృతియందలి పృష్ఠస్తోత్రముల నుపదించుటకై ఇతర పృష్ఠస్తోత్రములను విధించుచున్నది. ప్రస్తుతమైన సోమాభిషవమునుండి తొలఁగిపోయిన యజమానుని భావి సోమాభిషవము పొందదు. అనఁగా భవ్యుడు అభిషవనీయ యాగమునందు సోమాభిషవముచేయుచున్న యజమానుఁడు పృష్ఠస్తోత్ర గతములైన సామములను అనుష్ఠించనిచో పాపాత్ముఁడగును. అతఁడు భవిష్యత్తునందు సోమాభిషవమున కర్హుఁడు కాఁడని యర్థము. ఏవియేని ఇతర సామములను గానము చేయవచ్చును గదా! అని యనరాదు. పృష్ఠస్తోత్ర గతములైన సామములే ముఖ్యసామములు కాని యితరములు ముఖ్యములు కావు. కనుక ప్రయుజ్యమాన పృష్ఠస్తోత్రములచేతనే యజమానుఁడు సోమాభిషవమునుండి తొలఁగడు. పృష్ఠ పోష స్వరూపమును శ్రుత్యంతరమునుండి తెలిసికొనవలెను.

7. మంత్రము : యాని దేవరాజానాగ్ం సామాని। తైరముష్మిల్లోక ఋధ్నోతి। యాని మనుష్యరాజానాగ్ం సామాని। తైరస్మిల్లోక ఋధ్నోతి। ఉభయోరేవ లోకయోరృధ్నోతి। దేవలోకే చ మనుష్యలోకే చ।

అర్థము : దేవరాజానామ్=దేవరాజులకు, యాని సామాని=ఏ సామములు, సన్తి=కలవో, తైఃఆ దేవరాజ సామములచేత, అముష్మిన్ లోకే=దేవలోకమునందు, ఋధ్నోతి=సమృద్ధుఁ డగుచున్నాఁడు. మనుష్యరాజానామ్=మనుష్యరాజులకు, యాని సామాని=ఏ సామములు, సన్తి=కలవో, తైఃఆ మనుష్యరాజ సామములచే, అస్మిన్ లోకే=ఈ భూలోకమునందు, ఋధ్నోతి=సమృద్ధుఁ డగుచున్నాఁడు. ఉభయేషాం సామభిఃదేవరాజ, మనుష్యరాజుల సామములచే, దేవలోకే చ=దేవ లోకమునందును, మనుష్యలోకే చ=మనుష్య లోకమందును, ఉభయోఃలోకయోఃఏవ=ఉభయ లోకములందే, ఋధ్నోతి=సమృద్ధుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : పృష్ఠస్తోత్రములందలి ఉభయవిధ సామములను ఈ శ్రుతి ప్రశంసించినది. తాత్పర్యము స్పష్టము. ఈ సామ ద్వైవిధ్యము మఱియొకచోట చూడఁదగినది.

8. మంత్రము : ఏకవిగ్ంశో కభిషేచనీయస్యోత్తమో భవతి। ఏకవిగ్ంశఃకేశపనీయస్య ప్రథమఃసప్తదశో దశేపయఃʼ (౪)। విడ్వా ఏకవిగ్ంశఃరాష్ట్రగ్ం సప్తదశఃవిశ ఏవైతన్మధ్యతో కభిషిచ్యతే। తస్మాద్వా ఏష విశాం ప్రియఃవిశో హి మధ్యతో కభిషిచ్యతే।

అర్థము : ఏకవింశఃఏకవింశస్తోమము, అభిషేచనీయస్య=అభిషేచనీయ యాగమునకు, ఉత్తమఃఅంత్యము, భవతి=అగుచున్నది. ఏకవింశఃఏకవింశస్తోమము, కేశపనీయస్య=కేశపనీయ యాగమునకు, ప్రథమఃప్రథమమైనది. దశేపయఃదశేపయ యాగము, సప్తదశఃసప్తదశ స్తోమము వాచనికముగాఁ గలది. ఏకవింశఃఏకవింశ స్తోమము, విట్ వై=ప్రజారూపమే. సప్తదశఃసప్తదశ స్తోమము, రాష్ట్రమ్=రాష్ట్ర స్వరూపము. అతఃఈ కారణమువలన, విశఃఏవ=ప్రజారూపమైన రాష్ట్రమే, ఏతన్మధ్యతఃప్రజారూపములైన ఆ రెండు ఏకవింశ స్తోమముల మధ్యమున, అభిషిచ్యతే=అభిషేకించబడుచున్నది, హి=ఏ కారణమువలన విశఃమధ్యతఃప్రజల మధ్యమందు, అభిషిచ్యతే=అభిషేకించఁబడుచున్నాఁడో, తస్మాత్ వై=ఆ కారణమువలనసే, ఏషఃఈ రాజు, విశామ్=ప్రజలకు, ప్రియఃఇష్టుఁడు.

తాత్పర్యము : ఈ శ్రుతి ఈ యాగములందు ప్రాప్తములైన స్తోమములనే ప్రశంసించుచున్నది. అభిషేచనీయము, దశేపయము, కేశపనీయము అని ఈ రాజసూయమునఁ గల మూఁడు సోమయాగములయొక్క అనుక్రమము. వానిలో అభిషేచనీయ

యాగము ఉక్థ్యక్రతువునకు వికృతి కనుకను, ఉక్థ్యము ఉత్తమ స్తోమమైన ఏకవింశ స్తోమ యుక్త మగుటవలనను, అభిషేచనీయమునకు కూడ ఏకవింశ స్తోమము అంత్య మైనది. దశేయమునందు సర్వస్తోత్రములలో సప్తదశ స్తోమము వాచనికము. కేశపనీయ యాగమునందుఁ గూడ అగ్నిష్టోమ గతములైన స్తోమములు విపర్యయముగ ప్రయుక్తము లగుచున్నవి. అగ్నిష్టోమమందు త్రివృత్, పఞ్చదశ, సప్తదశ, ఏకవింశ అనెడి రీతి క్రమము కలదు. కేశపనీయమందు ఏకవింశ, సప్తదశ, పఞ్చదశ, త్రివృత్ అనునట్టి క్రమము ఉన్నది.

అభిషేచనీయమందు ఏకవింశ స్తోమము అంత్యము. కేశపనీయమునందు ఏకవింశ స్తోమము ప్రథమము. ప్రజారూపములైన యీ రెండు స్తోమములయొక్క మధ్యమున దశేయ గతమైన సప్తవింశ స్తోత్ర రూపము ఉండుటవలన సప్తదశ స్తోమ రూపమైన రాష్ట్రము అంత్యమును, అద్యమును అయిన ఆ ఏకవింశ రూప ప్రజల మధ్యమున అభిషిక్త మగుచున్నది. సప్తదశ స్తోమ రూపమైన రాష్ట్రమునకు పాలకుఁడైన యీ రాజు యథోక్తరీతిగ ప్రజల మధ్యమున అభిషేకించఁబడుటవలననే ప్రజలకు భయఁ దగుచున్నాఁడు.

9. మంత్రము : యద్వా ఏనమదో దిశోకను వ్యాస్థాపయన్తి । తత్సువర్గం లోకమభ్యారోహతి । యదిమం లోకం న ప్రత్యవరోహేత్ । అతి జనం వేయాత్ । ఉద్యా మాద్యేత్ । యదేష ప్రతీచీనः స్తోమో భవతి । ఇమమేవ తేన లోకం ప్రత్యవరోహతి । అథో అస్మిన్నేవ లోకే ప్రతితిష్ఠత్యనూన్మాదాయ (౫) ।

అక్రన్రాజన్య భవన్తి దశపేయో మాద్యేత్రీణి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే అష్టమ ప్రపాఠకే అష్టమోఽనువాకः ॥ ౮ ॥

అర్థము : యత్=ఎప్పుడు, ఏనమ్=ఈ రాజసూయకర్తను, అదः వై=ప్రత్యక్షముగనే, దిశः అను=దిక్కుల ననుసరించి, వ్యాస్థాపయన్తి=''సమిధమా తిష్ఠ'' ఇత్యాది మంత్రములచే పయనింపఁజేయుచున్నారో, తత్=అప్పుడు, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అభ్యారోహతి=అంతటను అధిష్ఠించుచున్నాఁడు. ఇమం లోకం ప్రతి=ఈ భూ లోకమును గూర్చి, నావరోహేత్ యత్=దిగిరానిచో, జనమ్ అతి వా ఇయాత్=బంధుజనము నతిక్రమించి యైనను వెళ్లును. వా=లేదా, ఉన్మాద్యేత్=ఉన్మత్తుఁ డగును. ఏషः ప్రతీచీనः స్తోమः భవతి యత్=ఈ కేశపనీయ యాగము అగ్నిష్టోమము కంటె విపర్యయముగ ప్రత్యావృత్తములైన స్తోమములు కలదియై అనుష్ఠిత మగుచున్నచో, తేన=ఆకేశపనీయ యాగముచే, ఇమం లోకమేవ=ఈ భూ లోకమును గూర్చియే, ప్రత్యవరోహతి=తిరిగి దిగి వచ్చును. అథో=మఱియు, అస్మిన్ లోకే ఏవ=ఈ భూ లోకమునందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగును. ఏతత్=ఈ కేశపనీయానుష్ఠానము, అనున్మాదాయ=ఉన్మాదము లేకుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : అపరోహక్రమానుష్ఠిత స్తోమయుక్తమైన కేశపనీయ యాగమును ఈ శ్రుతి విధించుచున్నది. అదः అను పదముచే ప్రత్యక్షత్వమును హస్తముచే అభినయించి ప్రదర్శించఁబడుచున్నది. ఎప్పుడు ''సమిధమా తిష్ఠ'' ఇత్యాది మంత్రములచే మనయొక్క దృష్టిపథమందే ఈ రాజసూయ కర్తయగు రాజును దిక్కులఁగూర్చి పయనింపఁజేయుచున్నారో, అప్పుడే ఈ రాజు స్వర్గలోకము నధిరోహించుచున్నాఁడు. అధిరోహించి మఱల ఈ లోకమునకు తిరిగి రానిచో, అప్పుడు ఇపటఁ గల బంధుజనము నతిక్రమించి యెచటనైనను పోవును. లేదా, ఉన్మత్తుఁడు కావచ్చును. అగ్నిష్టోమముకంటె విపర్యయముగ ప్రత్యావృత్తములైన స్తోమములు కల కేశపనీయము ఈ రాజసూయమందు అనుష్ఠిత మగుచున్నచో, (అనుష్ఠించవలెనని విధి.) అప్పుడు ఆకేశపనీయముచేతనే ఈ రాజు ఈ లోకమునకు తిరిగివచ్చును. మఱియు ఉన్మాదము లేకుండుటకై ఈ లోకమునందే ప్రతిష్ఠితుఁ డగును.

అష్టమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే అష్టమ ప్రపాఠకే

నవమోఽనువాకः

1. మంత్రము : ఇయం వై రజతా । అసౌ హరిణీ । యద్రుక్మౌ భవతः । ఆభ్యామేవైన ముభయతः పరిగృహ్ణాతి ।

వేదార్థదీపిక

అవతారిక: ఈ నవమానువాకమందలి అనుబ్రాహ్మణము రాజసూయ ప్రయోగ విశేషములను ప్రశంసించుచున్నది.

అర్థము : ఇయమ్=అభిషేక కాలమందు రాజసూయ కర్తయొక్క అధోభాగమున స్థాపితమైన హిరణ్యము, రజతా వై=రాజతమైన భూమిస్వరూపమే. అసౌ హరిణీ=శిరోభాగమున స్థాపితమైన హిరణ్యము హిరణ్మయమైన ద్యులోకము. ఆభ్యామేవ=ఈ ద్యావాపృథివీ రూపములచేతనే, ఉభయతः=అధోభాగమునందు, ఉపరిభాగమునందును, పరిగృహ్ణాతి=అధ్వర్యుఁడు యజమానుని పరిగ్రహించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : రాజసూయకర్తను అభిషేకించు సమయమున అతనికి అధోభాగమున ఒక హిరణ్యమును, ఉపరిభాగమున శిరస్సునందు ఒక హిరణ్యమును అధ్వర్యుఁడు ఉంచును. ఆ హిరణ్యములు రెండును ఇచట ప్రశంసించఁబడుచున్నవి. అధోభాగమునందలి హిరణ్యము రాజత భూమి స్వరూపము. శిరోభాగమందలి హిరణ్యము ద్యులోక స్వరూపము. కనుక అధ్వర్యుఁడు ఈ రాజసూయ కర్తను ద్యావాపృథివీ రూపములచేతనే అధోభాగమున, ఉపరిభాగమునను పరిగ్రహించినవాఁ డగును. రజతము=వెండి, రాజతము=రజతముతో నిర్మితమైనది.

2. మంత్రము : వరుణస్య వా అభిషిచ్యమానస్యాऽకసः । ఇన్ద్రియం వీర్యం నిరఘ్నన్ । తత్సువర్ణగ్ం హిరణ్య మభవత్ । యద్రుక్మ మన్తర్ధాతి । ఇన్ద్రియస్య వీర్యస్యానిర్ఘాతాయ ।

అర్థము : అభిషిచ్యమానస్య=అభిషేకించఁబడుచున్న, వరుణస్య=వరుణునియొక్క, ఇన్ద్రియం వీర్యం వై=ఇంద్రియ సామర్థ్యమునే, అహः=ఉదకములు, నిరఘ్నన్=వెలుపలకు పోఁగొట్టినవి. తత్=ఆ సామర్థ్యము, సువర్ణం హిరణ్యమ్=మంచి వర్ణము కల హిరణ్యము, అభవత్=అయినది. రుక్మమ్=హిరణ్యమును, అన్తరదధాతి యత్=లోపల స్థాపించినచో (ఉంచినచో), ఏతత్=ఈ హిరణ్యముయొక్క అంతస్థాపనము, ఇన్ద్రియస్య వీర్యస్య=ఇంద్రియ సామర్థ్యమునకు, అనిర్ఘాతాయ=బహిర్గమనము లేకుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఈ శ్రుతి ఉపరితన హిరణ్యమును ప్రశంసించుచున్నది. వరుణుఁడు అభిషేకము చేయఁబడుచున్న సమయమున ఉదకములు అతని ఇంద్రియ సామర్థ్యమును వెలుపలకు పోఁగొట్టినవి. వెలుపలకు పోఁగొట్టఁబడిన ఆ ఇంద్రియ సామర్థ్యము హిరణ్యమైనది. రాజసూయకర్త అభిషేక సమయమున హిరణ్యమును లోపల ధరించినచో అతని ఇంద్రియ సామర్థ్యము వెలుపలకు పోదు.

3. మంత్రము : శతమానో భవతి శతక్రతుः । శతాయుः పురుషः శతేన్ద్రియः । ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి ।

అర్థము : శతమానः=రాజసూయ కర్త అభిషేక సమయమున ధరించునట్టి రుక్మము శతమాన పరిమాణము కలదియు, శతక్రతుः=నూఱు రంధ్రములు కలదియు, భవతి=కావలెను. శతాయుः పురుషः శతేన్ద్రియः । ఆయుష్యేవ ఇన్ద్రియే ప్రతితిష్ఠతి. (ఈ భాగము బ్రా. కాం.1. ప్ర.7. అను.6. న వ్యాఖ్యానించఁబడినది.)

తాత్పర్యము : ఇచట ఋక్పరిమాణమును, ఛిద్రములను ఈ శ్రుతి విధించినది. శేషము స్పష్టము.

4. మంత్రము : **ఆయుర్వై హిరణ్యమ్ । ఆయుష్యా ఏవైనమ్ మధ్యతిక్షరన్తి । తేజో వై హిరణ్యమ్ । తేజస్యా ఏవైనమ్ మధ్యతిక్షరన్తి । వర్చో వై హిరణ్యమ్ । వర్చస్యా ఏవైనమ్ మధ్యతిక్షరన్తి (౦) । శతక్షరే కష్టౌ చ ।**

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే అష్టమ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

అర్థము : హిరణ్యమ్=హిరణ్యము, ఆయుః వై=ఆయుస్స్వరూపము. ఆయుష్యాః ఏవ=ఆయుర్వర్ధకములైన ఉదకములే, ఏనమ్=ఈ అభిషేచ్యమాన యజమానుని, అభ్యతిక్షరన్తి=అంతటను స్రవించును. హిరణ్యమ్=హిరణ్యము, తేజః వై=తేజోరూపము. తేజస్యాః ఏవ=తేజస్యములైన ఉదకములే, ఏనమ్=ఈ అభిషేచ్యమాన యజమానుని, అభ్యతిక్షరన్తి. హిరణ్యమ్=హిరణ్యము, వర్చః వై=వర్చోరూపములే. వర్చస్యాః ఏవ=వర్చస్యములైన ఉదకములే, ఏనమ్, అభ్యతిక్షరన్తి.

తాత్పర్యము : ఇచట శ్రుతి హిరణ్యద్రవ్యమును ప్రశంసించుచున్నది. హిరణ్య దానమునే అపమృత్యువును పరిహరించుటకు శక్యమగును కనుక హిరణ్యమునకు ఆయుష్ప్రదము సంపన్నమగుచున్నది. ఆ హిరణ్యముయొక్క సంబంధమువలన ఆయుర్వర్ధకములైన ఉదకములే అభిషేచించఁబడుచున్న రాజసూయకర్తను అంతటను స్రవించును. సువర్ణము దీప్తిమంత మగుటవలన దానికి తేజస్త్వము సంపన్నమగుచున్నది. ఆ హిరణ్యముయొక్క సంబంధమువలన ఉదకములు తేజస్యము లగును. వర్చస్సునఁగా శరీర శోభ. ఆ శరీర శోభ హిరణ్యాభరణములవలన కలుగును కనుక ఆ హిరణ్యమునకు వర్చస్త్వము సంపన్న మగుచున్నది. తత్సంబంధమువలన ఉదకములు వర్చస్యము లగును. శేషము స్పష్టము.

నవమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమకాణ్డే అష్టమ ప్రపాఠకే

దశమోఽనువాకః

1. మంత్రము : **అప్రతిష్ఠితో వా ఏష ఇత్యాహుః । యో రాజసూయేన యజత ఇతి । యదా వా ఏష ఏతేన ద్విరాత్రేణ యజతే । అథ ప్రతిష్ఠా । అథ సంవత్సర మాప్నోతి । యావన్తి సంవత్సరస్యాహోరాత్రాణి । తావతీ రేతస్య స్తోత్రీయాః అహోరాత్రేష్వేవ ప్రతితిష్ఠతి ।**

వేదార్థదీపిక

అవతారిక: ఈ దశమానువాకమునందు కూడ కొన్ని ప్రశంసలు, కొన్ని విధులు చెప్పఁబడుచున్నవి.

అర్థము : యః=ఏ పురుషుఁడు, రాజసూయేన యజతే=రాజసూయ యాగము చేయుచున్నాఁడో, ఏషః=ఇతఁడు, అప్రతిష్ఠితః వై=అప్రతిష్ఠితుఁడే, భవతి=అగుచున్నాఁడు, ఇతి=అని, ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. యదా వై=ఎప్పుడైతే, ఏషః=ఈ రాజసూయ కర్త, ఏతేన ద్విరాత్రేణ యజతే=ఈ ద్విరాత్ర యాగము చేయుచున్నాఁడో, అథ=అప్పుడు, ప్రతిష్ఠా=ప్రతిష్ఠ, భవతి=అగుచున్నది. అథ=మఱియు, సంవత్సరమ్=సంవత్సరమును, ఆప్నోతి=పొందుచున్నాఁడు. సంవత్సరస్య=సంవత్సరమునకు, యావన్తి ఆహోరాత్రాణి=ఎన్ని అహోరాత్రములు, సన్తి=కలవో, ఏతస్య=ఈ ద్విరాత్ర యాగమునకు, తావతీ: స్తోత్రీయాః=అన్ని స్తోత్రీయములైన ఋక్కులు, సన్తి=కలవు. (అతఃఈ కారణమువలన, అయమ్=ద్విరాత్రానుష్ఠానము చేసిన యీ యజమానుఁడు,) అహోరాత్రేష్వేవ=అహోరాత్రములందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి వ్యష్టి ద్విరాత్రమును విధించుచున్నది. ద్విరాత్రానుష్ఠానము చేయకుండ, రాజసూయ యాగము చేసినను ఆ రాజసూయము పూర్తికాదు. అందువలన రాజసూయకర్త ద్విరాత్రకర్మానుష్ఠానము చేయవలెను. సంవత్సరమున ఎన్ని అహోరాత్రములు కలవో, ఈ ద్విరాత్రమందుఁగల స్తోమములందు ఆవృత్తిచేయఁబడుచున్న స్తోత్రీయ ఋక్కులు అన్ని కలవు. అనఁగా వీడువందల యిరువది ఋక్కులు కలవు. అట్లగుటవలన సంవత్సరములోని అహోరాత్రముల యొక్క సంఖ్యాసామ్యమువలన యజమానునకు ప్రతిష్ఠితత్వము, సంవత్సరప్రాప్తియు కలుగును.

2. మంత్రము : **అగ్నిష్టోమః పూర్వమహర్భవతి । అతిరాత్ర ఉత్తరమ్ (౦) । నానైవాహోరాత్రయోః ప్రతితిష్ఠతి ।**

అర్థము : అగ్నిష్టోమః=అగ్నిష్టోమము, పూర్వమ్ అహః భవతి=ద్విరాత్రములలోని పూర్వాహస్సు కావలెను. అతిరాత్రః=అతిరాత్రము, ఉత్తరమ్=ఉత్తరాహస్సు, భవతి=కావలెను. అహోరాత్రయోః=అహోరాత్రములందు, అస్య=ఈ యజమానునకు, నానైవ ప్రతితిష్ఠతి=వివిధ ప్రతిష్ఠ ఉపపన్న మగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి ద్విరాత్రావయవములైన అహర్విశేషములను విధించుచున్నది. రాజసూయ యాగకర్త ద్విరాత్రావయవములైన పూర్వాహస్సునందు అగ్నిష్టోమమును, ఉత్తరాహస్సునందు అతిరాత్రమును అనుష్ఠించవలెను. విలక్షణములైన అహస్సుల ననుష్ఠించుటవలన ఈ రాజసూయకర్తకు అహోరాత్రములందు వివిధ ప్రతిష్ఠ ఉపపన్న మగును.

3. మంత్రము : పౌర్ణమాస్యాం పూర్వమహర్భవతి ।వ్యష్టకాయా ముత్తరమ్ ।నానైవర్ముాసయోఃప్రతిషిష్ఠతి ।

అర్థము : పౌర్ణమాస్యామ్=పూర్ణిమయందు, పూర్వమ్ అహఃపూర్వాహస్సు భవతి=కావలెను. వ్యష్టకాయామ్=వ్యష్టకయందు, ఉత్తరమ్=ఉత్తరాహస్సు, భవతి. అస్య=ఈ యాగకర్తకు, అర్ధమాసయోఃఅర్ధమాసములందు, నానైవ ప్రతితిష్ఠతి=వివిధ ప్రతిష్ఠ ఉపపన్న మగును.

తాత్పర్యము : పూర్వోత్తరాహస్సుల ననుష్ఠించుటకై యిచట శ్రుతి శుక్లకృష్ణపక్షములను విధించుచున్నది. పూర్ణిమయందు పూర్వాహఃకర్మను, వ్యష్టకయందు ఉత్తరాహఃకర్మను అనుష్ఠించవలెను. ఈ విధముగ అనుష్ఠించిన యజమానునకు అర్ధమాసములందు వివిధ ప్రతిష్ఠ ఉపపన్న మగును.

4. మంత్రము : అమావాస్యాయాం పూర్వమహర్భవతి ।ఉద్ధృష్ణ ఉత్తరమ్ ।నానైవ మాసయోఃప్రతిషిష్ఠతి ।

అర్థము : అమావాస్యాయామ్=అమావాస్యయందు, పూర్వమ్ అహఃపూర్వాహస్సు, భవతి=కావలెను. ఉద్ధృష్ణఃశుక్ల ప్రతిపత్తు, ఉత్తరమ్=ఉత్తరాహస్సు, భవతి=కావలెను. మాసయోఃమాసములందు, నానైవ ప్రతితిష్ఠతి=ఈ యజమానుఁడు వివిధముగ ప్రతిష్ఠితుఁ డగును.

తాత్పర్యము : పక్షాంతరముగ విలక్షణములైన మాసములందు ఆ అహర్విధానమును ఈ శ్రుతి విధించుచున్నది. ఒక అహస్సుచే నిష్పాద్యమైన సోమ యాగము అహశ్శబ్దముచే ఉపలక్షింపఁబడుచున్నది. అటువంటి అగ్నిష్టోమము పూర్వాహస్సు. అట్టి పూర్వాహస్సును అమావాస్యయందు చేయవలెను. ఉద్ధృష్ణ మనగా - శుక్లప్రతిపత్తు. ఉత్కర్షముగ దర్శనమునకు ఆ నాడు ఉపక్రమము జరుగును కావున శుక్లప్రతిపత్తునకు ఉద్ధృష్ణమను పేరు సార్థక మైనది.ఆ ఉద్ధృష్ణమందు అతిరాత్ర మనెడి ద్వితీయాహస్సును (యాగమును) చేయవలెను. ఆ విధముగ చేయుటవలన విలక్షణములైన మాసములందు చేయఁబడుటవలన యజమానునకు వివిధ ప్రతిష్ఠ కలుగును.

5. మంత్రము : అథో ఖలు ।యే ఏవ సమానపక్షే పుణ్యాహే స్యాతామ్ ।తయోఃకార్యం ప్రతిషిష్ఠిత్యై (౨) ।

అర్థము : అథో ఖలు (అథవా)=లేదా, సమానపక్షే=సమాన పక్షమందు, యే పుణ్యాహే ఏవ=పవిత్రములైన యే అహస్సులే, స్యాతామ్=ఉండునో, ప్రతిషిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, తయోఃఆ శుభావహములైన అహస్సులందు, కార్యమ్=ద్విరాత్ర కర్మ చేయఁదగినది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రకారాంతరమును విధించుచున్నది. పూర్వము చెప్పఁబడిన పద్ధతి కానిచో, ఒక పక్షమందు శుభావహములైన అహస్సులందే ఆ ద్విరాత్ర కర్మానుష్ఠానమును చేయవలెను. ఆ పుణ్యాహస్సులందు చేయఁబడిన ద్విరాత్ర కర్మ ప్రతిష్ఠాకర మగును. సమానశ్చాసౌ పక్షశ్చ - సమానపక్షౌ. పుణ్యాహస్సు అనఁగా - జ్యోతిష్టోత్ర ప్రసిద్ధములైన శుభావహములైన దినములు. ఆ దినములందు ఈ ద్విరాత్ర కర్మ కర్తవ్యము. ఇచట పక్షభేదమును వివక్షించరాదు. మాసభేదము దూరాపేత మైనది.

6. మంత్రము : అపశ్యో ద్విరాత్ర ఇత్యాహుః । ద్వే హ్యేతే ఛన్దసీ । గాయత్రం చ త్రైష్టుభం చ ।జగతీ మన్తర్యన్తి ।నత్రేన జగతీ కృతే త్యాహుః ।యదేనాం తృతీయసవనే కుర్వన్తీతి । యదా వా ఏషకోనస్యాహర్భవతే । సాహ్నస్య వా సవనమ్ ।అథైవ జగతీ కృతా । అథ పశవ్యః ।

అర్థము : ద్విరాత్రఃద్విరాత్ర యాగము, అపశవ్యఃఇతిపశవ్యము (పశుసహితము)కాదని, ఆహుఃకొందఱు చెప్పిరి. గాయత్రం చగాయత్రమును, త్రైష్టుభం చత్రైష్టుభమును అగు, ఏతే ఛన్దసీఈ ఛందస్సులు, ద్వే హిరెండు కదా! జగతీమ్=జగతీ ఛందస్సును, అన్తర్యన్తి=అంతరితము (జోడితము) చేయుచున్నారు. ఏనామ్=ఈ జగ (తీచ్ఛందస్సును)తిని, తృతీయ సవనే=తృతీయ సవనమందు, కుర్వన్తీతి యత్=చేయుచున్నారనుట యేది కలదో, తేన=దానిచే, జగతి=జగతీచ్ఛందస్సు, న కృతా ఇతి ఆహుఃచేయఁబడుట లేదని ఆక్షేపవాదులు చెప్పుచున్నారు. ఏషాఈ జగతి, అహీనస్య=సంపూర్ణమైన ద్విరాత్రమునొక్క, అహఃఅహస్సును, భజతే=పొందుచున్నది. సవనమ్=తృతీయ సవనము, సాహ్నస్య వా=ఏకాహమునకు సంబంధించినది కదా! అథైవఆ సంబంధ మాత్రమునేనే, జగతీ కృతాజగతి చేయఁబడినదై, భవతి=అగుచున్నది. అథఅందువలన, ఏషఃఈ ద్విరాత్ర యాగము, పశవ్యఃపశు సహితము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఈ ద్విరాత్రమునందు దోషమును కనుపింపఁజేసి, ఆ దోషమును పరిహరించుమ ప్రశంసించుచున్నది. ''జాగతాఃపశవఃఁ'' అను శ్రుత్యంతరమునందు పశువులకు జగతి సంబంధము వినఁబడుటవలనను, ద్విరాత్రమందు జగతి అంతరిత మగుటవలనను, ద్విరాత్రము అపశవ్యము (పశు సంబంధము లేనిది) అగుచున్నదని ఆక్షేపవాదు లనుచున్నారు. ''జాగతం తృతీయసవనమ్'' అను శ్రుతివలన తృతీయ సవనమందు జగతి అనుష్ఠించఁబడిన దగుటచే ద్విరాత్రమందు జగతి ఉన్నది కదా! అని యనరాదు. అహీనమునందు (ద్విరాత్రమందు) ఆ మాత్రముచే జగత్యనుష్ఠానము సంపూర్ణము కాదు. మఱేమనఁగా - ద్విరాత్రమైన ఈ అహీన యాగమునొక్క ఒక అహస్సును సర్వమును జగతి వ్యాపించినచో జగత్యనుష్ఠానము సంపూర్ణమగును. ఇచట కృత్స్నాహస్సునకు జగతీ వ్యాప్తి లేదు కనుక ద్విరాత్రమునకు అపశవ్యత్వ దోషము యథాపూర్వము ఉన్నదే కదా! అనినచో ఆ దోషమును ఈ విధముగ పరిహరించవచ్చును.

మంత్రమునందు యదా అను శబ్దమును పరిత్యజించి దోష పరిహారమును యోజన చేయవలెను. ఈ జగతి ప్రకృతమైన ద్విరాత్రమైన సర్వాహీన యాగము యొక్క అహస్సును పొందుచున్నది. తృతీయ సవనము ఏకాహ సంబంధి కదా! కనుక ఇచట జగతి చేయఁబడిన దగుచున్నది. అందువలన ద్విరాత్రము పశవ్యమని దోష పరిహారము.

7. మంత్రము : వ్యుష్టిర్యా ఏష ద్విరాత్రఃయ ఏవం విద్వాన్ద్విరాత్రేణ యజతే ।వ్యేవాస్మా ఉచ్యతి ।అథో తమ ఏవాపహతే ।

అర్థము : ఏషఃద్విరాత్రఃఈ ద్విరాత్రము, వ్యుష్టిఃవైవిశిష్టమైన ఉషఃకాలము కలదియే. యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, యజతే=యాగము చేయుచున్నాఁడో, అస్మైఈ యజమానునికొఱకు, వ్యుచ్ఛత్యేవ= సమస్తమైన కర్తవ్య జాతము, బుద్ధియందు నిశ్చయముగ ప్రకాశించుచునే ఉండును. అథో=మఱియు, అయమ్=ఈ యజమానుఁడు, తమఃబుద్ధిమాంద్యమును, అపహతే=నశింపఁజేసికొనును.

తాత్పర్యము : ఇచట శ్రుతి ద్విరాత్రమునకుఁ గల వ్యుష్టినామమును ప్రశంసించుచున్నది. ద్విరాత్రము విశిష్టమైన ఉషఃకాలము కలదియే (వ్యుష్టియే). ఈ వ్యుష్టినామమును తెలిసికొని ద్విరాత్రము ననుష్ఠించిన యజమానునకు సమస్త కర్తవ్య జాతము బుద్ధియందు గోచరించుచుండును. మఱియు ఆ యజమానుఁడు బుద్ధిమాంద్యమును నశింపఁజేసికొనును.

8. మంత్రము : అగ్నిష్టోమమన్తత ఆహరతి ।అగ్నిఃపర్యా దేవతాఃదేవతాస్వేవ ప్రతితిష్ఠతి (౩) । ఉత్తరం ప్రతిషిష్ఠిత్యై పశవ్యఃసప్త చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే అష్టమ ప్రపాఠకే దర్శోఽనువాకః ॥౧౦॥

వరుణస్య జామీశ్వర అగ్నేయ మిత్రస్య యత్రిష్వగ్నిష్టోమముప త్వేయం వై రజతాఽప్రతిష్ఠితే దశ ॥౧౦॥

వరుణస్య యదశ్వ్యాం యత్రిమ తస్మాదుద్యతీః సప్తవిగ్ంశత్ ॥౩౭॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండే అష్టమ ప్రపాఠకః ॥ ౮ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ప్రథమ కాండః సమాప్తి మగమత్ ॥

అర్థము : అగ్నిష్టోమమ్=అగ్నివిషయ స్తోమము గల కర్మ విశేషమును, అన్తతః=క్రతువుయొక్క అంతమునందు, ఆహరతి=గ్రహించవలెను (అనుష్ఠించవలెను). అగ్నిః=అగ్ని, సర్వాః దేవతాః=సర్వదేవతా స్వరూపుఁడు. (తేన=ఆ అనుష్ఠానముచేత, యజమానః=యజమానుఁడు,) దేవతాస్వేవ=దేవతలయందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ''ఋత్రాణాం ధృతిః'' అను కర్మవిశేషమును విధించుచున్నది. అగ్ని విషయ స్తోమము గల ఈ కర్మవిశేషమును రాజసూయ సమాప్త్యవసరమునందు అనుష్ఠించవలెను. అగ్ని సర్వదేవతా స్వరూపుఁడు కనుక రాజసూయ సమాప్త్యవసరమున అనుష్ఠితమైన అగ్నిష్టోమముచే యజమానుఁడు దేవతలయందే ప్రతిష్ఠితుఁ డగును. ''యజ్ఞాయజ్ఞా వో అగ్నయః'' అను ఋక్కునందు స్తోత్రకాలమున ఆవృత్తిచే యజమానుఁడు స్తోమమును సంపాదించుచున్నాఁడు. దానిచే క్రతువు సంస్థిత మగును. ఆ కారణమువలన ఇది అగ్నిష్టోమ మైనది.

దర్శమానువాకము సమాప్తము.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణమున ప్రథమకాండనందు అష్టమ ప్రపాఠకము పరిసమాప్తము.